శ్రీరస్తు

శ్రీమదాంధ్ర మహాభారతమున
ఉద్యోగ పర్వము.

ఇది [illegible] సుస్మృతి శాంతిత్రయ దికానేక గ్రంథవ్యాఖ్యాతయు

[illegible]ల్లాగు, వేంకటగిరిరాజుగారి హైస్కూలులో

ప్రధానాంధ్రోపాధ్యాయులు నగు

శ్రీమాన్,

[illegible] పార్థసారథి అయ్యంగారిచే

రచియింపఁబడిన

ఆమ్నాయకళానిధియను నాంధ్రవ్యాఖ్యానసహితము



చెన్నపురి

'[illegible]' ముద్రణాలయమున

ముద్రితము

1925

గ్రంథనిర్వాహకులు.

1	రేబాల సుందరరామరెడ్డిగారు	నెల్లూరు
2	ఈశ్వరవాక చెంచుకృష్ణారెడ్డిగారు ఆ చెంచురామిరెడ్డిగారి కుమారుఁడు	వరకవిపూడి
3	మారంరెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారు ఆ రామస్వామిరెడ్డిగారి కుమారుఁడు	ఏకసిరి
4	యానాట తాతారెడ్డిగారు ఆ వీరాస్వామిరెడ్డిగారి కుమారుఁడు	

పోషకులు

1	ఉదయగిరి అనంతాచార్యులవారు	గోగులపల్లి
2	చతుర్వేదుల శ్రీరామయ్యగారు	నెల్లూరు
3	బెల్లుల [illegible] రెడ్డిగారు	పొట్టేపాళెం
4	అల్లూరు వరదారెడ్డిగారు	గంగవరము
5	పర్వతరెడ్డి రామచంద్రారెడ్డిగారు	అల్లూరు
6	కాకులూరు సుబ్బరామిరెడ్డిగారు	
7	రేబాల సుబ్బారెడ్డిగారు	మోపూరు
8	రేబాల హరిశ్చంద్రారెడ్డిగారు	
9	రేబాల వెంకటరెడ్డిగారు	
10	రేబాల సుబ్బరామిరెడ్డిగారు	
11	పట్టేపాటి కృష్ణారెడ్డి	
12	బెజవాడ చంద్రశేఖరరెడ్డిగారు	బుచ్చిరెడ్డిపాళెం
13	బెజవాడ సుందరరామిరెడ్డిగారు	
14	మినకూరు సీతారామిరెడ్డిగారు	
15	బచ్చు వెంకటసుబ్బయ్యశెట్టిగారు	చెన్నపట్టణము
16	జక్కా కోదండరామిరెడ్డిగారు	కాగొల్లుపాడు
17	నెల్లూరు కోదండరామిరెడ్డిగారు	
18	సన్నపురెడ్డి సుబ్బరామిరెడ్డిగారు	కోవూరు
19	కాటంరెడ్డి రామిరెడ్డిగారు	
20	ఇందూరు పట్టాభిరామిరెడ్డిగారు	కొల్లపూడి
21	మెడనూరు సుబ్బారెడ్డిగారు	

విషయసూచిక

విషయము | పుటసంఖ్య

శ్రీ

శ్రీహయగ్రీవాయనమ

శ్రీమదాంధ్రమహాభారతము

ఉద్యోగపర్వము,

ప్రథమాశ్వాసము

శ్రీగౌరీపల్లవ పుట। యోగాశ్రయమంజరి సముజ్జ్వలమూర్తీ।
యోగీంద్రసంతతాంత। ర్యాగమపరిపాకరూప హరిహరనాథా॥ ౧

టీ॥ శ్రీగౌరీపల్లవపుట యోగాశ్రయ = లక్ష్మియను చిగురుయొక్కయు గౌరియనుపత్రముయొక్కయుఁ బొందికచే మంజరీసముజ్వలమూర్తి = చిగురుగుత్తివలెను బూవుగుత్తివలెను బ్రకాశించుచున్న యాకారముంగలవాఁడా! యోగీంద్రసంతతాంతర్య = మహాయోగులకెల్లపుడు నాంతర్యముననుండువాఁడా! ఆగమపరిపాకరూప = వేదములయందుఁ బక్వమైనయాకృతింగలవాఁడా! హరిహరినాథా!

తా॥ లక్ష్మియనుచిగురుచకును గౌరియను దళమునకు నివాసమైనవాఁడా! చిగురుగుత్తివలెను బువ్వుగుత్తివలేను బ్రకాశించువాఁడా! యోగులయొక్క యంతరంగములయందె యుండువాఁడా! వేదములచే సంపూర్ణముగా నెఱుంగఁ దగినరూపమునుగలవాఁడా! హరిహరనాథుఁడను పేరున నొప్పుచున్నవాఁడా!

వ॥ దేవా వైశంపాయనుండు జనమెజయున కిట్లనియె

తా॥ స్వామి! వైశంపాయనమహాముని జనమేజయ మహారాజున కిట్లు దెలిపెను

గీ॥ ఎలమి నభిమన్యుపెండిలి యివ్విధమునఁ।
జేసియుల్లాసలక్ష్మి కైసేసి మత్స్య।
మనుజపతియన్వయంబు పావనముచేసి।
దినచతుష్టయానంతరమునఁ బ్రియమున॥

టీ॥ ఎలమిన్ = సంతోషముతో అభిమన్యుపెండిలి = అభిమన్యుని వివాహమును ఇవ్విధమునన్ చేసి ఉల్లాసలక్ష్మిన్ = ఉత్సాహసంపదను కైసేసి = అలంకరించి మత్స్యమనుజపతియన్వయంబున్ = విరాటురాజుయొక్కవంశమును పావనముచేసి = పవిత్రముచేసి దినచతుష్టయానంతరమునన్ = నాల్గుదినములపిమ్మట ప్రియమునన్ = ఇష్టముతో

తా॥ సంతోషముతోడ నిట్లభిమన్యువివాహమును జేసికొని యుత్సాహమును బెంపుచేసి [illegible] విరాటురాజుయొక్కవంశమును బవిత్రముచేసి నాల్గుదినములకుఁ బిమ్మట

వ॥ ధర్మతనయుండు తమ్ములుం గొడుకులుం బరివేష్టించియుండ విశాల రమణీయంబగు విరాటుకొలువుకూటంబున కరిగి యందు

తా॥ యుధిష్ఠిరుండు తమ్ములును గొడుకులును వెంటరాఁగా, మిక్కిలి విరివిగలిగి యందమైన విరటునికొలువుకూటమునకేగి యచ్చట

క॥ విరటుఁడుఁ బాంచాలుండును। హరియును రాముండు వారి యనుజతనూజుల్।
పరిణయసమాగతాఖిల। ధరణీశులు గొలిచియుండఁ దద్దయు నెమ్మిన్॥

టీ॥ విరటుఁడు పాంచాలుండును హరియును = శ్రీకృష్ణుఁడును రాముండు = బలరాముఁడును వారియనుజతనూజుల్ = వారితమ్ములును గొడుకులును పరిణయసమాగత = పెండ్లికివచ్చిన అఖిలధరణీశులున్ = రాజులందఱును కొలిచియుండఁగ తద్దయ నెమ్మిన్ = మిక్కిలి ప్రీతితో

తా॥ విరాటరాజును, పాంచాలదేశపురాజును, శ్రీకృష్ణబలరాములును, వారితమ్ములును బుత్రులును, వివాహమునకువచ్చియుండిన రాజులందఱును సేవింపఁగా మిక్కిలిసంతోషముతోడ

వ॥ ఉన్నసమయంబున సభాసదులైన మానవేంద్రులు నానావిధంబులఁ గృష్ణయుధిష్ఠిరులతో సంభాషణంబులు సేయుచుండఁ బాండవకార్యార్థియై కృష్ణుండు తదీయవచనంబులు వారించి వారలఁ గలయంగనుంగొని యిట్లనియె

ఉన్నయెడన్ సభాసదులైన = సభయందున్న మానవేంద్రులు = రాజులు నానావిధంబులన్ కృష్ణయుధిష్ఠిరులతోన్ = కృష్ణుతోడను ధర్మజునితోడను సంభాషణంబులు సేయుచుండన్ = మాటలాడుచుండఁగా పాండవకార్యార్థియై = పాండవులపనిం జయఁగోరి కృష్ణుఁడు తదీయవచనంబులు = వారిమాటలు వారించి = అడ్డపెట్టి వారలన్ కలయంగనుంగొని = పక్కఁగఁజూచి యిట్లనియెన్

తా॥ సభికులయిన రాజులందఱును పెక్కువిధంబుల శ్రీకృష్ణునితోడను ధర్మజునితోడను మాటలాడుచుండఁగాఁ బాండవులపనిం బూని శ్రీకృష్ణుండు వారిసంభాషణల నివారించి యందఱం గాంచి యిట్లనియెను

మ॥ కపటద్యూతమునందు సౌబలునిచేఁ • గౌంతేయు లాత్మీయరా।
జ్యపదభ్రంశముఁబొంది సత్యనిరతిన్ • శక్తాత్ములైయుండియుం।
గుపితస్వాంతులుగాక తత్సమయసం • క్షోభంబుగాకుండఁగా।
విపినావాసము గూఢచర్యయును గా • వింపం దలం పొప్పదే॥

టీ॥ కపటద్యూతమునందున్ = అన్యాయమగు జూదమున కౌంతేయులు = కుంతీపుత్రులు సౌబలునిచేన్ = శకునిచేత ఆత్మీయరాజ్యపదభ్రంశముఁబొంది = తమప్రభుత్వమును బోఁగొట్టుకొని సత్యనిరతిన్ = సత్యమందలి యాసక్తిచేత. శక్తాత్ములై యుండియున్

యు గూఢచర్యయుఁ = రహస్యముగనుండుటయును కావింపఁ = చేసినను తలంపఁబ
దే = మనస్సుతనియ లేదా !

తా॥ కుత్సితమగు జూదమున దుర్యోధనుని మేనమామయగు శకునికి రాజ్యమంతయు నోటుపోయియుఁ బాండవులు సత్యమందలి పూనికఁగలవారై, బలవంతులయ్యును గోపములేక తొల్లింటి యొడంబడిక వెడలనీయక యరణ్యవాసమును, అజ్ఞాతవాసమను పేరున నితరులకుఁ దెలియరాక గూఢముగానుండుటయు నడపెనంచుకు మనస్సెప్పరికేనియు మెత్తపడకుండునా ?

గీ॥ తలఁచినట్ల వ్రతముఁ సలిపి యమ్మాడ్కిఁ బం।
డ్రెండువత్సరములు • పాండవేయు।
లకట క్రూరసత్త్వయాతుధానావలి।
తోడఁ గాననమునఁ గూడి మనరె॥

టీ॥ అకట = అయ్యో పాండవేయులు = పాండుపుత్రులు తలఁచినట్ల వ్రతముసలిపి అమ్మాడ్కిఁ = అట్లు పండ్రెండువత్సరములు = పండ్రెండేండ్లు క్రూరసత్త్వయాతుధానావలితోడఁ = భయంకరమగు జంతువులతోడను రాక్షసులతోడను కూడి కాననమునఁ = అడవియందు మనరే = జీవింపలేదా !

తా॥ కటకటా ! పాండుపుత్రులు కౌరవులుగోరినట్లుగఁ గష్టవ్రతములతోడఁ బండ్రెండుసంవత్సరములు భయంకరమగు నడవులందు ఘోరమృగములతోడను రాక్షసులతోడను గలసిమెలసి జీవింపలేదా ?

క॥ పదపడి దుస్తరమగు ని । పదమూఁడవయేఁడుగడుపఁ • బడుటయరిదిత।
మ్మెదురెఱుఁగమికై యాపద । లొదవినసైరించిరిట్టి • యునికియుఁగలదే॥

టీ॥ పదపడి = పిమ్మట దుస్తరమగు = దాఁటఁగూడని పదమూఁడవయేఁడు కడ
పఁబడుటయరిది = తుదగాంచుట యసాధ్యము ఆపదలొదవినఁ = సంకటములుగలిగినన్నట్టి
అమ్మెఱుఁగమికై = ఇతరులు తమ్మెఱుంగకుండుటకై సైరించిరి = ఓర్చుకొనిరి ఇట్టి
యునికియుఁగలదే = ఇంతటియోర్పును లోకమునఁగలదా ?

తా॥ అంతమాత్రమేకాక కడఁపుటకు సాధ్యముగానిదగు పదమూఁడవ సంవత్సరమును బుచ్చుట యెంతయుఁ గష్టతరమై యుండెను అట్టికాలమున నీపాండవులు తమకెంతచేటుగలిగినను సహించి తమ్మితరులెఱుంగకుండ మెలంగిరి ఇట్లుండుట యెంతటికార్యము !

క॥ మీరలు ధర్మజువర్తన । గౌరవమెఱుఁగుదురకాదె • కావున నాగాం।
ధారితనూభవులకును । వీరలకును హితముగా వి • వేకప్రౌఢిఁ॥

టీ॥ మీరలుఁ ధర్మజువర్తనగౌరవముఁ = ధర్మరాజునడవడిపెంపును ఎఱుఁగుదురుకాదె = ఎఱుంగుదురుగదా కావునఁ ఆగాంధారీతనూభవులకును = దుర్యోధనుఁడు మొదలగువారికిని వీరలకును వివేకప్రౌఢిఁ = తెలివితోడ.

తా॥ అదియటుండ నీధర్మజునియొక్క నడవడికయు గౌరవమును మీరందఱు నెఱింగినదే కావున నాదుర్యోధనాదులకును వీరలకును మేలుగలుగునట్టివిధమున

(ఉద్యోగపర్వము ౧ ఆ)

తా॥ కావునఁ బాండవుల కష్టమునకుఁ రాజులసమూహముకూడ నెట్లయినను నిం గనక దప్పక కూడదను తెప్పల నాశూరులును మనవీరులను మున్నుపోరిన దేవదానవులవలెదే హముచెలిపై నాశలుమాని యుద్ధమునకుఁ బూనుదురు

వ॥ ఇది యిక్కడికార్యంబునకుఁ దోఁచిన తెఱంగక్కడివారిచిత్తవృత్తి యెట్టిదగుట యెఱుంగ మెదిరితలంపెఱుంగక యిదికార్యంబని నిశ్చయింపనగునే కావున నియ్యవ సరంబునకుఁ దగినమానిసి నందులకుంబుచ్చవలయు దుర్యోధనుండు వీరికి రాజ్యంబు పాలిచ్చినమె లట్లుకాక తక్కిన చెప్పుటకుఁ బోలినపని చూచుకొందమనిపలికినవిని బలదేవుం డియ్యకొని రాజలోకంబునాలోకించి యిట్లనియె

టీ॥ ఇది ఇక్కడికార్యంబునకున్ తోఁచిన తెఱంగు = తోఁచినవిధము అక్కడివా రిచిత్తవృత్తి = కౌరవుల మనోవ్యాపారము ఎట్టిదగుట ఎఱుంగమ ఎదిరితలంపున్ = ఎద టివారి యభిప్రాయమును ఎఱుంగక ఇదికార్యంబు = ఇదిచేయఁదగినది అనినిశ్చయింపన్ = అని నిర్ణయించుటకు అగునే = తగునా ! కావునన్ ఈయవసరంబునకున్ = ఈకాలము నకు తగినమానిసిన్ = ఒందులకున్ = పుచ్చవలయున్=పనుపవలయును దుర్యోధనుండు వీ రికిన్ రాజ్యంబు పాలిచ్చినన్ = రాజ్యభాగమిచ్చినచో మేలు అట్లుకాకతక్కినన్ = అట్లుసేయఁజేని అప్పటికిఁబోలినపని = అప్పటికిఁదగినపని చూచుకొందము అనిపలికి నన్ విని బలదేవుండు = బలరాముఁడు ఇయ్యకొని = సమ్మతించి రాజలోకంబున్ = రాజసమూహమును ఆలోకించి = చూచి ఇట్లనియెన్

తా॥ చెప్పండిదిచినవిషయము మనసిద్ధిని నెట్టనసుపఁదగినవిషయము అప్పటఁ గౌరవుల యభిప్రాయమెట్లుండునో యరయింపక కార్య నిశ్చయింపవలయునా కావుననిం దుకై తగినమనుష్యుని బుపువలె దుర్యోధనునిపాలికి పంపి భాగమియ్యంజాలవని చెప్పించి యప్పటి కెద్దియగునో చూచి యట్లునేయుదము అనిశ్రీకృష్ణుండువలుక నందులకు సమ్మతించి బలరాముండు రాజులఁజూచి యిట్లుపలికెను

క॥ హరివాక్యమువింటిరె యది। యిరుదెఱఁగులజనములకును॰హితమును ధర్మో।
త్తరమును నైయున్నది యీ। వెరవున శక్యంబుమనకు॰ వీరలఁదీర్పన్॥

టీ॥ హరివాక్యంబున్ = శ్రీకృష్ణు మాటను వింటరె=వింటిరిగదా ఇది ఇరుదెఱఁగుల జనములకును = రెండు పక్షములవారికిని హితమును = అనుకూలమును ధర్మోత్తరమును = న్యాయముచే నొప్పినదియు ఐ ఉన్నయది వీరలన్ ఈ వెరవునన్ = ఈయుపాయమున తీర్పన్ = సరిచేయుట మనకున్ శక్యంబు = సాధ్యము

తా॥ శ్రీకృష్ణుండు సెప్పినమాటలువింటిరిగదా! అవి రెండుపక్షములవారికి నను కూలము న న్యాయము నైయున్నవి ఇట్లు వీరియుభయులను మనముసమ్మతిపఱుపవచ్చునని నాకుఁదోఁచు చున్నది

చ॥ తమసగపాలుఁ గోలువడె॰ దానిన యిప్పుడు గోరు వీరికిన్।
సముచితవృత్తినిచ్చి తమ॰ సామున సంతసమందయున్కి యు।

క్తము ధృతరాష్ట్రసూనునకు • దాన నపాయములేకయుండుఁ గో।
పముడిగి వీరు సేయుదురు • బాంధవ మిజ్జగముం బ్రియంపడున్॥

టీ॥ తమసగపాలున్ = తమయర్థభాగమును కోలుపడి = పోఁగొట్టుకొని దానిన = దానినె యిప్పుడు కోరు వీరికిన్ సముచితవృత్తిన్ = న్యాయముగా నిచ్చి తమసామునన్ = తమయర్థభాగమున సంతసమందియున్కి = తృప్తిపొందియుండుట ధృతరాష్ట్రసూనునకున్ = దుర్యోధనునకు యుక్తము = తగును దానన్ = అటుసేయుటచే అపాయములేకయుండున్ = కీడులేకుండును వీరున్ = పాండవులును కోపముడిగి బాంధవము సేయుదురు = చుట్టరికము చేయుదురు ఇజ్జగమున్ = ఈలోకముకూడ ప్రియంపడున్ = ఇష్టపడును

తా॥ తమయర్థభాగమును జూదమునం బోఁగొట్టుకొన్న యీపాండవులు దానినే యిప్పుడు కోరుచున్నారు దాని వీరికిచ్చి తక్కినసగము భాగముతోఁ దృప్తిపొందియుండుట దుర్యోధనునకుఁ దగును ఇట్లుసేయుటచే దుర్యోధనునకుఁ గీడుతప్పును పాండవులును ద్వేషముమాని బంధువులగుదురు లోకముకూడ సంతోషించును

వ॥ కావున నిక్కార్యం బెడసేయక యొక్కరుం బనుపవలయు వాఁడునుం జని యభిమతంబు సాధించునప్పుడు

తా॥ కావున జాగుసేయక యిప్పుడిక్కడ యొకనినంపవలయును అట్లుపనువాఁడును మనకార్యము సాధించునప్పుడు

గీ॥ మాటపొందెఱింగి • యోటమై నల్లన।
చేరి కౌరవేంద్రు • చిత్తవృత్తి।
కనుగుణంబుగాఁగ • నానతుండగుచుఁ బ్రా।
ర్థించి యడుగకున్నఁ • దెఱఁగుపడదు॥

టీ। మాటపొందెఱిఁగి = మాటలయొద్దికనెఱిఁగి ఓటమై నల్లనఁ జేరి = అడఁకువతో మెల్లఁగా సమీపించి కౌరవేంద్రు చిత్తవృత్తికి ననుగుణంబుగాఁగన్ = దుర్యోధనునియభిప్రాయమునకుం దగినట్లు ఆనతుండగుచున్ = మ్రొక్కులువెట్టుచు ప్రార్థించియడుగకున్నన్ = వేఁడుకొనియడుగనిచో తెఱఁగుపడదు = మార్గము దొరకదు

తా॥ మాటలపొందిక యెఱిఁగి యడఁకువతోఁ జేరి రాజు ప్రభువగు దుర్యోధనునియభిప్రాయమునకుం దగినట్లుగా మ్రొక్కులిడుచు మంచిమాటలతో యాచించినట్లుగ నడుగకున్నచోఁ గార్యము నెఱవేఱదు

వ॥ అదియెట్లనిన ధర్మనందనుం డతనియుద్ధతికిం బుయిలోడి మైవడఁగల నడవడిం బ్రవర్తిల్లుచుండియు జూదంబువెంట మోసపోయి తొడరి చిక్కునంబడెనే నదియు నతం డక్షవిద్యాపాటవంబు తనకు మిగులలేమిం జేసియు దానాఁడుటమాని గాంధారరాజు నియమించినం దత్కళాకౌశలంబునం బరిణతుండు గావున నాశకునియాడి యుధిష్ఠిరుండొడ్డిన యొడ్డెల్ల గెలుచుచువచ్చె నట్లగుట నాతనియందును గొంతలేదిత్తెఱంగున వార లధర్మపరులని నిందింపరాకునికికిం గారణంబుగా వీరలువచ్చి

నమానిసి వినయంబుతోన యిక్కార్యంబుఁ దీర్చికొనిరావలయుననిన సాత్యకికోపించి యిట్లనియె

టీ॥ అదియెట్లనినన్ ధర్మనందనుండు అతనియుద్ధతికిన్ = వానిదర్పమునకు వుయిలోడి = వెఱచి మైవడిగలనడవడిన్ = శరీరమునందు జ్ఞప్తిగలిగిన వర్తనతో ప్రవర్తిల్లుచుండియున్ జూదంబువెంటన్ = జూదముచే మోసపోయి తొలరి = పూని చిక్కనుండియెన్ అదియును అతండు అక్షవిద్యాపాటవంబు = పాచికలాడుటయందు నేర్పు తనకున్ మిగులలేమిం జేసియు = మిక్కిలిలేదుకావునను ఎంధుజనంబులు తన్నున్ వారించుటయున్ = వలదనుటచేతను తాను ఆడుటమాని గాంధారరాజున్ = శకునిని నియమించినన్ = ఆజ్ఞాపింపఁగా ఆశకుని తత్కళాకౌతుకంబునన్ = ఆవిద్యయందలి నేర్పున పరిణతుండుగావునన్ = సమర్థుడుగావున ఆడి యుధిష్ఠిరుండొడ్డినయొడ్డెల్లన్ = ధర్మజుఁడు పెట్టిన పణమంతయు గెలుచుచువచ్చెన్ అట్లగుటన్ = కావున అతనియందును = శకునియందును లోఅంతలేదు = లోపముగలుగదు ఇత్తెఱంగునన్ = ఇట్లే వారలు అధర్మపరులని నిందింపరాకునికికిఁ గారణంబుగాన్ = అధర్మమందాసక్తిగలవారని వీరిని దూషింపకుండుటకుఁగా వీరలు వుచ్చినమానిసి = అనిచినమనుష్యుఁడు వినయంబుతోనన్ = అడఁకువతోడనై ఇక్కార్యంబున్ తీర్చికొనిరావలయున్ = చక్కఁజేసికొనిరాఁదగును అనినన్ సాత్యకి కోపించి ఇట్లనియెన్

తా॥ ఏలనన ధర్మజుండు దుర్యోధనుని దర్పమునకు వెఱచియుండి మెలఁకువగలిగి వర్తించుచుండియు జూదమునకుఁబూని మోసపోయి తగులుకొనియెను దుర్యోధనుండు జూదమున నేర్పులేనివాఁడగుటచేతను, చుట్టములందఱును దగదనుటచేతను తానైయాడుటమాని తన మేనమామయు గాంధారదేశమునకురాజును నగుశకుని నందులకై నియమించెను అతండు జూదమున నేర్పరిగావున ధర్మజునితోనాడి యాతండుపెట్టిన ధనమంతయు నపహరించెను కావున శకునియందును లోపములేదు ఇవ్విధముననే వీర న్యాయమందాసక్తిగలవారని వారు దూషింపకుండుటకు గారణముగా వీరిచే నంపఁబడినమనుజుఁడు మిక్కిలియడఁకువగలవాఁడై కార్యమనుకూలముచేసికొని రావలయునని బలరాముండు వలుకఁగా సాత్యకి మిక్కిలికోపించి యిట్లనియెను

సాత్యకి దుర్యోధనుకడకు దూతంబంపఁగూడదని చెప్పట

ఆ॥ ఇట్టు లాడఁదగునె • యిదినీకపోలు ని । న్నేమనంగనేర్తు • నిత్తెఱంగు।
పాడిగాఁగఁబూని • పలుకంగఁజెవియొడ్డి । యాదరించువారి • నందుఁగాక॥

టీ॥ ఇట్టులాడఁదగునె = ఇట్లుచెప్పవచ్చునా? ఇది నీకపోలున్ = నీకేన్యాయముగఁదోఁచుచున్నది నిన్నున్ ఏమనంగనేర్తున్ = ఏమనిదండింపవచ్చును ఇత్తెఱంగున్ = ఈవిధమును పాడిగాఁగఁబూని = న్యాయమనితలంచి పలుకంగన్ = మాటలాడఁగా చెవియొడ్డి యాదరించువారిన్ = శ్రద్ధతోవినువారిని అందుఁగాక = దూషించెదను

తా॥ నీవిట్లువలుకవచ్చునా? ఈన్యాయము నీకేతగినదైయున్నదేమో! నిన్నునిందించియుపయోగములేదుగాని తగునని నీవాడంబూనినవెట్టిమాటలను వినుచున్నవారిని నిందింపవలయును జుమా!

క॥ వేడుకఁబుట్టిన జూదం । బాడెనె ధర్మజుఁడు వార ♦ లందఱు సభలోఁ।
గూడికొని పిలిచి బలిమిన । యాడి కపటజయముఁగొనుట ♦ యది తగవగునే॥

టీ॥ ధర్మజుఁడు వేడుకఁబుట్టినన్ = ఆశపుట్టుటచే జూదంబాడెనె = జూదమాడెనా? వారలందఱున్ సభలోఁగూడికొని పిలిచి బలిమిన = బలవంతముగా ఆడి కపటజయముఁగొనుట అది తగవగునే = న్యాయమా?

తా॥ ఆశచే జూదమాడఁగోరి ధర్మరాజుండు కౌరవులకుఁ బూనెనా? కౌరవులందఱు సభలో నుండి యుధిష్ఠిరునచ్చోటునకు బలవంతముగఁ బిలిపించి మోసపుజూదమాడి యిష్వాత్ము న్నోడించుట న్యాయమే కదా?

క॥ ధర్మతనూభవుఁడెస దు । ష్కర్మముఁ దూపించి సభనొ ♦ కండును మైమైఁ।
బేర్మిచెడక పోనేర్చునె । ధార్మికు లింకెట్టివారు ♦ తథ్యంబరయన్॥

టీ॥ ధర్మతనూభవుఁడెసన్ = ధర్మరాజునందు దుష్కర్మము రూపించి = దోషమారోపించి సభన్ ఒకండును మైమైన్ = వెంటనే పేర్మి చెడక = గౌరవహానిచెందక పోనేర్చునె తథ్యంబరయన్ = యథార్థమును విచారింపఁగా ధార్మికులు ఇంకెట్టివారు = ఇట్టివారుగారా?

తా॥ ధర్మజునియందు దోషమును మోపి యెవండేనియు నీసభయం దవమానముం జెందక పోవంగలఁడా! న్యాయమగువర్తన గలవారనఁగా నీధర్మజునివంటువారే కదా!

చ॥ పలికినచందమున్నెఱపి ♦ పైతృకమై తగురాజ్యభాగ మి।
మ్ములఁబడయందలంచి బల ♦ మున్ జలమున్నెఱపంగడంగు వీ।
రలు నొరు వేఁడఁబోదురె య♦ రాతులు సాధులమెత్తురే రణం।
బున జయలక్ష్మిఁజేకొనుటఁ ♦ బోలునె యొండొకరాజధర్మమున్॥

టీ॥ పలికినచందమున్ = చెప్పినయొప్పుదు నెఱపి = చేసి పైతృకమైనను = తండ్రిదియగుచున్న రాజ్యభాగమున్ ఇమ్ములన్ = న్యాయముగా పడయందలంచి = పొందఁగోరి బలమున్ చలమున్ = ద్వేషమును నెఱపంగడంగు = చూపఁబూను వీరలు = ఈ పాండవులు ఒరున్ = ఇతరుని వేఁడఁబోదురే = యాచింతురా! అరాతులు = శత్రులు సాధులమెత్తురే = మెత్తనివారిని లక్ష్యముచేయుదురా! ఒండొకరాజధర్మమున్ = ఇతరమగు రాజకు ధర్మము రణంబునన్ = యుద్ధమున జయలక్ష్మిన్ చేకొనుటఁబోలునె = పొందుటతో సాటియగునా!

తా॥ చెప్పినచొప్పునఁ బండ్రెండేఁడులు వనవాసమును సంవత్సర మజ్ఞాతవాసమునుజేసి, తమతండ్రిదియగు రాజ్యభాగమును దప్పకపొందుటకై బలదర్పములనుజూపఁ బూనుచున్న యీమహాశూరులగుపాండవులొక నీచుని యాచింపఁజగినవారా? శత్రువులు మెత్తనివారిని లక్ష్యముసేయుదురా? రాజధర్మములలో నెద్దియైనను యుద్ధమున జయలక్ష్మినిబొందుటతో సాటియగునా?

గీ॥ సముచితములగు మాటలఁ • జక్కఁబడక
తక్కినేనుక్కివుండగు • ధార్తరాష్ట్రుఁ
గ్రూరశరముల నేనియ్యు • కొల్చువాఁడ
నవని కౌంతేయులకు నిచ్చునట్లుగాఁగ॥

టీ॥ సముచితములగు మాటలన్ = న్యాయమగు మాటలచే చక్కఁబడక = మార్గము నకురాక తక్కినేనే = అక్కినచో అవని = భూమి కౌంతేయులకున్ = పాండవులకు ఇచ్చునట్లుగాఁగన్ ఉక్కివుండగు ధార్తరాష్ట్రున్ = మూర్ఖుఁడగు దుర్యోధనుని క్రూరశరములన్ = భయంకరములగు బాణములచేత నేను ఇయ్యకొలువువాఁడన్ = సమ్మతింపఁ జేయుదును

తా॥ మంచిమాటలతోఁ పాండవుల భాగమునిచ్చుటకు మూర్ఖుఁడగు దుర్యోధనుఁడు సమ్మఁపడేని భయంకరములగు నా బాణములచేత వానిని నేను సమ్మతిపఁజేయఁగలను గదా!

క॥ భీమార్జునులకు రణమున । నేమగలును బ్రతియె వీరు • నేనును సైన్యో
ద్దాములమై నడచిన నే । మామీశులు నెదిరి బ్రతికి • పోవంగలరే॥

టీ॥ రణమునన్ = యుద్ధమున భీమార్జునులకున్ ఏమగలును = ఎంతటివారలును ప్రతియె = సాటియా వీరున్ నేనును సైన్యోద్దాములమై = సేనలలోనొప్పి నడిచినన్ = వచ్చినచో ఏ మామీశులున్ = ఏరాజులైనను ఎదిరి బ్రదికిపోవంగలరే = బ్రతికిపోఁగలరా!

తా॥ యుద్ధమునందు భీమార్జునులకు సాటియగువారు ఎవరుగలరా? ఆయుద్ధమును నేనును యుద్ధమునకు బయలుదేరి సేనలతో నడిచినచో ఏరాజులైన మాయెదుట బ్రదికిపోవంగలరు గదా

ఆ॥ నకులసహదేవులకు • నభిమన్యుఁ బాంచాలవ
ర్గంబు వృష్టివరులు • గడఁగిరేని
నొక్కమాత్రలోన • నుర్వీశ్వరుఁగొనరె సుయో
ధనాదికులము • నుద్ధవిడిని॥

టీ॥ నకులసహదేవులకున్ = నకులసహదేవులకును మిమ్మను = అభిమన్యుఁడు మొదలగు పుత్రుల సమూహమును పాంచాలవర్గంబున్ = పాంచాలరాజు చుట్టములును వృష్ణివరులున్ = యాదవప్రభువులును కడఁగిరేనిన్ = పూనినచో ఒక్కమాత్రలోనన్ = క్షణకాలమున దుర్యోధనాద శతమున్ = దుర్యోధనుఁడు మొదలగు నూర్వురను ఉద్ధవిడిని = పూనికతో ఉర్వీశ్వరుఁగొనరె = ఒక్కమాటు మట్టుపెడింపరా

తా॥ నకులసహదేవులును ఘటోత్కచుఁడు నభిమన్యుఁడు మొదలగు పుత్రుల సమూహమును, పాంచాలదేశ ప్రభుండగు ద్రుపదుఁడును వాని చుట్టములును, యాదవవీరులును బూని రేని దుర్యోధనాదులనూర్వురను నిమిషమాత్రమున మట్టుపెడించి యొక్కమాటు త్రుక్కరా!

క॥ ఈమత్స్యపతి సహాయుఁడు । గా మాకుం జెప్పరాని ♦ కార్యముగలదే।
సామాద్యుపాయపరుఁడు । ద్దామభుజాబలయుతుండి ♦ తఁడు గేవలుఁడే॥

టీ॥ ఈమత్స్యపతి = విరాటరాజు సహాయుఁడుగాన్ = తోడ్పడఁగా మాకున్ జెప్పరానికార్యముగలదే = నెరవేర్పరానిపని యుండునా సామాద్యుపాయపరుఁడు = సామము మొదలగు నాల్గుపాయములయందు శక్తిగలవాఁడు ఉద్దామభుజాబలయుతుండు = మించిన భుజబలమును గలవాఁడు ఇతఁడు కేవలుఁడే = సామాన్యుఁడా ?

తా॥ మత్స్యరాజగు నీవిరాటుఁడు మాకు సహాయము సేయువాఁడుగా గా మాకసాధ్యమగు కార్యమెద్దియేని యుఁగలుగునా ? సామభేదదానదండోపాయములయం దభిరుచిగలవాఁడును సాటిలేని బలమునుగలవాఁడును నగు నీతండు సామాన్యుఁడా ?

క॥ నామతమునఁగార్యము సం । గ్రామముసేయుటయ లెస్స ♦ గాకీలోనన్।
సామవచనంబు లక్కురు । భూమీశ్వరుతోడ నాడఁ ♦ బుచ్చెదరేనిన్॥

టీ। నామతమునన్ = నాయిష్టము నాశ్రయించి కార్యము = సేయందగినది సంగ్రామముసేయుటయ = యుద్ధముసేయుటయే లెస్సగాక = సరిపడక ఈలోనన్ = ఇంతలోపల అక్కురుభూమీశ్వరుతోడన్ = ఆకురుప్రభునితో సామవచనంబులాడన్ = ఒద్దికమాటలాడుటకు పుచ్చెదరేనిన్ = పంపెదరేని

తా॥ ఎట్లేని యుద్ధముసేయుటయే నాయిష్టము అట్లుగాక యింతకులోపల దుర్యోధనునితోడ నొద్దికమాటలాడుటకై యెవరినేని బంపెదమేని

ఉ॥ ధైర్యముదక్క దూత యుచి ♦ తంబుగఁ బాండునృపాలుపాలు రా।
జన్యవరుండు ధర్మజుఁడు ♦ సమ్మతి వేఁడెడునన్న లోకసా।
మాన్యవిధిం దగంగ గరి ♦ మంబున నిచ్చినఁ బుచ్చికొందమ।
న్యోన్యవిరుద్ధభాషణము ♦ లాడినఁ దత్ఫలమాతఁ డొందెడున్॥

టీ॥ దూత ధైర్యముదక్కన్ = భయపడక ఉచితంబుగన్ = తగునట్లు పాండునృపాలుపాలు = పాండురాజుయొక్క రాజ్యభాగమును రాజన్యవరుండు = క్షత్రియోత్తముఁడగు ధర్మజుఁడు వేఁడెడున్ = అడుగుచున్నవాఁడు అన్నన్ లోకసామాన్యవిధిన్ = లోకమునకుఁదగినచొప్పు నాశ్రయించి తగంగన్ గరిమంబునన్ = పెంపుతో ఇచ్చినన్ పుచ్చికొందము అన్యోన్య విరుద్ధభాషణములు ఆడినన్ = ఒకదానికొకటి సంబంధములేనిదిగా మాటలనేని తత్ఫలమున్ = దానిప్రయోజనమును ఆతఁడు ఒందెడున్ = పొందునుగా.

తా॥ మెత్తపడక ధైర్యముగలవాఁడై మనదూత తగువిధమున "యుధిష్ఠిరుండు దమునకుండగు పాండురాజుయొక్క భాగమును గ్రమముగఁ దనకిమ్మని యడుగుచున్నాఁడు" అని యనవలయు అంతమాత్రమున లోకమర్యాదనాశ్రయించి పెంపున నాతండు భూభాగమిచ్చెనేనిఁ బుచ్చుకొందము అట్లుసేయక యొద్దికలేనిమాటలాడినచో దానిఫలము నాతఁడే తప్పక పొందంగలఁడు

వ॥ అనినవిని ద్రుపదుండిదివాఁడు బలదేవుమాట మాటగాదు బలపరాక్రమవంతుండును దుష్టాత్ముండును నైన దుర్యోధనుండు ప్రియవచనంబుల రాజ్యంబుపాలిచ్చుటకొడంబడమి సిద్ధంబు యుద్ధంబునంగాని చక్కఁబడఁడని పలికి మఱియు నిట్లనియె

టీ॥ అనినన్ విని ద్రుపదుండు = పాంచాలరాజు ఇదిపోలున్ = ఈయోచనవాగు బలదేవుమాటమాటగాదు = బలరాముండుచెప్పినది సరికాదు బలపరాక్రమవంతుండును = బలమునుదర్పమునుగలవాఁడును సహాయసంపన్నుండును = తోడ్పాటులెస్సఁ గలవాఁడును దుష్టాత్ముండును ఐనదుర్యోధనుండు ప్రియవచనంబులన్ = మంచిమాటలచే రాజ్యంబుపాలిచ్చుటకున్ = భూమియందుభాగమిచ్చుటకు ఒడంబడమి = సమ్మతింపకుండుట సిద్ధము = సత్యము యుద్ధంబునంగాని = యుద్ధముచేతనేగాని చక్కంబడఁడని పలికి = మార్గమునకురాఁడనిచెప్పి మఱియున్ ఇట్లనియెన్

తా॥ అని పలుకఁగావిని పాంచాలరాజు "బలసాత్యకియాడినమాటలు మిక్కిలివాసిగాయున్నవి బలరామునిమాటలు బాగుపడవు, నీతికి వేఱవిరోధమైయున్నవి అంతబలమును దర్పమునుగలిగి చాలినంత పక్షబలమునుగలిగియున్న దుర్మార్గుఁడు మంచిమాటలచేభూమినిచ్చుట యబద్ధము యుద్ధముచేతనేకాని వేఱుమార్గమున వాఁడు మార్గమునకురాఁడని" చెప్పి యిమ్మాట

క॥ మృదుభాషణములదుర్జన। హృదయములు ప్రసన్నతాము • హీవఁబొందునె
యొల్లిదముగఁగొని యంతంతకు।మదమెక్కంగాక దురభి•మానముపేర్మిన్॥

వ। అదియునుంగాక

టీ॥ దుర్జనహృదయములు = దుష్టులచిత్తములు మృదుభాషణములన్ = మెత్తనిమాటలచే ప్రసన్నతామహిమఁబొందునె = చల్లబడి కరుగుంబడుచుఁ గలవా! ఎల్లిదముగఁగొని = లోఁకువచేసికొని దురభిమానముపేర్మిన్ = అహంకారముయొక్క పెంపుచే అంతకంతకున్ మదమెక్కంగాక = పొగరుమెండగును గాని

తా॥ చల్లని ప్రార్థనావాక్యములచే దుర్జనులయొక్క మనస్సు కొంచెమేని మెత్తపడదుగాని, ఆమెత్తనిమాటలనే లోఁకువగాఁగొని గర్వముచే నంతకంతకుఁ బొగరునొందును అది మాత్రముగాక

గీ॥ కూటికై ద్రోణభీష్ములు • కుమతియనక।
యనుసరింతురు ధృతరాష్ట్రుఁ • డనుతనూజ।
తృష్ణమానసివాఁడు రా • ధేయుబోటి।
తులువలెల్లను నతని స • ద్బుద్ధియండ్రు॥

టీ॥ ద్రోణభీష్ములు కుమతియనక = దుష్టుఁడనక కూటికై= అన్నముసంపాదించికొన అనుసరింతురు = ఆశ్రయించియుండువారు ధృతరాష్ట్రుఁడును తనూజతృష్ణన్ = కొ

డుకులపై మోహము మానని వాఁడు = వదలఁడు రాధేయుఁ డాటి = కర్ణుని వంటి తులువలెల్లను = పోకిరు లందఱు అతనిక్ సద్బుద్ధియుం గ్రు = మంచిబుద్ధి గలవాఁడందురు

తా॥ అన్నము నకై యాశ్రయించి యున్నవారుగావున ద్రోణాచార్యుఁడును భీష్ముఁడును దుర్యోధనుని దండింపఁజాలరు ధృతరాష్ట్రుండు దనకొడుకులయందు మోహము నుంచియున్నవాఁడు కర్ణుఁడు మొదలగు దుర్జనులందఱు నాదుర్యోధనుని గుణములు మంచివని కొనియాడుచుందురు

వ॥ కావున నతండు దుర్వినీతుండై యుండు నెల్లభంగుల సమరంబు గాఁగలయది యీసమయంబున బలంబులఁ గూర్చికొని పిలువందగు రాజులం బిలువంబంచి యుద్ధసన్నద్ధులమై యుండవలయు సుయోధనుండును దోడాసపడి పుచ్చు నుచితపరులగు నరపతులు దొలుత చెప్పినవారికి సహాయత్వంబుఁ జేయఁజూతురు మనము వెసగల కాలరుల వేగంబుచ్చి శల్య కేకయ జరాసంధతనయ ధృష్టకేతుప్రభృతులైన భూపతులకును వారివారి బంధుమిత్రజనంబులకు నెఱింగించుట కార్యం బిది నాకుం బోలిన తెఱంగని పలికి తన కెలన సముచితాసనంబున నున్న విప్రవరుం జూపి

టీ॥ కావునక్ అతండు దుర్వినీతుండై యుండుక్ = అడఁకువ లేకయుండును ఎల్లభంగులక్ = ఎటు సూచినను సమరంబు = యుద్ధము కాఁగలయది = తప్పక నడచును ఈసమయంబునక్ బలంబులక్ = సేనలను కూర్చుకొని పిలువందగు రాజులక్ పిలువంబంచి = పిలువనంపి యుద్ధసన్నద్ధులమై = యుద్ధమునకుఁ బూని ఉండవలయుక్ సుయోధనుండును తోడాసపడి పుచ్చును = సహాయముం గోరి మనుష్యుల నంపును ఉచితపరులగు = క్రమవర్తన గల నరపతులు = రాజులు తొలుత చెప్పినవారికి = ముందు చెప్పినవారికే సహాయత్వంబుక్ = తోడ్పాటును చేయఁ జూతురు మనము వెసగల = వేగము గల కాలరులక్ = వర్తమానము గొనిపోవువారలను వేగంబ పుచ్చి = త్వరలో నంపి శల్య కేకయ జరాసంధతనయ = జరాసంధుని పుత్రుఁడును ధృష్టకేతుప్రభృతులైన = ధృష్టకేతుఁడు మొదలగు భూపతులకును = రాజులకును వారివారి బంధుమిత్రజనంబులకుక్ = వారివారి చుట్టములకును స్నేహితులకును ఎఱింగించుట కార్యంబు = తెలుపుట ముఖ్యము ఇది నాకుక్ పోలిన తెఱంగు = తగినవిధము అని పలికి తన కెలనక్ = తన ప్రక్కన సముచితాసనంబునక్ = తగినపీఠమున ఉన్న విప్రవరుక్ = ఉన్నట్టి బ్రాహ్మణోత్తముని చూపి

తా॥ ఆహేతువుచేతనే వాఁడు కేవలము గర్వించియుండును ఎటుచూచినను యుద్ధము కాకమానెడు విధము గలుగదు మనము సేనలఁ గూర్చికొనుట కిప్పుడే మేల్కొనవలయు మనకుఁ దోడ్పడు రాజులను బిల్వనంపి యుద్ధమునకు మనము సిద్ధముగ నుండవలయును దుర్యోధనుండు సహాయముం గోరి కొందఱు రాజులకడకు మానిసులం బుచ్చును నీతిమంతులగు రాజులు ముందు కోరినవారికి సహాయము చేయుదురు కావుననే వేగముగ నడువంగల భటులం బీ వర్తమానముం గొనిపోఁ బంపవలయును శల్య కేకయులను, జరాసంధపుత్రుని, ధృష్టకేతుని మఱియును రాఁగల రాజులను వారిబంధువులతోడను మిత్రులతోడను బిలువనంపుట ముఖ్యము నాకుం దోఁచిన తెఱంగు నెఱింగించితి నని చెప్పి తన ప్రక్కఁ దగుపీఠముపైనున్న బ్రాహ్మణోత్తమునిం జూపి

క॥ ఇతండుమదీయాగ్రపురో । హితుండితనికెల్లపనులు • నెఱింగించి తగన్।
ధృతరాష్ట్రుకడకుం బనుపుండు । చతురవచనరచనఁగ అపి • సంప్రీతిమెయిన్॥

టీ॥ ఇతండు మదీయాగ్రపురోహితుండు = నాపురోహితులలో మొదటివాఁడు ఇతనికిన్ ఎల్లపనులున్ ఎఱింగించి తగన్ ధృతరాష్ట్రుకడకున్ చతురవచనరచనంగ అపి = నేర్పుగమాటలు కల్పననేర్చి సంప్రీతిమెయిన్ = సంతోషముతోడ పనుపుండు

తా॥ ఈబ్రాహ్మణోత్తముండు నాపురోహితులలో మొదటివాఁడు సంగతులన్నియు నీతనికిం దెలిపి నేర్పుగలమాటలంగ అపి సంతోషముతోడ ధృతరాష్ట్రునికడ కనుపుండు

ఉ॥ ఆతనిపమ్ముఖమ్మునఁ ద • దగ్రతనూజుకడ న్మరున్నదీ।
జాతునిసన్నిధిం • గలశసంభవునొద్దఁ గ్రమోదితంబుగా।
నితెఱఁగిట్టులాడుమని • యేర్పడ నంతయుఁజెప్పిపుచ్చఁగా।
నీతిమెయిందగంబలుకు • నెయ్యము లాభము పెంపుఁజూప్పడున్॥

టీ। ఆతనిసమ్ముఖమ్మునన్ = ఆతనియెదుట తదగ్రతనూజుకడన్ = ఆతనిపెద్దకొడుకుముందును మరున్నదీజాతుని సన్నిధిన్ = భీష్మునియొద్దను కలశసంభవు నొద్దను = ద్రోణునికడను క్రమోదితంబుగాన్ = న్యాయముగాఁదగినట్లు ఈతెఱఁగిట్టులాడుమని = ఈమాటలిట్లుచెప్పుమని ఏర్పడన్ = స్పష్టముగా అంతయున్ చెప్పిపుచ్చఁగాన్ = చెప్పిపంపితిమేని నీతిమెయిన్ = న్యాయముచూప్పున తగన్ పలుకు నెయ్యమున్ = స్నేహము లాభమున్ పెంపున్ = గౌరవమును చూప్పడున్ = కలుగును

తా। ఆధృతరాష్ట్రునియెదుటను, ఆతనిపెద్దకొడుకగు దుర్యోధనునియెదుటను, గంగాపుత్రునితోడను ద్రోణునియొద్దను పలుకుచు చెప్పునప్పుడు నీయీమాటలనిట్లిట్లాడుమని చెప్పి పంపినచో న్యాయమునెఱిఁగి మాటలాడును స్నేహమును లాభమును గౌరవమును దానివే లభించును

వ॥ అనిన వాసుదేవుండు పాంచాలపతివచనంబు లుచితంబులైయున్నయవి యిట్లుగిన చేయవలయునని యెపరికి మఱియు నిట్లనియె

టీ॥ అనినన్ వాసుదేవుండు పాంచాలపతి వచనంబులు = ద్రుపదుని మాటలు ఉచితంబులైయున్నయవి = న్యాయమైయున్నవి ఇట్లుగిన = ఇట్లే చేయవలయున్ అనిపలికి మఱియున్ ఇట్లనియెన్

తా। అనిద్రుపదుండు పలుకఁగా శ్రీకృష్ణుండు 'పాంచాలుండాడిమాటలు న్యాయమైయున్నవి అట్లేచేయుటతగును' అనిపలికి యింకను ఇట్లనియెను

౨ క॥ కౌరవులును పాండవులును । నారయ నాకొక్కరూప • యట్లగుటంఁదగన్।
వారును వీరును దమతమ । నేరిమిమెయి దరణియేలి • నెగడఁగఁజూతున్॥

టీ। కౌరవులున్ పాండవులున్ ఆరయన్ = విచారింపఁగా నాకున్ ఒక్కరూప = ఒకేవిధము అట్లగుటన్ = కావున వారును వీరును తమతమ నేరిమిమెయిన్ = రినేర్పుచూప్పున ధరణిన్ = భూమిని ఏలి నెగడఁగన్ = ఏలిసుఖపడఁగా చూతున్

తా॥ కౌరవులును బాంధవులును నాకు మిక్కిలి బంధువులేకాని యొకరధికులుగారు కావుననే మీ రుభయులును దమతమభాగములను బంచికొని నేర్పుతో నేలుచుండవలెనని నాకదియే సంతోషకరము

గీ॥ పెండ్లికిని బిల్వఁబంచినఁ ♦ బ్రియముతోడ।
నేగుదెంచితి మిన్నాళ్ళు ♦ నెల్ల యొప్పి।
దములఁ జూచితి మిచ్చోటఁ ♦ దడవుగాఁగ।
నిలువఁదీఱదు పోయిరా ♦ వలయు మాకు॥

టీ॥ పెండ్లికిని పిల్వఁబంచినన్ = పిలువనంపఁగా ప్రియముతోడన్ = సంతోషముతో ఏగుదెంచితిమి = వచ్చితిమి ఇన్నాళ్ళు ఎల్లయొప్పిదములన్ = అన్నివిభవములను చూచితిమి ఇచ్చోటన్ = ఇచ్చట తడవుగాఁగన్ = ఆలస్యముగా నిలువఁదీఱదు = ఉండుటకు వీలులేదు మాకున్ పోయిరావలయున్ = పోవుటముఖ్యమైయున్నది

తా॥ అభిమన్యునిపెండ్లికై పిలుపించిరిగావున సంతోషముతోవచ్చితిమి నాఁడు మొదలు ప్రయోజనము లన్నియుంగని యానందించితిమి విశేషకాల మిందుండుటకవకాశము లేదు మేము ప్రయాణముచేయుదుము

వ॥ అనిపలికి ద్రుపదునాలోకించి మీరు మాకెల్లవారికి గురుస్థానంబు మీమాట యనిన ధృతరాష్ట్రుండు బహుమానంబుసేయు మిమ్ము శాంతనవుండును గొనియాడు మీయందు ద్రోణకృపాదులు సఖ్యంబుపాటింతు రట్లగుటంజేసి

టీ॥ అనిపలికి ద్రుపదున్ ఆలోకించి = చూచి మీరు మాకెల్లవారికిన్ = మాకందఱకు గురుస్థానంబు = ఆచార్యులవంటివారు మీమాటయనినన్ ధృతరాష్ట్రుండు బహుమానంబుసేయున్ = గౌరవించును మిమ్మున్ శాంతనవుండును = భీష్ముఁడును కొనియాడున్ = పొగడును మీయందున్ ద్రోణకృపాదులు = ద్రోణుఁడు కృపుఁడు నశ్వత్థామయు సఖ్యంబు = స్నేహము పాటింతురు = చేయుదురు అట్లగుటంజేసి = ఆహేతువుచేతనే

తా॥ అనిపలికి శ్రీకృష్ణుండు ద్రుపదునింగని మీరు మాకందఱకు గురువులవంటివారు మీమాటలకు ధృతరాష్ట్రుండు గౌరవముసేయును, భీష్ముండు పొగడును, ద్రోణకృపాశ్వత్థామలు స్నేహముంగలిగియుందురు గావుననే

గీ॥ పాండవార్థమై యొక్కరుఁ ♦ బనుప మీక।
భరము మీపలు కందఱు ♦ పలుకు మీరు।
తెలుఁగుపఱుపంగ మిగిలి యు ♦ ద్రేకులైన।
వారు చేయుదురు విమల వి ♦ చారవిభవ॥

టీ॥ పాండవార్థమై = పాండవులమేలుకై ఒక్కరున్ = ఒకనిని పనుపన్ = పంపుట మీకభరము = మీభారమేను మీపలుకు = మీరుసెప్పుమాట అందఱుపలుకు = మేమందఱముఁగూడి చెప్పునట్టిమాటవంటిది మీరు తెలుఁగుపఱుపంగన్ = మార్గము కల్పించుచుండఁ

గా మిగిలి = మించి * ఉద్రేకులైనవారు = పొగరెక్కినవారు చెడుదురు విమలవిచారవిభవ = నిర్మలమగుయోచనయను సంపదఁ గలవాఁడా!

తా॥ పాండవులకార్యమునకై ధృతరాష్ట్రునికడకు మానిసినంపుట మీభారమై యున్నది మీరు సెప్పిపంపుమాటలు మేమందఱము సెప్పినమాటలుగా సమ్మతింతుము మీరిట్లొద్దిక చేయంబూనఁగా గర్విగనై మీమాటవిననివాఁడు చెడుటసిద్ధము, నిర్మలమగు నాలోచనయొక్క పెంపుగలవాఁడా!

క॥ పొందైనలెస్స విరసపుఁ। గ్రందయ్యెడు చందమైన • రాజుల నెల్లన్।
ముందరరావించి క్రమం। బొందఁగ మముఁబిలువఁబంపుఁ • డొయ్యనఁబిదపన్॥

టీ॥ పొందైన్ = సఖ్యముకూడెనా! లెస్స = మంచిది విరసపుక్రందయ్యెడుచందమైనన్ = విరోధముచే సందడియగురీతియయ్యెనా రాజులనెల్లన్ = మనకాప్తులగురాజులనందఱను ముందరరావించి = ముందుగాఁబిలిపించి క్రమంబొందఁగన్ = వరుసన పిదపన్ ఒయ్యనన్ = సావకాశముగా మముఁ బిలువన్ పంపుము

తా॥ ఒద్దికయయ్యెనాయుక్తమేయగును అట్లుగాక శరించినయెడల వరుసన మనకాప్తులగు రాజులనందఱను ముందుపిలుపించి పిమ్మట మెల్లగనే మాకుఁ జెప్పిపంపుఁడు

క॥ మీపనుపున రాజ్యముపా। లీపాండుతనూభవులకు • నీకున్న భుజా।
టోపభయంకరుఁడర్జును। కోపానలమడరి ముట్టి • కొనదే వారిన్॥

టీ॥ మీపనుపునన్ = మీరునియమించినట్లుగనే రాజ్యముపాలు = రాజ్యమందలి భాగమును ఈపాండుతనూభవులకున్ = ఈపాండవులకు ఈకున్నన్ = ఇయ్యని పక్షమున భుజాటోపభయంకరుఁడర్జును కోపానలము = భుజబలముచే భయమును గలిగించువాఁడగు నర్జునునియొక్క కోపమను నగ్ని అడరి = వ్యాపించి వారిన్ ముట్టికొనదే = చుట్టుముట్టదా!

తా॥ మీరునియమించిన చొప్పుననే ధృతరాష్ట్రుఁడు పాండవులభాగమును వారికియ్యనిచో, భుజబలముచే గర్వాగ్రభయంకరుఁడైయున్న యీయర్జునునియొక్క కోపమను నగ్నిహోత్రము వారినఁజుట్టుకొనక యుండునా

చ॥ అని గమనోన్ముఖుండయి ము • రాంతకుఁ డాద్రుపదుండు ధర్మనం।
దనుఁడు వృకోదరాదులగు • తమ్ములు మత్స్యమహీవిభుండు ద।
న్ననుప హలాయుధప్రభృతి • యాదవలోకముతోడ రా ముదం।
బున నిజపట్టణంబునకుఁ • బోయె సముజ్జ్వల వైభవంబునన్॥

టీ॥ అని గమనోన్ముఖుండయి = ప్రయాణమైనవాఁడయి మురాంతకుఁడు = శ్రీకృష్ణుఁడు ఆద్రుపదుండున్ ధర్మనందనుఁడున్ = ధర్మరాజును వృకోదరాదులగుతమ్ములున్ = భీముఁడు మొదలగు నాతనితమ్ములును మత్స్యమహీవిభుండున్ = విరాటరాజును తన్ననుపన్ = తన్ననుపుచుండఁగా హలాయుధప్రముఖ యాదవలోకము = బలరాముఁడు మొదలగు యాదవుల సమూహము తోడరాన్ = వెంటవచ్చుచుండఁగా ముదంబునన్ = సంతోషముతో సముజ్జ్వలవైభవంబునన్ = మిక్కిలిపెంపున నిజపటణంబునకున్ = తన పట్టణమగుద్వారకకు పోయెన్

తా॥ అనిపలికి శ్రీకృష్ణుఁడు ద్రుపదవిరాటరాజులును, ధర్మజభీమార్జునాదులును వెంటవచ్చి అన్నను పంగా బలరాముఁడు మొదలగు యాదవవీరులసమూహమంతయుఁ దనవెంటవచ్చుచుండఁగా సంతోషముతోఁజని మహత్తరమగు విభవముతోఁ దనపట్టణమునం బ్రవేశించెను

వ॥ వివాహమహోత్సవంబునకు వచ్చిన తక్కటిరాజులును సమరసన్నాహంబునకై తంతతమపురంబులకుంజనిరి తదనంతరంబ

తా॥ ఈపెండిలికై వచ్చియుండిన తక్కినరాజులందఱును యుద్ధమునకు వలయుబలమును గూర్చికొనుటకై వారివారిపట్టణములకుం బోయిరి అటుపై

క॥ సమరమునకుఁదగునుద్యో। గమునఁ బ్రవర్తిల్లిరెలమిఁ • గౌంతేయులు మ।
త్స్యమహీనాథుఁడునుత్సా।హము సేసెన్ ద్రుపదవిభుఁడు • నాయితమయ్యెన్॥

టీ॥ కౌంతేయులు = పాండవులు ఎలమిన్ = సంతోషముతో సమరమునకుఁదగునుద్యోగమునన్ = యుద్ధమునకుఁదగు యత్నమున ప్రవర్తిల్లిరి = మెలఁగిరి మత్స్యమహీనాథుఁడున్ = విరాటరాజును ఉత్సాహము సేసెన్ = యత్నము సేసెను ద్రుపదవిభుఁడున్ ఆయితమయ్యెన్ = సిద్ధపడియెను

తా॥ పాండవులు యుద్ధమునకుఁదగు ప్రయత్నము సేయుచుండిరి విరాటరాజందులకే యత్నము సేయుచుండెను ద్రుపదరాజు యుద్ధమునకు సిద్ధమై వేచియుండె

వ॥ ఇట్లు సన్నద్ధులై వెడలి వీడువిడిసి తమకు ననురక్తులైన రాజులపాలికిం దగిన దూతలం బనిచి రంతట దుర్యోధనుండు వీరలచందంబు విని తానును దనమిత్రగణంబైన రాజలోకంబునెల్ల రావించిన

టీ॥ ఇట్లు సన్నద్ధులై = సిద్ధపడి వెడలి వీడువిడిసి = ఒకచోటఁజేరి తమకుననురక్తులైన రాజులపాలికిన్ = తమకిష్టులగు రాజులయొద్దకు తగినదూతలన్ పనిచిరి అంతటన్ దుర్యోధనుండు వీరలచందంబున్ = వీరివిధము విని తానును తనమిత్రగణంబైన రాజలోకంబునెల్లన్ = తనకనుకూలురైన రాజులసమూహమునంతయు రావించినన్ = రప్పింపఁగా

తా॥ ఇట్లు సిద్ధపడికదలివచ్చి యొకచోటఁజేరి తమకిష్టులగు రాజులయొద్దకుఁ దగినదూతలనంపిరి అంతట దుర్యోధనుండు వీండ్రయత్నములనువిని తనస్నేహితులగు రాజులకడకు సహాయముంగోరి తానును దూతలనంపి రప్పించెను

క॥ ఇభ తురగ స్యందనగతి । రభసంబునఁ బృథివియదుర • రాఁదొడఁగిరి భూ।
విభులు నలుదిక్కులను లో । కభయంకరలీల నుభయ • కటకంబులకున్॥

టీ॥ ఇభతురగస్యందనగతి రభసంబునన్ = ఏనుఁగులయొక్కయు గుఱ్ఱములయొక్కయు రథములయొక్కయుఁ దోడ్తోపులచే పృథివి = భూమి అదురన్ భూవిభులు = రాజులు నలుదిక్కులను = నాల్గుప్రక్కలనుండియు లోకభయంకరలీలన్ = లోకములకు భయమును గలిగించువిలాసముతో ఉభయకటకంబులకున్ = రెండుపక్షములకును రాఁదొడఁగిరి = వచ్చుటకారంభించిరి

తా॥ ఏనుఁగులు గుఱ్ఱములు రథములు మొదలగువాని రాయిడిచే భూమియదరుచుండ

నన్నిదిక్కులనుండియు రాజులు రెండుకక్షులకును లోకములకుభయమునుగలిగించునట్టి రీతితో డ రాసాగిరి

వ॥ అట్టియెడ నజాతశత్రు ననుమతివడసి పాంచాలపతి వయోజ్ఞానవృద్ధుండైన తనపురోహితుం గురుపతిపాలికిం బనుచువాఁడై యతనిరావించి

తా॥ ఆసమయమున ధర్మరాజుయొక్క యనుమతినిబొంది పాంచాలదేశపురాజు జ్ఞానముచేతను వయస్సుచేతను పెద్దవాఁడగు తనపురోహితుని ధృతరాష్ట్రునియొద్ద కనుపందలంచి యాతనిఁబిలిపించి

ద్రుపదుండు దనపురోహితుని దుర్యోధనుకడకుఁ బంపుట

క॥ హితుఁడవు మతిమంతుండవు। చతురవచనకోవిదుఁడవు • సమయజ్ఞుఁడవు।
న్నతవంశవర్ధనుఁడ విం। గితవేదివి నెచ్చెలివి సు • కృతి వల్లగుటన్॥

టీ॥ హితుఁడవు = మేలుకోరువాఁడవు మతిమంతుండవు = బుద్ధిమంతుండవు చతురవచనకోవిదుఁడవు = నేర్పుగలమాటలయందు పండితుఁడవు సమయజ్ఞుఁడవు = కాలమునెఱింగినవాఁడవు ఉన్నతవంశవర్ధనుండవు = గొప్పవంశమున బుట్టినవాఁడవు ఇంగితవేదివి = ఎదటివారి యభిప్రాయము నెఱుంగఁగలవాఁడవు నెచ్చెలివి = మిక్కిలిస్నేహితుఁడవు సుకృతివి = పుణ్యాత్ముఁడవు అట్లగుటన్ = కావుననె

తా॥ నాకాప్తుఁడవు, బుద్ధిమంతుఁడవు, నేర్పుగలమాటలయందుఁ బాండిత్యము గలవాఁడవు, కాలస్వరూపమెఱింగినవాఁడవు, గొప్పవంశమున బుట్టి పెరిగినవాఁడవు, ఇతరుల ముఖమునుగాంచి వారిభావముల నెఱుంగఁజాలుదువు, ప్రియమిత్రుఁడవును బుణ్యాత్ముఁడవును గావున

సీ॥ నాకుఁ గర్తవ్యమగుపని • నీకుఁ జేయఁ
దగవు గావున నెల్లవి • ధములఁ బూని।
పాండవార్థంబు ధృతరాష్ట్రు • పాలికరిగి
నేర్పువాటించి కార్యంబుఁ • దీర్పవలయు॥

వ॥ అనిచెప్పి యొడంబఱచి యతనితో మఱియు నిట్లనియె

టీ॥ నాకున్ కర్తవ్యమగుపని = విధిగాఁజేయవలయుపని నీకున్ చేయన్ తగవు = న్యాయము కావునన్ ఎల్లవిధములన్ పూని పాండవార్థంబు = పాండవులమేలుకై ధృతరాష్ట్రుపాలికిన్ = ధృతరాష్ట్రునొద్దకు అరిగి నేర్పువాటించి = నేర్పుచూపి కార్యంబుదీర్పవలయున్ = పనిచేయందగును

తా॥ నేను విధిగాఁ జేయవలయుకార్యము నీకును విధియేకదా! కావున సర్వప్రయత్నములచేతను బాండవులశుభమునకై నీవు ధృతరాష్ట్రునొద్దకేగి నేర్పు నుపయోగించి కార్యము చక్కసేయవలయును అని యాబ్రాహ్మణుని సమ్మతపఱచి యాతనితోడనె మఱియు నిట్లనియెను

క॥ విను కొడుకుగొన్న వేదురు। గాని కొట్టినతిండికాఁడు ♦ కుటిలుం డతఁడా
జనపతిచందము ధర్మజు । ననుపమశీలంబు నెఱుఁగు ♦ దది యట్లుండెన్॥

టీ॥ విను అతఁడు = ఆధృతరాష్ట్రుఁడు కొడుకుగొన్న వేదురుగొని=కొడుకునకుం బట్టినదెట్టినె కొని కొట్టినతిండికాఁడు = అనుసరించుమూర్ఖుడు కుటిలుఁడు = వెరునడతం గలవాఁడు ఆజనపతిచందమున్ = ఆరాజుయొక్కనడవడియు ధర్మజు ననుపమశీలంబున్= ధర్మరాజుయొక్క సాటిలేనియాచారముచు ఎఱుఁగుదు = ఎఱింగియున్నావుగదా। అదియట్లుండెన్ = ఆమాట యటుండనిమ్ము

తా॥ బ్రాహ్మణోత్తమా! వినుము ఆ గ్రుడ్డిరాజు కొడుకున కేదెట్టిపట్టినఁ దాను నట్టి వేషమునె వేయునట్టిమూర్ఖుఁడు కపటముగావర్తించును ఆరాజుయొక్క నడవడియు ధర్మరాజుయొక్క యాచారమును నీవెఱింగినవియే గదా అది యటుండనిమ్ము

• ఆ॥ పుడమిపాలు పాండవులకు ♦ నడుగఁబోయి।
నీవు ధృతరాష్ట్రుతో ధర్మ ♦ నిష్ఠమైన।
యుచితమాడిన నందుఁ బొం ♦ దొందియున్న।
దొరల భృత్యుల మనములు ♦ దిరుగఁబడవె॥

టీ॥ పాండవులకున్ పుడమిపాలున్ = భూమియొక్కభాగము అడుగఁబోయి నీవుం ధృతరాష్ట్రుతోన్ ధర్మనిష్ఠమైన = ధర్మమునందలినియతితో ఉచితమాడినన్ = తగుమాట లాడితివేని అందున్ పొందొందియున్న = కూడియున్న దొరలభృత్యులమనములు = దొరలయొక్కయు సేవకులయొక్కయు మనస్సులు తిరుగఁబడవె = మార్గమునకు రాకుండునా!

తా॥ ఆరాజ్యమునందుఁ బాండవులకు రాఁదగుభాగము నడుగంబోయి నీతినిదప్పక నీవు రమ్యముగ మాటలాడినచో నందున్న ప్రభువులయొక్కయు సేవకులయొక్కయు మనస్సులు మంచమార్గమునకు రాకమానువా

క॥ గురుభీష్మాదులమనములు । దురమునకుం జొరకయుండ ♦ దుర్యోధనుఁడా।
తురుఁడై యొడఁబఱుపఁగ ని । ప్పురుసున నెరవైన జిచ్చు ♦ వడు బలమెల్లన్॥

టీ॥ గురుభీష్మాదులమనములు = ద్రోణభీష్ములమనస్సులు దురమునకున్ = యుద్ధమునకు చొరకయుండన్ = ప్రవేశింపకయుండఁగా దుర్యోధనుఁడు ఆతురుఁడై = నొచ్చి ఒడఁబఱుపఁగన్ = సమ్మతిపఱచుచుండఁగా ఇప్పురుసునన్ = ఇట్లు ఎరవైనన్=భేదముగల్గినచో బలమెల్లన్ = సేనయంతయు జిచ్చువడున్ = పేదవడును

తా॥ ద్రోణభీష్మాదులకు యుద్ధముసేయ నిష్టము లేకుండుటయు దుర్యోధనుఁడుమాత్రము యుద్ధముసేయుఁ దివురుటయుఁ గలుగఁగా నీభేదముంగని సేనలెల్ల నుత్సాహము చెడినదియగును

ఉ॥ పాండుతనూభవుల్ పడెన ♦ పాటును బంధులకెల్లఁ దెల్పుచుం।
బండిత వృద్ధ సజ్జనుల ♦ పాలికిఁబోయి కులోచితంబుగా।

కుండుట మాపిచెప్పుచుఁ బ్రియోక్తుల దక్కటివారికెల్ల మే
లొండొకచంద మొప్పదని యుల్లములం దలపోయఁ జేయుచున్॥

టీ॥ పాండుతనూభవుల్ = పాండుపుత్రులు పడినపాటులు = పొందినకష్టములు బం ధువులకెల్లన్ = చుట్టములకందఱకును తెల్పుచున్ పండితవృద్ధసజ్జనులపాలికిన్ = పండితుల యొక్కయు ముసలివాండ్రయొక్కయు యోగ్యులయొక్కయు దగ్గఱకు పోయి కులోచితంబుగాకుండుటన్ = కులమునకుఁదగినపనికాదనుట చూపి చెప్పుచున్ తక్కటివారికెల్లన్ = తక్కినవారికందఱకు మేలు ఒండొకచందము = మఱియొకవిధము ఒప్పదని=తగదని ఉల్లములందఁబోయన్=మనస్సులఁదలంచునట్లు ప్రియోక్తులన్=మంచిమాటలచే చేయుచున్

తా॥ పాండవులు పొందినకష్టములను జుట్టములకెల్లఁ దెలియంజెప్పుచుఁ బండితులయొక్కయుఁ బెద్దలయొక్కయు యోగ్యులయొక్కయు దగ్గఱకుంబోయి కౌరవు లిట్లుచేయుట కులమునకుం దగినయాచారముకాదని పలుకుచుఁ దక్కినవారికందఱకు, వేఱువిధముగ వర్తించుట న్యాయముగాదని మనంబులందోఁచునట్లుగా హితమగుమాటలు సెప్పుము

వ॥ మఱియును సమస్తజనంబులమనంబులుఁ బ్రియోక్తుల నిక్కడ వ్రాలునట్టి యుపాయంబులెన్నిగల వన్నియు నయ్యైతగవుమై నాచరించి చరియించునది యిచ్చట విరాటుకొలువుకూటంబునం బుట్టిన కృష్ణాదుల సంవాదంబు తెఱంగును మనమెఱిఁగిన యదియ తదనురూపంబుగాఁ బలికి పాండవులకుఁ దేజోలాభంబు గలుగఁజేయుట కర్తవ్యంబు నీవుకరినగరంబునవసియించి ధృతరాష్ట్రగాంగేయవిదురగురుకృపాదులయిండ్లకరిగి నానాటికి వారిచిత్తంబులతెఱం గెఱిఁగి ప్రవర్తింపుము దైవగతింజేసి నీయాడినసూత్రంబునకు సుయోధనుం డొడఁబడియెనేని యదియ సకలజనసమ్మతంబైనవిధంబు దాన నజాతశత్రుండును బ్రీతుండగుఁ బోయిరమ్మని నిశ్చయంబుచేసిన నమ్మహీసురవరుండు

టీ॥ మఱియున్ సమస్త జనంబులమనంబులున్=అందఱమనస్సులును ప్రియోక్తులన్ ఇక్కడ వ్రాలునట్టి యుపాయంబులు=మనయందు మొగ్గునట్టినేర్పులు ఎన్నికలవు అన్నియున్ అయ్యైతగవుమై=ఆయానీతితో ఆచరించి చేసి చరియించునది=మెలఁగవలయు ఇచ్చటన్ విరాటుకొలువుకూటంబునన్ = ఈవిరాటరాజుయొక్కసభయందు పుట్టినకృష్ణాదుల సంవాదంబు తెఱంగున్ = కృష్ణుఁడు మొదలగు వారిప్రసంగము యొక్కవిధము మనమెఱింగిన యదియ తదనురూపంబుగాన్ = ఆసంవాదంబున కనుకూలముగా పలికి పాండవులకున్ తేజోలాభంబుగలుగఁజేయుట=దర్పమునుపెంచుట కర్తవ్యంబు=ముఖ్యము నీవు కరినగరంబునవసియించి=హస్తినాపురియందేయుండి ధృతరాష్ట్రగాంగేయవిదురగురుకృపాదులయిండ్లకున్ = ధృతరాష్ట్రుఁడు భీష్ముఁడు విదురుఁడు ద్రోణాచార్యకృపాచార్యులు మొదలగు వారియిండ్లకు అరిగి నానాటికిన్ వారిచిత్తంబుల తెఱంగున్ = వారియభిప్రాయము లుండురీతి ఎఱింగి ప్రవర్తింపుము = మెలఁగుము దైవగతింజేసి = అదృష్టవశమున నీయాడినసూత్రంబునకు = నీవుచెప్పెడుమాటలకు సుయోధనుండు=దుర్యోధనుఁడు ఒడఁబడియె

నేనిక = సమ్మతించినచో అదియే = అదే సకలజన సమ్మతంబైన విధంబు = అందఱకు నిష్టమగుతెఱంగు దానన్ అజాతశత్రుండును = ధర్మరాజును ప్రీతుండగుచున్ = సంతోషించుచు పోయిరమ్మని నిశ్చయంబుచేసెనన్ ఆమ్మహీసురవరుండు = ఆబ్రాహ్మణోత్తముఁడు

తా॥ అదిమాత్రముగాక యందుండు సర్వజనంబులకును మంచిమాటలచే వారిమనంబులు మనవారియందు ప్రేమగ్గునట్లుగా నుపాయంబు లెన్నియేనియుంజేసి మెలంగుము ఇచ్చట విరాటరాజుయొక్క సభయందు శ్రీకృష్ణుఁడు మొదలగువారాడినమాటల నెఱింగియేయున్నాముగదా ఆమాటలకుఁ బొందికగానే మాటలాడి పాండవులకు శ్రేయస్సుగలుగునట్లు చెయుట ముఖ్యమగుపని నీవుహస్తిపురమందుండి ధృతరాష్ట్ర భీష్మద్రోణాదులయిండ్లకప్పుడప్పుడేగి వారియభిప్రాయము లప్పటికప్పటి కెట్లుండుటయు నెఱుంగుచుండుము అదృష్టవశమున నీమాటలుపయోగమున కెక్కి దుర్యోధనుఁడు సమ్మతించునేని లోకమునకెల్ల నద్దియె సమ్మతమైనది ధర్మజుండును దానిచే మిక్కిలి సంతసించుచు పోయిరమ్మనఁగా నబ్రాహ్మణుండు

క॥ మును పాంచాలవిభునివీ। డ్కొని ధర్మజు భీము నరు న॰కులు సహదేవుం।
గని యనుమతుఁడై యందఱు। ననుపఁగమన్ననలువడసి॰ యరిగెం బ్రీతిన్॥

టీ॥ మును = ముందు పాంచాలవిభునిన్ = పాంచాలరాజును వీడ్కొని = వదలి ధర్మజున్ భీమున్ నరున్ = అర్జునుని నకులున్ సహదేవున్ కని అనుమతుఁడై = వారియుత్తరువును బొంది అందఱున్ అనుపఁగన్ మన్ననలువడసి = సన్మానమును బొంది ప్రీతిన్ = సంతోషముతో అరిగెన్ = వెడలెను

తా॥ మొదటఁ దనప్రభుండగు పాంచాలునివలన ననుజ్ఞనుగొని ధర్మజభీమార్జుననకులసహదేవులఁ గ్రమంబుగఁగని వారలయనుమతింగొని వారివలన సన్మానమంది సంతోషముతోఁ గదలెను

వ॥ అంత నక్కడ దుర్యోధనుండు సకలరాజన్యసామాన్యంబుగా గోపాలదేవుపాలికి దూతంబుచ్చుట తగవగునేయని విచారించి

టీ॥ అంతన్ = అప్పుడు అక్కడన్ దుర్యోధనుండు సకలరాజన్య సామాన్యంబుగాన్ = అందఱురాజులకువలె గోపాలదేవుపాలికిన్ = శ్రీకృష్ణమూర్తికడకు దూతంబుచ్చుట = సేవకునింబంపుట తగవగునే = న్యాయమా ? అనివిచారించి = అనియోచించి

తా॥ ఇట్లు విరాటునిపట్టణమునుండి బ్రాహ్మణుండు వెడలునప్పటికి దుర్యోధనుండు యుద్ధమునకు యత్నముసేయుచుండి, తక్కినరాజులకిడకంపినట్లు శ్రీకృష్ణునికడకును దూతనంపుట న్యాయమాయని మనంబున యోచించి

క॥ వెరవుమెయిఁ దాన కతిపయ। పరిజనసహితముగనరిగెఁ॰ బటుతరగతివి। ౨
స్ఫురణానుమోద లీలా। పరిణతుఁడై వేగిరంపుఁ॰ బయనములఁ దగన్॥

టీ॥ వెరవుమెయిన్ = నేర్పుతోడ తాన = తానె కతిపయపరిజనసహితముగన్ = కొందఱుసేవకులతోఁగూడ పటుతరగతివిస్ఫురణానుమోదలీలాపరిణతుఁడై = దృఢమగునడకయొక్క పెంపుచేఁ గలుగుసంతోషమును దెలియఁజేయుచున్న విలాసముతో నొప్పినవాఁడై వేగిరంపుఁబయనములన్ = త్వరగలప్రయాణములచే తగన్ అరిగెన్

తా॥ దృఢమగు నడకయొక్క వెంపైన కానందించుటను దెలుపుచున్న విలాసముతో నొప్పినవాఁడై మిక్కిలి త్వరగల ప్రయాణములచేత నెర్పునుజూపుచు మితమగుసంఖ్యగల సేవకులనుమాత్రమె వెంటంగొనిపోయెను

వ॥ చని తదీయపురప్రవేశంబు చేసె నాదివసంబున ధనంజయుండును గోవిందుం గానవచ్చె నట్టియెడ

తా॥ ఇట్లుచని దుర్యోధనుండు ద్వారకయందుఁ బ్రవేశించెను అప్పుడె యర్జునుండును శ్రీకృష్ణుం గనవచ్చియుండెను

గీ॥ అతఁడు పవళింప మును కౌర • వాధినాథుఁ।
డరిగి తలయంపిగెస నున్న • తాసనమున।
నుండెఁబదఁపడి కాల్కడ • యెద్ద కల్లఁ।
జని వినమ్రుఁడై నిలుచుండె • సవ్యసాచి॥

వ॥ అంత

టీ॥ అతఁడు = శ్రీకృష్ణుడు పవళింపన్ = పరుండియుండఁగా కౌరవాధినాథుఁడు = దుర్యోధనుఁడు అరిగి = పోయి తలయంపిదెసన్ = తలప్రక్కన ఉన్నతాసనమునన్ = ఎత్తగుపీఠమున ఉండెన్ పిదప = పిమ్మట కాల్కడయొద్దకన్ = కాళ్లుంచియున్నప్రక్కకు అల్లఁజని = మెల్లఁగాసెగి సవ్యసాచి = అర్జునుఁడు వినమ్రుఁడై = మిక్కిలియడఁకువగలిగి నిలుచుండెన్

తా॥ శ్రీకృష్ణుండు పవ్వళించి నిద్రించుచుండఁగా దుర్యోధనుండు ముందుగాసేగి యాతనితలప్రాంతమున నెత్తగునొక పీఠమునఁ గూర్చుండియుండెను అర్జునుడు పిమ్మటసేగి మెల్లనఁజేరంజని పురుషోత్తముని పాదములప్రక్క మిక్కిలియడఁకువతోఁ గూర్చుండెను ఇట్లున్నయెడ

క॥ మేలుకని కృష్ణుఁడర్జును । నాలోకించి మఱి కౌర • వాధిపుఁ గని త।
త్కాలోచితబహుమతిమైఁ । జాలఁబ్రియంబిరువురకుఁ బ్ర • సన్నతఁ జేసెన్॥

వ॥ తదనంతరంబ

టీ॥ మేలుకని కృష్ణుఁడు అర్జునున్ ఆలోకించి = చూచి మఱి = పిమ్మట కౌరవాధిపున్ = దుర్యోధనుని కని తత్కాలోచితబహుమతిమై = ఆసమయమునకుందగిన మన్ననతో చాలఁ బ్రియంబున్ = మిక్కిలియిష్టమును ఇరువురకున్ ప్రసన్నతన్ = దయతో చేసెన్

తా॥ శ్రీకృష్ణుండు నిద్రమేల్కని తొలుదొల్తనర్జునుంగని యటపై దుర్యోధనునిం గాంచెను ఆసమయమున కర్హమైన మర్యాదతో నిరువురకుఁ బ్రియము సంతోషముతోఁ జేసెను అటుపిమ్మట

ఉ॥ వారలఁజూచి కేశవుఁడు • వచ్చినకార్యము సెప్పుఁడన్న న।
కౌరవనాథుఁ డిట్లనియెఁ • గయ్యము సేయఁగ నాకు సహాయముం।

గోరి భవత్సకాశమున • కుం జనుదెంచితి మేము మీరు ని।
కార్యము నొక్కరూప హృద • యంబునఁ బేర్చిన బాంధవంబునన్॥

టీ॥ వారలన్ చూచి కేశవుఁడు వచ్చినకార్యమున్ చెప్పుడు అన్నన్ ఆకౌరవనాథుఁడు = దుర్యోధనుఁడు ఇట్లనియెన్ కయ్యముసేయువగిన్ = యుద్ధముసేయుయత్నమున భవత్సహాయమున్ = నీతోడ్పాటును గోరి భవత్సకాశమునకున్ = నీయొద్దకు చనుదెంచితిమి = వచ్చితిమి హృదయంబునన్ = మనస్సున పేర్చినబాంధవంబునన్ = అతిశయించిన చుట్టరికముచేత మేమున్ మీరున్ ఈకార్యమున్ ఒక్కరూప = ఒకేవిధము

తా॥ శ్రీకృష్ణుండాయిద్దఱంగాంచి మీరేమిపనికైవచ్చితిరి చెప్పుఁడనఁగా దుర్యోధనుండిట్లనియెను యుద్ధముసేయుసంకల్పముతోడ నందుకు నీసహాయముంగోరి నీకడకు వచ్చితిని ఉభయులకు నిదేకార్యము గలిగినది కావున మనస్సున మెండుగనున్నచుట్టరికము విషయమున మేమును మీరును నీకుసమానబంధువులమేకదా।

క॥ మున్నేను గానవచ్చితి । నిన్ను సుజనులైనవారు • నెమ్మిని మునుము।
న్గన్నఁదగం గైకొందురు స । మున్నతసౌజన్యసార • యుతుఁడవు నీవున్॥

టీ॥ నిన్నున్ మున్ను = ముందుగా ఏను = నేను కానవచ్చితిన్ = చూడవచ్చితిని సుజనులైనవారు = యోగ్యులు మునుమున్గన్నన్ = ముందుముందు చూడవచ్చినచో నెమ్మిన్ = ప్రేమతో తగన్ కైకొందురు = అంగీకరింతురు నీవున్ = నీవుకూడ సమున్నత సౌజన్యసారయుతుఁడవు = గొప్పదగు సత్పురుషభావముతోఁ గూడినవాఁడవు

తా॥ నిన్నుఁజూచుటకు నేనుముందుగావచ్చితిని, యోగ్యులగువారు ముందుచూడవచ్చినవారిని మైత్రితో నాదరింతురు, నీవుసత్పురుషలక్షణములుమెండుగఁగలవాఁడవు

వ॥ కావున లోకంబుపాడి విచారించి నాకుఁదోడుగావలయునన్న వాసుదేవుం డిట్లనియె

తా॥ కాఁబట్టి లోకగతినాశ్రయించి నీవునాకుఁ దోడ్పడవలయును, అని దుర్యోధనుండు పలుక శ్రీకృష్ణుండిట్లనియె

ఉ॥ నీ విటమున్న వచ్చితివి • నిక్కము పార్థునిఁ దొల్తఁగాంచితిం।
గావున మీకు నిద్దఱకు • గౌరవమొప్పఁగఁ దోడుపాటు స।
ద్భావము దీనికిం దెఱఁగు • తప్పకయుండఁగ నేర్పఱించెద।
న్మీవలపెట్టు లట్లు తగ • నీవును నీతఁడుఁ గోరికొండొగిన్॥

టీ॥ నీవు ఇటన్ మున్నవచ్చితివి = ముందేవచ్చితివి నిక్కము = సత్యము పార్థున్ = అర్జునుని తొల్తఁగాంచితిన్ = ముందుచూచితిని కావునన్ మీకున్ ఇద్దఱకున్ గౌరవమొప్పఁగన్ = గౌరవముతోడ తోడుపాటు = సహాయముచేయుట సద్భావము = న్యాయము దీనికిన్ తెఱఁగుతప్పకయుండఁగన్ = మార్గముచెడకుండునట్లుగా ఏర్పఱించెదన్ = చేయుదును మీవలపెట్లు = మీకోరికయెట్లు అట్లు తగన్ నీవును ఈతఁడున్ ఒగిన్ = క్రమముగా కోరికొండు

తా॥ నీవు నన్నుంగిన ముందువచ్చుట సత్యమేయగును నేను ముందుగా నర్జునుం గాంచితిని కావున మీయిద్దఱకును లోకరీతితప్పక సహాయముచేయుట న్యాయము అట్లు న్యాయముతప్పక సేయుటకుఁబూనియున్నాఁడను మీయిష్టముచొప్పన నీవును నర్జునుఁడును క్రమముగాఁ గోరికొనుఁడు

క॥ నాపాటియె పదివేవ్వురు । గోపాలురు గలరు ♦ సమరకోవిదబాహా।
టోపాభిరామమూర్తులు । చాపాద్యాయుధకళావి ♦ శారదచిత్తుల్॥

టీ। నాపాటియ = నాతోడసమానులేయగు పదివేవురు గోపాలురు = పదివేలమంది గోపాలురనువారు సమరకోవిదబాహాటోపాభిరామమూర్తులు = యుద్ధమునందు నేర్పుగలభుజవిక్రమముచే నొప్పుచున్న యాకృతినిగలవారు చాపాద్యాయుధకళావిశారదచిత్తుల్ = ధనుస్సు మొదలగు నాయుధములశాస్త్రమందు నేర్పుతోఁ గూడిన చిత్తముంగలవారు కలరు

తా॥ గోపాలురు పదివేలమందిభటులు నాతోసమానమగు బలముంగలవారు యుద్ధమునందలి నేర్పుతోఁగూడిన భుజబలముచే నొప్పుచున్న స్వరూపముఁలంగలవారు, ధనుస్సు మొదలగు పెక్కాయుధముల నుపయోగించునట్టి విద్యయందు నేర్పు గన్నవారు

క॥ నారాయణాభిధానులు । వారలు కయ్యంబుసేయు ♦ వారొకకడనే।
నూరకనిరాయుధవ్యా । పారతమై నుండువాఁడఁ బరమాప్తుఁడనై॥

టీ। వారలు నారాయణాభిధానులు = నారాయణనామమును గలవారు కయ్యంబుసేయువారు = యుద్ధముచేయంగలవారు నేను ఒక్కెడన్ = ఒకచోట పరమాప్తుఁడనై = మిక్కిలి యిష్టుఁడనుగా నిరాయుధవ్యాపారతమైన్ = ఆయుధములతోడకార్యముచేయక ఉండువాఁడన్ = ఉందును

తా। వారలు నారాయణనామముంగలవారు యుద్ధము మెన్నగఁజేయంగలవారు నేనొకచోట మిత్రుఁడనైయుండి యాయుధములతోడి కార్యమేపాటియులేక మెలంగువాఁడను

క॥ వారొకతల యేనొకతల । యీరెండుదెఱంగులందు ♦ నెయ్యది ప్రియమో।
వ్వారికిఁ జెప్పుఁడుతొలితొలి । కోరికొనన్ బాలునకుఁ ద ♦ గుంబాడిమెయిన్॥

టీ॥ వారొకతల = వారొకభాగమును నేనొకతల = నేనొకపక్షముగా నగుదును ఈరెండుతెఱంగులందున్ = మాయుభయులలో ఎవ్వారికిన్ ఎయ్యది ప్రియము = ఏదియిష్టము చెప్పుఁడు పాడిమెయిన్ = న్యాయముచొప్పన తొలితొలికోరికొనన్ = ముందుకోరికొనుటకు బాలునికిన్ తగున్

తా॥ ఆనారాయణులను పేరుంగల భటులొకబలముగను నేనొకబలముగను నుందుము ఈరెండుభాగములలో నెద్దియెవ్వారికిష్టమోచెప్పుఁడు న్యాయముంబట్టిచూడఁగా ముందుకోరికొనునధికారము పసివారికిఁగలదు

అర్జునుఁడు శ్రీకృష్ణునిం దనకుసహాయునిగాఁ గోరుకొనుట

క॥ అనిపలికి హరి కిరీటిం । గనుఁగొని కొండెకవు నీవు ♦ గావున నీకున్।
మునుగోరఁబాడియనవుడు । వినికృష్ణునిఁగోరికొనియె ♦ విజయుం డెలమిన్॥

టీ॥ అనిపలికి హరి = శ్రీకృష్ణుఁడు కిరిటిఁగనుఁగొని = అర్జునుంగాంచి కొండికవు = పసివాఁడవు నీవుగావునన్ మునుగోరన్ = ముందుకోరుట నీకున్ పాడి = న్యాయము అనవుడున్ విని కృష్ణునిన్ ఎమిన్ = సంతోషముతో విజయుండు = అర్జునుఁడు కోరికొనియెన్

తా॥ అనిచెప్పి శ్రీకృష్ణమూర్తి యర్జునునిగని 'నీవు లేఁతప్రాయపువాఁడవు దుర్యోధనుండు నీకంటెఁబ్రాయమునఁ బెద్దవాఁడు కావున నీవు ముందుకోరికొనుము' అని యనినంతనె యాతండు సంతోషముతో శ్రీహరినే కోరికొనియెను అర్జునుఁడు బలశాలిగావున దాను సేనకాశపడక మైత్రికిందగువాఁడగు శ్రీకృష్ణునింగోరినాఁడె ననుటకై యీపద్యమున విజయశబ్దము ప్రయోగింపఁబడియెను

గీ॥ దానికాత్మఁబొంగి ♦ ధార్తరాష్ట్రుఁడువారి।
నపహరించుకొనిన ♦ యట్లుగాఁగ।
దలఁచి చెన్నుమీఱ ♦ బలములఁగైకొని।
చనియెఁ బ్రీతి రామ ♦ సదనమునకు॥

టీ॥ దానికిన్ = అట్లుకృష్ణునిగోరి కొన్నందులకు ధార్తరాష్ట్రుఁడు = దుర్యోధనుఁడు ఆత్మఁబొంగి = మనస్సునసానందించి వారిన్ = ఆసేనలను అపహరించికొన్న యట్లుగాఁగఁదలఁచి = తేరకహాఱకినట్లెంచి చెన్నుమిఱన్ = అందముతో బలములన్ కైకొని రామసదనమునకున్ = బలరామునియింటికి ప్రీతిన్ = సంతోషముతో చనియెన్ = పోయెను

తా। అట్లు శ్రీకృష్ణు నర్జునుండు కోరినందులకుఁ గరంబుసంతసించి దుర్యోధనుండు నారాయణగోపాలబలములను సైన్యమును దాను దక్కించుకొనినట్లు మిక్కిలిసంతసించి యాసేనలంగొని సంతోషముతోడ బలరామునియింటి కేగెను

వ॥ వని యుచితంబగని సన్మానంబువడసి తనవచ్చిన కార్యంబెఱింగించిన దుర్యోధనునకు బలదేవుం డిట్లనియె

తా॥ అట్లు వని బలదేవునిని యాతనిచేత మన్ననపొంది, తనరాకకుఁగారణంబిదియని యాతండు తెలుపఁగా నాతనితోడ బలరాముం డిట్లనియెను

క॥ అభిమన్యువివాహ మునకుఁ । బ్రభువర్గంబెల్లఁ గూడఁ ♦ బడియుండఁగ నా।
సభ నిక్కై యేఁబలికితి । నిభపురమున మాటపుట్టు ♦ దిట్లీవు వినన్॥

టీ॥ అభిమన్యువివాహమునకున్ = అభిమన్యునిపెండ్లికిఁగా ప్రభువర్గంబెల్లన్ = రాజులసమూహమంతయు కూడఁబడియుండఁగన్ = చేరియుండఁగా ఆసభన్ = ఆసభలో నిక్కై ఏన్ పలికితిన్ = మాటలాడితిని ఈవువినన్ = నీవువినునట్లు ఇట్లు = ఈవిధమున ఇభపురమునన్ = హస్తిపురియందు మాటపుట్టుదు = తెలియవచ్చియుండదు

తా॥ అభిమన్యుని వివాహమప్పుడు విరాటరాజుయొక్క యింట సమస్తరాజులుం జేరఁబాటిరి ఆసభయందు నీపక్షము నాశ్రయించి నేను గొన్నిమాటలాడితిని అవిషయము నీకుం దెలియునట్లుగ మీయూరి కింకను జేరియుండదు

వ॥ దానికిఁ గొందఱసహ్యపడె పాండవపక్షపాతంబునఁ బ్రతికూలవచనంబుఁ బలికిన నవి కృష్ణునకుఁ బ్రియంబులై యుండె నట్లగుటం జేసి

టీ॥ దానికిన్ = నామాటలకు గొందఱు అసహ్యపడి = ఓర్వక పాండవపక్షపాతంబునన్ = పాండవులయందలి స్నేహముచే ప్రతికూలవచనంబులు = విరోధవాక్యములు పలికిరి అవి కృష్ణునకున్ ప్రియంబులై యుండెన్ = ఇష్టములై యుండెను అట్లగుటం జేసి = ఆహేతువుచే

తా॥ నామాటలనోర్వక కొందఱువిరోధించి పాండవుల కనుకూలములగుమాటలాడిరి ఆమాటలు మాకృష్ణునకు వినసింపైయుండెను కావున నే

గీ॥ అతనిఁబాసియె క్కింత ప్రొ ◆ ద్దయిన నిలువఁ
జాలమియె మూలముగ విర ◆ సంపుమాట
లాడనొల్లమి నేమియు ◆ ననక యంత
నుండె యొకనిశ్చయమ్మమై ◆ నున్నవాఁడ॥

వ॥ అది యెట్లం టేని

టీ॥ అతనిఁబాసి = నాతమ్మునివదలి ఒక్కింతప్రొద్దైనన్ = కొంచెముకాలమైనను నిలువఁజాలమియె మూలముగన్ = నిలువలేకుండుటయె కారణముగ విరసంపుమాటలాడ నొల్లమిన్ = విరోధపుమాటలాడ సమ్మతింపమిచే ఏమియుననక యంతనుండి = అదిమొదలు ఒకనిశ్చయమ్మమై నున్నవాఁడన్ = ఒకేవిధముగ నిశ్చయించి యున్నాను

తా॥ ఆతనివదలి క్షణకాలమైన నుండఁజాలకయుండుటయే కారణముగావున వారితో విరోధపుమాట లెవ్వియునాడక యూరకుండి యిప్పుడొక నిశ్చయము చేసికొని యున్నాఁడను అదియెద్దియనఁగా

క॥ మీరునువారును బలమునఁ । బోరుచునెడ నెవ్వరెట్లు ◆ వోయిన నిరుమే।
నూరకయుండుదుఁ దోడై । వ్వారికిఁ బోనింత నిక్క ◆ వం బెట్లంగిన్।

టీ॥ మీరును వారును బలమునన్ = ద్వేషముతో పోరెడునెడన్ = కలహముచేయుచో ఎవ్వరెట్లుపోయినన్ = ఎవరుచెడినను నెవరుబాగుపడినను వినుము ఏను ఊరక యుండుదున్ ఎవ్వారికిన్ తోడుపోను = సహాయముచేయనేను ఇంత = ఇంత ఇట్లంగిన్ = ఎట్లును నిక్కవంబు = సత్యము

తా॥ మీరును వారును ద్వేషముతోఁ బోరునపుడు మీలో నెవరెగఁజెడినను నాకక్కఱలేదు నేనూరకయుందును గాని యెవరికిని దోడ్పడఁదలంపనైతిని ఈనిశ్చయమన్నివిధముల సత్యము దుర్యోధనా।

వ॥ అనినవిని దుర్యోధనుండు దానికియ్యకొని సవినయంబుగా బలదేవునివీడ్కొని వాసుదేవు నామంత్రణంబుసేసి కృతవర్మపాలికింజనిన నతం డక్షౌహిణితోడఁ దన్నుఁ గలయవచ్చువాఁడై యూరడఁబలికినఁ బ్రియంబంది నిజపురంబునకరిగెఁ దదనంతరంబ కృష్ణుం డర్జునున కిట్లనియె

టీ॥ అనినన్ విని దుర్యోధనుండు దానికిన్ ఇయ్యకొని = సమ్మతించి సవినయంబుగాన్ = అడఁకువతోడ బలదేవుని వీడ్కొని = బలరాముని యనుమతిఁబొంది వాసుదేవునామంత్రణంబుసేసి = కృష్ణునియనుమతింగొని కృతవర్మ పాలికిం జనిన = కృతవర్మయొద్దకేగఁగా అతండును ఒక్కయక్షౌహిణితోడన్ = అక్షౌహిణీసంఖ్యగలసేనతోడ తన్నున్ కలయవచ్చువాఁడై = చేరవత్తునని ఊరడంబలికినన్ = అనుకూలముగా భాషింప ప్రియంబంది = సంతోషించి నిజపురంబునకరిగెన్ = తనపట్టణమునకేగెను తదనంతరంబ = అమ్మిపై కృష్ణుండు అర్జునునిట్లనియెన్

తా॥ అని బలరాముండు పలుకఁగావిని దుర్యోధనుం డాతనిమాటలకు సమ్మతించి యడఁకువతో నాతనియనుమతిఁబొంది కృష్ణునియనుజ్ఞయుగొని కృతవర్మయొద్దకుం జనఁగా నాతండొకయక్షౌహిణిసేనలతోడ యుద్ధమునకుఁ దోడ్పడుదునని చెప్పఁగా సంతసించి తనపట్టణమునకుం జనియెను. అటుపై శ్రీకృష్ణుం డర్జునునకిట్లనియె

క॥ నారాయణగోపాలుర । భూరిపరాక్రములఁ గురువిభుఁడుగొన సంగ్రా।
మారంభరహితు నన్నుం । గోరికొనుట నీకు మేలగునె తలపోయన్॥

టీ। భూరిపరాక్రములన్ = మిక్కిలిదర్పము గలవారిని నారాయణగోపాలురన్ = అను భటులను కురువిభుఁడు = దుర్యోధనుఁడు కొనన్ సంగ్రామారంభరహితున్ = యుద్ధయత్నమే లేనివానిని నన్నున్ గోరికొనుట తలపోయన్ = యోచింపఁగా నీకగునె = నీకుఁదగియున్నదా!

తా॥ మిక్కిలి బలముగలవారగు నారాయణగోపాలురను సేనలను దుర్యోధనుండు కోరికొనఁగా యుద్ధసన్నాహమే పాటియుఁ గలుగని నన్నుఁ గోరికొంటివి గదా! దీనిచే నీకేమిలాభముగలదు!

క॥ అనుటయు నాతఁడు హరికి । ట్లను నేను రణంబునకు సహాయం బొల్లన్।
విను సుప్రసిద్ధుఁడవు నీ । వని చేసినఁ బేరు నీకయగు నెప్పాటన్॥

టీ। అనుటయున్ = అనికృష్ణుఁడు పలుక ఆతఁడు హరికిన్ ఇట్లనున్ విను నేను రణంబునకున్ = యుద్ధమునకు సహాయంబొల్లన్ = తోడుకోరను సుప్రసిద్ధుఁడవు = పేరొందినవాఁడవు నీవు అనిచేసినన్ = యుద్ధము చేసితివేని ఎప్పాటన్ = ఎట్లును పేరు = కీర్తి నీకయగున్ = నీకే కలుగును

తా॥ అని కృష్ణుండు పలుకఁగా నర్జునుండిట్లనియెను నేను యుద్ధమునకై సహాయము కోరను నీవు ప్రసిద్ధిపొందినవాఁడవుగావున యుద్ధమును జేయుదువేని కీర్తి సర్వవిధములను నీకే కలుగును

వ॥ నీకెదురై జయంబుగొనరాదట్లగుటం జేసి విజయమూలంబగు నీతోడును వలయు నీవు సమరంబు సేయకునికి ప్రియంబు కావున నినుఁ గోరికొంటినని చెప్పి మఱియు నిట్లనియె

టీ॥ నీకెదురై = నీకువిరోధికముయందుండి జయంబుగొనరాదు = జయించుటయసాధ్యము అట్లగుటం జేసి = కావుననే విజయమూలంబగు = గెలుపునకుఁ గారణమగు నీసహా

యముకూడ వలయున్=ముఖ్యమైయున్నది నీవు సమరంబుసేయకునికి = యుద్ధముసేయకుండుట ప్రియంబుగావునన్ = నాకిష్టముగావున నిన్నున్ కోరికొంటిన్ అనిచెప్పి మఱియున్ ఇట్లనియెన్

తా॥ నిజాకపక్షముననుండఁగా నీవిరోధిపక్షమునచుండి గెలుపుంగొనుట మిక్కిలికష్టము కావుననె జయమునకాధారమగునీవు యుద్ధంబుసేయకుండుటయు నాకుసమ్మతంబు అని చెప్పి మఱియునిట్లనియెను

క॥ సారథ్యంబొనరింపు మ । పారకృపాలీల నెల్ల • భంగుల ననిన్।
గౌరవమునఁ జిరకాలము । గోరినయది దీని నిమ్ము • గుణరత్ననిధీ॥

టీ॥ అపారకృపాలీలన్ = మితిలేని దయావిలాసముచే ఎల్లభంగులన్ = అన్నిరీతులను అనికిన్ = యుద్ధమునకు సారథ్యంబున్ = రథముతోలుటను ఒనరింపుము = చేయుము గౌరవమునన్ చిరకాలము = చాలకాలమునుండి కోరినయది దీనిన్ ఇమ్ము గుణరత్ననిధీ = గుణములను రత్నములకు నెలవైనవాఁడా ।

తా॥ మితిలేనిదయతోడ యుద్ధమునందు నినేర్పునంతయుఁజూపి నారథము తోలుము దీర్ఘకాలమునుండియు నిశ్చయించి కోరినది యిద్దిచే బుద్ధిమంతుఁడ ।

క॥ అనినఁ గిరీటికి హరి యి । ట్లను నీదగుకోర్కి దీర్చు • టది నాకవ్రతం।
బనఘా తగ సారథ్యం । బొనరించెద నీకు నసమ • యుద్ధక్రీడన్॥

టీ॥ అనినన్ కిరీటికిన్ = అర్జునునకు హరి ఇట్లనున్ నీదగుకోర్కి దీర్చుట = నీకోరికదీర్చుట నాకున్ వ్రతంబు అనఘా=పుణ్యుఁడా । తగన్ సారథ్యంబున్ = రథమును తోలుటను అసమయుద్ధక్రీడన్ = సాటిలేనియుద్ధమను నాటయందు ఒనరించెదన్ = చేయుదును

తా॥ అని యర్జునుండుపలుకఁ గృష్ణుండిట్లనియెను నీకోరికదీర్చుటయే నాకవశ్యవ్రతము ఓపుణ్యాత్ముఁడ । సాటిలేనిదగు నీయుద్ధమున నానేర్పుకొలందిని రథముతోలెదను

క॥ అనియూరడించి నరుఁ దో । డ్కొని దర్మతనూజునొద్దకుం బ్రియమెసఁగన్।
జనుదెంచెం గార్యాలో । చనమును దగఁజేయుబుద్ధి • శౌరి కడంకన్॥

టీ॥ అని ఊరడించి = సంతోషపఱచి శౌరి = కృష్ణుఁడు కార్యాలోచనమున్= కార్యమునకు వలయుయోచన తగన్ చేయుబుద్ధిన్ = చేయునట్టితలంపున కడంకన్ = పూనికతో నరుఁదోడ్కొని = అర్జునుని వెంటంగొని దర్మతనూజునొద్దకున్ = ధర్మరాజుకడకు ప్రియమెసఁగన్ = ఉల్లాసముతోడ చనుదెంచెన్ = వచ్చెను

తా॥ అనిపలికి యర్జునునకుఁ దృప్తిచేసి, కార్యములకుఁదగుయోచనలం జేయుతలంపున శ్రీకృష్ణుండు పూనికతో నర్జునుంబిలుచుకొని ధర్మరాజుకడకు సంతోషముతోఁ జనియెను

వ॥ అంతట శల్యుపాలికింబోయినయూత లతనింగని సముచితాలాపంబుల సమర సహాయత్వంబుగోరి పిలిచినఁ బ్రీతుండై యతండును బుత్ర మిత్ర సమేతంబుగా నా

నా సేనాసంకులంబుగాఁ గదలి పాండవులున్నయెడకు నిత్యప్రయాణంబుల నడుచుస
మయంబున

టీ॥ అంతటన్ శల్యుపాలికిన్ = శల్యునియొద్దకు పోయినదూతలు అతనింగని స
ముచితాలాపంబులన్ = తగినమాటలచే సమరసహాయత్వంబున్ = యుద్ధమునకు సహాయము
ను కోరిపిలిచినన్ ప్రీతుండై = సంతసించి అతండును పుత్రమిత్రసమేతంబుగాన్ =పుత్రు
లతోడను స్నేహితులతోడఁగూడ నానాసేనాసంకులంబుగాన్ = పెక్కుసేనల సందడితో
కదలి పాండవులున్నయెడకున్ = పాండవులుండుచోటునకు నిత్యప్రయాణంబులన్ = ఎ
డఁదెగని పయనములతో నడుచుసమయంబునన్ = నడచుచుండఁగా

తా॥ నకులసహదేవులకు మేనమామయు మద్రదేశమునకు రాజును నగు శల్యునియొద్ద
కేగినదూతలు మంచిమాటలచే, యుద్ధమునకుఁదోడ్పడవలయునని వేఁడఁగా సంతసించినవాఁ
డై యాతండు కొడుకులు స్నేహితులు మొదలగువారితోడను సమస్తసేనలతోడను గదలిపాండ
వులనుగలసికొన దినదినమును గొంతదూరమునడచుచు నందందునిలచుచు, వచ్చుచున్నసమయము
నందు

గీ॥ ఇంతయునువిని కౌరవా •ధీశ్వరుండు ।
దక్షులగు నాప్తజనములఁ • దత్క్షణంబ ।
మద్రనాథుని చనియెడు • మార్గమునకుఁ।
బుచ్చి యెడనెడ నతులవి • భూతి మెఱయ॥

టీ॥ ఇంతయునువిని = ఈశల్యుఁడు వచ్చుటనువిని కౌరవాధీశ్వరుఁడు = దుర్యోధనుఁ
డు తత్క్షణంబ = వెంటనే దక్షులగునాప్తజనములన్ = నేర్పరులగు మిత్రులను మద్రనాథు
ని చనియెడుమార్గమునకున్ = శల్యుఁడుపోవు మార్గమునకు పుచ్చి=పనిచి ఎడనెడన్=అం
దందు అతులవిభూతిమెఱయన్ = మిక్కిలియైశ్వర్యము వెలుంగునట్లు

తా॥ అట్లు శల్యుండు పాండవులకుఁ దోడ్పడవచ్చుటనువిని దుర్యోధనుండు సమర్థుల
గుమిత్రులను గొందఱను శల్యునిమార్గమునఁ బెరఁపెంపెను ఆ మార్గమున నందందు మిక్కిలి
యైశ్వర్యయుక్తముగ వెలుంగునట్లు

సీ॥ అరుదారు మేలుక • ట్లాయితంబై చూడ నొప్పారి తనువగు • చప్పరములుఁ।
బరవులై చెలువంబు • గరగరికయొఁదియ్య తెలినిరుగలిగిన • దీర్ఘికలును।
బొడవులై మువ్వంచఁ • బొలుచునట్లుగ నేనుఁగులకుగుఱ్ఱములకుఁ • గొట్టములును।
ముందఱ బయలైన • చందంబుచతురాభి మతములౌనాస్థాన • మంటపములు।

ఆ॥ బియ్యములును నెయ్యి • పెరుగును గూరగా ।
యలును వంటకట్టె • యలును గడ్డి।
ఖాణములును బెల్లు • గా నొడఁగూర్చి ని।
గూఢవృత్తిఁ దాను • గూడ నడిచె॥

నీవు నన్ను మాన • నీయునిఁ గాఁగ న।
నుగ్రహించి తగఁ బ • రిగ్రహింపు॥

టీ॥ తలఁపక = యోచింపఁగా పాండవులును ధార్తరాష్ట్రులు = ధృతరాష్ట్రపుత్రులును భక్తియుక్తి = భక్తిఁ గలిగియుండుటయందు నీకు ఒక్కరూప = ఒకేవిధము చాలక నీవు నన్ను మాననీయునిఁ గాఁగ = గౌరవమునకుం దగినవానినిగా అనుగ్రహించ = కరుణించి పరిగ్రహింపు = అంగీకరింపుము

తా॥ యోచింపఁగా నియందలిభక్తివిషయమునఁ బాండవులును గౌరవులును నీకు సమాను లేయగుదురు నీవు నన్ను గౌరవమునకుం దగినవానినిగా నెంచి నన్నుఁ జేరఁదీయవలయును

చ॥ అనవుడు శల్యుఁడెయ్యకొని • యట్టిదకాదె విభేదబుద్ధి నా।
మనమున లేదు పాండవస • మాజము మీరును నొక్కరూప కా।
వున నిది లెస్స మాట తగవుందల • పోయఁగ మున్ను ప్రీతిఁగాం।
చిననిను నెమ్మిఁ గూడుటయ • చేయుదు నట్టుల యెల్లభంగులన్॥

టీ॥ అనవుడు = అనియుద్యోధనుండు పలుకఁగా శల్యుఁడు ఇయ్యకొని = సమ్మతించి యట్టిదకాదె = నీవన్నదే సరి విభేదబుద్ధి = భేదమగునభిప్రాయము నామనమునన్ = నామనస్సునందు లేదు పాండవసమాజమున్ = పాండవసమూహమును మీరును ఒక్కరూప = ఒకేవిధము కావునన్ ఇది లెస్సమాట = మంచిమాటయగును తగవుందలపోయఁగన్ = న్యాయమును యోచించినచో మున్ను = ముందు ప్రీతి = ఇష్టముతో కాంచిన నినున్ = చూడవచ్చినవాఁడవగు నిన్ను నెమ్మిన్ = ప్రేమతో కూడుటయ = చేరుట యె ఎల్లభంగులన్ = అన్నివిధములచేతను అట్టులఁ జేయుదును

తా। అని దుర్యోధనుండు పలుకఁగా శల్యుండు సమ్మతించి నీవన్నమాట సరియైనది నా మనస్సున మీయుభయులయందును భేదము లేదు పాండవులును మీరును నాకొకటిగనే తలంచెదను కావున నీవు చెప్పినది యుక్తమేయగును న్యాయమును యోచింపఁగా ముందుగఁ బ్రేమతోడఁ జూడవచ్చిన నిన్నే చేరియుండుట తగును ఎట్లయినను నీకే తోడ్పడుదును

ఉ॥ దానఁ గొఱంతలే దభిమ • తం బిదిగాకయుఁ గల్గనేనియుం।
బూనియొనర్తు నన్నుఁ గురు • పుంగవుఁ డెంతయుఁ బొంగి నీవు స।
న్మానముచేసి నాకిటు ల • మాత్యుఁడవైన విధంబుకంటె మే।
లై నుతికెక్కు కోర్కి యొక • టారసి చూచిన నెందుఁ గల్గునే॥

టీ॥ దానన్ కొఱంతలేదు = లోపములేదు అభిమతంబు = ఇష్టము ఇదిగాకయున్ = ఇంతమాత్రమే కాక కల్గనేనియున్ = ఇంకనుగిలిగినను పూనియొనర్తున్ = అక్కఱతోఁ జేయుదును అన్నన్ కురుపుంగవుఁడు = కౌరవరాజు ఎంతయుఁ బొంగి = మిక్కిలి సంతోషించి నీవు సన్మానముచేసి = ఆదరించి నాకున్ ఇటులు అమాత్యుఁడవైనవిధంబుకంటెన్ = మంత్రివగుటకంటెను మేలై = మంచిదై నుతికెక్కుకోర్కి = పొగడందగినకోరిక ఒకఁడు = ఒకటి ఆరసిచూచినన్ = వెదకినను ఎందున్ కల్గునే = కలదా।

తా॥ ఆవిషయమున గద్దులేనిదియట్లుండ నినేను నెద్దియేని కోరికయున్నను శ్రద్ధతోఁ జేయఁబూనియున్నవాఁడను అనశల్యుం డిట్లు పలుకఁగాఁ గౌరవశ్రేష్ఠుండిట్లనియె నీవునన్నాదరించి నాకిట్లు మంత్రివై యుండుట కొలను మించినదనంద న మంచిపని యెద్దియేనియు నెందేనియుఁ గలుగునా!

వ॥ అనినవిని వికచవదనుం డగుచు మద్రేశ్వరుండు

తా॥ అని దుర్యోధనుండు పలుకఁగా సంతోషముం దెలుపుచున్న ముఖముంగలవాఁడై శల్యుండు

క॥ చను నివు హస్తినగరం। బున కేనును బాండుభూప ♦ పుత్రులఁ బ్రీతిం।
గని యటువత్తు నవశ్యం। బును వారలఁజూడవలయుఁ ♦ బోయెద ననినన్॥

టీ॥ నివు హస్తినగరంబునకున్ = హస్తినాపురమునకు చనుము = పొమ్ము ఏనును పాండుభూపపుత్రులన్ = పాండురాజపుత్రులను ప్రీతిన్ = సంతోషముతో కని = చూచి అటువత్తున్ = నిను జేరవత్తును అవశ్యంబును = ముఖ్యముగా వారలన్ చూడవలయున్ పోయెదన్ అనినన్

తా॥ నివు నీరాజధానియగు హస్తినాపురమున కేగుము నేనుబాండవులనుగాంచి నీతోడఁజేరవచ్చెదను వారల జూడఁబోవుట ముఖ్యమైయున్నది అనిపలుకఁగా శల్యునితోడ

ఆ॥ అట్లుకాక వేగ ♦ మటఁబోయి మరలుఁడు।
వరము మఱువకుండ ♦ వలయు మిమ్ముఁ।
జేరి నెగడువాఁడఁ ♦ గారుణ్యమున నిట।
నరసియుండుఁ డనియెఁ ♦ గురువిభుండు॥

టీ॥ కురువిభుండు = దుర్యోధనుఁడు అట్లుకాక = అట్లేచేయుఁడు వేగమ అటఁబోయి మరలుండు = మరలిరండు వరమున్ = నాకొసంగినకోర్కెని మఱువకుండ వలయున్ మిమ్ముఁజేరి = మీతోఁజేరుటచే నెగడువాఁడన్ = ప్రసిద్ధికిరాఁగలను కారుణ్యమునన్ = దయచేత ఇటునరసియుండుఁడు = ఇందుమనస్సుంచి యుండవలయును అనియెన్

తా॥ అట్లేచేయుఁడు! శీఘ్రముగనేగి మరలిరండు! నాకొసంగినవరమును మరువఁగూడదుసుఁడీ! మీతోడ్పాటునఁ బెంపునొందఁగలవాఁడను మీమదియందు నాపైనదయమఱువకుండవలయును అని దుర్యోధనుండు వలికెను

క॥ దరహాసముతో మద్రే। శ్వరుఁ డాలింగనముచేసి ♦ సందియపడ కీ।
వరుగుమనిపలికె నాతఁడు। కరిపురికంజనియె మది వి♦కాసముఁ బొందన్॥

టీ॥ మద్రేశ్వరుఁడు = శల్యుఁడు దరహాసముతోన్ = చిఱునగవుతో ఆలింగనము చేసి = కౌఁగలించికొని ఈవు సందియపడకు = సందేహింపకుము అరుగుము = పొమ్ము అనిపలికెన్ ఆతఁడున్ మది వికాసముపొందన్ = పొంగుచుండఁగా కరిపురికిఁజనియెన్ = హస్తిపురమునకేగెను

తా॥ మద్రరాజగు నాశల్యుండు చెలినగవుతోడ దుర్యోధనుని గౌఁగలించికొని, 'సందేహపడవలదు నీవుపొమ్ము' అనిపలికెను ఆతండు మనస్సునసంతోషించుచు హస్తిపురమున కేగెను

→ శల్యుండు పాండవులంజూడ నుపప్లావ్యంబునకు వచ్చుట ←

వ॥ శల్యుండు నుపప్లావ్యమునకుంజని స్కంధావారంబు దరియంజొచ్చి ధర్మనందనునివాసంబునకరిగిన నతండు దమ్ములుం దానును ద్రౌపదియు సుభద్రయు నభిమన్యుప్రభృతి కుమారవర్గంబును నెదురువచ్చి కృతప్రణాములై తోడ్కొనిపోయి కాంచనాసనంబుననునిచి యర్ఘ్యపాద్యాదివిధుల నర్చించి కుశలంబడిగిన సర్వంబును గుశలసంపన్నంబయని వారలనందఱ నభినయించి యుధిష్ఠిరుం బునరాలింగనంబుచేసి యిట్లనియె

టీ॥ శల్యుండును ఉపప్లావ్యంబునకుంజని = అనస్థానమున కేగి స్కంధావారంబున్ = సేనలుండు డేరాలను దరియంజొచ్చి = సమీపించి ధర్మనందను నివాసంబునకున్ = ధర్మరాజుండుగృహమునకు అరిగినన్ = పోఁగా అతండు తమ్ములున్ తానును ద్రౌపదియున్ సుభద్రయున్ అభిమన్యుప్రభృతికుమారవర్గంబును = అభిమన్యుఁడు మొదలగు కుమారుల సమూహమును ఎదురువచ్చి కృతప్రణాములై = మ్రొక్కి తోడ్కొనిపోయి కాంచనాసనంబునన్ = బంగారుపీఠమున ఉనిచి అర్ఘ్యపాద్యాదివిధులన్ = చేతులకును పాదములకు నుదకమిచ్చుటమొదలగు మన్ననలచే అర్చించి = పూజచేసి కుశలంబడిగినన్ = క్షేమమును విచారింపఁగా సర్వంబున్ కుశలసంపన్నంబయని = క్షేమముగనేయున్నదని వారలన్ అందఱన్ అభినయించి = ఆదరించి యుధిష్ఠిరున్ = ధర్మజుని పునరాలింగనంబుచేసి = మరలఁగౌఁగలించి ఇట్లనియెన్

తా॥ శల్యుండును బాండవసైన్యము దిగియున్నయుపప్లావ్యంబనుచోటున కేగి యందు ధర్మజుండు వసియించు శిబిరంబునకేఁగఁగా నతండు తమ్ములునుదానును ద్రౌపదియు సుభద్రయు నభిమన్యుండు మొదలగు పుత్రులసమూహమును నెదురుగావచ్చి మ్రొక్కి యాతనిం గొనిపోయి బంగారుపీఠముపైఁ గూర్చుండఁబెట్టి చేతులకుంబాదములకు నుదకమిచ్చుటమొదలగు మన్ననలతోఁబూజించి క్షేమమడుగ నందఱు సుఖంబుగనున్నవారనిచెప్పి వారలనెల్ల మన్నించి ధర్మజుని మరలఁగౌఁగలించికొని యిట్లనియెను

క॥ జనరహితంబగువనమున । ననుజన్ములు ద్రుపదభూవ । రాత్మజయును నీ
వును నింతకాలమలయక । యునికి కడుందుష్కరము మహోదాత్తమతీ॥

టీ॥ జనరహితంబగువనమునన్ = మనుష్యులులేనివనమందు అనుజన్ములున్ = తమ్ములును ద్రుపదభూవరాత్మజయున్ = ద్రౌపదియును నీవును ఇంతకాలము అలయక యునికి = నొవ్వకయుండుట కడుందుష్కరము = మిక్కిలికష్టము మహోదాత్తమతీ = మిక్కిలిపెంపయిన బుద్ధిగలవాఁడా!

తా॥ పెంపయినబుద్ధిగలవాఁడా? జనులులేనియట్టి యరణ్యమందుఁ దమ్ములును ద్రౌపదియును నీవును దీర్ఘకాలము కష్టములుసహించియుండుట మిక్కిలి యసాధ్యముసుమా!

ఆ॥ దానికంటెనరిది • తలపోయ నజ్ఞాత । వాస ముజ్జ్వలాంగ • భాసమాను।
లైనమీకు మిద • యాసూనృతాదుల । పెంపు మిమ్ముఁ గడవఁ • బెట్టకున్నె॥

టీ॥ ఉజ్జ్వలాంగభాసమానులైనమీకున్ = కాంతిగలదేహములచే నొప్పుచున్నమీకు అజ్ఞాతవాసము = రహస్యముగనుండుట తలపోయన్ = యోచింపఁగా దానికంటెనరిది= అంతకంటెఁగష్టము మీదయాసూనృతాదులపెంపు = మీదయయొక్కయు సత్యవ్రతముయొక్కయు మేలు మిమ్మున్ కడవఁబెట్టకున్నె = ఆపదనుండి తొలఁగింపకుండునా ।

తా॥ కౌరవులకు దెలియరాక సంవత్సరకాలము విరటునియింటనుండుట, మిక్కిలి కాంతిసంపదచే నొప్పుచున్న సుకుమారదేహములనుగలమీకు వనవాసమునకంటెఁ గష్టము, అయిననేమి ! భూతదయ సత్యవ్రతము మొదలగుగుణములంగల మీయోగ్యత మిమ్ముఁగడ తేర్పదా ?

క॥ ఇమ్మహియెల్లను నీమది । యుమ్మలికకుఁ జాలనొచ్చె • నుర్వీశ్వర నీ।
విమ్మెయి నిప్పు డఖిలదురి । తమ్ములుగడచుటకు సమ్మ • దమ్మునఁబొదలెన్॥

టీ॥ ఉర్వీశ్వర = రాజా ! నీమదియుమ్మలికకున్ = నీమనస్సునందలి దుఃఖమునకు ఇమ్మహియెల్లన్ = ఈలోకమంతయు చాలనొచ్చెన్ = మిక్కిలిదుఃఖించెను నీవు ఇమ్మెయిన్ = ఇట్లు ఇప్పుడు అఖిలదురితమ్ములున్ = అన్నికష్టములును కడచుటకున్ = మీఱుటకు సమ్మదమ్మునఁబొదలెన్ = మిక్కిలి సంతోషించెను

తా॥ రాజోత్తమ ! నీమనస్సునఁబుట్టిన సంకటమునకు లోకమంతయు నప్పుడు కటకటం బడియెను ఈవిధముగ నిప్పు డన్నికష్టములనుండియుఁ గడతేరినందుకు నందఱు సంతసించుచున్నారు

వ॥ అని యుచితసంభాషణంబులు చేసి దుర్యోధనుండు తన్నుం గాంచినవిధంబును నతండు ప్రార్థించిన తెఱంగును దానికిఁ దానియ్యకొనుటయుం జెప్పిన ధర్మతనయుం డిట్లనియె

టీ॥ అని ఉచితసంభాషణంబులు చేసి = తగినమాటలాడి దుర్యోధనుండు తన్నున్ గాంచినవిధంబును = చూచ్చినతీరును అతండు ప్రార్థించిన తెఱంగును = వేడినవిధమును దానికిన్ = ప్రార్థనకు తాను ఇయ్యకొనుటయున్ = సమ్మతించుటయు చెప్పినన్. ధర్మతనయుండు ఇట్లనియెన్

తా॥ అని తగుమాటలాడి దుర్యోధనుండు మార్గమునఁ దన్నుఁజూడవచ్చుటయు వాని ప్రార్థనకుఁ దాను సమ్మతించినవిధంబును దెలియంజెప్పఁగా ధర్మజుం డిట్లనియెను.

గీ॥ మేలుచేసితి రొక్కని • మెచ్చి వాని ।
కోర్కెఁదీర్చుట పెద్దల • గుణముగాదె।
అది మదీయచిత్తమునకు • హర్షకరమ ।
తివిరి యొకటి వేఁడెద • నవధరింపు॥

టీ॥ మేలుచేసితిరి = మంచిపనినియే చేసితిరి ఒక్కనిమెచ్చి = ఒకనిలక్ష్యముసేసి

నికోర్కిదీర్చుట = వానియిష్టమునుదీర్చుట పెద్దలగుణముగాదె = యోగ్యులలక్షణముగదా అది = మీరుచేసినపని మదీయచిత్తమునకుఁ = నామనస్సునకును హర్షకరమ = సంతోషమును గలిగించునదియె తివిరి = పూని ఒక్కటికిఁ వేఁడెదఁ = కోరెదను అవధరింపు = వినుము

తా॥ మీరు మంచికార్యమేచేసితిరి ఎవరినేని లక్ష్యముపెట్టి వారియిష్టముందీర్చుట పెద్దలస్వభావమేకదా! మీరుచేసినది నాకుసమ్మతమైనదేయగునుగాని యొక్కవిషయ మడుగవలసియున్నది వినుండు మామా!

వ॥ పార్ధునకుఁ గృష్ణుండు సారధ్యంబుసేయనున్నవాఁడు కర్ణుండు పార్ధుతో నెప్పుడు మచ్చరించుచుండు వీరిరువురకు సంగ్రామంబైనయప్పుడు కృష్ణునకుఁ బ్రతిసారథ్యం బొనరింప మీరకాని యొక్కఁడం దక్కొరుండు లేఁడు గావున నవశ్యంబ మీకుఁ గర్ణసారథ్యంబుకర్తవ్యంబు గాఁగలయది సమరసమయంబున నిరాకరించిపలికి కర్ణుచిత్తంబునకుఁ గలంకపుట్టించి పార్థుని రక్షింపవలయు నకృత్యంబని యనుమానింపక మత్ప్రార్థనంబంగీకరించి యెల్లభంగుల నివ్విధంబనుష్ఠింపవలయునని యభ్యర్థించిన సమ్మతించి శల్యుం డిట్లనియె

టీ॥ పార్థునకుఁ = అర్జునునకు కృష్ణుండు సారథ్యంబుసేయనున్నవాఁడు = రథమునునడుపును కర్ణుండు పార్థుతోఁ = అర్జునునితో ఎప్పుడుఁ మచ్చరించుచుండుఁ = విరోధించుచుండును వీరిరువురకుఁ = ఈయిద్దఱకును సంగ్రామంబు = యుద్ధము అయినయప్పుడు= నడచునపుడు కృష్ణునకుఁ ప్రతిసారథ్యం బొనరింపఁ = ఎదుటరథమునుదోల మీరకాని = మీరుగాక ఒక్కఁడుఁ = ఒకటు తక్కొరుండు = ఇతరుఁడు లేఁడుగావునఁ అవశ్యంబు = ముఖ్యముగా కర్ణసారథ్యంబు = కర్ణునిరథముందోలుట మీకుఁ కర్తవ్యంబు = చేయవలసినది కాఁగలయది = అగును సమర సమయంబునఁ = యుద్ధకాలమున నిరాకరించిపలికి = అలక్ష్యముగా మాటలాడి కర్ణుచిత్తంబునకుఁ =కర్ణునిమనస్సునకు కలంకంబుట్టించి = కలఁతఁగలుగఁజేసి పార్థురక్షింపవలయుఁ = అర్జునుంగాపాడవలయును అకృత్యంబని=చేయఁగూడనిపనియని అనుమానింపక మత్ప్రార్థనంబుఁ = నాప్రార్థనను అంగీకరించి = సమ్మతించి ఎల్లభంగులఁ = అన్నివిధములను ఇవ్విధంబుఁ = ఈచొప్పున అనుష్ఠింపవలయుఁ = చేయవలయును అని అభ్యర్థించినఁ = వేఁడఁగా సమ్మతించి = ఇష్టపడి శల్యుండు ఇట్లనియెఁ

తా॥ అర్జునునకుఁగృష్ణుండు రథముదోలంబోవును కర్ణుండెప్పుడు నర్జునునిపై ద్వేషముగలవాఁడు కావున నీయిద్దఱకు యుద్ధముజరుగునపుడు కృష్ణునితోఁ దుల్యముగ గర్ణునకు సారథ్యముసేయఁ గౌరవసేనలో మీరుతప్పనితరులెవ్వరునులేరు కావునఁ గర్ణునకు రథముందోలుట మీకుఁదప్పనికార్యము యుద్ధకాలమునఁ గర్ణునలక్ష్యముసేసి వానిమనస్సునఁ గలంతపుట్టించి యర్జునునిఁగాపాడవలయును ఇట్లుసేయుట పాపహేతువని యోచింపవలదు నాప్రార్థనను గైకొని సర్వవిధముల నీకార్యము చేయవలయునని వేఁడఁగా నందులకిష్టపడి శల్యుండిట్లనియె

క॥ అగు నదివోలును నాకుం। దగ వట్టిద కర్ణునకు ర ♦ థంబుగడప నీ।
వగుదని కోరినఁ గౌరవ । జగతీపతిప్రార్థనంబు ♦ సఫలంగవలయున్॥

టీ॥ అగును అది నాకున్ పోలున్ = తగును తగవు = న్యాయము అట్టిద = అటువంటిదేయగును కర్ణునకున్ రథంబుగడపన్=రథమునునడుపుటకు నీవు అగుదని = తగుదువని కోరినన్ కౌరవజగతీపతి ప్రార్థనంబున్ = దుర్యోధనుని ప్రార్థనను సఫలంగవలయున్ = నడుపవలయును

తా॥ సత్యము ! నీవుకోరుట లెస్సగనున్నది అట్లుసేయుట న్యాయమేయగును కర్ణునకు రథమునడుప నీవుతగుదువని దుర్యోధనుండు కోరినచో నాతనియిష్టము తీర్పనేవలసియుండును

క॥ కర్ణునిసారథినయినను । నిర్ణయముగ నేను పార్థు ♦ నింగాచెద నా।
దుర్ణయవిచారు నెమ్మెయిఁ । గర్ణకఠోరంబులాడి ♦ కలఁతుంపోరన్॥

టీ॥ కర్ణునిసారథినయినను = కర్ణునకురథముం దోలువాఁడనైతినేని నిర్ణయముగన్ = ప్రమాణముగ నేను పార్థునిన్ = అర్జునుని కాచెదన్ = రక్షించెదను ఆదుర్ణయవిచారున్=ఆదుష్టచింతనగలవానిని కర్ణకఠోరంబులాడ = కఠినమగుమాటలాడి ఎమ్మెయిన్ = ఎట్లును పోరన్ = యుద్ధమున కలఁతున్ = కలంతపెట్టెదను

తా॥ కర్ణునకు నేనేరథమునడుపవలసివచ్చినా నర్జునుని రక్షించెదను ఆదుష్టచింతనగల నీచుని వినంగూడని మాటలువలికి యెట్లయినను వానిమనస్సును యుద్ధమునఁ గలఁతపెట్టెదను

గీ॥ దర్పమును దేజమునుమాయఁ ♦ దరలఁబలికి।
చిక్కువఱచిన నేయంగఁ ♦ జేతులాడ।
కునికి రాధాతనూజు న ♦ ర్జునుఁడు తీవ్ర।
బహుళబాణపరంపర ♦ పాలు పఱచు॥

టీ॥ దర్పమును తేజమును = ప్రతాపమును మాయన్ = నశించునట్లు తరలన్= చలించునట్లుగా పలికి చిక్కువఱచినన్ =కలఁతపెట్టినచో ఏయంగఁజతులాడకునికిన్ = బాణములువేయలేక యున్నపుడు రాధాతనూజున్ = కర్ణుని అర్జునుఁడు తీవ్రబాణపరంపరపాలుపఱచున్ = కఱకగు బాణములమొత్తములకు లోఁబఱచును

తా॥ దర్పమును ప్రతాపమును జలించునట్లు కపటపుమాటలాడి కలఁతపఱచినచో నాతండు బాణములు ప్రయోగింపనేరకయుండును అట్టిదశయం దర్జునుఁడు వానిం గఱకగు తనబాణములకు బలిపెట్టును

చ॥ ఇదియొకటేల నీవు మది ♦ నెయ్యదిగోరినఁ జేయువాఁడ నాఁ।
డదయత సూతసూతి సభ ♦ నాడినమాటకుఁ జాల నొచ్చి మా।
హృదయములెల్ల నీవలన ♦ నెంతయుఁ బక్షము సేయు నకటా।
యదియునుగాక మీపడిన ♦ యాపద లెవ్వరి నొవ్వఁజేయవే॥

టీ॥ ఇదియొకటెల=ఇదియొక్కటి మాత్రముగాదు నీవు మదిన్ ఎయ్యదిగోరినన్ = ఏదికోరినను చేయువాఁడన్ = చేయుదును నాఁడు అదయతన్ = దయమాలి సూతసూతి = కర్ణుఁడు సభన్ ఆడినమాటలన్ = అనినమాటకు చాలనొచ్చి మాహృదయము లెల్లన్ = మాయందఱమనస్సులను నీవలనన్ ఎంతయుఁబ్రియము సేయుదున్ = కేవలము కూలించియుండును అక్కటా = అయ్యో అదియునుగాక మీపడినయాపదలు = మీరు పొందినకష్టములు ఎవ్వరికిన్ = ఎట్టివారికి నైనను నొవ్వఁజేయవే = పీడించవా

తా॥ ఈవిషయము మాత్రముగాక మఱియేదికోరినను జేయుటకు సిద్ధముగానున్నాఁడను అప్పుడు సభయందు కర్ణుఁడు నిర్దయుఁడై చెప్పినమాటలకు మాయందఱమనస్సులును మిక్కిలినొచ్చి నీయందు మిక్కిలి దయగలవియయ్యెను కటకటా! అదిమాత్రముగాదు మీరు చెందినయాపద లెంతకఠినునకైనను జాలిపుట్టించవా!

ఆ॥ ఇట్లు పడతిననుచు • నెదనీవు వగవకు । గారవమున నీ మ • నోరథమ్ము।
పలమునొందు నెల్ల • భంగుల దేవత । లైనఁ బడుదు రొక్క • యవసరమున॥

టీ॥ ఇట్లు పడితిననుచున్ = శ్రమపడితినని నీవు ఎదన్=మనస్సున వగవకు = చింతింపకుము నీమనోరథమ్ము = నీయిష్టము గారవమునన్ = గొప్పగా ఎల్లభంగులన్ = అన్నివిధములచేతను పలమునొందున్= ఫలించును ఒక్కయవసరమునన్ = ఒకసమయమున దేవతలయినన్ పడుదురు = కష్టము బొందుదురు

తా॥ ఇట్లు కష్టములువచ్చితిమిగదా! యని నీవు మనస్సున నుంచకుము నీయిష్టము సర్వవిధములచేతను దక్కఁగలదు దేవతలయినను నొకప్పుడు కష్టము నొందకతప్పదు

క॥ వాసవుఁడు తొల్లి నిజకాం । తాసహితముగా ఘనధిక • దైన్యముఁబొందెన్।
నీసంపద పెద్దయె విధి । సేసినగతిఁ బడకయుండ • శివునకు వశమే॥

టీ॥ తొల్లి = పూర్వము వాసవుఁడు = ఇంద్రుఁడు నిజకాంతాసహితముగాఁగన్ = తనభార్యతోడఁగూడ అధికదైన్యము నొందెన్ = మిక్కిలి శ్రమపడియెను నీసంపద పెద్దయె = అంతకంటె దొడ్డదియగునా! విధిసేసినగతిన్ = విధియాడ్చిన మార్గమున పడకయుండన్ శివునకు వశమే = శివునకైన సాధ్యమా!

తా॥ పూర్వము దేవేంద్రుఁడు భార్యతోడఁగూడ మిక్కిలి కష్టములఁజెందెను అట్టి దేవేంద్రునకంటె మీపదవి దొడ్డదిగాదుగదా! విధివ్రాతను దప్పించుకొనుటకు శివునకైనను సాధ్యమా యుధిష్ఠిరా!

వ॥ అనిన ధర్మనందనుం డింద్రుఁడు శచీసమేతంబుగా నట్టిదురవస్థ నేమికారణంబున నెత్తెఱంగున ననుభవించె ననియడిగిన మద్రపతి తొల్లింటి యితిహాసంబుగలదు వినుమని యిట్లనియె దేవతలయందు మాన్యుండై త్వష్టయనుపేరం బరగువాఁడు వాసవునకుఁ గీడుదలంచి మూఁడుతలలవాని నొక్కని సృజియించి విశ్వరూపనామధేయుం జేసిన నతం డింద్రపదవిం గోరి ఘోరతపంబు సేయుచున్న దానికభయంబంది నిలింపపతి యప్సరస్త్రీలఁ దత్తపోభంగంబు సేయుండని నియమించి పంచిన.

టీ॥ అనినన్ = ధర్మనందనుండు = ధర్మరాజు ఇంద్రుండు శచీసమేతుండుగాన్ = శచీదేవితోడ అట్టిదురవస్థన్ = అంతకష్టమును ఎత్తెఱంగునన్ = ఎట్లు ఏమికారణంబునన్ అనుభవించెన్ అనియడిగినన్ = అడుగఁగా మద్రపతి = శల్యుండు తొల్లింటి = పూర్వపు ఇతిహాసముగలదు వినుమని యిట్లనియెన్ దేవతలయందున్ మాన్యుండై = యోగ్యుఁడై త్వష్టయనుపేరంబరగువాఁడు = త్వష్టయనుపేరుచే నొప్పువాఁడు వాసవునకున్ = ఇంద్రునకు కీడుదలంచి = హానిసేయఁగోరి మూఁడుతలలవానిన్ ఒక్కనిన్ సృజియించి = పుట్టించి విశ్వరూపనామధేయుంజేసిన = విశ్వరూపుఁడనుపేరును గలవానింగాఁ జేయఁగా అతండు ఇంద్రపదవిఁగోరి = ఇంద్రాధికారమపేక్షించి ఘోరతపంబున్ = ఉగ్రమగుతపస్సును చేయుచున్నన్ దానికిన్ భయంబంది = బయపడి నిలింపపతి = దేవేంద్రుఁడు అప్సరస్త్రీలన్ = అప్సరసలను తత్తపోభంగంబు సేయుండని = ఆతనితపస్సును చెఱుచుఁడని నియమించి = ఆజ్ఞాపించి పంచినన్ = పంపఁగా

తా॥ అని శల్యుండు వలుకఁగా దేవేంద్రుఁడు శచీదేవితోడ కష్టములనెట్లనుభవించెను తెలియఁజెలుపుమన శల్యుండు పూర్వపు నితిహాసము గలదు వినుమనియిట్లుసెప్పెను దేవతలలో యోగ్యుఁడై త్వష్టయనుపేరనొప్పువాఁడు దేవేంద్రునకు హానిసేయఁగోరి మూఁడుతలలుగలవానినొక్కనింబుట్టించి వానికివిశ్వరూపుఁడనుపేరిడిన నాతఁడుదేవేంద్రుఁడగుటకుఁ దపస్సుచేయుచుండ నందులకువెఱచి యింద్రుం డప్సరస్త్రీలను వానితపస్సుచెఱచుఁడని యాజ్ఞాపించి యనుపఁగా

క॥ వారి విలాసంబులను వి। హారముల విలోకనముల ♦ నాలాపములన్।
మారవికారం బాతఁ। జేరద యనాకపతియు ♦ సిగ్గొదఁ గదురన్॥

టీ॥ వారివిలాసంబులన్ = ఆపడుచుల శృంగారవ్యాపారములచేతను విహారములన్ = సంచారములచేతను విలోకనములన్ = చూపులచేతను ఆలాపములన్ = మాటలచేతను మారవికారము = మన్మథవేదన చేరద = సమీపింపదయ్యెను అనాకపతియున్ = ఆయింద్రుఁడును ఎదన్ = మదియందు సిగ్గొదురన్ = సిగ్గుపుట్టఁగా

తా॥ ఆపడుచులయొక్క శృంగారవ్యాపారములును సంచారములును జూపులును నాతపస్వియొక్కమనస్సును మన్మథవికారముచేఁ జలింపఁజేయ నేరవయ్యెను దేవేంద్రుఁడు సిగ్గుపడి

గీ॥ తలరి యమ్మునిఁ దెగఁజూచి ♦ ధర్మరహితుఁ।
డగుట నెవ్వరు నెఱుఁగని ♦ యట్లుగాఁగ।
నేఁడుగాలంబుగడపిన ♦ నెఱిఁగి భూత।
గణము లాక్రోశమొనరింపఁ ♦ గా నతండు॥

టీ॥ తలరి = దుఃఖించి అమ్మునిన్ = ఆమునిని తెగఁజూచి = చంపి ధర్మరహితుఁడగుట = న్యాయముదప్పుట ఎవ్వరున్ ఎఱుఁగనియట్లుగాఁగన్ ఏఁడుగాలంబుగడపినన్ = సంవత్సరకాలము పుచ్చఁగా భూతగణములు = భూతములసమూహములు ఎఱిఁగి ఆక్రోశమొనరింపఁగాన్ = కోపించిసందడిచేయఁగా అతండు = ఇంద్రుఁడు

తా॥ దు ఖించి యమ్మునినిజంపి తానట్టిపాపముంజేయుట యితరులకుం దెలియనీయక సంవత్సరకాలముగ గ్గెను ఇంతలో భూతములన్నియుఁ గ్రోధపడి రాయిడిసేయఁగా నతండు

వ॥ తనదుష్కర్మంబు ప్రకటంబగుటకు రోసి యొక్కవిషమవ్రతం బాచరించి సముద్ర తరు ధరణీ స్త్రీజనంబులయందు బ్రహ్మహత్యవిభాగించిపెట్టి నిజకల్మషంబుఁ బాపికొని మునిగణసమేతుండై సముల్లాసంబునం బొందియునికకిఁ ద్వష్ట కోపించి

టీ॥ తనదుష్కర్మంబు = తనపాపము ప్రకటంబగుటకున్ = వెల్లడియైనందులకు రోసి = నొచ్చి ఒక్కవిషమవ్రతంబాచరించి = కఠినమగునొకవ్రతమునుజేసి సముద్ర తరు ధరణీ స్త్రీజనంబులయందున్ = సముద్రము వృక్షములు భూమి స్త్రీలు నను నలువురిలో బ్రహ్మహత్యన్ = ఆబ్రాహ్మణుజంపినదోషమును విభాగించి = పంచిపెట్టి నిజకల్మషంబున్ = తనపాపమును పాపికొని = పోఁగొట్టుకొని మునిగణసమేతుండై= ముని సమూహములతోఁ గూడినవాఁడై సముల్లాసంబునన్=సంతోషమున పొందియునికకిన్ = చెందియుండుటకు త్వష్ట = అను నతఁడు కోపించి

తా॥ తానుజేసిన చెడ్డపని వెలివడినదని దుఃఖించి కఠినమగు వ్రతమునుధరించి సముద్రము, వృక్షములు, భూమి, స్త్రీలు నను నీనలువురకును దనహత్యాదోషమును నాల్గుభాగములుగా భాగించిపెట్టి తనపాపమును దొలఁగించికొని మునులసమూహములంగూడి సంతోషముగ మెలంగుచుండుటంగని యాత్వష్ట యనువాఁడు కోపగించికొని

గీ॥ అనపరాధిఁ దపోనిధి ♦ నధికశాంతి।
యుక్తుఁ జంపినపాపాత్ము ♦ నుఱకపట్టి।
మింగఁ జాలెడువాని ను ♦ త్తుంగదేహు।
నేను సృజియింతుఁ జూడుఁడీ ♦ యీక్షణంబ॥

టీ॥ అనపరాధిన్ = తప్పుసేయనివానిని తపోనిధిన్ = తపస్సుచేయుచున్నవానిని అధికశాంతియుక్తున్ = మిక్కిలియడఁకువ గలవానిని చంపినపాపాత్మున్ = చంపినట్టిపాపాత్ముని ఉఱకఁబట్టి = కదలకపట్టుకొని మింగఁజాలెడువానిన్ = మింగంగలవానిని ఉత్తుంగదేహున్ = పొడవగుమేనుగలవానిని నేను ఈక్షణంబ = ఇపుడె సృజియింతున్ = పుట్టింతును చూడుఁడీ।

తా॥ తప్పుసెయనివానిని, మిక్కిలి తపస్సుచేయుచున్నవానిని, ఇంద్రియముల నణంచియున్నవానినిట్టి జంపినట్టిపాపాత్మునిఁ గదలనీకపట్టి చంపుటకుంజాలిన గొప్పశరీరముగలవానినొకని నేనీక్షణమునఁ బుట్టించెదను జూడుఁడు

ఇంద్రుఁడు వృత్రాసురునితో యుద్ధంబు సేయుట

చ॥ అనుచుఁ గడంగి నిష్ఠమెయి ♦ నగ్నిముఖంబొనరించి వ్రేలిమిం।
దనయు సృజించి లోకవిది ♦ తంబుగ వృత్రసమాఖ్యయిచ్చి మ।
ద్వినుత తపోబలంబునఁ బ్ర ♦ దీపితతేజుఁడవై జయింపు నీ।
వని నియమించిపంచె నమ ♦ రాధిపుతో సమరంబు సేయఁగన్॥

టీ॥ అనుచుక్ కడంగి = పూని నిష్ఠమెయిన్ = నియతితో అగ్నిముఖంబొనరించి = హోమముచేసి వేలిమిన్ = హోమమువలన తనయున్ = కొడుకును సృజించి = పుట్టించి లోకవిదితంబుగన్ = లోకములకుందెలియునట్లు వృత్రసమాఖ్యయిచ్చి = వృత్రుఁడనుపేరిడి మద్వినుతతపోబలంబునన్ = పొగుడఁబడినదియగు నాతపోశక్తిచే ప్రదీపితతేజుఁడవై = వెలింగింపఁబడిన ప్రతాపముగలవాఁడవై నీవు జయింపు = గెలువుము అని నియమించి = ఆజ్ఞచేసి అమరాధిపుతోన్ = ఇంద్రునితో సమరంబుసేయఁగన్ = యుద్ధసేయుటకు పంచెన్ = అంపెను

తా॥ అనిపలుకుచుఁ ద్వష్టయనువాఁడు పూని యగ్నిహోత్రముం గల్పించి యందువేల్చుటచేఁ గొడుకును బుట్టించి, లోకము లెల్లం దెలియునట్లుగా వానికి వృత్రాసురుండనుపేరు పెట్టి "నాయొక్క ప్రశస్తమగు తపోబలముచే నీవు ప్రబలుఁడవై జయింపుమని" యాజ్ఞయొసంగి యింద్రునితోడఁ బోరుటకై యనిచెను

ఉ॥ పనిచిన నాతఁడుం జనియె • బాహుబలంబున నేచి వాసవుం।
డని కెదు రెగుదెంచె నిటు • లద్భుతసంగర మైనచోట న।
య్యనిమిషనాథుఁ బట్టుకొని • యంగద వృత్రుఁడు క్రమ్మి దేవత।
ల్మనమున బెగ్గడిల్లఁగఁ జ • లంబు బలంబును జూపి యుగ్రుఁడై॥

టీ॥ పనిచినన్ = పంపఁగా ఆతఁడున్ చనియెన్ = పోయెను బాహుబలంబునన్ = భుజబలముచేత ఏచి = విజృంభించి వాసవుండు = ఇంద్రుఁడు అనికిన్ = యుద్ధమునకు ఎదురెగుదెంచెన్ = ఎదురుగావచ్చెను ఇటులు అద్భుతసంగరమైనచోటన్ = ఆశ్చర్యకరమగు యుద్ధమైనచోట వృత్రుఁడు అయ్యనిమిషనాథున్ = ఆయింద్రుని పట్టుకొని దేవతల్ మనమునన్ = మనస్సున బెగ్గడిల్లఁగన్ = దుఃఖింపఁగా చలంబున్ = ద్వేషమును బలంబున్ చూపి అంగదన్ = ఆఁకలిచే ఉగ్రుఁడై = భయంకరుఁడై క్రమ్మెన్

తా॥ అట్లు త్వష్టచేఁ బంపఁబడినవాఁడై వృత్రుండేగెను దేవేంద్రుఁడును వెనుకదీయక యుద్ధమునకై యెదుర్కొనెను ఇట్లు నిరువురకును వింతగ యుద్ధము జరుగుచునపుడు వృత్రాసురుండు ద్వేషమును బలదర్పమును జూపి భయంకరుఁడై, దేవతలు మనంబులనల్లాడఁగా నాఁకలిచేఁ జెలఁగి దేవేంద్రుని బట్టి క్రమ్మెను

వ॥ ఇట్లు క్రమ్మినఁ ద్రిదశగణంబులు తత్క్షణంబ యాదైత్యునకు నావులించునట్టి యాలస్యం బావహించిన

టీ॥ ఇట్లు క్రమ్మినన్ = మీఁదఁ జెప్పఁబడినట్లు క్రమ్మఁగా తత్క్షణంబ = వెంటనె త్రిదశగణంబులు = దేవసమూహములు ఆదైత్యునకున్ = ఆరాక్షసునకు ఆవులించునట్టియాలస్యంబు = ఆవులింతగలుగునట్టి మందత్వమును ఆవహించినన్ = కలిగింపఁగా

తా॥ అట్లింద్రుని క్రమ్మఁగా దేవతలు తోడనె, వాఁ డావలించునట్టు ప్రాల్మాలికను వానికిఁ గలిగించిరి

గీ॥ అసురనాథుఁడు నలసత • యడరనీల్గి । యావులించిన నత్తఱి • నమరవిభుఁడు।
దనశరీరంబు సంకుచి • తంబుచేసి । కనుజవంబునఁ గుప్పించి • వెడల నుఱికె॥

టీ॥ అసురనాథుఁడుఁ = ఆరాక్షసప్రభుఁడును అలసతయడరన్ = ప్రాల్మాలిక కలుగఁగా నీల్గి = సాగి, ఆవులించినన్ అత్తటిన్ = ఆసమయమున అమరవిభుఁడు = ఇంద్రుఁడు తనశరీరంబున్ = తనదేహమును సంకుచితంబుచేసి = కుఱుచగఁజేసి కడుజవంబునన్ = మిక్కిలివేగముతో కుప్పించి = పూని వెడలుటకేన్ = వెలుపలవచ్చెను

తా॥ రాక్షసరాజు ప్రాల్మాలికచే మేనువంచి యావులింపఁగా దేవేంద్రుండు దనశరీరమును కుఱుచగఁజేసి మిక్కిలి వేగముతోఁ బూని వెలుపలవచ్చెను

క॥ వెలివెరిపుఁడు వేగమునఁ । గలహమునకుఁజొచ్చెవృత్రు ♦ మనబాహుబలం।
బలవికమిఁజెను దండ్రివి । మలతపమునఁజేసి సురల ♦ మనములు దలఁకన్॥

టీ॥ వెలి = వెలువడి ఎలరిపుఁడు = ఇంద్రుని వేగమునన్ = వేగముతో కలహమునకుఁజొచ్చెన్ = యుద్ధముసేయఁబూనెను వృత్రు ఘనబాహుబలంబు = ఆవృత్రాసురునిమెండగు భుజబలము తండ్రి విమలతపమునఁజేసి = తండ్రియొక్క విశేషతపశ్శక్తిచే సురలమనములుతలఁకన్ = దేవతలమనస్సులు జంకునట్లు అలవికిమిఁజెను = ఇంద్రునియొక్క శక్తికి మించెను

తా॥ ఇట్లు వెలువడి వృత్రునితోఁ గలహమునకుఁ బూనెను ఆవృత్రునియొక్క మితిలేని దగుబలము వానితండ్రియొక్క తపోబలముచే, దేవతలమనస్సులుజంకునట్లింద్రునిశక్తికి మించినదై యొప్పెను

వ॥ ఇట్లధికబలుండైన వృత్రునాటోపంబు సైరింపఁజాలక సురపతి దెరలి మరలి పఱచి మందరగిరిశిఖరంబునకరిగినం గనుకనిఁజని యనిమిషులతనింగూడుకొని వృత్రవధోపాయంబు జింతించుచుండ నవ్వాసవుండును దనమనంబున నిశ్చయించి

టీ॥ ఇట్లు అధికబలుండైన = మిక్కిలిబలవంతుఁడైన వృత్రునాటోపంబున్ = వృత్రాసురునియొక్కదర్పమును సైరింపఁజాలక = ఓర్వనేరక సురపతి = ఇంద్రుఁడు తెరలి = నిలువలేక మరలి పఱచి = పఱుఁగెత్తి మందరగిరి శిఖరంబునకున్ = మందరపర్వతముమీఁదికి అరిగినన్ అనిమిషులు = దేవతలు కనుకనిన్ = వెంబడించి అతనిన్ కూడుకొని వృత్రవధోపాయంబున్ = వృత్రునిఁజంపుమార్గము చింతించుచుండన్ = యోచించుచుండఁగా ఆవాసవుండున్ = ఆయింద్రుఁడును తనమనంబునన్ నిశ్చయించి

తా॥ అట్లు తనకంటె బలవంతుఁడైయొప్పిన వృత్రునిదర్పమునకోర్వఁజాలక దేవేంద్రుండు వెఱచి మరలిపఱుఁగెత్తి మందరపర్వతముయొక్క శిఖరమునకేగెను దేవతలును వానిని వెంబడించిపోయి వానింగలసికొని వృత్రునింగూల్చునుపాయము యోచించుచుండఁగా దేవేంద్రుండు దనమనస్సున నిశ్చయించుకొని

క॥ హరిఁగాంచియతనిచెప్పిన । పరమోపాయంబుసేసి ♦ బ్రదుకుదమనినన్।
సురలదియెకర్జమని యా । మురమర్దనుకడకుఁజనిరి ♦ మునులుందారున్॥

టీ॥ హరిన్ = విష్ణుదేవుని కాంచి = చూచి అతనిచెప్పిన పరమోపాయంబున్ = ఆతండుచెప్పిన మంచియుపాయమును చేసి బ్రదుకుదము అనినన్ సురలు = దేవతలు అది

యె కర్జమని = పనియని మనసులుగా తాయగా=తమరును ఆ మురిమర్దను ఁడకుగా = విష్ణుని యొద్దకు చనిరి

తా। "విష్ణుదేవునింగని యాతండు చెప్పుచొప్పునంజేసి ప్రయకుదము" అనఁగా దేవత లునద్దిగొ యుపాయమని యామోదించిపలికి మునులుండాము విష్ణునికడ కేగిరి

వ॥ ఇట్లు దివిజానీకంబును మునిలోకంబును పాకశాసనుం బురస్కరించుకొని

తా॥ ఇట్లు దేవతలసమూహమును మునుల సమూహమును దేవేంద్రుని మున్నిడికొని

మ॥ చని యాదైత్యుతెఱంగు సెప్పి యతులోత్సాహంబుమై నెప్పుడున్।
దనుజవ్రాతముత్రుళ్లడంచి దివిజేంద్రశ్రీవిలాసంబు పెం।
పునఁబొందించుట నీకునైజముగదా భూతేశ ఘోరారి మ।
ర్దన సంక్రీడయొనర్పు లోకముల కత్యంత ప్రమోదంబుగాన్॥

టీ॥ చని ఆదైత్యుతెఱంగున్ = ఆరాక్షసునివిధమును చెప్పి అతులోత్సాహంబుమైన్ = మిక్కిలిపూనికతో ఎప్పుడున్ దనుజవ్రాతముత్రుళ్లున్ = రాక్షససమూహము యొక్కగర్వమును అడంచి దివిజేంద్రశ్రీవిలాసంబున్ = దేవేంద్రునియొక్క సంపదయొక్కసొంపును పెంపునఁబొందించుట = వృద్ధిపొందెచ్చుట నీకున్ నైజముకదా = స్వభావమేసుమా! భూతేశ = భూతములకుఁ బ్రభుఁడా లోకములకున్ అత్యంతప్రమోదంబుగాన్ = మిక్కిలి సంతోషముగలుగునట్లు ఘోరారిమర్దనసంక్రీడయొనర్పు = భయంకరమగు శత్రువులనుగూల్చునట్టి యాటనుసలుపుము

తా॥ పోయి, వృత్రాసురుని చొప్పంతయు సెఱింగించి, మిక్కిలియత్నముతో నెల్లపుడు రాక్షసమూహముయొక్క గర్వమును మాపి యింద్రు నైశ్వర్యముయొక్కసొంపును వృద్ధిచేయుట నీకుస్వభావమేకదా భూతనాథ! లోకములకు మిక్కిలిసంతోషమునుగలుగునట్లు బయంకరుఁగు శత్రువునుగూల్చునట్టిక్రీడను సలుపుమా!

క॥ అనినవిని యొకటిసెప్పెదవినుఁడాతనితోడ నమరవిభునకుఁ దగఁ బొం।
దొనరింపుఁడొక్కసమయం । బునఁజడఁకుపవులిశధారఁ బొందుదునేనున్॥

టీ॥ అనినన్ విని ఒకటిచెప్పెదన్ వినుఁడు ఆతనితోడన్ = ఆరాక్షసునితోడ అమరవిభునకున్ = ఇంద్రునకు తగన్ పొందున్ = సఖ్యమును ఒనరింపుఁడు = చేయుఁడు ఒక్కసమయంబునన్ = ఒకప్పుడు అడఁకువన్ కులిశధారన్ = వజ్రాయుధముయొక్క వాదరను ఏనున్ పొందుదున్ = చెందుదును

తా। అనిదేవతలుచెప్పఁగా। వినుఁడుసురలారా! ఆవృత్రాసురునితోడ నింద్రునకిపుడు సఖ్యముంజేయుఁడు! ఒకప్పుడు వజ్రాయుధముయొక్కవాదరయందు నేను మెల్లగఁ బ్రవేశించెదను

వ॥ మరియు తేజోవిశేషంబునం బురుహూతున కుత్సాహంబు జనియింపంగలయది యప్పుడనాయాసంబునం బగతు గెలువనగునని గదాధరుండానుడిల్లంబలికిన బలసూదనప్రముఖ నిఖిలసురలోకంబు సంతసిల్లి మగిడివచ్చి వృత్రునికడకు మునిజనంబులంబుచ్చిన వారునుజని యతని కిట్లనిరి

టీ॥ మదీయతేజోవిశేషంబునన్ = నాదర్పముయొక్క పెంపుచే పురుహూతునకున్ = ఇంద్రునకు ఉత్సాహము = పూనిక జనియింపంగలయది = పుట్టును అప్పుడు అనాయాసంబునన్ = కష్టములేక పగతున్ = శత్రుని గెలువనగునని = జయింపవచ్చునని గదాధరుండు = విష్ణుండు ఊరడిలంబలికెనన్ = తృప్తిమగునట్లు చెప్పఁగా బలసూదనప్రముఖ = ఇంద్రుఁడుమొదలగు నిఖిలసురలోకంబున్ = సర్వదేవతలసమూహము సంతసిల్లి మగిడివచ్చి = మరలివచ్చి వృత్రుకడకున్ = వృత్రాసురునియొద్దకు మునిజనంబున్ = మునులసమూహమును పుచ్చినన్ = పంపఁగా వారునుజని అతనికిన్ ఇట్లనిరి

తా॥ నాయొక్కదర్పాతిశయముచే దేవేంద్రునకొకప్పుడు పూనికకలుగును అప్పుడు రాక్షసుని సులభముగా జయింపవీలగునని విష్ణుండు బుజ్జగించిచెప్పెను ఇంద్రుఁడుమొదలగు సమస్తదేవతలును సంతసించి మరలివచ్చి యారాక్షసుకడకు మునులనంపఁగా వారేగి యాతనితో నిట్లనిరి

క॥ భుజబలదుర్జయుఁ డింద్రుం । డజేయుఁడవు నీవు నీకు నతనికి ననిలో ।
విజయముదక్కదు మీరే । చి జగంబులు నొవ్వ రణము సేయఁగ నేలా॥

టీ॥ ఇంద్రుండు భుజబలదుర్జయుఁడు = భుజబలముచే గెలువరానివాఁడు నీవు అజేయుఁడవు = గెలువరానివాఁడవు నీకున్ అతనికిన్ అనిలోన్ = యుద్ధమున విజయము దక్కదు = గెలుపుగలుగదు మీరు ఏచి = విజృంభించి జగంబులు నొవ్వన్ = లోకములల్లాడునట్లు రణము సేయఁగ నేలా = యుద్ధమేల సేయుదురు?

తా॥ దేవేంద్రుండు భుజబలముచే గెలువరానివాఁడు నీవో! లోఁబడనివాఁడవు మీకుభయులకును గెలుపు లేదు ఘదలేక విజృంభించి మీరెల్లకాలము నిట్లు కలహించుచున్నచో లోకము లల్లాడుంగావున నిది తగదుసుమా!

క॥ మైత్రి సుఖంబుం బోలునె । శాత్రవ మెమ్మెయిఁ దలంప శక్రశ్రీకిం ।
బాత్రమవై యింపుగఁద । న్మిత్రుఁడవగుమిదియమేలు మియిద్దఱకున్॥

టీ॥ ఎమ్మెయిఁదలంపన్ = ఎట్లుయోచించినను శాత్రవము = ద్వేషము మైత్రిసుఖంబుం బోలునే = స్నేహముయొక్క సుఖముతో సమమగునా! శక్రశ్రీకిన్ = ఇంద్రునిసంపదకు పాత్రమవై = అర్హుఁడవై ఇంపుగన్ తన్మిత్రుఁడవగుము = అతనికి మిత్రుఁడవు మీయిద్దఱకున్ యిదియమేలు

తా॥ ఎట్లుయోచించినను ద్వేషమనునది స్నేహసుఖమునకు సాటిగాదు ఇంద్రునియొక్కయైశ్వర్యమును బొంది వానికి మిత్రుఁడవైయుండుము మీయిద్దఱకు నిదియే మేలుసుమా!

వ॥ అనవుడు వృత్రాసురుండు తేజంబువాసికి నాసపడి యెదు మాయిరువురకు సఖ్యంబు సమకూరనేర్చునేయనుటయు నమ్మునులు సత్పురుషసాంగత్యంబు సంభావించినం జేయమి నీతిగాదు మహేంద్రుండు సకలలోకసమ్మత సద్భావుండుగావున నతనితోడి చుట్టరికంబుమేలనిన నొడంబడి యతండు వారలకిట్లనియె

టీ॥ అనవుడున్ = అనఁగా వృత్రాసురుఁడు తేజంబువాసికిన్=పరాక్రమముయొక్క పెంపునకు ఆసపడియెడు = కోరుచున్న మాయిరువురకున్ = మాయిద్దరకును సఖ్యంబు = స్నేహము సమకూరనేర్చునె = కలుగంగలదా ! అనుటయున్ = అనఁగా అమ్మునులు సత్పురుషసాంగత్యంబు = ఉత్తమునియొక్క సఖ్యము సంభవించినన్ = కలుగఁగా చేయమి = చేయకుండుట నీతిగాదు మహేంద్రుఁడు సకలలోకసమ్మత=అన్నిలోకములకిష్టమైన సద్భావుండు గావునన్ = మంచిమనస్సుగలవాఁడుగావున అతనితోడి ముట్టడికంబు=వానితోడిసఖ్యము మేలనినన్ = ఉత్తమమనఁగా ఒడంబడి = సమ్మతించి అతండు వారలకున్ ఇట్లనియెన్

తా॥ అనిచెప్పఁగాఁ "పరాక్రమముయొక్క పెంపునకై యాశించు మాయిరువురకును మైత్రి యెటుమరును" అని యతండువలుక నమ్మునులు "యోగ్యుని సహవాసము సంభవించినపుడు వలదనుట నీతిగాదు దేవేంద్రుండెల్లలోకములకు నిష్టమగు మంచిమనస్సును గలవాఁడు గావున నాతనితోడిపొందు యోగ్యము" అని సెప్పఁగా సమ్మతించి వృత్రాసురుండు వారల కిట్లనియెను

క॥ ఏ నొక్క తెఱఁగు సెప్పెద । దానిం గాదనక చేసి తగవొప్పఁగ సం।
ధానము దృఢముగఁ జేయుం । డానాకేశునకు నాకు నధికప్రీతిన్॥

టీ॥ ఏను ఒక్క తెఱఁగున్ = ఒకవిధమును చెప్పెదన్ కాదనక= తగదనిచెప్పక దానింజేసి తగవొప్పఁగన్ = న్యాయముగా ఆనాకేశునకున్ = ఆయింద్రునకును నాకున్ ప్రీతిన్ = సంతోషతో సంధానమున్ = ఒద్దికను దృఢముగన్ చేయుఁడు

తా॥ నే నొక్కవిధముం జెప్పెదను తిరస్కరింపక వినుండు! నామాటను జేసి పిమ్మట సంతోషముతో నాతనికిని నాకును సఖ్యమును దృఢముగఁ జేయుదురుగాక

వ॥ అది యెయ్యదియనిన నార్ద్రంబైనదానను శుష్కంబైనదానను దరువునఁ బాషాణంబున నస్త్రశస్త్రంబుల దివంబున రాత్రియందును నేనువధ్యుండఁ గాకుండవలయుననిన దానికెనొడంబడి యవ్వరంబులొసంగి వృత్రవజ్రధరులకు మిత్రభావంబొనరించి మగుడంజని యత్తెఱంగు వాసవున కెఱింగించి నిజనివాసంబులకరిగిరి సురనాథుండు సుఖంబుండి పెద్దకాలంబునకుం దనమనంబునఁ బాయనివైరంబు సైరింపంజాలక దామోదరుని పూనికయు మునిజనంబులు సేసిన సంధివిధంబు నిరూపించి రిపుం బరిభవింప రంధ్రాన్వేషణంబు సేయుచుండి యొకనాఁడు

టీ॥ అది ఎయ్యదియనినన్ ఆర్ద్రంబైనదానన్ = తడిసినదానిచేతను శుష్కంబైనదానన్ = ఎండినదానిచేతను తరువునన్ = వృక్షముచేతను పాషాణంబునన్ = ఱాతిచేతను అస్త్రశస్త్రంబులన్ = బాణములచేతను ఖడ్గములచేతను దివంబునన్ = పగలును రాత్రియందును నేను వధ్యుండను గాకుండవలయున్ = చంపఁబడకుండవలయును అనినన్ దానికిన్ ఒడంబడి = సమ్మతించి అవ్వరంబులొసఁగి = ఆకోర్కెలిచ్చి వృత్రవజ్రధరులకున్ = వృత్రునకునింద్రునకును మిత్రభావంబొనరించి = స్నేహముంగల్పించి మగుడంజని = మరలిపోయి. అత్తెఱంగున్ = ఆవిధమును. వాసవునకున్ = ఇంద్రునకు ఎఱింగించి =

తెలిపి నిజనివాసంబులకుక్ = తమనెలవులను అరిగిరి సురనాథుండు = ఇంద్రుండు సుఖం బుండి = నెమ్మదిగానుండి పెద్దకాలంబునకుక్ = చాలకాలమునకుఁ బిమ్మట తనమనం బునక్ = తనమనస్సునందు పాయనివైరంబుక్ = విడువని ద్వేషమును సైరింపఁజాలక=ఓర్వఁజాలక దామోదరుపూనికయుక్ = విష్ణునియత్నమును మునిజనంబులుసేసిన సంధివిధం బును = స్నేహముయొక్కరీతియు నిరూపించి = తలంచి రిపుక్ = శత్రుని పరిభవింపక్ = అవమానపఱచుటకు రంధ్రాన్వేషణంబుసేయుచుండి = అవకాశమును వెదకుచుండి ఒక్కనాఁడు

తా॥ "అవిధ మెద్దియుఁగా, తడిసినదానిచేతను, ఎండినదానిచేతను, వృక్షముచేతను, ఱాతిచేతను, పగటిపూటను, రాత్రికాలమునను, నేనుజంపఁబడకుండవలయును" అనఁగా వారలమ్మాటకు సమ్మతించి వాని కావరంబులోఁగంగి దేవేంద్రునకు నాతనికి సఖ్యంబమర్చి మరలిపోయి యావృత్తాంత మింద్రునకుం దెలిపి తమనెలవులకుంబోయిరి దేవేంద్రుండును నెమ్మదియుండి బహుకాలమునకుఁ బిమ్మటఁ దనమనస్సునం దీఱనివైరము నోర్వఁజాలక, విష్ణుండు సేసినయత్నమును, మునులు చేసిన సంధియు మనంబునందలంచి, శత్రువున కవమానముం జేయం దగుకాల మెప్పుడువచ్చునని వేచియుండి యొక్కదినమున

చ॥ జలనిధితీరభూమిఁ దన • శత్రుఁ గనుంగొని వీనినిప్డు దో।
ర్బలమెసఁగంగ నాయుధభి • రంబునఁద్రుంచెద రాత్రిగాదు తాఁ।
దలఁప దివంబుఁగాదిది యు • దగ్రపరాక్రమయోగ్యసంధ్య నా।
యలవుఁ జనంబుఁజూప నెప • మైతగుసాధన మెద్దిగల్గునో॥

టీ। జలనిధితీరభూమిక్ = సముద్రముగట్టున తనశత్రుక్ = తనవిరోధిని కనుంగొని = చూచి వీనిక్ ఇప్డు దోర్బలమెసఁగంగక్ = భుజబలమెప్పనట్లు నాయుధభీకరంబునక్ = నావజ్రాయుధముచే ద్రుంచెదక్ = కూల్చెదను తాఁ రాత్రిగాదు తలఁపక్ దివంబుగాదు ఇది ఉదగ్రపరాక్రమయోగ్య = మిక్కిలి పరాక్రమింపఁదగినట్టి సంధ్య నాయలవు = నాశక్తిని వలంబుక్ = ద్వేషమును చూపక్ నెపమైతగుసాధనము=తగినయాయుధము ఎద్దికల్గునో=ఎది లభించునో

తా॥ సముద్రతీరమున దేవేంద్రుఁడు తన శత్రుండగు వృత్రుంగని 'ఈవృత్రాసురునిప్పుడు నాబలమునెల్లను వజ్రముచేఁ ద్రుంచెదను ఇప్పుడు పగలు రాత్రియుంగాక నాదర్పముం జూపుటకుఁ దగినట్టిదై యున్నది సరిగ సంధ్యయందుఁ దనకుఁజావు రాకుండునట్లు వరంబుకోరఁగా నిప్పుడు నాశక్తియు ద్వేషమును జూపుటకుం దగిన యాయుధ మెద్ది లభించునో' యని

క॥ అనితలఁచుచు నచ్చట నొక । వననిధిఫేనంబుఁజూచి • వాసవుఁడార్ద్రం।
బునుశుష్కంబును గాదిది । యనుచుం గులిశమునఁగూర్చి•యధికరయమునక్॥

టీ। అని తలఁచుచుక్ అచ్చటక్ ఒకవననిధిఫేనంబుక్ = సముద్రము యొక్కపాచిని చూచి వాసవుఁడు = ఇంద్రుఁడు ఆర్ద్రంబును = తడిదియు శుష్కంబును = ఎండినదియు కాదు ఇది అనుచుక్ కులిశమునఁగూర్చి = వజ్రాయుధమునకుంజేర్చి అధికరయమునక్ = మిక్కిలి వేగమున

తా॥ అని యోచించి యప్పుడు సముద్రపునురుగునందు "ఇది తడిదియు నెండినదియుఁ గాదని" తలంచి దానిని వజ్రమునందుఁ గూర్చి మిక్కిలి వేగముతోడ

గీ॥ దాన వృత్రుని వ్రేయ న ◆ త్తఱి మురారి।
యందుఁ దగఁ సంక్రమించి య ◆ య్యసురఁ జంపె।
జిష్ణుఁ డతిభక్తి విష్ణుఁ బూ ◆ జించె నాత్మ।
నఖిలలోకములకు మోద ◆ మావహిల్లె॥

టీ॥ దానన్ = దానిచే వృత్రుని వ్రేయన్ = వృత్రాసురుని కొట్టఁగా అత్తఱిన్ = అప్పుడు మురారి = విష్ణువు అందున్ తగన్ సంక్రమించి = చొచ్చి అయ్యసురన్ = ఆరక్కసుని చంపెన్ జిష్ణుఁడు = ఇంద్రుఁడు ఆత్మన్ = మనస్సున విష్ణున్ అతిభక్తిన్ = మిక్కిలిభక్తితో పూజించెన్ అఖిల లోకములకున్ = అన్నిలోకములకును మోదము = సంతోషము ఆవహిల్లెన్ = కలిగెను

తా॥ ఆనురుగుకప్పిన వజ్రాయుధముచే వృత్రునికొట్టఁగా విష్ణుదేవుండు ఆయాయుధమునఁ జొచ్చియుండి యారక్కసునిజంపెను అట్లగుటచే దేవేంద్రుండు వెన్నుని మిక్కిలిభక్తితోఁ గొనియాడెను లోకములన్నియు సంతసించెను

వ॥ ఇవ్విధంబునం బగతుం బరిమార్చి పేర్చి యింద్రుఁడు నిజపురంబునకుం జనియె మఱియును భూతసంఘం బిట్లు బ్రహ్మహత్య సేయందగునే యని యతని నిందించినఁ బ్రభుత్వసంపద చెడుటయు

టీ॥ ఇవ్విధంబునన్ = ఇట్లు పగతున్ = శత్రుని పరిమార్చి = కూల్చి పేర్చి = అతిశయించి ఇంద్రుండు నిజపురంబునకున్ = తనపట్టణమునకు చనియెన్ = పోయెను మఱియును భూతసంఘంబు = భూతములసమూహము ఇట్లు బ్రహ్మహత్యసేయందగునే = బ్రాహ్మణుని జంపవచ్చునా! అని అతనిన్ నిందించినన్ = దూషింపఁగా ప్రభుత్వసంపద = రాజ్యవిభవము చెడుటయున్ = చెడఁగా

తా॥ ఇట్లు శత్రునిగూల్చి సంతసించి యింద్రుండు తనపట్టణమునకేగెను పిమ్మట భూతములసమూహము కోపించి యిట్లు బ్రహ్మహత్య సేయఁదగునేయని దూషింపఁగ వానిరాజ్యసంపద ధ్వంసమయ్యెను

గీ॥ నీచదశకువచ్చి ◆ నిషధాచలంబున।
కరిగి సురవరేణ్యుఁ ◆ డడఁగియుండె।
నమరులెల్లఁ గలఁగి ◆ యన్యోన్యపీడను।
భయముఁ బొంది ◆ కూడఁబాఱితేఁకఁడు॥

దేవతలు నహుషుని సురరాజ్యాభిషిక్తునిఁ జేయుట

టీ॥ నీచదశకువచ్చి = పేదపడి నిషధాచలంబునకరిగి = నిషధపర్వతమున కేగి సురవరేణ్యుఁడు = దేవేంద్రుఁడు అడఁగియుండెన్ = దాగియుండెను అమరులెల్లన్ = దేవ

లేనిదియనఁగా చనిన=ఒప్పిన పౌలోమి = శచీదేవి అనహుషునకున్ నయనమార్గగోచరయగుటయున్ = కన్నులకగుపడఁగా మదనబాణభిన్నహృదయుఁడై = మన్మథబాణములచే వ్రయ్యలయినగుండెఁగలవాఁడై ధృతిన్ = ధైర్యమును పాయఁబెట్టి = విడచు అతఁడు

తా॥ యోగ్యమగునందముచే సాటిలేనిదియనొప్పిన శచీదేవి యానహుషునకగుపడఁగా నాతండు మన్మథబాణములచే వ్రస్సినగుండెఁగలవాఁడై ధైర్యము విడిచి

క॥ సురలోకరాజ్యపదవీ। గరిమంబున నున్ననన్నుఁ • గవయం బరమా।
దరలీలఁ జతురయగునీ। సరసిజముఖి రామియేమి • చందమొ దలఁపన్॥

టీ॥ సురలోకరాజ్యపదవీగరిమంబునన్ = దేవలోకముయొక్క ప్రభుత్వాధికారసంపదయందు ఉన్ననన్నున్ పరమాదరలీలన్ = మిక్కిలిగౌరవముతో కవయన్ = కూడుటకై చతురయగునీసరసిజముఖి = నేర్పుగలయీపద్మముఖి తలఁపన్ రామి = రాకపోవుట ఏమిచందమొ = ఏమిహేతువుగలదో

తా॥ దేవలోకముయొక్క ప్రభుత్వాధికారసంపదయందున్నవాఁడనగునన్ను మిక్కిలి గౌరవముతోఁ గలయుటకై నేర్పుచేనొప్పినదియగు నీపద్మముఖి రాకుండుటకుఁ గారణమేమియొకదా।

క॥ అనియప్పొలఁతిం బిలుపిం। చిన నదియునుభయమునొంది • శీఘ్రమ దేవే।
జ్యునిసదనముకు శరణం। బనుచుంజనుటయును వాస • వాచార్యుఁడున్॥

టీ॥ అని అప్పొలఁతిన్ = ఆయిల్లాలిని బిలుపించినన్ = పిలువంపఁగా నదియును భయమునొంది = భీతిచెంది శీఘ్రమ దేవజ్యునిసదనమునకున్ = దేవగురువగు బృహస్పతి యింటికి శరణంబనుచున్ = రక్షింపుమని చనుటయున్ = పోఁగా వాసవాచార్యుండున్ = బృహస్పతియును

తా॥ అని తనంచె యాయిల్లాలిని బిలువఁబంపఁగా నయ్యింతి భీతిలి వేగ దేవగురువగు బృహస్పతిని "రక్షింపుము"నుచు నేగెను అంతట బృహస్పతియును

వ॥ పరమాదరంబున నద్దేవిగౌరవించి నిన్ను నహుషుదుర్నయంబు వొరయకుండనరయువాఁడ నాఖండలుండు నాయత్నంబున నవశ్యంబును దడయకవచ్చునని యూఱడించిన

టీ॥ పరమాదరంబునన్ = మిక్కిలిప్రీతితో అద్దేవిన్ = ఆరాణిని గౌరవించి = ఆదరించి నిన్నున్ నహుషుదుర్నయంబు=నహుషునియొక్క దౌష్ట్యము పొరయకుండన్= పొందకుండునట్లు అరయువాఁడన్ = విచారించికొందును ఆఖండలుండు = ఇంద్రుండు నాయత్నంబునన్ అవశ్యంబును = ముఖ్యముగా తడయకవచ్చున్= జాగులేకవచ్చును అని ఊరడించినన్ = ఆదరింపఁగా

తా॥ మిక్కిలిప్రీతితో నాయిల్లాలినాదరించి "నిన్ను నహుషుని దౌర్జన్యం పొఁటియుఁ బొందకుండునట్లు విచారించుకొనియెదను దేవేంద్రుండును నాయత్నమున శీఘ్రముననె తప్పక రాఁగలండు" అని ధైర్యమురా వలుకఁగా

క॥ అదియెల్లనెఱిఁగికోపం । బొదవఁగనహుషుండుగురున • కుచితమెయేన।
మ్మువితంబిలుపింపఁగఁదన । సదనంబుననునుచుటనియె • సంక్షుభితుండై॥

టీ॥ అదియెల్లన్ = అదియంతయు ఎఱిఁగి నహుషుండు కోపంబొదవఁగన్ = కోపముగలుగఁగా సంక్షుభితుండై = మిక్కిలి ఖిన్నుఁడై ఏను అమ్ముదితన్ = ఆయిల్లాలిని పిలుపింపఁగన్ తనసదనంబుననునుచుట = తనయింటనుంచుకొనుట గురునకున్ = బృహస్పతికి ఉచితమె = తగునా।

తా॥ ఇట్లు శచీదేవిని బృహస్పతి తనయింటనుంచుకొను టెఱింగి నహుషుండు మిక్కిలి కోపించి, ఖిన్నుఁడై, నేనుశచినిఁబిలుపింపఁగాఁ దనయింటనుంచుకొని నాకిం జిక్కనీకుండుట బృహస్పతికిన్యాయమా? అనియెను

చ॥ అనుఁడుమునీంద్రులున్సురలు • నక్కట నీమహనీయగౌరవం।
బునకుఁబరాంగనంగవయు • బుద్ధిజనించుట యీడుగాదునా।
విని మునుపూనియిమ్మెయి • వివేకము గౌతమభార్యఁ బాకశా।
సనుఁడెదఁగోరుచోఁ గఱపఁ • జాలరు మీ రదియెట్లు సెప్పుఁడా॥

టీ॥ అనవుడున్ = అనఁగా మునీంద్రులున్ సురలున్ = దేవతలును అక్కట = అయ్యో! నీమహనీయగౌరవంబునకున్ = నీగొప్పగౌరవమునకు పరాంగనం గవయుబుద్ధిజనించుట = ఇతరుని భార్యతోఁగూడవలయునను బుద్ధిపుట్టుట ఈడుగాదు = తగదు నాన్ విని మును = పూర్వము పూని పాకశాసనుఁడు = ఇంద్రుఁడు గౌతమభార్యన్ = అహల్యను ఎదన్ కోరుచోన్ ఇమ్మెయివివేకము = ఇట్టితెలివిని మీరు కఱపఁజాలరు = నేర్ప నేరరైతిరి అదియెట్లు చెప్పుఁడా।

తా॥ అని నహుషుండు పలుకఁగా మునులును దేవతలును గటకటా నీగొప్పగౌరవమునకు, ఇతరునిభార్యతోడఁ గూడవలయునను బుద్ధిపుట్టుట తగునా" అనఁగా విని "మున్ను దేవేంద్రుఁడు గౌతమునిభార్యయగు నహల్యను గోరుచో నిట్టిబోధను వానికి నేర్ప మీరుసమర్థులుగారైతిరి కదా! అట్లగుట కేమిహేతువు పలుకుఁడు।

వ॥ అనుచు నతండుకోపించిన భయంబున వారలుపౌలోమి నతనిపాలికిం దెచ్చువారై పూని బృహస్పతి కడకుంజని యద్దేవి వినుచుండ నిట్లనిరి

టీ॥ అనుచున్ అతండు కోపించినన్ భయంబునన్ వారలు పౌలోమిన్ = శచీదేవిని అతనిపాలికిన్ = వానికడకు తెచ్చువారైపూని బృహస్పతికడకుంజని అద్దేవిన్ = ఆయిల్లాలు వినుచుండన్ ఇట్లనిరి

తా॥ అనిపలికి యాతండు కోపింపఁగా భయంబున వారందఱును శచిని వానికడకుఁ దేఁదలంచినయత్నముతో బృహస్పతికడకేగి శచీదేవివినుచుండఁగా నిట్లనిరి

క॥ నహుషుఁడు మహేంద్రపదవీ । సహితుఁడుశచికిన్వరింపఁ • జనునాతనిలో।
కహితంబుగాఁగఁ బుచ్చుము । మహాత్మ తచ్చిత్తమునయ • మరంబడఁగన్॥

టీ॥ నహుషుఁడు మహేంద్రపదవీసమేతుఁడు = ఇంద్రాధికారముతోఁ గూడినవాఁడు ఆతనిన్ వరింపన్ = కోరుట శచికిన్ చనున్ = తగును మహాత్మ = ఓయోగ్యుఁడా! తచ్చిత్తమునన్ = ఆతనిమదియందు అమర్షంబడఁగన్ = కోపముతగ్గునట్లు లోకహితంబుగాఁగన్ = లోకములమేలునకై పుచ్చుము = పంపుము

తా॥ నహుషుఁడు దేవేంద్రాధికారముంగలిగియున్నవాఁడు వానిని వరియించుట శచికిందగినపనియేయగుచు ఆతనిచిత్తమునందున్న కోపమడంగునట్లు, లోకములయొక్క మేలునుగోరి శచిననుపుము మహాత్మ!

క॥ అనవుడుశోకంబడరఁగ । ననిమిషగురుఁజూచియిట్లు ♦ లనుశచియిటుపం।
చిన యూఱుఁగాదె నను శుచి । యనిమీకొనియాడుటెల్ల ♦ నన్నృతముగాదే॥

టీ। అనవుడున్ = అనఁగా శోకంబడరగన్ = ఏడ్పుమోముతో అనిమిషగురున్ = బృహస్పతిని చూచి శచి ఇట్లునున్ = ఇట్లుపలికెను ఇటుపంచినన్ = ఇట్లుపన్నునియమించెదరేని యూఱుగాదె = నిందకాదా! నను శుచియని = పరిశుద్ధురాలని మీకొనియాడుటెల్లన్ = మీరుగౌరవించుటంతయు అనృతముగాదె = అబద్ధమైపోదా!

తా॥ అని గారుపడుచుటవిని శచిదేవి యేడ్పుమోముతో బృహస్పతింగనియిట్లనియెను ఇట్లు నన్ను మీరునియమింతురేని యపకీర్తిగాదా! పరిశుద్ధురాలని నన్నుమీరుపొగడుటబద్ధముగాదా!

వ॥ అనినవిని దరహసిత వదనుండగుచుఁ బురుహూత పురోహితుండు

తా॥ అని శచిదేవి పలుకఁగాఁ జిఱునవ్వుతోఁగూడిన మోముగలవాఁడై బృహస్పతి

క॥ నహుషుండనుశాసకుఁడగు । విహితానుష్ఠానపరుల ♦ వీరఁటె పో లో।
కహితంబటె యిదిమనకు । స్సహనియమకాకయెట్లు ♦ మానఁగవచ్చున్॥

వ॥ అని యుల్లసంబాడ యనిమిషులను ఋషులును జూచియిట్లనియె

టీ॥ నహుషుండు పనిమినాఁడటె = ఆజ్ఞాపించువాఁడఁట విహితానుష్ఠానపరులు వీరఁటె = శాస్త్రమందుఁ జెప్పఁబడిన యనుష్ఠానమును బాటించువారు పోన్ = పోవుట లోకహితంబఁటె = లోకముల కమేలుచేయునఁట ఇది మనకున్ మహానియమకాక = దొడ్డపనియేకాదా! ఎట్లుమా   = కాదని మనకువచ్చునా!

తా॥ నహుషు   న యాజ్ఞాపించువాఁడఁట, పిలువవచ్చిన యీ మునులును దేవతలును   నుంగువారఁట వాగు! వాగు! శచిదేవిని వానికొకంపుట లోకముల   టె దొడ్డపనియేదిగలదు దీనినిగాదనరాదుసుమా! అని పరిహాసముగ   యిట్లనియెను

తే॥ శరణుసొచ్చిన రక్షింపం। [illegible] ండె।
కడపివుచ్చిన నూర్ధ్వలో ♦ క ములుదప్పఁ।
బ్యాకర్మంబు లపలతఁ ♦ బొందుననఁడె।
కమలగర్భుండు తొల్లి జ ♦ గద్ధితముగ॥

టీ॥ శరణుసొచ్చినన్ = రక్షింపుమనిరాఁగా రక్షింపఁజాలియుండి = రక్షించుటకుశక్తిఁ గలిగియు కడపిపుచ్చినన్ = విడిచినచో కమలగర్భుండు = బ్రహ్మ తొల్లి జగద్ధితముగన్ = లోకములమేలుకై ఊర్ధ్వలోకములు = ఉత్తమలోకముప్రాప్తి తప్పన్ పుణ్యకార్యంబులు = పుణ్యములనిచ్చు కర్మలన్నియు ఫలరహితంబౌనని యనఁడే = నిష్ఫలమైపోవుననిచెప్పఁడా !

తా॥ రక్షింపుమని మఱుఁగు సొచ్చినవారిని రక్షింపశక్తి గలిగియు, రక్షింపక విడుచుటచే నుత్తమలోకములు లభింపకపోవుచు చేసినపుణ్యకర్మములు నిష్ఫలములై పోవును అనిలోకములమేలునకై బ్రహ్మదేవుండు మున్ను వచింపలేదా !

వ॥ అని యనురూపాలాపంబుల నిషేధించి పలికిన వార లట్లేని నిటమీఁదఁ గర్తవ్యం బెయ్యది యూహింపుమనిన నద్దేవి నహుషుపాలికిం జని సముచితంబుగాఁ దదీయ సాంగత్యంబున కెడపలికికొనివచ్చునది యటమీద మనమందఱముం బురందరున కభ్యుదయం బయ్యెడు తెఱంగాచరించువార మనుటయు వాచస్పతి వచనంబులకు సంతసించి సురసంయమిసంఘంబు లరిగిన యనంతరంబ

టీ॥ అని అనురూపాలాపంబులన్ = తగినమాటలచే నిషేధించిపలికినన్ = తగదనిచెప్పఁగా వారలు అట్లేని = ఆప్రకారమైనచో కర్తవ్యంబెయ్యది = ఏదిచేయుదము ఊహింపుమనినన్ = యోచింపుమనఁగా అద్దేవి = ఆశచి సముచితంబుగాన్ = తగునట్లు తదీయసాంగత్యంబునకున్ = వానితోఁగూడుటకు ఎడపలికికొని = కొంతయవకాశమువలయునని చెప్పికొని వచ్చునది = రావలయును అటమీఁదన్ = పిమ్మట మనమందఱమున్ పురందరునకున్ = ఇంద్రునకు అభ్యుదయంబయ్యెడు తెఱంగున్ = మేలు గలుగురీతి ఆచరించువారము = చేయుదము అనుటయున్ = అనఁగా వాచస్పతివచనంబులకున్ = బృహస్పతిమాటలకు సంతసించి సురసంయమిసంఘంబులు = దేవమునులసమూహములు అరిగినయనంతరంబ = పోయినపిమ్మట

తా॥ అని యుక్తమగుమాటలచే, శచి నహుషు కడకేగుట తగదని బృహస్పతి వలుకఁగా, ఆమునులును దేవతలును మఱియేమి చేయుటమేలు యోచింపుఁడనియనిరి అందులకతఁడు ‘యీశచి నహుషుకడ కేగి, మంచిమాటలచేఁ గొన్నిదినములవకాశముం గోరికొని రావలయును అటుపై మనమందఱమును దేవేంద్రునియొక్క శ్రేయస్సునకై తగుప్రయత్నముం జేయుదము’ అనఁగా నమ్మునిమాటలకు దేవమునిసమూహములు సంతసించి తమనెలవులకుఁ జనినపిమ్మట

క॥ పౌలోమియు నానహుషుని । పాలికిఁ జనుటయు నతండు భావజవికృతిఁ ।
వ్యాలోలమానసుండయి । లీలాసంభావనాలలితముఖుఁడయ్యెన్॥

వ॥ అట్టియెడ

టీ॥ పౌలోమియు = శచియు నహుషునిపాలికిఁ జనుటయున్ = నహుషుకడకేగఁగా అతండు భావజవికృతి = మన్మథవికారముచే వ్యాలోలమానసుండయి = చలించినమనస్సుగలవాఁడగుచు లీలాసంభావనాలలితముఖుఁడయ్యెన్ = సంభోగముందలఁచి వెలింగిన ముఖముగలవాఁడయ్యెను

తా॥ శచియు నహుషునింగనంజని యెను అతండు మన్మథవికారముచేఁ జలించినమనం బుగలవాఁడై యాయిల్లాలితోడ సుఖింపఁదలంచుటచే వికసించిన ముఖంబుగలవాఁడయ్యెను ఆసమయమున

ఉ॥ అల్లనయింతి యిట్లనియె • నారసి వాసవుకల్మిలేమియుం
దెల్లముగా నెఱింగికొని • తేఁకువలేకిటవచ్చుటొప్పు నా
యుల్లము శంకితంబగుచు • నుండఁగ వేగిరపాటుమేలె ని
వెల్లనెఱుంగు దిప్పుడెడ • యిచ్చుటయుక్తము నాకుఁజూడఁగన్॥

టీ॥ ఆరసి = యోచించి ఇంతి = ఆయిల్లాలు అల్లనన్ = మెల్లఁగా ఇట్లనియెన్ వాసవుకల్మిలేమియున్ = ఇంద్రుండుండుటయు నశించుటయు తెల్లముగా నెఱింగి = స్పష్టముగాఁ దెలిసికొని తేఁకువలేక = భయములేక ఇటవచ్చుట = నీకడకువచ్చుట ఒప్పున్ = తగును నాయుల్లము = నామనస్సు శంకితంబగుచునుండఁగన్ = సంశయమందుచుండఁగా వేగిరపాటు = త్వరపడుట మేలె = యోగ్యమా నీవు ఎల్లన్ = సమస్తమును ఎఱుంగుదు = ఎఱుఁగినవాఁడవు ఇప్పుడు నాకున్ చూడఁగన్ ఎడయిచ్చుట = కొన్నిదినములవకాశమిచ్చుట యుక్తము = మేలు

తా॥ యోచనచేసి మెల్లఁగానిట్లనియెను దేవేంద్రుఁడు లోకమునందుండుటయు లేమియు స్పష్టముగానెఱింగి నిర్భయముగా నీకడకువచ్చుటయుక్తము నామనస్సు సంశయముచే నల్లాడుచుండఁగా నీవిట్లుత్వరపడుట న్యాయముగాదు నీవెఱుంగనివిషయ మేదిగలదు? కొంతయవకాశమిచ్చిఆపేని వాగని నాకుండోఁచెడను

వ॥ అనియొడంబఱచి కొండొకకాలం బెడపలికికొని యింద్రాణియు మగుడం జనుదెంచిన నమరగణంబును మునిజనసహితంబుగ విష్ణుదేవుపాలికి రహస్యవృత్తిం బోయి జిష్ణుని దురితంబువాపుటఁ గోరిన శౌరి కరుణాయత్తచిత్తుండై

టీ॥ అని ఒడంబఱచి = సమ్మతపఱచి కొండొకకాలంబు = కొంతకాలము ఎడపలికికొని = అవకాశమడిగికొని ఇంద్రాణియున్ మగుడంజనుదెంచినన్ = మరలిరాఁగా అమరగణంబును = దేవతాసమూహము మునిజనసహితంబుగన్ = మునులతోఁగూడ విష్ణుదేవుపాలికిన్ = విష్ణునికడకు రహస్యవృత్తింబోయి = రహస్యముగా నేగి జిష్ణుని దురితంబు వాపుటన్ = ఇంద్రునియొక్కపాపమును పోఁగొట్టుటను కోరినన్ శౌరి = విష్ణుఁడు కరుణాయత్తచిత్తుండై = దయతోఁగూడిన మనస్సుగలవాఁడై

తా॥ అని సమ్మతింపచేసి కొన్నిదినంబు లోర్పుఁగలుగఁ జెప్పికొని శచీదేవి మరలిరాఁగా దేవసమూహములు మునులతోడఁగూడ విష్ణునికడకు రహస్యముగాఁ జని దేవేంద్రుని పాపమును దొలఁగింపుమనివేఁడఁగా విష్ణుండు దయకధీనమైన చిత్తమునుగలవాఁడై

క॥ హయమేధంబున నాకుం । బ్రియమొనరింపంగ వృత్ర • భేదికిఁ బుణ్యో
దయమగు నాపుడు వారలు । రయమునఁజనిరందఱుంబు • రందరుకడకున్॥

టీ॥ నాకున్ హయమేధంబునన్ = అశ్వమేధయాగముచే ప్రియమొనరింపంగన్ =

తృప్తిసేయఁగా వృత్రభేదికిన్ = ఇంద్రునకు పుణ్యోదయమగున్ = పుణ్యముగలుగును నావుడున్ = అనఁగా వారలు అందఱున్ పురందరుకడకున్ = ఇంద్రునియొద్దకు రయమునన్ వేగమున చనిరి = పోయిరి

తా॥ 'అశ్వమేధ యాగముచే నాకుఁదృప్తిచేసినచో దేవేంద్రునకుఁ బాపము నెడి పుణ్యముగలుగును' అని విష్ణుండువలుక వారందఱు దేవేంద్రుకడకు వేగవ నంబోయిరి

→ ఇంద్రుఁడునహుషుతేజోవిశేషంబుఁజూచిమఱుఁగువడుట ←

క॥ చనియతనినశ్వమేధం । బునకల్మషరహితుఁజేయఁ ♦ బురుహూతుండుం।
దనపురికినరిగి నహుషుం । గని తత్తేజోవిశేష ♦ కంపితుఁడయ్యెన్॥

టీ॥ చని = పోయి అతనిన్ = ఇంద్రుని అశ్వమేధంబునన్ = అశ్వమేధయాగము చే కల్మషరహితున్ = పాపములేనివానిఁగా చెయన్ పురుహూతుండు = ఇంద్రుఁడు తనపురికిన్ = తనపట్టణమునకు అరిగి = పోయి నహుషుంగని = తత్తేజోవిశేష = వాని దర్పముయొక్క పెంపుచే కంపితుఁడయ్యెన్ = జంకెను

తా॥ ఇట్లువని వారందఱును దేవేంద్రుచే నాక్కయశ్వమేధయాగంబు సేయించి పాపరహితునింజేయఁగా నాతండు దనపట్టణమునకేగి నహుషుని ప్రతాపమునుగని దానిచేత భయపెట్టంబడినవాఁ డయ్యెను

వ॥ ఇట్లు వృత్రారి తనబ్రహ్మహత్య వాయుటయకాని నహుషునంత బలంబులే మింజేసె భయాకులిత చిత్తుండై

టీ॥ ఇట్లు వృత్రారి = ఇంద్రుఁడు తనబ్రహ్మహత్య = బ్రాహ్మణుఁజంపినదోషము వాయుటయకాని = తొలంగుట మాత్రమెకాని నహుషునంతబలంబు = నహుషునకుండు నంతబలము లేమింజేసి = లేకపోవుటచే భయాకులితచిత్తుండై = భయముచేఁగలఁతనొంది నచిత్తముగలవాఁడై

తా॥ ఇట్లు దేవేంద్రుండు బ్రహ్మహత్యాదోషము దొలంగించికొన్నను నహుషునకుండునంతబలము లేనందున మిక్కిలి భయముచే జెదరిన మనస్సుగలవాఁడై

క॥ ఎందేనిఁజనియె నాతని । సుందరియును నెమ్మనమున ♦ శోకోద్రేకం।
బొందిపురందరుఁడరిగినఁ । గందువ యేప్పుడెట్లు ♦ గాంతునోయనుచున్॥

టీ॥ ఎందేనిన్ = ఎక్కడనో చనియెన్ ఆతనిసుందరియున్ = వానిభార్యయు నెమ్మనమునన్ = నిండుమనస్సున శోకోద్రేకంబొంది = మిక్కిలిదుఃఖించి పురందరుఁడరిగినకందువ = ఇంద్రుండేగినదిక్కు ఏను ఇప్పుడు ఎట్లుగాంతునా = ఎట్లుచూతునా అనుచున్

తా॥ ఎక్కడకొపోయెను అతనిభార్యయు నాతండేగినదిక్కు తెలియక మిక్కిలి దుఃఖించి, నాప్రాణేశు నెట్లుగనంగలనో యనుచు

వ॥ నిశాసమయంబున నుపశ్రుతి నారాధించినఁ దదీయాధిదేవత నీసత్యంబువలన నీమగనింగనియెదవని చెప్పి యనంతరంబ సాకారయై పొడచూపినఁ బౌలోమినీ

వెవ్వరనియడిగిన నదియును భవత్పాతివ్రత్య సత్యశౌచంబులకుం బ్రియంబంది వచ్చితి నుపశ్రుతిననిచెప్పి నీకుం బాకశాసనుఁజూపెద రమ్మని తోడ్కొని హిమవంతంబు నుత్తరంబున మంజువంతంబను శైలంబునకరిగి దానియందు శతయోజన విస్తీర్ణంబైనయొక్కసరోవరంబుసొచ్చి యచ్చటనుల్లసిల్లు పంచవర్ణ కమనీయంబులగు కమలంబులలో నొక్కనాళంబు భేదించి ముందటఁ బ్రవేశించె నింద్రాణియునుం దోడనచని తదీయ తంతుమధ్యంబున సూక్ష్మరూపంబుననున్న సురపతిం గన్నంత నయ్యుపశ్రుతి యదృశ్యం బగుటయు

టీ॥ నిశాసమయంబునన్ = రాత్రివేళ ఉపశ్రుతిన్ = అను మంత్రమును ఆరాధించినన్ = సేవింపఁగా తదీయాధిదేవత = ఆమంత్రముయొక్క దేవత నీసత్యంబువలనన్ నీమగనిన్ కనియెదవని చెప్పి = చూచెదవని పలికి అనంతరంబ = పిమ్మట సాకారయై = రూపముతోఁగూడినదై పొడచూపినన్ = కనంబడఁగా పౌలోమి = శచి నీవెవ్వరవని యడిగినన్ అదియును భవత్పాతివ్రత్యసత్యశౌచంబులకున్ = నీపతివ్రతా ధర్మమునకును సత్యమునకును పరిశుద్ధతకును ప్రియంబంది = సంతోషించి వచ్చితిన్ ఉపశ్రుతిన్ = అను దేవతను అని చెప్పి నీకున్ పాకశాసనున్ = దేవేంద్రుని చూపెదరమ్మని తోడ్కొని = వెంటంగొని *హిమవంతంబు నుత్తరంబునన్ = హిమవత్పర్వతముయొక్క యుత్తరభాగమునందు మంజువంతంబను శైలంబునకున్ = కొండకు అరిగి దానియందున్ శతయోజన విస్తీర్ణంబైన = నూఱామడల వైశాల్యముగల ఒక్కసరోవరంబు సొచ్చి = ఒక చెఱువునందుఁ బ్రవేశించి అచ్చటన్ ఉల్లసిల్లు = ప్రకాశించెడు పంచవర్ణకమనీయంబులగు = అయిదు వర్ణములచే రమ్యములైన కమలంబులలోన్ = తామరపువ్వులలో ఒక్కనాళంబున్ = ఒక్కకాఁడను భేదించి = చీల్చి ముందటన్ ప్రవేశించెన్ = చొచ్చెను ఇంద్రాణియున్ = శచీదేవియు తోడనచని = వెంటనేపోయి తదీయతంతుమధ్యంబునన్ = ఆదారములనడుమ సూక్ష్మరూపంబునన్ = చిన్నిరూపముతో ఉన్న సురపతిన్ = ఉన్నట్టి యింద్రుని కన్నంతన్ = చూచినమాత్రమున అయ్యుపశ్రుతి = ఆదేవత అదృశ్య బగుటయున్ = కనంబడకపోఁగా

తా॥ రాత్రివేళయం దుపశ్రుతియను మంత్రము సేవింపఁగా దానికి నధిదేవత నీసత్యవ్రతమువలన నీమగనిం జూడఁగలవని పలికి రూపము ధరించి కనంబడఁగా శచీదేవియు నీవెవ్వరవని యడిగెను అంతట 'నీపతివ్రతా ధర్మమునకును సత్యవ్రతమునకును పరిశుద్ధతకును సంతసించి వచ్చితిని ఉపశ్రుతియను దేవతను' అని చెప్పి 'నీకు దేవేంద్రునిం జూపెదరమ్మ' ని వెంటఁగొని చని హిమవత్పర్వతమున కుత్తరమున మంజువంతంబను పర్వతమున కేగి దానియందు నూఱామడల వైశాల్యముగల యొకసరస్సునందుఁ బ్రవేశించి యచ్చోటఁ బ్రకాశించుచున్న యైదు వర్ణములుగల తామరపుష్పములలో నొక్కదాని కాఁడను జించి యందు మొదటఁ బ్రవేశించెను శచీదేవియును దానివెనుకనే యందుఁ జొచ్చెను అట్లు ప్రవేశించి యాదారములనడుమ మిక్కిలి సూక్ష్మమగు నాకారము గొనియున్న దేవేంద్రుం గనియె తోడనే యాదేవత కనంబడకపోయెను

క॥ పతిసన్నిధివడసిమహా । ద్భుతమందెడుశచితదీయ ♦ పూర్వసుకర్మ।
స్తుతిసేయుచునిలిచిన నతఁ । డతివంగనిసంభృతాద ♦ రాత్ముండగుచున్॥

టీ॥ పతిసన్నిధివడసి = మగనియొద్దచేరి మహాద్భుతమందెడు = మిక్కిలియాశ్చర్య పడుచున్న శచి తదీయపూర్వసుకర్మస్తుతిసేయుచున్ = ఆతనియొక్క పూర్వపుమంచిపనులను స్తోత్రముసేయుచు నిలిచినన్ అతఁడు అతివంగని = ఇల్లాలింగాంచి సంభృతాదరాత్ముండగుచున్ = మిక్కిలి ప్రేమగలవాఁడై

తా॥ మగనియొద్దఁజేరి మిక్కిలి సంతసించుచున్నశచిదేవి యాతనియొక్క తొల్లింటి సత్కర్మములన్నియుం బొగడుచు నిలువఁగా నాతఁడు భార్యంగని మిక్కిలి స్నేహము గలవాఁడై

ఉ॥ ఇచ్చట నేనునిల్చు టిది ♦ యెట్టులెఱింగితి నన్నుఁగాన నీ।
వచ్చినకార్యమేమి యన ♦ వద్యగుణోత్తమ సెప్పనావుడుం।
బొచ్చెములేకయానహుషు ♦ పోయినపోకలు వానికిం దగం।
జెచ్చెరఁ గాలయాపనము ♦ సేసినభంగియుఁ జెప్పె దేవియున్॥

టీ॥ ఇచ్చటన్ నేనునిల్చుట ఇది ఎట్టులెఱింగితి = ఎట్లుతెలిసికొంటివి నన్నుఁ గానన్ నీవచ్చినకార్యము = నీవువచ్చినపని ఎమి? అనవద్యగుణోత్తమ = యోగ్యమగు గుణములచేమించినదానా చెప్పుము నావుడున్ పొచ్చెములేక = జంకులేక అన్నహుషు పోయినపోకలు = ఆనహుషుండు చేసినచేష్టలును వానికిందగన్ = వానికిఁదగినట్లు చెచ్చెరన్ = శీఘ్రమున కాలయాపనము చేసినభంగియు = ప్రొద్దుపుచ్చినవిధమును చెప్పి దేవియున్ = శచియుచు

తా॥ యోగ్యమగు గుణములచే మించినదాన! ఇచ్చటనేనుండుట నీకెట్లుతెలిసెను నన్నునీవేలచూడవచ్చితివి తెలియంజెలుకుమన, జంకులేక, ఆనహుషుండుచేసిన దౌర్జన్యమును, అంగులకుందగినట్లు జాము దినములు కడపినవిధమును దెలియంజెప్పె శచియును

వ॥ చెప్పి యుపశ్రుతి తెఱంగును నతనికెఱింగించి దేవా నీవిత్తెఱంబ్రకాశుండవై భవత్ప్రతాపంబున నహుషునకుఁబరాభవంబొనరించి నన్నురక్షింపక తక్కిన నుక్కివుండగు నతని పాపనిశ్చయంబున నాపదవచ్చుననినవిని వల్లభకు దివిజవల్లభుం డిట్లనియె

టీ॥ చెప్పి ఉపశ్రుతతెఱంగును = ఉపశ్రుతిచేసిన యుపకారమును అతనికెఱింగించి దేవా! నీవు ఇత్తఱిన్ ప్రకాశుండవై = వెలువడి భవత్ప్రతాపంబునన్ = నీదర్పముచే నహుషునకున్ పరాభవంబున్ = అవమానమును ఒనరించి = చేసి నన్నురక్షింపక తక్కినన్ = రక్షింపకపోదువేని ఉక్కివుండు = బలవంతుఁడగు అతనిపాపనిశ్చయంబునన్ = వానిపాపోద్దేశ్యముచే ఆపదవచ్చుననినన్ = చేటుగలుగుననఁగా విని వల్లభకున్ = తన భార్యకు దివిజవల్లభుండు = ఇంద్రుఁడు ఇట్లనియెన్

తా॥ ఉపశ్రుతి యను దేవత చేసినయుపకారమును దెలియఁజెప్పి, ప్రాణేశా! నీవునేఁడు వెలువడివచ్చి నీదర్పముచే నహుషున కవమానము గలిగింపవేని బలవంతుండగు వానిచెడుతలంపుచేఁ గీడునచ్చును! అనిచెప్పఁగావిని భార్యకు దేవేంద్రుండిట్లనియె

క॥ ఆనహుషు బాహుగర్వ మ। నూనంబైయున్నయది స ♦ ముజ్జ్వలముగసన్।
మానప్రవృద్ధమగుటను। దానంగాలంబువేచె ♦ దను జయమునకున్॥

టీ॥ అనహుషు బాహుగర్వంబు=నహుషునియొక్క భుజబలము సన్మాన ప్రవృద్ధమగుటను = ఆదరణచే వృద్ధియయినదికావున సముజ్జ్వలముగన్ = వెలుంగుచు అయానంబై యున్నయది = తగ్గనిదైయున్నది దానన్ = ఆహేతువుచే జయమునకున్ కాలంబు వేచెదను = మంచికాలమునకై కాచియున్నాఁడను

తా॥ అనహుషునియొక్క భుజబలము, సన్మానముచేత వృద్ధియగునదికావున, మిక్కిలి వెలిఁగి తలుగనిదైయున్నది దానిచేత మంచికాలమునకై యెదురుసూచుచున్నాఁడను

చ॥ తఱియగునంతకుంరిపును ♦ దగ్రతసైచుటనీతి నీవునా।
కలిపినయట్లుచేయుము త ♦ గఁజనియాతనిఁగాంచినన్ను నె।
త్తెఱఁగుననైనఁ బొందఁగ మ ♦ దిందలపోతయ కల్గెనేని క్ర।
చ్చఱ మునివర్గవాహనుఁడ ♦ వై చనుదెమ్మను మంతట్రెడన్॥

టీ॥ తఱియగునంతకున్ = కాలమువచ్చువఱకు రిపునుదగ్రతసైచుట = శత్రుని యొక్క వేగమునోర్చుట నీతి = శాస్త్రమతము నీవు నాకలిపినయట్లు=నేను చెప్పినట్లు చేయుము తగన్ చని ఆతనిన్ = నహుషుని కాంచి ఎత్తెఱఁగుననైనన్ = ఏవిధముననైనను పొందన్ = కూడుటకు మదిన్ = మనస్సున తలపోతయకల్గెనేన్ = సంకల్పముండెనా క్రచ్చఱన్ = వేగమున మునివర్గవాహనుఁడవై = మునిసమూహమును వాహనముగాఁగలవాఁడవై చనుదెమ్ము। అనుము అంతట్ తెఱఁగున్=మొదలుట్టును

తా। మంచివేళవచ్చువఱకును శత్రునియొక్క వేగము సహించుట నీతి నీవు నేను జెప్పినట్లు సేయుము। నీవు పోయి వానిఁజూచి నన్నేవిధముననైనను గూడఁ గోరియున్నయెడల నీవు మునిసమూహము వాహనముగాఁ జేసికొని నాయొద్దకు రమ్మని అని చెప్పి చెలి సర్వము నంటుతో చాగుపడును

ఆ॥ అనినసట్లకాక ♦ యనిపతివీడ్కొని। యింతి నహుషుపాలి ♦ కేగునంచె।
నతఁడు దమకమడరి ♦ యద్దేవిఁ బెద్దయు। నాదరించి యిష్ట♦మడుగుటయును॥

టీ॥ అనిన్ అట్లకాకయని = మంచదని ఇంతి = చన్నది పతివీడ్కొని = పతిని యనుమతింగొని నహుషు పాలికేగుచె చెన్ = నహుషునియొద్దకువచ్చెను అతఁడు తమకమడరి = మోహించి అద్దేవిన్ = ఆయిల్లాలిని పెద్దయునాదరించి = మిక్కిలిసన్మానించి ఇష్టమడుగుటయును = నీకోర్కి యేమియని యడుగఁగా

తా॥ అని యింద్రుండువలుక సమ్మతించి శచీదేవి నహుషుని కడకేగెను ఆతండాయిల్లాలిని మోహించినవాఁడుగావున మిక్కిలియాదరించి నీకోర్కి తెలుపుమనియడిగెను

వ॥ ఇంద్రాణి యిట్లనియె మననియాపించినసమయంబు కొండొక తడవుగలదు కాలంబగుటయు నిన్ను వరియించెద నీవు మహామునివాహనుండవు గావలయు నది నాకుఁ బ్రియంబు నీకు ననన్యసామాన్యంబైనయానంబు తేజోవిశేషకరం బగునని నపలుకులకు నహుషుండు ప్రహర్షచిత్తుండై

టీ॥ ఇంద్రాణి = శచి ఇట్లనియెన్ మననిరూపించినసమయంబు = మనమునిశ్చయించి కొన్నకాలము కొండొకతడవుగలదు = కొంతకాలమున్నది కాలంబగుటయున్ = ఆ

కాలముకాఁగనె నిన్నువరించెదన్ = నిన్నుఁగోరెదను నిత్యమహామునివాహనుండవు గావలయున్ = మునులచే మోయంబడువాఁడవుగావలయును ఇది నాకున్ ప్రియంబు = ఇష్టము నీకుఁ అనన్యసామాన్యమైనయానంబు = ఇతరులకుఁ గలుగనిదియగు వాహనము తేజోవిశేషకరంబగున్ = మిక్కిలి కాంతినిచ్చునది యగును అనినన్ అప్పలుకులకున్ = ఆ మాటలకు నహుషుండు ప్రహర్షచిత్తుఁడై = మిక్కిలి సంతోషించిన మనస్సుగలవాఁడై

తా॥ శచి యిట్లనియెను 'మనవి నిశ్చయించిన కాలము కనుక కొంత దూరముగ నున్నది ఆసమయము రాఁగనే నిన్నిష్టముండీర్చెదను నీవు మునులచే మోయంబడినవాహనమున నెక్కిరావలయును అట్లు సేయుట నాకు సమ్మతము ఇతరులకుఁగలుగనిదగు నామునివాహనము నీకు మిక్కిలియందముగా నుండును అని చెప్పఁగా నహుషుండు మిక్కిలి సంతోషించిన చిత్తముగలవాఁడై

ఆ॥ ఏనుదక్క నొరుల • కెవ్వరికైన వా।హనంబు నెక్క వశమె నీకు।
సమ్మదంబుగాఁగ • సప్తర్షిగణము నా । యందలంబు మోవ • నరుగుదెంతు॥

టీ॥ ఏనుదక్కన్ = నేను తప్ప ఒరులకెవ్వరికైనను = ఇతరులకెవరికేనియు వాహనంబున్ ఎక్కవశమె = ఎక్కుటకు సాధ్యమా! నీకున్ సమ్మదంబుగాఁగన్ = తృప్తి యగునట్లు సప్తర్షిగణము = ఏడ్గురుఋషుల యొక్క సమూహము నాయందలంబు మోవన్ = నాపల్లకి మోయుచుండఁగా అరుగుదెంతున్ = వత్తును

తా॥ నేను తప్ప నితరులకెవ్వరికైనను మునివాహనము నెక్క సాధ్యమా! నీకు సమ్మతమగునట్లుగా నేడ్గురుమునులచేత మోయంబడిన పల్లకినెక్కి నీయింటికి వచ్చెదను

క॥ అని వనితఁ బంచి యప్పుడు। మునులం బిలిపించి మౌర్ఖ్య • మునఁ దనకు వా।
హనముగఁ జేసె యొకింతయు । ననుమానము లేక తిరిగె • నతఁ డెల్లెడలన్॥

టీ॥ అని వనితన్ = ఆయిల్లాలిని పంచి = పంపి అప్పుడు మునులన్ బిలిపించి మౌర్ఖ్యమునన్ = మూర్ఖత్వముచే తనకున్ వాహనముగన్ జేసి ఒకింతయున్ = కొంచెమేనియున్ అనుమానములు లేక అతఁడు ఎల్లెడలన్ తిరిగెన్

తా॥ శచిని పంపి యప్పుడు మునులను పిలిపించి మిక్కిలి మూర్ఖుండై, తన పల్లకిని మోయుట్లాజ్ఞాపించి యందెక్కి యెచ్చోట్ల తిరుగుచుండెను

క॥ శచి పౌలోమియు సురగురుఁ । గని నహుషుఁడు వేచియున్న • కాలం బెడలే।
దనిమిషనాథున కిత్తఱి । ననుగ్రహము సేయవలయు • నవహితబుద్ధిన్॥

వ॥ శరణాగతనైన నన్ను రక్షింపవలయునని యనిన నతం డిట్లనియె.

టీ॥ శచి పౌలోమి = శచి సురగురుఁగని = బృహస్పతిని గాంచి నహుషుఁడు వేచియున్న కాలంబు = నహుషుఁడు నన్నుఁ బొందుటకై కాచియున్న కాలము ఎడలేదు = సమీపించెను అనిమిషనాథునకున్ = ఇంద్రునకు ఇత్తఱిన్ = ఇప్పుడు అవహితబుద్ధిన్ = జ్ఞప్తియుంచి అనుగ్రహము సేయవలయున్ = కరుణింపవలయును

తా॥ శచియును జని బృహస్పతిం గని, నహుషుఁడు నాపొందునకై వేచియున్న కాలము

డానను దేవేంద్రునకిప్పుడు దయామతితో శుభంబగునటు చూడవలయును గురువర్యా! నీవు బుంగసొచ్చినన్ను రక్షింపకుండియునఁగా నమ్మకనియిట్లనియెను

క॥ అనహుషువలన నాపద । రాని నాతనికి నాతు ♦ రతఁ గావింపం।
బూనియొనర్చెద ద్రవేలిమి । దానను మునివాహనత గ ♦ తస్థైర్యుఁడగున్॥

టీ॥ అనహుషువలనన్ ఆపద = కీడు రానీను అతనికిన్ ఆతురత గావింపన్ = ఆపద రాకుండుటకు పూని ద్రవేలిమి = హోమము ఒనర్చెదన్ = చేయుదును దానను మునివాహనతన్ = మునులచే మోయించుకొనుటచేతను గతస్థైర్యుఁడగున్ = నెమ్మదిలేనివాఁడగును

తా॥ నహుషునివలన నీకుఁ గీడు గలుగనియ్యను వానికాపదయగునట్లు హోమము చేయుదును దానిచేతను, మునుల వాహనము నెక్కుటచేతను వాఁడు నెమ్మదలేక చెడగలఁడు సుమా!

క॥ వెరవున నీపతియునికియు । నరసెదనని యూఱడించి ♦ యప్పుడ వైశ్వా।
నరునర్చితుఁజేసి పురం । దరుని తెఱఁగుఁజెప్పియతనిఁ ♦ దడవం బంచెన్॥

టీ॥ వెరవునన్ = ఉపాయముచే నీపతియునికియున్ = నీమగఁడున్నచోటును అరసెదనని = విచారింతునని ఊఱడించి = ఓదార్చి అప్పుడ వైశ్వానరున్ = అగ్నిని అర్చితుఁజేసి = పూజించి పురందరుని తెఱఁగున్ = ఇంద్రుని స్థితిని చెప్పి అతనిన్ తడవన్ = వెదకుటకై పనిచెన్ = పంపెను

తా॥ ఉపాయముచే నీమగనిని వెదకనంపి యాతఁడెందుండునో విచారించెదను. నీవు ధైర్యమవలంబించి నెమ్మదినుండుము అనిచెప్పి యగ్నిదేవునిఁ బూజించి యాతనితో దేవేంద్రుని స్థితి నంతయుఁ జెప్పి వానిని వెదకుటకై పనిచెను

→ అగ్నిదేవుం డింద్రుని వెదకి బృహస్పతికిం దెల్పుట ←

వ॥ పనిచిన వహ్నియు వనితారూపంబునం జని మనోగతియగుటం జేసి సర్వదిశలును భూమ్యంతరిక్షంబులును గిరివిపినంబులును గొండొకసేపునకుం గలయం జూచి సంక్రందను నెందునుం గానక మగిడివచ్చి వాచస్పతికత్తెఱంగెఱింగించి నాకు జలంబులు ప్రవేశింపరామి నందు బరికింపనేరనైతి నప్పులవలన నగ్నియు బ్రాహ్మణులవలన క్షత్రియజాతియు నశ్మంబులవలన లోహంబును నుద్భవించె వానివాఁడిమి యెల్లయెడలను జెల్లు తమతమ జన్మస్థానములయందు దడంగుఁ గావున నీళ్ళు నాకు సంశయంబు సేయుట సుప్రసిద్ధంబనిన విని యనిమిషగురుండు హవ్యవాహను నత్యంతగౌరవంబునం గనుంగొని

టీ॥ పనిచినన్ = పంపఁగా వహ్నియున్ = అగ్నియు వనితారూపంబునన్ = స్త్రీరూపముతో చని మనోగతియగుటం జేసి = మనస్సునకుంగలంత వేగము గలవాఁడు గావున సర్వదిశలును = అన్నిదిక్కులును భూమ్యంతరిక్షంబులును = భూమియు నాకాశములును గిరివిపినంబులును = కొండలు నడవులును కొండొకసేపునకున్ = కొంతకాలములో కలయంజూచి = బాగుగ వెదకి సంక్రందనున్ = దేవేంద్రుని. ఎందునుం గానక మగిడివచ్చి = మరలివచ్చి

వాచస్పతికిన్ = బృహస్పతికి తెత్తెఱంగున్ = ఆవిధమును ఎఱింగి = తెలిపి నాకున్ జలంబులు ప్రవేశింపరామిన్ = నీటియందుఁ జొరనసాధ్యముగావున అంతన్ = అచ్చోటను గూడ పరికింపనేరనయితి = వెదకఁజాలనైతిని అప్పులవలనగ్నియున్ = నీటివలన నిప్పును బ్రాహ్మణులవలన క్షత్రియజాతియు అశ్మంబులవలన = ఱాళ్లవలన లోహంబును ఉద్భవించెన్ = పుట్టెను వానివాడిమి = ఆయాగుణంబులయొక్క వాఁడి ఎల్లయెడలం జెల్లున్ = అన్నింటియందు సాగును తమతమజన్మస్థానంబులయందున్ = అవిపుట్టినచోట్లయందు అడంగున్ = లోఁబడును కావునన్ నీట్లు నాకున్ సంశయంబు సేయుట = నాశము గలిగించుట సుప్రసిద్ధంబనినవిని = ప్రఖ్యాతమని చెప్పఁగావిని అనిమిషగురుండు = బృహస్పతి హవ్యవాహనున్ = అగ్నిని అత్యంతగౌరవంబునన్ = మిక్కిలి మన్ననతో కనుంగొని = చూచి

తా॥ పంపఁగానగ్నిదేవుం డాఁడుఁరూపముతో నేగి, మనస్సువంటి వేగముగలవాఁడు గావున దిశలన్నియును, భూమియు, నాకాశమును, వంకలుఁ బండ్రలును బూర్ణముగాఁ గొంత సేపులోనంగాంచి దేవేంద్రు నెచ్చటను గనఁజాలక మరలివచ్చి బృహస్పతికావిధమంతయు నెఱింగించి, 'నీటం జొచ్చుటనాకసాధ్యముగావున నందువెదుకనైతిని నీటివలన నిప్పును బ్రాహ్మణులవలన క్షత్రియకులమును, ఱాతివలన లోహంబులును బుట్టెను ఆయాఁడింటియొక్క వేగమన్నింటియందు ననువర్తించుచుగాని జన్మస్థానములయందుఁ జెల్లవు కావున నుదకము నాకు నాశముం గలిగించుట ప్రసిద్ధమైనవిషయమనఁగావిని బృహస్పతి యగ్నిహోత్రుని మిక్కిలి గౌరవముతోడ నాదరించి

మ॥ సకలస్థావరజంగమంబులు భవ • త్సాన్నిధ్యమాత్రంబున।
న్వికసిల్లుం గ్రతువైభవంబులుఁ జతు • ర్వేదంబులున్నీవ పా।
వక నీయందజలంబులుం గలుగు ని • ర్వ్యాపకమై యున్న నీ।
కొకచో నెట్టు లగమ్యమయ్యెనిను • నివ్వూహింపు పెంపారఁగన్॥

టీ। సకలస్థావరజంగమంబులున్ = సమస్తములగు వృక్షాదులును జంతువులును భవత్సాన్నిధ్యమాత్రంబునన్ = నీవు చేరువనున్నమాత్రమున వికసిల్లున్ = ప్రకాశించును పావక = అగ్నిహోత్రుఁడ! క్రతువైభవంబులున్ = యజ్ఞకర్మలును చతుర్వేదంబులున్ = నాలుగు వేదములును నీవ నీయంద=నీయందె జలంబులుం గలుగు విశ్వవ్యాపివైయున్ననీకున్=లోకమంతటవ్యాపించిననీకు ఒకచోటు ఎట్టులు అగమ్యమయ్యెన్=పోఁగూడనిదయ్యెను నీవు నినున్ పెంపారఁగన్ = గౌరవదృష్టితో ఊహింపు = యోచింపుము

తా॥ కదలునట్టియుఁ గదలనట్టియు సర్వభూతములును నీచేరికమాత్రమునఁ బ్రకాశించును, యజ్ఞకర్మయొక్క పెంపును, నాల్గువేదములును నీవేసుమా! ఉదకము నీయందే పుట్టుచున్నది లోకమునందెల్ల వ్యాపించియున్న నీకుఁ బోఁగూడనిచోటు గలుగునా? నీవెంతటివాఁడవో మదిం దలంపుము

ఉ॥ ఏనును బ్రహ్మమంత్రముల • నెంతయు నీకభివృద్ధిఁ జేసెదం।
గాన విశంకతన్ సలిల•గామివి గమ్ము నినం గృశానుఁడుం।

బూనిక నేఁగి వారినిధి • భూరినదీసరసీతటాకసం
తానముఁ రోయుచుం జనిశ • తక్రతుఁడున్న సరోవరంబునన్॥

టీ॥ ఏను బ్రహ్మమంత్రములన్ = వైదికమంత్రములచే నీకున్ ఎంతయున్ = మిక్కిలి అభ్యుద్ధి వేసెదన్ = పెంపు గలిగించెదను కావునన్ = కావున ఎట్టి విశంకతన్ = సంశయము మాని సలిలగామివిఘ్నానిన్ = ఉదకమందుఁ బోరుమనఁగా కృశానుఁడున్ = అగ్నియు పూనికన్ = యత్నముతో ఏగి వారినిధి = సముద్రములు భూరినదీసరసీతటాక సంతానమున్ = గొప్పనదులను చెరువులను మడుగులను రోయుచున్ = వెదకుచు చని శతక్రతు డున్న సరోవరంబునన్ = ఇంద్రుఁ డున్న గొప్పమడుగునందు

తా॥ వైదికమంత్రములచే నీకు వృద్ధి గలిగించెదను కావున సంశయము లేక యుదకమందు జొరుమని బృహస్పతి పలుకఁగా నగ్నిహోత్రుండును యత్నముతో నేగి సముద్రములను గొప్పనదులను చెరువులను మడుగులను వెదకుచుండి దేవేంద్రుఁ డున్న యుత్తమమగు సరస్సునందు

ఉ॥ అంబురుహంబులం గలయ • నారసి మాచి యొకండు నాళసూ
త్రంబున నున్న యింద్రుఁ గని • రాగమునన్ గురునొద్ద కగ్ని శీ
ఘ్రంబున నేగుదెంచి తన • కన్న తెఱంగు వచింప వాతెఁ డు
ల్లంబున నుల్లసిల్లి సుర • లన్ మునులం దగఁ గూడి క్రక్కునన్॥

టీ॥ అంబురుహంబులన్ = కమలములను కలయన్ = అంతటను అరసి చూచి = వెదకి ఒకండు నాళసూత్రంబున నున్న = ఒక కమలము యొక్క కాడలోని దారమునందు అణఁగియున్న ఇంద్రుఁ గని = ఇంద్రునిఁ గాంచి రాగమునన్ = ప్రేమతో అగ్ని గురునొద్దకున్ = బృహస్పతి కడకు శీఘ్రంబున నేగుదెంచి = త్వరగా వచ్చి తనకన్న తెఱంగున్ = తాను చూచిన విధము పలుకఁగా వాఁడున్ = బృహస్పతియు ఉల్లంబున = మనస్సున ఉల్లసిల్లి = సంతోషించి సురలన్ = దేవతలను మునులన్ అగన్ కూడి క్రక్కునన్ = వెంటనే

తా॥ తామరపువ్వులన్నింటను వెదకివెదకి యొకపువ్వుయొక్క కాడలోని దారము నాశ్రయించియున్న యింద్రుఁగని మిక్కిలి ప్రేమతో నగ్నిహోత్రుండు బృహస్పతికడకు వచ్చి యింద్రుని దానున్న విషయముం దెలిపెను అంతట బృహస్పతి మనస్సున సంతోషించి దేవతలను మునులను గూర్చుకొని వెంట

మ॥ దివిజాధీశ్వరుపాలి కంజని కృతా • ర్థీభూతచేతస్కుఁడై
వివిధస్తోత్రపరంపరాచతురవా • గ్విన్యాసతం బ్రీతుఁ జే
సి వరిష్ఠంబగు నీదుకృత్యము వను • క్షింపంగ నీవుత్సహిం
పవు నీకేమికొ యంత వృత్రవధయే • పాపంబు రూపింపుమా॥

టీ॥ దివిజాధీశ్వరుపాలికిన్ = ఇంద్రునియొద్దకు చని కృతార్థీభూతచేతస్కుఁడై = ధన్యమైన మనస్సు గలవాఁడై వివిధస్తోత్రపరంపరాచతుర = నానావిధములగు స్తోత్రములయొక్క వరుసలయందు నేర్పు గాంచిన వాగ్విన్యాసతన్ = మాటలచే ప్రీతుఁ జేసి = సంతోషప

అవి పరిష్ఠంబగు = యోగ్యమైన నిజకృత్యముల్ = నీకార్యములు అనుష్ఠింపంగన్ = చేయుటకు నీవు ఉత్సహింపవు = పూనకున్నావు నీకేమిగా అంత = నీకులోపమేమి! వృత్రవధ = వృత్రాసురుంగూల్చుట ఏపాపంబు = ఏపాటిపాపము రూపింపుమా = నిశ్చయింపుమా!

తా॥ దేవేంద్రునికిడకేగి, ధన్యభావముంజెందిన మనస్సుగలవాఁడై నానావిధములగు స్తోత్రములయొక్క సమూహముచే నేర్పుంగన్నమాటలయొక్క పొంకుచే నాతనిఁదృప్తిపఱచి, యోగ్యమైనదగు వ్యాపారముంజేయుటకు నీవుపూనకున్నావు కారణమేమి ? నీకులోపమేమియున్నది వృత్రాసురునింజంపుట యేపాటిపాపము ? తెలియంబలుకుము

క॥ శరనిధిఫేనంబున నా । హరినొందిజగద్విరోధి యగువృత్రునిఁ దాఁ।
బరిమార్పనీకువిజయము । దొరకొనియెంగాక దీన • దోసముగలదే॥

టీ। శరనిధిఫేనంబునన్ = సముద్రపునురుగునందు ఆహరి = విష్ణుడు పొంది జగద్విరోధియగు = లోకములకెల్లశత్రుండగు వృత్రునిన్ తాన్ పరిమార్పన్ = చంపఁగా నీకున్ విజయము = గెలుపు దొరకొనియెన్ = కలిగెను కా దీనన్ దోసముగలదే = పాపమున్నదా!

తా॥ సముద్రపునురుగునందుఁ జొచ్చియుండి విష్ణుదేవుండు లోకకంటకుఁడగు వృత్రునింగూల్చెను. గెలుపునీకుఁగలిగెను యట్లుగాక నీకు దోసమెట్లుగలిగెను

వ॥ అనిసముచితంబుగా సంబోధించిన గురుసంభాషణంబుల నిర్దోషుండై నిజరూపంబువహించి సకలసురమునిసహితంబుగా నతనిసంభావించి జంభారి కర్తవ్యం బెయ్యదియనియడిగిన నాచార్యుండతండెఱింగినను విస్పష్టంబుగా నహుషవృత్తాంతంబంతయు వివరించెదంగాకయని తలంచి యిట్లనియె

టీ। అని సముచితంబుగాన్ = తగునట్లు సంబోధించినన్ గురుసంభాషణంబులన్ = బృహస్పతిమాటలచే నిర్దోషుండై = దోషములేనివాఁడై నిజరూపంబువహించి = తన రూపమునుపొంది సకలసురమునిసహితంబుగాన్ = సమస్తదేవతలతో మునులతోఁగూడ ఆతనిన్ సంభావించి = ఆదరించి జంభారి = ఇంద్రుఁడు కర్తవ్యంబెయ్యదియని = చేయవలయుపని యెద్దియనియడుగఁగా ఆచార్యుండు = గురుఁడు అతండెఱింగినను విస్పష్టంబుగాన్ = వివరముగా నహుషవృత్తాంతంబు అంతయున్ = నహుషునినడతయంతయు వివరించెదంగాకయని = తెలుపుదునని తలంచి యిట్లనియెన్

తా॥ అని తగిన విధమునఁ బొగడఁగా బృహస్పతిమాటలచే దోషమునుండి తొలఁగినవాఁడై తనరూపమునుధరించి సమస్తమునులను దేవతలను గురుని గౌరవించి యింద్రుండు 'నేనేమిసేయవలయు'నని యడుగఁగా నాచార్యుండు నహుషునివర్తన దేవేంద్రుండు వినియున్నను దేటగవినుపించెదనని యిట్లనియెను

క॥ నాఁడట్లు నీవు నీదగు । పోడిమిచెడి యడఁగుటయును • భువనంబుల కే।
వ్వాఁడునురక్షకుఁడయ్యెడు । వాఁడిమగఁడు లేమి త్రిదశ • వర్గము నేముల్॥

టీ॥ నాఁడు అట్లు నీవు నీవశోపాశిమిచెడి=నీస్వరూపము వెడి అడఁగులయాక్ = క్రుంగుటయుచు భువనంబులకు = లోకములకు ఎవ్వాఁడుగ్ రక్షకుఁడయ్యెడి వాఁడిమ గఁడు = రక్షింపఁ జాలు సమర్థుఁడెవ్వఁడు లేమిక్ = లేమంమున త్రిదశవర్గముక్ = దేవతలస మూహమును ఏము = మునులమును

తా॥ అప్పుడు నీవు నష్టశరీరుఁడవై, పోయినదిక్కు తెలియకుండఁగా, లోక ములను రక్షింపనేర్చినవాఁడెవ్వఁడును లేనందున దేవతలును మేమును(మునులును)

ఉ॥ ఒండొరుచేతఁ బీడపడ • నోపక రక్షకుఁడైనవాని వా।
ఖండలతుల్యు నేమిగలఁ• గాంతుమొకో యనుచున్నచోట ను।
ద్దండబలైకరక్ష్యము శ • తక్రతురాజ్యము దాని నేలు న।
న్యుండుసమర్థుఁడే యనుచు • నొల్లరు దివ్యులలోన నెవ్వరుక్॥

టీ॥ ఒండొరుచేతక్ = ఒకరిచేతనొకరు పీడపడనోపక = బాధచెందఁజాలక రక్ష కుఁడైనవానిక్ = రక్షింపఁగలవానిని = అఖండలతుల్యుక్ = ఇంద్రునితో సమానుని ఏమిగ లఁగాంతుమొకో = ఎట్లుకనంగలమో! అనుచున్నచోటక్=అనుచుయోచింపఁగా శతక్రతు రాజ్యము = ఇంద్రునిరాజ్యము ఉద్దండబలైక రక్ష్యము = మిక్కిలిబలవంతునిచేత నే రక్షింపఁ దగినది దానిక్ ఏలక్ అన్యుండు = ఇతరుఁడు సమర్థుఁడే = చాలినవాఁడా! అ నుచుక్ = దివ్యులలోనక్ = దేవతలలోన ఎవ్వరుక్ ఒల్లరు = ఇష్టపడరు

తా॥ ఒకరివేనొకరు బాధపడలేక రక్షకుఁడైనవానిని, దేవేంద్రునితో సమానుని బాలుని యెట్లు చూచెదమనుచుండి, ఇంద్రరాజ్యము మహాబలవంతునిచేతనే యేలఁ దగినది, ఇతరులు దానినేలుటకు చాలరు, కావున మనమియధికారముంగోరరాదని యం దఱును

వ॥ అయ్యవసరంబున మునిజనసహితంబుగ నిలిమిపులునహుషు పాలికంజని మనంబు ల మనుష్యుండను నవమానంబుదక్కి యతని నింద్ర పదవిఁ బరిపాలింమటకుఁ బ్రార్థిం చిన, వేఁడుకొని హీనబలుండనని శంకించినఁ దమతమ తేజోబలంబులయంశం బు లతనికొసంగి శక్తిమంతుంగావించి యభిషిక్తుంజేసిన

టీ॥ అయ్యవసరంబునక్ = ఆసమయమున మునిజనసహితంబుగక్ = మునులతోడఁ గూడ నిలిమిపుల = దేవతలు నహుషుపాలికిక్=నహుషుని కడకు చని మనంబులక్= మనుష్యుండను మనుజుండను నవమానంబువక్కి = మనుష్యుండను శంకమాని అతనిక్ ఇంద్రపదవిఁ బరిపాలించుటకక్ = ఇంద్రాధికారముంగొనుటకు ప్రార్థించినక్ = వేఁడఁ గా అతండును తాను హీనబలుండనని = స్వల్పబలముగలవాఁడనని శంకించినక్=సం దేహింపఁగా తమతమ తేజోబలంబులయంశంబులు = తమతమ దర్పములయందలి భాగంబు లు అతనికొసంగి = వానికిచ్చి శక్తిమంతుంగావించి = బలవంతునిఁజేసి అభిషిక్తుంజేసిన= పట్టాభిషేకమందినవానినిగాఁ జేయఁగా

తా॥ ఆసమయమున మునులను వెంటంగొని దేవతలు నహుషుకడకేగి మనస్సులయం దాతండు మనుష్యుండను శంకలేక యింద్రాధికారముం బొందరమ్మని వేఁడఁగా నాతం

డు తానుబలహీనుండని సంశయింపఁగాఁ దమతమ పరాక్రమములయందు వానికి భాగంబు లొసంగి బలవంతునిఁజేసి స్వర్గమునకధికారిగా నభిషేకము చేయఁగా

క॥ మహనీయభవత్పదవీ। మహితుండై నహుషుఁ డేచి • మదమున ధర్మ।
స్పృహఁదక్కి తన్నునప్పుడు। వహియింపఁగ సన్మునీంద్ర•వర్గముఁబనిచెన్॥

టీ॥ మహనీయ = యోగ్యమగు భవత్పదవీమహితుండై = నీయధికారమునందొప్పినవాఁడై నహుషుఁడు ఏచి = విజృంభించి మదమునన్ = గర్వముచే ధర్మస్పృహఁదక్కి = ధర్మమందాసక్తిలేని అప్పుడు తన్నున్ వహియింపఁగన్ = మోచుటకు సన్మునీంద్రవర్గమున్ = ఉత్తములగుమునులయొక్క సమూహమును పనిచెన్ = ఆజ్ఞాపించెను

తా॥ యోగ్యమైనదగు నీయధికారమునందుండి వెలింగి నహుషుండు గర్వించి ధర్మమందురుచిలేని తపస్సంపన్నులగు మునులయొక్క సమూహమును దనపల్లకిమోచుట కుంచుకొన్నాఁడు

ఆ॥ ఇదియకాదుమఱియు • నెన్నెనిదుర్విన। యములుగలవువాని • కలసినిన్ను।
వెదుకవచ్చితిమి వి•వేకహీనుండగు। నతనిఁ జెఱుప నిప్పు • డవసరంబు॥

టీ॥ ఇదియకాదు = ఇదిమాత్రముకాదు మఱియున్ ఎన్నెనిదుర్వినయములు = అనేకములగు దుష్టకార్యములు కలవు వానికిన్ అలసి = విసికి నిన్నున్ వెదుకవచ్చితిమి = వెదుకుటకువచ్చితిమి వివేకహీనుండగు నతనిన్ = తెలివిమాలినట్టి నహుషుని చెఱుపన్ ఇప్పుడు అవసరంబు = సమయము

తా। ఇదిమాత్రమేకాక, ఇంకను లెక్కలగు దుష్కార్యములుగలవు వానికివిసికి నిన్ను వెదకుటకై వచ్చితిమి తెలివిమాలినవాఁడగు నానహుషునిం జెఱచుట కిదియే యుక్తమగు కాలము

వ॥ అదియెట్లంటేని వినుము నాఁడు హరిపంపునంజేసిన యశ్వమేధంబున నీవపగతకల్మషుండవైనను నహుషునకుఁ దేజోహానిలేమింజేసి యతని నాక్రమింపరాదయ్యె నిప్పుడు మహామునుల నధఃకరించి యతండు నిస్తేజుండైయున్నవాఁడు గావున నీచేతం జెడు నిట్లగుటయుఁ దురగమేధఫలపరిపాకంబ యింక నుత్సాహంబు సేయు మనుచున్న సమయంబున యమవరుణకుబేరులు సోమసహితంబుగా నరుగుదెంచి పురందరుం గాంచిన నతండు ప్రియంబంది యప్పటికార్యంబు తెఱంగు వారలకెఱుఁగించి తగినభాషణంబుల వారలఁ బ్రీతచేతస్కులం జేసి దృష్టివిషయదుస్సహుండైననహుషుఁ గెలుచునుపాయంబు విచారించుసమయంబున

టీ॥ అది ఎట్లంటేని = ఎట్టులంటివా! వినుము నాఁడు హరిపంపునన్ = విష్ణుదేవుని యాజ్ఞచే చేసినయశ్వమేధంబునంజేసి = చేసినయశ్వమేధయాగముచే నీవు అపగతకల్మషుండవయినను = పోయినపాపముం గలవాఁడవైనను నహుషునకున్ తేజోహానిలేమింజేసి = దర్పమునకుఁ జెటులేదుకావున అతనిన్ ఆక్రమింపరాదయ్యెన్ = లోఁబఱచికొన

—సిండెను ఇష్ట్వా మహామునులన్ = యోగ్యులగుమునులచే అధఃకరించి = క్రిందుపఱచి అతండు నిస్తేజుండై = దర్పము సెడి ఉన్నవాఁడుగావునన్ నీచేతన్ చెడున్ ఇట్లగుటయున్ = ఇట్లులోఁబడుటయు తురగమేధపు పరిపాకంబు = అశ్వమేధయాగముయొక్క ఫలవిశేషతచేఁ గలిగినది ఇంక నుత్సాహంబు సేయుము = ఇఁకయత్నము సేయుము అనుచున్న సమయంబునన్ = అనుచుండఁగా యమవరుణకుబేరులు = యముఁడు వరుణుఁడు కుబేరుఁడును సోమసహితంబుగాన్ = చంద్రునితోడ అరుగుదెంచి పురందరుంగాంచినన్ = దేవేంద్రునిఁజూడఁగా అతండు ప్రియంబంది = సంతోషించి అప్పటికార్యంబు తెఱంగు = అప్పటిపనియొక్కవిధము వారలకెఱింగించి = వారికిందెలిపి తగినసంభాషణంబులన్ = తగినమాటలచే వారలన్ ప్రీతమనస్కులం జేసి = సంతోషించిన మనస్సుగలవారలనుజేసి దృష్టివిషయ = చూపునకు దుస్సహుండైన = ఓర్వరానివాఁడగు నహుషు గెలుచు నుపాయంబున్ = నహుషుని గెలుచువిధము విచారించుసమయంబునన్ = యోచించుచుండఁగా

తా॥ అది యెట్లులనుకువేని వినుము అప్పుడు విష్ణుదేవుని యాజ్ఞచే నీచేసిన యశ్వమేధయాగమువలన నీవు సర్వపాపములనుండియుఁ దొలఁగితివి అయినను నహుషునకు దర్పము హెచ్చుకున్నదిగావున వానిని లోఁబఱచికొనన సాధ్యమయ్యెను. ఇప్పుడు వాఁడు యోగ్యులగుమునులఁ గ్రిందుపఱచి ముఖమున వర్చస్సులేకయున్నాఁడు గావున నీచేత వాఁడుచెడును అదియును నీవుచేసెనియశ్వమేధముయొక్క ఫలముగాని వేఱుగాదు ఇఁక యత్నము సేయుమనుచుండఁగా యముఁడును వరుణుఁడును కుబేరుఁడును చంద్రునితోడవచ్చి దేవేంద్రునిఁగనఁగా నాతండు సంతోషించి చేయఁదగుకార్యముయొక్కచొప్పును వారికిందెల్పి తగినమాటలచే వారలమనస్సులు సంతోషపఱచి కన్నెత్తి చూడరాకయున్న నహుషుని జయించు నుపాయము యోచించుచున్నయెడ

క॥ కష్టుండగు నానహుషుఁడు । నష్టాత్మకుఁడయ్యె దివిజ ◆ నాయక నియు।
త్కృష్టచరిత్రము సురలకుఁ । దుష్టిగ నిజరాజ్యసంగ ◆ తుఁడవగుమనుచున్॥

వ॥ ప్రార్థించి దీవించిరంత

టీ॥ దివిజనాయక = దేవేంద్రుఁడా! కష్టుండగు = దుర్జనుఁడగు ఆనహుషుఁడు నష్టాత్మకుఁడయ్యెన్ = బుద్ధిచెడినవాఁడయ్యెను నీయుత్కృష్టచరిత్రము = నీమంచినడత సురలకున్ = దేవతలకు తుష్టిగన్ = తృప్తియగునట్లు నిజరాజ్యసంగతుఁడవగుమనుచున్ = నీరాజ్యమును పొందుమనుచు

తా॥ దేవేంద్రుఁడా! దుర్జనుఁడగు నహుషుఁడు బుద్ధిచెడినవాఁడయ్యెను నీసత్ప్రవర్తనచే దేవతలకుఁ దృప్తియగునట్లు నీయధికారమున నుండుమా! అనుచు నాతని బెక్కువిధంబులఁ బ్రార్థింపఁగా

క॥ మునివరుఁడైన యగస్త్యుఁడు । చనుదెంచిన శతముఖుండు ◆ సమ్మతి నుచితా।
సనమిడి యర్ఘ్యముపాద్యము।నొనరిచి యిట్లనియె సవిన ◆ యోక్తినతనితోన్॥

టీ॥ మునివరుఁడైన = మునిశ్రేష్ఠుఁడగు అగస్త్యుఁడు చనుదెంచినన్ = రాఁగా శతముఖుండు = ఇంద్రుఁడు సమ్మతిన్ = మంచిమనస్సుతో ఉచితాసనమిడి = తగినపీఠ

ముకుపెయించి అర్ఘ్యమున్ = చేతులకుదకమును పాద్యమున్ = పాదములకుదకమును ఒ
సరించ = సమర్పం ఎన యూక్తిన్ = యొకవగలమాటచే అతనితోన్ = ఆమ్మునితో
ఇట్లనియెన్

తా॥ మునిశ్రేష్ఠుడగు నగస్త్యుం డచ్చోటికిరాఁగా దేవేంద్రుం డాతనికిం దానవపర
ముండి చేతులకుం బాదములకు నుదక మొసంగి మిక్కిలి యడఁకువగలమాటచే నిట్లనియెను

ఆ॥ అధికవిభవ మెసఁగ ♦ నసమానశక్తిస । నాథుఁడగుచు నున్న ♦ నహుషుఁడిప్డు।
డేమికతన భాగ్య ♦ హీనుఁడై యుజ్జ్వల । శ్రీఁదొఱంగె మునివ ♦ రేణ్య చెపుము॥

టీ॥ అధికంభవము = మిక్కిలియుత్సవము ఎసఁగన్ = వృద్ధిపొందఁగా అసమాన
శక్తిసనాథుఁడగుచున్ = సాటిలేని శక్తితోఁగూడినవాఁడై నహుషుఁడు ఉన్నవాఁడు =
ఉండెను ఇప్పుడు ఏమికతనన్ = ఏహేతువుచే భాగ్యహీనుఁడై = విభవములేక ఉజ్జ్వ
లశ్రీన్ = ప్రకాశించెడు సంపదను తొఱంగెన్ = పోఁగొట్టుకొనెను చెప్పుము మునివరే
ణ్య = మునులలోనుత్తముఁడ!

తా॥ ఓమునీంద్రా! మితిలేనివిభవము గలవాఁడై సాటిలేనిబలముచేనొప్పి నహుషుఁడు
వెలుంగుచుండెనుగదా! అట్టివాఁ డిప్డేమిహేతువుచే భోగములునెడి సంపదయుడిగి యు
న్నవాఁడొ చెప్పుమా!

అగస్త్యుఁ డింద్రునకు నహుషపదభ్రష్టతఁ దెలుపుట

వ॥ అనవిని యమ్మునీంద్రుం డమరవరున కిట్లనియె నన్నహుషుని మోచి వేసరియు
న్నమునులతనికడ గోష్ఠీవినోదంబులనుండి బ్రహ్మర్షులైనమంత్రంబులు గోసం
ప్రోక్షణంబునందుఁ జెప్పంబడియుండు నవి నీకుఁ బ్రమాణభూతంబులగునే యని
యడిగినం బాపనిశ్చయుండై యతండు మంత్రంబులు ప్రమాణంబులుగావనిన నేన
మ్మాట నిషేధించి పూర్వాచార్యులచేత నభినందితంబులగు మంత్రంబుల నిందించుట
యజ్ఞానంబని వివాదంబుసేసిన నతండు కోపించి మదీయమస్తకంబు దన్నిన నతనిం గ
నుంగొని పుణ్యహీనుండును దేజోహానియును దీనుండును నగుట యుపలక్షించి నివు
పూజనీయులైన మహామునుల నిన్నువహింపఁబనిచితివి వారలుగొనియాడు మంత్రం
బులు గర్హించితి వదియునుంగాక నన్ను నవమానించితివి గావున నింద్రపదభ్రష్టుండ
వై బహుసంవత్సరములు భూలోకంబున నురగరూపంబున నుండుమని శాపంబిచ్చి
పదంబడి యనుగ్రహించి భవదీయవంశజాతుండై యజాతశత్రుం డనుపెంపుగలిగి
యుధిష్ఠిరనామధేయుండైన యొక్కసత్పురుషుని సందర్శనంబున దురితంబులఁ బాసి
పుణ్యలోకంబు వడయుదువాఁడవనినఁ దక్షణంబ

టీ॥ అనినన్ విని అమ్మునీంద్రుండు = అగస్త్యుఁడు అమరవరునకున్ = దేవేం
ద్రునకు ఇట్లనియెన్ అన్నహుషుని మోచి వేసరియున్నమునులు = విసికినమునులు అత
నికడన్ = వానియొద్ద గోష్ఠీవినోదంబులనుండి = సభకూడి ప్రొద్దుపుచ్చుచుండి బ్రహ్మ

ణ్యంబులైనమంత్రంబులు = వైదికమంత్రములు గోసంప్రోక్షణంబునందున్ = గోవునుగడుగుచోట చెప్పంబడియుండున్ అవి నీకున్ ప్రమాణభూతంబులగునే = ప్రమాణములుగావలెంతువా! అనియడిగినన్ పాపనిశ్చయుండై = పాపముసేయనిశ్చయించికొని అంతడు మంత్రంబులు ప్రమాణంబులుగావనినన్ నేను అమ్మాటన్ నిషేధించి = కాదని పూర్వాచార్యులచేతన్ = తొల్లింటిపండితులచేత అభినందితంబులగు = మెచ్చుకొనంబడిన మంత్రంబులు నిందించుట = దూషించుట అజ్ఞానంబని = తెలివిలేమియని వివాదముచేసినన్ = తర్కింపఁగా అతండు కోపించి మదీయమస్తకంబున్ = నాతలను తన్నినన్ ఆతనిన్ కనుంగొని = చూచి పుణ్యహీనుండును = పుణ్యముచేఁదగ్గినవాఁడును తేజోహానియు = ప్రతాపముచెడినవాఁడును దీనుండును = పేదవడినవాఁడను అగుటన్ ఉపలక్షించి = తెలిసికొని నీవు పూజనీయులైనమహామునులన్ = పూజకుందగియోగ్యులగుమునులను నిన్నువహింపంబనిచితివి = నిన్నుమోచుటకై యుంచుకొంటివి వారలు కొనియాడుమంత్రంబులు = మెచ్చునట్టిమంత్రములను గర్హించితివి = నిందించితివి అదియునుంగాక నన్నున్ అవమానించితివి కావునన్ ఇంద్రపదభ్రష్టుండవై = ఇంద్రాధికారమునుండి చెడినవాఁడవై బహుసంవత్సరంబులు=దీర్ఘకాలము భూలోకంబునన్ ఉరగరూపంబునన్ = సర్పముగా ఉండుము అని శాపంబిచ్చి పదంపడి = పిమ్మట అనుగ్రహించి = కరుణించి భవదీయవంశజాతుండైన = నివంశమునంబుట్టిన అజాతశత్రుండను = శత్రువులులేనివాఁడను పెంపుగలిగి = గౌరవముంగాంచి యుధిష్ఠిరనామధేయుండైన = యుధిష్ఠిరుఁడను పేరుగల ఒక్కసత్పురుషుని = ఒకయోగ్యునియొక్క సందర్శనంబునన్ = దర్శనముచే దురితంబులంబాసి = పాపములనుండితొలఁగి పుణ్యలోకంబున్ పడయువాఁడవు = పొందఁలవాఁడవు అనినన్ తత్క్షణంబ = తోడనె

తా॥ అనిచెప్పఁగావిని యమ్మునిశ్రేష్ఠుండు దేవేంద్రునట్లనియెను ఆనహుషుని మోచివిసికియున్నమునులు వానికడసభయందు ముచ్చటలాడుచుండి గోవునుగడుగుచోఁ చెప్పంబడినమంత్రమునందు నీకుఁబ్రమాణబుద్ధిగలదా అని యడుగఁగాఁ బాపముసేయ నిశ్చయించుకొనియున్న యానహుషుండు మంత్రంబులు ప్రమాణంబులుగావనిచెప్పఁగా నామాట తగదని చెప్పి నేను "దొల్లింటిమునులచేత నంగీకరింపఁబడిన మంత్రములనిందించుట తెలివిలేమిచేతనే' యని తర్కించితిని అందులకాతండు మిక్కిలికోపించి నాతలపైఁగాలతోఁదన్నిన వానింగని, పుణ్యము లేనివాఁడును, ప్రతాపముసెడినవాఁడును, అనాథయునగుటఁగని పూజంగొనుటకర్హులైనమునులను నీపల్లకిమోచుపనియందునిలిపితివి అదియటుండ నన్నుఁగూడ నవమానించితివి కావున నింద్రాధికారమునుండిసెడి పెక్కుసంవత్సరములు మనుష్యలోకమున సర్పరూపముతో నుండుమని శపించి, పిమ్మటఁగరుణించి, నీవంశమునందుఁ బుట్టినవాఁడగు (శత్రువులుగలుగనివాఁడను గౌరముంగాంచిన) యుధిష్ఠిరుఁడను మహాపురుషుండు నీవున్నయెడకువచ్చును అతనింగన్నమాత్రనఁ బాపంబులనుండితొలంగి పుణ్యలోకములు చెందఁగలవు అనిచెప్పఁగా వెంటనె

క॥ స్వర్గపదభ్రష్టుండై। దుర్గతికిం బోయెనతఁడు • దుష్టాత్మునకున్।
దౌర్గత్యము సుజనులకున। నర్గళసద్గతియు నగుట • యరుదే తలఁపన్॥

టీ॥ స్వర్గపదభ్రష్టుండై = స్వర్గాధికారమునుండిచెడి అతఁడు దుర్గతికింబోయెన్ = నరకమునకేగెను. దుష్టాత్ములకున్ = దుర్జనులకు దౌర్గత్యమున్ = చేటును సుజనులకున్ = మంచివారికి అనర్గళసద్గతియున్ = అడ్డులేనిపుణ్యలోకమును అగుట = కలుగుట తలఁపఁగ = యోచింపఁగా అరుదె = ఆశ్చర్యమా!

తా॥ అనహుషుఁడు స్వర్గాధికారమునుండికూలి చెడిపోయెను. దుర్జనులకుఁ బాపమును సజ్జనులకుఁ బుణ్యమును గలుగుట వింతకాదుకదా!

మ॥ అనినం దేవతలుం దపోధనులు న • త్యానందముంబొందిరా।
మునిఁ గీర్తించె నమర్త్యనాథుఁడు మనో • మోదంబుసంధిల్ల న।
య్యనురాగంబు చరాచరంబులకు హృ • ద్యంబయ్యె సర్వాప్సరో।
జనముం గౌశికుఁగానవచ్చె శుభదై • శ్వర్యంబు శోభిల్లఁగన్॥

వ॥ తదనంతరంబ

టీ॥ అనినన్ దేవతలున్ తపోధనులున్ = మునులును అత్యానందముంబొందిరి = మిక్కిలిసంతోషించిరి అమర్త్యనాథుఁడు = ఇంద్రుఁడు ఆమునిన్ మనోమోదంబుసంధిల్లన్ = మనస్సునకుసంతోషము కలుగునట్లు కీర్తించెన్ = పొగడెను అయ్యనురాగంబు = ఆప్రేమ చరాచరంబులకున్ = సర్వభూతములకును హృద్యంబయ్యెన్ = మనోహరమయ్యెను శుభదైశ్వర్యంబుశోభిల్లఁగన్ = మంగళకరమగుసంపద ప్రకాశింపఁగా సర్వాప్సరోజనమున్ = దేవలోకపుభోగముపడుచులసమూహమును కౌశికున్=ఇంద్రుని కానవచ్చెన్ = చూడవచ్చెను

తా॥ అని యగస్త్యుండుపలుకఁగా దేవతలును మునులును మిక్కిలిసంతోషించిరి దేవేంద్రుఁడు సంతసించినమనస్సుతో నమ్మునిని బొగడెను ఆప్రేమ మిక్కిలి మనోహరమైయుండెను మిక్కిలివైభవముతో దేవలోకపుపడుచులందఱు నింద్రుని లెస్సగఁబొగడిరి అటు పిమ్మట

ఉ॥ పావకుఁడాదిగా దిగధి • పాలురు కిన్నర సిద్ధసాధ్యులున్।
దేవగురుండు తోన చను • దేరఁగ వైభవముల్లసిల్ల నై।
రావణదంతి నెక్కి యమ • రావతికింజని యింద్రుఁ డాశచీ।
దేవియుఁ దాను మోదమున • దేలి రభీష్టవినోద లీలలన్॥

వ॥ ఇవ్విధంబున మహానుభావుండగు మహేంద్రుండు

టీ॥ పావకుఁడాదిగాన్ = అగ్నిమొదలుగా దిగధిపాలురు = దిక్కులయధికారులు కిన్నరసిద్ధసాధ్యులున్ = కిన్నరులును సిద్ధులును సాధ్యులును దేవగురుండున్ = బృహస్పతియు తోనచనుదేరఁగన్ = వెంటరాఁగా వైభవముల్లసిల్లన్ = మిక్కిలియుత్సవముతో ఐరావణదంతినెక్కి = ఐరావతమనునేనుంగునెక్కి అమరావతికింజని = స్వర్గమునకేగి ఇంద్రుఁడు ఆశచీదేవియున్ తానున్ అభీష్టవినోదలీలలన్ = ఇష్టమువచ్చినక్రీడలయందెల్ల తేలిరి = తృప్తిచెందిరి

తా॥ అగ్నిహోత్రుఁడు మొదలగు దిక్పాలకులందఱును, కిన్నరసాధ్యసిద్ధులును, బృహ

స్తుతియును వెంటరాఁగా మిక్కిలివిభవముతో నైరావతమను నేనుఁగు నెక్కి స్వర్గమునకుం బోయి శచీసమేతుండై తనయిష్టానుసారము గ వినోదములయందెల్లఁ బ్రొద్దుపుచ్చుచు సుఖంబుండెను ఇట్లు శక్తిసంపన్నుఁడైన దేవేంద్రుం [illegible]

క॥ ఆజ్ఞాభంగం బైనం । బ్రాజ్ఞేశ్వరునట్లు దుఃఖ • పడెయుండఁడె తా ।
నజ్ఞాతవాసమునఁ గా । లజ్ఞతఁ జరుపండె యన్యు • లకు వగపేలా॥

టీ॥ ఆజ్ఞాభంగంబైనను = తనమాటచెల్లక పోఁగా బ్రాజ్ఞేశ్వరునట్లు = మాఘునివలె దుఃఖపడియుండఁడె తాను అజ్ఞాతవాసమునన్ = తెలియరాకయుండి కాలజ్ఞతన్ = కాలమునెఱింగి జరుపండె = జరుపఁడా । అన్యులకున్ వగపేలా = దుఃఖమెందుకు

తా॥ తనమాట చెల్లకపోఁగా నాకమూఁడునవలె దుఃఖపడుచునుండలేదా । కాలము నెఱింగి, ఆసమయమునకి యితరులకుఁ దెలియరాక రహస్యముగా నుండఁడయ్యెనా? అంతటియధికారి కట్టికష్టము ననుభవింపఁగా నితరులయి యేపాటిదిసుమా! దుఃఖింపవలదు

క॥ కావున మిపడెప యర । ణ్యావాసక్లేశమునకు • నజ్ఞాతవిధిన్ ।
సేవకుల రైన దానిక । నోవకుఁడీ మీరు లఘుమ • నోవృత్తులరై॥

వ॥ అనియిట్లు సెప్పి శల్యుండు సబాంధవులం గలయం గనుంగొని

టీ॥ కావునన్ మీపడిన = మీరుపొందిన అరణ్యావాసక్లేశమునకున్ = వనవాసమందలి కష్టమునకును అజ్ఞాతవిధిన్ = అజ్ఞాతవాసము సేయునపుడు సేవకులరైనదానికిన్ = చాకిరికాండ్రయినందులకు లఘుమనోవృత్తులరై = మనసులలోఁ జులకనగా నెంచి నోవకుఁడి = అలయకుఁడీ

తా॥ అరణ్యవాసమందు మీరుపొందిన ప్రయాసకును, అజ్ఞాతవాసమందు సేవకులై వర్తించి మీరు వెందిన గౌరవహానికిని [illegible] చులకనగా నెంచి యాయాసపడకుఁడు అని యిట్లువలికి శల్యుఁడు [illegible] గాంచి

ఉ॥ కౌరవనాథుఁ డాసహుషు • కైవడి నాశముఁబొందు వాసవ ।
శ్రీరమణీయుఁడై జయముఁ • జేకొను ధర్మజుఁ డంబురాశివే ।
లారశనాసముజ్జ్వలవి • లాసమనోహర మేదినీవధూ ।
సారసమగ్రభోగముల • సన్నుతికెక్కుడుఁ దానుఁదమ్ములున్॥

వ॥ అని పలికెంపెండెయు నతండు పాండవాగ్రజున కిట్లనియె

టీ॥ కౌరవనాథుఁడు = దుర్యోధనుఁడు ఆనహుషుకైవడిన్ = మిందఁజెప్పంబడిన నహుషునివలె నాశముఁబొందున్ = చెడును ధర్మజుఁడు వాసవశ్రీరమణీయుఁడై = ఇంద్రునిసంపదవంటి సంపదచేనొప్పినవాఁడై జయమున్ = గెలుపును చేకొనున్ = పొందును అంబురాశి = సముద్రముయొక్క వేలా = చెలియలికట్టయనెడు రశనా = మొలనూలుచే సముజ్జ్వలవిలాస = ప్రకాశించెడుసొంపుగల మనోహర = మనస్సు నాకర్షించుచున్న మేదినీ = భూమియనెడు వధూ = చిన్నదానియొక్క సార = శ్రేష్ఠమైన సమగ్ర=పూర్ణమైన భోగమున్ = సుఖానుభవములచే తానున్ తమ్ములున్ సన్నుతికెక్కున్=ప్రశస్తిగాంచును.

తా॥ కౌరవప్రభుఁడగు దుర్యోధనుఁ డానలువురు శివలె నిర్మోహమైవెలుగు ఇంద్రుని సంపదవంటిసంపదగలిగి ధర్మజుండు జయమంగును సముద్రముయొక్క చెలియలికట్టయను మొలనూలుచే నొప్పుచున్న యందమైన మనోహరయగు భూమియనుపడుచువలని శ్రేష్ఠమై పూర్ణమగు సౌఖ్యముల ననుభవించుటయఁ పఁ దానును దమ్ములును ప్రసిద్ధిగాంచును అనిపలికి నతియుం ధర్మజునితోడ నిట్లనియెను

క॥ సౌఖ్యంబులువొందు జగ|త్ప్రఖ్యాతులుచెందుఁ దగఁ బురందరవిజయో|
పాఖ్యానము విన్ననుద | ద్వ్యాఖ్యానముచేసినన్ జనావలి కదిపా॥

టీ॥ అదిపా = రాజా తగన్ పురందరవిజయోపాఖ్యానము విన్నన్ = దేవేంద్రుడు గెలిచిన విషయమును దెలుపు కదవిన్నను జనావలికిన్=జనులకు తద్వ్యాఖ్యానము చేసినన్ = దానినుపన్యసించినను సౌఖ్యంబులు వొందున్ జగత్ప్రఖ్యాతులు = లోకమునందుఁ ప్రసిద్ధులు చెందున్

తా॥ రాజా ! దేవేంద్రుఁడు జయముఁగొన్నవిషయము దెలుపు నుపాఖ్యానమును విన్నను, జనులకుఁ దెలియఁజెప్పనను సౌఖ్యములు లుగును లోకమునందెల్లఁ గీర్తిగలుగును

క॥ మోహరము నడుచుచుండఁగ | నిహరివిజయంబువిను న. రేంద్రుఁడురిపుసం|
దోహంబు గెల్చుటకు సం| దేహంబించుకయులేదు. ధీరవిచారా॥

టీ॥ ధీరవిచారా = దలింపని యోచనగలవాఁడా! మోహరము నడుచుచుండఁగన్ = యుద్ధమునడుచుచుండఁగా ఈహరివిజయంబున్ = ఈయింద్రునిజయమును వినునరేంద్రుఁడు = వినురాజు రిపుసందోహంబున్ = శత్రుసమూహమును గెల్చుటకున్ సందేహంబించుకయులేదు = కొంచెమేని సంశయములేదు !

తా॥ దలింపని యోచనగలవాఁడా ! యుద్ధమునడుచుచుండఁగా నీ యింద్రునిజయమునుగూర్చి వినునట్టి రాజు శత్రుసమూహమును జయించుటకు సంశయ మేపాటియు లేదు

వ॥ అనినవిని ధర్మనందనుండు మద్రపతిం బ్రస్తుతించి మహానుభావా భవదీయభాషణశ్రవణంబునఁ జిత్తంబు కలంకదేరె నని సంభావించి యతనికి సముచితంబులగు మజ్జనభోజనంబు లొనరించి యనంతరంబ యతండు పయనంబునకు నుద్యోగించిన.

టీ॥ అనినన్ విని ధర్మనందనుండు = ధర్మరాజు మద్రపతిన్ = శల్యుని ప్రస్తుతించి = పొగడి మహానుభావా = ఓయోగ్యుఁడా ! భవదీయభాషణశ్రవణంబునన్ = నీ మాటలువినుటచే చిత్తంబుకలంకదేరెన్ = మనస్సునందలి వ్యసనమానెను అని సంభావించి = గౌరవించి అతనికిన్ సముచితంబులగు = తగిన మజ్జనభోజనంబులు = స్నానమును భోజనమును ఒనరించి = చేసి అనంతరంబ = పిమ్మట అతండు పయనంబునకున్=ప్రయాణముచేయుటకు ఉద్యోగించినన్ = పూనఁగా

తా॥ అని శల్యుండువలుకఁగా నాతని ధర్మజుండుపొగడి, ఓపుణ్యాత్ముఁడ! నీమాటలు వినుటచేత మనస్సునందలిచిక్కు మానెను అనిపలికి యోగ్యములగు స్నానభోజనము లాతని కొసఁగి యటపై నాతండు ప్రయాణమునకు యత్నముసేయఁగా

ఆ॥ అతని ననుపనేగి • యధికసంప్రీతి నే । తెంచునప్పు డయ్యు • ధిష్ఠిరుండు।
రణములోన మీరు • రాధేయు బలుకుట। మఱువకుండవలయు • మమ్ముదలంచి॥

టీ॥ అతనిన్ అనుపన్ = పనుచుటకై ఏగి = పోయి అధికసంప్రీతిన్ = మిక్కిలి స్నేహముతో ఏతెంచునప్పుడు = మరలివచ్చునపుడు అయ్యుధిష్ఠిరుండు = ఆధర్మరాజు మీరు రణములోనన్ = యుద్ధమున రాధేయున్ = కర్ణుని పలుకుట = తూలనాడుట మమ్ముదలంచి = మాయందుదయయుంచి మఱువకుండవలయున్

తా॥ ఆశల్యుని సాగనంపనేగి ధర్మజుండు మరలునపుడు మిక్కిలి ప్రేమతోడ 'యుద్ధమున మీరు కర్ణునిం దూలనాడుమాట మాయందలిదయచే మఱువకుండవలయును

క॥ అనుటయు మద్రేశ్వరుఁ డా।తని నూఱడఁబలికి గాఢ • తరముగ నాలిం।
గనమొనరించి చనియె హ। స్తినగరికిఁ బలమ్ముతోన • తిత్వరితగతిన్॥

వ॥ అట్టి యవసరంబున

టీ॥ అనుటయున్ = అనియడుగఁగా మద్రేశ్వరుఁడు = శల్యుఁడు అతనిన్ = ధర్మజుని ఊరడఁబలికి = తృప్తిగాంచునట్లుచెప్పి గాఢతరముగన్ = మిక్కిలిగట్టిగా ఆలింగనమొనరించి = కౌఁగలించి బలమ్ముతోన్ = సేనతోడ అతిత్వరితగతిన్ = మిక్కిలి వేగమున హస్తినగరికిన్ = హస్తినాపురమునకు చనియెన్ = పోయెను

తా॥ అని ధర్మజుం డడుగఁగా శల్యుం డాతనిఁదృప్తిపఱచి గట్టిగఁగౌఁగలించి సేనలతోడ వేగమున హస్తినాపురము చేరఁబోయెను ఆసమయముననె

మ॥ సకలారాతిభయంకరుండగుచు ను • త్సాహంబువాటించి నే।
లకు ద్రేగయ్యెడుభంగి వచ్చె రణలీ • లాకౌతుకంబొప్పఁ డా।
నొకయక్షౌహిణితోడఁ బాండవబలం • బుల్లాసముంబొంద సా।
త్యకి బాహాబలగర్వనిర్వహణ వి • ద్యాప్రౌఢి సంధిల్లఁగన్॥

టీ॥ సకలారాతి భయంకరుండగుచున్ సమస్తశత్రువులకును భీతినిగలిగించువాఁడై ఉత్సాహంబువాటించి = యత్నముంజేసి సాత్యకి = అనుయాదవప్రముఁడు తాన్ ఒకయక్షౌహిణీసేనతోడన్ = ఒకయక్షౌహిణి సంఖ్యగలసేనతోడ పాండవబలంబు = పాండవుల సేనలు ఉల్లాసముంబొందన్ = సంతోషింపఁగా బాహాబలగర్వనిర్వహణవిద్యాప్రౌఢి=భుజబలమును వెలిగించునట్టి నేరుపు సంధిల్లఁగాన్ = కలుగుచుండఁగా రణలీలాకౌతుకంబొప్పన్ = యుద్ధమను క్రీడయందలియాస మెండగుచుండఁగా నేలకున్ = భూమికి ద్రేఁగయ్యెడుభంగిన్ = భారమగునట్లుగా వచ్చెన్

తా॥ సమస్తశత్రువులకును భయమును గలిగించువాఁడగుచు లెస్సగయత్నముంజేసి సాత్యకి పాండవుల సేనలు సంతోషించునట్లు భుజములయందలి బలమును బాగుగ నుపయోగించుటయందలి నేర్పు వెలుంగఁగా యుద్ధమునందలి యాశ మెండుకాఁగా, భూమికిభారమగునట్లుగా నొకయక్షౌహిణి సంఖ్యగల సేనతోడవచ్చెను

వ॥ అంతం జేదిపతియగు ధృష్టకేతుండును జరాసంధనందనుండగు సహదేవుండును నొక్కొక్క యక్షౌహిణితోడం జనుదెంచిరి సహోదరులేవురుఁ గేకయపతు లేకాక్షౌహిణీసమేతులై యేగుదెంచిరి తదనంతరంబ.

టీ॥ అంతట = పిమ్మట చేదిపతియగు = చేదిదేశపురాజగు ధృష్టకేతుండును జరాసంధనందనుఁడగు = జరాసంధుని పుత్రుఁడగు సహదేవుండును ఒక్కొక అక్షౌహిణితోడన్ = ఒక్కొక యక్షౌహిణిసంఖ్యగలసేనతోడ చనుదెంచిరి = వచ్చిరి కేకయపతులు = కేకయదేశపురాజులు సహోదరులేవురున్ = అన్నదమ్ములైదుగురును ఏకాక్షౌహిణీ సమేతులై = ఒకయక్షౌహిణిసేనతోడఁ గూడినవారై ఏగుదెంచిరి తదనంతరంబ = అటుపిమ్మట

తా॥ అప్పుడు జేదిదేశపురాజగు ధృష్టకేతుఁడను వాఁడును, జరాసంధుని పుత్రుండగు సహదేవుండును నొక్కొక్క యక్షౌహిణీసేనతోడఁ బాండవులంగలయవచ్చిరి కేకయదేశపురాజులగు నన్నదమ్ములైదుమందియు నొకయక్షౌహిణిసేనతోఁ జేరవచ్చిరి అట్లు వచ్చిన పిమ్మట

క॥ కొడుకులు దానును గుఱ్ఱపు। దడము లఁ గరి ఘటల భట రథవ్రాతములం।
బుడమి చలింపఁగ ద్రుపదుఁడు। గడు వేడుకఁ దోడుసూపెఁ గౌంతేయులకున్॥

టీ॥ కొడుకులున్ తానును గుఱ్ఱపుదడములన్ = గుఱ్ఱములసొక్కియున్న బటులసేనలతోను కరిఘటలన్ = ఏనుఁగులమొత్తములతోను భటరథవ్రాతములన్ = కాల్బలముయొక్కయు రథములయొక్కయు సమూహములతోను ద్రుపదుఁడు = పాంచాలదేశపురాజు పుడమి చలింపఁగన్ = భూమి వడఁకఁగా కడువేడుకన్ = మిక్కిలి సంతోషముతో కౌంతేయులకున్ = పాండవులకు తోడుసూపెన్ = సహాయపడెను

తా॥ పాంచాలదేశపురాజగు ద్రుపదుండు రథములు, గజములు, గుఱ్ఱపురౌతులు, కాల్బలములుంగొని కొడుకులతోడఁ బాండవులకుఁ దోడ్పడవలయునను సంకల్పముతో సేనలభారము చే భూమి గడగడ లాడఁగాఁ జేరనేతెంచెను

వ॥ అదియును నొక్కయక్షౌహిణికంగలిగెనయ్యవసరంబున ననుజ తనుజసమేతుండును బార్వతీయ మహీపాల సహితుండును నై యొక్కయక్షౌహిణి యొడ్డనంబుఁ దీర్చి

టీ॥ అదియును ఒక్కయక్షౌహిణికంగలిగెన్ = ఒకయక్షౌహిణి సేనను గలిగెను అయ్యవసరంబునన్ = ఆసమయమున అనుజతనుజసమేతుండును = తమ్ములతోడను గొడుకులతోడను గూడినవాఁడును పార్వతీయమహీపాల సహితుండున్నై = కొండరాజ్యముల యందలి రాజులతోడఁగూడినవాఁడునునై ఒక్కయక్షౌహిణి యొడ్డనంబుదీర్చి = ఒకయక్షౌహిణి సేనలంగూర్చి

తా॥ అట్లువచ్చిన ద్రుపదుండును నొక్క యక్షౌహిణిసేనలఁ గలిగి తమ్ములుఁ గొడుకులతోఁ గూడినవాఁడై, కొండరాజ్యములయందలి చిన్నచిన్న రాజులను వెంటంగొని యొకయక్షౌహిణిసేనతోడ

క॥ చిందములమ్రోఁత పగతుర। డెందంబులతోడ దిక్తటీసంధుల నం।
దందఁ బగులింపఁ గుంతీ। నందనులకుఁ దోడు మత్స్యనాధుఁడు సూపెన్॥

టీ॥ చిందములమ్రోఁత = శంఖముల ధ్వని పగతుర డెందంబులతోడన్ = శత్రువులగుండెలతోడ దిక్తటీసంధులన్ = దిక్కులప్రక్కల సంధులను అందందఁబగలింపన్ = అ

క్కడక్కడనే బ్రద్దలుసేయఁగా మత్స్యనాథుఁడు = విరాటరాజు కుంతీనందనులకున్ = పాండవులకు తోడుచూపెన్ = సహాయపడెను

తా॥ శంఖముల ధ్వని శత్రువులగుండెలను దిక్కుల ప్రక్కలను బ్రద్దలుసేయుచుండఁగా విరాటరాజు పాండవులకుఁ దోడుపడవచ్చెను

వ॥ పాండ్యవిభుండు లోనుగాఁ బలుదెసలనుండి వచ్చినబలం బొక్కయక్షౌహిణి కిం గలిగియుండె

తా॥ పాండ్యరాజు మొదలుగఁ బెక్కుదిక్కులనుండివచ్చిన రాజులసేన లొక్కయక్షౌహిణిపరిమితిగలిగిన వయ్యెను

క॥ ఏడక్షౌహిణు లిమ్మెయిఁ । గూడెం బాండునృపసుతులఁ క్రూరాహవసం।
క్రీడా వినోదమునకుం । దోడుపడంబూని యతి కుతూహలవృత్తిన్॥

టీ॥ క్రూరాహవసంక్రీడా వినోదమునకున్ = భయంకరమగు యుద్ధమను నాటయందలి విలాసమునకు తోడుపడంబూని = సహాయముసేయందలంచి అతికుతూహలవృత్తిన్ = మిక్కిలి యుత్సాహముగలిగి ఏడక్షౌహిణులు = ఏడక్షౌహిణుల మితిగలసేన ఇమ్మెయిన్ = ఇట్లు పాండునృపసుతులన్ = పాండురాజపుత్రులను కూడెన్ = చేరెను

తా॥ భయంకరమగు యుద్ధమను నాటకమునకు సహాయపడందలంచి మిక్కిలి యుత్సాహముతో నీప్రకార మేడక్షౌహిణుల పరిమితిగలసేన పాండవులతోఁ గలసెను

వ॥ ఇవ్విధంబునఁ గూడి పెచ్చుపెరిగి యుధిష్ఠిరుసైన్యంబు కయ్యంబునకుఁ గాలుఁద్రవ్వుచునుండె నంత నక్కడం గిరాత కాంచన సైన్యనిచయంబులం గూర్చుకొని సమరంబునకునమరి యేకాక్షౌహిణింగల భగదత్తుండు సుయోధనుం గలసె మారి పరాక్రముండును భూరిశ్రవుండును మహాబలుండయిన శల్యుండును నేకాక్షౌహిణీ సమేతంబుగ నేగుదెంచిరి వారలయట్ల సన్నద్ధులై కాంభోజనాథుం డయిన సుదక్షిణుండును యవనేశ్వరుండును వచ్చి రత్తెఱంగున సమకట్టి జయద్రథ ప్రముఖులైన సింధు సౌవీర నరపతు లరుగుదెంచిరి మాహిష్మతీపతియగునీలుండును యాదవవీరవరుండగు కృతవర్మయు నవంతీశ్వరుఁ సోదరులునగు విందానువిందులిరువురునుంగా నన్నలువురు నొక్కొక్కయక్షౌహిణితోడం జనుదెంచిరి మఱియును బలుదెసలనుండి వచ్చికూడిన వాహినులు మూఁడక్షౌహిణులకుఁ గలిగె ధార్తరాష్ట్రులకుఁ దోడుపడంబూనినయవి పదునొకం డక్షౌహిణులయ్యె నట్టియెడ

టీ॥ ఇవ్విధంబునన్ = ఇట్లు కూడి పెచ్చుపెరిగి = అతిశయించి యుధిష్ఠిరు సైన్యంబు = ధర్మజునిసేన కయ్యంబునకున్ = యుద్ధమునకు కాలుద్రవ్వుచుండెన్ = పూనుచుండెను అంతన్ అక్కడన్ కిరాతకాంచనసైన్యనిచయంబులంగూర్చుకొని = బోయవాండ్రయొక్కయు వెలుకులయొక్కయు సేనల సమూహములనుజేర్చికొని సమరంబునకున్ = యుద్ధమునకు అమరి = సిద్ధపడి ఏకాక్షౌహిణింగల = ఒకయక్షౌహిణిసేనగల భగద

త్తుండు = అనురాజు సుయోధనుంగలసెన్ = సుయోధనునితోఁగూడికొనియెను భూరిప రాక్రముండయిన = మిక్కిలి దర్పముగల భూరిశ్రవుండును = అనురాజును మహాబలుండైన = మిక్కిలి బలవంతుఁడగు శల్యుండును ఏకాక్షౌహిణీసమేతులై = ఒకయక్షౌహిణి సేనతోడ ఏగుదెంచిరి = వచ్చిరి వారలయట్ల వారివలెనే సన్నద్ధులై = సిద్ధపడి కాంభోజ నాథుండయిన = కాంభోజరాజగు సుదక్షిణుండును యవనేశ్వరుండును = యవనదేశపురాజును వచ్చిరి అత్తెఱంగున = అట్లు సమకట్టి = పూని జయద్రథ ప్రముఖులయిన = జయద్రథుండు మొదలైన సింధు సౌవీరనరపతులు = సింధుసౌవీర దేశముల రాజులు అరుగుదెంచిరి = వచ్చిరి మాహిష్మతీపతియగు = మాహిష్మతీపురమునకు రాజగు నీలుండును యాదవవీరుండగు = యాదవులలో శూరుండగు కృతవర్మయు = అనురాజును అవంతీశ్వరులు = అవంతిదేశపురాజులు సోదరులగు = అన్నదమ్ములగు విందానువిందులు ఇరువురుంగాన్ ఉర్విలువురున్ = ఆనాల్గుమందియు ఒక్కొక్కయక్షౌహిణితోడన్ చనుదెంచిరి = వచ్చిరి మఱియును పలుదెసలనుండి = పెక్కుదిక్కులనుండి వచ్చి కూడినవాహినులు = చేరినసేనలు మూఁడక్షౌహిణులకుంగలిగెన్ = మూఁడక్షౌహిణులేర్పడియెను ధార్తరాష్ట్రులకున్ = ధృతరాష్ట్రపుత్రులకు తోడుపడంబూనిన యవి = సహాయముసేయందలంచిన సేనలు పదునొకండక్షౌహిణులయ్యెన్ = పదకొండక్షౌహిణులయ్యెను అట్టియెడన్ = ఆసమయమున.

తా॥ మీఁదఁజెప్పంబడినట్లుగా నేడక్షౌహిణుల సేనలనుగలిగి విజృంభించి ధర్మజుని సేనలు యుద్ధమునకు సిద్ధములైయుండెను కౌరవులకు బోయవాండ్ర నెలుకుల సేనలను వెంటంగొని యుద్ధసన్నాహముంగలిగి యొకయక్షౌహిణిసేనతోడ భగదత్తుండు దుర్యోధనుంజేరవచ్చెను మిక్కిలి దర్పముగలవాఁడగు భూరిశ్రవుఁడును మిక్కిలిబలవంతుఁడగు శల్యుండును నాకయక్షౌహిణి సేననుగలిగి కౌరవులంగలియవచ్చిరి వీరివలెనె కాంభోజదేశమునకు రాజయిన సుదక్షిణుండును యవనదేశపురాజును నొక్కొకయక్షౌహిణి సేనలతో నేతెంచిరి సింధుదేశప్రభుండగు జయద్రథుఁడును సౌవీరప్రభుండును మొదలగువా రేతెంచిరి మాహిష్మతి యనుపట్టణమునేలు నీలుండనువాఁడును యాదవులలో నుత్తమశూరుండగు కృతవర్మయు, అవంతిపురప్రభువులగు విందుఁడు,అనువిందుఁడు నను సోదరులునుగూడ నీనలువురు నొక్కొక్కయక్షౌహిణిసేనతోడ ధృతరాష్ట్రపుత్రులఁ జేరవచ్చిరి ఇట్లుమాత్రమె కాక నానాదిక్కులనుండియుఁ జేరవచ్చినసేనలు మూఁడక్షౌహిణులు కావున దుర్యోధనునకు సాహాయ్యముసేయందలంచి చేరినసేనలు పదునొకండక్షౌహిణులయ్యెను ఆసమయమున

క॥ సవరణలనొప్పి యనిఁబాం।డవబలముల మార్కొనం గడంగుచు నత్యు।
త్సవమునఁబేర్చిన సేనల। కవకాశములేమి విడియ హాస్తిపురమునన్॥

టీ॥ సవరణలనొప్పి = సిద్ధములందిఱి పాండవబలములన్ = పాండవసేనలను మార్కొనన్ = ఎదిరించుటకు కడంగుచున్ = పూనుచు అత్యుత్సవమునన్ = మిక్కిలి పెంపుతో పేర్చిన = అతిశయించిన సేనలకున్ హాస్తిపురమునన్ = హస్తినాపురమునందు. విడియన్ = దిగుటకు అవకాశములేదు = చోటులేదయ్యెను

తా॥ వ్యూహములుగాఁదీఱి పాండవుల సేనలతోఁ బోరుటకు వేచియున్నసేనల కన్నింటికి హాస్తిపురమున నిలుచుటకుఁ జోటులేదయ్యెను

క॥ నానాముఖములఁ • విడియంగా నియమించెను బలంబుల • గౌరవపతియా
సేనల దొరలకు నెలవుగ । నైనను నెడలేమి నధిక • హర్షం బెసఁగన్॥

టీ॥ ఆసేనలదొరలకునైనన్ = ఆసేనల యధికారులకైనను నిలువఁగన్ = నిలుచుటకు ఎడలేమిన్ = చోటు లేనందున కౌరవపతి = దుర్యోధనుఁడు నానా ముఖములన్ = పెక్కు నెలవులందు నిలువంగన్ = నిలుచునట్లు హర్షంబెసఁగన్ = సంతోష మతిశయింపఁగా నియమించెన్ = ఆజ్ఞాపించెను

తా॥ మీఁదఁజెప్పంబడిన సేనలమాట యటుండఁగ నాసేనానాయకులకైనను హస్తిపురి చాలనందునఁ గౌరవప్రభుండగు దుర్యోధనుండు సంతోషించి పెక్కు నెలవులందు నిలుచునట్లు సేనల కాజ్ఞ యొసంగెను

వ॥ ఇవ్విధంబునం గురుజాంగలంబున రౌహితకారణ్యంబున మరుదేశంబున నహిచ్ఛత్రంబునఁ గాలకూటంబున గంగాకూలంబున వారణావతంబున వటస్థానంబున విచ్చలవిడిపిడిసి ధనధాన్యాది సమస్తవస్తువుల కలిమింజేసి యెలమిమిగిలి యున్నంత

టీ॥ ఇవ్విధంబునన్ = ఇట్లు కురుజాంగలంబునన్ = కురుజాంగలమనుచోటను రౌహితకారణ్యంబునన్ = రౌహితకమను నరణ్యమందును మరుదేశంబునన్ అహిచ్ఛత్రంబునన్ కాలకూటంబునన్ గంగాకూలంబునన్ = గంగగట్టునను వారణావతంబునన్ వటస్థానంబునన్ విచ్చలవిడిన్ = తోఁచినట్లు విడిసి = నిలచి ధనధాన్యాది = ధనము ధాన్యము మొదలగు సమస్తవస్తువుల కలిమింజేసి = అన్నిపదార్థములును గలుగుటచేత ఎలమిమిగిలి = మిక్కిలి సంతోషముతో ఉన్నంత = ఉండఁగా

తా॥ ఇట్లు కురుజాంగలమునను రౌహితకమనునరణ్యమందును మరుదేశమునను, అహిచ్ఛత్రమనుచోటునను, కాలకూటముననుఁ, గంగగట్టునను, వారణావతమునను, వటస్థానమనుచోటను దోఁచినట్లెల్ల సేనలు దిగియుండి అట్లువిడిసి ధనము ధాన్యము మొదలగుసమస్తపదార్థములును గలుగుటంజేసి సంతోషముతో నుండఁగనప్పుడు

క॥ పాంచాలమహీవల్లభు । పంచిన భూదేవుఁ డుచిత • భంగి నగరి కే।
తెంచి ధృతరాష్ట్రుఁ బ్రీతిం । గాంచి కృపద్రోణ విదుర • గంగాసుతులన్॥

టీ॥ పాంచాలమహీ వల్లభుపంచిన భూదేవుఁడు = పాంచాలరాజంపిన బ్రాహ్మణుఁడు ఉచితభంగిన్ = తగునట్లు నగరికేతెంచి = రాజగృహమునకువచ్చి ధృతరాష్ట్రున్ = ధృతరాష్ట్రుని ప్రీతిన్ = సంతోషముతో కాంచి = చూచి కృపద్రోణ విదురగంగాసుతులన్ = కృపుని ద్రోణుని విదురుని గంగాపుత్రుని

తా॥ ద్రుపదరాజుచేత నంపఁబడిన బ్రాహ్మణుఁడు దగునట్లు హస్తిపురంబుసొచ్చి రాజగృహముంబ్రవేశించి, ధృతరాష్ట్రునిదయకుఁబాత్రుండై కృపద్రోణవిదుర భీష్ములను

వ॥ వారివారిమందిరంబులకుంజని కని సముచితాలాపంబులం బ్రసన్నచిత్తులంజేసి దుర్యోధనుసందర్శనంబును నిర్వర్తించి నిత్యనిపుణారాధనంబున ధృతరాష్ట్రునభి

ముఖుం గావించి యొక్కనాఁ డక్కౌరవేశ్వరుఁ పేరోలగంబున సమస్తసేనాపతులనుఁ గలయంగనుంగొని యిట్లనియె

టీ॥ వారివారిమందిరంబులకున్ = అందఱియిండ్లకు చని = పోయి = చూచి సముచితాలాపంబులన్ = తగుమాటలచే ప్రసన్నచిత్తులంజేసి = దయగలవారింజేసి సుయోధనుం దర్శనంబును = దుర్యోధనుంగనుటచు నిర్వర్తించి = చేసి నిత్యపురస్సరారాధనంబునన్ = ఎడతెగనట్టియు నేర్పుగలట్టియు సేవచే ధృతరాష్ట్రు నభిముఖుంగావించి = ధృతరాష్ట్రుని లోఁబఱచుకొని ఒక్కనాఁడు అక్కౌరవేశ్వరు పేరోలగంబున = ఆధృతరాష్ట్రుని యొక్కపెద్దసభయందు సమస్తసేనాపతులను = సేనలకధికారులైనవారి నందఱిని కలయంగనుంగొని = బాగుగఁజూచి ఇట్లనియెన్

తా॥ కృపాచార్యుఁడు మొదలుగ నందఱియిండ్లకుంబోయి తగునట్లు వారలంగాంచి వారిమనస్సుల ననుకూలపఱచుకొని దుర్యోధనునింజూచి, తఱుచుగఁజూచి ధృతరాష్ట్రునిమనస్సును వశపఱచికొని యొక్కదినమున ధృతరాష్ట్రుని పెద్దసభయందుఁ బ్రవేశించి యందున్న సేనానాయకు లందఱు విన నిట్లు వలికెను

సీ॥ ధృతరాష్ట్రపాండుభూపతులు సహోదరు లగుటయు వారల యాత్మజుల
కుఁ దమతమతండ్రుల ధనములఁ గైకొనఁ దగుటయు మీకు నందఱకుఁ జూడ
నుచితంబ కాదె యట్లుండెఁ దొల్లింటిచందంబు మీకుఁ దెల్లంబ కాదె
ప్రాణగొడ్డములగు పనులు వారలఁ దీర్పఁ దలఁచిన పుణ్యంబు కలిమిఁ జేసి

ఆ॥ బాహుబలము మొప్ప నిజరాజ్యపదవిఁ బొంది
యున్న వంచనమెయి మహిఁ గొన్న తెఱఁగు
నెఱుఁగుదురు కాదె దీనికి నెల్ల నియ్య
కొనియె నీ పెద్దరాజు నేమనఁగ నేర్తు॥

టీ॥ ధృతరాష్ట్రపాండుభూపతులు = ధృతరాష్ట్రుఁడును పాండురాజును సహోదరులగుటయున్ = అన్నదమ్ములగుటయును వారలయాత్మజులకున్ = ఆయిద్దరికొడుకులకును తమతమతండ్రులధనములు = వారివారితండ్రులధనములు కైకొనఁదగుటయు = పొందఁదగుటయు చూడన్ = విచారింపగా మీకునందఱకున్ ఉచితంబుగదె = న్యాయముకదా! అట్లుండెన్ = ఆమాటయటుండనిండు తొల్లింటిచందంబున్ = మునుపుజరిగిన యన్యాయము మీకున్ తెల్లంబుకాదె = తెలిసియున్నదికదా! ప్రాణగొడ్డములగుపనులు = ప్రాణోపద్రవమును గలిగించునట్టిపనులు వారలన్ తీర్పన్ = తుదముట్టించుటకు తలఁచినన్ = యోచింపఁగా పుణ్యంబుకలిమిఁజేసి = వారుచెసినపుణ్యముచేత బాహుబలమొప్పన్ = భుజములబలము వెలుంగునట్లు నిజరాజ్యపదవిఁబొంది = తమరాజ్యముయొక్క యధికారమును జెంది ఉన్నన్ = ఉండఁగా వంచనమెయిన్ = మోసముచే మహిన్ = భూమిని కొన్న తెఱఁగున్ = పొందినవిధమును ఎఱుఁగుదురకాదె = తెలిసియున్నారుకదా! ఈపెద్దరాజు = ఈముసలిరాజు దీనినెల్లన్ = ఈదౌర్జన్యమంతయు ఇయ్యకొనియెన్ = సమ్మతించెను ఏమనఁగనేర్తున్ = ఏమనవచ్చును

తా॥ ధృతరాష్ట్రుఁడును పాండురాజును దోడంబుట్టువులగుటయు, వీరిపుత్రులకుఁ దమతమ రాజ్యసంపద ననుభవింప నధికారము గలదనుటయు న్యాయమని మీ కందఱకును దోఁచుచున్నదా? లేదా? పూర్వము కౌరవులు చేసినవిధమంతయు మీకుఁ దెలిసియున్నదే కదా! ప్రాణములపహరింపఁ దలఁచి పనులు సేయఁగా నాపాండవులు పూర్వపుణ్యముంగలవారుగావున నాపదనుండి తొలఁగి, భుజబలము మెప్పఁగాఁ దమ పాలింటి రాజ్యము నేలుచుండఁగా నద్దియు నోర్వలేక దుర్యోధనుండు మోసపుజూదమాడి రాజ్యము లాగికొనియెననుట మీ రెఱింగినదే కదా! ఇట్టి యక్రమములన్నియు నీ కురుపతిరాజు సమ్మతించియుండెను ఈతని నేమనవచ్చును?

శా॥ నారీరత్నము నట్లుదెచ్చి సభలోన న్వారలుం జూడఁగా।
చీరల్ ప్రోవులుగాఁగ నొల్చుటయు ల ♦ క్ష్మిం బుచ్చికోలు న్మహా।
ఘోరారణ్యస్థలి నిల్వఁబంచుటయు దై ♦ న్యవృత్తిమై పల్కులన్।
సైరింపందగు పాండుపుత్రులకు నీ ♦ సంధిక్రమం బొప్పదే॥

టీ॥ నారీరత్నమున్ = స్త్రీలలో నుత్తమురాలగు ద్రౌపదిని అట్లు తెచ్చి సభలోన న్వారలుంజూడఁగాన్ = సభయందలివారందఱుం జూడఁగా చీరల్ = వస్త్రములు ప్రోవులుగాఁగన్ = రాసులగునట్లు ఒల్చుటయున్ = విప్పుటయును లక్ష్మిన్ = సంపదను పుచ్చికోలున్ = పుచ్చికొనుటయును మహాఘోరారణ్యస్థలిన్ = మిక్కిలి భయంకరమైన యరణ్యభూమియందు నిల్వఁబుచ్చుటయున్ = ఉండఁబంపుటయు దైన్యవృత్తిమైపల్కులన్ = పేదమాటలతోడ పాండవులకున్ సైరింపందగున్ = ఓర్వవచ్చును ఈసంధిక్రమము = ఇట్లు చేసికొనుట ఒప్పదే = తగదా?

తా॥ స్త్రీలలో నుత్తమురాలగు ద్రౌపదిందెచ్చి యట్లు సభలో నివారందఱుఁ జూడఁగా వస్త్రములువిప్పి ప్రోగులువేయుటయు, వారిసంపదనంతయు హరించుటయు, భయంకరమైన యరణ్యభూమియందుండఁ బంపుటయుఁ జేసి దైన్యపడినమాటలచే వారు సహించికొని యుండఁగా నిప్పుడు వారలు సంధిచేసికొని యొద్దికతో బ్రదుకుట తగదేమో?

క॥ వీరలవృత్తముఁ బాండుకు। మారులవర్తనము తెఱఁగు ♦ మాత్సర్యము లే।
కారసి ధృతరాష్ట్రునకు। న్గారవమున బుద్ధిసెప్పఁ ♦ గాఁ దగు మీకున్॥

టీ॥ వీరలవృత్తమున్ = కౌరవులనడవడియు పాండుకుమారులవర్తనము తెఱఁగున్ = పాండుపుత్రుల నడవడియు చూచి మాత్సర్యము లేక = ద్వేషబుద్ధిలేక ఆరసి = విచారించి గారవమునన్ = ప్రేమమున ధృతరాష్ట్రునకున్ బుద్ధిసెప్పఁగాన్ = తెలివిగలుగఁ జెప్పుట మీకున్ తగును

తా॥ ఈకౌరవులనడవడియుఁ బాండవులనడవడికయు భేదములేనిబుద్ధితో విచారించి ధృతరాష్ట్రునకుఁ దగినబుద్ధి సెప్పుట మీకుఁ దగును

గీ॥ పాండవులు కౌరవులతోడ ♦ పగకు నొల్ల।
రఖిలభూప్రజానాశక ♦ మగుటఁ జేసి।
వారలసదని తలఁపంగ ♦ వలవ దధిక।
ధర్మపరులైనకతమునఁ ♦ దగవునడిచె॥

టీ॥ అఖిలభూప్రజానాశకమగుటం జేసి = సర్వదేశములయందలి జనులకుం జేటుగలుగును గావున పాండవులు కౌరవులతో డిపరకున్ = కౌరవులతో విరోధించి యుండుటకు ఒల్లరు = సమ్మతింపరు వారలు అసదని = బద్ధిపాటివారని తలపంగవలదు = తలంపవలదు ధర్మపరులైనకతమునన్ = న్యాయమందు దృష్టిగలవారగుటచే తగవు = నీతి నడిచెన్ = చెల్లెను

తా॥ విరోధము సమస్తదేశములయందలి జనులకును నాశహేతువుగావునం బాండవులు వీరలతో ద్వేషించియుండ సమ్మతింపకున్నవారు అయినను సంధికవచ్చిరి గావున సామాన్యులని తలంపవలదు న్యాయమందాసక్తిగలవారుగ నున్నవా రింతకాలముసహించిరి

వ॥ అందుంగూడినవి యేడక్షౌహిణు లిందుంగూడినవి పదునొకం డక్షౌహిణుల ని తలంతురేని వినుండు

తా॥ వారల కేడక్షౌహిణులసేనలుమాత్రము గలవు వీరికిం బదునొకండక్షౌహిణులున్నవియని తలంచెదరేమో! అట్లువలదు వినండు

క॥ బాహుబలమునుండు భీముండు। సాహసరసికాత్ముండయిన॰ సాత్యకియు మహో।
గ్రాహవభూమి సహస్రా। క్షౌహిణు లట్లగుట మీరు॰ చూడరె యెందున్॥

టీ॥ బాహుబల = భుజబలముచే మనుండు = సమర్థుండగు భీముండు సాహసరసికాత్ముండైన = తెంపుదనమునందు మొనగాండగు సాత్యకియున్ మహోగ్రాహవభూమిన్ = భయంకరమగుయుద్ధభూమియందు సహస్రాక్షౌహిణులట్లగుట = వేయియక్షౌహిణులసేనలతో సమానమగుట మీరు ఎందున్ = ఎప్పుడును చూడరె = చూడలేదా!

తా॥ భుజబలమున మేలుకలవాండగు భీముండును, తెంపునం బేరొందినవాండగు సాత్యకియును భయంకరములగు యుద్ధములయందు వేయియక్షౌహిణులసేన కొక్కొక్కరే సమానులగుట మీరు చూచి యెప్పుడెఱుంగరు లేదా!

క॥ గాండీవధన్వు నాహవ। పాండిత్యము దలంపవశమె॰ భండనమున మా।
ర్కొండెదనని యొకండుంగడుంగుటలు। కొండం దాఁకి తగరు తాంకంగొరుట కాదే॥

టీ॥ గాండీవధన్వు = అర్జునునియొక్క ఆహవపాండిత్యమున్ = యుద్ధమందలి నేర్పును తలంపన్ = విచారింపంగ వశంబె = శక్యమా భండనమున = యుద్ధమున ఆతనిన్ మార్కొండెదనని = ఎదుర్కొందుననిపలుకుట = ఒకండు ఉప్పొంగుట కొండంగని = పర్వతమును చూచి తగరు = పొట్టేలు తాంకంగోరుట కాదే = కోరినట్లు కాదా!

తా॥ గాండీవమను దివ్యధనుస్సును గలవాండగు నర్జునునియొక్క యుద్ధమునందలి నేర్పునుగూర్చి యోచించితిమేని, వానితో యుద్ధముసేయుదునని యొకండెవండేని పూనుట పర్వతముతోం బొట్టేలు ఢీకొనిన ట్లుండునుగాని యన్యముగాదు

క॥ ఆభీభత్సుని ఘోరిభు। జాబలమును దుర్నివార॰ శౌర్యము శరవి।
ద్యాబహులతయును బందికి। నై చెవరము సెసినట్టి॰ హరుండ యెఱుంగున్॥

వ॥ అదియునుంగాక

టీ॥ ఆభీభత్సుని = ఆయర్జునియొక్క భూరిభుజాబలమును = మితిలేనిదగు భుజబలమును మన్నివార్యశౌర్యమును = అడ్డగింపరానిదగు శూరత్వమును శరవిద్యాబహులతయును = బాణముఁ బ్రయోగించు నేర్పును పందికినై పోరినట్టి = ఒకపందికై యాతనితో యుద్ధముసేసిన హరుఁడ యెఱుంగుఁ = శివుండే యెఱుంగును

తా॥ ఆయర్జునునియొక్క భుజములయందలి సాటిలేనిబలమును నివారింపఁగూడని శూరత్వమును, బాణములను బ్రయోగించుటయందలిసమర్థతయుఁ బాశుపతాస్త్రముం దెచ్చికొన్న నర్జునుఁడేగినప్పుడు వానిబలముం బరిశీలించుటకై యొకపందిని నిమిత్తముగానుంచుకొని యాతనితో ఘోరముగఁ బోరాడిన రుద్రుండు బాగుగ నెఱుంగును అదిమాత్రముకాదు

మ॥ వివిధోపాయపరాయణుండు రిపుదో ♦ ర్వీర్యాపహారక్రియా।
ప్రవణోద్యోగుఁడు మంత్రరక్షణ కళా ♦ ప్రావీణ్యగణ్యుండు ధై।
ర్యవివేకాదిగుణోత్తరుం డఖిలవి ♦ ద్యాజాలసంవేది మా।
ధవుఁ డావిక్కటఁ బాండవేయుల కసా ♦ ధ్యంబెద్దియుంగల్గునే॥

టీ॥ వివిధోపాయపరాయణుండు = అనేకవిధములగు నుపాయములునేర్చినవాఁడు రిపు = శత్రువులయొక్క దోర్వీర్యాపహారక్రియా = భుజబలమునుహరించుటయందు ప్రవణోద్యోగుఁడు = చాలనుత్సాహముగలవాఁడు మంత్రరక్షణకళా = ఆలోచనను బాగుగఁజెప్పుట యనువిద్యయందు ప్రావీణ్యగణ్యుఁడు = నేర్పరులలో మొదటివాఁడు ధైర్యవివేకాదిగుణోత్తరుండు = ధైర్యము, ఆత్మజ్ఞానము మొదలగు గుణములయందు సమర్థుఁడు అఖిలవిద్యాజాలవేది = సమస్తవిద్యలయొక్కయు సమూహమునెఱింగినవాఁడు మాధవుఁడు ఆవిక్కటన్ = వారిపక్షమువాఁడై పాండవేయులకున్ = పాండవులకు అసాధ్యంబు = సాధింపరానిది ఎద్దియున్ = ఏదియైనను గల్గునె = కలదా ?

తా॥ నానావిధములగు నుపాయములు నేర్చినవాఁడును, శత్రువులభుజములయందలి బలమును హరించుటయందు వ్యాపారమున నుత్సాహముగలిగిన యత్నముగలవాఁడును, రహస్యమును గాపాడి యోచనఁజెప్పుటయందుఁ బ్రఖ్యాతుఁడును, ధైర్యము వివేకము మొదలగు నుత్తమగుణములకు నెలవైయున్నవాఁడును, సమస్తవిద్యలు నేర్చినవాఁడును నైన శ్రీకృష్ణమూర్తి పాండవులపక్షమున నుండఁగా వారికి లోఁగానివిషయ మెద్దియైనను గల్గునా ?

ఆ॥ అదనుదప్పకుండ ♦ నమ్మహాత్ములనెమ్మిఁ।
బిలువ బంచి హితము ♦ ప్రియము రెండు।
పక్షములకు నగుటఁ ♦ బాటించి తగవుమైఁ।
గొంతభూమియిచ్చి ♦ కూడుమనుఁడు॥

టీ॥ అదనుదప్పకుండఁ = వేళతప్పకుండఁగనే అమ్మహాత్ములన్ = అపుణ్యాత్ములను నెమ్మిన్ = ప్రేమతో పిలువఁబంచి రెండుపక్షములకున్ = వీరికినివారికి హితము ప్రియము నగుట = మేలును, తృప్తియుఁగలుగునట్టు పాటించి = అనుసరించి తగవుమైన్ =

న్యాయముగా కొంత భూమియిచ్చి=కొంత భూమినిచ్చి కూడిమనుఁడు=ఒద్దిగా బ్రదుకుఁడు

తా॥ వేళతప్పకుండఁగనే సమర్థులును యోగ్యులు నగు పాండవులను స్నేహముతోఁ బిలుపించి, కౌరవులకు మేలును బాండవులకుఁ దృప్తియు నగునట్లు న్యాయముగఁ గొంత భూమిఁ బంచియిచ్చి యొద్దికగా బ్రదుకుట తగును.

చ॥ అనవిని భీష్ముఁడిట్లనియె • నకటా భాగ్యముగాదె పాండునం।
దను లొకయాపదంబడక • ధర్మగతిం దగనందఱుఁ సుహృ।
జ్జనములఁ గృష్ణునిం గలసి • సమ్మదమొందుటయుం బ్రశాంతిమై।
మనముల నీసుదక్కి మృదు • మార్గముఁబట్టుటయు న్దలంపఁగన్॥

టీ॥ అనన్ విని భీష్ముఁడు ఇట్లు అనియెన్ అక్కటా = అయ్యో ! పాండు నందనులు ఒక యాపదంబడక = ప్రాప్తమును బొందక అందఱున్ తగన్ ధర్మగతిన్ = ధర్మమార్గమున సుహృజ్జనములన్ = మిత్రులను కృష్ణునిన్ కలసి = కూడి సమ్మదమొందుటయున్ = సంతోషించుటయు ప్రశాంతిమైన్ = ఓర్పుతోడ మనములన్ = మనస్సులయందు ఈసుదక్కి = ఈర్ష్యమాని మృదుమార్గమున్ = మంచిమార్గమును పట్టుటయున్ = అనుసరించుటయు తలంపఁగన్ = యోచింపఁగా భాగ్యముగాదె = మేలు కాదా!

తా॥ అనిద్రుపదుని చేఁ బనుపఁబడిన బ్రాహ్మణుఁడు పలుకఁగా, భీష్ముం డిట్లనియెను అయ్యయో పాండవు లాపదం బొందక తమమిత్రులతోడను శ్రీకృష్ణు తోడను గూడి సంతోషము నొందుటయు మనస్సునందీర్ష్య నెల్లమాని చల్లఁగ మెలంగుటయు నన్నివిధముల చేతను మిక్కిలి శ్రేయము.

క॥ నీవాక్యము విప్ర స్వా। భావికమై యిట్లు శ్రుతికిఁ • బరుషంబైనం।
భావింపం గార్యము నయ । మావిధమున సభకు నింత • యిష్టంబగునే॥

టీ॥ నివాక్యము = నీమాట విప్రస్వాభావికమై = బ్రాహ్మణస్వభావము ననుసరించినదై ఇట్లు శ్రుతికిన్ = వినుటకు పరుషంబై = కఠినమై ఏవిధమునన్ = ఎట్లు పట్టినను సంభావింపంగార్యము = గౌరవింపఁదగినది నయము = నీతియైనది సభకున్ ఇంత ఇష్టంబగునే = సమ్మతమగునా!

తా॥ నీవు చెప్పిన మాటలు బ్రాహ్మణపద్ధతి ననుసరించినవై వినుటకుఁ గఠినముగఁ దోఁచినను సర్వవిధముల చేతను గౌరవింపఁదగినదియు, న్యాయమయినదియునై యున్నది కాని యీసభలోనివారికిని విరోధముగాఁ దోఁచును.

చ॥ సమయమునూఁది పాండవుల • శక్తులచాడ్పున నుండి నాఁడు బ।
న్నమువడి చన్న దైన్యము వ • నంబునఁ బడ్డ విషాదవేదనా।
శ్రమము విరాటువీట లఘు • సంచరణంబున డాఁగియున్నదుం।
ఖమును జగంబెఱుంగదె య • కల్మషులంబలుపంగఁ బాడియే॥

టీ॥ పాండవులు సమయము నూఁది = ప్రతిజ్ఞను విడువక నాఁడు = అప్పుడు అశక్తులచాడ్పునన్ = శక్తిలేనివారివలె ఉండి బన్నమువడి = భంగపడి చన్న దైన్యమును = అడవులకుం బోయిన దుఃఖమును వనంబునన్ = అడవియందు పడ్డ = పొందిన విషాదవే

వనాశ్రమమున్ = మనోవ్యథవలని యలుపును విరాటుపీటన్ = విరాటుని పట్టణమున ల
ముసంవరణంబునన్ = నిమమగు వృత్తితో డాఁగియున్న న ఖమును = డాఁగియుండి నప్ప
టి దుఃఖమును జగంబు = లోకము ఎఱుంగదే = ఎఱుఁగదా ! అకల్మషున్ = దోష
ములేనివారిని పఱుపంగన్ = శ్రమపెట్టుట పాడియె = న్యాయమా !

తా॥ వెనిసిన యొడంబడికను మిఱుట తగదని పాండవు లానాఁడు బలహీనులవలె భం
గపడిపోయిన యాయాసమును, అడవులయందుఁ జెందిన కష్టములవలని దుఃఖముచేఁ గలిగిన
డప్పియు విరాటుని గృహమున గౌరవహీనమగు వృత్తులను జేయుచు డాఁగియున్నప్పటి ఖేద
మును లోకమెల్లనెఱుంగును నిర్దోషులగు పాండవుల నట్లు శ్రమపెట్టుట తగదు

క॥ పిత్రృదనమగుపా లుచిత । స్థితి వారలకిచ్చి నిర్వి ♦ శేషుండై యీ।
పతి లోకముమెచ్చఁగనిజ । సుతనివహమునట్ల వారిఁ ♦ జూడఁగవలయున్॥

వ॥ అట్లుంగాక

టీ॥ ఈపతి = ఈరాజు అటు పిత్రృదనమగు పాలున్=వారితండ్రి సొమ్మగు భాగ
మును ఉచితస్థితిన్ = న్యాయముచొప్పున వారలకున్ = ఇచ్చి నిర్విశేషుండై = భేదము
లేక లోకముమెచ్చఁగన్ = లోకము సంతోషించునట్లు వారిన్ నిజసుత నివహమునట్ల=
తనపుత్రులను చూచునట్లే చూడఁగవలయున్ = విచారించుకొనవలయు

తా॥ ఈధృతరాష్ట్రుండు పాండవుల తండ్రియొక్క భాగమును న్యాయముగా వారి
కిఁ బంచియిచ్చి భేదబుద్ధిలేనివాఁడై లోకమంతయు మెచ్చునట్లుగాఁ దనపుత్రులవలెనే వారిని
గూడ నాదరింపవలయును అదియునుగాక

చ॥ కడపఁగజూదమాడి యవుఁ ♦ గాదననేరక సత్యభాషణం।
బెడలిన వచ్చుధర్మగ ♦ తి హీనతకోర్చి కరాజ్యహీనతం।
బడుటకునోర్చి ధర్మజుఁడు ♦ పంచిన సైరణచేసెఁగాక క।
వ్వడి వెఱకిన్నఁబట్టి మఱి ♦ వారును నోర్తురె యిజ్జగంబులన్॥

వ॥ అనినవిని కర్ణుండు గ్రన్నన నిట్లనియె

టీ॥ కడపన్ = త్వరపడి జూదమాడి అవుఁగాదన నేరక = తగును దగదనిప
లుకఁజాలక సత్యభాషణంబెడలినన్ = సత్యమాడుటతప్పినచో వచ్చుధర్మగతి హీనతకోర్చి
= వచ్చునట్టి ధర్మలోపమునకు సహింపక రాజ్యహీనతంబడుటకున్ = రాజ్యమును
బోఁగొట్టుకొనుటకును ఓర్చి ధర్మజుఁడు పంచినన్ = ధర్మరాజాజ్ఞాపింపఁగా సైర
ణచేసెఁగాక = సహించెనుగాని కవ్వడి వెఱకిన్నకున్ = అర్జునుని నిండుకోపమునకు ఇ
జ్జగంబునన్ = ఈలోకమున ఎట్టిమగవారును = ఎంతటి శూరులును ఓర్తురె = చాలు
దురా ?

తా॥ ప్రమాదవశమున ముందుమిగిలి జూదమాడి, ఇదియుక్తమిదియయుక్తమని పలుకఁ
జాలక, సత్యమునుదప్పినచో నధర్మము చెందునని వెఱచి, రాజ్యమును బోఁగొట్టుకొనుటకు స
హించి, ధర్మజుని యాజ్ఞను మీఱఁజాలకయుండెనుగాని యసమానుఁడగు నర్జునుని నిండుకోప

మన కీలోకమున నెంతటి శూరుడైనను సమాంతురా? అని భీష్ముండు పలుకఁగా విని కర్ణుండు మిక్కిలి కోపించి యిట్లనియెను

క॥ జనులెల్ల నెఱింగిన యీ పని యేటికి నుగ్గడింపఁ ♦ బలుమఱు దుర్యో।
ధనునకయి శకుని జూదం । బున మేదిని గెలిచె ధర్మ ♦ పుత్రుం డోడెన్।

టీ॥ జనులెల్లన్ = లోకమంతయు ఎఱింగినయీపనిన్ పలుమఱున్ = పెక్కుమాఱులు ఉగ్గడింపనేటికిన్ = చెప్పనేల? దుర్యోధనునకయి శకుని మేదినిన్ = భూమిని జూదంబున గెలిచెన్ = జూదమాడజయించెను ధర్మపుత్రుండు=ధర్మరాజు ఓడెన్

తా॥ అందఱు నెఱింగియున్న యీపనియను నిన్నిమాఱులు చెప్పనేల? దుర్యోధనునకుఁగా జూదమాడి శకుని రాజ్యమును గెలిచెను ధర్మరాజుం డోడిపోయెను

ఆ॥ దీననేమి తప్పు ♦ గానఁ బనేగిన । యతఁడు సమయవృత్తి ♦ నాక్రమించి।
తండ్రిపాలు మాకుఁ ♦ దగునంచు నది వెట్టి । తనము చేసి రాక ♦ తప్పుగాక॥

టీ॥ దీనన్ = ఇట్లు ధర్మజుని యొద్దనుండి శకుని గెలుచుటచే ఏమితప్పు కానఁ బనేగినయతఁడు = అడవికింబోయినవాఁడు సమయవృత్తిన్ = ఒడంబడికచొప్పుననుండుటను ఆక్రమించి = మీఱి తండ్రిపాలు = తమతండ్రియొక్క భాగము మాకున్ తగునంచున్ వెట్టితనము చేసి రాక = వెట్టివాఁడైవచ్చుట తప్పుగాక=తప్పుకాని

తా॥ ఇట్లు ధర్మజుని భూమిని శకుని గెలుచుట తప్పగునా? అర్జునుండు ముందు చేసికొన్న యొడంబాటు చొప్పుననుండక మీఱి మా తండ్రిసొమ్మునకు మేము తగినవారమని వెట్టివాఁడై వచ్చుట తప్పగును

క॥ విరటుఁడు ద్రుపదుఁడు దోడుగఁ । బరవసమున నెత్తి విడిసి ♦ బలిమి నడిగినం।
గురుపతియు వెఱచి యిచ్చునె । ధరలోఁ జక్కసగ మిట్టి ♦ తగవులు గలవే॥

టీ॥ విరటుఁడున్ ద్రుపదుఁడున్ తోడుగన్ = సహాయముగా పరవసమునన్ = ఒడలుపెఱిగి ఎత్తివిడిసి = యుద్ధయాత్రకు వచ్చినిలిచి బలిమిన్ = బలవంతముగా అడిగినన్=అడిగినమాత్రముననె కురుపతియున్ = దుర్యోధనుఁడు ధరలోన్=రాజ్యమున చక్కసగము=సమమగు భాగము వెఱచియిచ్చునె = భయమందియిచ్చునా! ఇట్టితగవులు= ఇట్టి న్యాయములు కలవె=కలవా?

తా॥ విరాటరాజును ద్రుపదరాజును పాండువులకు సహాయముగా దండెత్తివచ్చి దిగియున్నమాత్రముననే భయింపడి దుర్యోధనుఁడు రాజ్యమున సగముసరిగాఁ బంచియిచ్చునను కొనిర? ఇట్టినీతియుఁ గలదే మొ

వ॥ అనినఁ గాంగేయుండు కటకటంబడి కర్ణునకిట్లనియె

తా॥ అని కర్ణుండు పొగరుమాటలాడఁగా భీష్ముండు వినవొల్లక యిట్లనియెను

ఉ॥ చిక్కనిపోటుమానిసివి ♦ సీ వినువారలు నవ్వ నేమిగా।
నెక్కుడు మాటలాడెదవ ♦ హీనపరాక్రమశాలి యర్జునుం।
డొక్కఁడ యార్వురన్ మనల ♦ నుగ్రరణంబున గెల్చె నిన్న నేఁ।
డిక్కడ మాటలన్ గెలిచె ♦ దీవతని న్మనరాజు కొల్వునన్॥

టీ। చిక్కని పోటుమానిసి=ఎటువంటి శూరుఁడవు వి। వినువారలు నవ్వన్=విను చున్నవారు నవ్వునట్లుగా ఎక్కుడు మాటలు=అధికమగు మాటలు ఏమిగాను ఆడెదవు=ఎందుకుఁ బలికెదవు అహీనపరాక్రమశాలి=కొదువపడని దర్పము గలవాఁడగు అర్జునుండు ఒక్కఁడ=తోడులేని యే మనల నార్వురన్=శూరులమని పేరువెట్టుకొన్న మనలనారుమందిని నిన్నన్ ఉగ్రరణమునన్=భయంకరమగు యుద్ధమున గెల్చెన్ నేఁడు నీవు ఇక్కడన్ ఈ రాజు కొల్వునన్=ఈరాజుయొక్క సభయందు అతనిన్=అర్జునుని మాటలం గెల్చెదవు=మాటలచే జయించుచున్నావు

తా। నీవు మహాశూరుడవు కాఁబోలు. చి వినువారు నవ్వునట్లుగా మిక్కిలి మాటలాడకుము, అసమానమగు బలము గలవాఁడగు నర్జునుఁడొక్కఁడే శూరులమని పేరువెట్టుకొన్న మనలనార్వురను ఘోరమగు యుద్ధమున నిన్న జయించెనుగదా! నేఁడు నీవు నిశ్చయముగా మనరాజు సభయందు మహాశూరుఁడవై మాటలచే నాతని జయించుచున్నాఁడవు

క॥ నరుఁ డాలవెనుకవచ్చినఁ। గురురాజు గంగనివ్వ ♦ గురుఁడు నుగృపుఁడున్।
గురుసుతుఁడు వినఁగ వారల। చిరసమయము దెగుటయేను ♦ జెప్పనె తెలియన్॥

టీ। నరుఁడు = అర్జునుఁడు ఆలవెనుకవచ్చినన్ = ఆవులవెనుక రాఁగా కురురాజు గంగన్ = దుర్యోధనుండు నన్నడిగినందుకు నీవు గురుఁడును కృపుఁడున్ గురుసుతుఁడున్ = అశ్వత్థామయు వినఁగన్ వారల చిరసమయము = వారియొక్క దీర్ఘమగు నాఁడు ఏడిక తెగుట = ముగియుట ఏను = నేను తెలియన్ చెప్పనే = చెప్పలేదా?

తా। నాఁడు విరాటుని పశువులకు ఎట్టుటకై మనమేగినపుడు మనల నర్జునుఁడు వెనుకొనఁగాఁ బ్రతిజ్ఞచేసినకాలము తీరెనా! లేదా? అని దుర్యోధనుండు నన్నడుగ నీవును ద్రోణుండును కృపాచార్యులు నశ్వత్థామయు వినఁగాఁ దీరెనని చెప్పలేదా

గీ॥ అనిన ధృతరాష్ట్రుఁ డాపగా ♦ తనయు భక్తి।
ననునయించి రాధేయుని ♦ గినిసి ప్రియము।
దోఁపఁ దానిట్టులనియె నా ♦ ద్రుపదమనుజ।
పతిపురోహితుతోడ సం ♦ భ్రమమెసంగ॥

టీ॥ అనినన్ ధృతరాష్ట్రుండు ఆపగా తనయున్ = గంగాపుత్రుని భక్తిన్ అనునయించి = ఊరడించి రాధేయున్ = కర్ణుని కినిసి = కోపించి ప్రియము తోఁపన్ = ఇష్టము స్పష్టమగునటు ఆ ద్రుపదపతి పురోహితుతోడన్ = ఆ బ్రాహ్మణునితోడ సంభ్రమము ఎసంగన్ = ఉత్సాహము మెండుకొనఁగా తాన్ ఇట్టులనియెన్

తా॥ అనిభీష్మం‍డు పలుకఁగా విని ధృతరాష్ట్రుం డాతని యాసక్తితో గౌరవించి కర్ణుని దిరస్కరించి, ద్రుపదుని చేఁ బనుపంబడిన బ్రాహ్మణునితో నిట్లనియెను

ఉ॥ మంచిగ నేను బంధులును ♦ మంత్రిజనంబులుఁ బెద్దలు స్విచా।
రించి సమస్తభూప్రజకుఁ ♦ బ్రీతిగ బిడ్డలపాలికిప్డు పు।
త్తెంచెద సౌమ్యు నొక్కరు మ ♦ దీయమనోగతి వారిఁగూడ వ।
ర్తించుతెలంగుఁగైకొనుట ♦ తెల్లము కౌరవజాతి కెంతయున్॥

[illegible]

టీ॥ మంచిగన్ = మేలుగలుగునట్లు నేను ఎంచుచు మంత్రిజనంబులున్ = మంత్రులును పెద్దలున్ విచారించి = ఆలోచించి సమస్తరాష్ట్రప్రజకున్ = రాజ్యమందలి జనులకెల్ల ప్రీతిగన్ = సంతోషముగల్గునట్లు సౌమ్యనామ్రుఱున్ = సాధువగువానినొక్కని బిడ్డలపాలికిన్ = బిడ్డలగు పాండవులయొద్దకు పుత్తెంచెదన్ = పంపెదను కౌరవజాతికిన్ = కౌరవులకు వారిం గూడవర్తించు తెఱంగు నైకొనుట = వారితోడం గలిసియుండు పద్ధతి నంగీకరించుట మదియమనోగతన్ = నామనస్సుచొప్పున ఎంతయున్ = మిక్కిలి తెల్లము = అనుకూలము

తా॥ కార్యమనుకూలించునట్లుగా నేను జుట్టములును మంత్రులును పెద్దలును గూడి యోచించి రాజ్యములోని జనులందఱు సంతోషించునట్లు నాబిడ్డలగు పాండవులకడకు బుద్ధిమంతు నొక్కనిం బంపెదను వారితోడం గలసియుండుటకు సమ్మతించుట కౌరవులకు మిక్కిలి మేలని నేనెంచుచున్నాఁడను

గీ॥ నీవుమున్నేగుమనియతని • కిచ్చి భూష । ణాంబరమ్ములతోఁదమ్మ • లంబువెట్టి।
వీడుకొల్పిచ్చిపుచ్చిన • విప్రవరుఁడు । పాండురాజతనూజుల • పాలికరిగె॥

టీ। నీవు మున్నేగుమని = ముందుపొమ్మని అతనికిన్ = ఆబ్రాహ్మణునకు విభూషణాంబరమ్ములతోన్ = సొమ్ములతోడను వస్త్రములతోడను తమ్మలంబువెట్టి = తాంబూలమిచ్చి వీడుకొల్పిచ్చి పుచ్చినన్ = సెలవొసంగి పంపఁగా విప్రవరుఁడు = బ్రాహ్మణోత్తముఁడు పాండురాజతనూజులపాలికిన్ = పాండురాజుయొక్క పుత్రులయొద్దకు అరిగెన్ = పోయెను

తా॥ నీవు ముందుపొమ్ము' అని చెప్పి యాబ్రాహ్మణునకు సొమ్ములతోడను వస్త్రములతోడను దాంబూలమిచ్చి సెలవొసంగి పంపఁగా నాతండు పాండవులఁ జేరంబోయెను

వ॥ ఇట్లుసని వారలంగని యతండు సముచితసంభాషణంబులం దనపోయివచ్చిన కార్యంబు తెఱంగెఱుంగించె నిట ధృతరాష్ట్రుండును బుత్రమిత్రవృద్ధామాత్యసహితంబుగా నాస్థానమంటపంబున నాసీనుండైయుండి సంజయుం రావించి యతనికిట్లనియె

టీ॥ ఇట్లుసని = పోయి వారలంగని = పాండవులనుగాంచి ఆతండు సముచితసంభాషణంబులన్ = తగినమాటలచే తనపోయివచ్చిన కార్యంబు తెఱంగున్ = తానుగౌరవులకడకుం బోయివచ్చిన పనియొక్కరూపును ఎఱిగించెన్ = తెలిపెను ఇటన్ = ఇచ్చట ధృతరాష్ట్రుండును పుత్రమిత్రవృద్ధామాత్యసహితంబుగాన్ = పుత్రులు మిత్రులు పెద్దవారగు మంత్రులు వీరితోడ ఆస్థానమంటపంబునన్ = కొలువుకూటమున ఆసీనుండైయుండి = కూర్చుండి సంజయుం రావించి ఇట్లనియెన్

తా॥ మీఁదఁ జెప్పంబడినట్లు పాండవులకడకేగి వారలంగని యాబ్రాహ్మణుండు దానుగౌరవులకడకేగి వచ్చిన పనియొక్క స్వరూపమంతయుఁ దెలిపెను హస్తిపురియందు ధృతరాష్ట్రుండును గొడుకులు స్నేహితులు మంత్రులు పెద్దలు మొదలగు నాప్తులతోడఁ గొలువుకూటంబునఁ గూర్చుండి సంజయునిఁ బిలుపించి యిట్లనియెను

ధృతరాష్ట్రుండు సంజయునిఁ బాండవులయొద్దకుఁ బంపుట

గీ॥ పాండునరపాలసుతు లుప ♦ ప్లావ్యమునకు।
వచ్చియున్నారు సీవేగి ♦ వాసుదేవ।
సహితముగ వారిఁగని తద్వి ♦ షాదమేమి।
భంగిఁబాయు నమ్మెయిఁ దగ ♦ బలుకవలయు॥

టీ॥ పాండునరపాలసుతులు = పాండురాజుయొక్క పుత్రులు ఉపప్లావ్యమునకున్ = అనుచోటునకు వచ్చియున్నారు నీవేగి వాసుదేవసహితముగన్ = కృష్ణునితోఁగూడ కని తద్విషాదము = వారి దుఃఖము ఏమిభంగి బాయున్ = ఎట్లుతొలఁగును అమ్మెయిన్ = అట్లుగా తగన్ పలుకవలయున్ = మాటలాడుము

తా॥ పాండుపుత్రు లుపప్లావ్యమను చోట నిలచియున్నవారు, నీవచ్చోటునకుం జని శ్రీకృష్ణుని వారినిం గాంచి, వారి మనస్సులోని దుఃఖ మెట్లుతొలఁగునో యట్లుగాఁ దగినమాటలాడుము

క॥ మీయయ్య మీరు వనవా।సాయాసము నిస్తరించి ♦ యభ్యుదయమునన్।
డాయుట విని ముదితాత్ముం।డై యిటఁ బుత్తెంచె నన్ను ♦ నను మీ మొదలన్॥

వ॥ అనిచెప్పి చుట్టుచున్నవారలతో నిట్లనియె

టీ॥ మీయయ్య = మీ తండ్రియగు ధృతరాష్ట్రుఁడు మీరు వనవాసాయాసమున్ = వనమందుండుటయను శ్రమను నిస్తరించి = దాటి అభ్యుదయమునన్ = క్షేమముతో డాయుట = చేరవచ్చుట విని ముదితాత్ముండై = సంతోషించి నన్నున్ ఇటన్ = ఇచ్చోటికిం బుత్తెంచెన్ = పంపెను అని మొదలన్ = ముందుగా అనుమీ = అనుమా।

తా॥ మీరు వనవాసమున మిక్కిలి శ్రమపడియు నా యిడుమలనుండి తొలఁగి క్షేమముగాఁ జేరవచ్చితి రనుమాటవిని తండ్రియగు ధృతరాష్ట్రుం డుప్పొంగుచు నన్ను మీకడ కంపినాఁడని మొదట నే పలుకుము అని సంజయునితోఁ జెప్ప యందున్నవారింగని యిట్లనియె

క॥ దుర్యోధనుండు కార్యా। కార్యజ్ఞుఁడు గామి నట్టి ♦ కలఁక గలిగెఁ గా।
కార్యులు దృఢధైర్యులు ర।ణ ధుర్యులు నగు పాండుసుతు ♦ లు దోషాన్వితులే॥

టీ। దుర్యోధనుఁడు కార్యాకార్యజ్ఞుఁడు గామిన్ = ఈ పని చేయవచ్చు నిది సేయరాదను తెలివిలేనివాఁడు గావున అట్టి కలఁక గలిగెన్ = అంతవిరోధము పుట్టెను కాక = అట్లుగాక ఆర్యులున్ = శ్రేష్ఠులును దృఢధైర్యులున్ = బలిష్ఠధైర్యము గలవారును రణధుర్యులున్ = యుద్ధమున సమర్థులును అగు పాండుసుతులు దోషాన్వితులె = తప్పు చేసినవారా?

తా॥ ఈ దుర్యోధనుండు యుక్తాయుక్తములను యోచించునంతటి తెలివిలేనివాఁడైనందున నాఁడు సహాయం బంత వివాదము కలిగి వైరము వృద్ధియయ్యెను అట్లుగాక యోగ్యులును ధీరులును యుద్ధశూరులును నగు పాండవులు తప్పు చెసిరా?

క॥ క్షీరోదకగతి మనమును। వారలనుం గలసి బ్రదుక ♦ వలవదె నెమ్మిన్।
వారిడుమలఁ బడఁదగియెడు। వారే పితృభాగమేలు ♦ వారలు గారే॥

టీ॥ క్షీరోదకగతిన్ = పాలును నీరునుగలిసినట్లు మనమును వారలునుం గలిసి = వారునుగూడి నెమ్మిన్ = సఖ్యముతో బ్రదుకవచ్చదె = జీవింపనక్కఱలేదా ? వారు ఇడుమలన్ = కష్టములను పడన్ = పొందుటకు తగుదువారే = తగినవారా ? పితృభాగమున్ = తండ్రిపాలిభూమిని ఏలువారలుగారె = ఏలుటకు తగినవారు గారా ?

తా॥ పాలును నీరును గలిసినట్లు మనమును వారునుగలసి స్నేహముతో బ్రదుకనక్కఱలేదా ? పాండవులు కష్టములు పడందగువారా ? వారితండ్రిభాగమును వారేలుగూడదా ?

ఆ॥ మనలనింకనమ్మ రనృతాత్ము లన్యాయ । పరులుగర్వులను మఱిపాండుసుతులు।
గూడిమనుట కియ్యఁ । కొననేర రైనను । ధర్మజుండు గలఁడు । తగవునడుప॥

వ॥ అనిపలికి వెండియు

టీ॥ పాండుసుతులు = పాండురాజుపుత్రులు అనృతాత్ములు = అబద్ధమాడువారు అన్యాయపరులు = అన్యాయమందు రుచిగలవారు గర్వులు = పొగరుపట్టినవారు అనుచున్ మనలన్ ఇంకన్ నమ్మరు కూడిమనుటకున్ = కలిసి జీవించుటకు ఇయ్యకొననేరరు = సమ్మతింపరు అయినను తగవునడుపన్ = న్యాయము సాగించుటకు ధర్మజుండు గలఁడు = ధర్మరాజున్నాఁడుగదా !

తా॥ మనము అబద్ధమాడువారము, అన్యాయమందు రుచిగలవారము, పొగరుపట్టినవారమని యెంతెంచి యిటపైఁ బాండుపుత్రులు మనలను నమ్మరు మనతోడఁ గలసి బ్రదుకుటకు సమ్మతింపరు అయినను ధర్మజుండు మైత్రి వెదకుచుండును అని పలికి

మ॥ మన కీకుండఁగవచ్చునే మనము దుర్మానంబువాటించియొ।
ప్పనికార్యంబులువట్టి వారికిఁదగం । బాలీక గర్వంబులా।
డిన నిక్కంబగునల్క నర్జునుఁడుగాం । డీవంబు మోపెట్టి కృ।
ష్ణునిసారథ్యమునై జగత్త్రితయ సం । క్షోభంబు గావింపఁడే॥

టీ॥ ఈకుండఁగన్ = భాగమియ్యకుండుట మనకున్ వచ్చునే = సాధ్యమా ? మనము దుర్మానంబువాటించి = గర్వించి ఒప్పనికార్యంబులువట్టి = తగనిపనులు పూని వారికిన్ తగన్ పాలీక = భాగమియ్యక గర్వంబులాడినన్ = పొగరుపోతుమాటలాడితిమేని అర్జునుఁడు నిక్కంబగు నల్కన్ = నిశ్చయమగు కోపముతో గాండీవంబు మోపెట్టి = వి ల్లునెక్కుపెట్టి కృష్ణుని సారథ్యమునై = కృష్ణునిచే నడుపంబడినవాఁడై జగత్త్రితయ సంక్షోభంబున్ = మూఁడు లోకముల యొక్కయుఁ గలఁతను కావింపఁడే = చేయఁడా ?

తా॥ వారిభాగము నీయకుండుట మనకు సాధ్యమా ! గర్వించినవారమై పనికిరానిపనులకుంబూని వారికి భాగమియ్యక పొగరుమాటలాడితిమేని యర్జునుండు సత్యమగు నాగ్రహముంబూని భయంకరమగు గాండీవమును విల్లెక్కువెట్టి కృష్ణునిచే నడుపంబడినవాఁడై మూఁడులోకములను గ్రిందుమీఁదు సేయక విడుచునా ?

గీ॥ అలఘుగదఁబుచ్చికొనిభీముఁ । డతిరయమునఁ।
గురుకుమారులపైఁ దీవ్ర । కోపమెసఁగఁ।

గవియొటాత్మఁ భావించినఁ • గంపమడగు।
నిక్క మెవ్వరు మార్కొని • నిలుచువారు॥

టీ॥ అలము గదరన్ = గొప్పదగుగదను పుచ్చుకొని భీముఁడు అతిరయమునన్ = మిక్కిలి వేగమున కురుకుమారులపై న్ = కౌరవులమీఁద తీవ్రకోపమెసఁగన్ = వేండ్రమగు కోపమొప్పఁగా కవియుట = సమీపించుట ఆత్మన్ భావించినన్ = తలంపఁగా కంపమడరున్ = దేహము వడఁకుచున్నది నిక్కము = సత్యము మార్కొని నిలుచువారు = ఎదిరించి నిలువఁగలవారు ఎవ్వరు

తా॥ మొక్కవోని గదను బుచ్చుకొని భీమసేనుఁడు కౌరవులపై మిక్కిలి వేగమున భయంకరముగ కోపములో నడచుటను దలంచినమాత్రముననే నా మేను వడఁకుచున్నది ఇది సత్యము అట్టియతని కెదురై నిలువఁగాలినవారెవ్వరు.

సీ। కవలగ్రజన్ములు • కంటెనే యిటఁ గిడు, ద్రుపదుఁడల్పుండె తత్ • త్సుతులు బాహు
గర్వసమగ్ర • గారె, విరాటుండు వాతనితన్ములు • నాత్మజులును।
నసదత్తె సాత్యకి • పోలఁ బలుబోయెడ వాఁడె, వృష్ణికుమార • వరుల నేకు
లట్టి యోధులు పోర • వరవారు, యెందరే • పాండ్యుఁడు కేకయ • సతులువారి।

గీ॥ మైమబంధు మిత్రులు • నగ్గలికలుగొలంతపడెదు వారె యందఱు నుకొవ్వ
నోపెను రుద్రునకుఁ జెనం నోర్వరాని। ధర్మపుత్రుకోపమునకు ఁదలఁక వలదె॥

టీ॥ కవలు = నకులసహదేవులు జన కంటె = అన్నకంటె యిటఁగిడు = ఎన్నిగ్గినవారు ద్రుపదుఁడు = పాంచాలదేశపురాజు అల్పుఁడె = నల్పుఁడా తత్సుతులు = వాని కొడుకులు బాహుగర్వసమగ్రులు = భుజబలము చే బాగుగాగారా విరాటుఁడు ... అతని తమ్ములు ... = ... కొద్దిపాటివారా సాత్యకి ... పోరాటె = సాహసము చేయువాఁడా వృష్ణికుమారవరులు = యాదవశ్రేష్ఠులు ... ఒట్టియో = అంతటి శూరులె యగుదురు పోరన్ = యుద్ధమున అలవరుగొందరె = ... పాండ్యుండున్ కేకయపతులున్ = కేకయదేశప్రభువులు అందఱు = మొదలగు బంధువులు = చుట్టములును మిత్రులున్ అగ్గలికలు = పౌరుషముచే కొలఁదిపడయేవారె = లోఁకువవారా అందఱును = వీరెల్లను ... = చంపసాధ్యమైన రుద్రునకైన నోర్వరాని = రుద్రునకును జయింపనసాధ్యముకాని ధర్మపుత్రు కోపమునకున్ = ధర్మరాజుయొక్క కోపమునకేని తలఁకవలదె = భయపడనక్కరలేదా?

తా॥ నకులసహదేవులు పెద్దవారికంటె నేర్పుయమునఁ దగ్గియున్నారు పాంచాలరాజగు ద్రుపదుండు సామాన్యుండు గాఁడు వానిపుత్రులగు శిఖండి దృష్టద్యుమ్నులు భుజబలమున నొప్పినవారు, విరాటరాజును తమ్ములును గొడుకులు కొద్దిపాటివారా? సాత్యకి యసహాయశూరుండు, ఇదిమాత్రముగాక యాదవులు దేవేంద్రుఁబోలినవీరులు వానింబోలినవారు గలరు యుద్ధమున వారు వెనుకడుగు పెట్టువారుకారు పాండ్య కేకయ ప్రభువులు మొదలగు చుట్టములందఱును పౌరుషమున దీటులేనివారు అట్టివారినెల్ల గెలువం గూడినను

యమనియంశమున జన్మించినవాఁడగుటచే రుద్రునకును యుద్ధమున లోఁబడనివాఁడగు ధర్మరాజుయొక్క కోపమునకేనియు భయపడనక్కఱలేదా?

వ॥ అనిపలికి సంజయుదిక్కు మొగంబై యెల్లవారునువిన నిట్లనియె

తా॥ అనిపలికి ధృతరాష్ట్రుండు సంజయునింజూచుచు నచ్చటివా రందఱువిన నిట్లనియె

గీ॥ నీవుధర్మజుపాలికి • నెమ్మినరుగు। మతఁడుపేరోలగంబున్న • యవసరమునఁ।
గాన్పుమతనికి ననుజవ • ర్గంబునకును। బంధులకునింపువుట్టంగఁ • బలుకుమచట॥

టీ॥ నీవు ధర్మజుపాలికిన్ = ధర్మరాజునొద్దకు నెమ్మిన్ = ప్రేమతో అరుగుము అతఁడు పేరోలగంబున్న యవసరమునన్ = నిండుకొలువునందున్న సమయమున కాన్పుము = చూడుము అతనికిన్ అనుజవర్గంబునకున్ = తమ్ములకును బంధులకున్ = చుట్టములకును ఇంపుపుట్టంగన్ = ఇష్టముగలుగునట్లు అచటన్ పలుకుము

తా॥ నీవు స్నేహముతోడ ధర్మరాజునొద్దకేగుము ఆతండు నిండుకొలువునందున్నపుడాతనిఁగనుము చుట్టములకుఁ దమ్ములకునాతనికిఁ బ్రీతిపుట్టునట్లుగా నీవందుమాటలాడుము।

క॥ నెయ్యమువాటించి కడుం। దియ్యమెసఁగ నలుకలెల్లఁ • దీఱెడు నటుగాఁ।
గయ్యమను తలఁపులోనుగ। నయ్యమనందనుఁడుమాను • నట్టితెఱఁగుగాన్॥

టీ॥ నెయ్యమువాటించి = స్నేహమునుగొని కడుందియ్యమెసఁగన్ = మిక్కిలియొద్దికపూనునట్లును అలుకలెల్ల దీఱెడునటుగాన్ = అందఱికోపములును మానునట్లును అయ్యమనందనుఁడు = ఆధర్మరాజు కయ్యమనుతలఁపులోనుగన్ = యుద్ధమనుతలంపుమొదలుగ మానునట్టితెఱఁగుగాన్ = వదలువిధమున

తా॥ స్నేహమును మనంబులయందుఁ బూని మిక్కిలి యొద్దికపడునట్లును, అందఱికోపములుం దీఱునట్లును, యుద్ధమునకుఁ బూనుటమొదలగు విరోధ సంకల్పములన్నియు ధర్మజుఁడు విడుచునట్లును

→( )సంజయుం డుపప్లావ్యంబుననున్నపాండవులయొద్దకు వచ్చుట( )←

వ॥ శాంతిప్రకారంబునం గార్యంబునడిపి యొకకొఱఁతయు మనుట యొడఁగూర్చి రమ్ము రథంబెక్కిపొమ్మని తగినతెఱంగున వీడ్కొలిపినఁ జని సంజయుం డుపప్లావ్యంబుఁ జొచ్చి మాధవు మందిరంబునకరిగి యభ్యంతర వినోదంబుల నరసహితుండైయున్న నారాయణునకుఁ దనరాక యెఱింగించిపుచ్చి తగఁ బ్రవేశించి భయభక్తివినయ సంభ్రమంబులుమెఱయ వారలంగాంచి యమ్మహాత్ము లిరువుర సంభావనంబులువడసి సంప్రీతచేతస్కుండై మఱునాఁడు ధర్మతనయుం డోడ్డోలగంబున్న సమయంబున వచ్చి సముచితంబుగా నతనిఁగని సాష్టాంగ దండప్రణామంబుఁ గావించిన నతండుఁ బ్రియపూర్వకంబుగా నాదరించి సమీపంబున నునిచినం గొలిచియుండి యతనికిట్లనియె

టీ॥ శాంతిప్రకారంబునన్ = చల్లనగు విధమున కార్యంబు నడిపి = పనిచేసి ఒక్కటియైమనుట = ఒద్దికగా బ్రదుకుట ఒడఁగూర్చిరమ్మని = కలిగించిరమ్మని! రథంబెక్కి పొమ్మని తగిన తెఱంగునన్ = తగినట్లు వీడ్కొలిపినన్ = సెలవిచ్చి పనుపఁగా చని సంజయుండు ఉపప్లావ్యంబు జొచ్చి = ఉపప్లావ్యమను వెడకుం బ్రవేశించి మాధవు మందిరంబునకరిగి = శ్రీకృష్ణుని బసకేగి అభ్యంతరవినోదంబులన్ = ఇంటిలోని వినోదములందగిలి నరసహితుండై యున్న యన్నారాయణునకున్ = అర్జునునితోఁ గూడనున్న శ్రీకృష్ణునకు తనరాక యెఱింగించి పుచ్చి = తాను వచ్చియుండుటను జెప్పిపంపి తగన్ ప్రవేశించి భయభక్తివినయ సంభ్రమంబులు మెఱయన్ = భయమును భక్తియు నడఁకువయుఁ దొట్రుపాటును బ్రకాశింపఁగా వారలన్ = శ్రీకృష్ణార్జునులను కాంచి అమ్మహాత్ములిరువుర సంభావనంబులు వడసి = ఆ మహాపురుషులిద్దఱియొక్కయు మన్ననలు పొంది సంప్రీతచేతస్కుండై = సంతోషపెట్టఁబడిన మనస్సుగలవాఁడై మఱునాఁడు ధర్మతనయున్ ఒడ్డోలగంబున్న సమయంబునన్ = నిండుకొలువునందున్న వేళ వచ్చి సముచితంబుగాన్ = తగునట్లు అతనింగని = ధర్మజునింగాంచి సాష్టాంగ దండప్రణామంబు గావించినన్ = సాగిలఁబడి మ్రొక్కఁగా అతండున్ ప్రియపూర్వకంబుగాన్ = ఇష్టముతోడ ఆదరించి = గౌరవించి సమీపంబున నునిచినన్ = దగ్గర గూర్చుండఁబెట్టుకొనఁగా కొలిచియుండి అతనికిన్ = ధర్మజునకు ఇట్లనియెన్

తా॥ కోపము మానునట్లుగను బనిచేసి యొద్దికఁ గలిగి జీవించు నుపాయమును గలిగించిరమ్మని రథముపై బొమ్మని యనిపి యాతనిం బనుపఁగా నాతండు చని యుపప్లావ్యమునం బ్రవేశించి శ్రీకృష్ణుని మందిరమున కేగి, అందర్జునునిసహితుండై యిష్టవినోదంబులనున్న నారాయణునకుఁ దానువచ్చియుండుటను జెప్పిపంపి యనుమతుండై లోనికేగి భయమును భక్తియు నడఁకువయుఁ దొట్రుపాటును బ్రకాశింపఁగా నాయిరువురంగని యాపుణ్యాత్ముల మన్ననం గాంచి సంతసించి మఱునాఁడు నిండుకొలువునందున్న ధర్మజునిఁ దగినచొప్పునఁ గని సాగిలఁబడి మ్రొక్కఁగా నాతండుఁ బ్రీతితోడ గౌరవించి తన చేరువఁ గూర్చుండఁబెట్టుకొనఁగా సంజయుండందుండి ధర్మజున కిట్లనియెను

గీ॥ భాగ్యమున నిన్నుఁ గనుఁగొనఁ • బడసినాఁడ।
చూడ్కి చరితార్థమయ్యె న • స్తోకపుణ్య!
ధనుఁడు మీతండ్రి ధృతరాష్ట్ర • ధరణినాథుఁ।
డిందు మీయున్కి విని ప్రియ • మెసక మెసఁగ॥

టీ॥ భాగ్యమునన్ = అదృష్టవశమున నిన్నున్ కనుఁగొనఁబడసి = చూడఁగలిగి, నాదుచూడ్కి = నాచూపు చరితార్థమయ్యెన్ = ధన్యమయ్యెను అస్తోకపుణ్యధనుఁడు = కొదువపడని పుణ్యమనే ధనముగాఁగలవాఁడు మీతండ్రి ధృతరాష్ట్రధరణినాథుఁడు = ధృతరాష్ట్రుఁడను రాజు ఇందున్ మీయున్కి విని = మీరుండుటను విని ప్రియము = ఇష్టము ఎసకమెసఁగన్ = అతిశయింపఁగా

తా॥ నాయదృష్టవశమున నిన్నుఁ జూడఁగాంచితి. గావున నాకన్నులు ధన్యములయ్యెను.

మిక్కిలి పుణ్యవంతుఁడగు మీతండ్రి ధృతరాష్ట్రుండు మీరలిచ్చోట నుండుటవిని యత్యంతమగు ప్రేమతోడ

క॥ అనుజులు నీవును ద్రోవది। యును బుత్రచయంబు నున్న • యోగక్షేమం।
బున తెఱఁగారయఁ బుత్తెం। చె నితాంతస్నేహపూర్ణ • చేతోవృత్తిన్॥

టీ॥ అనుజులున్ = తమ్ములును నీవును ద్రోవదియున్ = ద్రౌపదియు పుత్రచయంబున్ = పుత్రులసమూహమును ఉన్నయోగక్షేమంబున తెఱఁగు = ఉన్న క్షేమవిధానమును ఆరయన్ = విచారించుటకై నితాంతస్నేహపూర్ణ చేతోవృత్తిన్=మితిమించిన స్నేహముతోనిండిన మనోవ్యాపారముతోడ పుత్తెంచెన్ = పనిచెను

తా॥ తమ్ములును నీవును ద్రౌపదియును పుత్రులును క్షేమముగనుండుట నెఱింగి రమ్మని మితిమించినస్నేహముతోఁ గూడిన మనోవృత్తిఁగలవాఁడై నన్నింటుఁలకనిచెను

వ॥ అనిన సూతనందనునకు ధర్మనందనుం డిట్లనియె

తా॥ అనిపలికిన సంజయునకు ధర్మరా జిట్లనియె

క॥ ఆరాజు మాదెసంగల। కారుణ్యాతిశయమునను సు • ఖంబున నిట్లు।
న్నారము నినుఁబుత్తెంచిన। గారవమున నాదుమదివి • కాసముఁబొందెన్॥

టీ॥ ఆరాజు మాదెసంగల =మాయందుంగల కారుణ్యాతిశయమునను=దయచేత సుఖంబునన్ ఇట్లు ఉన్నారము నినున్ పుత్తెంచినగారవమునన్ = పంపినప్రేమచేత మది = మనస్సు వికాసముఁ బొందెన్ = ఉప్పొంగెను

తా॥ ఆరాజునకు (ధృతరాష్ట్రునకు) మాయందుఁగల దయచేతనే యీపాటి సుఖమున నున్నాము మాక్షేమమును విచారింపుమని నిన్నుం బనిచినాఁడుగావున నామనస్సు మిక్కిలి సంతసించెను

క॥ అమ్మనుజేశ్వరునకు సే। మమ్మే పుత్రకులు సుఖులె • మనుమలు సమ్మో।
దమ్మునఁబెరిగెదరె నగ। రమ్మున జనులకును సుఖప • రంపర గలదే॥

టీ॥ అమ్మనుజేశ్వరునకున్ = ఆరాజునకు సేమమ్మే = క్షేమమా ? పుత్రకులు = కొడుకులు సుఖులె = సుఖముగానున్నారా? మనుమలు సమ్మోదమ్మునన్ = సంతోషముతో పెరిగెదరే = పెరుగుచున్నారా ? నగరమ్మున జనులకున్ = పట్టణమందలి జనులకు. సుఖపరంపర = సుఖములమెండు కలదే

తా॥ ఆరాజు సౌఖ్యముగా నున్నాఁడా కొడుకులు క్షేమమా ! మనుమలు సంతోషముతోఁ బెరుగుచున్నారా ? పట్టణమందలి జనులందరు నెమ్మదిగానున్నారుగదా !

సీ॥ ద్రోణుండుఁ గృపుఁడును • ద్రోణసుతుండును సుఖమున్నవారెను • శ్లోకుఁ డయిన।
భీష్ముండు గుశలియే • పెద్దతనంబిచ్చి యాతనిఁగౌరవు • లనుసరించి।
మెలఁగుదురే బ్రాహ్మ • ణులకు మన్ననగల్గి యుండునే యేమఱి • నొసఁగినట్టి।
వృత్తులు సెల్లునే • యొత్తారువాడ్రుల వలనఁ బుట్టదుకదా • కేఁలకులందు।

తే॥ బుట్టినప్పుడు గాండీవి ♦ భుజబలంబు। దలఁతురె భీమసేను గ ♦ దావిహార।
మగ్గడింతురెకవలుమ♦ హోగ్రరిపుల।భూములంతంతకొత్తుట♦పొగడబడునె॥

టీ। ద్రోణుండున్ కృపుండును ద్రోణసుతుండును = అశ్వత్థామయు సుఖమున్న వారె = బాగుగ నున్నారా? సుశ్లోకుండైన = మంచికీర్తిగలవాఁడగు భీష్ముండు కుశలియె = క్షేమమా? పెద్దతనంబిచ్చి ఆతనిన్ కౌరవులు అనుసరించి మెలఁగుదురే = ఆశ్రయించి వర్తింతురా? బ్రాహ్మణులకున్ మన్నన గ్రియుండునే = ఆదరణగలదుగదా! ఏము = మేము అర్థిన్ = శ్రద్ధతో ఇచ్చినట్టి వృత్తులు = ఇచ్చినమాన్యక్షేత్రములు చెల్లునే = నడుచుచున్నవా? కెలకులంతున్ రాజ్యముయొక్క పార్శ్వములందు ఒద్దులవలనన్ = విరోధుల మట్టడుంచేత ఒత్తారువు = బాపు పుట్టదుకదా పుట్టినప్పుడు = కలిగినయెడల గాండీవి భుజబలంబున్ = అర్జునుని భుజమునందలి బలమును తలఁతురే = తలంచెదరా? భీమసేనుగదా విహారమున్ = భీముండు గదనుగొని శత్రువుల నుఱుమాడుట ఉగ్గడింతురే = చెప్పుదురా? కవలు = నకుల సహదేవులు మహోగ్రరిపుల భూములు అంతంతకున్ = క్రమ క్రమముగా ఒత్తుట = లోఁబఱచికొనుట పొగడఁబడునె = పొగడఁబడుచున్నదా?

తా॥ ద్రోణాచార్య కృపాచార్యులును, అశ్వత్థామయు సుఖముగనున్నారా? మంచి కీర్తి సంపాదించినవాఁడగు భీష్ముండు క్షేమమా? ఆతనిం బెద్దతనమిచ్చి కౌరవులు గౌరవించుచున్నారా? బ్రాహ్మణులయందు భక్తిగలిగి గౌరవించెదరా? పూర్వము మేము శ్రద్ధాపూర్వముగ బ్రాహ్మణులకిచ్చిన మాన్యక్షేత్రములు వారికే నడుచుచున్నవియా? రాజ్యముయొక్క పొల్లలలో శత్రురాజులు మట్టల్లువేసి బాపు జెయుటలేదుగదా! అట్లుగల్గినచో అర్జునుని బలముదలఁచెదరుగదా భీమసేనుండు గదగొని శత్రువులపైఁబడి చెండాడుట స్మరింతురా? భయంకరులగు శత్రువులమీఁదికి సేన పు కూనలవలె నుఱికి వారిభూములాక్రమించు మన రాజ్యమును పెంపుచేసిన నకులసహదేవులఁగొనియాడుదురా?

మ॥ ఒకనాఁడో తమముందటం బలుమఱున్ ♦ హోరాటమై నేలమై।
త్రికోనఁగాఁ బవరంబుల న్గెలువఁగాఁ ♦ దెల్లంబుగాఁ జూచి పాం।
డుకుమారాలి నుతింపకుండుదురె యా ♦ టోపంబునన్ ఘోషయా।
త్రకు గంధర్వులువచ్చినప్పటి చరి ♦ త్రం బాత్మలం బాయునే॥

టీ॥ ఒకనాఁడో = ఒకదినము విషయమా? తమముందటన్ = తమయెదుటనే పలుమఱున్ హోరాటమైన్ = పోరొనర్చి నేల యెత్తిగొనంగాన్ = భూమింగొనుటయు పవరంబులన్ = యుద్ధములయందు గెలువఁగన్ = జయించుటయు తెల్లంబుగాన్ = స్పష్టముగ చూచి పాండుకుమారాలిన్ = పాండుపుత్రుల సమూహమును నుతింపకుందురె = లక్ష్యముసేయకుండురా? ఆటోపంబున్ = మిక్కలి సన్నాహముతో గంధర్వులు ఘోషయాత్రకువచ్చినప్పటి చరితంబున్ = పశువులనుజూడ నడవికి దుర్యోధనుండు వచ్చినపుడు చేసిన విషయము ఆత్మలంబాయునే = మనస్సులనుండి తొలఁగునా?

తా॥ ఒక్కదినము నడిచిన విషయమా? ఎన్నిమాఱులో మహత్తరముగఁబోరి భూము

లనాక్రమించియుండుటయు, యుద్ధములం గెలుపుకొనుటయు స్పష్టముగాఁ జూచియుండియుఁ బాండుపుత్రుల మనంబునఁ దలంపకుండురా! దుర్యోధనుండు పశువులం జూచుటకై వనమున కు వచ్చియుండినప్పుడు, మిక్కిలి సన్నాహముతోడ నెదురించిన గంధర్వులు దుర్యోధనుం బట్టికొనఁగా నప్పుడు పాండవులు చూపిన దర్పము మఱచి మనస్సు నందించి పోయెనా?

క॥ వినుము మనము మధ్యస్థుల। మని యర్జును నెదిరి సంజ ♦ యా యిటమున్నె।
వ్వనికిని మానముఁ బ్రాణం। బునుఁ దగఁ దక్కించుకొనఁగ ♦ బోలునె చెపుమా॥

టీ॥ సంజయా! మనము మధ్యస్థులమని = మధ్యస్థులుగా నెంచి వినుము అర్జును నెదిరి = అర్జును నెదిరించి ఇటమున్న = ఇంతకుఁ బూర్వము ఎవ్వనికిన్ మానమున్ = గౌరవమును ప్రాణంబును తగన్ దక్కించుకొనఁగాన్ = నిలుపుకొనుటకు బోలునే = సాధ్యమా! చెపుమా!

తా॥ సంజయుఁడా! మనము మధ్యస్థులమని యెంచి నేను జెప్పినది వినుము ఇంతకుమున్నెన్నఁడేని యర్జునునితోఁ బోరి ప్రాణములను దక్కించికొన నెవ్వనికేని సాధ్యమయ్యెనా?

క॥ దుర్యోధనునింటం దగు। కార్యమునకు ఖడ్గమునకుఁ ♦ గలవాఁడై చా।
తుర్యంబు మెఱయఁ గర్ణుని। యార్యత్వము చెల్లుచున్న ♦ యదియే నెమ్మిన్॥

టీ॥ దుర్యోధనునింటన్ = దుర్యోధనుని యింటిలో తగుకార్యమునకున్ = వలయు పనులకును ఖడ్గమునకున్ = యుద్ధము చేయుటకును కలవాఁడై = చాలినవాఁడై చాతుర్యంబు మెఱయన్ = నేర్పును జూపుచుండఁగా కర్ణుని యార్యత్వము = కర్ణుని పెద్దతనము నెమ్మిన్ = సఖ్యముతో చెల్లుచున్న యదియే = సాగుచున్నదా!

తా॥ దుర్యోధనునకుఁ గార్యాలోచనముం జెప్పుటకు మంత్రిగను యుద్ధములం జేయ శూరుఁడుగను దన నేర్పును జూపుచున్న కర్ణుని యొక్క పెద్దతనము దుర్యోధనుని యింట లెస్సగ సాగుచున్నదిగదా!

వ॥ అనినవిని సంజయుండు సవినయంబుగా నిట్లనుఁ గురురాజునొద్ద నవినీతులు నీతిమంతులు, సత్త్వసంపన్నులు దురహంకారులు, మఱియు వివిధప్రకారులై బెరసియుండుదురు వారొకళ్లొకళ్ల మాటలం బోయెడువారు గారు కావున వారినంత యనంబనిలేదు నావిన్నపంబు చిత్తగింపుము

టీ॥ అనినన్ విని సంజయుండు సవినయంబుగాన్ = అడఁకువతోడ ఇట్లనున్ = ఇట్లు పలికెను కురురాజునొద్దన్ = దుర్యోధనుని యింట అవినీతులు = పెద్దలచే శిక్షింపఁబడని వారు నీతిమంతులు = రాజనీతి నెఱింగినవారును సత్త్వసంపన్నులున్ = బలముగలవారు దురహంకారులున్ = పొగరుపోతులుగను మఱియున్ వివిధప్రకారులై = ఇంక ననేకవిధముల బెరసియుండుదురు = చేరియుందురు వారు ఒకళ్లొకళ్ల మాటలం బోయెడువారుగారు = ఒకరు చెప్పినట్లు మఱియొకరు వినుటలేదు కావునన్ వారిన్ అంత యనన్ = అంతగా విచారింప పనిలేదు నావిన్నపంబున్ చిత్తగింపుము

తా॥ అని ధర్మజుండు పలుకఁగా విని సంజయుండు మిక్కిలి యడఁకువతో నిట్లనియెను పెద్దలవలన విద్యాబుద్ధులు నేర్చికొననివారెల్ల దుర్యోధనునికడ రాజనీతి నెఱింగినవారును, శూ

[illegible]

రులు పొగరుపోతులునై వేరియుందురు పెద్దలకరిమాట నాకరువినువారుగారు కావున వారి విషయమంతగా విచారింపనేల! నేనువిన్నవించునది వినుము

క॥ పొందొందగఁ దలఁచితి నీ । విందు శిశిరమైన విమల ♦ హృదయంబున వా।
రందఱకును నేమంబట । ముందర లేకున్న నేఁడు ♦ మొదలుగఁ గలుగున్॥

టీ॥ నీవు ఇందున్ శిశిరమైనవిమల హృదయంబునన్=చల్లనైన మంచిమనస్సుతో పొం దొందఁగన్ = స్నేహముసేయుటకు తలఁచితి = తలంచితివి అటన్ వారందఱకున్ నేమంబు ముందర లేకున్న=పూర్వము లేకుండినను నేఁడు మొదలుగన్ కలుగున్

తా॥ ఇచ్చట నీవుచల్లనై నిర్మలమైన హృదయముతో స్నేహముంగోరి మాటలాడితివి కావున నచ్చటివారికందఱకును క్షేమమింతవఱకు లేకున్నను నేటినుండి కలుగంగలదు

క॥ ధృతరాష్ట్రభూపతికి వృ । ద్ధకతమునఁ జిత్తమొకవి ♦ ధముగామి సుతో।
ద్ధతి మాన్పఁగ నాఁడుమన । స్కృత పిదపంబుట్టి యిపుడు♦ శాంతుండయ్యెన్॥

టీ॥ ధృతరాష్ట్రభూపతికిన్ = ధృతరాష్ట్రునకు వృద్ధతకతమునన్ = ముసలితనము చేత చిత్తమొక విధముకామిన్ = మనస్సేకవిధముననుండకపోవుటచేత నాఁడు=జూద మాడినప్పుడు సుతోద్ధతిమాన్పఁగను = కొడుకుయొక్కమూర్ఖము మానుపఁగ నయ్యెన మన స్కృత = మనస్సునకునెమ్మది పిదపంబుట్టి = పిమ్మటగలిగి ఇపుడు శాంతుండయ్యెన్ = బాగుపడియెను

తా॥ ధృతరాష్ట్రప్రభుండు ముసలితనముచేత మనస్సున నిలకడలేనివాఁడైనందున జూదమాడినపుడు కొడుకులమూర్ఖతను మానుపనేరఁడయ్యెను పిమ్మట బాగుపడి యిప్పుడు నెమ్మదిగా నున్నవాఁడు

గీ॥ ఇట్టిచందంబు లెల్లను♦ నీవు పుణ్య । చిత్తవృత్తిమై నైఁచినఁ ♦ జెల్లివచ్చు।
నీయజాతశత్రుత్వంబు♦నిఖిలలోక । విశ్రుతముగాదె ధర్మప్ర♦ వీణహృదయ॥

టీ॥ ఇట్టిచందంబులెల్లన్ = ఈనడతలన్నియు నీవు పుణ్యచిత్తవృత్తిమైన్ = చల్లని మనోవ్యాపారముచే నైఁచునన్ = ఓర్చితివేని చెల్లివచ్చున్ = అనుకూలించును ధర్మప్రవీణహృదయ = ధర్మమందు నేర్పుగాంచిన హృదయమునుగలవాఁడా! నీయజాతశత్రుత్వంబు = శత్రువులనుగలుగనివాఁడనెడు నీపేరు నిఖిలలోకవిశ్రుతముగాదె = అన్నిలోకములయందును ప్రశస్తికాదా!

తా॥ ధర్మమందు నేర్పువడసిన హృదయముంగలవాఁడా! శత్రువులను గలుగనివాఁడనెడు పేర సమస్తలోకములయందును ప్రశస్తిగాంచినవాఁడా నీచల్లనిమనోవ్యాపారముచేఁ జెనడతలతంతయు నోర్చితివేని యనుకూలము ధర్మజా!

చ॥ జగములనెల్లెడన్ దురిత ♦ సంతమసంబు జయింపఁ గోరి పొ।
ల్పుగఁ బరమేష్ఠినిల్పిన వె ♦ లుంగు మహీసురులట్టివారికిం।
దగవుఘటింప సత్పురుష ♦ దత్తములైచను జీవనంబులెం।
తఁ గుమతులైన మార్తురె ప ♦ దంపడె యాయువు శ్రీయునొల్లరే॥

టీ॥ జగములన్ ఎల్లెడన్ = అంతటను దురితసంతమసంబున్ = పాపమనుచీఁకటి

ని జయింపఁగోరి పొల్పగన్ = బాగుగ పరమేష్ఠి = బ్రహ్మ నిలిపినవెలుంగు = పెట్టిన తేజము మహీసురులు = బ్రాహ్మణులు అట్టివారికిన్ తగవు ఘటింపన్ = లోకమునకు మేలు సేయుఁడని సత్పురుషు దత్తమునకై చను = యోగ్యులచే నియ్యంబడిన జీవనంబులు = మాన్య క్షేత్రములు ఎంత కుమతులైనన్ = ఎంతమూర్ఖులయినను మార్తురే = త్రిప్పుదురా! పదంపడి = పిమ్మటన్ ఆయువున్ = బ్రదుకును శ్రీయున్ ఒల్లరే = ఇష్టపడరా

తా॥ లోకములందంతటను పాపమను చీఁకటిని దొలఁగునట్లుగా బ్రహ్మదేవుండు స్వయముగ సృజియించిన తేజస్సే బ్రాహ్మణులనంబడుదురు అట్టివాఁడు లోకోపకారమును జేయుచుండుటకై వారికి సత్పురుషులచే నీయంబడిన యగ్రహారములు మొదలగునవి యెంతమూర్ఖులైనను మరలఁగొనుదురా పిమ్మటఁ దాము బ్రదికియుండుటకును సంపదనుగలిగియుండుటకును సమ్మతింపరా?

ఉ॥ ఒక్కొకచోఁ గడంగి ప్రతి • యోధులు మార్కొను నప్పుడాత్మలన్।
నెక్కొని మోములంబొడము • నెవ్వగతోడ జనంబు లిట్టియం।
దక్కట భీముఁడైన మన • యర్జునుఁడైనను మాద్రిపుత్రులం।
దొక్కరుఁడైన నీపగఱ • నుక్కడఁగింపరె యందు రెల్లెడన్॥

టీ॥ ఒక్కొకచోన్ కడంగి = పూని ప్రతియోధులు = శత్రులు మార్కొనువేళన్ = ఎదిరించినపుడు ఆత్మలన్ = హృదయములందు నెక్కొని = నిండి మోములం బొడము = ముఖములం గనఁబడు నెవ్వగతోడన్ = నిండుదుఃఖముతోడ ఎల్లెడన్ జనంబు ఇట్టియందున్ = ఈసమయమున అక్కట = అయ్యో భీముఁడైనన్ మనయర్జునుఁడైనను మాద్రిపుత్రులందున్ = నకులసహదేవులలో ఒక్కరుఁడైనన్ ఈపగఱన్ = ఈశత్రులను ఉక్కడఁగింపరె = పోరునణంపరా అందురు

తా॥ ఒక్కొకచోట శత్రు లెదిరించినపుడు మనంబులయందు నిండి ముఖములయం దగుపడుచున్న దీనభావముతో నంతటను జనులు కటకటా! ఇట్టిసమయమున భీముఁడైనను నర్జునుండైనను నకుల సహదేవులలో నొక్కరైనను నిందున్నచో నీశత్రువులను రూపుమాపియుండరా! అందురు

క॥ వారొక యాగ్రహవృత్తిం। గూరిచి ధర్మంబు సేఁత • కుం జాలరు దు।
ర్వార బలులయ్యుఁ బాండుకు।మారులు శాంతాత్ములందురు • మహిజను లెల్లన్॥

టీ॥ వారు దుర్వారబలులయ్యున్ = అడ్డులేని బలముంగలిగియు పాండుకుమారులు ఒకయాగ్రహవృత్తింగూర్చి = కోపముంబూని అధర్మంబు సేఁతకున్ = అన్యాయముగా వర్తింపను చాలరు శాంతాత్ములందురు = సాధుస్వభావముగలవారందురు

తా॥ లోకములోని జనులందఱు, పాండుపుత్రులు సాటిలేని బలముంగలవారయ్యును, ఊరక కోపముంబూని దుష్కార్యములను జేయుటకుఁ జాలినవారుకారు, మిక్కిలి సాధువు లని యెదరు

క॥ నలువురుదమ్ములు భవదా। ప్తులు కృష్ణుఁడు వినుచునుండ • భూవర నీకేఁ।
గొలువునను విన్నవింపం। బలుకులుగల వవధరింపు • పరిపాటిమెయిన్॥

చ॥ అఖిలజనవ్రజంబున జ ♦ యాపజయంబులు రెండునుం దుదిన్।
సుఖములుగాని యీపనిఁ ♦ జొత్తురె యుత్తము లట్లుగాక యా।
నిఖిల సుఖంబులేమిటికి ♦ నీ వని వృద్ధజనంబు బాలురన్।
సఖులను బంధులన్ గురులఁ ♦ జంపితయేని దయాపయోనిధీ॥

టీ॥ జయాపజయంబులు రెండునున్ = జయించుటయు నోడుటయు నను రెండును అఖిలజనవ్రజంబునన్ = సమస్తజనులకును నెప్పుడును కలుగును తుదిన్ = కడపట సుఖములుగాని = సుఖములు చేయని ఈపనికిన్ ఉత్తములు చొత్తురె = పూనుదురా! అట్లుగాక నీవు అనిన్ = యుద్ధమున వృద్ధజనంబున్ = ముసలివాండ్రను బాలురన్ సఖులను = స్నేహితులను బంధులన్ గురులన్ = ఆచార్యులను చంపితయేని = చంపినయెడల నిఖిలసుఖంబులున్ = సమస్తసుఖములును ఏమిటికిన్ దయాపయోనిధీ = దయకు సముద్రుని వంటి వాఁడా!

తా॥ సమస్తజనములకు జచ్చినపిమ్మట నే జయాపజయములు రెండును గలుగుచున్నవి కడపట సుఖమునియ్యనిదగు నిట్టిపనికి బుద్ధిమంతులగువారు ప్రవేశింపరు అంతియగాక నీవు యుద్ధమునఁ బెద్దవాండ్రను బాలురను స్నేహితులను జుట్టములను గురువులను జంపితివేని పిమ్మట సమస్తసుఖముల నెట్లనుభవింతువు దయాళుఁడా!

ఉ॥ పెట్టనికోట నీకు హరి ♦ భీముఁడు నర్జునుఁడున్ రణంబునం।
దొట్టినమంట లాకొలఁది ♦ యోధులె సాత్యకియు న్విరాటుఁడుం।
జుట్టపుమేర యుగ్రరణ ♦ శోభితుఁ డీద్రుపదుండు నిన్ను ని।
ట్టట్టనవచ్చునే సురల ♦ కైనను నొల్లవుగాక చివ్వకున్॥

వ॥ మఱియు నక్కడ

టీ॥ రణమునన్ = యుద్ధమున హరి = శ్రీకృష్ణుఁడు పెట్టనికోట = కట్టకయే కలిగిన కోటవంటివాఁడు భీముఁడున్ అర్జునుఁడున్ తొట్టినమంటలు = అనుసరించియున్నమంటలవంటివారు సాత్యకియున్ విరాటుఁడున్ ఆకొలఁదియోధులె = అంతటిశూరులే యగుదురు ఉగ్రరణశోభితుఁడు = భయంకరమగు యుద్ధముచే నొప్పినవాఁడు ఈద్రుపదుండు చుట్టపుమేర = బంధువేయగువాఁడు చివ్వకున్ = కలహమునకు ఒల్లవుగాక = పూనవుకాని నిన్నున్ ఇట్టట్టనన్ = ఏమియు నియ్యంజేయ సురలకైనను = దేవతలకనియు వచ్చునే = సాధ్యమా!

తా॥ నీకు శ్రీకృష్ణమూర్తి ప్రయాసపడి కట్టంబడకయె లభించిన కోటవంటివాఁడు భీమార్జునులు పొదుగువారిని జేరనీయక వెంటనున్న మంటలవంటివారు సాత్యకియు విరాటరాజునుంగూడ నంతటి మొనగాండ్రే యగుదురు భయంకరములగు యుద్ధములందుఁ బేరొందిన ద్రుపదమహారాజు త్రోయరాని బంధువు అట్లుండియు నీవే యుద్ధమునకుఁ బూనవుగాని దేవతలకైనను నిన్నుంగదల్ప సాధ్యమా!

ఉ॥ ద్రోణుఁడు భీష్ముఁడుం గృపుఁడు ♦ ద్రోణసుతుండును గర్ణశల్యులుం।
బ్రాణము లాసుయోధనుని ♦ పాలివయండ్రు నిజానుజన్ములు।

క్షీణపరాక్రముల్ సుతుల • జేయుమి బాహ్లిక సోమదత్తులా।
స్థాణునకైన నోడరు వ • శంబె జయింపఁగ వారి నేరికిన్॥

టీ॥ ద్రోణుఁడున్ భీష్ముఁడున్ కృపుఁడున్ ద్రోణసుతుండును = అశ్వత్థామయు కర్ణశల్యులున్ = కర్ణుడును శల్యుఁడును ప్రాణములు ఆసుయోధనుని పాలివయం ద్రుం = ఆదుర్యోధనునిపై యుంచెదరు నిజానుజన్ములు = తనతమ్ములు అక్షీణపరాక్రముల్ = కొంచెపడని దర్పముంగలవారు సుతులు = కొడుకులు అజేయులు = జయింపందరముగానివారు బాహ్లికసోమదత్తులు = అనుకారవివృద్ధులు స్థాణునకైనన్ = రుద్రునకేనియు ఓడరు = వెఱవరు వారిన్ జయింపఁగన్ ఏరికిన్ వశంబె = సాధ్యమా

తా॥ ద్రోణభీష్మకృపాశ్వత్థామలును, కర్ణుడును శల్యుఁడును దమప్రాణములను దుర్యోధనునకై విడువఁదలంచి యున్నవారు అతనితమ్ములును దండియగు శూరులు కొడుకులును సామాన్యులుగారు వృద్ధులగు బాహ్లిక సోమదత్తులను జయింప రుద్రునకేనియుఁ దరముగాదు ఇట్టి పక్షబలముంగలిగియున్న కౌరవులను గెలువ నెవ్వారికి సులభము?

గీ॥ అధిప యిట్టిమికు • నన్యోన్య కలహంబు। నాకుఁజూడమేల • నంగరాదు।
రెండుపక్షములకుఁ • బ్రియముహితంబును। నాత్మఁగోరువారి • నడిగిచూడు॥

వ॥ అనిపలికిన సూతనందనుండు కొలువుఁగలయం గనుంగొని

టీ॥ అధిప = రాజా ఇట్టిమికున్ = ఇట్టిబలవంతులగు మీయుభయులకు అన్యోన్యకలహంబు = పరస్పరవిరోధము నాకు చూడన్ మేలనంగరాదు = మేలనితోఁచదు రెండుపక్షములకున్ ప్రియమున్ = ఇష్టమును హితంబును = అనుకూలతను ఆత్మన్ = హృదయమున కోరువారిన్ = కోరుచుండువారిని అడిగిచూడు

తా॥ మీరుఁ జెప్పబడినట్లు బలవంతులైన మీరెండుతెగలవారును గలహించుట మేలుసేయునని నేనుదలంపను రెండుపక్షములవారికి నిష్టమును, అనుకూలతయుఁ గోరువారిని నీవె యడిగి చూడుము అనిపలికి సంజయుండు కొలువునెల్లనుబాగుగఁగాంచి

మ॥ మ్రొక్కెడు వాసుదేవునకు • మోడ్చెదఁజేతులు సవ్యసాచికిం।
దక్కటి మిత్ర బాంధవ హి • త ప్రియ మంత్రి వయస్యకోటికిం।
మ్రొక్కుచు విన్నవించెద స • హాయులు దక్క యనుజ్ఞచేయుఁడీ।
యిక్కరుణాకరుం శరణ • మేనిదె వేఁడెదఁ గ్రోధశాంతికిన్॥

టీ॥ వాసుదేవునకున్ = శ్రీకృష్ణునకు మ్రొక్కెదన్ సవ్యసాచికిన్ = అర్జునునకును మోడ్చెదఁ జేతులు = చేతులుమోడ్చి మ్రొక్కెదను తక్కటి = మిగిలిన మిత్రబాంధవహితప్రియమంత్రివయస్యకోటికిన్ = స్నేహితులు చుట్టములు ఆప్తులు మంత్రులు మొదలగువారికిని మ్రొక్కుచు విన్నవించెదన్ = చింతిల్లుచు మనవిసేసెదను అసహాయులు దక్క = విరోధములుమాని అనుజ్ఞసేయుఁడీ = అనుమతియిత్తురుగాక క్రోధశాంతికిన్ = కోపముదీఱుటకై ఇక్కరుణాకరున్ = ఈదయాళుని ఏను ఇదె శరణమువేఁడెదన్ = ప్రార్థించుచున్నాఁడను

తా॥ శ్రీకృష్ణునకు మ్రొక్కుచున్నాఁడను, అర్జునునకుఁ జేతులుమోడ్చెదను మిత్రులు చుట్టములు హితముగోరువారు మంత్రులు మొదలగువారికెల్ల నడఁకువతో మనవిచేసికొనెదను

మీరందఱును మనంబుల విరోధముడిగి హితము చెప్పవలయును కోపముమానుమని దయాళుం డగు నీధర్మజుని నేను ప్రార్థించుచున్నాఁడను

వ॥ అనుచుం బ్రణామపూర్వకంబుగాఁ బాండవాగ్రజు వదనంబునం జూడ్కి నిలి పి దేవా యుపశమించుటలెస్స యిమ్మెయికిం గురుపితామహుండును సంతసిల్లు నా తనికనుమతంబైన తెఱంగు సర్వలోకసమ్మతంబగు విధంబనిన విని ధర్మనందనుండు సంజయునకిట్లనియె

టీ॥ అనుచున్ = ప్రణామ పూర్వకంబుగాన్ = మ్రొక్కుచు పాండవాగ్రజు వదనంబునన్ = ధర్మజునిమోము చూడ్కి నిలిపి = చూపు నిలిపి దేవా ఉపశమించుట = చల్లఁబడుట లెస్స = బాగు ఇమ్మెయికిన్ = ఇట్లు సేయుటచే కురుపితామహుండును = భీష్ముండును సంతసిల్లున్ = సంతోషించును ఆతనికనుమతంబైన తెఱంగు = ఆతని కిష్టమగు విధము సర్వలోక సమ్మతంబగు విధంబు = లోకములకెల్ల నిష్టమైన విధము అనినన్ విని ధర్మనందనుండు = ధర్మరాజు సంజయున కిట్లనియెన్

తా॥ అని పలుకుచు మ్రొక్కుచున్నవాఁడై ధర్మజుని మోముం జూచి, దేవా! కోపము డిగి చల్లఁబడుము ఇటుసేయుటవలని భీష్ముండు మిక్కిలి సంతోషించును భీష్ముండు సంతో షించుట లోకమంతయు సంతోషించుటతోఁ దుల్యము అనఁగా విని ధర్మజుండు సంజయున కి ట్లనియెను.

ఉ॥ నెయ్యముదప్పనొండొకటి ♦ చెవిసోఁకెనె నాదుపల్కులం।
దియ్యెడ సంజయా యనికి ♦ నిమ్మెయి నుల్కెదు మాకు వారితోఁ।
గయ్యముదక్కమనికి తగు ♦ కార్యము గాదొకొ పోరితంబు లే।
కయ్యెడు సద్ధనప్రాప్తి నెడఁ ♦ గైనను నొల్లక యొండుసేయునే॥

టీ॥ సంజయా! ఇప్పుడు నాకపల్కులన్ = నామాటలయందు నెయ్యముదప్పనొండొకటి = స్నేహముగాక మఱిద్దియేనియు నీచెవిసోఁకెనే = నీవు వింటివా? అనికిన్ యుద్ధమునకై ఇమ్మెయిన్ = ఇంతగా ఉల్కెదు = భయపడెదవు వారితోన్ కయ్యముదక్కన్ = కలహమును మాని మనికి = జీవించుట మాకున్ తగు కార్యము కాదొకొ = తగినకార్యము కాదా? ఎడఁగైనను = శత్రువాఁడైనను పోరితంబులేకయ్యెడు సద్ధనప్రాప్తిన్ = కలతలేక కలిగెడు ధనప్రాప్తిని ఒల్లక = ఇష్టపడక ఒండుసేయునే = వేఱువిధము గ వర్తించునా?

తా॥ ఓసంజయా! ఇప్పుడు నేనాడినమాటలలో స్నేహముతప్ప మఱెద్దియేనియు నీవు వింటివా? యుద్ధమును దలఁచితలఁచి యిట్లేల భీతిల్లెదవు వారితోఁ బోరాటములేక యొద్దిక గా జీవించుట మాకుఁ దగదా? శత్రువాఁడైనను జగడములేకయె కలిగెడు ధనలాభమునుమాని వేఱు విధముగఁ జేయఁ దలంచునా?

క॥ జనులకు నెల్లను బథ్యము । లనఁగా ధర్మానుగతము♦లనఁ గాఁబొగడం।
జనుపనులుసేయు భీమా । ర్జునులే దుష్కర్మమునకు ♦ రోయనివారల్॥

టీ॥ జనులకునెల్లన స్పృహణీయంబుగాఁ = ఇష్టములైనవగుచుండఁగా ధర్మానుగతములనంగాఁ = న్యాయమార్గమునననుసరించి యుండఁగా పొగడఁజనుపనులు = పొగడఁదగినకార్యములు చేయుభీమార్జునులే = చేయుటకు భీముఁడు నర్జునుఁడునా? యపకార్యమునకుఁ = పాపకార్యమునకు బోయినవారలే = అపహ్యాపడనివారు

తా॥ జనులెల్ల నిష్టమైనవియు, ధర్మశాస్త్రసమ్మతములైనవియు నగు కార్యములను జేయు భీమార్జునులు పాపకార్యములను జేయునట్టియపఁగనివారా?

క॥ మదిసుఖముగోరి దుఃఖం । బొందవలగల కార్యములకు ♦ నుత్సాహము సే।
యుదు రొప్పని తృష్ణంబడి । చదురేమియు లేనియట్టి ♦ జను లాతురులై॥

టీ॥ ఒప్పనితృష్ణంబడి = అనిమిత్తమగు దగలొలసి చదురేమియు లేని యట్టి జనులు = నేర్పుపాటించనటువంటి జనులు ఆతురులై = బాధింపఁబడినవారై మదిఁ సుఖముగోరి దుఃఖంబొందవలగల కార్యములకుఁ = దుఃఖముగలుగంగలపనులకు ఉత్సాహము సేయుదురు = పూనుదురు

తా॥ పేరాసచే బీడింపబడినవారై నేర్పులేనివారగు జనులుమాత్రము సుఖము నపేక్షించినవారై, దుఃఖము సంభవింపందగు కార్యములఁ జేయుదురు

గీ॥ యోగ్యవృత్తి దగిలి ♦ యుచితంబు కోలందిమై।
నడుచుచుండువారు ♦ బెడదములకు।
నంతసొత్తు రెట్లు ♦ సంతాపకారుల।
కాక పెనుకువ సు ♦ ఖంబు లగునె॥

వ॥ భోగంబులు వలదాయని తలంతురేని

టీ॥ యోగ్యవృత్తి దగిలి = న్యాయమగునాచారముగలిగి ఉచితంబుకోలందిమైఁ = తగినంతమేరకు నడుచుచుండువారు బెడదములకుఁ = ఉపద్రవమగుపనులకు అంతసొత్తురెట్లు = త్వరపడుదురా పెనుకువ = జడము సంతాపకారుల కాక = దుఃఖమును గలిగించునవికాక సుఖంబులగునె = మేలుసేయునా?

తా॥ న్యాయమగు నాచారముగలిగి క్రమముతప్పక నడచుచుండువా రుపద్రవమును గలిగించుపనులకుఁ బూనుదురా? కష్టములు దుఃఖములు గలిగించునవికాక మేలుచేయునా? భోగము లనుభవింప నక్కఱలేదా యని తలంచుచుండిన

గీ॥ వస్త్రమాల్యాను లేపనా ♦ వసరములను।
జతురతూర్యత్రయంబుల ♦ సమయములను।
నేను వెలిగాఁగ మాతండ్రి ♦ యిచ్చు నెట్లు।
పుత్రులన పట్టి మమ్మేల ♦ పోవదొబ్బు॥

టీ॥ వస్త్రమాల్యాను లేపనావసరములను = వస్త్రములుపుష్పములు మేనిపూతలు మొదలగునవి ధరించుసమయములయందును చతురతూర్యత్రయంబుల సమయములను = నేర్పుతోడ మూఁడుకాలములయందును వాద్యము మ్రోగునపుడును మాతండ్రి = ధృతరాష్ట్రుఁడు ఏ

ము వెలిగాంగగాన్ = మేము లేగనే పుత్రులగపట్ట = పుత్రులనే వేరుచేసి ఇచ్చుచెట్లు = ఇచ్చునా? మమ్ముగాన్ ఏం పోవద్రోచుగాన్ = వెడలద్రోలును

తా॥ వస్త్రములు భూషణము పుష్పము గంధపుపూతలు ధరించునపుడును మంగళకరమగు వాద్యములు మ్రోగు వేళలను మ్రోగునపుడును మా అంద్రియగు ధృతరాష్ట్రుడు మమ్ముపేక్షించి పుత్రులకుమాత్రమె యమర్చిపెట్టునా? మమ్ముదేశముపై విడిచిపెట్టునా?

వ॥ ఐనను నొకమాటచెప్పెద సమచిత్తుండవై వినుమని యిట్లనియె

టీ॥ అయినను ఒకమాటచెప్పెదన్ సమచిత్తుండవై = ఉభయులయందును సమబుద్ధిగలిగి వినుమని ఇట్లనియెన్

తా॥ అట్లుతండుసేసినను నేనొకమాటచెప్పెదను మాయుభయులయందును సమబుద్ధిగలిగి వినుమని యిట్లనియెను

క॥ తానైన నపుడు వక్రుం। డై నీతిపథంబు విడచె • నక్కట పతి మ।
మ్మైనను జక్కని తెరువున। బూనినడువుండనుచుని పుడు • బుద్ధులు సెప్పెన్॥

టీ॥ పతి = రాజు తానైనన్ = తానుగూడ వక్రుండై = తప్పుత్రోవంబడి నీతిపథంబున్ = న్యాయమార్గమును విడిచెన్ అక్కట = అయ్యయో! ఇపుడు మమ్మైనన్ పూని చక్కనితెరువునన్ = మంచిమార్గమున నడువుడనుచున్ = నడువుండని బుద్ధులుసెప్పెన్

తా॥ దుర్యోధనాదులు మూర్ఖులై మమ్మవమానపరచునప్పుడు ధృతరాష్ట్రుండు దానైన నడ్డపడక వారి తప్పుమార్గమునే యాశ్రయించెనుగదా! ఇప్పుడు మమ్ము మాత్రము సరియగు త్రోవన నడువుమని బుద్ధులుచెప్పుచున్నాడు

క॥ ఎదిరిం దమయట్టులకా। మదిదలంచి చెడబాసగు గాక • మాకుంగుడుమిం।
డిడుమిరు వ్రక్క గొనుచుని। కమిడుచుచిని మనసుపొంగు • చక్కంబగునే॥

వ॥ అనిచూపిచెప్పె వెండయు

టీ॥ ఎదిరిన్ = ఎదుటివారిని [illegible] మది తలంచిన్ పొసగుగాక = [illegible] ఇదె వ్రక్కన్ = [illegible] మనసుపొంగు = మనస్సు [illegible] చక్కంబు = [illegible]

తా॥ ఎదుటివారిని [illegible] మాకు నిండుకుడుము చ్చి మీరు [illegible] చెప్పెదరు [illegible] సఖ్యము కాదునా? అని పొడిచిపలికె మమ్మట

ఉ॥ సంపద దక్కియుండిగ న • శక్తులనం జను మమ్ము బిల్చి పూ।
జింప నతండు బెలె పతి• సెప్పెడువారలబుద్ధి నాడమ।
న్నింపడె యింక నేలయగు • నీ వడెయాసలవచ్చి రిత్త గా।
రింపకు మాను మాతనిచ • రిత్రము నీకును మాకు వింతయే॥

టీ॥ సంపదదక్కియుండఁగన్ = భాగ్యము లేకయున్నపుడు అశక్తులనంజను = శక్తిహీనుల మనుటకుందగిన మమ్మున్ పిల్చి పూజింపన్ = ఆదరించుటకు అతండు జేలె = చెట్టివాఁడా? పతి = రాజు చెప్పెడువారల యుద్దిన్ = దగ్గరనుండి యెవరెవరేమి చెప్పినను నాఁడు = జూదమప్పుడు మన్నింపడె = వినలేదా? ఇంకన్ ఏలయగున్ = అతండెట్లు మన్నింపును నీవు ఆయాసకున్ = వ్యర్థముగు దారికి వచ్చి రిత్తగా రింపకు = వ్యర్థముగా వినుపకు ఆ నిపరిత్రమున్ = ఆ యుపాయాంతమునకు నీకును మాకున్ వింతయే = క్రొత్తపయమా?

తా॥ సంపద లేనప్పుడు బెత్తెపుచేత యుద్ధములేని చెప్పండియున్న మమ్ముఁ బిలిపించియేని గౌరవించుట కా రాజు చెట్టివాఁడుగాఁడు జూదమాడినపుడు తనవెంటనుండి యెవరెవరేమేమి చెప్పినను వినినవాఁడుగాఁడా? ఇప్పుడు మార్గమునకు వచ్చునా! ఒద్దికయగునని నీవు వ్యర్థమగు దారిని వచ్చితివి సంజయా! వ్యర్థముగ మమ్మేల బీడించెదవు ఆ రాజు యొక్క స్వభావము నీకును మాకును క్రొత్తది గాదుగదా!

క॥ తగుమాటలాంబికేయుం । డగునని కైకొనునె యెన్నఁ ♦ డైనను గొడుకు ।
న్నగఁటిమి గలఁడని యెడునమ్మిక జూచుచునుండు విషము మ్రింగినయేనిన్॥

టీ॥ ఆంబికేయుఁడు = ధృతరాష్ట్రుండు ఎన్నఁడైనను తగుమాటలు = మంచిమాటలు అగునని మంచిదని కైకొనునె = అంగీకరించునా! కొడుకున్ మగఁటిమిగలఁడని యెడు నమ్మికన్ = నమ్మికతో విషము మ్రింగినను చూచుచుండున్

తా॥ ధృతరాష్ట్రుండు భీష్ముఁడు మొదలగు పెద్దలు చెప్పెడు మంచిమాటల నెన్నఁడైనను గ్రహించెనా? తనకొడుకు మొనగాఁడని నమ్మికతో వాఁడు విషమును మ్రింగినను జెటురాదని యూరక చూచుచుండును

క॥ జూదపుసిరి యాపద గాదని విదురుండు సెప్పఁ ♦ గానప్పుడు క ।
ర్ణాదుల పలుకులు విని పతి । యాదరణము సేయకున్న ♦ నంతన లేఁడున్॥

టీ॥ జూదపుసిరి = జూదమువలన గలుగు సంపద ఆపద గాదని = కీడుగూడదని విదురుండు సెప్పఁగాన్ = విదురుఁడు సెప్పుచుండగ అప్పుడు పతి = రాజు కర్ణాదుల పలుకులు విని = కర్ణుఁడు మొదలగువారి మాటలు విని ఆదరణము సేయకున్నన్ = గౌరవింపకుండిన చో అంతన లేఁడున్ = అప్పుడె విరోధము పుట్టియుండదుగా

తా॥ జూదమాడి సంపాదించు ద్రవ్యము యోగ్యముగాదని బుద్ధిమంతుఁడగు విదురుఁడు సెప్పుచున్నను ధృతరాష్ట్రుఁడు కర్ణుడు మొదలగువారి మాటలను విని యంగీకరించెనుగదా! అట్లు సేయకున్నచో విరోధమె పుట్టియుండదు

క॥ ధృతరాష్ట్రుం డిటమీఁదను । సుతులును శకునియును సూత ♦ సూనుండును నే ।
గతి నడిపించిరి వారల । మతము యనుష్ఠించుగాక ♦ మరలంబడునే॥

టీ॥ ధృతరాష్ట్రుండు ఇటమీఁదను సుతులును = కొడుకులును శకునియును సూతసూనుండును = కర్ణుఁడును ఏగతి నడిపించిరి ఎట్లునడుపుదురో వారలమతము = వారి యిష్టముచొప్పుననే అనుష్ఠించుఁగాక = చేయునుగాని మరలంబడునే = విరోధించునా?

తా॥ ఇఁకమీఁదనైనను ధృతరాష్ట్రుఁడు కొడుకులును శకునియుఁ గర్ణుఁడును చెప్పిన మాటలువిని యట్లే చేయనుగాని స్వతంత్రుఁడై యుక్తాయుక్తములు యోచించునా? కల్ల!

క॥ కార్యము తెలియఁగొట్టిది నీ। వార్యచరి తమునకుఁ జొచ్చి • యీడెదు నికా।
దుర్యోధనునవి నయ మని। వార్య౦ ౦ ౦ వె ఱుంగరామి • వలనో వెడఁగో॥

టీ॥ కార్యము తెలి కు = కార్యము ... ఇట్టిది నీవు ఆర్య చరితమునకుఁ = యోగ్యులుపోయెడు మార్గమననుసరించి ఆడెదు = పల్కెదవు నీకుఁ ఆ దుర్యోధనునవి నయము = ఆ దుర్యోధనుని యొక్క పోరుపోటుఁ నయము అ వార్యంబని = తొలఁగింపరాని దని ఎఱుఁగరామిచేతనో = తెలియరాకపోవుటచేతనో వెడఁగ = వెఱ్ఱితనమో!

తా॥ కార్యము యొక్క స్థితి యిట్టిది నీవు యోగ్యులవారు వర్తించు విధము ననుస రించి న్యాయముగా మాటలాడుచున్నావు దుర్యోధను పోరుపాటుఁ నయము తొలఁగిం ప నశక్యమని తెలియ పోవుటచేతనో, వెఱ్ఱితనమో నట్లు చెప్పెదవు

క॥ చక్రధరు లెక్కగొనఁడు ప। రాక్రమనిధి యర్జునునకు • రాధేయ భుజా।
విక్రమ మెదురుగఁ గొని వి। ర్వక్రమఁ జేసికొనువాఁడు • రాజ్యం బెల్లన్॥

టీ॥ వాఁడు చక్రధరుని = శ్రీకృష్ణుని ... లెక్క గొనఁడు = లక్ష్యముగాఁ గొనక పరాక్రమనిధి = దిక్పమునకు నెలవగు అర్జునునకు రాధేయభుజావిక్రమ మెదురుగన్ = కర్ణుని యొక్క భుజబలము ... రాజ్యంబెల్ల ... లోపము లేకుండ ...

తా॥ ఆ దుర్యోధనుఁడు శ్రీకృష్ణుని ... పరాక్రమ ... ... నాతనితో సాటి యె

వ॥ అనపలికి వె ... లికి వాఁడు ... పలికె

శా॥ చాపాచార్యుఁడు భీష్ముఁడుం గృపుఁడు న • శ్వత్థామయుఁ గర్ణుఁడున్।
మాపద్రేష్ఠుడు వారు నన్నెఱుఁగరే • యుద్ధంబులం దెల్లరా।
శాపాశంబులుచుట్టి లావెఱుఁగమిం • జావెడి మార్కొందు రిం।
తే పోతమ్ముఁ గపిధ్వజప్రభలయం • ధీభూతులం జేయవె॥

టీ॥ చాపాచార్యుఁడు = ద్రోణుఁడును భీష్ముఁడున్ కృపుఁడున్ అశ్వత్థామ యున్ కర్ణుఁడున్ మాపద్రేష్ఠుఁడున్ = రాజోత్తముఁడును వారు = తాము యుద్ధంబు లు = యుద్ధములు మున్నెఱుఁగరె = పూర్వమెఱుంగరా? ... నిలువనేరక పరువెత్త లేదా? ఆశాపాశంబులుచుట్టి = ఆశచేఁ బిడింపఁబడినవారై లావెఱుఁగమిన్ = ఎలాటి బలము లు తెలియకపోవుటచే చావెడి = చచ్చుటకు సిద్ధపడియే మార్కొందురు = ఎదిరింతురు ఇంతేపో = ఈపాటియేసుమా! తమ్ముఁ కపిధ్వజప్రభల = హనుమంతునిం గల యర్జునుని టెక్కెముయొక్క తళతళలే అంధీభూతులంజేయవే = గ్రుడ్డివారింజేయవా?

తా॥ ద్రోణభీష్మకృపాచార్యాశ్వత్థామకర్ణులను రాజోత్తముఁడగు దుర్యోధనుఁడును మనయర్జునుని యుద్ధమునను యెన్నెలుంగరా? నిలువనేరక పరుగెత్తలేదా? రాజ్యమందలి యాశచేదుర్యోధనుఁడును వానిమిత్రులును, కౌంతేయులైనవారినాశించియుండుటచే ద్రోణాదులును దమయొక్కయు నెదిరియొక్కయు బలాబలములనెఱుంగక వచ్చుటకేనియు సిద్ధపడి యర్జునునెదిరింతురుగాని వారిరథమందలి (వానరమండునిగల) కపికేతువుకాంతులు వారనందఱను గ్రుడ్డివారినిజేయలేదా?

క॥ మును మమ్ముఁబోగడి పదపడి। యని వారలగెలుచుటరిది • యనిపొత్తుగఁజె। ప్పినమాటకు నేవొడఁబడ। విను సంజయ పక్షపాత • వృత్తి విడువుమీ॥

టీ॥ మును = ముంగ. మమ్ము పొగడి పదపడి = పిమ్మట. అనిన్ = యుద్ధమున. వారలన్ గెలుచుట అందియని = అసాధ్యమని. పొత్తు ఁజెప్పినమాటకున్ = సమముఁజెప్పినందుకు. నేను ఒడఁబడన్ = సమ్మతింపను. ఓను సంజయ! పక్షపాతవృత్తిన్ = ప్రక్కవాఁడవుగానుండుట. విడువుమీ!

తా॥ ముందు మాబలమునుబొగడి పిమ్మట వారిగెలుపునియాడి, వారినిగెలుచుట మీకసాధ్యమని పొదువుగాఁజెప్పితివి. ఆమాటకునేను సమ్మతింపను సంజయా! నీవుపక్షపాతపు మాటలాడకుము.

స్రగ్ధర॥ గాండీవజ్యారవం బు • త్కటమయి చెలువం • గ్రమ్మినన్ భీమబాహా।
దండం బేపారి శుంభ • ద్గద జడియుచు రౌ • ద్రంబుగాఁ దోఁచినన్ వే।
దండద్వంద్వంబు మాడ్కిం • దఱిమి కవలు మా • ద్యద్గతిం దాఁకినం జా।
కుండంబోకుండఁ గౌర • వ్యులకు వశమె బి • ట్టుల్కి మూర్ఛిల్ల కుండన్॥

వ॥ కావున

టీ॥ గాండీవజ్యారవంబు = గాండీవము వింటినారియొక్క ధ్వని. ఉత్కటమయి = మిక్కుటమై. చెలువన్ = బిగ్గరగా. క్రమ్మినన్ = వ్యాపించఁగా. భీమబాహాదండంబు = భీమునియొక్క భుజమనుదండము. ఏపారి = విజృంభించి. శుంభద్గదన్ = ప్రకాశించుగదచే. జడియుచు = భయపెట్టుచు. రౌద్రంబుగాఁదోఁచినన్ = రౌద్రరసముపుట్టునట్లు కనఁబడఁగా. వేదండద్వంద్వంబుమాడ్కిన్ = ఏనుఁగుజంటవలె. తఱిమి = పైకొని. కవలు = నకులసహదేవులు. మాద్యద్గతిన్ = లక్ష్యముసేయక. తాఁకినన్ = పైఁబడఁగా. చాకుండన్ = చావకుండుటకును. పోకుండన్ = యుద్ధభూమిని విడిచి పరుగెత్తకుండుటకును. బిట్టుల్కి = మిక్కిలిభయపడి. మూర్ఛిల్లకుండన్ = మూర్ఛపొందకుండుటకును. కౌరవ్యులకున్ వశమె = శక్యమా!

తా॥ అర్జునుని చేతియందలి గాండీవమనువింటినారియొక్క గంభీరమగు ధ్వనులు దట్టమై చెవులుపట్టునట్లు వ్యాపించునపుడును, భీమసేనునియొక్క భుజమనుదండము విచ్చలవిడిగా గదను గొని నురుమాడుచు రౌద్రరసముఁగ్రక్కుచు నగుపడినపుడును, మదించినయేనుఁగుజంటవలె నకులసహదేవులలక్ష్యముగా మీఁదికురికినపుడును చావకుండుటకును, యుద్ధరంగమును వదలి పరుగెత్తకుండుటకును, జడిసి మూర్ఛపోకుండుటకును, కౌరవులకు సాధ్యమా! కాదు గావున

[illegible]

చ॥ రణముల వారలం గెలువ • రాదను పల్కు లటుండనిమ్ము స।
ద్గుణుఁడవు నీవు వచ్చితి ప్ర • కోప శమంబుగఁ బల్కి తింక సై।
రణ తగఁ జేయువారము ప • రాభవ మొందియు మున్ను వారి దు।
ర్గుణములు సైఁచు టీవు నొక • కొంత యెఱుంగుదు వింత యేటికిన్॥

టీ। రణములన్ = యుద్ధములందు వారలన్ గెలువరాదను పల్కు అటుండనిమ్ము సద్గుణుఁడవు నీవు = బుద్ధిమంతుఁడవగు నీవు వచ్చితి = వచ్చితివి ప్రకోపశమంబుగన్ = కోపము దీఱునట్లు పల్కితి = మాటలాడితివి ఇంకన్ సైరణ తగఁ జేయువారము = కోపము డిగియుందుము మున్ను పరాభవమొంది యు = అవమానపడియు వారి దుర్గుణములు సైఁచుట = వారి దుష్టగుణములను సహించుట ఈవున్ = నీవు కూడ ఒకకొంత యెఱుంగుదువు = కొంత యెఱింగియున్నావు ఇంత యేటికిన్

తా॥ యుద్ధమునం గౌరవుల గెలువ సాధ్యము గాదను మాటను విడువుము బుద్ధిమంతుఁడవగు నీవు వచ్చి మా కోపము తీఱునట్లు మాటాడితివి గావున నిటమీఁద నోర్చియుందుము మున్ను వారిచే నవమానపడియుండియు వారి దౌర్జన్యము మేము నోర్చియుండుట నీవు కూడ నెఱింగియున్నావుగదా? అది మాత్రము గాదు

ఉ॥ ఇంకను నట్లగా తలఁపు • మేమొక కీడునకుం దొడంగ మా।
శంకలు దక్కుమయ్య కుని • చారము గల్గిన యేని బాంధవం।
బంకుర మెత్త మావలన • నక్కటికం బొలయంగ మమ్ము నే।
వంకకుఁ బోవనీక గరు • వంబు జగంబు ప్రశంస సేయఁగన్॥

టీ॥ ఇంకను అట్లకాన్ = అటువలెనే తలఁపుము ఏము ఒకకీడునకున్ తొడంగము = పూనము ఆశంకలు దక్కుము = అసందేహములు విడువుము అయ్యకున్ = తండ్రియగు ధృతరాష్ట్రునకు విచారము గల్గిన యేనిన్ = చింతగలిగియున్న యెడల బాంధవం బంకురమెత్తన్ = చుట్టఱికము వృద్ధియగునట్లును మావలనన్ = మాయందు అక్కటికం బొలయంగన్ = దయపుట్టునట్లును మమ్మున్ ఏవంకకుఁ బోవనీక = ఏయితర మార్గములయందును ప్రవేశింపనీయక గరువంబు = పౌరుషము జగంబు ప్రశంస సేయఁగన్ = లోకము పొగడునట్లు

తా। ఇంక నట్లే యోర్చియుండుమని తలంపుము! అపకార మేమాత్రమును జేయుటకుఁ బూనము ఆవిషయమై నీవు సంశయింప నక్కఱలేదు అట్టి చింత మాయయ్య యొక్క మనస్సున నుండిన యెడల, చుట్టఱికము హెచ్చగునట్లును, మాపైదయ మెండగునట్లును, మమ్ము మఱియితర మార్గములయందు వర్తింపనీయకుండునట్లును లోకమంతయుఁ బెంపును గొనియాడునట్లును

క॥ రండని పిలువఁబనిచి పా। లిండని కొడుకులకుఁ జెప్పి • యింద్రప్రస్థం।
బొండెను వేఱొక పట్టణ। మొండెను మాకిచ్చి యనుచు • టుచితము గాదే॥

టీ। రండని పిలువఁబనిచి = పిలువనంపి పాలిండని = పాండవుల భాగమొసంగుఁడని కొడుకులకుఁ జెప్పి ఇంద్రప్రస్థంబొండెను = ఇంద్రప్రస్థమను పురమేని వేఱొక పట్టణమొండెను = మఱియొక పట్టణమేనియు మాకిచ్చి అనుచుట = పంపుట ఉచితము గాదె = తగదా!

తా॥ మమ్ముఁ బిలుపించి, మాపాలుపంచియిమ్మని కొడుకులకుఁ జెప్పి యింద్రప్రస్థపురమేని మఱి యేపట్టణమేనియు నిచ్చి తృప్తిచేసి మము నంపుట న్యాయముకాదా!

ఉ॥ నావిని సంజయుండు నర • నాథున కిట్లను నెట్టితప్పులం।
బోవఁగ ద్రోచి తాలిమియ • పూనుదు గావున నన్నిమాటలి।
ట్లీవు వినంగ నాడియును • నేఁ దనివోవక విన్నవించెద।
న్నీవిభవం బహింసయు న • నింద్యచరిత్రముగాకయల్పమే॥

టీ॥ నా = అనఁగా విని సంజయుండు నరనాథునకున్ = ధర్మరాజునకు యిట్లనున్ = ఇట్లు పలికెను ఎట్టి తప్పులున్ పోవఁగఁద్రోచి తాలిమియపూనుదుగావునన్ = ఓర్పు నేధరించువాఁడవు గావున ఇట్లు ఇన్నిమాటలు ఈవు వినంగన్ = నీవు వినునట్లు ఆడియును = మాటలాడియు నేన్ తనివోవక = తృప్తిపొందక విన్నవించెదన్ = ఇంకను మనవిసేసికొనెదను నీవిభవంబున్ = నీయైశ్వర్యమును అహింసయున్ = జంతువులను జంపకుండుటయు అనింద్యచరిత్రముగాక = యోగ్యమగు నడవడిగాక అల్పమే = సామాన్యమా

తా॥ అని ధర్మజుండు పలుకఁగా విని సంజయుం డాతని కిట్లనియె ఎంతటి నేరములైనను క్షమించి యోర్పు నే వహించువాఁడవు గావున నీయెదుట నిన్నిమాటలాడియుఁ దృప్తిచెందక యింకనుగొంత పలికెదను నీసంపదయు, నీవు జీవహింస సేయకుండుటయు యోచింపఁగా మిక్కిలి యోగ్యమగు నడవడియగుంగాని సామాన్యమైనది గాదుసుమా!

క॥ పాలీక కౌరవులు దు। శ్శీలతఁ జెడఁ దలఁచిరేనిఁ • జెప్పెద రుధిరా।
భీలాన్నముకంటెను గడు। మేలగు భిక్షాన్నమైన • మీనడవడికిన్॥

వ॥ అదియెట్లంటేని

టీ॥ కౌరవులు పాలీక = భాగమునియ్యక దుశ్శీలతన్ = చెడునడవడిచే చెడఁ దలఁచిరేనిన్ = చెడుటకుఁ దలంచినను చెప్పెదన్ రుధిరాభీలాన్నముకంటెన్ = రక్తముతోఁ గూడినదియగు భయంకరమగు నన్నముకంటె భిక్షాన్నమైనన్ = తిరిపెముగాఁ గొన్న యన్నము మీనడవడికిన్ కడుమేలగున్

తా॥ కౌరవులు మీభాగము నియ్యక దుర్జనులై చెడఁ దలఁచినను, రక్తముతోఁ గూడి భయంకరముగ నుండు (యుద్ధము చేఁ గొన్న) యన్నము కంటె నాలుగు చోట్ల భిక్షగాఁ దెచ్చికొన్న యన్నము తినుట మీనడవడికి మిక్కిలి యనుకూలమని తలంచెదను ఎట్లనిన

సీ॥ రాజసూయ మహాధ్వ • రంబట్లుసలిపి సద్ద్విజులకు సురలకుఁ • దృప్తిఁజేసి।
శాంతియు దాంతియు • సకలలోకంబులు వొగడంగ బ్రతికిన • పుణ్యమూర్తి।
ఎట్టి నీచరితంబ • హింసాకళంకిత మగుచెంత యొప్పెడు • నదియోఁ గాక।
దుర్ణయవృత్తి దు • ర్ద్యూతంబు పుట్టించి యింతలు చేసిన • యట్టివారి।
గీ॥ నేల గర్వంబు చెల్లంగ • నిచ్చి జగము। చేతఁ దిట్టులువడునట్లు • చేసి పోయి।
తేల యడవులనమ్మెయి • నిడుముగుడిచి। తేల తాల్మి యెధనముగా • నింతపడితి॥

౹। రాజసూయ మహాధ్వరంబు = రాజసూయమను గొప్పయజ్ఞము లట్లుసలిపి =అం తలె స్వ్రీడ ద్విజులకు — శ్రేష్ఠులగు బ్రాహ్మణులకును సురలకున్ = దేవతల కు తృప్తి జేసి శాంతియున్ = జ్ఞానేంద్రియ ములగెలుచుటయు దాంతియున్ = కర్మేం ద్రియములగెలుచుటయు సకలలోకంబులున్ పొగడంగన్ = వారిచేతఁ బ్రతికితి పు ణ్యాత్మురావి = పుణ్యాత్ముఁడవు ఇట్టినీవంతంబు = ఇంతటివాఁడవగు నీనడుమ అహింసాక ళంకతమగట = అహింసయను వ్రతము చేత నిర్మలమైయుండుట యెంతయొప్పెను = ఎంత వారికన్నది ఇదియుఁగాక = అదిమాత్రముగాక నిర్ణయవృత్తి = అన్యాయముగా యర్పూత్తంబువృత్తించి = కష్టమగు వనవాసమందు ఇంతమునుచేసిన యిట్టివారికి ఏ॥ సర్వంబు పెల్లం నిచ్చి = పౌరుషమునసానిచ్చి జముచేతన్ ఆట్లుమనవసనట్లుచేసి పోయితివి ఏ॥ చనవులే = అరణ్య యందు కమ్మోయిన్ ఇరుముగుడిచితి = కష్టము లనుభవించితివి ఏ ల? తాల్మియొధనవంతాన్ = ఐశ్వర్యముగాఁగలగి ఇంతపడతి = ఇన్నికష్టములనుభవించి నాఁడవు

తా॥ రాజసూయమను గొప్పయజ్ఞముచేసె యోగ్యులగు బ్రాహ్మణులను దేవతలను గట్లుతృప్తిచేసె మనస్సుమొదలగు జ్ఞానేంద్రియ ము లుమొదలగు కర్మేంద్రియములు ను జ యించి జనులందఱును బొగడునట్లు బ్రదికినపుణ్యాత్ముఁడవు ఇంతటివాఁడవగు నీనడవడి య హింసయను వ్రతముచేనిర్మలమై వెలుఁగుచున్నది ఇదిమాత్రముగాక యన్యా యమగు జూదమునుగల్పించి యంతటిదుర్జనవరినెమ్మది రాజ్యమేలనిచ్చి లోకముచే ది ట్టుపడునట్లుగాసి యే పోయితివి? అరణ్యములయందు యింతకష్టము లేపడితివి? పదరక య్యోర్పు యుండి యిన్నికష్టము లనుభవించితివి?

క॥ తుదిఁబోయిక్రూరకర్మా। స్పదమగు తెఱఁగునకుఁదొడఁగి ♦ బంధులగురులన్।
వెదకి వధియింపు సౌఖ్యం। బదియేటికి కార్యనింద్య ♦ మస్థిర మరయన్॥

టీ॥ తుదిన్ = కడపట పోయి క్రూరకర్మాస్పదమగు తెఱఁగునకున్ = క్రూరమగు కార్యమునకు నెలవగువిధమునకు తొడఁగి = పూని బంధులన్ గురులన్ వెదకి వధియిం చుసౌఖ్యంబు = చంపుటచేఁ గలుగుసుఖము అది ఏటికిన్ = ఎందుకు అరయన్ అకార్య నింద్యము = పెద్దలచే నిందింపఁ దగనదియు అస్థిరము

తా॥ కట్టకడప నిక్కిలి క్రూరమగు కార్యమునకు నెలవగుచొప్పునకుం బూని చుట్ట ములను గురువులను నిర్దయతో వెదకివెదకి చంపుటచేఁ గలుగునట్టిసౌఖ్యము నేలయాశించెద వు? అట్టిసౌఖ్యము శాశ్వతముగాదు, దానినిం బెద్దలుమెచ్చుటయు లేదు

గీ॥ అల్పులకు మ్రింగఁ జేదైన ♦ హాలహలము।
భంగిఁబొంగెడు కోపంబు ♦ మ్రింగికొనఁగ।
నిలుగటు నెన్ని యెన్నఁగఁ ♦ బోలు నట్టి।
నీవు సాలినఁ గాకేల ♦ నెగడుఁ బేరు॥

టీ॥ అల్పులకున్ = సామాన్యులకు మ్రింగన్ చేఁదైనహాలహలముభంగిన్ = చేఁ దైన హాలాహలమువలె పొంగెడుకోపంబు మ్రింగికొనఁగన్ = పొంగుచున్నకోపము నణఁచి

కొనుటకు నీలగళునెన్ని = శివునింజెప్పి ఎన్నంగఁబోలునట్టినీవు = వెంటనే చెప్పఁదగియున్న యట్టివు చాలినఁగాక = శక్తిరిగలిగియుండినంగాక పెరు = కీర్తి ప్రసిద్ధిఁ = ట్లు వ్యాపించును

తా॥ సామాన్యులకు గ్రింగ నలవికాదై గేలాహలమువలెఁబొంగుచున్న కోపమును నణఁచుటకు రుద్రుని మున్నుచెప్పి పిదట నే చెప్పందగుటకు నిశ్చితగినవాఁడవు అట్లుకాంచో నీకు కీర్తి యెల్లెలగును

చ॥ అనవుడుఁ బాండురాజతన • యాగ్రణి సంజయుమోముఁ జూచి యి।
ట్లను నదియేల నీపలికినట్టిద ధర్మవు లట్ల యుండి వా।
ధను లరయంగవచ్చిన న • ధర్మములై చెడుఁ గొన్ని దర్శప।
ర్తనములుగాకతోఁచి తుది • ధర్మములై చనుఁ గొన్నికర్మముల్।

టీ॥ అనవుడున్ = అనఁగా పాండురాజతనయాగ్రణి = ధర్మరాజు సంజయుమోముఁజూచి = సంజయునిముఖమునుగాంచి ట్లను అదియేల నీపలికినట్టిద=నీవుచెప్పిన విధమే ధర్మవు ల్లనుండి = ధర్మములవలెనే తోఁచి బాధకులరయంగన్ = విచారించనపడగ న్ని అధర్మములు యిచెడున్ = అధర్మములుగాఁదోఁచి నశించును కొన్నికర్మముల్ ధర్మేతరములుగాఁతోఁచి = ధర్మములుగానియట్లుతోఁచి తుదిన్ =కడపట ధర్మములై చనున్=ధర్మములై యొప్పును

తా। అని సంజయుఁడు వలుకఁగా ధర్మజుండాతని మెముంజూచి యిట్లనియెను నీవింతచెప్పనేల కొన్నికర్మములు మునుపు ధర్మములవలెఁదోఁచి పిమ్మట విచారించునపు డధర్మములై పరిణమించి చెడుచున్నవి మఱికొన్ని యధర్మములవలెఁ గనంబడి కడపట ధర్మములగనే యేర్పడుచున్నవి

వ॥ కావున నీవు నన్ను దూఱ దలఁచితేని నాచేయునది యధర్మంబని నిరూపించి మఱి దూఱుము కోపంబువారి పొందగున హింసయయుత్తమధర్మంబగు నట్లయిన ను వంశదూషకులును లోకకంటకులు నగు పాపాత్ముల నిర్మూలంబుగాఁ జేయుట ధర్మంబని పెద్దలచేత వినదు వదియిట్లుండె సంగ్రామంబు రాజులకు ధర్మంబవుంగాదని నీవచెప్పు మట్లుకాక యిదికర్తవ్యంబని మనల శాసింప వాసుదేవుండుగలండు మనకె వితర్కింబేటికి నితండు ధర్మాధర్మవిదులకు గురుండు కార్యాకార్యనిరూపకులకు శిక్షకుం డుచితానుచితజ్ఞులకుఁ బ్రదర్శకుఁ డితనిపంపునంగాదె యదువృష్ణి భోజాంధకసృంజయ కేకయ ప్రభృతి భూపతిలోకంబు ప్రశస్తమార్గంబునం బ్రవర్తిల్లుచున్న యది విశేషించి మాకునితనిబుద్ధియ సమస్తపురుషార్థమ్ములకు నాలంబగుట మాకు నితనివచనంబు లవశ్యంబు నలంఘనీయంబులనిన విని జనార్దనుండు సంజయున కిట్లనియె

టీ॥ కావునన్ నీవు నన్నున్ దూఱఁదలఁచితేని = నిందింపఁదలఁచియున్న యెడల నా చేయునది=నేను జేయునది అధర్మంబని = అన్యాయమని నిరూపించి=నిశ్చయించి మఱి=

స్నదుఁడు ధృతరాష్ట్ర భూవిభు।
హృదయంబు తెఱంగు గొంత • నెఱుఁగుదుము గదా॥

టీ॥ అది అట్టిద = అట్లే కాఁదగినది సంతోసమునన్ = కూడుటయు తనిశ్‌=పి న్నట నెమ్మినన్ = సఖ్యమును కలుగుటో=కలుగుఁగాక ! మహోగ్ర ఘసుఁడు ఉన్నదుఁడు = మదించియున్నవాఁడు ధృతరాష్ట్ర భూవిభు హృదయంబు తెఱంగున్ = ధృతరాష్ట్రునియొక్క సంకల్పమునుగూర్చియు కొంత యెఱుఁగుదుముగదా !

తా॥ అదియట్లే కాఁదగినది ఎట్లనఁగా వీరికందఱికి కలిగినచు వి న్నట వీరియందఱుమా త్రమే కాదు కౌరవులకుం గలుగక దుర్యోధనుండు మదముచే మేనుమఱచియున్నాఁడు, ధృతరాష్ట్రుం డట్టివాఁడుగాకున్నను, వానికి పక్షపాతబుద్ధి యుండు నది మన మెఱింగినదే గదా !

క॥ ఆరాజు చేయు నెయ్యము । గారవమునఁ జెప్పెదీవు • కడు లీవ్రలుగా।
వీరుఁదమపాలు వడయక • నేరమిమాటలను దెలి • నేర్తురె చెపుమా॥

టీ॥ ఆరాజు చేయు నెయ్యమున్ = ఆ ధృతరాష్ట్రుండు చేయు సఖ్యము ... గాన్ = నోరూరునట్లు గారవమునన్ = గౌరవముతో ఈవు చెప్పెదు = చెప్పుచున్నావు వీరు తమపాలు వడయక = తమ భాగము బొందకయె నేరమిమాటలచె = నెయ్యపుమాటలచే తెలి నేర్తురె = ... చెపుమా ?

తా। ధృతరాష్ట్రుండు సేయఁబోవు సఖ్యముయొక్క స్వరూపము ... మిక్కిలి పెంపుతో వెల్లడించుచున్నావుగదా! ఈపాండవులు తమభాగము బడయక యే తియ్యని మాటలచే దనుపోవుదురా నీవు చెప్పుము.

ఉ॥ వీరి • పెద్దద్రవ్వ కొనక • వెంట నోడ బడి తెలి శాంతులై।
కౌరవకోటిఁ గూడి మనఁగా మదిఁగోరుట పెంపు తాల్మియుం।
గారుణికత్వముం దగవు • గాదె జగంబున వారి తండ్రిపా।
లీరని తెంపు సేసి పయి • నెత్తిన నెత్తిరిగాక ద్రోహమే॥

టీ॥ వీరలు పెద్దద్రవ్వక = మిక్కిలిగా ... ఒకటెంటవానిమడి = ఒకవిధముగా సహించి తెలి = తృప్తులై శాంతులై కోపముడిగి కౌరవకోటిఁగూడి=కౌరవులతోఁగలసి మనఁగా మదిఁగోరుట = బ్రదుకులకు మనఁబునఁ గోరుచుట జగంబునన్ = లోకమున పెంపు=గౌరవమును తాల్మియున్ = ఓర్పును కారుణ్యకత్వమున్ = కరుణగలుగుటయు తగవున్ = న్యాయమును కాదె వారితండ్రిపాలీరని = తమ తండ్రియొక్క పాలు దమకీయ్యక పోయిరని తెంపుసేసి = సాహసించి పయినెత్తిన నెత్తిరిగాక = యుద్ధమునకుఁబూనినను బూనుదురు ద్రోహమె = అట్లుసేయుట ద్రోహమగునా!

తా॥ ఈపాండవులు మిక్కిలియాశింపక యేదోయొకవిధమునఁ దృప్తులై కోపముడిగి కౌరవులతోఁ గూడి బ్రదుకఁదలఁచుట వారికి లోకమున గౌరవమును,ఓర్పును, దయగలుగుటయు, న్యాయమును నగునుగదా! తమతండ్రి యొక్క భాగమును దమకీయరైరని తెగించి యుద్ధయాత్ర చేసినను జేయుదురుగదా అట్లుసేయుట ద్రోహమా?

క॥ వినుమవమానమువడి యిట్లునికిం బడయు పొగడకంబె నుజ్జ్వలులై యా।
రోహించిన నదిలెస్స యట్లైన విరికిం బోలు మేలు నాకుం జూడన్॥

టీ॥ వినుము అవమానముపడి ఇట్లునికిన్ = ఇట్లుండుటచే పడయు పొగడకంబెన్ = పొందునట్టి కీర్తించెను ఉజ్జ్వలులై = మెఱసి మారోహించినను = యెదిరించినయెడల అదిలెస్స = బాగు అట్లైనను = ఆప్రకారము వసరేని వీరికిన్ మేలు పోలున్ = తగును నాకంజూడన్ = నాబుద్ధికిందోంచుచున్నది

తా॥ ఓ సంజయా! వినుము వీరుభంగపడియుఁ బౌరుషవంతులై యిట్లుండి లోకమునం బొందెడుకీర్తించెు దర్పముంజూపి శత్రువుల నెదిరించుటయుక్తము అట్లుచేసిననే వీరికి శుభముకలుగునని నకుందోంచుచున్నది

వ॥ సంగ్రామంబు రాజులకు ధర్మంబుగాదని నివుచెప్పుమని యుధిష్ఠిరుండు నిన్నడిగెంగదా ద్విజాతులకు యజనాదికర్మకరణవిభాగంబు ధర్మశాస్త్రాచార్యులు విధించునప్పుడు రాజు లిచ్చువారుగాని వేఁడుకొనువారుగారని చెప్పుట సకలలోక ప్రసిద్ధంబు సర్వవర్ణాశ్రమధర్మపరిపాలనంబు సేయునట్టిరాజులు తాము నిజధర్మంబు వదలుదురే యదియునుంగాక పాడితోడ యార్జవంబునం దమకుఁ గలిగిన కలిమి యనుభవించుచు సత్పథంబున నడుచుచుండఁ దమ్మొరు లన్యాయంబుచేసినప్పటికిం గదా యీశస్త్రాస్త్రంబు లింద్రాదులగు పెద్దలు గావించిరి నీచెప్పినధర్మంబులు కౌరవులకుఁ జెప్పవలదె వారలుగదా మీదెఱుంగక కొఱతనుఱుకులై చెడుతెరువునం బోయెడువారని పలికి మఱియు నిట్లనియె

టీ॥ సంగ్రామంబు = యుద్ధము రాజులకున్ ధర్మంబుగాదని నివు చెప్పుమని యుధిష్ఠిరుండు = ధర్మరాజు నిన్నడిగెంగదా! ద్విజాతులకున్ = బ్రాహ్మణులకు యజనాదికర్మకరణవిభాగంబు = యజ్ఞముసేయుట మొదలగు కర్మలను జేయునట్టి పద్ధతి ధర్మశాస్త్రాచార్యులు = ధర్మశాస్త్రములను వ్రాసినఋషులు విధించునప్పుడు = విధిగాఁ జెప్పుచుండఁగా రాజులు ఇచ్చువారుగాని వేఁడుకొనువారుగారని = యాచించువారుగారని చెప్పుట సకలలోకప్రసిద్ధంబు = లోకములందంతటఁ దెలిసినవిషయము సర్వవర్ణాశ్రమ ధర్మపరిపాలనంబునన్ = సర్వకులములయొక్కయు నాశ్రమములయొక్కయు ధర్మము ను నడుపుటను చేయునట్టిరాజులు తారు = తామె నిజధర్మంబున్ = తమకులధర్మమును వదలుదురె = విడుతురా! అదియునుంగాక పాడితోడ యార్జవంబునన్ = న్యాయముతోఁగూడిన నడతచే తమకుఁగల్గిన కలిమి = తమకులభించినసంపదను అనుభవింపుచున్ సత్పథంబునన్ = మంచిమార్గమున నడచుచుండన్ తమ్మున్ ఒరులు అన్యాయంబు చేసినప్పటికిఁ గదా! ఈశస్త్రాస్త్రంబులు = ఈఖడ్గములు బాణములు ఇంద్రాదులగుపెద్దలు = ఇంద్రుఁడు మొదలగుగొప్పవారు కావించిరి = చేసిరి నీధర్మంబులు = నీవుచెప్పినన్యాయములు కౌరవులకున్ చెప్పవలదె = చెప్పనక్కఱలేదా? వారలు గదా! మీదెఱుఁగక కొఱలనురుకులై = కొఱతను బడువారై చెడుతెరువునన్ = నష్టమగుమార్గమున. పోయెడువారనిపలికి

మఱియుఁ ఇట్లనియెఁ

తా॥ యుద్ధము సేయుట రాజులకుం దగని పనియని నీవు చెప్పగలవాయని ధర్మరాజు నిన్నడిగెను గదా! బ్రాహ్మణులకు యజ్ఞము సేయుట మొదలగు కర్మములను విధించునట్టి ధర్మశాస్త్రములను వ్రాసిన ఋషులే క్షత్రియులు దానము సేయుచురుగాని యాచింపరని వ్రాసియుండుట లోకమెల్ల నెఱింగినవిషయమే' సమస్తకులములయొక్కయు నాశ్రమములయొక్కయు ధర్మములను జెడనీక రక్షించునట్టిరాజులు తమకులధర్మమునే విడుతురా? న్యాయముతోడ యుక్తమగుమార్గమున సంపాదించిన ధనమునుగలిగి సరియగుమార్గమున పాలించునపుడు తమ్మితరులు బాధించిరేని నాటికి కుపయోగపడనట్లుగదా యింద్రాదులగు పెద్దలు ఖడ్గములు బాణములుమొదలగు సాధనములు గల్పించిరి నీవు పాండవులకుం జెప్పిన ధర్మములు గౌరవులకును జెప్పవైతివి వారేకదా కొఱతయుండందగిన కార్యములు చేయుచున్నవారు అనిపలికి శ్రీకృష్ణమూర్తి మఱియు నిట్లనియె

క॥ నెట్టన సభలో నేవుర। కట్టెదుర నరాతితనము • గాకెంతయుఁ దా।
ఱెట్టితులువలో ద్రౌపతి। నట్టుపఱిచి రొరులు జూడ • మాడరెయెందుఁ॥

టీ॥ నెట్టనఁ = పూర్ణముగ సభలోఁ ఏవురకట్టెదురఁ = అయిదుమంది యొక్కయు నెదుట ఎంతయుఁ అరాతితనము గాక = ద్వేషమమాత్రము గాక తారు ఎట్టితులువలో = ఎంతటి పోకిరుపోరగద ద్రౌపదిఁ అట్టుపఱచిరి =అంతశ్రమపెట్టిరి ఎందుఁ ఒరులు జూడమాడరె = జూడమాడుటలేదా!

తా॥ నిండుకొలువునందుఁ బాండవు లేవురయెదుటను మిక్కిలి ద్వేషము చేత మాత్రము గాక యెంతటవజ్జలోఁగదా! ద్రౌపదిని మిక్కిలి వంగపెట్టిరి లోకమున నెందేని జూడ మాడుటలేదా? ఇట్టియన్యాయముగలదా?

వ॥ అనవుడు సంజయుండు దేవా నీచిత్తంబుననిడి దీని నింతఁ గొనియాడినఁ గర్జం బొడఁగూడునే యనిన వాసుదేవుం డిట్లనియె

టీ॥ అనవుడుఁ = అనికృష్ణుండువలుక సంజయుండు దేవా! నిచిత్తంబుననిడి = నీమనస్సునుంచి దీనిఁ ఇంతకొనియాడినఁ కర్జంబొడఁగూడునె = పనిచక్కనగునా? అనినఁ వాసుదెవుండు ఇట్లనియెఁ

తా॥ అని శ్రీకృష్ణమూర్తివలుకఁగా సంజయుండు! స్వామీ! అప్పటివిషయమును మనస్సుననుంచి యావిషయమంతయు నింతగఁ బెంచిచెప్పితివేని సంధికూడునా? అనియెను శ్రీకృష్ణుం డంమల కిట్లనియెను

ఉ॥ అత్తఱి భీష్మముఖ్యులగు • నచ్చటి వృద్ధజనంబులెల్ల నో।
రెత్తక యూరకుండిరి మ • హీశ్వరుచిత్త మెఱుంగకున్కిఁ దా।
నొత్తి కుమారులం గినియ • నోపడ యక్కట మాన్పఁగన్న నా।
చిత్తమకాదు లోకముల • చిత్తము లెల్లను సంతసింపవే॥

టీ॥ అత్తఱిఁ = ఆసమయమున భీష్మముఖ్యులగు = భీష్ముఁడు మొదలగు అచ్చటి వృద్ధజనంబులెల్లఁ = ఆముదుసలివాండ్రందఱు మహీశ్వరుచిత్తముఁ = ధృతరాష్ట్రునిమన

స్సను ఎఱుంగకున్కిన్ = తెలియనేరనందున నోరెత్తకయూరకుండిరి = మాటలాడక యుండిరి అక్కట = అయ్యయో తాను ఒత్తి కుమారులన్ కినియనోపఁడ = కొడుకులపై గోపింపఁడయ్యెను మాన్పఁగన్నన్ = కుమారులనప్పుడు నివారించియేయున్నచో నా చిత్తముకాదు = నామనస్సుమాత్రమెకాదు లోకములచిత్తములెల్లను=జనులయొక్కమనస్సులెల్లను సంతసంపవే = సంతోషించియుండవా?

తా॥ ఆసమయమున భీష్ముఁడు మొదలగు పెద్దలందఱును ధృతరాష్ట్రుని యభిప్రాయము నెఱుంగలేనివారై యూరకుండిరి కటకటా ఆధృతరాష్ట్రుఁడైనయు గొడుకుల దండించి యిట్టికార్యమువలదని చెప్పఁడయ్యెను అట్లు కొడుకుల నాతండు వారించియుండు నేని నాచిత్తముమాత్రముగాదు, లోకమంతయు సంతోషించియుండును

ఉ॥ తిట్టులఁ బోయి యన్నొకలువు ♦ తేఁకువ వారలలోనికింత దా।
నట్టులు దుస్ససేనుఁ డదయాకృతి ♦ ముందలవట్టి యీడ్వఁగా।
నెట్టు సహించెమామ సతి ♦ యేప్పటెలుంగున కెట్టులోర్చెని।
పట్టున సేమమారయఁగఁ ♦ బంచుట కెట్టులు నేర్చెఁ గ్రమ్మఱన్॥

టీ॥ దుస్ససేనుఁడు ఇంతదాను = ఇంతటివాఁడగు తాను తిట్టులఁబోయి = తిట్టుచుంబోయి అన్నొకలువు తేఁకువ వారలలోనికిన్ = ఆసభయందున్న పెద్దమనుష్యులనడిమికి అదయాకృతిన్ = దయమాలి ముందలవట్టి యీడ్వఁగాన్=తలవెంట్రుకలువట్టుకొని యీడ్చుకొనిరాఁగా మామ ఎట్లుసహించెన్ = ఎట్లు సహ్యమంచెను సతి యేప్పటెలుంగునకున్= పతివ్రతయొక్కరోదనధ్వనికి ఎట్టులోర్చెన్ ఈపట్టునన్ = ఈసమయమున సేమమారయఁగన్ = క్షేమమునువిచారించుటకై పంచుటకున్ = నిన్నుఁబంపుటకు ఎట్లునేర్చెన్

తా॥ ఇంతవాఁడగు దుశ్శాసనుఁడు తిట్టుచుంబోయి యంత పురమందున్న ద్రౌపదిని దలవెంట్రుకలుపట్టుకొని పెద్దలుండుసభ కీడ్చుకొనివచ్చుచుండఁగా మామ యందుల కెట్లోర్చెను ఆపతివ్రత గొంతెత్తి మొఱ్ఱోయనియేడ్వఁగా నింపుగ యెట్లువినెను అవియన్నియు మఱచి యిప్పుడు వీరిక్షేమమును విచారింపుమని నెట్లుపనిచెను

చ॥ ఇది తగదంచు నడ్డపడు ♦ నింతకు నేరక సభ్యులందఱున్।
మదిమదినున్న యట్టియెడ ♦ మానినికిం దనుఁదాన కాచికో।
లొదవినఁ దానఁజేసి సభ ♦ నొచ్చెముఁ దక్కినఁ బాండునందను।
ల్ప్రతికిరిగాక యయ్యెడరు ♦ రాచకొమారుల కోర్చునట్టిదే॥

టీ॥ ఇదితగదంచున్ అడ్డపడునింతకున్ నేరక సభ్యులందఱున్ = సభికులందఱును మదిమదినున్న యట్టియెడన్ = ఊరకున్నప్పుడు మానినికిన్ = ఆయిల్లాలికి తనుదాన కాచికోలు = తన్నుందానుగాపాడికొనుభాగ్యము ఒదవినదానఁజేసి = లభించినందుననే ఒచ్చెముదక్కి = లోపములేక పాండునందనుల = పాండవులు బ్రదికిరిగాక అయ్యెడరు = ఆసు ఖము రాచకొమారులకున్ = రాజుకొడుకులయినవారికి ఓర్చునట్టిదే = సహింపఁ గూడినదా?

తా॥ ఇది తగనిపనియని యడ్డపడనేరక సభికులందఱు నూరక కూర్చున్నయపుడు పతివ్ర

తయగు నీయింతికి మానమును గాపాడికొనుననంతటి భాగ్యము లభించినందునఁ బాండవు లాసభ యందుఁ బ్రాణము తోడ నిలచిరి కాని, పౌరుషమే ధనము గాఁ గలవారగు రావడిస్థ లట్టిపు ఖ మునకోర్చి నిలువంగిలరా?

వ॥ సంజయా వినవే యప్పుడు సభాసదులకుఁ గర్ణశూలంబు లగునట్లుగాఁ గ ర్ణుండు

తా॥ ఓ సంజయుఁడా! నిను అప్పుడు సంభయందున్న వారలచెవులకు ములుకులవలెఁ బాఁకునట్లుగాఁ గర్ణుండు

క॥ లేరిచట మగలు నికును। వీరయి జూదమున నోడి • విడిచిరి నిన్నుఁ।
వారిజలోచన నీపైఁ । గూరిమిగల మగని వెదకి • కొను మొరు ననఁడే॥

టీ॥ ఇచటన్ నీకున్ మగలు లేరు వీర౨ జూదమున నోడి నిన్నున్ విడిచరి వా రిజలోచన = కమలములవంటి కన్నులంగలదానా నీపైన్ కూరిమిగలమగనిన్ = ప్రేమగల మగనిని ఒరున్ = మఱియొక్కని వెదకకొనుము అనఁడే=అనలేదా?

తా॥ నీకు మగ లీసభయందు లేరు నీమగలుగనుండినవారు జూదమున నోటుపోయి నిన్ను విడిచిరి కమలములవంటికన్నులనుగలదానా ? దయగలవానిని మఱియొక్కనివెదకికొనుమని క ర్ణుండనలేదా?

క॥ నరునకు నది వాఙ్మయమగు । శరమై హృదయంబునాటి • చలియింపక దు।
ర్భర వేదనఁ జేయంగాఁ । జిరకాలము దచ్చికిత్స • చేసెనొ చెపుమా॥

టీ॥ అది = ఆమాట నరునకున్ = అర్జునునకు వాఙ్మయమగుశరమై = మాటలవేఁ గలిగిన బాణమై హృదయంబు నాట = మనస్సునఁజొచ్చి చలియింపక = కదలక దుర్భర = సహింపరాని వేదనఁజేయంగాన్ = పీడి పఁగా చిరకాలము = దీర్ఘకాలము త చ్చికిత్స చేసెనో = దానికి వైద్యము ను జేసెనా ? చెపుమా!

తా॥ ఆకర్ణుండాడినమాట యర్జునునకు బాణమువంటిదై గుండెయందు నాటుకొని కద లక చిరకాలము బాధి చుచుండఁగా నంగుల కాంతం డేదియేని వైద్యము నేటవలకుఁ జేసి నా ? నీవే చెప్పుము,

వ॥ మఱియు దుశ్శాసనుండు వీరలందఱు గొడ్డువోయినవారలు పౌరుషంబుఁ గలమానిసి యిందెవ్వఁడనియె నతండు చెప్పినట్లు వీరలు గొడ్డువోయిరిగాక వీరిచే స వారికి నేమిఫలించె వెండియుఁ దత్సమయంబునం బుట్టిన మాట లుగ్గడించునట్టియ విగావు సంధికార్యం బత్యంత దుర్ఘటంబు దీని ఘటియింపఁ జేయ నశక్యంబని త ళంచెద నైనను

టీ॥ మఱియున్ దుశ్శాసనుండు వీరలందఱున్ = ఈపాండవులేవురును గొడ్డువో యినవారు = కొఱమాలిన వారు ఇందున్ = వీరిలో పౌరుషంబుగల మానిసి = మగ తనముగలవాఁడు ఎవ్వఁడనియెన్= ఎవ్వండనియడిగెను అతండు నెప్పినట్లు వీరలు గొడ్డు వోయిరి గాక = కొఱమాలినవారే యైరికాని వీరిచేసన్ = ఈపాండవులవలన వారికిన్ = కౌరవులకు ఏమిఫలించెన్ = ఏలాభముగలిగెను తత్సమయంబునన్ = ఆసభాయందు

పుట్టినమాటలు ఉగ్గడించునట్టివిగావు = చెప్పంతగినవికావు సంధికార్యంబు = స్నేహము గలుగుట అత్యంతకర్కశంబు = మిక్కిలికఠినము దీనిన్ ఘటియింపంజేయన్ = కూర్చుట అశక్యంబని తలంచెదన్ అయినను,

తా॥ అదిమాత్రముగాక దుశ్శాసనుండు వీరందఱుం గొడ్డుపోతులనియు తిల్లలని వీరిలో మగతనముంగలవాఁడెవ్వఁడనియు నడిగెను. ఆతండుచెప్పినట్లే వీరువ్యర్థులయిరి. ఈ విరివలన వారికేమి సంభవించెను మఱియు నాస్థలమందు వాఁడు పుట్టినమాటలు నోరెత్తిచెప్పందగినవియును గావు సంధియగుటకడు నసాధ్యము అగునట్లు చేయుటకు మనకును శక్యముగాదనితలంచెదను అయినను

సీ॥ పాండవేయులఁదగఁ • బ్రార్థించి యందుల కక్కటయేనైన • నరుగుదెంచి।
కౌరవులకు బుద్ధి • గాఁ జెప్పి రాజ్యంబు పాలుఁజేసిన మృత్యు • పాశమునకుఁ।
దప్పరే వారలు • తగవును నేర్పును నామీఁద నిఱుపుట • నాకుఁ గీడె।
నన్ను మన్నింతురు • న్యాయంబు సొరని నా మాటకు వారొడ • బాటు లేం।

గీ॥ యుందురు కేరడములాడు • చుండిరేని।
గదిసి పాండవ బాణాగ్ని • గాదుసువ్వె।
తమ్ము దమలోభమనుచిచ్చు • దరికొనంగఁ।
దెగినవారయి పోదు రిం • తియ దలంప॥

వ॥ అనిపలికె వెండియు నిట్లనియె.

టీ॥ పాండవేయులన్ = పాండుపుత్రులను తగన్ ప్రార్థించి = వేఁడి అందులకున్ = హస్తిపురికి అక్కట = అయ్యయో ఏనైన్ అరుగుదెంచి కౌరవులకున్ బుద్ధిగాఁజెప్పి రాజ్యంబున్ పాలుచేసినన్ = భాగించినయెడల మృత్యుపాశమునకున్ = మృత్యుదేవతయొక్క పాశమునుండి తప్పరే=తొలఁగరా? వారలు నన్నున్ మన్నింతురు = ఆదరింతురు తగవును = న్యాయమును నెఱ్ఱను ఆమీఁదన్ నిలుపుట నాకుఁగీడె = నాకేమియుఁ దప్పగాదు వారు = కౌరవులు అన్యాయం? సొరని = అన్యాయముగలుగని నా మాటకున్ ఒడఁబాటు లేకయుందురు ఏ=స్వతంత్రులు కేరడములాడుచుండిరేనన్ = ఇట్లే పరిహాసముసేయుచున్నచో కదిసి=సమీపించి పాండవబాణాగ్ని కాదుసుమ్మి=పాండవులయొక్క బాణమువలనఁబుట్టిన యగ్నికాదుగాని తమలోభమును చిచ్చు=తమలుబ్ధగుణమనునట్టి యగ్గియే దరికొనంగన్ = చుట్టుకొనఁగా తెగినవారయిపోదురు = నశింతురు తలంపన్ ఇంతియ

తా॥ పాండవులనెల్లవియు వేఁడికొని సమ్మతిపఱచి నేనే యచ్చటకేవివచ్చి మీకిది తగదని వారికింజెప్పి రాజ్యమున భాగమునుబంచి యిప్పించిన మృత్యువునోటనుండి వారుతొలఁగుదురుకదా! కటకటా! ఎట్టుపై న్యాయమును నీతియు నమ్ప్రట నాకుఁ దప్పకాదుగదా! కౌరవులు నాయందును లక్ష్యముగలవారు ఆన్యాయముకానిదియగు నామాటకు వారుసమ్మతిలేకయుందురు పరిహాసము చేయుచుండిరేని వారినిజేరవచ్చినద్రై, ఏది? పాండవులబాణముల వలనియగ్ని కాదుసుమా! కౌరవుల లుబ్ధగుణమనుచిచ్చు చుట్టుకొనఁగా దాని చే నశింతురు ఇంత

యేకాఁగఁడు అనిపలికి శ్రీకృష్ణుండు మఱియునిట్లనియెను

ఆ॥ రోషమయ మహాత • రువు సుయోధనుఁ డురు।
స్కంధ మందులోనఁ • గర్ణుఁ డలరుఁ।
గొమ్మ సౌబలుండు • గుసుమపలంబు దు।
శ్శాసనుండు మూల • శక్తి తండ్రి॥

టీ॥ సుయోధనుఁడు = దుర్యోధనుఁడు రోషమయమహాతరువు = రోషమను గొప్ప చెట్టువంటివాఁడు అందులోనఁ ఉరుస్కంధము = దొడ్డమొదలు కర్ణుఁడు అలరుఁ = ఒప్పును సౌబలుండు = శకుని కొమ్మ కుసుమఫలంబు = పుష్పమును ఫలము దుశ్శాసనుండు మూలశక్తి = బటువగువేరైనవాఁడు తండ్రి

తా॥ దుర్యోధనుఁడు కేవలకోపముచుఁ జెట్టువంటివాఁడు ఆచెట్టునకుఁ గర్ణుండు మొదటిమొద్దువంటివాఁడు శకుని కొమ్మవంటివాఁడు దుశ్శాసనుఁడు పుష్పములు ఫలముల వంటివాఁడు గ్రుంగకను వేరువంటివాఁడు వానితండ్రియగు ధృతరాష్ట్రుండే సుమా

గీ॥ ధర్మజుండు ధర్మమయ వరతరువు మునుఁ స్కంధ మనిలసుతుఁడు శాఖ కవలు।
పుష్పఫలము లేను • భూసురులును వేద। ములుఁ దదీయమైన • మూలచయము॥

టీ॥ ధర్మజుండు ధర్మతరువు = ధర్మమయవృక్షము అర్జునుండు ఘనస్కంధము = బటువైనమొదలు అనిలసుతుఁడు = భీముఁడు శాఖ = కొమ్మవంటివాఁడు కవలు = నకుల సహదేవులు పుష్పఫలములు = పువ్వులును పండ్లును నేను = నేనును భూసురులును = బ్రాహ్మణులును వేదములు తదీయమైన = దానియొక్క మూలచయము = వేళ్ళవంటి వారము

తా॥ ధర్మరాజు ధర్మమనువృక్షముంబోలును, అర్జునుఁడు దాని మొదలువంటివాఁడు, భీమసేనుఁడు కొమ్మవంటివాఁడు, నకులసహదేవులు పుష్పములను ఫలములునగుదురు నేనును బ్రాహ్మణులును వేదములును దానికి వేళ్ళవంటివారము

క॥ ఈరెంటియందు నరసి య।సారంబిది గాఢ సార • సహితంబిది నాఁ।
నేరవలయు నదియును గా। కేరూపం బయ్యెనేమి • యీసేమిటికిన్॥

టీ॥ ఈరెంటియందున్ అరసి = విచారించి అసారంబిది = ప్రయోజనము లేనిది ద్ది గాఢసారసహితంబిది = ఇది యిక్కలిసారముగలది నాన్ నేరవలయున్ = తెలిసియుండవలయును అదియును గాక ఏరూపంబయ్యెనేనిన్ = ఏట్లుగనైనను ఈసేమిటికిన్ ఈర్ష్యయేల?

తా॥ ఈరెండువృక్షములయందును నిదియుత్తమము ఇదియుత్తమముగానిది యని తెలిసికొనవలయును ఇదిమాత్రముకాదు ఏవిధముగనైన నీర్ష్యయేమియున్నది

మ॥ ధృతరాష్ట్రుండును బుత్రులు న్వనము కుంతీనందనుల్ సింహముల్।
మతినూహింప నసహ్యమైన వన ముక్ • మర్దింతురెందు న్వనా।
వృత వృత్తంబులుగాని సింహములకు • న్వేగంబ చేటొందు గా।
న తగంబొందుట గార్యమీ యుభయము • న్సంతుష్టిమై నుని కిన్॥

టీ॥ ధృతరాష్ట్రుండును పుత్రులున్ వనము కుంతీనందనుల్ = పాండవులు సింహముల్ మతినూహింపన్ = మనస్సునయోచింపఁగా అసహ్యమైనవనమున్ = సహింపగూడని యడవిని ఎందున్ మర్దింతురు=నఱుకుదురు వనావృతవృత్తంబులుగాని సింహములకున్ = అడవియందున్నవికాని సింహములకు వేగంబ=శీఘ్రముననె చేటొందున్=కీడుగలుగును కానన్ తగన్ పొందుట= సఖ్యపడుట ఈయుభయమున్ = రెండుకుటుంబములవారును సంతుష్టిమైనన్నికికిన్ = తృప్తినిబొందియుండఁగ ఇదు కార్యము= ముఖ్యముగాఁ జేయఁదగినది

తా॥ ధృతరాష్ట్రుఁడును వానిపుత్రులును వనమువంటివారు పాండవులావనమందు సంచరించుసింగములట్టివారు భయంకరముగనుండునడవిని నఱుకుట లోకసాధారణముగదా! అట్టిపై నందు దాఁగియున్నసింగములు వెలుపలఁబడి చేటును బొందును అట్లుగావునవీ రుభయులును మైత్రినిబొందుట యుభయులకును క్షేమముగనుండుటకుహేతువు

క॥ పరిచారకులైయుందురు । రవివర్గ వ్యతికరమున • కగుదురు వీరిన్। 3
సరి దన కొడుకుల మెలపిన। తెరువున మెలఁగింపఁ దగదె•ధృతరాష్ట్రునకున్॥

టీ॥ పరిచారకులై యుందురు = ఉపచారము చేయుచుందురు అరివర్గవ్యతికరమునకున్ = శత్రువులతోఁ బోరాడుటకు అగుదురు వీరిన్ తనకొడుకులన్ = తనకొడుకులను మెలపిన తెరువునన్ = నడపించినవిధముగా సరిన్ = సమముగా మెలఁగింపన్ ధృతరాష్ట్రునకుఁ దగదె = సాధ్యముగదా

తా॥ తనకు సేవకులైయుండుదురు శత్రువులతోఁ బోరాడుటకు జాలియుందురు, అట్టివీరిని తనపుత్రులను నడపుచొప్పున సమబుద్ధితో నడపుట ధృతరాష్ట్రునకుఁదగదా?

క॥ ఏ నిపని కైవచ్చెదఁ । దానొప్పినఁమేలుగాక • తప్పఁదలఁచినన్।
దానన నెగడెద మెము । మ్నాయవనాదునకుఁ జెప్పు • మామతమెల్లన్॥ 3

టీ॥ ఏను = నేను ఈపనికైవచ్చెదన్ = సంధికైవచ్చెదను తాను ఒప్పిన మేలు కాక తప్పఁదలఁచినన్ = మేలుకానిదిగాఁ జేయఁదలంచినచో దానన = దానిచేతనే ఏము = మేము నెగడెదము అమ్నాయవనాధునకున్ = ఆరాజునకు మామతమెల్లన్ = మాయభిప్రాయమంతయు చెప్పుము

తా॥ నేను సంధికార్యమునకై హస్తిపురమునకు వచ్చెదను ఆరాజు దానికి సమ్మతించినన్ మేలగుగాని, అట్లుకాక వేఱుగఁదలఁచినచో మేము చేనయినకొలంది చేయువారము ఈమాట రాజునకుం దెలుపుము

వ॥ అనినవిని సంజయుండు ధర్మతనయుం గనుంగొని యట్లయినను గడులెస్సగదా దేవా నావచ్చినకార్యంబు సఫలంబయ్యెఁ బనివినియెదనని వాసుదేవునకు నట్లవిన్నవించి భీమార్జున నకుల సహదేవ సాత్యకి విరాట ద్రుపదుల వీక్షించి మీయందఱచేత ననుజ్ఞాతుండఁగదా పోయివచ్చెద నాయాడిన మాటలయందేమియుఁ దగనియట్టివి లేవుగదా యనుటయుఁ బాండవాగ్రజుఁ డతని కిట్లనియె

టీ॥ అనినన్ విని సంజయుండు ధర్మతనయుంగనుంగొని = ధర్మరాజునుగాంచి అ

ట్లయినను = అట్లుచేసినను కడులెస్సగదా = మిక్కిలియనుకూలముగదా! దేవా! నావచ్చిన కార్యంబు = నేనువచ్చినపని సంబన్న్యేక్ = బాగుపడియెను పనివినియెదనని = పో వచ్చెదనని వాసుదేవునకున్ = శ్రీకృష్ణునకు అట్లువిన్నవించి = చెప్పెప్పికొని భీమా ర్జున నకుల సహదేవ సాత్యకి విరాటద్రుపదులన్ నెమ్మి = చూచి మీయందఱచేతన్ అను మతిఁ బడసితిఁగదా = అనుమతిపొందితినిగదా, పోయివచ్చెదన్ నాయాడినమాటలయందున్ = నేఁజెప్పినమాటలలో ఏమియున్ కొఱయెట్టి విలేవుగదా! అనుటయున్ పాండవాగ్రజుం డు = ధర్మజుండు అతనికిన్ ఇట్లనియెన్

తా॥ అని శ్రీకృష్ణుండు పలుకఁగా విని సంజయుండు ధర్మరాజుం జూచి మిముఁ దఁ జెప్పం బ ట్లు శ్రీకృష్ణునమూలముగ సంధిజరిగిన మిక్కిలి యనుకూలముగదా! రాజేంద్ర! నేనువచ్చి న పలికితిని, నేఁబోయివచ్చెదను, అనిపలికి శ్రీకృష్ణుతో దను సెల్వే చెప్ప భీమార్జున న హదేవులు సాత్యకియు విరాటద్రుపదరాజులు మొదలగువారికిఁ గాంచుయందఱు న నుమతించితిరిగదా! పోయివచ్చెదను నేనుజెప్పినమాటలయందుఁ దగనిమాట యొద్దియు లేదు గదా? అనఁగా ధర్మజుండతనితో నిట్లనియెను

ఆ॥ పోయి వత్తుగాక ♦ యీయున్నయందఱు । విని గనాడితివు ♦ విశద భంగి
నొక్కమాటయైన ♦ నుచితంబు గానిది । గలదె యిట్లనంగ ♦ వలయు నెట్లు॥

టీ॥ పోయివత్తుగాక ఈయున్నయందటున్ = ఇచటనున్నయందఱును వినఁగన్ = విను చుండ ఈవు విశదభంగిన్ = తేటగా ఈవు = నీవు ఆడితివి = మాటాడితివి ఒక్కమా టయైనన్ ఉచితంబు గానిది = తగనిది కలదె = ఉన్నదా ఇట్లనంగ వలయు నెట్లు = ఇట్లు చె ప్ప వాఁడుక కాఁబోలు

తా॥ పోయిరమ్ము? ఈసభయందున్నవారందఱును వినునట్లు సుస్పష్టముగ మా టలాడితివి అందుఁ దగనిమాట యొక్కటైనను గలదా? నీవు ఇటుమాటమెల చెప్పికొ నెదవు?

క॥ ఎదురున్నరూపుపలుకఁగఁ ।
దుదిఁగటకటఁబడవు నీవు ♦ దుర్ణయమును బె।
ట్టిదమును బెండును నగుప.౨ ।
కొాదవదు నినాలుకకు న ♦ యోన్నత యెపుడున్॥

టీ॥ నీవు నయోన్నత = నీతిచేత నొప్పినవాఁడా? ఎదురు = ఎదటివారి యున్నరూపు పలుకంగన్ = ఉండుస్థితిని చెప్పుటకు తుదిన్ = కడపట నేనియు కటకటపడ వు = భయపడవు దుర్ణయమును = విరోధమైనదియు బెట్టిదమును = కఠినమయినదియు బెండును = వ్యర్థమైనదియు అగుపలుకు = అయినమాట నీనాలుకకు ఎప్పుడున్ ఒదవ దు = రాదు

తా॥ ఓనీతిమంతుఁడా? ఎదటివారియందు రీతిని తెలియంబలుకుటకు భీతిల్లవు, న్యాయ విరుద్ధమును గఠినమును వ్యర్థమునునగుమాట నీనాలుక కెన్నఁడును రాదు

క॥ నీవొండె విదురుఁడొండెను । గావలయుం గాక యిట్టి ♦ కార్యంబులకున్।
రావేఱకలరె తగువా । రీవినయము నేర్పుఁ గలదె ♦ యితరులకెందున్॥

టీ। నీవాండెక్ = నీవుకాన విదురుండొండెను = విదురుఁడుగాని కావలయుంగాని = తగుదురుకాని ఇట్టికార్యంబులకున్ రాన్ = చ్చుటకు తగువారు వేఱకరెరె = ఇతరులు గలరా ? ఈవినయమున్ = ఈయణఁకువయు నేర్పున్ ఎందున్ ఇతరులకున్ కలదె = కలదా ?

తా। నివుకాని విదురుఁడుగాని యిట్టికార్యములకు రాఁజాలువరుగాని మఱియెవరు మీవంటివారున్నారు ఈయణఁకువయు నేర్పును మఱియెవరికేనియుఁ గలదా ?

౧ చ॥ అరిగినయప్డు పెద్దలకు నందఱి విప్రుల నెల్లఁగాంచి యా।
దరమున వారిసేమ ముచి తంబుగనారసి వెండిగాన్పుమీ।
గురుని బితామహుం గృపునిఁ గూర్తురువారలు నాకు నానమ।
స్కారణముగాఁగ వారి కధికప్రియభక్తి నమస్కరింపుమీ।

టీ। అరిగినయప్డు = పోయినతోడనె పెద్దలకు = యోగ్యులయిన అందఱివిప్రులనెల్లఁగాంచి = అక్కడి బ్రాహ్మణులనెల్లఁజూచి ఆదరమునన్ = ప్రేమతో ఉచితంబుగన్ = తగునట్లు వారిసేమమున్ = వారిక్షేమమును ఆరసి = విచారించి వెండి = పిమ్మట గురునిన్ = ద్రోణుని పితామహున్ = భీష్ముని కృపునిన్ కాన్పుమీ వారలు నాకున్ కూర్తురు = మిక్కిలిప్రేమగలవారు నానమస్కారణముగాఁగన్ = నేను మ్రొక్కినట్లే వారికిన్ అధికప్రియభక్తిన్ = మిక్కిలిప్రియముతోడను భక్తితోడను నమస్కరింపుమీ = మ్రొక్కుమా

తా। నీవచ్చోటఁ జేరినతోడనె యందున్న పూజ్యులగు బ్రాహ్మణోత్తములనెల్ల క్షేమమడిగి పిమ్మట భీష్ముని ద్రోణకృపాచార్యులను గనుము వారు నాయందు మిక్కిలి దయఁగలవారు నాకుమారుగా నివు భక్తితోడ మ్రొక్కుము

సీ॥ మాతండ్రిఁ గనినేను ప్రీతిమ్రొక్కులుగాఁగ దండప్రణామంబుఁదగ నొనర్పు।
దుర్వృత్తిఁబొరయు నా దుర్యోధనునిసేమమడిగితినని చెప్పు మతనితమ్ముఁ।
డగుటకుఁదగియెడు నాదుస్సాసేనుని కుశలమారయుము త త్కుమారుమార।
వర్గంబు నెల్లను వనితాజనంబుల నుచితంబుమై సుఖ మునికి యడుగు॥

ఆ॥ విదురు శల్యుఁ గాంచి వినయంబు దోఁపంగ। నాడు ద్రోణతనయు నక్కఁ జేర్చి।
(౧)
కౌంటివనుము బాహ్లీకు నిసోవదత్తు భూరిశ్రవసునిఁ దలఁచి ప్రియము నెఱపు॥

టీ॥ మాతండ్రిన్ = మాతండ్రియగు ధృతరాష్ట్రుని కని నేను ప్రీతిన్ = సంతోషముతో మ్రొక్కులుగాఁగన్ = మ్రొక్కినట్లుగా తగన్ దండప్రణామంబొనర్పుము = సాగిలపడి మ్రొక్కుము దుర్వృత్తిమెరయు = దుష్టవ్యాపారముఁ జేయుచున్న ఆదుర్యోధనునిన్ సేమమడిగితిన్ = క్షేమముగా నున్నాఁడాయని యడిగితిని అని చెప్పుము అతనితమ్ముఁడగుటకున్ తగియెడు = చాలియున్న ఆదుస్సాసేనుని కుశలమరయుము = ఆదుశ్శాసను క్షేమమును విచారింపుము తత్కుమారవర్గంబునెల్లన్ = మిగిలినధృతరాష్ట్రపుత్రులనందఱిని వనితాజనంబులన్ = స్త్రీసమూహమును ఉచితంబుమై = తగునట్లుగా సుఖమునికియడుగు = క్షేమముగానుండుట విచారింపుము విదురున్ శల్యున్ కాంచి వినయంబు

దాపంగన్ = ఆడఁకువ తెలియవచ్చునట్లుగా ఆడుము = మాటలాడుము ద్రోణతన యున్ = అశ్వత్థామను అక్కుఁజేర్చికొంటిననుము = కౌఁగలించికొన్నట్లు భావింపుమని చెప్పుము బాహ్లికునిన్ సోమదత్తున్ భూరిశ్రవసునిన్ తలఁచి = ఉద్దేశించి ప్రియమున్ = ఇష్టమును నెఱపుము = తెలియఁబలుకుము

తా॥ మాతండ్రియగు ధృతరాష్ట్రునకు నా నమస్కారములు మ్రొక్కుము దుష్కార్యములు చేయుచుండువాఁడగు దుర్యోధనుని క్షేమసమాచారము నడుగుము వానితమ్ముఁడనందగినవాఁడగు దుశ్శాసనుని క్షేమమును విచారింపుము తక్కినపుత్రులను స్త్రీలను దగువిధమున క్షేమవర్తమానము లడుగుము విదురుని కల్యాణింగాంచి యడఁకువతో భాషింపుము గురుపుత్రుండగు నశ్వత్థామతోఁ దన్ను నా వుంగిట జేర్చికొంటినని పలుకుము బాహ్లి సోమదత్త భూరిశ్రవసులను ప్రేమతోఁ బలుకరింపుము

వ॥ మఱియు గుణవృద్ధులు వయోవృద్ధులు నగు భూపతులను గృతవర్మను గర్ణ శకుని సైంధవ ప్రభృతులను దక్కటి రాజలోకంబును గయ్యంబునకుఁ దోడువచ్చిన సకలదేశాధీశులనుంగని యెవ్వరితోడ నెవ్విధంబున బ్రణామ వినయ బాంధవ మైత్రి వాత్సల్యంబులగు నయ్యైప్రకారంబుల మద్వచనంబులుగాఁ బలికి యుచితంబుమెయి నుపచరింపుము

టీ॥ మఱియున్ గుణవృద్ధులున్ = గుణములచేఁ బెద్దలును వయోవృద్ధులును = వయస్సుచేఁ బెద్దలును అగు భూపతులను = ఐనరాజులను కృతవర్మను కర్ణశకుని సైంధవ ప్రభృతులను = కర్ణుఁడు శకుని సైంధవుఁడు మొదలగు వారిని తక్కటి రాజలోకంబును = మిగిలిన క్షత్రియసమూహమును కయ్యంబునకున్ = యుద్ధమునకు తోడువచ్చిన = సహాయముచేయ వచ్చిన సకలదేశాధిపులన్ = సమస్తరాజులను కని ఎవ్విధంబునన్ = ఏవిధమైన ప్రణామవినయబాంధవమైత్రి వాత్సల్యంబులగు = మ్రొక్కుట యడఁకువ చుట్టఱికము స్నేహము దయ మొదలగు అయ్యైతెఱంగులన్ = ఆయావిధములచే మద్వచనంబులుగాఁ బలికి = నేను పలికినట్లు పలికి ఉచితంబుమెయి = తగినవిధమున ఉపచరింపుము = మన్నింపుము

తా॥ గుణములచేఁ బెద్దలును వయస్సుచేఁ బెద్దలును నగు క్షత్రియులను గృతవర్మ కర్ణుఁడు శకుని సైంధవుఁడు మొదలగువారిని ఇతరులగు రాజులసమూహమును యుద్ధమునకై తోడువచ్చియున్న సర్వదేశముల రాజులను గనుంగొని యెవ్వారితోడ నెట్లు చెప్పవలయునో యావిధమున మ్రొక్కుట యడఁకువతో భాషించుట చుట్టఱికము స్నేహము దయ మొదలగు నవి తోఁచునట్లుగా నేను జెప్పుడిమాటలవలెఁ బలికి తగినచొప్పున గౌరవింపుము।

క॥ దాసీదాసజనములకు । దాసీనముగాక యుండఁ । దడయక యేఁ
మిత్రాసంగమొంది శత్రుని । రాసంబానరించి తమ్ము నరసెద ననుమీ॥

టీ॥ దాసీదాసజనములకున్ = పనికత్తెలకును పనికాండ్రకును ఉదాసీనము గాకయుండన్ = ఊరకున్నవాఁడవుగాక ఏన్ = నేను మిత్రాసంగమొంది = స్నేహితులతోడనెల్లఁగూడికొని తడయక = జాగులేక శత్రునిరాసంబానరించి = నాశత్రువులంజయించి తమ్మున్ అరసెదన్ = ఆదరించెదను అనుమీ।

తా॥ అచ్చటికిపనికత్తెలకును ఒనికాంట్రకు నేమియుంజెప్పక యూరకున్నవాడవుగాక నేను నామిత్రులందఱంజేర్చికొని శత్రువులరూపుమాపి పిమ్మట వారినాదరింతునని చెప్పుమా!

క॥ పోయినమొగమున నచ్చటఁ । జేయుతెఱంగెల్లనికుఁ ✦ జెప్పితిఁబిదపన్
మాయయ్య పెద్దకొలువున । వాయోడక యిట్లనంగ ✦ వలయుంజుమ్మీ॥

టీ॥ పోయినమొగమునన్ = అచ్చటికేగినతోడనె అచ్చటన్ చేయుతెఱంగెల్లన్ = చేయవలయువిధమంతయును నీకుఁజెప్పితిన్ పిదపన్ = పిమ్మట మాయయ్యపెద్దకొలువునన్ = మాతండ్రియగుధృతరాష్ట్రుని సభయందు వాయోడక = జంకులేక ఇట్లనంగవలయున్ = ఇట్లుపలుకవలయును చుమ్మీ = సుమా!

తా॥ సంజయా నీవుహాస్తిపురికేగినవెంటనే యందుఁ జేయవలయునదియంతయుఁ జెప్పితినిగదా! ఆవల మాతండ్రియగు ధృతరాష్ట్రుండు కొలువుననున్నవేళ జంకులేకయాతనితో నిట్లుపలుకుమా.

చ॥ అనఘ భవద్బలంబునన ✦ యాపదయించుకలేక పాండునం।
దనులు నిజాప్తబంధుసహి ✦ తంబు సుఖస్థితి నున్నవారుత।
జ్జనకుని రాజ్యపీఠమున ✦ సమ్మదమొందఁగనిల్పి శైశవం।
బునన ప్రభుత్వమిచ్చి తగఁ ✦ బ్రోచితి వారల విశ్రుతంబుగన్॥

టీ॥ అనఘ = పుణ్యుఁడా! భవద్బలంబునన = నీప్రాపుననే ఆపదయించుకలేక = ఏపాటియుఁగీడులేక నిజాప్తబంధుసహితంబు = వారియాప్తులతోడను బంధువులతోడనుగూడ పాండవులు సుఖస్థితినున్నవారు = క్షేమముగానున్నారు శైశవంబునన = పసితనముననె తజ్జనకుని రాజ్యపీఠమునన్ = వారితండ్రియొక్క సింహాసనమున తగనిల్పి = బాగుగఁగూర్చుండబెట్టి ప్రభుత్వమిచ్చి వారలన్ విశ్రుతంబుగన్ = నలుగురు మెచ్చుకొనునట్లు తగన్ ప్రోచితి = రక్షించితివి

తా॥ ఓపుణ్యాత్ముఁడా నీప్రాపుననే పాండవులు తమయాప్తులు బంధువులు మొదలగువారితోఁగూడి సుఖముగనున్నారు వారితండ్రియగుపాండురాజుకూర్చుండినసింహాసనమునలేతవయస్సుననే ధర్మజునింగూర్చుండబెట్టి ప్రభుత్వమువారికొసంగి యిష్టముతో లోకమెచ్చుకొనునట్లుగ వారినాదరించితివి

ఉ॥ ఇప్పు డుపేక్షచేసి కృప ✦ నేమియులేక విహీనవృత్తి వా
రొప్పమిఁ బొందఁ జూచుటిది ✦ యొప్పునె యింతనె సంతసింపరా
దెప్పుడు నంతకంతకట ✦ కెక్కుడుఁ గోరినఁ జాలకుండదే
యొప్పదె కూడిమన్కి మన✦కొప్పనివారలయుక్కు దక్కఁగన్॥

టీ॥ ఇప్పుడు ఉపేక్షసేసి = ఆదరణమాని కృపయేమియులేక = దయమాలి విహీనవృత్తిన్ = పేదఱికముతో వారు ఒప్పమిఁబొందన్ = కష్టపడుచుండఁగా చూచుట ఇది ఒప్పునే = తగునా? ఇంతనె సంతసింపరాదు = ఇప్పటిస్థితినిబట్టి నీవు సంతోషింపకుము అంతకంతకున్ = పోవనుపోవను ఆటకెక్కుడుగోరినన్ = అంతకంటె నధికమువలయునని

కోరుచున్నచో చాలకుండదె = యెంతటిదైనను జాలకుండదా? మనకిన్ ఒప్పనివారల = విరోధులగువారియొక్క ఉక్కు = పౌరుషము తక్కఁగన్ = తగ్గునట్లు కూడియున్కి = కలిసిజీవించుట తగదా!

తా॥ ఇప్పుడు వారియెడ దయయె పాటియు లేక పేదరికముతో శ్రమపడునట్లు వారిని వదలిపెట్టుట న్యాయమా? ఇట్లు చేసితిమికదా! అని సంతోషించవలయును మా పోవంబోవ నధికమేవలయునని కోరుచుండినచో నెంతరాజ్యమైన నాకుఁజాలకయుండదా! మనవిరోధుల పొగరు తగునట్లు నను ముభయులమును గలిసిబ్రదుకుట బాగులేదా?

వ॥ అని తదవసరంబునఁ బితామహునితో నిట్లనువు.

తా॥ అని యాతనితోఁ బలికి తాతయగు భీష్మునితోడను ఇట్లు చెప్పను.

చ॥ అడఁగఁగనీక శంతనుని యన్వయముం గలిగించితీవ యి
ప్పుడు దగ నీమతంబునన • పొందొడఁగూడఁగఁ జేర్చి పౌత్రులన్
నడికి నదర్మ వృత్తికిఁ • జావునకుం దొలఁగించి మన్చినం
బుడమిజనంబు రాజులును • భూసురులు న్నినుఁ బ్రస్తుతింపరె॥

వ॥ అని వేండియు,

టీ॥ అడఁగఁగనీక = నశింపనీక, ఈవ = నీవె శంతనునియన్వయమున్ = నీ తండ్రియగు శంతనుమహారాజుయొక్క వంశమును కలిగించితి = పుట్టించితివి ఇప్పుడున్ = ఇప్పుడుకూడ నీమతంబునన = నీయిష్టము చొప్పననే పొందొడఁగూడఁగన్ = ఒద్దికగలుగునట్లు పౌత్రులన్ = మనుమలను చేర్చి నడికిన్ = అల్లరికి అదర్మవృత్తికిన్ = అన్యాయవర్తనకును చావునకున్ తొలఁగించి మన్చినన్ = రక్షించినచో పుడమిజనంబున్ = లోకములోనిజనులును రాజులును = ప్రభువులును భూసురులును = బ్రాహ్మణోత్తములును నినున్ = నిన్ను ప్రస్తుతింపరే = కొనియాడరా

తా॥ శంతనునివంశమును నశింపనీయక నీవే మున్ను నిలిపితివి ఇప్పుడుఁగూడ నీయిష్టముచొప్పున సఖ్యమును గలిగించి నీమనుమలనందఱ నొంటిగాఁజేర్చి యల్లరికి నన్యాయవర్తనకుఁ జావునకును పాలుగాక తప్పించి రక్షించితివేని లోకములోని జనులును రాజులును బ్రాహ్మణోత్తములును నినుం గొనియాడరా? అనిపలికి

క॥ ఇంతలు పుట్టినచోటను । శంతనునందన యహీన • శాంతిపరుండై
కౌంతేయాగ్రజుఁ డాలము । పొంతంబోనొల్లఁడనుము • బుధులియ్యకొనన్॥

టీ॥ శంతనునందన = భీష్ముఁడా! ఇంతలు పుట్టినచోటను = ఇంతటికీడు చేసినందుకును కౌంతేయాగ్రజుఁడు = ధర్మరాజు అహీనశాంతిపరుండై = మిక్కిలిశాంతినిగలవాఁడై బుధులియ్యకొనన్ = పెద్దలుసమ్మతించునట్లు ఆలముపొంతన్ = యుద్ధమువైపున పోఁ నొల్లఁడనుము = పోనొల్లఁడని చెప్పుము

తా॥ ఓభీష్ముఁడా! కౌరవు లింత చేటు చేసినను ధర్మరాజు మిక్కిలియోరుపుఁగలవాఁడై, యుద్ధముసేయవలయునను తలంపే సూటియు లేకయున్నాఁడని యందఱిపెద్దలు మెచ్చునట్లుగా బలుకుము

సీ॥ ఆసమయంబున • నచ్చటివారెల్ల వినునట్లుగా సుయో•ధనునితోడ।
బాహుబలాఢ్యుల • బలవిహీనులక్రియ వెడలంగనడిచిన• వెట్టితనము।
నత్యంతచిరకాల • మడవులంగొండల బాధంబెట్టిన• పరుసదనము।
సభలోననట్లుపాం• చాలరాజాత్మజం దలపట్టియీడ్చిన• తులువతనము॥

గీ॥ దర్మపుత్రుండు సైరించె• దథ్యమీవు। గురుకుమారులననిమ్రింగి • కొనకుమెరుల।
సొమ్మునకునాసపడకగ • దిమ్మువారి। పాలువారలతోఁగూడి • బ్రతుకు
మనుము॥

టీ। ఆసమయంబునన్ = అప్పుడే అచ్చటివారెల్ల వినునట్లుగాన్ సుయోధనుని తోడన్ = దుర్యోధనునితోడ బాహుబలాఢ్యుల్ = భుజబలముతో నొప్పెడువారిని బలవిహీనుల క్రియన్ = బలములేనివారినివలె వెడలంగొట్టిన = దేశమునుండి పోలినట్టి వెట్టితనమున్ = తెలివిలేమియు అత్యంత చిరకాలము = మిక్కిలి దీర్ఘకాలము అడవులన్ కొండలన్ బాధలంబెట్టిన పరుసదనము = శ్రమపెట్టి కఠినత్వమును సభలోనన్ అట్లు పాంచాలరాజాత్మజన్ = ద్రౌపదిని తలపట్టియీడ్చిన తులువతనమున్ ధర్మపుత్రుండు సైరించెన్ = ఓర్చెను తథ్యము = సత్యము ఈవు = నీవు కురుకుమారులన్ = కౌరవులను అనిన్ = యుద్ధమున మ్రింగికొనకుము ఒరుల సొమ్మునకున్ = ఇతరుల ద్రవ్యమునకు ఆసపడవగదు వారిపాలు ఇమ్ము వారలతోఁగూడి బ్రతుకుము అనుము.

తా। అట్లు పలికిన వెంటనే అందుండువారెల్లరు వినునట్లు దుర్యోధనునితోడ 'భుజబలముచే నొప్పినవారగు పాండవులను బలహీనులంబోలునట్లు రాజ్యము విడిచి వెడలంబోలితివి కదా! అట్టి తెలివిలేమియు, దీర్ఘకాలము వారినడవులయందు కొండలయందును శ్రమపెట్టినట్టి పరుసతనమును, సభయందులో ద్రౌపదిని దలపట్టియీడ్చి యవమానపఱచిన పోకిరితనమును ధర్మజుండోర్చినాడని యెఱుగుము. ఇదిసత్యము నీవు వీరిమ్ముల నందఱను మ్రింగికొనుటకుం దలంపకుమా! ఇతరుల సొమ్మునకాశించుట మేలుసేయదు! వారిరాజ్యమును వారికొసంగి వారితో గలసి జీవింపుము' అని చెప్పుము.

వ॥ ఏము గలహంబొల్లక పొందుగోరుట తమకు మేలు తెనమనంబున దరికొన్న తృష్ణానలంబార్ప నోరులడ్డంబుసారముం జేసి యేనబుద్ధి సెప్పవలసెం దనయెద్దంగలయోధవీరు లెవ్వ్యేడలలేమి డెల్లం బైనను మాకుఁదోడు ధర్మంబుగల దదియుంగాక యఖిలలోకసేవితుండైనకృష్ణుండు పెనుబ్రాపుగాఁబూనం దమకు మమ్ముంగెలువంగోలదిగా దదియట్లుండె నేను భీమసేనాదులకుందమకుం బెద్దవాఁడనగుట విరువారును మదీయప్రార్థనాభంగంబుసేయక నాద కొంతియుం కుంతియుం జెల్లించి నన్నులజడెపెట్టక పోరితంబుడెగి తమతమధనంబులుగుడెచి సుఖుంబుండుట మనపెద్దలకుం దక్కటిబుద్ధిమంతులకును సంతోషంబగుం బెద్దయీనోపఁడమ్యో నేని కుశస్థలంబును వృకస్థలంబును వాసంతియు వారణావతంబు నింద్రప్రస్థంబుఁజాలుం గాదేని మఱి

యునెందెనియునొక్కటియగు నటుగఁ దనతోఁబుట్టువులకు నేవురకు నిలువ రావుల
యిదిచ్చిన సర్వశాంతియగు నట్లయిన నందలి బంధుమిత్ర సహాయజనంబులుఁ గలసి
నవ్వుచుం దెగడుచునునికి మనంబులకుఁ బ్రియంబు సేయుఁ గురు పాంచాల యాదవ
మాత్స్యులు పరస్పరప్రీతిసంపాదకత్వ సంపన్నులై బ్రదుకుట నాకుఁ గోర్కి యిం
తయ నమ్మహాపురుషునకుం దెలియంజెప్పుమనిన సంజయుండు దేవా నీయాడినమా
ర్గంబంతయు నడిపెద మీతండ్రి నీకును దమ్ములకును వాసుదేవునకు నెట్లుప్రియం బ
ట్లు సేయువాఁడ గాక యనుచుం బ్రణామంబుచేసిన సంజయునకు ధనంజయుండి
ట్లనియె

టీ॥ ఏను కలహంబొల్లక = యుద్ధముం గోరక పొందుఁ గోరుట తమకుమేలు తనమ
నంబునన్ = తనమనస్సున జరికొన్న = వ్యాపించిన తృష్ణావనంబున్ = ఆశయనునగ్నిని
ఆర్పన్ ఒరులు = ఇతరులు అడ్డంబుసొరమింజేసి = అడ్డము రావంపున ఏన = నేనే బుద్ధి
చెప్పవలసెన్ తనయొద్దంగల యోధవీరులు = తనదగ్గరనున్నంతటి యుద్ధశూరులు ఎయ్యె
డలన్ = ఎందును లేమి = లేకపుట తెల్లంబ = సత్యము అయినను మాకుఁ బోఁడు =
మాకు సహాయము డగ్గంయుగలడు అదియునుంగాక అఖిలలోకసేవితుండైన = లోకముల
చేనెల్లఁ గొనియాడఁబడువాఁడగు కృష్ణుండు ప్రాపుగావునన్ = అండయైయున్నాఁడు
గావున తమకున్ మమ్మ గెలువన్ నోల దిగాదు = సాధ్యముగాదు అనియట్లుండెన్
నేను భీమసేనాదులకున్ = నేయుఁడు మొదలగువారికిని తమకున్ పెద్దవాఁడగుటన్ నీ
రువారును మదీయప్రార్థనాభంగంబుసేయక = నప్రార్థన చెల్లుపక గాదనకుండయున్
= నాయింద్రియజయమున శాంతియున్ = శరీరప్రయాస మోర్చుటయు చెల్లింపి =
సాగనిచ్చి నన్నలజడిపెట్టక = నన్నుదుఃఖపెట్టక వారితంబుగా = కలహముగాక తమ
తమధనంబులు గుడిచి = వారివారిసొమ్మనుభవించి సుఖముండుట మనపెద్దలకున్ తక్కు
టిబుద్ధిమంతులకున్ సంతోషంబుగున్ పెద్దయానోపడమ్యేనేన్ – మిక్కిలిగా నిచుఁ
జాలకపోయినను కురుస్థలంబును వృకస్థలంబును వారణావతంబును ఇంద్ర
ప్రస్థంబును నాలున్ కాదేనిన్ = అట్లుచాలనిచో మఱియున్ ఎందేనియున్ = ఎక్క
డనైన ఒక్కటియగున్ అట్లుగాన్ తనతోఁబుట్టువులను = అనన్నోదరులము ఏవురము =ఐ
దుమందియు నిలువన్ = ఉండుటకు రావు లయిదిచ్చినన్ = ఐదునెలవులిచ్చినచో స
ర్వశాంతియగున్ = అంతయుఁ జల్లవడును అట్లయినన్ అందలిబంధుమిత్ర సహాయజనంబు
లు = బంధువులు మిత్రులు తోడ్పడవచ్చినవారును కలసి నవ్వుచున్ తెగడుచున్ = పరి
హాసముచేసికొనుచు ఉనికి మనంబులకున్ = మనస్సులకు ప్రియంబుసేయున్ కురుపాం
చాల యాదవమాత్స్యులు = కౌరవులు యాదవులు పాంచాలప్రభులు మత్స్యదేశరాజులు
పరస్పర ప్రీతిసంపాదకత్వ సంపన్నులై = ఒకరొకరియందు సంతోషమును గల్పించుటకుఁ
జాలినవారై బ్రదుకుట నాకున్ కోర్కి ఇంతయున్ అమ్మహాపురుషునకున్ = ఆమో
ఘ్యుఁడగు దుర్యోధనునకు తెలియంజెప్పుమనినన్ సంజయుండు దేవా నీయాడినమార్గం
బంతయున్ = నీవుచెప్పిన విధమంతయు నడిపెదన్. మీతండ్రి నీకును తమ్ములకును వా

సుదేవునకును ఏట్లు ప్రియంబు = ఎట్లిష్టమో అట్లు సేయువాఁడు గాక = అట్లు సేయును గాక
అనుచున్ ప్రణామంబుచేసిన = మ్రొక్కిన సంజయునకున్ ధనంజయుండు = అర్జునుఁ
డు ఇట్లనియెన్ = ఇట్లు పలికెను

తా॥ యుద్ధమునకై పూనక మేము వారితోడ సఖ్యముం జేయుకొనుట వారికే మేలు ఆ
దుర్యోధనుని మనస్సునఁ బుట్టిన యాశను విచ్చును ఒల్లాడుటకు మఱెవ్వరు నడ్డపడనందు
న నేనే యిట్లాతనికి బుద్ధి చెప్ప పనుపవలసివచ్చెను అనయుద్ధమందు నంతటిగొప్పయుద్ధవీరులు
మఱెందును లేరనుట సత్యమే యని మాకు ధర్మము సహాయపడుచున్నది అదిమాత్రము గాదు
లోకముల వేనల్లఁ గొలువంబడినవాఁడగు కృష్ణమూర్తి మాకుమిక్కిలి సహాయుఁడుగా నున్న మ
మ్మెంగెలువ వారికి సాధ్యము గాదు ఆమాట యటుండనిమ్ము నేను భీమసేనుండు మొదలు
గు వీరికిని దమకును పెద్దవాఁడనుగదా నీరుభయులును నా ప్రార్థన వ్యర్థము సేయక నాయిం
ప్రియజయమును, కష్టములనోర్చుటయు నగునట్లు చేసి, నన్నుదు క్షమువాలు సేయక కలహము
లుమాని వారివారి సొమ్మును వారువారలనుభవించి సుఖముగానుండుట మన పెద్దలకును దక్కిన బు
ద్ధిమంతులకును సంతోషమును గలిగించునదియగును మాకు విశేషముగ నీయఁజాలకున్నను
కుశస్థలము వృకస్థలము వాసంతి వారణావతములు నింద్రప్రస్థము నను పట్టణములయినను, ఆ
యైదూళ్ళనిచ్చి మఱియొద్దియేనియు నొకపట్టణము నిచ్చునుగాక అట్లు దనసోదరులమగు మాకై మ
మందికి వసయింప నైనుచోట్లొసంగినచో నందఱమనంయుని శాంతినొందుదుము అటుపై నందఱి
బంధువులును మిత్రులును సహాయపడవచ్చినవారును మైత్రిగలిగినవ్వచుండ్రబోయుచు వర్ధిల్లగా
నుండుట మనస్సులకు సొంపుగానుండును కౌరవులును పాంచాలప్రభులు యాదవులును మ
త్స్యదేశప్రభువులు నొకరొకరికి సంతోషమును గల్పించుకొనువారై జీవించుట నాయిష్టము
ఇదియంతయు నామహాపురుషుఁడగు దుర్యోధనునితోడఁ దేటగఁ జెప్పుమని ధర్మజుండు పలు
కఁగా నారాజా! నీవు చెప్పినదంతయుఁ జేయువాఁడవు మీతండ్రియగు ధృతరాష్ట్రుఁడు నీకు
ను దమ్ములకును శ్రీకృష్ణమూర్తికి నెద్దియిష్టమో యట్లే సేయుఁగాక యనిపలికి మ్రొక్కఁగా
సంజయునితో నర్జునుండిట్లనియెను

క॥ బాలసఖుండవు నాకును । నీలెస్సదనంబు నేము ♦ నతివిడిచి దు।
శ్శీలురమగుటయు శైశవ । లీలమొదలుగాఁగమునుదె ♦ లియదే నీకున్॥

టీ॥ నాకును బాలసఖుండవు = పసినాఁటనుండియు మిత్రుఁడవు ఏము = మేము నీతి
విడిచి = న్యాయమునుండితొలంగి దుశ్శీలురమగుటయున్ = చెడుస్వభావము గలిగినవాండ్ర
మగుటయు ఈ లెస్సదనంబు = ఈ యోగ్యత శైశవలీల మొదలుగాఁగన్ = పసితనమున నా
టలు మొదలుకొని నీకున్ తెలియదే = తెలియదా!

తా॥ నీవు నాకు బాల్యమునుండియు మిత్రుఁడవు మా యోగ్యతయు, లేక దుష్టస్వభావ
ము గలవాండ్ర మగుటయుఁ బసినాఁటనుండియు నీకుఁ దెలిసియుండలేదా?

మ॥ బలమత్తాకృతియైన భీముఁడనుశం ♦ భత్కుంభిసంరంభమున్
నిలిపెన్వాఁడును నంకుశంబయి తుది ♦ న్నేఁడుందదుద్రేకమున్
మలఁగంజేయు నజాతశత్రునికృపా ♦ మాధ్ర్యంబు చాలంగ వా
రల కేలా నయవిక్రమోచిత విచా ♦ రక్లేశముల్ సంజయా॥

టీ॥ సంజయా అజాతశత్రుని కృపామార్గ్యంబు = ధర్మరాజుని యొక్క దయయను దారు శేర్పు చాలమి ఎలమత్తాకృతియగు = బలముచే మదించిన యాకారముంగల భీముఁడను కుంభత్కుంబి = భీముఁడనియెడు మదపుటేనుఁగుయొక్క సంరంభముల్ = ప్రాణికను నాఁడును పుడిక్ అంకుశంబయి నిలిపెన్ నేఁడును తదుద్రేకముల్ = ఆతని సన్నాహమును వాలంగన్ మఱఁగంజేయును = మరలించును వారలకున్ నయవిక్రమోచిత విచారక్లేశముల్ = నీతి విక్రమము గూర్చిన చింతయు ద్రంగయు ఏలా = ఎందుకు

తా॥ ఓసంజయా! ధర్మరాజుని యొక్క దయయనెడు మెత్తందనము బలముచే గర్వించిన యాకారముంగల భీమసేనుఁడను మదపుటేనుఁగు యొక్క సన్నాహమును నాఁడును గడపట విజృంభింపనీయక యంకుశమై యడంచి పెట్టెను నేఁడును గట్లే యాతని యాటోపము నణుగుదింపనున్నది గట్లుండఁగా మాకై సంగూర్చి చింతించుటయుఁ బరాక్రమమును గూర్చి శ్రమపడుటయుఁ దనకేమిటికి చెప్పుము.

వ॥ అనిపలికి దర్మతనయానుమతంబున సంజయునకు సపరివారంబుగా సముచితప్రకారంబున మజ్జన భోజనంబులాచరించి మాల్యానులేపనాద్యుపచారంబు లాచరించి మణిభూషణ చిత్రాంబరంబులొసంగి వీడుకొల్పిన నతండును పాండవులను వాసుదేవుని వీడ్కొనిచనియె ననిచెప్పిన

టీ॥ అనపలికి దర్మతనయానుమతంబునన్ = ధర్మరాజుయొక్క యుత్తరువునుబొంది సంజయునకున్ సపరివారంబుగాన్ = వెంటవచ్చినవారితోఁగూడ సముచితప్రకారంబునన్ = తగినట్లు మజ్జన భోజనంబులాచరించి = స్నానము భోజనము చేయించి మణిభూషణ విచిత్రాంబరంబులు = రత్నములతోఁగూడిన సొమ్ములును నానావర్ణములు గల వస్త్రములును ఒసఁగి = ఇచ్చి వీడుకొల్పినన్ = పంపఁగా ఆతండు పాండవులను వాసుదేవు [illegible] ... నియెన్ = పోయెను అనిచెప్పినన్ = అనివైశంపాయనుఁడు చెప్పఁగా

తా॥ అనిపలికి ధర్మరాజుని యాజ్ఞచొప్పున సంజయునకును వానితోడవచ్చిన సేవకులకు స్నానభోజనములు రత్నములు చెక్కిన భూషణములు నానావర్ణములుగల వస్త్రముల నొసఁగి యనుపఁగా నతఁడు పాండవులను శ్రీకృష్ణుని వదలి పోయెనని వైశంపాయనుఁడు సెప్పఁగా

క॥ విని యత్యంతకుతూహల। మునఁబొదలుచు సంజయుండు • మున్నచ్చటికిం,
జనియెను నెవ్వరితో నే। మనియెను వినవలతుమునిజ • నాధిప చెప్పుమా॥

వ॥ అని యడిగిన

టీ॥ విని అత్యంత కుతూహలమునన్ = మిక్కిలి సంతోషముచే పొదలుచున్ = వృద్ధిపొందుచు సంజయుండు మున్న = ముందుగా ఎచ్చటికిం జనియెను ఎవ్వరితోన్ ఏమనియెను వినవలతున్ = వినంగోరెదను మునిజనాధిప = మునులలోనుత్తముఁడా! చెప్పుమా!

తా॥ విని జనమేజయుండు మిక్కిలి సంతోషముచే నొప్పినవాఁడై, మునిశ్రేష్ఠుఁడా! సంజయుండు ముందుగా నెచ్చటికేగెను ఎవ్వారితో నేమిచెప్పెనో వినంగోరెదను దెలుపుము, అనియడుగఁగా!

ఉ॥ భూరికృపానుషంగ ముని • పుంగవచిత్తసరోజభృంగ సం
సారదవప్రవర్ష సుర • సంస్తుతదివ్య గుణప్రకర్ష దో।
స్సారనిరస్తదైత్య శమ • శాలిఘనస్థితినిత్య లోక ని।
స్తారకశీల నిర్వృతి వి • శాల నిరంజన పాపభంజనా॥

టీ॥ భూరికృపానుషంగ = విశేషముగు కృపతోఁగూడినవాఁడా। మునిపుంగవ = మునిశ్రేష్ఠులయొక్క చిత్తసరోజ = మనస్సులనుకమలములకు భృంగ = తుమ్మెదవంటి వాఁడా సంసారదవప్రవర్ష = సంసారమను కార్చిచ్చునకు వానవంటివాఁడా। సురసంస్తుత = దేవతలచేఁ గొనియాడంబడిన దివ్యగుణప్రకర్ష = ఉత్తమగుణములచే నధికుఁడా దోస్సార = భుజబలముచే నిరస్తదైత్య = నాశము సేయంబడిన రాక్షసులుగలవాఁడా శమ శాలిఘనస్థితి నిత్య = ఇంద్రియజయముగలవారలయం దుండుటయందు విడఁదలేనివాఁడా। లోకనిస్తారకశీల = జనులను దరింపఁజేయు స్వభావముం గలవాఁడా। నిర్వృతి విశాల = వైరాగ్యముచే నధికుఁడా నిరంజన = మిక్కిలి యానందముఁగలవాఁడా। పాపభంజనా = పాపములు హరించువాఁడా

తా॥ మిక్కిలి దయతోఁగూడినవాఁడా। మునిశ్రేష్ఠులయొక్క మనస్సులను కమలములకుఁ దుమ్మెదవంటివాఁడా సంసారమను దావాగ్నికి వానచల్లువంటివాఁడా। దేవతలచేతను గొనియాడఁబడిన యుత్తమగుణములచే శ్రేష్ఠుఁడా? భుజబలముచే నశింపఁజేయంబడిన రాక్షసులుగలవాఁడా ఇంద్రియజయముగలవారియొక్క మనస్సుల నెల్లప్పుడు నుండువాఁడా జనులను గడతేర్చు స్వభావముఁగలవాఁడా పూర్ణమగు వైరాగ్యముగలవాఁడా అనందస్వరూపుఁడా। పాపములను హరించువాఁడా

క॥ శ్రుతిమౌళిరత్నమూర్తి। శతధృతిముఖపద్మషండ • సౌరభకీర్తి।
రతిపతి హితాహితాక్షా। సతతసమాచరిత భక్త • జన సంరక్షా॥

టీ॥ శ్రుతిమౌళిరత్నమూర్తి = ఉపనిషత్స్వరూపుఁడా శతధృతిముఖపద్మషండ సౌరభకీర్తి = బ్రహ్మదేవునియొక్క ముఖములను పద్మముల సమూహమునకుఁ బరిమళమును గలిగించుచున్న కీర్తినిగలవాఁడా। రతిపతి హితాహితాక్షా = మన్మథునకు మిత్రమైనట్టియుఁ శత్రువైనట్టియుఁ గన్నులుగలవాఁడా। సతత సమాచరిత = ఎల్లప్పుడుఁ జేయఁబడెడు భక్తజనసంరక్షా = భక్తులనురక్షించుట గలవాఁడా।

తా॥ ఉపనిషత్తులే రూపముగాఁ గలవాఁడా। బ్రహ్మదేవునియొక్క ముఖములను పద్మముల సమూహమునకుఁ బరిమళమును గలిగించుచున్న కీర్తినిగలవాఁడా। మన్మథునకు మిత్రమైనట్టియు శత్రువైనట్టియు కన్నులంగలవాఁడా ఎల్లప్పుడుం జేయఁబడుచున్న భక్తరక్షణముంగలవాఁడా।

మాలిని॥ సదయవిమలదృష్టీ • సంశ్రిత క్షీరవృష్టీ।
హృదయకమలవాసా • హేయమాయా నిరాసా।
విదితనిఖిలభూతీ • విశ్వరక్షార్థహేతీ।
సదసదుపచిదాత్మా • సంభృతానందవర్త్మా॥

టీ॥ సదయ = దయతోఁగూడిన • విమలదృష్టి = నిర్మలమైన చూపునుగలవాఁడా! సంశ్రిత = ఆశ్రయించియున్నవారికి క్షీరవృష్టి = పాలవానవంటివాఁడా! హృదయకమలవాసా = భక్తుల మనకమలములయందుండువాఁడా! హేయమాయానిరాసా = అసహ్యమైనదగు మాయను హరించినవాఁడా! విదితనిఖిలభూతీ = తెలియవచ్చుచున్న సర్వసంపదలు గలవాఁడా! విశ్వరక్షార్థహేతీ = లోకమును రక్షించుటకై యాయుధమును ధరించినవాఁడా! సదసదుపచిదాత్మా = సత్తుచిత్తులకుఁ జేరువైన యాత్మనుగలవాఁడా! సంభృతానందవర్త్మా = ధరింపఁబడిన యానందమార్గముం గలవాఁడా!

తా॥ దయతోఁగూడిన చల్లనిచూపుంగలవాఁడా! ఆశ్రితులకుఁ బాలవానవంటివాఁడా! భక్తుల హృదయకమలములయందుండువాఁడా! అసహ్యమగు మాయను నిర్మూలముచేసినవాఁడా! ప్రశస్తములగు నష్టైశ్వర్యములుగలవాఁడా! లోకములను రక్షింప నాయుధమును ధరించినవాఁడా! సత్తుచిత్తులందాసిన యాత్మను గలవాఁడా! ధరింపఁబడిన యానందమార్గముం గలవాఁడా!

గద్య॥ ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధన
విరాజి తిక్కనసోమయాజి ప్రణీతంబైన యుద్యోగపర్వంబు
నందుఁ బ్రథమాశ్వాసము
సంపూర్ణము

ద్య॥ ఇది శ్రీభారద్వాజగోత్రపవిత్ర రఘువార్యపుత్త్ర విద్వజ్జనవిధేయ
పార్థసారథ్యభిధేయ ప్రణీతంబగు నామ్నాయకళానిధియను
నుద్యోగపర్వవ్యాఖ్యానమునఁ బ్రథమాశ్వాసము

శ్రీహయగ్రీవాయనమః

ద్వితీయాశ్వాసము

శ్రీవిస్తారకరణ కరు । ణావేశోదార శశ్వదమలాకారా ।
భావవికారవిదూర శు । భావహనామప్రకార • హరిహరనాథా ॥

టీ॥ శ్రీవిస్తారకరణ = సంపదను వృద్ధిచేయునట్టి కరుణావేశ = దయయొక్క కలిమిచే ఉదార = దొడ్డవాఁడా! శశ్వదమలాకారా = ఎల్లప్పుడేకరీతినున్న యాకారముంగలవాఁడా! భావవికారవిదూర = చిత్తమునందలి వికారములఁ బాపువాఁడా! శుభావహనామప్రకార = మంగళకరమగు నామమును గలవాఁడా! హరిహరనాథా!

తా॥ సంపదను వృద్ధిచేయునట్టి దయయొక్క కలిమిచే గొప్పవాఁడవైనవాఁడా! ఎల్లప్పుడు నిర్దోషమైన యాకారముంగలవాఁడా! మనోవికారములను హరించువాఁడా! శుభమునిచ్చునట్టి నామమునుగలవాఁడా! హరిహరనాథనామముచే నొప్పువాఁడా!

[illegible]

వ॥ దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నవ్విధంబున వీడ్కొని సూతనందనుండు పవనజవంబులగు తురంగంబులం బూన్చినయరదంబునెక్కి తజీమికొని ప్రొద్దుగ్రుంకునంతకుం గరినగరికరిగి యంతఃపురంబుననున్న ధృతరాష్ట్రునకుం దనరాక యెఱింగించిపుచ్చి యతనింగాంచి యడుగులకెఱగిన నమ్మహీవరుండును నత్యాదరంబుననెత్తి సమీపంబుననిలిపినం గొలిచియుండి చేతులుమోడ్చి యిట్లనియె

టీ। దేవ = స్వామీ వైశంపాయనుండు = ఆమునివి జనమేజయునకున్ ఇట్లనియెన్ ఇవ్విధంబునన్ వీడ్కొని = వదలి సూతనందనుండు = సంజయుండు పవనజవంబులగు = వాయువేగముంగల తురంగంబులంబూన్చిన = గుఱ్ఱములనుగట్టిన అరదంబునెక్కి =రథముపైనెక్కి తజీమికొని ప్రొద్దుగ్రుంకునంతకున్ కరినగరి కరిగి = హస్తిపురమునకుం జేరి అంతఃపురంబుననున్నధృతరాష్ట్రునకున్ తనరాక = తానువచ్చుట ఎఱింగించిపుచ్చి= చెప్పిపనిచి అతనింగాంచి = అడుగులకెఱగినన్ = పాదములకుమ్రొక్కఁగా అమ్మహీవరుండును = ఆరాజు అత్యాదరంబునన్ = మిక్కిలిప్రేమతో ఎత్తి సమీపంబునన్ = చేరువ నిలుపినన్ కొలిచియుండి = సేవించుచుండి చేతులుమోడ్చి ఇట్లనియెన్

తా॥ ఓ స్వామి వైశంపాయనమహాముని జనమేజయునకిట్లనియెను అట్లువారల వదలివచ్చి సంజయుండు వాయువేగముంగల గుఱ్ఱములనుగట్టిన రథమెక్కి శీఘ్రమునఁజని ప్రొద్దుగ్రుంకునప్పటికి హస్తిపురముంజేరి అంతఃపురమందున్న ధృతరాష్ట్రునకుఁ దానువచ్చుటం జెప్పిపనిచి యాతనింగాంచి యాతనిపాదములకుమ్రొక్కి యాతండు మిక్కిలిప్రీతితోనెత్తి చేరువనిలుపుకొనఁగా సంయుండి చేతులుచేర్చిమ్రొక్కుచు నిట్లనె

ఉ॥ దేవరపంపునం జని యు • ధిష్ఠిరునింగన వచ్చినాఁడ నా
భూవిభుఁ డప్రమేయగుణ • పూజ్యుఁడు మీకు నమస్కరించె సం।
భావనచేసె నా కిపుడు • బంధులనెల్లఁ దలంచె మీసుఖ। 3
శ్రీవిభవంబులున్ సుతుల • క్షేమము నన్నడిగెం బ్రసన్నుఁడై॥

టీ। దేవరపంపునన్ = మీయుత్తరువుచొప్పున చని యుధిష్ఠిరునిన్=ధర్మరాజును కనివచ్చినాఁడన్ ఆభూవిభుఁడు = ఆరాజు అప్రమేయగుణపూజ్యుఁడు = గొప్పవియగు గుణములచేఁ బూజకుండదగినవాఁడు నీకున్ నమస్కరించెన్ = మ్రొక్కెను నాకున్ సంభావనచేసెన్ = బహుమతినిచ్చెను ఇపుడుబంధులనెల్లన్ = ఇంపున్నచుట్టములనందఱను తలంచెన్ ప్రసన్నుఁడై = శాంతుఁడై మీసుఖశ్రీవిభవంబులున్ = మీసౌఖ్యసంపదల పెంపులును సుతులక్షేమమున్=నీకొడుకులక్షేమసమాచారమును నన్నడిగెన్

తా॥ మీయుత్తరువుచొప్పున నేనేగి ధర్మరాజుంగనివచ్చితిని ఆతఁడు గొప్పవియగు గుణములచేఁ బూజకుండదగినవాఁడై యున్నవాఁడు అట్టివాఁడు నీకు మ్రొక్కెను నాకుబహుమానముచేసెను ఇచ్చటిబంధువులనెల్లను దలంచెను మీయొక్కసౌఖ్యసంపదనుగూర్చియు మీపుత్రక్షేమమునుగుఱించియు శాంతుఁడై నన్నడిగెను

గీ॥ అనిన ధృతరాష్ట్రుఁ డిట్లను • నయ్యజాతశత్రునకు సేమమె యనుజన్ములెల్ల।
సుఖులె తనయులు • సఖులు మంత్రివరులు సంప్రీతిమెయి నున్న • వారె య [నుచు॥

వ॥ అనిన సంజయుం డిట్లనియె

టీ॥ అనినన్ = ధృతరాష్ట్రుఁడు ఇట్లనున్ అయ్యజాతశత్రునకున్ = ఆధర్మరాజునకు సేమమె = క్షేమమా? అనుజన్ములెల్లన్ = తమ్ములందఱును సుఖులె = సౌఖ్యమున నున్నారా? తనయులున్ = కొడుకులును సుఖులె = సౌఖ్యమున నున్నవారా? ఆప్తులున్ మంత్రివరులున్ = స్నేహితులు సంప్రీతిమెయిన్ = మిక్కిలి సంతోషముతో ఉన్నవారె = ఉన్నారా?

తా॥ అని సంజయునితో పలుకఁగా ధృతరాష్ట్రుండు 'ధర్మజుఁడు క్షేమముగా నున్నాఁడా! ఆతనితమ్ములు సౌఖ్యముగా నున్నారా? చుట్టములును గొడుకులును బాగుగ నున్నారుకదా మంత్రులు సంతోషముతోడ నున్నవారుగదా' అని యడుగఁగా సంజయుఁ డిట్లనియె

ఆ॥ వారలెల్ల భవదీయ। స్ఫారబలము కారణముగ • సౌఖ్యంబున నను।
వ్వారని పలుకుదురు నిజ। మారయఁగా నట్లకాదె • యది జననాథా॥

టీ॥ జననాథ = రాజా! వారెల్లను భవదీయ = నీయొక్క స్ఫారబలము కారణమున్ = ప్రకాశించెడిబలము కారణముగా సౌఖ్యంబునన్ = సుఖముగ ఉన్నారమని పలుకుదురు నిజము ఆరయఁగాన్ = వాస్తవముగ విచారించినచో అది = వారు చెప్పుట అట్లకాదె = సత్యమే కదా!

తా॥ ఓరాజా! వారందఱును నీయొక్క ఘనబలముప్రాపున జీవించుచున్నామని చెప్పుచున్నారు ఆమాటయు సత్యమే కదా!

క॥ ధర్మజునకు భోగంబులు। ధర్మువుల ట్లింపుగావు • ధర్మంబులలో।
నిర్మలబుద్ధి నహింసకుఁ। గూర్మికడుంగలఁ డతండు • కురువంశనిధీ॥

టీ॥ కురువంశనిధీ = కురువంశమునకు స్థానమైనవాఁడా ధర్మజునకున్ భోగంబులు ధర్మములట్లు = పుణ్యములవలె ఇంపుగావు = ఇష్టమైనవి కావు అతండు ధర్మంబులలోన్ నిర్మలబుద్ధిన్ = నిర్మలమైనబుద్ధిచే అహింసకున్ = జీవహింస చేయకుండుటకు కూర్మి = ఇష్టము కడుం గలఁడు = మిక్కిలి కలిగియున్నవాఁడు

తా॥ కురువంశమునకు స్థానమైనవాఁడా ధర్మరాజునకు ధర్మములయందువలె భోగములం దిష్టము లేదు అధర్మములోను జీవహింసచేయకుండుటయందు మిక్కిలి యిష్టము

ఉ॥ మానవశక్తి యొల్లఁడు స • మంచితదైవమ యాఁదియుండు నీ।
పైనయతండు పుణ్యమును • పాపముఁ బెట్టినవాఁడు నీవు ని।
సూనువశంబె కాని యొక • చొప్పదలంపవు కర్ణసౌబలా।
ధీనము కార్యనిశ్చయము • తెల్లము నీమత మెప్పుడేమియున్॥

టీ॥ మానుషశక్తిన్ = మనుష్యబలమును ఒల్లఁడు = లక్ష్యపెట్టఁడు సమంచితదైవము = యోగ్యమగుదైవబలమె ఊఁదియుండున్ = నమ్మియుండును అతండు నీపైన =

నీవిఁక నే పుణ్యమున పాపముఁ బెట్టినవాఁడ • నీవు నీసూనునకుం గాని = నీకొడుకున కిఁ జోఁచెడిం పలుకాని ఒకచూపు = ఏమార్గమున తలంపవు కార్యనిశ్చయము = కార్యములు వదపురతి కర్మసాధనము = కర్మునకు శకునికి నదినవు తెల్లము = సత్యము నీమతము = నిర్ణయము ఒప్పదేమియుఁ = ఏపాటియు సాగదు

తా॥ ధర్మజుండు మనుష్యబలము సేవాటియు నమ్మఁడు గాని దైవబలము నలఁడ దృష్టి యుండుయుండును ఈకార్యము చూచిన పాపములు ధర్మజుండు నిశ్చైఁ బెట్టియున్నాఁడ ఏవా నీపుత్రునకుఁ గోరిన యోఁచినవాఁడవు కాని యెద్దియు యోచింపవు రాచకార్యముల కర్ణుఁ శకునియుఁ దుర్యోధనుఁడు ననుచు నిది సత్యము నీయోచన యేపాటియుఁ బని కిరాకన్నది

(1)

ఆ॥ ఆలుబిడ్డలేని • యట్టిద్రిమ్మరియగు । కొయ్యగాక కూడు • కుడుటఁబెట్టి।
కుడుచువారల ట్టి•క్రొవ్విదంబులు సేయు। జొచ్చుటిచ్చగించి • చూతురయ్య॥

టీ। ఆలుబిడ్డలేనియట్టి ద్రిమ్మరియగు కొయ్యగాక = దేశద్రిమ్మరివాఁడు తప్ప కూడు కుడుటఁబెట్టి కుడువరలు = ఇచ్చి కమ్మనన్నముంచుకొని యున్నమందిరువారు ఇట్టిక్రొవ్విదంబులు సేయఁజొచ్చుట = ఇట్టిపొగరుపోతుపనులు చేయఁబూనుట ఇచ్చగించిచూతురయ్య = ఇష్టపడిచూతురా।

తా॥ ఆలుబిడ్డలులేనియట్టి దేశద్రిమ్మరివాఁడే వాఁడోతప్ప, సంసారులై యొక్కచోని లకడగా బ్రతుకువారెవ్వరైనను ఇట్లు పొగరుపోతుపనులు సేయఁబూనుటను జూచి యోర్వఁగలరా

చ॥ కొడుకులఁగానరే నృపుల • కుంఠితతేజుల నెందు నెమ్మెయిం।
నెపు తెరువైనచోఁ దగవు • నెప్పక యొప్పరించి చూతురే।
పుడమిజనంబు లెల్ల నినుఁ•బ్రువ్వఁగఁ దిట్టఁగ వించునుకా నా।
చ్చెడుమది యెప్పుడుం జెవులు•చీములుగట్టెడు కౌరవేశ్వరా॥

టీ॥ కౌరవేశ్వరా! నృపుల = రాజుల ఎందుఁ = ఎచ్చోటను కొడుకులఁ • ఆ కుంఠితతేజులఁ = తఱుగని ప్రతాపముగలవారిని కానరే = కాంచరైరా! ఎమ్మెయిఁ ఏవిధమునసేని తెరువైనచోఁ = మార్గముచెడినపుడు తగవు నెప్పక = న్యాయముంజెప్పక ఒప్పరికింపిచూతురే = ఉపేక్షచేయుదురా పుడమిజనంబులెల్లఁ = లోకములోని జనులందఱు నినుఁ బ్రువ్వఁగఁదిట్టఁగఁ = పురుగులు పడిపోవునట్లు తిట్టుచుండఁగా వింటినిక్కఁ = వినుచుండుటచేత మది నా చ్చెడుఁ = సంకటపడుచున్నది ఎప్పుడుఁ చెవులు చీములు గట్టెడుఁ = పుండ్లై చీముకారునట్లు నాచెవులును

తా। ఓకురువంశశ్రేష్ఠుడా రాజులు లోకమున నెందును బిడ్డలుగనుటలేదా అకొడుకులు తెలివిలేక తప్పత్రోవలం జనినపుడు న్యాయమార్గమునకుండేక యుపేక్షించిచూచుట గలదా? లోకములోనివారందఱు నినుం బురుగులు పడఁ దిట్టుచుండఁగా వినుటకు నామనస్సు మిక్కిలి నొచ్చెడును చెవులు వ్రణములై చీముపట్టినట్లున్నయవి

చ॥ చలమున దుస్ససేనుఁడును•సౌబలుఁడు న్నిముఁబట్టి యార్పఁ బొ।
మ్మలక్రియు నాఁడుచుండుదురు • మానక నీవు సుయోధనుండు వా।

రలునమొకప్డు పాండుసుతు • లాగ్రహవృత్తికిఁ జొచ్చిరేని ని।
చలము బలంబునుం గులము • జక్కఁగఁ జేయరె యొక్కవ్రేల్మిడిన్॥

టీ। చలమునన్ = ద్వేషముతో గుస్స సేయుఁడుచు = దుశ్శాసనుఁడును సౌబలుఁడున్ = శకునియు మిమున్ పట్టి ఆర్పన్ = ఆడింపఁగా నీవును సుయోధనుండున్ = దుర్యోధనుఁడును యానక = నిలువక బొమ్మలక్రియన్ = బొమ్మలవలె ఆగుచుండుదురు పాండుసుతులు అలపి = వినక ఒకప్డు ఒకవేళ ఆగ్రహవృత్తికిన్ = కోపవ్యాపారమునకు చొచ్చిరేని = ప్రారంభింతురో నీ చలమున్ బలంబులన్ కులమున్ ఒక్కవ్రేల్మిడిన్ = క్షణకాలమున చక్కఁగ జేయరె = రూపుమాపరా ?

తా॥ ద్వేషముం బూని దుశ్శాసనుఁడును శకునియు మిమ్ముంబట్టి యాడించుచుండఁగా నిలువలేక నీవును దుర్యోధనుఁడును బొమ్మలవలె నాడుచుండెదరు ఆపాండవులొకవేళ వినక కోపవ్యాపారమునకుఁ బూనినచో నీ ద్వేషమును బలమును కులమును క్షణకాలమున నిర్మూలము సేయరా ?

క॥ వినుము యుధిష్ఠిరు సైరణ। మనవారలు వెలుపుగా సమర్థింతురు డే।
(౭) కోపంగం దగరే కొండం। గని యోటమి వెట్టినట్లు • కౌరవనాథా॥

టీ। కౌరవనాథా = కురువంశోత్తమా! వినుము! యుధిష్ఠిరు సైరణన్ = ధర్మజుని యోర్పును మనవారలు వెలుపుగా సమర్థింతురు = [illegible] చెప్పుదురు అగరె = పొట్టేలే కొండంగని = పర్వతమును జూచి డీకొనగ = [illegible] ఓటమి వెట్టినట్లు = ఓడెనని చెప్పినట్లు

తా। [illegible] ధర్మరాజు [illegible] వ్యాఖ్యానము చేయుచున్నారు [illegible] పొట్టేలు పర్వతమును [illegible] ఓడెనని చెప్పినట్లున్నది

క॥ అనుజులకు సడ్డపడె య। మిని సెయఁగలేమిఁ జూచి • మెచ్చితిగా ని।
(౮) వును సాధురేఁగె నేని। న్వినుతల వాలమునన కాసి • నిలువదుసుమ్మీ॥

టీ। అనుజులకున్ = తమ్ములకు అడ్డపడి ఏమిని జేయఁగలేమిన్ = ఏమియుఁ జేయలేకుండుటను మాటను = నీవుకూడ మెచ్చితిగాక = సంతోషించితివిగా సాధురేఁగెనేని = మెత్తనివారేఁగినచో వినుతల [illegible] = తుదవెడలఁ దటిమి కాని నిలువదు సుమ్మీ = నిలువదు సుమా!

తా। తమ్ములకడ్డపడి యాతఁడేమియు నపకారము చేయకయుండుటచే నీవాతనిం గొనియాడితివి కాని సాధువు [illegible] రేఁగినచోఁ దుదముట్టించుటకు నిలువదు సుమా।

చ॥ అనయముపుట్టె జూదమున • యప్పుడె యెంతయుఁజిచ్చువెట్టికా।
ల్చినయది నీయుపేక్షయ వ • శీకృత చిత్తుఁడవు ధర్మసూతి మె।
(౯) త్తనిపులి యెల్లవారలు న • ధర్మము నీపయిఁ బెట్టునంతకున్।
వినదును గానఁడుం బిదప • నీకును నాకు మరల్పవచ్చునే॥

టీ॥ జూదమునయప్పుడె = జూదమాడినయపుడె అనయము = అధర్మము పుట్టెన్ నీయుపేక్ష = నీయశ్రద్ధ ఎంతయున్ చిచ్చుపెట్టికాల్చినయది వశీకృతచిత్తుఁడు = లోఁబడిన చిత్తముంగలవాఁడగు ధర్మసూతి = ధర్మరాజు మెత్తనిపులి = మెత్తగ నగపడుచుండు పులివంటివాఁడు ఎల్లవారలున్ = అందఱును అధర్మమున్ = అన్యాయమును నీపయిఁబెట్టునంతకున్ = నీపై మోపువఱకును వినని చందము = విననట్లుండును కానఁడున్ = కాననియట్టుండును పిదపన్ నీకును గాకున్న మఱపువచ్చునే = త్రిప్పుటకు సాధ్యమగునా?

తా॥ జూదమాడిననాఁడే యధర్మము పుట్టెను అప్పుడు నీవు పేక్షించి యూరకుండుట యనునది యగ్గిపెట్టి కాల్చినట్లయ్యెను చిత్తము స్వాధీనముంగలవాఁడగు ధర్మరాజు మెత్తగ నగుపడుచున్న పెద్దపులివంటివాఁడు నలుగురును నీపైదోషము నారోపించునంతవఱకు బుద్ధియు విననియట్లును గాననియట్లును నుండెను ... నీవును నేరవు సనునుజాఁడు

చ॥ అనయము నొచ్చుచున్నయవి • యంగములెల్లను వేగవచ్చుటన్।
మనమువశంబుగాదు జన• నాయక ప్రొద్దునుబోయె నిప్పుడేఁ।
బనిపిని యెల్లి పుత్రులును• బంధుల నాప్తులు నివు నేర్పడన్।
విన మనకార్య మంతయును స•విస్తరతం దగ విన్నవించెదన్॥

టీ॥ జననాయక = రాజా వేగవచ్చుటన్ అంగములెల్లను అనయము = మిగుల నొచ్చుచున్నయవి మనము = మనస్సు వశంబుగాదు = స్వాధీనముగాకయున్నది ప్రొద్దుబోయెన్ ఏల ఇప్పుడు పనిపిని = పోయి ఎల్లి = రేపు పుత్రులును బంధులున్ ఆప్తులున్ = వలయువారును నీవున్ ఏర్పడన్ వినన్ మనకార్యమంతయున్ సవిస్తరతన్ = పూర్ణముగా తగన్ విన్నవించెదన్ = చెప్పెదను

తా॥ రాజా శీఘ్రముగవచ్చితినిగావున నంగములన్నియు నొచ్చుచున్నవి మనస్సు కూడ స్వాధీనముకాకయున్నది ప్రొద్దుపోయెను ఇప్పుడు సెలవుజని రేపువచ్చి పుత్రులును జుట్టములును మనమేలుకోరువారును నీవును వినుచుండఁగా మనకార్యమంతయుం దేటఁగా దెలియంబలికెదను

ఆ॥ అనిననట్లకాక • యని సంజయునివీడు।కొలిపికొంతప్రొద్దు • కురువిభుండు।
కార్యచింతమునిఁగి• కంచుకునొక్కరుఁ।బిలిచి వెగవిదురు• బిలువు మనియె॥

టీ॥ అనినన్ అట్లకాకయని = అట్లేకానిమ్మని సంజయునివీడుకొల్పి = సంజయునింబనిచి కురువిభుండు = ఆకౌరవప్రభుఁడు కొంతప్రొద్దు కార్యచింతన్ = కార్యాలోచనమందు మునిఁగి కంచుకున్ = సేవకుని ఒక్కరున్ = ఒక్కని పిలిచి వేగన్ విదురున్ పిలువుము అనియెన్

తా॥ అని సంజయుండు వలుకఁగా 'మంచిది, అట్లేకానిమ్మని' యాతనింబనిచి ధృతరాష్ట్రుండు కొంతసేపు కార్యాలోచనముం జేయుచుండి యొక్కసేవకునింబిలిచి 'విదురుని శీఘ్రమునఁ బిలచికొని'రమ్మనెను

వ॥ వాఁడును సత్వరంబుగాఁజని యతనిందోడ్తెచ్చి కానుపించిన నమ్మహీవరుం డత్యాదరంబున విదురుం దనయొద్ద నునిచికొని యతని కిట్లనియె

టీ॥ వాఁడు సత్వరంబుగాన్ = వేగముగా చని = పోయి అతనిందోడ్తెచ్చి = అతనిని పిలచికొనివచ్చి కానుపించినన్ = కనంబడఁగా ఆమహీవరుండు = ఆరాజు అత్యాదరంబునన్ = మిక్కిలిమన్ననతో విదురున్ తనయొద్దనునిచికొని అతనికిన్ ఇట్లనియెన్

తా॥ ఆసేవకుండు వేగముగంజని విదురునింబిలచికొనివచ్చి చూపఁగా నారాజా అతనిని మిక్కిలిప్రేమతోఁ జేరువనునిచికొని యాతనితో నిట్లనియెను

ఆ॥ పాండురాజసుతుల ♦ పాలికిఁ జనియిప్డు । సంజయుండువచ్చి ♦ సమ్ముఖమున ।
నన్నుఁ జాలఁదూరి ♦ నాకు రేపచ్చటి । పనులఁజెప్పువాఁడ ♦ ననుచుఁ జనియె॥

టీ॥ సంజయుండు పాండురాజసుతుల పాలికిన్ = పాండవులయొద్దకు చని ఇప్డు వచ్చి సమ్ముఖమునన్ = ఎదుటనే నన్ను చాలదూరి = మిక్కిలి నిందించి నాకున్ అచ్చటిపనులు రేపుచెప్పువాఁడన్ అనుచున్ చనియెన్

తా॥ సంజయుఁడు పాండవులకడకేగి యిప్పుడె వచ్చి నాయెదుటనే నన్ను తెగఁదిట్టి యచ్చటివృత్తాంతమును నాకు రేపు చెప్పెదనని యేగెను

క॥ అప్పటినుండియు నెవ్వగఁ । గప్పికొనఁన చిత్తవృత్తిఁ గలఁగెడు మెనుఁ ।
నిప్పులఁ బొరలినయట్లయి । యొప్పడవింకయు నిద్ర ♦ శుద్ధవిచార ।

వ॥ అనిన విదురుం డిట్లనియె

టీ॥ శుద్ధవిచారా = సద్విచారముంజేయువాఁడా అప్పటినుండియున్ = సంజయుఁడేగినదిమొదలు నెవ్వఁగప్పికొనినన్ = మిక్కిలిదుఃఖములు క్రమ్మగా చిత్తవృత్తి = మనోవ్యాపారము కలఁగెడున్ కలతనొందుచున్నది మెయి = దేహము దాహముచే నిప్పులఁబొరలినయట్లయి = నిప్పులలోఁ బొరలినట్లు మండుచున్నది నిద్ర ఇంకయున్ = ఇఁకనేమియు ఒప్పదు = పొందకయున్నది

తా॥ నిర్మలమగు యోచనంగలవాఁడా! సంజయుఁడు నిందుచు పోయినదిమొదలు దుఃఖముతోఁగూడినదనై మనోవ్యాపారము కలఁతనొందుచున్నది శరీరము నిప్పులలో పొరలింపఁబడినట్లయి నిద్దురరాకయున్నది అనఁగా విదురుం డిట్లనియెను

క॥ బలవంతుఁడుమైనెత్తిన । బలహీనుఁడు ధనముగోలుపడినయతఁడు మ్రు ।
చ్చిలి ప్రేఁగునతఁడు కామా । కులచిత్తుఁడు నిద్రలేక ♦ కుందుదురధిపా॥

టీ॥ అధిపా = రాజా బలవంతుఁడు మైనెత్తిన బలహీనుఁడున్ = బలవంతుఁడు యుద్ధమునకువచ్చినపుడు బలహీనుఁడును ధనముగోలుపడిన యతఁడున్ = ధనమును బోఁగొట్టుకొన్నవాఁడును మ్రుచ్చిలి ప్రేఁగునతఁడున్ = దొంగలించి యారాటపడువాఁడును కామాకులచిత్తుఁడున్ = మన్మథవేదనకులోనైనవాఁడును నిద్రలేకకుందుదురు = నిద్దురపట్టక శ్రమపడుదురు

తా॥ రాజా! బలవంతుని యుద్ధయాత్రకులోఁబడిన బలహీనుఁడున్ను ధనము పోఁగొట్టుకొన్నవాఁడును, దొంగలించి యారాటపడువాఁడున్ను, మన్మథవేదనచే నవయువాఁడును నిద్దురపట్టక యల్లాడువారు

క॥ ఇక్కా-అగాములలోపల । నొక్కటి నీచిత్తవృత్తి ♦ నొందవె యెరుని సొ।
మ్మొక్కటఁ గుడువఁదలంచితొ । యిక్కము గతమేమి చెప్పుమ ♦ నిద్రచెడుటకున్॥

టీ। ఇక్కాఅగములలోపలన్ = ఈ చెప్పఁబడిన ఎనిమిది విషయములలో ఒక్కటి నీచిత్తవృత్తి = నీమనోవ్యాపారము ఒందెనో = కలిగెనో ఒరుసొమ్మున్ = ఇతరునిసంపదను ఒక్కటిన్ = ఒంటరిగా కుడువన్ = భుజించుటకు తలంచితో = ఉద్దేశించినావో నిద్రచెడుటకున్ నిక్కముగతము = వాస్తవమగు కారణము ఏమి? చెప్పుము

తా। ఇదివఱకు చెప్పంబడిన యెనిమిది విషయములలో నేదియైనను నొక్కటి నీమనోవ్యాపారము నాశ్రయించెనో, లేక యితరుని సొమ్మును నీవొక్కఁడవే యనుభవింపవలయునని యాలోచించితివో నీ నిద్దుర చెడుటకు వాస్తవమైన కారణ మేదియో తెలియఁ జెప్పుము

గీ॥ అనిన ధృతరాష్ట్రుఁడిట్లను ♦ నతనితోడ।
ధర్మసుతుమాటచొప్పెప్పు ♦ ధంబొదయెఁగ।
కనెఁజేసి చింతిల్లితి ♦ నోపుదవు
తెలియఁజెప్ప నామలనుట ♦ మఱుగఁజేయ॥

టీ। అనన్ ధృతరాష్ట్రుఁడు అతనితోడన్ = విదురునితోడన్ ఇట్లనెన్ ధర్మసుతుమాటచొప్ప = ధర్మరాజు చెప్పనమాట యొక్కవిధము ఎవ్విధంబో ఎఱుఁగకునికిఁజేసి = తెలియు పోవుటచేత చింతిల్లితిన్ తెలియఁజెప్ప నామలనుటన్ = నాదుఖమును మఱుగఁజేయన్ = నివర్తిచేయుటకు నీవు = నీవు ఓపుదు = చాలుదువు

తా। అని విదురుఁడు పలుకఁగా ధృతరాష్ట్రుఁ డాతనితో నిట్లనియెను ధర్మరాజుయొక్క యభిప్రాయ మిట్టిదని తెలియరానందున చింతనొందితిని అతని యభిప్రాయ మిలాటిదని తెలిసి నా దుఃఖమును తొలఁగింప నీవు చాలినవాఁడవు

చ॥ అనవుఁడు నిట్లను విదురుఁ ♦ డప్పుడు ధర్మసుతుండు బాంధవుం।
డును జెలికాఁడునుం దగు ♦ ఘటుండును బ్రగ్గడయును గాఁడె సం।
డెనృపవరేణ్య నీకుఁ బ్రక ♦ టీకృత సత్యుఁడు శాంతమూర్తి స।
ద్వినయ వివేక శీలముల ♦ విశ్రుతుఁ డాఁతఁడు కీడువల్కునే॥

టీ॥ అనవుడున్ = అని ధృతరాష్ట్రుండు పలుకఁగా విదురుఁడు ఇట్లనున్ నృపవరేణ్య = రాజోత్తమా! అప్పుడు = అయ్యయో ధర్మసుతుండు = ధర్మరాజు నీకున్ బాంధవుండును = చుట్టమును చెలికాఁడునున్ = మిత్రుఁడును తగుఘటుండును = తగిన బంటును ప్రగ్గడయున్ = మంత్రియు గుణుండున్ కాఁడె = కాఁడా? ప్రకటీకృతసత్యుఁడు = చాటింపఁబడిన సత్యముంగలవాఁడు శాంతమూర్తి = నెమ్మదియాకృతిం గలవాఁడు సద్వినయ వివేక శీలముల విశ్రుతుఁడు = శ్రేష్ఠమైనట్టి యడఁకువ తెలివి యాచార ములచేఁ బ్రసిద్ధినొందినవాఁడు ఆతఁడు కీడువల్కునే = హానియగుమాటను బలుకునా?

(1) [illegible]

తా॥ అని ధృతరాష్ట్రుండు పలుకఁగా విదురుం డిట్లనియెను రాజేంద్రా ధర్మరాజు నీకు బంధువును మిత్రుఁడును మంచిబంటును మంత్రియు నాచార్యుండును గాఁ దలంపఁదగినవాఁడు. లోకము లెల్లఁ దెలిసిన సత్యవ్రతముంగలవాఁడు, పెల్లనియాకృతినిగలవాఁడు, అటఁకును తెలివి మంచినడవడి యనువానిచే మిక్కిలి ప్రఖ్యాతిఁ గాంచినవాఁడు కటకటా! అట్టి వాఁడు నీకు హాని దలంచునా!

ఆ॥ నీవు గొడుకులవారి • నెఱి లేక పఱిచితి । రదియు వారలు నుచిత • మైనపాలు।
పంచి యుండు పిల్లి • పట్టిన యీరువు(1)ఁ । జేసియున్న నేల • చెల్లనేర్చు॥

టీ॥ నీవును కొడుకుల వారిన్ = నెఱి లేక = దాక్షిణ్యము లేక పఱిచితివి = శ్రమ పెట్టితివి అదియు వారలున్ = అవాధయేవారలు ఉచితమైనపాలు = న్యాయమైన భాగము ను పంచియుండు = రాజ్యమును భాగించియుండు పిల్లి పట్టి యీరువు చేసియున్నన్ = పిల్లి కట్టి [illegible] జేసియున్నచో ఏ చెల్లనేర్చున్ = ఎట్లు సాగును

తా॥ నీవును నీకొడుకు దుర్యోధనుఁడును వారిని దయ లేక శ్రమపెట్టితిరి. ఉపపత్తి నపాటంతయుఁ బాలును [illegible] వారికి భాగమును [illegible] యుండు పిల్లిఁ బట్టి [illegible] పట్టుపట్టి [illegible] పని యెట్లు సాగును

వ॥ మీరు శకుని కర్ణ దుశ్శాసనులమీఁద రాజ్యభారంబు పెట్టికొని యుండఁ దు రిది తుదిముట్ట నేర దది యెట్లు లేని

టీ॥ మీరు శకుని కర్ణ దుశ్శాసనులమీఁదన్ = రాజ్యభారంబున్ [illegible] యుం [illegible] అది [illegible] దముట్ట నేరదు = బాగుపడదు ఎట్లు లేని = ఎట్లు టిరా

తా॥ శకుని కర్ణ దుశ్శాసనులపై నిరుబయు [illegible] రాజ్యభారము [illegible] వహలమూచుచున్నవారు [illegible] [illegible] [illegible] వచించెదను

క॥ తమ కుఁదారెఱుఁగుట వేగప । డమి తాలిమి వినవుగలుగుటయు లేని ప్రభు।
త్వము గలదె వారియందీ । సుమాంచుహ లోకఁడు పట్టి చూడంగలమే॥

టీ॥ తమకుఁదారెఱుఁగుట = ఆత్మజ్ఞానము దెలిసియుండుట వేగపడమి = త్వరపడకుండుట తాలిమి = ఓర్పు వినవు గలుగుటయు = క్షమించుటయు లేని ప్రభుత్వము లదే = లేనియట్టి రాచఱికము దేనియుండునా? వారియందున్ = దుశ్శాసనాదులయందు ఈసుమారుపములు = ఈ మంచిబుద్ధులు ఒకఁడు = ఒక్కడైనను పట్టి చూడంగలమే = వెదకినను జిక్కునా!

తా॥ తనస్థితి తా నెఱిఁగియుండుట, త్వరపడకుండుట, ఓర్పు, తెంపు ననుగుణములు లేని ప్రభుత్వ మెందైనయున్నదా! ఈ దుశ్శాసనాదులయందీ సుగుణములలో నొక్కటియైనను లేనివాని యొక్కఁడైనఁ గలడా! పంకము

వ॥ యుధిష్ఠిరుండు నీవు సక్రమ తండ్రివని తగవు నమ్మి చాల సైరించి యున్నవాఁ డది నీవ యెఱుంగుదు వనిన విని ధృతరాష్ట్రుం డిట్లనియె

టీ॥ యుధిష్ఠిరుండు = ధర్మరాజు నీవు సక్రమతండ్రివని = కన్నట్టి తండ్రివని తగవు నమ్మి = న్యాయమును నమ్మి, చాల సైరించియున్నవాఁడు = మిక్కిలి యోర్చియున్నవాఁ

ని. అది నీవ యెఱుఁగుదు = నీవే యెఱుంగుదువు అనినన్ విని ధృతరాష్ట్రుండు ఇట్లని యెన్

తా॥ ధర్మరాజు నెల్లప్పుడు దండ్రివలె మెలఁగుచు న్యాయమందు బుద్ధి నిలిపి మిక్కిలి సౌర్వులిగి యున్నవాఁడు ఆ రాజట్లుండఁగ నిప్పుడు చెలిపియున్నవాఁడవు అనఁగా ధృతరాష్ట్రుం డిట్లనియెను

గీ॥ సంజయునిచేతఁ గార్యంబు • చందమెల్ల।
నెఱిఁగి యనర్ద్ధి సేయంగ • తెఱఁగు దాని
బంచి చేయింపు మిప్పుడు నా • మనము దల్ల　　౨౯
డియెటు హితభాషణంబుల • డిందుపఱుపు॥

టీ॥ సంజయునిచేతన్ = సంజయునిచే కార్యచందమెల్లన్ = కార్యంబుయొక్క విధమంతయు నెఱిఁగి వనరన్ ఎద్దిసేయంగన్ = ఒకసేయుట తెఱఁగు = మార్గమో దానిన్ పనిచి = ఆజ్ఞాపించి చేయింపుము ఇప్పుడు నా మనము తల్లడిలకుండన్ = నా మనస్సు క్రింగకుండఁగుటకు హితభాషణంబులన్ = హితకరములైన మాటలచే డిందుపఱుపు = నివారింపుము

తా॥ సంజయుని వలనఁ గార్యస్వరూపమంతయు నెఱింగి యిప్పటి నీకుండుదాంచి ట్లుగా నుత్తరువు నెపెతీర్పుము ఇప్పుడు నామనస్సు ఎక్కువ పడకుండుటకు నివారింపుము

వ॥ నీవు ధర్మాధర్మవిదుండవు నయానయజ్ఞుండవు నాకుం బ్రజాగరంబొనర్చు చున్న సంతాపం బుపశమించునట్లుగా భవద్వచనామృతంబు వెల్లిగొల్పుమనిన విదు రుం డిట్లనియె

టీ॥ నీవు ధర్మాధర్మవిదుండవు = ధర్మాధర్మములు నెఱింగినవాఁడవు నయానయజ్ఞుం డవు = న్యాయాన్యాయములను దెలియుగవు నాకున్ ప్రజాగరంబొనర్చుచున్న = నిద్ర లేకుండఁ జేయుచున్న సంతాపంబు = దుఃఖము శమించునట్లుగాన్ = పోవునట్లు భవద్వచనా మృతంబున్ = నీవాక్యములను నమృతము వెల్లిగొల్పుము = ఎక్కువ చేయుమనిన అనినన్ విదురుండు ఇట్లనియెన్

తా॥ నీవు ధర్మాధర్మముల నెఱింగినవాఁడవు, న్యాయాన్యాయములను దెలిసినవాఁడ వు నిద్రలేక నన్ను శ్రమపెట్టుచున్న యీతాపము చల్లారునట్లుగా నీమాటలను నమృతము ను బ్రవహింపఁ జేయుమనియడుగ విదురుం డిట్లనియెను

క॥ జనులకు నొడఁబాటగువిధ। మున నడుచుచు లోకనింద్య • ములనుడుగుచు మీ।
ఱినయొకనికలిమి కులుకక। మనుజులతోఁ బొందిపొసఁగి • మనుటొప్పు నృపా॥

టీ॥ నృప = రాజా ! జనులకున్ ఒడఁబాటగు విధమునన్ = ఇష్టమగు చొప్పున న డుచుచున్ లోకనింద్యములన్ = లోకముచే నిందింపఁబడిన పనులను ఉడుగుచున్ = మానుచు మీఱినయొకని కలిమికిన్ = అతిశయించినట్టి యితరుని సంపదకు ఉలుకక = అ దరిపడక మనుజులతోన్ = జనులతో పొంది = కూడి పొసఁగి = ఒప్పి మనుట = బ్ర దుకుట. ఒప్పున్ = తగును

తా॥ రాజా! జనులకు సమ్మతమగువిధమున మెలంగుచు, లోకముచే నిందింపఁబడిన పనులను మానుచు తనకంటె నతిశయించినవాని యొక్క సంపదనుజూచి దుఃఖింపక యుండువాఁడు గలసి మెలసియుండుట యుక్తము

క॥ కోపము నుబ్బును గర్వము। బాపోవమియు నిచియును దురభిమానము ని।
ర్వ్యాపారత్వము నను నివి। కాపురుష గుణంబులండ్రు కౌరవనాథా॥

టీ॥ కౌరవనాథా = కురువంశమువారిలో నధికుఁడా! కోపముఁ = ఉబ్బును = త్రుళ్లుపాటు గర్వముఁ అపోవమియు నిచియుఁ = ఓర్వలేనితనము దురభిమానము = వ్యర్థమగు పొగరును నిర్వ్యాపారత్వముఁ = పనిలేకయుండుటయు అనునివి కాపురుష గుణంబులు = కుత్సితపురుషుని లక్షణములు

తా॥ కోపమును త్రుళ్లును గర్వమును బోరుకవారిం గని యోర్వలేకయుండుటయు వ్యర్థపు పొగరును ఉద్యోగములేక యూరకయుండుటయు ననునివి దుర్జనుని యొక్క గుణములని పెద్దలు పలుకుదురు

క। పలికినవారికి దైవము। నాలిని బంధులను సముచితాహారసం।
శీలతఁ బ్రతుకఁజేయని। పాలసుఁడా యొరులాసపడు మనుజేంద్రా॥

టీ॥ మనుజేంద్రా = రాజా పోషింపదగినవానిన్ = దైవములన్ ఆలిని బంధువుల సముచితాహారశీలతన్ = తగినట్లు భుజింపఁజేయుటచేత బ్రతుకఁజేయని = తమపని పాలసుఁడా = ధనములు ఆశపడున్

తా॥ రాజోత్తమా! రాజును భార్యను బంధువులను దగినతెఱంగున నాదరింపనేరని పురుషుఁడా సుఖమును గోరఁగలవాఁడు?

క॥ నెమ్మిగలవారి నొల్లకు। తమ్ములని వారి వెనుకఁబడకుండుము నృప।
త్వమ్మెఱఁగి యెంచి గిటోడ దుర్గతి నెవ్వఁ దగని యటివారల వెంటవడ దొరా॥

టీ॥ నమ్మెఱఁగని యట్టివారలు = యుక్తాయుక్తములెంచి యని వర్ణించు నెమ్మిగల వారిన్ = ప్రేమగలవారిని ఒల్లకు తమ్ముల వారివెనుకన్ = తమ్ముండ్లవలెనే వెంబడి తగులుదురు = ఆశ్రయింతురు అధివ్యాధుల = వెంటను నెఱఁగి మెఱఁగి తోడుదురు = వెంటనంటుదురు

తా॥ హస్తినాపురమునకు ప్రభువగు నోరాజా! యుక్తాయుక్తముల నెఱుంగనివారు తమయందుఁ బ్రేమగలవారిని సమ్మతింపరు తమ్ముష్టపడనివారిని వెంటనంటి తిరుగుదురు కొంచెము స్థితిగలవారిని విడనాడి ఇంచి యాశ్రయింతురు

క॥ ధనమును విద్యయు వంశం।బును దుర్మతులకు మదంబుఁ బొనరించును స।
జ్జనులైనవారి కడఁకువ। యును వినయము నివియ తెచ్చు నుర్వీనాథా॥

టీ॥ ఉర్వీనాథా = రాజా! ధనమును విద్యయుఁ వంశంబును = మంచికులమందుఁ బుట్టుటయు దుర్మతులకున్ = పొగరుబోతులకు మదంబుపొనరించును = గర్వముపుట్టించును సజ్జనులయినవారికిన్ = యోగ్యులకు అడఁకువయున్ వినయమున్ ఇవియు = ఈ ధనము మొదలగునవియే తెచ్చున్

తా॥ రాజా! ధనము విద్యయు మంచికులమును దర్జనులైనవారికి మదమును బుట్టించును ఈ చెప్పఁబడినవియె సత్పురుషులకు కుడువు వినయమును గలిగించును

క॥ అరిది వియుకాని యుజ్జ్వల। శర మొక్కఁడినొంచుఁదప్పి చనఁజను నే।
ర్పా న్మెనవాని నీతిస్ఫురణము సగరాజు నంటుభూమియుఁ జెఱుచున్॥

టీ॥ అరిద = చక్రము వలు నుజ్జ్వ శరము = వంటిపోఁడుచుండువానియొక్క కోలకబాణము ఒక్కనిఁ నొంచున్ = ఒక్కని బాధించును తప్పి చనఁ జనున్ = తప్పిపోయినను బోవును నేర్పరియైనవాని నీతిస్ఫురణము = నేర్పుగలవానియొక్క నీతి పెంపు పరరాజున్ = శత్రువగు రాజును అతని మూలముగాఁ జెఱుచున్

తా। ఆశ్చర్యము వింటి ధరించినవానియొక్క కలికి బాణము తాఁకిన నొక్కనినొప్పించును తప్పినం దప్పిపోవును నేర్పరియైనవాని నీతి శత్రువగురాజును వానిరాజ్యమును నాశనము సేయును

గీ॥ ఒకటఁగాని రెంటి నిశ్చలబుద్ధి నిల్పి।
మూఁటి నాల్గింటఁ గడువశ్యములుగఁ జేసి
యేనిటిని గెల్చి యాఱింటి నెఱిఁగి యేడు।
విడిచి వర్తించువాఁడు వివేకధనుఁడు॥

టీ। ఒకటఁగాని = బుద్ధిచేత రెంటన్ = పుణ్యపాపములను నిశ్చలయుక్తిన్ = కలింపనియుక్తితోను నిల్పి నాల్గింటన్ = సామదానభేదదండోపాయములచేత మూఁటన్ = శత్రుమిత్రబాంధవులను వశ్యములుగఁ జేసి = లోఁబఱచి ఏనిటిని గెల్చి = జ్ఞానేంద్రియములను జయించి ఆఱింటి నెఱిఁగి = సంధిమొదలగు గుణములను నెఱింగి ఏడు విడిచి = జూదము మొదలగు సప్తవ్యసనములను వర్తించువాఁడు వివేకధనుఁడు = వివేకము గలవాఁడు

తా॥ బుద్ధిచేఁ బుణ్యపాపములను గలిగింపక లోను సామదానభేదదండోపాయములచే శత్రుమిత్రబాంధవులను లోఁబఱచుకొని త్వక్చక్షుశ్శ్రోత్రఘ్రాణజిహ్వలను జ్ఞానేంద్రియములను జయించి, సంధివిగ్రహయానాసనద్వైధాశ్రయములను రాజనీతియందలి షడ్గుణములనెఱిఁగి, జూదము పానము వేఁట పరస్త్రీఁ గూడుట కఠినముగా మాటలాడుట తగనిదండన తనివ్యయము సప్తవ్యసనములని మెలఁగువాఁడు బుద్ధిమంతుఁడు

క॥ వినుమధురాహారంబులు। గొనుటయుఁ బెక్కండ్రు నిద్రఁ గూడినయెడ మే।
ల్కనియుండుటయుఁ గార్యాలోచనముఁ దెరువునడుచుటయు నుజనదొక్కనికిన్॥

టీ। విను మధురాహారంబులు గొనుటయున్ = తియ్యనిపదార్థములందినటయు పెక్కండ్రు నిద్రఁ గూరినయెడన్ = అనేకులు నిద్దురపోవుచోట మేల్కనియుండుటయున్ = మేల్కొనియుండుటయును కార్యాలోచనము = కార్యముంగూర్చి యోచించుటయును తెరువున నడుచుటయును = త్రోవనడుచుటయును ఒక్కనికిన్ = ఒంటరిగానికి చనదు = తగదు

తా॥ రాజా! వినుము! తియ్యనిపదార్థములందినుటయు, అనేకులు నిద్దురపోవుచోట మేల్కొనియుండుటయు, కార్యముంగూర్చి యోచించుటయు, మార్గమున నడుచుటయు నొంటరిగానికిఁ దగదు

వరవడి = Character - ప్ర. 6

క॥ నడవడియును మున్నిటం । గడువం బెట్టఁగ నోడ • కరణం దగి తా
నాడఁగూడ నరిన సత్యముఁ । గడచి గుణమిం కనొండు • గలదే యరయన్॥

టీ॥ నడవడియును మున్నిటన్ కడవ బెట్టఁగన్ = నడవడియును సముద్రమును దాఁటించుటకు ఓడకరణిన్ = నావవలె తగి తాన్ ఓడఁగూడనిదనన్ = అనుకూలించుచుఁగా సత్యము గడచ గుణము = మించిన సుగుణము తలఁపన్ = యోచింపఁగా వేఱొకటి కలదే = లదా?

తా॥ నడవడి యను సముద్రమును దాఁటించుటకు ఓడవలె సహాయకారియై యున్నట్టి సత్యము మించిన దయగు సుగుణము మఱియొకటి యెందేనియుం గలుగునా?

క॥ క్షమియించువారిఁ గని వాలమి పెట్టుదు రైననుం ద • లంప ననూన।
సుగుణయుతమెఱయుతోడవ్వు । త్తముఁ రూపగ గౌరునారు • దాల్తు రదానేన్॥

టీ॥ క్షమియించువారిన్ గని = ఓర్పు స్వభావము గలవారిని వాలమి పెట్టుదురు = శక్తిహీనులందురు ఐనన్ అంపన్ అనూనక్షమయ = తగ్గ దగునట్టి సుమెఱయు తోడవు = మిక్కిలి ప్రకాశించెడు భూషణము ఉత్తమ రూపముఁ గొనువారు = మంచి గౌరవము గొరువారు దానిన్ దాల్తురు

తా॥ సహనశీలస్వభావముం గలవానిని సామాన్యులెల్ల శక్తిహీనుఁడని యెంచిన ను సహనము మిక్కిలి వెలిగెడు భూషణము ఆభూషణము నుత్తములగు ఖ్యాతిం గోరువారు ధరింతురు

క॥ పురుషు ఁడు రెండుదెఱంగుల । ధరనుత్తముఁడనఁగఁ బరఁగుఁ దా నెయ్యెడలం।
బరుసములు పలుకకునికి । దురితంబుల నోరయు నసత్యదూరుఁ డగుటవలనన్॥

టీ॥ పురుషుఁడు = జనుఁడు దానెయ్యెడన్ = ఎచ్చోటను పరుసము = కఠినవాక్యములు పలుకనిం = మాటలాడకుండుటచేతను దురితములు పాపములగు పాపములు నగుట్టపయిని తొలఁగుటవలన్ = విడచుటవలను రెండు అఁగులన్ = ఈ రెండుమార్గములచేత ధరన్ ఉత్తముఁడనఁగఁ బరఁగున్ = ఉత్తముఁడనఁబడును

తా॥ కఠినవాక్యము లాడకుండుటచేత, పాపములు సంభవించునట్టి పనులు చేయకుండుటచేత నీ రెండుమార్గములచేత జనుఁడు లోకమున నుత్తముఁ డనఁబడుచున్నాఁడు

గీ। చెల్లియుండియు సైరణ • సేయునతఁడు ।
పేదవడియును నర్థికిఁ • బ్రియముతోడఁ।
దనకుఁ గలభంగి నిచ్చున • తండు పుణ్య।
పురుషులని చెప్పరార్యులు • కురువరేణ్య॥

టీ॥ కురువరేణ్య = కౌరవులలోనుత్తముఁడా! చెల్లియుండియున్ = జరుగుపాటు గలిగియుండియు సైరణ సేయునతఁడున్ = ఓర్పునుగలవాఁడును పేదవడియును = దంద్రుఁ

డయ్యును అర్థికిన్ = యాచకునకు ప్రియముతోడన్ ఇష్టముతో అనకుండగ భోగికిన్ = తనశక్తికొలందిని ఇచ్చుసతండన్ పుణ్యపురుషులని ఆర్యులు = పెద్దలు చెప్పిరి

తా॥ కొంచెమోత్తమా జరుగుపాటు గలిగియుండియు నోర్పుగలవాండును దారిద్ర్యదశయందును శక్తికొలందిని వంగనలేక యాచకుల కుపచరించువాండును బుణ్యపురుషుండని పెద్దలు పలికిరి

ఆ॥ పాడెదప్పకుండ • బడసిన యర్థము । పాత్రముకు నిగి • పాత్రములకుం।
బెట్టకునికి యుంగ • నెట్టన రెండువిధములంగీడు దొడరు • ధరణినాథ॥

టీ॥ పాడిదప్పకుండన్ = న్యాయముతప్పక పడసినయర్థము = సంపాదించినద్రవ్యము అపాత్రములకునీని = అనర్హులకిచ్చుటయు పాత్రములకుం బెట్టకునికి = అర్హులైనవారికీయకుండుటయు అనంగన్ నెట్టనన్ = పూర్ణముగా రెండువిధములన్ = రెండుమార్గములచేత కీడు దొడరున్ = చేటుపుట్టును ధరణినాథ = రాజా!

తా॥ రాజా న్యాయముగా సార్జించిన ధనమును పాత్రులకు కానివారికిచ్చుటయుం బాత్రులకియ్యకుండుటయు నీ రెండుమార్గములచే కీడు పుట్టుచున్నది

గీ॥ వెలందిజూదంబు పానంబు • వేంట పలుకు।
గల్లదంబును దండంబు • బరుసదనము।
సొమ్ము నిష్ప్రయోజనముగ • వమ్ముసేత।
యనెడు సప్తవ్యసనములం • జనదు తగులు॥

టీ॥ వెలంది = స్త్రీలను గోరుట జూదంబు = జూదమాడుట పానంబు = కల్లుత్రాగుట వేంట = వేంటాడుట పలుకుగల్లదంబు = మాటయందబద్ధమాడుట దండనపరుసదనము = కఠినముగా దండించుట సొమ్ము = ధనము నిష్ప్రయోజనముగన్ = వ్యర్థముగా వమ్ముసేత = కొల్లపెట్టుటయు అనెడు సప్తవ్యసనములన్ = అనుబడు యేడువ్యసనములయందు తగులన్ = చిక్కుపడంగారాదు

తా॥ స్త్రీనిగోరుట జూదమాడుట కల్లుత్రాగుట వేంటాడుట అసత్యమాడుట కఠినముగా దండించుట ద్రవ్యమును ప్రయోజనములేక వెచ్చపెట్టుట యనెడు వ్యసనములలోం జిక్కుపడరాదు

గీ॥ తగినవేషంబు తనుంబోవ • బొగడుకొనమి।
నొచ్చియును గీడువలుకమి • యిచ్చి పగవ।
కనిక తనకెంత నడువక • యున్నంబిదపు।
దప్పకుండుట నడవడి • యొప్పజేయు॥

టీ॥ తగినవేషంబు = తనస్థితికిందగినవేషమును తనుంబోవన్ బొగడుకొనమి = తన్నుందానుస్తోత్రము చేసికొనకుండుటయు నొచ్చియున్ = శ్రమచెందియు కీడువలుకమి = దుష్టమగుమాట చెప్పకుండుటయు ఇచ్చివగవకునికి = మునుదానము చేసి పిమ్మట దుఃఖింపకుండుటయు తనకెంతనడవకయున్నన్ = తానెంతపేదరికమందున్నను పథముదప్పకుండుట = న్యాయమునుండి తొలంగకుండుట నడవడిన్ = వర్తనను ఒప్పంజేయున్ = ప్రకాశింపంజేయును

తా॥ తనస్థితికిందగిన వేషము వేయుచుండుటయు, తన్నుదాఁ బొగడికొనకుండుటయు, తాను శ్రమపడియుఁ గరిముగా మాటలాడకుండుటయు, తనకు జరుగుబాటెంత లేకున్నను న్యాయమార్గమునుండి తప్పకుండుటయు నడవడిని బ్రకాశింపఁజేయును

క॥ చెలిమియు సంభాషణమును బలిమి వివాదంబుఁ దోపుఁ బాడియుఁ దమయం
తులవారితోన తగు నది। కులహీనులతోడ నైనఁ • గాదగా దధిపా॥

టీ। చెలిమియున్ = సఖ్యమును సంభాషణమును = మాటలాడుటయు బలిమి వివాదంబు = వాదాడుట [illegible] తోపు = జగడము పాడియున్ = న్యాయమును తమయంతలవారితోనన్ = తనతో సమానులతోనే తగున్ అది అధిపా = రాజా! కులహీనులతోడనైనన్ = నీచకులము వారితోనైన యెడల కాదగాదు = సరిపడదు

తా॥ ఓ రాజా! సఖ్యమును మాటలాడుటయు బలమును జూపుటయు వాదాడుటయు జగడమును న్యాయమును తమతో సములయినవారితోనే చెల్లును గాని తక్కువవంశమువారితో సంపడదు

గీ। కొంచెమైనను దగఁ బంచి • కుడువమేలు।
పనులయెడ దుఃఖమోర్చియు • ల్పంటుసుఖము।
వచ్చువించుట హితము శ • త్రువకు నైన।
నిచ్చుటయె నెన్న యడిగిన • యెడ నృపాల॥

టీ॥ నృపాల = రాజా! కొంచెమైనను తగన్ పంచికుడువన్ = [illegible] భవించుట మేలు పనులన్ = కార్యములందు దుఃఖమోర్చి [illegible] భవించుట = కొంచెము సుఖము యనుభవించుట హితము = [illegible] అడిగిన [illegible] ఇచ్చుటయె నెన్న

తా। రాజా! [illegible] చొత్తులేకుండ [illegible] యనుభవించుటవాఁ [illegible] ద్విపాటియై [illegible] పలయును అడిగిన [illegible] శత్రువుకైన [illegible] యిచ్చుటబాగు

క॥ తను లోకము గొనియాడఁగ విని యుబ్బఁడు సజ్జనుఁడు • వెండియు నగడమే।
లొనరించు చిడ్డోంపక। యును దనదెసఁ దోఁపనీక • యుడుగుడు మచ్చున్॥

టీ। తనన్ లోకము గొనియాడఁగన్ సజ్జనుఁడు విని [illegible] = [illegible] వెండియున్ = ఇంకను కడుమేలొనరించున్ = మిక్కిల మేలు చేయును [illegible] కించుక గున్ = కొంచెమైనను తనదెసన్ = తనయెడ తోఁపనీక = కలుగనీయక ఉడుగుచునచ్చున్ = మానుచునచ్చును

తా॥ సత్పురుషుఁడు దన్నులోకము గొనియాడుచుండఁగా విని సంతోషింపఁడు ఇంకను దనశక్తికొలఁదిఁ లోకమున కుపకారముంజేయుచు నించుకయైనకీడు తనయెడలఁ గలుగనీక మానుచునచ్చును

వ॥ ఇట్టిచందంబులు ధర్మనందనునికిం గలవని పలికి విదురుం డదిప్రసంగంబు
నఁ బాండవులఁ బ్రశంసించి నీవు వారలం బెనిచి మానుసులంజేసి రక్షించి యుప్ప

డుపేక్షించి వారలు వెలినుండ నూరకుండందగునే తగుపాలిచ్చి వారిరావించి నీకొడుకులతోడివారింగా నడుపుట యుచితంబు మీరునువారు నొక్కటియైయున్న దేవతలకైనం దేఱిచూడరాదనిన నమ్మాటలు వెడవెడయూకొని ధృతరాష్ట్రుఁడు విదురున కిట్లనియె

టీ। ఇట్టిచందంబులు = ఇట్టివిధములు ధర్మనందనునికిన్ = ధర్మరాజునకు కలవనిపలికి విదురుండు అదిప్రసంగంబుగాన్ = అదినిమిత్తముగా పాండవులన్ ప్రశంసించి=పొగడి నీవు వారలంబెనిచి మానుసులంజేసి రక్షించి ఇప్పుడు ఉపేక్షించి =వదలి వారలు వెలినుండన్ = దూరముననుండఁగా ఊరకుండందగునె తగుపాలిచ్చి వారిన్ రావించి నీకొడుకులతోడివారింగాన్ = నీకొడుకులతో సమానులుగా నడుపుట ఉచితంబు= యుక్తము మీరునువారలున్ ఒక్కటియయియున్నన్ దేవతలకైనన్ = తేఱిచూడరాదనినన్= కన్నెత్తిచూడరాదనఁగా అమ్మాటలు వెడవెడయూకొని = ఇష్టములేకవిని ధృతరాష్ట్రుండు విదురున కిట్లనియెన్

తా॥ ఈచెప్పంబడిన విధములు ధర్మరాజునందుఁ గలవనిచెప్పి విదురుం డదినిమిత్తముగాఁ బాండవులను గొనియాడి, నీవు పాండవులనుపెంచి పెద్దచేసి రక్షించి యిప్పుడువిడచి వారలందఱు శ్రమపడఁగాఁ జూచుచు నూరకుండుటతగునా? తగినంతభాగమునొసంగి వారినిఁ బిలుపించి నీబిడ్డలతో సములుగనే యాదరించుటమేలు మీరు వారును గలసియున్నచో దేవతలకైనియుఁ గన్నెత్తి మిమ్ముఁజూడ శక్యంబుగాదు అనుచుండఁగా నామాటలతిప్రయాసముతోవిని ధృతరాష్ట్రుం డాతనికిట్లనియెను

గీ॥ హితము కర్తవ్యమును దగ • నెఱుఁగుదీవు।
ధర్మసుతుచందమును విది • తంబు నీకు।
నట్లుగావున నెఱిఁగింపు • మఖిలకార్య।
జాతమును జిత్తతాపోప • శమముగాఁగ॥

టీ॥ హితమున్ = అనుకూలతయు కర్తవ్యమును=చేయందగుపనులు ఈవు = నీవు తగన్ ఎఱుఁగుదు=ఎఱుంగుదువు ధర్మసుతుచందమును = ధర్మరాజుయొక్క స్థితియు నీకున్ విదితంబు = తెలిసియున్నది అట్లుగావునన్ చిత్తతాపోపశమముగాఁగన్=మనస్సునందలి యారాటము దీఱునట్లు అఖిలకార్యజాతమును = కార్యస్వరూపమంతయు ఎఱిఁగింపు

తా। అనుకూలతయు, చేయందగుపనియు నీవుబాగుగ నెఱింగియున్నావు ధర్మరాజుయొక్కచొప్పును నీకుఁదెలిసియున్నది కావున నామనస్సునందలి యారాటము తీఱునట్లు కార్యస్వరూపమంతయుఁ జేటగఁదెలుపుము

క॥ అనుడు విదురుఁడాతనికి । ట్లను నిమ్మెయినన్ను నొత్తి • యడిగినఁ జెప్పం।
జనుమున్నరూపు సెప్పెద । వినుమవధానంబుతోడ • విమలవిచారా॥

టీ॥ అనుడున్, విదురుఁడు, ఆతనికిన్ ఇట్లనున్ = ఇట్లనియె విమలవిచారా=నిర్మ

లమగు యోచనంగలవాఁడా ఇమ్మెయిన్ = ఇట్లు నన్నున్ ఒత్తియడిగినన్ = ప్రానికతో నడిగినందున చెప్పంగనున్ = చెప్పవలసియున్నవి ఉన్నరూపున్ = యథార్థస్థితిని చెప్పెదన్ అవధానంబుతోడన్ = అక్కఱతో వినుము

తా। అని ధృతరాష్ట్రుండు వలుకఁగా నాతనికి విదురుండిట్లనియెను నిర్మలమగు యోచనంగలవాఁడా! నీవు నన్నిట్లింతగ నొత్తియడుగుచున్నావుగావున వాస్తవమగువిషయము నీకుం జెప్పవలసియున్నది ఆ క్కఱతోడ వినుము చెప్పెదను

ఉ॥ దక్కెను రాజ్యమంచు నక • టా యిటు తమ్మునిభాగమీక ని।
వెక్కటిమ్రింగఁజూచె దది • యెట్లఱుగు న్విను మీనులోలతన్।
గ్రక్కున నామిషంబు చవి • గాలము మ్రింగినచాడ్పు మావె యి।
ట్లుక్కఱుఁడైన నీకొడుకు • నుల్లము నిన్నిటులాడఁ గూడునే॥

టీ॥ అకటా = అయ్యయో! రాజ్యము దక్కెనంచున్ = మనకులోఁబడియున్నది కదాయని ఇటు తమ్మునిభాగమీక = పాండురాజుదియగుభాగమునొసంగక నీవు ఎక్కటిన్ = ఒంటరిగా మ్రింగఁజూచెదు = భక్షింపఁగోరుచున్నావు అది యెట్లఱుగున్ = ఎట్లుజీర్ణమగును విను మీను = మత్స్యము లోలతన్ = ఆశచే ఆమిషంబుచవిన్ = మాంసమందలి రుచిచేత గాలము మ్రింగినచాడ్పు చూవె = ఎఱను మ్రింగినవిధమును మా ఉక్కఱుఁడైన = కఠినుఁడైన నీకొడుకునుల్లము = నీకొడుకుయొక్కమనస్సు ఇట్లు = ఇట్టిదని నిన్నున్ ఇటులాడఁగూడునే = నిందింపవచ్చునా?

తా॥ కటా! రాజ్యము మనచేత జిక్కియున్నదికదా! అని తమ్మునిభాగమునియ్యక నీవొక్కఁడవే గుటుక్కున మ్రింగఁదలంచితివి అది యట్లు నీకుజీర్ణమగునా? చేఁపలంపట్టుటకు గాలముకు దగిల్చియున్నమాంసముంగని యాశించి చేప గాలమునే మ్రింగుచున్నది ఆగాలము దానికడుపున జీర్ణమగుచున్నదా? అట్లే నీయాశయున్నది ఇదియంతయు నీకొడుకుయొక్క యుద్దేశ్యముసుమా! నిన్నేమనవచ్చును!

క॥ అనవిని నిరుత్తరుండయి। మనుజేంద్రుఁడు కొంతసేపు • మ్రాన్పడితలపుల్।
పెనఁగొన నిద్రాహానిం। దనువలయఁగ విదురుతోడఁ • దా నిట్లనియెన్॥

టీ॥ అనన్ విని మనుజేంద్రుఁడు = రాజు నిరుత్తరుండయి = మాఱువలుకక కొంతసేపు మ్రాన్పడి = ఎండవలెనుండి తలఁపుల్ = సంకల్పములు పెనఁగొనన్ = చిక్కువడుచుండఁగా నిద్రాహానిన్ = నిద్రలేనందున తను వలయఁగన్ = శరీరము డయ్యఁగా విదురుతోడన్ తాన్ ఇట్లనియెన్

తా॥ అని విదురుండు వలుకఁగా ధృతరాష్ట్రుండువిని మాఱువలుకకయుండి చట్టువడినట్లుగు లోలోపలఁ దలంపు లూరకచిక్కులువడఁగా నిద్దురలేమిచే నల్లాడుచు విదురునితో నిట్లనియెను

క॥ ఇందాక నీదుపలుకుల। డెందము తాపంబు గొంత • డిందువడియె నా।
కుం దగ నయానయంబుల। చందంబులు చెప్పుచుండు • సౌజన్యనిధీ॥

వ॥ అనినవిని విదురుం డిట్లనియె.

టీ॥ ఇందాక౯ నీపలుకులన్ = నీమాటలచే డెందముతాపంబు = హృదయమందలి యారాటము కొంత డింపుపడియెన్ = కొంతతగ్గెను సౌజన్యనిధీ = మంచిగుణములకు నెలవైనవాఁడా! నాకున్ తగన్ నయానయంబుల = న్యాయాన్యాయములయొక్క చందంబులు = విధములు చెప్పుచుండుము

తా॥ ఇంతవఱకును నీవు చెప్పుచుండినమాటలచే నాహృదయమునందలి తాపము తగ్గెను ఓసజ్జనుఁడా! న్యాయాన్యాయములయొక్క విధమును దెలియఁజెలుపుము అనఁగా విదురుండిట్లనియె

ఆ॥ కమియఁబండకుండఁ • గాయగోసినచవి । చేటెగాదు విత్తు• చేటుగలుగుఁ।
బక్వమగుచుఁగోయ • ఫలమిచ్చుఁజెడదు బీ । జంబు కార్యసిద్ధి • చందమిట్లు॥

టీ॥ కమియఁబండకుండన్ = బాగుగఁ బక్వముకాకముందు కాయన్ కోసినన్ చవిచేటే కాదు=రుచిచెడుటమాత్రము గాదు విత్తుచేటుగలుగున్ = విత్తనమునుజెడును పక్వమగుచున్ = పండినపుడు కోయన్ = కోసినయెడల ఫలమిచ్చున్ చెడదు బీజంబున్ = గింజయుఁజెడదు కార్యసిద్ధి చందము = పనులుచక్కపడువిధము ఇట్లు

తా॥ బాగుగఁ బక్వముకానికాయను గోసినయెడల రుచిలేకపోవుట యట్లుండ నందలి విత్తనముకూడ వ్యర్థమైపోవుచున్నది అదియే పక్వమైనచో రుచియుఁబుట్టును విత్తనము నుపయోగించును కార్యముసాధించుపద్ధతి యిట్టిదిసుమా!

గీ॥ మాలకరి పుష్పములుగోయు • మాడ్కిఁదేటి ।
పుష్పుఁదేనియఁ ద్రావెడి • పోల్కి నెదురు।
గందకుండంగఁ గొనునది • కార్యఫలము।
కాగులకుఁబోలె మొదలంటఁ • బాడువఁజనదు॥

టీ॥ మాలకరి = పుష్పములు దండలుగట్టువాఁడు పుష్పములుగోయుమాడ్కిన్ = పువ్వులుగోయు విధముగా తేఁటి = తుమ్మెద పుష్పుఁదేనియన్ = పుష్పమందలి రసమును ద్రావెడుపోల్కిన్ = పానముచేయునట్లును ఎదురుగందకుండఁగన్ = ఎదుటివారికి బాధలేక కార్యఫలమున్ = కార్యముయొక్కఫలమును కొనునది = గ్రహింపవలయును బొగ్గులకుఁబోలెన్ = బొగ్గులకుఁజెట్టును నఱుకునట్లు మొదలంట = మొదటికెల్ల పొడువఁజనదు = చెఱుపఁగూడదు

తా॥ పుష్పములను దండలుగట్టువాఁడు పుష్పములుకోయునట్లును, తుమ్మెద పుష్పములయందలి తేనెను పానముచేయునట్లును, ఎదుటివారికి బాధలేకుండఁ గార్యఫలమును సమర్థించుకొనవలయును బొగ్గులకై చెట్టును మొదటికెనతికినట్లు పూర్ణముగాఁ జెఱుపరాదు

క॥ పరులధనమునకు విద్యా । పరిణతికిం దేజమునకు • బలమునకు మనం।
బెరియఁగ నసహ్యపడు న । న్నరుఁడు దెవ్వులులేనివేద•నం బడునధిపా॥

టీ॥ అధిపా = రాజా! పరులధనమునకున్ = ఇతరులసంపదకును విద్యాపరిణతికిన్ = విద్యయొక్కపెంపునకును తేజమునకున్ = ప్రతాపమునకును బలమునకున్ మనంబెరియఁగన్ = మనస్సుమండఁగా అసహ్యపడునన్నరుఁడు = ఓర్వలేనిజనుఁడు తెవులులేనివేదనన్ = జాడ్యములేకయే బాధను పడున్ = పొందును.

తా॥ ఇతరుల సంపదకును, విద్యయొక్క పెంపునకును ప్రతాపమునకును, బలమునకును మనస్సు మండుచుండఁగా నోర్వఁజాలక నిజముం డితరుల ద్వేషమెద్దియు లేకయే బాధపడువాఁడు

క॥ ఎదిరికె హితమును బ్రియమును । మదికింపును గాఁగఁ బలుకు ♦ మాటలదియ్యై ।
యొదవినను లెస్స యటుగా । కిదియదియనకూరకునికె ♦ యెంతయు నొప్పున్॥

టీ॥ ఎదిరికిన్ = ఎదుటివారికి హితమును = అనుకూలమును ప్రియమును = ఇష్టమును మదికిన్ = మనస్సునకు ఇంపును = సమ్మతమును కాఁగఁ బలుకు మాటలదియ్యై = అయినట్లు సంభాషించుటలుగా ఒదవినన్ = సంభవించినచో లెస్స = యుక్తము అటుగాక = అట్లు కాదని ఇదియదియనక = ఎద్దియుం బలుకక ఊరకుంట ఎంతయు నొప్పున్ = మిక్కిలి బాగు

తా॥ ఎదుటివారి కనుకూలమును, ఇష్టమును మనస్సునకు సమ్మతముగా మాటలాడు వారు లభించినచో యుక్తము అట్లుకానిచో నెద్దియుఁ బలుకక యూరకుండుట యన్నివిధము లనుకూలము

క॥ చెలిమియుఁ బగయును దెలివియుఁ । గలఁకయు ధర్మంబుఁ బాప ♦ గతియును దెంపుం ।
దులువతనంబును వచ్చును । బలుకుబడిన కానఁ బొసఁగఁ ♦ బలుకఁగవలయున్॥

టీ॥ పలుకుబడిన = మాటలవలననే చెలిమియున్ = స్నేహమును పగయున్ = విరోధమును తెలివియున్ = వివేకమును కలఁకయున్ = మనస్సునకుఁ జిక్కును ధర్మంబున్ = పుణ్యమును పాపగతియున్ = పాపమునంబడుటయు తెంపున్ = గౌరవమును తులువతనంబును = దుర్జనత్వమును వచ్చున్ కానన్ పొసఁగన్ = అనుకూలముగా పలుకఁగవలయున్

తా॥ స్నేహమును విరోధమును వివేకమును మనస్సునకుఁ జిక్కును బుణ్యమును బాపమును గౌరవమును దుర్జనుఁడనంబడుటయు మాటలవలననే కలుగుచున్నది కావున ననుకూలించునట్లు మాటలాడవలయును

క॥ బెడదముగఁ గత్తి గొడ్డల । పొడువఁ దెగిన మ్రానఁ జిగురు ♦ పొడము పలుకులం ।
జెడదునిసిన కార్యంబు ని । గుడనేరదు పిదప నెట్టుఁ ♦ గురువంశనిధీ॥

టీ॥ కురువంశనిధీ = కురువంశమునకు స్థానమైనవాఁడా! బెడిదముగన్ = తీక్ష్ణముగా కత్తి = కత్తియు గొడ్డలి = గొడ్డలియు పొడువన్ = నఱుకఁగా తెగి మ్రానన్ = తెగినచెట్టునందు చిగురు పొడమున్ = చిగురుపుట్టును పలుకులన్ = మాటలచే చెడ మనిసిన = చెడునట్లు విఱిగిన కార్యంబు = పని పిదపన్ = పిమ్మట ఎట్టున్ = ఏ విధమునను నిగుడనేరదు = బాగుపడదు

తా॥ కురుకులమున కునికపట్టయినవాఁడా! కత్తిచేతను గొడ్డలిచేతను గట్టిగా నఱకినచో నాచెట్టునందు మరలఁ జిగురు పుట్టుటయుఁ గలదు కాని, మాటలచేఁ జెడిన కార్యమెన్ని యుపాయములచేతను మరల బాగుపడుటలేదు

క॥ తనువున విఱిగినయమ్ముల । ననువునఁ బుచ్చంగవచ్చు ♦ నతినిష్ఠురతన్ ।
మనమున నాటినమాటలు । వినుమెన్నియుపాయములను ♦ వెడలునె యధిపా॥

టీ॥ అధిపా = రాజా! తనువునన్ = దేహమున నాటినయమ్ములు = గ్రుచ్చుకొ

న్నబాణములు అనవునట్=ఉపాయమున ప్రస్ఫాంగవచ్చుట్ = వెలికిఁదీయవచ్చును వినుము అతినిష్ఠురతట్ = మిక్కిలికఠినముగా మనసునన్నాటినమాటలు = మనస్సునఁదగిలిన మాటను ఎన్నియుపాయములను = ఎన్నియుపాయముచేతనయినను వెడలునె = వెలువడునా ?

తా॥ ఓరాజా దేహమునంటు నాటిన బాణముల నుపాయముచే వెలికిఁదీయవచ్చును కఠినముగా మనస్సున నాటుకొన్నమాట లెన్ని యుపాయములచేతనేనియు వెలువడవు సుమా!

ఉ॥ అక్కట ధర్మనందనుని • యాస్యమునం దొకనాఁడు గీడుప।
లొక్కటిలేని నీకొడుకు • లొండొరుమీఱి నికృష్టవాక్యముల్।
పెక్కులు పెక్కుభంగులను • బ్రేలుచునుండఁగ నీవు దానికిన్।
స్రుక్కక వించునుండెదను • రూపమె నీకిది కౌరవేశ్వరా॥

టీ॥ అక్కట=అయ్యయో! ధర్మనందనుని యాస్యమునందున్ = ధర్మరాజుయొక్క నోట ఒకనాఁడును కీడుపలుకు=చెడుమాట ఒక్కటిలేక=ఒక్కటైనను రాక నీకొడుకులు ఒండొరుమీఱి = ఒకరొకరినిమించి నికృష్టవాక్యముల్=నీచపుమాటలు పెక్కులు = అనేకములు పెక్కుభంగులను = అనేకవిధములఁ ప్రేలుచునుండఁగన్ = కూయుచుండఁగా నీవు దానికిన్ స్రుక్కక = విసుకులేక వించునుండెదు = వినుచుందువు కౌరవేశ్వరా = కురుప్రభుఁడా! నీకున్ ఇది అనురూపమె=తగునా!

తా॥ కటకటా! ధర్మరాజునోట గీడుమాట యొకనాఁడును బలుకఁబడదుగా! నీ కొడుకు లొకరికంటె నొకరు మించి నీచపుమాటల నేకము లనేకవిధములఁ బలుకుచుండఁగా విసుగులేక నీవు వానినెల్ల వినుచుందువు ఓరాజా! నీకిది తగునా ?

ఆ॥ చేటుకాలమైన • జెడ్డమాటలు నెఱిఁ। గానితెరువు పట్టి • కర్జములును।
దగవులట్లతోఁచుఁ • దగియెడునవి యవి। నీతులని మనమున • నిశ్చయించు॥

టీ॥ చేటుకాలమయినన్ = చెడుకాలమువచ్చియున్నచో చెడ్డమాటలున్ = చెడుమాటలును నెఱికానితెరువున్ = సరికానిమార్గమును వట్టికర్జములును = వ్యర్థమగుపనులును తగవులట్లు = యుక్తములుగా తోఁచున్ తగియెడునవి = అనుకూలమైనవి అవినీతులని = యోగ్యములుకావని మనమునన్ నిశ్చయించున్

తా॥ చెడుకాలమువచ్చినపుడు చెడుమాటలును జెడ్డమార్గమును వ్యర్థమగుపనులును మిక్కిలి యోగ్యములుగాఁ దోఁచును వాస్తవముగా ననుకూలములగు విషయములు విరోధములుగఁ దోఁచును

వ॥ నీబుద్ధి పాండవులతోడ విరోధంబునెడ మొలంబడమి పాపం బింతియెకాక యేమినేయుదము మనకులంబునం దేజోధైర్యధార్మికత్వాదిగుణంబుల శ్రేష్ఠుండై యుధిష్ఠిరుండు నీసిరికివెలియై యట్లుండుటఁ దగవగునే నీపెద్దతనంబుఁజూచి సైరణ వాటించియున్నవాఁడనిన విదురుదికుర-మొగంబై ధృతరాష్ట్రుండు నీచెప్పిననీతివాక్యంబుల నామనంబు తనవోవ దింకను జెప్పుమనవుఁడు నతండు వెండియు ట్లనియె.

టీ॥ నీబుద్ధి పాండవులతోడి విరోధము నెడఁ = పాండవులతోడి విరోధవిషయమున మరలంబడమి = తిరుగకుండుట పాపంబు ఎంతియ కాక = ఇట్లుకాక ఏమి సేయుదము కులంబునఁ తేజోధైర్యధార్మికత్వాదిగుణంబులఁ = ప్రతాపము ధైర్యము ధర్మస్వభావము మొదలగు గుణములచే గరిష్ఠుఁడైన = దొడ్డవాఁడైన యుధిష్ఠిరుండు = ధర్మరాజు నీసిరికిఁ = నీసంపదకు వేఱైయె = దూరమై అట్లుండుట తగవగునె = న్యాయమా! నీపెద్దతనంబుఁ = నీవు పెద్దవాఁడవనుటను చూచి సైరణవాటించియున్నవాఁడు = ఓర్పువహించియున్నాఁడు. అనినఁ విదురుదిక్కు మొగంబై = విదురునింగాంచి ధృతరాష్ట్రుండు నీ చెప్పిన నీతివాక్యంబులఁ = నీవు చెప్పిన నీతివాక్యములచే నామనంబు = నామనస్సు తనివోవదు = తృప్తి పొందకున్నది ఇంకను జెప్పుమనువుడుఁ = ఇంకను జెప్పుమనఁగా అతండు వెండియుఁ ఇట్లనియె

తా॥ నీబుద్ధి పాండవులయందలి విరోధమును మానకుండుట పాపహేతువుగాక మఱేమి చేయవచ్చును మనవంశమునఁ బ్రతాపము ధైర్యగుణము మొదలగువానిచే దొడ్డవాఁడగు ధర్మరాజు నీసంపదకు దూరమై యట్లు శ్రమపడుట న్యాయమా! నీవు పెద్దవాఁడవని యోర్పుగలిగి యున్నవాఁడు అని విదురుండు పలుకఁగా నాతనిదిక్కునకుం దిరిగి నీవు చెప్పుమాటలచే నాకుఁ దనివితీఱకున్నది ఇంకను నట్టి మాటలు చెప్పుమనఁగా నతం డిట్లనియెను

గీ॥ సకలపుణ్యకర్మ • చయము నొకదెస । వినుము పాడిదప్ప • కునికి యొక్క ।
వలను దీని శ్రుతులు • తెలిపెడు నెడఁ బాడి । కలిమి యంద పెద్ద • గానుపించు॥

టీ॥ వినుము సకలపుణ్యకర్మచయమును = సమస్తపుణ్యకార్యముల సమూహమును ఒకదెస పాడిదప్పకునికి = న్యాయమును దప్పకుండుట ఒక్కవలను = ఒకప్రక్క దీనిఁ శ్రుతులు = వేదములు తెలిపెడు నెడఁ = తెలుపుచుండఁగా పాడికలిమియంద = న్యాయముంగలుగుటయందె పెద్దగ నుపించుఁ = గొప్పతనముగనంబడియుండును

తా॥ వినుము రాజా! సమస్తపుణ్యకార్యముల సమూహమును గూర్చియు, న్యాయము దప్పకుండుటను గూర్చియు వేదములు చర్చించుటలో న్యాయమును దప్పకుండుటయే యోగ్యమని తెలియవచ్చెను

గీ॥ పాడి గలిగిన నిహలోక • ఫలము లెల్లఁ ।
జేరు టయ కాదు కీర్తియుఁ • జెందుఁ బురుషు ।
ధరణిఁ బరఁగుం బొగడ్త యెం • దాక నంత ।
కాలమును బుణ్యలోకంబు • గల్గు నరయ॥

టీ॥ పాడిగలిగినఁ = ధర్మము గలిగినచో ఇహలోకఫలము లెల్లఁ = ఈలోకమందలి ఫలములన్నియు చేరుటయ కాదు = కూడుటమాత్రము కాదు కీర్తియుఁ = కీర్తిని గూడ పురుషుఁడు = జనుఁడు చెందుఁ ధరణిఁ = భూలోకమున పొగడ్త = కీర్తి ఎందాక పరఁగుఁ = ఒప్పునో అంతకాలమును పుణ్యలోకంబు కలుగు నరయ = కలుగును సుమీ

తా॥ ధర్మము తప్పకున్నచో నిహలోకములోని ఫలములన్నియు లభించుటమాత్రము గాదు జనులకుఁ గీర్తియుం గలుగును లోకమునఁ గీర్తి యెంతవఱకు నిలుచునో యంతవఱకును పుణ్యలోకమున జనుండు వసించునని పెద్దలు చెప్పుదురు

వ॥ తొల్లి ప్రహ్లాదుండను దైత్యజాతిసంభవుండయ్యును దనకొడుకు విరోచనుం డను నంగిరసుండను విప్రుకొడుకు సుధన్వుండును దమతమప్రాణంబు లొడ్డుగా నొడ్డి యొక్కధర్మసందేహంబునకుఁ బన్నిదంబు సఱచి తన్నడిగిన నితండుకొడుకు కి తండులాఁతియని తలంపక మధ్యస్థుండై సుధను గెలిపించి యాతనిచేత నిజతనయుని జీవితంబు దానంబుగాఁగొని వాని బ్రతికించెంగావున నీవును ధర్మంబువిడువక యధర్మోపహతులైన నీకొడుకులవలని పక్షపాతంబువిడిచి తెఱంగు సేయుము వారును వీరును నాపదలేక బ్రదుకుదురు నీవు శోకంబుపాలుగాక తక్కుదు వని చెప్పి మఱియును

టీ॥ తొల్లి = పూర్వము ప్రహ్లాదుండు దైత్యజాతిసంభవుండయ్యును = రాక్షసజాతియందుఁ బుట్టియు తనకొడుకు విరోచనుండును ఆంగిరసుండును విప్రకొడుకు = బ్రాహ్మణునియొక్కపుత్రుఁడు సుధన్వుండును తమతమప్రాణంబులు ఒడ్డుగా నొడ్డి = పందెముగాఁబెట్టి ఒక్కధర్మసందేహంబునకున్ = ధర్మముంగూర్చిన యొకసందేహమునకు పన్నిదంబు సఱచి = పందెమాడి తన్నడిగినన్ ఇతండు కొడుకు ఇతండు లాఁతి = ఇతండితరుఁడు అని తలంపక మధ్యస్థుండై = న్యాయముందీర్చువాఁడు గానుండి సుధన్వు గెలిపించి = సుధన్వుఁడను నా బ్రాహ్మణుని గెలిపించి అతనిచేతన్ నిజతనయుని జీవితంబున్ = తనకొడుకుయొక్క ప్రాణమును దానంబుగాఁగొని = దానముగాఁబుచ్చుకొని వానిన్ = కొడుకును బ్రతికించెన్ కావునన్ నీవు ధర్మంబువిడువక అధర్మోపహతులైన = అధర్మముచేఁ గొట్టఁబడినవారగు నీకొడుకులవలని పక్షపాతంబున్ = నీకొడుకులయందలి యన్యాయపు మోహమును విడిచి తెఱంగు సేయుము = బాగుచేయుము వారును వీరును ఆపదలేక = చేటులేక బ్రదుకుదురు నీవు శోకంబుపాలుగాక = శోకమునందబడక తక్కుదువు = మిగులుదువు అని చెప్పి మఱియును

తా॥ పూర్వము ప్రహ్లాదుండు రాక్షసకులమునఁ బుట్టినవాఁడయ్యును దనకొడుకగు విరోచనుఁడును, అంగిరసుఁడను బ్రాహ్మణునిపుత్రుండగు సుధన్వుఁడను బ్రాహ్మణుఁడును ధర్మవిషయమై తమకుఁగలిగిన యొకసందేహమునఁ దమప్రాణములనే పణముగాఁబెట్టి పందెములాడి యందున్యాయమెద్దియని తన్నుభయులునడుగఁగా నితండు దనకొడుకు, ఈతండన్యుఁడనితలంపక తాను దీర్పరియైయుండి యాబ్రాహ్మణపుత్రునిం గెలిపించి యాతనియాచించి తనకొడుకు ప్రాణములనుగొని వానిని బ్రదికించెను కావుననీవు ధర్మంబునుండితొలంగకయుండి, ధర్మంబునుండి తొలంగినవారగు నీకొడుకులయందలి మోహమును మాని తగినవిధమును జేయుము అట్లు చేసితివేని వీరును వారును జేటులేక బ్రదుకుదురు నీవును శోకముదప్పను అని చెప్పి మఱియును

క॥ పాపంబులు కర్జములని। యేపునఁ జేయంగ నవియు • నింపగు ధర్మ।
వ్యాపారంబులు గార్యము। లై పరిణతిఁబొందెనేని • యిట్టులచెల్లన్॥ ౯

టీ॥ పాపంబులు = పాపకార్యములు కర్జములని = చేయవలయునవియని ఏపునన్ = గర్వముతో చేయంగన్ = చేయుచుండఁగా అవియున్ ఇంపగు ధర్మవ్యాపారంబులున్

— అనుకూలము కు ధర్మకార్యము లగు కార్యములై = చేయవలయునవియునునై పరిణతిఁ బొందెనేనిన్ = ఫలించినచో అట్టుచెల్లున్ = అదియే తగును

తా॥ పాపకార్యములు చేయవలయునవియే యని గర్వించి చేయుచువచ్చినచో నవియు ధర్మ్యకార్యములుగను, చేయవలయునవిగను ఫలించినచో వానినే చేయుటతగును

చ॥ అవిసభయె ప్రియంబెసఁగ ♦ నార్యులు నిల్వరయేని నార్యులే।
మదిఁదలఁపంగ వారలు స♦మంచితధర్మము పల్కరేని న।
ట్టిదియును ధర్మువే తగ ఘ ♦ టించినవెక్కము లేనిదేనిఁ దాఁ।
బదిలపు నిక్కమే యొకనె ♦ పంబిడుచొప్పగునేని భూవరా॥

టీ। ప్రియంబెసఁగన్ = ఇష్టముతోడ అర్యులు = పెద్దలు నిల్వరయేని = ఉండని చో అది = అట్టి సభయే = సభయనంబడునా వారలు = సభలోనివారు సమంచితధర్మము = న్యాయమగు సద్ధర్మము పల్కరేని = చెప్పకున్నచో మదిన్ తలఁపఁగన్ = తలంచినచో ఆర్యులే = పెద్దలనంబడుదురా ? తగన్ ఘటించినన్ = చెప్పినను నిక్కము లేనిదేని = సత్యము కానిచో అట్టిదియును = ఆ చెప్పుట ధర్మువే = న్యాయమా ? ఒకనెపంబిడుచొప్పగునేని = ఏదియో యొకనెపమును మోపువిషయమయ్యెనేని తాన్ బదిలపు నిక్కమే = అదిసరియగు సత్యమా ? భూవరా = రాజా !

తా॥ ఓ రాజా ! సంతుష్టమనస్సుతోఁ బెద్దలు నిలువని సభ సభయనంబడదు అట్లు నిలచియున్నవారు న్యాయమును దగ నిర్ణయించి తెంపుగఁ జెప్పనిచో వారు పెద్దలనంబడఁ దగరు అట్లు చెప్పియు నది సత్యము కానివిషయమయినచో వారుచెప్పినది ధర్మము గాదు అట్లు కాకున్నను నేదోయొకనెపమును మోపువిషయమైనచో నది సత్యమనియెట్లు గ్రహింపవచ్చును ?

ఉ॥ నీతిపథంబునన్ బ్రతుక ♦ నేర్చుట యుత్తమభంగి శౌర్యసం।
జాతములై కరంబుమరు ♦ సంపద లొందుట మధ్యవృత్తి యు।
ప్ఖ్యాతములైన భారవహ ♦జీవనముల్ దలపంగ నిష్టముల్। ✓
నీతికి బాహ్యులైన దర ♦ ణీవర మెత్తురె వారి నుత్తముల్॥

టీ। నీతిపథంబునన్ = న్యాయము తప్పక బ్రతుకనేర్చుట ఉత్తమభంగి = శ్రేష్ఠమగు పద్ధతి శౌర్యసంజాతములై = శూరత్వమునఁ గలిగినవియై కరంబుమరు = మిక్కిలి యొప్పుచున్న సంపదలొందుట = భాగ్యమును బొందుట మధ్యవృత్తి = రెండవతెగ అప్ఖ్యాతములైన = గౌరవములేని భారవహజీవనముల్ = బరువును మోసిబ్రతుకు జీవనములు నిష్టముల్ = నీచమైనవి ధరణీశ్వర = రాజా ! నీతికిబాహ్యులైనన్ = న్యాయమునకు విరోధముగా వర్తించినచో వారిన్ ఉత్తముల్ = యోగ్యులు మెత్తురె = లక్ష్యపెట్టుదురా ?

తా॥ రాజా ! న్యాయమార్గము దప్పక గౌరవముగ బ్రతుకుటయుత్తమజీవనము, శౌర్యముచేత సంపాదించి సంపద ననుభవించుట రెండవతెగ, పేరును బ్రఖ్యాతియు లేక బరువును మోసిబ్రతుకుట నీచజీవనము ఈ మూఁడువిధములును గాక న్యాయము దప్పి బ్రతుకునట్టివారిని పెద్దలు సమ్మతింతురా!

ఆ॥ కయ్యమునకునెపుడుఁ • గాలుద్రవ్వుదురు నీపుత్రులెల్లసూత • పుత్రుఁడాది
యగుతదీయమంత్రు • లంతకు ముందర । బిరుదు లీవునీతి • తెరువుసారవు॥

టీ। నీపుత్రులెల్లన్ కయ్యమునకున్ = జగడమునకు ఎపుడున్ కాలుద్రవ్వుదురు = పూనుచుందురు సూతపుత్రుఁడాదియగు = కర్ణుఁడుమొదలగు తదీయమంత్రులెల్లన్ = వారిమంత్రులందఱును అంతకుముందరన్ = వారికంటెముందె బిరుదులు = ప్రజ్ఞలుపలుకువారు నీవు నీతితెరువున్ = న్యాయమార్గమును చేరవు = ఆశ్రయింపవు

తా॥ నీపుత్రులందఱును యుద్ధమున కెప్పుడు నెదురుచూచుచుందురు వారిమంత్రులగు కర్ణుఁడుమొదలగువారు వారికంటెఁ దర్జనులై ప్రజ్ఞలు చేయుచుందురు నీవా న్యాయము యొక్క మార్గము నేపాటియు నాశ్రయింపవు

క॥ పాండవులు శౌర్యమెల్లర । ఖండిత నీతిప్రకార • కార్యము మెలై ।
యుందురు రెదురేచినఁ దుది । మందురు దార్పంగరాదు • మఱియెవ్వరికిన్॥

టీ॥ పాండవులు శౌర్యమున్ = పరాక్రమముచూపుటను ఒల్లరు అఖండిత = భంగములేని నీతిప్రకారకార్యము = నీతినివిడువనికార్యము పేలై = అనుకూలముగా ఉందురు ఎదురు = విరోధము ఏచినన్ = రేగినచో తుదిన్ = పిమ్మట మఱియెవ్వరికిన్ = ఇంకనెవరికేనియు ఆర్పంగరాక = చల్లఁజేయవీలుకాక మందుదురు = మండిపడుదురు

తా॥ పాండవులు శౌర్యమునుజూపి దానిచే నార్జించి జీవింపనొల్లరు నీతిమార్గమునుండి తొలఁగనిబ్రదుకే మంచిదనియు నమ్మియుందురు ఎవరైనను గర్వించినచోఁ బిమ్మట వారును విజృంభింతురు అట్టిస్థితియందున్నపుడు వారిని దొలఁగింప నెవ్వరును జాలరు

క॥ తమతండ్రిభంగి నీకును । సముచితముగుభక్తిచేసి • సజ్జననుత మా।
ర్గమునఁ జనువారలను నీ । కమలమతిం గన్నకొడుకు • లట్లరయఁదగున్॥

వ॥ అనిపలికి మఱియునిట్లనె

టీ। తమతండ్రిభంగిన్ = తమతండ్రివలెనే యెంచుచుండి నీకున్ సముచితమగు = యోగ్యమైన భక్తిచేసి = సేవకృత్యముచేయుచు సజ్జననుతమార్గమున జనువారలను = సత్పురుషులచేఁ గొనియాడఁబడిన మార్గమున నడచువారిని అమలమతిన్ = నిర్మలమైన మనస్సుతో కన్నకొడుకులట్లు = కడుపునఁబుట్టినబిడ్డలవలె అరయన్ = విచారింప నీకున్ తగున్

తా॥ తమతండ్రివలెనె భక్తితోడ నిన్నుఁగొలుచుచు సజ్జనులచేఁ గొనియాడఁబడిన మార్గమున వర్తించుపాండవులను నిర్మలమైన మనస్సుతో నీకడుపునంబుట్టినబిడ్డలవలెనే విచారించికొనవలయునదట నీకు విధియయియున్నది అనిపలికియు నిట్లనియెను

క॥ కారణములేకయును నుప । కారపరత్వమున నొరుల • కార్యంబులకున్ ।
వారని యలజడిఁబడియెడు । వారలచూ యేడుగడయు • వారికి నధిపా॥

టీ॥ అధిపా = రాజా! కారణములేకయును = కారణములేకయే ఉపకారపరత్వమునన్ = ఉపకారముచేయునాసక్తితో ఒరులకార్యంబులకున్ = ఇతరులకార్యములకై వారని యలజడిన్ = తీఱనిశ్రమయందు పడియెడువారలచూ = పొందెడువారేసుమా! వారలకున్ = పాండవులకు ఏడుగడయున్ = అన్నివిధముల ప్రాపును

తా॥ రాజా! కారణమేపాటియునులేకయే యుపకారముచుజేయునాసక్తికో నితరుల కార్యములకై సర్వకష్టములనుబెంపువారే పాండవు • కెల్లవిధములం బ్రాపైయున్నారుసుమా (నిర్హేతుకజాయమాన కటాక్షముంగల శ్రీకృష్ణుండే వారికిం బ్రాపైయున్నాండుసుమా యని యభిప్రాయము)

చ॥ ఒకరునిచేత్రిప్రోపును దత్ దన్నతి ప్రాపును గాంచి యెల్లవెం।
బకుచుగొంతలేక పొగ • డందగుసంపద నొందునట్టిదా।
తకు మదిం గీడుచేసినకృ • తఘ్నునిపీనుంగునైన రోసెవు।
ట్టక కబళింపం గుక్కలునో • డంబడునే కురువంశవర్ధనా॥

టీ॥ ఒకరునిచేతిప్రోపును = ఒకనిచేతిపోషణము తదున్నతి ప్రాపును = ఆతనిపెంపు యొక్కయండయు కాంచి ఎల్లవెంబకును = అన్నికపయములకును కొంతలేక పొగడందగుసంపదన్ = పొగడందగిన యైశ్వర్యమును ఒందునట్టిదాతకున్ = పొందినదాతకు మదిన్ కీడుచేసిన కృతఘ్నుని = అపకారముచేసిన యుపకారము మఱచినవానియొక్క పీనుంగునైనన్ = శవమునేనియు రోతపుట్టక కబళింపన్ = విసుగులేకతినుటకు కుక్కలేనియు ఒడంబడునే = సమ్మతింపునా? కురువంశవర్ధనా = కురుకులమును వృద్ధిచేయువాడా!

తా॥ ఒకనివలని పోషణము, వానియొక్క పెంపునాశ్రయించియుంటయుం గలిగి యేవిషయమునకును గొదువలేక పొగడందగు నున్నయట్టిసంపదనుగలిగిన దాతకు మనస్సనద్రోహించి యపకారముంజేసినట్టి మాతుకుని శవమునేనియు నసహ్యపడక తినుటకు గుక్కలైనను సమ్మతించునా కౌరవోత్తమా!

వ॥ కావునం గృతముదలంపమికీడు పాండురాజు నీకుం బరమభక్తుండు పాండవులునుం దేజోలాభంబులు గావించినవారలు వారల నాదరింపుమని చెప్పి వెండియు నిట్లనియె

టీ॥ కావునన్ కృతమున్ = ఉపకారమును తలంపమి = తలంచకుండుట కీడు పాండురాజు నీకున్ పరమభక్తుండు పాండవులునున్ తేజోలాభంబులు = ప్రతాపమును బెంచుటలు కావించినవారు వారలన్ ఆదరింపుము అనిచెప్పి వెండియున్ ఇట్లనియెన్

తా॥ కావున నుపకారమును మఱచుట చెడుగలిగించును పాండురాజు నీయందు మిక్కిలిభక్తిగలిగియుండెను పాండవులును ప్రతాపవంతులై పేరుదెచ్చినవారు వారలనిప్పు ప్రేమతో నాదరింపవలయునని చెప్పి మఱియునిట్లనియె

ఆ॥ బ్రదుకు చెడుట పొగడంబడుట దూలొందుట।
యొగి వేండికొనుట • యిట్లు మఱియుం।
గలుగు సౌఖ్యదుఃఖ • ములువచ్చు నెడనెడ।
వాని కింతయేల • వగవ నధిప॥

టీ॥ బ్రదుకు=జీవించుట చెడుట = హానికలుగుట పొగడంబడుట దూలొందుట = ట్టుపడుట ఒగి=వచ్చుట వేండికొనుట = యాచించుట ఇట్లు మఱియుంగలుగు=ఇంకను గల సౌఖ్యదుఃఖములు ఎడనెడన్=అప్పుడప్పుడు వచ్చున్ వానికిన్ ఇంతవగవనేల

తా॥ ప్రమగుట చచ్చుట పొగడంబడుట తిట్టుపడుట యిచ్చుట యాచించుట మొదలగు సౌఖ్యములను దుఃఖములు నపుడపుడు సంభవించుచుండును వానికై యింతగా దుఃఖింపనేల రాజా!

క॥ వగ బలము దఱుగు రూపఱు। వగచిన మతిదప్పుఁ దెవులు వచ్చును దూరన్।
వగచి నలంగినఁ బ్రియమగుఁ। బగతురకును వగచ టుడుగు పార్థివముఖ్యా॥

వ॥ అనిన ధృతరాష్ట్రుం డిట్లనియె

టీ॥ పార్థివముఖ్యా = రాజోత్తమా! వగచ = దుఃఖించుటచే బలము దఱుగున్ = బలము తగ్గును రూపఱున్ = చేవగలుగును వగచినన్ = దుఃఖించినచో మతిదప్పున్ = మనస్సు కలఁగును తెవులు వచ్చున్ = రోగము వచ్చును దూరన్ వగచి నలంగినన్ = మిక్కిలి శోకించి నలిగినచో పగతురకున్ = శత్రువులకు ప్రియమగున్ = సంతోషమగును వగచుట = దుఃఖించుట ఉడుగు = మానుము

తా॥ రాజోత్తమా! దుఃఖించుటచే బలము తగ్గును జేటుగలుగును బుద్ధి చెడును మనస్సు గలంగును రోగములు సంభవించును, దుఃఖించి కృశించితివేని శత్రువులు సంతోషింతురు కావున దుఃఖించుట మానుము అని విదురుం బలుక ధృతరాష్ట్రుం డిట్లనియెను

క॥ రిత్త యుపచారములనే। నుత్తముఁడగు ధర్మతనయు నుడికించితి దు।
ర్వృత్తులగు మత్సుతులకును। మిత్తియగుం బోర వగలు మిగులకయున్నే॥

టీ॥ రిత్తయుపచారములన్ = వ్యర్థమగు నుపచారవాక్యములచే నేను ఉత్తముఁడగు = యోగ్యుఁడగు ధర్మతనయున్ ఉడికించితిన్ = దుఃఖపెట్టితిని దుర్వృత్తులగు = దుష్టవ్యాపారములు గలవారగు మత్సుతులకున్ = నాకొడుకులకు మిత్తియగున్ = మృత్యువు గలుగును పోరన్ = కలహించుటచే వగలు = దుఃఖములు మిగులకయున్నే = అతిశయింపవా?

తా॥ నిరుపయోగములగు మాటలను చెప్పుచు, రాజ్యము నీయకపోయినవాఁడనై యుత్తముఁడగు ధర్మరాజునకు దుఃఖము గల్పించినవాఁడనైతిని పోకిరులగు నాకొడుకులకును చావు గలుగును కలహమునందే దుఃఖముపుట్టదా!

వ॥ నెవ్వగలు నివ్వటిల్లనీక నిలుపునట్టిది యెయ్యది దాని నెఱింగింపుమనిన విదురుం డిట్లనియె

తా॥ దుఃఖమును వృద్ధికానీయక నిలుపునది యెద్దియో దానిని దెలుపుమన విదురుం డిట్లులనియెను

గీ॥ నియతతపమును నింద్రియనిగ్రహంబు।
భూరివిద్యయు శాంతికిఁ గారణములు।
వాని యన్నింటికంటె మేలయిన శాంతి।
కారణము లోభముడుగుట కౌరవేంద్ర॥

వ॥ అని వెండియు

టీ॥ కౌరవేంద్ర = కౌరవప్రభుఁడా! నియతతపమును = నియతమగు తప

స్సను ఇంద్రియ నిగ్రహంబున్ = ఇంద్రియములం గెలుచుటయు ఘోరవిద్యయున్ = విశేషమగువిద్యయు శాంతికి=ఓర్పునకు కారణములు వానియన్నింటికంటెన్ = ఈచెప్పంబడినవానికంటె మేలైనశాంతికారణము = శాంతికిమేలైనకారణము లోభ మెడను గుట = ఆశవిడుచుట

తా। కౌరవోత్తమా! నియతముగఁ దపస్సుచేయుటయు, ఇంద్రియములను గెలుచుటయు, విశేషమగువిద్యయు, నోర్పునకుఁ గారణములు ఈచెప్పంబడినవాని కన్నింటికంటె నోర్పునకుం దగినకారణ మాశవిడుచుటయె అని మఱియును

క। జ్ఞాతులపోరితమను గో। వ్రాతమునాక్రమను విప్ర ♦ వర్గము చనువున్।
నాతులఁ గారింపమియును। ఖ్యాతిం జనవిచ్చునతని ♦ పెంపొప్పు నృపా॥

టీ। నృపా = రాజా! జ్ఞాతులపోరితమను = దాయాదులజగడమును గోవ్రాతము నాక్రమమున్ = పశువులు హద్దుమీఱివచ్చి మేయుటయు విప్రవర్గము చనువున్ = బ్రాహ్మణులు చొరవగాఁ జొరుటయు నాతులఁ గారింపమియును = స్త్రీలను వాదింపకుండుటయు ఖ్యాతిన్ = సంతోషముతో చనవిచ్చునతని పెంపు = సాగనిచ్చువానియొక్క గౌరవము ఒప్పున్ = ప్రకాశించును

తా॥ జ్ఞాతులకలహించుటయు, పశువులుపైఁబోని యితరపొలములమేయుటయు, బ్రాహ్మణులు చొరవగ వచ్చుటయును స్త్రీలను బాధింపకుండుటయు నోర్పుతో సహించుచున్నవాఁడు గౌరవమునకుఁ బాత్రమగును

క॥ అలమికొని యొండొరులప్రో। పులఁబ్రాపుల నెలమికలిమిఁ ♦ బొందిబహుజ్ఞా
తులు నెమ్మిఁ గూడఁ దామర। కొలనిక్రియన్ సిరికిఁబట్టు ♦ గుదురుజ్జ్వలులై॥

టీ। అలమికొని=క్రమ్ముకొని ఒండొరులప్రోపులన్ = ఒకరొకరిపోషించుటచేతను ప్రాపులన్ = ఒండొరుల తోడ్పాటుచేతను ఎలమికలిమిన్ = సంతోషముతో బహుజ్ఞాతులు = పెక్కండ్రు దాయాదులు నెమ్మిఁగూడన్ = సమ్మతితోఁ గలిసియుండినచో తామరకొలనిక్రియన్ = తామరతీగెలు గల మడుగువలె ఉజ్జ్వలులై = ప్రకాశించి సిరికిన్ = లక్ష్మికి పట్టుగుదురు = నెలవగుదురు

తా। కలిసియుండి యొకరొకరు పోషణముచేతను, ఒకరొకరికిఁ దోడ్పాటుగనుండుట చేతను సంతోషముతోఁగూడినవారై యనేకులగుజ్ఞాతులు తామరకొలనివలెఁ బ్రకాశించి లక్ష్మి కాశ్రయులగుదురు

చ॥ కరితురగాదిఘట్టనయుఁ ♦ గాలియు నొంపదె యొంటనున్నయు।
త్తరువు ననేకభూరుహవి ♦ తానము గుంపయియున్న బాధలం।
బొరయునె యన్నదమ్ములును ♦ బొందన నేరి కసాధ్యు లట్లుగా।
కెరవయినిల్చినం గెలని ♦ కెల్లిదమై పరిపోదు రెంతయున్॥

టీ॥ ఒంటనున్న యుత్తరువున్ = ఒంటిగనుండు వెట్టును కరితురగాదిఘట్టనయున్ = ఏనుఁగులు గుఱ్ఱములు మొదలగువానియొక్క దెబ్బలును గాలియున్ నొంపదె = బాధింపదె? అనేకభూరుహవితానము = పెక్కులగుచెట్లయొక్క గుంపు గుంపయియున్నన్ = మొ

× [illegible]

త్తమయియున్నచో బాధలంబొరయనె = బాధపడునా ? అన్నదమ్ములును పొందినన్ = ఒద్దికగానున్నచో ఏరికిన్ = ఎవ్వారికిని అసాధ్యులు అట్లుగాక ఎరవయినిల్చినన్ = ఒద్దిలేకయుండిరే. కెంనికిన్ = పొరుగువారికి ఎల్లిదమై=లోకువయై ఎంతయున్ = మిక్కిలి పరిభవమున=చిక్కువడుదురు

తా॥ ఒంటరిగానుండువృక్షమును గజములు నశ్వములు గాలి మొదలగువాని యుపద్రవము లొంజవికొనదా ! మొత్తముగానున్నవృక్షసమూహము చెరుటగలుగదు అన్నదమ్ములు గలిసియున్నచో నెవ్వారికిని లోబడరు వేఱయిరేని యితరులకు లోకువరై మిక్కిలి కీడునొందుదురు

వ॥ కావునఁ గౌరవులుం బాండవులు నొండొరులకుం బ్రాపై పోరుడిగిన నెదిరికి నజేయులగుదురు పరులయొత్తులేనిరాజ్యంబు భూజ్యమహిమంబరఁగు వనవాసంబునం గుందిన కౌంతేయులం దడయక తెచ్చి యుచితపదంబిచ్చి నియ్యుపుట నీకొడుకులకు నిలుపుగావించుట యనిచెప్పి మఱియునిట్లను. ప్రియవాదు లెందునుగల రప్రియంబులు గాకేమియని పథ్యంబుపలుకువారు లేరు జూదంబునప్ప డేఁడ్డపడె యప్రియం బగుటకు శంకింపక పథ్యంబుపలికితి నది నీకు రుచియింపక రోగికిం బథ్యాహారంబు తలకంటగించునట్లయ్యె నైన నిప్పుడుం జెప్పెదవినుము కాకంబులం గైకొని మయూరంబుల బరిహరించుచందంబున మార్జాలంబులఁ బాటించి సింహంబులయెడ ననాదరంబు సేయువిధంబున సుయోధనాదులంబట్టి యుధిష్ఠిరప్రముఖుల విడచితివి నేఁడుఁగార్యంబు ముట్టవచ్చినం దోఁకమిడుంగుఱుసోఁకినట్లు తల్లడంచెదవు కులంబునకై యొకనిఁదొఱుంగుటయ నీతియని పెద్దలు సెప్పుదురు దుర్ణయపరుండై సద్బుద్ధిసెప్ప వినండేని మనము దుర్యోధనుం దొఱంగిన నేమియగు నదియట్లుండె సంపద సహాయంబు నపేక్షించియుండు సహాయంబు సంపదనుద్దేశించి వర్తిల్లు నిట్లొకటొకటి పొత్తునంగాని సిద్ధింపవుగాన నీసంపద పాండవులకును వారిసహాయత్వంబు నీకునుం బ్రియంబొనరింప నొండొరులకలయుట మేలుగాక మనలావు వెలిసేయుట లెస్సయగునే కురువంశవిస్తారకులగు భీష్మ యుధిష్ఠిరులును నయవిక్రములగు కర్ణార్జునులును బ్రతాపధాములగు భీమదుర్యోధనులును శస్త్రాస్త్రపారగులగ మన్యు లక్ష్మణ ప్రభృతి కుమారులును శాపానుగ్రహసమర్థులగు ద్రోణ ద్రుపదాది పరమాప్తులును వారివారిబంధుమిత్రజనంబులును నొక్కమొత్తంబై నీపనుపు సేయుచు నయవిక్రమంబు లప్రతిహతంబులైనయవం బృథివిశాసింప భవదీయవిభవం బుజ్జ్వలంబై యొరుల కెడలేక చెల్లుచున్న నెంతయొప్పగునో యట్లువిచారింపుము పాండవులు ధీరమతులై వైరమెత్తక యూరకతొలంగియుండిరేనియుఁ గతిపయదినంబులలో జీకాకుపడి చెడంగాక గాంధారీనందనుచేత వసుంధరాపరిపాలనభారంబు నిర్వహింపంబడునే యనినవిని ధృతరాష్ట్రుండు విదురున కిట్లనియె.

టీ॥ కావునన్ కౌరవులును పాండవులును ఒండొరులకున్ = ఒకరొకరికి ప్రాపై = సహాయులై పొందిరేనిన్ = కలతమానినచో ఎదిరికిన్ = ఇతరులకు అజేయులగుదురు పరులయిత్తు లేని రాజ్యంబు = శత్రువులవలని బాధలేనిరాజ్యము పూజ్యమహిమన్ = మిక్కిలిపెంపుచే పరఁగున్ = ఒప్పును వనవాసంబునన్ = అడవియందుండినవారై కుందినకౌంతేయులన్ = నొచ్చినపాండవులను అడయక తెచ్చి = జాగులేక పిలచికొనివచ్చి ఉచితపదంబిచ్చి = తగినయధికారమిచ్చి నిలుపుట నీకొడుకులకున్ నిలుపుగావించుట = క్షేమముఁజేయుట అని చెప్పి మఱియు నిట్లనున్ ప్రియవాదులు = వినుటకింపుగా మాటలు చెప్పువారు ఎందఱుగలరు = అనేకులుగలరు అప్రియంబులుగా కేమియని = వినుటకింపులేకున్నను సరేయని పథ్యంబు = న్యాయమయినదానిని పలుకువారు లేరు జూదంబునప్పుడు ఏను = నేను అడ్డపడి అప్రియంబగుటకున్ = వినింపుగాకుండదని శంకింపక = సందేహింపక పథ్యంబు వలికితిన్ = న్యాయముచెప్పితిని అది నీకున్ రుచియింపక రోగికిన్ పథ్యాహారంబు = పథ్యముగు భోజనము తలకంటగించునట్లు = చేదరగానుండునట్లు అయ్యెన్ ఐనన్ ఇప్పుడును చెప్పెదను వినుము కాకంబులన్ = కాకులను కైకొని మయూరంబులన్ = నెమళ్లను పరిహరింపు గందంబునన్ = వదలిపెట్టునట్లు మార్జాలంబులన్ = పిల్లులను పాటించి = ఆదరించి సింహంబుల యెడన్ = సింగములవిషయమున అనాదరంబు = అలక్ష్యము చేయుటంబునన్ = చేయునట్లు సుయోధనాదులం బట్టి = సుయోధనుఁడు మొదలగువారిని జేరందిసి యుధిష్ఠిరప్రముఖులన్ = ధర్మరాజు మొదలగువారిని విడిచితివి నేఁడు కార్యంబు మట్టువచ్చినన్ = సమీపింపఁగా శోకమిగంబును స్రోఁకెట్లు = నిష్కారణముతాఁనట్లు తల్లడిల్లెదవు = శ్రీ మహిత దగుచున్నావు కులంబునకై = కులముయొక్క క్షేమమునకై ఒకనిన్ తొలంగుటయు = వదలుటయు నీతియని = న్యాయమని పెద్దలు సెప్పుదురు ధరయుమందైన్ = దాన్యంబ దోషంబులవాఁడై సద్బుద్ధిసెప్పినన్ = తెలివిగలవారు ఉప్పొంగి వినకుండిరేని = వినకుండిన మనము ఎవ్వనికైనన్ తొలంగన్ = వదలినచో ఏలయనిన్ = ఏమిష్టములు అమాటయటులు సంపద సహాయుల నాశమంచియుండెన్ = ఎలవారల పోయములు నొరుసుంగును సహాయంబుల = సహాయములుచియు సంపదనుద్ధరించి = సంపదనధిగమించి వర్తిల్లున్ ఇట్లు ఒకటొకటి పొత్తునంగాని = ఒకదానితోనొకటి ఒండవేనాలగని సిద్ధింపవు = కలుగవు కావునన్ నీ సంపద పాండవులకును వారి సహాయంబు = వారితోడ్పాటు నీకును ప్రియంబొనరింపన్ = ఇష్టముచేయుచుండఁగా ఒండొరులకులయిట = ఉభయులుం జేరుట మేలుగాన్ మనలావు = మనబలము వెలసేయుట = లోకమెచ్చికొనకవదలుట లెస్సయగునే = యుక్తమా? కురువంశోద్ధారకులగు = కురువంశమును గడతేర్చువారగు భీష్మయుధిష్ఠిరులును అవక్రమ్ములగు = లోపములేని పరాక్రమముంగల కర్ణార్జునులును ప్రతాపధాములగు = ప్రతాపమునకు నెలవులగు భీమదుర్యోధనులును శస్త్రాస్త్రపారగులగు = శస్త్రములయొక్కయు నస్త్రములయొక్కయుఁ దుదఁగాంచినవారగు అభిమన్యు లక్ష్మణకుమార ప్రభృతికుమారులును = అభిమన్యుఁడును లక్ష్మణకుమారుఁడును మొదలగు బాలురును శాపానుగ్రహసమర్థులగు = శపించుటకును గరుణించుటకును జాలినవారగు ద్రోణద్రుపదాది పరమాప్తులును = ద్రోణుఁడు ద్రుపదుఁడు మొదలగు మిక్కిలికావలసినవారును వారివారింపుమిత్ర జ

నంబులును ఒక్కమొగంబై = ఒకే యభిప్రాయముతో నీపనుపుసేయుచున్ = నీయాజ్ఞ
నునడుపుచు నయవిక్రమంబులు = నీతియును దర్పమును అక్రిలిహతంబులై = అడ్డులేనివై
నడువన్ పృథివిశాసింపన్ = రాజ్యమేలుచుండఁగా భవదీయవిభవంబు = నీభోగము
ఉజ్జ్వలంబై = ప్రకాశించినదియై ఇతరులకున్ = ఇతరులకు ఎడలేక = చోటియ్యక చె
ల్లుచున్నన్ = సాగుచున్నచో ఎంతయొప్పగునో = ఎంతయందమైయుండునో అట్లు
విచారింపుము = యోచింపుము పాండవులు ధీయుతులై = ధైర్యముగలవారై వైరమెత్త
క = విరోధముంబూనక ఊరకతొలంగియుండఁగ సేయున్ = తొలఁగియున్నను కతిపయది
నంబులలో చీకాకుగాని = కలఁతనొంది వేఱుగాఁ గాంధారీనందనుచేతన్ = దుర్యోధ
నునిచేత వసుంధరాభారవహనవారంబు = భూమి నేలునట్టి భారము నిర్వహింపఁ జాలునె
= సాగింపఁబడునా అనినను ధృతరాష్ట్రునకు విదురుఁడిట్లనియెన్

తా॥ కాఁబట్టి కౌరవులును పాండవులును పరస్పరము సహాయపడువారై సంహము
నీమాట విని యుక్తములకు లోఁబడక వాడుదురు [illegible] వులయుపద్రవములేని రాజ్యము సం
పూర్ణముగ నెంపుతో నొప్పును వనవాసముం జేసి దస్సియున్న పాండవులను వేగముగ పిలిపించి
వచ్చి తగినయధికారమిచ్చి యాదరింపుము అట్లు నీకొడుకులకు క్షేమము అనిపలికియు నిట్లని
యెను వినుటకింపగు మాటలాడువారలనేకులు గలరుగాని వినుటకింపుగాకున్నను మేలుగలుగఁజే
యువారు లోకమునందరుదు వాదమాడునాఁడు నేర్పుగలుగ పలుకువారు నిట్లు గాకున్నను భయపడ
కన్యాయమునుఁ బలికితిని ఆమాటలు నీకుసమ్మతిలేక రోసిన బద్ధునుగాఁజేట్టు నాహారమింపుగాక
తలచీదరయొత్తినట్లుగా నసహ్యములైతోఁచెను ఇంకను జెప్పెదవినుము! కాకులను ము
ద్దాడి నెమళ్లను విడనాడినట్లుగ విల్లునుగాక యంబివిని నిముల నగౌరవపఱచినట్లును దుర్యో
ధనుఁడు మొదలగువారలం జేరది ధర్మరాజు మొదలగు యోగ్యుల నుపేక్షించితివి ఇప్పుడు
కార్యము సమీపించినది కావున దానికాలినట్లుగా నారాటపడుచున్నావు కులమునకంత
మేలుకలుగువిషయమున నొక్కనివదలినను న్యాయమని పెద్దలుచెప్పుదురు అన్యాయమందే రు
చిగలవాఁడై మంచిబుద్ధిని వినకయుండునెడల మనము దుర్యోధనునివదలినను నష్టములేదు ఆ
మాట యటుండనిమ్ము! సంగడమువచ్చినయెడల మొక్క సహాయమును గోరుచుండును సంపద
నాశ్రయించి సహాయమును మెలంగును అట్లుగా నొకదానినొకటి యనుసరించియుండదగు
నవి కావున నీయైశ్వర్యమును పాండవులకును వారిబలము నీకును ననుకూలములై తోడ్పడఁగా
మీరుభయులుంగలియుట యనుకూలముగాక మిమ్ము నుపేక్షించివదలుట బాగుగాదు కు
రుకులమును గడతేర్చువారగు భీష్ముఁడును ధర్మరాజును, తొలంకులేని పరాక్రమముంగలవార
గు కర్ణార్జునులును ప్రతాపవంతులగు భీముఁడును దుర్యోధనుఁడును, ఖడ్గముల నుపయోగ
మంచును బాణప్రయోగమందును బూర్ణపాండిత్యముంగలవారగు నభిమన్యుఁడును లక్ష్మణకు
మారుఁడును మొదలగుబాలురును, శపించుటకును గరుణించుటకును జాలినవారగు ద్రోణా
చార్యద్రుపదరాజులును మొదలగునాప్తులును వారివారిచుట్టములును మిత్రులును మొదలగువా
రును నైకమత్యముగలిగి నీయాజ్ఞనడపుచు నీతియందును పరాక్రమమునను మాఱులేకయుండఁ
గా భూమినేలుచు నీవైభవము మిక్కిలిప్రకాశించినదై యితరులకెడమియ్యక నడుచుచున్నచో
నెంతరమ్యముగనుండునో యోచించిచూడుము పాండవులు సాహసించి కలహమునకుంబూ
నక యిపుడూరకతొలంగియుండినను గొన్నిదినములలోఁ గలఁతపుట్టునుగాని, దుర్యోధనుని
చే రాజ్యభారము ధరించి సాగింపఁబడునాయని విదురుండువలుకఁగా ధృతరాష్ట్రుండాతనికి
ట్లనియెను

గీ॥ నీవు చెప్పినమాటలు ♦ నిర్మలములు।
నిపుణసమ్మతములురాజ ♦ నీతిమార్గ।
బోధకంబులు నైనను ♦ పుత్రు విడవ।
నోప ధర్మోజయతి యని ♦ యుండువాఁడ॥

టీ॥ నీవు చెప్పినమాటలు నిర్మలములు=యోగ్యములు నిపుణసమ్మతములు=నేర్పరులు మెచ్చునవి రాజనీతిమార్గ బోధకములు=రాజనీతియొక్క పద్ధతినిబోధించునవి, ఐనను పుత్రుఁ=కొడుకును విడువనోపఁ=విడువనేరను ధర్మోజయతి=ధర్మము పెంపొందును అనియుండువాఁడను

తా॥ నీవు చెప్పినమాటలు నిర్దోషమైనవి నేర్పరులు మెచ్చునట్టివి రాజనీతియొక్క పద్ధతిని బోధించునవియు నగుచున్నవి కొడుకును విడువనేరను, ధర్మము పెంపొందును గాకయని యూరకుందును

వ॥ అనినవిని విదురుండిట్లనియె దేవా జ్ఞాతులు గుణహీనులైనను విడువందగదని సకలగుణసంపన్నులై భవత్ప్రసాదంబు కోరుచున్నకౌంతేయులం దిగవిడువం జనునే యేను నీకుహితంబుగోరుచున్నవాఁడ నని నిశ్చయించి నాబుద్ధివినుము వారి జీవనంబునకుఁ గొన్నియూరులంతెపల్లెలైనను దుర్యోధను నొడంబఱచి తెఱంగుపఱిచిన లెస్సయని మాచెద నతనివిడవవలయునని చెప్పితి నిపెనఁకువం బశ్చాత్తాపంబు వుట్టు దానికెనప్పుడు ప్రతికారంబులేదు కావున నెల్లభంగుల నియ్యకొని పాండవులతోడ సంధిసెయవలయు నట్లుంగాక

టీ॥ అని — విని విదురుండు ఇట్లనియెన్ దేవా=రాజా! జ్ఞాతులు=దాయాదులు గుణహీనులైనను=తెలివిలేనివారైనను విడువందగదనిన్=విడువఁగూడదని శాస్త్రములుచెప్పుచుండఁగా సకలగుణసంపన్నులై=అన్నిగుణములచేతను నొప్పినవారై భవత్ప్రసాదంబున్=నీదయను కోరుచున్న కౌంతేయులన్=కోరుచున్నపాండవులను దిగవిడువంజనునే=వదలిపెట్టవచ్చునా? ఏను=నీకున్ హితంబుగోరుచున్నవాఁడన్=మేలుగోరుచున్నవాఁడను అని నిశ్చయించి నాబుద్ధిన్=నాయోచనను వినుము వారిజీవనంబునకున్=పాండవులబ్రతుకుఁదెరువునకై కొన్నియూరులంతెపల్లెలైనను=చిన్నపల్లెలేనియు దుర్యోధనున్ ఒడంబఱచి=ఇష్టపఱచి తెఱంగుపఱిచినన్=అనుకూలింపఁజేసినచో లెస్సయని మాచెదన్=మేలనియెంచెదను అతనిన్=దుర్యోధనుని విడువవలయునని చెప్పితిన్=వదలుమని చెప్పుచున్నాఁడను ఈపెనకువన్=ఈకలహమున పశ్చాత్తాపంబు పుట్టున్=పిమ్మట దుఃఖింపవలసి యటుగా నేర్పడును అప్పుడు దానికిన్ ప్రతీకారంబు=శాంతి లేదు కావునన్ ఎల్లభంగులన్=అన్నివిధములచేతను ఇయ్యకొని=సమ్మతించి పాండవులతోడన్ సంధిసేయవలయున్ అట్లుంగాక

తా॥ అని ధృతరాష్ట్రుండు వలుకఁగా విదురుం డిట్లనియెను రాజోత్తమా! దాయాదులు మూఢులుగానున్నను వారిని విడువంగూడదని శాస్త్రములు వలుకుచుండఁగా సకలగుణములచేతనునొప్పిన పాండవులు నీదయ కెదురుచూచుచుండఁగా నట్టివారిని వదలుట తగునా

నేను నీమేలుకోరుచున్నవాఁడనని నామాటను వినుము! వారు ప్రముకుటకై కొన్నిచిన్నపల్లెలేని యీ నీకొడుకును సమ్మతిపఱచి యిప్పించిన మేలగును నీకొడుకును విడువుమని చెప్పితిఁగదా! కలహముచేఁ బిమ్మట దు ఖింపవలసివచ్చును అట్టితరుణమునం దానికి శాంతియగు మార్గము గలుగదు కావున నన్నివిధముల సమ్మతించి పాండవులతో సంధిచేయుట తగును అదిమాత్రము గాదు

క॥ తమలోని పాళ్ళకును సమ।రముచేసినఁగాని చావు • రాఁజనదె శరీ।
రము లాధివ్యాధిజరా। సమన్వితములగుటఁ జేటు • సహజంబరయన్॥

టీ॥ తమలోనిపాళ్లకున్ = తమరాజ్యమునందలి భాగములకు సమరము చేసినఁగాని = యుద్ధము చెసిననేతప్ప చావు రాఁజనదె = చావుగలుగదా! అరయన్ శరీరములు = దేహములు ఆధివ్యాధిజరాసమన్వితములగుటన్ = మనోవ్యాధి శరీరవ్యాధి ముసలితనమనువానితోఁ గూడినవిగావున చేటు=నాశము సహజంబు=స్వభావసిద్ధము

తా॥ అన్నదమ్ములభాగములకై యుద్ధముచేసి చచ్చిననేకాని చావు రాదనితలంప వలదు దేహములు మనోవ్యాధి శరీరవ్యాది ముసలితనము అనువానితోఁ గూడినవికావున నెట్లు చూచినను వానికి నాశముసిద్ధము

చ॥ గజతురగాదిసంపదలుఁ • గాంతలతోడి విహారలీలలుం।
బ్రజకనురాగమొందఁ బరి • పాలనచేయుక్రమంబుఁ బోరుల।
న్విజయముఁబొంది పేర్చుటయు • విస్ఫురితాభరణానులేపవ।
స్త్రజనిత వైభవంబుఁగల • రాజులుఁ బోయిరిగాక నిల్చిరే॥

టీ॥ గజతురగాదిసంపదలు = ఏనుఁగులు గుఱ్ఱములు మొదలగు భాగ్యములును కాంతలతోడి=స్త్రీలతోడ విహారలీలలున్ = సంచరించుటలును సుఖించుటలును ప్రజకనురాగమొందన్ = జనులకింపుగలుగునట్లు పరిపాలనచేయు క్రమంబున్ = ఏలునట్టిరీతియు పోరులన్విజయమున్ = యుద్ధములజయమును పొంది=వొంది పేర్చుటయున్ = అతిశయించుటయు విస్ఫురిత = ప్రకాశించునట్టి ఆభరణానులేపవస్త్రజనిత వైభవంబులును = సొమ్ములు పూఁతలువస్త్రములు మొదలగువానిచేఁ గలిగినసొంపులును కలరాజులున్ = కలిగియుండినరాజులుంగూడ పోయిరిగాక=నశించిరికాని నిల్చిరే=జీవించియుండఁగలిరా?

తా॥ ఏనుంగులు గుఱ్ఱములు మొదలగు నైశ్వర్యములును, స్త్రీలతోడ నింపగుచోట్లఁ దిరుగుటయు సుఖించుటయు, జనులకు సమ్మతమగునట్లు రాజ్యమేలుటయు యుద్ధమున జయమంది పెంపుగాంచుటయు, కాంతియుతములగు భూషణములును బూతలును వస్త్రములును మొదలగువానిచేనొప్పుటయుఁగల గొప్పగొప్ప రాజులుంగూడ నశించిపోక నిలువఁజాలరైరి సుమా!

క॥ కావునఁ జెవికింపేదగు। నీవాక్యము వినినఁ జాలు • నిహపరసౌఖ్య।
శ్రీవిభవములకుఁ గీర్తికిఁ। దావలమై వెలయు టింత • తథ్యముసుమ్మీ॥

టీ॥ కావునన్ చెవికిన్ = వినుటకు చేఁదగు = ఇంపుగాని ఈవాక్యమున్ = నామాటను వినినన్ చాలున్ ఇహపరసౌఖ్యశ్రీవిభవములకున్ = ఈలోకమందలి పరలోకమందలిసుఖసంపదలకు కీర్తికిన్ తావలమై=నెలవై వెలయుట=ఒప్పుట ఇంత తథ్యము =సత్యము సుమ్మీ!

తా॥ కాఁబట్టి వినుటకు నీకింపుగాకయున్న యీమాటను గమనించితివేని యీలోకమందలియుఁ బరలోకమందలియు సుఖసంపదలకు నివాసమై యెప్పటి సత్యముసుమా!

క॥ తగనీలోనూహింపుము । దిగవిడువకు ధర్మతనయు • దృఢమతివై పొం।
దగుచందము కొడుకులకుం । బ్రెగడలకుం జెప్పి తీర్పు • పెంపేర్పడఁగన్॥

టీ॥ తగన్ నీలోన్ ఊహింపుము=యోచింపుము ధర్మతనయున్ = ధర్మరాజును దిగవిడువకు = వదలకుము దృఢమతివై = మనస్సునిలిపి పొందగుచందము=అనుకూలమగు విధము కొడుకులకున్ ప్రెగడలకున్ = మంత్రులకును చెప్పి పెంపేర్పడఁగన్= గౌరవమధికమగునట్లు తీర్పు = చేయుము

తా॥ నీమనంబున లెస్సగ యోచింపుము ధర్మరాజును విడువకుము మనస్సున నిశ్చయముంగలిగి కొడుకులకును మంత్రులకును జెప్పి యొద్దికయగునట్లు చేయుము

ఆ॥ అనిన నాంబికేయుఁ • డనునీదుపలుకులఁ। గలఁకదేఱెబుద్ధి • తెలివినొందె।
నిట్లు సేయువాఁడ • నిదియ కర్జముధర్మ । మునుయశంబులాభ • మునుదలంప॥

టీ॥ అనినన్ ఆంబికేయుఁడు = ధృతరాష్ట్రుఁడు అనున్ = ఇట్లనియెను నీదుపలుకులన్ = నీమాటలచే కలఁకదేఱెన్ = తల్లడము డిగెను బుద్ధి తెలివినొందెన్ ఇట్లు సేయువాఁడన్ = ఇట్లే చేయుదును ఇదియ = ఇట్లు చేయుటయే తలంపన్ కర్జము = కార్యమును ధర్మమును యశంబున్ = కీర్తియు లాభమును

తా॥ అని విదురుండు వలుకఁగా ధృతరాష్ట్రుఁ డిట్లనియెను నీమాటలచే మనస్సునందలి తల్లడపాటు మానెను బుద్ధికిఁ దెలివిహెచ్చెను యోచింపఁగా నిట్లుచేయుటయే కార్యమును న్యాయమును గీర్తియును లాభమును నైయున్నది

చ॥ అనుడు ముదంబు నెమ్మియును • నాత్మఁ బెనంగొన నన్నతోడ ని।
ట్లను విదురుండు పెద్దవడి • కక్కట నీమది కార్యవృత్తి నూ।
ల్కొనియె సుయోధనుంగని య • కుంఠితనిశ్చయమై యతండు వ్రా।
లినదెస వ్రాలకుండిన బ • లే మముబోటులకుం బ్రియంబగున్॥

వ॥ అనిపలికి నిట్టూర్పునిగిడించి

టీ॥ అనుడున్ = అనఁగా ముదంబున్ = సంతోషమును నెమ్మియును = ప్రేమయు ఆత్మన్ = హృదయమున పెనంగొనన్ = మెండుకాఁగా అన్నతోడన్ విదురుండు ఇట్లనున్ = ఇట్లనియెను అక్కట = అయ్యయో పెద్దవడికిన్ = దీర్ఘకాలమునకు నీమది= నీమనస్సు కార్యవృత్తిన్ = చేయఁదగుపనియందు నూల్కొనియెన్ = పూనినదయ్యెను= సుయోధనుంగని = దుర్యోధనునింజూచి అకుంఠితనిశ్చయమై = చెడని నిశ్చయముంగలదియై అతండు వ్రాలినదెసన్ = వాఁడుపూనినదిక్కును=వ్రాలకుండినన్ = ఆశ్రయింపనియెడల బలే = యోగ్యము మముబోటులకున్ = మాబోటిబంధువులకు ప్రియంబగున్ = అనుకూలము

తా॥ అని ధృతరాష్ట్రుండు వలుకఁగా విదురుండు మిక్కిలిసంతోషమును స్నేహమును గలవాఁడై యాతనితో నిట్లులనియెను అక్కటా! ఇంతదీర్ఘమగు కాలమునకుఁ బి

మ్నట నీమనస్సు కార్యమునందుఁ బ్రవేశించినదియయ్యెను దుర్యోధనువింగాంచి మరల వాఁడు పోవు తప్పుమార్గములయందెల్ల వర్తింపకుండినప్పుడుగదా! మాకందఱకు సంతోషముగలుగును అని దీర్ఘశ్వాసమువిడిచి

క॥ దైవంబునేర్పుగా కిటుఁ।బోవఁగ నేనేర్తు నేరఁ • బొమ్మని పలుకం।
గావశమె నరున కెక్కుడు।దైవము పౌరుషముకంటె•ధరణీనాథా॥

వ॥ అనిన విదురునకు వైచిత్రవీర్యుం డిట్లనియె

టీ॥ ధరణీనాథా = రాజా! దైవంబునేర్పుఁగాక = దైవమె నేర్పువాఁడు ఇటుపోవఁగన్ = ఈవిధమునండేయ నేనేర్తున్ = నేను సమర్థుఁడను నేరన్ = శక్తిలేనివాఁడను పొమ్మ అనిపలుకంగాన్ నరునకున్ వశమె = సాధ్యమా? దైవము పౌరుషముకంటెన్ = పురుషప్రయత్నముకంటె ఎక్కుడు = అధికము

తా॥ ఓరాజా! దైవమునడుపునుగాక ఈమార్గమునవర్తింప నాకుసాధ్యము ఇదియసాధ్యము అనిపలుకుట మనుష్యునకసాధ్యమా! పురుషప్రయత్నమునకంటె దైవము దొడ్డదియగుమా! అనిపలుకఁగా విదురునకు ధృతరాష్ట్రుం డిట్లులనియెను

గీ॥ ధర్మపథమును నీతిత•త్త్వంబు తెరువు। నిర్మలములగుపలుకుల • నీవునాకుఁ।
దెలియఁజెప్పితి పరమార్థ•దృష్టి యెట్టి।వాక్యములఁగల్గుఁజెప్పుమ•వానినఘ॥

టీ॥ ధర్మపథమును = న్యాయమార్గమును నీతితత్త్వంబుతెరువున్ = రాజనీతియొక్కపద్ధతియు నిర్మలములగుపలుకులన్ = మంచిమాటలతో నీవు నాకున్ తెలియన్ చెప్పితి = చెప్పితివి అనఘ = పుణ్యుఁడ పరమార్థదృష్టి = మోక్షమార్గము తెలుఁగుట ఎట్టివాక్యములన్ = ఎటువంటిమాటలు వినుటచే కల్గున్ చెప్పుము

తా॥ ధర్మమను పురుషార్థముయొక్క స్వరూపమును రాజనీతియొక్క తెఱంగును నీవు నాకింపగుమాటలచే వినిపించితివి మోక్షమార్గము తెలుంగుట యెట్టిమాటలచేఁ గలుగునో వానిని వినిపింపుము పుణ్యాత్ముఁడ!

సనత్సుజాతుఁడు ధృతరాష్ట్రునకు నధ్యాత్మతత్త్వంబుచెప్పుట

వ॥ అనియడిగిన విదురుం డతనికిట్లనియె నాకుఁదోఁచినయన్నియు నానేర్చినట్లు నీకెఱింగించితి నత్యంతగుహ్యంబులగునర్థంబులు పురాణుండయ్యును గుమారుండగు సనత్సుజాతుండు తెలుపనోపుఁగాని యిటమీఁద నాకుఁ దెలియదనిన ధృతరాష్ట్రుం డమ్మునీంద్రుండు నాకెంతదవ్వు నీవ యవియును జెప్పుమనిన నేను శూద్రయోనిజాతుండ వేదాంతవేద్యంబులగునర్థంబులు నాకగోచరంబు లమ్మహాత్ముబుద్ధి నే నెఱుంగుదు దేవతలకుం దెలియనట్టివి యాతనికిం దెలియు నతండు దెలుపంజాలు ననిన ధృతరాష్ట్రుం డతికుతూహలుండై

టీ॥ అనియడిగినన్ విదురుఁడు అతనికిన్ ఇట్లనియెన్ నాకుఁదోఁచిన యన్నియున్ నాకుజ్ఞప్తియందున్నవిషయములన్నియు = నానేర్చినట్లు = శక్తికొలఁదిని నీకెఱుంగించితిన్ = నీకుం దెలిపితిని అత్యంతగుహ్యంబులగు = మిక్కిలి రహస్యములయిన అర్థంబులు = విషయము

లు పురాణుండయ్యును = దీర్ఘకాలమునుండియున్నవాఁడయ్యును కుమారుఁడగు = లేఁత ప్రాయమునందున్న సనత్సుజాతుండు = ఆ ముని తెంపహాపునుగాని ఇటువంటిదెక్ నాకున్ తెలియదనినన్ ధృతరాష్ట్రుండు అమ్మునీంద్రుండు నాకున్ ఎంతదవ్వు = ఎట్లులభించువాఁడు నీవ = నీవె అవియున్ = ఆవిషయములంగూడ చెప్పుమనినన్ నేను శూద్రయోనిజాతుండ = శూద్రస్త్రీయొక్కగర్భమునం బుట్టినవాఁడను వేదాంతవేద్యంబులగు నర్థలంబులు = వేదాంతమునం దెలియఁదగినవిషయములు నాకగోచరంబులు = నాకుఁదెలియరాకున్నవి అమ్మహాత్ముబుద్ధిన్ = ఆపూజ్యునియొక్క బుద్ధిని నేనెఱుంగుదున్ దేవతలకున్ = దేవతలకుఁగూడ తెలియనట్టివి = తెలియనివిషయములు అతనికిన్ తెలియున్ అతండు తెలపంజాలున్ అనినన్ దృతరాష్ట్రుండు అతికుతూహలుండై = మిక్కిలి యిష్టముంగలవాఁడై

తా॥ అని ధృతరాష్ట్రుండడుగఁగా విదురుండిట్లులనియెను నాబుద్ధికిందోఁచిన విషయములెల్ల నాశక్తివంచనలేక నీకుందెలిపితిని మిక్కిలి రహస్యములగు విషయములు దీర్ఘకాలమునుండియున్నవాఁడయ్యును బసివాఁడగు సనత్సుజాతుండను ముని తెలుపఁగలవాఁడుగాక యింతకుమించి నాకెద్దియుందెలియదనఁగా దృతరాష్ట్రుం డామునీశ్వరుఁడు నాకు లభించువాఁడేగునా! అదియసాధ్యమని తలంచెదను ఆవిషయములు నీవే తెలియఁజెప్పుము, అనఁగా నేనుశూద్రస్త్రీయొక్క గర్భమునంబుట్టినవాఁడను వేదాంతమునందలి యెఱుంగఁదగినవిషయములు నాకుందెలియరావు ఆమహాత్మునియొక్కబుద్ధిని నేనెఱింగియున్నాను దేవతలకుం దెలియనివిషయములుంగూడ నతనికిఁ దెలియును అతఁడు నీకుందెలుపుటకును జాలినవాఁడు" అని విదురుండువలుకఁగా ధృతరాష్ట్రుండు మిక్కిలి యాశగలవాఁడై

ఆ॥ మనకునిప్పు డతనిఁ • గను తెఱఁ గెయ్యది।
యగుటయును నెఱుంగ • ననిన విదురుఁ।
డధికభక్తిఁ దలఁచె • నాత్మలో నాశ్రిత।
వత్సలత్వనిధి స • నత్సుజాతు॥

టీ॥ మనకున్ ఇప్పుడు అతనిన్ కనుతెఱంగు = చూచువిధము ఎయ్యదియగటయును = ఏదియగుటయు ఎఱుంగననినన్ = ఎఱుఁగననఁగా విదురుండు ఆశ్రితవత్సలత్వనిధిన్ = ఆశ్రితులయందు దయగలిగియుండుటలోఁ బ్రసిద్ధుని సనత్సుజాతున్ = అనుమునిని ఆత్మలోనన్ అధికభక్తిన్ = మిక్కిలిభక్తితో తలఁచెన్

తా॥ ఆసనత్సుజాతుఁడను మహామునిని గనునట్టిభాగ్యము మనకెట్లుగలుగునో యది తెలియవలయును అనిపలుకఁగా విదురుండు (ఆశ్రయించినవారియందు మిక్కిలి దయగలవాఁడగు) సనత్సుజాతుఁడను మునీంద్రుని మిక్కిలిభక్తితో మనంబునఁ దలఁచెను

వ॥ ఇట్లు దలంచుటయు దివ్యజ్ఞానమాననీయుండగు నమ్మునివరేణ్యుండాక్షణంబ పొడసూపిన విదురుండతనివచ్చుటయుగ్గడించుచు వినయంబున నతనినెదుర్కొని నమస్కారంబులాచరించి యున్నతాసనంబిడి యర్ఘ్యపాద్యంబులిచ్చి ససంభ్రమంబుగాఁ బ్రత్యుత్థానంబును బ్రణామంబులునుంజేసి ధృతరాష్ట్రునతనికింజూపి విదురుం డిట్లనియె.

[illegible]

టీ॥ ఇట్లు తలంచుచుండఁగ = తలంపఁగా దివ్యజ్ఞాన మాననీయుండగు = దేవతల సంబంధమగు తెలుసుకొనఁగలుగుటచే యోగ్యుఁడగు అమ్మునివరేణ్యుండు = ఆముని శ్రేష్ఠుండు అత్తరిఁబ = అప్పుడే పొడసూపినన్ = కనంబడఁగా విదురుండు ఆతనివచ్చుట = ఆమునివచ్చుచున్నాఁడనుట ఉగ్గడించుచున్ = చెప్పుచు వినయంబునన్ = అణఁకువతో ఆతనిన్ ఎదుర్కొని = ఎదురుగాఁబోయి దండనమస్కారంబు లాచరించి = సాగిలపడి మ్రొక్కి ఉన్నతాసనంబిడి = ఎత్తగుపీఠమునొసంగి అర్ఘ్యపాద్యంబులిచ్చి = చేతులకుం గాళ్ళకునీళ్ళిచ్చి ససంభ్రమంబుగాన్ = తొట్రుపాటుతోడ ప్రత్యుత్థానంబును = ఎదురేగుటయు ప్రణామంబులునున్ = మ్రొక్కుటలును చేసి ధృతరాష్ట్రున్ అతనికిన్ చూపి విదురుండు ఇట్లనియెను

తా॥ మీఁదఁజెప్పంబడినట్లు విదురుండు మనస్సునఁ దలంపఁగా దేవతలకుఁగలయట్టి యోచనచే నధికుండయి పూజ్యుండయిన యమ్మునీశ్వరుం డప్పుడే కానరాఁగా విదురుండు మునీంద్రుండువచ్చుటను గ్రుడ్డిజనకుఁ దెలియఁజెప్పుచు నణఁకువతో నెదురుసని సాగిలపడిమ్రొక్కి యెత్తగుపీఠము వర్చి చేతు కాళ్ళు కడుగనిచ్చి భయభక్తులతో నెదురుచని మ్రొక్కి యంధుండై కలనేరకున్న ధృతరాష్ట్రు నమ్మునికిం గానుపించి యిట్లనియెను

క॥ దేవా దేవరకృప నీ। భూవల్లభుఁ డమలతత్త్వ బోధకమై సౌ।
ఖ్యావహమగువాక్యచయముఁ। దావినఁగోరుటయు మిమ్ముఁదలఁచితిభక్తిన్॥

టీ॥ దేవా = స్వామీ! దేవరకృపన్ = దయచే ఈభూవల్లభుఁడు = ఈరాజు అమలతత్త్వబోధకమై = నిర్మలమగు నధ్యాత్మవిషయమును దెలుపునదియై సౌఖ్యావహమగు = సుఖమునిచ్చునదియగు వాక్యచయమున్ = వాక్యములసమూహమును తాన్ వినన్ కోరుటయున్ = కోరఁగా మిమ్మున్ భక్తిన్ తలఁచితిన్

తా॥ ఓస్వామీ! మీయొక్కదయచే నీరాజు నిర్మలమగు నధ్యాత్మవిషయముం దెలుపునవియై సౌఖ్యమిచ్చునట్టి వాక్యములు వినంగోరినవాఁడు కాఁగా భక్తితోడ మిమ్ముందలఁచితి

వ॥ మీయుపాయత్వారితంబున విజయంబుచేసితిరి గుణసమాశ్రితులగువారెద్దాన సుఖదుఃఖంబులుప్రియాప్రియద్వేషంబులు లాభాలాభంబులు నాదిగాఁగలద్వంద్వంబులంబడకబ్రదుకుదు రట్టిపరమార్థోపదేశంబున నితనిం గృతార్థునింగావించి రక్షింపవలయునని ప్రార్థించినం బార్థివుండును వదనురూపంబులగునాలాపంబుల నారాధించినం బ్రసన్నుండై సనత్సుజాతుం డధ్యాత్మవిషయంబులగు వివిధవాక్యంబుల సోపానక్రమంబున నంతకంతకు సూక్ష్మంబులగునర్థంబులు సమర్థించుచు నందుఁ బ్రజ్ఞాచక్షుం డెయ్యది యేర్పడనడిగె నదివివరించుచు హృదయపుష్కరకలితంబగుపరతత్త్వంబు ప్రతిపాదించునట్టిగూఢోక్తులు ననుగ్రహించుచుండె నెట్టకేలకుఁ బ్రభాతంబగుటయు ధృతరాష్ట్రవిదురుల నామంత్రణంబుచేసి యద్దేవముని యంతర్ధానంబుచేసె నట్టిసమయంబున

టీ॥ మీరును కారుణ్యాతిశయంబునన్ = మిక్కిలిదయచే విజయంబుచేసితిరి= దయచేసితిరి గురుసమాశ్రితులగువారు=గురువులనాశ్రయించినవారు ఎద్దానన్=దేనిచేత సుఖదుఃఖంబులు ప్రియద్వేషంబులు=మైత్రియువిరోధమును లాభాలాభంబులున్ ఆదిగాఁగల=మొదలైన ద్వంద్వంబులంబడక=జంటలందగుఱకొనక ప్రముకుదురు అట్టి పరమార్థోపదేశంబునన్=అధ్యాత్మవిషయముపదేశించుటచె ఇతనికి కృతార్థునింగావించి=ధన్యుంజేసి రక్షింపవలయునని ప్రార్థించినన్ పార్థివుండును = రాజుంగూడ తదనురూపంబులగు = విదురునిమాటలనుంబోలిన ఆలాపంబులన్ = మాటలచే ఆరాధించినన్ = సేవింపఁగా ప్రసన్నుండయి= కరుణించి సనత్సుజాతుంగు = అనునాముని అధ్యాత్మవిషయంబులగు = బ్రహ్మమునుగూర్చిన వివిధవాక్యంబులన్ = నానావిధవాక్యములచే సోపానక్రమంబునన్ = సోపానములొకటిపైనొకటియున్నట్లు అంతకంతకు సూక్ష్మంబులగు నర్థంబులు = ఒకదానికంటె సూక్ష్మమగు మఱియొక విషయమును సమర్థించుచున్ = తేటపఱచుచు అందున్ = వానిలోనను ప్రజ్ఞావత్సుండు = బుద్ధియేకన్నుగాఁగలవాఁడు ఎయ్యది = ఏవిషయము ఏప్పడనడిగెన్ = తేటగనడిగెనో అది వివరించుచున్ = తెలుపుచు హృదయపుష్కరకలితంబగు = హృదయకమలమందున్న పరతత్త్వంబున్ = పరబ్రహ్మమును ప్రతిపాదించునట్టి = బోధించునట్టి గూఢోక్తులున్ = రహస్యవాక్యములును అనుగ్రహించుచుండెన్ = తెలుపుచుండెను ఎట్టకేలకున్ = కడకు ప్రభాతంబగుటయున్ = తెల్లవాఱఁగా ధృతరాష్ట్రవిదురులన్ ఆమంత్రణంబుచేసి = వీడ్కొని అద్దేవముని=ఆదేవఋషి అంతర్థానంబుచేసెన్=మఱుంగైపోయెను అట్టిసమయంబునన్

తా॥ మీరును దయయొక్క పెంపుచే నిందులకు వేంచేసితిరి గురువులనాశ్రయించినవారేసాధనముచే సుఖదుఃఖములును, మైత్రియు ద్వేషమును లాభనష్టములును మొదలగు జంటలందగులువడకజీవింతురో యట్టి సర్వోత్కృష్టమగువిషయముం దెలుపుటచే నీరాజును ధన్యునింజేయవలయునని వేఁడుకొనఁగా ధృతరాష్ట్రుండును విదురుని మాటలుచొప్పననే కొన్నివాక్యములచే మునివరుం గొనియాడఁగా నాతండనుగ్రహించి యధ్యాత్మవిషయముం బోధించు పెక్కువాక్యము లొకటిపైనొకటిగా సోపానములున్నతెఱంగున సూక్ష్మతచే నొకదానికంటె మించినదిగా మఱియొకటియుండునట్లు దెలియంబలుకుచుండ నందును బుద్ధియేకన్నులుగాఁ గలవాఁడగు ధృతరాష్ట్రుండేయేవిషయము నడిగెనో యదియంతయుఁ దెలియంబలుకుచు హృదయకమలమందున్న పరబ్రహ్మమును బోధించునట్టి రహస్యవాక్యములును దెలుపుచుండె నిట్లుండగా వేకువజామయ్యెను అంతట నాదేవముని ధృతరాష్ట్రవిదురులవద్దలి కన్నులకుందెలియరాక మఱుంగువడిపోయెను ఆసమయమున

గీ॥ తనకులంబునఁ బుట్టిన • ధార్తరాష్ట్రు
లన్నదమ్ములతో విగ్ర • హంబుఁగొనుట
కుమ్మలించి వివర్ణత • నొందినట్లు
గంది చొంతయుఁ జెలువేదెఁ • జందురుండు॥

టీ॥ తనకులంబునన్ = తనవంశమునందు పుట్టినధార్తరాష్ట్రులు = పుట్టినట్టిధృతరాష్ట్రపుత్రులు. అన్నదమ్ములతోడన్. విగ్రహంబుగొనుటకున్ = విరోధముంబూనుటకు ఉ

మ్లానించి = దుఃఖించి వివర్ణతనొందినట్లు = కాంతిహీనతనుబొందినట్లు చంద్రుఁడు. కుంది = వాడి ఎంతయుఁజెలువేదెన్ = మిక్కిలిసొంపుచెడినవాఁ డయ్యెను,

తా॥ తనకులమునంబుట్టినవారగు ధృతరాష్ట్రపుత్రులు దమయన్నదమ్ములగు పాండవులతోడ విరోధమూనినందులకు దుఃఖించి కాంతినిబాసినాఁడేమోయనునట్లుగాఁ జంద్రుఁడు వాని సొంపుచెడినవాఁ డయ్యెను

క॥ కుముదములు తారునొక్కటఁ। బ్రమదంబుననుండివాని ♦ పదవిదొలఁగినన్।
దమకున్నిలువఁగఁదగదను। క్రమమునఁ జనునట్లు తార ♦ కంబులువిరిసెన్॥

టీ॥ కుముదములున్ = తెల్లకలువలును తారున్ = తామును ఒక్కటన్ = ఒకటిగా ప్రమదంబుననుండి = సంతోషముతోనుండి వానిపదవి = ఆకలువలదరి తొలఁగినన్ = పోఁగా తమకున్ = తమకుఁగూడ నిలువఁగఁదగదను క్రమమునన్ = ఉండఁగూడదని తలంచి చనునట్లు=పోవునట్లు తారకంబులు = నక్షత్రములు విరిసెన్=తొలఁగెను

తా॥ తెల్లకలువలును దామునుగూడ నొకప్పుడే సంతోషముతోఁ బ్రకాశించుచుండఁగా నిపుడు వానియధికారముతొలఁగెను గావునఁ దాము నిపుడు నిలువఁగూడదని తలంచిపోవుచున్నవేమో యనునట్లు నక్షత్రములు ప్రకాశహీనములై తొలంగెను

ఉ॥ ఎత్తినవేడ్కఁ గంధరము ♦ లెత్తి మొగంబులుసాచి చూపులుం।
జిత్తములున్నిగిడ్చి తమ ♦ చెందెడునిక్కలు రోసి యింపుదా।
ళ్కొత్తఁగ నొక్కచో నొకటి ♦ నొక్కటిగాంచి యెలర్చుచెయ్వులం।
జిత్తజుకేళిఁదేలె విల ♦ సిల్లుచు జక్కవదోయి వేకువన్॥

టీ॥ జక్కవదోయి = చక్రవాకపక్షులజంట వేకువన్ = తెల్లవాఱుజామున ఎత్తినవేడ్కన్ = అతిశయించినయిష్టముతో కంధరములెత్తి = మెడలెత్తి మొగంబులుసాచి= ముఖములుచాచి చూపుల్ = చూపులును చిత్తములున్ = మనస్సులును నిగిడ్చి = వ్యాపింపఁజేసి తమచెందెడునిక్కలు = తాముపొందునట్టిచోట్లు రోసి = వెదకి ఇంపు = ఇష్టము తళ్కొత్తగన్ = ప్రకాశింపఁగా ఒక్కచోన్ ఒకటిన్ ఒక్కటి కాంచి ఎలర్చుచెయ్వులన్ = వృద్ధియగుచున్న క్రియలచే విలసిల్లుచున్=ఒప్పుచు చిత్తజుకేళిన్=మన్మథక్రీడయందు తేలెన్ = మిక్కిలివర్తించెను

తా॥ చక్రవాకములజంట రాత్రియంతయు వెన్నెలకోర్వక యెడబాసినదికావున నావేకువజామున నతిశయించిన యాసక్తితో మెడలెత్తిగొని ముఖములుచాచి చూపులను మనస్సును వ్యాపింపఁజేసి తాముచేరునట్టినెలవులను వెదకివెదకి యిష్టములు తేటపడుచుండఁగా నొకదానినొకటిగాంచి మిక్కిలియగు చేష్టలచేనొప్పుచు మన్మథక్రీడలందేలెను

మ॥ మునుసౌరభ్యము నివ్వటిల్లఁగ మనో ♦ మోదంబునం జేటులె।
ల్లను నోలి న్విడలంగ రేకులు సము ♦ ల్లాసంబునన్ బింకమె।
క్క నయంబెక్కుచుఁ గ్రందుపొందెడలి వీఁ ♦ కన్ కేసరంబు ల్గడ।
ల్కొనఁ దోడ్తో మధువుబ్బఁ బేరెలమిఁ బొ ♦ ల్పొంబొందె నంభోజముల్॥

టీ॥ మును = ముందు సౌరభ్యము=పరిమళము. నివ్వటిల్లఁగన్ = వ్యాపింపఁగా

తేఁటులెల్లన్ = తుమ్మెదలన్నియు మనోమోదంబునన్ = సంతోషముతో ఓలిన్ = వరుసగా వెడలంగన్ రేకులు సముల్లాసంబునన్ = మిక్కిలిసంతోషముతో బింకమెక్కన్ = బటువగుచుండఁగా కేసరంబుల్ = పుష్పమందున్న దారములంబోలు పోఁచలు నయం బెక్కుచున్ = కాంతిగలిగి క్రందుపొందెడలి = తుమ్మెదలరొదనుబాసి వీఁకన్ = పెంపున కడల్కొనన్ = అతిశయింపఁగా తోడ్తోన్ = వెంటనే మధువు = తేనె ఉబ్బన్ = పొంగఁగా పేరెలమిన్ = మిక్కిలిసంతోషముతో అంభోజముల్ = కమలములు పొల్పుంబొందెన్ = సొంపుసంపాదించికొన్నవయ్యెను

తా॥ మంచుపరిమళమువ్యాపింపఁగా వెంటనే తుమ్మెదలు బారులువడి వెలువడుచుండఁగా రేకులు విచ్చినవియైబటువగుచుండఁగాఁ గాంతిదేనొప్పసంబైయెయందలినూలు ప్రోగులంబోలు కింజల్కములు తుమ్మెదలరాయిడినుండి తొలఁగినవియై బిరుసై పెంపునొందఁగా నటుపై నందలిపూవుందేనె పొంగుచురాఁగా నిట్లు కమలములు మిక్కిలి సంతోషముచేనొప్పి సొంపునొందెను

చ॥ వెడవెడనిద్రఁబొంది కను • విచ్చిన పాంధులమీఁద దాడివోఁ।
దడఁబడ నొండొరుంబిలుచు • దర్పకుపంపుబలంబులోని యు।
ల్కడుకరణిం జెలంగె శుక • కోకిలభృంగతతు ల్వనంబుల।
దెడనెడఁబల్కఁ గూయ సొగ • యింపఁగ మ్రోయఁగఁ దద్విరావముల్॥

టీ॥ శుకకోకిలభృంగతతుల్ = చిలుకలయొక్కయు కోయిలలయొక్కయు తుమ్మెదలయొక్కయు సమూహములు వనంబులందున్ = ఉద్యానవనప్రాంతములయందు ఎడనెడన్ = అందందు పల్కన్ కూయన్ సొగయింపఁగ మ్రోయఁగన్ = పరవశము పుట్టునట్లు ధ్వనింపఁగా తద్విరావముల్ = ఆధ్వనులు వెడవెడనిద్రఁబొంది = వచ్చియు రాని నిద్రయు జెంది కనువిచ్చిన పాంధులమీఁదన్ = కన్నులుదెఱచిన విరహిజనులపై దాడివోన్ = యుద్ధయాత్ర చేయుటకు తడఁబడన్ = తొట్రుపడుచు ఒండొరుం బిలుచు = ఒకరొకరినిబిలచికొనుచున్న దర్పకుపంపు బలంబులోని = మన్మథునిచేఁబంపఁబడిన సేనయందలి ఉల్కడుకరణిన్ = ధ్వనివలె చెలంగెన్ = ఒప్పెను

తా॥ ఆయుదయవేళయందుఁ బ్రాంతములవనములలో నందందుఁ జిలుకలు పలుకుటయుఁ గోకిలలుగూయుటయుఁ దుమ్మెదలుపరవశమగునట్లు రొదసేయుటయు ననువీనివలని ధ్వనులు పట్టియుంబట్టని నిద్దురనుజెంది కన్నులుదెఱచినట్టి (విరహముచేఁగుందుచున్న) స్త్రీపురుషులమీఁదికి యుద్ధయాత్రకై మన్మథునిచే నంపఁబడినసేనలు తొట్రువడుచు నొకరినొకరు పిలుచుకొనుటవలనఁ గలిగినధ్వనివలె నొప్పుచెలంగెను

సీ॥ పద్మరాగంబులు • పచరించు నరుణోద యంబుకాంతికిఁ జెలు • వంబుమిగులఁ।
బరువంబుదప్పిన • విరులరాల్చుచుఁదరు చయముచుక్కలులేని • చదలఁ జెనయ।
నరవిరి నెత్తావి • యడరించునున్నిద్ర విటవిటీ సౌరభ • వితతి వొదల।
నలఁతఁ జీరిన యెఱ • కలునెరిదీర్చు జక్కవలు చెందొవలకే • కట యొనర్పఁ।

ఆ॥ దెల్లవారుచున్న • దివియలల్లాడ్చుచు। సోర్ణగండ్లయందుఁ • జొచ్చిసుడిసి।
తిరిగివేగుఁబోక • తెమ్మెర లెలదీఁగ।కొనలు వంకనొత్తు • ననలఁ ద్రోచు॥

టీ॥ తెమ్మెరలు = చల్లనివాయువులు అరుణోదయంబుకాంతికిన్ = అరుణోదయము యొక్క కాంతికి చెలువంబు = అందము మిగులన్ = అతిశయించునట్లు పద్మరాగంబులు= కమలముల యెఱ్ఱనిరంగులు పచరించున్ = వెలిపుచ్చును పసువంబుదప్పిన = ప్రాయముచెడినట్టి విరులన్ =పుష్పములను తరుచయము=వృక్షములసమూహము చుక్కలులేని=నక్షత్రములులేనియట్టి చదలన్ = ఆకసమున చేరయన్ = అంటుచుండఁగా రాల్చును అరవిరిసెత్తావిన్ = సగముపూచిన పుష్పములవాసనను ఉన్నిద్ర = మేలుకొనువగల విటుఁటీసాంభవితతి = విటులయొక్కయు విటకత్తెలయొక్కయుఁ బరిమళపరంపర పొదలన్ = వృద్ధిపొందునట్లు అడరించున్ = వ్యాపింపఁజేయును అలంతన్ = అలుక చే చీరినయొటికలు = విచ్చిపోవుచున్న తెక్కలు జక్కవలు = చక్రవాకములు చెందొవంకున్ = ఎఱ్ఱకలువలకు పోటుమొనర్పన్ = ఆశించుచుండఁగా సెటఁదీర్చున్ = చక్కగసవరించును తెల్లవాఱుచున్న = తెల్లనగుచున్న దివియలు = దీపములను ఆల్లాడ్చుచున్ = కదలించుచు సౌధగంధ్లయందుఁజొచ్చి=గవాక్షములయందుదూరి సుడిసి = సుడివడి వేగుఁజోకన్ = తెల్లవాఱువేళ ఎలదీఁగెకొనలువంకనొత్తి = లేఁతతీఁగలయొక్క కొనలయందలి వంకలుపొపును నన లన్ = చిగుళ్ళను ప్రోచున్ = పెంచును

తా॥ చల్లనిదక్షిణవాయువులు తెల్లవారువేళయందు, అరుణోదయకాంతికి సొంపుహెచ్చునట్లుగాఁ బద్మములలోని యెఱ్ఱనికాంతిని వ్యాపింపఁజేయును వృక్షములు నక్షత్రములులేనియాకాశముం బోలుచుండఁగాఁ బక్వమైనదశనుమీఱిన పుష్పములను రాల్చను మేలుకొనుచున్న విటులయొక్కయు విటకత్తెలయొక్కయుఁ బరిమళసమూహము పెనుపొందునట్లు సగముపికసించిన పుష్పములయొక్కతావిని ప్రసరింపఁజేయును చక్రవాకము తెఱ్ఱకలువలకాశించుచుండఁగా నలయికచేఁ జెదరినట్టి వానితెక్కలు సరిగానదువ్వును కాంతిహీనమై తెల్లనగుచున్న దీపములను వడఁకించుచు గవాక్షములయందుఁ బ్రవేశించి సుడితిరిగి లేఁతతీఁగలయొక్క కొనలయందున్నవంకలను సవరించుచుఁ జిగుళ్ళను బెనుచుచుండెను

ఆ॥ అంత నుదయ శైల ♦ మనునశోకద్రుమ।
సమితియందుఁ గాంతి ♦ చారుభంగి।
నెఱయవిఱిసి తొలుత ♦ నెగసిన యుజ్జ్వల।
స్తబకమనఁగఁ బద్మ♦సఖుఁడు వొడిచె॥

టీ॥ అంతన్ = పిమ్మట ఉదయశైలము = ఉదయపర్వతమనెడు అశోకద్రుమసమితియందున్ = అశోకవృక్షములయొక్క సమూహమున కాంతి చారుభంగిన్ = అందముగా నెఱయన్ = వ్యాపించునట్లు తొలుతన్ విరిసి = వెలువడి ఎగసిన యుజ్జ్వలస్తబకమనఁగన్= లేచినట్టి యందమగుచెండనునట్లు పద్మ ఖుఁడు= సూర్యుఁడు పొడిచెన్= ఉదయించెను

తా॥ అటుపై నుదయపర్వతమను నశోకవృక్షములసమూహమున మొందుగఁ గాంతి వ్యాపించునట్లుగా నెగసినపుష్పగుత్తియో యనునట్లు సూర్యుం డుదయించెను

సీ॥ ఉర్వీధరంబుల ♦ నొప్పెడుజేవురు చరులకాంతికినుసు ♦ మెఱుఁగుపెట్టి।
ధరణిజగుల్మల ♦ తానితానము పల్లవముల కట్టెఱ్ఱకు♦ వన్నెయొసఁగి।

[illegible]

యరుణాంబుజంబుల • యంతర్దళంబుల తళతళలకు జిగి•దళము కొల్పి।
చక్రవాకద్వయ • సంతతినెఱకల కొమరారు కెంజాయ• క్రొత్తఁజేసి।
ఆ॥ తనదుబాలబింబ • మనుపమేయప్రభా।పటలజటిలగగన•భాగమగుచు।
నుల్లసిల్లి జగము • లెల్లనువిలసిల్లఁ।బూర్వశిఖరిమీఁదఁ • బొడిచెనినుఁడు॥

టీ॥ తనదుబాలబింబము = తనయొక్క లేఁతరూపు ఉర్వీధరంబులనాప్పెడు = కొండల యందుఁగల జేవురు చరులకాంతికిన్ = ఎఱ్ఱని చరియలరంగుకు నునుమెఱుఁగున్ = ఇంపగు కాంతిని పెట్టి = కలిగించి దరశిజగుల్మలతావితానము పల్లవములు=వృక్షములయొక్కయుఁ బొదలయొక్కయుఁ దీఁగలయొక్కయు చిగుళ్ల కన్బెట్టికన్ = మిక్కిలియెఱ్ఱదనమునకు వన్నెయొసఁగి = వర్ణమునుగలిగించి అరుణాంబుజంబుల = ఎఱ్ఱతామరలయొక్క అంతర్దళంబుల=లోపిరేకుల తళతళలకున్=కాంతులకు జిగి=వన్నె దళముకొల్పి=మెండుచేసి చక్రవాకద్వయసంతతి=చక్రవాకములజంటలయొక్క ఎఱకలకొమరారు కెంజాయ = తెక్కలయందొప్పెడు నెఱ్ఱకాంతిని క్రొత్తఁజేసి=క్రొత్తదిగానొనర్చి అనుపమేయ=పోల్పఁగూడని ప్రభాపటల=కాంతిసమూహముచే జటిల=దట్టమైన గగనభాగమగుచున్ = ఆకాశమునుగలదియై ఉల్లసిల్లి=ప్రకాశించి జగములెల్లను=లోకములన్నియు విలసిల్లన్=వెలుఁగఁగా ఇనుఁడు = సూర్యుఁడు పూర్వశిఖరిమీఁదన్ = తూర్పుకొండపై పొడిచెన్ = ఉదయించెను

తా॥ లేఁతదియగు తనబింబము పర్వతములయందలి కావిరంగుగల చరియలకు మెండగుకాంతినిగలిగించి, వృక్షములు పొదలు తీఁగెలు మొదలగువానిచిగుళ్లమిక్కిలియెఱ్ఱకాంతికి నధికమగువన్నెనుగలిగించి, ఎఱ్ఱదామరల గర్భములయందలి చిన్నరేకుల గ్గునకుఁగాంతిని మెండుచేసి, జక్కవపక్షిదంపతులయొక్క రెక్కలయందొప్పారు నెఱుపురంగును క్రొత్తదిగా నొనర్చి సాటిలేనిదియగు కాంతిసమూహముచె మెండుకొనియున్న యాకాశమునుగలిగినదియగుచుఁ బ్రకాశించి, లోకములన్నియు వెలుంగఁగా సూర్యుండు తూర్పుకొండపై నుదయించెను

వ॥ ఇట్లు సూర్యోదయంబగుటయు ధృతరాష్ట్రుండు తత్కాలోచితాచారంబులు నిర్వర్తించి తగుతెఱంగున నలంకృతుండై యాస్థానమంటపంబునకువచ్చినఁ గుంభసభవకృపకృతవర్మాశ్వత్థామ కర్ణాదులగు దొరలును భీష్మవిదుర బాహ్లీకసోమదత్త భూరిశ్రవః ప్రభృతులగుబంధువులును దుర్యోధన దుశ్శాసన ప్రముఖులగు కుమారవర్గంబును లోనుగాఁగల సమస్తపరిజనంబులు వచ్చి బలసియుండి రయ్యవసరంబున సంజయుండువచ్చి వాకిటనిలచి ఫణిహారులవలనఁదన్నెఱింగించి కొలువు సొచ్చి సముచిత ప్రదేశంబునంగూర్చుండి తనమాటలువినుటకు చిడిముడిపడుచున్న కొలువుఁ గలయంగనుంగొని యిట్లనియె

టీ॥ ఇట్లు సూర్యోదయంబగుటయున్ = ప్రొద్దుపొడువఁగా ధృతరాష్ట్రుండు తత్కాలోచితాచారంబులు = ఆవేళకుందగు నడవడులు నిర్వర్తించి = చేసి తగుతెఱంగున్ = తగినట్లు అలంకృతుండగు = అలంకరింపఁబడినవాఁడయి ఆస్థానమంటపంబునకువ

చ్చి = కొలువుకూటమునకేతెంచి పేరోలగంబొచ్చినన్ = గొప్పసభచేయఁగా కుంభసంభవకృపకృతవర్మాశ్వత్థామకర్ణాదులు = ద్రోణకృపకృతవర్మలు నశ్వత్థామయుఁ గర్ణుఁడు మొదలగువారు అగుదొరలును = అయినట్టి ప్రభువులును భీష్మవిదుర బాహ్లీకసోమదత్త భూరిశ్రవ ప్రభృతులగు బంధువులును = భీష్ముఁడు విదురుఁడు బాహ్లీకుఁడు సోమదత్తుఁడు భూరిశ్రవుఁడు మొదలగు చుట్టములును దుర్యోధనదుశ్శాసన ప్రముఖులగు=దుర్యోధనుఁడు దుశ్శాసనుఁడు మొదలగు కుమారవర్గంబును=కొడుకులును లోనుగాఁగల మొదలగు సమస్త పరిజనంబులు=సేవకులందఱును వచ్చి బంపియుండిరి=కొలిచియుండిరి అయ్యవసరంబునన్= ఆసమయమున సంజయుండువచ్చి వాకిటనిలచి ఫణిహారులవలన=ద్వారపాలకులవలన తన్నెఱింగించి = తానువచ్చియుండుట తెలిపి కొలువుసొచ్చి = సభయందుఁ బ్రవేశించి సముచితప్రదేశంబునన్ = తగినచోట కూర్చుండి తనమాటలువినుటకున్ చిడిముడిపడుచున్న = త్వరపడుచున్న కొలువున్ = సభను కలయంగనుంగొని = నలుప్రక్కలుచూచి ఇట్లనియెన్

తా॥ మీఁదఁజెప్పంబడినట్లు సూర్యోదయముకాఁగా ధృతరాష్ట్రుండప్పటికిఁ దగిన యుపస్థానముందీర్చి తగునట్లలంకరించుకొని సభామంటపంబునకువచ్చి గొప్పసభచేయఁగా ద్రోణకృపకృతవర్మలు నశ్వత్థామయుఁ గర్ణుఁడును మొదలగు నధికారులును భీష్ముఁడు విదురుఁడు బాహ్లీకుఁడు సోమదత్తుఁడు భూరిశ్రవసుఁడు మొదలగు చుట్టములును దుర్యోధనుఁడు దుశ్శాసనుఁడు మొదలగు కొడుకులును మొదలుగా నాశ్రితులందఱు నేతెంచి చుట్టికొనియుండిరి ఆసమయమున సంజయుఁడువచ్చి వెలుపలనుండి ద్వారపాలకులవలనఁ దనరాకయెఱింగించి సభయందుఁ బ్రవేశించి తగినచోటఁగూర్చుండి తనమాటలువినుటకుఁ ద్వరపడుచున్న సభను నలుప్రక్కలఁగాంచి యిట్లనియెను

సంజయుఁడు ధృతరాష్ట్రునితోఁ బాండవుల తెఱంగు చెప్పుట

గీ॥ పాండురాజతనూజుల ♦ పాలి కర్థి।
నిమ్మహారాజు పనుపంగ ♦ నేగి ధర్మ।
పుత్రుఁగాంచితి నాతండు ♦ మైత్రిమెఱయఁ।
గౌరవుల సేమ మెల్ల వే ♦ ర్వేర నడిగె॥

టీ॥ పాండురాజతనూజులపాలికిన్ = పాండురాజుయొక్క కొడుకులయొద్దకు, అర్థిన్ = శ్రద్ధతో ఇమ్మహారాజు = ఈధృతరాష్ట్రుండు పనుపంగన్ = పంపఁగా ఏగి=పోయి ధర్మపుత్రున్ = ధర్మరాజును కాంచితిన్ ఆతండు మైత్రిమెఱయన్ = స్నేహము తెలియవచ్చునట్లు కౌరవులసేమమెల్లన్ = కౌరవులక్షేమమంతయు వేర్వేరన్ = వేరు వరుసన అడిగెన్

తా॥ ఈమహాప్రభుండు పనుపఁగాఁ బాండుపుత్రులకడకేగి ధర్మజునిఁగాంచితిని ఆతండు మిక్కిలిస్నేహమునుజూపి మనకౌరవులలో నందఱిక్షేమమును శ్రద్ధతో నడిగెను

వ॥ మఱియుఁ దగువారలనెల్ల నయ్యయియుచితవిధిం బ్రణామంబున వినయంబున బాంధవంబున మిత్రభావంబున వాత్సల్యంబునఁ బ్రసాదంబున నాదరించె నేనునుభూ

నాథుండు గఱపిన తెఱంగునఁ గొఱంత లేకుండ బంధుత్వంబునకు వలయు మాటలాడి పదంపడి కార్యంబు ప్రసంగించి నాయాడిన మాటలకు నయ్యుధిష్ఠిరుండు పలికిన వచనంబు లింతయొప్పునే యని యగ్గించిన ధృతరాష్ట్రుం డవహితుండై యడుగఁ దానయ్యుధిష్ఠిరునకుం జెప్పిన భంగులు నతండు వానికెల్ల నుత్తరం బిచ్చిన తెఱంగును నెఱింగించి ధృతరాష్ట్రునకుం బితామహునకు దుర్యోధనునకుం గ్రమంబున వారివారితో నాడుమని నియమించిన చందంబును ధర్మనందనుండు పలికిన పలుకుల పరిపాటి తెలుపడం జెప్పెదనని సూతసూనుండు వెండియు నిట్లనియె

టీ॥ మఱియుఁ = అందఱ వారలనెల్లన్ = ఆయా యుచితవిధిన్ = ఆయా తగిన తెఱంగున ప్రణామంబునన్ = మ్రొక్కుటచేతను వినయంబునన్ = అడఁకువతో బాంధవంబునన్ = చుట్టఱికముతో మిత్రభావంబునన్ = స్నేహముతో వాత్సల్యంబునన్ = ప్రేమతో ప్రసాదంబునన్ = దయతో ఆదరించెన్ నేను భూనాథుండు గఱపిన తెఱంగునన్ = రాజు చెప్పిన చొప్పున కొఱంత లేకుండన్ = కొదువ లేక బంధుత్వంబునకు వలయు మాటలాడి పదంపడి = పిమ్మట కార్యంబు ప్రసంగించి = కార్యముం గూర్చి మాటలాడి నాయాడిన మాటలకున్ = నేను చెప్పిన మాటలకు అయ్యుధిష్ఠిరుండు = ఆ ధర్మరాజు పలికిన వచనంబులు = ఆడిన మాటలు ఇంత యొప్పునే = ఎంత రమ్యములై యుండెను అని యగ్గించినన్ = అని కొనియాడఁగా ధృతరాష్ట్రుండు అవహితుండై = శ్రద్ధగలవాఁడై అడుగన్ తాను అయ్యుధిష్ఠిరునకున్ = ఆ ధర్మరాజునకు చెప్పిన భంగులన్ = చెప్పిన విధములును అతండు వానికెల్లన్ = ఆ మాటలకెల్ల ఉత్తరంబిచ్చిన తెఱంగును = మాఱు పలికిన విధమును ఎఱింగించి ధృతరాష్ట్రునకున్ పితామహునకున్ = భీష్మునకు దుర్యోధనునకున్ క్రమంబునన్ వారివారితోన్ ఆడుమని నియమించిన చందంబును = చెప్పుమని యాజ్ఞాపించిన విధమును ధర్మనందనుండు పలికిన పలుకుల పరిపాటి = చెప్పిన మాటలయొక్క వరుస తెలుపడన్ = స్పష్టముగునట్లు చెప్పెదనని సూతసూనుండు = సంజయుండు వెండియున్ = మఱియు ఇట్లనియెన్

తా॥ మఱియును దగినవారినెల్ల నాయావిధమున మ్రొక్కుచేతను నడఁకువచేతను చుట్టఱికముచేతను స్నేహముచేతను ప్రేమచేతను దయచేతను గౌరవించెను నేను నీ రాజు నేర్పిన చొప్పునఁ గొదువ లేక చుట్టఱికమునకు వలయు మాటలాడి యటుపైఁ గార్యమును గూర్చి భాషించితి, నేను జెప్పిన మాటలకు ధర్మజుండు చెప్పిన మాటలు మిక్కిలి రమ్యములై యుండెనని సంజయుండు గొనియాడఁగా ధృతరాష్ట్రుండు బుద్ధి నిలిపి యామాట లెవ్వియని యడిగెను సంజయుండు ధర్మజునకుఁ దాను జెప్పిన మాటలును వానికాతండు మాఱు పలికిన విధమును దెలిపి ధృతరాష్ట్ర భీష్మ దుర్యోధనులతోడఁ గ్రమంబున నొక్కొక్కరితోఁ జెప్పుమని యాజ్ఞాపించిన విధమును ధర్మజుండు పలికిన మాటల విధమును స్పష్టముగాఁ జెప్పెదను వినుమని సంజయుండు మఱియు నిట్లనియె

౧౩ గీ॥ ఏను పప్లావ్యపురమున • కేగి తొలుత।
వాసుదేవార్జునులఁ గంటి • వారు నీతి।

(1) [illegible]

పదముదప్పనిమాటలు ♦ బలిమిదోఁచు।
నట్లుగా నాడి రదవినుం ♦ డాదరించి॥

టీ॥ ఏను ఉపప్లావ్యపురమునకున్ = ఉపప్లావ్యమను పట్టణమునకు ఏగి తొలుతన్ వాసుదేవార్జునులన్ = కృష్ణుని నర్జునుని కంటిన్ వారు నీతిపథము దప్పనిమాటలు = న్యాయమార్గమునుండి తొలఁగనిమాటలు బలిమిదోఁచునట్లుగాన్ = బలముదోఁచునట్లు ఆడిరి = చెప్పిరి అవి ఆదరించి వినుండు

తా॥ నేనుపప్లావ్యమను పట్టణమునకేగి యందు నుండగా శ్రీకృష్ణమూర్తిని నర్జునుం గాంచితిని వారు నీతియుండితొలఁగని కొన్నిమాటలు తమబలము దెలియవచ్చునట్లుగాఁ బలికిరి వానిని జెప్పెద నక్కఱతో వినుండు

వ॥ అనినవిని ధృతరాష్ట్రుండు వాసుదేవుచిత్తం బెట్లుండె నతఁ డేమనియె నని యడిగిన నతనికి సంజయుం డిట్లనియె

తా॥ అని సంజయుండు పలుకఁగా విని ధృతరాష్ట్రుండు శ్రీకృష్ణుని మన స్సెట్టులుండెను అతం డేమనెను? అనియడుగఁగా సంజయుం డిట్లనియెను

ఉ॥ తానును సత్యభామయును ♦ ద్రౌపదియు న్నరుఁడున్ రహస్యగో।
ష్ఠీచిరతాత్ములై సుతులు ♦ చేరనిచెందని యట్టిచోటఁ గాం।
తానివహంబుగొల్వఁ బ్రమ ♦ దస్థితినుండియుఁ బిల్వఁబంచె న।
న్నావలినోదరుండు హృదయంబున నీదెసకూర్మి యెట్టిదో॥

టీ॥ తానును సత్యభామయును ద్రౌపదియున్ నరుఁడున్ = అర్జునుఁడును రహస్యగోష్ఠీచిరతాత్ములై = రహస్యముగ గోష్ఠి చేయుచున్నవారై సుతులు = కొడుకులు చేరనిచెందనియట్టిచోటన్ = రానిచోటున కాంతనివహంబుగొల్వన్ = స్త్రీలసమూహము సేవించుచుండఁగా ప్రమదస్థితిన్ = సంతోషముతో ఉండియున్ ఆనలినోదరుండు = ఆపద్మనాభుఁడు నన్నున్ పిలిపించెన్ హృదయంబునన్ = మనస్సున నీదెసకూర్మి = నీయందలి ప్రేమ ఎట్టిదో = ఎంతటగోకదా ।

తా॥ ఆ కృష్ణమూర్తి తానును సత్యభామయు ద్రౌపదియును నర్జునుఁడును నేకాంతముగఁ గొడుకులెవ్వరును జేరరానిచోట స్త్రీసమూహముచేఁ గొలువంబడి సంతోషముతో నుండియు నన్నుఁ దనకడకుఁ బిలువనంపెను ఓశ్రీ! నీయం దాతనికిఁ గల ప్రేమ యేపాటిదో కదా ।

వ॥ ఏనును దత్ప్రాకారంబు పణిహారులవలన మున్న యెఱింగినవాఁడనగుటఁ గంకచుకంబును శిరోవేష్టనంబు ధరియించి వినతవేషుండనై పోవునప్పుడు కృష్ణార్జునులనేకమణిమయభూషణ ప్రభాభాసితులై యొక్కసెజ్జనయున్నవారు కృష్ణుండు పవ్వళించియుండి చాచినచరణంబు లర్జునుండు తొడలపైనిడుకొని కూర్చున్నవాఁడు సత్యభామయుం బాంచాలియు గద్దెలపైనున్నవారు సవినయంబుగా నేనును దండప్రణామంబుచేసిన నన్నాదరించి కృష్ణునిచేసన్న నర్జునుపనుపునఁ గనకరత్నమయంబగు

నతనిపాదపీఠం బతండు ద్రేల్చినకాళ్ళు దిగిచికొన నిద్దఱుముద్దియలెత్తి తెచ్చి నాకుం బెట్టిన నేనును దానిం గరతలంబున నంటుచు ధరణీతలంబునం గూర్చుండి కేలుమొగిడ్చి ఫాలతలంబునం గదియించి నీలవర్ణులు బాహుబలమదభరితులును నయి యేనుఁగుదోయిం బోలెనున్న యమ్మాధవధనంజయులం జూచునప్పుడు నాకు హర్షాశ్రుపులకలును దదనంతరంబ భయంబునుం బుట్టె నట్టియెడ

టీ॥ ఏనును = నేనుంగూడ తత్ప్రకారంబు = వారుండువిధము పణిహారులవలనన్ = ద్వారపాలకులవలన మున్న = ముందే ఎఱింగినవాఁడనగుటన్ = ఎఱింగియుంటిని గావున కంచుకంబును = కవచమును శిరోవేష్టనంబున్ = తలపాగాయును ధరియించి వినతవేషుండనై = అడఁకువతోఁగూడినవేషముగలవాఁడనై పోవునప్పుడు కృష్ణార్జునులు అనేకమణిమయభూషణప్రభా = అనేకరత్నమయములగు భూషణములయొక్క కాంతులచే భాసితులయి = ప్రకాశించినవారై ఒక్కసెజ్జను = ఒకేపానుపుపై ఉన్నవారు కృష్ణుండు పవ్వళించియుండి = పరుండియుండి చాచినచరణంబుల = చాచినకాళులు అర్జునుండు తొడలపైనిడికొని కూర్చున్నవాఁడు సత్యభామయున్ పాంచాలియున్ = ద్రౌపదియును గద్దియలపై = పీఠములపై ఉన్నవారు సవినయంబుగాన్ = అడఁకువతో ఏను దండప్రణామంబుచేసినన్ = సాగిలపడిమ్రొక్కఁగా నన్నాదరించి కృష్ణునిచేసన్నన్ = కృష్ణుండు చేతితో సైగచేయుటచేతను అర్జును పనుపునన్ = అర్జునునియాజ్ఞచొప్పునను కనకరత్నమయంబగు = రత్నములుపొదుగంబడి బంగారుచేఁ జేయంబడిన అతనిపాదపీఠంబు = అతనిపాదములుంచికొనుపీఠము అతండు ద్రేల్చినకాళ్లు దిగిచికొనన్ = జారవైచియున్నకాళ్లు చేరఁదీసికొనఁగా ఇద్దఱుముద్దియలు = ఇద్దఱుపడుచులు ఎత్తితెచ్చి నాకుంబెట్టినన్ నేను దానిన్ కరతలంబునన్ = చేత అంటుచు ధరణీతలంబునన్ = భూమిపై కూర్చుండి కేలుమొగిడ్చి = చేతులుచేర్చి ఫాలతలంబునన్ = ముఖముపై కదియించి = చేర్చి నీలవర్ణులన్ = నీలవర్ణమగు శరీరచ్ఛాయగలవారును బాహుబలమదభరితులును = భుజములయందలిబలముయొక్క మదముచేఁ బూర్ణులును అయి ఏనుఁగుదోయింబోలెను = ఏనుఁగుల జంటవలెను ఉన్నయమ్మాధవధనంజయులన్ = ఉన్నట్టి కృష్ణార్జునులను చూచునప్పుడు నాకున్ హర్షాశ్రుపులకలును = సంతోషమువలని కన్నీళ్లును వెండ్రుకలు నిక్కుటలును తదనంతరంబ = పిమ్మట భయంబునున్ పుట్టె అట్టియెడన్ = ఆసమయమున

తా॥ మీఁద జెప్పంబడినట్లు కృష్ణార్జునులు భార్యాసహితులై యేకాంతమందుండుట వర్తమానముం జెప్పినవారివలన మున్నెఱింగియున్నాఁడనుగావునఁ గవచంబును బాగాయును ధరియించి మిక్కిలియడఁకువం దెలుపువేషమును గలవాఁడనై పోవునపుడు శ్రీకృష్ణార్జునులు చెక్కురత్నములు పొదుగంబడిన బంగారుసొమ్ముల కాంతులచేఁ బ్రకాశించుచున్నవారయి యొకేపానుపుపై నుండిరి కృష్ణుండు పరుండియుండి కాళ్లనుజాచియుండఁగా వానిని దొడలపైనుంచికొని యర్జునుండు కూర్చున్నవాఁడు సత్యభామయును ద్రౌపదియును పీఠములపైఁ గూర్చున్నవారు మిక్కిలియడఁకువతో నేను మ్రొక్కఁగా నన్నుగౌరవించి కృష్ణుండు సైగచేయుటచే నర్జునుం డాజ్ఞాపింపఁగా బంగారముచేఁ జేయంబడి రత్నములు పొదుగఁబడియున్న యాతనిపాదములుండుపీఠమును, జారవైచియున్నకాళ్లు లాతండుముడువఁగా నిద్దరుప

[illegible]

డుచులు కొనివచ్చి నాకై యనిరి నేను దానిని జేతనంటుచు భూమిపైఁగూర్చుండి చేతులు చేర్చి ముఖమునసుంచుకొని, నీలవర్ణమగు శరీరచ్ఛాయగలవారును భుజములయందలి బలముయొక్క మదముచే నిండినవారును నయి యేనుంగులజంటవలెనున్న యాకృష్ణార్జునులను గను నప్పుడు నాకు సంతోషముచేఁ గన్నీళ్లును శరీరమున వెండ్రుకలు నిక్కబొడుచుటయుఁ గలిగెను పిమ్మట భీతియును బుట్టెను అప్పుడు

క॥ ఈయిరువురుఁ బనిచినపని । సేయుదురఁటె ధర్మజునకుఁ ♦ జేకుఱనితలం।
పేయది యతనిందొడరుట । వేయేటికి జమునిశిరము ♦ వ్రేయుట గాదే॥

టీ॥ ఈయిరువురుక్ = వీరిద్దరును ధర్మజునకుక్ పనిచినపనిసేయుదురఁటె = పెట్టినపనిచేయుదురఁట చేకుఱనితలంపు = సిద్ధింపనికోరిక ఏయది = ఏది అతనిందొడరుట = అతనితోనెదిరించుట వేయేటికిక్ = పెక్కుమాటలేల ? జముశిరముక్ = యముతలను వ్రేయుటగాదే = కొట్టుటవంటిదికదా ?

తా॥ ఈయిద్దరును ధర్మరాజునిరూపించుపనులను జేయువారఁట! బళా ఆతనికిసిద్ధింపనికార్యము గలదా? పెక్కుమాటలచే నుపయోగములేదు ధర్మరాజునెదిరించుట యముని నెత్తిఁగొట్టుటతో సమమైనదిసుమా!

వ॥ అని తలంచుచుండ నమ్మహానుభావులు నన్ను సంభావించి తారుపయోగించు నట్టి యన్నపానంబులును దమకుం గట్టఁదగినట్టి వస్త్రంబులును దామదొడుగునట్టి భూషణంబులు నాకునొసంగి ప్రియంబెసంగ గారవించిన నేనును నాపోయిన కార్యంబు విన్నవించిన విజయుండు బయిమొగంబుతో దానికి నుత్తరంబు పలుకందొడంగిన వారించి వారిజోదరుం డిట్లనియె

టీ॥ అనితలంచుచుండక్ అమ్మహానుభావులు = ఆశక్తిమంతులు నన్నుసంభావించి = నన్నుగౌరవించి తారుపయోగించునట్టి = తాముభుజించు అన్నపానంబులు తమకుంగట్టఁదగినట్టివస్త్రంబులు = తాముపయోగింపఁదగిన వస్త్రములు తాము తొడుగునట్టిభూషణంబులు = ధరించుసొమ్ములును నాకుక్ ఒసంగి = ఇచ్చి ప్రియంబెసంగక్ = ఎక్కువమిెచ్చునట్టు గారవించినక్ = నేనును నాపోయినకార్యంబు = నేనువెళ్ళినపనింగూర్చి విన్నవించినక్ = మనవిచేసికొనఁగా విజయుండు = అర్జునుఁడు ఎలుమొగంబుతోక్ = వేండ్రముగా దానికిక్ ఉత్తరంబుపలుకక్ = మాఱుపలుకుటకు తొడంగినక్ = ప్రారంభింపఁగా వారించి = నిలిపి వారిజోదరుండు = కృష్ణమూర్తి ఇట్లనియెక్

తా॥ అని తలంచుచు నేనుండఁగా నామహాపురుషులు నన్నుగౌరవించి తాముభుజించు నన్నమును ద్రావెడుపానమును ధరించువస్త్రములును నలంకరించికొను భూషణములును నిచ్చి ప్రేమయతిశయింపఁగా నాదరించిరి నేనును పోయినపనింగూర్చి మనవిచేసికొనఁగా నర్జునుండు వేండ్రమగుమోముతోడ నాకుత్తరంబుసెప్పఁ దొడంగెను శ్రీకృష్ణుం డాతని నడ్డపెట్టి తా నిట్లనియెను

⟶ సంజయుండు ధృతరాష్ట్రునకుఁగృష్ణుఁడు చెప్పినమాటలెఱింగించుట ⟵

గీ॥ వినుము సంజయ ధృతరాష్ట్రు ♦ విభుని పెద్ద।
కొలువునందుఁ దత్పుత్రులు ♦ గురుఁడుఁగృపుఁడు।

నాపగానందనుఁడు మొద • లైన సకల|
జనులు వినుచుండఁగా నిట్టు • లనుము నీవు||

టీ|| వినుము సంజయ నీవు ధృతరాష్ట్రవిభుని పెద్దకొలువునందున్ = ధృతరాష్ట్రునియొక్క పెద్దసభయందు తత్పుత్రులును = అతనికొడుకులను గురుఁడున్ = ద్రోణుఁడును కృపుఁడున్ - ఆపగానందనుఁడున్ = భీష్ముఁడును మొదలైనసకలజనులున్ వినుచుండఁగాన్ ఇట్లులనుము

తా|| ఓ సంజయుఁడా! వినుము! ధృతరాష్ట్రప్రభునియొక్క పెద్దసభయం దాతనికొడుకులును ద్రోణకృపులును భీష్ముఁడును మొదలగుసమస్తజనులును వినుచుండఁగా నీవిట్లుపలుకుము

ఆ|| అయ్యజాతశత్రుఁ • డలుగుట నీళ్ళలో | నగ్నిపుట్టినట్టి • దయ్యె మీకు|
నార్ప వెరవులేదు • నేర్పుమై నింకఁగా | వింపవలయుపనులు • వినుఁడు మీరు||

టీ|| అయ్యజాతశత్రుఁడు = ఆధర్మరాజు అలుగుట = కోపించుట నీళ్లన్ = ఉదకమున అగ్నిపుట్టినట్టిదయ్యెన్ = నిప్పుపుట్టినట్లయ్యెను మీకున్ ఆర్పన్ = చల్లార్చుటకు వెరవులేదు = ఉపాయములేదు నేర్పుమైన్ = తెలివికలిగి ఇంకన్ మీరు కావింపవలయునట్టిపనులు = చేయవలయుపనులు వినుఁడు

తా|| ఆధర్మరాజుకోపించుట యుదకమున నిప్పుపుట్టినట్లయ్యెనుజుమా! దానిని చల్లార్ప మీకు సాధ్యముగాదు కావున నింక నేర్పుతో మీరుచేయవలయుపనులు వినుండు

సీ|| కలయట్టివిపిదార్థ • ములన శేషంబుగఁ దగనొసంగుండు స • త్పాత్రములకు|
చెలులఁ జుట్టములనా • శ్రితులను రావించి సత్కరింపుఁడు సంత • సము బెలర్ప|
నిచ్ఛానుగుణముగ • నింద్రియసుఖముల ననుభవింపుఁడు హృద • యంబులలర|
నాండ్రబిడ్డల • నయ్యైవిధంబుల గారవింపుఁడు ప్రియ • పూరితముగ||

గీ|| మఱియు నెవ్వరిచిత్త మె • త్తెఱఁగునందు|
వాటమైయుండు నదియెల్ల • వలయునట్లు|
నేసి విహరింపుఁ డింకెడ • సేయకునికి|
నగుపుఁ డలుచేతఁ బ్రాణంబు • లిడిడి కడఁగి||

టీ|| కలయట్టివిపిదార్థములన్ = కలిగినట్టి సమస్తద్రవ్యములును అశేషంబుగన్ = కొదువలేక సత్పాత్రములకున్ = తగినవారికి తగన్ ఒసంగుండు = ఇండు చెలులన్ = స్నేహితులను చుట్టములన్ ఆశ్రితులన్ = ఆశ్రయించినవారిని రావించి = పిలిపించి సంతసంబెలర్పన్ = సంతోషమువృద్ధియగునట్లు సత్కరింపుఁడు = సహాయము చేయుఁడు ఇచ్ఛానుగుణముగన్ = ఇష్టమునకుం బోలినట్లు హృదయమలరన్ = మనస్సుసంతోషించునట్లు ఇంద్రియసుఖములన్ = ఇంద్రియములకు సౌఖ్యమునిచ్చువిషయములను అనుభవింపుఁడు ఆండ్రను = భార్యలను = బిడ్డన్ అయ్యైవిధంబులన్ = ఆయావిధములవేల ప్రియపూరితముగన్ = మనస్సుతనియునట్లు గారవింపుఁడు = ఆదరింపుఁడు మఱియున్ ఎవ్వరిచిత్తము ఎత్తెఱఁగునందున్ = ఏవిధమునందు వాటమైయుండున్ = పూనికగానుండునో అదియెల్లన్

వలయునట్లు = కోరినచొప్పున చేసి ఇంక్ ఎడసేయుకుండక = జాగుసేయక విహరింపుడు = మెలంగుడు కడఁగి = పూని అజిచేతన్ ప్రాణంబులిడి = ప్రాణములుంచుకొని నడువుఁడు

తా॥ మీకుంగలయట్టి సమస్తసంపదలును గొదువలేక యోగ్యులగువారిని బిలుపించి దానములు చేయుఁడు! మిత్రులను జుట్టములను నాశ్రయించియున్నవారిని బిలుపించి వారికి సంతోషమభివృద్ధియగునట్లుగా నుపచరింపుఁడు ఇష్టము కుందగినట్లును మనస్సులు సంతోషించునట్లును నింద్రియవిషయములను జక్కఁగ ననుభవింపుఁడు! భార్యలను బిడ్డలను వారివారిని విచారింపవలయు విధముగ మిక్కిలి ప్రేమతో గాంచింపుఁడు! ఇదిమాత్రముగాక యెవరెవరియిష్టమే యేవిషయమంగుడగులునో వానినెల్లను జాగులేక చేసి మెలంగుడు! అజివేతిలోఁ బ్రాణముల నుంచికొని పూనియుద్ధమునకు నడువుఁడు

వ॥ అనిచెప్ప నింత యేమిటికంటేని

తా॥ అని చెప్పను ఇంతఖండితముగఁ జెప్పుట యేలయనఁగా

ఉ॥ ఎందును నెవ్వరుంబడని • యెంతయుఁ గష్టపుపాటు వచ్చినం!
గొందలమంది పాండువిభు • కోడలు దవ్వులనున్న నన్ను గో!
విందుఁడ కావుమంచుఁ బల • వించుట యీఁగఁగరానియప్పవో!
లెం దలపోయ వ్రేఁగయి చ•లింపకయున్నది యెప్పుడున్మదిన్॥

టీ॥ ఎందును ఎవ్వరుంబడని = ఎవరును జెందని, ఎంతయుఁగష్టపుపాటు = మిక్కిలి కష్టపడుట వచ్చినన్ కొందలమంది = దుఃఖించి పాండువిభుకోడలు = పాండురాజు కోడలగు ద్రౌపది దవ్వులనున్ననన్నున్ = దూరముననున్నట్టినన్ను గోవిందుఁడ! కావుము అంచున్ పలవించుట = ఏడ్చుట ఈఁగఁగరాని యప్పువోలెన్ = తీర్పఁగూడని ఋణమువలె మదిన్ = మనస్సున తలపోయన్ = యోచింపఁగా వ్రేఁగయి = బరువయి ఎప్పుడున్ చలింపకయున్నది = కదలకున్నది

తా॥ లోకమున నెవ్వరునను భవింపనినియగు మిక్కిలికష్టము సంభవించుటచే దుఃఖించినదై పాండురాజుకోడలగు ద్రౌపది, దూరముగ ద్వారకయందున్న నన్నుద్దేశించి గోవిందా! నన్నీయాపదనుండి రక్షింపుమని యేడ్చుట తీర్పరానియట్టిఋణమై బరువై నామది నెట్లును విడువకయున్నది

గీ॥ ఇట్టియేఁ దేరుగడపంగ • నెందునుతికి ।
నెకుడ్గాండీవ మేల్తైన • నెకుడ్వెట్టి!
రెండుదొనలును బూనికి• రీటి యనికి!
వచ్చు నేఁడెల్లి యెందుఁబో • వచ్చు మీకు॥

టీ॥ ఇట్టియేను = ఇంతఋణమును మోయుచున్ననేను తేరుగడపంగన్ = రథము నడిపించుచుండఁగా ఎందున్ = అంతటను నుతికి నెక్కునట్టి = స్తోత్రమునకుఁ బాత్రమయిన గాండీవమున్ = అనువింటిని ఎక్కువెట్టి = నారిపూనిచి రెండుదొనలు బూని = రెండమ్ములపొదులును ధరించి కిరీటి = అర్జునుఁడు నేఁడెల్లి = నేఁడో రేపో అనికి వచ్చున్ = యుద్ధమునకు వచ్చును మీకున్ ఎందుఁబోవచ్చున్ = ఏకడ కేగవచ్చును

తా॥ ఇట్లు ద్రౌపదికి ఋణపడియున్న నేను రథమును దోలుచుండఁగా లోకములందంతటఁ బ్రసిద్ధినొందిన గాండీవమనువింటిని బూనికతో నెక్కుపెట్టి రెండుపాదములనుధరించి నేఁడో రేపో యర్జునుండు యుద్ధమునకు వచ్చును మీ రెందేగి తప్పించుకొనఁ గలరు?

వ॥ అనిపలుకు నప్పటివారియుత్తికోలును నీకొడుకు విషపోపమియునుం దలంచిభయంబందితి నితండు వారల నెఱుంగండు భీష్మద్రోణులప్రాపును గర్ణునిగర్వంబును దన్నుఁగెలిపించునని నచ్చితొడరెడు ననినవిని ధృతరాష్ట్రుం డర్జునుం డేమని యె ననియడిగిన నతనికి సంజయుం డిట్లనియె

టీ॥ అనిపలుకు = అనిపలుకుచున్న అప్పటి వారియుత్తికోలుఁ = వారిప్రయత్నమును నీకొడుకు విషపోపమియుఁ = విషువనేరకుండుటయు తలంచి భయంబందితి = భయపడితిని ఇతండు = దుర్యోధనుఁడు వారలఁ ఎఱుంగండు భీష్మద్రోణులప్రాపును = భీష్మద్రోణులయొక్క యండయు కర్ణుగర్వంబును తన్నుగెలిపించునని నచ్చి = నమ్మి తొడరెడుఁ = పూనును అనినఁ విని ధృతరాష్ట్రుండు అర్జునుండు ఏమనియెఁ అనియడిగినఁ = అనియడుగఁగా అతనికిఁ సంజయుండు ఇట్లనియెఁ

తా॥ అని శ్రీకృష్ణుండువలుకుచుండఁగా వారియత్నమును దుర్యోధనుండిచ్చువాఁడు గా కుండుటయుఁ దలంచి మిక్కిలిభయపడితిని ఈదుర్యోధనుండు వాంఛితనెఱుంగఁడు, భీష్మద్రోణులతోడ్పాటును గర్ణునిగర్వమును దన్నుగెలిపింపఁగలదని నమ్మి యుద్ధమునకుంబూనును అని పలుకఁగావిని ధృతరాష్ట్రుం డర్జునుఁడేమనియె ననియడుగ నాతనితోడ సంజయుఁ డిట్టు లనియెను

క॥ నరుఁ డలుకవొడమియును సు। స్థిరుఁడై తనయెఱ్ఱసెలల • చెలువునఁగెందా।
మరలం దెగడెడుకన్నుల । నరుణచ్ఛవి నెఱయ నిట్టు • లనియె నరేంద్రా॥

టీ॥ నరేంద్రా = రాజా! నరుఁడు = అర్జునుఁడు అలుకవొడమియును = కోపము గలిగియు సుస్థిరుఁడై = చలింపనివాఁడై ఎఱ్ఱసెలలచెలువునఁ = ఎఱ్ఱనిగాయములవలె కెందామరలందెగడెడు = ఎఱ్ఱతామరలను దిరస్కరించు కన్నులఁ అరుణచ్ఛవి = ఎఱ్ఱనికాంతి నెఱయఁ = నిండఁగా ఇట్టులనియెఁ

తా॥ ఓరాజా! అర్జునుఁడు గోపముంగల్గియుఁ జలింపకయున్నవాఁడై యెఱ్ఱనిగాయములవలెను, ఎఱ్ఱనితామరపువ్వులను దిరస్కరించునట్లుగ నున్నకన్నులయం దెఱ్ఱరంగుమెండుకొనఁగా నిట్టులనియెను

గీ॥ ఆసుయోధనుండు • నతనికిఁ దోడ్పడ ।
నరుగుదెంచినట్టి • ధరణినాథ।
చయము వినుచు నుండ • సంజయ నావచ ।
ములుగాఁగ నిట్ల • నంగ వలయు॥

టీ॥ ఆసుయోధనుండుఁ = ఆదుర్యోధనుఁడును అతనికిఁ తోడ్పడవచ్చినట్టి = సహాయముచేయవచ్చిన ధరణినాథచయముఁ = రాజులసమూహమును వినుచునుండఁ, నావచనములుగాఁగఁ = నామాటలుగా ఇట్లనంగవలయుఁ

తా॥ ఓసంజయ! ఆదుర్యోధనుఁడును వానికిసహాయము సేయవచ్చిన రాజులసమూహమును వినుచుండఁగా నేనుజెప్పినమాటలవలెనే యిట్లుచెప్పుము

ఉ॥ పాండుని యగ్రనందనుఁడు, పాలడుగం దగ నీఁడయేని మా।
కొండననేల మేలది సు,యోధనుఁ డింతకుమున్ను పెక్కులు।
ద్దండతఁ దానుజేసినవి,ధంబులకెల్ల మెఱుంగువెట్టిన।
ట్లుండెడుఁగాక యేనును వృ,కోదరుఁడుం బ్రియమందునట్లుగాక॥

టీ। సుయోధనుఁడు = దుర్యోధనుఁడు పాండుని యగ్రనందనుఁడు = ధర్మరాజు. పాలడుగక = భాగమునిమ్మని యడుగఁగా మాకు తగక ఈఁడయేని = ఇయ్యకయే పోయినచో ఒండననేల = వేఱుగఁజెప్పవలయున దేమియున్నది అది మేలు ఇంతకుమున్ను ఉద్దండతక = గర్వముతో తానుజేసిన పెక్కులువిధంబులకెల్లక = అన్నివిధములకును మెఱుంగు వెట్టినట్టు = వన్నెనుగలిగించినట్టు ఏనును వృకోదరుఁడుక = భీముఁడును ప్రియమందునట్లు=సంతోషించునట్లు ఉండెడుఁగాక = ఉండును

తా॥ ధర్మజుండు రాజ్యమున భాగమడుగఁగా దుర్యోధనుం డీయకతిరస్కరించునేని మేము మఱియొద్దియు ననవలదు పొగరుచే మున్ను వాఁడుచేసిన యనేకదుష్కార్యములకు (నేనును భీముఁడును సంతోషించునట్లు) మెఱుంగువెట్టిన ట్లగును

క॥ మాయిరువురతోఁ గయ్యము। సేయ నతం డియ్యకొనిన, సిద్ధించెన కా।
దే యుచితచరితుఁడగు కౌం। తేయాగ్రజుకార్య మట్టి,తెఱఁగొప్పఁగదా॥

టీ। ఆతండు మాయిరువురతోక = నాతోడను భీముతోడను=కయ్యముసేయక = యుద్ధముసేయుటకు ఇయ్యకొనినక = సమ్మతించినక ఉచితచరితుఁడగు = సాధువర్తనగలవాఁడగు కౌంతేయాగ్రజకార్యము = ధర్మరాజుయొక్కపని సిద్ధించెనకాదే = బాగుపడినట్లేగదా! అట్టితెఱఁగు ఒప్పఁగదా = తగునుగదా

తా॥ ఆదుర్యోధనుఁడు మాయిరువురతోడను యుద్ధమునకుఁ బూనినచో సాధుచరితముంగలవాఁడగు ధర్మరాజుయొక్కకార్యము నెఱవేఱినట్లేగదా ఆవిధము బాగనితలంచెదము

క॥ వనవాసంబున భూశ।య్యను ధర్మజుఁ డున్నయట్టి, యాయాసము వా।
ఁడనె యుపశయ్యా దుర్యో। ధనుఁడు రణక్షోణిఁ బడక,తక్కిన యెనిక॥

టీ। వనవాసంబునక = అడవియందుండి భూశయ్యను = భూమిపైఁబరుండ ధర్మజుఁడున్నయట్టి యాయాసము = ధర్మరాజుండినశ్రమ దుర్యోధనుఁడు రణక్షోణిక = యుద్ధభూమియందు పడకతక్కినయేనిక = పడకయుండినచో పోవునే=పోవునా?

తా॥ వనవాసముచేయుచు భూమిపైఁబరుండి ధర్మరాజు పడినశ్రమ దుర్యోధనుఁడు యుద్ధభూమియందుఁ బడకయుండినచోఁ దీఱునా?

ఉ॥ సూనృతమూఁది బన్నములు, సూ[illegible] లోననడంచినట్టి కో।
పానల మేదియున్న నిబి,డాటవిపైఁ బ్రసరించు తీవ్రదా।
వానలుఁబోలి శాత్రవచ,యంబుపయింగవియించి నిల్చినం।
గాని యుధిష్ఠిరున్సరకు, గాఁగొన రాధృతరాష్ట్రనందనుల్॥

టీ॥ సూనృతమూఁది = సత్యమునునమ్మి బన్నములుసూఁదక =అవమానములు మనస్సునందు లోననడంచినట్టి = లోనికిమ్రింగియున్న కోపానలము = కోపమనునగ్ని ఏదియు

న్న = ఎండియున్న నిబిడాటవిపై = దట్టమగు నడవిమీఁద ప్రసరించు = వ్యాపించునట్టి తీవ్రదావానలుఁబోలి = వేండ్రమగు కార్చిచ్చుతోఁ దుల్యమై శాత్రవచయంబుపయిన్ = శత్రువుల సమూహముపై కవియించి = మోపి నిల్చినంగాని = నిలిచిననేతప్ప ఆధృతరాష్ట్రనందనుల్ = కౌరవులు యుధిష్ఠిరున్ = ధర్మరాజును సరకుగాఁగొనరు = లక్ష్యము సేయరు

తా॥ సత్యమునందుబుద్ధి లేని యవమానములనుమఱచి లోనడంచికొనియున్న కోపము నగ్నిని, ఎండియున్నయడవులను గార్చిచ్చు దహించునట్లుగా శత్రువులపై దీకొల్పి నిలచిననేతప్ప నాధృతరాష్ట్రపుత్రులు ధర్మరాజును లక్ష్యముసేయరుసుమా!

మ॥ గదసారించుచు నంత్యకాలవిచల ♦ త్కాలాకృతి న్భీముఁ డు।
న్మదమాతంగచయంబు నుగ్గుగ లస ♦ న్నానారథవ్రాతముల్।
చదియ న్భూరిహయవ్రజంబు పొడిగా ♦ సంరంభతుంగాంగుఁడై।
కదియంజూచి బళే సుయోధనుఁడు భా ♦ గంబిచ్చు రాజ్యంబునన్॥

టీ॥ భీముఁడు గదన్ సారించుచున్ = విసరుచు అంత్యకాల విచలత్కాలాకృతిన్ = ప్రళయకాలమందు సంచరించుచున్నయమునివలె ఉన్మదమాతంగచయంబు = మదించినయేనుఁగులయొక్క సమూహము నుగ్గుగన్ = చూర్ణమగునట్లును లసత్ = ప్రకాశించెడు నానారథవ్రాతముల్ = సమస్తరథముల సమూహములు చదియన్ = నలుగునట్లును భూరి = గొప్పదియగు హయవ్రజంబు = గుఱ్ఱములయొక్క సమూహము పొడిగాన్ = పొడియగునట్లుగ సంరంభతుంగాంగుఁడై = ఆటోపముచే నున్నతమైనమేనుగలవాఁడై కదియన్ = సమీపింపఁగా చూచి బళే = బాగు సుయోధనుఁడు = దుర్యోధనుఁడు రాజ్యంబునన్ భాగంబిచ్చున్ = పాలిచ్చును

తా॥ భీముఁడు గదనుద్రిప్పుచుఁ బ్రళయకాలమందలి యమునివలె మదించిన యేనుఁగలను బిండిచేయుచు సమస్తరథములముత్తములను జూర్ణముసేయుచుఁ బెద్దగుఱ్ఱముల గుంపులఁ బొడిచేయుచు నాటోపముచేఁ బెఱిగిన మేనుగలవాఁడై పైకొనినపుడు చూచుకదా! దుర్యోధనుఁడు రాజ్యమున భాగమును ధర్మరాజున కీయంగలవాఁడు

సీ॥ క్రోల్పులి వీఁకమై ♦ గాదగొని లేళ్ళకు నుఱుకు తెఱంగున ♦ దఱియఁజొచ్చి।
పెనుగాలి జీమూత ♦ బృందంబుపై బెట్టి దంబుగవీచుచం ♦ దమునఁదఱి।
కసిమసంగిన మారి ♦ కడఁగి జీవులమీఁద నుగ్రతఁగవియున ♦ ట్లురువడించి।
యాఁకొన్నలయరుద్రుఁ ♦ డాగ్రహంబున జగత్ప్రచయంబు ముట్టుమ ♦ భంగిఁ
[బొదివి।
గీ॥ నకులుఁడును దదనుజుఁడు సా ♦ త్యకియు నాసు।
భద్రతనయుఁడు నెదిరిన ♦ బలము నెల్ల।
బెదరఁ జెదర బడల్పడఁ ♦ బెల్లుసావఁ।
జేయఁగని కౌరవులు సంధిసేయువారు॥

టీ॥ క్రొల్పులి = క్రొల్లగొనుపులి వీఁకమై = పౌరుషముతో గాదగొని = విజృంభించి లేళ్లకునుఱుకు తెఱంగునన్ = లేళ్లమీఁద దుముకునట్లు దఱియఁజొచ్చి = సమీపించి

పెనుగాలి = పెద్దగాలి జీమూతబృందంబుపైన్ = మేఘముల సమూహముపై. బెట్టిదంబుగన్ = తెస్సగా వీచువందమునన్ = విసరునట్లు అడరి = పైకొని కసిమసంగినమారి = ఆక్రమించికొన్నశక్తి కడఁగి పూని జీవులమీఁదన్ = జంతువులపై ఉగ్రతన్ = భయంకరముగా కవియునట్లు = పైకొనునట్లు ఉరవడించి = పూని ఆకొన్న = ఆఁకలిగొనియున్న లయరుద్రుఁడు = ప్రళయకాలమందలి రుద్రుఁడు ఆగ్రహంబునన్ = కోపముతో జగత్త్రిచయంబున్ = లోకముల సమూహమును ముట్టెడుభంగిన్ = తాఁకునట్లును పొదివి = లోఁబఱచుకొని నకులుఁడును తదనుజుఁడును = వానితమ్ముఁడగు సహదేవుఁడును సాత్యకియును సుభద్రతనయుఁడున్ = అభిమన్యుఁడును ఎదిరినబలమునెల్లన్ = శత్రుసేనలనంతను బెదరన్ చెదరన్ = విచ్చిపోవునట్లును బడల్పడన్ = డయ్యునట్లును పెల్లుసావన్ = మిక్కిలి చచ్చునట్లును చేయఁగని = చేయఁగాఁజూచి కౌరవులు సంధిసేయువారు = సంధిచేయుదురు

తా॥ కొల్లగొను స్వభావముంగల పెద్దపులి మిక్కిలి విజృంభించి లేళ్లమీఁదికిఁ దుముకునట్లు డాయంబోయి, బోరుగాలి మేఘములమొత్తముపై మోమాటములేక విసరునట్లు పైకొని, క్రమ్ముకొన్నదియగు శక్తి జంతువులనాశముసేయ భయంకరముగాఁ జేరవచ్చునట్లు సమీపించి, ఆకలికొన్నట్టి ప్రళయకాలరుద్రుఁడు లోకములను ఘోరముగాఁ దాఁకునట్లు చుట్టుకొని నకులుఁడును సహదేవుఁడును సాత్యకియును నభిమన్యుఁడును శత్రుసేనలనెల్ల బెదరునట్లును నలుగడలకుఁ బాఱునట్లును డయ్యునట్లును నాశమగునట్లును జేయుచుండఁగాఁ జూచి కౌరవులు సంధికివత్తురుగాక

ఉ॥ చిత్తములుల్లసిల్ల నల ♦ సింహకిశోరము లొక్కమై మదో।
న్మత్తగజావళిం బొదువు ♦ మాడ్కి నరాతిబలంబుముట్టి యు।
ద్వృత్తిగడంగి యప్రతిమ ♦ వీరులు ద్రౌపదిపుత్రు లేవురు।
న్నెత్తురుసీరఁ దేల్చిన న♦నింగని మీనృపుఁ డల్క దీఱెడున్॥

టీ॥ చిత్తములుల్లసిల్లన్ = మనస్సులుపొంగుచుండఁగా అలసింహకిశోరములు = ప్రసిద్ధములగు సింగపుకూనలు ఒక్కమై = ఒక్కమాటు మదోన్మత్తగజావళిన్ = మదముచే మెనుమఱచిన యేనుఁగులసమూహమును పొదువుమాడ్కిన్ = క్రమ్ముకొనునట్లు అరాతిబలంబున్ = శత్రుసేనను ముట్టి = తాఁకి ఉద్వృత్తిన్ = మించినవర్తనతో కడంగి = పూని అప్రతిమవీరులు = సాటిలేనియుత్సాహముంగలవారు ద్రౌపదిపుత్రులు ఏవురున్ = ఐదుమందియు నెత్తురుసీరఁ దేల్చినన్ = రక్తప్రవాహమునఁ దెప్పదేల్పఁగా అనింగని = యుద్ధమునుగాంచి మీనృపుఁడు = మీరాజు అల్కదీఱెన్ = కోపమును మానును

తా॥ సింగపుకూనలు మదముచే మేనుమఱచిన [illegible] ఏనుఁగులమొత్తముపై బడునట్లు శత్రుసేనలను దాఁకి నిరంకుశముగా [illegible] సాటిలేనివీరులగు ద్రౌపదిపుత్రులైనగురును రక్తప్రవాహమున ముంచివిడుచుట యుద్ధమునంగని మీరాజగు దుర్యోధనునకు మాపైఁ గోపము మానును

మ॥ చెలులుంజుట్టలు నిష్టభృత్యులు మహా ♦ జిం బ్రాణమల్లాప కు।
జ్జ్వలులై తోనమువ న్విరాటుఁడును బాం♦చాలుండు నేపారు సే।
నలయుద్రేకము రౌద్రముం బెనుప నా♦నాహేతి ఘోరంబుగాఁ।
దలపడ్డం గనికాక స్రుక్కుదు రె గాం♦ధారీసుతుల్ మాటలన్॥

టీ॥ చెలుల౯ = మిత్రులును చుట్టల౯ = చుట్టములును ఇష్టభృత్యుల౯ = ముఖ్యులగు సేవకులును మహాజి౯ = గొప్పదియగు యుద్ధమున ప్రాణముల్దాపక = ప్రాణములకై భయపడక ఉజ్జ్వలులై = తెంపున తోనడవ౯ = వెంటరాఁగా విరాటుఁడును పాంచాలుండు౯ = ద్రుపదరాజును ఏపారు = విజృంభించునట్టి సేనలయుద్రేకము౯ = సేనలయొక్క యాటోపమును రౌద్రము౯ = భయంకరతయు పెనుప౯ = వృద్ధిచేయఁగా నానాహేతి = పెక్కాయుధములచే ఘోరంబుగ౯ = భయంకరముగా కనికాక = చూడకనో ! గాంధారీసుతుల్ = దుర్యోధనాదులు మాటల౯ = మాటలచే గ్రుక్కుదురే = భయపడుదురా ?

తా॥ మిత్రులును చుట్టములును ముఖ్యసేవకులును నెంతటియుద్ధమునైనను ప్రాణములకాశింపక వీరులై వెంటవచ్చుచుండఁగా విరాటరాజును ద్రుపదరాజును విజృంభించుచున్న సేనల నాటోపమును గోపమును పెంచుచుండఁగా ననేకాయుధములచే భయంకరముగాఁ జేసిననే కాక యుత్తమాటలచేఁ గౌరవులు భయపడువారుగారు

చ॥ తఱిమిశిఖండి తన్నేరులు • దాఁకఁగ నెవ్వరిదిక్కుఁజూడ కే।
ర్పడఁ దనపూనికిన్ మనము • ధీరతనిల్పి రథంబు బల్విడం।
బఱపి కురుక్షితీశుఁడను • బ్రహ్మకు వేయునుని౦డ భీష్ముపై।
కుఱికెనఁగాక మాకు నగ • మూరకయిత్తురె మీరు మేదిని౯॥

టీ॥ తఱిమి = పైకొని శిఖండి = అనురాజు తను౯ ఒనుబదాఁకఁగ౯ = ఎత్తరులుపై బడుచుండ గా ఎవ్వరిదిక్కు చూడక = ఎవ్వరిమోమును చూడక ఏర్పడ౯ = యుద్ధమున తనపూనికపై౯ = అనపూనికతో మనము౯ దీరతనిల్పి = ధైర్యముచేనిలిపి రథంబు౯ బల్విడి౯ = వేగమున పఱపి = తోలి కురుక్షితీశుఁడను బ్రహ్మకు౯ = దుర్యోధనుఁడను బ్రహ్మదేవునకు వేయును౦డ౯ = వేయిసంవత్సరములును నిండగా భీష్ముపైకి౯ ఉఱికినఁగాక = దుముకినచేతప్ప మాకు౯ మేదిని౯ = భూమిని మీరు ఊరకయిత్తురే = ఊరకయిత్తురా ?

తా॥ తెంపున ద్రుపదుని జ్యేష్ఠపుత్రుఁడగు శిఖండి తనపై నెవరుబాణము వేయుచున్నను లక్ష్యపెట్టక యుద్ధమునఁ దనపూనికను నెరవేర్చు సంకల్పముతో మనస్సును దిటవుగ నిలిపి రథమును వేగముగం దోలుచు దుర్యోధనుండను బ్రహ్మదేవునకు వేయిసంవత్సరములను నిండునట్లుగా భీష్మునిపై ఎడివనేకాని రాజ్యమును సగమును మీ రూరక యిచ్చువారుగారు

శా॥ విద్యుద్దండము నిల్చిపొల్చినగతి • న్విల్లందమైయుండ న।
స్మద్యోధావలి మానసంబున రణో • త్సాహంబు రెట్టింప ధృ।
ష్టద్యుమ్నుండు గడంగి ద్రోణుఁ గడిమి౯ • డాయంగ నీక్షించిగా।
కుద్యోగించుట కేలతకు [illegible] మీరు గ్రాహవ క్రీడకు౯॥

టీ॥ విద్యుద్దండము = మెఱుపు నిల్చిపొల్చనగతి౯ = నిలిచియుండునట్లుగా విల్లు అందమైయుండ౯ అస్మత్ = మాయొక్క యోధావలిమానసంబున౯ = భటులయొక్క మనస్సునందు రణోత్సాహంబు = యుద్ధమందలిపూనిక రెట్టింప౯ = అధికముకాఁగా ధృష్టద్యుమ్నుండు కడంగి = పూని ద్రోణు౯ కడిమి౯ = పౌరుషముతో డాయంగ౯ = స

మీపింపఁగా ఈక్షించికాక=చూచికాని = మీఱు ఉగ్రాహవక్రీడకున్ = భయంకరమగు యుద్ధవ్యాపారమునకు ఉద్యోగించుటకున్ = పూనుటకు ఏ తక్కెఁదురు = ఎందుకు మానుదురు

తా॥ మెఱుపు చలింపక నిలచియున్నట్లుగా వెలుంగుచు విల్లు సొంపయియుండఁగా మా సేనలమనస్సులయందలి యుద్ధపుపూనిక యధికముకాఁగా ధృష్టద్యుమ్నుఁడు పూని పౌరుషముతో ద్రోణుని మీపించుట చూడకయే మీరు భయంకరపుయుద్ధసన్నాహమును విడుతురా!

సీ॥ గాండీవగుణరవం ◆ బొండొండఁ జెలఁగంగ శరపరంపరలాక ◆ సంబుగప్పఁ।
ప్రతివిశిఖములుఖం ◆ డితములై రాలంగ నెదిరి సైన్యంబుల ◆ మదగజాది।
చతురంగములునుజ ◆ ర్ఝరితంబులై యవయవభేదమెఱుఁగని ◆ యట్లుగాఁగఁ।
దునిసినఁదొరఁగునె ◆ త్తురులును మెదడును నెమ్ములునెఱచియు ◆ నెనసినమర।
గీ॥ తలము ఘోరంబుగాఁ గపి ◆ ధ్వజము ధవళ।
హరులు శోభిల్ల నొగలపై ◆ హరి వెలర్ప।
దేవదత్తంబు మ్రోయఁ దో ◆ తెంచునట్టి।
రథముగనికాని కానఁడు ◆ రాజరాజు॥

టీ॥ గాండీవగుణరవంబు = గాండీవధనువింటియొక్క ధ్వని ఒండొండఁ జెలఁగంగన్ = ఎరస్పరము ధ్వనించుచుండఁగా శరపరంపరలు = బాణములయొక్క మొత్తములు ఆకసంబుఁ గప్పన్ = ఆకాశమును గప్పుచుండఁగా ప్రతివిశిఖములు = శత్రువులబాణములు ఖండితములై = నఱుకఁబడినవియై రాలంగన్ = రాలుచుండఁగా ఎదిరి సైన్యంబుల = శత్రుసేనలయందలి మదగజాదిచతురంగములును = ఏనుఁగులు మొదలగు నాల్గువిధములసేనలును జర్ఝరితంబులై = జీర్ణించినవియై అవయవభేదము = అంగములగుఱుతు ఎఱుఁగనియట్లుగాఁగన్ = తెలియరాకుండఁగా తునిసినన్ = తెగఁగా తొరఁగు నెత్తురులును = వర్షించెడు రక్తధారలను మెదడును నెమ్ములున్ = ఎముకలును ఎఱచియున్ = మాంసమును ఎనసి = కూడి సమరతలము = యుద్ధభూమి ఘోరంబుగాన్ = భయంకరముగాఁగా కపిధ్వజము = వానరటెక్కెము ధవళహరులున్ = తెల్లనిగుఱ్ఱములును శోభిల్లన్ = ప్రకాశింపఁగ నొగలపైన్ హరి = శ్రీకృష్ణమూర్తి ఎలర్పన్ = ప్రకాశింపఁగా దేవదత్తంబు మ్రోయన్ = దేవదత్తమను శంఖము ధ్వనింపఁగా తోతెంచునట్టి = వచ్చునట్టి రథమున్ కనికాని = చూచికాక రాజరాజు = దుర్యోధనుఁడు కానఁడు = చూడఁడు

తా॥ గాండీవమను నావింటియొక్క నారిధ్వని యెడఁదెగక మ్రోయుచుండఁగా బాణములయొక్క బారులు గగనమును గప్పుచుండఁగా శత్రువులు ప్రయోగించు బాణములు నఱుకఁబడి రాలుచుండఁగా విరోధిసేనలయందలి మదపుటేనుఁగులు మొదలగు నాల్గువిధముల సేనలును జీర్ణములై ‘ఇదియీయంగము’ ‘ఇదియీయవయవము’ అను భేదమేర్పడకయుండఁగాఁ దెగినవియై వర్షించుచున్న రక్తములును మెదడును నెముకలును మాంసమును జేరియున్న యుద్ధభూమి భయంకరమగుచుండఁగా వానరునిం గల టెక్కెమును తెల్లనిగుఱ్ఱములును ప్రకాశింపఁగా నొగలపై శ్రీకృష్ణమూర్తి యొప్పఁగా దేవదత్తమను శంఖము భీకరమై మ్రోయుచుండఁగా వచ్చుచున్న రథమును జూచికాని దుర్యోధనుండు దెలివికి రాఁడు సుమా!

శా॥ బాలక్రీడ మహాసుర ప్రకరముల్ • భంజింపఁడే యెప్పుడున్।
త్రైలోక్యంబును భక్తియుక్తిఁదగ నా•రాధింపదే యట్టిశౌ।
ర్యాలంకారు మహాత్ముఁ డా సరకుసే • యం డచ్యుతు న్మమ్మతం।
డేలా గైకొను నాసుయోధనునియం • దెగ్గేది యూహింపఁగన్॥

టీ॥ బాలక్రీడన్ = పసినాఁడాడుచు మహాసురప్రకరముల్ = గొప్పరాక్షసులయొక్క సమూహమును భంజింపఁడే = కూల్పఁడా। ఎప్పుడున్ త్రైలోక్యంబును = మూఁడులోకములను భక్తియుక్తిన్ = భక్తితో తగన్ ఆరాధింపదే = పూజించుటలేదా! అట్టిశౌర్యాలంకారున్ = అట్టిశూరత్వమే భూషణముగాఁ గలవానిని మహాత్మున్ = దొడ్డవానిని అచ్యుతున్ = విష్ణుదేవుని తాన్ సరకుసేయండు = లక్ష్యపెట్టఁడు అతండు = అంతటివాఁడు మమ్మున్ ఏలాగైకొనున్ = ఏ లక్ష్యముసేయును ఆసుయోధనునియందున్ = అట్టిదుర్యోధనునియందు ఊహింపఁగన్ = యోచింపఁగా ఎగ్గేది = ఏదికీడనవచ్చును?

తా॥ పసినాఁ డాడుకొనుచుఁ జెడ్డపెద్దరాక్షసులమొత్తములను గూల్చెను సర్వకాల సర్వావస్థలయందును మూఁడులోకములనువాఁ గొలుచుచున్నవి అట్టి శూరత్వమే భూషణముగాఁ గల మహాత్ముఁడగు శ్రీకృష్ణమూర్తినే దుర్యోధనుఁడు లక్ష్యపెట్టఁడు మమ్ము లక్ష్యము సేయునా? యోచింపఁగా నాతనియందుఁ దప్పు లేదని చెప్పవచ్చును?

వ॥ ఏము పితామహ గురుకృపాచార్యులకు నమస్కరించి యస్మదీయ రాజ్యభాగంబునకై తొడరికయ్యంబుసేయువారము కౌరవులకుఁ బూని యెవ్వరుమాతోఁ జెనఁగినను వారిశస్త్రాస్త్రంబులు ధర్మప్రతిహతంబులగునని తలంచెదము పండ్రెండువత్సరంబులు వనవాసంబున నిడుములంబడి జనపదంబునం బదమూఁడగునేఁ డజ్ఞాతవాసాయాసం బట్లనుభవించివచ్చి మాతండ్రిపాలికిఁ బెనంగుమమ్ము నింద్రాదిసురసహాయులయ్యును ధార్తరాష్ట్రులు గెల్చువారేని ధర్మంబుకంటె నధర్మంబు బలవంతంబైనయదియగు నింతియకాని మాచేయునట్టిది కీడైనదిగాదేము వాసుదేవునిమున్నిడికొని నడుతుముగావున నీయుద్ధంబున జయంబు మాకుసిద్ధంబ యెల్లభంగులం బంధుసహితంబుగా గాంధారినందనులందునిమి యేము భూమిగొనుటతప్పదు గాండీవంబు దివియకయుఁ బగుడసువడయెడు బాణంబులు తమయంతన తూణీరంబుల వెడలెడుఁ దోలూడ్చు మహానాగంబునుంబోలెఁ గరవాలంబు తాన యొఱవెలికినిగుడుచున్నయది కావున మాకవశ్యంబును సంగరంబుసంభవించుఁ బాశుపతాదిదివ్యశరంబులం గురుపక్షప్రజాక్షయంబుచేసి శాంతింబొందెదము సూతనందనా నీవు సుస్థిరుండవై యింతయుం దెలియంబలుకవలయు నిమ్మాటలువిని కురువృద్ధుండగు బాహ్లికుండును బితామహుండగు భీష్ముండును గురుండగుకుంభసంభవుండును శిక్షకుండగు కృపాచార్యుండును గురుపుత్రుండగునశ్వత్థామయు సద్బుద్ధియగువిదురుండును ధర్మాచరణకల్యుండగుశల్యుండును నెయ్యదినిశ్చయించిపలికి రదియవ్వేడు సుయోధనాదు లాయుష్మంతులగువారుకాకయని పలికెననిచెప్పిన విని మందాకినీనందనుం డందఱువిన దుర్యోధనున కిట్లనియె.

టీ॥ ఏము = మేము పితామహగురుకృపాచార్యులకున్ — భీష్మద్రోణకృపులకు నమస్కరించి అస్మదీయ = మాయొక్క రాజ్యభాగంబునకై కోరెదరి = పూని కయ్యంబున్ = యుద్ధము చేయువారము కౌరవులున్ఁబూని = కౌరవులకై ఏవ్వరుమాతోఁ బేనంగెదరు వారి శస్త్రాస్త్రంబులు ధర్మపతిఘాతంబులగున్ = ధర్మముచేఁగొట్టఁబడినవియగును అనితలంచెదము పండ్రెండువత్సరంబులు వనవాసంబునన్ ఇడుమంబడి=కష్టముఁబడి జనపదంబునందు = మనుష్యులుండుచోట పదయాడగునేడు అజ్ఞాతవాసాయాసంబున్ — ఇతరులకుఁదెలియరాక యుండుటకై కలిగినశ్రమను అట్లనుభవించిపచ్చి మాతండిపాలికిన్ సంగరమునన్ ఇంద్రాదిసురసహాయులయ్యును = ఇంద్రుఁడు మొదలగు దేవతలసహాయము గలవారయ్యును ధార్తరాష్ట్రులు = ధృతరాష్ట్రపుత్రులు గెల్వఁగారేరి = గెల్వరేని ధర్మంబుకంటెన్ — ధర్మంబు బలవంతమైనది యగన్ — మించినదియగును ఇంతియకాని వాచెయునట్టిది = మేముచేయునది కీడైనదిగాదు ఏము నాఁడెదేవున్ ముష్టిగొని — ముంగుంచుకొని నడుపుము కావునన్ ఈయుద్ధంబునన్ యము మాకున్ సిద్ధించు ఎల్లభంగులన్ = అన్నివిధములచేతను కృష్ణసహితంబుగాన్ గాంగారెండనులన్ — దుర్యోధనాదులను తురిమి ఏము భూమిగొనుటతప్పదు గాండవంబు = ఇల్లు విలియకయ=ఈద్వయఁబడకయే గుడుసుపడియెన్ = వంగుచున్నది బాణంబులు తమయంతట మాకరంబులన్ — పొదులనుండి వెడలెడున్ తోయావ్వమహాసాంబురుంబోలె = సనుమపడలుచున్న పెనుపాము లె కరవాలము = పట్టాకత్తి నా ఒఱవెలికిన్ = వరనుండివెలుపలికి నిగుడుచున్నయది కావునన్ మాకున్ అనశ్యంబును = తప్పక సంగరంబు — యుద్ధము సంభవింపన్ పాశుపతాదిదివ్యశరంబులన్ = పాశుపతము మొదలగు దేవతల బాణములచేత కురుపక్షప్రజాక్షయంబుచేసి=కౌరవపక్షపుజనుల నాశముచేసి శాంతింబొందెదము నూతనందనా = యాతపుత్రుడా! నివ సుస్థిరుండవై = చలింపక ఇంతేయంతెలియంబలుకుదువుయున్ = ఇవి తెలియంజెప్పుము ఇమ్మాటలంపిరి కురవృద్ధుండగు = కౌరవులలో ముసలివాఁడగు బాహ్లీకుండును పితామహుండగు — తాతయగు భీష్ముండును గురుండగు కుంభసంభవుండును — ఆచార్యుఁడగు ద్రోణుఁడను శిక్షకుండగు=విద్యనేర్పువాఁడగు కృపాచార్యుండును గురుపుత్రుండఁగు నశ్వత్థామయు సద్బుద్ధియగు విదురుండును ధర్మాచరణకుండగు — ధర్మమునాచరించు యోగ్యుఁడగు శల్యుండును ఎయ్యది నిశ్చయించిపలికిరి వినియద్యోధున్ సుయోధనాదులగువారు =దుర్యోధనాదులు ఆయుష్మంతులగువారుగాక = జీవించియుందురుగాక అనిపలికెన్ అనిచెప్పెన్ విని మందాకినీనందనుండు = భీష్ముఁడు అందఱువినన్ దుర్యోధనునకున్ ఇట్లనియెన్

తా॥ మాతాతయగుభీష్మునకు ద్రోణకృపాచార్యులకును మొక్కి వారియనుమతిగొని మా రాజ్యభాగమునకైపూని యుద్ధము సేయుదుము కౌరవులకై యెవరుతోడ్పడినను వారి బాణములును ఖడ్గములును ధర్మమునకులోఁబడినవియై వ్యర్థములగునని తలంచియున్నాము పండ్రెండేండ్లు కఠినమగు వనవాసమును సంవత్సరకాలము జనసమూహమునందే యితరులకుఁదెలియరాక యుండుటయు నను కష్టములంబడి పిమ్మట మాతండ్రిదగు నగపాలు రాజ్యమునకై యుద్ధముసేయుచున్నాము దేవేంద్రాదుల సహాయమునుబొందినవారైనను ధృతరాష్ట్రపుత్రులు జయింపఁజాలినయెడల ధర్మమునకంటె నధర్మంబు బలముకలదియగును మేముగాఁ జెడుపని సెద్దియేనియుంజేయఁదలంపము శ్రీకృష్ణమూర్తిని ముందుంచికొని యుద్ధమునకుం దరలుదుము గావున నిందు మాకుం దప్పనిగెలుపుగలుగును మేము కర్ణునితోడ ధృతరాష్ట్రపుత్రుల నందఱ నుఱుమాడి రాజ్యముంగొనుట సత్యము

[illegible]ద్దయగు నాపనుప్పు పంపం[illegible]పకయే పం[illegible]మన్నది [illegible] వాని యంతటనే వెలువడుచున్నవి కుసుమవిడచు పెద్దతాచుపాము వలె నా[illegible] యిట్టు[illegible]మన్నది కాఁబట్టి యెల్లి[illegible] వినను మాకు యుద్ధమునడచుటసిద్ధము [illegible]వునిచేఁ [illegible]ందిన పాశుపతము [illegible]గు మహాస్త్రములచేఁ గౌరవపక్షము నాశ్రయించినవారినెల్ల నాశము చేసి సంతుష్టనొం[illegible]ము సంజయా నీవుభయపడక యీ మాటలన్నియుం దేటగాఁ జెప్పుము ఈమాటలన [illegible]ని మా [illegible]ము వృద్ధుఁడగు బాహ్లికుండును మా తాతయగు భీష్ముఁడును గురువగు [illegible] గురుపుత్రుండగు నశ్వత్థామయు, బుద్ధిమంతుఁడగు విదురుండును ధర్మ[illegible] కల్యాం[illegible] [illegible]ఖుంటురో యిద్దియే నడమనని దుర్యోధనాదులు బ్రతి[illegible] యిష్టనుందు [illegible] [illegible] సంజయా [illegible]ందు సెప్పఁగా [illegible]ని భీష్ముండు దుర్యోధనునితోడ నా[illegible]భయం[illegible] విన ని[illegible]

సీ॥ [illegible] కొలువున నున్న [illegible] త్రిపము [illegible] ।
[illegible] ।
[illegible] ।
[illegible] బృహస్పతి బ్రహ్మ [illegible]
[illegible] ।
[illegible] ।
[illegible] ।
[illegible] ।

[illegible]
[illegible]
[illegible]
[illegible] చూచి [illegible] మి[illegible] పెద్ద[illegible]
[illegible] యట్లు పోయెద[illegible] = [illegible] పెట్టువారివలె [illegible]
[illegible] బ్రహ్మ[illegible] చతురాస్యుడు - [illegible] బ్రహ్మ [illegible]
[illegible] తపము [illegible] కలి[illegible]
[illegible] = లోకమునకు మే[illegible] చరి[illegible] నరుఁడు నారాయ[illegible] మునుల[illegible]

తె॥ బ్రహ్మదేవుండు పెద్దకొలువునందుండఁగా దవేం[illegible]మాపులు వెదయునట్టు మి[illegible]లి కాంతితో నిద్దఱుపురుషులు మిక్కిలి మైత్రిచే నొకరినొకరొ[illegible]సికొనుచుం బోవుచుండఁగా బృహస్పతి వారింగని మీబోటి పెద్దలిందుండఁగా మిమ్ముం జూడనివారివలె నలక్ష్యముగాఁ జను చున్న యీ యిరువుర నెవ్వరని బ్రహ్మదేవునడిగెను అందుఁ కతండు మిక్కిలియాదరమున బృహస్పతి కిట్లనియెను మిక్కిలియగుతపస్సు శౌర్యప్రతాపము లనువానింగలిగి వీరిరువురును సర్వయుగంబులందునను లోకమునకు హితముసేయుటకై చరించుచుందురు వీరు నరుఁడు నారాయణుఁడు నను ప్రసిద్ధులగు మునులుసుమా! అనిపలికి.

౦॥ అనిమెంరియు

క॥ అనిమిషహితము దనుజనా। శనమును జేయుదు రధర్మ ♦ సంగ్రామమునగ।
ల్గినకోట దర్మపరులగు। జనముల గెలిపింతు రధిక ♦ సంరంభమునన్॥

టీ॥ అనిమిషహితమున్ = దేవతలకు మేలును దనుజనాశనమును = రాక్షసులకుచేటును చేయుదురు అధర్మసంగ్రామము = అన్యాయమగుకలత కలిగినకోటన్ అధికసంరంభమునన్ = మిక్కిలిపూనికతో ధర్మపరులగు జనములన్ = ధర్మమందాసక్తిగలవారిని గెలిపింతురు

తా॥ దేవతలకు శుభమును రాక్షసుల కశుభమును జేయుచుందురు అధర్మమగు యుద్ధము సంభవించినచోట మిక్కిలి పూనికగలవారై ధర్మపరులను గెలిపించుచుందురు

వ॥ దేవాసురయుద్ధంబునప్పు డింద్రుండు కొలిచి వీరి నారాధించి తోడి కొనిపోయి పౌలోమకాలకేయాదులగు ననేకదైత్యదానవులం జంపించి యింద్రునకు విజయంబు కావించె నదిమొదలుగా వీరల నెల్లవారలు నెఱింగియుందురు యిదియొక్కటే తేజంబు రెండురూపులై వెలుంగుచుండు నని చెప్పె వినోదార్థంబు జన్మాంతరంబు నొందిన మహాపురుషులుగదా యీయర్జునుండును వాసుదేవుండును సముద్రతీరంబున హిరణ్యపురంబు నొడిచి నివాతకవచకాలకేయుల నఱువదివేల నిర్జించి పర్జన్యునకు బ్రియంబు జేసె వాసుదేవుపరాక్రమంబు కంసనరకాసుర ప్రముఖనిఖిలదుష్టనిగ్రహంబునం బ్రసిద్ధంబుగాదె తెలియవిను మున్నరూపు సెప్పెన్

టీ॥ దేవాసురయుద్ధంబునప్పుడు — దేవతలకును రాక్షసులకును యుద్ధము గల్గినపుడు ఇంద్రుండు కొలిచి వీరి ఆరాధించి = కొలిచి తోడ్కొనిపోయి తోడగినన్ చనుదెంచి పౌలోమకాలకేయాదులగు దైత్యదానవులన్ చంపి ఇంద్రునకున్ విజయంబున్ = గెలుపును కావించి అదిమొదలుగాన్ ఎల్లవారలున్ ఎఱింగియుందురు ఇది ఒక్కటే తేజంబు = ఒకశక్తి రెండురూపులై వెలుంగుచుండున్ అని చెప్పెన్ వినోదార్థంబు = పొద్దుపుచ్చుటకై జన్మాంతరంబున్ = వేఱొకజన్మను ఒందిన మహాపురుషులు గదా = చెందినట్టియాపూజ్యులె గదా! ఈయర్జునుండును వాసుదేవుండును సముద్రతీరంబునన్ హిరణ్యపురంబున్ ఒడిచి = ఓడించి నివాతకవచకాలకేయులన్ అఱువదివేవురన్ = అఱువదివేలమందిని నిర్జించి పర్జన్యునకున్ = ఇంద్రునకు ప్రియంబుసేసెన్ వాసుదేవు పరాక్రమంబు కంసనరకాసుర ప్రముఖ నిఖిలదుష్టనిగ్రహంబునన్ = కంసుడు మొదలగు దుష్టులదండించుటచేత ప్రసిద్ధంబుగాదె = గణనకెక్కెనుగదా! ఉన్నరూపు సెప్పెదన్ = వాస్తవమునుబలికెదను తెలియవినుము

తా॥ దేవదానవులకు యుద్ధము పొసగినపుడు దేవేంద్రుడు వీరిని భక్తితో నాశ్రయించి తనకుదోడురమ్మనివేడగా నేతెంచి పౌలోమకాలకేయులు మొదలగు ననేక రాక్షసులంగూల్చి దేవేంద్రునకుం గెలుపొసంగిరి అదిమొదలుగా వీరలనందఱు నెఱింగియున్నారు ఇదియొక్కటే తేజమయ్యును రెండురూపములచే వెలుంగుచుండును, అని బ్రహ్మదేవుండు బృహస్పతికిం జెప్పెను పొద్దుపోకకై మఱియొకజన్మమును దరించిన యీమహాపురుషులె సుమా! ఈకృష్ణార్జునులు వీరిలో

వర్జనుండు సముద్రతీరమున హిరణ్యపురమును జయించి నివాతకవచకాలకేయులను పెక్కండ్రు రక్కసుల నుక్కడంచి దేవేంద్రునకు మేలుసేసె శ్రీకృష్ణునిశక్తి యాఁగంపనరకాసురాదులగు పెక్కండ్రు దుర్జనులం జక్కాడుటచేఁ దేటపడెనుగదా! అదియటుండనిమ్ము! యథార్థము పలికెదను

క॥ ఆయిరువురు నొకతలఁపున। నాయోధనమునకు నడుచు ♦ నట్టి యెడ।
న్వేయేల మనమకాదు। వైరి యెదిర్చి[?]ంధాఁక వారున ♦ లైనను నగపె॥

టీ॥ ఆయిరువురుకా ఒకతలఁపునకా = ఒకేయుద్దేశ్యముతో ఆయోధనమునకుకా = యుద్ధమునకు నడచునట్టియెడ నీకా = నడచునెడల మనమకాదు వేయేల — పెక్కుమాటలెందుకు వైరికా = యుద్ధమున తాఁకకా వారునకయినను వశమే

తా॥ ఆకృష్ణార్జునులు కూడికొన్నవారై యుద్ధమునకు పూనిరేని పెక్కుమాటలక్కఱలేదు మనముమాత్రముగాదు, యుద్ధమున వారికెదురై మోహరింప శివునకును సాధ్యముగాదు

క॥ సారథియు రథియునై యొక। తేరం గృష్ణులతిఘోర ♦ తేజస్స్ఫూర్తి।
స్ఫారతఁ దోఁచినవైనను। ధీరత వాటించి యెదుర ♦ నిలిచెదె యెవరు।

టీ॥ కృష్ణులు = శ్రీకృష్ణుఁడు నర్జునుఁడును ఒకతేరకా = ఒకరథమునందు సారథి యురథియునై = రథముతోలువాఁడును రథమందుండి యుద్ధముసేయువాఁడ నునై ఘోర తేజస్స్ఫూర్తిస్ఫారతఁ దోఁచినకా = మిక్కిలి భయంకరమగు ప్రతాపముయొక్క పెంపుతో సాఁగి యెదుటనిలచినప్పుడు ధీరతవాటించి = ధైర్యమునుపూని ఎవఁడకా = పిమ్మట నెదిరించగ నే — ఎఱుంగుదువుగాక

తా॥ శ్రీకృష్ణార్జునులిద్దఱు నొకరథమునందు రథికుఁడును సారథియునుగా నుండి మిక్కిలి భయంకరమగు ప్రతాపముయొక్క సేంద్రముతో నెదుటనిలచినప్పుడు నీవు వారియెదుట నిలుచుటకుం జాలినంత ధైర్యము నార్జించికొని పిమ్మట నెఱుంగుదువు సుమ్ము!

వ॥ అనుచు నాసుయోధనుం బలుకించి శాంతనవుం డిట్లనియె

తా॥ అనిపలికి భీష్ముండు దుర్యోధనుంగని మఱియు నిట్లనియెను

క॥ మది నామాట కొంతయు। బెదర వకార్యంబునందుఁ ♦ బ్రియము గలిగియుం
దగు కౌరవులకుఁగాలము। తుదియో కాకిట్టిగర్వి ♦ తుని నేమందున్॥

టీ॥ నామాటకుకా ఒంతయుకా = కొంచెమేని మదికా బెదరవు అకార్యంబునందుకా = చేయరానికార్యమునందు ప్రియముగలిగి = ఇష్టముతో ఉండుదు కౌరవులకుకా కాలముతుదియో కాక = చెడముట్టుకాలమువచ్చినదో యేమో ఇట్టిగర్వితునికా ఏమందుకా

తా॥ నేనెంతచెప్పినను నీవుకొంచెమేని మనంబున భీతిల్లుటలేదు చేయఁదగనికార్యములయందు నీకు పూనికమెండైయున్నది కౌరవులకుఁ జెడుముట్టుకాలము వచ్చెను గాఁబోలును నీబోటి గర్వగ్రస్తు నేమి చెప్పువాఁడను

గీ॥ హితములగు నాదువచనంబు ♦ లిపుడు వినని। వాఁడవై తేని యప్పుడు ♦ వారువడిర।
నీరువడి రనుమాటలు ♦ వినుగాక। శకునికర్ణదుశ్శాసను ♦ లస్మరింప॥

టీ॥ హితముంగు = మేలుసేయునట్టియగు నావచనంబులు = నామాటలు ఇప్పుడు విననివాఁడవు ఐతే — అప్పుడు వారుపడిరి వీరుపడిరి అనుమాటలు శకునికర్ణదుశ్శాసనుల్ సమ్మతింపన్ [illegible] మొదలగు వారు తృప్తిపడునట్లు వినుగా = విందువులెమ్మా!

తా॥ నీకుమేలు సేయువట్టివియగు నామాటలు నీవిపుడు వినవియెడల యుద్ధమునందు వారు వచ్చిరి వీరువచ్చిరియని యప్పుడప్పుడందెడుమాటలను నీకుమిత్రులగు నిర్ణ శకుని దుశ్శాసనులు తృప్తి చెందునట్లు వినుచుందువులెమ్మా!

వ॥ దుష్టకష్టనికృష్టాత్ములగు సైన్యమ్ముల్గూడి జెప్పె యుద్ధము గాని యొండు విన న్నెల్ల వెమిసేయవచ్చు నని పలికిన [illegible] గాంగేయున కిట్లనియె

తా॥ దుర్జనులును గరినులును [illegible] నీకర్ణాదులు మున్ముందుం జెప్పెడుమాటలు విందువుగాని, యితరులమాటలువినవు నీవుబాగుపడుమార్గమిఁక నెట్లుగలుగునని భీష్ముండుపలుకఁ గర్ణుండు కోపించి భీష్మునకిట్లనియెను

ఆ॥ [illegible] రాజదగునే యే నెన్ని [illegible] కొలిచి కుడిచి [illegible] లవ్రఁ జలముఁ
యెకు [illegible] నెగ్గపతికి మిత్రులకును మనుమలకు [illegible] తెం [illegible] [illegible]

టీ॥ ఇట్టులాడఁదగునె ఏను ఏమిచేసితిన్ కొలిచికుడిచి — సేవకవృత్తి చేసి జీవించి. పాడి = ధర్మవు అలవు = ఉపాయమును చలమున్ = శత్రువులవై మత్సరమును పలుకుట ఎంగున్ ఎగ్గె = కీడా? పతికిన్ — రాజునకును పుత్రులకున్ మనుమలకున్

తా॥ ఇట్లుపలుకవచ్చునా! నే నేమి యక్రమముంజేసితి? కరియొద్దసేవకుఁడనైయుండి వారివలన జీవించి ధర్మమును నీతియుఁ [illegible] మాటలాడుట తప్పునా? నేను ధృత రాష్ట్రునకును మిత్రులకును మనుమలకును [illegible] చేయుచుమందును

క॥ [illegible]
[illegible]

టీ॥ [illegible] యనన్ — [illegible] = రాజు ఇంతటమానిసిగాన్ — [illegible] లచేయున్ ఈనెఱవ్వనవాటలు — [illegible] మాటలు [illegible] — [illegible]

తా॥ నే నహితములగుమాటలు [illegible] నెరి [illegible] రాజేం [illegible] ప్పింతట యధికారి నిగా నేలచేయను నీకోట పూజ్యు [illegible] వరులలో [illegible] మాట లాడెదన్నా? అని కర్ణుండు పలుక భీష్ముండుధృతరాష్ట్రు [illegible] కట్లనియె

వ॥ అనిన విని భీష్ముండు ధృతరాష్ట్రున కిట్లనియె

భీష్ముడు కర్ణుని దిట్టి [illegible] ధృతరాష్ట్రునితో జెప్పుట

తే॥ ఒకట [illegible] నెనను వారియ [illegible] విజయుతవారిని బోల [illegible]
పాండవుల గెల్తునే [illegible] లు [illegible] విక్రమ [illegible] అగిలి॥

టీ॥ ఒకటనైనను వారియందుఁ = పాండవులలో ఒక్కఁడైనచిఱుతవానినిఁ = పసివాఁడగు నకుల సహదేవులలో నొకనిని పోలఁడు. నేను పాండవులఁ గెలుతునని సిగ్గులేక పలుకుచుండుఁ వీనిరజ్జులు = వీనిజంబపుమాటలు తులువలు = పోకిరులు ౼ = శ్రద్ధతో విందురు = విందురు

తా॥ ఈకర్ణుండొక్కవిషయమునను పాండవులలోఁ గడపటివానితోడను సరికాఁడు ఇట్లుండియు నేను పాండవుల గెల్తునని సిగ్గులేక ప్రేలుచుండును పోకిరులగువారు వీని వ్యర్థపుమాటలు శ్రద్ధతో వినుచుందురు

క॥ మగఁటిమి వారికి వీఁడెదు। రుగ నమ్మి సుయోధనుఁడు వి ♦ రోధము గొని స।
ర్వగుణాఢ్యులు బలవంతులు। నగుపాండునృపాల సుతుల ♦ నవమానించెన్ ॥

టీ॥ సుయోధనుఁడు వారికిఁ వీఁడు మగటిమిఁ = పౌరుషమున ఎదురుగనమ్మి విరోధముగొని = ద్వేషముంబూని సర్వగుణాఢ్యులు = సమస్తగుణములచేతను నొప్పినవారు బలవంతులు అగుపాండుసుతులఁ అవమానించెఁ

తా॥ దుర్యోధనుండు పౌరుషమునఁ గర్ణుండు పాండవులతోఁ బోరాడఁజాలినవాఁడని భావించి విరోధముంబూని సద్గుణవంతులును బలవంతులునునగు పాండవుల భంగపరిచెను

ఉ॥ ఒక్కఁడొకండనేకవిధ ♦ యుద్ధజయంబులు గొన్నవారు వా
రెక్కడ నేమి సేసెనితఁ ♦ డీతనితమ్మునిఁ గూలనేసి యు
క్కెక్కినపార్థుపైఁ గవిసె ♦ నే పసులాతఁడు గ్రమ్మఱింపఁగా
నక్కడ లేఁడె వీఁడు భవ ♦ దాత్మజుఁ గొల్పఁడె ఘోషయాత్రలోన్

టీ॥ ఒక్కఁడొకండు అనేకవిధ యుద్ధజయంబులు గొన్నవారు వారు ఇతఁడు ఎక్కడఁ ఏమిసేసెఁ అతఁడు = అర్జునుఁడు పసులు = గోవులను క్రమ్మరింపఁగా = వెనుకకుందోలినప్పుడు ఈతనితమ్మునిఁ కూలనేసి ఉక్కెక్కినపార్థుపైఁ = చేవచూపిన అర్జునునిమీఁదఁ కవిసెనే = సమీపించెనా? వీఁడు అక్కడఁ లేఁడె = లేఁడా? ఘోషయాత్రలోఁ భవదాత్మజుఁ = నీకొడుకును కొల్పడెఁ = పోఁగొట్టికొనిడెన

తా॥ ఆపాండవులొక్కరొక్కరే పెక్కువిధముల యుద్ధములుచేసి జయములం బొంది యున్నవారు ఈకర్ణుండెక్కడ నేమి చేసియున్నాఁడు ఉత్తరగోగ్రహణమున నర్జునుండు పశువుల నడ్డగించుచు వీనితమ్మునిం బడఁగొట్టి చేవచూపినిలచినపుడు వీడుఁవానిని డాయంజాలెనా? పాండవులు వనవాసముసేయుచో వీఁడు ఘోషయాత్రకుం బోయిన నీకొడుకగు దుర్యోధనునిం బోఁగొట్టుకొనియెంగదా! అప్పుడు వీఁడచట లేఁడయ్యెనా?

వ॥ ఈదుర్జాతుండు కర్ణుం డెఱుంగక నీతిబాహ్యుండై వలసినట్లు ప్రేలరిమాటలాడుచుండు నీవునుం గైకొని వినుచుండుదువు మేలకాక యనిన భీష్మపలుకులు విని ద్రోణుం డమ్మహారాజుతో నిట్లనియె.

తా॥ ఈపోకిరి యుక్తాయుక్తము లెఱుంగక నీతిలేక తోఁచిన ట్లెల్లం బ్రేలుచుండును నీవునుసమ్మతించి వినుచుందువు మంచిదేయగునని భీష్ముండు పలుక ద్రోణాచార్యుండు ధృతరాష్ట్రున కిట్లనియెను

ఉ॥ శాంతనవుండు సర్వకురు ♦ సంతతికిం గలవాఁడు గాఁడె య
త్యంతహితంబు లీపలుకు ♦ లాహవ మొప్పదు ధర్మసూతితోఁ
బొంతము మేలు దేవపతి ♦ పుత్రుఁడు సంజయుతోడ నాడిన
ట్లంతకు నోపు మీకుఁ దెలి ♦ యందగు ఖాండవదాహ మాదిగాన్

టీ॥ శాంతనవుండు = భీష్ముఁడు సర్వకురుసంతతికిన్ = సమస్త కౌరవులకును కలవాఁడుగాఁడె = చాలినవాఁడుగదా! ఈపలుకులు అత్యంతహితంబులు = మిక్కిలియనుకూలములు ఆహవమొప్పదు = యుద్ధముతగదు ధర్మసూతితోన్ = ధర్మరాజుతో పొంతము మేలు= ఒద్దిక మంచిది దేవపతిపుత్రుఁడు = అర్జునుఁడు సంజయుతోడ నాడినట్లు అంతకునోపున్ ఖాండవదాహమాదిగాన్ = ఖాండవమును గాల్చినదిమొదలు మీకుఁదెలియందగున్ = మీకుఁ దెలిసియుండును

తా॥ శంతనుపుత్రుండగు నీభీష్ముఁడు మీకౌరవులకందఱకును జాలినవాఁడు ఈతని మాటలు మీకు మిక్కిలి యనుకూలమైనవి యుద్ధముసేయుటతగదు ధర్మరాజుతో మైత్రిచేయుట శ్రేయము సంజయునితోఁ జెప్పినట్లుగా నర్జునుం డెంతటపనికేనియుం జాలును దేవేంద్రుని ఖాండవ వనమును దహించినది మొదలుగా మీ రెఱుంగనిదెద్దియులేదు

ఆ॥ శరశరాసనములు ♦ ధరియింప రెట్టులె। వ్వరును మగతనంబు ♦ వలను గలిగి
కయ్యమున జయంబు ♦ గైకొనరేయొరు। లర్జునుండ విజయుఁ ♦ డనఁగ నెగడె॥

టీ॥ ఎవ్వరును శరశరాసనములు = బాణములు విండ్లు ధరియింపరెట్లు = ధరించుట లేదా! ఒరులు = ఇతరులు మగతనంబున్ = పౌరుషమును వలను = నేర్పును కలిగి కయ్యమునన్ = యుద్ధమున జయంబున్ - కైకొనరే=పొందరా! అర్జునుండు విజయుఁడనఁగన్ = గెలుపుగలవాఁడను పేరున నెగడెన్

తా॥ లోకమున మఱెవ్వరును బాణములను విండ్లను ధరించుటలేదా! పౌరుషమును నేర్పును గలిగి యుద్ధములలో జయించుటలేదా? అట్టివారికెవ్వరికిని లభింపని విజయుఁడను పేరు వీనికింగలుగుట వీనిశక్తిచేత నేకదా!

క॥ మనవీటనకా దయ్య। ర్జునునకు సరివింటివానిఁ ♦ జూడఁగ లోకం
బున నెందు లేమి దెల్లం। బనుమానము లేదు తోడర ♦ నగునే వానిన్॥

టీ॥ చూడఁగన్ అయ్యర్జుననకున్ సరివింటివానిన్ = వింటినిధరించి సమానుఁడైన వానిని మనవీటనెకాదు = మనపట్టణమునమాత్రమేగాదు లోకంబుననెందున్ లేమి తెల్లంబు = స్పష్టము. అనుమానములేదు వానిన్ తొడరనగునే = తాఁకవచ్చునా?

తా॥ యోచింపఁగా నర్జునునితో సమఁడగు వింటివాఁడు మనపట్టణమునమాత్రముగాదు లోకమున నెందునులేఁడనుట స్పష్టము ఇందులకనుమానములేదు వానితో నెదుర్కొనందగునా

వ॥ అని చెప్పి యప్పాటఁ [illegible] సేసిన భీష్మద్రోణులపలుకులు లాదరింపక వారి సదుత్తరంబులికి [illegible] తదనురూపంబుగా సంభాషింపక ధృతరాష్ట్రుం [illegible] యు [illegible] పాండవులకలరి వార్త లడుగుటకు సంజయుదిక్కు మొగంబై [illegible] జూచి కురుపతిపరుల [illegible] బ్రాహ్మణులదెస నిరాశులైయుండి [illegible] సంజయునితో నిట్లనియె

టీ॥ అనిచెప్పి యప్పాటన్ = అట్లు పరమ హితోపదేశంబు = మిక్కిలియనుకూలపుగునుపదేశమును చేసినన్ భీష్మద్రోణులపలుకులు ఆదరింపక = వినక వారికిన్ సదుత్తరంబులికి వారలతోడన్ తదనురూపంబుగాన్ — అందుకుందగినట్లు సంభాషింపక ధృతరాష్ట్రుండు వెండియున్ పాండవులసం [illegible] లు అడుగుటకున్ సంజయుదిక్కు మొగంబైనన్ చూచి కురుపతి — [illegible] వారలను [illegible] బ్రాహ్మణులదెసన్ నిరాశులై = ఆశలువిడచి ఉండిరి భీష్మ [illegible] — ధృతరాష్ట్రుండు సంజయునితోన్ ఇట్లనియెన్

[illegible] విన్నవించిన [illegible] అనుకూలము [illegible] ద్రోణుండు పలికెను ఆభీష్మద్రోణుల [illegible] వారి [illegible] యుత్తరము [illegible] వారిమాట [illegible] రింపక ధృతరాష్ట్రుండింక పాండవులమాటలు వినఁగోరినవాఁడై సంజయుని [illegible] వారిసేన [illegible] యుపకరణములు (ఈ [illegible] సంధియొనరించి [illegible] యించుకొని) తమతమపాణి [illegible] మీఁద [illegible] చినవారై తెలుసును సంజయునితో [illegible] యెను

సీ॥ [illegible]

[illegible]

[నాఁ

[illegible] యిచ్చటం [illegible] — యుదమున [illegible] ఎవ్వరి [illegible] యు ము [illegible] కడ గువాఁడు — [illegible]

[illegible] యేమిమోదించుచుండును ఇచ్చటనే [illegible] వారించి [illegible] యుండ [illegible] ఎవ్వరి [illegible] యతండు గౌరవులమీఁదికి యుద్ధయాత్రచేయును

వ॥ అని [illegible] సంజయుండు వెచ్చ నూర్చి అచ్చపడి మూర్ఛవోయినచందంబున [illegible] మఱుడం జేష్టలుదక్కియుండి కొండొకసేపునకుఁ జిత్తం బొక్కింతసేసి [illegible] యక్కటా యీభూపాలుం డింత బేలయగునే యుధిష్ఠిరుం డెవ్వరిఁ గోని యెత్తి వచ్చువాఁడని యడుగుచున్నవాఁ డింత యెఱుంగనివాఁ డెంతసెప్పినను దెలియనేర్చునే [illegible] తనిభంగి [illegible] కొడుకుల తెఱంగు వేఱ యెన్ననేల యేమింక నేమనువాఁడనైనను [illegible] మాటకుం దగినమాఱుమాట పలుక వలయునకాదె యని తలంచి ధృతరాష్ట్రున కిట్లనియె.

టీ॥ అనినన్ విని సంజయుండు వెచ్చనూర్చి = వేడిగశ్వాసవిడచి రిచ్చవడి = చట్టువడి మూర్ఛపోయిన చందంబునన్ డెందంబుమగుడన్ = మూర్ఛపోయినట్లు మనస్సుపోలఁగా చేష్టలుదక్కియుండి=కదలకయుండి కొండొకసేపునకున్ చిత్తంబొక్కింత చేసికొని అక్కటా! ఈభూపాలుండు ఇంతబేలగునె = ఎంతవెఱ్ఱివాఁడు యుధిష్ఠిరుండు = ధర్మరాజు ఎవ్వరిఁగొని ఎత్తివచ్చువాఁడు అనియడుగుచున్నవాఁడు ఇంతయెఱుంగనివాఁడు ఎంతచెప్పినను తెలియనేర్చునే. ఇతనిభంగియిట్టిదనినన్ = ఇతండేయింతటిబుద్ధిహీనుఁడని చెప్పవలయుచోట కొడుకుల తెఱంగు వేఱె ఎన్ననేల ఏను ఇంకన్ ఏమనువాఁడన్ అయినను నన్నడిగిన మాటకున్ తగిన మఱుమాటలు పలుకవలయు-నకాదె=పలుకవలెనుగదా! అనితలంచిధృతరాష్ట్రునకున్ ఇట్లనియెన్

తా॥ అనిధృతరాష్ట్రుండు పలుకుటవిని సంజయుండు వేడిమిగా శ్వాసవిడిచి చట్టువలె మాటకుండి మూర్ఛపోయినట్లు మనంబుపోలఁగాఁ గదులకయుండి కొంతసేపటికిం జిత్తంబునొక్క తెఱంగుచేసికొని, కటకటా! ఈ గ్రుడ్డిరాజెంతవెఱ్ఱివాఁడు, ధర్మరాజెవరిని వెంటఁగొనివచ్చునని యడుగుచున్నాఁడు ఈపాటితెలియనివాని కేమిచెప్పియు నేమిలాభము వృద్ధుండగు నీతండే యింతయవివేకియైయుండ మూర్ఖులగు నీతనికొడుకులవిషయము వేఱుగ యోచింపవలసియుండదు నేనుజెప్పవలయునదేమియున్నది అయినను నన్నడిగినందులకుం దగినయుత్తరము చెప్పవలయుంగదా! అనియోచించి యాతనికి సంజయుండిట్లనియెను

చ॥ వినుము నరేంద్ర పాండునృపతి ♦ వీపతి యగ్రసుతుండు సంధి సే ।
యన మదిఁ గోరు మీరు తమ ♦ యయ్యసగంబును భూమి యీక తి ।
క్కిన మఱి కాని ముంద రొక ♦ కీడుఁ దలంపఁడు మీబలంబు నె ।
ల్లను మదిఁ జీరికిం గొనఁడు ♦ లావున నేలఁ గొనం దలంచినన్ ॥

టీ॥ నరేంద్ర = రాజా! వినుము పాండునృపతీపతి యగ్రసుతుండు = పాండురాజు పెదకొడుకు సంధిసేయన = సందిచేసికొనుటకే మదిన్ కోరున్ మీరు తమయయ్యసగంబును భూమిన్ ఈకతక్కినన్ - ఇయ్యనిచో మఱికాని = పిమ్మటనేకాని ముందఱ ఒకకీడున్ తలంపఁడు లావునన్ = బలముచే నేలన్ కొనన్ తలంచినన్ మీబలంబునెల్లను చీరికిం గొనఁడు = కొంచెమేనిలక్ష్యపెట్టఁడు

తా॥ ఓరాజా! వినుము! పాండురాజునకుం బెద్దకొడుకగు ధర్మరాజు మీతోడనొద్దికగా నుండనే కోరుచున్నవాఁడు అతనితండ్రిదగు సగముభాగమును మీరియ్యక పోయిననేకాని ముందుగ మీకేపాటిహానియుంజేయ నతండుతలంపఁడు భుజబలముచేతనే రాజ్యమును సాధించి కొన నతండు దలంచునేని మీసేనలనించుకయేని లక్ష్యపెట్టఁడునుమా!

వ॥ అతం డెవ్వరిం గొని యెత్తివచ్చువాఁడని యడిగితివి నీయెఱుంగనివార లం గెవ్వరుగల రవధరింపుము

తా॥ ధర్మజుం డెవరిసాహాయ్యముచే యుద్ధయాత్రసేయునని యడిగితివిగదా! అచ్చట నీకుందెలియనివా రెవ్వరునులేరు, అయినను జెప్పెదను వినుము

మ॥ బకవిధ్వంసి జటాసురాంతకు హిడిం ♦ బ ప్రాణహారిణుఁ గీ
చకనిర్మూలను నెల్లలోకములు సమరో ♦ త్సాహైకశీలప్రవ ।

ర్తకు నాగాయుతసామ్యకీర్తితబలో ♦ దగ్రుం బ్రతివ్యూహదా ।
హకు భీముం గొని వచ్చె ధర్మజుఁడు బా ♦ హాటోపముం జూపఁగన్ ॥

టీ॥ బకవిధ్వంసిన్ = బకాసురుని నాశనముసేసినవానిని జటాసురాంతకున్ = జటాసురునిం జంపినవానిని హిడింబప్రాణహరీ ఖనిన్ = హిడింబాసురుని ప్రాణము దుదముట్టించినవానిని కీచకనిర్మూలనకేళిలోలున్ = కీచకుల నాశనముసేయు క్రీడయం దాసక్తి వహించినవానిని సమరోత్సాహైకశీలప్రవర్తకున్ = యుద్ధమున కాశపడు స్వభావముంగలవానిని నాగాయుతసామ్యకీర్తితబలోదగ్రున్ = పదివేలయేనుఁగులతో సమముగాఁ బ్రఖ్యాతింగన్న బలముచే భయంకరుఁడైన వానిని ప్రతివ్యూహదాహకున్ = శత్రువుల మోహరములఁ గాల్చువానిని భీమున్ బాహాటోపముంజూపఁగన్ = భుజములగర్వముం జూపుటకు ధర్మజుఁడు కొనివచ్చెన్

తా॥ బకాసురుని నాశనముసేసినవానిని, జటాసురునిం గూల్చినవానిని, హిడింబుని దుదముట్టించినవానిని కీచకుల నిర్మూలముసేసినక్రీడయందు దమిచిగలిగినవానిని యుద్ధమున కెప్పుడును త్సహించు స్వభావము లవానిని బదవేలు యేనుఁగులతోఁ దుల్యముగాఁ గొనియాడంబడిన బలముచే భీకరుఁడైనవానిని శత్రువుల సేనల యొల్లను భస్మముసేయువానిని భీమసేనుని వెంటఁగొని ధర్మజుండు భుజబలముం బ్రకటించుటకై వచ్చెను జుమా! వెండియు

వ॥ మఱియును

మ॥ అటమిన్నందినయట్టివానిపొడ వెం ♦ తన్నట్లు ఫాలాక్షు నె ।
క్కటికయ్యంబునఁ గిన్నఁ బల్గురుభుజా ♦ గర్వంబు లెక్కింపుమం ।
తటివానిం గొని ధర్మసూతి సమరో ♦ త్సాహంబుమై నెత్తి వ ।
చ్చుటకుం గొంకునె వీఁపు సక్కనయి ని ♦ ల్చుంగాక మీసైన్యముల్ ॥

టీ॥ అటన్ మిన్నందిన యట్టివానిపొడువు = ఆకాశమునంటియున్నవాని పొడుగు ఎంత, అన్నట్లు ఫాలాక్షున్ = శివునిన్ ఎక్కటికయ్యంబునన్ = అసహాయమగు యుద్ధమున కన్నఖల్గును భుజాగర్వంబు లెక్కింపుము = చూచినట్టి యర్జునుని భుజముల బలమునుగణింపుము ధర్మసూతి = ధర్మరాజు అంతటివానింగొని సమరోత్సాహంబుమైన్ = యుద్ధపుఱాకతో ఎత్తివచ్చుటకున్ కొంకునె = సందేహించునా? మీసైన్యముల్ వీఁపుచక్కనయి నిల్చుంగాక — వెన్నుచూపి పరుగెత్తును జుమా!

తా॥ ఆకాశము నంటియున్నవానిపొడ వేపాటియని యడుగ నక్కఱలేనియట్లుగా నసహాయమగు యుద్ధమున బాహాబాహిం బోరాడి రుద్రునిం బ్రత్యక్షముసేసికొనిన యర్జునుని భుజబలమేపాటియో గణింపుమా! అట్టిమహాశూరునింగొని ధర్మజుండు యుద్ధమునకువచ్చుటకు సంశయించునా! అప్పుడునీసేనలు వీఁపుచూపి పరుగెత్తక నిలుచుటచూతువుగాక

తే॥ నకులు సహదేవుఁగొని ధర్మ ♦ నందనుండు। మొనసి కౌరవబలముల ♦ ముట్టికొనఁగ ।
దలఁచి తఱి వేచి వచ్చుట ♦ ధరణినాథ । సింగములఁ బట్టి వేఁటాడు ♦ భంగి గాదె ॥

టీ॥ ధరణినాథ = రాజా! నకులున్ సహదేవున్ కొని ధర్మనందనుండు మొనసి = కూడి కౌరవబలములన్ ముట్టికొనఁగన్ = సమీపింపఁగా తలఁచి తఱివేచి = సమయముం జూచి వచ్చుట, సింగములన్ పట్టి వేఁటాడుభంగిగాదె = వేఁటాడునట్లుకదా!

తా। రాజేంద్రా! ధర్మరాజు నకులసహదేవులను గొని సన్నద్ధుండై కౌరవసేనలను దాఁకుట కుద్దేశించి యుక్తమగుకాలమున వచ్చుట సింగము నను జెతంగొని వేటాడినట్లుకాదా!

తే॥ ద్రౌపదేయులునాసుభ♦ద్రాసుతుండు।నుక్కుతునేయులుగా రెమి♦మ్మనుకుమార।
వరులఁగొని యోర్చువాఁ డయి♦వచ్చధర్మ।పుత్రుఁడిదినీకుఁజూడంగఁ♦బోలదెట్లు।

టీ॥ ద్రౌపదేయులుꣳ = ద్రౌపదిపుత్రులును ఆసుభద్రాసుతుండుꣳ ఉక్కుతునేయలుగారె ధర్మపుత్రుఁడ అక్కుమారులꣳ గొని ఓర్చువాఁడయివచ్చుꣳ = నిన్ను జయింపుటకయివచ్చును ఇది చూడంగꣳ నీకుꣳ పోలదెట్లు = తృప్తిగానుండలేదా!

తా॥ ద్రౌపదిపుత్రులును సుభద్రపుత్రుఁడగు నభిమన్యుండును నుక్కుతునకలవంటివారు గారా! ఆ పుత్రరత్నములను వెంటఁబెట్టుకొని ధర్మజుండు మిమ్ముంగెలుచుటకై వచ్చును ఇట్లు నీబుద్ధికిందోఁపదయ్యె నెమో! అని మఱియు నిట్లనియెను

వ॥ అని చెప్పి వెండియు నిట్లనియె

క॥ వృష్ణికుమారోత్తముఁడా। కృష్ణునితమ్ముండు సాత్యకియు దవదహనా।
త్యుష్ణప్రతాప దీప్తుఁ। కృష్ణాసోదరులుఁ దలఁపఁ♦ గేవలులె నృపా॥

టీ॥ కృష్ణునితమ్ముండు సాత్యకియుꣳ వృష్ణికుమారోత్తముఁడు = వృష్ణికులమువారిలో బలవంతుఁడు దవదహనాత్యుష్ణప్రతాపదీప్తులు = కార్చిచ్చువలెమిగులవేండ్రమగు ప్రతాపముచే వెలింగినవారు కృష్ణాసోదరులు=ద్రౌపది తోఁబుట్టువులు తలఁపꣳ కేవలులె =సామాన్యులా

తా॥ యాదవులలో నుత్తముఁడును శ్రీకృష్ణునితమ్ముండు నగు సాత్యకియును, కార్చిచ్చువలె వేండ్రమగు ప్రతాపముచే వెలుంగువారగు ద్రౌపదియన్నదమ్ములు (శిఖండిధృష్టద్యుమ్నులు) సామాన్యులగుదురె? రాజా

సీ॥ శౌర్యోజ్జ్వలుండు పాం♦చాలభూనాథుండు మహితవిక్రముఁడగు♦మత్స్యవిభుఁడు।
నధికధైర్యాన్వితు♦ లతనితమ్ములు దగ్రతేజస్కులైన త♦దీయసుతులు।
నన్నదమ్ములు ప్రతా♦పోన్నతు లేవురు కేకయపతులు న♦క్షీణబాహు।
శక్తియుక్తులు జరాసంధసూనుం సహదేవుండు నాజయ♦త్సేనవిభుఁడు॥

తే॥ వినుము శిశుపాలతనయులు♦విర్యధనులు।ధృష్టకేతుండు వృషభుండు ♦దీవ్రవిరాని।
నోడి యదుభర్త చేకితా♦నుండు దర్ప। పనుఁడు శైబ్యనృపాలుండుఁ♦గలరుగా ద॥

టీ॥ శౌర్యోజ్జ్వలుండు = శూరత్వముచే నొప్పినవాఁడు పాంచాలభూనాథుండు = పాంచాలరాజును మహితవిక్రముఁడగు = మిక్కిలి ప్రతాపముగలవాఁడగు మత్స్యవిభుఁడు = విరాటరాజును అధికధైర్యాన్వితులు = మిక్కిలి ధైర్యముతోఁ గూడినవారు అతనితమ్ములును ఉగ్రతేజస్కులైన = మిక్కిలిప్రతాపవంతులగు తదీయసుతులుꣳ = వానికొడుకులును అన్నదమ్ములు ఏవురుకేకయపతులుꣳ = కేకయరాజులైదుగురును ప్రతాపోన్నతులు = ప్రతాపముచే నధికులు జరాసంధసూనుఁడు=జరాసంధుని కొడుకు సహదేవుండుꣳ అజయత్సేనవిభుఁడుꣳ అక్షీణబాహుశక్తియుక్తులు=తఱుఁగనిభుజబలములతోఁ గూడినవారు వినుము శిశుపాలతనయులు

= శిశుపాలుని కొడుకులు ధృష్టకేతుండును వృషభుండును వీరధనులు = వీరులును ఘనముగాఁగలవారు యదుభర్త = యాదవ ప్రభుఁడగు చేకితానుండు తీవ్రరణశౌర్యుఁడు = దారుణమగు యుద్ధములయందు రుచిగలవాఁడు దర్పఘనుఁడు — దర్పముచేనధికుఁడగు శైబ్యనృపాలుండును = శైబ్యుఁడను రాజును కలరుగాదె = కలరుగదా!

తా॥ శౌర్యముచే వెలుఁగుచున్నవాఁడగు పాంచాలరాజును మిక్కిలిప్రతాపవంతుఁడగు విరాటరాజును విశేషధైర్యమునుగలవారగు నాతని తమ్ములును ప్రతాపవంతులగు వారికొమరులును మిక్కిలిదర్పముగలవారగు కేకయరాజులైదుగురన్నదమ్ములును మిక్కిలి భుజబలమునుగల జరాసంధపుత్రుఁడగు సహదేవుండును జయత్సేనుండును యుద్ధోత్సాహముగలవారగు శిశుపాలుని పుత్రులు ధృష్టకేతుండును వృషభుండును దారుణమగుయుద్ధమున నిచ్ఛగలవాఁడును యాదవప్రభుఁడునగు చేకితానుండును దర్పముచేనధికుఁడగు శైబ్యుఁడను రాజును యుద్ధమున కున్నవారుగాదా!

క॥ వీరెల్లఁ బాండురాజకు । మారులపాటునకుఁ గుందు [illegible] ।
వారిపగదీర్పఁ గడఁగెడు । వారల [illegible] ॥

టీ॥ వీరెల్లన్ పాండురాజకుమారుల పాటునకున్ = పాండవుల కష్టమునకు కుందుమనములతోడన్ = దుఃఖించు మనస్సులతో వారిపగన్ తీర్పన్ కడఁగెడువారలు = పూనుకొనువారు గాక అందున్ లేఁతివారలు = ఇతరులు కలరే!

తా॥ వీరందఱుఁ బాండవులు పడుచున్నకష్టములను జూచిచూచి దుఃఖించుచున్న మనస్సులుగలవారై వారిద్వేషమును దీర్చుకొనుటకుఁ బూనుదురుగాని యూరకుండువారు కారు లేరుసుమా!

వ॥ భీమసేను సూనుండు ఘటోత్కచుండు దండ్రకంటెను బాహుబలంబునను [illegible] మాయాబలంబున మహాబలంబు నెల్లఁ గెలుచు మఱియును [illegible] నత్తరంబునం గలుగువరనాయకులు నానాసేనాసమన్వితులయి వచ్చి [illegible] విదిగొనిన మనుమర్నారదయి [illegible]

తా॥ భీమసేనుని పుత్రుఁడగు ఘటోత్కచుఁడనువాఁడు భీమునికంటెను బలవంతుఁడును త్సాహవంతుఁడునుజుమా! వాఁడు రాక్షసమాయచే మనసేనయంతయుం గ్రిందుపడునట్లును తూర్పునుండియు నుత్తరమునుండియు వచ్చియున్నరాజులు సేనాసమేతులై యగ్గపెనను ఓడికట్టుదుమనుచున్నారు అదియంతయునట్లుండఁగా

క॥ సకలభువనములు [illegible] । [illegible] । ధీమంతుఁడు [illegible] ।
పెంకొడుకు గలఁడు ధర్మజు । [illegible] సెలుచునె [illegible] ॥

టీ॥ అధిపా = రాజా! సకలభువనములన్ = సమస్తలోకములను అలచేతన్ తేరంజాలినట్టధీమంతుఁడు = తేజాలినబుద్ధిమంతుఁడు పెంకొడుకు ధర్మజునకున్ కలఁడు అతఁడు ఎత్తిరాక = యుద్ధయాత్రసేయక నిలుచునె

తా॥ రాజా! సమస్తలోకముల నఱచేతికిందేఁజాలినంతటి శక్తిగల దేవకీదేవి పుత్రుం డగు శ్రీకృష్ణమూర్తి ధర్మజునకుం జొక్కైయున్నాఁడు ఇఁక ధర్మరాజు యుద్ధయాత్ర సేయక యెలు మనా? అనిసంజయుఁడు పలుకఁగా ధృతరాష్ట్రుండు వానికిట్లనియెను

వ॥ అని చెప్పిన సూతపుత్రునకు నంబికాపుత్రుం డిట్లనియె

ధృతరాష్ట్రుఁడు భీమసేనాదుల పరాక్రమంబులఁదలంచి దుఃఖించుట

క॥ వారిదెస నీవు సెప్పిన । యారథికులు ప్రబలు లగుదు ♦ రందఱు నైనన్ ।
వారెల్లను నొకతల య । మ్మారుతి యొకతల బలప్ర ♦ మాణము సూడన్ ।

టీ॥ వారిదెసన్ నీవుచెప్పినయారథికులు అందఱున్ ప్రబలులగుదురు అయినన్ చూడఁజూడన్ వారెల్లను ఒకతల = ఒకపాటియు అమ్మారుతి = ఆభీమసేనుఁడు ఒక[illegible] [illegible]ంపట్టుగా నుండును

తా॥ సంజయా! వారిపక్షమున నీవుచెప్పిన రథికులందఱును బలవంతులనుటకు శంకలే[illegible] బలముయొక్క మితిని యోచింపఁగా నారాజులందఱు నొకవైపును భీమసేనుం డొకవైపు నాఁ దలంపవలయును

చ॥ భయముఁ దలంచినన్ మనము ♦ భీతిఁ గలంగుచు నున్న నాకు రే ।
యినేమియు నిద్ర రా దతని ♦ నెత్తి మార్కొనఁ జాలునట్టివాఁ ।
డీమొనన్ లేఁ డతం డలుక ♦ నెత్తినయాగవ కాలదండము ।
ద్దామవిలాసుఁడై కురుక ♦ దంబములో విహరింప కుండునే ॥

టీ॥ భయమున్ తలంచినన్ మనము = మనస్సు భీతిన్ కలంగుచునుండఁగా నాకున్ రేలు = రాత్రులయందు ఏమియున్ నిద్ర రాదు అతనినెత్తైనన్ = అతనియుద్ధమున మార్కొ[illegible] = ఎదిరింప జాలునట్టివాఁడు ఈమొనన్ = ఈసైన్యమున లేఁడు అతండు అలుకన్ ఎత్తినయాగవ = ఎత్తినట్టిగద కాలదండము = యమునియొక్క దండము ఉద్దామ విలాసుఁడై = [illegible]పెంపుగలవాఁడై కురుకదంబములోన్ = కౌరవసమూహమున విహరింపకుండునే = [illegible] యుండునా?

తా॥ భీమసేనునిఁ దలఁచిలినా నామనస్సు భయముచేఁ జలించుచుండును రాత్రులందు నాకు నిద్దురపట్టుటయేలేదు యుద్ధమున నాతని నెదిరింపఁజాలిన శూరుండొకఁడైనను మనసైన్యములో లేఁడు అలుకతో నాతం డెత్తినట్టిగద యమునిదండమనందగును గాన వేఁటగాఁ[illegible]ందు విచ్చలవిడిగాఁ గౌరవులలోఁ దిరుగాడకుండునా?

తే॥ చిఱుతనాఁడును వాఁడు నా ♦ శిక్షఁ బోఁడు । వీరు చివ్వకుఁ జొత్తురు ♦ వైర మెత్తి ।
వానిచేఁ బీడ వడియును ♦ మాన రదియ । కాదె యీ భేదమున కెల్లఁ ♦ గారణంబు ।

టీ॥ చిఱుతనాఁడును = పసితనమునను వాఁడు నాశిక్షన్ = నాయాజ్ఞయందు పోఁడు = వర్తించుటలేదు వీరు వైరమెత్తి = విరోధించి చివ్వకుఁజొత్తురు = కలహించుచుందురు వానిచేన్ పీడఁబడియును = నొచ్చియు, మానరు ఈభేదమునకెల్లన్ కారణంబు అదియ కాదె = అదేకదా!

తా॥ పసితనమునను వాఁడు (భీముండు) నా యాజ్ఞయందుండుటలేదు ఈ బాలుఁడు నాతో ద్వేషించి పలుమఱు కలహించుచుండును వానిచే నొచ్చియు మారకుండుటలేదు ఊరుబలము నకెక్కు సద్దయి నారక మై పరితపించెను

క॥ సమరమున హైడింబాసని । గమితియు నాతని కెదుర్ప ♦ జాలరు భీముని । [illegible] ♦ [illegible] యెదురను ।

టీ॥ హైడింబాసనమితియుఁ = [illegible] సమరమునన్ = యుద్ధము [illegible] ఎదుర్ప జాలరు [illegible] భుజంబులచే [illegible] ఒకరుఁ [illegible] = [illegible] ఎదురన్ [illegible]

తా॥ [illegible] సమూహములంబోఁడి యుద్ధమున వానితో [illegible] భుజము [illegible] [illegible] యెదుట [illegible]

మ॥ [illegible] ♦ [illegible] ।
[illegible] ♦ [illegible]
[illegible] ।
[illegible] ♦ నాగాయుధము [illegible]

[illegible]

[illegible] ♦ [illegible] ।
[illegible] । [illegible] ♦ [illegible] వాఁడే॥

టీ॥ కరిగాయుధము = ఖడ్గము గద మొదలగు పరికరము ఏమియునులేక బాహుబలమునన్ — భుజబలముచేత కరిగలన్ = ఏనుఁగులవలె అడరినను = తాఁకినవో వృకోదరున్ = భీముని ఒకఁడు ఎదురన్ నిల్చి తలపడువాఁడె = పోరాడువాఁడా?

తా॥ ఖడ్గము గద మొదలగు నాయుధములేవియును లేకయే కేవలభుజబలముచే మదపుటేనుంగువలె నెదుర్కొన్న యట్టిభీమసేనునెదిరించి పోరుటకేని యూరకనిల్చుటకేని చాలినవాఁడెవండు గలండు?

సీ॥ ప్రళయకాలసముద్రము ♦ భంగిఁబొంగి కడు భయంకరుఁడగు భీము ♦ గడవ నీఁడ
వశమె నాపుత్త్రులకు విధి ♦ వశము నొంది యెదిరి దమ్ముల నెఱుఁగరు ♦ మదముకతన

టీ॥ ప్రళయకాలసముద్రము భంగిన్ పొంగి కదుభయంకరుఁడగు భీమున్ కడవ నీఁడన్ = తప్పించుకొనుటకు నాపుత్త్రులకున్ వశమె = సాధ్యమా! విధివశమునొంది = విధిక దుపై మదముకతన — మదముచే ఎదిరిన్ తమ్ములను ఎఱుఁగరు

తా॥ ప్రళయకాలమందలి సముద్రమువలెఁ బొంగి మిక్కిలి భయమును గలుగఁజేయుచున్న భీమసేనుని బాధనుండి తప్పించుకొనుటకు నాకొడుకులకు సాధ్యమా! విధికిలోఁబడినవారుగావున మదించి యెదుటివారి శక్తిని దెలిసికొనం జాలకున్నవారు

కం॥ చిచ్చునకుఁ దోడు కరువలి । వచ్చినగతి భీముదర్ప ♦ వారవిహారం ।
బచ్చుపడఁగ పార్థుపై నెవ్వఁడు వెసవచ్చు గాండి ♦ వంబును దాల్చన్॥

వ॥ సంజయా వినుము నిక్కువంబు సెప్పెద

టీ॥ చిచ్చునకున్ = మంటకు తోడు కరువలి వచ్చినగతిన్ = గాలివచ్చినట్లు భీము దర్పవారవిహారంబచ్చుపడఁగన్ = భీముని యొక్క యడ్డులేనిరీతి సాగుటకు పార్థుపైన్ = సవ్యసాచిపై ఎవ్వఁడు గాండివంబును దాల్చన్ వెసవచ్చున్ = శీఘ్రమున వచ్చును

తా॥ మంటకు గాలితోడ్పడినట్లు భీముండు కురుసైన్యమున స్వారాళముగా సంచరించుటకు గాను మైయర్జునుండు గాండీవమునుబూని వేగమునవచ్చును ఇంతయేల సంజయా వాస్తవము తెలిఁగించెద వినుము

ఆ॥ సమరముమునఁగఁటేమి కేఁ । యేయుగముల జూడ వినఁగ ♦ నెందును గలఁడె
యొరుని నాకుఁ దెయ । యుట కతఁ దోఁపు రిత్త ♦ సెప్పెడువాఁడే॥

టీ॥ అయ్యనుని పేరుమునను = అర్జునుని పేరుమునను ... = పాట ఏయుగములన్ ... వినఁగన్ ఎందున్ ... నీయెదురన్ అడ్డింతయున్ చేయు ... పొలుచు ... సెప్పెడువాఁడే = అసత్యము లాడువాఁడుగాఁడు

తా॥ బలపరాక్రమములచే నర్జునుంబలినవాని నేయుగంబునను లోకంబుల నెందునను గని యెఱుంగము నేతొల్లి నాయందు సెప్పినంతయుం జేయుటకుం జాలినవాఁడు సుమా! అర్జునుండు వట్టిమాటలాడువాఁడు గాఁడు

సీ॥ ఎక్కిడుగాండీవంబు నరి ♦ కెక్కి వెలుంగుట మీఁదఁ గేశవుం ।
డక్కజమైన తేజ మది ♦ యాసపడండు దనంత నర్జునుం ।
డొక్కఁడ వైరిసేనలకు ♦ నొడ్డినమంట ప్రతాపమూర్తులి ।
ట్లొక్కెడఁ గూడె నిన్నిటిమ ♦ నూర్ధ్రప్రవేడిమి కోర్వ వచ్చునే॥

టీ॥ ఎక్కిడు = నారికూర్చిన గాండివంబు = అనువిల్లు నరికెక్కి వెలుంగుట = పొగ డంబడియొప్పుటయు మీఁదన్ కేశవుండు అక్కజమైన తేజము = అత్యయమగు ప్రతాపము

అని = వానిని ఆశపడఁడు = కోరఁడు అర్జునుండు తనంతన్ = తానే ఒక్కఁడ=ఒక్కండే వైరిసేనలకున్ ఒడ్డినమంట = పేర్చినచిచ్చు ప్రతాపమూర్తులు = ప్రతాపముయొక్క స్వరూపములు ఇట్లు ఒక్కెడన్=ఒకేచోట కూడెన్ ఇన్నిటి మహోగ్రపువేఁడిమికిన్ = మిక్కిలి భయంకరమగు వేండ్రమునకు ఓర్వవచ్చునే

తా॥ ఎక్కుపెట్టినట్టి గాండీవమనుధనుస్సు లోకముచేఁగొనియాడఁబడి యొప్పుటయు అందుపైఁ శ్రీకృష్ణుండను నసమానమగు తేజస్సు తోడ్పడుటయు, అట్టి తేజముయొక్క తోడ్పాటునుగూడ నపేక్షింపక యొంటరివాఁడగు నర్జునుండే శత్రువుల సేనలకు దావాగ్నివలెనుండుటయు నిట్లుగా మిక్కిలి వేండ్రమగు స్వరూపములు మూఁడొకచోటం జేరినవయ్యెను భయంకర మిన్నింటయొక్క వేఁడిమిని సహింప సాధ్యమగునా?

క॥ దివిజదనుజసహితము లగుభువనము లన్నిట మహేంద్రపుత్రుఁడు [illegible]
[illegible]నలీలఁ గ్రీడ సల్పుం । దవులంబడఁ డేమి నత్యు [illegible]గ్రబలమునన్ । ౧

టీ॥ మహేంద్రపుత్రుఁడు = ఇంద్రునికొడుకగు నర్జునుండు దివిజ దనుజ సహితములు అన్నిటన్ = దేవతలతో రాక్షసులతోఁగూడిన యన్నిలోకములయందును జయ[illegible]ఁకన్ = గెలుపుయొక్క పెంపుతోఁగూడ క్రీడసల్పున్ [illegible]గ్రబలమునన్=మిక్కిలి [illegible]మగు బలముగలుగుటచే ఎందున్ తవులంబడఁడు = చిక్కువడుటలేదు

తా॥ అర్జునుండు దేవతలు రాక్షసులు మొదలగువారితోఁగూడిన సర్వలోకములను జయింపను కలవాఁడగుచు నిరాఘాటముగా సంచరించుచుండును మిక్కిలి బలముగలవాఁడు [illegible]రిచేతను చిక్కువడుటలేదు అనుపలికి

వ॥ అని పలికి [illegible]యు

[illegible] కురుసేనఁ దాను గెలుచుట [illegible] గాదు [illegible] । ౨
పెరిఁగినయమ్ముల[illegible]టలు [illegible]కొని తెగఁగాల్చు [illegible]

టీ॥ కురుసేనన్ తాను గెలుచుట కరముభరముగాదు = మిక్కిలి కష్టముగాదు [illegible] [illegible]మునన్ = అర్జునుని ధనుస్సునందు పెరిగినయమ్ములమంటలు=పెరిగినట్టిబాణముల జ్వాలలు [illegible]కొని =మట్టుకొని తెగఁగాల్చునట్టియ అగున్ చుమ్మీ!

తా॥ కౌరవసైన్యమును దానుజయించుట విశేషకష్టముగాదు వాని (అర్జునుని) గాండీవమను వింటియందు వృద్ధిగాంచిన బాణము లనుమంటలు చుట్టుకొని తగులంబెట్టునవి సుమా!

వ॥ భీమార్జునులగొలందులు భీష్మద్రోణు లెఱుంగునంతకంటె నెవ్వ రెఱుంగుదు రెఱింగియు మానుషంబు వాటించి సేనమొగంబున నిలుతురు కీర్తివట్టి ప్రాణంబులు విడుతు రింతియకాని చేయునదిలేదదియునుంగాక పౌత్రులగుటయు శిష్యులగుటయు గాంగేయునకు గురునకు సామాన్యం బగుటంజేసి రెండు తెఱంగులవారికి వీ రొక్కరూప మనకడనున్నతప్పునకు మనముందట నిలువవలయున్నను నింతమాత్రకుంగా వీరల కింత వలసె నేను దైవాధీనతకతంబున బిడ్డల నెత్తిచెప్పను నియమింపనుంజాల

మొదల విదురుం డేమనిచాటి చెప్పె నదియంతయుం బాటిల్లె జూదంబునాఁటి నుండియుఁ గురుజాతికిం జేటుమూఁడుట దోఁచుచుండు మందబుద్ధియు లోభోపహతుండును నగు దురభిమానంబున దుర్యోధనుఁ డంతసేసెఁ గాలవిపర్యయంబునఁ గౌరవులకుఁ గడవరాని యవస్థవచ్చె సంజయా నే నేమిసేయుదు నెందుఁజొత్తు నెద్దితెరు వెవ్వరుశరణంబు వారిరువ్వురుఁ గలయంతటన పోయెనె వినుమని మఱియు నిట్లనియె

టీ॥ భీమార్జునులకొండలు భీష్మద్రోణులు [illegible] ఎవ్వరెఱుంగుదురు [illegible]యు మానుషంబు వాటించి = పౌరుషంబుపట్టి [illegible]నన్ నిలుతురు కీర్తికై — ప్రాణంబులవిడుతురు ఇంతియకాని చేయునదిలేదు అదియునుంగాక పౌత్రులును — మనుమలగుటయు శిష్యులగుటయున్ గాంగేయునకున్ = భీష్మునకున్ గురునకున్ — ద్రోణునకు సామాన్యంబగుటం జేసి = ఒకేవిధమైనందున రెండుతెఱంగులవారికిన్ — రెండు విధములవారికిని వీరు ఒకరూపు = ఏకవిధము మనకడనున్నతప్పునకున్ = మనయొద్ద దోషమునకు మనముందరనిలువవలయున్ అనుచుండుదురు ఇంతమాత్రమునంగాన్ విధివశమున్ ఇంతవలసెన్ = ఇట్టియాపదం జిక్కవలసెను నేను దైవాధీనంబుకతంబునన్ = దైవాధీనము నిమిత్తముగా బిడ్డలనొత్తిచెప్పను నియమింపను = విధించుటకును చాలన్ విదురుండు మొదలన్ ఏమనిచాటిచెప్పెన్ = ఏమనిస్పష్టముగాఁజెప్పెనో అదియంతయున్ పాటిల్లెన్ — సంభవించెను జూదంబునాఁటనుండియున్ = జూదమాడినదినమునుండి కురుజాతికిన్ చేటుమూడుట = హానిగలుగుట తోఁచుచున్నది మందబుద్ధియున్ లోభోపహతుండును = పేరాసచేఁజెడినవాఁడును ఐ దురభిమానంబునన్ = వృథాగర్వముచే దుర్యోధనుండు ఇంతచేసెన్ కాలవిపర్యయంబునన్ = కాలవ్యత్యాసముచేత కౌరవులకున్ కడవరానియవస్థ = మిక్కిలిగాని కష్టము వచ్చెన్ సంజయా నేనేమిసేయుదున్ ఎందుఁజొత్తున్ ఎద్దితెరువు = ఏదిమార్గము ఎవ్వరుశరణంబు — ఎవ్వరురక్షించువారు వారిరువ్వురు గలయంతనె పోయెనె = ఆభీమార్జునులతో మాత్రము ముగిసినదిగాదు వినుము అని మఱియు నిట్లనియెన్

తా॥ భీష్మద్రోణులకంటె బాగుగ భీమార్జునులబలంబుల నెవ్వరెఱుంగుదురు వారు మహాశూరులని యెఱింగియుండియు నీముదుసలివాండ్రిద్దఱును పౌరుషమునకై మనసేనలముందునిలుతురు కీర్తియేలాభమనియెంచి ప్రాణములనువిడుతురు ఇంతకుమించి భీష్మద్రోణులేమియుం జేయఁజాలరు భీష్మునకుమనుమలును ద్రోణునకుశిష్యులునైనందునఁ గౌరవపాండవు లుభయులును వారికొకేవిధము విశేషించి మనయొద్దనుండిన దోషమునకై విధిపోక మనసేనలముందు నిలువవలసివచ్చెను కొందరు మనయొద్ద నుండివందులకై యీవృద్ధులకింతశ్రమకలిగెను నేనువిధివశంబునంగాఁబోలును బిడ్డలతోఁగఠినముగా మాటలాడుటకుఁగాని యిట్లుసేయండని యొత్తిచెప్పుటకుంగాని శక్తిలేకయున్నాఁడను మొదట విదురుం డెంతదిటవుగాఁజెప్పెనో యంతయు నిపుడు సిద్ధించినది జూదమాడినదిమొదలు కౌరవులకనర్థము సంభవించుననియే తోఁచుచున్నది మందుఁడును లుబ్ధుఁడును చెడునాశపోతునునై దుర్యోధనుం డింతచేసెను కాలము వ్యత్యాసమగుటచేఁ గౌరవులకుఁదొలఁగరాని కష్టము గలిగెను సంజయా! నేనేమిచేయుదును? ఎందుఁ బోవుదును? మార్గమెద్ది? దిక్కెవ్వరు? భీమార్జునులు భయంకరులనుటకు వారుమాత్రముగాదు మఱియుం జెప్పెదవినుము

[illegible]

చ॥ అనుజులు నట్టివారు ద్రుపద ♦ దానసుయాజ్ఞను తెల్ల నంతకం।
డెను బలవంతు లాహవప ♦ టిష్ఠులు రాజు యుధిష్ఠిరుండు స।
న్నయవివేక శీలముల ♦ విశ్రుతుడు దానెడు బంధుభృత్యుల।
తనకు వశంబు సేయును ♦ దానిక వేర్పు బ్రబుత్వసంపదన్ ॥

(అ) అనుజులున్ = తమ్ములును అట్టివార = అటువంటివారే ద్రుపదదసుయాజ్ఞను [illegible] — ద్రుపదరాజు మొదలగుమిత్రులందఱును అంతకండెను బలవంతులు ఆహవపటు [illegible] — యుద్ధమునందు దృఢమైనవారగు రాజు యుధిష్ఠిరుండు = ధర్మరాజు సన్నయవివేక [illegible] డు = [illegible] జ్ఞానము సదాచారము వినిచేత ప్రసిద్ధుడు ఆతడు ప్రభుత్వసం [illegible] — [illegible] పుష్పంబుచే బంధుభృత్యులన్ = చుట్టములను సేవకులను తనకున్ [illegible] — స్వాధీనపఱచుకొనుటకు నేర్చున్

తా। ఆ భీమార్జునులు తమ్ములును వారివంటివారే యుదురు ద్రుపదుడు మున్నగు మి[illegible] వారి [illegible] బలవంతులు యుద్ధము [illegible] లింపనివాడు [illegible] ధర్మరాజు వినయము [illegible] [illegible] ప్రసిద్ధిగన్నవాడు ఆస్తియా [illegible] పుష్పంబుచే [illegible] [illegible] [illegible]

[illegible]

[illegible]

తా॥ ధర్మరాజు సత్యవ్రతమును [illegible] ధర్మమును [illegible] గలవాడు [illegible] మనము [illegible] వీడుతలు మంచపై [illegible] [illegible]

[illegible] దప్పదు [illegible] ప్రియము [illegible] దగిలియున్న [illegible] ధృతరాష్ట్రునకు సంజయుం డిట్లనియె

తా॥ పాండవులతోడ యుద్ధముసేయుటచేత వంశమునశించును కావున నూఱకుండుటయు అప్పగించుట మనవారికిష్టమైనచో దానిం దఱువూనిక చేసెదను అనగా విని ధృతరాష్ట్రునితో సంజయుం డిట్లనియెను

క॥ దేవర యానతియిచ్చిన। యీవాక్యములెన్న నాడు ♦ నీవ యుపేక్షం।
బో విడిచితి వింకను ని। చే వతురు వారు విరి ♦ చే టొప్పందురే ।

టీ। దెంరయానతియిచ్చిన = మీరువచించిన ఈవాక్యము లెస్స నాఁడుకా ఈవ = ... ఉపేక్ష = శ్రద్ధలేక ... ఇంకా నిచేత వత్తురు వారు విరిచేటుకా ఒప్పదురే = ఇప్పుడుదురా

తా॥ నవాతోమాట రమ్యమైయున్నది జూదమునాఁడుంగూడ నీవే యుపేక్షచేసి వారిని ... బొండవు లింయువత్తురుగాని మనవారికి హానిసేయు వారు సమ్మతింతురా? ఏలననఁగా?

వ॥ అట్లు తెలి

క। నాస వెస గొత్తికొనియు ధ। రారాజ్యం బిచ్చి పోయి ♦ రా పోర ... రాజ్యమీడఁ బడియున్న । రారాజు జెఱకుఁ బాప ♦ రా మన ... ॥

ప। ...యెం నైనను

టీ। వారు దసగొత్తికొనియుకా = దస్యులుజయించి సంపాదించియు ధరారాజ్యం ... భూమిని ... మనకిచ్చిపోయిరి ఆపోరా = తృప్తిపొందరైరా? ... ఆరి... ఉడియుం = ... శ్రమపడియు ... రారాజుకా ... చెఱనుండి తొలఁగింపలేదా?

తా॥ పాండవులు దస్యులను జయించి రాజ్యమునుసంపాదించుకొనియు ... మనకు ... యిచ్చిపోయిరికదా! ... తాము వనములయందు ... దుర్యోధనునిం చెఱనుండి విడిపించిరికదా! అట్టినమయమున ...

... రాధించి ... । బాపి ... నా ♦ పాండవు లయిం ।

... ఇచటి మలకుఁ ఎలిచి ♦ విలువ్రుని ...

... రించి ... = ధర్మముతో సంపాదింపక ... పాండవుల ఆటుకా = కోపము నాఁడె = అప్పుడే పోదురే - ...యుండరా? ... = ... దాఁటరా! ... విలువ్రుము

తా॥ నీవు ... న్యాయముగా నాచరించకపోతివి ... చేసియుండె వారు కోపమును నాఁడేవిడచుకొనుయుందురు ... ఇప్పుడేమి ... విలువ్రుమా! అని సంజయుండుపలుక దుర్యోధనుండిట్లనియె

దుర్యోధనుఁడు తండ్రికి స్వపక్షవరుల సామర్థ్యంబు సెప్పుట

వ॥ అనిన విని దుర్యోధనుండు దండ్రికిట్లనియె

చ॥ అడవులఁ గొండలం బడె మ ♦ హాపద రూపటిచన్నవారి ని।
ప్పుడు గొనివచ్చి కృష్ణుఁ డొక ♦ పోర్పుగఁ గూటువమూఁకఁ గూర్చినం।
బొడుతురె పంకనందనులు ♦ భూవర యోటికి నింతభీతి మా।
కడిమియు లావు నీ వసదు ♦ గా గణుతింపకు గెల్తు మెమ్మొయిఁ॥

టీ॥ అడవులన్ కొండలన్ పడి మహాపదన్ = పెక్కిష్టములన్ [illegible] = చెడియున్నవారిని ఇప్పుడు గొనివచ్చి కృష్ణుఁడు ఒంపార్పుగన్ — మెత్తముగా [illegible] మూఁకన్ = చేర్పఁబడిన గుంపును కూర్చినన్ పాండునందనులు [illegible] భూవర = రాజా! ఇంతభీతి — ఇంతభయము ఏటికిన్ [illegible] లావున్ = బలమును నీవు అసనుగాన్ = కొద్దిగా గణుతింపకు = లెక్కింపుము [illegible] = ఏవిధముచేతనైని గెల్తున్

తా॥ అడవులయందును గొండలయందును చిక్కి మిక్కిలి కష్టములచే [illegible] వారిని బిలచుకొనివచ్చి కృష్ణుం డొకమొత్తముగా నాలుగూర్చినారిని [illegible] పాండవులు నమ్మంగలరు కనుక రాజేంద్రా! నీకింతభయమేలా? [illegible] స్యముగాఁ దలంపవలదు ఎట్టులేనియుం గెల్తును

తే॥ [illegible] భీష్ముఁ [illegible]
[illegible] పుత్రులు [illegible]

టీ॥ భీష్ముఁడు పరశురాముని జయించినట్టిదుండు — [illegible] లు — రాజులు ఈతనిపేరు వినినన్ పాఱుచుండుట — [illegible] = కోపించునేని పాండుపుత్రులనఁగన్ ఎంతటివారు

తా॥ భీష్ముఁడు పరశురాముని గెలిచినవాఁడుగదా! [illegible] మునం భీతులై గుగ్గ్తుచుందురు అట్టివాఁడు కోపించెనేని పాండు [illegible]

క॥ [illegible] యోధ [illegible]
[illegible]

టీ॥ కృపుఁడుం [illegible] ద్రోణుఁడు [illegible] మునం ఎట్టివారు [illegible] భుజ [illegible] వికేళినిపుణులు = యుద్ధమున [illegible] యులు — [illegible] వైనన్ — కోపించిరేని హరుఁడున్ — వృషభేనియు మారుకొనునే — ఎదిరించునా?

తా॥ కృపద్రోణాచార్యు లిరువురు [illegible] మితిలేని భుజబలముంగలవారు, యుద్ధమను క్రీడయందు మొనగాండ్రను వారలచే జయింపనివారు, అట్టివీరు కోపింతురేని శివుండేనియు వారి నెదిరింపఁజాలఁడు

క॥ ఈశ్వరవరజనితుఁడు హరి । దశ్వప్రతిమాన తేజు ♦ డస్త్రా [illegible] ।
వైశ్వర్యధురంధరుఁ డె । యశ్వత్థామ గలుగ మన ♦ కిఁక వెఱపేలా ।

టీ॥ ఈశ్వర వరజనితుఁడు = శివునికృపచేఁ బుట్టినవాఁడు హరిదశ్వప్రతిమాన తేజుఁడు — సూర్యునితోఁ దుల్యమగు ప్రతాపముంగలవాఁడు అస్త్రకళానైశ్వర్యధురంధరుఁడు — [illegible] ములఁబ్రయోగించువిద్యయం దెడతెగని పెంపుమగల్గవాఁడు, ఈయశ్వత్థామ కలుగన్ మనకున్, అనిన్ = యుద్ధమున వెఱపేలా = భయమొందుకు,

(2) [illegible]
[illegible]

తా॥ శివునియొక్క వరముచేఁబుట్టినవాఁడును సూర్యునితోఁ దుల్యమైన ప్రతాపముగల వాఁడును విలువిద్యయందు విడుమరలేని తెంపును గలవాఁడునునగు నశ్వత్థామ యుండఁగా యుద్ధమునకు భయపడ నేలా?

ఆ॥ సహజకుండలుండు♦శౌర్యదుర్యుఁడు సము।దీర్ణ బాహుబలుఁడు ♦కర్ణుఁడిందుఁ।
గలఁడు వీని కెదురు ♦ గలఁడని యెన్నుమా। ధర్మపుత్రుపాల ♦ధరణినాథ॥

టీ॥ సహజకుండలుండు = తోడఁ పుట్టిన కుండలములు గలవాఁడు శౌర్యధుర్యుఁడు = శూరత్వము మించినవాఁడు సముదీర్ణబాహుబలుఁడు = మెండగు భుజబలముంగలవాఁడు కర్ణుఁడు ఇందుఁగలఁడు ధరణినాథ = రాజా! ధర్మపుత్రుపాలన్ = ధర్మజునియొద్ద వీనికిన్ ఎదురుగలఁడని యెన్నుమా!

తా॥ రాజేంద్రా! పుట్టినప్పుడే కుండలములతోడఁ బుట్టినవాఁడును శూరత్వముచె నధికుఁడును మెండుగు బాహుబలముంగలవాఁడును నగుకర్ణుండు మనకుంగలఁడు వీనికిసాటివాఁడు ధర్మపుత్రునియొద్ద నెవ్వాఁడేనియుం గలండని చెప్పుమా! మాతము

క॥ వినుము నరేశ్వర కర్ణుని।పెనుపు మహేంద్రుండు వచ్చి♦ప్రియమున శచికై।
తను నర్థింపఁగ నిచ్చెను।గోనుమని లోకంబు లెఱుఁగఁ♦గుండలయుగముల్॥

టీ॥ నరేశ్వరా = రాజా! కర్ణుని పెనుపున్ వినుము మహేంద్రుండు = ఇంద్రుఁడు వచ్చి శచికై ప్రియమునన్ = ఇష్టముతో తనున్ అర్థింపఁగన్ = వేఁడఁగా కొనుమని కుండలయుగమున్ — రెండు కుండలములను లోకంబులెఱుఁగన్ ఇచ్చెను

తా॥ రాజోత్తమా! కర్ణునియొక్క యుదారగుణమును వినుము దేవేంద్రుండు [illegible] ప్రియముతో శచీదేవికై వచ్చి [illegible] యాచింపఁగా నాతండు తనకుండలముల [illegible] లోకములెల్ల నెఱుంగునట్లుగాఁ గొనుమని యింద్రున కిచ్చెను

[illegible] పూర్వమం [illegible] వ్వాని [illegible] భూమి యెల్లంబు నాహి [illegible] ప్రభృతిమహావీరులు [illegible] సహాయులై వచ్చి [illegible] వీరులును [illegible] సుభద్ర [illegible] యగ్గలికమై నగ్గమైన [illegible] సముద్రపర్యంత [illegible] తెంపు సేసె [illegible] మన్నవారు [illegible] లకు మాదిక్కు [illegible] దనుమానింపకు మిట్లునుగాక మాకు నెవ్వరును లేక చుట్టంబులును జెలులును విడిచి తోడువచ్చినవారును విచ్చి పోవు భృత్యులును విరక్తులై వారె పోటుమానుసులును బంధుమిత్రసహాయులును బ్రజానురాగంబునుం గలిగినట్టి దైన నది వాడిపోవు కాలం బిలియకాని [illegible] వారియు [illegible] నాపోవనుం జాల మెల్లభంగుల సమరంబు సేయుదు [illegible] నాతలంచినట్లొం [illegible] వాసుదేవుండు దలంచినట్లొం [illegible] డెనయ్యెడు నెట్లైనమే లింతపట్టు [illegible] నిశ్చయంబని పలికి మఱియు నిట్లనియె

టీ॥ వీరలు అధర్మపుత్రాదులచేతనగాదు ఎవ్వరిచేతను చెడమి = చెడకుండుట తెల్లంబు = స్పష్టము బాహ్లీక సోమదత్తభూరిశ్రవశ్శల్య సింధురాజ గాంధారరాజప్రభృతి=బాహ్లీకుఁడు మొదలగుమహావీరులు వీరలకంటెన్ శక్తిసమగ్రులు = బలముచేనధికులు తక్కటిరాజలోకంబున్ = మిక్కిలినరాజసమూహమును సహాయులైవచ్చిన వివిధదేశాధీశులును = సహాయముచేయవచ్చిన సర్వదేశములరాజులును నాతోడిసుఖదుఃఖంబులకున్ ఇయ్యకొని=సమ్మతించి అగలికమైన్=ఒద్దికతో అగ్గినైనసురుకను = నిప్పునంబడుటకెని సముద్రంబైననీఁదను తెంపుసేసి పొంపిరి పోవుచున్నవారు = మెండుకొనియున్నవారు కావునన్ పాండవులకున్ మాదిక్కున్ తెరిచూడన్ =కన్నెత్తిచూచుటకును కొలందిగాదు అనుమనింపకుము ఇట్లునుంగాక మాకున్ ఎవ్వరునులేక చుట్టంబులును చెలులను విడిచి తోడవచ్చినవారు విచ్చిపోయి భృత్యులని సలును విరక్తులై — అబిమానములేనివారై వారె = పాండవులె పోలుమానసులున్ =శూరులు బంధుమిత్రసహాయులును = బంధువులు మిత్రులుసహాయులుగఁగలవారును ప్రజానురాగంబున = ప్రజలయొక్క ప్రేమయుఁగలిగినట్టివారు అయినన్ అదిప్రాప్తకాలంబు = కాలము ఇంతయుకాక ఏము ఇంకన్ వారియాడంగులొత్తను కొలిచి పడువను = వారియొద్దికి చేరికుకుటకును పాటిపోవను చాలము ఎల్లభంగులన్ సమరంబున్ = యుద్ధము చేయ మని తలంచినట్లొండె=నేనుదలఁచినట్లుగాని వాసుదేవుండు తలంచినట్లొండె అయ్యెడున్ ఎట్టయినన్ = అట్లగుట మెల ఇంతవట్టినను నిశ్చయంబు పలికి మఱియున్ ఇట్లనియెన్

తా॥ ఈచెప్పంబడినవీరులు ధర్మరాజు మొదలగువారిచేతనేకాదు, మఱియెంతటివారిచేతనైనయుం జెడరనుట సత్యము బాహ్లీకుఁడు సోమదత్తుఁడు భూరిశ్రవుఁడు శల్యుఁడు సైంధవుఁడు శకుని మొదలుగు మహావీరులు మీచేఁ జెప్పంబడిన వారికంటెబలవంతులు మిగిలినరాజులును మనకు సహాయులైవచ్చియున్న నానాదేశముల ప్రభువులును నాతోడసౌఖ్యమునకైన దుఃఖమునకైన సమ్మతించి పూనికతోడ నిప్పునంబడుటకైన సముద్రమునఁ దుముకుటకైన సాహసించి మొనగాండ్రై యున్నవారు కావున నట్టి వారిని కన్నెత్తిచూచుటకైనను పాండవులకు సాధ్యముగాదు ఇంతియగాక మాకెవ్వరునులేక చుట్టంబులును మిత్రులును మమ్ము వదలిపెట్టి మాకుసహాయులుగావచ్చినవారును మమ్ముంబాసిపోరి మాసేవకులును మయందిష్టములేనివారై పాండవులేశూరులును బంధు మిత్రసహాయముగలవారును బలు ప్రతికంపాత్రులునునైరి కాలమిట్లయ్యె నయుకొనగ ము మము పాండవులపాదములు కని వారిచేసి బ్రదుకుటకును మఱియెంత చూచినను బలముగాను ఎన్న ముంచెను యుద్ధముచేయుదుము నేను తలంచినట్లుగాని కృష్ణుండు దలంచినట్లుగాని కాలము అట్లగుటనమ్మతివేక ఇట్లు సేయుటసత్యము అని మఱియు నిట్లనియెను

తే॥ కులములోఁ దలవంపఁగా గూడుకుడువఁబంపఁజూచెద వక్కటా! పగతురట్టివారు పైనెత్తి వచ్చినంబోరనోపియునిన ధృతిచెటకాక పొందగునె చెప్పుము॥

టీ॥ కులములోన్ తలవంపగు = నీచమగు కూడుకుడువన్ = జీవనముసేయుటకు పంపఁజూచెదవు = నియమింపఁదలఁచియున్నావు అక్కటా! పగతురట్టివారు=శత్రులవంటివారు పైనెత్తివచ్చినన్ = యుద్ధమునకువచ్చినపుడు పోరికిన్ ఓపమనుట ధృతిచెటకాక = ధైర్యము చెడుటమాత్రమేకాక పొందగునె చెప్పుమ!

తా॥ బలమువారలో నపరాక్రమున బ్రతుకవలెనని మమ్మునియమించుచున్నావు అయ్యయో! శత్రుప్రసంగమువారు పయింబడి వచ్చునప్పుడు యుద్ధముసేయంజాలమనుట పిఱికతనము గుంగాని యొద్దిక గాదు ఇదా!

క॥ పిన్న ఒత్తిమాలి కొడుకుల। చాప్పనకుచు జేతునకుచు ♦ జాలక యిమ్మె।
నావిడిచి యటచినిగద। నేవపడరె జనులు ఎన్ను ♦ నేమన నేర్తున్॥

టీ॥ నివు కొడుకులచాప్పనకున్ చేటునకున్ చాలక ఇమ్మై = ఇట్లు బలనూలి నావిడిచి యటచినన్ = నోలెత్తియరచినచో జనులు కడున్ ఏవపడరె = అసహ్యపడరా? ఎన్నన్ ఏమనేర్తున్

తా। కొడుకులు చత్తురనుభీతిచేత నీవ్వుడు వారిబలతిమాలి నోలెత్తి కూకలువెట్టితివేని జనులు నిరుంగిని మిక్కిలి యసహ్యపడుదురా! నిన్ను దినికై యేమందును

తే। భమసేనుని నివింత ♦ పొగ్డచేసె। పెక్కుభంగుల జెప్పితి ♦ యుక్కుగలండు। గదకు నోర్చునంచె తియ ♦ వెడరెదివింత। నన్ను బోలమి యెఱుగవె ♦ నరవరేణ్య॥

టీ॥ నీవు భీమసేనున్ ఎంతపొగ్డచేసె = మిక్కిలిగౌరవించి పెక్కుభంగులన్ చెప్పితి ఉక్కుగలండు = బలశాలి గదకునేర్చున్ అంచున్ ఎంతయున్ వెడరెదు నరవరేణ్య = రాజోత్తముడు ఆతండు నన్నున్ పోలమి = సాటిగాకుండుట ఎఱుగవే

తా॥ నివు భీమసేనుని మిక్కిలికొనియాడి యనేకవిధములం జెప్పితివి బలశాలి గదావిద్యయందు సమర్థుడు, అని మిక్కిలిబెదరెదవు రాజేంద్రా! నాతోసమండు సరిగాడనుట నీవెఱుంగవా?

[illegible] నాతోసరి మూడులోకముల నేం ♦ గాన జలం బెత్తియు।
[illegible] భీముడు నన్నుడి దొడరన ♦ వజ్రప్రహారంబు చే।
[illegible] నైతేకనం గూలపర్వతము వలె ♦ [illegible]
[illegible] నాకోర్కిగదా [illegible]॥

టీ॥ గదన్ = గదయందు మూడులోకములన్ నాతోసరి [illegible] ఉన్న [illegible] వెత్తువాడు అవిముడు చుంబెత్తె = ద్వేషించి నన్నున్ అరిన్ = యుద్ధమునన్ [illegible] నన్ వజ్రప్రహారంబు = వజ్రాయుధపుదెబ్బ వెట్టునపై = [illegible] తేకనన్ కూలు పర్వతమువాడ్కిన్ = పడుచున్న కొండవలె కుంభినిన్ = భూమిపైన్ వాలంద్రవేసెదన్ [illegible] నాకోర్కిగదా = నేనుగోరునదికదా! పెద్దకాలంబునన్ = దీర్ఘకాలమునకు వచ్చెన్ = కలిగెను

తా॥ గదాయుద్ధమున నాతోసమానుడైనవానిని మూడులోకములయందును గానను వెత్తువాడగు భీమసేనుండు ద్వేషముని యుద్ధమున నామీదికే వచ్చునేని వజ్రాయుధము యొక్క వేంద్రమగుపెట్టుచే నేలంగూలుపర్వతమువలె భూమిపయింబడనేసెదను గదాయుద్ధము నేను గోరునట్టిదికదా! బహుకాలమునకుం బిమ్మట నిప్డు సిద్ధించినది

ఆ॥ అతఁడు పడిన వెంకి యాసేనఁ గొల్లలాసేయ నొకఁడు లేమి సిద్ధ మింత
యెఱిఁగి వెఱచి కాదె యేనూళ్లు నైనను దమకుఁ జాలు ననియె ధర్మసుతుఁ [illegible]

టీ॥ అతఁడు = భీముఁడు పడినన్ వెంకి = పిమ్మట ఆసేనన్ కొల్లలసేయన్ = పూనించుటకు ఒకఁడున్ లేమి సిద్ధము ధర్మసుతుఁడు ఇంతయెఱిఁగి వెఱచికాదె = భయపడికదా! ఏనూళ్లునైనను తమకున్ చాలుననియెన్

తా॥ ఆభీమసేనుండు యుద్ధమునందుఁ జేని పిమ్మటనాసేనలను బూనించుటకుంజాలినవాఁ డొకఁడును లేఁడనుట సత్యము ఇదియెఱింగి భయపడికదా! ధర్మరాజ దమ [illegible] గ్రామము లేనియుం జాలుననియెను అర్జునుండు గలండని తలంచెదవేని

వ॥ అర్జునుండు గలండని తలంచితివేని

తే॥ కర్ణుపడసినయాశక్తిగలుగఁ బోరి బ్రతుక వచ్చునే నరుఁకు [illegible]
యుతని భీష్మాదిరథికుల యతులితాప్రమేయదివ్యబాణంబులు [illegible]

టీ॥ కర్ణుఁడసినయాశక్తిగలుగన్ = కర్ణుండు పొందియున్న శక్తిగలిగియుండఁగా [illegible] నరున్ = అర్జునునకు పోరన్ బ్రతుకవచ్చునె అదియుఁగాక అతనిన్ భీష్మాదియోధుల — భీష్ముఁడు మొదలగువీరులయొక్క అతులితాప్రమేయ దివ్యబాణంబులు = సాటిలేని తెలు [illegible] సంబంధమగు బాణములు మ్రింగికొనవె

తా॥ కర్ణుండార్జించి యుంచుకొన్న శక్తియను సాధనముండఁగా యుద్ధమునం [illegible] [illegible]నునకు [illegible] సాధ్యము అగమాత్రముగాక భీష్ముఁడు మొదలగువీరుల [illegible] [illegible]బాణము లర్జునుని మ్రింగివిడుచునా?

సీ॥ దుశ్శా[illegible] [illegible] [illegible] [illegible]
[illegible]
నడచిన సవ్యసాచి యొక్క [illegible]
[illegible]నుగాక నాకు నక్షౌహిణులు [illegible]
[illegible]బలంబు [illegible] వాఁడు మహ్మోర్విపై [illegible]
రీయొక్కప్రపదక్కలను విరోధిపక్ష నలవనివేఱపు [illegible]
వాఁడవు నిన్ను వగవకుండు నుభుజాల [illegible] [illegible]లకు
జాలదు మనిపలికి సంజయుదెసఁ గనుఁగొని సుయోధనుం డిట్లనియె

టీ॥ దుశ్శాసన దుష్ప్రహ దుర్ముఖ వివింశతి వికర్ణ చిత్రసేనాదులగు = దుశ్శాసనుఁడు మొదలగు నీకోడకులు ఒకొండొకండ = ఒక్కొక్కఁడే జగంబులెల్లన్ జయింపంజాలుదుర అట్లుగాన భయంపడవలదు అవధరింపుము = వినుము సహజకుండల మండితుండౌను = పుట్టుకచేతనే కలిగినకుండలములచే వెలుంగువాఁడును శౌర్యధుర్యుండును = శూరత్వముంగలవాఁడును సముదీర్ణబాహుబలుండును = అతిశయమగు భుజబలమునుగలవాఁడును అగుకర్ణుండును వీరున్ ఒక్కమొగంబై, త్రోచివడిచినన్ = పయింబడినచో సవ్యసాచియొక్కరుండెకాఁడు = అర్జు

[illegible]

సుయోధనుండు మాత్రముగాఁడు పాండవులనెల్లన్ ఒక్కట్టునవైచికొనన్ = ఒక్కమాటుగా లోఁబఱచికొనుటకు ఓపుదురు అట్లునుంగాక మాకున్ అక్షౌహిణులు పదునొకండు వారికన్ ఏడు మాసైన్యంబు సారవంతంబు=బలముంగలది వారిబలంబు నిస్సారంబు = సత్తువలేనిది మమ్మున్ ఎవ్విధంబునన్ జయింతురు ఈ యెక్కువ తక్కువలువిచారింపక = ఈ భేదమునుయోచింపక ఏల వని = అక్కఱలేని వెఱపున్ = భయమును కట్టుకొని మునుకొ̆రి = బెండుపడి ఊరక వగచుచున్నవాఁడవు = చింతించుచున్నావు నిన్నున్ వగవకుండన్ = దుఃఖింపకుండ ఉడుపన్ = నిలుపుటకు చాలను అంతియకాని తక్కెల్లపనులకున్ = తక్కినపనులకెల్ల చాలుదును అని సంజయుచెనన్ = సంజయునిప్రక్క కనుంగొని సుయోధనుండు = దుర్యోధనుఁడు ఇట్లనియెన్

తా॥ దుశ్శాసన దుష్ప్రహ దుర్ముఖ వివింశతి వికర్ణ చిత్రసేనులు మొదలగు నీకొడుకులొక్కొక్కరే లోకములన్నియు గెలువంజాలుదురు కావున ఏటికి భయపడవలయు వినుము అప్రతిమ తేజముచే కలిగిన ఖండములచే నొప్పువాఁడును శూరత్వముచే నధికుఁడును మితిలేని భుజబలము గలవాఁడును నగు కర్ణుండును నీకొడుకుల నొక్కమొత్తమై మోహరించి నడిచినచో నర్జునుండు మాత్రముగాఁడు పాండవులందఱు నొక్కపెట్టునలోఁబడుదురు అదియటుండ మనకు పదునొకండు అక్షౌహిణుల సేనయున్నది మనసైన్యము బలముగలది వారిక సైన్య మేడక్షౌహిణులగుటమాత్రముగాక బలహీనముంగూడనగును కావున వారు మమ్మెట్లుజయింతురు? వారికి మనకుంగల తారతమ్యముల విచారింపక వ్యర్థమగుభీతినొంది మెత్తపడి యెల్లప్పుడు చింతించుచున్నావు, నిన్ను దుఃఖింపకుండఁ జేయ నేరముగాని తక్కినసర్వకార్యములుంజేయ నేర్తుముసుమా! అని తండ్రితోఁ జెప్పి పిదప సంజయునింగని దుర్యోధనుం డిట్లనియెను

క॥ నానాదేశంబుల బలు। మానసులం గూర్చికొని స♦మత్సరబుద్ధిం
దా నేమనియెడు ధర్మజ। సూనుం డాతని తెఱంగు♦సూతమ చెపుమా।

వ। అనిన విని సంజయుం డిట్లనియె

టీ॥ అయ్యమసూనుఁడు = అయమునిపుత్రుఁడు సమత్సరబుద్ధిన్ — ద్వేషముతోఁగూడిన బుద్ధిగలవాఁడై నానాదేశంబులబలుమానసులన్ = సర్వదేశముల బలశాలురగు వారిని కూర్చికొని తాన్ ఏమనియెడున్ = ఏమనుచున్నాఁడు అతనితెఱంగున్ = అతనివిధమును మాకును చెపుమా!

తా॥ ఆధర్మరాజు! ద్వేషబుద్ధిగలవాఁడై యనేకదేశములలోని బలవంతులగు వారినెల్లం జేర్చుకొని తానేమనుచున్నాఁడు అతని యభిప్రాయముంగంధము చెప్పుము సంజయా అని యడుగ దుర్యోధనునకు సంజయుండిట్లనియెను

సంజయుఁడు దుర్యోధనునకు ధర్మరాజునిశ్చయం బెఱింగించుట

ఉ॥ ఆతఁడు భండనం బనిన♦నార్చిన మూరేఁడు పేర్చు నెంతయుం।
బ్రీతి వహించి తమ్ములొక♦పెండ్లికిఁ బోయెడునట్లు యున్నవా।

12 - తా తెలివి యెందునుం గలదె ♦ యందలి నాయకు లెప్పు డొక్కొ మా ।
చేతులలోఁట వృత్తు మను ♦ చిత్తమ కాని చలింప రేమియున్ ॥

టీ॥ అతఁడు = ధర్మరాజు భండనంబనినన్ = యుద్ధమన్నవో అర్చినన్ = ఇలరుఁడు సింహనాదము సేసినమాత్రమున ఎంతయుం బ్రీతివహించు = మిక్కిలి సంతోషించి మూరెడు పేర్పన్ = మూరెడు పెరుగను తమ్ములు ఒక పెండ్లికిన్ పోయెడునట్లు యున్నవారు ఆ తెలివి యెందునుం గలదె అందలి నాయకులు ఎప్పుడొక్కొ = ఎప్పుడుసుమా! మా చేతులలోటవృత్తుము = మా చేతులలో జంపబోఁగొట్టుకొందుము అనుచిత్తమె కాని ఏమియున్ చలింపరు = జంకుట లేదు

తా॥ యుద్ధమని యెవండేని యొకరంకె వేసినవో ధర్మజుండు సంతసంచి మూరెడు పెరుగ ఆతని తమ్ములో వివాహమునకుం బోవువారివలె సంతోషముతోనున్నారు వారి తెలివి యెందును గలుగదు, వారికడనున్న మొనగాండ్రందఱును మా చేతులందు రగ యెప్పుడు నశించునో యను ... ము న [illegible] మాచుచున్నవారే కాని వారిలో భయపడ వాఁడొక్కఁడును లేఁడు

తే॥ నరుని వాశుపతాద బా ♦ ణముల పెంపు ।
భీముగదసొంపు నవ్విరి యు ♦ ద్దామలీలఁ ।
[illegible] వేఱ పేది యొక్కఁడి ♦ బలము మిగుల ।
గివిసి యెప్పుడు గయ్యమునకుఁ ♦ గాలుద్రవ్వ ॥

టీ॥ నరుని = అర్జునునియొక్క పాశుపతాదిబాణములపెంపున్ = పాశుపతము మొదలగు బాణములయొక్క బలమును భీముగదసొంపున్ = భీమునిగదయొక్క నేర్పును [illegible] లను [illegible] పేది = భయముడిగ ఉద్దామలీలఁజెలఁగి - ఆవేశముతోను [illegible] [illegible] - మొక్కపై ఎప్పుడున్ గయ్యమునకున్ కాలుద్రవ్వన్ - పూనియున్నారు

తా॥ అర్జునుఁడు తెచ్చిన పాశుపతము మొదలగు నస్త్రములయొక్క బలమును భీ[illegible] [illegible] హృదయంబలి పాండవ్యామును నమ్మి యచ్చటనున్నవారు జంకుమాని నిరంకుశముగ నొప్పి మొ[illegible] [illegible] యుద్ధమునకు ఉత్సాహంబుచున్నారు

క॥ నావుడు ఏది యౌ నగజయ । కైవారము సేసె దివు ♦ కౌంతేయుల [illegible]
[illegible] సాధనమ్ములు । గా వెఱవక నడచు [illegible] ♦ కౌరవుల [illegible]

టీ॥ నావుడున్ = అనఁగా సంజయ ఆదియౌన్ = నీవుచెప్పినదిసరే కాని కౌంతేయులన్ - కుంతీపుత్రులను కైవారము = నీవు కైవారముచేసెదు = పొగడుచున్నావు ఏవి రణ సాధనమ్ములుగాన్ = యుద్ధమునకేవి సాధనములుగా వెరవక కౌరవులపయిన్ తోడరువారు = నడుతురు

తా॥ అనిసంజయుఁడు పలుకఁగా, సంజయా! నీవు పాండవులను స్తోత్రము సేయుచున్నావు అదియటుండనిమ్ము! పాండవులు యుద్ధమునకు వేనిని సాధనములు చేసుకొని కౌరవులమీఁదికి జంకక వత్తురు?

వ॥ అనిన సుయోధనునకు సూతనందనుం డర్జునుదివ్యరథ శ్వేతాశ్వ కపిధ్వజ వివిధ శస్త్రంబుల మహానుభావంబులు వేఱువేఱ వర్ణించి చెప్పి యుధిష్ఠిర భీమ నకులు

సహదేవుల యరదంబులు తురంగాదిపరికరంబు లిట్టివని యేర్పడం బలికి విరాట ద్రుపద నామలకు వలయు నుపకరణంబులు గొఱంతలేమియు నెఱింగించిన ధృతరాష్ట్రనందను గలుగు బలములు మనలకు లెవ్వరికి ననాద్యులు వీరి సాధించు తెఱంగూహించిరే యని యడిగిన నతనికి సంజయుం డిట్లనియె

టీ॥ అనినఁ సుయోధనునకుఁ సూతనందనుఁడు = సంజయుఁడు అర్జును దవ్యరథాశ్వ కపిధ్వజ దేవదత్తంబుల మహానుభావంబులు = అర్జునునియొక్క దేవలోకపురథము తెల్లని గుఱ్ఱములు హనుమంతుని టెక్కెము దేవతచే నియమింపబడిన శంఖము వీనియొక్క యోగ్యతలను వెరువేఱ వర్ణించిచెప్పి యుధిష్ఠిర భీమనకుల సహదేవుల యరదంబులుఁ = ధర్మరాజ భీమసేన నకుల సహదేవ ములయొక్క రథములను, తురంగదివ్యశర గదాఖడ్గాది సాధనంబులుఁ = గుఱ్ఱములు దేవసంబంధములగు బాణములు గదలు ఖడ్గములు మొదలగు సాధనములును ఇట్టివని ఏర్పడం బలికి = తెలియ జెప్పి విరాటద్రుపదాదులకుఁ = విరాటరాజు ద్రుపదరాజు మొదలగువారికి వలయు నుపకరణంబులు కొఱంతలేమి = కొదువలేకుంట ఎఱింగించినఁ ధృతరాష్ట్రుండు ఇందుఁ గలుగు బలములను సులెవ్వరి ననాద్యులు = మాకయందుండు బలవంతులెవ్వరికని యోడుదురు వారు విని సాధించు తెఱంగు సాధించుపథము ఊహించిరేయని యడిగినఁ అతనికిఁ సంజయుం డిట్లనియెఁ

తా॥ అని యడిగిన దుర్యోధనునకు సంజయుం డర్జునకు దేవతలవలన లభించిన రథము తెల్ల గుఱ్ఱములు హనుమంతుని టెక్కెము దేవదత్తమను శంఖము వీనియొక్క పెంపును ప్రత్యేకప్రత్యేకముగా వర్ణించి చెప్పి ధర్మజ భీమసేన నకుల సహదేవులరథములును గుఱ్ఱములు దివ్యబాణములు గదలు ఖడ్గములు మొదలగు సాధనములన్నియు నిట్టిట్టివియని తెలియపలికి విరాట ద్రుపదరాజులకును వారి ప్రభువులకును యుద్ధమునకు వలయు సాధనములన్నియుం బూర్ణముగాఁ గలవనుట యెఱింగించెను. ధృతరాష్ట్రుఁ డిది విని "యిచ్చట మనపక్షమునయందు కొందఱు బలవంతులు వారిలో యెవ్వరు పాండవులను జయింప దలంచి యున్నారు" అని యడుగఁగా సంజయుం డిట్లనియెను

(౯) సీ॥ గంగాసుతుండు శిఖండిపాలు అతనికిఁ బాసఁపు మత్స్యేశ్వరుబలము కుంభ
భవుఁడు ధృష్టద్యుమ్ను పాలు అతనికిఁ దోడుపడు ద్రౌపదీపుత్ర పంచకంబు
రారాజు తమ్ములు మారుతిపాలు కుమారు లాదటు నభిమన్యుపాలు
శకుని సైంధవులు నశ్వత్థామకర్ణులు దక్కారుచేకోని దండిమగలు॥

ఆ॥ సవ్యసాచిపాలు సాత్యకిపాలు కృతవర్మ చేకితాన వసుమతీశు
పాలు సోమదత్తు డాలంబునకు నిట్లు నిశ్చయించి రచట నృపవరేణ్య॥

టీ॥ గంగాసుతుండు = భీష్ముఁడు శిఖండిపాలు అతనికిఁ = ఆశిఖండికి పాసఁపు = సహాయము మత్స్యేశ్వరుబలము = విరాటరాజుసేన కుంభభవుఁడు = ద్రోణుఁడు ధృష్టద్యుమ్ను పాలు అతనికిఁ తోడుపడుఁ ద్రౌపదీపుత్ర పంచకంబుఁ = ద్రౌపదిపుత్రులైదుగురును రారాజుఁ = దుర్యోధనుఁడును తమ్ములుఁ మారుతిపాలు కుమారులంబటుఁ = సౌమరుమల్ల

[illegible]

౨౧౩ (ఉద్యోగపర్వము - ౨ ఆ)

చెఱుకు అభిమన్యుపాలు శకుని సైంధవులున్ అశ్వత్థామకర్ణులున్ తక్కొరుచేఁబోని దండిమ గలన్ = ఇతరులచేనశింపని మొనగాండ్రును సవ్యసాచిపాలు = అర్జునునిచేఁబడువార క్రుత వర్మ సాత్యకిపాలు సోమదత్తుఁడు చేకితానవసుమతీశుపాలు = చేకితానుఁడను రాజునధినము ఆలంబునకున్ = యుద్ధమునకు అచ్చటన్ ఇట్లునిశ్చయించిరి నృపవరేణ్యా = రాజోత్తమా!

తా॥ రాజోత్తమా! మాభీష్ముండు శిఖండిచే గెలువంబడువాఁడు ఆశిఖండికి విరాటరాజ సైన్యము తోడ్పాటు ద్రోణాచార్యుండు ధృష్టద్యుమ్నునిచే నెదిరింపఁబడును వానిక వాని [illegible] ల్గుండ్రను ద్రౌపదిపుత్రులునగు నపపాండవులైదుగురును దోడ్పడుదురు, దుర్యోధనుఁడును వీని తమ్ములును భీమసేనునిచే నెదిరింపఁబడుదురు లక్ష్మణకుమారుఁడు మొదలగు నీమనుమలంద నుభద్రపుత్రుండగు నభిమన్యునిచే జయింపఁబడదురు శకునియు సైంధవుఁడును, అశ్వత్థామయు గర్ణుఁడును మిగిలినవారిలో నితరులకు లోఁబడని బలశాలులును నర్జునుచే గెలువంబడదురు కృత వర్మ సాత్యకిచేతిలోనివాఁడు మాసోమదత్తుఁడు చేకితానుని యధీనము ఈవిధముగాయుద్ధము జరుపన టచట నిశ్చయించుకొనిరి

క॥ [illegible] సహదేవ్రుడును । శకుని నులూకాదసుతుల ♦ సారస్వతుల
ప్రకటబలులైన కాళిం । గ[illegible]లను [illegible]వారు ♦ కౌరవనాథా ॥

టీ॥ కౌరవనాథా! నకులుఁడున్ సహదేవుండను [illegible]యులూకాదిసుతులన్ = [illegible] మునులూకుండును నను వారిని సారస్వతులన్ = సరస్వ[illegible]వారిని ప్రకటబలులైనకాళింగ [illegible]లన్ = మి[illegible]బలవంతులగు కళింగదేశపువారిని [illegible]వారు = చంపుదురు

తా॥ కురువంశవరరాజా! నకులసహదేవులు శ[illegible]యులూకులను[illegible], స[illegible] వారిని బలవంతులగు కళింగులవారిని నాశముసేయుదురు సుమా!

క॥ [illegible] గెలు[illegible] । కేకయుల జయించువా[illegible] ♦ [illegible]
[illegible] । లోకోత్తరు శల్యుఁడా [illegible]
గీ॥ [illegible] సకుల [illegible] [illegible]
[illegible]

టీ॥ [illegible]కయులు మనలఁగలిసినకేకయులన్ జయించువారు [illegible] పుణ్యాత్ముఁడు సుశ్లోకుఁడు = మంచికీర్తిగలవాఁడు ధర్మతనూజుఁడు = ధర్మర[illegible] లోకోత్తరున్ = లోకమున నధికుఁడైనవానిని [illegible]ల్యున్ తాన్ గెలుచువాఁడు = అధిపా [illegible] రాజా!

తా॥ ఆ కేకయులు మనతోఁ గలసియున్న కేకయులను జయింతురు పుణ్యపురుషుఁడును దొడ్డయశస్సుగలవాఁడ ను నగుధర్మరాజు లోకమున నధికుఁడగు శల్యునిగెలుచును రాజా! అని పంజ యుండు పలుకునంతలో నచ్చటఁగొందఱు ధర్మరాజునుగూర్చి భాషించుచు

క॥ ఇతఁడెక్కడ మద్రమహా । పతి యెక్కడ నితని కతఁడు ♦ పాటియె యనుచుం
బ్రతివచనంబుల శల్యుని । యతిబలశౌర్యములు వారి ♦ కాతఁడు చెప్పెన్ ॥

టీ॥ అతఁడు ఎక్కడన్ మద్రమహీపతి యెక్కడన్ =శల్యుఁడెక్కడన్ అతనికిన్. ధర్మజునకు ఇతఁడు = శల్యుఁడు తగఁడన్ సాటిగాఁ అనుఁడున్ = అనఁగా, ప్రతివచనం

ములక్ = మఱుమాటలచే వారికిక్ అతఁడు శల్యుని అతిఎలశార్యములు = మిక్కిలియగు ఎలమును శౌరత్వమును చెప్పెక్

తా॥ మహాబలవంతుఁడగు ధర్మజునకీశల్యుండు సాటియగువా? అతనికి నీతనికి మిక్కిలి తారతమ్యమున్నదికదా! అని వారడుగఁగా నాసంజయుండు శల్యునియొక్క బలమును శౌరత్వమును మితిమించినవియని వారికిం జెప్పెను

వ॥ ఇట్లు గాకయు నెవ్వరి మొగంబున నెవ్వరువడిరి వారికి వార చాలియుండు వారని యవ్విధంబునఁ గ్రొవ్వు మిగిలి కొఱంత లేని తెగువం దేజరిల్లు చున్నవారు నీకు నీకొడుకునకు నెయ్యది కర్జంబై తోఁచె నదియు చేయుండనిన విని విచిత్రవీర్య తనయుం డిట్లనియె

తా॥ ఇదిమాత్రముగాక యుద్ధమున నెవ్వరికెదుట నెవ్వరుపడినను వారు వారితోడనే వెనుక దీయక పోహరించునట్లు నిశ్చయించుకొనియున్నారు, ఇట్లుగమదించి తగ్గని తెంపునఁ బ్రకాశించు చున్నారు నీకును నీకొడుకునకు నెద్దితగునని తోఁచెనో యట్లుసేయుదురుగాక యని సంజయుఁడు పలుక ధృతరాష్ట్రుం డిట్లనియెను

క॥ నాకొడుకుల కెక్కడిబ్రదుకు। కేకొలఁదిఁదలంప నిప్పు ♦ డెన్నినవీరా।
నేకంబు నోర్వ వచ్చునె। యీకూడినసైనికులకు ♦ నేమను వాఁడక్॥ ౨

టీ॥ నాకొడుకులకుక్ ఎక్కడిబ్రదుకు = ఎట్లుజీవింతురు ఏకొలఁదిదలంపక్ = ఎంత యోచించినను ఈకౌరవసైన్యములకుక్ ఇప్పుడెన్నినవీరానీకంబుక్ = ఇప్పుడునీవుచెప్పిన శూరులసమూహమును ఓర్వవచ్చునే = జయింపనగునా? ఏమనువాఁడక్ = ఏమందును

తా॥ నాకొడుకులు జీవించియుండు టెట్లుసంభవించును ఎన్నివిధముల యోచించినను నీచే నిప్పుడు పలుకఁబడిన వీరులసమూహమును సహించుట కౌరవసైన్యములకు సాధ్యమగునా? నేనేమి చెప్పుదును

క॥ రాజు యుధిష్ఠిరుఁడై హరి।దా జయ మొడఁగూర్పు చున్నఁ♦దత్సైన్యము రా।
రా జిట్లు సరకుసేయమి। నాజన్మము దుఃఖభాజ♦నం బగుటఁ జుమీ॥ ౩

టీ॥ రాజు యుధిష్ఠిరుఁడై = ధర్మజుండుప్రభువుగానేర్పడి హరి = శ్రీకృష్ణమూర్తి తాక్ జయముక్ ఒడఁగూర్పుచున్నక్ = పొందింపనుండఁగా తత్సైన్యముక్ = అతనిసైన్యమును ఇట్లు రారాజు = దుర్యోధనుఁడు సరకుసేయమి = లక్ష్యపెట్టకుండుట నాజన్మము దుఃఖభాజనంబగుటక్ = దుఃఖమునకుం బాత్రమగుటచేతనే సుమీ!

తా॥ ధర్మజుండుప్రభువును శ్రీకృష్ణమూర్తి జయమొడఁగూర్చువాఁడునునై యుండఁగా నట్టిసైన్యమును దుర్యోధనుండు లక్ష్యపెట్టకుండుట నాజన్మము దుఃఖములకు నెలవుకాఁబోవుటకై సుమా!

క॥ నా కొడుకు నేల వశ మగు। నీకూడిన భూపతులకు ♦ నింతియ కాలం।
బై కడచన్నది సంజయ। నీ కీవగపేల యింక ♦ నిలుపుము పలుకుల్॥

౧౮ వ॥ అనిన విని దుర్యోధనుండు నిజజనకుతో నిట్లనియె.

టీ॥ సంజయ! ఈకూడినభూపతులకున్ = యుద్ధమునకై వచ్చియున్నయీరాజులకు ఇంతియకాలంబై = ఇదేయంత్యకాలమై కడచన్నది = ఏర్పడినది నాకున్ ఉడుపన్ = మాన్పుటకు ఏలవశమగున్ = ఎట్లుసాధ్యమగును నీకున్ ఈవగపు = ఈచింత ఏల ఇంకన్ పలుకుల్ నిలుపుము

తా॥ ఓసంజయా! యుద్ధమునకైయిందుఁజేరవచ్చియున్న యీరాజులకందఱకు నిద్దియే యంత్యకాలమై పరిణమించియుండఁగా దీనిని నివారించుటకు నాకేలసాధ్యమగును నీవిందుకై యేలదుఃఖించెదవు నిమాటల నిఁకఁజాలింపుము అని ధృతరాష్ట్రుండుపలుక నాతనితో దుర్యోధనుం డిట్లనియెను

౧౯ ఉ॥ ఏమును పాండునందనులు నేకకులంబునఁ బుట్టి యొక్కచో।
నే మొకఁడైనఁ జేసి గెడ నెప్డు చరించినయట్టివారము।
ద్దామబలంబు శౌర్యమును దర్పము వారిక కల్గె వార సం।
గ్రామమునన్ జయింతు రనఁ గా నొకనిశ్చయ మెట్లు గల్గెడున్॥

టీ॥ ఏమును = మేమును పాండునందనులున్ = పాండవులును ఏకకులంబునఁబుట్టి = ఒకేకుటుంబమునఁబుట్టి ఒక్కచోన్ ఏమొకఁడైనన్ = ఏయొక్కపనియైనను చేయన్ - చేయుటకు గెడన్ = వెంబడి ఎప్డున్ చరించినయట్టివారము = వర్తించినవారము ఉద్దామ బలంబున్ = అతిశయమగుబలమును శౌర్యమును దర్పమును వారికి = వారికి గల్గె వారు సంగ్రామమునన్ = యుద్ధమున జయింతురు అనునిశ్చయము ఎట్లుగల్గెడున్ - ఎట్లుకల్గుచున్నది

తా॥ మేమును పాండవులును నొకకులమున బుట్టినవారమై యెయ్యదియైనఁ బనియుఁ జేయుటయందుఁ గలసి వర్తించుచుండినట్టివారము ఇట్లుండియు నమితమగు బలమును శౌర్యమును ప్రతాపమును పాండవులకే కలిగి వారే యుద్ధమునగెలుతురను నభిప్రాయము నీకెట్లుగల్గుచున్నది?

ఉ॥ వారిని వారివారి నిటు వర్ణన సేసెదు గాని మమ్ము మా।
వారిఁ దలంప విప్పుడమి వారికిఁ బాయను మాకు నంతయుం।
జేరను ముందు సృజించె విధి సిద్ధము దీని నొకండు మాన్పఁగా।
నేరఁ డకారణంబ మది నెవ్వగ లేటికిఁ బట్టుకొల్పఁగన్॥

టీ॥ వారినిన్ = పాండవులను వారివారినిన్ ఇట్లు వర్ణనచేసెదుగాని మమ్మున్ మావారిన్ తలంపవు ఇప్పుడమి = ఈభూమి వారికిన్ పాయను = తొలఁగుటకును మాకున్ అంతయున్ చేరను విధి ముందున్ = ముందు సృజించెను = నిర్మించెను సిద్ధము = యథార్థము దీనికిన్, ఒకండు మాన్పఁగాన్ = నివారించుటకు నేరఁడు = శక్తుఁడుగాఁడు అకారణంబ = కారణములేకయే మదిన్, నెవ్వగలు=నిందుదుఃఖము, ఏటికిన్ పట్టుకొల్పఁగన్ = కల్పించుట

తా॥ పాండవులను బాండవులకు సంబంధించినవారిని మిక్కిలి కొనియాడెదవుగాని! మమ్మును మాకుసంబంధించినవారినిగూర్చి నీవు కొనియాడవు బ్రహ్మదేవుండే భూమియంతయు! వారినివిడుచుటకును మాకుఁజెందుటకునుగా మున్నే నిర్ణయించి యున్నాఁడు ఇదిసత్యము దీనిని దొలఁగింప నొకండును సమర్థుఁడుగాఁడు అట్లుండఁగానిష్కారణముగ మనంబునఁ జింతంబూనుట వ్యర్థము జనకా!

వ॥ అనిన విని సూతనందనునకు నంబికానందనుం డిట్లను నా కొడుకున్మత్త ప్రలాపంబులు సేయుచున్నవాఁడింతియకాని సత్య ధర్మ నయ పరాక్రమ సహాయ స్థాపన్నులైన పాండవులఁ దనకు గెలువవచ్చునే తానుబ్రబలుండయినను వెనుకవ గీడుకాక మేలగునె యదియట్లుండె నొక్కటి యడిగెద సంజయా చెప్పుము

తా॥ అని దుర్యోధనుండుపలుకఁగా ధృతరాష్ట్రుండిట్లనియెను సంజయా! నాకొడుకు వెఱ్ఱి కూఁకలు వేయుచున్నవాఁడుగాని సత్యము ధర్మము నీతి పరాక్రమము దైవమానుషసహాయములు విరిచెఁ జాలియున్నవారగు పాండవులను జయింప వీనికసాధ్యమగునా? ఈతండు బలవంతుఁడై నను యుద్ధమనునది హానిని జేయునుగాని శుభముంజేయునా! యదియటుండనిమ్ము! నిన్నొక్క విషయ మడిగెదఁ దెలియఁబలుకుము!

క॥ సమరమునకుఁ బురికొల్పుచు। మముఁ దల చిన నుల్లికుట్టు ♦ మాటలఁ దచ్చి! త్తము లుడికించుచుఁ బాండవ। సమితిం గెడఁగించువార ♦ లచటనెవ్వరొకో॥

టీ॥ సమరమునకు = యుద్ధమునకు పురికొల్పుచున్ = పూరించుచు మమున్ దలఁచినన్ = మా పేరుదలంచినప్పుడెల్ల ఉల్లికుట్టుమాటలన్ = పొడుపుమాటలచే తచ్చిత్తములు = వారిమనస్సులు ఉడికించుచున్ = మండఁజేయుచు పాండవసమితిన్ = పాండవసమూహమును పెడఁగించువారు = పూరించువారు అచటన్ ఎవ్వరొకో = ఎవరోకదా!

తా॥ పాండవులను యుద్ధమున కుత్సాహింపఁజేయుచు మాపేరు దలంపఁబడినపుడెల్ల పుల్లి కట్టు మాటలచే వారిమనస్సులనుమండునట్లుచేయుచు వారినిబూరించుచు నచటనుండువారెవరోకదా! సంజయా!

క॥ నావుడు సంజయుఁ డిట్లను। దేవా పాండవులయలుక ♦ ధృష్టద్యుమ్నుం డేవెరవుమాట నైనను। నెవోసినయగ్నిభంగి ♦ నెగడం జేయున్॥

టీ॥ నావుడున్ = అనఁగా సంజయుఁడు ఇట్లనున్! దేవా పాండవులయలుకన్ ధృష్టద్యుమ్నుండు ఏవెరవుమాటనైనను = ఏయుపాయముచేతనేని నేవోసినయగ్నిభంగిన్ = నేయివోసిననిప్పువలె నెగడఁగన్ = పెంపొందునట్లు చేయున్

తా॥ రాజేంద్రా! పాండవులకోపమును ధృష్టద్యుమ్నుఁడు సర్వవిధములచేతను నేయిపోయంబడుటచే నగ్నిమండునట్లు విజృంభింపఁ జేయుచున్నాఁడు

వ॥ అతండు ధర్మతనయుతోనిట్లను గాంగేయ కుంభసంభవాదిమహావీర కూరిర సత్త్వబహుళంబును గిరిఘటాగ్రిక దంబకలితంబును దురంగనికరతరంగపవనహవా,

[illegible]

౨౧౮ (ఉద్యోగపర్వము ౩ ఆ)

ఘోరంబును నగు కౌరవసేనాసముద్రంబునకు నే నొక్క చెలియలికట్టనై నిలిచెద ననవుడు నయ్యుధిష్ఠిరుండు ని వింతకుం జాలుట యెవ్వ రెఱుంగ రెట్లును సంగరంబున మమ్ము నుద్ధరింపు మనియె నిట్లు గొనియాడిన నాతండు నాదెసం గనుంగొని సంజయా మీవారల కెల్లనుం దెలియం జెప్పు మీశ్వరాదిదేవతలు సమకట్టిన సన్నాహం గల యర్జునుచేత నిర్జింపంబడిన యుత్కృష్ట జాతు లనేకులగుట యెఱుంగుదుర కావె మనుష్యు లతని కెంతపెద్ద యిట్టిజెట్టి వెన్నుదన్ని చూడఁగలవాఁడు గావున మము బొంగెల్లఁ బోక పెనంగినం బోరు భరంబైనం బ్రాణంబులపైవచ్చు నంతకంటెను బరమదయాపరుండైన పాండవాగ్రజు మఱువుసొచ్చి బ్రదుకుండను మంతలంతలు దప్పులు సేసితిమని తలంకవలవ దెంతలు సేసినను గౌంతేయపూర్వజుండు శాంతిసుధానిధి యగుటం జేసి శరణుసొచ్చినం గాచునని పలికెననిన విని ధృతరాష్ట్రుండు దుర్యోధనున కిట్లనియె

టీ॥ అతండు ధర్మతనయుతోన్ ఇట్లనియెన్ గాంగేయకుంభసంభవాదిమహావీర — భీష్ముఁడు ద్రోణుఁడు మొదలగుదొడ్డవీరులను భూరిసత్వజాలంబును = భయంకరంబులగు జంతువులచే నిండుకొన్నదియు కరిఘటా = ఏనుఁగులగుంపనే గరికదంబకలితంబును — కొండలతోఁ గూడినదియు తురంగనికర = గుఱ్ఱముల సమూహమను తరంగపరంపరా ఘోరంబును — అలలసమూహముచే భయంకరము నగు కౌరవసేనాసముద్రమునకున్ = కౌరవసేనలను సముద్రమునకు నేను ఒక్క చెలియలికట్టనై = అడ్డగవాడ్డుగా నిల్చెదన్ అనవుడున్ — అనఁగా యుధిష్ఠిరుండు = ఆ ధర్మరాజు నీవు ఇంతకున్ చాలుట ఎవ్వరెఱుంగరు ఇట్లు సంగరంబునన్ = యుద్ధమున మమ్మున్ ఉద్ధరింపుము = బాగుపఱుపుము అనియెన్ ఇట్లు కొనియాడినన్ ఆతండు నాదెసంగనుంగొని — నావైపు చూచి సంజయా మీవారలకెల్లన్ తెలియ చెప్పుము ఈశ్వరాది = శివుఁడు మొదలగు దేవతలు సమకట్టినన్ — పూనినను సన్నాహముగలవాఁడైనను = సన్నాహముగలయర్జునునిచేత నిర్జింపఁబడిన = గెలువఁబడిన ఉత్కృష్టజాతులు = గొప్పపుట్టుక కలవారు అనేకులుగనగుట ఎఱుంగుదురు కావె మనుష్యులు — మనుష్యులు అతనికిన్ ఎంత పెద్ద యిట్టిజెట్టి = ఇంతటిశూరుఁడు వెన్నుదన్ని = సహాయమై చూడఁగలఁడు గావునన్ మము బొంగెల్లన్ పోక పెనంగినన్ = వెనుకడుగు పెట్టక పోవుటచేత పోరు = యుద్ధము భరంబైనన్ భారముకాఁగా, ప్రాణంబులపైవచ్చుటకంటెన్ = ప్రాణముల కుపద్రవము తెచ్చుకొనుటకంటె పరమదయాపరుండైన = మిక్కిలిదయగలవాఁడగు పాండవాగ్రజు మఱువుసొచ్చి = ధర్మజునాశ్రయించి బ్రదుకుండనుము అంతలంతలు = పెద్దవియగు తప్పులు చేసితిమని తలంకవలదు, ఎంతలుచేసినను కౌంతేయపూర్వజుండు = కుంతీపుత్రులలోఁ బెద్దవాఁడు శాంతిసుధానిధియగుటంజేసి = ఓర్పునసముద్రునివంటివాఁడు గావున శరణుసొచ్చినన్ = ఆశ్రయించినచో కాచునని పలికెన్ అనినన్ విని ధృతరాష్ట్రుండు దుర్యోధనునకున్ ఇట్లనియెన్

తా॥ ఆ ధృష్టద్యుమ్నుఁడు ధర్మరాజుతో భీష్మద్రోణాదులగు మహావీరులను భయంకర జంతువులచే నిండఘునదియు, ఏనుఁగుమొత్తములను కొండలతోఁగూడినదియు గుఱ్ఱములసమూ

హాములనే యలలవరుసలచే భయంకరమయినదియునగు కౌరవులసేనయను సముద్రమునకు నేను చెలియలి కట్టవలె నడ్డమైనిల్చెదను "అనియెను అందుకు ధర్మజుండు" నీవింతసమర్థుఁడవనుట మే మెఱుంగనివిషయముగాదు యుద్ధమునమమ్ముంగడతేర్పుము 'అనియెను ఇట్లు ధర్మజుండు గోని యాడఁగా ధృష్టద్యుమ్నుండు నన్నుంజూచి సంజయా! రుద్రుఁడు మొదలగు దేవతలెదిరించియు నన్నాహసంపదగలవాఁడగు నర్జునునిచేత గెలువంబడిరి ఇట్లెందఱుగొప్పవారు వానివేగెలువంబడి నదియు మీవారికిం దెలిసియున్నదికదా! ఇట్లుండఁగా మనుష్యులతనికొకలక్ష్యమా! ఇంతటి శూరుండు సహాయుఁడై నిలువంగలవాఁడుగావున మాబోంట్లందఱును వెనుకడుగు పెట్టక పోరుచో యుద్ధముభయంకరమై మీవారికిం బ్రాణాపాయముగానగున గావున మిక్కిలి దయగలవాఁడగు ధర్మజునాశ్రయించి బ్రదుకుఁ"డని కౌరవులతోఁజెప్పుము ధర్మరాజునకెంతెంతయో యపకారములు చేసితిమే యిప్పుడాతండు మనలంజేరఁదీయునాయని తలంపవలదు ఎంతయపకారము సేసినను ధర్మజుండు పరమశాంతుండు గావున క్షమించును ఆశ్రయించినఁ రక్షించును" అని ధృష్టద్యుమ్నుండు చెప్పెనని సంజయుఁడు పలుకఁగా విని ధృతరాష్ట్రుండు దుర్యోధనునితో నిట్లనియె ఽ

క॥ పరిజనులకు నీకును ని। ద్ధరలోన సగంబు చాలుఁ ♦ దక్కటిసగిము।
కరముచితంబుగఁ బాండవ। వరుఁడగుధర్మజున కిచ్చి ♦ బ్రదుకుము నెమ్మిన్॥ —

టీ॥ పరిజనములకున్ = సేవకులకును నీకున్ ఇద్ధరన్ = ఈరాజ్యమున సగపాలు = సగము చాలున్ తక్కటిసగమున్ = మిగిలినసగమును కరముచితంబుగన్ = మిక్కిలియోగ్యముగా పాండవవరుఁడగు = పాండవులలోనుత్తముఁడగు ధర్మజునకు ఇచ్చి నెమ్మిన్ = స్నేహముతో బ్రతుకుము

తా॥ నీకును నిన్నాశ్రయించినవారికి నీరాజ్యమున సగముచాలును మిగిలినసగముపాలును పాండవులలోనుత్తముఁడగు ధర్మరాజునకొసంగి మైత్రితో జీవింపుమా!

ధృతరాష్ట్రుఁడు దుర్యోధనుతో సంధి సేయుమని చెప్పుట

చ॥ పెనఁకువ నాకి యేల మన ♦ పెద్దల కెవ్వరి కయ్యకోలు గా।
దనుచితవృత్తి గాన గురుఁ ♦ డాదిగ నాప్తులు బంధుమిత్రులున్।
గొనకొని పోరికిం జొరర ♦ కుంఠితతేజుఁడు ధర్మపుత్రుఁ డా।
తనిఁ దగఁ గూడి మన్కి ప్రమ ♦ దంబగుఁ గౌరవజాతి కెంతయున్॥

టీ॥ పెనఁకువ = యుద్ధము నాకయేల = నాకుమాత్రముగాదు మనపెద్దలకెవ్వరికిన్ ఇయ్యకోలుగాదు = సమ్మతిగాదు అనుచితవృత్తిగానన్ = తగనిపనిగావునన్ గురుఁడాదిగన్ = ద్రోణుఁడుమొదలుగ ఆప్తులున్ = మేలుగోరువారును బంధుమిత్రులున్ = బంధువులును స్నేహితులును, కొనకొన = పూని పోరికిన్ = యుద్ధమునకు చొరరు = ప్రవేశింపరు ధర్మపుత్రుఁడు అకుంఠితతేజుఁడు = కొదువలేని ప్రతాపముంగలవాఁడు అతనిన్ తగన్ కూడి మన్కి = జీవించుట కౌరవజాతికిన్ = కౌరవసమూహమునకు, ఎంతయున్ = మిక్కిలి, ప్రమదంబగున్ = సంతోషమునుగలిగించును.

తా॥ యుద్ధముసేయుట నాకుమాత్రముగాదు మనపెద్దలకెవ్వరికిని సమ్మతిలేదు వారితోడ సంగ్రామముసేయుట యసాధ్యమగుపని గావున ద్రోణుఁడు మొదలగు మనయాప్తులును మిత్రులం బును బంధువులును యుద్ధమువలదంచుఁజెప్పిరి ధర్మరాజు కొదువలేని ప్రతాపముంగలవాఁడు గావున వారితోడఁ గలిసియుండుకుట మనకారవమునకెంతయు సంతోషకారణమగును అనిగుటయును

వ॥ అ[illegible] వెండియు

క॥ కర్ణుం[illegible] రేఁచి పెట్టఁగ । దుర్నయపరు లైనశకుని ♦ దుశ్శాసన [illegible]లి ।
నిర్ణయమె మేలనఁగ ని । కర్ణములకు నించు నెట్లు ♦ కార్యవచనము[illegible] ।

టీ॥ కర్ణుండు [illegible]రే విపెట్టఁగన్ = రేఁగఁదోలుచుండఁగా దుర్నయపరులై = [illegible]న్యా యమునందాసక్తిగల శకునిదుశ్శాసనులు ఈనిర్ణయమే = నీవునిశ్చయించునదియే మేలనన్ - మేలని[illegible] పుండఁగా [illegible]ర్యవచనముల్ = ప్రయోజనకరములగుమాటలు శికర్ణములకున్ – [illegible] [illegible] వించుసెట్లు = ఇంపగునా?

తా॥ [illegible]ర్ణుం డుద్రేకము గలిగించుచుండఁగా అన్యాయమునందాసక్తిగలవారగు శకునిదుశ [illegible] [illegible] [illegible] నీవుసేయుసిద్ధాంతము మేలుమేలని కొనియాడుచుండ గాఁ ప్రయోజనకరములగు నితరు [illegible] [illegible] నీచెవులకు రుచింపవుసుమా! అని ధృతరాష్ట్రుండు పలుకుటకు మిక్కిలి ఖిన్నుండై దు[illegible] [illegible] డిట్లనియెను

వ॥ అ[illegible] [illegible]కటంబడి సుయోధనుం డిట్లనియె

క [illegible]ప్పెడిపెద్ద[illegible] ద్రో[illegible] । [illegible] [illegible] మొదలు గాఁగ ♦ [illegible] ।
[illegible] [illegible] । [illegible] [illegible]బెట్టువాఁడె ♦ నే [illegible] ।

టీ [illegible]చెప్పెడిపెద్దలు = నీవుచెప్పునట్టిపెద్దలు ద్రోణాచార్యులు మొదలుగాఁగ[illegible] [illegible] [illegible] =యుద్ధమును సమ్మతించనివారయి చాలనివారింగొనియే = [illegible] [illegible]వారి [illegible] [illegible] [illegible] నా నన్ పాండవులన్ [illegible]బెట్టువాఁడన్ = గెలువఁజాలకొనియెదను

తా॥ నీవుచెప్పెడి ద్రోణాచార్యాదులగుపెద్దలు యుద్ధముసేయుటకు [illegible] వా[illegible]

కలశజ [illegible]ని వారింగొనియూనే [illegible] [illegible]లను జయించువాఁడను

పెద్ద[illegible] ॥ రాధేయుం [illegible] [illegible] [illegible] ♦ [illegible] [illegible] ।
గోల్లె [illegible]గ్రోధివ్వాలల [illegible] ♦ కు[illegible] దో[illegible]ని [illegible] ।
భా[illegible] బాధం బెట్టకు నా డసూదిమొన మో ♦ పంజాయుం తే నే ।
నిధాత్రితల మీను వారికు నా ♦ కే లింతసేగిం [illegible] ॥

టీ॥ పోరన్ = యుద్ధమున రాధేయుండును = కర్ణుఁడును దుస్ససేనుఁడును = దుశ్శాసనుఁడును ప్రాపుగన్ = సహాయపడఁగా పాండవకోపాగ్నిజ్వాలలనార్తున్ = పాండవుల కోపము నగ్నియొక్కజ్వాలలను ఆర్తున్ = చల్లార్తును. ఒండొకఁడు = మఱియొకఁడు నాకుందోడె = నాకుసహాయుఁడా? నీవు ఇంకన్ నన్ బాధంబెట్టకు ఈధాత్రీతలము = ఈభూమిని వాడిసూదిమొనమోపంజాలునంతేని = సన్నినసూదియొక్క కొనమోపుటకుఁజాలి

వంతలోటు నేలి వారలకున్ ఈను = ఇయ్యను ఇంపసేయంగాడన్ = ఇంపచిక్కువండుటను ...

తా॥ కర్ణదుశ్శాసనులను తోడుగాఁగొని యుద్ధమునసి పాండవులయొక్క క్రోధము నెచ్చెల్లాయన రూపుమాపుదును మఱియొక పార్శ్వమున సేన దోడ్పాటుగా నమ్మియున్నవాఁడ గాను ఎన్నింకనెవ్వ బాధింపకుము పదునుగల నాయొక్క మొనను మోపుటకుం జాలినంత భూమియోని పాండవులు కేయంబోను వారితోడి పొత్తుచే చిక్కుంబడ నాకెమియక్కఱ అని దుర్యోధనుండు పలుకఁగా నాతనికి ధృతరాష్ట్రుండిటనియె

వ॥ అనిన గాంధారినల్లుఁడు దఁడై కిట్లనియె

ఆ॥ నీకు నంత ఎగవ ♦ నిరోప్య తెరువున । బోవునారు గాఁగ ♦ బూని యన్న
వారి కెల్ల నేను ♦ వగచెదఁ గయ్యంబు । పనివి దు ... మన్న ♦ చనుము గొ-

... నికున్ = నీకై అంతవగవన్ = మిక్కిలిదనిపొంపను నపోవు తెరువున్ = ... వుమార్గమున పోవువారుగాఁ ... యున్నవారి ... న్ - ... ప్రలకై సిద్ధపడియున్న ... కందరకై నేను వగచెదన్ = దుఃఖించెదను కయ్యము = యుద్ధము పనిదు = తెగదు ... - ద్వేషమూఁ బూనక ఉడుగుదయ్య

తా॥ కుమతిగలుగునని నేను మిక్కిలిచింతించుటలేదుగాని నిమార్గము ననుసరించి పోవుచున్న తక్కినయందఱకై నేను దుఃఖించువాఁడను యుద్ధముచేయుట తగదు కావున మత్సరము బూనక శాంతుఁడవు కమ్మా!

సీ॥ ఉభయబలంబులు నొరగ ♦ నుగ్రతఁ భయము వెస్ఫురిల్లగదన్ ।
రథములు వెలయఁ గుంభముల ♦ వ్రయ్యఁగ వేగంబె నెత్తురు రొల్కఁగా ।
... భము ... గావి నెల ♦ యేఱులతోడి నగంబులట్లు ... ।
క్షోభముచే పడ ... ♦ జూచి తలంచెదు నామాటలను ... ॥

టీ॥ భీముఁడు ఉభయబలంబులున్ = రెండుసేనలును పో ... న్ ఉగ్రతన్ - భయంకరముగా విస్ఫురదన్ = ప్రకాశించెడుగదచేత రథములు ... న్ - అటుపై మతిదయింప ... కుంభములు వ్రయ్యఁగన్ = తలలు బ్రద్దలగునట్లు వ్రేసినన్ - కొట్టఁగా ఇభములు ... = ఏనుగులగుంపు నెత్తురొల్కఁగాన్ = నెత్తురుకారుచుండఁగా కావి నెలయేరులతోడి నగంబులట్లు - ... నెలయేర్లతోఁ గూడినకొండలవలెఁ గనంబడుచు సంక్షుభితములై = మిక్కిలిదుఃఖము ... మహిన్ = భూమిపై పడఁగన్ మాచి నాదువాక్యముల్ = నామాటలను తలంచెదు = తలంచెదవు సుమా!

తా॥ రెండుపక్షముల సైన్యములు పోరుచుండఁగా భీమసేనుండు భయంకరముగ వెలుంగుచున్న గదను బూని మిక్కిలి యార్భటితోఁ గుంభస్థలములు బ్రద్దలగునట్లు మోదఁగా నేనుఁగుల శిరస్సులు ప్రవహించుచున్న రక్తధారలతోడ నెలయేళ్లచే నొప్పునట్టి కొండలవలెఁ గనంబడుచు వేదనచేఁ గుందుచు నేలకు మ్రొగ్గుచుండఁగాఁ జూచియేని యీ నామాటలను దలంతువుగాక

చ॥ ఉఱక ధనంజయుండు వివి ♦ ధోగ్రశరంబుల నొక్కమాత్ర నే ।
డ్తెఱ నుఱుమాడినం బుడమిఁ ♦ ద్రెళ్ళిన నీదగు సైన్య మంతయుఁ ।
నఱకినఁ బద్దఘోరవిపి ♦ నంబువిధంబున నున్నఁ జూచి య ।
త్తఱి నయినం దలంపు ముచి ♦ తంబగు నావచనంబుఁ బుత్రకా ॥

టీ॥ ఉఱక = లక్ష్యపెట్టక ధనంజయుండు = అర్జునుఁడు వివిధోగ్రశరంబులన్ = నానావిధములై భయంకరములగు బాణములచేత ఏడ్తెఱన్ = యుద్ధమున ఒక్కమాత్రన్ = క్షణకాలమున నుఱుమాడినన్ = పొడిపొడిసేయఁగా పుడమిఁ ద్రెళ్ళిన నీదగు సైన్యమంతయున్ = భూమిపైఁబడిననీసేనయంతయు నఱకినన్ పద్దఘోరవిపినంబు తెఱంగునయున్నన్ పడియున్న దట్టమగు నడవివలెనుండఁగా చూచి అత్తఱినయినన్ = అప్పుడేనియు ఉచితంబగు = అనుకూలమగు నావచనంబున్ = నామాటను తలంపుము పుత్రకా!

తా॥ ఓరి పుత్రుఁడ! యుద్ధమున నీసేనలను లక్ష్యపెట్టక యర్జునుండు నానావిధములగు కఠినబాణములచే క్షణకాలమున నుగ్గుసేయఁగా నట్లు నేలంగూలియున్న నీసైన్యమంతయు నఱుకం బడి యొత్తుగఁబడియున్న చిక్కనియడవివలె నుండుటను జూచినప్పుడేనియు హితములగు నామాటలను మనంబునం దలంపుము!

వ॥ అని పలికి యతనివలనం బలుకు గానక మనంబు మఱలం బెట్టికొని కొడుకులు జయింప నోపుదురొకో యనునాస సంజయుఁదిక్కు మొగంబుసేసి పాండవ కౌరవ పక్షంబులం గలవారి నగ్గువుం గొలందులుదలపోయుచు నాతనివచనంబుల దనవిచారంబునను బలాబలంబులు నిశ్చయించి పాండవేయు లెక్కు, డవ్వుట యెఱుఁగుచుఁ గ్రమ్మఱ నాసూతపుత్రుతో లెక్కలు వెట్టుచుం బోలించుచుఁ బెద్దయుం బ్రొద్దు వితర్కించి కౌంతేయులశక్తి దేవతలశక్తియు గాంధారేయులశక్తి మానుష శక్తియుం గాఁ దెలిసినవాఁడై యంబికానందనుండు నిజనందనునితో నిట్లనియె

టీ॥ అనిపలికి అతనివలనన్ పలుకు=మఱుమాట కానక మనంబున్ = మనస్సును మఱలంబెట్టుకొని = త్రిప్పకొని కొడుకులు జయింపన్ ఓపుదురొకో = చాలినవారగుదురా అనునాసంజేసి = అనునాశచేత సంజయుదిక్కు మొగంబై = సంజయుంజూచి పాండవకౌరవ పక్షంబులన్ కలవారలతారతమ్యంబులు అడుగుచున్ కొలందులు = వారివారిశక్తులు తలపోయుచున్ = చెప్పికొనుచు ఆతనివచనంబులన్ సంజయునిమాటలచేతను తన విచారంబునను = తనయోచనచేతను బలాబలంబులు నిశ్చయించి = నిర్ణయించి పాండవేయులు = పాండుపుత్రులు ఎక్కుడవుట = అధికులగుట ఎఱుంగుచున్ క్రమ్మఱన్ ఆసూతపుత్రుతోన్ = సంజయునితో లెక్కలుపెట్టుచున్ పోలించుచు = సరిపఱచుచు పెద్దయుంబ్రొద్దు = చాలాకాలము వితర్కించి = చర్చించి కౌంతేయులశక్తి = పాండవులశక్తి దైవశక్తియు = దైవము యొక్క బలమును. గాంధారేయులశక్తి = కౌరవులశక్తి మానుషశక్తియుంగాన్ = మనుష్య బలమునుగా తలంచినవాఁడై అంబికానందనుండు = ధృతరాష్ట్రుఁడు. నిజనందనునితోన్ = తన కొడుకుతో. ఇట్లనియెన్,

వ॥ ఆ చెప్పియు నాతనివలన మఱుమాటలేమిచేత ధృతరాష్ట్రుండు [illegible] ప్రశ్నను [illegible] కొని, ఎట్టులేనియుం గొడుకులు జయింపఁగలవారగుదురో యనునాశచేత సంజయు [illegible] పాండవకౌరవపక్షములయందున్నవారి ప్రత్యాసములు సెప్పుమని యడుగుచు వారి [illegible] గూర్చి చెప్పకొనుమను సంజయుని మాటలచేతను దవయోచనచేతను [illegible] [illegible] మనునాతనితోడ లెక్కలుపెట్టుచు [illegible] [illegible] కాలము చర్చించి పాండవులబలము దైవబలము [illegible] [illegible] మనుష్యబలమునియు నిశ్చయించినవాఁడై దుర్యోధనునితో నిట్లనియెను

క॥ [illegible] దేవుఁ డనకును । [illegible] ♦ వానికిఁ గేతు ।
[illegible] ♦ [illegible] ॥

॥ [illegible] = [illegible] — [illegible] — [illegible]
[illegible]

[illegible]

వ॥ [illegible]
[illegible]

[illegible]

సీ॥ [illegible] ♦ [illegible] ।
[illegible] ♦ [illegible] ॥

॥ [illegible] — ఆదేవతలను చెప్పవలెనా? [illegible] — [illegible] = [illegible] = [illegible] = [illegible] చెప్పుమా!

తా॥ పాండవులకు దేవతలు [illegible] చెప్పవలెనా? [illegible] దేవతలచేతను [illegible] [illegible] యున్నారా!

వ॥ కౌరవులకు వచ్చిన మహాభయంబునకుఁ బ్రతీకారంబు శాంతిం గోరుట యనిలేదె [illegible] గయ్యాం [illegible] మనకుం [illegible]

యున్నయది యుపశమింపవయ్యా దీర్ఘవైరంబు ఎలవ దపనఁ ప[illegible] గొడుం [illegible]
సియె

తా॥ కౌరవులకు సంభవింపనైయున్న యీ మహాభయమునకుం దొలంగించుకును [illegible] శాంతియొక్కటియె దానికంటెమించినదెద్దియు లేదు ఎట్లుయోచించినను యుద్ధమును మాసుట ముఖ్యముగఁజేయందగినపని కావున నోర్పువహించి వైరమునుమానుము అని ధృతరా[illegible]ండుపలుకఁగా వాత్ని దుర్యోధనుం డిట్లనియె

క॥ దేవతి లర్జునకుఁ దో । డై [illegible] [illegible]
దేవత్వము రాగద్వే । షా[illegible] [illegible] మొ[illegible] ॥

టీ॥ దేవతలు అర్జునునకు తోడై వత్తురనంగ[illegible] = [illegible] [illegible] దేవత్వము మొ[illegible] రాగద్వేషవేషముమిక్ = ప్రేమయు [illegible] [illegible] చూవె = చూడుము అయినను

తా॥ దెవతలర్జునునకుం దోడైవత్తు[illegible] తలంపవలదు [illegible] [illegible] దేవతలు పూజ్యులెరి [illegible] [illegible]

[illegible] కావున [illegible] [illegible] దేవత్వ బుగా డట్టిదేవత్వ[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] లుత్పా[illegible] [illegible] [illegible] [illegible] స్తంభిస్రపకారం బెఱుంగుదు [illegible] [illegible] వలయుభంగ నావహింపనేర్తు మఱియు నానావిధ [illegible] [illegible] [illegible] నాకుం గొఱంతలేదని చెప్పి[illegible] [illegible] [illegible] లగుచున్నట్లుగా నారాధించినవాఁడ వారికి నాకుంబోలె మనుజు[illegible] [illegible] బదిమూఁడు వత్సరంబు లబ్బంగి [illegible] బడుదురె వినుము చెప్పెద

టీ॥ కావునన్. వారు ఒకర్లవారుగారు = ఒకరి యధీనమునందుండువారు గారు పక్షపాతులైపూనివత్తురేని = ఒకరిపక్షమునవలంబించి వచ్చినచో అది దేవత్వంబుగాదు = దేవ ధర్మముగాదు అట్టిదేవత్వంబునన్ అర్జునుండు సురక్షితుండుగానేరఁడు = రక్షింపఁబడఁడు నీకున్. [illegible] చింతవలదు. [illegible] వెండియున్ ఇట్లనున్ వెతిగివచ్చు కార్చిచ్చునుడు పను = [illegible] [illegible] జల్లార్తును. [illegible] పాషాణవర్షంబువారింపను = రాళ్లవానవడ్డ

[illegible]ట్టను మహావాయుప్రవిముపను = పెనుగాలినాపుటుపను నీళ్లకట్టిగామంత్రించి [illegible] [illegible]ట్టినట్లు మంత్రించి దానిపైఁ కరితురగాదులఁ = ఏనుఁగులు గుఱ్ఱములు మొదలగువాని [illegible] పింపను నాసెననడుచునప్పుడు పఁసినచోటఁ జలంబులుత్పాదింపను = నీళ్లుపుట్టించుటకును [illegible]దుఁ సింహశరభశార్దూల వ్యాళాది క్రూరసత్వ = సింగము శరభము పులి దుష్టగజము మొదలగుభయంకర జంతువులయొక్క సంరంభ స్తంభనప్రకారంబుఁ = విజృంభింపనడఁగింపఁ [illegible] ముద్దతులను ఎఱుంగుదుఁ మిత్రశత్రువిషయంబులైన = మిత్రులశత్రులసంబంధములగు [illegible] = మేలునుగీడును పలయాభంగిఁ = తగునట్లు ఆవహింపసేర్తుఁ = కలి[illegible] మఱియుఁ నానావిదసిద్ధిప్రదంబులగు = అనేకవిధములగు సిద్ధులనుగలిగించు [illegible]మంత్రధ్యాన[illegible] = మంత్రములు ధ్యానములనుష్ఠానములు నాకుఁగలవు నచెప్పినయగ్ని [illegible] చెప్పినయగ్నిమొదలగు దేవతలను ప్రసన్నులగునట్లుగా = అనుకూలు[illegible] [illegible] = కొలిచినవాఁడను నాకుంబో[illegible] = చావలె వారిఁ [illegible] = యోగ్యతగలిగినయెడల పదిమాకనసఁకను[illegible]=పదమూఁడేండ్లు [illegible] = [illegible] — కష్టముల పడుదురె [illegible]ము చెప్పెదఁ

తా॥ [illegible]కరి[illegible] ప్రవారైయుండరు అ[illegible] వారి వత్తురేని [illegible] కముచెప్పినదేవతలచే [illegible] విప్రనాకై [illegible]నిచ్చుచున్న కార్చిచ్చును [illegible] [illegible] దానిపై గుఱ్ఱము [illegible] [illegible] పుట్టింపను శక్తిగలవాఁడను, సింహము శరభము [illegible] కరములు మృగముల విజృంభింపఁజేయను, కట్టి[illegible] [illegible]భంగను శత్రువశంభంగను గలుగఁజేయ [illegible] మంత్రములు ధ్యానము ననుష్ఠానములనుగలిగి యున్నాఁ[illegible] [illegible] దేవతలనారాధించి లోఁబఱచికొని యున్నాఁడను [illegible] యుండినఁ బదుమూఁడేండ్లు వనములయందు [illegible] [illegible]ము!

బలపరాక్రమంబులు చెప్పుట

క॥ [illegible] రక్షింప నోప నరమను లలిగినం!
[illegible] మానవు లొకపరకె నాకు మనుజాధీశా॥

టీ॥ [illegible] = నేను [illegible] వారిని సురలైనఁ = దేవతలేనియు రక్షింప [illegible] అమరుల[illegible] = దేవతలుగోపించినను వాని చెడకుండఁ కాతును మనుజాధీశా = రాజా మానవులు = మనుష్యులు నాకుఁ ఒకపరకె = ఒకలెక్కయా!

తా॥ నేనుగోపించితినేని వారిని దేవతలుంగూడ రక్షింపనోపరు నేనుబూనితినా దేవతలుకోపించినారాడియేనియు వారిని చెడకుండ రక్షింతును రాజోత్తమా! మానవులు నాకులెక్కయా!

తే॥ గర్వమున నాడుమాటలు గాఁ దలంప । వలవ దిదియెల్ల నిక్కంబు వసుమతీశ ।
నన్ను నేఁ జెప్పికొందునే [illegible] నాత్మసంస్తుతి పౌరుషంబగునె చెప్పుమా॥

టీ॥ వసుమతీశ = రాజా! గర్వమునన్ = పొగరుచే, ఆడుమాటలుగాన్ = చెప్పెడి మాటలుగా తలంపన్, వలదు ఇదియెల్లన్ నిక్కంబు = సత్యము నమ్మ్ నేన్ ఎన్నడైనన్ చెప్పికొందునే = పొగడుకొందువాని ఆత్మసంస్తుతి = తన్ను తాను పొగడుకొనుట పౌరుషమవునె = పురుషధర్మమా! చెపుమా!

తా॥ ఓ రాజేంద్రా! ఈ చెప్పిన మాటలు నేను గర్వముచే [illegible] ఎన్నడైన [illegible] నేను పొగడుకొందునా? తన్ను [illegible] వచింపుము

[illegible]

ధర్మరాజు మొదలగు పాండవులును ద్రుపదుండు మొదలగు పాంచాలప్రభువులును విరాటుండు మొదలగు మత్స్యరాజులును శ్రీకృష్ణుండు మొదలగు యాదవప్రభువులను, పాంచా [illegible] నాచే జిక్కి సముద్రమునంగలిసి రూపుసెడ

నేర్లవలె వధించుట నీవేచూతువు సుమా! దర్పము ధైర్యము బలము సామాదియుపాయముల నెఱుంగుట తెలివి వీనియందు నాతోసమానులుగారు భీష్మద్రోణకృపాచార్యులు నశ్వత్థామయు నేయే విద్యలనెఱుంగుదురో యెంతకుంజాలుదురో యవియెల్లవేనెఱుంగుదు నంతయుజేర్తును, అనిపలికి, అచ్చటివారెల్లనాశ్చర్యపడి చూచుచుండఁగా దుర్యోధనుండు సంజయునితో యుద్ధవిషయమగు నాలోచనగాఁ బాండవులంగూర్చి భాషించుచుండఁగా నచ్చటనుండు ధృతరాష్ట్రుని లక్ష్యపెట్టక కర్ణుండు దుర్యోధనునకు సంతోషంబుగ నిట్లుపలికెను

క॥ గురునలుక నాకు నస్త్ర। స్ఫురణ మెడఁబె నంద్రు జనులు ♦ బొంకది పూజా।
పరతనొయి నమ్మునిశ్వరు। కరుణ నడసి మగుడఁ బడయఁ ♦ గాంచితిఁ బ్రీతిన్॥

టీ। గురునలుకన్ = గురునియొక్కయలుకచేత నాకున్ అస్త్రస్ఫురణము = నా ముఖ్యాపకము జనులు ఎడబెనంద్రు = చెడియెనందురు అది బొంకు = కల్ల పూజాపరతనొయిన్ = పూజించుటచేత అమ్మునిశ్వరు కరుణనడసి = ఆమునిశ్వరుని దయనుసంపాదించి మగుడన్ = మరల బ్రతిన్ పడయఁగాంచితిన్ = సంపాదించితిని

తా॥ నాగురుండగు పరశురామునియలుకచె, నాయెడలను ధనుర్వేదమునందు జ్ఞానశక్తి చెడియెనని లోకులు వచించెదరు అదికల్ల ఆమునిశ్వరుని మిక్కిలిపూజించి మరల వారి దయకుఁబాత్రుండనైతిని

ఉ॥ కావున నస్త్రశస్త్రముల ♦ ఖండితసంపద నొంది యుండ దే।
వావలి కైన నన్నుఁ జెన ♦ యన్ భర మేఁ గలుగంగ నర్జునుం।
డే విడిపించు మేదినిఁ గి ♦ డింఢిమగంటమి యుల్లసిల్లఁగా।
నీవు బలంబు మెచ్చ నని ♦ నిల్చెద గెల్చెదఁ బాండవేయులన్॥

టీ॥ కావునన్ అస్త్రశస్త్రములు = బాణములు ఖడ్గములు అఖండితసంపదన్ = తఱుగనిపెంపును ఒందియుండన్ = చెందియుండఁగా నన్నుఁజెనయన్ = నన్నుఁదాఁకుట దేవావలికైనన్ = దేవసమూహమునకైనను భరము = కష్టము ఏన్ = నేను కలుగంగన్ = ఉండఁగా మేదినిన్ = భూమిని అర్జునుండే = అర్జునుఁడా? విడిపించువాఁడు కిడింఢిమ గంటమియుల్లసిల్లఁగాన్ = మిక్కిలిపౌరుషముప్పొంగఁగా నీవున్ బలంబున్ = సేనయు మెచ్చన్ అనిన్ = యుద్ధమున నిల్చెదన్ పాండవేయులన్ = పాండవులను గెల్చెదన్

తా॥ కాఁబట్టి యేలోపములను జెందనియట్టి బాణములను ఖడ్గములనుగల నన్నుం దాఁకుట దేవతలకును నసాధ్యము అట్టిసమర్థతగల నేనుండఁగా నర్జునుండు భూమినెట్లువిడిపించుకొనంగలఁడు? సంపూర్ణమగు శూరత్వము దేటపడునట్లును నీవును నీసేనయు మెచ్చునట్లును యుద్ధమున నిలుచువాఁడను పాండవులం గెలుచువాఁడను

శా॥ గాంగేయాదులు నీకడన్ నిలిచి వే ♦ డ్కంజూడఁగా సర్వసే।
నాంగాంగంబులమీఁద గాలియును జి ♦ ట్రాడంగ నీ కేమ వీఁ।
కం గాంతేయులఁ దాఁకి తత్తనువు లు ♦ గ్రస్ఫారబాణాలిఁ గూ।
లం గోదండవిలాసముల్ మెఱయ లీ ♦ లం బోరఁ గ్రీడించెదన్॥

టీ॥ గాంగేయాదులు = భీష్ముఁడు మొదలగువారు నీకడన్ = నీవెంబడి నిలిచి వేడ్కఁజూడఁగా = యుద్ధమందలి వింతను జూచుచుండఁగా సర్వసేనాంగాంగంబులమీఁదన్ = నాలుగు విధములు సేనలమీఁదను గాలియును చిట్టాడంగనీక = సోకనీయక ఏను = నేను వీఁకన్ = పౌరుషముతో కౌంతేయులన్ దాఁకి = పాండవులనుముట్టి తత్తనువులు = వారిదేహములు ఉగ్రస్ఫారబాణాలిన్ = భయంకరమైనయెుంగుబాణసమూహముచే కూలన్ కోదండవిద్యాసముల్మేలయన్ = విలువిద్యయందలి నేర్పువెలుంగునట్లు పోరన్ = యుద్ధమున క్రీడింపన్ = సంతోషముతో మెలంగెదను

తా॥ భీష్మాదులు నీవెంటనిలిచి యుద్ధమందలివిశేషములఁజూచి యానందించుచుండఁగా నాల్గువిధములగు సేనలమీఁదను గాలినింగూడ సోఁకనియ్యక నేనుపాండవులను దాఁకి వారిదేహములను భయంకరమగు బాణములసమూహముచేత నేలంగూలఁజేయుచు విలువిద్యయందలిపాండిత్యము తేటపడునట్లు యుద్ధమున విహరించువాఁడను రాజా! అనిపలికిన కర్ణుంగని భీష్ముండిట్లనియె

వ॥ అనిన విని యినసూనునకు మందాకినీనందనుం డిట్లనియె

క॥ కాలుఁడు ప్రేరేపఁగ నిటు। ప్రేలెదయింతటన నిన్నుఁ ♦ బెద్దగఁ దలఁపన్।
బోలునె మాకును నుడుగుము। చాలుదు నీవెల్ల పనులు ♦ సాధింపంగన్॥

టీ॥ కాలుఁడు = యముఁడు ప్రేరేపఁగన్ = లేవఁదోలుచుండఁగన్ ఇట్లు ప్రేలెదయింతటనె నిన్నున్ పెద్దగఁదలఁపన్ = గొప్పవాఁడవనితలంచుట మాకున్ పోలునె = తగునా? ఉడుగుము = చాలింపుము నీవు ఎల్లపనులున్ సాధింపఁగన్ చాలుదువు

తా॥ యముండు నిన్నుఁ బ్రేరేపించుచుండఁగా నిట్లు వెఱ్ఱివెఱ్ఱి మాటలు నీవు పలికినను నిన్ను గొప్పవానిగా దలంప మాకుఁదగునా? ఈమాటలు నిలుపుము సర్వకార్యములను సాధింప నీవుచాలుదువు!

ఉ॥ కూలెదువారె పాండవులు ♦ ఘోరపుఁబోర నొకండొకండ యీ।
చాలెదువారలెల్ల మును ♦ చావఁ గ్రమంబున సేన లన్నియున్।
గూలఁగఁ గౌరవుల్ పిదపఁ ♦ గూలుదు రింతియ కాక నోరిచే।
టేల వృథాభిమానమున ♦ నిన్నియుఁ బ్రేలెదు సూతనందనా॥

టీ॥ పాండవులు కూలెదువారె = చచ్చునట్టివారా? ఘోరపుఁబోరన్ = భయంకరమగుయుద్ధమున ఒకండొకండ = ఒక్కఁడొక్కఁడె ఈచాలెదువారలెల్లన్ = నీవుచెప్పెడు వీరగాండ్రందఱు మునుచావన్ = ముందుచావఁగా క్రమంబునన్ = వరుసగా సేనలన్నియున్ కూలఁగన్ కౌరవుల్ పిదపన్ = పిమ్మట కూలుదురు = పడుదురు ఇంతియకాక నోరిచేటేల = నోటిచేటెందుకు? వృథాభిమానమునన్ = వ్యర్థమగుగర్వముచే ఇన్నియున్ ప్రేలెదు = వదరుచున్నావు సూతనందనా = సూతపుత్రుఁడా!

తా॥ పాండవులు పడునట్టివారా? భయంకరమగు యుద్ధమున మొనగాండ్రని చెప్పంబడిన వీరందఱును ముందుగాఁ గూలఁగా సేనలుపిమ్మటనశింపఁగాఁ గడపటఁ గౌరవులును రణభూమిం

ఎడుపారు ఇట్లుక్రమముగా నొకటివెంట మఱియొకటి ఘటిల్లును గాని నొటిచెనిల్లుచెడకే పొగ డుబోతుతనముచె నిట్లు గ్రే లెదవు సూతపుత్రుండా! (కర్ణుండా)

తే॥ దివిజపతి నీకు నిచ్చిన ♦ తీవ్రశక్తి । చేతఁ గవ్వాడి వడు నని ♦ జూతువేని ।
వాసుదేవునిచె నది ♦ వ్యర్థ మయ్యెఁ । దునియలయ్యెను బొడియయ్యె ♦
[దొరఁగుధరణి॥

టీ॥ దివిజపతి = దేవేంద్రుఁడు నీకునిచ్చిన తీవ్రశక్తిచేతన్ = వేంద్రమగుశక్తిచేత కవ్వాడి = అర్జునుఁడు పడునని చూతువేని అది వాసుదేవునిచేన్ = శ్రీకృష్ణునిచేత వ్యర్థమయ్యెన్ = వ్యర్థమై తునియలయ్యెను = తునుకలై పొడియయ్యెన్ = చూర్ణమై ధరణిన్ = భూమిపై దొరఁగున్ = రాలును

తా॥ దేవేంద్రునిచె నీకీయంబడిన భయంకరముగుశక్తిచేత నర్జునుండు పడునని తలంచుచున్నావు కాఁబోలును శ్రీకృష్ణునిచేత నదివ్యర్థమై ముక్కలై నుగ్గుమై నేలరాలును జుమా!

క॥ సర్పముఖశరము గల దను । దర్పంబునఁ గ్రీడిఁ దొడరఁ ♦ దలఁపకు హరి పెం ।
పేర్పడఁగ నదియు కాదట । తేర్పవలయు వానినెల్లఁ ♦ దీర్చువరునకై॥

వ॥ అనిపలికి ధృతరాష్ట్రునితో నిట్లనియెను

టీ॥ సర్పముఖశరము = పాముమోముగలబాణము కలదనుదర్పంబునన్ = కలదను గర్వముచే క్రీడిఁదొడరఁదలపకు = అర్జునునిందాఁకఁబూనకుము హరి = శ్రీకృష్ణుఁడు పెంపేర్పడఁగన్ = తనశక్తితేటపడ నట్లు అదియకాదు = దానినిమాత్రమేకాదు అటన్ తీర్పవలయు వానినెల్లన్ = చక్కంబెట్టవలయువానినన్నిటిని వరునకై = అర్జునుని క్షేమమునకై తీర్చున్ చక్కపెట్టును

తా॥ పాముమోముబాణముగలదుగదా! దానిచేత నర్జునుంగెలుతుమని గర్వముతోఁ బూనకుము అదిమాత్రముగాదు! అట్టివానినెన్నింటినైనియుఁ జక్కంబెట్టి శ్రీకృష్ణుండర్జునుని రక్షించువాఁడు సుమా! అపలికి భీష్ముండు ధృతరాష్ట్రునితో నిట్లనియెను

క॥ జ్ఞాతులు తమలోఁ బొందినఁ । జేతోమోదమునఁ జెలఁగి ♦ చెలువొందుదు రా ।
న్నీతిం బాసిన విగతవి । భూతిం గొఱవులట్ల ♦ పొగియుదు రధిపా॥

టీ॥ జ్ఞాతులు = దాయాదులు తమలోన్ పొందినన్ = ఒద్దికగలిగియున్న యెడల చేతోమోదమునన్ = సంతోషముతో చెలఁగి = అతిశయించి చెలువొందుదురు = అందముగా నుందురు ఆన్నీతింబాసినన్ = ఆయొద్దికచెడినచో విగతవిభూతిన్ = పేదతికమున కొఱవులట్లు = మండుచున్నపుల్లలవలె కడున్ పొగియుదురు = రాజుచుందురు అధిపా = రాజా!

తా॥ దాయాదులు దమలో నొద్దికగలిగి యున్నచో మిక్కిలి సంతోషించి కలసిమెలసి పెంపుననుండుదురు ఒద్దికలేనిచోఁ బేదతికమునఁ గొఱవికట్టెలవలె నొకరినొకరుసూచి మండుచు రాజుచు నుండుదురు

వ॥ కావునఁదమలో విరోధంబొప్పును సంభాషణ సహభోజనాది సత్కారంబులను సవినయవర్తనంబునుఁ బ్రీతులైన జ్ఞాతులిహపరార్థసాధకు లగుదు రనిచెప్పి వెండియు.

(ఉద్యోగ పర్వము ౨ ఆ)

తా॥ కాఁబట్టి జ్ఞాతులగువారిలో విరోధంబుదగదు ఒద్దికగా మాటలాడుట కలిసిభుజించుట మొదలగునుపచారములచేతను, అడఁకువతోఁగూడిన నడవడిచేతను, జ్ఞాతులగువారు సంతోషింతురేని యుభయలోకములకును వారుపయోగించువారగుదురు సుమా! అనిపలికి మఱియును

క॥ విను మేనొకశైలమునకు। మును భూసురవర్గసహిత ♦ ముగ నొకపనికిం।
జనునెడఁ జనరానితటం। బున నొకజున్నుండె దానిఁ ♦ బొగడిరి త[illegible] ॥

టీ॥ వినుము ఏను ఒకశైలమునకున్ = ఒకకొండకు మును భూసురవర్గసహితముగన్ — బ్రాహ్మణసమూహముతోడ ఒకపనికిన్ చనునెడన్ = పోవునపుడు చనరానితటంబునన్ = పోఁగూడనట్టి కొండచరియందు ఒకజున్ను = ఒకతేనెపెర ఉండెన్ [illegible] = [illegible]వేకులు దానిన్ పొగడిరి

తా॥ రాజేంద్రా! ఏదోయొకపనికై నేనును మఱికొందఱుబ్రాహ్మణులు నొకపర్వతమునకు [illegible] చనుచుంటిమి ఆపర్వతచఱియందొకతేనెపెర పోవుటం సాధ్యము[illegible] [illegible]గా దానిని గొందఱువివేకులు మెచ్చిచెప్పిరి

తే॥ దనితేనియఁ ద్రావినమానవులకు। జరయు రుజయును డప్పియుఁ ♦ జావుఁ[illegible]
దనఁగఁ గొందఱు బోయలు ♦ వినికి డంగి। యుఱక మొఱకులై [illegible] ♦ [illegible]
[illegible]

టీ॥ దీనితేనియన్ త్రావినమానవులకున్ జరయున్ = ముసలితనమును రుజయున్ - రోగమును డప్పియున్ =ఆయాసమును చావున్ [illegible] అనఁగన్ కొందఱు బోయలు [illegible] ఉఱకన్ = వ్యర్థముగా మొఱకులై = మూర్ఖులై చఱిన్ [illegible] పడి[illegible] = [illegible]

తా॥ ఈతేనెపెరయందలి తేనెను ద్రావినవారికి [illegible] రోగమును ముసలితనము[illegible] [illegible]మును గలుగదని చెప్పఁగావిని కొందఱుబోయవాండ్రు మూర్ఖులై యపాయము[illegible] యాచరియించిరి

వ॥ ఇట్లుఱికి మృతింబొందిరట్లపోలె నవినీతులైనసీకొడుకులు పుడమియెల్లను దారె యేలుదుమని మాచెదరు గాని తమపాలిపిపోవుటం గానరు వీరలర్జును[illegible] వెసంగి మానప్రాణంబులు దక్కించుకొనువారె యట్లుగాక సముఖులై సం గ్రామంబున వీరాదురు వారాదు రనుతలపోతలవి యేల నిలోనికి ధర్మనందనుం దెచ్చికొనుటయ నీకుఁ గర్తవ్యంబనిన బాహ్లీకుండు ధృతరాష్ట్రున కిట్లనియె

తా॥ అట్లుపడినవారై యందఱుంజచ్చిరి యటువలెనే యడఁకువలేనివారై నీకొడుకులు భూమినంతయుం దామేయేలుదుమని యూహించెదరుగాని తామునశించుటం దెలియకున్నారు వీరర్జునుతోడం బోరి ప్రాణము నేని మానము నేని మిగిలించుకొనంజాలుదురా? యుద్ధముంజేయ వారితోడఁ దామసమ్ములైనయెడల వీరుపోరుదురు వారుపోరెదరని యితరుల నెదురుచూడ నేల? ధర్మరాజును బిలుపించి యతనితోఁ గలసి మెలఁగుట నీవిప్పుడు చేయవలయుకార్యము అని భీష్ముండు పలుకఁగా వృద్ధుండగు బాహ్లీకుండు ధృతరాష్ట్రునితోడ నిట్లనియెను

(ఆ మా, యుక్త శాంతి కి సహితము)

క॥ కను ప్రబలన తెరువరి చెన, కనవాడును వైశ్వానరాగ్ని ♦ మనసి తగ నైత్రె
శిచెవారు చెప్ప గాం గై । హా ఏకరశి డగినపోట ♦ కుం జొర వకో-
ప జె గ్గ నై పెద్రవీర్యా, సుయోధను ట్లామె

టీ॥ ప్రనుంన తెరువరి = మార్గమునుగాపైపోయిన బాటసారి లనవుకా సనవాడుం
సైనకుంజుకా = అపాయమునెరిగినవాడు తెలిసి = విచారించు తగకా ఎఱింగినవాడు
చెప్పఁగాకా గైకొనరి కఁణి = గ్రహింపనియట్లు అకటా = అయ్యో - లగినాంటకుంజోరవ
తిప్పమార్గమునకుం బోవుచున్నాఁడవు

తా॥ ప్రనుచె మార్గముందప్పినబాటసారి లనవుంజేటుపె మార్గమును విచారించు, తెలిసిన
వాడుచెప్ప గా గ్రహింపకయున్నచోప్పున నయ్యయో! నీవు తగమార్గమునకుంబోకున్నవాఁడవు
గాని! అని భాగ్లారుండు పలుకఁగా దుర్యోధనునకు ధృతరాష్ట్రుం డటనియెను

మ॥ కొడుకా యేనెట్లు బాహ్లికుండు ని ♦ మ్మనుగాచ్చ భీష్ముండును ని।
యెడ పస్నేహాముఁగు వీరిమాట వినుమె ♦ మీమువ్వురు న్మన్ననల్।
వడయంగా దిగునట్టివారము విదుం ♦ బ్రార్థించెదరా ధర్మజున్।
విడువంగాఁ దగ దిమ్ము వారలకు ను ♦ ర్వీం బాలు నెమ్మిందగన్॥

టీ॥ కొడుకా! ఏనెటులు = నేనెట్లో అట్లు బాహ్లికుడు నీకుంహాయ్యకా = నయం
ప్రము లవాఁడు భీష్ముండునుకా నియెడకా సస్నేహుఁడు = స్నేహాముంగలవాఁడు వీరిమాట
ముము మేము ఈముగ్వురుకా = ఈముగ్గురము మన్ననవొడయంగాకా = గౌరవింపఁబడుటకు
తగునట్టివారము నినుకా ప్రార్థించెదకా = వేఁడెదను ధర్మజుకా విడువంగాఁదగదు ఉర్వికా
భూమిని వారలకుకా పాలు నెమ్మికా = స్నేహాముస లిగకా ఇమ్ము

తా॥ పుత్రకా! నేనునీకెట్టులో యటువలెనే బాహ్లికుండును నీయందిష్టముంగలవాఁడు
భీష్ముఁడు నీయందు మైత్రింగలవాఁడు వీరిమాటలనాదరింపుము మేము ముగ్గురమును నీకుంబూజ్యు
లముగాల యున్నలము గనక నా! ఆట్లుండియు నేనేనన్ను బ్రార్థించెదను ధర్మజుండువిడు
వంగా వగినవాఁడు గాఁడు పాండవులకుం దగుపాటభూమి నొసంగుమా!

క॥ అనిపలికి పెండియు నెపవా। టునకుఁ జొరఁబడాఁజికిం గొ ♦ మకుతోడఁ గడుం
గినిసి ధరణీశ్వరుం డి। ట్లనుఁ గొలువున నున్నవార ♦ లందఱు వినఁగన్॥ -

టీ॥ అని పెండియుకా = మఱియును ఉపాటునకుఁ జొరమికా = సమ్మతింపక
పోవుటచేత అప్పుడు తాకా కొడుకులోడకా కడుకా కనిసి = కోపించి ధరణీశ్వరుండు -
రాజు కొలువునకా = సభయందు ఉన్నవారము అందఱుకా వినఁగకా ఇట్లనుకా
ఇట్లనియెను

తా॥ అనిచెప్పి మఱియును గొడుకు సమ్మతింపకపోవుటచేత వానితోడ మిక్కిలియలిగి
సభయందున్నవారందఱు వినుచుండఁగా ధృతరాష్ట్రుం డిట్లనియెను

తే॥ బవరములుగావె విఱిగిన ♦ బారసాఁప। వచ్చునే యొక్కరుండ వి ♦ వ్వచ్చుఁడడరి।
పసులఁ బెట్టించునప్పుడు నీ ♦ బలము విఱుగ। దయ్యనే నివ్వఁగర్ణుండు ♦ సచట లేదె॥

వ॥ అని రాధేయుదిక్కు మొగంబై మఱియు నిట్లనియె

టీ॥ పవరములు గావె = యుద్ధములు గావా? విఱిగినన్ = చెడినచో బాహుసాపవచ్చునె చేతులు సాచుటచే నేమిలాభము ఒకరుండు = ఒంటరియగు విభ్వచ్చుఁడు = అర్జునుఁడు అడరి = కోపించి పసులన్ పెట్టించునపుడు = విడిపించికొన్నపుడు నీ ఎలమి = నీసేన విఱుగఁ బయ్యేనే = చీకాకుపడలేదా! నీవున్ కర్ణుండున్ అచటన్ లేరె?

తా॥ యుద్ధములు గావా? అవిచెడినచోఁ జేతులుజాచుటచే జయింపవచ్చునా? ఒంటరియగునర్జునుండు కోపించి యడ్డపడి యుత్తరగోగ్రహణమునం బశువుల మరలించికొని పోవునపుడు నీసేనయోడిపోలేదా! నీవును గర్ణుండును నచటలేరా? అనిమఱియును గర్ణునిదిక్కు జూచి

ఉ॥ నాఁటికొలఁది గాదు ♦ నారాయణుఁ డు నొగ లెక్కఁ బవనభముఁడు ♦ జేవిడఁ బ
ననుజతనుజసహితుఁ ♦ డై వచ్చు విభ్వచ్చు । మార్కొనంగ వశమె మనకు గర్ణ

టీ॥ నాఁటికొలఁదిగాదు = అప్పటివలెఁగాదు నారాయణుఁడు నొగలెక్కన్ = శ్రీకృష్ణుండు సారథ్యముసేయఁగా కెలనన్ = ప్రక్కన భీముఁడు ఏచి = విజృంభించి నడవన్ అనుజతనుజసహితుఁడై = తమ్ములతోఁ గొడుకులతోఁగూడినవాఁడై వచ్చు విభ్వచ్చున్ = వచ్చునట్టి యర్జునుని మార్కొనంగన్ = ఎదిరింప మనకున్ వశమె కర్ణ!

తా॥ ఆయుత్తరగోగ్రహణమునందున్న యర్జునుండిప్పుడు లేఁడు సుమా! ఇప్పుడు శ్రీకృష్ణుండు సారథ్యముసేయఁగా భీమసేనుండు చక్రరక్షకుఁడై విజృంభించి నడువఁగాఁ దమ్ములుం గొడుకులు తోడై వెంటనడువఁగా నుద్రేకమున వచ్చునట్టి యర్జును నెదిరింప మనకు సాధ్యమౌనా!

చ॥ బలమును దర్పము మెఱయ ♦ బాఁఱుతెఱఁగున నీవు పాండవే
యుల నని మార్కొనం గడఁగు ♦ టొప్పదు తెంపగు జచ్చి శిష్టుఁడై
పలుకులు మాన్చు భృత్యుఁడను ♦ వాటి దలంచెద వట్లు మేలె యీ
చ్చలమున నసుయోధనుని ♦ చావున కోర్చుట గాదె యింతయున్ ॥

టీ॥ బలమును దర్పమున్ = పరాక్రమమును మెరయన్ ఎంతగానైనను సాహసమున నీవు పాండవేయులన్ అనిన్ = యుద్ధమున మార్కొనంగడఁగుట = ఎదిరింపఁబూనుట ఒప్పదు తెంపగున్ = మిక్కిలిసాహసము భృత్యుఁడు = సేవకుఁడు చచ్చి శిష్టుఁడై = నిర్దోషియై పలుకులు మాన్చున్ = మాటలుపడుట తప్పించికొనును అను పాడి = అనునీతిం దలంచెదవు అట్లు మేలె = అది తగునా! అచ్చలమునన్ = మత్సరముచే సుయోధనుని చావునకున్ ఎంతయున్ ఓర్చుటకాదె = సహించుటగాదా!

తా॥ నీవు బలమును దర్పమును మెరయఁగాఁ బాండవుల నెదుర్కొనంబూనుట సాహసముం జూపఁబూనుటయగును "సేవకుండు చచ్చి పిమ్మట నిర్దోషియై యధికారివలన మాటలుపడుట మానును" అనునీతిని దలంచుచున్నావు అట్లుసేయుట తగునా? నీకుంగల మత్సరముచే నీదుర్యోధనుఁడు చచ్చుటకేనియు నిష్టపడుచున్నావుగదా! బాగయ్యెను గర్ణుఁడా!

వ॥ అనిన విని కానీనుండు సంక్షుభితమానసుండై యిట్లను నిదియెల్ల నిట్లయ్యె నట్లుగాక తక్కిన నదియట్లుండె నదీసూనుండు నన్ను నిరాకరించి పలికినపలుకుల ఫలం బనుభవించెడిఁగాకయని యతని నుద్దేశించి యిట్లనియె.

కా॥ అని ధృతరాష్ట్రుండుపలుక విని కర్ణుండు ఖేదపడినమనస్సుగలవాఁడై యిట్లనెను కార్యము చెప్పు నేనుదలంచినట్లయిననుసరె! వేయివిధమైనను నగుంగాక! భీష్ముండు నన్నుల క్ష్యము సేసి పలికినపలుకులఫలము ననుభవించునుగాకయని యతనింగూర్చి యిట్లనియెను

కర్ణుఁడుభీష్మునిపై రోషముచేత శస్త్రసన్న్యాసంబు సేయుట

తే॥ నీకు నాలావుతోడ్పాటు లేక యుండ। వలయు నీ తెగునంతకు♦ గలన నిలువ।
నాయుధంబులు విడిచితి♦నంతమీఁద। మెఱసి బలవిక్రమంబులు♦ నెఱపువాఁడ॥

టీ॥ నివు నాలావు తోడ్పాటులేక = నాబలముయొక్క సాహాయ్యములేక ఉండవలయుఁ నీతెగునంతకుఁ = నీవుసచ్చువఱకు కలనఁ = యుద్ధమున నిలువఁ ఆయుధంబులు విడిచితిఁ అంతమీఁదఁ = నీవుసచ్చినపిమ్మట మెఱసి బలవిక్రమంబులు = బలమును విశేష శక్తియు నెఱపువాఁడఁ = ప్రకటించెదను

తా॥ నీవు యుద్ధమున నాబలముయొక్క సాహాయ్యము లేకయుండవయును నివుపడువఱకును నేను యుద్ధమున నిలుపను ఆయుధములను విడచితిని నివుపడినపిమ్మట విజృంభించి నాబలపరాక్రమములు చూపువాఁడను

వ॥ అని యస్త్రసన్న్యాసంబు సేసి కొలువున నిలువ నోర్వక దిగ్గనలేచిపోయె నట్టియెడ శాంతనవుండు నవ్వుచు దుర్యోధనునితో నిట్లనియె

తా॥ అని యాయుధములను విడచి సభయందునిలువ నిష్టపడక దిగ్గునలేచిపోయెను అప్పుడు భీష్ముండు నవ్వుచు దుర్యోధనునితో నిట్లనియె

క॥ అంతకు జాలఁడె కర్ణుం। డింతకుమును బాసయిచ్చి♦ యెన్నఁడు బొంకం।
డింతటివాఁనిసి యలిగినఁ। గౌంతేయుల కెట్లు బ్రతుకఁ♦ గా వచ్చు సనిఁ॥

టీ॥ కర్ణుఁడు అంతకుఁ = సర్వమునకు చాలఁడె = చాలఁడా! ఇంతకుమును = ఇంతకుముందు బాసయిచ్చి = వాగ్దానముసేసి ఎన్నఁడుఁ బొంకండు ఇంతటివానిసి అలిగినఁ కౌంతేయులకుఁ = పాండవులకు అనిఁ = యుద్ధమున ఎట్లు బ్రదుకగావచ్చుఁ

తా॥ కర్ణుఁడు నివుదలంచినట్లు సర్వమునకుం జాలినవాఁడుగదా! ఇంతకుముం దెన్నఁడు వ్రతభంగకారియయ్యెను సేఁడదియునుండెను నింతటి పెద్దమనుష్యుఁడు కోపించినవో పాండవులు యుద్ధమున నెట్లుబ్రదుకుదురు?

క॥ అని వెండియు నిట్లను నా। తనిమాటల కెట్లు గడఁగి♦ ధర్మతనయుతో।
ననిసేయకతక్కువు నీ। వనుమానము వాయఁ జూడు♦ మతనిని నన్నున్॥

టీ॥ అని వెండియుఁ, ఇట్లనుఁ ఆతనిమాటలకుఁ =కర్ణునిమాటలకు ఎట్లుఁ కడఁగి = పూని ధర్మతనయుతోఁ అనిసేయకతక్కువు = యుద్ధముసేయకమానవు! అనుమానము పాయఁ = తొలఁగునట్లు అతనిఁ నన్నుఁ చూడుము

తా॥ అధిమాత్రము గాక వాని మాటలనునమ్మి నీవు యుద్ధముసేయ నెట్లునుపూనుకొందువు. అనుమానము తొలంగునట్లుగా నన్నును వానిని యుద్ధమున వేర్వేరుగాఁ జూడుము సుయోధనా!

(1) [illegible]

వ॥ ఏను బాహ్లికద్రోణ ప్రముఖులు గనుంగొనుచుండ [illegible] ప్రాణుల సమక్షంబున విదుర రాధేయులు [illegible] దుర్యోధనుండు గర్ణరక్షాశాలియు నవినీతుండు [illegible] నిట్లనియెను

తా॥ నేను బాహ్లికుడు ద్రోణుడు మొదలగు మొనగాండ్రు [illegible] శూరులం బెక్కండ్రలమందిని నుఱ చూడెదను [illegible] ఫల్గుణుండు పలుకగా దుర్యోధనుండు కర్ణుని యందున్న [illegible] వివేకనివాఁగులు చెతను వాతని మాటల [illegible] సాతంతో నిట్లనియెను

చ॥ ఎఱిఁగి యెఱింగి యొండు మది ♦ నేది యెఱుంగక యొండె [illegible]
డజము విన [illegible] నందనులు ♦ దర్పితు [illegible] గెల్తు [illegible]
ఒజ నిను బాహ్లికుఁ గురుని ♦ దక్కటి [illegible] నమ్మి యేను [illegible] ।
[illegible] నని [illegible] ♦ [illegible] గంటిమి [illegible] సాలదె ॥

టీ॥ ఎఱిఁగి యెఱింగియొండె = తెలిసి తెలిసికాని, మదిన్ ఏది ఎఱుంగక యొండె = తెలియక కాని ఎప్పుడున్ [illegible] నందనులు దర్పితులై [illegible] యుద్ధమున [illegible] ముందఱన్ [illegible] గురునిన్ = ద్రోణు [illegible] నమ్మి [illegible] = [illegible] యుద్ధమున [illegible] గంటిమి తోడు = [illegible] చాలదె = [illegible]

తా॥ తెలిసియో తెలియకో [illegible] యందును పాండవులు [illegible] వారై యుద్ధమున [illegible] ముందు [illegible] పౌరుషము [illegible] ।

ఉ॥ [illegible] ।
[illegible] ♦ [illegible] ।
[illegible] ♦ [illegible] ।
[illegible] ♦ నెఱయొ సెఱియొ [illegible] ॥

టీ॥ [illegible] దుస్ససేను [illegible] = [illegible] ఒరులు = ఇత రులు [illegible] సైన్యములన్ = మంచిభటులలో గూడిన శత్రుసేనలను ఏమి [illegible], చాలుదుము [illegible] ఈ యసపత్నక్షితి = సపత్నరహితమైన భూమి [illegible] = [illegible] పరాక్రమము చెల్లునట్లుగా లక్కున్ = లభించును [illegible] = మానిశ్చయమంతయు ఇట్టిద = ఇట్టిది అవినీతియొ = అవివేకమో, నీతియో [illegible] తుదిన్ చూడుము

తా॥ కర్ణుఁడును దుశ్శాసనుఁడును గెల్వఁగా నాకతెరులేందుకు? మంచిభటులతోఁ గూడిన శత్రుసేనలం గెలువ మేమే చాలుదుము సపత్నరహితముచే [illegible] బడిన యీ భూమి యంతయు

[illegible] మావాం[illegible] మానిశ్చయమింతమాత్రమేను ఇదినేర్పు[illegible] [illegible] జూచి వ్రగాశ్రి

అనుపలుకులకు విషాదము । దనుకఁగ ధృతరాష్ట్రవిభుఁడు ♦ దనసందను నే ।
మనియుం బలుకఁగఁ జాలక । వెనుఁగాటున నిట్టు లనియె ♦ విదురుని [illegible]॥

టీ। అనుపలుకులకుఁ = విషాదముదనుకఁ = దుఃఖముపుట్టఁగా ధృతరాష్ట్రవిభుఁడు [illegible]నందనుఁ = తనకొడుకును ఏమనియుఁ పలుకఁగఁజాలక వెనుబాటునఁ = మఱుఁగున విదురుతోఁ ఇట్టులనియెఁ

తా। అని దుర్యోధనుండు పలుకుటకుం దనకు దుఃఖముపుట్టుచుండఁగా ధృతరాష్ట్రుఁడు కొడుకు నేమియు ననంజాలక మఱుఁగున విదురునితోడ నిట్లనియెను

తే॥ మృత్యుపాశోపహతుఁడయ్యె ♦ మీఁద నెఱుఁక । నూతనందనుతోఁ గూడి ♦ నాశ
[మందె ।
యకట నాశంబు వొందువాఁ ♦ డయ్యె మనకు । నింకఁ జేయంగ గలపని ♦ యేమి
[చెప్పు ॥

టీ॥ మృత్యుపాశోపహతుఁడయ్యెఁ = మృత్యుపాశముచేఁ జిక్కినవాఁడయ్యెను [illegible] మీఁదెఱుఁగక = రాఁబోవునదియెఱుంగక నూతనందనుతోఁ = [illegible] కూడి నాశము పొందువాఁడయ్యెఁ అకట = అయ్యో మనకుఁ ఇంకఁ చేయంగఁగలపని = చేయందగు కార్యము ఏది చెపుము

తా। నాకొడుకగు దుర్యోధనుండు మృత్యుపాశముచేఁ జిక్కినవాఁడయ్యెను మీఁదు [illegible] రునిపొత్తునంజేరి నాశముం బొందువాఁడయ్యెను గటకటా! మనమింక చేయఁ [illegible] చెపుమా!

వ॥ అనిన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పుట్టి [illegible] [illegible] మనునాశము [illegible] దుఃఖము [illegible] వారును నెక్కుడలువువారలై యున్నవారు [illegible] పాండవులం బిలువంబనిచి తగువిధంబున [illegible] [illegible] గలుగునే యనిచెప్పిన ధృతరాష్ట్రుండు సంజయుచెప్పిన కార్యవచ[illegible] విశంగలవాఁడై యతనివిదురున్ వీడ్కొంబుచేసి

తా॥ అని ధృతరాష్ట్రుండడుగఁగా విదురుండతనికిట్లనియెను పూర్వము మనవారు పాండవులకంటె బలహీనులు అదిగాక వీరిలోవీరుకలఁతవడి వివాదములు పుట్టించికొనుటచేత నర్జును [illegible] కార్యమనుకూలించును ఏమందుము పాండవులు బంధువులును మిత్రులును తోడవచ్చినవారు [illegible] యభిప్రాయముంగలవారై యున్నవారు కావుననిప్పుడ్రియోజకములగు నీమాటలనుమాని పాండవులను బిలుపించి న్యాయముగఁబంచియిచ్చుటదప్ప మనముసేయంగలపని మఱియేదియున్నదని విదురుఁడు

పల్కంగా ధృతరాష్ట్రుండు సంజయుండు మున్ను చెప్పినమాటల కొంతవినఁగోరినవాఁడై వాని దిక్కు చూచి

క॥ మునుపరుసకోడఁ దనతలఁ । చినయన్నియు నీవు వినఁగఁ ♦ [illegible] తగవుమై ।
నిను వీడుకొల్పునెడ న । ర్జునుఁ డేమని నిశ్చయించెఁ ♦ జూతము చెపుమా —

టీ॥ మును = ముందు తనతలఁచినయన్నియున్ పరుసతోడన్ నీవు వినఁగన్ చెప్ప, తగవుమైన్ = నీతితో నినున్ వీడుకొల్పునెడన్ = పంపునప్పుడు అర్జునుఁడు [illegible] నిశ్చయించెన్ చూతము చెపుమా।

తా। ముందుగాఁ దానుతలంచినవిషయములన్నియు నీతోఁ జెప్పి న్యాయము [illegible] నిన్నంపునపుడు నీతో నర్జునుండేమని నిశ్చయించిపలికెను వచింపుము। సంజయా।

[illegible] అని యడిగిన సంజయుఁ [illegible] । ట్లనుఁ దుది పార్థు [illegible] నిశ్చయము [illegible]
ధనుతో [illegible] పెద్దలు । వినఁగ ననుమన్నుపనుకు ♦ వినుము [illegible]

మ॥ కురువంశోత్తముఁ డైనధర్మజుఁడు ♦ నాకున్ [illegible] లిఁ [illegible] ।
ధరలోనామవి తాను [illegible] ♦ వినియున్ దర్పంబుమై [illegible] ।
[illegible] రయెని జటులాస్త్రాదియవిశిఖా ♦ గ్ని జ్వాలల [illegible]
[illegible] బెట్టును ధార్తరాష్ట్రతతి నై ♦ శ్వర్యం [illegible]

టీ। కురువంశోత్తముఁడైన = కురువంశమునందుత్తముఁడగు ధర్మజుఁ [illegible] వాలు ఈఁ [illegible] ధరన్ = భూమిలో [illegible] సామము [illegible] దర్పంబుమైన్ ఈ తిరస్కారన్ — [illegible] జ్వాలన్ తీక్ష్ణములగు నా [illegible] ములయందుఁ బుట్టిన యగ్నిజ్వాలలయందు ధార్తరాష్ట్ర [illegible] సమూహమును ఐశ్వర్యంబుతో [illegible] = వారి [illegible] తో ఆహుతిన్ [illegible] మను

తా। కురువంశమునందుత్తముఁడగు ధర్మరాజు నాతెంబడ పాలగు నీరాజ్యము [illegible] ము నాకియ్యలయు [illegible] గా వినియూ గర్వముచే నీయకియు పెక్షించిన [illegible] ముగ నాబాణములవలనఁ బుట్టిన యగ్నిజ్వాలలయందుఁ గౌరవసమూహమును సంపదతోడఁ [illegible] వ్రేల్చెదను

వ। అని పలికి కౌఁగలించుకొని భూషణాంబరాదికమునియవస్తువై, లోపం [illegible] సేనునుం బాండవులను వాసుదేవుని సవినయంబున వీడ్కొని యిట్లనట్టును దెవర్రకు నెఱింగింప వేగంబ వచ్చితిననిన నమ్మాటలు దుర్యోధనుండాదరింపక పెడచెవులం బెట్టె ధృతరాష్ట్రుండును అచ్చవడి యూరకుండె నప్పుడయ్యిరువురపాలను సంజయుం డొక్కరుండు దక్క [illegible] యాస్థానంబున నున్న సమస్తజనంబులును డగ్గన లేచి తమతమనివాసంబులకుం బోయిరి తదనంతరంబ

తా॥ అనిచెప్పి కౌఁగిలించుకొని భూషణములు వస్త్రములును మొదలగునవిచ్చి వా... యఁగా నేను పాండవులను శ్రీకృష్ణుని వినయముతో వదలి యిదియంతయు నీకుం దెల్ప శీఘ్రముగ నేతెంచితిని అని సంజయుండు పలుక దుర్యోధనుండా మాటల నలక్ష్యముసేసెను ధృతరాష్ట్రుండును ఊరకుండెను అప్పుడు సభయందున్న ధృతరాష్ట్రదుర్యోధనులయొద్ద సంజయుండు మాటాడ ...డెను ... నవారందఱును జిహ్వవలేచి లిమతము నెలవులకుంబోయిరి అటమీఁద

క॥ తనుజపరివర్తయగుచు । న్ననుజేంద్రుఁడు దనసుతుండు ♦ మర్దింపఁగ నో ।
పునొయొకొ పాండుతనూజుల । ననుమతి సంజయుని కోడె ♦ నా దురాశన్ ॥

టీ॥ తనుజపరివర్తయగు = కొడుకులకు లోఁబడినవాఁడగు అప్పమనుజేంద్రుఁడు = ఆరాజు ... తనుతుండు అనిన్ = యుద్ధమున పాండుతనూజులన్ మర్దింపఁగనోపునో యనుమతిన్ = కొట్టం ... డోయను తలంపుతో దురాశన్ = దుష్టమగునాశచే సంజయునకున్ ఇట్లనియెన్

తా॥ కొడుకులకు లోఁబడినవాఁడు నా ధృతరాష్ట్రుండు యుద్ధమునం బాండవులు ... కొడు...చేత జయింపఁబడుదురో! అనుగురాశచేత సంజయునితో నిట్లనియెను

సీ॥ ఈరెండుపక్షముల ♦ తారతమ్యంబులు వెలుఁగుదు పోరైన ♦ నెవ్వరోర్తు ।
రిది నిశ్చయించి నాకెఱుఁగ ♦ యేపక్షమున నుపాయంబు పౌరుషంబును గలవారుగలరు ।
సూత్రము చెప్పుమన్న ♦ సూతనందనుఁ డన్న దిగెద వేనొంటియ యడుగవలదు ।
మీయయ్య సాత్యవ ♦ తేయుఁడీయెడకు వెంచేయునట్లుగ భక్తి ♦ జేసితలఁపు ।

గీ॥ పిలువఁ బంపు గాంధారి వారలు సునీతి । రతులు నిశ్చయవిదులు ధర్మజ్ఞ చిత్త ।
లున్నమునకు సూయాదులు ♦ లొదవెనేని । వాని మాన్పంగ నేర్తురు ♦ మానవేంద్ర ॥

టీ॥ ఈరెండుపక్షల = ఈరెండుపక్షముల సేనలయందును తారతమ్యంబులన్ = భేదములను ఎఱుఁగుదువు పోరైనన్ = యుద్ధముగలిగినచో ఎవ్వరోర్తురు = ఎవ్వరుజయింతురు ఇది నిశ్చయింతచే ఎందున్ = ఏపక్షమున ఉపాయంబును పౌరుషంబును కలవారుగలరు చెప్పుము చెప్పుము అన్నన్ సూతనందనుఁడు — సంజయుఁడు అన్నన్ అడిగెదవు ... ఒంటన్ = ఒకనినే అడుగవలదు మీయయ్య సాత్యవతేయుఁడు = వ్యాసుఁడు ఈయెడకున్ వేంచేయునట్లుగన్ భక్తిచేసి = ఆరాధించి తలఁపు = తలఁపుము గాంధారిన్ పిలువఁ బంపుము వారలు సునీతిరతులు = మంచినీతియందు రుచిగలవారు నిశ్చయవిదులు = నిశ్చయ మెఱుంగినవారు మానవేంద్ర = రాజా! నీకున్ ఉన్నమునన్ అసూయాదులు = ఓర్పులేమి మొదలగునవి ఒదవెనేని = కలిగినచో వానిన్ మాన్పంగ నేర్తురు

తా॥ ఈరెండుసేనలయందును గలభేదముల నెఱుంగుదువు యుద్ధముగలిగినచో నెవరు జయింతురు? ఈవిషయమును నిశ్చయింతువా! ఏపక్షమున నేర్పును శూరత్వమును గలవారు న్నారో వచింపుము! అనఁగా సంజయుండు నీవునన్నీవిషయమడుగఁ దలంతువేని నన్నే యడుగవలదు మీతండ్రియగు వ్యాసుండిందులకువచ్చునట్లుగా భక్తితోఁ దలంపుము గాంధారినిం బిలుపింపుము! వారున్యాయమందిష్టముగలవారు నిశ్చయము నెఱింగినవారు ధర్మముదెలిసియున్న వారు నీకు మనంబునం గలఁతిపుట్టినను నివర్తింపఁగలవారు రాజోత్తమా! వారు తెలుపుదురు

కృష్ణద్వైపాయనుఁడు ధృతరాష్ట్రునియొద్దకు వచ్చుట

వ॥ అనిన విని యంబికానందనుం డట్లకాకయని యొకకంచుకిం బిలిచి వానిం బుచ్చి గాంధారిరావించి సభక్తతాత్పర్యంబునఁ గృష్ణద్వైపాయనమహామునిం దలంచినఁ [illegible] బోధిమహనీయుండైన యమ్మహాత్ముండు విజయంచేయుటయు వందిజను [illegible] ణామంబులు చేసి సమున్నతాసనంబున నునిచి యర్ఘ్యపాద్యాది విధులఁ [illegible] చి యున్నసమయంబున ధృతరాష్ట్రుండు విన్నపంబు సేయకమున్న యమ్మ [illegible] పురుషుండు ధృతరాష్ట్రసంజయుల చిత్తవృత్తులు దాన యెఱింగినవాఁడగుటం [illegible] సంజయువలనఁ బ్రసన్నదృష్టి నవలోకించు యతని కిట్లనియె

తా॥ [illegible] సంజయుండు పలుకఁగా విని ధృతరాష్ట్రుండు సమ్మతించి యొకసేవకునిం [illegible] [illegible] బిలుపించి మిక్కిలి భక్తితో వ్యాసమహామునిం దలఁపఁగా దేవతలకుం గలయట్టి [illegible] [illegible] వాఁడగునప్పుణ్యాత్ముం డప్పుటునకుం జేరవచ్చెను రాఁగా వందిలివారు [illegible] [illegible] నమస్కరించి అగినపీఠమున నమ్మునిం గూర్చుండఁబెట్టి [illegible] నుదకంబి [illegible] [illegible] పూజించియుండఁగా ధృతరాష్ట్రుండడుగుటకుముందే యమ్మహాముని ధృతరాష్ట్ర [illegible] [illegible] యములు తాను తెలిసికొనియెంగావునం జని మాపు [illegible] సంజయుని వానిం కట్లనియె [illegible]

క॥ [illegible] సమస్తము నెఱుఁగుదు [illegible] ♦ [illegible] ।
[illegible] పల్లభుఁ డడిగినపని । యీవిధి [illegible] ♦ [illegible] ॥

అ॥ అని [illegible] ప్రసాదం [illegible] సంజయుండు ధృతరాష్ట్రు [illegible] యె

॥ [illegible] సమస్తముఁ ఎఱుఁగుదు కావునఁ ఊరకుండక [illegible] [illegible] మందు = రాజు అడిగినపని ఈవిధమని [illegible] = నేను విను చుండఁగా [illegible] [illegible] ము

తా। [illegible] వు సమస్తము నెఱింగియు నూరకుండుట లగదు సంజయా! రాజడుగు [illegible] [illegible] చుచుండఁగా నాతనికం దెలియఁ బలుకుము అని వ్యాసమహాముని పలుకఁగా సమ్మ [illegible] సంజయుండు ధృతరాష్ట్రున కటనియెను

॥ [illegible] । వాసి యడిగె దీవ్ర సన్ను ♦ వసుదేవసుతు [illegible] ।
[illegible] సేనఁ గలఁడు తత్సము । నీసేనం జూపుమా [illegible] ♦ రేశ్వర నాకు [illegible] ॥

టీ॥ ఆసేనకున్ నీసేనకున్ వాసి = వ్యత్యాసమును ఈవు అడిగెదు = అడుగుచు న్నావు ఆసేనన్ వసుదేవసుతుండు = శ్రీకృష్ణుఁడు కలఁడు మానవేశ్వర = రాజా! తత్సమున్ = అతనితోసముని నీసేనన్ నాకున్ చూపుము

తా॥ పాండవసైన్యమునకును నీసేనకుంగల భేదమునడుగుచున్నావు రాజేంద్రా! వారి సేనలో శ్రీకృష్ణమూర్తియున్నాఁడుగదా! ఆయనతోసముఁడైనవానిని నీసేనయందుఁ జూపుమా! ఆకృష్ణుండెట్టివాఁడని యడిగెదవేమో చెప్పెదవినుము

వ॥ వాసుదేవుం డెట్టివాఁడని యడిగెదేని జెప్పెద

ఉ॥ జగములు నన్నిటిని వవశంబుగఁ జేసినవిరు భంగమున్ ।
బగయు ఫాలలోచనుఁడు ♦ వాపఁగఁ బెర్చినయట్టి బాణునో ।
క్కగడియలోన గర్వమణఁ ♦ గంబరిమార్చె సురేంద్రకల్పకం ।
బుగరములీలఁ దెచ్చె హరి ♦ భూరిపరాక్రమ మప్రసిద్ధమే ॥

టీ॥ జగములన్ అన్నిఁటిన్ వవశంబుగన్ చేసినవిరున్ = చేసుకొన్నవీరుని ఫాలలోచనుఁడు = శివుఁడు భంగమున్ = అవమానమును పగయున్ = విరోధమును వాపఁగన్ = నివారింపఁగా పేర్చినయట్టిబాణున్ = అతిశయించినబాణాసురుని ఒక్కగడియ లోన్ గర్వమడఁగన్ = గర్వమునశించునట్లు పరిమార్చెన్ = రూపుమాపెను సురేంద్రకల్పకంబున్ = ఇంద్రునికల్పవృక్షమును కరములీలన్ = మిక్కిలిలాఘవముగా తెచ్చెన్ హరి భూరిపరాక్రమము = అధికమైనదర్పము అప్రసిద్ధమె = ప్రసిద్ధమైనదికాదా।

తా॥ లోకములన్నిఁటిని దనవశుఁజేసికొన్నట్టియు, అవమానమును ద్వేషమును రుద్రుఁడు నివారించుచుండఁగ విజృంభించినట్టి బాణాసురుని గడియలోపలఁ గర్వమడంగునట్లు చేసెను దేవేంద్రుని యుద్యానవనమందుండిన కల్పవృక్షమును అవలీలగాఁ దెచ్చెను అట్టిశ్రీకృష్ణమూర్తి యొక్కబలము లోకమున నెవ్వరెఱుఁగరు

ఆ॥ అధికదుష్కరంబు ♦ లైనకార్యంబులు । నడఁచలేఁ జేయుఁ ♦ గేశవుఁడు ।
విను మతండు పార్థు ♦ నెనపి యే కార్యంబైయున్ బూర్వభవమునందు గాని ॥

టీ॥ అధికదుష్కరంబులయిన కార్యంబులు = చేయుటకు మిక్కిలి యసాధ్యమైనకార్యములు కేశవుండు = శ్రీకృష్ణుఁడు క్రీడవోలెన్ = ఆటవలె చేయున్ వినుము అతండు పూర్వభవమునందు = పూర్వజన్మమునందు మిత్రుఁడు కాన పార్థున్ = అర్జునుని ఎడఁబాయక యుండును

తా॥ అసాధ్యములగు కార్యములను బాడి లాఘవముగా నతండు చేయఁగలఁడు ఇది యుంగాక యాతండర్జునునకుఁ బూర్వజన్మమునందు మిత్రుఁడు గాన నెప్పుడు నంతరంగమునందు సహాయనిమిత్తుఁడై యుండును

వ॥ అట్టివాసుదేవునిచక్రంబు పాండవులయాయుధంబులయందు సర్వేశుఁడగు నాథుని సంకల్పంబులయందును సూక్ష్మరూపవ్యాపియై నిలిచి వారికి విజయం బొసంగుచుండు నని చెప్పి మఱియు నిట్లనియె

తా॥ అట్టిశ్రీకృష్ణునిచక్ర మాతని మాయాశక్తిచేతఁ బాండవులయొక్క సమస్తాయుధముల యందును సంక్రమించినిలిచి కన్నులకుఁ దెలియరాకుండినదయ్యును జయమును కూర్చుచుండును

క॥ పలుమఱుఁ బాండుతనూజులఁ । గొలఁదివితర్కించెదవు ని♦గూఢం బదియున్ ।
దెలియం బలికెద వారికి । బలమును సత్త్వంబు హరియ ♦ పార్థివముఖ్యా ॥

టీ॥ పార్థివముఖ్యా = రాజోత్తమా! ఈవు = నీవు బలిమిబలిన్ పాండుతనయాబలకో టికిన్ = పాండవులశక్తిని వితర్కించెదవు = చర్చించెదవు అది గూఢంబు = రహస్యము అయ్యును తెలియంజెప్పెదన్ వారికిన్ బలమును సత్వంబున్ హరియు = కృష్ణుండే

తా॥ రాజోత్తమా! నీవు బలిమిగలను పాండవులబలమును గూర్చి విచారించుచుంటివి. అది మిక్కిలి రహస్యము అయినను దెలియజెప్పెదను వారికి బలమును శక్తియు శ్రీకృష్ణుండే సుమా! అతనియోగ్యతలను ఇంకను జెప్పెదవినుము

వ॥ హరిమహాత్మ్యంబు విన్నవించెద నవధరింపుము

క॥ ఒకతల సమస్త జగములు। నొకఁడ జనార్దనుఁడు నిలిచె ♦ నొకతల నొ సకలము నసార మాత్రం బొకరుఁడె సారంబు చాల ♦ నుత్కృష్టముగ ॥

టీ॥ ఒకతలన్ = ఒకప్రక్క సమస్తజగములున్ ఒకఁడె = ఒకఁడే జనార్దనుఁడు నిలిచె ఒకతలయందున్ ఒకపక్షముకాఁగా సకలమ్మున్ అసారమున్ = బలములేనిదయియు ఆతండొకరుఁడు = వాఁడొక్కఁడే సారంబున్ బలమును చాలనుత్కృష్టమున్ = మిక్కిలి యోగ్యమును అగున్

తా॥ సమస్తజగము లొక పక్షముగను శ్రీకృష్ణుండొకఁడే యొకపక్షముగను నిలచిన సమస్తజగములు నిస్సారముగను దానొక్కరుండే సారవంతముగను సర్వోత్తమము నగును

క॥ తలఁపునను వాసుదేవుఁడు। కలిగింపను జెఱుపను మఱియుఁ ♦ గా నొప్పు జగం బుల మఱియును గ్రీడార్థము। పలు లోకములఁ బన్నుచుండు ♦ పౌరవనాథా।

టీ॥ పౌరవనాథ = పూరువంశమువారిలో నుత్తముఁడా! వాసుదేవుఁడు తలఁపునఁ సంకల్పముచేతనే జగంబులు కలిగింపను ఒప్పున్ = చాలును మఱియున్ క్రీడార్థము పొద్దుపోవుటకై పలులోకంబులొప్పుచుండున్ = వ్యాపారములు సేయుచుండును

తా॥ ఆ కృష్ణుండు సంకల్పమాత్రమువనే లోకములనుగలిగింపను రక్షింపను నాశము చేయుటకును శక్తుండు అంతియు విలాసమునకై వ్యాపారములయందు వర్తించును రాజా

క॥ ఎక్కడ నడచును సత్యం। బెక్కడ ధర్మంబు పరఁగు ♦ నెక్కడఁ గల దా చక్కటి నిలుచుం గృష్ణుం। డక్కడ వర్తించు కడప ♦ యిది జయము నృపా

టీ॥ ఎక్కడన్ = ఏచోట సత్యంబునడుచును ఎక్కడన్ ధర్మంబు పరఁగున్ వర్ధిల్లును ఎక్కడన్ కలుగును చక్కటి = నీతి ఎక్కడన్ కృష్ణుండు నిలుచున్ అక్కడను కడపన = ఆతండుండుచోటనే జయమగున్

తా॥ ఎక్కడ సత్యము నడచునో ధర్మంబు వృద్ధిపొందునో నీతియెక్కడనుండునో శ్రీకృష్ణుం డెచ్చట నుండునో యచ్చట సత్యము జయము నవశ్యముగను గలుగును రాజా!

సీ॥ పురుషోత్తముం డెల్ల ♦ భువనంబులను దాన యఖిలభూతాత్మకుం♦డై విహార లీల నడిపించు ♦ నీలోకముల మాయ దొట్టెగయొక్కొకమఱి ♦ పుట్టించి పెరిగి।

కర్మానుచరణములన్ ♦ గైకొని వర్తించు శిష్టరక్షణము ను ♦ దుష్టనిగ్ర
హంబును దనపను ♦ లగుటం బాండుపుత్రులనే పనింగొని ధర్మ ♦ బాహ్యులైన।

తే॥ చితనూజుల నిక్కము ♦ నిగ్రహింపదలచి పాదమ్ము లమ్మహాత్ముండు ♦ తథ్యమతని।
నిట్టిచందంబువాడని ♦ యెఱుఁగ నెవ్వారికైన శంతిరు బ్రమకుము ♦ రట్టిగాయి।

టీ॥ పురుషోత్తముఁడు = విష్ణుదేవుండు తాన - తానే అఖిలచరాచరములును = సమస్తలోకములును అఖిలభూతాత్మకుఁడై = సర్వభూతములతోఁ గూడినవాఁడై విహారలీలన్ - క్రీడించులంపున వర్తించున్ = వర్తించును ఈలోకములన్ మాయదొట్టి = మాయనుముందు పెట్టుకొని ఒక్కొకమఱి = ఒక్కొకతూరి పుట్టి కర్మాచరణములు = కర్మలు సేయుటలు గైకొని వర్తించున్ శిష్టరక్షణంబును = యోగ్యులను రక్షించుటయు దుష్టనిగ్రహము = దుష్టులఁదిరస్కరించుటయు తనపనులగుటన్ = తనపనులు గావున పాండవులనే పనింగొని = పాండవులను నిమిత్తముచేసికొని ధర్మబాహ్యులైన = ధర్మమునకువిరోధులయి యున్న నిసుతజులన్ = కొడుకులను నిగ్రహింపన్ = తిరస్కరింపను అమ్మహాత్ముండు తలఁచినాఁడు నిక్కము = సత్యము అతనిన్ ఇట్టిచందమువాఁడని = ఇట్టివిధమువాఁడని ఎఱుఁగ ఎవ్వారలయినను అట్టివారు బ్రదుకుదురు తథ్యము = సత్యము.

తా॥ ఆవిష్ణుదేవుండు లీలావ్యాపారమున సమస్తలోకములును సర్వభూతములును దానేయై వర్తించును ఒక్కొక్కతూరి లోకమును మాయనుముందుంకొని తాను నితరులవలెనే పుట్టి పెక్కుకర్మనాచరించుచుండుటయును యోగ్యులను రక్షించుటయు దుష్టులనుదండించుటయుం దనకార్యములుగాన నామహాత్ముండు ధర్మపరులగుపాండవులను రక్షించుటనిమిత్తముగానుంచుకొని యధర్మపరులగు కొడుకులం దిరస్కరించుట సత్యము ఆతఁడిట్టివాఁడని స్వరూపము నెఱింగి వానినెవ్వరు సేవింతురో యట్టివారు క్షేమముండుట సత్యము

ఆ॥ అనవుడు ధృతరాష్ట్రుఁడు వి।ష్ణుని నే నెఱిఁగెడి విధంబు ♦ నుం దెలియఁగ నీ
కిరవయున్న తెఱఁగుఁ జెప్పుము।యనుటయు సూతసుతుఁడిట్లనునాతనితోన్॥

టీ॥ అనవుడున్ = అనఁగా ధృతరాష్ట్రుఁడు నేను విష్ణునినెఱిఁగెడివిధము తెలియఁగన్ నీకనియున్న తెఱఁగున్ = నివెఱింగియున్న పద్ధతిని చెప్పుమా! అనుటయున్ = అనఁగా సూతసుతుఁడు = సంజయుఁడు అతనితోన్ ఇట్లనున్

తా॥ అనఁగా ధృతరాష్ట్రుండు విష్ణుదేవునిం గనునుపాయము నీవెఱింగియున్న చొప్పున నాకుం దెలుపుమా! అనఁగా నాతనితో సంజయుం డిట్లనియెను

వ విద్యయు నవిద్యయు ననఁగా రెండు గలవవిద్యాదూషితుండై తమోగ్రస్తుండైననాఁడు విష్ణు నెఱుంగఁడు విద్యాసంపన్నుండెఱుంగు నవిన విద్య యనునది యెట్టిది యెద్దాన నవ్వానసర్వేశ్వరు నెఱింగితి దాని నవిద్యయెట్టిది దానిని జెప్పుమనుటయు నావికేయునకు సంజయుం డిట్లనియె సాత్వికరాజసతామస వికారంబులఁ బ్రవిభాగింపబడిన ధర్మంబు బాధించుచున్న దావస్థ గలిగియుండుదు దాన నే నవ్యత

నెఱుంగుదు విద్య యిట్టిది నీకునుం దక్కెవ్వరికైనను వతని నెఱుంగలుగుజే యు తెరు విట్టిదిగా నివిధం బవిద్యయని చెప్పిన నతండు నిజనందనున కిట్లనియె

టీ॥ విద్యయుఁ అవిద్యయుఁ అనఁగాఁ రెండుగలవు అవిద్యాదూషితుండై = అహంకారముచేఁ జెడి తమోగ్రస్తుండైనవాఁడు = తమోగుణముచేఁ జిక్కియున్నవాఁడు విష్ణుఁ నెఱుంగనేరఁడు విద్యాసంపన్నుండు = జ్ఞానియైనవాఁడు ఎఱుంగుఁ అనినఁ విద్యయన నెట్టిది అవిద్యయన నెట్టిది ఎద్దానివలనఁ నీవు ఆసర్వేశ్వరుఁ నెఱింగితివి అదియిట్టిదని చెప్పుమని ఆంబికేయునకుఁ = ధృతరాష్ట్రునకు సంజయుండిట్లనియెఁ సాత్త్విక రాజస తామస [illegible] లఁ = త్రిగుణముల వికారములచేత త్రిప్పులంబడక = చిక్కులంబడక ధర్మంబాచరించుచుఁ = పుణ్యముం జేయుచు భావశుద్ధి కలిగి = అంతరంగమును నిర్మలముగానుంచుకొని ఉండుగుఁ [illegible]నఁ = దినిచేతనే అచ్యుతుఁ = విష్ణుని ఎఱుంగుగుఁ [illegible] ఇట్టిది [illegible]కుఁ [illegible]నఁ = మఱియొకరికైని అతనిఁ ఎఱుంగుటకుఁ ఇదియ తెరువు = ఇదేమార్గము ఇట్టిది గానివిధంబు అవిద్య అని చెప్పఁ అతండు నిజనందనునితోఁ = తనకొడుకుతోఁ [illegible]ట్లనియెఁ

తా॥ విద్యయు నవిద్యయు నని రెండుగలవు అవిద్యచే నిందితుఁడైనవాఁడు తమోగుణముచేఁ జిక్కి విష్ణుదేవునింగనఁ జాలకుండును విద్యచే నొప్పినవాఁడు విష్ణుదేవు నెఱుంగనేర్చును అని సంజయుండు పలుకఁగా విద్యయన నెట్టిది యవిద్యయెట్టిది దేనిచే నీవా విష్ణుదేవు నెఱింగితివి ఆవిధమెఱింగింపు మనినఁ ధృతరాష్ట్రున కాతండిట్లనినిను సత్త్వరజస్తమోగుణములయొక్క వికారములచేతఁ జిక్కులంబడక పుణ్యముం జేయుచు మనస్సును నిర్మలముగానుంచుకొని యుండుగుణమున నె విష్ణుదేవునింగనఁజాలితిని విద్యయనునది యిదియే సుమా! ఈగుణము చేత [illegible] [illegible] దేవునిం జూడఁగలుగు [illegible] గానిదే యవిద్యయని చెప్ప [illegible] [illegible]గా ధృతరాష్ట్రుండు కొడుకు [illegible]

విశేషార్థము — ఇదేసందర్భమున సంజయుండు ధృతరాష్ట్రునితో

శ్లో॥ మాయాం నసేవే భద్రం తే। నవృథాధర్మమాచరే।
శుద్ధభావంగతో భక్త్యా। శాస్త్రాద్వేద్మి జనార్దనమ్॥

[illegible]గా నివలె నేను కపటపు ఎత్తుగడలు గలవాఁడనుగాను, [illegible] మేలుగా [illegible] [illegible] సాధముం గోరి నేనేకర్మను జేయను భగవత్ప్రీతిగ సర్వకర్మలుం జేయుగును [illegible] [illegible]పయముగల వాఁడనై శాస్త్రమర్యాదలచే నీశ్వర స్వరూపము నెఱుంగుచున్నాను [illegible] [illegible]యమునం గల్మషముగల వాఁడనుగాను అనఁగా శ్రీకృష్ణునియందు భక్తిలేనియో భక్తిగలవానివలెను పాండవులపై ద్వేషముంచుకొనియు ద్వేషములేనియట్లును నీకొడుకులపైఁ బ్రేమనుంచియు లేని యట్లును నక్రమముగ వర్తించుచున్నావని చెప్పెను

క॥ మనకాప్తుఁడు సంజయుఁడీ। తనియుపదేశంబు వట్టి ♦ ధర్మమున ముకుం।
దుని నాశ్రయింప వయ్య యతనిఁజొచ్చిన బ్రదుకు దీవుఁ♦దమ్ములు సుతులుఁ॥

టీ॥ మనకుఁ ఆప్తుఁడు = మేలుగోరువాఁడు సంజయుఁడు ఈతని యుపదేశంబుపట్టి = ఈతనిబోధ నాశ్రయించి ధర్మమునఁ = నీతిచొప్పున ముకుందుఁ = వెన్నుని ఆశ్రయింపు

వత్స! అతనిన్ పొందినన్ = చెందినవో తమ్ములున్ సుతులున్ = కొడుకులును ఈవున్ = నీవును బ్రతుకుదు — జీవింతువు

తా॥ సంజయుండు మనకు మేలుగోరువాఁడు గావున నీకని యోచన చెప్పను ధర్మము ననుసరించు శ్రీకృష్ణునికృపకుం బాత్రుఁడవు కుమ్మా! అతని నాశ్రయించితివేని తమ్ములును కొడుకులు నీవును బ్రదకయుండం గలుగుదురు

చ॥ అనిన సుయోధనుండు దమ ♦ యయ్యకుఁ బిల్లన నిట్లు బల్కె!
న్నిని యొక పెట్టమ్రింగినను ♦ నెట్టన సర్వముగాన నెనయు!
విన్నను ముకుందుఁడర్జునుని ♦ నెచ్చెలిసాఁజెవులార వింటిన్!
క నతని నొక్క జన్మమునకుం ♦ గా ధృతిపెంపఱ నాశ్రయింతునే॥

టీ॥ అనినన్ సుయోధనుండు = దుర్యోధనుఁడు తయయ్యకున్ ఇట్లనున్ గ్రంధం బల్నియున్ ఒకటన్ = ఒక్కమారుగా మ్రింగనేనియున్ = మ్రింగినను నెట్టనన్ = ... చేనియున్ — రక్షించినను ముకుందుఁడు అర్జునుని నెచ్చెలిగాన్ = స్నేహితుఁడనఁగా చెవులారవింటన్ = వినినాను ఇంకన్ అతనిని ... జన్మమునకుఁగాన్ = ఈయొకజన్మమునకుఁగా ధృతిపెంపఱన్ — ధైర్యముచెడి ... ఆశ్రయింతునే = ఆశ్రయింతునా?

తా॥ అని ధృతరాష్ట్రుండు పలుక దుర్యోధనుండా తనికిట్లనియెను ఈలోకము ... ... గా మ్రింగినను వీనినెల్ల నొకఁడేరక్షించువాఁడైనను ... కృష్ణుఁడర్జునునకుం జెలికాఁడని స్పష్టముగా వినుచునే ఈయొకజన్మమునకై ధైర్యమును విడిచి ... నాశ్రయించువాఁడనా?

తే॥ అనిన గాంధారి కిట్లను ♦ జనవిభుండు! పితనూజుల ... ♦ ... !
బుద్ధిహీనుండు వీఁడు ... నా ♦ బుద్ధి ... వినఁడు ... ♦ ... ॥

టీ॥ అనినన్ జనవిభుండు = రాజు గాంధారికిన్ ఇట్లనున్ ... = ... ధర్మనీతిబాహ్యుఁడు = ధర్మమునకును న్యాయమునకును విరోధి ... = గర్వించి ... ఈనుమాని = ఈర్ష్యవిడిచి నామాటవినఁడు వీఁడు చెడుగాని బ్రదుకఁడు ... అమ్మా!

తా॥ అని దుర్యోధనుండు పలుకఁగా రాజు గాంధారితో కొడుకు ... న్యాయమునకు విరోధియు గర్వించినవాఁడును జూమా నేను జెప్పు యోచన వినవాని ... వాఁడు గావున వీఁడు సెడునుగాని బ్రదుకనేరఁడు

ఉ॥ నాప్రలుఁదల్లియిట్టులను ♦ నందను ... నిధియెల యాయువున్!
శ్రీవిభవంబులన్ మము ... ♦ శేషసుహృజ్జనులం దొలంగఁగా!
నీవు గడంగి దిట్టియవి ♦ నీతులునుం గలరే వృకోదరుం!
దైవవిధి సంపఁగా నొరుల ♦ కాఁగఁగ వచ్చునె యింకఁ బుత్రకా॥

టీ॥ నావుడుఁ = అనిపలుకఁగా తల్లి ఇట్లులనుఁ నందనుతోఁ పుత్రకా = కొడుకా! ఆయువుఁ = బ్రదుకును శ్రీవిభవంబులఁ = సంపదను భోగములను మముఁ తనె పనుహృజ్జనలఁ = సమస్తస్నేహితులను తొరంగఁగాఁ = విడుచుటకు నీవు కోరెదవు — పూనుచున్నావు ఇదియేల? ఇట్టియవినీతుఁ = ఇట్టిమూర్ఖులును కలరె = ఉందురా? విధి వృకోదరుండై — భీమసేనుఁడై చంపఁగాఁ = చంపఁబూనఁగా ఇంకఁ ఒరులు... వ్ఫ్పునె = ఇతరు రక్షింపఁగలరా?

తా॥ అని ధృతరాష్ట్రుండుపలుకఁగా గాంధారి కొడుకుతో నిట్లనియె పుత్రకా! ... సంపదను భోగములను మమ్మును స్నేహితులనందఱిని విడిచిపోవుటకుం బూనుచున్నావు గదా! ఇట్లుసేయ నెందుకు, నీవంటిమూర్ఖుల లేరనుమా! నీపాలింట విధి భీమసేనుండై నిన్నుఁజంపఁ పూనఁగా నడ్డగింప నెవ్వరుసమర్థులు

వ॥ లనియె నట్టియెడం గృష్ణద్వైపాయనుండు ధృతరాష్ట్రున కిట్లను ... నిన్నుఁగూర్చి నీవు బరవమాప్తుండైనసంజయు నతనిపాలికిం బుచ్చి తదిలెస్సకా ... బయ్యె వీఁడును సమ్మోహానుభావు మహనీయప్రభావం బున్నరూ ... బుద్ధివిని యద్దేవు నాశ్రయింపు మతం డేకాగ్రచిత్తులై యారాధింపని వారి ... నుగు కామక్రోధోపహతులై తమతమధనంబులఁ దృప్తులుగాం యన్యాయము ... వర్తించువారలకు దూరంబైయుండు నెల్లభంగుల నాతనిం జొచ్చి ... ప్రసాదం బల్ల చేయుమనిన విచిత్రవీర్యనందనుండు సూతనందను ... దెలు నామనస్సంచలంబు నాకు దేటపడం దెలిపి యతనిం ... యని యడిగిన

తా॥ అని గాంధారి పలికిన వ్యాసమహాముని ధృతరాష్ట్రునితో ... యుండుఁ బ్రీతిగలదు నీవును మిక్కిలి యనుకూలుండవు సంజయు నాతనియొద్దకుం ... చేసినదేవుఁడు ఈసంజయుండును సర్వేశ్వరుండగు నాతని స్వరూపమును బాగుగా ... వీఁడు చెప్పిన చొప్పున నామహాప్రభువు నాశ్రయింపుము అతండు తన్నితరచింతలే యారాధింపువారికనుకూలుఁడు కామక్రోధములం బడి తమతమసంపదచేఁ దనివిసెందక యితరుల ద్రవ్యము నన్యాయముగా నపేక్షించువారికిఁ గనంబడువాఁడుగాఁడు సర్వవిధములచేతను నాతని నాశ్రయించిజీవింపు మనగా మంచిది! అట్లేచేయుదునని ధృతరాష్ట్రుండు సంజయుంజూచి వాసుదేవుఁడను పదమునకుంగల యభిప్రాయము తేటపడంబోధించి, అతనింజెందుట కుపాయంబును ఎఱిఁగింపుమని యడిగెను

విశేషార్థము — గీతయందు భగవద్వాక్యము

శ్లో॥ అనన్యాశ్చింతయంతో మాం । యే జనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం । యోగక్షేమం వహామ్యహమ్ ॥

అనఁగా నితరదేవతలనాశ్రయించి కాలముపుచ్చక నన్నే పరదేవతగా నెఱింగి యేజనులు భజించుచుందురో యట్టియెడ దగిన గుణసంపదగలవారల యోగక్షేమములు (అనఁగా వారికిం గలుగవలసినయు ...) ...

తే॥ ఎల్లయ సందుదావసి ♦ యించుకెల్ల । యద్దియుఁ దనయందు వసించుచుఁ బ్ర[కాశము

చెప్ప వసుదేవసూనుండు ♦ దెల్లమింత । యెఱుఁగ జనులందుఁ దగివసి ♦ యించు [శుభము॥

టీ॥ వాసుదేవుఁడను పేరఁగల్గు అర్థంబు ఎల్లయందుసుదావసియించుట = సర్వమందున దానుండుట ఎల్లయు నియ్యెడనయందు వసియించుట = సర్వముదనయందుండుట అంద్రు = అంగురు తెల్లము = స్పష్టము ఇంతయెఱుఁగు జనులందుఁ శుభము = శ్రేయస్సు లగఁ వసియించుఁ — పొందును

తా॥ సర్వభూతములయందు దానువసించుటచేతను సర్వప్రపంచము దనలోనివసించుట చేతను సర్వేశ్వరుండు వాసుదేవుఁడను పేరఁగలిగిన ఇట్టిఁ దెఱంగిన వారికి శుభము గలుగును

తే॥ అతనిఁ బొందనుపాయంబు ♦ లంతరంగ నిగ్రహంబు గాఁగ నార్యుల♦నుగ్రహింతు

రోపి చిత్తవికారంబు♦ల నుడిపి యేక । బుద్ధి గొలువ ప్రసన్నతఁ♦బొందు నతఁడు॥

టీ॥ అతనిఁ బొందునుపాయంబుఁ అంతరంగనిగ్రహము గాఁగఁ = మనస్సు జయించుటయని ఆర్యులు = పెద్దలు అనుగ్రహింతురు = చెప్పుదురు ఓపి = శక్తిగలిగి చిత్తవికారంబులుడిపి = మనస్సుయొక్క చంచలత్వమును మానిచి ఏకబుద్ధిఁ = ఒకతలంపున కొలువఁ = సేవింపఁగా అతఁడు ప్రసన్నతఁబొందుఁ = కరుణించును

తా॥ మనస్సును జయించుటయే సర్వేశ్వరునిఁ బొందుట కుపాయమని పెద్దలుపదేశించు చున్నారు చిత్తమునకుంగల చంచలభావమును శక్తుండై నివర్తిచేసి యితరవ్యాపారము లుడిగిం చి సేవించినంతనుఁ మనయందు కటాక్షించును కావున నీవును వేఱుతలంపులుమాని గోవిందు నాశ్రయింపుమని సంజయుండుపలుక ధృతరాష్ట్రుం డిట్లనియెను

ఆ॥ నీవు పలుబుద్ధులుడిగి గోవిందు నాశ్రయింపు మనిన ప్రజ్ఞ చక్షు రిట్లనియె

నాకు నయనేంద్రియముగతి । లేకుంటకుఁ గంతుచగిపు ♦ లేదు మనో ।

జ్ఞాకారుఁడైనహరి నా । లోకింపఁ గానమికఁ ♦ లుగు వగ పెప్పుడున్॥

టీ॥ నాకుఁ నయనేంద్రియముగతి = కన్నులచూపు లేకుండుటకుఁ అంతెవగపు = విశేషదుఃఖము లేదు అఖిలమనోజ్ఞాకారుఁడైన = సర్వమునకు మోహనమూర్తియగు హరిఁ ఆలోకింపంగానమికఁ = చూడలేనియందుకు వగపు ఎప్పుడుఁ కలుగుఁ

తా॥ కన్నులు లేనందులకు నేనుమిక్కిలి చింతించుటలేదుగాని లోకములకెల్ల మోహన మూర్తియగు నాసర్వేశ్వరుని జూడలేనందునకై యెప్పుడుఁ వగచుచుందును

ఉ॥ ఆతనిఁ గన్నులారఁగ న♦హర్నిశముం గనుగొంచు నుండువా ।

రేతప మాచరించిరో యు♦ పేంద్రుని నాశ్రితవత్సలుఁ విని ।

ధూతకలంకు ధర్మనిర♦తుం గరుణాకరు సర్వలోకవి ।

ఖ్యాతుఁ పవిత్రమూర్తి శర♦ణాగతరక్షకు నాశ్రయించెదన్॥

టీ॥ ఆతనిఁ కన్నులారఁగఁ = తృప్తిగా అహర్నిశముఁ = పగలుఁ రేయుఁ గనుంగొనుచుండువారు = చూచుచుండువారు ఏతపమాచరించిరో = ముందేతపస్సుచేసిరో ఉపేంద్రునిఁ ఆశ్రితవత్సలుఁ = ఆశ్రయించినవారి నాదరించువానిని నిర్ధూతకలంకుఁ = పోయిన కల్మషము గలవానిని ధర్మనిరతుఁ = ధర్మమందాసక్తి గలవానిని కరుణాకరుఁ = దయకు నెలవైనవానిని సర్వలోక విఖ్యాతుఁ = లోకములందు బ్రసిద్ధిబొందినవానిని పవిత్రమూర్తిఁ = పావనరూపుని శరణాగతరక్షకుఁ = వేఁడినవారిని రక్షించు వానిని ఆశ్రయించుఁ = సేవింపఁగోరెదను

తా॥ ఆ మహాత్మునిం దృప్తిగా రేయుంబగలు చూచుచుండువారెట్టి తపస్సు చేసిరో! ఉపేంద్రుఁడు సేవించువారియందు దయగలవాఁడు నిష్కళంకుఁడు ధర్మమందురుచిగలవాఁడు దయాళుఁడు సర్వలోకములకుం దెలిసినవాఁడు శుద్ధమగు నాకారముంగలవాఁడు వేఁడినవారి రక్షించువాఁడు నగు సర్వేశ్వరుని నే నాశ్రయించెదను

వ॥ అని పలికి పరమశాంతుఁడై పారాశర్యు నుద్దేశించి దేవా మోను [illegible] శరణుసొచ్చి బ్రదుకువాఁడ ననుచుఁ గృతాంజలి యగుటయు వ్యాసమునీశ్వరుఁ డతని కాశీర్వాదంబు సేసి యంతర్హితుండయ్యెఁ [illegible] నేశ్వరుండును దుర్యోధన [illegible] యులు నిజనివాసంబులకుం బోవ బనిచి తానును గాంధారియు [illegible] గంబున కరిగి యుచితవ్యాపారంబుల [illegible] పిదప పూర్వవిశేషంబు లెట్టివని యడిగె

టీ॥ అని పలికి పరమశాంతుఁడై పారాశర్యుఁ = వ్యాసుని నుద్దేశించి = చూచి [illegible] నేను వాసుదేవునిఁ శరణంబుసొచ్చి = రక్షింపఁ బడి బ్రదుకువాఁడను [illegible] కృతాంజలి యగుటయుఁ = చేతులుమోడ్పఁగా వ్యాసమహామునియుఁ [illegible] అంతర్హితుండయ్యెఁ = కనంబడక పోయెను ధృతరాష్ట్రుండును దుర్యోధనసంజయు [illegible] నివాసంబులకుఁ = వారియుండు చోట్లకు పోవం బనిచి – పంపివేసి తాను [illegible] అభ్యంతరమందిరమునకుఁ = లోని యింటి [illegible] ఉచితవ్యాపారంబుల [illegible] పనులయందు ప్రవర్తిల్లుచుండెఁ = వర్తించుచుండెను అని చెప్పినఁ [illegible] విశేషంబులు = పిమ్మట జరిగిన విశేషవిషయములు ఎట్టివి వివరింపుము అనుటయుఁ

తా॥ అనిపలికి ధృతరాష్ట్రుండు చిత్తమున శాంతిని వహించి వ్యాసమహామునింగని స్వామీ నేను సర్వేశ్వరుండగు వాసుదేవుని నాశ్రయించి బ్రదికెదను గాక యని చేతులంజేర్చి మ్రొక్కఁగా నా ఋషియుం దీవించి కనుమఱుఁగై చనియెను అధృతరాష్ట్రుండును దుర్యోధనసంజయులను వారివారి చోట్ల కనిచి తానును గాంధారియు నింటిలోనికిం జొచ్చి చేయవలయు కార్యంబులు చేయుచుండిరి అని వైశంపాయన మునివరుండు వచింపఁగా జనమేజయుండు పిమ్మట జరిగిన విశేష వ్యాపారంబులు వచింపుమని యడిగెను

శా॥ నిత్యానిత్యవివేక వైభవసము ♦ న్నిద్రాంతరంగస్ఫుట।
ప్రత్యక్షా పరమేశ విశ్వజగదా ♦ రాధ్యా మహానంతచి।

నిత్యానిత్యపదార్థ కార్చిత వివేకోద్యద్వైభవ జ్ఞానాతిశయ సముల్లాస
త్సత్యానంద విభుస్వభావమహితా ♦ సంపత్సమాధాన దా ।
ర్గత్యవ్యాహృతిసత్ప్రవర్తన విధ ♦ గ్ధ శ్రీపదాంభోరుహా ॥

టీ॥ నిత్య = శాశ్వతమైనట్టియు అనిత్య = అశాశ్వతమైనట్టియు పదార్థములఁ గూర్చిన వివేక వైభవ — జ్ఞానాతిశయముచే సముల్లసిత = వికసించిన అంతరంగ = హృదయమున స్పష్టప్రత్యక్ష = తేటగ గోచరించువాఁడా! పరమేశ = ఉత్తమోత్తముఁడా! విశ్వజగదాగణ్య = లోకముచే నెల్ల పూజింపఁబడువాఁడా! మహత్ = దొడ్డదియును అనంత = తుదిలేనిదియును గు చిత్ = జ్ఞానమును సత్య = సత్యమును ఆనంద = ఆనందమును గలవాఁడా! విభు = సర్వవ్యాపకము గు స్వభావ = స్వభావముచే మహితా = ఒప్పుచున్నవాఁడా! సంపత్సమాధాన — ఐశ్వర్యము నిచ్చునట్టియు దౌర్గత్యవ్యాహృతి = కష్టమును హరించునట్టియు సత్ప్రవర్తన = చర్యయందు విదగ్ధ = నేర్పుగల శ్రీపదాంభోరుహా = సంపత్కరమైన పాదకమలములుగలవాఁడా!

తా॥ నిత్యానిత్యరూపములగు పదార్థములఁ గూర్చిన వివేకమే నొప్పెడు అంతరంగమునకుఁ బ్రత్యక్షమగువాఁడా! ఉత్తమోత్తముఁడా! సర్వలోకములకుం బూజ్యుఁడా! అపారమగు జ్ఞానమును సత్యమును ఆనందమును గలవాఁడా! సర్వవ్యాపకమగు స్వభావముచే నొప్పువాఁడా! సంపదనొసంగునట్టియుం గష్టములందొలఁగించునట్టియు వ్యాపారముచే నేర్పునుగల మంగళకరమగు పాదపద్మములఁ గలవాఁడా!

క॥ వ్యాసాగమునివచో ♦ త్తమ । సందర్భప్రమేయ ♦ తామూర్తకలా ।
ల్లాపా వైలక్షణ్యసము । ద్భాసి ♦ వ్యాపార్యానుభావ ♦ భక్తాదీనా ॥

టీ॥ వ్యాసాగమునివచో = వ్యాసాగములచే జెప్పఁబడిన మహాసందర్భ — విశేషగ్రంధములను ఉపాసించువాఁడా! అప్రమేయ తాయాపగమోల్లాస = నిరూపింపనలవికాని మహామూర్తి గలవాఁడా! వైలక్షణ్యసముద్భాసి = నిర్గుణభావముచే ప్రకాశించునట్టి మహాస్యానుభావ — గొప్పమహిమను గలవాఁడా! భక్తాధీనా = ఆశ్రయించినవారి కధీనుఁడై యుండువాఁడా!

తా॥ వ్యాసాదిమహర్షులచేతఁ గొనియాడంబడువాఁడా! ... మహిమగలవాఁడా! నిర్గుణస్వభావముచే నొప్పుచున్న యాంతర్యప్రవృత్తి గలవాఁడా!

మాలిని॥ నమదనిమిషచూడా ♦ రత్నకాంతిప్రభాసం ।
గమరుచిరపదాబ్జా ♦ గర్వదుర్వారవైరి ।
ద్యుమ బహులతమోమా ♦ ర్తాండ దోః క్రీడనప్ర ।
క్రమ లలితవికాసా ♦ గాఢభక్తప్రకాశా ॥

టీ॥ నమత్ = మొక్కుచున్న అనిమిష = వేల్పులయొక్క చూడా = శిరోరత్న ప్రభా — శిరస్సులపైని కోటీరరత్నముల కాంతితో సంగమ = కలియుటచే రుచిర = ప్రకాశించుచున్న పదాబ్జా = కమలములవంటి పాదములుగలవాఁడా! గర్వదుర్వార = పొగరుచే నివారింపరాని వైరిద్యుమ = రాక్షసులపూనికయను బహులతమోమార్తాండ = మెండగు చీఁకటికి సూర్యునివలెనుండు దోఃక్రీడన = భుజముల వ్యాపారముయొక్క ప్రక్రమ = వ్యాపకముచే లలిత =

ఇంపైన విలాసా = క్రీడను గలవాడా! గాఢ = దృఢమైన భక్తి = సేవచే ప్రకాశ = కనబడువాడా!

తా॥ మొక్కుచున్న దేవతల కిరీటములయందలి కెంపురత్నముల కాంతితో మిక్కిలి ప్రకాశించుచున్న పాదకమలములు గలవాడా! పారుచే నతిశయించుచున్న రాజుల సాహస కృత్యమును చీకటికి సూర్యునివలె వెలింగెడు భుజముల వ్యాపారముచే మనోహరుడైనవాడా! మిక్కిలి దృఢమైన భక్తిగలవారలకు గోచరించువాడా!

గద్యము ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధన విరాజి తిక్కన సోమయాజి ప్రణీతంబయిన శ్రీమహాభారతమునందు ఉద్యోగపర్వంబునందు ద్వితీయాశ్వాసము

శ్రీ ఇది భరద్వాజగోత్ర పవిత్ర రాఘవాచార్యపుత్త్ర ద్విజనంధేయ
పాణిన్యభిధేయ ప్రణీతంబైన యామ్నాయ శారద
యను నుద్యోగపర్వ వ్యాఖ్యానమున
ద్వితీయోపాయము



శ్రీ

శ్రీమదాంధ్రమహాభారతము

ఉద్యోగపర్వము — తృతీయాశ్వాసము

క॥ శ్రీవాగ్విభవారోగ్య । ప్రావీణ్యప్రాభవానుభావమహిత సౌ ।
ఖ్యావహపదస్మరణ కరుణా । వశకటాక్షకిరణ ♦ హరిహరనాథా ।

టీ॥ శ్రీ = సంపదయును వాగ్విభవ = విద్యాతిశయమును ఆరోగ్య = రోగము లేమియు ప్రావీణ్య = నేర్పును ప్రాభవ = ప్రభుత్వమును అనుభావ = మాహాత్మ్యమును మహిత = ఒప్పుచున్న సౌఖ్య = సుఖభావమును ఆవహ = కలిగించునట్టి పదస్మరణ = పాదస్మరణముగలవాఁడా! కరుణావశ = కృపతోఁగూడిన కటాక్షకిరణ = క్రేగంటిచూపుల కాంతిగలవాఁడా! హరిహరనాథా!

తా॥ తలంచినవారికి సంపదను విద్యను నేర్పును రోగములేమియు ప్రభుత్వమును మహాభాగ్యమును గలిగి యొప్పుచున్న సౌఖ్యమును నొసంగునట్టి మాహాత్మ్యముతోఁగూడిన పాదములుగలవాఁడా! కృపతోఁగూడిన క్రేగంటచూపులకాంతిగలవాఁడా! [illegible] ముచే నొప్పుచున్నవాఁడా!

శ్రీకృష్ణుని రాయబారము

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె

తే॥ సంజయుఁడు దన్ను వీడ్కొని ♦ చనిన ధర్మ । సుతుఁడు మఱునాఁడు తమ్ములఁ ♦ సుతుల నిష్ట ।
భృత్యవరులను దొరలను ♦ బిలువ బనిచి । యెల్లవారును వినుచుండ ♦ నిట్టులనియె ।

టీ॥ సంజయుఁడు తన్నున్ వీడ్కొని = విడిచి చనినన్ ధర్మసుతుఁడు మఱునాఁడు తమ్ములన్ సుతులన్ ఇష్టభృత్యవరులన్ = అనుకూలులైన సేవకులను దొరలను = సామంతరాజులను పిలువన్ బనిచి ఎల్లవారును వినుచుండన్ ఇట్టులనియెన్

తా॥ సంజయుఁడు తన్ను విడిచిపోయినపిమ్మట ధర్మరాజు మఱునాఁడు తమ్ములను సేవకులను రాజులను బిలువనంపి యందఱును వినుచుండఁగా నిట్లనియెను

క॥ మనము జనార్దనుపాలికిఁ । జని కౌరవసభకు నతనిఁ ♦ జను మని ప్రార్థిం ।
చిన మేలు బంధుహితగురు । జనములతో రణము గాక ♦ సంప్రీతియగున్ ॥

టీ॥ మనము జనార్దను పాలికిన్ = హరియొద్దకు చని కౌరవసభకున్ అతనిన్ చనుమని = వెళ్లుమని ప్రార్థించినన్ మేలు బంధుహితగురుజనములతోన్ = బంధువులు మేలు కోరువారు గురువులు నగువారితో రణము గాక = యుద్ధము లేక సంప్రీతియగున్ = సంతోషమును జేయును.

[illegible] శ్రీకృష్ణమూర్తి [illegible] యాతని గౌరవుల సభకుం బోయి [illegible] [illegible] [illegible] వారితో [illegible] ప్రార్థింతము అట్లు కార్యము [illegible] [illegible] [illegible] గురువులతో [illegible] యుద్ధము సేయవలయు [illegible] [illegible] [illegible] [illegible] కలిగిన వారలందఱు బలసి చనుదేర మాధవుండు [illegible] [illegible] [illegible] చేత సత్కృతుండై [illegible] [illegible] [illegible] [illegible] సముచితపరివార [illegible] [illegible] [illegible] [illegible] యుండె [illegible]

[illegible] అనిపలికి [illegible] [illegible] = [illegible] [illegible] [illegible] = పూజ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] – [illegible] [illegible] – పరిష్కృతమై – [illegible] ఉండఁగ [illegible] [illegible] [illegible] = [illegible]

తా॥ అనిపలికి ధర్మరాజు [illegible] [illegible] గౌరవింపఁబడి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible]

[illegible]

[illegible] [illegible] – [illegible] = పాండురాజు [illegible] [illegible]

[illegible] మా [illegible] పాండుమహారాజు [illegible] [illegible]

[illegible] మిత్రకార్యము చక్కఁజేయు [illegible] ।
[illegible] సుయోధనుతోడ [illegible] [illegible] ॥

[illegible] సమయము ఇది మిత్రకార్యంబు – స్నేహితుని [illegible] చక్కఁజేయఁగ [illegible] – [illegible] నిమిత్తముగా [illegible] ఆడినితుఁడైన = ఆడఁదగనేనియట్టి అనయోధనతో [illegible] [illegible] – దుర్యోధనునితోడి యుద్ధము తక్క = లేక మాయంశమగు ధరిత్రిఁ = మాపాలిక వచ్చిన భూమిని అనుభవింతము

తా॥ మిత్రులమగు మాపనిం జక్కఁగాఁ జేయుట కిదితగుసమయము [illegible] నెంచు [illegible] యోగ్యుఁడు గాని దుర్యోధనునితో యుద్ధముంజేయ నక్కఱలేక మాతండ్రి భాగమునకై మాకు లభించిన భూమితో జీవింతుము

వ॥ నీకు మేము ప్రద్యుమ్నాదికుమారులతోడివారము మమ్ము మరితంబులు పొరయకుండ నరసి రక్షింపుచుండు వాసుదేవుండు నిపంచినయట్లు చేయఁగలవాఁడ నెయ్యదితలంపు సెప్పుమనిన నజాతశత్రుండు నిపు కరినగరంబున కరిగి కౌరవులతోడం దగినమాటలాడి తెఱంగు సేయవలయునని ప్రార్థించి యతని నియ్యకొలిపి యిట్లనియె

టీ॥ నీకున్ మేము ప్రద్యుమ్నాదికుమారులతోడివారము = ప్రద్యుమ్నుఁడు మొదలగు కుమారులవలెనే యుండువారము మమ్మున్ దురితంబులు = పాపములు పొరయకుండన్ = పొందకుండ అరసి = విచారించి రక్షింపుము అనవుడన్ వాసుదేవుండు = శ్రీకృష్ణుఁడు పంచినయట్లు = నియమించినప్రకారము చేయఁగలవాఁడను ఎయ్యదితలంపు చెప్పుము అనినన్ అజాతశత్రుండు = ధర్మరాజు నిపు కరినగరంబునకున్ = హస్తినాపురమునకు అరిగి కౌరవులతోడన్ తగినమాటలాడి తెఱంగు = మార్గము చేయవలయున్ అనిప్రార్థించి అతనిన్ ఇయ్యకొలిపి = ఇష్టపడునట్లు చేసి ఇట్లనియెన్

తా॥ ప్రద్యుమ్నుఁడు మొదలగు పుత్రులవలె కోట్లు వారివలెనే మేమును నీకిష్టులము దేవా! పాపములు మమ్ముం జెందకుండునట్లుగ యోచించి రక్షింపుమా అని ధర్మజుండు వేఁడఁగా శ్రీకృష్ణుఁడు నీవేదికోరిన నదిసేయుదును నీతలంపున దేనిఁగోరితివో దానిని చెప్పుము అని ప్రశ్నించితో ధర్మజుండు నీవు హస్తినాపురమునకుంబోయి కౌరవులతోఁ దగినమాటలాడి మొకపద్ధతి చేప్పుటంపుము! అని ప్రార్థించి యాయనను సమ్మతింపఁజేసి మఱియు నిట్లనియె.

స॥ మాత్రి ... పురు ♦ నాతని ... చదాబు వినన్ నా ♦ సంజయుఁ ... ।
... ♦ దెసిగ్గిగా నీకు వారిచిత్తప్రభంగి ♦ ... ।
(a)
... ♦ యేమిమాటలు మమ్ములుక దీర్చెదదు తాఁ ... కధికసాప్ట
... తెము ... వత్సరంబులు ... ।
... ।
... ♦ మెడెరుపెరాక ।

టీ॥ మాతండ్రి తలఁపును — అంధనృపుఁడు ధృతరాష్ట్రుని తలఁపును అతనినందను చందం మర్యోధనుని విధమును నిన్నన్ అసంజయుండు పలికినపలుకులన్ ఎఱుఁగన్ తెలిసెన్ దా! నారిచిత్తముభంగిన్ వాఁడు — సంజయుఁడు ... ఎఱుంగున్ పా... ష్టంపు = ప్రసంశమ ... ఈక = ఇయ్యక ఏలి మాటల = ... మాటలచేతనే తారు మమ్మున్ ఉన్న దిక్కెదరు=అలుకనుండితొలఁగించెదరు అధికదుష్కరంబైన = చేయుటకెంతయు సాధ్యముగాని ఆసమయంబున్ = ప్రతిజ్ఞను ఏము పదమూడువత్సరంబులు సల్పి = చెసి వచ్చియుండన్ పతి = రాజు కులమువాడి = కులముయొక్కధర్మమును నడుపన్ తలఁపఁడు = తలఁపకయే యున్నాఁడు చెడన్ తలఁచెనేని కొడుకువంచినట్టివాఁడుగాక = కొడుకీడ్చిన మార్గమునం బోవుఁగాని అతని వక్రతన్ = వానికుంటినడతను మాన్పన్ లేఁడు ఇంతకంటెన్ ఎడరు = ఆపద మాకున్ కలదె = ఉన్నదా?

తా॥ మాతండ్రియగు ధృతరాష్ట్రుని తలంపును దుర్యోధనుని యుద్దేశ్యమును నిన్న సంజయుఁడు చెప్పినమాటల వలనం దెలియవచ్చెనుగదా! సంజయుండు వారిభావము నెఱింగినవాఁడు భాగమని పంచియిచ్చుటకాని ప్రదేశమని నిర్ణయించుటకాని లేక రాజ్యమునంతయుం దామె యేలి తేరమాటలచే మాత్రము మమ్ముబుజ్జగించి యలుకదీర్చెదరుకాఁబోలు. అసాధ్యమగు ప్రతిజ్ఞను నొప్పుకొనినవారమై పదియుమూఁడు వత్సరములు కఠినవ్రతమును జరిపి వచ్చియున్న మాకుఁ జేయుంగలయది సేయక రాజ్యారకయున్నవాఁడు చెడందలఁచియున్నవాఁడయ్యెనేని దుష్టుఁడగు దుర్యోధనుని మార్గమనవలంబించునుగాక వాని దుశ్చేష్టను ద్రిప్పలేకయున్నవాఁడు. ఇంతకంటె నధిక మింక కష్టము వాటిల్లఁగలదే!

క॥ జననియు సమస్తబాంధవ। జనములుఁ బ్రియమంద వారి ♦ శాంతులఁగాఁజే
యను నెమ్మిగ నొక్కటియై। మనను దెఱఁగేది యునికి ♦ మాపౌరుషమె॥

టీ॥ జననియున్ సమస్తబాంధవ జనులును ప్రియమందన్ వారిన్ శాంతులుగాఁ జేయను నెమ్మిగన్ = సంతోషముతో ఒక్కటయ్యైమనను = కూడిజీవించుటకును తెఱఁగేది = త్రోవలేమి ఉనికి మాపౌరుషమే = మగసిరి యగునే

తా॥ మాతల్లియుం జుట్టములందఱును సంతసించి మనంబులం బొందియుండిన దుఃఖము మాని మనస్సులను గలిసి యందఱ మొక్కటిగ జీవింపను మార్గములేక యిట్లుండుట పౌరుషమగునా?

క॥ ఇచ్చటిబంధులు నీవును। నచ్చెరువడ వినుచు నుండ ♦ నయిదూళ్లను మా।
కిచ్చినను జాలునంటిని। బొచ్చెము గా దింతవట్టు ♦ పూర్ణము సుమ్మీ॥

టీ॥ ఇచ్చటిబంధులున్ నీవునున్ అచ్చెరువడి = ఆశ్చర్యపడి వినుచునుండన్ అయిదూళ్లను మాకిచ్చినను చాలునంటిని బొచ్చెముగదు = అబద్ధముకాదు ఇంతవట్టున్ = నేను చెప్పినంతయు పూర్ణమునుమ్మీ = తృప్తితోఁజెప్పిన విషయము సుమా!

తా॥ ఇచ్చటి మనబంధువులును నీవును వింతగవినుచుండఁగా నైదుగ్రామములను మాత్రము మాకిచ్చినను జాలునంటినిగదా! శ్రీకృష్ణా! కపటముగా నట్లు చెప్పినవాఁడనుగాను. నా పూర్ణమగు నభిప్రాయముకూడ నింతియే సుమా!

శా॥ ఆదుర్యోధనుఁ డంతమాత్రయును జే ♦ యం జాలఁడో కాని పెం।
పెడం బ్రాఁతకోర్వరాదు సిరి నా ♦ కేలందునే గ్రాసవా।
సోదైన్యంబులు వచ్చునా యదియు ని ♦ చ్చుట్టాలకుం గావునన్।
మోదంబందుట గల్గుఁ గౌరవులు నే ♦ ముం బొంది శ్రీ నొందినన్॥

టీ॥ ఆదుర్యోధనుఁడు అంతమాత్రయును చేయంజాలఁడో కాని = చేయునో చేయఁడో పెంపెడన్ = గౌరవము చెడునట్లుగా బ్రాఁతకోర్వరాదు = క్రూరకార్యమును జేయుటకు సహింపఁజాలను సిరి = రాజ్యము నాకేలందునే = నాకులభించునా? గ్రాసవాసోదైన్యంబులు వచ్చునా = కూటికిం గుడ్డకుం బేదనైయుండునట్లు కలుగునా? అదియున్ = ఆసుఖమో కష్టమో ఈచుట్టాలకుం గావునన్ = ఈబంధువులకును దటస్థించును గావున కౌరవులున్ ఏమున్ కూడి శ్రీన్ ఒందినన్ = పొందితిమా మోదంబందుట కల్గున్ = సంతోషించుట కలుగును

తా॥ ఆదుర్యోధనుఁడు నేను గోరినట్లుయిద్దాల్గేనియు నిచ్చునో యియ్యఁడో! గౌరవము నశించునట్లుగాఁ గ్రూరకార్యములఁజేయ నామనముత్సహింపక యున్నది రాజ్యము నాచేతికిం జిక్కునో యట్లుగాక యన్నవస్త్రములకే లేమిడికల్గించునో, మంచియో చెడుగో యాచుట్ట ములను గూడ బాధించును గావునఁ గౌరవులును మేమును గలిసి జీవించునట్లు ఘటిల్లినటసంతోషమున కాస్పదమగును

ఉ॥ అక్కట లాఁతులైనఁ బగ ♦ వైనను జంపఁగోరనేల యొం।
డొక్క తెఱంగు లేదె యది ♦ యొప్పదె బంధుసుహృజ్జనంబు లా।
దికు—న నున్నవారు గణు ♦ తింపక సంపదకై వధించి దూ।
టెక్కట దోషమందుటను ♦ నీమురవస్తల కోర్వవచ్చునె॥

టీ॥ అక్కట లాఁతులైనన్=ఇతరులేనియు పగవైనను=శత్రువులైనను చంపఁగోరనేల = చంపుటకుఁ దలంపవలయునా? ఒండొక్క తెఱంగు లేదె = వేఱెమార్గములేదా? అది = అట్టిమార్గము ఒప్పదె = తగదా బంధుసుహృజ్జనంబులు = బంధువులును మిత్రులును ఆదిక్కున మన్నకవారు గణుతింపఁగన్ = యోచింపఁగా సంపదకైవధించి = ద్రవ్యమునకై చుట్టములను జంపి దూటెక్కట = తిట్టువడుట దోషమందుట = పాపముంబొందుట అనుదురవస్థలకున్ = ఆనెడు నీకష్టములకు ఓర్వవచ్చునే = సహింపరాకయున్నది

తా॥ అయ్యయో! విరోధులనేని మఱియొకరినేని చంపఁగోరనేలా? ఇంతకంటె వేఱుమార్గము కలుగదా? అట్టియితరమార్గము యోగ్యముకాదా! మాబంధులును మిత్రులను గౌరవులతోఁ గలసి యున్నవారు, అట్టివారిని సంపదకై వధించి యిహమున నిందయుం బరమున బాపమునుబొందుటయనుకష్టముల కోర్వ నేను జాలుదునా?

వ॥ అనిపలికి పాండవాగ్రజుండు వెండియు

ఆ॥ క్షత్త్రధర్మ మింత ♦ కష్టమగునె పెఱ। ధర్మమాచరింపఁ ♦ దగదు నం[illegible]।
గాన శస్త్రజీవి ♦ కయి తగియున్నది। యైన వంశనాశ ♦ మనభిమతము॥

టీ॥ క్షత్రధర్మము = రాజధర్మము ఇంతకష్టమగునే పెరధర్మమున్ ఆచరింపన్ తగదు అటండ్రు కానన్ శస్త్రజీవికయు = ఆయుధమును జేత బట్టి జీవించుటయె తగియున్నది అయినన్ వంశనాశము = వంశమునునాశనముసేయుట అనభిమతము = ఇష్టముగాకయున్నది

తా॥ రాజధర్మము మిక్కిలి కఠినమైనది క్షత్రియుఁడు దానికంటె నితరధర్మము నాచరింపరాదు, అనిపెద్దలు సెప్పుదురు కావున నాయుధమును జేతఁబట్టియె బ్రదుకవలసియున్నది కాని వంశమును నశింపఁజేయ మనస్సు రాకయున్నది

వ॥ అదియునుం గాక.

ఆ॥ కలహమగుట లక్ష్మిఁ ♦ గావించుఁ బ్రాణహా। నియును జేయు నింత ♦ నిక్కవంబు।
పలువు రొకని కోడి ♦ పాఱుట బల్లిదు। లనద చేతఁజెడుట ♦ యును ఘటించు॥

టీ॥ ...హావముగుడుఙ్ = యుద్ధముజరుగునేని లక్ష్మీగావించుఙ్ = రాజ్యములభించును పాప్రిహానియు మపేయుఙ్ = చచ్చినను జత్తము ఇంతి నిక్కవంబు = సత్యము పలువురు = అనేకులు ... ఓడుట బల్లిదులు = బలవంతులు అనదచేతఙ్ — సామాన్యునిచేత ... ...యును ...ంచుఙ్ = కలిగించును

తా॥ యుద్ధమేజరుగనేన్ని రాజ్యములబించుటయెని ...ునను జచ్చుటయేని సంభవించును శ్రీకృష్ణా! ... సత్యము పెక్కండ్ర ...నిచే జచ్చుటయు సామాన్యులచేత బలవంతులు ...యుండవు

క॥ జ... నోం...ద వ ను ని। ...యు మొక్క... లేదు విను...

[...

జ...ను మ... ...కొంపె హృ...। దయ పుట ఖేదనము సేయు ♦ ద...ంబన ఘా॥

టీ॥ ... ఓటదము అనునిశ్చయము ఒక్కడు ...దు ... సమరము... = యు...మున పరాజయము = ఒడుట మరి... హృ...య పుట ...ము ...యుఙ్ — కుండెను బ్రద్దలు సేయును తథ్యంబు = సత్యము అనఘా!

తా॥ ఒపుణ్యపురుషుడా! (శ్రీకృష్ణా) యుద్ధమున జయింతుమని కాని యోడుదుమని కాని ... ...జాలముగదా! యుద్ధమున నోటమనుగద వచ్చుట... ...ంటె ... యమున ...గా బగిలించునదియై యుండును ఇది ...త్యము

క॥ ... సత్యము...కొను...। ...ని యుపాయము... ...

... ...ము...

॥ ... ...త్యము ... ... యుద్ధము కానియుపాయమునఙ్ ...

...లను ...ర్చి ...ఙ్ ... ...తింపాలి = ...యుగ... ...ండు ...ఙ్ అ... ...ఙ్ = ...మ్మున చెయిపెట్టుకొని నిద్రించుఙ్

తా॥ కావున యుద్ధముచేయకయే శత్రులను లోబఱుచుకొను ... హృదయ... ... ...నిశ్చయముగా ...మ్మునం...యిపెట్టుకొని నిద్దురపొవు...మా!

క॥ ప...రు కలిగెనేని ♦ పాము...న్న యిటిలో। ...న్న...యిట్లకా ... ...

యు...లు చిత్తి ♦ మొకమాటు... కావున। ... ... ♦ వైరవృత్తి॥

టీ॥ ...య = విరోధమే కలిగెనేనిఙ్ పామున్న యింటిలోఙ్ ఉన్నయట్లగాక = ఉండినట్లు కదా చిత్తము ఒకమాటు = ఒకసారేని ఎట్లు ఊరడిల్లియుండుఙ్ = నెమ్మదిగానుండును కావునఙ్! అధికదీర్ఘవైరవృత్తి = దీర్ఘకాలము వైరముతో వర్తించుట వలవదు = తగదు

తా॥ ఎవనితోనేని విరోధము సంభవించినచో నది మొదలు పాము ప్రవేశించియున్న యింటిలోనుండువానికి హృదయము మెట్లుభీతిల్లుచుండునో యట్లె మనకును హృదయమున వేదన కలిగియుండును. ఒకప్పుడును విశ్రాంతి గలుగదు కాబట్టి దీర్ఘకాలము విరోధమును గలిగి యుండుట తగదు

చ॥ పగ యడఁగించు టెంతయు శు ♦ భం బది లెస్స యడంగునే పగం ।
బగవగ కొన్న మార్కొనక ♦ పట్టికి యుండఁగవచ్చునే కడు ।
దెగ మొదలెత్తిపోవఁ బగ ♦ దీర్పక యుండినఁ గొర్వియై మనె ।
మిగిలిఁ దలంచినం బగకు ♦ మేలిమి చేమ మునుంగు కేశవా ॥

టీ। పగయడఁగించుట ఎంతయుఁ శుభంబు అది లెస్సయడంగునే పగఁ = పగచే [illegible] చక్కఁగ నశించునా? పగవఁ కొన్నఁ = ద్వేషము కలిగినచోట మార్కొనక = ఎ[illegible] జెంకి పట్టికి ఉండఁగవచ్చునే = ఊరకుండనిచ్చునా కడుఁ దెగ = మిక్కిలి సాహసముతో మొదలెత్తిపోవఁ = తుదముట్టునట్లు పగదీర్పకయుండినఁ కొర్వియై మెండుఁ = [illegible] ముచెందును ఏమిగతిఁ = ఏవిధము తలంచినఁ పగకుఁ మేలిమి = మంచితనము లేదు ధువంబు = సత్యము కేశవా?

తా॥ ఒకశత్రువుని పగను జంపుటయనునది యుత్తమమగు కార్యము ఒకఁడు పగ కొన్నచో [illegible] మనుగు ఎదురుకొనక ఎగనువదించితిమేని వాఁడు ధరించిన ఎగపిడచునా? పగయే కలిగినచో [illegible] కాని సాధింపకకాని యుండిన [illegible] సాధ్యము ఎగతుం గారెభూమితులవారు [illegible] [illegible] హృదయమునం బాహిరద్వము ప్రవేశించి దేహతాపము [illegible] [illegible] చించినను బగవలన మంచికలుగదు సుమా?

ఉ॥ కావున శాంతిఁ బొందుటయ ♦ కర్జము దానది యొట్లులన్నఁ [illegible] ।
[illegible] బోరితము ♦ గామియుఁ గోరెడ చెల్లనొల్లఁక [illegible] ।
కోవృతయియుం గిడుకుయుము ♦ పుట్టటయుఁ బెలిగాఁ కొంటున్ ।
విధినైన జడ్డఁబడు ♦ టెంతయు నొప్పుఁజుమీ జనార్దనా ।

టీ॥ కావనఁ శాంతిఁ పొందుటయ కర్జము = కార్యము [illegible] [illegible] శ్రీ - సంపద కావలెనంచుఁ పోరితము = క[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పోవటయుఁ కలత యము [illegible] [illegible] యుండునట్లు ఒండుపైఁ [illegible] [illegible] [illegible] విధినైనఁ [illegible] [illegible] [illegible] జడ్డఁబడుట ఎంతయుఁ ఒప్పుఁ చుమీ జనార్దనా?

తా॥ కావన నెమ్మదిఁగొనియుండుట తగియున్నది అది [illegible] [illegible] [illegible] [illegible] మనసేయక యుండుటయే వాంఛనీయము ఏలయన యుద్ధము [illegible] [illegible] [illegible] [illegible] చును వంశమును మట్టుమట్టును, అట్టి నష్టము సంభవింపకయె ఉండవలెనుపా [illegible] [illegible] యుం గార్య మనుకూలించుటనావశ్యము జనార్దనా?

చ॥ మనమునఁ బక్షపాతగతి ♦ మానెడు మానుము ధర్మనీతి ప ।
ర్తనముఁ రెండుదిక్కుల హి ♦ తంబును బెంపును గల్గునట్టి [illegible] ।
ప్పున విదురాది సజ్జనుల ♦ బుద్ధికి నా నుచితంబు తోఁడి నె ।
ల్పునఁ బరుసందవంబునను ♦ భూపతులెల్ల నెఱుంగి నాఁవిఁ ॥

టీ॥ మనమునన్ పక్షపాతగలిగిన్ = ఒకప్రక్కగా నొరిగియుండుపద్ధతి నూదెపన్ = మావిషయమున నీమము ధర్మనీతివర్తనములు = ధర్మముయొక్కయు రాజనీతియొక్కయు పద్ధతులు రెండువిక్కులన్ హితంబును పెంపును కల్గునట్టిచొప్పునన్ విదురాదిసజ్జనుల కిష్టకన్ గాన్ = ఇష్టమగునట్లు ఉచితంబుతోడి మెప్పునన్ = యోగ్యమగు నేర్పుతోడను పరుసందనంబునను = కాఠిన్యముతోడను భూపతులెల్లన్ = రాజులందఱును వినంగన్ తెలుపుమీ = మాటలాడుమా!

తా॥ మనంబున మాప్రక్కన వాత్సల్యముగలవాఁడవై వర్తించుటమానుము ధర్మముయొక్కయు రాజనీతియొక్కయుఁ బద్ధతియందు రెండుదిక్కులవారికి ననుకూలముగను వృద్ధిగను నుండు నట్లుకీర్తిగా విదురుఁడు మొదలగు సత్పురుషులయొక్కమనంబులకు సమ్మతమగునట్లు తగు నాటి నేర్పుతోడను గాంభీర్యముతోడను రాజులందఱు వినుచుండఁగా మాటలాడుము

క॥ తగ వనఘ విన బెడిదంబు లెక్కొనయేని సైఁచి యొ।
దుగని నిలుపుమ ప్రభుత్వము ప్రభుత్వమును గల పెద్దవారి మా।
ట గొనని యానుయోధను కడన్ నిలువక మనమెల్ల గౌరవం।
బుగ సత్పురుషులెల్ల దన్ పూజనిచ్చిన మెచ్చరే జనుల్॥

టీ॥ తగవునన్ = నీతిమార్గమునచే పోక = వినక రాజు బెడిదంబులు = కఠినపు మాటలు పల్కినయేని సైఁచుము ఒప్పుగన్ నిలుపుమీ బలుత్వమున్ ప్రభుత్వమునున్ కలపెద్ద వారిమాటన్ గొనమిన్ = విను దుర్యోధనుకడన్ నిలుపక మానమున్ గౌరవం బునన్ సత్పురుషులెల్లన్ పూజనొసంగిన జనుల్ మెచ్చరే = కొనియాడరా

తా॥ రాజు నీమాటలను సమ్మతింపక దుర్యోధనుఁడు కఠినముగ మాటలాడినను ద్వంద్వపు తగవు పెద్దలమాటను ప్రభుత్వమునుగల వయోవృద్ధుల మాటలను వినకపోవుట దుర్యోధనుని ప్రవర్తింపనిమ్ము మనమే గౌరవముగ ధృతరాష్ట్రునిమాటలను దలంపును సాగనిచ్చితిమే ని మునుపటివలె మనసెడలకు మిగులి సంతసించకుందురా!

క॥ పుత్రవశుఁడై వినయము సేకొనక యే చొప్పుంబునన్ దగం జెప్ప క
ధృతరాష్ట్రుఁ డవినీతి జేసినను సంధింపంగ రాదంచు వే।
గ తెగంబాటుకు తెపుసేయునెడ లోకంబెల్ల మెచ్చం బ్రకా।
శిత ధర్మస్థితి నొందం మామనము నిశ్చింతంబుగాఁ జేయుమీ॥

టీ॥ పుత్రవశుఁడై = కొడుకుపక్షమునవలంబించి. వినయంబుచేకొనక ఏచొప్పున్ తగన్ పల్కక ఆధృతరాష్ట్రుండు అవినీతి = అసాధుత్వము చేసినన్ సంధింపంగరాదంచు = సంధకూడ నేరదని వేగన్ తెగంబాటుకు = సాహసింపుము తెంపుసేయునెడన్ = సాహసిం చువిషయమున లోకంబెల్లమెచ్చన్ ప్రకాశితధర్మస్థితినొంది = వెల్లడియగు ధర్మమార్గమును మామనము నిశ్చింతంబుగాన్ = చింతలేనిదియగునట్లు చెయుమీ.

తా॥ ధృతరాష్ట్రుండు కొడుకుపక్షము నాశ్రయించి సన్మార్గమున కెంతయు రాక గౌరవ ముంజూపనేని నీవు సంధకా నేరదను భీతిచే సాహసకృత్యముం జేయకుము సాహసముసేయవల

యొుట యోఽకళంకమయ్యే నేని లోకము మెచ్చునట్లుగా ధర్మపద్ధతికి మిగుల మానసంబుల్లం జింతి గలుగక యుండునట్లు చేయుమా

ఆ॥ ఇన్నిసంకటంబు ♦ లిట్లుగా నెంచియు । నొగులుచిత్తవృత్తి ♦ నొవ్వదెర్చు ।
వెజ్జ వీవకాదె ♦ వేయేల యొగిదె । లించు నిదియ ♦ నాకు ప్రియము ।

టీ॥ ఇన్నిసంకటంబులంక్ = ఈ దరుగా ఎంచియుక్ = మిక్కిలి నొగలు = దుఃఖించెడు చిత్తవృత్తి = మనోవ్యాపారము నొవ్వక్ = గ్రమను తీర్చు = నివర్తిచేయు వెజ్జక = వైద్యుడవు ఈవకాదె = కదా వేయేల = వేయిమాటలేం టికి ఎదిగా — వీన్నాడు సదపక్ అలంచితి = ఆలోచించితిని అదియ = అమ్నాయే నాకక్ ప్రియము = ఇష్టము

తా॥ దుర్యోధనుని వలన సర్వమూ కలుగా దుఃఖించెడు నా మనోవేదనను నివర్తిచేయు వైద్యుడవు నీవేగాక మఱియెవరు మెప్పించియుండవు వేలంపము నివేదిమ్మనుచుం చినాడనో యదియే నాయభిమ్మతము

వ॥ అని చెప్పి తిరుగుచుకొని వెండియు నిట్లనియె

క॥ నీవు సుయోధనువాలికిఁ । బోవఁగ వలదనియు గొప్ప ♦ బుద్ధిప్రదమెయ్యెక్ ।
గోవింద యుతండును మంత్రులు । దాగమును జప్పినదు ♦ కార్యవచనముల్ ।

టీ॥ నీవు సుయోధనుపాలికిక్ = దుర్యోధనునియొద్దకు పోవఁగక్ వలదనియుక్ = ఆ క్రూరలేదనియును బుద్ధి=తెలివు పొడమెనక్=కలుగుచున్నది అతఁడు మంత్రులు దాపటము క్ = పొగరుచేత కార్యవచనముల్ = పనికొచ్చెనమాటలు వక్కలవినరు = నరిగాఁ జెవిని బెట్టరు గోవింద

తా॥ గోవిందా! నీవు దుర్యోధనునియొద్దకుఁ బోవుటయుం దగదని నాకుందోఁచుచున్నది ఏలయన వాఁడును వానిమంత్రులును బొగరుగలవారు గాన ఎట్టి మనమాడుమాటలు నారిచెవిని బెట్టరు

తే॥ కుటిలమతులు నిర్గరుణులు ♦ ... ... ♦ మయ్య నాపు
నీవు సంకటపడియెడు ♦ ... ... ♦ పోవుటులు దగదు ।

టీ॥ కుటిలమతులు = వంకరబుద్ధిగలవారు అకరుణులు = అడఁకువలేనివారు కూర్రకర్ములు = ఘాతుకులు అట్టిని కుటిలకప్పక్ నిండుక్ వంపంగాంక్ = పంపుటకిష్టపడను నీవు సంకటపడియెడు = నీవుకష్టపడునట్టి దె వదవయైనక్ = దేవాధికారాయము కలిగినను నేను ఒల్లక్ = ఇష్టపడను ఒంటక్ = ఒక్కఁడవె అంపుటు = అచటికిఁబోవుట ఉ మనస = మానుము

తా॥ అదుర్యోధనాదులు వంకరబుద్ధిగలవారు దయలేనివారు ద్రోహముచేయువారు ఆ వేళుకు తట్టిదొ యెఱుఁగరు అట్టియెడ్డు నీవు ఒంటరిగా నా కార్యమునకై నన్నుఁ బనుపవలెనని నిన్నుఁగష్టపెట్టుటచేత నాకు రాబోవు నుంబాధికారమైనను నాకక్కఱలేదు ఒంటరిగా నీవుపోవలదు పోవుటమానుము

చ॥ అనవుడుఁ గృష్ణుఁ డిట్లనియె ♦ నాధృతరాష్ట్రునకు న్సత్కృవాఁడ తా
తేజయుఁడ వేమి నీపలుకు ♦ తధ్యము నీతిఁ బెనెక్కితి ।
[illegible] దక్కుసు వి ♦ [illegible] వలతే విను మేను [illegible] ము ।
[illegible] ♦ కే [illegible] పూర్వో [illegible] ॥

టీ॥ అనవుడక్ = అనిధృతరాష్ట్రుఁ డిట్లనియె — కృష్ణుడు ఇట్లనియెన్ తత్త్వనయము — వాని [illegible] దుర్యోధనుఁడు మాత్రమె కాదు ధృతరాష్ట్రుఁడున్ [illegible] — [illegible] తధ్యము — సత్యము నీతిలఁ(బు) = నీయభిప్రాయము [illegible] పనునక్ [illegible] — [illegible] = విడువను విన్‌ఎలతేని = వినఁదల చితివే [illegible] = [illegible] — [illegible] = ఒక్కఁడైనను [illegible] — [illegible] = సత్యము

[illegible] ధృతరాష్ట్రుఁడు [illegible] కృష్ణుఁ [illegible] ధృతరాజా! నీవు దుర్యోధను [illegible] నిపవంతి [illegible] నీయభిప్రాయము [illegible] ము [illegible] సత్యము [illegible]

[illegible]

ఆ॥ మేలుగాక [illegible] ♦ [illegible] ♦ [illegible]
యుండు [illegible] ♦ [illegible] ♦ [illegible]

టీ॥ మేలుగాక = మంచిదేమగును నీకు [illegible] పోలినట్టియునక్ = తగియుండెనా [illegible]ండుక్ = అచటికి అరిగి = పోయి ఏము వారుక్ అర్థిక్ = శ్రద్ధతో, పొందియుండునట్లు [illegible] = ఒద్దికపడియుండునట్లు ఒడఁబోలు = సమాధానము కావింపుము, ఎల్లభంగిక్ = అన్నివిధముల చేతను, మాకుక్, ఇది = ఇదే చెన్న = బాగు,

తా॥ మంచిది నీబుద్ధికిందగియుండెనా నీవచటికింజని వారును మేమును శ్రద్ధతో విని యుండునట్లుగా సమాధానముంజేయుము ఈపద్ధతియె సర్వవిధముల గాకున మేలు

క॥ మమ్మెఱుఁగు దెదిరి నెఱుఁగుద । నెమ్మి యెఱుఁగు దర్థసిద్ధి ♦ నెఱియెఱుఁగుదువా ।
క్యమ్ములపద్ధతి నెఱుఁగుదు । వా వెవ్వాఁడ నేను నీకు ♦ బుద్ధులు సెప్పన్ ॥

టీ॥ మమ్మున్ ఎఱుగుదువు ఎదిరిన్ = కౌరవులను ఎఱుఁగుదువు నెమ్మిన్ = స్నేహమును ఎఱుఁగుదువు అర్థసిద్ధి = కార్యమునుసాధించుటయొక్క నెఱిన్ = క్రమమును ఎఱుఁగుదువు వాక్యమ్ములపద్ధతిన్ = మాటలాడురీతియును ఎఱుఁగుదువు నీకున్ బుద్ధులు సెప్పన్ = ఉపాయములు నేర్పుటకు నేను ఎవ్వండన్ ఎంతమాత్రపువాఁడను పొమ్ము = పోయిరమ్ము

తా॥ మమ్మును కౌరవులను స్నేహముయొక్క స్వరూపమును కార్యమునుసాధించు విధానమును మాటలాడవలయు తెఱంగును నివెఱుఁగుదువు, సర్వజ్ఞుఁడవగునీకు మాటలు నేర్పుటకు నేనెంతటివాఁడను నీకుందగుననితోఁచిన నీవేపోయిరమ్ము

కృష్ణుఁడు ధర్మరాజుతోఁ గౌరవులదుర్నయంబు సెప్పుట

సీ॥ అనిన ముకుందుఁ ♦ డిట్లనియె సంజయునిమాటలను నీ వన్నప ♦ ల్కులును వింటి ।
నిమది ధర్మైక ♦ నిష్ఠమై యున్నది వైరంబు విడువరు ♦ వారు ద్రోణ ।
భీష్ములు గలరని ♦ బిరుదులై యున్నవా రేల యిత్తురు నీకుఁ ♦ బాలు సెప్పుము ॥

తే॥ ధార్తరాష్ట్రులు నడికిన ♦ ధర్మమునకు । నలుక రెన్నఁడు విడువు దై ♦ న్యంబు
[బొడువు ।
కయ్య మరివర్గజయమునఁ ♦ గలుగు నిహప । రములుఁ జిరకీర్తియును గాంచు ♦
[రాజతనయ ॥

టీ॥ అనినన్ ముకుందుడు = కృష్ణుడు ఇటనియెన్ సంజయునిమాటలును నీవన్న పల్కులున్ వింటిన్ నీమది = నీమనస్సు ధర్మైకనిష్ఠము = ధర్మమునందే నిలచొంది అయి యున్నది వారు = కౌరవులు వైరంబున్ విడువరు ద్రోణభీష్ములు కలరని = తమకుంగలరని బిరుదులై = శూరులై యున్నవారు రాజన్యులకున్ = క్షత్రియజాతివారికి అడిగికుడువన్ = యాచించి తినుట అగునే = తగునా? అక్లేశవృత్తిన్ = కష్టములేని వర్తనతో రాజ్యముచవిన్ రాజ్యము నందలి రుచిని కన్నవారు నీకున్ పాలు = భాగమును ఏలయిత్తురు చెప్పుము = చెప్పుము ధార్తరాష్ట్రులు = ధృతరాష్ట్రునిపుత్రులు నడికిన్ = లోకనిందకును అధర్మమునకున్ = అన్యాయమునకును ఎన్నఁడున్ = ఎప్పుడైనను అళుకుదురె = భయపడుదురా? దైన్యంబున్ = పేదమనస్సును విడువుము కయ్యమున్ బొడువుము = యుద్ధముంజేయుము అరివర్గజయమునన్ = శత్రువులగెలుచుటచే ఇహ = ఈలోకమున భోగములును పర = పుణ్యలోకసౌఖ్యమును చిరకీర్తియున్ = దీర్ఘకాలముండు యశస్సును కలుగున్

తా॥ ఉత్తమ క్షత్రియుఁడగు పాండుని పుత్రుఁడ! సంజయునిమాటలు నీమాటలును వింటిని నీమనసుధర్మమునందె నిలచియున్నది కౌరవులబుద్ధిద్వేషమునందె యున్నది ద్రోణభీష్ములు

యుచేతనుండుటచే వారు పూరులనుమకొనుచున్నారు ఉత్తమక్షత్రియులరగు మీరు యాచితే వెసి బ్రదుకుటకు సమ్మతింతురా? కౌరవులు కష్టమేమియులేక తమకులభించిన రాజ్యమును గమ్మనగా ననుభవించుచున్నారు వారు నీభాగమేలయిత్తురు? ధృతరాష్ట్రుని పుత్రులు లోకనిందకుఁగాని యన్యాయముచేయుటకుఁగాని యెన్నఁడు జంకరు నీవుపేదమనస్సుచేయక యుద్ధమునకుం బూనుము క్షత్రియునకు నిహపరలోకములయందలి సౌఖ్యములు శాశ్వతమగు కీర్తియు శత్రుస్వమును జయించుటచేతనే కలుగును మఱియేవిధమునను గలుగదు సుమా!

మ॥ గురుభీష్మాదులు సూచుచుండ సభ మీ ♦ కుం గీడు నాఁడట్లు ము।
ష్కరులై చేసిరి యంత సేసియును బ ♦ శ్చాత్తాపముం బొందనో।
పర వారెన్నఁడు నట్టిచోటఁ గృపయు ♦ న్బంధుత్వముం దక్కు మె।
వ్వరుఁ గోపింపరె యాదురాత్మకుల గ ♦ ర్వక్రౌర్యముల్ సూచినన్॥

టీ॥ సభన్ = సభయందు గురుభీష్మాదులు = ద్రోణభీష్ములు మొదలగువారు చూచుచుండన్ నాఁడు మీకున్ కీడు = అపకారమును ముష్కరులై = కుత్సితులై చేసిరి అంత చేసియును పశ్చాత్తాపమున్ = తప్పుచేసితిమని చింతించుట వారు ఎన్నఁడున్ పొందనోపరు = పొందుటయులేదు అట్టిచోటన్ = అట్టివారియెడ కృపయున్ = దయయును బంధుత్వమున్ = చుట్టములని తలంచుటయు, తక్కుము = మానుము ఆదురాత్మకుల = ఆదుష్టహృదయులగు వారి గర్వక్రౌర్యముల్ = పొగరును క్రూరతయును చూచినన్ ఎవ్వరున్ = ఎవరైనను కోపింపరె = ఆగ్రహింపరా?

తా। జూదమునాఁడు సభయందుండిన ద్రోణభీష్ములు చూచుచుండఁగనే యక్రమముగ నం దగి యింత యవమానపఱచియుఁ దప్పుచేసితిమనుచింత నెన్నఁడుం జెందరు అట్టిద్రోహుల విషయమున యయిన స్నేహము విడచివేయుము వారిపొగరును ఘాతుకవృత్తియుం జూచిన యెవ్వైనను వారిపైఁ గోపింపకుందురా?

వ॥ కపటపునెత్తంబు నెపంబుగా మిమ్ము వెడలఁద్రోచు నప్పుడు దుర్యోధన దుశ్శాసన శకుని సూతనందనులు పుయిలోట దక్కి కలకల నవ్వుచుం బలికిన పలుకులు ఉగ్గడింపవచ్చునే వాని విని సమస్తజనంబులు ధృతరాష్ట్రు నిందించుచు మీరు బలవంతులరయి యుండియు సత్యంబు పాటించి యూరక పోక సూచి యచ్చెరువాటుతో నుమ్మలించుచుండిరి యిట్టిపాట్లం బొరయుచువారు దైవోపహతులై మున్న చెడియుండుదురు గావున వారలం జెఱుపనుం జులుకన క్రూరాత్ములగు కౌరవు లెల్లవారికి వధ్యులు గాఁదగుదురు నీకే యవధ్యులైరి పాపాత్మకులగు హింసకులం బాముల నెట్లట్ల నిర్విచారంబుగా వధియించుట కర్తవ్యంబు

టీ॥ కపటపు = మోసమైన నెత్తంబునెపంబుగాన్ = జూదమునిమిత్తముగా మిమ్మున్ వెడలనడచునప్పుడు = దేశమునుండి బైటదోలినపుడు దుర్యోధన దుశ్శాసన శకుని సూతనందన = కర్ణుఁడు పుయిలోటదక్కు = విచారముమాని, కలకలనవ్వుచున్ పలికినపలుకులు ఉగ్గ

డింపవచ్చునె = నోటనాడఁదగినవియా వానిన్ = ఆమాటలన్ని విని సమస్తజనంబులు ధృతరాష్ట్రున్ నిందించుచున్ మీరు బలవంతులరయి = ఎలమిగలవారయి ఉండియున్ సత్యంబున్ = సత్యవ్రతమును పాటించి = గమనించి ఊరకపోక = శాంతితోనడవికిం బోవుటను చూచి అచ్చెరుపాటుతోన్ = ఆశ్చర్యపడుటతో ఉమ్మలించుచుండిరి = దుఃఖించుచుండిరి ఇట్టిపాట్లం బోయెడువారు = ఈవిధమగు దుష్టవర్తనగలవారు దైవోపహతులై = దైవముచేఁ జెఱుపఁబడిన వారై మున్న = మనము చెఱచుటకుముందె చెడియుండుదురు కావునన్ వారలన్ చెఱుపనున్ చుఁకన = కష్టముకాదు కూరాత్ములగు = ద్రోహబుద్ధిగలవారగు కౌరవులు ఎల్ల వారికిన్ = లోకములోని యందఱకును వధ్యులు = చంపఁబడఁదగినవారు కాఁదగుదురు = కాఁదగినవారు నీకున్ = నికుమాత్రము ఏల = ఎందుకు అవధ్యులైరి = చంపఁబడఁదగని వారుగావయిరి పాపాత్మకులగు = పాపహృదయముంగల హింసకులన్ = ద్రోహులను పాములనెల్లు = పాములనేవిధముగాఁ జంపుదురో అట్లు = అదేవిధముగ నిర్విచారంబుగాన్ = ఆలోచింపక వధియించుట = చంపుట కర్తవ్యము = చేయఁదగుపని

తా॥ మోసముగ జూదమాడి మిమ్ముజయించి దేశమునుండి వెళ్లఁగొట్టునపుడు దుర్యోధన దుశ్శాసనశకునికర్ణులు విచారమూడిగి కలకలనవ్వుచుంబలికినమాటలు నోటనాడఁదగినవికావు ఆ మాటలు వినినవారిందఱు ధృతరాష్ట్రునిందిట్టుచును మీరు ఎలముంగలవారయి యుండియు ధర్మముం దప్పరాదని శాంతివిత్తులరయి కోపమేమాత్రముచూపక యడవికింబోవుటంజూచి యాశ్చర్యపడుచు దుఃఖించుచుండిరి ఇట్టియక్రమప్రవర్తకులు మనము చెఱుపఁదలంచుటకుఁబూర్వమె దైవము చేతనే చెఱుపంబడియుందురు కాఁబట్టి యిట్టివారిం జెఱచుట చు ... పనియే యగును ద్రోహచింత గలవారగు కౌరవులు లోకమునవెవరిచేతనైనను జంపంబడ ... లోకములో నందఱకును జంపఁబడఁదగినవారగు కౌరవులు నికుమాత్రము పూజార్హులైరా ... ద్రోహులను విషజంతువులగు పాములంజంపునట్లుగా ముఁగువెనుకలు యోచింపక చంపుట చేయందగుపని

క॥ మీతండ్రికి ... | జతగా ... |
తాతల ... | ... బుగ నీయిచ్చయ ... |

టీ॥ మి ... = ధృతరాష్ట్రున కు భీష్మునకున్ ... = మనస్సున సంతోషము ... = కల్గునట్లు భక్తి = శుశ్రూష చేయన=చేయుటయె లగున్ నితాతల కడకున్ = బాహ్లిక భూరిశ్రవదుల దగ్గరకు ఏన్ = నేను చని=పోయి విఖ్యాతంబుగన్ = వెల్లడిగా నీదువినయమున్ = నీయడఁకువను అభివర్ణింతున్ = పొగడుదును

తా॥ మీపెదతండ్రియగు ధృతరాష్ట్రునకును భీష్మునకును వినయముతో మొక్కుఁదగును నీతాతలగు బాహ్లికాదులదగ్గరకు నేను బోయి నీయడఁకువంగూర్చి మిక్కిలిగా వర్ణించెదను

క॥ చెలులును జుట్టలు దేశం | బుల రాజులు వినఁగ నిను పుణ్యచరిత్రం |
బులు నిప్ప ధర్మమార్గము | దలఁచుటయుం దెలియఁబలికెదం గురుసభలోన్॥

టీ॥ చెలులున్ = మిత్రులును చుట్టలు = బంధువులును దేశంబులరాజులును వినఁగన్ = వినునట్లు నీదుపుణ్యచరిత్రం ... = నీపవిత్రమగు వర్తనలు నీవు ధర్మమార్గమున్ = న్యాయపద్ధతిని తలఁచుటయున్ = ... కురుసభలోన్ = కౌరవసభయందు తెలియఁబలికెదన్ = అం ...

తా॥ కౌరవుల కొలువుకూటమునందుండు నట్టిమిత్రులును బంధువులును దేశదేశములనుండి వచ్చియుండు రాజులందఱును వినునట్లుగా నీసచ్చరిత్రమును నీవు ధర్మమార్గముననుండి తొలఁకుండుటయు నందఱకుం దెలియఁ బలికెదను రాజా!

వ॥ దానికి దుర్యోధనుం డియ్యకొనక తెఱంగుమాలిన మాటలాడుటయుఁ దండ్రి యతని వారింప నేరమికిఁదోడు నుపేక్షించుటయుం జూచి మీలోల్లించిన పాట్లనుదలంచి యెల్లవారును వారిని గర్హింతు రింతియకాక మనకు నొండేమి వలయు నాయోపినంతయుఁ బెక్కుభంగుల సంధియ కావింపంజూచెద నవ్విధంబు సిద్ధించిన మేలుగాదె యట్లుగాకతక్కిన నచ్చోటి యుత్సాహంబు చందంబును నందుఁ జేయంగలవారి వర్తనంబులుఁ గొలందులు నెఱింగి మీకు విజయంబగు విధంబునం జనుదెంచెద

టీ॥ దానికిన్ = ఆమాటలకు దుర్యోధనుండు ఇయ్యకొనక = సమ్మతింపక తెఱంగుమాలిన = క్రమముదప్పిన మాటలాడుటయున్ తండ్రి = ధృతరాష్ట్రుఁడు అతనిన్ వారింప నేరమికిన్ = అడ్డగింపలేకపోవుటకు తోడు = సహాయముగా ఉపేక్షించుటయున్ = ఎటిగి యెఱుఁగనట్లుండుటయును చూచి మీలోల్లించిన పాట్లును = మీరుపడిన మునుపటి కష్టములను తలంచి ఎల్లవారును వారిని గర్హింతురు అంతియకాక = అంతమాత్రముగాక మనకున్ ఒండు = మఱియొకట ఏమి వలయును = కావలయును నాయోపినంతయున్ = నాచేతనైన మట్టుగను పెక్కుభంగులన్ = అనేకవిధములచే సంధియ = సంధియె కావింపన్ = చేయుటకు చూచెదన్ = యత్నించెదను అవ్విధంబు = ఆబుద్ధి సిద్ధించెనేన్ = అనుకూలించినయెడల మేలుగాదె = అనుకూలమె కదా అట్లుగాక తక్కినన్ = అట్లుకాకపోయిన అచ్చోటి యుత్సాహంబు = వారిపూనిక యె [illegible] చందంబున్ = రీతిని అందున్ = అచట చేయంగలవారి = శక్తులయిన వారియొక్క వర్తనంబులున్ = నడతలును కొలందులున్ = వారివారి సామర్థ్యములును ఎఱింగి మీకున్ విజయంబు = గెలుపు అగుపించునట్లు చనుదెంచెదన్ = వచ్చెద

తా॥ నేనాద మాటలకు దుర్యోధనుండు సమ్మతింపక న్యాయముతప్పిన మాటలాడుచుండును వానితండ్రి వానిని నిరోధింపక పావులయొకాక విరియు [illegible] నియుండుటయుంగని మీరుమునుపు గడఁపడిన కష్టములను దలంచి యందఱును వారినే నిందంతురు అంతమాత్రముగాం మనకు నేమికావలయును నాచేతనైనంతవట్టు సర్వవిధములచేతను సంధికావించుటకే యత్నించెదను అట్లుసంధియైనన్ మేలు కానియెడల నచ్చటివారు చేయుయత్నములతీరును వారిలో శక్తివంతులగు వారి బలముల పరిమాణములును దెలిసికొని నీవుగెలుపుగలుగు విధమున రాఁగలవాఁడను

తే॥ అసుయోధను ముక్కున నావిగలుగఁ। బుడమినీఁడు గావునఁ బోరుకలుగు।
నేను గయ్యపుశకునంబు లెన్నియేని। కంటినీవ నుత్సాహివి గాఁగవలదు॥

టీ॥ అసుయోధను ముక్కునన్ = ఆదుర్యోధనుని ముక్కునందు ఆవి = ఊపిరి కలుగన్ = ఉండఁగా, నీకున్ పుడమిన్ = రాజ్యమును ఈఁడు = ఇయ్యఁడు కావునన్ పోర = యుద్ధమె కలుగున్ నేను కయ్యపుశకునంబులు = యుద్ధముగలుగు లక్షణములు,

ఎన్నిగేని = అనేకములను కంటిఁ = చూచితిని నీవు ' అనుత్సాహివి = యత్నములేని వాఁడవు కాఁగఁ దగదు

తా॥ దుర్యోధనునిముక్కున నూపిరియుండఁగా వాఁడు నీకు భూమి నేమాత్రమునియ్యఁడు కాఁబట్టి యుద్ధమె కావలసివచ్చును యుద్ధముకలుగుటకుం దగిన శకునములు పెక్కులుగఁ గంటిని నీవు యుద్ధపు యత్నమునందె యుండుము మానవలదు

వ॥ చతురంగబలంబుల నాయితంబు గావించుచు దొరలం బురికొల్పుకొనుచు నాలస్యంబు లేక సమరంబునకు సన్నాహంబు సేయుచుండు మనియు ననిపలికిన విని వృకోదరుండు దామోదరున కిట్లనియె

టీ॥ చతురంగి = నాలుగంగములుగలట్టి బలంబులఁ = సేనలను ఆయితంబు = సిద్ధమైనదిగా కావించుచుఁ దొరలఁ = గొప్పవారగు యుద్ధవీరులను పురికొల్పుకొనుచుఁ ఆలస్యంబు లేక సమరంబునకుఁ = యుద్ధమునకు సన్నాహంబు సేయుమఁ = పూనించుచు ఉండవలయుఁ అనిపలికినఁ విని వృకోదరుండు = భీమసేనుఁడు దామోదరునకుఁ = కృష్ణునితో ఇట్లనియెఁ

తా॥ రథములు యేనుఁగులు గుఱ్ఱములు కాల్బలములు నను నాల్గువిధముల సేనలను సిద్ధపఱచికొనుచు సమర్థులగుశూరుల కుత్సాహము గల్పించుచు జాగుచేయక యుద్ధమునకు యత్నముసేయుచుండు మని కృష్ణుండు పలుక విని భీమసేనుండు శ్రీకృష్ణున కిట్లనియె.

క॥ సమరంబు గలుగు ననుచును । మము వెఱపింపంగ వలదు ♦ మాధవ నీవా ।
కుమతియగు ధార్తరాష్ట్రుఁడు । శమించుకార్యంబు ♦ నడపు సౌజన్యమునన్ ॥

టీ॥ మాధవ = లక్ష్మీపతి! సమరంబు = యుద్ధము కలుగుననుచుఁ మముఁ వెఱపింపంగ వలదు = భయపెట్టనక్కరలేదు సౌజన్య = సజ్జనభావమునకు నిధీ = స్థానమైనవాఁడా! కుమతియగు = దుష్టబుద్ధియగు ధార్తరాష్ట్రుఁడు = ధృతరాష్ట్రపుత్రుఁడు శమించుకార్యంబుఁ = వ్యవహారము నడపుము = చేయుము

తా॥ ఉత్తమమగు బుద్ధికలవాఁడా! లక్ష్మీపతి! యుద్ధము రాఁబోవుచున్నదని మమ్ము భయపెట్టకుము దుష్టబుద్ధియగు దుర్యోధనుఁడు మార్గమునకు వచ్చునట్లుపని జేయుము

వ॥ అని వెండియు

శా॥ పాపాత్ముండు మదాంధుఁ డాతులువ నీ ♦ పంపెట్లును జేయఁగా ।
నోపం డద్దముసెప్ప రెవ్వరును మా ♦ నోద్రేకమున్ గర్వమున్ ।
గోపంబుం దనుఁ ద్రిప్ప నార్తజనులం ♦ గుందించుటం బోయిన ।
ట్లై పోనిత్తురు గాన నిన్నతఁడు జా ♦ లిం బెట్టెడుం జూడుమీ ॥

టీ॥ పాపాత్ముండు = పాపస్వభావము గలవాఁడు మదాంధుఁడు = మదముచే నేత్రములుచెడినవాఁడు ఆతులువ = ఆదుర్జనుఁడు నీపంపుఁ = నీయాజ్ఞను ఎట్లును = ఏవిధముచేతను చెయఁగానోపండు = చేయంబోఁడు ఎవ్వరుఁ = ఒకరైనను చెప్పరు = చెప్పంజాలరు.

మానోద్రేకమున్ = తాను గొప్పవాఁడను పెంపును గర్వమున్ = పొగరును కోపంబున్ = ఆగ్రహమును తనున్ = తన్ను త్రిప్పన్ = ఆడించుచుండఁగా ఆప్తజనులన్ = కావలసిన వారినిగూడ కుందించుటన్ = దుఃఖపెట్టుటచేత పోయినట్లెపోనిత్తురు = వాఁడు పోయిన మార్గమునవె పోనిత్తురు కానన్ = అట్లగుటచే నిన్నున్ అతఁడు జాలింబెట్టెడున్ = దుఃఖమున నిల్పును, చూడుమీ = తెలిసికొనుము

తా॥ పాపపుహృదయముగలవాఁడును పొగరుచే నేత్రములు చెడియున్నవాఁడును దుష్టుండును నగు సుయోధనుండు నీమాటను సాఁగనియ్యఁడు వానినెదిరించి మాటలాడువారెవ్వరును గలుగరు తానుగొప్పవాఁడనను త్రుళ్లుపాటును బొగరును దేహమునుమఱచునంతటి క్రోధమును వానినాడించుటచేతఁ దనకుంగావలసినవారినింగూడఁ బీడించుచుండును కావున నెవ్వరునడ్డము సెప్పక వాఁడుపోయినత్రోవయందే వానింబోనిత్తురు ఈకారణముచేతనె యీపాపియాగ్రహమున నిన్ను వాఁడు చిక్కులుపెట్టి మనస్సునకు దుఃఖముంగలిగించును

ఉ॥ చొచ్చినచోన చొచ్చి తెగఁ ♦ జూచెద నంచుఁ గడంగు చుండు న।
న్నొచ్చఁడు బాహుగర్వమున ♦ నీచు సుయోధనుఁ డట్టివాని తోఁ।
బొచ్చెము లేక కూడ మనఁ ♦ బోవక పోవఁగ రాదు నాకు వి।
వ్వచ్చుఁడు రాచవారుఁ గురు ♦ వంశము చేయున కోప కుండుటన్ ॥

టీ। చొచ్చినచోటన్ = నేనునిలచినచోట చొచ్చి = తానును ప్రవేశించి నన్ = నన్ను తెగఁజూచెదన్ = చంపుదును అంచున్ కడంగున్ = పూనును బాహుగర్వమునన్ = మజములపొగరుచే నన్నొచ్చఁడు = నన్నులక్ష్యపెట్టఁడు సుయోధనుఁడు నీచు = అల్పుఁడు అట్టివానితోన్ పొచ్చెములేక = కపటములేక కూడిమనన్ = కలిసిజీవించుటకు వివ్వచ్చుఁడు = అర్జునుఁడు రాచవారు = ప్రభుఁడగు దర్మరాజు కురువంశముచేటునకున్ = కురుప్రభుని వంశముయొక్క చేటునకు ఒపకుండుటన్ = ఇష్టపడకపోవుటచేత నాకున్ పోవకపోవన్ = వారియొద్దకుఁబోకుండఁబోవుటకు రాదు = సాధ్యపడకున్నది

తా॥ నేను బోయినచోటునకెల్ల వచ్చి నన్నుంజంపుటకె యోచించుచుండును భుజముల పొగరుచె నన్ను లక్ష్యముచేయుటలేదు అర్జునుఁడును దర్మరాజును కురుప్రభునివంశమునం బుట్టనందున నా పాపాత్ములను నాశముచేయుటకిష్టపడక యున్న హేతువుచే నేను వారిమార్గమునకు పోవకతప్పదు వారితోఁగలిసి బ్రదుకుటకు నామనసొప్పదు సుమా!

ఉ॥ పాండవకౌరవుల్ గలసి ♦ పాలును నీరును బోలె నెమ్మమై।
నుండఁగ దుష్టచేష్టల సు ♦ యోధనుఁ డింతలు సేసె నాతఁ డొ।
క్కండ కులక్షయంబునకుఁ ♦ గారణ మం ద్రది తప్ప దైన ని।
వొండన నేల యాబిరుదు ♦ నోపినయంతయుఁ దీర్ప నేర్పునన్ ॥

టీ॥ పాండవకౌరవులు కలసి పాలును నీరునుబోలెన్ = పాలును నీరునుగలసినట్లు నెమ్మమైన్ = మైత్రితో ఉండఁగన్, సుయోధనుఁడు దుష్టచేష్టలన్ = చెడుపనులచే ఇంతలుచేసెన్ అతఁడు ఒక్కండు = ఒక్కఁడే, కులక్షయంబునకున్ = వంశమునశించుటకు కార

శమేంద్రుడు = హేతువని పెద్దలుసెప్పుదురు అది = ఆమాట తప్పిదు అయినన్ నీవు నొండు = మఱియొకమాట అననేల = చెప్పనేల అబిరుదున్ = ఆకూగుడగు దుర్యోధనునిన్ ఓపిన యంతయున్ = శక్తియుండువరకు నేర్పునన్ = నియుపాయముకొలది తిర్పుము = చక్కఁజేట్టుము

తా॥ పాండవులుం గౌరవులును గలిసికొని నరును బాలును కలిసినట్లు మిక్కిలి యొద్దికతో జీవింపఁగా నీదుర్యోధనుఁడే తన దుష్టకార్యములచే సంసారము నిన్నితోఁపలుసేసెను అపాపాత్ముఁడే వంశమును నాశనముసేయుటకుం బుట్టినవాఁడని పెద్దలుసెప్పిరి అదియట్లేజరుగుచున్న దెమ్మెద్దియు నక్కఱలేదు నీచేత నైనంతవఱకు వానిని దారికిందెమ్ము

చ॥ తన పాలిపోవునంతయును ♦ దగ్రతయుం గపటంబు మాన నే।
ర్చునె ధృతరాష్ట్రసూనుఁడు య ♦ శోభరితం బగుభారతాన్వయం।
బున కొకనిందవచ్చు ననుబుద్ధి దురాత్ములకేల కల్గు నా।
యనమెఱుఁ బోవుహీనగతి ♦ నైన ఘటించిన నెంత యొప్పునో॥

టీ॥ ధృతరాష్ట్రసూనుఁడు తనపాలిపోవునంతకున్ = తాను నశించువఱకు ఉదగ్రతయున్ = పెంపును కపటంబున్ = కుట్రయును మాననేర్చునె = విడచునా? యశోభరితం బగు = కీర్తితోనిండిన భారతాన్వయంబునకున్ = భరతునివంశమునకు ఒకనింద = ఒకయపవాదము వచ్చున్ అనుబుద్ధి దురాత్ములకున్ — పాపాత్ములకు ఏలకల్గున్ = ఎందుకుగలుగును తానున మయిన్ = వాఁడు పోయినట్లే యనుసరించి హీనగతినైన ఘటించినన్ = నిచ్చవృత్తికి సమ్మతించినను ఎంతయొప్పునో = అప్పటికైన యొట్లుసరిపడునో?

తా। ధృతరాష్ట్రపుత్త్రుఁడు దానునశించువఱకును దనపెద్దతనమును వంచనను మానఁడు కీర్తితోనిండిన భరతవంశమున కపకీర్తివచ్చునను తలంపు దుర్జనులకెలకలుగును ఆదుర్యోధనుని వలెనే యనుసరించి హీనగతినొప్పకొన్నను వాఁడు వేంనిచ్చువాఁడుగాఁడు

క। మాకును వారికిఁ బితామహుండగుభీష్ముండు వినుచుండ సుయోధనుతోడం గురుకులేశ్వరునాస్థానంబున నా చెప్పినయట్లుగా నిట్లనుము

టీ॥ మాకును వారికిన్ పితామహుండు = తాతయగు భీష్ముండు వినంగన్ సుయోధనుతోడన్ కురుకులేశ్వరు = ధృతరాష్ట్రునియొక్క ఆస్థానంబునన్ = సభయందు నాచెప్పినయట్లుగాన్ = నేనుచెప్పినట్లు ఇట్లు అనుము

తా। పాండవులకును మాకును తాతయగు భీష్ముండువినుచుండఁగా ధృతరాష్ట్రునికొలువుకూటమునందు దుర్యోధనునితో నేనుజెప్పినమాటలుగా నిట్టుపలుకుము

తే॥ అన్నదమ్ములమైయుండి ♦ యకట మనల। నొరులు దలయెత్తిచూడనొం ♦ డొరులతోడఁ।
బెనఁగ నేటికి నీ నేల ♦ పెద్దవారి। బుద్ధి విని పంచికొనుచుట ♦ పోలదొక్కొ॥

టీ॥ అన్నదమ్ములము = అన్నదమ్ముల బిడ్డలము అయియుండి అకట = అయ్యో ఒరులు = ఇతరులు తలయెత్తి చూడన్ = మనలను జూచునట్లుగా ఒండొరులతోడన్ = ఒక

రితో నొకథు పెనగంగ్ = పోరాడుట మనకుఁ ఏటికిఁ = ఎందుకు ఈ నేలఁ = ఈ భూమిని పెద్దవారిబుద్ధిని = పెద్దలైనవారు చెప్పినవిధముగా పంచి = చెరిసగముగాఁజేసికొని సనుచుట = అనుభవించుట పోలదొక్కో = తగదా?

తా॥ మనముభయుల మన్నదమ్ముల బిడలమైయుండియుఁ జూచువారునవ్వునట్లు మనతో మనమె పోరాడుట బాగులేదు యోగ్యులగువారు చెప్పునట్లుగా నీరాజ్యము నుభయులము పంచుకొని యనుభవించుట బాగులేదా?

క॥ అని యెవ్విధమున నైనను। వనజోదర సంధి సేయ ♦ వలయుం దగ నే।
మును వారును గలయుట భూ। జనులకు నెల్లను హితంబు ♦ సౌఖ్యకరంబున్॥

టీ॥ అని ఎవ్విధమునన్ ఆయినన్ వనజోదర = పద్మమునునాభిగాఁగలవాఁడా! సంధి = సమాధానము చేయవలయున్ తగన్ = యుక్తముగా మేమునువాన్ = మేమును వారును కలయుట భూజనులకున్ = లోకములోనివారిక ఎల్లన్ = అందఱకును హితంబు = అనుకూలమును సౌఖ్యకరంబున్ = సుఖమును గలిగించునదియు నగును.

తా॥ పద్మము నాభియందుఁగల శ్రీకృష్ణుఁడా! సంధి చేసికొని యుభయులము గలియుట మాకేకాదు లోకములోనిజనులకందఱకును క్షేమమును సౌఖ్యమును గలిగించును కావున సంధిచేయుటమేలు.

చ॥ అనుటయుఁ జిన్ని నవ్వు నగి ♦ యంబుజనాభుఁ డిట్లు నెన్నఁడున్।
వినవివి భీమువాల్ గడు ♦ వింతలు వింటిమి మాట లగ్గిచ।
ల్లనగుట భూరిభూధరము ♦ లాఘవ మొందుట గాదె యివ్విధం।
బున నితఁ డిప్పు మార్దవము బొందుట యింక జెప్ప నేటికిన్॥

టీ॥ అనుటయున్ = అనిభీముఁడు చెప్పఁగా చిన్ననవ్వు నగి = నవ్వి అంబుజనాభుఁడు = శ్రీకృష్ణమూర్తి ఇట్లను = ఇట్లనియెను ఎన్నఁడును వినవివి = వినవిమాటలు భీమువాల్ = భీమునినోట కడువింతలు = మిక్కిలియాశ్చర్యకరమైనవి వింటిమి ఇవ్విధమునన్ = ఇట్లు ఇతఁడు = భీముఁడు ఇప్పు మార్దవమున్ = మెత్తఁదనమును పొందుట లగ్గిచల్లనగుట = నిప్పుచల్లఁగానుండినట్లును భూరిభూధరము = గొప్పకొండ లాఘవమొందుటగాదె = చులుకనైనట్లుగాదా!

తా॥ అని భీముఁడాడిన మాటలకు శ్రీకృష్ణుండు చిన్ననవ్వు నవ్వి ఎన్నఁడువినని మాటలు భీమసేనునినోట నేఁడువింటిని ఈవిధమున భీముండు మెత్తనిమాటలాడుట నిప్పుచల్లనై తోఁచినట్లును పెద్దపర్వతము తేలికయై బెండువలెనుండునట్లును గాదా! కనంబడుచున్నది ఇంకఁ జెప్పవలసినదేమి యున్నది

శ్రీకృష్ణుఁడు భీమసేనునిఁ గౌరవులతోడి యుద్ధమునకుఁ బురికొల్పుట

తే॥ అని సహోదరు లాడ నా ♦ యాసపడుట।
కోర్వమియుఁ గౌరవులఁ జంప ♦ నొల్లమియును।

కలి కలి కళ

వెలుగ నెయ్యంబు పెంపునఁ ♦ గినుక నార్ద్రుఁ।
డైనపవనజు బూన్కొల్పు ♦ నాత్మ దలఁచి॥

టీ। అనిన్ = యుద్ధమున సహాయులు = అన్నదమ్ములు ఆయాసపడుటకున్ ఓర్వమికిన్ = సహింపలేకుండుటచే కౌరవులన్ = దుర్యోధను డు మొదలగువారిని చంపనోర్వమిన్ = చంపుటకిష్టము లేకపోవుటచేతను కినుకన్ = కోపముచేత నెయ్యంబు పెంపునన్ = మిక్కిలి స్నేహము చేతను కరుణన్ = దయచేతను ఆర్ద్రుఁడైన = మెత్తనిమనస్సునుజెందినవాఁడగు పవనజున్ = వాయుపుత్రుని పురికొల్పన్ = ఉత్సాహము కలవానింజేయుటకు ఆత్మన్ = హృదయమున తలఁచి

తా। యుద్ధమునందు దనయన్నదమ్ములు శ్రమపడుట సహింపకయు జ్ఞాతులగు శత్రువులం జంప నిష్టపడకయు కోపముచేతను స్నేహముచేతను దయచేతను మెత్తపడినమనస్సుగల భీమసేనుని యుత్సాహమును గలుగఁజేయఁదలఁచినవాఁడై శ్రీకృష్ణమూర్తి

ప। వ వివర్గనుఁ డతనితో నిట్లనియె

ఉ॥ యుద్ధముమీఁది వేడ్కయు మ ♦ హోగ్రవిరోధుల నుగ్ర జయద
స్పర్ధయు సుయోధనుని ♦ యున్నతి సైఁపనియోపు రాజ్యసం।
సిద్ధి నిజాగ్రజన్మునకు ♦ జేయఁ దలంపును గల్గినవసం।
సిద్ధము లైనవాక్యములు ♦ సభ్యుల యొప్పని యింక నంతయున్।

టీ। కీచకాంతకా = కీచకుని జంపినవాఁడా యుద్ధముమీఁదివేడ్కయున్ = యుద్ధము చేయుటయందు నిచ్చయు మహోగ్రవిరోధుల = మిక్కిలి భయంకరులగు శత్రువుల ఉగ్రతయు = బెదరింపయు దర్పోద్ధతియున్ = గర్వముచే బెంపును సుయోధనుని యున్నతిన్ = యైశ్వర్యమును సైఁపని యోర్మియు = సహింపని పంపును రాజ్యసంసిద్ధి = రాజ్యలాభమును నిజాగ్రజన్మునకున్ = అన్నకు చేయుదలంపును [illegible]
[illegible]

తా। నీకుగల యుద్ధకుతూహలమును మహోగ్రులగు శత్రువుల యెడ నీకుగల కోపమును దుర్యోధనుని యైశ్వర్యము సహింపని యీర్ష్యయు నీయన్నకు రాజ్యలాభము కలుగఁజేయవలెనను తలంపును ప్రసిద్ధములైన నీమాటలు సభ్యులెల్లరు నెఱుఁగుదురు

ఇప్పుడు నీకు నిట్టి తలఁపు నిలువక

క॥ నెఱవట్టిదయో యెన్నఁడు। నెఱుఁగని నియ్యట్టినాని ♦ నెవ్వరొకో యీ।
పిఱికితనమింతె యలవడ। గుఱుపడ నాడుచు శౌరి ♦ కలకల నవ్వెన్॥

టీ॥ వెఱపు = భయము ఎట్టిదియో = ఎట్టిరూపముగలదియో ఎన్నఁడున్ ఎఱుఁగని నీయట్టివానికిన్ ఎవ్వరొకో = ఎవ్వరోకదా! ఈ పిఱికితనమున్ ఇంతయలవడన్ =

ఇంతగానభ్యాసముగనట్లు కఱపినవారు = నేర్పినవారు అనుచుఁ శౌరి = కృష్ణుఁడు కుఁకలనవ్వెఁ

తా॥ భయముయొక్క స్వరూపమెట్టిదో యెన్నఁడు నెఱుంగని నీబోఁటిశూరునకు నిట్లి పిఱికితనము నింతగానభ్యాసపరచినవా రెవ్వరో గదా! అని శ్రీకృష్ణుండు కిలకిలనుని నవ్వెను.

వ॥ దానికి దరహాసితవదనుండై పవనసుతుం డప్పుండు వాసుదేవున కిట్లనియె.

టీ॥ దానికిఁ = ఆమాటలకు దరహాసితి = నగుమున్నట్టిరో చూడఁబడు వదనుండగుచుఁ ముఖముంగలవాఁడయి భీమసేనుండు వసుదేవనందనునిఁ గుఱిచి ఇట్లనియెఁ

తా॥ శ్రీకృష్ణుని మాటలకుం బదు నగవుతోఁ జూడిన మోముగలవాఁడయి భీముండిట్లనియెను.

ఉ॥ బంటుతనంబుమాటలకుఁ ♦ బాఱుఁడు పాండవాగ్రజుఁ డీలాగు నీ ।
కొంటయు చాలు నన్న నృప ♦ కుండనుఁ దప్పక నిలుప వాఁడరా ।
కుంటి యెఱుంగవె మును సు ♦ యోధను దుర్మతిఁ బెల్చ నాడె ।
మంటి యుపేంద్ర నన్ను నిర ♦ తాగ్రముఁ జూపకు మాదలించెదన్ ॥

టీ॥ ఉపేంద్ర = శ్రీకృష్ణుఁడా! బంటుతనంబు మాటలకు = మగతనంపుమాటలకి పాఱుకు = పూనుకొను పాండవాగ్రజుఁడు పాఱు = పాండుపుత్రులలో నగ్రజుఁడు కైకొంటయు = సహించుటయే చాలుఁ అన్న నృపనందను మాటలను = ధర్మరాజుని యన్నమాటలకి అడ్డము ఆడరాకుండఁ మాటలాడక యూరకుంటిని అందుచేత మును = ముందు సుయోధనుఁ దందియుఁ = దుర్యోధనునితోడను చూచి అన్యుల యెదుట అన్నిఁ ఆని రణాగ్రమునఁ = యుద్ధసముఖమున నన్నుఁ మాటలించుట తగదని తెలిసి పలికెను

తా॥ శ్రీకృష్ణుఁడా! శూరత్వపుమాటలు మాటలాడుట మాని ధర్మరాజు మాటవిచ్చు వరకు చాలునన్న మాటన్నెఱిగిన యిందు భయముగ భాషింపరానందునసే గూటి మున్ను దుర్యోధనుని తెలంజూపి నన్నిట్లు పలుక దేమింటెరని యుద్ధరంగమున నీతోఁ గలసి పాటించెదను

క॥ నాకొలఁది విచారింపక ! నీటున దగునె మిన్ను ♦ నేలయు నిమ్మైఁ ।
గాక తిరుగంగఁ బడిన ! బోకెమునుఁ జేతు లొడ్డ ♦ పోవఁగఁ ద్రోతు నా ॥

టీ॥ నాకొలఁదిఁ = నాశక్తిని విచారింప = యోచింపక ఇట్లు అనఁ నీకుఁ తగునె = తగునా? మిన్ను = ఆకాశము నేలయుఁ = భూమియుఁ ఇమ్మైఁగాక = ఇప్పుడుండునట్లుగాక తిరుగంగఁబడినఁ = పొందుమీఁద బడిన ఏఁ = నేను పోక = వెడక తయక ముంజేతులొడ్డ = చేతులతోనాఁగి పోవఁగఁ త్రోతుఁ = పాటునం ద్రోయుదును

తా॥ శ్రీకృష్ణా! నాబలమునంబూర్చి యోచింపక యిట్లననీకు దగునా? ఇప్పుడుండు రీతిని గాక భూమియునాకాశమును గలియఁబడినను రెండు చేతులతో నాఁగి రెంటిని మొదటిపాటున విడఁదీయుదునా?

ఉ॥ నాప్రిదు నవ్వ్యాటాల కని ♦ నం బవనాత్మజ యింత యేటికిం ।
గేవలయోధవే పరుల ♦ కిల్బిషముల్ దలపోయ కిమ్మెయిన్ ।

జావడ మైనఁ జూచి యిది ♦ చదము గాదని యంటఁ గాక నీ। -
చేవయు లావు నీవు మును ♦ చేసినభంగులు నే నెఱుంగనే॥

టీ॥ నావుడున్ = అని భీముఁడు పలుకఁగా నవ్వేటూలకవినన్ = పరిహాసమునకు చెప్పఁగా పవనాత్మజ = వాయుపుత్రుఁడ ఇంతయేటకన్ = ఇంతదూరమేల చెప్పెదవు కేవల యోధవే = నీవు యుద్ధవీరుఁడవు మాత్రమ ! ఎదలికొబ్బిషముల్ = ఇతరులకోపములను లల పోయుచు ఇమ్మెయిన్ = ఇప్పటిఁధమున చావమైనన్ = చచ్చునట్లేర్పడఁగా చూచి ఇది చందము గాదని = పద్ధతి గాదని అంటిన్ కాక నిచేవయున్ = నియంచలిపెటవ్రను లావు = బలమును నీవు మును చేసినభంగులు = చేసినకార్యములు తెఱంగులును నేను ఎఱుంగనే = ఎఱుఁగనా ?

తా॥ అని భీముఁడు పలుకఁగా శ్రీకృష్ణుఁడు నేను పరిహాసమున కనఁగా దీనికైయింత చెప్పవలయునా ? నీవు లోకవ్యవహారము తెలియని యుద్ధవీరుఁడవు మాత్రమే కావు విరోధుల దోషములను దెలిసికొనక స్వేచ్ఛగా యుద్ధముచేయుటగాక లేదనియు సంధికని నేనుబోయినత్తు తనియుం జెప్పితినిగాని నీ నీచేపటువును బలమును నీవు చేసినసాహసకార్యములను నేనెఱుంగక యున్నానా

వ॥ అనిచెప్పి మాధవుండు మఱియును

ఉ॥ వాగ్భవ పౌరుషంబు పొదకుల్ నయఁ గోరి యొంతయుం ।
బ్రార్థన సెప్పి నామ్ర ♦ ర గిము వొందిరి నేను గాన యు।
ద్ధారుల నై యూరు ♦ నాసపడం దగిదే యుశంబు నా।
నార్థములున్ విరోధివిజ ♦ యంబునఁ దక్కఁగ నొంట గల్గునే॥

టీ॥ తేరన్ పూనగన్ = తోలుటకు పార్థుఁడు = అర్జునుఁడు నమన్ కోరి యుండన్ = మిక్కిలి ప్రార్థనచేసెన్ = వేఁడికొనియెను దానిన్ = అపార్థనకున్ నేను సంతోషమున్ = సంతోషము ఒందితిన్ = చెందితిని కాక – కాని ప్రైయుద్ధార్థులమైన నాకున్ = యుద్ధముంగోరుచున్నవారిని నీకున్ ఆశపడఁదే = కోరఁగూడదా ! యశంబు = కీర్తియును నానార్థములున్ – నానాప్రయోజనములును విరోధిజయంబునన్ = శత్రువులను గెల్చుటచేతఁగాక ఒంటన్ = మఱియొందానిచే కల్గునే = కలుగునా ?

తా॥ రాఁబోవుయుద్ధమునఁ దనరథమునకు సారథిగా నుండుమని యర్జునుఁడు మిక్కిలి వార్థింపఁగా నేనెంతో సంతోషించి యందులకొప్పుకొంటిని యుద్ధముంగోరుచున్న మే మిద్దరము విజాపాత్ర్యము నపేక్షింపఁగూడదా! కీర్తియు నితరములగు నవ్యలాభములును శత్రువులను గెల్చుటచేతఁగాక మఱియొకమార్గమున లభించునా ?

వ॥ అనవుడు

శా॥ ఏమీ పార్థుఁడు నీవు దండిమగలై ♦ యీవచ్చు కౌరవ్యసం।
గ్రామక్షోభము బాహుదర్పమునఁ దీ ♦ ర్పం బెద్దమిట్టెక్కి మి।

అర్జునుఁడు శ్రీకృష్ణునితోఁ దనయభిప్రాయంబు సెప్పుట

వ॥ అనిన వాసుదేవునకర్జునుం డిట్లనియె

తే॥ చెప్పఁగలయంతయట్టును ♦ జెప్పె నిక । జాతశత్రుండు వింటివీ ♦ నాతెఱంగు ।
మాకు నెల్లను బలుకంగ ♦ మాట యొండు । గలదె యైనను జెప్పెదఁ ♦ గన్నయంత ॥

టీ॥ అజాతశత్రుఁడు = ధర్మజుఁడు నీకుఁ చెప్పఁగలయంతయట్టును = చెప్పంజాలినంతవఱకు చెప్పెఁ ఆతెఱంగుఁ = ఆపద్ధతిని వింటివి పలుకంగఁ = చెప్పుటకు మాటలు, మాకునెల్లఁ = మాకందఱకు ఒండు = మఱియొకటి కలదే = ఉన్నదా అయినను కన్నయంత = నాకుఁ దోఁచినంత చెప్పెదఁ

తా॥ నీతోఁ జెప్పందగువిషయములన్నియు ధర్మరాజె చెప్పెను ఆపద్ధతిని వింటివి మాకందఱకును జెప్పవలయున వేమి యున్నవి అయినను నాకుఁదోఁచినంతవఱకు నేనుం జెప్పెదను

మ॥ ధృతరాష్ట్రుం డతిలోభమోహితుఁడు ధా ♦ త్రీభాగ మీ నేర్చునె ।
సుతుఁడుం గష్టుఁడు సంధియేల యగు నం ♦ చు న్మున్న కైకొన్న ని ।
ట్టితలం పచ్యుత నీకుఁ గల్గినఁ గాం ♦ డీవంబు దివ్యాస్త్రసం ।
తతియుం బెట్టినయట్ల యుండ మముఁ జం ♦ తాపరా పొందదే ॥

టీ॥ ధృతరాష్ట్రుండు అతిలోభ = మితిమించిన యాసచే మోహితుఁడు = చెడియున్నవాఁడు ధాత్రీభాగమును = రాజ్యభాగమును ఈనేర్చునా = ఇయ్యంగలఁడా సుతుఁడుఁ = కొడుకును కష్టుఁడు — క్రూరుఁడు సంధి ఏల [illegible] మున్న = ముందె [illegible] అచ్యుత గాండీవంబు = నావిల్లును దివ్యాస్త్రసంతతియుఁ = [illegible] పెట్టినయట్ల యుండఁ = [illegible] తొలంగింపఁ జాలదా యేమి

తా॥ అచ్యుత! పరమలోభియైన ధృతరాష్ట్రుఁడు మాకు రాజ్యమునభాగము నియ్యఁగలవాఁ డయి [illegible] కొడుకును [illegible] అని నిన్ను సందియము ముందె చెప్పితివి నాచేతి గాండీవమును [illegible] నేనుసంపాదించిన [illegible] నిప్పుడేపలెఁ [illegible] దుఃఖమును [illegible] యుపాయమును జేయనేరవా!

ఉ॥ నీ వొనరింపఁ బూనినప ♦ నిం గమలోదర యెవ్వి పుట్టునే ।
కావనినట్ల యుండి యవుఁ ♦ గార్యము లట్లగుటం బ్రయత్నసం ।
భావన సేంత్ర పౌరుషము ♦ పద్ధతి తప్పకసిద్ధి పొందువో ।
దైవము దోడ్పడఁ వలయుఁ ♦ దథ్యము రెండును నివినోదముల్ ॥

టీ॥ కమలోదర = కమలమును గర్భమునంగలవాఁడా నివు ఒనరింపఁ = చేయుటకు పూనిన పనిఁ = కార్యమున కీడు = హాని, పుట్టునే = కలుగునా? కార్యములు కావు అని నట్లె ఉండియుఁ అవుఁ = అనుకూలించును అట్లగుటఁ ప్రయత్న = కార్యారంభమునకు

ంభావన = ఆలోచన చేఁత = చెయుట. పౌరుషము పద్ధతి = పురుషుండు సేయవలయుపని, అ ఫలసిద్ధిన్ = ఆపనియొక్క ఫలప్రాప్తిని పొందువేళన్ =చెందునప్పుడు దైవము తోడ్పాటన్ పలయున్ = అనుకూలింపవలయును, రెండును = అగులయుఁ గాకపోవుటయు నిజనోఁ ముల్ = నిమనోభావముచెనగునవి తథ్యము = సత్యము

తా॥ కమలమును గర్భమునందు గల సర్వేశ్వరుఁడా! నిపుసేయఁదలంచిన కార్యమునకు హాని కలుగదుగదా కార్యములు కానివానివలెఁ దోఁచుచుండియు ననుకూలముగానె పరిణమించును కాఁబట్టికార్యమునకై యత్నముసేయఁదలంచుట మనుష్యపద్ధతి కార్యములకు క్షేమ లగుట మాత్రముదైవాధీనము కార్యములకు ఫలముగల్గుటయుఁ గలుగ కపోవుటయు ననురెండును సర్వే శ్వరు డవగు నిచ్చ సంకల్పాధీనములు నాటలవంటివి సుమా! ఇదిసత్యము

ఉ॥ నేరమి ధర్మజుం బరిభ ♦ వించిన దోషిహులు వధ్యులంట యే।
వ్వారికిఁ బోలదె సుజన ♦ వత్సల యిట్లంట వారు మ।
మ్మీరస మెత్తి కష్టపెటి ♦ యింతులు సేసినదాన నిమదిం।
గూరిమినోర్వరా పుడమి ♦ కోపము పెంపున గాదె యోర్చుటన్॥

టీ॥ నేరమిన్ = తమనేర్పుకోలేని ధర్మజున్ పరిభవించిన = అవమానపఱచిన ద్రోహులు = పాతకులు వధ్యులు =చంపఁబడఁ దగినవారు అంట = అనుట ఎవ్వారికిన్ = ఎవరికైనను పోలదె = తగదా! సుజనవత్సల = యోగ్యులయందుఁ బ్రేమగలవాఁడా! ఆరయన్ = విచారింపఁగా నీవు ఇటులంట = ఇట్లు చెప్పుట వారు మమ్మున్ ఈరసమెత్తి = పగ్గ లేనివిధముచేత కష్టపెట్టి = కష్టములుపెట్టి ఇంతలుచేసినదానన్ = రాజ్యమునుండి వెడలఁగొట్టి నందునను నిమదిన్ కూరిమినోర్పునొంపునన్ = స్నేహాతిశయముచేతను కోపము పెంపునన్ ఎక్కువైనవానిచేతను కాదె = కాదా

తా॥ సజ్జనులపై బ్రేమగలవాఁడా తమనేర్పుకోలేనిదని ధర్మరాజు నవమానపఱచిన వారలు వధింపఁదగినవారనుట యెవ్వనికి సమ్మతింపకుందురు? విచారింపగా నీవువారి ... కష్టపెట్టి యుండుటవలన నీకుమాయం దుండు బ్రేమాతిశయము వలనను కోపాతిశయము చేతనుగాదా

ఉ॥ వీనుల ద్రుపదపుత్రిని ♦ వారిసభాస్థలమందు నిల్పి సేసిరే।
దానికి నిండ్ల నోర్చి ♦ దైన్యము నొందుటకోర్చి యమ్మెయిం।
గానల మాయలం జనుట ♦ కారుణికోత్తమ నీవెఱుంగవే।
కాన సహించి పాండవుల ♦ కౌరవులం దగ గూర్పు నేర్పునన్॥

టీ॥ వినవు చిత్తంగించుము ద్రుపదాత్మజన్ = ద్రౌపదిని అసభన్ = అసభయందు అల్లుచేసినన్ దానిన్ సైఁపన్ = సహించుట లెస్స = మంచిది అని దైన్యముఁబొందు టకున్ = పేదవడి యుండుటకు ఓర్చి = సహించి అమ్మెయిన్ = ఆవిధమున కానన భూమికన్ = అడవికి చనుట కారుణికోత్తమ = దయాపరులలో మొదటివాఁడా! నీవెఱుంగవె = నీవెఱిఁగియేయున్నావు కానన్ = కాఁబట్టి సహించి = వారిలోపములను క్షమించి, పాండవులన్ కౌరవులన్ నేర్పునన్ కూర్పుము = ఒకటిగా జేయుమా

తా॥ దయగలవారిలో నుత్తముఁడా! నీమనస్సున నెట్లుండెనను నామనవి యంగీకరింపుము పెక్కండ్రుగల సభయందు ద్రౌపది నవమానపఱచినను దానికసహించియుండుట బాని శక్తిహీనులవలెనుండి యదేవిధమున నడవులకుఁ బోయినదియు నీకుందెలిసినదేను ఇదిఁఅకు సహించినట్లె యిప్పుడును సహించి నీనేర్పుచేఁ గౌరవులనుమమ్మును జేర్పుము

తే॥ అలవి యెఱుఁగక ధార్తరా ♦ ష్ట్రులు గడంగి ।
మమ్ముఁ బఱచినపాటులు ♦ మానసమునఁ ।
జవుటఁ బెట్టినవిత్తుల ♦ చందమొంది
యంకురింపక చెడిపోయె ♦ నంబుజాక్ష ॥

టీ॥ ధార్తరాష్ట్రులు = దుర్యోధనాదులు కడంగి = పూని అలవెఱుంగక = ధర్మముం దెలియక మమ్మున్ పఱచినపాటులు = పెట్టినకష్టములు మానసమునన్ = మామనస్సులందు చౌటన్ = చవటినేలయందు పెట్టిన = చల్లిన విత్తులచందమొంది = ధాన్యములవలెనై అంకురింపక = మొలకలెత్తక చెడిపోయెన్

తా॥ తామరపూరేకులవంటి కన్నులుగలవాఁడా! ధృతరాష్ట్రుని పుత్రులు న్యాయమునకు విరోధముగాఁ బూనుకొని మముం బెట్టినకష్టములు మామనస్సునందుండియు వృద్ధినొందఁజాలక చౌటినేలయందుఁ జల్లంబడిన ధాన్యములు మొలకలెత్తనియట్లు చెడినవి

వ॥ అమ్మొఱకుల నెమ్మోం నయినను

క॥ ఒడఁబఱిచి మాకు వారికిఁ । బుడమి సగము గాఁగఁ జేసి ♦ పొంది పొసఁగ యుం
డెడునట్టి తెఱఁగు సేయుట । కడుమేలది గౌరవము సు ♦ ఖంబును నయ్యెన్ ॥

టీ॥ ఒడఁబఱిచి = వారినిష్టపఱచి మాకున్ వారికిన్ పుడమి = భూమి సగము = చెరిసగముగాఁజేసి పొంది = కలసి పొసఁగి = అనుకూలముగా మనుచున్ — జీవించుచు ఉండెడునట్టి తెఱఁగు = ఉండెడువిధము చేయుట కడుమేలు అది గౌరవమున్ సుఖంబును నయ్యెన్

తా॥ వారినిసమ్మతపఱచి మాకును వారికి భూమి చెరిసగముగా భాగించి యిచ్చి యొద్దికతోఁ గలసిజీవించునట్టిమార్గము సేయుట మిక్కిలిమంచిది అది గౌరవమునకును సౌఖ్యమునకును హేతువగును

క॥ నీ కిట్టిది చిత్తమునకు । రాకుండిననేని వలదు ♦ రండిమ్మొఱఁ మీ ।
రీకార్యము సేయుండని । మాకానతియిమ్ము కంస ♦ మర్దన తెలియన్ ॥

టీ॥ నీకున్ ఇట్టిది = ఈవిషయము చిత్తమునకున్ = మనస్సునకు రాకుండినయేని = అనుకూలింపని పక్షమున, వలదు = అక్కఱలేదు రండు మీరు ఇమ్మొఱన్ = ఈవిధముగా కార్యముసేయుండు అని మాకున్ తెలియన్ = తెలియునట్లుగా ఆనతియిమ్ము

తా॥ కంసుని హరించినవాఁడా! ఈసంధిసేయుట నీమనస్సునకు సమ్మతికానియెడల నట్లుచేయుటయక్కఱలేదు, ఈకార్యము నీవిధమున సేయుండని మాకుం దెలియఁబలుకుము

మ॥ హితముబ్బం [illegible] మారు ధర్మము తెఱం ♦ గిట్లుండు [illegible] ననె [illegible]
మతిబోధింప వలంతివే హితము ధ ♦ ర్మంబు విచారించి మా
చితగం బొమ్మని యే [illegible] పంచి తదిని ♦ శ్చింతంబునం జేసి యు
న్నతిం బొం దం [illegible] గం నాదరమై యునికి కృ ♦ ష్ణా నేడుగా వచ్చెనే॥

టీ॥ మారు [illegible] హితము = మేలుసేయునది ఇది ధర్మవు తెఱంగు = ధర్మముయొక్క తీరు ఇట్లుండుక్ అంచుక్ నిమతిబోధింపక్ = నిమనస్సునందోచునట్లు చేయుటకు వలంతివె = సమర్థుఁడనా! హితము = అనుకూల్యమును ధర్మంబుక్ = న్యాయమును విచారించి చూచి తగక్ పొమ్మని = ఇట్లుచెయు [illegible] ఏర్పంచినను = ఎట్లాజ్ఞాపించినను నిశ్చింతంబునక్ = ఏచింతయులేక చేసె ఉన్నతిం [illegible] వారమై = మంచిదశకురాఁదలంచి ఉనికి = మేముండుట కృష్ణా నేడుగావచ్చెనే - [illegible] కలిగినదా!

తా॥ శ్రీకృష్ణా! మాకు మేలిట్టిది ధర్మముయొక్క రీతి యిట్టిది యని నీకుం దెలియఁ జెప్పుటకు నేను శక్తుఁడనా? మాకు మేలిట్టిదియనియు న్యాయమిట్టిదియనియు యోచించి యీమార్గమునం జనుండని [illegible] చెప్పినట్లు మేము చేసి బాగుపడం దలంచియుండుట నేఁడు కలిగినదా!

[illegible] విని కృష్ణుం [illegible] విజయున కిట్లనియె

[illegible] కృ [illegible] వృత్తం ♦ వేయువిధంబుల మే లొనర్చిన [illegible]
[illegible] కాలమున [illegible] ♦ [illegible] వ్యాపారము లేకయున్న నె
[illegible] కృషియు [illegible] ♦ [illegible] ఫలియించుటెల్ల నా
[illegible] ముగం బ్రసన్న [illegible] ♦ దైవము చేతఁ జూవె ఫల్గునా॥

[illegible] నా - అర్జునుఁడా! నెరవునక్ = ఉపాయముచేతను [illegible] వున్ = శక్తిచే [illegible] నేయు [illegible] మేలొనర్చినక్ తటిలోక్ = సమయమున [illegible] వ్యాపారములేకయున్నక్ - [illegible] మనుజుకరియగు [illegible] ఎవ్వరుసునక్ = ఏవిధమున చెన్న చేసినక్ = మేలుచేసి [illegible] పౌరుషములు - [illegible] ఫలియించుటెల్లక్ = ప్రయోజనపడుటయంతయు [illegible] ఆచరణమునక్ - [illegible] ప్రసన్నముగ - అనుకూలించునట్టి దైవముచేతనచూవె = దైవముయొక్క వ్యాపారముచేతనే సుమా!

తా॥ అర్జునా! ఉపాయముతోను శక్తితోను వ్యవసాయమునకు వేయువిధముల సహాయము చేసినను ఏయుకాలమున వానికరియగునో మనుజునికృషి ఫలమునిచ్చుట దైవాధీనమై యుండును

ఉ॥ కావున పంధికిం బురుష ♦ కారం మొనర్చెద నోపినంతయుక్ ।
దైవము చేత నెట్లగునో ♦ దానినెఱుంగ సుయోధనుం [illegible] పం ।
భావన సేసి వాలొసఁగు ♦ వాఁడియకల్గిన బాల్య మాదిగా ।
నెవిధినైనను జెఱుప ♦ నింతలు పాపము లాచరించునే॥

టీ॥ కావునన్ సందికిన్ పురుషకారము = మనుష్యప్రయత్నము సేయందలఁచిన ఒన రింపన్ = చేసెదను దైవయుక్తి – దైవముచేయు ఎటులనో = ఏవిధముగ నేర్పడునో దానిన్ ఎఱుంగన్ సుయోధను [illegible] బాపగ చేసి = [illegible]ంచి పాలోసగుపాడియ = భాగముయిచ్చునంతటిన్యాయమె కల్గినన్ – ఉన్నయెడల బాల్యమాదగాన్ = చిన్నలనముసుండి చెలుపక = మిమ్ముఁ [illegible] ఇంతలుపాపములు ఆచరించు = చేయునా!

తా॥ కావున సంధికి నాశక్తికొలఁది మనుష్యుఁడు చేయవలసినంతకార్యముం జేసెదను. దైవ [illegible] నేనెఱుంగను దుర్యోధనుండు మఱి [illegible] యుంచి [illegible] ము నొసంగునంతి న్యాయమున్నయెడల బాల్యమునుండి [illegible] ముచేసి [illegible] ఇన్ని పాప కృత్యములు సేయుం దుఁడెనా?

వ॥ అదియెల్లనట్లుండె విరాటుని [illegible] పసుల [illegible] విడి పోయునప్పుడు భీష్ముండు దుర్యోధనునితోఁ జెప్పి [illegible]

టీ॥ అది ఎట్లున్ [illegible] – అట్లుండనిమ్ము [illegible] గోటుపసులన్ [illegible] మరల్చుటకు నిపుపోయినపుడు భీష్ముండు దుర్యోధనుతోన్ చెప్పినతెఱంగు = చెప్పినట్టివిధమేమన

తా॥ విరాటరాజు పసువులను గౌరవులు తోలుకొనిపోవుచుండఁగా వానిని మరలించు టకు నివు పోయియున్నపుడు భీష్ముఁడు దుర్యోధనునితోఁ జెప్పిన [illegible] మేమియన గా

ఉ॥ వచ్చిన [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥

టీ॥ వచ్చినవాఁడు – పసులను దోలుకొని [illegible] వాఁడు [illegible] = అర్జునుఁడు [illegible] = [illegible] – జయింతుము [illegible] = అనిచెప్పసాధ్యము గాదు [illegible] = [illegible] పెంగినన్ = యుద్ధమేచేసినయెడల [illegible] రెండును = రెండుసేనలును [illegible] – జయమండఁగలా [illegible] – [illegible] లదు [illegible] – [illegible] – రెండవ [illegible] గాక – ఇష్టపడి [illegible] = మనస్సున యోచించి [illegible] – [illegible] పొందుగుట = ఒడ్డికచేసికొనుట [illegible] = మిక్కిలి తగియుండును

తా॥ మనము [illegible] పోవుపసువుల [illegible] వచ్చుచున్నవాఁడర్జునుండు గావు మనము తప్పక జయింతుమని చెప్పఁజాలము రాజ్యలక్ష్మికై యుద్ధముకలిగినపుడు జయింపుటగాని యోడుటగాని కలుగవచ్చును యుద్ధమునకుం బూనుట జయాపజయములకు రెంటికి సమ్మతించినట్లే యగుం గావున నట్టికష్టము మనకు [illegible] [illegible] నేఁడే మైత్రి చేసికొనుట మిక్కిలియుచి [illegible] తలంచెదను

([illegible])

వ॥ అనియె [illegible] [illegible].

ఆ॥ మనకుం బాండురాజతనయవర్గమునకు [illegible] హొందఁ గలుగ • నేను రాజ్య ।
భాగ మీను సమర • [illegible] విక్రమ [illegible] టిదియ • నిశ్చయము ।

టీ॥ మనకుఁ పాండురాజతనయవర్గమునకుఁ ఎట్లు పొందఁ కలుగుఁ నేను రాజ్యభాగముఁ = రాజ్యమందు భాగమును [illegible] = ఇయ్యను సమరసంగిక = యుద్ధముచేత విక్రమనిరతిఁ = విశేషపరాక్రమముచేత [illegible] ఇది నిశ్చయం

తా॥ మనము పాండురా[illegible] సమూహమునకు [illegible] కలుగును [illegible] ముస భాగమునియ్యను యుద్ధమున [illegible] [illegible] తను

వ॥ అని [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] నియు [illegible] [illegible]

[illegible] అదియం [illegible] — [illegible] — [illegible] [illegible] = [illegible] [illegible] అన్య [illegible] [illegible] = [illegible] [illegible] — [illegible] వాఁడుగాఁడు

తా [illegible] చెప్పను [illegible] వాచేత కోడిపోయె [illegible] [illegible] దాతికి రాకయున్నా [illegible]

తే॥ అ[illegible] [illegible] • [illegible] । [illegible] • [illegible] ।
[illegible] • [illegible] । [illegible] చెర్పడ • నెఱిఁగి [illegible]

[illegible] గుణదోషముల తెలియ [illegible] = [illegible] = [illegible] = చేయుట [illegible] ఇష్టమైనగు ఆచరింపని [illegible] — [illegible] అదుఁ [illegible] = [illegible] [illegible] = తేటగా [illegible]

తా। దుర్యోధనుని [illegible] ధర్మరాజుయొక్క యుద్దేశమును [illegible] విధియైయున్నది అందు [illegible] రీతి నంతయు [illegible] వచ్చెదను

చ॥ అనిన ముకుందుతో నకులు • డల్ల [illegible] ధర్మజుం ।
డును బవనాత్మజుండు నరుఁ • [illegible] [illegible] గాదు మ
మానము లరణ్యవాసమున • మత్స్యమహీపతిపాల నున్నయ ।
ది [illegible] భ[illegible] క్రిష • [illegible] [illegible] మయ్యె [illegible]

టీ। [illegible] ముకుందుతోఁ — కృష్ణునితో నకులుఁడు ఇట్లనుఁ నీ [illegible] ధర్మజుం డును [illegible] నాత్మజుండుఁ — [illegible] = అర్జునుఁడును చెప్పుట [illegible] గాదు — [illegible] గాదు మామనములు, అరణ్యవాసమునఁ, మత్స్యమహీపతిపాలఁ = విరాటుని

నొద్దను ఉన్న అగ్గివములంబంగిన్ = అగ్నివములవలె కావు కృపన్ = దయచేతను తీవ్రతన్ - త్వరచేతను మందినచందము = మెలంచినవిధము అయ్యెడున్ = అగుచున్నది

తా॥ అనిపలికిన శ్రీకృష్ణునితో నకులుండిట్లనియెను ధర్మరాజును భీమసేనుడును నర్జునుండును జెప్పినమాటలు వ్యర్థములుగావు వనవాసముచేసినప్పుడును విరటురాజునొద్ద నున్నప్పుడును నుండినవిధమున మామనస్సు లిప్పుడుండుటలేదు. వారియందలి దయచేతను మామనంబులు త్వరచేతను మిక్కిలి కష్టము ననుభవించుచున్నాము

క॥ కడవంగ నొకళ్లు పసగము। నడిపిన నొక్కళులుం బెయ్యి ♦ నడువ వలయునె।
చెడు తెరు వాకౌరవ్యుల। కడ నిలుచుంగాక మనకు ♦ క్రౌర్యం బేలా॥

టీ॥ కడవంగన్ = ముందుగా ఒకళ్లు = ఒకరు పసరముమడిపిన్ = ఆవును గొట్టంగా, ఒకళులకున్ = మఱియొకరు పెయ్యన్ = దూడను అడువవలయునె = కొట్టవలయునా? చెడుతెరువు ఆకౌరవ్యులకడన్ = దుర్యోధనాదులయొద్దనె నిలుచుంగాక = ఉండనిమ్ము క్రౌర్యము = క్రూరభావము మనకున్ ఏలా = ఎందుకు

తా॥ ముందుగా నొకరు మనయావునుగొట్టగా మనము వారిదూడను గొట్టవలయునా? చెడిపోవుమార్గము కౌరవులకె యుండనిమ్ము మనకుం గ్రూరత యక్కఱలేదు

సీ॥ గోగ్రహణంబునం ♦ గోలె నెంతయు మెత్తంబడకుందురె వారు ♦ పద్మనాభ।
నీయనుగ్రహమున ♦ నెమ్మిమైం గూడిన బలము లేడక్షౌహిణుల దొరలు ♦।
పాంచాలయాదవ ♦ పాండ్య కైకేయ మాత్స్యులం దెంపు లెఱుంగరె ♦ [యున్నవారె।
భీమార్జునులలావు ♦ పెంపును నీసహాయంబును గలుగుట ♦ కెలుకరెట్లు॥

ఆ॥ గురుడుం గృపుడు బాహ్లి ♦ కుండు భీష్ముడును బుద్ధి చెప్పి వారిం జక్కం ♦ జేయరెట్లు।
కార్యమీవు చెప్పం ♦ గా విదురుండు వి। నంగ నెట్లు గాక ♦ వచ్చు॥

టీ॥ పద్మనాభ = శ్రీకృష్ణా! గోగ్రహణంబునంగోలెన్ = విరాటరాజుగోవులను పట్టివచ్చినదిమొదలు వారు ఎంతయున్ మెత్తవడకుందురె = భయపడక పోవచ్చునా? నీయనుగ్రహమునన్ = నీదయచేతను నెమ్మిమైన్ = స్నేహముచేతను కూడినబలములు = చేరినసేనలు ఏడక్షౌహిణులదొరలు = ఏడక్షౌహిణులసేనలుగల ప్రభువులును పాంచాల యాదవ పాండ్య కైకయ మాత్స్యులు = మత్స్యదేశపురాజు సేవలను ఒగిన్ = క్రమమున తెంపున్ = వారిసాహసమును ఎఱుంగకయున్నవారె = తెలిసికొనకున్నారా? భీమార్జునుల లావున్ = బలమును పెంపును = వృద్ధియు నీసహాయంబును కలుగుట ఎఱుంగరెట్లు = తెలియకయున్నారా? గురుడు కృపుడు బాహ్లికుడు భీష్ముడును బుద్ధిచెప్పి వారిన్ చక్కంజేయరెట్లు=దారికిందేజాలరా? కార్యమున్ = పనింగూర్చి ఈవు = నీవు చెప్పంగాన్ = చెప్పుచుండంగా విదురుండు వినంగాన్ ఎట్లు, కాదనంగవచ్చున్ = అనుకూలింపదని చెప్పవచ్చును

తా॥ [illegible] కృష్ణా! [illegible] మన [illegible] పెంచుకొనగాంచిన ప్రతీ వారు
యొక్కయధ్ధునిచేత నవమానింపబడినదెల్ల వారు [illegible] నైన ద్వేషమును యుంచ కూడదు
నీవు చేయును గానివారి మైత్రి చేయును మన [illegible] హితుల సేవలుగల ప్రభువు సహాయునై
యున్నానను సంగతియు భీమార్జున నకులములకు గౌరవమును నియోగించితివి వారల
గుటకు వారు భీతినొందరా? గురుండగు కృపాచార్యుండు బాహ్లికుండు భీష్ముండును బద్ధుని చెప్ప
దారికిం జనేరరా? నీవు పోయి నన్ను బలిమి నార్చి మాటలాడగా వివేకయుతుండు యుధిష్ఠిరుండు నమ్మించగా
వారు మీపద్ధతికి మించిపోజాలుదురా?

వ॥ అట్లుగాక నీవు తమపాలికిం బోవుటకు ధార్తరాష్ట్రులు [illegible] ఉందురె
నీపోయినంతనె యీకార్యంబు చక్కనగు ననిన విని [illegible] వాసుదె
వున కిట్లనియె

టీ॥ అట్లుగాక నీవు తమపాలికిన్ = తమదగ్గరకు పోవుట ధార్తరాష్ట్రులు = ధృత
రాష్ట్రునికొడుకులు ఆదరింపక = గౌరవింపక ఉందువారె = ఉండగలరా నీపోయినప్పుడె
= నీవుపోయినమాత్రముననె ఈకార్యంబు చక్కనగున్ అనినన్ విని సహదేవుండు వాసుదె
వునకున్ ఇట్లనియెన్

తా॥ ఇంతమాత్రమేకాక నీయంతటిగొప్పవాడు తమయొద్దకుంబోయినపుడు ధృత
రాష్ట్రునిపుత్రులు గౌరవింపకుందురా? ఈకార్యమునకిని నీవుపోయినప్పుడె పనియనుకూలించును
అని నకులుండు చెప్పుటవిని సహదేవుం డిట్లనియె

ఉ॥ రక్కసమాటలాడెదరు ♦ రాజును దమ్ములు వారిలోపల।
నొక్కటయైన గాదనక ♦ యూకొని చూచుట యంతకంటె మే।
లక్కట యిల్లు వేడికొన నై ♦ సను బోయెదవో సుయోధనుం।
డెక్కడ భూమిలోన సగ ♦ మిచ్చుట యెక్కడ దానవాంతకా॥

టీ॥ దానవాంతకా = రాక్షసుల నాశనముచేసినవాడా! రాజును = ధర్మరాజును
దమ్ములున్ = రక్కసమాటలు = సాహసపుమాటలు ఆడెదరు ఒక్కటయైనన్ = ఒకమాటయైనను
కాదనక = వలదని చెప్పక ఊకొనియుండుట = విను అంతకంటెన్ మేలు = బాగై
యున్నది అక్కటా = కష్టమా! ఇల్లు వేడికొనన్ = తిరిపమడుగుటకు పోయెదవో! సుయో
ధనుండెక్కడ భూమిలోనన్ సగమిచ్చుట ఎక్కడ = ఎంతదూరము

తా॥ శ్రీకృష్ణా! ధర్మరాజును దమ్ములును సాహసపుమాటలాడుచున్నవారు ఆట్టిమాట
లన్నియు నీవుసమ్మతితోవినుట యంతకంటె జిత్రముగానున్నది ఏమికష్టముకలిగినది! నీవు
దుర్యోధనుని యాచింపంజనియెదవు కాబోలును దుర్యోధనుం డెంతపొగరున నున్నాడు రాజ్య
మున భాగమిచ్చుట యెంతదూరమున నున్నది

మ॥ తలపంగూడునె యీతలేసిదొర లీ ♦ దైన్యంబు చుట్టంబులుం।
జెలులుం దిట్టరె లాంతిరాజులను చె ♦ చ్చే యివ్విధం బిట్టిదిం।

కుందె వేడగ ధర్మజుండు పగవాం • గాం గృష్ణ (1) ధార్తరా
ష్ట్రులు పాలిక చలాయిక బెనంగని • న్నము తీపు చేయ్యనే॥

టీ॥ ఇంతకేసిదొరలు = ఇంతగొప్పప్రభువులుగానుండుట ఈద్దన్యంబు = ఈ పేద మనస్సులు స్రుట తగంపంగూడునె=మనస్సునకోర్వదగునా? చుట్టంబులున్ చెలులున్ = చింతింపగా ఇప్పుడు = ఈపద్ధతి రాజులకున్ మెచ్చే = ఒప్పుకొనదగియున్నదా! ఇట్టివింతనె = లోకమున నిట్టిచర్యలుగలవా! ధర్మజుండు వేడంగన్ = ప్రార్థింపగా కృష్ణుడు కూడా బోగా = యాచించుటకుం జనగా ధార్తరాష్ట్రులు పాలిక = భాగము నియ్యక పెనంగగాన్ = పోరాడుచుండగా, ఎట్లన్ = ఎన్నివిధములచేనైనను కూడు — అన్నము తీపయ్యెనె = బెల్లమువలె రుచిగలదియయ్యెనా

తా॥ గొప్పవారుగా దానుండుట మనస్సులయందు తెలిసినుండుట యైనవో బంధువులను మిత్రులును దూషింపరా! ఇతరరాజులు యీపద్ధతిసమ్మతింతురా! ఇట్టివిచిత్రము లోకమునందెవారి ధర్మజుడు ప్రార్థించుట కృష్ణుడు యాచింపబోవుట వృత్తాంతము ధృతరాష్ట్రుని కొడుకు లేమియు నియ్యక యిటువంటు నిద్పుట మాడగా వీరికి నన్నము బెల్లమువలె దియ్యనైనట్లున్నది కాబోలును

ఉ॥ వీరలు ధర్మమార్గము స • విస్తరతి ది నాడిరయు।
న్వారలు నానియ్యరా • విను నుని (2) య గాథి పు।
నా యుపి • మై కన స మా వ్రా మా ।
• పి మి పె పి॥

టీ॥ వీరలు — మావారు ధర్మమార్గము సవిస్తరతన్ = విశేషించి తగన్ అడి తేనియున్ = చెప్పినను వారలు = కౌరవులు దినికిన్ ఇయ్యకొనినన్ = సమ్మతించినను అట్టిసంది పెంపారంగన్ = గౌరవముగానుండుటకు నెర్చునె = తగునా! ఉచితమైనది = తగినది కంప్యమువంకమాటలు = యుద్ధముంజేయుమాటలేను ఏనేరన్ — ఇంతకంటెనధికము నాకుండలెయదు గర్మపవీరసభన్ = ధర్మజునిసభలోని నిశ్చయము — తీర్మానమైనవిషయము ఇట్టిదకాన్ = ఇట్టిదేయని పల్కుమీ = చెప్పుము

తా॥ మావారు ధర్మమార్గములను వివరముగా వర్ణించి చెప్పుట అందులకువారుసమ్మతించి యేదియో కొంతయిచ్చుట యనుసందిచె గౌరవము గలుగనేరదు. ఇప్పటికింకగాని యుద్ధముం గూర్చిన మాటలేనువా! ఇంతకుమించి నేనేమియుంజెప్పను ధర్మజునిసభలో మేమిట్లు నిర్ధారించుకొంటిమని కౌరవసభయందు స్పష్టముగా బలుకుము కృష్ణా!

మ॥ తుది రాజ్యమ్ము సగమ్ముగా మ్మడవియం • దుం బేసు వచ్చియుం
బగుసూ డే ప ని నా • శ్రాలికి పో నచ్చనే
యది గాదే దెగి చెప్పి యు మా • యున్ వన్ను
ల్లిద్దు స్త్రీ స్త్రీ కినా యూసు ఫ యుయు • ల్లగ బచ్చి పో నాం మీ॥

టీ॥ తొడిర్ = కడపటపతిమున రాజ్యమ్ము సమ్మకొమ్మ అపహరియందుర్ = పన్నెండు సంవత్సరముల వనవాసమును పేగువంచించియుర్ = మాఱు పేరులతోడ నజ్ఞాతవాసమును ఒనమూఁడేడులు తిరిగి రాఁగా నివ్వ వాలు = భాగమైనను ఈక = ఇయ్యక.. గావచ్చునే అది కాదని = ఇయ్యకొనకుండినచో ఎంటవై = శూరుఁడవై అలుమున = యుద్ధమున గెల్చివావమ్ము పాయల్పన్న నేర్పు — మోసము చేయు ట్టితెనము ఇంకర్ = ఇటుమీఁద జెదుసా = జరుగదు సుమా నిక్కము అని అ బోధననియుల్లంబు = వానిమనసు ఉచ్చిపోర్ = నాటున ట్లుగా. ఆడుమీ = భాషింపుము!

తా॥ న్యాయముగ రాజ్యమంతయు మాదైనను గడపటిపక్షమున సగము రాజ్యమునైనను ఇవ్వవలసినదియే. పన్నెండు సంవత్సరములు వనవాసమును మేమనుభవించి మాఱు పేరులు పెట్టుకొని యజ్ఞాతవాసమున నొక్కయేఁడు వసించి తిరిగి వచ్చినప్పుడు మా రాజ్యమంతయు నిచ్చుటయటుండ నివ్వ సగభాగమైన నియ్యవలెను. అట్లు సమనను రానియెడల శూరుఁడవై యుద్ధమునకుండిగుము లోఁగి డిపలె టక్కులతో రాజ్యమును యింక గానుకాలింపదు సుమా! అని దుర్యోధనుని మనసు నాటునట్లు పలుకుము.

మ॥ అనినన్ సాత్యకి ప్రీతుఁడై యితఁడు తె ♦ ల్పన్ యుద్ధ వర్కెం ద్రయో
జనము గల్గదు గౌరవంబుఁ జెఱు చు ♦ శ్చారిత్రకుం డాసుయో
ధను బోధింపఁగఁ బోవునప్పు సుభసా ♦ త్సాహంబుమైనున్న వి
రివికాయంబున కెల్లఁ బ్రియము సం ♦ గ్రామము మె లెమ్మెయిన్॥

టీ॥ అనినర్ సాత్యకి = ప్రీతుఁడై ఇతఁడు = సహదేవుఁడు తెల్పెయుండిర్ = బాగుగా పల్కెర్ ప్రయోజనమ్ కల్గదు గౌరవంబు చెడుర్ దుశ్చారిత్రకుండు = చెడ్డవర్తన కలవాఁడు అనుయోధనుర్ బోధింపఁగర్ పోయినర్ సరభసోత్సాహంబుమైర్ = మిక్కిలి ఉత్సాహముతో ఉన్న పిరినికాయంబునకెల్లర్ = శూరులకందఱికు ఎమ్మెయిర్ = ఎల్లను ప్రియము = ఇష్టమైనది సంగ్రామము = యుద్ధము

తా॥ ఆ సహదేవుఁడు పలుకఁగా సాత్యకి సంతోషించి సహదేవుండు మిక్కిలి చక్కఁగాఁ జెప్పెను. చెడునడవడిగలవాఁడు దుర్యోధనునకుఁ జెప్పఁబోవుటచే లాభముండదు మన గౌరవముఁ జెడిపోవును. మిక్కిలి సంతోషముతో నుండు శూరసమూహము కెల్ల యుద్ధము ప్రియము అని పల్కెను.

వ॥ అని వినిపిఘ పలుకు సహదేవు సాత్యకి యన్నట్లు సాత్యకిచిపై తాము చెప్పినమాటలు పగినారు ప్రియముగా నొప్పుట యువిదెం బదె పయ్యెను ద్రుపదు దిరిగి భంగిఁగ నిండొంగి దిగిదిఁబె యను చివి మొదలుగా సనేపు లనో ప్రకారంబుల విరాలాపంబులుం గొలువెల్ల నొక్కట్టిపోఁ దగాఁ జెలంగిన యెలుంగులు నింగిముట్టఁ దివినంతరంబ.

టీ॥ అనినర్ విని రవికారులందఱు = వీరులనైనందు శూరులందఱు సహదేవుండు ఇంతయొప్పర్ = ఇంతబాగుగా. అనునె = భాషించెనుగదా సాత్యకిపలుకులు ఇట్లుండునె =

ఇంత తెంపుగానుండునా తెక్కటివి = మిగిలినవారి ఎగ్గుమాటలు ఆవారికి = శత్రువులను అడిగికొనంబోవుట = యాచింపబోవుట ... న్యాయమట కయ్యము = యుద్ధము క... = పనికిరాదట ... = పగనయవమానమును ఈగికొనక = తిర్చికొనుట ... అను ఇవి మొదలుగాన్ అనేకము అనేకప్రకారంబులన్ = పెక్కు విధముల కోలాహలన్ = సభయంతయు ఒక్కమోతగాన్ = ...ధ్వనిగ ...లంగినన్ = ప్రకాశింపఁగా ఎలుంగులు = కంఠధ్వనులు నింగిముట్టెన్ = ఆకాశమునంటెను అదనంతరము = అటుపిమ్మట

తా॥ అని సహదేవుఁడు చెప్పఁగా నాసభయందుండిన నా...గయు... ...కులును సహదేవుని మాటలు శ్లాఘింపఁదగినవి సాత్యకియుం దరిన్... ...వ్యక్తము ... గారిట లుపయోగించుచే నివి శత్రువులైయుండువారిని యాచింపఁబోవుట న్యాయమఁట యుద్ధముసేయుట తగదఁట అపమానమనుభవించినవారు దానిం దీర్చికొనుట ధర్మముగాదఁట యనునివి మొదలగుమాటలు పెక్కు...ము పెక్కువిధంబుల సభయంతయు నొకధ్వనిగా లేచుటచే నాధ్వని యాకాశమున ముట్టెను అటుపిమ్మట

ద్రౌపది కృష్ణునితో ... ముసినసభానిపాల్లు చెప్పుట

తే॥ ధర్మ...నుపయుక్తము ♦ ... హృదయ । తాపమొనరింప మోమున ♦

[దైన్యమొంద ।

న్న ... ... ♦ ... ... ♦ ... ...॥

టీ॥ ... = ధర్మరాజుమాటలు ... హృదయ తాపమున్ = మనస్సునకారాటము ... మోమునన్ దైన్యము = పేదఱికము ... = చెందుచుండఁగా ఉన్న పాంచాలి = ... ఇట్లని ఒయ్యన్ = మెల్లగా కనలి = కోపించి గద్గదకంఠి = వడఁకుచున్నకంఠముం ... ...చున్ ...

తా॥ ధర్మరాజు ... ... మనస్సున కారాటముం జేయుచుండఁగా ముఖము ...దోఁచుచున్న దుఃఖముతో ... ద్రౌపది కోపముం దెచ్చుకొని వడంకుచున్న గొంతుతో మెల్లఁగా నిట్లనియె

ఉ॥ అంతలు సేసి పోనడిచి ♦ యక్కట ... ...యుచేతఁ జెప్పి పు ।
త్తెంతురె యిట్టియాఱట మ ♦ దిం బ్రియమందె యుధిష్ఠిరుండు దా ।
నంతన యాళు లేవురకు ♦ నైదు సుయోధనుఁ డిచ్చెనొక్కొ యీ ।
కంతకృపావిహీనమతి ♦ నాతఁడు నేఁచునె యన్నదమ్ములన్ ॥

టీ॥ అంతలు = అంతగొప్పపనులు చేసి పోనడిచి = దేశమునుండితఱిమి అక్కట = అయ్యో సంజయుచేతన్ చెప్పిపుత్తెంతురె = చెప్పిపంపుదురా ఇట్టియాఱటన్ = ఇంతయాదరణచే యుధిష్ఠిరుండు మదిఁ బ్రియమందెన్ = మనస్సున సంతోషించెను దానన్ = అంతమాత్రమున తనయాళులు = తనచేనుండు ...గ్రామములు ఏవురకున్ = ఐదుగురికి ఐదు, సుయో

ధనుఁగ ఇచ్చునో=ఇచ్చునేమో ఈ=ఇచ్చక [illegible] పొందిన [illegible] అనిమనస్సుతో ఆత్రపడ అన్నదమ్ములన్=అన్నదమ్ములను [illegible] పొందుటను [illegible] మెఱుపెట్టనా ?

తా॥ అంతగౌరవహీనములగు పనులుచేసి [illegible]మునుండి [illegible] సంజయునిచే నుపచారవాక్యములు చెప్పపంపినమాత్రముననే వీరిద్దఱకును [illegible]ము ఇచ్చునేమో! ఐశ్వర్యమదమాలిత యన్నలు తమ్ములను పొందుకలరింకను [illegible]

చ॥ తన మునుపట్టినపున్నము [illegible] ♦ తమ్మునిపై [illegible]లకూర్మి పెర్మి [illegible]
జగపతి [illegible] యద ♦ సక్రమ రాజ్య [illegible]
అను కొడ బాటుగిల్లిన నె ♦ [illegible]
రవరోసి నాసలెమి యని ♦ [illegible] లోకము వారు కేశవా

టీ॥ కేశవా! తన మునుపట్టన్నము=ముందుపడినయపమానము [illegible] తమ్ముఁడగు దుర్యోధనునిమీఁద కల=ఉన్నట్టి [illegible] ప్రేమయొక్క విశేషము చేత ఈజగపతి=ఈరాజు [illegible] సహించి [illegible] అది [illegible] రాజ్యము [illegible] భాగములేక [illegible] చేతగానితనము [illegible] అనరో [illegible] అని [illegible]

తా॥ శ్రీకృష్ణా! ఈ ధర్మరాజు కౌరవసభయందు [illegible] తమ్ముఁడగు దుర్యోధనునిపై [illegible] సహించు [illegible] మేము రాజ్యమున భాగముకొఱకు సంధి [illegible] లోకులు [illegible] వీడచెనవగా! [illegible] లోకములోని [illegible] ధర్మ [illegible] తయారయే [illegible]

శా॥ [illegible] ♦
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] వారు బ్రాహ్మణులె యే ♦ [illegible]॥

టీ॥ [illegible] తమకున్ [illegible]=అంతటిలోపములు రూపింపగదా=ఆరోపింపబడుట ఏలా విచారింపన్=యోచింపఁగా మేలు=మంచి వారిక=కౌరవులు [illegible] లభించినది [illegible] చూచినన్ తాము=తాము పోరన్= యుద్ధమున సాధింపన్=గెలుచుటకు చాలరో=చాలరేమో! [illegible] తలంపేని=ఉద్దేశ్యముండెనా! [illegible]=సందేహించుటకు [illegible]=సమయము! ఏకైక [illegible] వారు=శత్రువులు బ్రాహ్మణులె=బ్రాహ్మణులా!

తా॥ [illegible] ఉపము [illegible] దునట్లుగా లోపలు తమ [illegible] లోపము [illegible] కొనుక [illegible] [illegible] సికొనవలెను ? [illegible] [illegible] లాభకరమైయున్నది కౌరవులం [illegible] వారిని గెలువజాలవ [illegible] యుద్ధమున జయించుతెలంపుండినన్ సందే [illegible] కిది సమయమా! [illegible] [illegible] యుండిన వారిలోపములను సహించుట ధర్మముగా నుండునుగదా

ఉ॥ ఓట [illegible] యేయు [illegible] ♦ మోహమునుచిత్తమునందు లేదు [illegible] ।
[illegible] [illegible] ♦ మానము యెక్కుడు [illegible] గాక యు ।
[illegible] ♦ చొప్పలు పుట్టనైన [illegible] ।
[illegible] ♦ పోదురో కొనలనుండ నచ్యుతా ॥

టీ॥ అచ్యుతా! సుయోధను చిత్తమునందున్=మనస్సున ఓటభయము ఒకంతి యేనియును=కొంచెమైనను లేదు నీవాటున్ [illegible] చెప్పినట్లువచ్చ [illegible] మానము=పెద్దఅహంకారమె ఎక్కుడు=గోపముగా పూనుంగాక=వహించు [illegible] టన్=కౌరవులకు [illegible] [illegible] పుట్టినన్=యుద్ధమెజరుగుచున్నతు తెల్పడ [illegible] పాండవులు పోలునకున్=యుద్ధమునకు ఇచ్చగింపుదురో=ఇష్టపడుదురో [illegible] అడవులలోన [illegible] పోదురో

తా॥ అచ్యుతా! దుర్యోధనుని మనస్సున [illegible] [illegible] [illegible] [illegible] పోయెదరు [illegible] యుద్ధమునకు [illegible] పాండవులు [illegible] [illegible] పోవుదురో

[illegible] ♦ [illegible] ।
[illegible] ♦ [illegible]
[illegible] భంగిసెయక [illegible] ♦ [illegible] మిం ।
[illegible] వలదు ♦ [illegible] చేయుడు [illegible] ॥

టీ॥ [illegible] అంటిన్ [illegible] ఇంకను [illegible] [illegible] ఉచితంబున్=తగినవిధమును చూచి మనకార్యమున్ మీ [illegible] [illegible] చెడంగాన్=చెడునట్లు ఒకభంగిన్=ఏదో యొకవిధముగ చేయక తగన్ [illegible] తోడి సంధి=కౌరవులతో మైత్రి మీకైనతెఱంగునన్=మీకుసాధ్యమైనట్లు నేర్పు [illegible] ఉపాయములు ఏర్పడన్=తేటపడునట్లు వలసినట్లులు=చేయవలయువిధమునన్ చేయుండు

తా॥ నేనిటు చెప్పితినని యాయాసపడనక్కరలేదు నీవును రాజును తమ్ములును తగినట్లు యోచించి మనకార్యము మీ పెద్దతికము సెడునట్లుగా నెదో విధము సెయక మీ నేర్పు [illegible] కౌరవులతోడిసంధి తగినవిధమునం జేయుండు

వ॥ అని మఱియు నిట్లనియె

[illegible]

ఉ॥ ఆట [illegible] సలము ♦ సందులను [illegible]
మాటలకోం [illegible] ♦ [illegible] ముం [illegible]
[illegible] ప్రేలెద [illegible] ♦ [illegible] నీనుగాం [illegible]
[illegible] మాంపిపి ♦ [illegible] విషే [illegible] ॥

టీ॥ [illegible] పోకయుఁ అ[illegible] [illegible] ములమటము [illegible] ములను [illegible] కటయు [illegible] చి [illegible] మాట [illegible] మాటనోరి [illegible] దుల చెప్పెదెదాసను [illegible] ముసదుఁ [illegible] అక్క [illegible] ముచేతి [illegible] నము [illegible] ముఁ [illegible] ముసు [illegible] విఱిచిన మాని [illegible] తెలవి [illegible] నేయుచుండగా

తా॥ [illegible] ముల యనుపేద [illegible] గాంచి [illegible] సమయమున [illegible] దానాకటపె [illegible] నిల [illegible] [illegible] నదానసుగాను [illegible] తెగివి [illegible] యుండుగా।

[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]

[illegible] వొచ్చితిఁ [illegible] [illegible] సాంకుగాయనకి, [illegible] గాంచితి [illegible] పుత్రుఁ [illegible] పడకలఁ [illegible] నహాయమును కాంచితిఁ [illegible] జనాభ [illegible] విగ్రహము చేసి [illegible] [illegible] పొందిన [illegible]

తా॥ ఏద్మమును నాపియందుఁ లవాఁడా! దేవతలంగార్చి మాతండ్రిచెసిన య[illegible] మున వారి యను[illegible] [illegible] నదానను ప్రఖ్యాతిగాంచిన భరతవంశమునఁ [illegible] ఖండగు పాండురాజనకుం గోడలినైతిని లోకముచేఁ గొనియాడంబడిన భర్తలను [illegible] తిని [illegible] బరాక్రమమందును జలింపని కొడుకులంగాంచితిని [illegible] మగతోడఁ [illegible] సహాయముసు గలదాననైతిని [illegible] విషయముచెతెను [illegible] [illegible] దానను

వ॥ అప్లు గాక

క॥ నిన్ను సుభద్రకంటెఁ గను ♦ నెయ్యము గౌరవముం దలిర్ప సం ।
భావన సేయు దిట్ట [illegible] ♦ పంకజనాభుఁ డుండ [illegible] ।
[illegible]వభృథంబుఁ [illegible] ♦ మై పెనుపొందినవే [illegible] ।
[illegible] ♦ [illegible] లోర్తురే ॥

టీ॥ [illegible] సుభద్రకంటెన్ = నీచెల్లెలగు సుభద్రయందుకంటెను కడున్ [illegible]ముచే = స్నేహమున గౌరవముచే = మన్ననయు తలిర్పన్ = అతిశయించునటు సంభావనచెయుదువు = ఆదరింతువు ఇట్టివనున్ పంకజనేత్రు = కమలాక్షు ఒకండు రాజసూయావభృథంబు సంపుకన్ = రాజసూయయాగదీక్షను గడపటచేయఁబడిన స్నానముచే శుచియై = పవిత్రమై పెనుపొందిన = గౌరవము [illegible] వేణిన్ = సిగముడిని పట్టి ఈయెవ్వరు = ఐదుమందియు [illegible] పరిభవన్ = [illegible] కూటములోనిక ఈచొప్పున్ కులాంగనలు = సంసారముగలుగు స్త్రీలు ఇట్టి [illegible] = సహింతురా!

[illegible] సుభద్రయందు కంటె నాయెడ స్నేహమును గౌరవము [illegible]యింపగా [illegible] ధర్మజుండొనర్చిన రాజసూయయాగము [illegible]డిన యవభృథస్నానముచేఁ పవిత్రమైన [illegible]నెంద్ర[illegible]లముడిని పట్టి యొకండు పెక్కండ్రు గల సభలోని [illegible] నీడ్చెను ఇట్టియవమానమును సంసారయుంగు స్త్రీలు [illegible]

[illegible] చెప్పి [illegible]
[illegible] ♦ [illegible] ।
[illegible] ♦ [illegible]
[illegible] ♦ పచ్చ్యు [illegible]

॥ [illegible] ముతో [illegible]
[illegible] చూచి [illegible]
[illegible] విశ్వాసముతో [illegible]
[illegible]

[illegible] ముతోనుండిన [illegible] పటములు [illegible] పవిత్రకతో [illegible] దలంపుగు

[illegible] ♦ [illegible] ।
[illegible] ♦ [illegible] ।

[illegible]

[illegible] కోటి [illegible] ◆ [illegible]
పరవృష మోహ చేయుము [illegible] ◆ [illegible] ।

టీ॥ [illegible] అప్పుడు
[illegible] మనుష్యుదిద్దరికి
[illegible]
[illegible] శ్రమముగ [illegible] చేయుదునో అటు
గాక పాదమై=ధర్మ కారము వారికి [illegible] పరవృడ [illegible] పాపతనము [illegible]
చేయుదునో నిశ్చయింపుమా ।

తా॥ [illegible] తెలివి [illegible] ఒకరిలో [illegible]
మాన [illegible] అంతటి [illegible] మనుష్యుం [illegible]
నేనును శీఘ్రముగాంబోయి [illegible] మె చెయుదునో దర్మ ప్రకారము వారిం [illegible]
చాకిం చేయుదునో నిచ్చయింపుము [illegible] ।

వ॥ అని యన్నిగింవి

ఉ॥ ద్రౌపది [illegible] ◆ [illegible] వెంద్రుకల్
[illegible] ◆ [illegible] మహో [illegible]
[illegible] ◆ [illegible] విపా [illegible]
[illegible] ◆ [illegible] దిగ్గనరేచి యూ [illegible] ।

టీ॥ [illegible] ద్రౌపద్యా [illegible]
[illegible] పడి చేలి
[illegible] మహా మెజంగ
[illegible] వెలియాప [illegible]
[illegible]
[illegible] కన్నులయం
[illegible] చె [illegible] పండన్

తా॥ ద్రౌపది [illegible] ముడిని [illegible] వెంద్రకలు
[illegible] ప్రకాశించి ప్రేలుచుం
[illegible] తటాలునలేచి
[illegible]

వ॥ [illegible] పెట్ట యిట్లనియె

ఉ॥ [illegible] ద్రవ్వి పోయె ◆ దక్కినయవి కా ।
[illegible] సమయమున దలంపవలయు ◆ సచ్యుత వీనిన్ ॥

టీ॥ అచ్యుత [illegible] దుశ్శాసనుని చెతివ్రేళ్లు తగిలి సగము
తెగ్గిపోయెన్ [illegible] కౌరవు [illegible]

[illegible] తీరు మాటలు యవసరముగ [illegible] యందు జరుగు మాటలసందర్భమున అలం పలయుగ సూచింపవలయును

తా॥ [illegible] దుశ్శాసనుడు సభకు [illegible] తెచ్చి [illegible] వానిచేతివ్రేళ్లు అగిలి [illegible] తెగిపోయినవి [illegible] జరుగుమాటల [illegible] యింపవలయును

వ॥ ఈవెండ్రుకలు పట్టి ♦ యీడ్చినయా [illegible] దోలుతగా [illegible] ♦ దుస్ససేను ।
[illegible] వింతలింతలు ♦ తునియవై చెదర [illegible] యున్నగని [illegible] ♦ కాలుగాకి ।
[illegible] బిచ్చె యిది పెనుగిన పట్టెన ♦ భీమసేను ।
[illegible] గాండివ [illegible] పహించు ॥

[illegible]॥ కష్ట[illegible] ♦ గాల్పనే యిట్లు । [illegible]ములు పడినధర్మ ♦ నందనుండు ।
నేను రాజ [illegible] ♦ [illegible] గిన్నారు । గాన [illegible] యమైతి ♦ మేని కృష్ణ ॥

టీ॥ ఈవెండ్రుకలు పట్టి ఈడ్చిన ఆచేయి [illegible]గాక= ముందుగా పోరి [illegible]= యుద్ధమున దుస్ససేనుతనువు= దుశ్శాసనుని దేహము ఇంతలింతలు= చిన్నచిన్న తునియలై= తునుకలై చెదరి రూపఱ రూపమేచెడ [illegible]= [illegible] [illegible] [illegible] తాపము ఆఱుగ [illegible] కాక [illegible] ఈయగ్ని అలుపారగ [illegible] పొనుపడున [illegible] పెనుగడగ పెద్దగదను [illegible] [illegible] భుజయుగ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నులు అవమానములను [illegible] పొందిన ధర్మనందను [illegible] రాజు దుర్యోధను [illegible] [illegible] శేషమును [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

తా। ఈవెండ్రుకలు పట్టి యీడ్చినదుశ్శాసనుని చేయియు [illegible] [illegible] [illegible] జిన్నచిన్న తునకలై నలుదిక్కుల బడి రూపు చెడి యుండ [illegible] చూచెడ [illegible] శ్రీకృష్ణా! అట్లు [illegible] పడిన ధర్మరాజును నేనును [illegible] [illegible] పెట్టుచున్న దుర్యోధనుని [illegible] గన్నులనిండ జూచె [illegible] పెద్దగదను బట్టి యున్న భీముని భుజబలమును [illegible] గాండివమను విల్లు నెప్పుడు ధరించియుండు నర్జును విశేషశక్తియు [illegible] ఇక [illegible] మనుచుండ్రు [illegible] (1)

ఉ॥ నెట్టన యిట్టియల్క మది ♦ [illegible] ర క్కసతాల్మి [illegible] ।
గిట్టినయట్లు పెద్దయును ♦ గాలము [illegible] నాలు [illegible] ।
బుట్టదు దుష్టనిగ్రహము ♦ పూని జగంబులు గాచుచట్టిలో ।
బుట్టు [illegible] దేజము ♦ [illegible] గిల్ల [illegible] ॥

[illegible]

[illegible]

[illegible] యాగము [illegible]

టీ॥ అవి [illegible] [illegible]
యల్క్ = ఈ [illegible] గమున చి[illegible] [illegible] [illegible] [illegible]
నెట్టినన్ [illegible] [illegible] మనస్సు [illegible] [illegible] [illegible] [illegible] ంపింప [illegible]
పూని [illegible] [illegible] = శోకము [illegible] చించు [illegible] [illegible] [illegible] జమునన్ —
ప్రతాపముచే [illegible] = ఒప్పి [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
మంటకు ఆయు[illegible] నాశము [illegible] [illegible] [illegible]

తా॥ [illegible] [illegible] నిన్నుతో [illegible] [illegible] రాక్షసుడు పట్టి [illegible] [illegible] [illegible]
మూసి పెట్టినట్లు [illegible] [illegible] [illegible] కష్టముతో [illegible] సంవత్సరిప్పియుంటిని [illegible] కష్టలను [illegible]
శోకములనురక్షించు నాతోడ [illegible] [illegible] ప్రతాపముచే నొప్పిన [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] నేను [illegible]

శ్రీకృష్ణు[illegible] ప్ర[illegible] మొరార్చుట

వ॥ అనుమ నెలుంగు రాఁ బడ నెడ్చిన యాజ్ఞసేనిం గృపాయత్తచిత్తుండయి
నారాయణుం డక్కాంత నూర్చుండ నియమించి కన్నీరు [illegible] వెన్నెరివేని
ముడివనుం [illegible] [illegible] [illegible] యమ్మానినికి [illegible]

టీ॥ అనుచున్ [illegible] [illegible] [illegible] = [illegible] [illegible] [illegible]
యాజ్ఞసేనిన్ = ద్రౌపదిని కృపాయత్తచిత్తుండై = దయగలవాడైనవాడు [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] = [illegible] కూర్చుండన్ నియమించి = [illegible] కన్నీరు తుడువన్
వెన్నెల = అలవెఱ్ఱుకలు ముసువన్ = ముడవేసికొనుకును [illegible] [illegible] [illegible] అమ్మా
నితోన్ = ఆమెతో ఇట్లనియెన్

[illegible] [illegible] [illegible] [illegible] ముద్దియ [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]

టీ॥ ముద్దియ = చిన్నదాన [illegible] [illegible] [illegible] ప్రముచ్చి[illegible] = [illegible]
[illegible] లేదు వృకోదరుండున్ — భీముండును = [illegible] దున్ [illegible] [illegible]
[illegible] = సహాయముగా జనవంద్యుడు — [illegible] చే [illegible] బడినవాడు ధర్మనుతుండు
[illegible] = ఆజ్ఞాపించగా [illegible] = పూని [illegible] = [illegible] [illegible] మెయ్యగన్ —
నీకు [illegible] యగునట్లు చేసెదిగాక = చేయుదును వేరొండు = మఱియొ [illegible] అను
[illegible] = అనుకూలింప నేర్చునె = అగునా దురాత్ములు — చెడ్డబుద్ధిగలవారు కౌరవులు
ఉర్విన్ = భూమిని ఇత్తురె = ఇత్తురా!

తా॥ [illegible]! నీవు దుఃఖముచే జీర్ణింపనక్కరలేదు భీమసేనుండు నర్జునుఁడు
నాకు సహాయులైరాఁగా ధర్మజుం డకార్యముం జేయుఁడని యాజ్ఞసేయఁగా నేనేపూనుకొని

నిజస్వామికిం దృష్టియుక్తుల్లు ... బుద్ధిప్రదము నాశముసేయుదురు ఎంతకంటె ... స్వామికలుగఁబోదు కౌరవులు భూమినిమ్మువారుగారు

క॥ లలనా యుడుగుము నీయే । డ్పులకోలఁదియె కురునృపాల • పుత్రకళత్రం ।
బులయేడ్పు లింక వానిం । గిలకల నవ్వుచు వినంగ • గాలం బయ్యెన్ ॥

టీ॥ లలనా=చిన్నదాన! ఉడుగుము = చాలింపుము కురునృపాల = ధృతరాష్ట్రుని యొక్క పుత్రకళత్రంబుల=కొడుకులభార్యలయొక్క ఏడ్పులు నీయేడ్పులకోలఁదియె= నీ యేడ్పు నంతటివే యగును ఇంకన్ వానిన్=ఆయేడ్పులను కిలకల నవ్వుచున్, వినంగన్= వినుటకు కాలంబయ్యెన్=సమయమువచ్చినది

తా॥ చిన్నదానా! నీయేడ్పును చాలింపుము ధృతరాష్ట్రుని కోడండ్రయేడ్పులు నీ యేడ్పుపాటి కాకమానవు మీఁదు మిక్కిలి వారియేడ్పులను గలకల నవ్వుచు నీవువినుటకుం దగుకాలము సమీపించియున్నది

క॥ యమసుతహోమఘంటాకారా । రము విని యుత్సాహలంబు • దలకొత్తెడి చి ।
త్తములు గలకౌరవుల కి । ష్టము లగునే సంధికార్య • శాంతవచనముల్ ॥

టీ॥ యమసుత—యముని కొడుకగు ధర్మరాజుయొక్క హోమఘంటికానాదమున్= ఘంటలచప్పుడును వినన్—వినుటచే ఉత్సాహలంబు—ఉత్సాహము దలకొత్తెడు—కలుగు చున్న చిత్తములుగల—మనస్సులుగల కౌరవులకున్ సంధికార్య – సంధిని జార్చిన శాంత వచనముల్=చల్లనిమాటలు ఇష్టములగునే= ఇంపగునా!

తా॥ యమధర్మరాజు హోమము చేయుచున్నపుడు గట్టియున్న ఘంటలధ్వనిని వినుచు ... సంధిని యెరుగు చల్లనిమాటలు వినుటకు మనస్సులు గలుగునా!

క॥ మొదల విధినియతియిట్టి । ద్ది యనుచు నందురు పెద్ద లది ఘటింపక పోదు ।
మదిఁ జూచి చెప్పితిని । జ్జము మేరువు దిరిగినేని • పాంచాలసుతా ॥

టీ॥ పాంచాలసుతా=పాంచాలరాజపుత్రీ! మొదలన్=మొదట విధి=దైవము యొక్క నియతి=నియమము ఇట్టిది=ఇట్లుండునని పెద్దలు అందురు=చెప్పుదురు అది ఘటింపకపోదు=జరుగకపోదు ఎన్—నేను మదిన్=మనస్సున చూచి చెప్పితిన్=చెప్పిన యెడల మేరువు తిరిగినేని=మేరుపర్వతము అల్లకల్లోలమైనను తప్పదు=తొలఁగదు

తా॥ మొదట దైవముచేసిననియమము నిట్టిదేయని పెద్దలువచింతురు అదిసంభవింపకపోదు నేను మనస్సునయోచించి చెప్పితి నేని మెరుపర్వతము అల్లకల్లోలమైనను నామాట తప్పదు

విశేషార్థము — ఈపద్యమున శ్రీకృష్ణమూర్తి తన యీశ్వరత్వము లోకమునకుం దెలియునట్లుగా విధినియతియిట్టిదని పెద్దలుచెప్పిరనుట తనమనస్సున యోచించి చెప్పినమాట తప్పదనుట స్పష్టపరచుచున్నవి శ్రీరామమూర్తియు "శ్రీరాముఁడు రెండుమాటలాడువాఁడు గాఁడని" చెప్పెను

తే॥ పూని పలికెద వినుము రిపుల యం ... యుజ్జ్వల ... మేతు
లై పవాం ... కుమారుల యధిక విశేష ... చెదు తెదవు తే ... దంబి॥

టీ॥ పూని—అక్కరతో పలికెదన్—చెప్పుచున్నాను వినుము రిపులయ బున్=శత్రు నాశమును చేసి ఉజ్జ్వల=ప్రకాశించు ... ప్రాభ్యలక్ష్మి = ప్రాభ్యమను సంపదతో సమేతులై=కూడి గెలిచిన పాండకుమారుల అది ... ము = విశేషముగు పండుగను ఈవు = నీవు చూచెదు=చూడంగలవు ... తేమ=ఆలస్యముండదు ఇది నిజము

తా॥ నేనెంత ... తో చెప్పెద మాటలువినుము శత్రువుల నిర్మూలముచేసి ప్రకాశించెడి పుణ్యమను భాగ్యముతో కూడినవారైన పార్థులు దేవేంద్రునివలె భోగము లనుభవింపగా నీవు చూడంగలుగుదువు, ఇందులకాలస్యమేమాత్రము గలుగదు సత్యము

క॥ అని యూఱడిలంగ బలికిన । విని యంకలిదేఱుచి ... వృత్తిగలుగునం ।
గన యేద్పుడిగెం దగ ... డిట్లని పలికె నప్పు ... డెంద ...॥

టీ॥ అని ఊరడలంగన్ = నెమ్మదిగలుగునట్లు పలికినన్= కృష్ణుండుపలుకగా విని అంకలిదేఱు=సంశయముమానిన చిత్తవృత్తి =మనోవ్యాపారము లుగన్ అంగన=ఆ ద్రౌపది ఏడ్పుడిగెన్ ... నుడు—అర్జునుడు గోవిందునితోన్ అప్పుడు ఇట్లనిపలికెన్

తా॥ అని శ్రీకృష్ణుండాడిన శాంతవచనములచే మనస్సునందలి సంశయము మానగా ద్రౌపది దుఃఖపడుట మానెను అపుడర్జునుడు శ్రీకృష్ణునితో నిట్లనియె

తే॥ పాండుపుత్రులు ధార్తరాష్ట్రులు ... త్రి ... కం ... వినుకొక్క
... పకావున ... పురము ... వచియు ... యు ... వితె
హి ... ము

... పుండరీక ... తెల్లతామరపువ్వు పంటి కన్నులుగలవాడా పాండుపుత్రులు ... ల ... బం ... ముల ... ఒకరూప—ఒక్కతీరు ... ఎరు పు ... దున్ ... — ... రెండు ... ఇది ... అనకూలము

తా ... లు ... మ ... మా ...
... దము చే ... ను ... ముల ... చేయుము

క ధర్మార్థ ... వినియు ... గి నా ।
మిన్నకయుండు ... యు ... దైవమయె యుంగ ...

టీ॥ ధర్మార్థసంగతంబుగ ... ములు రెంటను గూడునట్లు ధర్మతనయుచెప్ప నట్లు—ధర్మరాజు ... త ... పల్కగన్—మాటలాడ గా ఆదుర్మతులు= ఆచెడ బుద్ధిగలవారు కౌరవులు ... కముదున నున్=మంచిపలికి చొరగయున్నన్—పూనికుండను దైవము యెఱుగన్—ఎరుగవలయుననిని దైవమునకె తెలియును

తా॥ పురుషార్థములగు ధర్మార్థములకనుకూలముగా ధర్మరాజు చెప్పినవిధంబున మాటలాడితివేని దుష్టబుద్ధులగు కౌరవులందున కసమ్మతింపనియెడల దైవమే చేయంగల ... ను

క॥ అని విని కౌరవులకు మీ। కును హితముఁ బ్రియంబుఁ జేయఁ గోరియ కుంతీ॥
తనయాగ్రజుపని ధృతరా। ష్ట్రునికడకుం బోయెదను గ్రహం బ్రీతి మెయిన్॥

టీ॥ అనన్=అనియర్జునుఁడు సెప్పఁగా విని కౌరవులకున్ మీకున్ హితంబు=క్షేమము నయినదియు ప్రియంబున్=ఇష్టమైనదియు చేయన్ కోరియ=కోరియే కుంతీతనయాగ్రజు పనిన్=ధర్మరాజు యొక్క కార్యమున కడుం బ్రీతి మెయిన్=మిక్కిలిసంతోషముతో ధృత రాష్ట్రునికడకున్ పోయెదన్

తా॥ అనియర్జునుఁడు పలుకఁగా విని శ్రీకృష్ణుండు కౌరవులకును మీకును క్షేమమును సంతోషమునుజేయఁ దలచి ధర్మరాజు యొక్క పనికై ధృతరాష్ట్రుని యొద్దకుఁ జనుచున్నవాఁడను

క॥ అని పలికిన హరిధర్మవ। చనముల తెఱఁగున కజాతశత్రుఁడు చిత్తం।
బునఁ బొంగి యట్ల చేయుము। మనని శ్చయ మిదియ దీని మఱువకు మనఘా॥

టీ॥ అనిపలికిన హరిధర్మవాక్యములపద్ధతికిన్ = శ్రీకృష్ణుని న్యాయవాక్యములరీతికి అజాతశత్రుఁడు=ధర్మరాజు చిత్తంబునన్ పొంగి=సంతోషించి అట్లుచేయుము మననిశ్చయము ఇదియ=ఇదేను అనఘ=పుణ్యుఁడ! దీనిన్ మఱువకుము

తా॥ అని శ్రీకృష్ణుండాడిన న్యాయవాక్యములకు ధర్మజుండు సంతోషించి యట్లే చేయుము మననిశ్చయ మింతయే సుమా!

వ॥ అని కార్యంబు నిశ్చయించి దినశుద్ధి నిరూపించి నారాయణుం జూచి నీనక్షత్రంబు రోహిణి గదా యెల్లి రేవతి నీకుఁ జంద్రతారాబలంబులు గలవు గమనంబునకు రేపకడయ మేలు పయనంబగుట లెస్సయని చెప్పిన నప్పలుకుల కతండు సగౌరవంబుగా నియ్యకొనినం బాండవాగ్రజుండు గొలువుం గలయంగ నుంగొని యెల్లవారును నన నది యట్లకాకయని పలికిన తదనంతరంబ తానునుం దమ్ములుఁ బాంచాలియు బహిర్ముఖులై నుచిర ప్రకారంబున నిజ నివాసంబులకుం జనియె మఱునాఁ డరుణోదయంబునఁ గృష్ణుండు కాలోచిత కృత్యంబులు నిర్వర్తించి నూర్జోపాస్తి సేసి యన్నసమారాధనం బొనరించి భూసురులం బ్రహ్మఘోషంబునకుఁ బ్రయాణదాన ప్రముఖపూజా విశేషంబులం బ్రీతులం గావించి వారల యిచ్చు నాశీర్వాదంబులును సమంతాద్వికసిత దూర్వాంకురాదులునుం గైకొని యుచిత ప్రదేశంబున నుండి సాత్యకి రావించి

టీ॥ అని కార్యంబు నిశ్చయించి దినశుద్ధి=మంచిదినమును నిరూపించి=నిర్ణయించి నారాయణుం జూచి నీనక్షత్రంబు=నీవుపుట్టిన నక్షత్రము రోహిణిగదా! ఎల్లి=రేపు రేవతి=రేవతియను నక్షత్రము నీకున్ చంద్రతారాబలంబులుగలవు=చంద్రునియొక్కయు నక్షత్రము యొక్కయు బలంబులుచాలియున్నవి గమనంబునకున్=ప్రయాణమునకు రేపకడ=ఉదయకాలమే క్షేమకరమయినదగుట లెస్స=మంచిది అనిచెప్పినన్ అప్పలుకు=ఆమాట సగౌర

వం౨ గాఁ=మన్ననతో ఇయ్యకొనినఁ=సమ్మతింపఁగా పాండవాగ్రజుండు—ధర్మరాజు కొలువుఁ= సభను కలయఁ= అంతను కనుంగొని= చూచి ఎల్లవారును వినఁ= విను చుండఁగా ఇది= ఈకార్యము ఇట్లకదా= ఇట్లకదా అనిపలికి తదనంతరంబు= అటు పిమ్మట తానును తమ్ములును పాంచాలియుఁ=ద్రౌపదియు పరివారంబును= సేవకులు ఉచితప్రకారంబుగఁ= తగినట్లు నిజనివాసంబులకుఁ= తమయిండ్లకు చనిరి= పోయిరి మఱు నాఁడు అరుణోదయంబునఁ=తెల్లవారుసమయమున కృష్ణుండు కాలోచితకృత్యంబులు= సమయమునకుందగుపనులు నిర్వర్తించి= చేసి సూర్యోపాస్తి చేసి=సూర్యునారాధించి అగ్ని సమారాధనంబుఁ = ఔపాసనము ఆచరించి= చేసి ధరణిసురులఁ= బ్రాహ్మణులను ప్రణామపూర్వకంబుగాఁ= నమస్కరించుటమొదలుగా ప్రయాణదాన=ప్రయాణముచేయు నప్పుడు చేయుదానము ప్రముఖ= మొదలగు పూజావిశేషంబులఁ= విశేషపూజలచేత ప్రీతు లంగావించి= సంతోషపరచి వారలిచ్చు= ఆబ్రాహ్మణులిచ్చిన ఆశీర్వాదంబులు= దీవెనలు సమంత్ర = మంత్రముతో కూడిన అక్షత= అక్షతలను దూర్వా = గరికపోఁచల అంకుర ములను = చిగుళ్లను గైకొని = గ్రహించి ఉచితప్రదేశంబునఁ =తగినచోట ఉండి. సాత్యకిఁ— సాత్యకియను సమ్మతిని రావించి— పిలిపించి

తా॥ అని కార్యంబు నిశ్చయించి మంచి దినమును జూచి శ్రీ కృష్ణుఁడు జూచి నీవు పుట్టిన నక్షత్రము రోహిణియై వృషభరాశి కావునను రేపు రేవతీ నక్షత్రమైనందునఁ జంద్రుఁడు మీనరాశియం దేకాదశస్థానంబునం జాలియున్నవాఁడు నక్షత్రంబును నారవదై సాధన తారయై యనుకూలంబు గలిగియున్నది ప్రయాణమున కుపయుక్త కాలమె యోగ్యమైనది అని గణకుండు చెప్ప నతఁడు సమ్మతించెను అంతట ధర్మజుండు తన సభవారంజూచి యందఱు నుమానక యీకార్యమిట్లకదా చేయవలయునని పలికి పిమ్మట దమ్ములును ద్రౌపదియుం దానును వారిసేవకులును వారి వారి నెలవులకుఁ జేరంజనిరి మఱునాఁడు వేకువ శ్రీకృష్ణుండు చేయఁదగు కార్యము తీర్చి సూర్యునారాధించి యౌపాసనముంజేసి బ్రాహ్మణులకు నమస్క రించి ప్రయాణకాలముంజేయు దానంబులు మొదలుగా విశేష పూజలచే బ్రాహ్మణుల సంతోషపఱచి వారొసంగిన యాశీర్వాదంబు మంత్రాక్షత లును గరిక చిగుళ్లనుం దెచ్చు కొని తగిన చోటనుండి సాత్యకి యను సమ్మతిని బిలిపించి

(౪)

క॥ మన ప్రజలో గరిపురికిఁ | జను దేరఁగ వలయువారి సవరణతోరం | బని యేర్పడనియమింపు ప్రయత్నమై యే తెమ్ము రిపుభంజనరగ మప్రియమున్॥

వ॥ మనప్రజలలోఁ=మనవారిలో కరిపురికిఁ=హస్తినాపురమునకు చనుదేరఁగవల యు వారిఁ=రావలసినవారిని సవరణతోఁ=ప్రయత్నముతో రండని ఏర్పడఁ=స్పష్ట ముగా నియమించి=ఆజ్ఞాపించి నీవు పయనమై ఏతెమ్ము=రమ్ము

తా॥ మన ప్రజలలో హస్తినాపురికి మనతోడ రావలసినవారిని బహుయత్నముతో వచ్చునట్లు చెప్పి నీవును బయనమై రమ్ము ఇంతయకాక

వ॥ దుర్యోధనుండు దుష్టాత్మకుం డతండు మన్నించు మానుసులనుం గుటిలబుద్ధులగావునఁ జక్రగదాద్యాయుధంబులు సిద్ధంబుగాం బెట్టింప వలయు

ని చెప్పి పనిచి సమయజ్ఞతం బొడసూపి నిలుచున్న దారుకుం జూచి తేరు పూన్పనియోగించిన నతండును మణిగణప్రభాపటలజటిలం బగునరదంబు వన్ని శైబ్యసుగ్రీవ మేఘపుష్పవలాహకంబు లనంబరఁగుతురంగంబులఁ బూన్చి గరుడ ధ్వజం బెత్తి తెచ్చిన నం దానునుం బయనంపుఁజందంబునఁ గట్టాయితంబై జనంబులమాటలకుం బంటువగుచుఁ బుండరీకాక్షుండు మంగళతూర్యంబులు సెలంగఁ జామరంబు లుల్లసిల్ల రథం బెక్కి నయవసంబున గౌదవ సపరివారంబుగా నరుగుదెంచి నాత్యకిం దనరథం బెక్కించుకొని సాంగికంబులైన శుభసూచకంబులు గైకొనుచుఁ బూర్ణకలశ వృషభాది భద్రపదార్థంబుల నవలోకించుచుఁ బుణ్యాంగనలు సేసలొలుకఁ జిత్తంబుప్రసన్నలం బొంద వెడలునప్పుడు

టీ॥ దుర్యోధనుండు దుష్టాత్మకుండు = చెడుహృదయము గలవాఁడు అతండు మిత్రము = వాఁడాదరంచునట్టి మానిసులున్ = మనుష్యులును కుటిలబుద్ధులు = వక్రమగు బుద్ధి గలవారు కావునన్ చక్రగదాద్యాయుధంబులు = చక్రము గద మొదలగు సాధనములు రథంబునన్ పెట్టింప వలయున్ అనిచెప్పి పనిచి = నియమించి సమయజ్ఞతన్ = సమయము నెఱింగి పొడసూపి = కనంబడి నిలిచియున్న దారుకున్ = దారుకుఁడను సారథిని చూచి తేరున్, పూన్పన్ = కట్టుటకు నియోగించనన్ = ఆజ్ఞసేయఁగా అతండు మణిగణప్రభా = రత్న సమూహముల కాంతిచే జటిలంబగు = దట్టమైన అరదంబున్ వన్ని = అమర్చి శైబ్య సుగ్రీవ మేఘపుష్ప వలాహకంబులు = అనంబరఁగు తురంగంబులన్ = గుఱ్ఱములను పూన్చి = కట్టి గరుడ ధ్వజంబున్ = గరుడునివలె కనిపించు టెక్కెమున్ ఎత్తి తెచ్చినన్ = తేఁగా తానును పయనంపు చందంబునన్ ప్రయాణమగు విధమున కట్టాయితంబై = సిద్ధమై జనంబుల మాటలకున్ = జనులయొక్క పలుకులకు పంటువగుచున్ సొంపై పుండరీకాక్షుండు మంగళ తూర్యములు = శుభములగు వాద్యములు సెలంగన్ = మ్రోయఁగా చామరంబులు ఉల్లసిల్లన్ = ప్రకాశింపఁగా రథంబెక్కెన్ అయ్యవసరంబునన్ తోడిన = ఎంతవె సపరి వారంబుగన్ = సేవకులతోఁగూడ అరుగుదెంచిన = వచ్చిన సాత్యకిన్ తనరథముపైకి ఎక్కించుకొని అంగికంబులైన = శరీరమునందగిన శుభసూచకంబులు = శుభ శకునములు కైకొనుచున్ = గ్రహించుచు పూర్ణకలశ = ఉదకముతో నిండిన పాత్రము వృషభ = ఎద్దులు ఆది = మొదలగు భద్ర = శుభకరమైన పదార్థంబులన్ = వస్తువులను ఆలోకించుచున్ = చూచుచు పుణ్యాంగనలు = ముత్తైదువలు సేసలు = అక్షతలు ఒలుకన్ = చల్లుచుండఁగా చిత్తంబు = మనంబు ప్రసన్నతన్ = శాంతతను పొందన్ వెడలునప్పుడు

తా॥ దుర్యోధనుండు దుష్టుండు గావునను వానిమిత్రులు నట్టివారె యగుటచేతను చక్రము గద మొదలగు సాధనంబులు రథంబునం బెట్టింపుము అని చెప్పునంతలో సమయమును దెలిసినవాఁడగు దారుకుఁడను సారథి కనంబడి యెదుటనిలువఁగా వానింజూచి కృష్ణుండు తేరునుగట్టి సిద్ధముసేయుమనియె వాఁడును రత్నముల కాంతులచేఁ దట్టమైయున్న రథంబును సిద్ధపఱచి శైబ్య సుగ్రీవ మేఘపుష్ప వలాహకములను నాల్గు గుఱ్ఱములనుగట్టి

[illegible] ముసు [illegible] సారథ్యంబు [illegible]
[illegible] సనుంజూచుచు [illegible]
[illegible] మొరయుచుండ [illegible]
[illegible] ఆ సమయమున [illegible] శ్రీకృష్ణుండు
[illegible] దేవాలయ [illegible] సముల
[illegible] పాలు మొదలు [illegible]
[illegible] సంతోషముం [illegible]

సీ॥ పాండవ యాదవ ♦ పాంచాల కై కేయ పాండ్యమాత్స్యాదులు ♦ [illegible]
హయరథంబులతోడ ♦ నతి [illegible] వచ్చి [illegible] ♦ [illegible]
[illegible] సంభాషణంబులు [illegible] ♦ [illegible]
విభవంబు మెఱయంగ ♦ [illegible] ♦ [illegible] శుభము
లైన శకునములకు ♦ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]

టీ॥ పాండవ, యాదవ పాంచాల [illegible] కై కేయ పాండ్య మాత్స్యాదులు [illegible] విరాటుఁడు మొదలగువారు [illegible] హయ [illegible] లతో [illegible] ఉత్సాహముతో వచ్చినవారు [illegible] సంభాషణలచేతను సంభా[illegible] విభవము [illegible] ఉత్సవము [illegible] చుండఁగా [illegible] సేనలు [illegible] యుండు ప్రదేశము [illegible] శుభములైన శకునములు [illegible] అరుగుచున్నట్టి [illegible] కదయ [illegible] ప్రేమతో [illegible] పలికెను

[illegible] పాండవులు యాదవులు పాంచాలరాజు కైకేయుఁడు పాండ్యుఁడు మత్స్య దేశపు రాజగు విరాటుఁడు మొదలగు రాజులు రథములు గుఱ్ఱములు ఏనుగులు తోడరాఁగా మిక్కిలి యుత్సాహముతోఁ దనవెంటవచ్చిరి వారినెల్లను శ్రీకృష్ణుండు మన్ననచేతను మాటల చేతను గౌరవించుచు మెల్లమెల్లఁగా మిక్కిలి వైభవముతో సేనలు దిగియుండు ప్రదేశముం దాఁటనపిమ్మట మిక్కిలి శుభకరములుగా దోఁచెడు నా శకునములకు నందఱు సంతోషించు చుండఁగా నిల్లుచనుచున్న సమయమున ధర్మరాజు తనరథమును గృష్ణుని రథమున [illegible] దెచ్చి స్నేహముతో నిట్లు పలికెను

ఉ॥ వచ్చె జనార్దనుం డనుచు ♦ వార్తకుఁ బ్రాణము మేలుకంచెను [illegible] ।
[illegible] ♦ [illegible] ।

వచ్చుటకేఁగి పాండవుల • యందఱమాఁటలు చెప్పి మ్రొక్కుచుం ।
గ్రుచ్చియుఁ గౌఁగిలించుకొని • కుందిన చిత్తమునొప్పి దీర్పుమీ॥

టీ॥ కురువంశ పవిత్రచరిత్ర = కురువంశమును బవిత్రముసేయునట్టి నడవడిగల కుంతి=గా తాయగు కుంతీదేవి జనార్దనుండు=కృష్ణుండు వచ్చెన్ అగిన వార్తకున్ ప్రాణము మేనికంతయున్=శరీరమునకెల్ల వచ్చినన్=రాఁగా సేదదేరున్=ఆయాసమున్ దీర్చుకొనును నీవు అచ్చటికిన్ ఏగి=పోయి పాండవులయందఱ మాటలు=అందఱు పాండవులమాటలు అనిచెప్పి మ్రొక్కుచున్ గ్రుచ్చి=గట్టిగా కవుంగిలించుకొని కుందిన చిత్తమునొప్పి=దుఃఖించిన మనస్సునందలి వ్యాకులమును తీర్పుమీ=నివర్తిచేయుమా।

తా॥ కురువంశమును పవిత్రముచేయునట్టి నడవడిగల కుంతీదేవి జనార్దనుండు హస్తినాపురికివచ్చినాఁడను మాటను విన్నమాత్రముననే కృశించియున్న ప్రాణము దేహమునకంతయు వ్యాపింపఁగా నలసటనుదీర్చుకొనును కావున నీ వచ్చటికిఁబోయి పాండవులందఱుకుశలములఁజెప్పి యామెకు మ్రొక్కి యామెను గాఢముగాఁ గౌఁగిలించుకొని నొచ్చియున్న మనంబునందలి వ్యథను నివర్తిఁజేయుము

చ॥ అడవిం నేఁగుచోఁ దమము • సంపఁగి నెంతయు దప్పి వచ్చిన ।
వ్వాఁడిన మోము దైన్యమునఁ • గాంచెఁ బ్రసుని జూచి చూచి య ।
ల్లోపఁబడి శింపిపోయెలసె • నమ్మలికమ్మ గొంత యింతకున్ ।
బయిపయి పాలలోఁ బడి • బల్లవిఖండము బుగ్గెనుండెఁగదె॥

ఈ॥ అడవిన్ ఏగినాఁడు=పోవుచుండియు మనకున్ అంచగన్ ఎండకై చింతకు ముదఖమ్మ=మిక్కిలి కాయము చేసిన దప్పిక వల్ల పోము దైన్యముతో ముద్ధముదెలుక శిథిలమున పొంగుడు పొంగెను కొన్నిరోజులు ఉన్నను చూచిచూచి అల్లు=ఆస్థితిలో చెడిపోయిన సన్నపు లావెండులకు పాలకు ఇంతకున్=ఇంత దుర్మార్గమునకు దర్శకము చేసి ప్రసాదించిన పోలికతోన్ పాలలోఁ బడిన పల్లవం తోటలో వాడిన కొంచెమును బోలినది

తా॥ నేను వనవాసమునకుఁ బోయియుండినప్పుడు దాహము తీరదైన మా కంట మిక్కిలి దాహము వచ్చినను అప్పుడామె ముఖమునందలి దీనత్వమును కన్నుల నీరును జూచిచూచియు నన్నుఁ జూచిపోవలసివచ్చెను నాఁడునుండి యామె నెమ్మనము దుఃఖముచేతను బాలలోఁబడియున్న చిగురువలె వాడిపోయియుండును

క॥ లక్కయిలు గాలిన దిమొదలు • నైన నెవ్వగకోఁ ।
బెక్కువమలఁ బడుచున్నది । దిక్కెవ్వరు లేనియట్లు • దీనత్వమునన్॥

టీ॥ అక్కటా=అయ్యో మాతల్లి మాతల్లి లక్కయిలుకాలినది మొదలు=లక్కయింటమమునుంచి కాల్చినదిమొదలుగా నెవ్వగతోన్=నిండినదుఃఖముతో దిక్కు=ఆధారము ఎవ్వరును లేనియట్లు=లేనివిధమున దీనత్వమునన్=పేదతనముతో పెక్కుడుములన్=అనేకకష్టములను పడుచున్నది=అనుభవించుచున్నది

తా॥ లక్కయింటి యందును ... మొదలు
మాతల్లి కుంతీదేవి ... ఆనకాలారి మెప్పు ...
క॥ ఏ నడుట ... వై ... మెయ్యె నవి చెప్పుము మీ॥
మేనత్త నూడిడింపుదు । దా నెవ్వ ... గిలప్పు ♦ ... ॥
టీ॥ ఏననుటగాం ... ముప్పై ... తెగు ... మయ
మయ్యెన్=తోలంగు సమయము ... తోరం
బుట్టిన యామెను ఊరడింపుము=శాంతిపఱుపుము ... ఎప్పుడు ...
నీవు కలవు=ఉన్నావు అనుచుండుఁ—అని చెప్పవలదని
తా॥ నేను చెప్పినట్టులుగా " దుఃఖము ... తొలంగునట్టి సమయము వచ్చిన " దని
చెప్పుము మీ తండ్రికిం దోడఁబుట్టినదగు మా ... ను ఉపచారవాక్యములు చెప్పి చల్లఁబఱు
పుము ఆమె తనకు నీవు రక్షకుండవని మాతో చెప్పుచు చెప్పుచుండును
వ॥ అని చెప్పి వెండియు ౧౩
గీ॥ గురు సుబాహ్లీకాది ♦ కురువృద్ధులును సుహృ ... దొంపివ్రులు ... ♦ ధరణి ౧
పతులు।ప్రీతి బొందనెవ్వ ♦ ... మాదగు ... ప ♦ నాదు పలుకు॥
టీ॥ గురుఁడు—ద్రోణాచార్యుఁడు బాహ్లికాది కురువృద్ధు=వాహ్లీకుఁడు మొదలగు
కౌరవవృద్ధులును సుహృత్=మిత్రులు ... ముఖ్యములును, అ ... ధరణిపతు
లున్= ఎల్లరాజులును ప్రీతి బొందన్—సంతోషించునట్లు ఎవ్వరికిన్ ... తగిన వి
మున ప్రణామాది—నమస్కరించుట మొ ... నాదుపలుకున్—నా
మాటను నడుపు—జరుపుము
తా॥ ద్రోణాచార్యుని ను ... మొదలగు వృద్ధుల ... మిత్రుల
కును ఎందువ్రలకును ... రాజుల ... వారి ... విధమున నమస్కరించుట
మొదలగు మర్యాదల చేత నా మాటల ... పుము
క॥ పరమప్రియ ... ♦ ... । ౧
దరమును ... ॥ ౨
టీ॥ అ ... కౌగిలి యిచ్చు
ముతో నాయి—నాకుమాఱుగ ... రిచ్చు
టముతోడను ... మెంచుట ... తోను ... భాషిం
పుము = మాటలాడుము అతఁడు ... ఉభయులను ...
హితుండు—ఆప్తుఁడు
తా॥ పాపము యెఱుంగనివాఁడా ! మి ... కౌగిలి యిచ్చుటతో నాకుమాఱుగా దగ్గర
కౌఁగలించుకొని దగ్గరిచ్చుటముతోడను మెచ్చుకొనుటతోను ఎదుట ... తోమాటలాడుము
ఆయన యుభయులకును సమానుఁడు ... ॥
వ॥ అని ... యుధిష్ఠిరుఁడు ౧౪

ఉ. జనులువినంగ రాజ్యమున ♦ సామునొసంగిలవారమన్న యీ
జగతికార్య నిశ్చయము ♦ సమ్మతి గైకొనిచేసిన న్సుయో
ధనుడు దమ్ములున్ సభులు ♦ దానికిమేమును నియ్యకొందు మొం
డెనిన సపుత్రమిత్రముగ ♦ నద్దెస నందఱ ద్రొచ్చివాతుదున్॥

టీ॥ జనులువినంగన్ రాజ్యమునన్ సాము=సగము కొనంగలవారము—తీసికొం దుము అన్న=అనిన ఈజగపతి=ధర్మజునియొక్క కార్యనిశ్చయము=తీర్మానమును సుయోధనుడును దమ్ములున్ సభికులు సమ్మతిన్=ఇష్టముతో గైకొని=గ్రహించి చేసినన్=అనుకూలము చేసినయెడల దానికిన్ మేమును ఇయ్యకొందుము=అంగీకరింతుము ఒండు=వేఱు విధముగా అనినన్—చెప్పినచో సపుత్రమిత్రముగన్=పుత్రులతో మిత్రులతోఁగూడ అద్దెస నందఱన్=ఆ పక్షమువారి నందఱను ద్రొచ్చిపాఁతుదున్=గుంటత్రవ్వి పూడ్చెదను

తా॥ ఇచ్చట జనులందఱు వినునట్లు రాజ్యముసగము గొందుమని పలికినధర్మరాజుయొక్క తీర్మానమును దుర్యోధనుఁడును వాని తమ్ములును మిత్రులును సమ్మతించి జరిపినయెడల మేమును దాని కంగీకరింతుము అట్లు కాదనినచో వారిపక్షమువారిని వారిపుత్రులతోడను మిత్రులతోడను గుంటలు త్రవ్వి యందఱను బూడ్తుమని చెప్పుము

చ. అనినన్ మెచ్చి వృకోదరుం డితఁడు కా ♦ ర్యంబింత తేల్లంబుగా
గొనరంబల్కెనె యంచుఁ బేరెలుగుసాం ♦ పుంబొందవక్త్రింబు పో
ల్చిన దర్పంబొలయంగ నంగములకుం ♦ జెంగారుసుద్ద్యుంహిత
త్వని గైపొల్చుమహోగ్రసింధురముచం ♦ దంబొందె యొప్పెంగిరన్॥

టీ॥ అనిన్—అని యర్జునుండు పలుకఁగా మెచ్చి—కొనియాడి వృకోదరుండు—భీముఁడు ఇతఁడు=అర్జునుఁడు కార్యంబున్—నిర్ధారించి ఇంత తెల్లంబుగాన్—తేటగా గొనరన్=చక్కఁగా పల్కెనె—చెప్పెనా? అంచున్—అనుచు పేరెలుఁగు—పెద్దగొంతుధ్వని సొంపున్ బొందఁగన్—అందముగ నుండఁగా వక్త్రింబు పోల్చినన్—ముఖము యొక్క యదముచే దర్పంబు=గర్వము ఒలయంగన్—వ్యాపించుచుండఁగా అంగములందు—అవయవములందు జెంగావి—ఎఱ్ఱని గల్గి సుద్దసిందూర హితత్వనిగైగోండ్రింకరించినంత చక్కని మహోగ్రసింధురము=మిక్కిలి యుక్కిన గజేంద్రమువలె ఒప్పెన్,

తా॥ అర్జునుండట్లు గాఁ బల్కిన మాటలు వీనినభీముఁడు ఆనందించి యీ కార్యముం దీర్చి యర్జునుండు తేటగా మాటలాడెంగదా యని పల్కుచుఁ బెద్దగొంతుకతో వ్రక్కించఁగా ముఖకాంతి ప్రతాపమును వెల్లడచేయుచుండఁగా నవయవములకుఁ బెనుఘుమ గల్గించునట్టి ఝంకారధ్వనితో నొప్పెడు భయంకరమైన యేనుంగువలెనై మిక్కిలిగాఁ బ్రకాశించెను

శ్రీకృష్ణుఁడు నారదాదిమహామునులంగని సంభావించుట

క॥ నకులసహదేవులును దా । నికలాతసమంది యిట్లు ♦ నెయ్యము కయ్యం ।
బొక తెరువుచేసికొనుట తడ । యకిరమ్మని పలికరప్పు ♦ డచ్యుతుతోడన్ ॥

టీ॥ నకుల సహదేవులును దారిన్=ఆ వాక్యము వినియుండి=సంతోషించి ఇట్లు=ఈ విధమున నెయ్యము స్నేహము కయ్యంబు=యుద్ధమును ఒక తెఱవు=ఒక మార్గము చేసుకొని తడయక=జాగుసేయక రమ్ము అని అప్పుడు అచ్యుతుతోడన్ పలికిరి

తా। నకుల సహదేవులుకూడ భీమార్జునుల మాటలకు సంతోషించినవారై స్నేహమో యుద్ధమో నిశ్చయముచేసుకొని క్రమముగా రమ్మని కృష్ణునితో చెప్పిరి

వ॥ ఇవ్విధంబున బాండునందనులందఱును గోవిందునకు నయ్యమాటలు చెప్పి యతనిం గౌఁగిలించికొని యథోచితప్రకారంబున విడిచికొని వలగొని మఱలి రి తక్కినవారలు నర్హంబులగు తెఱంగుల నామంత్రితులై మరలిరి మాధవుండును బ్రయాణ సర్వసంభారనిర్వాహకులం గలయంగఁ గని తగినసల్లాపంబులు చేసి కరినగరంబు పెందెరువు గైకొని దారుకుని చతురత్వంబునం దురంగంబుల పటుత్వంబున నత్యంత సమీచీనంబైన యానంబున మనంబలరంజాల వని యొక్కయెడ నారద జమదగ్ని కణ్వాదులగు మహామునులం గాంచి రథంబు డిగ్గి నమస్కరించి సభక్తితాత్పర్యంబున కుశలంబడిగి మీరిందుండుట విజయంబు చేయుటకుం గారణంబేమి సేయంగలపనియెయ్యది నాకానతిండనిన నారాయణునకు నారదుండిట్లనియె

టీ॥ ఇవ్విధంబునన్ పాండునందనులు అందఱున్ గోవిందునకున్ నయ్యమాటలు చెప్పి అతనిన్ కౌఁగిలించికొని యథోచితప్రకారంబునన్=తగినవిధమున విడుకొని=వదలి వలగొని=ప్రదక్షిణముచేసి మఱిడి=వెనుకకు మరలిరి తక్కినవారలు అర్హంబులగు తెఱంగులన్=తగినమార్గమున ఆమంత్రితులై=అనుపంపబడినవారై మరలిరి మాధవుండును ప్రయాణ=ప్రయాణమునకు సర్వసంభార=ఎల్లపదార్థములను నిర్వాహకులన్=మోయువారిని కలయంగనుంగొని=చూచి తగిన సల్లాపంబులుచేసి=మంచిమాటలాడ కరినగరంబు=హస్తినాపురముయొక్క పెందెరువున్=పెద్దదారిని గైకొని=అనుసరించి దారుకుని చతురత్వంబునన్=సారథియొక్క నేర్పుచేత తురంగంబుల=గుఱ్ఱములయొక్క పటుత్వంబునన్=దార్ఢ్యముచేతను అత్యంతసమీచీనంబైన=మిక్కిలిబాగుగానుండిన యానంబునన్=రథముగా మనంబలరన్=సంతోషించుచు చనిచని ఒక్కయెడన్=ఒకచోట నారద, జమదగ్ని కణ్వ ఆదులగు=మొదలుగాఁగల మహామునులన్ కాంచి=కని=చూచి రథంబు డిగ్గి=రథమునుండిదిగి నమస్కరించి సభక్తితాత్పర్యంబునన్=మిక్కిలిభక్తితోడ కుశలంబడిగి=క్షేమమును విచారించి మీరు ఇక్కడకున్ విజయంచేయుటకు=వచ్చుటకు కతంబు=నిమిత్తము ఏమి చేయంగలపని=చేయవలయుకార్యము ఎయ్యది=ఏది నాకున్ ఆనతిండు=సెలవిండు అనిన నారాయణునకున్ నారదుండిట్లనియెన్

తా॥ ఈవిధముగ పాండవులందఱును శ్రీకృష్ణునకుఁ జెప్పందగు మాటలు చెప్పి యాయనం గౌఁగిలించుకొని తగినవిధమున వదలి ప్రదక్షిణముచేసి వెనుకకు మరలిరి తక్కిన వారును దగిన తెఱంగున ననుమతింగొని మరలిరి మాధవుండు ప్రయాణమునకు వలయువస్తువులం దెచ్చుచున్నవారికందఱికిం దగినమాటలాడి హస్తినాపురమునకుం బోవు రాజమార్గము నను

సర్ధించి సారథి రథమును నడపునేర్పుచేతను గుఱ్ఱముల వేగముచేతను మిక్కిలి యందమైన రథమున సంతోషముతోడం బోవుచుండి యొక్కచోట నారదుఁడు జమదగ్ని కణ్వుఁడు మొదలగు మహామునులంగని రథంబునుండి దిగి వారలకు నమస్కారములుచేసి మిక్కిలి భక్తితోడ వారి క్షేమము విచారించి మీరిచ్చటకేలవచ్చితిరి మీకై నేను జేయందగుపని కలదా! సెలవిండని యడిగిన శ్రీ కృష్ణునకు నారదమహాముని యిట్లనియె

సీ॥ అనఘ పుణ్యాత్ముఁడ ♦ వగునిన్నుఁ గనుఁగొనఁ గౌరవసభ నీవు ♦ గారవమునఁ।
బలికెడిపలుకుల ♦ భంగు లాకర్ణింప విదురభీష్మాదులు ♦ వినుతెఱంగు।
నుత్తరంబిచ్చు కా ♦ ర్యోక్తులు నెఱుఁగంగ వేడుక వచ్చిరి ♦ వీరలెల్ల।
ననిచెప్ప విని లెస్స ♦ యట్లచేయుదురుగా కని హరిపల్కిన ♦ నమ్మునీంద్రు॥
లతనిదీవించి నీవుపో ♦ మ్మచటికేము। నరుగుదెంచెద మనిప్రీతి ♦ ననుపనరిగి।
యొక్కపుణ్యాశ్రమంబున ♦ యొద్దమున్న। విడిసి దివసప్రవర్తన ♦ విధులునడిపి॥

టీ॥ అనఘ=పాపరహితుఁడ! పుణ్యాత్ముఁడగు నిన్నున్ కనుఁగొనన్ కౌరవ సభన్ నీవు గారవమునన్=మన్ననతో పలికెడి పలుకుల భంగులు=రీతులు ఆకర్ణింపన్=వినుటకు విదురభీష్మాదులు వినుతెఱంగున్ ఉత్తరంబిచ్చు=బదులు సెప్పునట్టి కార్యోక్తులన్=పనులమాటలును ఎఱుఁగంగన్ వీరలు=ఈఋషులు ఎల్లన్=అందఱును వేడ్కన్=ఆశతో వచ్చిరి అనిచెప్పన్ విని లెస్స=బాగు అట్ల=అట్లె చేయుదురు గాక=చెయవచ్చును అని హరి పల్కినన్ అమ్మునీంద్రులు అతనిన్ దీవించి నీవు పొమ్ము అచటికిన్ ఏము=మేమును అరుగుదెంచెదము=వత్తుము అని ప్రీతిన్=సంతోషముతో అనుపన్=పంపఁగా అరిగి ఒక్కపుణ్యాశ్రమంబునయొద్దన్ మున్న=ముందుగా విడిసి=దిగి దివస ప్రవర్తనవిధులు=పగలుచేయు వైదిక కార్యములు నడపి=చేసి

తా॥ మహాపురుషుఁడవగు పుణ్యాత్ముఁడ! నిన్నుంజూచుటకును గౌరవులసభయందు నీవు మన్ననతో భాషించునట్టి మాటలపద్ధతిని వినుటకును విదురుఁడు భీష్ముఁడు మొదలగు వారట్టిసమయమునందుండురీతియు వారుచెప్పెడు బదులు మాటలును దెలిసికొనుటకు వీరందఱు వచ్చిరి అని చెప్పఁగా మంచిది యట్లె చేయవచ్చును, అని కృష్ణుండు పలుకఁగా నా మును లందఱు నాతనిందీవించి నీవు హస్తిపురికింబొమ్ము మేమును వత్తుమనిచెప్పి సంతోషముతో ననుపఁ గొంతదూరమునరిగి యొక్క పుణ్యాశ్రమముకడ ముందుదిగి మాధ్యాహ్నిక క్రియలు నెరవేర్చి

వ॥ కమలనాభుండు గదలిపోయి సూర్యాస్తమయసమయంబునఁ గుశస్థలంబుం జేరంజనునప్పు డందలి విప్రు లెదురువచ్చి కాంచి నిజనివాసంబులకుం బిలిచినం బ్రసన్నవదనుండగుచు సమ్మార్గంబువలవదని పలికి విశాలరమణీయంబైన బహిరంగణంబునం బటకుటీరప్రకరం బెత్తించి విడిసి తగువారునుండానును వారిగృహంబుల కరిగి యభ్యాగతపూజలం గైకొని వారల సంభాషించి విడిదలకుంజని సమయ సముచితవృత్తిం బ్రవర్తిల్లుచుండె నంతనక్కడ.

టీ॥ కమలనాభుండు కదలిపోయి సూర్యాస్తమయ సమయంబునన్ కుశస్థలంబున్=అనుప్రదేశమును చేరంజనునప్పుడు=చేరంబోయినపుడు అందలి విప్రులు=బ్రాహ్మణులు ఎదురువచ్చి కాంచి=చూచి నిజనివాసంబులకున్=తమయాశ్రమములకు పిలిచినన్=పిలువంగా ప్రసన్నవదనుండగుచు=చల్లనిమోముగలవాఁడగుచు సమ్మర్దంబు=సందడి వలవదని పలికి విశాలరమణీయంబైన=విశాలమైయింపైన బహిరంగంబునన్=వెలుపల పటకుటీరంబులు=డేరాలు ఎత్తించి విడిసి=దిగి తగువారునుందాను వారిగృహంబులకు=ఆ బ్రాహ్మణుల యిండ్లకు అరిగి అభ్యాగతపూజలు=పెద్దలుగావచ్చినవారికిఁజేయఁదగినమన్ననలు కైకొని=గ్రహించి వారలన్ సంభావించి=గౌరవించి విడిసినచోటున్=తాముదిగినచోటునకు చని=పోయి సమయసముచిత=కాలమునకుండగిన వృత్తిన్=వర్తనతో వర్తిల్లుచుండెన్ అంతన్=ఇంతలో అక్కడన్=హస్తిపురమునందు

తా॥ శ్రీకృష్ణుండు తరలిపోయి సూర్యుఁడస్తమించు సమయమునకుం గుశస్థలమును బోటంజేరి యచ్చటి బ్రాహ్మణులు ప్రీతితో నెదురుగావచ్చి తమయిండ్లకు దయసేయుఁడని ప్రార్థింపఁగా సంతోషించిన ముఖముతో సందడివనికిరాదనిచెప్పి మిక్కిలి విశాలమై యింపైన బయలునందు డేరాలువేయించుకొని యందుదిగి తానును దనతోరాఁదగువారును బ్రాహ్మణుల యిండ్లకుంబోయి తగుపూజలంగొని వారలను గౌరవించి తాముదిగిన స్థలమునకువచ్చెను ఇట్లు వసియించి సమయమునకుందగుకార్యమున నుండఁగా నచట హస్తిపురంబునందున

గీ॥ వార్తవినియాత్మకౌరవక్షితీశ్వ। రుండు గాంగేయ గురువిదు ♦ రులను
బుత్రు। సంజయునిఁగర్ణుసైంధవు ♦ శకునిఁబిలువఁ। బనిచితానిట్టులనియె నం
(♦ దనునితోడ॥

టీ॥ వార్తన్=సమాచారమును విని కౌరవక్షితీశ్వరుండు=ధృతరాష్ట్రుఁడు గాంగేయగురువిదురులను పుత్రున్=కొడుకును సంజయునిన్ కర్ణున్ సైంధవునిన్ శకునిన్ బిలువంబనిచి=పిలువంబంపి రప్పించి నందనునితోడన్=కుమారునితో ఇట్టులనియెన్

తా॥ శ్రీకృష్ణమూర్తి ప్రయాణమై వచ్చుచున్నాఁడను సమాచారమును విని ధృతరాష్ట్రుండు భీష్మద్రోణ విదురులను దుర్యోధన కర్ణ సైంధవ శకుని సంజయులను బిలువందగు వారినంపి కుమారునితో నిట్లనియెను

వ॥ కృష్ణుండు పాండవకార్యార్థంబుగా మనయొద్దకువచ్చుచున్నవాఁడు నేఁడు కుశస్థలంబునవిడిసె రేపిందువచ్చునని వింటి మిక్కిలియాశ్చర్యంబునుంగలదే సర్వలోకాభిగమ్యుండగు నమ్మహానుభావునకు మనమభిగమ్యులమైతిమి మనకింత కంటెనుబెంపెయ్యది యతండెవ్వరివలన సంతుష్టుండయ్యె వారికిశుభంబును నెవ్వరిదెసననాదరంబుచేసె వారికిశుభంబు నగుటతప్ప దతనికివలయుపూజలాచరించుటకు సంవిధానంబుసేయుము గృహాలంకరణాది మంగళప్రకారంబులనుష్ఠింపనియమింపు మతనిచిత్తంబునకు నీవిభవంబువలం దనమీఁదిప్రియంబు దోఁచునట్టి తెఱంగున సమస్తంబును సమకట్టుము

టీ॥ కృష్ణుండు పాండవకార్యార్థంబుగాన్=మనయొద్దకున్ వచ్చుచున్నవాఁడు నేఁడు కుశస్థలంబునన్ విడిసెన్=దిగెను రేపు ఇందున్ వచ్చున్ అని వింటిమి ఇట్టి యాశ్చర్యంబునుంగలదె సర్వలోక=ఎల్లలోకములవారిచేతను అభిగమ్యుండు=ఎదురుగాఁ బోవందగినవాఁడు అగు అమ్మహానుభావునకు=ఆ గొప్పతనముంగలవానికి మనము అభిగమ్యులము = ఎదుర్కొనంబడఁదగినవారము ఐతిమి మనకున్ ఇంతకంటెను పెంపు ఎయ్యది=ఏది అతండు ఎవ్వరివలనన్=ఎవరియెడ సంతుష్టుండయ్యెన్=తృప్తిగాంచునో వారికిశుభంబును ఎవ్వరిదెసన్=ఎవ్వరియెడ అనాదరంబు=అలక్ష్యము చేసెన్=చేయునో వారికిన్ అశుభంబున్ అగుటతప్పదు అతనికిన్ వలయు=కావలసిన పూజలు ఆచరించుటకున్=చేయుటకు సంవిధానంబు=ఏర్పాటు చేయుము గృహాలంకరణాది=ఇండ్లనలంకరించుటమొదలుగాఁగల మంగళప్రకారంబులు=శుభకార్యములు అనుష్ఠింపన్=చేయుటకు నియమింపుము=ఆజ్ఞాపింపుము నీ విభవంబునన్=నీవుచేయుమన్ననచే తనమీఁదిప్రియంబు = ఆయనమీఁదనిష్టము తోఁచునట్టితెఱంగునన్ = కనంబడు విధముగా సమస్తంబును=అన్నియును సమకట్టుము=కూర్పుము

తా॥ శ్రీకృష్ణుండు పాండవుల పనికింగా మనయొద్దకువచ్చుచున్నవాఁడు నేఁడుకుశస్థలంబునందిగియెను రేపిచ్చటకువచ్చునని వింటిమి ఇట్టియాశ్చర్యము లోకమునున్నదా? సర్వలోకములవారును దనకెదురుపోవలసినవారై యుండగాఁ దానేమనలనెదుర్కొన వచ్చుచున్నవాఁడఁట మనకింతకంటె నధికమగుభాగ్యమెద్దిగలదు ఆపురుషుండెవ్వరియెడఁ దృప్తుండగునో వారికి మేలును నతృప్తియెవరియెడంగలుగునో వారికింగీడునుదప్పకయగును ఆయనకుందగుపూజలు నడుపుటకై తగుయత్నము సేయుము గృహములనలంకరించుట మొదలగుశుభకార్యములు సేయుటకుందగువారి కాజ్ఞాపింపుము నీవు చేయుమర్యాదలచే నాయనపైనీకు మిక్కిలి ప్రేమగలదని తోఁచునట్లు సర్వంబును సిద్ధపఱుపుము

క॥ అనిధృతరాష్ట్రుఁడు పలుకఁగ ౹ గొనియాడిరి సంతసిల్లి ♦ గురుఁడును భీష్ముం ౹
డునుబాగౌఁగాకన దుర్యో ౹ ధనుఁడుం బరిచారకప్ర ♦ తతిఁ బిలిపించెన్॥

టీ॥ అనిన=ఇట్లుపలికిన ధృతరాష్ట్రుపలుకులు కొనియాడిరి సంతసిల్లి=సంతోషించి గురుఁడున్ = ద్రోణాచార్యుఁడును భీష్ముఁడును బాగౌఁగాకనన్=మంచిదనఁగా దుర్యోధనుఁడును పరిచారకప్రతతిన్=సేవకసమూహమును పిలిపించెన్

తా॥ ఆవిధముగఁబలికిన ధృతరాష్ట్రుని మాటలకు నందఱుసంతోషించిరి ద్రోణభీష్ములుహర్షించిరి దుర్యోధనుఁడు పనివాండ్రను బిలుపించెను

వ॥ ఇట్లుచితపరివారంబు రావించి యతండు

క॥ అలుకుఁడు మృగమదమున ముగ్గులుపెట్టుఁడు కప్పురమునఁ ♦ గుంకుమమునఁ గో ౹
డలుపూయుఁడు మణిదామక ౹ ములుగట్టుఁడు పెద్దకూట ♦ మునసొంపారన్॥

టీ॥ మృగమదమునన్=కస్తూరిచే అలుకుఁడు కప్పురమునన్ = కర్పూరపుపొడిచే ముగ్గులుపెట్టుఁడు కుంకుమమునన్=కుంకుమపూవుచే గోడలుపూయుఁడు పెద్దకూటమునన్=సభామంటపమున సొంపారన్ = అందముగా మణిదామకములు = రత్నములసరులు కట్టుఁడు

తా॥ ఇంట్లను గస్తూరిచే నలికిండు కర్పూరపుపొడిచే ముగ్గులు పెట్టుండు కుంకుమ పూరసముచే గోడలను నలుకుండు పెద్దసభామంటపమున నందముగా రత్నముల తోరణములు గట్టుండు

వ॥ మఱియు నగరెల్లను గొబ్బిళ్ల సంక్రాంతులు చేయుండు [illegible]

క॥ పెనుపుచుజతురత మెఱయ గ। మనయింటను దుశ్శాసను మందిరమున శో।
భనశిల్పములొనరింపు డ। చనుఁడు వృకస్థలమునందు జలువపందిళ్లిడ॥

టీ॥ పెనుపును=గౌరవమును చతురత=నేర్పును మెఱయంగన్=ప్రకాశించునట్లు. మనయింటన్=దుశ్శాసనుమందిరమునన్ శోభన=మంగళకరములగు శిల్పములు = అలంకారములు ఒనరింపుఁడు = చేయుఁడు వృకస్థలమునందన్ = వృకస్థలమను చోట చలువపందిళ్లు=చలువపందిళ్ళు ఇడన్=వేయుటకు చనుఁడు=పొండి

తా॥ గౌరవమును నేర్పును గనంబడునట్లుగా మనయింటను దుశ్శాసనునియింటను నలంకారములు చేయింపుఁడు వృకస్థలమనుచోటం జలువపందిళ్ళు వేయింపుఁడు

వ॥ అది వీడుపట్టుగాఁదగియెడు నని తెలిపి వాసుదేవుండు రేపకడవచ్చునంతకు మున్న యింతయుంగావింపవలయు ననిపనిచి పురంబున నుత్సవంబు చాటుండని నియోగించి వివిధగంధమాల్యంబులు సంపాదింపను మణిభూషణ చిత్రాంబరంబులు సమకట్టను సరసాన్న స్వాదు పానద్రవ్యంబులు గూడంగూర్పను నేర్పరులగు తజ్ఞుల నియమించె నట్టియెడ నాంబికేయుండు విదురున కిట్లనియె

టీ॥ అది విడుపట్టుగాన్=దిగుటకుగా తగియెడున్ అని తెలిపి వాసుదేవుండు=వసుదేవపుత్రుఁడు రేపకడన్=ఉదయమునకె వచ్చున్ అంతకుమున్నె ఇంతయుంగావింపవలయున్ అని పనిచి=ఆజ్ఞాపించి పురంబునన్=పట్టణమున ఉత్సవంబున్=పండగను చాటుండు=తెలియఁజేయుండ అని నియోగించి గంధమాల్యంబులు = గంధమును పుష్పములును సంపాదింపన్=తెచ్చుటకును మణిభూషణ=రత్నములతో నగలను చిత్రాంబరంబులు=నానావర్ణముల వస్త్రములు సమకట్టను=చేర్పను సరసాన్న = రుచిగలయన్నము స్వాదు=ఇంపైన పానద్రవ్యంబులు=త్రాగదగు ద్రవపదార్థములు కూడంగూర్పను=సిద్ధపఱచుటకును నేర్పరులు=తెలివిగల తజ్ఞులన్=సమర్థులను నియమించెన్ అట్టియెడన్ ఆంబికేయుండు=ధృతరాష్ట్రుఁడు విదురునకున్ ఇట్లనియెన్

తా॥ ఆ వృకస్థలమను చోటు శ్రీకృష్ణునకు వసింపఁదగినచోటు గావలయును శ్రీకృష్ణుండు రేపుదయమున నిందులకు దయచేయంగలఁడు ఇంతకు లోపలనె యన్నికార్యములుం గావలయును అని యాజ్ఞాపించి పట్టణంబునం బ్రజలకు శ్రీ కృష్ణునిరాక తెలియంజేయుఁడని చెప్పి నానావిధములగు గంధములును పుష్పములును జేర్పను రత్నాభరణములును విచిత్రములగు వస్త్రములు కూర్పను రుచికరమగు నన్నమును మనోహరములగు ద్రవపదార్థములను గల్పించుటకు నేర్పుగల వారలను నియమించెను ఇట్టిసందర్భమున ధృతరాష్ట్రుండు విదురునితో నిట్లనియె

ధృతరాష్ట్రుఁడు విదురునితో శ్రీకృష్ణునిరాక చెప్పి సంతోషించుట

క॥ వివిధమణిమయరథంబులు । జవనాశ్వంబులును భద్ర ♦ సామజములు ర ।
త్నవిభూషణములు దాసీ । నివహంబులు సాల గృష్ణు ♦ నకు నేనిత్తున్ ॥

టీ॥ వివిధ=నానావిధములగు మణిమయరథంబులు=రత్నములంబొదిగిన రథములును జవనాశ్వంబులును=వేగముగల గుఱ్ఱములును భద్రసామజములు=భద్రజాతియేనుఁగులు రత్నవిభూషణములు దాసీనివహంబులు=పరిచారికల సమూహములు చాలన్=మెండుగా ఏన్ కృష్ణునకిత్తున్

తా॥ రత్నమయములగు రథములు వేగముగల గుఱ్ఱములు భద్రజాతియేనుంగులు రత్నముల యాభరణములు పరిచారికల సమూహములు నేను కృష్ణునకిత్తును

క॥ మనయింట సుయోధనుగృహ । మున దుశ్శాసనుని గేహ ♦ మున నెయ్యదియా ।
తని మాడ్కి కింపౌ యది యె । ల్లను గౌరవమొప్ప నీవ ♦ లయు మనకనఘా ॥

టీ॥ అనఘా! మనయింటన్ సుయోధనుగృహమునన్ దుశ్శాసను గేహమునన్ ఎయ్యది=ఏవస్తువు ఆతనిమాడ్కికిన్=ఆయనచూపునకు ఇంపౌ=ఇష్టమౌ అదియెల్లన్ గౌరవము ఒప్పన్=తగునట్లు ఈన్=ఇచ్చుట మనకున్ వలయున్

తా॥ పాపరహితుఁడా! మనయింటను దుర్యోధనునియింటను దుశ్శాసనుని యింటనుగల వస్తువులలో నాయనకంటికి నెయ్యది యిష్టమై కనంబడునో యదియంతయు నాయన కిచ్చుట మనకుం జేయందగుకార్యము

చ॥ అనవిని యాతఁడిట్లనియె ♦ నంబుజనాభునిఁ ♦ బ్రీతుఁ జేయుకం ।
టను హితమైనకృత్య మొక ♦ టెంగలదే యదిమేలు పాండునం ।
దనులకు నైదయూళ్లు చి ♦ తస్థితి నిచ్చుట కోపమన్నయు ।
న్కిన యిటులొప్పు లక్ష్మి ధర ♦ ణీవర యేమిటవచ్చె జెప్పుమా ॥

టీ॥ అనన్ విని ఆతఁడు ఇట్లనియెన్ అంబుజనాభునిన్=విష్ణుని ప్రీతున్=సంతోషించినవానినిగా చేయుకంటెన్=చేయుటకంటె హితమైనకృత్యము=మేలుసేయు కార్యము ఒకటంగలదె=మఱియొకటియున్నదా! అది=ఆకార్యము మేలు పాండునందనులకున్ ఐదయూళ్లు=ఐదేగ్రామములు ఉచితస్థితిన్=న్యాయముగా ఇచ్చుటకున్ ఓపము=చాలము అన్నయున్కిన=అనియుండఁగా ఇటులొప్పులక్ష్మి=కృష్ణునప్రకారమియ్యఁదలంచునంతటి సంపద ధరణీవర=రాజా! ఏమిటవచ్చెన్=ఎట్లుగలిగెను చెప్పుమా!

తా॥ అని ధృతరాష్ట్రుఁడు వలుకఁగా విదురుండిట్లనియె విష్ణుదేవుని సంతోషపెట్టుటకంటె నెక్కుడగుపని మఱియొకటిలేదు, అదియొమంచిపని పాండవులకు నైదేగ్రామము లిచ్చుటకు లేనిశక్తి శ్రీకృష్ణునకుం గోరినధనములెవ్వియైన నిచ్చుట కెట్లుగల్గెను రాజా! వచింపుము

ఉ॥ నీతల పేనుగంటెఁ నొక ♦ నేర్పున శౌరికెలంచమిచ్చి సం ।
ప్రీతునిఁ జేసి కార్యగతి ♦ భేదము సేయఁగఁజూచె దింత బే ।

లై తిగదె సుమేరు సదృ ♦ శార్థము జూచియుఁ బార్థుఁ బాయునె।
యాతఁడు క్రీడిభక్తియును ♦ నచ్యుతు పెంపును నీవెఱుంగవె ॥

టీ॥ నీ తలఁపున్ ఏను కంటిన్ ఒక నేర్పునన్=ఒకయుక్తిచే శౌరికిన్=కృష్ణునకు లంచమిచ్చి సంప్రీతునిఁజేసి=సంతోషించినవానినిగాఁజేసి కార్యగతిన్=పనియందు భేదముసేయఁగ=కృష్ణునకుఁ బాండవులకు నొద్దిక తప్పించుటకు ఈవు=నీవు చూచెదు=ఆలోచించితివి ఇంత వెఱ్ఱివైతిగదె = ఇంత వెఱ్ఱివాఁడవైతివికదా! ఆతఁడు సుమేరుసదృశార్థమున్=మహామేరుపర్వతమంతటి ధనములు చూచియున్=చూచినను పార్థున్=అర్జునుని పాయునె=విడచునా! క్రీడిభక్తియున్=అర్జునునకుఁ గృష్ణునియందుఁగల భక్తియును అచ్యుతు పెంపును=శ్రీకృష్ణుని గొప్పతనమును నీ వెఱుంగవె_నీవెఱిఁగియేయున్నావు

తా॥ రాజా! నీ యుద్దేశ్యముం దెలిసికొంటిని యుక్తిచే శ్రీకృష్ణునకు లంచమిచ్చి సంతోషపఱచి యాతఁడు వచ్చిన కార్యముం జెఱచి పాండవులను కృష్ణుని వేఱుసేయఁదలంచితివి నీ వింత వెఱ్ఱివాఁడవైతివిగదా! మహామేరు పర్వతమంత ధనముం జూపినను శ్రీకృష్ణుం డర్జునుని బాయఁడు అర్జునునకు శ్రీకృష్ణునందుఁగల భక్తియు శ్రీకృష్ణునకుంగల గౌరవమును నీ వెఱుంగక యున్నావా!

తే॥ అర్జునుఁడు ప్రాణతుల్యుండు ♦ హరికి నట్లు। గాన జలపూర్ణమంగళ ♦ కలశమునకుఁ।
బాద్యమునకును గుశలసం ♦ ప్రశ్నమునకు। మిగుల నొండెవి జనార్దను ♦ మెచ్చఁగావు।

టీ॥ అర్జునుండు హరికిన్ ప్రాణతుల్యుండు=ప్రాణములతో సమానుఁడు అట్లుగానన్ జలపూర్ణ=నీటితోనిండిన మంగళకలశమునకున్ పాద్యమునకున్=పాదములుకడుగుకొన నుదకమిచ్చుటకును కుశలసంప్రశ్నమునకున్=క్షేమమడుగుటకును మిగులన్=మించి జనార్దనునకున్ ఒండు=ఇతరమైనవి మెచ్చఁగావు=తృప్తినిజేయవు

తా॥ అర్జునుండు శ్రీకృష్ణమూర్తికిం బ్రాణములతో సముఁడైనవాఁడు కావున పూజముగా సమర్పించు జలపూర్ణమగు పాత్రమునకంటెను పాదములకొసఁగు నుదకమునకంటెను క్షేమమడుగుటకంటెను మించినవెవ్వియుఁగావు మఱియెవనిచేతను నాయన సంతోషింపఁడు

క॥ మనకడకు నేమికార్యం। బునకై యాతండు వచ్చెఁ ♦ బూనికమైనా।
పని మంజులముగఁ జేయుట। విను మతనిం బ్రియము తనకు ♦ వేయును నగునే।

టీ॥ మనకడకున్ ఏమికార్యంబునకై ఆతండు వచ్చెన్ ఆ పని పూనికమైన్=శ్రద్ధతో మంజులముగన్ = రమ్యముగ చేయుట అతనికిన్ ప్రియము = ఇష్టము తనకున్ వేయున్=అనేక విషయములు ఏలా!

తా॥ ఆయన మనకడ కేపనికై వచ్చెనో యాపని శ్రద్ధతోను జక్కఁగాను జేయుటయే యాయన కిష్టము తక్కినవెవ్వియు లక్ష్యపెట్టఁడు

వ॥ అనిన విని దుర్యోధనుండు దండ్రి కిట్లనియె.

క॥ అది విదురు చెప్పినట్టిద। తుదిఁ గృష్ణుఁడు పాండుసుతుల ♦ తో వేఱగునే।
పదనే యీగికిఁ జొచ్చిన। బెదరి రణరె యొచ్చెమైనఁ ♦ బిమ్మట నగరే॥

టీ॥ ఆది విదురుచెప్పినట్లిద = విదురుఁడు చెప్పినవిధియప్పే తుదిన్ = కడపట. కృష్ణుఁడు పాండుసుతులతోన్ వేఱుగునే_విడచివచ్చునా? పద=పోనిమ్ము నేన్ ఈఁగికిఁ జొచ్చినన్ = ఇచ్చుటకుంబూనిన బెదరిరి = భయపడిరి అనరె=అనిచెప్పరా ? ఒచ్చెమైనన్_కార్యము చెడినయెడల పిమ్మటన్=వెనుక నగరే=నవ్వరా ?

తా॥ విదురుఁడు చెప్పినదే కడపటిమాట కృష్ణుఁడు పాండవులను విడువఁడు ద్రవ్యమిచ్చుటచే మెత్తపడఁడు మనము భయపడితిమందురు కార్యమున లోపముగలిగిన నందఱు నవ్వుదురు

ఉ॥ అతఁడు పూజనీయుఁ ♦ డగు నేనెఱుంగుదు । నైన ధనము లీగి ♦ యనదతనము ।
వచ్చుఁ బెచ్చు పెరిగి ♦ వైరులు గర్వింతు । రేల పగి యడంగు ♦ నిట్టులైన॥

టీ॥ అతఁడు పూజనీయుఁడు=పూజచేయించుకొనందగినవాఁడు అగుట నేనెఱుగుదున్ ఐనన్ ధనములు ఈగిన్=ఇచ్చుటచే అనదతనమువచ్చున్=చేతకానివారందురు పెచ్చుపెరిగి=విజృంభించి వైరులు గర్వింతురు ఇట్టులైనన్ పగి=విరోధము ఏలయడంగున్=ఎందుకుఁదగ్గును

తా॥ శ్రీకృష్ణుఁడు పూజకుందగినవాఁడనుట నాకుందెలిసినదేను అయినను ధనము నిచ్చుటచేతి శక్తిహీనులనుపేరువచ్చును దానిచె వైరులును విజృంభించి గర్వింతురు ద్వేషము తగ్గుటయుం గలుగదు

క॥ అనవుడు భీష్మ డు ధృతరా । ష్ట్రునకట్లను నివునంగొ ♦ డుకు నేమేని ।
చ్చిన నొకటి యీగి లేకు । న్నను వేఱొక్కటి దలంచు ♦ నా కేశవుఁడున్॥

టీ॥ అనవుడున్=అని దుర్యోధనుండు పలుకఁగా భీష్ముఁడు ధృతరాష్ట్రునకున్ ఇట్లనున్ నీవు కొడుకు ఏమేమి_ఏదోకొంత ఇచ్చినన్ ఒకటియున్_ఒకవిధముగాను ఈగిలేకున్నన్=ఇయ్యనిచోటయెడల వెఱొకటియు కేశవుఁడు తలంచునా

తా॥ అని దుర్యోధనుం డాడనమాటలువిని భీష్ముఁడు ధృతరాష్ట్రునకిట్టులనియెను నీవును నీకొడుకును నేదియేని యిచ్చినయెడల నొకవిధమునను లేనియెడల మఱియొక విధమునను కేశవుఁడు దలంచువాఁడుగాఁడు

క॥ విను మతఁడు సేయఁ బూనిన । పని దప్పింపంగ రాదు ♦ పాండవులం దే ।
ర్పను గృష్ణుఁడు రేపిటవ । చ్చిన మేలాపురుషుపనుపు ♦ సేయుము పుత్రా॥

టీ॥ పుత్రా=కొమారుఁడా ! వినుము అతఁడు చేయఁబూనినపని=చేయందలఁచిన కార్యము తప్పింపంగరాదు=తప్పింప సాధ్యపడదు పాండవులన్ తేర్పను=బాగుసేయుటకు కృష్ణుఁడు రెపు ఇటన్ వచ్చినన్ ఆపురుషుపనుపు=ఆయన యాజ్ఞను చేయుము మేలు=మంచిది

తా॥ కొడుకా ! శ్రీకృష్ణుండు చేయందలఁచినపని మనము తప్పింపఁజాలము పాండవులను బాగుపఱచుటకై రేపాయన యిచటికివచ్చినపు డాయనపనింజక్క పెట్టుము దాన మేలుగలుగును

[illegible]

క॥ నారాయణుండు [illegible] హాసము [illegible]
వారును [illegible] యెంతయు గౌరవమున [illegible]

టీ॥ నారాయణుండు [illegible] పలుకునది = చెప్పునట్టి విప్రుడు [illegible] మిక్కిలి గౌరవమునన్ = గౌరవముతో [illegible] పనులు అగున్ = అనుకూలించవు

తా॥ నారాయణుని [illegible] రెంటికి సంబంధించినట్లు చెప్పుచున్నాడు [illegible] వముతోఁ జేయుదురని [illegible] కార్యములు [illegible]

క॥ అనుటయు సుయోధను [illegible] రాజ [illegible]
దిని హరి [illegible]

టీ॥ అనుటయున్ = [illegible] అనన్ = చెప్పిన [illegible] రాజ [illegible] ముఖ్యము [illegible] కృష్ణుడు [illegible] నేను ఈనుగాని = ఇయ్య [illegible] కాక [illegible]

తా॥ అని విష్ణుండు చెప్పినమాటలకు [illegible] రాజ్యము [illegible] కృష్ణుండు చెప్పిన [illegible]

వ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]

టీ॥ [illegible] చేసి [illegible] సర్వవిధములచేత [illegible] జన్మించి [illegible] కట్టి [illegible] విధేయులు [illegible] ద్రుపదుడు మొదలగు [illegible] దేశములు [illegible] తగిన ఉపాయసహాయములు = ఉపాయమును దోడును [illegible] చెప్పుము అనిన [illegible] అతిఘోరం [illegible] అవివిచారంబున [illegible] లోచన [illegible] ఉదుటెక్కిన చిత్తుం

(1) [illegible]

హై=మనస్సుగలవాఁడై వైచిత్రవీర్యుండు=ధృతరాష్ట్రుఁడు కొడుకునకున్ ఇట్లు అనియెన్

తా॥ మఱియొకపనిం జేయుటకుం దలంచితిని దానిని వినుము పాండవులకు సర్వవిధములను దోడ్పడుచుట్టము కృష్ణుండు గావున నాతనింబట్టి కట్టివైచితిమేని ఱెక్కలు విఱిగిన పక్షులవలె మెదలనేరక పాండవులు నాకులోఁబడుదురు వెంటనె వారిబంధువులగు ద్రుపదరాజును యాదవులును విరాటుఁడు మొదలగువారు నాచేతికి లోఁబడియున్నవారగుదురు దేశమంతయు నడ్డములేక సేనొక్కండనే యేలుదును ఇందులకుఁ దగునుపాయమును సహాయంబును సరిపెట్టుకొనవలయును దీనికి నీవేమిచెప్పెదవని యడుగఁగా విని యతనిపాపసంకల్పమునకు మంత్రులుందాను నుడుకెక్కినహృదయములతో ధృతరాష్ట్రుండు కొడుకున కిట్లనియె

క॥ ఓహో యిట్లనుట జగ। ద్ద్రోహం బిమ్మాట మఱువు ♦ దూతత్వంబున్ ।
మాహాత్మ్యంబును ధర్మో। త్సాహంబును విను మబాధ్య♦తకుఁ గారణముల్॥

టీ॥ ఓహో = ఆశ్చర్యము ఇట్లనుట జగత్ = లోకమునకే ద్రోహంబు=హింసచేయుట ఇమ్మాటన్=ఇట్టిపాపపుమాటను మఱువుము దూతత్వంబున్=పొరుగువారిపనికై వచ్చుటయు మాహాత్మ్యంబున్=గొప్పతనమును ధర్మోత్సాహంబును=న్యాయముంగూర్చి తెంపుగ మాటలాడుటయును అబాధ్యతకున్ = ఒకరిచేబాధింపఁబడకుండుటకు కారణముల్=హేతువులు

తా॥ ఔరా ! ఇట్లుచెప్పుట శ్రీకృష్ణున కొక్కనికం బాపముసేయుటగాదు ప్రపంచమునెల్ల హింసించినట్లెయగును ఇట్టిపాపసంకల్పము మఱచిపొమ్ము ! ఇతరులపనికై వచ్చుట గొప్పతనంబుగనుట న్యాయమునకై తెంపుగమాటలాడుటయను నీమూఁడువిషయములలో నే విషయముగలవారిని బాధింపరాదు ఇచ్చట శ్రీకృష్ణుండు దూతయు, సర్వలోకములచేతను బూజింపఁబడునట్టి గొప్పతనము న్యాయమును నిర్ణయించుటకు వచ్చుట యనుమూఁడు విషయములుంగలవాఁడు గావున నాయనంగూర్చి యెట్టిపాపసంకల్పము సేయందగదు తెలిసికొనుము

క॥ ఈకారణములు గల వను। వాకొలఁదియె వాసుదేవుఁ ♦ డది గాకయుఁ గీ।
డే కురువంశమున కతని। రాక యతం డేమి సేసె ♦ రా పాపాత్మా॥

టీ॥ ఈ కారణములు=పైనిమిత్తములు కలవు = వానియెడనున్నవి అను ఆకొలఁదియే=అంతమాత్రమెకాదు వాసుదేవుఁడు=సర్వేశ్వరుఁడు అదిగాకయున్=అంతమాత్రమెకాక అతనిరాక = ఆయనవచ్చుట కురువంశమునకున్ = మనయింటికి కీడే = హానియా ? పాపాత్మా=పాపసంకల్పముగలవాఁడా ! అతండు ఏమిచేసెరా=ఏమితప్పుచేసినాఁడురా ?

తా॥ పైఁజెప్పంబడిన నిమిత్తములు మూఁడును శ్రీకృష్ణునందుఁగలవనుటమాత్రమె కాదు మఱియు సర్వలోకములకుం బూజ్యుఁడగు నారాయణుండు అంతమాత్రముగాక మనయింటి కాయనవచ్చుట హానికరమా ? ఓరిపాపాత్ముఁడ ! మనకాపుణ్యాత్ముఁ డేమియపకారము చేసినాఁడురా !

వ॥ అని యదల్చి నప్పుడు గాంగేయుం డాంబికేయున కిట్లను నీకొడుకు ప్రాణగొడ్డం బైనకార్యంబు సేయం దలంచె దామోదరు నిట్లు సేయం జూచె

నేని తాను ప్రధానులును వినాశంబు నొందు రంతియ యిది సేసిరేమి సేయరైరేమి యమ్మహాత్మునెడ నియపకారంబు విచారించిన దుష్టాత్ములు నష్టాత్ములకాకయనిపలికి యే నిట్టిదాని వినంజాలననుచు మొగంబుగింటువెట్టుకొని దిగ్గన లేచిపోయె ధృతరాష్ట్రుండును దుర్యోధనునితో నిట్టి కొఱగాములు మనంబునం దలంచినప్పుడు సేయంగలవాఁడవు గావున దీనం జేటువచ్చు నుడుగుమయ్యా యనిచెప్పి యతనిం దక్కినవారినిం బోవం బనిచి తగినవర్తనంబునను౦డె మఱునాఁడు

టీ॥ అని అదల్చెన్=కసరెను అప్పుడు గాంగేయుండు = భీష్ముఁడు ఆంబికేయునకు=ధృతరాష్ట్రునకు ఇట్లనున్=ఇట్లుచెప్పెను నీకొడుకు ప్రాణగొడ్డంబులు=ప్రాణములకుపద్రవమగుపనులు తలంచి=సంకల్పించి దామోదరున్=విష్ణుదేవుని ఇట్లుసేయన్ చూచెనేని = పూనినయెడల తాను ప్రధానులున్ = ఈకార్యముంబూనినవారును వినాశంబున్=చేటును పొందుదురు ఇంతియ=ఇంతమాత్రమె ఇదిచేసిరి చేయరైరి ఇమ్మహాత్మునెడన్=ఈపూజ్యునివిషయమున ఈ యపరాధంబున్=ఈ నేరమును విచారించిన=చేయఁదలంచిన దుష్టాత్ములు నష్టాత్ములగుదురు=చెడుదురు కాక=అంతమాత్రమె అనిపలికి ఏను ఇట్టివి వినంజాలన్ అనుచున్ మొగంబున్ కంటిపెట్టుకొని=ముడుచుకొని దిగ్గనన్ లేచిపోయెన్ ధృతరాష్ట్రుండును దుర్యోధనునితోన్ ఇట్టికొఱగాములు=పనికిమాలినపనులు మనంబునన్ తలంచినప్పుడు=అనుకొనినప్పుడే చేయంగలవాఁడవు=చేయందగియుందువు కావునన్ దినన్=ఇందుచేత చేటు=కీడు వచ్చున్ ఉడుగుమయ్యా=చాలించుము అనిచెప్పి తక్కినవారిని పోవంబనిచి=పొండనిచెప్పి తగినవర్తనంబునన్ ఉండెన్ మఱునాఁడు

తా॥ అని ధృతరాష్ట్రుండు కసరెను అప్పుడు భీష్ముండు ధృతరాష్ట్రునింజూచి నీకొడుకు ప్రాణోపద్రవములగు పనులు యోచించి సర్వేశ్వరుఁడగు శ్రీమన్నారాయణునిం గట్టివేయందలంచెనేని తాను దనపక్షపు దుర్జనులును నాశమగుదురు దీనికఫల మింతమాత్రమె ఇట్టికార్యము చేసినను జేయకుండినను పూజ్యుండగు నాయనవిషయమున నిట్టి తలంపు తలంచిన పాపాత్ములు చెడిపోవుదురుగాక యని పలికి యిట్టిపాపపుమాటలు విన నేరనని చెప్పి ముఖంబుముడుచుకొని దిగ్గనలేచిపోయెను ధృతరాష్ట్రుండు కొడుకుంజూచి యిట్టియకార్యములు సేయుటకు మనస్సునందలంచినప్పుడె చేయనుజాలినవాఁడవు కాఁబట్టి యిట్టియోచనలచే హానికలుగును, చాలించుమని చెప్పి వానినిం దక్కినవారినిం బొమ్మనిచెప్పి తాను లోనికింజనియె మరుసటిదినమున

సీ॥ కాలోచితము లగు♦కరణీయములు దీర్చి కమలనాభుఁడు రేప♦కడయ కదలి।
తనుఁ గుశస్థలవాసు♦లనుపరా నంపఱి నాదరంబున నిల్పి ♦ యరుగునపుడు।
(1) గజ్జంబులును బంగ్లు♦ గంధమాల్యంబులుఁ ధృతరాష్ట్రసుతుఁడు పు♦త్తేరఁ బ్రీతి।
నెడ నెడఁ గొని వచ్చి♦యిచ్చిన వాని నెల్లను వేఁక ననుభవిం ♦ చినవిధంబు॥

(1) [illegible]

తే॥ సలిపి యనుభవ మొల్లక చనఁగ నెదురు। బాహ్లిక ద్రోణ భీష్మాది బంధుమిత్త్ర
గణము సర్వభూపాలలోకంబుఁ గురుకు। మారవర్గంబుఁ బుత్తెంచె మనుజ
(విభుఁడు॥

టీ॥ కాలోచితములగు కరణీయములు = కార్యములు తీర్చి = చేసి కమలనాభుఁడు తెప్పరయ = ప్రొద్దునే కదలి పురవాసులు అనుపరాన్ = తన్ను సాగనంపరాఁగా అందఱన్ ఆదరంపన్ = మన్ననతో నిల్పి అరుగునప్పుడు కజ్జంబులన్ = పిండివంటలను పండ్లను మాల్యంబులన్ = గంధములు పుష్పములు ధృతరాష్ట్రసుతులు పుత్తేరన్ = పంపఁగా ప్రీతిన్ = సంతోషముతో ఎడనెడన్ = అక్కడక్కడ కొనివచ్చి ఇచ్చినన్ వానిన్నిను = అవియన్నియున్ వేడ్కన్ = ఆసక్తితో అనుభవించిన విధంబున్ సలిపి = చేసి అనుభవము ఒల్లక చనఁగన్ = పోవుచుండఁగా ఎదురు భూవిభుఁడు = రాజు బాహ్లిక ద్రోణ భీష్మ ఆది = మొదలగు బంధుమిత్త్రగణమున్ = చుట్టములయొక్క మిత్రులయొక్క సమూహమును సర్వభూపాలలోకంబున్ = సమస్తరాజుల సమూహమును గురుకుమారవర్గంబున్ = తనపుత్త్ర సమూహమును పుత్తెంచెన్ = పంపెను

తా॥ ప్రాతఃకాలమునఁ జేయవలయు నైత్యకార్యములు చేసి శ్రీకృష్ణుండు ప్రొద్దుననే ప్రయాణమై అచ్చట హస్తినాపురమందు వసించియున్న బ్రాహ్మణులు సాగనంపరాఁగా వారలనందఱను గౌరవించి నిల్పి దారిన ప్రయాణించఁగా మార్గమధ్యమున ధృతరాష్ట్రపుత్త్రులక్కడక్కడఁ దనకుం బరిసంపుచున్న భక్ష్యంబులు ఫలంబులు గంధములు పుష్పసరములు శ్రద్ధతో సంతోషముగ వారిననుసరించి ప్రీతి ననుభవించినట్టె నటించుచు మార్గమునఁజనుచుండఁగా ధృతరాష్ట్రుఁడు తమ్ముఁడగు బాహ్లిక భీష్మాదులగు బంధువులను మిత్త్రులను తన్నాశ్రయించియున్న సమస్తరాజులను దనకుమారులను పంపెను

శ్రీకృష్ణుఁడు ధృతరాష్ట్రుని మందిరంబునకుఁ బోవుట

వ॥ ఇట్లు దుర్యోధనుండు దక్కఁ దక్కిన యెల్లవారిం దూర్వాదిశోభన పదార్థంబులు సమకట్టి ధృతరాష్ట్రుండు పనుప నెదుర్కొనిన వాసుదేవుండు వారలం దెలియ నయ్యై తెఱంగుల సంభావించి కృతవర్మ దమవాఁడుగావున నతనికి విశేషస్నేహంబు సేసి యతనిం దన చేరువ రా సమస్తజనంబులుం బరివేష్టింపం జని తనరారు సంభ్రమంబును ప్రమోదచాపలంబుఁ బగిజనంబును నైనపురంబు సొచ్చి రాజమార్గంబున నరుగునవసరంబున మౌక్తికమిళితంబులు బహుగంధఘటితంబులు నగు నక్షతప్రకరంబులును బుష్పనికరంబులునుం జల్లుచు సంతసిల్లుచు మ్రొక్కుచుఁ జొక్కుచు నిరుగెలంకుల రమ్యహర్మ్యంబులపై నిలిచి పొలిచి కనుంగొను నగర జనంబుల సమూహంబులు

టీ॥ ఇట్లు దుర్యోధనుండు ఒక్కయుండు తం—ట వ్యా — మా — మెళ ములు మొదలగు శోభన—శుభకరములగు పదార్థములు—వస్తువులు సవస్తి—తూర్చి ధృత రాష్ట్రుండు అనుపక్—పంపగా ఎదుర్కొనినట్ వాసుదేవుండు వారల్ అందఱ్ అర్హ్యోతెఱంగులన్—వారివారికి దనయ సంభావించి సత్కృత్యుండు తమవాండు గావునన్ అతనికిన్ సవిశేష—మైత్రితో గూడిన స్నేహ—మైత్రి చేసి అతఁడు చెలువన్—వెంబడి రాన్ = వచ్చుచుండఁగా సమస్తం లు = ఎల్లవారును పరివేష్టిం పన్ = చుట్టునుండఁగా చని తనరాకకున్ అలంకృతం ను = అలంకరింపఁబడినదియు ప్రమోద=సంతోషమువలని చాపం—స్ఫూర్తి నుత్—పొందిన జనంబు ను=జనము గలది యు అయిన పురంబున్ పట్టణము వొచ్చి=ప్రవేశించి రాజమార్గంబునన్=పెద్దవిధి యందు అరుగు=పోవుచున్న అవసరంబునన్=సమయము మాత్రకమితంబులు=ముత్తె ములుగలిపినవియు బహుగంధ=సుగంధవాసనలతో కలితంబులు=కూడినవియు అగునయత ప్రకరములును=అక్షతలును పుష్పనికరంబులు=పువ్వుల మొత్తములును వల్లుచున్=కృష్ణుని పయింజల్లుచు సంతసిల్లి మనసంతోషించుచు ప్రణామవదన్=నమస్కారములు సేయుచు సాక్కుచున్ = కీర్తుల యుచును ఇరుగెలంకులన్ = వీధి రెండ ప్రక్కలను రమ్య హర్మ్యాలపై=మనోహరములగు మేడలపై నిలిచి—ఉండి పొలిచి=ఒప్పి కనుంగొను=చూ చుచున్న అంగనలగములు=స్త్రీసమూహములు అమరోనన్

తా॥ దుర్యోధనుండొకఁడుదప్ప దక్కినవారందఱును మంగళవాద్యములు మొద లగు పదునెనిమిదివాద్యములును భద్రజాతియేనుంగులు మొదలగు మంగళకరములగు పదార్థ ములును ఎప్పుంబులు నఘులు లాజలు ఘటములు పూర్ణకుంభములు పరిమళముంగల గంధములు మొదలగు శోభనద్రవ్యములను వహించిన ముత్తైదువలను వాసిజనంబులను గూర్చి ధృతరాష్ట్రు డు ... వెడలిరి శ్రీకృష్ణుండు వారలందఱను వారివారి యుచిత తెఱంగున గౌ ... సత్కృతుండైన వారలందఱు వెంబడివచ్చుచ ... గా సమ ... జన ... మర్ష్టనడుచు రాజ వీధిని పోవుచుండగ అలంకరింప బడియు సంతోషముచే ... పొంగుచుండెడు జనులుగల యయ్యాన పట్టణము ప్రవేశించి పెద్దవీధియందు వో ... ముత్యములు గందపువ్వులు గల మనోహరమ లగు మేడలపైనిలిచి యందము గాంచుచున్న స్త్రీలు అమరోరాము

సీ॥ ప్రాణంబుతోఁ గూడ ♦ రక్కసిచన్నుల పాలు ద్రావిన ప్రౌఢ ♦ బాలుఁ డితఁడు
వేల్మిడిఁ జానూరు ♦ నెఱిచి లోకముల మెచ్చించినయాజగి ♦ జెట్టి యితఁడు
దుర్వృత్తుఁ డగుకంసుఁ దునిమి యాతనితండ్రిఁ బట్టంబు గట్టిన ♦ ప్రభువితండు
సత్యభామకుఁ బారి ♦ జాతంబుపైఁ గలకోర్కి దీర్చిన రసి ♦ కుండితండు

తే॥ వెన్నలును గోపికాచిత్త ♦ వృత్తములును సరసి మ్రుచ్చిల నేర్చిన ♦ హంయితండు
శ్రుతిశిరోభాగములఁ దన ♦ సుభగచరణ సరసిజామోదమును గూర్చు ♦ చతురు

టీ॥ రక్కసచన్నుఁబాలున్ = రాక్షసస్త్రీయొక్క స్తనములపాలును ప్రాణంబుతోఁగూడన్ = ప్రాణములతోఁగూడ గ్రోలిన = పానముచేసిన ప్రోడబాలుఁడు = సమర్థుఁడగు బాలుఁడు ఇతఁడే వ్రేల్మిడిన్ = చిటికెమాత్రమున చాణూరుని విఱిచి లోకములన్ మెప్పించిన జగజెట్టి = లోకమునకెల్లశూరుఁడు ఇతఁడె దుర్వృత్తుఁడు = చెడ్డనడతగలవాఁడు అగుకంసున్ తునిమి = చంపి ఆతనితండ్రిన్ పట్టణంబుగట్టిన ప్రభుఁడు = అధికారి ఇతండె సత్యభామకున్ పారిజాతంబుపైన్ = దేవపారిజాతపుష్పముమీఁద కలకోర్కెన్ తీర్చిన రసికుండు = సరసుఁడు ఇతండె వెన్నలును గోపికాచిత్తవృత్తులును = మనోవ్యాపారములును అరసి = తెలిసికొని మ్రుచ్చిలనేర్చిన = హరింపఁజాలిన హరి ఇతండె శ్రుతి = వేదములయొక్క శిరోభాగములన్ = కడపటిభాగములయందు తన సుభగ = సుందరమైన చరణసరసిజ = పాదకమలములయొక్క ఆమోదమున్ = పరిమళమును కూర్చు = చెందించు చతురుఁడు = నేర్పరి ఇతఁడె

తా॥ కంసునిచే నంపఁబడిన పూతనయను రక్కసయొక్క స్తనములలోని పాలను దానిప్రాణములతోఁగూడ లాగుకొనిన సమర్థుఁడగు బిడ్డండీతఁడేసుమా! కంసునివాకిటఁ గావలియుండిన చాణూరుఁడను రాక్షసశూరుని జిటికవేయునంతలో విఱిచిన లోకశూరుండీ జెట్టియేకదా! పాపాత్ముఁడగు కంసునింగూల్చి యతనితండ్రియగు నుగ్రసేనునకుం బట్టము గట్టిన న్యాయాధికారి యీ పురుషుఁడె సత్యభామకు దేవలోకమందలి పారిజాతపుష్పముపైఁగల యాశను దీర్చిన సరసుండీఘనుండె గోపికల మనోభావముల నెఱింగి వారి మనస్సులను వారియిండ్లలో దాఁచుకొనిన వెన్నలను హరించుచుండిన శ్రీహరియీయనయే వేదముల కడపటిభాగములగు నుపనిషత్తులకుం దనపాదములను కమలములయొక్క పరిమళముంగూర్చిన మహానుభావుండీయనయే అనఁగా వేదాంతగ్రంథమగు నుపనిషత్తులు శ్రీవిష్ణుదేవుని మహిమముఁ గూర్చియే వర్ణించుచున్నవని భావము

వ॥ అనుచు నతికుతూహలంబున నవలోకింప నాబాలవృద్ధం బగుపౌరలోకం బాలోకనకౌతుకంబునఁ దనరథంబు గదిసిన సందడిజడియు వేత్రహస్తుల వారించుచు నారాయణుండు సమ్మర్దమందగమనంబునం జని మణితోరణసుందరం బగురాజమందిరద్వారంబు ప్రవేశించి కక్ష్యాంతరంబులు గడచి యేనుంగుమొగసాలఁజొచ్చి యరదంబుడిగ్గి యల్లన నడచునప్పు డంతకుమున్న యరిగి భీష్మద్రోణప్రముఖు లగువారలు ధృతరాష్ట్రునిం బొదువ నతండుఁ బ్రత్యుత్థానంబుసేసి విదురసంజయ సహితంబుగా నెదుర్కొనం జేరె

టీ॥ అనుచున్ అతి కుతూహలంబునన్ = ఉత్సాహముతో అవలోకింపన్ = చూచుచుండఁగా ఆబాలవృద్ధంబగు = బాలురుమొదలు ముసలివాండ్రవఱకు కల పౌరలోకంబు = పురజనులసమూహము ఆలోకన = చూడవలయునను కౌతుకంబునన్ = ఉత్సాహముతో తనరథంబున్ కదిసినన్ = సమీపింపఁగా సందడి = అల్లరిని చడియు = అణఁచుచున్న వేత్రహస్తులన్ = బెత్తములను జేతంగలవారిని వారించుచున్ = వలదనిచెప్పుచు నారాయణుండు సమ్మర్ద = సందడివలని మంథగమనంబునన్ = మెల్లని నడకతో చని మణితోరణ = రత్నములు

తోరణముంగట్టియుండుటచే సుందరంబగు=అందమైన రాజమందిరద్వారంబునన్ = రాజగృహముయొక్క వాకిలిలో ప్రవేశించి కక్ష్యాంతరంబులు=పెక్కుకూటములు కడచి=దాటి ఏనుంగుమొగసాలన్ =ఏనుఁగుమీఁదనుండి దిగవలసిన ముందరిచావడిని చొచ్చి=ప్రవేశించి అరదంబు డిగ్గి=దిగి అల్లనన్=మెల్లఁగా నడుచుచున్నప్పుడు అంతకుమున్న అరిగి=పోయి భీష్మ ద్రోణ ప్రభృతులగు=మొదలుగాఁగల వారలు ధృతరాష్ట్రునిన్ పొదువన్=కలిసి రాఁగా అతండు=ధృతరాష్ట్రుఁడు ప్రత్యుత్థానంబున్=ఎదురుగావచ్చుటను చేసి విదురసంజయ సహితంబుగా=విదురసంజయులతోఁగూడ ఎదుర్కొనన్=ఎదురుగాఁబోవుటకు చేరి.

తా॥ అనుచు మిక్కిలియాశతోఁ జూచుచుండఁగా బాలురు మొదలు ముసలివాండ్ర వఱకుం బురజనులందఱు మిక్కిలి యుత్సాహముతోఁ జూచుటకై రథంబునకు సమీపించి రాఁగా సందడిని దొలఁగించుసేవకులు చేతులలో బెత్తములం బెట్టుకొని జనులను గదుముచుండఁగా శ్రీకృష్ణుండు వలదు నిలువుండని యాఁపుచు సందడివలన మెల్లఁగాఁబోయి రత్నముల తోరణముంగట్టంబడి మనోహరమైయున్న రాజగృహ ద్వారమునం బ్రవేశించి పెక్కువాకిళ్లు దాఁటి యేనుఁగులమీఁద ఁజనువారు దిగునట్టి ముఖశాలకడ రథంబుదిగి మెల్లఁగఁ బోవుచుండ నంతకు ముందేచని భీష్మద్రోణులు చుట్టుకొనియుండఁగా ధృతరాష్ట్రుండు విదురసంజయులు సహాయంబుగా నెదురువచ్చిన వాఁడు కాఁగా

ఆ॥ అతనిఁ గౌఁగిలించి ♦ యచ్చటఁ గలవిదు। రాదిశిష్టజనుల ♦ నాదరార్ద్ర।
బంధుదృష్టిఁ జూచి ♦ పరిరంభసంభావ। నములొనర్చి శౌరి ♦ ప్రమద మెసఁగి ॥

టీ॥ శౌరి అతనిన్=ధృతరాష్ట్రుని కౌఁగిలించి అచ్చటన్ కల=ఉన్న విదురాది=విదురుఁడు మొదలగు శిష్టజనులన్=యోగ్యులను ఆదర=మన్ననచే ఆర్ద్ర = మెత్తనైన బంధుదృష్టిన్=చుట్టఱికపు చూపుచే చూచి పరిరంభ = కౌఁగలించుట సంభావనములు=మాటలాడుట ఒనర్చి=చేసి ప్రమదము=సంతోషము ఎసఁగన్=వృద్ధిపొందుచుండఁగా

తా॥ శ్రీకృష్ణుఁడు ధృతరాష్ట్రునింగౌఁగిలించికొని యచ్చటనుండిన విదురుఁడు మొదలగు యోగ్యులను గౌరవముతోఁ గూడిన చల్లనిచూపు చూచి కౌఁగలించుట మాటలాడుట మొదలగు మన్ననలు నడపి సంతోషించినవాఁడై

వ॥ వార లందఱకును సాత్యకికి దగినసమాచారంబులు నడపం బనిచె నట మున్న ధృతరాష్ట్రు పనుపునం దెచ్చివెట్టిన నవ్వాటనయున్న యున్నతకనకాసనంబున నతండునుప నాసీనుండయ్యె నవ్వాసుదేవునకు విహితానుష్ఠాన పరాయణులగు నగరిపురోహితులు రాజానుమతంబున నర్ఘ్యపాద్యమధుపర్కాద్యుపచారంబు లాచరించి యతనితమ్మునిని నర్హపీఠంబున నునిచి యర్చించిరి నరనాథుండును దొరలును నిజోచితాసనంబుల నుండిరి కొలువెల్లను సూర్యోదయసమయంబునఁ గమలాకరంబుపెంపున వికసించియుండె నయ్యవసరంబునఁ గృష్ణుండు ధర్మనందనువచనంబులుగా నాంబికేయునకుం దగువారలకుం బ్రణామపరిరంభప్రముఖ సముచితసంభావనంబులు సలిపి సంభాషణంబులకుం జొచ్చి

టీ॥ వారలందఱకును సాత్యకిని తగిన సమాచారంబు=క్షేమలాభములు నడు
పన్=చెప్పుటకు పనిచె=నియమించెను అటమున్న ధృతరాష్ట్రి పనుపునన్=ఆజ్ఞచే
తెచ్చిపెట్టినన్ అచ్చోన్=అచట ఉన్న ఉన్నత=ఎత్తైన కనకాసనంబునన్=బంగారు
పీఠమున అతండు=ధృతరాష్ట్రుడు ఉనుపన్=కూర్చుండఁ బెట్టఁగా ఆసీనుం
డయ్యెన్=కూర్చుండెను అవ్వాసుదేవునకున్ విహిత=శాస్త్రప్రకారమగు అనుష్ఠాన—నడ
తయందు పరాయణులు=శ్రద్ధగలవారు అగు నగరిపురోహితులు రాజానుమతంబునన్=రాజు
చెప్పినట్లు అర్ఘ్య=చేతులకు నీళ్లును పాద్య=పాదములకు నీళ్ళును మధుపర్క=తేనెతోఁగలి
సినపదార్థమును ఆది=మొదలగుపదార్థములనిచ్చుటయను ఉపచారంబులన్ ఆచరించి=చేసి
అతనితమ్మునిన్=సాత్యకిని అర్హపీఠంబునన్ ఉనిచి=కూర్చుండఁబెట్టి అర్చించిరి=పూజిం
చిరి నరనాథుండును=రాజును దొరలును=అధికారులగు తక్కినవారును నిజోచిత=తమకుఁ
దగిన ఆసనంబులన్=పీఠములపై ఉండిరి కొలువెల్లను=సభయంతయు సూర్యోదయ సమ
యంబున కమలాకరంబు చందంబునన్=సూర్యోదయ సమయమున కమలములుగల సరస్సుం
డినట్లుగా వికసించి=ప్రకాశించి ఉండెన్ అయ్యవసరంబునన్=ఆ సమయమున కృష్ణుం
డు ధర్మనందను వచనంబులుగాన్=ధర్మరాజు చెప్పిన మాటలుగా ఆంబికేయునకున్=ధృత
రాష్ట్రునకును తగువారలకున్ ప్రణామ=మ్రొక్కుట పరిరంభ=కౌఁగిలించుకొనుట ప్ర
ముఖ=మొదలగు సంభావనంబులు—మన్ననలు సలిపి సంభాషణంబులకున్=మాటలాడుటకు
చొచ్చి=ఆరంభించి

తా॥ అచ్చటివారికందఱికిని క్షేమసమాచారములం దెలుప సాత్యకిని నియమించి
ధృతరాష్ట్రుండు కూర్చుండఁబెట్టఁగా నొక్క బంగారుపీఠమునం గూర్చుండెను శాస్త్ర
మర్యాదలు చక్కఁగ నడపువారగు నగరిపురోహితులు ధృతరాష్ట్రుని యనుమతిప్రకారము
శ్రీకృష్ణునకుం జేతులకుం బాదములకు నుదకంబిచ్చి తేనెతోఁ గూడిన పదార్థమునొసంగుట
మొదలగు నుపచారములంజేసి యాయనతమ్ముండగు సాత్యకిని తగుపీఠమునం గూర్చుండఁబెట్టి
పూజించిరి ధృతరాష్ట్రుండును వారిమొదలగు యధికారులును తగినచోటులం గూర్చుండిరి ఆ
సభయంతయు సూర్యోదయసమయమున నొక సరస్సునందలి కమలములు వికసించుటకై యెదురు
చూచుచుండునో యాచందంబునం బ్రకాశించుచుండెను ఆసమయమున శ్రీకృష్ణుడు ధర్మ
రాజుచెప్పిన విధమున నమస్కారములు కౌఁగిలింతలు గౌరవించుట భాషించుట మొదలగు
పద్ధతులు కౌరవులసభయందున్నవారలలో వరి వారి యధికారమునకుం దగినట్లు నడుప మాట
లాడ నుపక్రమించినవాఁడై

క॥ రాజునకుఁ దియ్యమెసఁగె పు। పూజావచనముల నెయ్యంపుం బలుకులఁ బే।
రోజమెయి బంధుమిత్త్రిసమాజములకు మేలములఁ గుమారులకుఁ దగన్॥

టీ॥ రాజునకున్=ధృతరాష్ట్రునకు తియ్యమెసఁగెడు=ఇంపైన పూజావచన
ములన్=గౌరవవాక్యములచేతను నెయ్యపుంబలుకులన్=స్నేహపుమాటలచేతను బంధు
మిత్ర సమాజములకున్=బంధువుల మిత్రుల సమూహములకు పేరోజమెయిన్=గొప్పవిధముగా
మేలములన్=సరసములచేతను కుమారులకున్=ధృతరాష్ట్రపుత్రులకు తగన్=తగినవిధమున

తా॥ ధృతరాష్ట్రునకు మనస్సునకు మెప్పగునటు గౌరవవాక్యములచేతను స్నేహంపు మాటలచేతను బంధువులకు మిత్రులకు గొప్పవిధమున సరసములగు మాటలచేతను దుర్యోధనాదులగు రాజపుత్రులకుం దగిన తెలియంజేసెను

వ॥ ఇంపు పుట్టించుచుం గొంతొకసేపు నిలిచి పుండరీకాక్షుండు విదురు సదనంబునకుం జనియెడ మఱియుం బోవలయునెడకుం బోయి వచ్చెద ననిపలికి యాంబికేయు ననుమతివడసి యరుగ విదురుండు ససంభ్రమంబునం గడచి చన్ని మంగళోపచారసహితంబుగా నెదుర్కొని భయ భక్తి వినయ స్నేహానందం బులం గందళితుండగుచు గోవిందునకు దేవోపచారంబుల ననేకప్రకారంబుల నర్చన లిచ్చి కౌంతేయులకుశలంబడిగిన నతనికి వారలవృత్తాంతంబు సమస్తం బును సవిస్తరంబుగా జెప్పె నయ్యనంతరంబ

టీ॥ ఇంపుపుట్టించుచుఁ గొండొకసేపు=కొంతకాలము నిలిచి=ఉండి పుండరీకాక్షుండు విదురుసదనంబునకుఁ=విదురునియింటికి చనియెడఁ మఱియుఁ=ఇంకను బోవలయునెడకుఁ=పోవలసినచోటునకు పోయివచ్చెదఁ ననిపలికి ఆంబికేయు=ధృతరాష్ట్రుని అనుమతివడసి అరుగఁ=పోగా విదురుండు ససంభ్రమమ్మునఁ=త్వరతో గడచిచని=పరుగెత్తిపోయి మంగళోపచార సహితంబుగాఁ=శుభకరమైన మన్ననలతోఁ గూడ ఎదుర్కొని=ఎదురుగావచ్చి భయ=భయముచేతను భక్తి=విశ్వాసముచేతను వినయ=అడఁకువచేతను స్నేహ=ప్రేమచేతను ఆనందంబులఁ=సంతోషముచేతను కందళితుండగుచు=వికసించుచున్న హృదయ=మనస్సునెడ అరవిందుండై=కమలముంగలవాఁడై గోవిందునకుఁ దేవోపచారంబులఁ=దేవతలకుంజేయునట్టి పూజలచే అనేకప్రకారంబులఁ అర్చనలిచ్చి=పూజలుచేసి కౌంతేయుల=పాండవుల కుశలంబు=క్షేమముంగూర్చి అడిగినఁ అతని వారలవృత్తాంతంబులు=వారిసంగతులు సవిస్తరంబుగాఁ=విపులముగా జెప్పె అనంతరంబ=పిమ్మట

తా॥ సంతోషమును గలుగించుచు కొంతకాలముండి శ్రీకృష్ణుండు విదురునియింటికిం బోయెద మఱియుం బోవలసినచోటులకుం బోయివచ్చెదనని చెప్పి ధృతరాష్ట్రుని యనుమతింగొని కదలఁగా సంతోషించి విదురుండు మిక్కిలిత్వరతోఁ దనయింటికెదురుగా పోయి మంగళద్రవ్యములం బేర్చికొని శ్రీకృష్ణునకెదురువచ్చి తనయింటికెంగొనిపోయి భయమును భక్తియు నడఁకువయుం బ్రేమయు సంతోషము ననువానిచే వికసించుచున్న మనస్సనెడు కమలముంగలవాఁడై గోవిందునకు దేవతలకుంజేయునట్టి యుపచారములచే ననేకవిధములఁ బూజించి పాండవుల క్షేమంబడిగిన నతనికి వారలక్షేమలాభములు తేటపడంజెప్పె నటు పిమ్మట

క॥ మునిమునుఁ గృష్ణుఁడు గుంతీ। సదనమునకు జనియె నపు డసమ్మోదమున న
 వ్విదురుం డోగిర మొసఁగెం। బెద నని తన్నాఁగ నట్టి చేయుం డనుచుఁ॥

టీ॥ ముదమునన్ = సంతోషముతో కృష్ణుఁడు కుంతీసదనమునకున్ = కుంతీదేవియున్న యింటికి చనియెన్ అపుడు సమ్మదమునన్ = సంతోషముతో విదురుఁడు ఓగిరము = అన్నమును ఒనరించెదన్ = చేయుదును అనన్ = అనియడుగఁగా అట్ల = అట్లె చేయుండు అనుచున్

తా॥ శ్రీకృష్ణుండు కుంతీదేవియుండు నింటికింబోయెను పోవునప్పుడు విదురుఁడు సంతోషముతో మీకుఁగా వంటచేయింతునని యడుగ శ్రీకృష్ణుం డట్లే చేయింపుమనియెను

వ॥ చని కాంచిన యద్దేవియు నతనితో మునీడలుంబోని తనకొడుకులం దలంచి యడలు పుట్టిన నమ్మాధవు మెడవట్టికొని యెలుంగెత్తి యేడ్చిన నతండు సంబోధించి యూరార్చు నెట్టకేలకు నుడిగి యాతనికి నాసనవిన్యాసనాద్యుపచారంబులు చేయించి యల్పమీపంబున నుచితపీఠంబునం గూర్చుండి గద్గదకంఠంబుతోఁ బిట్లనియె

టీ॥ చని కాంచినన్ = చూడఁగా అద్దేవియున్ = ఆరాణియు అతనితోడి నీడలుంబోని = శ్రీకృష్ణునివెంటవచ్చు నీడలవంటివారు తన కొడుకులందలంచి అడలు = దుఃఖము పుట్టినన్ అమ్మాధవు మెడన్ పట్టికొని ఎలుంగెత్తి = గొంతెత్తి ఏడ్చినన్ = ఏడ్వఁగా అతండు సంబోధించి — తేర్చికొంచవచ్చి ఊరార్చినన్ = ఉపచారముచెప్పఁగా ఎట్టకేలకున్ — గొంతి ప్రేమతో ఉడిగి — చాలించి అతనికిన్ ఆసన — పీఠమును విన్యాసన = పెట్టుట ఆది ఉపచారములు చేయించి అల్పమీపంబునన్ — అయాదగ్గర ఉచితపీఠంబునన్ కూర్చుండి గద్గదకంఠంబుతోన్ ఇటనియెన్

తా। అంటటింవోయి యామెయొద్దఁగా నా కృష్ణునివెంట నీడలుంబోలె వాడు వకవచ్చు తి కొడుకులం దలంచి దుఃఖము పుట్టగా నామె యతని మెడపట్టుకొని గొంతెత్తి యేడ్వఁగా నతండామెకు వాక్యములు చెప్పి సమమునకు నామె నుపచారముగా వుమ్మపోదేవి సింహాసనం బెట్టించుట మొదలగు నుపచారములు చేయించి యాయన చెంతనుండి తన పెద్దకుమారునిదానిని గూర్చుండి వడంకుచున్న కంఠముతో నిట్లనియె

సీ॥ పిడుగు వెర సట ♦ గతిమున్నాలు బాల్యమున కూరుములుగదా ♦ పాండుసుతులు।
సుఖవృత్తిఁ బెక్కేండ్లు ♦ యారెలఁ గొలువ నుండ రాదువార లిపుడు మలఁ ♦ బడుచునిద్ర।
నంబైనకాడలో ♦ నన యెట్లునిలిచిరో యనుఁ బెట్టినాయెదఁ ♦ గొనుచుఁ జనిరి।
యేను వడ్డింపంగ ♦ నిం పారఁ గుడిచి మెత్తనిశయ్య నిద్రించి ♦ విమతభద్ర।

తే॥ గానకరిబృంహితము మే ♦ ల్కాంచునట్టి।
వారు కందమూలంబులా ♦ హారములుగఁ।
బొదలఁ బుట్టలఁ బడియుండి ♦ పులుఁగు మొకము।
లవిన మేల్కాను చుండిరే ♦ యక్కటకట॥

టీ॥ నాకుఁ = నవుసడపుటచే వెఱకుటఁ = వృష్ణిని నివాసై పాండుసుతులు నీతిమంతులు = న్యాయప్రవర్తకులును పుణ్యశరులు = పుణ్యమందాసక్తులును కారులుఁ కదా! పెక్కాంద్రు = అనేకులు సూరిలఁ = పార్శ్వము యందు కొలువఁ = సేవింపఁగా సుఖవృత్తిఁ = సౌఖ్యముగా ఉండెడువారలు ఇడుములఁ = కష్టములను పడచుఁ నిర్జనంబైన = మనుష్యులులేని కానలోనన = అడవిలోనె ఎట్లులుండిరి నసుఁ పెట్టి = ఇందునిలిపి నాయెదఁ = నాహృదయమును కొనుమఁ పని పేను గ్రింపంగఁ ఇంపారఁ = తృప్తిగా కుడిచి = భుజించి మెత్తనిసెజ్జఁ = మెత్తనిపాన్పున నిద్రించి వినుత = పొందఁగిన భద్రగాన = మంగళకరమగుపాటలు కరిబృంహితములఁ = ఏనుగులఘింకారములచేతను మేల్కాంచునట్టివారు కందమూలంబులు = దుంపలును వేళ్లను ఆహారములుగఁ = భోజనమగు చుండఁగా బాడలఁ పుట్టలఁ పడియుండి పులుఁగు = పక్షులు, మెకములు = మృగములు అఱవఁ = అఱచుచుండఁగా మెల్కనుచుండిరి = మేల్కొనుచుండిరా అక్కటకట = అయ్యయ్యో

తా॥ పాండుపుత్రులు నీచె చిక్కుండువారై వెఱకుటచె న్యాయముంగలవారును పుణ్యమందు రుచి గలవారును .... అనేకపరివారము పార్శ్వమున సేవింపఁగా సుఖముగ నుండెడివారలు కష్టములు పడుచు మనుష్యులులేని పల్లెలో నెట్లులుండి నేను రుచిగలపదార్థములు గ్రింపగా నింపుగా భుజించి మెత్తని శానుపులపై నిద్రించి బాగపొందగు మంగళగానములును నేనుంగుఘీంకారములును వినుచు మేల్కొను నాకొడుకులు గడ్డలును వేళ్లను దినుచు బాదలయందును పుట్టలయందును బడియుండి పక్షులు మృగములు సేయు ధ్వనులకు మేల్కొనుచుండిరా? కటకటా! అయ్యయో పరుండుదురు

ఆ॥ తండ్రిలేనిప్రజలు ♦ దల్లిని బాసి పెద్దయునుగాల మిచ్చి ♦ ఘముచ బడిరి ।
భంగపాటు ప ఖ ♦ పాటును సంకట పాటు గలిగె విరటు ♦ పాలఁ బడిరి ।

తండ్రిలేని ప్రజలు — బిడ్డలు తల్లిబాసి పెద్దయనుగాలము = దీర్ఘకాలము ఇచ్చి ముఁ భంగపాటు — అవమానము పడిరి పడవఁ — సమ్మతి విరటు పాలఁ = విరటరాజునొద్ద ను పాటును — దుఃఖపడుటయు సంకటపాటును గలిగెఁ = కలిగెనుగదా!

తా॥ తండ్రిలేని బిడ్డలు .... నిగూఢించి ... అవమానము ననుభవించి ... విరటరాజునొద్ద దుఃఖపడుటయు సంకటపడుటయుం బొందఁగలిగెను

వ॥ అని వెండియు

ఉ॥ దానదయాపరుం డయిన ♦ ధర్మతనూభవుసేమ మొల్ల ... ।
మానసవిక్రముం డగుబ ♦ కారిక భద్రపెరు యత్రశత్రు ... ।
ద్యానిష్ఫల ... ♦ యా విపయా ... కవల సమా ।
ధానసమేతు ... యకట ♦ ద్రౌపది సాధ్వి సుఖంబె దానిఁక ॥

టీ॥ దానదయాపరుండు = దానమందును దయయందును శ్రేష్ఠగలవాఁడు అయిన ధర్మతనూభవు = ధర్మరాజుయొక్క సేమము = క్షేమము ఎట్లు పేలాగునసున్నది ... నన = ... ప్రము ... ములవాఁ అగు ... కారిఁ — క్షేము

నను భద్రమే=శభమా! అస్త్రశస్త్రవిద్యా=బాణములు ఖడ్గములు ప్రయోగించువిద్యలయం దు నిపుణుండు=నేర్పరి క్రీడి=అర్జునుఁడు సుఖియా=సుఖముగానున్నాఁడా! వినయ=అడఁ కువయే ఆభరణల్=భూషణముగాఁగలవారు కవల్=అమడబిడ్డలగు నకులసహదేవులు సమా ధానసమేతులే = నెమ్మదిగానున్నారా? అకట = అయ్యో ద్రౌపది=ద్రుపదరాజపుత్రిక సాధ్వి=యోగ్యురాలు దానికన్=ఆచిన్నదానికి సుఖంబె=సుఖముగలదా!

తా॥ దయయందును దానమందును శ్రద్ధగలవాఁడగు ధర్మరాజు క్షేమముగానున్నాఁ డా! సింగమువంటి ప్రతాపముగలవాఁడును బకాసురునిజంపినవాఁడును నగుభీమసేనుండు సుఖముగానున్నాఁడా! బాణప్రయోగమందును ఖడ్గాదిసాధముల ప్రయోగమందును సమర్థుఁ డగు నర్జునుండు సౌఖ్యముగానున్నాఁడా! అమడబిడ్డలగు నకులసహదేవులు వినయముంగల వారు నెమ్మదిగానున్నారా! పతివ్రతయగు ద్రుపదరాజపుత్రిక కటకటా! కష్టములకులోనై నది అదియు సుఖముగానున్నదా! తండ్రీ!

చ॥ కొడుకులకంటె నయ్యనుఁగుఁ ♦ గోడలి కెక్కుడు గూర్తుఁ గోడలుం।
గొడుకులు నెయ్యభక్తి కటఁ ♦ గోటిమడుంగులు భర్తనాకు నె।
వ్వడఁ దగఁ జేయుచుండు నది ♦ పుణ్యచరిత్ర కులాగ్రగణ్య క్రో।
త్తడి సకలంబుఁజూడ సభ ♦ దైన్యముఁ బొందుట నూచి పొక్కితిన్॥

టీ॥ కొడుకులకంటెన్ అయ్యనుఁగుకోడలికిన్ = అప్రియురాలైన కోడలియెడ ఎక్కుడుగూర్తున్=అధికముగా ప్రేమింతును కోడలును కొడుకులుచేయు భక్తిన్=కొడు కులు నాయెడంజూపు భక్తికంటె కోటిమడుంగులు=కోటియంతలు భక్తిన్=వినయమును నాకున్ తగన్ ఎవ్వడున్ చేయుచునుండున్ పుణ్య=పవిత్రమైన చరిత్ర=నడతగలది కుల=కులమునందు అగ్రగణ్య=ఉత్తమురాలుగా ఎంచఁబడినది క్రొత్తడిన్=నూతనదశయందె సకలంబు చూడన్=అందఱుచూచుచుండఁగనె సభన్=పదుగురుండియున్నచోట దైన్యము పొందుటన్=అవమానపడుటను చూచి పొక్కితిన్=దుఃఖించితిని

తా॥ నాకొడుకులకంటెఁ బ్రియురాలగు నాకోడలిపై నాకుంబ్రేమ యధికము నాకొడుకులు నాయెడంజేయు భక్తికంటెఁ గోడలు కోటియంతలధికముగా నాకు భక్తిచేయును పవిత్రమైనడతగలది కులమునందెల్ల నధికురాలుగ లెక్కింపఁబడినది సం సారమునకువచ్చిన క్రొత్తదశయందే పదుగురుండుసభలో నట్లుభంగమందుటనుజూచి మిక్కిలి దుఃఖించితిని

తే॥ నాఁడు ద్రౌపది పడినబ ♦ న్నములు సూడ। నోర్చినప్పుడ యెంతకు ♦ నోర్వఁజెపుమ।
యింత గడచినదు ఖంబు ♦ లనుభవింపఁ। గలవె లోకింబువారికిఁ ♦ గమలనాభ॥

టీ॥ నాఁడు ద్రౌపది పడినబన్నములు=పొందినయవమానములు చూడన్=చూచు టకు ఓర్చినయప్పుడె=సహింపఁజాలినపుడు ఎంతకునోర్వన్=ఎంతకష్టమునకైన సహింపఁ జాలనా? చెపుమా=చెప్పుము కమలనాభ లోకంబువారికిన్=లోకములోనివారికి అంతగడ చిన దుఃఖంబులు=అంతమిమించిన దుఃఖములు అనుభవింపన్=అనుభవించుటకు కలవె=అవ కాశముకలదా

తా॥ నాఁడు సభయందు ద్రౌపది చెందిన యవమానముం గని సహింపఁజాలిన నేను మఱియెంత దుఃఖమునకైన నోర్వఁజాలనా! శ్రీకృష్ణ! ఈ లోకములోని వా రింతకంటెను మించిన దుఃఖము లనుభవింపఁ బోరు సుమా!

వ। అట్టియెడ

క॥ విదురుం డొక్కఁడు దక్క – గ। సదస్యు లెవ్వరును ధర్మ♦సంక్షయ మిదిగా ।
డ దు నార యతనిశీలము। కదు కీలోకమున కంత ♦ కుం దల సంగా ॥

టీ॥ విదురుండు ఒక్కఁడు దక్కఁగన్ సదస్యులు=సభలోనివారు ఎవ్వరును=ఒకరైనను ఇది=ఇట్టినీచకార్యము ధర్మసంక్షయము=ధర్మమును నాశముసేయును కూడదు నార=అనరుకద తలఁపంగన్ ఈ లోకమునకింతకున్ = ఈలోకమునకునెల్ల అతని శీలము=ఆయనసదాచారమె కుదురు=ఆధారము

తా॥ ద్రౌపదిని భంగపెట్టుసమయమున నాసభయందలి వారిలో విదురుఁడొక్కఁడు దప్ప మఱియెవ్వరు నిట్టికార్యము తగదు దీనిచే ధర్మము నశించు ననకపోయిరి ఈలోకమునకెల్ల విదురుఁడొక్కరుండే ధర్మమున కాధారమై యున్నవాఁడు గాఁదలంచెదను

వ। అని యిట్లు పలికిన కృష్ణుతోడఁ దనయుమ్మలికంబు లన్నియుఁ ద్రవ్వి కొని శోకంబు వెల్లిగొనఁ గొండొక డిగింబారెడుచిత్తంబుతో మఱియు నిట్లనియె

టీ। అని ఇవ్విధంబునన్ కృష్ణుతోడన్ తనయుమ్మలికంబులు = తనదుఃఖములు అన్నియున్ త్రవ్వికొని=జ్ఞప్తిం దెచ్చుకొని శోకంబు వెల్లికొనన్=మెండగుచుండఁగా కొండొక=ఇంకను డింబారెడు=క్రుంగుచున్న చిత్తంబుతోన్ మఱియునిట్లనియె

తా॥ అని యిట్లు శ్రీకృష్ణునితోఁ దనదుఃఖములు జ్ఞప్తికిఁ దెచ్చుకొని చెప్పి శోకము సముద్రమువలెం బొంగిపొరలఁగా మఱియుం గ్రుంగినదై కుంతిదేవి యిట్లనియెను

క। ఇది యెల్లను నొకతల యీ పదుమూఁడేఁడులును నాకు ♦ బావకొడుకు చే ।
సదయము పాడుగ గుడుచుట। యదియొకతలయయ్యె నేమి ♦ యనఁగలదానన్ ॥
(దశమూ॥

టీ॥ ఇవియెల్లను ఒకతల=ఒకచోటివి ఈ పదుమూఁడేఁడులును బావకొడుకుచేన్ అదయమగు=దయలేని కూడుగుడుచుట=భుజించుట అది ఒకతల=ఒకపట్టును అయ్యెన్ ఏమియనఁగలదానన్=ఏమిచెప్పుదును

తా॥ ఈ చెప్పినదుఃఖములన్నియు నొకతట్టుండఁగా నాబావకొడుకగు దుర్యోధనునిచేతి దయమాలినకూడుగుడుచుట వీనియంతదుఃఖ మింకొకటిగా నేర్పడియెను నేనేమి సేయంగలదానను

క॥ తమ్ముఁ దనతమ్ములను నా। కన్నకొడుకులట్ల తలఁతుఁ ♦ గాని యిబ్బేదం ।
బెన్నఁడు నా మది లేమికి। నెన్నఁడ దైవంబ నాకు ♦ విషము పలికెదన్ ॥

టీ॥ తమున్=దుర్యోధనునిన్ తనతమ్ములన్ నాకన్నకొడుకులట్ల=నేనుగనినకొడుకులగాఁ దలఁచియుంటిని భేదము=వ్యత్యాసము నామదిన్ ఎన్నఁడున్

లేమికిన్=లేకపోవుటకు వెన్నుఁడ=విష్ణుండ వినుము దైవంబ=దైవమె సాక్షి అరి ఁకన్

తా॥ ఈదుర్యోధనుని వీనితమ్ములను నేనుగనినబిడ్డలయట్లె తలంచుచుంటిని నా మనంమున భేదములేదనుటకుసాక్షి దైవమె సుమా

క॥ ఇది నిక్కంబగునేనియుఁ । దుది నీవుంబాండవులును ♦ దురితరహితులై ।
ముద మందఁ జూడఁ గనియెద । నది దీనికి మందు సువ్వె ♦ యంబుజనాభా ॥

టీ॥ ఇది నిక్కంబగునేనిన్=సత్యమైనయెడల తుదిన్=కడపట దురితరహితులై=దోషములేనివారై నీవును పాండవులున్ ముదమందఁగన్=సంతోషపడఁగా జూడన్=చూచుటకు కనియెదన్ = కాంచెదను అంబుజనాభా=కృష్ణా! అది=అట్టిదశ దీనికిన్= ఇప్పటిదుఃఖమునకు నాకున్ మందు=ఔషధమువంటిదిగా నెంచెదను

తా॥ శ్రీకృష్ణా! నేను చెప్పునది సత్యమైనయెడల ముందురాఁబోవు కాలమున నిర్దోషులై నీవును పాండవులును సంతోషపడుట నేనుజూడంగలుగుదును ఇప్పుడు నేననుభవించు దుఃఖమునకు నాకుమందు రాఁబోవు మీసౌఖ్యమేయగును

సీ॥ బావ యొప్పం డను ♦ పలుకుల నేమిగు నాతనికోడుకుఁ గీ ♦ డాడ నేల ।
కురువృద్ధుఁ డగుబాహ్లి ♦ కుని దూర నేటికి భీష్మునిపైఁ జెట్ట ♦ వెట్ట నగునె ।
యిట్టి క్రూరులయింటి ♦ కిచ్చిన మనవారి నందుఁ గ ల్ల్లు దా ♦ ననుట మేలె ।
యర్జును పుట్టిన ♦ యప్పుడు వీఁడు లోకము లెల్ల గెల్చుపొ ♦ గడ్త మొగులు ॥
తే॥ ముట్టినట్టిద యగు రణ ♦ మున జయించుఁ ।
గౌరవుల సోదరులుఁ దాను ♦ మాంరాజ్య ।
గౌరవముఁ గొందు ఁని యశ ♦ రీవాణి ।
వలికె నది ట్టున గాక ♦ వలయునేని ॥

టీ॥ బావ-ధృతరాష్ట్రుఁడు ఒప్పండు అను లుకులన్ - మా ఎంచే యేమగున్=ఏమిలాభము ఆతనికొడుకున్ కీడాడన్-తిట్టుట ఏ కురువృద్ధుఁడగు=కురుకులము ముసలివాఁడగు బాహ్లికునిన్ దూర నేటికి=దూషింపనేల భీష్మునిపైన్ చెట్ట=ద్ర వమున్ పెట్టనగునె-పెట్టవచ్చునా! ఇట్టిక్రూరుల యింటికిన్ ఇచ్చిన = నన్నుఁగోడలుగా నిచ్చిన మనవారిన్=నాపుట్టింటివారిని అందుఁగాక = దూషింతును అల్లు=అవిధముగను తాను=నేను అనుట మేలే-మంచిదా? అర్జునుపుట్టిన యప్పుడు వీఁడు లోకములెల్లన్=లోకములన్నియు గెల్చు=జయించునను పొగడ్త=స్తోత్రము మొగులుముట్టినట్టిద = మేఘములనంటునట్టిదయ్యెను అగురణమునన్=రాఁబోవుయుద్ధమున కౌరవులన్ జయించున్ సోదరులు తానున్ భూరి=గొప్పదగు రాజ్యగౌరవమున్=రాజ్యము గెలుగుటవలని గొప్పతనమును పొందున్ అని అశరరవాణి=శరీరములేనివాక్కు పలికెన్ వలయునేనిన్=కావలసియుండిన అది ఆవాక్కు తిట్టువడుంగాక=నిందను బొందునిమ్ము

తా॥ మాబావయగు ధృతరాష్ట్రుఁ డొప్పఁడనిచెప్పనేల యాయనకొడుకును దిట్టనేల కౌరవులలోఁ బెద్దవాఁడగు బాహ్లికుని నిందింపనక్కఱలేదు భీష్మునిపై లోపముం జెప్ప

నుపలదు క్రూరుఁగని వారవ్వలయింటి నను గోపెంచింగానిచ్చిన సాప్పట్టింటివారి సమకో పలెను గాక ఆమాటను నేనుజెప్పనియుబాలునెకు అర్జునుండుల్లన సమయమున కిరీటము లేని యొకధ్వని వీఁడులోకములను జయించును అన్నదమ్ములుం దానును మహాభోగముతో రాజ్యము సేయఁగలఁడని యాకాశము మ్రుట్టునట్లు గట్టిగావినంబడియెను అట్లు జరుగనియెడల నశరీరవాక్కు నిందకుంబాత్రమగును గాక

వ॥ ధర్మంబు గలుగునే నది నిక్కంబయ్యెడు దాని కెల్లను నిర్వాహకుం డవునివుగలవుగావె నిమన్నించు నెచ్చెలులకుం జెప్పెడుమాటలు గలవు వినుమయ్యుధిష్ఠిరుతో నిట్లనుము

టీ। ధర్మంబు=న్యాయము కలుగునేని = ఉన్నయెడల అది=అమాట నిక్కంబయ్యెడుఁ=సత్యమగును దానికెల్లను నిర్వాహకుండవు=నడపువాఁడవు నీవు కలవుకాదె =ఉన్నావుగదా నీమన్నించు = నీవాదరించుమనట్టి చెలులకుఁ = స్నేహితులకు చెప్పెడు మాటలు=చెప్పఁదగినమాటలు కొన్నిగలవు వినుము అయ్యుధిష్ఠిరుతోఁడ = ధర్మరాజుతో ఇట్లనుము

తా॥ న్యాయమనునది లోకంబున నున్నయెడల నశరీరవాక్యము సత్యముగావలయును అట్టికార్యము నెఱవేర్చువాఁడవు నీవేకదా । నీవాదరించు మిత్రులకుం జెప్పవలయు మాటలు కొన్నిగలవు వానిఁ విని ధర్మరాజున కిట్లుచెప్పుము

క॥ వేఁడికొని కృపణులై కను పోఁడిమి యది యేల రాజ ♦ పుత్రులు దమమై ।
వాఁడిమి దప్పిన వెన్కల । వె డిమి చెడినట్లు జనులు ♦ విని యలుకరు రే ॥

టీ। వేఁడికొని=యాచించి కృపణులై=దీనులై కనుపోఁడిమి=పొందునట్టిభాగ్యము అది ఏల=ఏమునకు రాజపుత్రులు=క్షత్రియజాతివారు తమమైవాఁడిమి=తమదేహములయందు [illegible] జనులు [illegible]

[illegible]

వ॥ భీమార్జునులకు నిట్లని చెప్పుము

ఆ॥ [illegible] కూలు [illegible] । [illegible] యుచిత ♦ మైనసమయ ।
మొదవె [illegible] యుటంతె ♦ నొప్పదు జనములు నట్లుగాని పురుషు ♦ లనరు మిమ్ము ॥

టీ॥ రాచకూఁతురు=క్షత్రియునకుంబుట్టిన చిన్నది ఎద్దానికిఁ = ఏమునకై కొడుకుఁ గాంచుఁ=కనును అట్టిపనికిఁ ఉచితమైనసమయము ఒదవెఁ=కలిగెను ఇంకిఁ లిచియఁ=జాగుసేయుట ఒప్పదు=తగదు అట్లుగాని=పౌరుషముచూపిన నేకాని మిమ్ముఁ జనములు పురుషులనరు=మగవారనిచెప్పరు

తా॥ క్షత్రియపుత్రికలు కొడుకుఁగనుట దేనికో యట్టిపని యిప్పుడే కలిగినది కావున నాలస్యముసేయక యుద్ధముచేసినసే కాని మిమ్ము మగవాండ్రని జనులనుకొనరు

క॥ భుజబలమున జీవించుట । నిజధర్మము మెత్తఁబడుట♦నింద్యము మాద్రి ।
ప్రజలకుఁ జెప్పుము ద్రుపదా । త్మజఁ గార్యంబడుగు మనుము♦తగ నందఱితోన్ ॥

టీ॥ భుజబలమునన్=భుజములయందలి బలముచే సంపాదించి జీవించుట=బ్రతుకుట నిజధర్మము=క్షత్రియుని వ్యాపారము మెత్తపడుట=పేదతనముం జూపుట నింద్యము=దూషింపఁదగినది మాద్రీప్రజలకున్=నకులసహదేవులకు చెప్పుము ద్రుపదాత్మజన్=ద్రౌపదిని అందఱితోన్ కార్యంబున్=ఈపనింగూర్చి అడుగుమనుము = త్వరపెట్టుమనుము

తా॥ భుజబలముచే సంపాదించి బ్రదుకుట క్షత్రియకుల ధర్మమని నాచవతియగు మాద్రికిపుత్రులగు నకులసహదేవులతోఁ జెప్పుము భర్తలందఱితోడను నీకార్యమునకై త్వరపడునట్లు వేఁడుమని ద్రౌపదితోఁ జెప్పుము

చ॥ అలిగిన భీమఫల్గునుల♦కడ్డము లేమియెఱుంగు దంతలం ।
తలువడి వాని నీఁగవల♦దా వినుమా పని కెల్లఁ బాండుపు ।
త్రులె కలవారు నీకెటులు♦దోఁచిన నట్టులు సేయువారుగా ।
కలఘువిచార నాయలఁత♦యార్పుము నన్ గడతేర్పు మెమ్మెయిన్ ॥

టీ॥ అలిగినన్ భీమఫల్గునులకున్=భీమార్జునులకు అడ్డములేమి = అడ్డములేదనుట ఎఱుంగుదున్ అంతలువడి=అంతయవమానము లనుభవించి వానిన్ ఈఁగవలదా=తీర్చుకొన నక్కఱలేదా! వినుము ఆపనికెల్లన్ పాండుపుత్రులె కలవారు=ఉన్నారు అలఘువిచార=గొప్పయోచనం గలవాఁడ నీకున్ ఎటులన్ తోఁచినన్ అట్టులు చేయువారుగాక = అదేప్రకారముచేయుదురు నాయలఁతన్ = నాశ్రమను ఆర్పుము=తగ్గించుము ఎమ్మెయిన్=ఎట్లయినను నన్ను కడతేర్పుము=దుఃఖమునుండి తొలఁగింపుము

తా॥ కోపము వచ్చినయెడల భీమార్జునులకు లోకమున నడ్డము లేకలేదన విషయము నాకుం దెలిసియున్నది అంతటియవమానము ననుభవించినవాఁడ వానిని మరలించి తీర్చికొన నక్కఱలేదా అని వారిమీఁదనెయున్నది చక్కఁగ యోచించుమువాఁడా! ఈకార్యమున నీ కెట్లుదోఁచిన నామార్గమునం బాండుపుత్రులు ప్రవర్తింతురు నాయాయాసమును నివర్తిఁజేసి దుఃఖమునుండి తొలఁగింపుము

వ॥ అనినఁ గృష్ణుండు గొంతి ననునయించి యిట్లనియె

శ్రీకృష్ణుఁడు కుంతీదేవి నూఱడించుట

చ॥ సుగుణవు పుట్టినింటికిని♦ జొచ్చినయింటికిఁ దేజ మెక్కఁగాఁ ।
దగుచరితంబునన్ నడచు♦ధన్యవు ధీరవు దేవి నీ వెద ।
న్వగ లడఁగింపకున్న భువ♦నంబున నింకిట నెవ్వరోర్చువా ।
రు గిలఁక దక్కునీ హృదయ♦రోగము లన్నియుఁ బుచ్చినై చెదన్ ॥

టీ॥ [illegible] ప్పి [illegible] వి=అత్య [illegible] తేజము [illegible] వంతో [illegible] పలి పలి [illegible] ఎడ [illegible] లోక ముందు [illegible] విచా మును [illegible] మానుము [illegible] ప్రచ్ఛి పై నెదల్=తొలఁగించెను

తా॥ [illegible]! [illegible] దానవు [illegible] నయింటకని [illegible] యింటి ని ఖ్యాతిని పెచ్చు [illegible] డిచె [illegible] దానవు [illegible] దానవు [illegible] దానవె మ న్నన [illegible] లోకమున నింకెవ్వరు [illegible] సహింపఁగలవారు [illegible] నిమ [illegible] ద్రమ [illegible]

క॥ తనయులుఁ గొడ [illegible] మింఁ। [illegible] పూర్వముగా దం।
డనమస్కారిం [illegible] రత్నములఁ దిగ [illegible] ॥

॥ [illegible] ముగా [illegible] పూర్వముగాన్ = [illegible] నమస్కారంబులు [illegible] ముల్=మనస్సుచే [illegible]

తా॥ [illegible] నమస్కార [illegible] తో [illegible] సమస్కా ము చేసిరి [illegible] నస్సుచేఁ [illegible] చిరి

క॥ [illegible] సుఖము ♦ చిత్తములఁ గిరం।
[illegible] రలం [illegible] ♦ ము [illegible] నారల్॥

[illegible] అశ్వరసుఖము=వి [illegible] ధర్మము [illegible] ఆకాంక్షింతురు=కోరుదురు అంలు [illegible] నాయెమి? [illegible]=అల్ప [illegible] లవారా?

తా॥ [illegible] లోకములోని [illegible] యుద్ధములంజేయుటలో వీరుల [illegible] జయమను [illegible] కోరుచుండ దురు స్వల్పవిషయములం [illegible] వేశించుటకుఁదగు [illegible] వారు కాదుకదా!

క॥ ఉత్సాహంబున శత్రుకు। [illegible] త్సాదనవిధి యొనర్చి ♦ యున్నతసామ్రా।
[illegible] నొందుపుత్రుల। నుత్సుకతం జూతు గాక ♦ యూ [illegible] నుమింకన్॥

టీ॥ ఉత్సాహంబునన్=పూనికతో శత్రుకుల=శత్రువంశముయొక్క ఉత్సాదన విధి=మర్దనప్రకారమును ఒనర్చి=చేసి ఉన్నత=పెంపైన సామ్రాజ్య=ప్రభుత్వమను ఉత్స వమున్=పండుగను ఒందు=చెందుచున్న పుత్రులన్=కొడుకులను ఉత్సుకతన్=సంతోష ముతో చూతువుగాక=చూతువులెమ్ము ఇంకన్ ఊరటము=శాంతిపొందుము

తా॥ పూనికతో శత్రుసమూహమును మర్దించి పెంపగు ప్రభుత్వలక్ష్మిని బొందుచున్న పుత్రులను సంతోషముతోఁ జూపెదవు గాక దుఃఖింపకుమమ్మా!

చ॥ అన విని మోము విచ్చుచు ము ♦ రారికి నిట్లను గుంతి పాండునం ।
దనులకుఁ దండ్రియుం గురువు ♦ దైవము నారయ నీవకావె నీ ।
మనమునఁ దర్మముం హితము ♦ మంచిగఁ జూచి విధించినట్ల చే ।
సి నెగడువారు గాక నినుఁ ♦ జేరిన నాపద లొంద నేర్తురే ॥

టీ॥ అనన్ విని మోమున్ విచ్చుచున్ మురారికిన్=కృష్ణునకు కుంతి ఇట్లనున్=ఇట్లుచెప్పుచున్నది పాండునందనులకున్ తండ్రియున్ గురువు దైవము నీవ కావె=నీవేకదా! నీ మనమున్ ధర్మమున్=న్యాయమును హితము=అనుకూలతయు మంచిగన్ చూచి విధించినట్లు=నిర్ణయించినట్లు చేసి నెగడువారుగాక=క్షేమపడవలసిన వారు నినున్ చేరినన్=ఆశ్రయించినవారు ఆపదలు ఒందనేర్తురే=చెందఁగలవా!

తా॥ అని శ్రీకృష్ణుండుపలుకఁగాఁ గుంతీదేవి సంతోషముతో నిట్లనియెను పాండుపుత్రులకుఁ దండ్రియు నాచార్యుఁడును దైవమును నీవేకదా! నీ మనస్సున న్యాయమనియు ననుకూలమనియుఁ జక్కఁగ యోచించి నీవు చెప్పెదవో దాని నదేప్రకారముచేసినవారుబాగుపడ వలసినవారు నిన్నాశ్రయించినవారికి నాపదలెట్లుగలుగును

క॥ వారలకే యేల మాపిన । కౌరవులకు మఱియు నీజ ♦ గంబుల కెల్లం ।
జెరుగడ నివ నీపలు । కారయ వేదంబ కాదె ♦ యఖిలంబునకున్ ॥

టీ॥ మాధవ వారలకయేల=పాండవులకు మాత్రమెకాదు కౌరవులకున్ మఱి జగంబులకెల్లన్=లోకంబులకెల్లను చేరుగడ=బంధువు నీవ=నీవె ఆరయన్=విచారింపఁగా నీపలుకు=నీమాట అఖిలంబునకున్=సర్వమునకు వేదంబుగాదె=వేదమువలెఁ బ్రమాణము గాదె!

తా॥ కృష్ణా! నాకొడుకులకు మాత్రముగాదు కౌరవులకును లోకములకునెల్లను సర్వాధబంధువు నీవేకద! నీమాటలు సర్వలోకములకు వేదములవలెఁ బ్రమాణములుకదా!

వ॥ అనినం బ్రసన్నవదనుం డగుచు నద్దేవి గారవించి యామంత్రణంబు సేసి తదావాసంబువెలువడి తనరాకకునలంకృతంబైన దుర్యోధనుమందిరంబునకుఁ గృతవర్మసాత్యకిసమేతుండయి సొపుగోవిందునిం గని తదీయద్వారపాలకులు సంభ్రమంబునం బఱచి యతని కెఱిఁగించి తదనుమతంబునం బఱతెంచి యెదుర్కొని కక్ష్యాంతరంబుల సందడి నెడగలుగ జడియుచు వినయంబునం దోడ్కొనిచన నమ్మనుజవిభుండు కైలాసశిఖరాకారంబగుసౌధంబున బాహ్లిక భీష్మద్రోణప్రభృతులును కర్ణశకునిసైంధవాదులును దుశ్శాసన వికర్ణదుర్ముఖప్రముఖులును మఱియు ననేకదేశాధీశులునుం బరివేష్టింపఁ బేరోలగంబున సింహాసనాసీనుండై యున్నయెడకుం జనుదెంచు డాసుయోధనుండు

సపరివారంబుగాఁ బ్రత్యుత్థానంబు నాయంబు సేయుచు నాయనను సపరివారంబు నాలింగనాద్యుపచారంబులు దానమ్ముఁ దమ్ముండును నాచరించి

టీ॥ అనినన్ ప్రసన్నవదనుండయి=శాంతమయినముఖముగలవాఁడయి అర్ఘ్యదుఁ గారవించి ఆమంత్రణంబుచేసి=వదలుకొని తదావాసంబు=తయింటనుండి వెలుపడి=వెలుపట వచ్చి తనరాకకున్=తానువచ్చుటకు అలంకృతంబైన=అలంకరింపఁబడియున్న దుర్యోధను మందిరంబునకున్ కృతవర్మ సాత్యకి సమేతుండై=కూడినవాఁడై పోవుగోవిందున్ కనుంగొని తదీయ=దుర్యోధనునియొక్క ద్వారపాలకులు సంభ్రమంబునన్ = త్వరతో పఱచి=పరుఁగెత్తి అతనికిన్ ఎఱిఁగించి రాజనుమతంబునన్=అతనియాజ్ఞచొప్పున పఱ తెంచి ఎదుర్కొని కక్ష్యాంతరంబులన్=లోపలికూటములయందు సంపడిన్ ఎడగలు గన్=దూరముగాఁబోవునట్లు చడియుచున్=తొలఁగించుచు వినయంబునన్=అడఁకువతో తోడ్కొనిచనన్ అమ్మనుజవిభుండు=ఆరాజు కైలాసశిఖరాకారంబు = కైలాసపర్వతము యొక్క శిఖరమువలెనున్న సౌధంబునన్=మేడయందు బాహ్లిక భీష్మ ద్రోణ ప్రభృ తులును=మొదలగువారును మఱియున్ అనేక దేశాధీశులును=దేశములరాజులును పరి వేష్టింపన్=చుట్టికొలువఁగా పేరోలగంబునన్ = పెద్దసభయందు సింహాసన = పీఠమున ఆసీనుండై=కూర్చుండినవాఁడై ఉన్నయెడకున్=ఉన్నచోటనకు చనునప్పుడు సుయో ధనుండు సపరివారంబుగాన్=తనయుద్యోగులతో కూడ ప్రత్యుత్థానంబుసేయన్=ఎదురు లేచిరాఁగా చేరనరిగి=సమీపించి అతనికిన్ తగువారలకు ఆలింగనాది = కౌఁగిలించుట మొదలగు ఉపచారంబులు=మన్ననలు తానున్ అమ్ముండును ఆచరించి=చేసి

తా॥ అని మేనయత్తయాడనమాటలకు ముఖము ప్రకాశింపఁగా నామె నాదరించి యామెవలన ననుజ్ఞఁ బడసి యచ్చటుండికదలి తానువచ్చుటకై యలంకరింపఁబడిన దుర్యో ధనునియింటికిఁ గృతవర్మ సాత్యకులను కూడుకొనిపోవుచుండిన శ్రీకృష్ణుం జూచి యచ్చటి ద్వారపాలకులు పరుగెత్తిపోయి దుర్యోధనునకుం జెప్పి యతనియనుజ్ఞంబడసి మరలి వచ్చి యెదురుచని లోపలి కూటములయందు గలవారిని దొలఁగించుచు నడఁకు వతో వెంటబెట్టుకొని పోవ నాదుర్యోధనుండు కైలాసపర్వతశిఖరమువలెనున్నదైన మేడయందు బాహ్లిక భీష్మ ద్రోణ కర్ణుఁడు శకుని సైంధవుడు మొదలగువారును మఱియు ననేకదేశముల ప్రభువులును జుట్టియుండఁ బెద్దసభయందు సింహాసనంబుననుండిన వాఁడై వారియున్నచోటునకుఁ గృష్ణుండు పోవుచుండఁగా దుర్యోధనుండు తనకొలువున నుండు నుద్యోగులతోడ నెదురులేచిరాఁగా వారిని సమీపించి యతనికిని మఱియుఁ దగిన వారికిం గూడఁ గౌఁగిలించుట మొదలగు మన్ననలచే సాత్యకియుం దాను నాదరించి

శ్రీకృష్ణుఁడు దుర్యోధనునితో సంభాషించుట

క॥ అతఁ డునుపఁగఁ గనకమయో । న్నతపర్యంకంబునందు నారాయణుఁడూ।
ర్జితమహిమ నుండి యభ్య । ర్చితుఁడయ్యెఁ దగిన వితతి చే సత్కృతులన్॥

టీ॥ అతఁడు ఉనుపఁగన్ = కూర్చుండఁబెట్టఁగా కనకమయ = బంగారముచేఁ జేయఁబడిన ఉన్నత = ఎత్తయిన పర్యంకంబునందున్ = పాన్పున నారాయణుఁడు

ఊర్జిత=పెంపైన మహిమంబునన్=గొప్పతనముతో ఉండి తగంగన్ అతనిచేన్ సత్కృతులన్=ఉపచారములచే అర్చితుఁడయ్యెన్=పూజింపఁబడియెను

తా॥ ఆదుర్యోధనుండు గూర్చుండఁబెట్టఁగా బంగరుపీఠమునందుఁ బూర్ణమగు మహిమతో శ్రీకృష్ణుండు కూర్చుండినవాఁడై యాతనిచేఁ దగునుపచారములచేఁ బూజింపఁబడినవాఁడయ్యెను

వ॥ సాత్యకియును సముచితప్రకారంబునం బూజితుండయ్యెఁ దదనంతరంబ నిజాసనాసీనులయి తనమొగంబునం జూడ్కి నిలిపియున్న దుర్యోధనాదులతో మాధవుండు మధురసంభాషణంబులు సేయుచుండె నట్టియెడ

టీ॥ సాత్యకియును సముచితప్రకారంబునన్=తగినవిధమున పూజితుండయ్యెన్ తదనంతరంబ=అటుపిమ్మట నిజాసనాసీనులై=తమపీఠములయందుఁ గూర్చుండినవారై తనమొగంబునన్ చూడ్కి=చూపు నిలిపియున్న సుయోధనాదులతో మాధవుండు మధురసంభాషణంబులు=ఇంపగుమాటలు సేయుచుండెన్ అట్టియెడన్=ఆసమయమున

తా॥ సాత్యకికూడఁ దగినప్రకారమునఁ బూజితుండయ్యెను అటుపిమ్మట వారి వారిపీఠములయందుఁ గూర్చుండినవారై తనమొగంబుఁ జూచుచున్న దుర్యోధనాదులతో శ్రీకృష్ణుండు రమ్యముగ మాటలాడుచుండె నట్టిసమయమున

తే॥ సముచితంబుగఁ గూరలఁ జేసి యున్న మృష్టభోజనంబును గుడుపుఁ దెలుపుచుఁ బుట్టించి పలుకు। నాసుయోధనుతో గృష్ణుఁ డచటఁ దాను। గుడువనొల్లక యునికి యేర్పడఁగఁ

(జెప్పె॥

టీ॥ సముచితంబుగన్ [illegible] కూరలన్ [illegible] చేసియున్న కూరల [illegible] చెప్పి [illegible] భోజనమును పుట్టించి=కలిగించి పలుకు=మాటలాడుచున్న [illegible] అచటన్ [illegible] కుడువనొల్లక=భుజింప [illegible] లేక ఉనికి [illegible] తేటగ చెప్పెన్

తా॥ [illegible] చేయంబడియున్న కూర [illegible] భోజనముఁ [illegible] మాటలాడఁగా [illegible] శ్రీకృష్ణుండచట [illegible] మాట స్పష్టముగఁ జెప్పెను

వ॥ చెప్పిన విని దుర్యోధనుండు సూర్యసూనువదనంబవలోకించి యిట్లనియె

టీ॥ చెప్పినన్ విని దుర్యోధనుండు సూర్యసూను=కర్ణునియొక్క వదనంబున్=ముఖమును అవలోకించి=చూచి ఇట్లనియెన్

తా॥ అని శ్రీకృష్ణుండు చెప్పఁగా దుర్యోధనుండు కర్ణుని ముఖంబుచూచి యిట్లు పలికెను

క॥ హరి పలికినవిధ మెంతయు। నరుదై యున్నయది వింటె యిమ్మాట తెఱం। గెరయుదము లోలుత నీపెను। పరివందంబెల్ల నెఱుక పడియెడుఁ బిదపన్॥

టీ॥ హరి—కృష్ణుఁడు పలికినవిధము ఎంతయున్=మిక్కిలి వెరవైన్=సంబంధములేని వానియట్లు ఉన్నయది వింటే=వింటివా ఇన్మాటలున్ = ఈమాటయొక్క అని తొలుతన్=ముందుగా అరయుదము—విచారింతుము ఈపెద్దవాని=ఈపెద్దమనుష్యునియొక్క చందంబున్—రీతియంతయు ఎడపన్=పిమ్మట ఎఱుకపడియెడున్=తేలపడుచుగాక

తా॥ సంబంధములేని క్రొత్తవానివలెఁ గృష్ణుండు మాటలాడెను వింటివా? ఈ మాటరీతిని ముందు విచారింతము ఈ పెద్దమనుష్యుని చందము వెనుక విచారింతము

వ॥ అని యచ్యుతున కిట్లనియె

తే॥ వలయు నన్నపానంబులుఁ ♦ బలుతెఱఁగుల। నేర్చువిధముల నెమ్మొదఁ ♦ గూర్చి వేడ్క
నున్న నీవుపయోగింప ♦ నొల్లకునికి। బాంధవమునకు నీతిక ♦ బాహిరంబు

టీ॥ వలయు=కావలసిన అన్నపానంబులు = అన్నమునుదకము పలుతెఱఁగులన్=పెక్కువిధములు నేర్చువిధములన్=మాచేత నయినట్టు ఏము=మేము ఒడఁగూర్చి=సిద్ధపఱచి వేడ్కన్=ఆశతో ఉన్నన్=ఉండఁగా నీవు ఉపయోగింపన్=అనుభవించుటకు ఒల్లక=ఇష్టపడక ఉనికి=ఉండుట బాంధవమునకున్=చుట్టఱికమునకును నీతికిన్=న్యాయమునకున్ బాహిరంబు=దూరమైనది

తా॥ భోజనమునకు వలయు నన్నపానములన్నియు ననేకవిధముల మాచేతనైనంతవఱకు సిద్ధ యమర్చిపెట్టి నీరాక కాశతోఁ గాచియుండఁగా వానిననుభవింప నిష్టపడకపోవుట మనచుట్టఱికమునకును న్యాయమునకును దూరమైనవిషయముగాదా!

క॥ కౌరవులకుఁ బాండవులకు। నారయ నొక్కరూప ♦ యసదృశధర్మా।
చారుండవు రాజునకుం। గూరుతు కత మేమి యిట్లు ♦ కుటకుం జెపుమా॥

టీ॥ అరయన్ = విచారింపఁగా కౌరవులకున్ పాండవులకున్ నీవు ఒక్కరూప=ఒకేవిధము అసదృశ—సాటిలేని ధర్మాచారుఁడవు = ధర్మనిష్ఠగలవాఁడవు రాజునకున్=మాతండ్రికి కడుం గూరుతవు=మిక్కిలియిష్టుఁడవు ఇట్లుగుటకున్ కతము=నిమిత్తము ఏమి చెప్పుమా!

తా॥ విచారింపఁగాఁ గౌరవులకుం బాండవులకు సమానుఁడవు చుట్టమవు సాటిలేని యంతటి ధర్మానుష్ఠానముం గలవాఁడవు మాతండ్రియెడ మిక్కిలి ప్రేమగలవాఁడవుగా నుండియు నాయింట భుజింపమికిఁ గారణమేమి? చెప్పుము

క॥ అనుడు నుపేంద్రుఁడు మనుజేం।ద్రున కిట్లను దూత లెందుఁ ♦ దొలితొలి గుడువం।
గొనఁ గట్టఁ దొడఁగుదురె వ।చ్చినకార్యము దీర్చి పిదపఁ ♦ జేయుదు రెల్లన్॥

టీ॥ అనుఁడున్=అనఁగా ఉపేంద్రుఁడు= విష్ణుఁడు మనుజేంద్రునకున్ ఇట్లు అనున్=అనుచున్నవాఁడు దూతలు=ఇతరుల పనికవచ్చినవారు ఎందున్=ఎచ్చటను తొలితొలిన్=ముందుముందు కుడువన్=భుజించుటకు కొనన్=తీసుకొనుటకు కట్టన్=వస్త్రములు ధరించుటకు తొడఁగుదురె=పూనుదురె వచ్చినకార్యమున్ తీర్చి=చేసి పిదపన్ ఎల్లన్—అన్నియున్ చేయుదురు

తా॥ అని దుర్యోధనుండు సెప్పఁగా విష్ణుండతనికిట్లనియె దూతలుగా నితరుల పనికైవచ్చినవారు ముందుగానొకచోట భుజించుట నేదియేనితీసికొనుట వారిచ్చినవస్త్రములు ధరించుట తగదు వచ్చినకార్యమైనపిమ్మట నన్నియుంజేయవచ్చును

వ॥ అనిన గాంధారీనందనుండు దేవకీనందనున కిట్లనియె

ఆ॥ వేగపడుట మేలె♦వినుము కార్యము దీఱుఁ। దీఱకుండు దాని♦తెఱఁగు దగిన।
యప్పుడాడ రాదె♦యిప్పుడు ముకుఁద్రాటఁ। గాలు గ్రువ్వనేల ♦ కమలనాభ॥

టీ॥ కమలనాభ వేగపడుట మేలె=మంచిదా! వినుము కార్యము తీఱుఙ్=అగును తీఱకుండుఙ్=కాకపోవచ్చును దాని తెఱఁగు=దానివిధము తగినయప్పుడు ఆడరాదె=మాటలాడఁగూడదా! ఇప్పుడు ముకుద్రాటఙ్ = ముక్కునంగట్టియుండుత్రాటిలో కాలు గ్రువ్వంగఙ్=దూర్చుట అగునె=సరిపడునా!

తా॥ శ్రీకృష్ణా! త్వరపడుటమంచిదా! వినుము పనికావచ్చును గాకయుంబో వచ్చును దానివిషయము సమయమువచ్చినపుడు మాటలాడరాదా! ఇప్పుడే ముక్కుత్రాటిలోఁ గాలుంగూడ దూర్చినట్లు త్వరపడవచ్చునా?

వ॥ నీవు వచ్చినవాఁడవు మాయింటఁ గుడిచి కూర్చుండి యెల్లపనులుం జెప్పుట యొప్పుఁగాక కుడువనొల్లననందగునె దీనికిం గారణంబు నాయెఱింగిన యదిలేదు విచారింపక పలికితివి యనిన మందరధరుండు మందస్మితంబుతో నంద ఱుం గలయంగనుంగొని ధార్తరాష్ట్రుకరంబు గజంబు పల్లవం బల్లన తెమల్చు లీలం గేలనమర్చి యిట్టిమాటలు తేటపఱుప వలయునేని వినుమని యతని కిట్లనియె

టీ॥ నీవు వచ్చినవాఁడవు మాయింటఙ్ గుడిచి=భుజించి కూర్చుండి ఎల్లపనులుఙ్ చెప్పుట ఒప్పుఙ్=తగును కాక కుడువనొల్లఙ్=భుజించుటకిష్టపడను అనందగునె దీనికిఙ్ కారణంబు నాయెఱింగినది=నాకుఁదెలిసినది లేదు విచారింపక=యోచింపక పలికితివి అనినఙ్ మందరధరుండు=కృష్ణుఁడు మందస్మితంబుతోఙ్=చిఱునగవుతో అందఱుఙ్ కలయఙ్ కనుంగొని ధార్తరాష్ట్రుకరంబుఙ్ = దుర్యోధనునిచేతిని గజంబు=ఏనుఁగు పల్లవంబుఙ్=చిగురును అల్లన=మెల్లఁగా తెమల్చులీలఙ్ = సరిసినట్లు కేలనమర్చి=చేతంబట్టుకొని అట్టిమాటలు తేన=తేనే తేటపఱుపవలయునేని=వివరముగాఁ జెప్పవలసియున్నయెడల వినుము అని అతనికిఙ్ ఇట్లు అనియెఙ్

తా॥ కార్యమునకు వచ్చినవాఁడవు మాయింటభుజించి కూర్చుండి పనులన్నియుం జెప్పుట యుక్తమగుంగాని భుజింపనిష్టపడనని చెప్పవచ్చునా! దీనికంగారణంబు నాకుంజెలియదు నీవు యోచింపక చెప్పితివని దుర్యోధనుం డనఁగా మందరపర్వతమును ధరించిన విష్ణుండు చిఱునవ్వుతో నందఱంజూచి దుర్యోధనునిచేతిని గజంబు చిగురునుబట్టిసరిసినవిధమున నిమురుచుఁజేతంబట్టుకొని యట్టిమాటలు నాచేతనే వినంవల్యుంచితివేని చెప్పెదను వినుమని యిట్లనియె

చ॥ ప్రియ మెసఁగంగఁ గాంగఁ బిలిచి పెట్టెడుకూడది చెప్పకూడు ద ।
క్కియు నయహీనతం దమకు ♦ నాపద యైనెడ నిట్టి ట్టు నే ।
మియు ననలేనికూ డదియు ♦ మేవడి యై చను నీవు మాదెసం ।
బ్రియుఁడవు గావు మాకు ధృతి ♦ పెంపఁగ నాపద లేదొకింతయున్ ॥

టీ॥ ప్రియము=ఇష్టము ఎసఁగంగన్ = అతి యింపుగా పిలిచి పెట్టెడు కూడు = పెట్టునట్టియన్నము అది చెప్పకూడుదక్కియ = మంచికూడగుం గాని నయహీనతన్=న్యాయముతప్పినదియు తమకున్ ఆపదయైనెడన్=కీడుకలుగునట్టిచోటను ఇట్టి అట్టు = ఇట్టిట్టని ఏమియుననలేనికూడ = ఏమియుం జెప్పఁగలవికాక తినునన్నమును అది మెవడియైచనున్=శరీరమును పోషింపఁదనికి కూడెగును నీవు మాదెసన్=మాయందు ప్రియుఁడవు=ప్రేమగలవాఁడవు కావు మాకున్ ధృతిపెంపఁగన్ = ధైర్యము నను తెలిచికొనునట్లు ఒకింతయున్=కొంచెమైనను ఆపదలేదు=కష్టము రాదు

తా॥ ప్రేమాతిశయముతో నింటికిఁబిలిచి పెట్టినట్టియన్నము మంచియన్నమగును గాని న్యాయవిరోధముగ నుండుచోటను దనకాపదగలుగుచోటను మంచిచెడ్డలువిచారింప నలవికాక నోరుమూసికొనియు దినునన్నము కడుపులోని మంటదిర్చుకొనుటకై తినునన్నముగా నేర్పడును నీవుమాయందుఁ బ్రేమగలవాఁడవుగావు ధైర్యముం దెలిచికొని నీచేభుజింప యొకింత యాపదయు నిపుడుమాకుఁ గలుగలేదు

వ॥ అట్లుం గాక

క॥ పగవారియింటఁ గుడిచిన । నగుఁ దమ కనుమాన మమృత ♦ మైనను దారుం ।
బగతురకుఁ గుడువఁ బెట్టఁగఁ । దగ దొడలెల కెప్పు డెవ్వ ♦ ధము వాటిలునో ॥

టీ॥ పగవారియింటన్ = విరోధులయింటియందు కుడిచినన్ = భుజించినయెడల అమృతమైనను=అదికంచుమంచిదైనను తమకున్ అనుమానము=సందేహము అగున్=కలుగును ఒడలులకున్ = దేహములకు ఎప్పుడు ఎవ్వధము = ఏమికష్టము వాటిలునో=కలుగునో తారున్=తాము ను తురకున్=విరోధులకు కుడువఁబెట్టఁగన్=భుజింపఁబెట్టుట తగదు

తా॥ విరోధులయింటయందు భుజించినయెడల వారిడునది యమృతమువలెఁ బ్రాణమును రక్షించునదియైనను సంశయింప వలసినదేయగును శరీరములకెప్పుడెట్టియాపద కలుగునో తెలియరాదుగావున విరోధులకు మనయింటనున్నమిడి భుజింపఁజేయుటయుం దగదు

వ॥ నేను బగతుండనే యంటేని

క॥ అలుగుదు పాండవులకు వా । రలు నాపం బ్రాణములు ధ ♦ రావల్లభ యి ।
ట్టులముగఁ దమప్రాణములకు । నలుగఁగజనులు పగతు రగుట ♦ యనుమానంబే ॥

టీ॥ పాండవులకున్ = పాండవులయెడ అలుగుదువు = క్రోధముగలిగియుందువు ధరావల్లభ=రాజ వారు నాకున్ ప్రాణములు=ప్రాణములవంటివారు ఇట్టులముగన్=కపటముతో తమప్రాణములకున్ అలుగఁగ=విరోధించినట్టి జనులు పగతులనుట=శత్రువులనుట అనుమానంబె=సంశయమా

తా॥ రాజా! పాండవులయెడ నీవు క్రూరుఁడవు వారు సాధుబ్రాహ్మణులవంటివారు కపటవృత్తితోఁ దన ప్రాణములకె హానిసేయందలంచినట్టివారు శత్రువులనుటకు సంశయముండునా?

తే॥ కారణంబు లేక ♦ కౌంతేయులకు బాల్య। మాదిగాఁగఁ గీడె♦యాచరింతు।
పుణ్యపరులు దోడఁ♦బుట్టువు లార్యులు। వైరమెత్తఁ దగునె ♦ వారితోడ॥

టీ॥ కారణములేక కౌంతేయులకున్=కుంతీపుత్రులకు బాల్యమాదిగాఁగన్=చిన్ననాఁటనుండియు కీడె=అపకారమె ఆచరింతువు=చేయుచుందువు పుణ్యపరులు=పుణ్యకార్యములు సేయుటయందాసక్తి గలవారు తోడఁబుట్టువులు=అన్నదమ్ములు ఆర్యులు=పెద్దలు వారితోడన్ వైరమెత్తఁదగునె=ద్వేషింపవచ్చునా!

తా॥ విరోధమునకుఁ గారణ మెద్దియు లేకయే పాండవులకుఁ జిన్నతనమునుండియె యపకారము చేయుచుందువు వారుపుణ్యకార్యములు శ్రద్ధతోఁజేయువారు నీవుపుట్టినట్టే కురుకులమునం బుట్టినవారు లోకములచేఁ గొనియాడందగు యోగ్యతయుంగలవారు నీవు వారితో ద్వేషించుట తగునా?

వ॥ ఇట్లున్న మీయందఱ యన్నంబులు దుష్టాన్నంబులు విదురుం డొక్కని యన్నంబు భోక్తవ్యం బని నిశ్చయించితిఁ గావున నందుఁబోయెద నని చెప్పి యజ్జనపతి యనుమతిసేయఁ జనునప్పుడు తోడన బాహ్లిక భీష్మాది కౌరవులును గుంభసంభవ ప్రముఖులైన మాన్యులును జని మాధవుతోడ మాయిండ్ల నెల్లను గానికలు నాయితంబులు సేసికొని మీవు విజయంచేయుటకు నెదురు చూచుచున్నవార మనిపలికి ప్రార్థించిన నే నన్నిచోట్లకు వచ్చినవాఁడన యంతయు నర్చనలుం గైకొంటిని మీరలు నిలుఁడని వారల నిలిపి విదురుగృహంబునకుం బోయిన

టీ॥ ఇట్లున్న=ఈవిధమునున్న మీయందఱ యన్నంబులు దుష్టాన్నంబులు=పాపఁపుకూడులు విదురునియన్నంబు భోక్తవ్యంబు=భుజింపఁదగినది అని నిశ్చయించితిన్ కావునన్ అందున్ పోయెదన్ అనిచెప్పి అజ్జనపతి=ఆరాజు అనుమతిసేయన్=సమ్మతింపఁగా చనునప్పుడు తోడన=వెంటనె బాహ్లిక భీష్మాది=భీష్ముఁడు మొదలగు కౌరవులున్ కుంభసంభవ=ద్రోణుఁడు ప్రముఖ=మొదలగు మాన్యులున్=పూజ్యులును చని=పోయి మాధవుతోడన్ మాయిండ్లనెల్లను కానుకలు=అమదర్శనమునకై చేయుసంభావనలు ఆయితంబులు=సిద్ధములు చేసుకొని మీరు విజయంచేయుటకు=దయసేయుటకు ఎదురు చూచుచున్నవారమని పల్కి ప్రార్థించినన్ నేను అన్నిచోట్లకున్ వచ్చినవాఁడన్=వచ్చినట్లె అర్ఘ్యర్చనలున్=ఆమీపూజలును గైకొంటిన్ మీరు నిలువుండని వారలన్ నిలిపి విదురు గృహంబునకున్ పోయినన్

తా॥ ఇట్టినడతతోనుండు మీ మీయన్నములన్నియు దోషముతోఁగూడినవి విదురుని యన్నంబుమాత్రము నిర్దోషమై భుజింపందగియున్నది యని నిశ్చయము చేసికొంటిని

కౌరవుల విదురుని యింటికిం బోయెదరు అని చెప్పి [illegible] తన వెంట వచ్చిన బాహ్లికుడు భీష్ముడు [illegible] ద్రోణాచార్యుడు మొదలగు పెద్దలను మాయింటకు [illegible] [illegible] వచ్చిన [illegible] మిమ్మన్నలను గ్రహించిన [illegible] చెప్పి వారిని నిలిపి [illegible]

సీ. సంభ్రమమున్నె [illegible]
డె [illegible] వంటకములు ♦ నేర్పడ బోనాలు వెట్టింప నెం [illegible]
[illegible] బ్రాహ్మణ♦భోజనం బొనరించి సపరివారముగ [illegible]
పూతస్థలంబునం ♦ బుం [illegible] దాను న ♦ [illegible]
తే. సరి [illegible] రంజక పదార్థ ♦ సంప్రయోగ
గాగు చతుర్విధమహాద్యాన్న ♦ మారగించె
లలితసంభావనాంజలు♦లంబు [illegible]
[illegible]

టీ. [illegible] = [illegible] వంటకములు = [illegible] భోజనపదార్థ [illegible] = [illegible] బ్రాహ్మణ [illegible] రించి = చేయించి [illegible] = [illegible] = [illegible] = [illegible] = [illegible] = [illegible] = [illegible] [illegible] అగినది [illegible] ముల [illegible] = [illegible]

[illegible] చేయించి [illegible] భోజనపదార్థములు [illegible] బంతి [illegible] బ్రాహ్మణులకు భుజింపజేసి [illegible] శ్రీకృష్ణుని తమ్ము [illegible] [illegible] [illegible] నడుమ [illegible] మృగ [illegible] మనోహరము [illegible] కానందము గలిగించుచు శ్రీకృష్ణుండు భుజించెను

వ. అతండును

క. గోవింద సంభ్రమమును సం, భావింపుము మాకు నిదియ ♦ పరమధనం [illegible]
డెవిధమున నీ కర్చన, గావింపం జాలువాడు ♦ గలండే యెందున్

టీ. గోవింద సంభ్రమమునకు = సంతోషమును సంభావింపుము = కలిగింపుము. మాకున్ ఇదియ = నీవుసంతోషించుటే పరమధనంబు = ఉత్తమసంపద ఒండేవిధమునన్ = మఱియే విధముచేతనైనను నీకున్ అర్చన = పూజను కావింపంజాలువాఁడు = చేయఁగలవాఁడు ఎందున్ ఎప్పటికైనను కలఁడే = ఉండునా!

తా. శ్రీకృష్ణుఁడా! సంతోషముం బొందుము నీవుసంతోషించుటయే మాకుత్తమమగు సంపద యైనను జేసి విధమునకంటె మఱియొకవిధమున నిన్నెవ్వరును మెప్పింపఁజాలరు

వ. అని మఱియు నత్యంతవినయయుక్తవాక్యమ్ముల నారాధించుచుండె నిట్లు కృతాహారుండైనహరికిఁ జందనచర్చాద్యర్చనంబు లాచరించి యవ్విదురుండు కృతార్థుండై యుండఁ గవిగణకప్రముఖ నిఖిలవిద్వజ్జనంబులు గాయకపాఠకవాంశికవైణికాదివినోదపాత్రంబులు నప్పరమేశ్వరుం గానవచ్చి ప్రొద్దుపుచ్చి యభిమతార్థంబులు వడసి చనిరి రాత్రి యగుటయుం దగినయభ్యంతరమందిరంబున హంసతూలికాతల్పంబున భుజంగతల్పు నునిచి యతనికడ నుచితాసనంబున నుండి

టీ. అని మఱియున్ అత్యంతవినయ = మిక్కిలియడఁకువతోఁగూడిన వాక్యమ్ములన్ = మాటలచేత ఆరాధించుచుండెన్ = పూజించుచుండఁగా ఇట్లు కృతాహారుండైన = భోజనముచేసి కూర్చుండిన హరికిన్ చందనచర్చ = గంధము పూయుట ఆది - మొదలగు అర్చనంబులు ఆచరించి = పూజలుచేసి అవ్విదురుండు కృతార్థుండై = ధన్యుఁడై ఉండఁగ కవిగణకులును ప్రముఖ = మొదలగు విద్వజ్జనంబులును = పండితులును గాయక = పాడువారును పాఠకులును వాంశిక = పిల్లనగ్రోవి యూఁదువారును వైణిక = వీణవాయించువారును వైతాళిక = మేలుకొలుపువారును ఆది మొదలగు వినోదపాత్రంబులును = ప్రొద్దుపుచ్చువారును అప్పరమేశ్వరున్ = ఆపరమేశ్వరుని కానన్ = చూచుటకు వచ్చి ప్రొద్దుపుచ్చి అభిమతార్థంబులు = కోరినధనములు వడసి = పొంది చనిరి రాత్రి అగుటయున్ = కాఁగా తగిన అభ్యంతరమందిరంబునన్ = లోపలియింటిలో హంసతూలికా = మెత్తనిహంసఱెక్కలచేఁ జేయంబడిన తల్పంబునన్ = పాన్పున భుజంగతల్పున్ = ఆదిశేషునిపైఁ బరుండెడువిష్ణుని ఉనిచి అతనికడన్ = ఆయన చెంత ఉచితాసనంబునన్ = తగినపీఠమున ఉండి

తా. మిక్కిలి యడఁకువతోఁగూడిన మాటలచేఁ బూజించుచుండఁగా భుజించికూర్చుండిన శ్రీవిష్ణుదేవునకుఁ బరిమళగంధముం బూయుట మొదలగు పూజలుసలిపి విదురుండు ధన్యుండై యుండఁగా నాపట్టణమున నున్న కవీశ్వరులును జ్యోతిష్కులును సంగీతపాఠకులును మొదలగు పండితులును మేలుకొలుపులవారును వీణెలువాయించువారును పిల్లనగ్రోవులు పాడువారును మొదలగు నానావిధ విద్యలవారు గొంతకాలముసేవించి బహుమానములంబుచ్చుకొని పోయిరి రాత్రికాఁగా లోపలియింటియందొక మెత్తనిపాన్పున సర్పశయనుండగు శ్రీవిష్ణుదేవునిఁ బవ్వళింపఁజేసి యాయనవెంబడి విదురుఁడొక పీఠమునం గూర్చుండ

ఆ. విదురుఁ డిట్టు లనియె ♦ నిదియొక కార్యంబు
గాఁగఁ బూని యిందు ♦ రాఁగఁ దగునె

(1)

దుష్టబుద్ధి నీచు • దుర్యోధనుండు నీ
మాట వినునె దురభి•మానఘనుఁడు

టీ విదురుఁడు ఇట్లులు అనియెన్ ఇది ఒకకార్యంబుగాఁగన్ పూని=యత్నముతో ఇందున్ రాఁగఁదగునె = రావచ్చునా ! దురభిమాన=చెడ గర్వముచె ఘనుఁడు = మెండుగ నున్నవాఁడు దుష్టబుద్ధి నీచు = అల్పుఁడు దుర్యోధనుండు నీమాటన్ వినునె = వినునా

తా విదురుండు శ్రీకృష్ణున కిట్లనియెను ఇది యొక కార్యముగా నెంచి మీరిందు రాఁదగినది కాదు చెడు గర్వముచె మిక్కిలియున్న దుష్టబుద్ధియు నీచుండును నగు దుర్యోధనుఁడు మీమాటను పాటించునా ?

క వచ్చిన సైన్యంబులఁ గని, పెచ్చుపెరిగినాఁడు ద్రోణ•భీష్మలలావుల్
నచ్చియుఁ గర్ణుం డొక్కఁడె, యిచ్చుఁ దనకు విజయమనియు•నెంతయుఁ బొంగున్

టీ వచ్చిన = తనకు సహాయముగా వచ్చియున్న సైన్యములంగని పెచ్చు పెరిగినాఁడు = అధికముగా విజృంభించి యున్నాఁడు ద్రోణభీష్మల లావుల్ = ద్రోణుని భీష్ముని బలము లు నచ్చియు = నమ్మియుండియు కర్ణుండు ఒక్కఁడె = ఒక్కఁడే తనకున్ విజయమున్ గెలుపును ఇచ్చున్ అని ఎంతయున్ = మిక్కిలి పొంగున్ = ఉప్పొంగును

తా పాండవులపై ద్వేషముచె యుద్ధమునకు దనకై వచ్చియున్న నానాదేశముల రాజుల సేనలంగని యధికముగా గర్వించియున్నాఁడు ద్రోణ భీష్మలబలముల నమ్మియుండియుఁ గర్ణుం డొక్కఁడె యుద్ధమునందు దనకు జయముం గలిగించునని మిక్కిలి యెగిరిపడుచున్నవాఁడు

వ నీవిటవచ్చుట వినినయప్పుడు ధార్తరాష్ట్రులందఱుం గూడంబాఱి తమలో నిశ్చయించిన తెఱంగు నీశాసనం బుల్లంఘింపం గలవారు పాండునందనులకేమియు నీకుండ వారలదారి నరికట్టుదాత్రి యంతయు బలుమారు దాఁచుకొనెడువారు వారింగూడిన రాజులెల్లరును దిగ్విజయకాలంబునాఁడు పాండవుల చేత దండింపఁబడినవారు గావునఁ గృష్ణుతో నేర్పడ మైత్రి పల్కుట కిందుండుటకు కాని యొండు తెఱంగు నిశ్చయించికొని యుద్ధవారికి తెలుపుటకుం జేసి దర్పోద్ధత మనంబునం గండమిగిలి యున్నవాఁడు సంధిగా నేదు వారల కందఱకు నిది ప్రస్తావం బె యున్నయది యెల్లను నడుమ నేర్పెనవారుగా రిట్లు ధర్మమెఱుంగని దుష్టాత్ములనడుమం గూర్చుండుటయు నవ్వెంగలివిత్తులఱచువెఱ్ఱిడియు అపులకు వంకలొత్తి మాటలుసెప్పుటయు నొప్పకయుండు వెఱంగు లగుటం గార్యవచనంబు లెఱుంగరు మొఱకులగుటం బ్రతాపభాషణంబులకు వెఱవరు వారలతలంపులు గాఁ నీమహనీయ ప్రభావ బుద్ధిపౌరుషంబులే నెఱుంగుదు నయినను బాండవేయులపై స్నేహంబునను నిమీఁది భక్తినిం జెప్పెద నందుఁ బోవవల దనిన వాసుదేవుం డతని కిట్లనియె

టీ నీవు ఇటన్ వచ్చుట వినినప్పుడు ధార్తరాష్ట్రులు = దుర్యోధనాదులు అందఱున్ కూడంబాఱి = కలిసి తమలోన్ నిశ్చయించిన తెఱంగు = తీర్మానము చేసికొన్నరీతి నీశాసనంబున్ = నీ యాజ్ఞను ఉల్లంఘింపంగలవారు = మీఱునట్లే యనుకొనిరి పాండు

నందఱుఁ గర్ణుఁడు ఏమియును ఈ పండువారు - ఏగ్గురు తాఁగ = తామె ధాత్రియంతయునుఁ గెలువఁ గలిగిరి = సంధువిడువక ఏలువారు వారింగూడిన రాజులెల్లరును దిగ్విజయంబు నాఁడు = పాండవులు దిక్కులరాజుల నందఱు జయించినపుడు పాండవులచేతఁ భంగపడిన వారు కావునఁ కర్ణుతోఁ = కర్ణునితోఁ గూడ ఏకార్యులమై = ఒకేవిషయమును గోరి చత్తుము గాని మము ఇంతియకాని = ఇంతమాత్రమెకాక ఒండు = మఱియొకటి లేదని నిశ్చయించికొని యున్నారు అట్లగుటం జేసి = అందుచేత దుర్యోధనుని గండమిగిలి = గడుసుపాటి ఉన్న గాఁడై సంధికానేరదు వారలందఱకుఁ ఇదియ = ఈ యుద్ధసమయమె ప్రాప్తకాలంబై = చావునకుం దగుకాలమై ఉన్నది ఎట్లును ఉరుగఁ = యుద్ధముమానుటకు నేర్చినవారు గారు = ఎవరిచేతను బుద్ధివచ్చునట్లు చెప్పంబడరు ఇట్లు తమ్మెఱుంగని = తమశక్తి నెఱుంగని దుష్టాత్ముల నడుమఁ కూర్చుండుటయు అప్పెంపరపత్తులు = ఆ వెఱ్ఱివారు అఱచు - కేకలు వేయు వీఱిడియఱపుల ఏఁ = వెఱ్ఱికూతలకు వకలోత్తి-సవంచి మాఱు - బదులు చెప్పఁ [illegible] ఒప్పకయుండుఁ = సరిపను వెఱ్ఱులకుఁ = వెఱ్ఱివారికిఁ [illegible] వచనం [illegible] మూర్ఖులకు [illegible] చెడ్డ [illegible] = గొప్పదగు [illegible] బుద్ధి [illegible] [illegible] పై [illegible] [illegible] తక్తిచేతను [illegible] [illegible] పోవలవదనఁ = పోఁ [illegible] ఇట్లనియెను

[illegible] పాండవులకేనియు [illegible] వెఱ్ఱి [illegible] గానిది [illegible] దిగ్విజయమున భంగపడి రాజులందఱు నిందుఁ [illegible] చుట్టి [illegible] మిటకేని [illegible] కాభిప్రాయముతో నున్నవారు కావున [illegible] మఱచియున్నవాఁడు సంధికానేరదు [illegible] ప్రతియ [illegible] వారికి నెవ్వరుం దెలియఁజెప్పిన [illegible] గలుగరు ఇట్టి [illegible] కూర్చుండుటయు [illegible] ప్రేలునట్టి వెఱ్ఱికూఁతలను సవరించి బదులుసెప్పఁ [illegible] వెఱ్ఱివాండ్రు కావున వలయునట్టి మాట [illegible] యెఱుంగరు మూర్ఖులు గావున మనమాడు [illegible] మగుమాటలకును జంకరు వారి యుద్దేశ్యములే [illegible] గొప్పదగు మహిమయు నేర్పును శూరత్వమును నాకుం దెలియును పాండవులయందలి ప్రేమచేతను నీయందలి భక్తిచేతను జెప్పినను నీవా సభకుఁ బోవలవదని చెప్పఁగాఁ గృష్ణుఁ డతని కిట్లనియె

శ్రీ కృష్ణుఁడు విదురునితోఁ సంభాషించుట

తే నీవివేకంబు నార్తియు ♦ నెఱపి తీవు, తల్లిదండ్రులమాడ్కి హి♦తంబు సెప్పి
తేను నారాక తెఱఁగెల్ల ♦ నేర్పడంగఁ, జెప్ప విని యేమి సెప్పినఁ జేయువాఁడ

టీ నీవి ఎకంబుగా = [illegible] ప్రీతుఁడవై = బహుశః ప్రమున [illegible] తెలిపితివి = [illegible]యోగించితివి తల్లివంటి [illegible] [illegible] = [illegible] చెప్పితివి ఏను [illegible] = వచ్చినా [illegible] చెప్పగా = చెప్ప గా [illegible] ఏమిచెప్పినను చేయు వాఁడను = చేయుదును

[illegible] తల్లివంటి [illegible] మార్గము దెలిపితివి [illegible] వచ్చి [illegible] మంతయు [illegible] మిచెప్పినం జేయుదును

క ఎఱుఁగుదు [illegible] సుయోధన [illegible] కాంచి [illegible] సత్పురుల
ఎఱుఁ[illegible] , [illegible] హోత్రా

టీ సుయోధన [illegible] = అప్రమాణ [illegible] = [illegible] = [illegible] = [illegible] మహాత్మా!

[illegible] వానిలో గూడన [illegible]

ఉ పృథివియెల్ల నొ[illegible] , యు[illegible] మునుగా [illegible] పృథివి
[illegible] [illegible] యది [illegible] పుణ్య[illegible]చరిత

టీ [illegible] = [illegible] = [illegible] = [illegible] = [illegible] [illegible]

[illegible] విరి మోటు [illegible] వైవం[illegible] మాచెవను

వ మానుప వచ్చునే యంటేని

క దొరఁకొని పుణ్యముఁ బాపము, నరుఁ డర్జిం జేయు చుండు [illegible] నొకట న
వ్వెర వెడలి తప్పినను ద త్ఫరిణతి ఫలమొందు నం[illegible] ధర్మవిధిజ్ఞుల్

టీ నరుఁడు = మనుజుఁడు పుణ్య[illegible] పాపముల్ అరిల్ = అక్కరతో చేయుచుండఁగా = చేయుచురాఁగా నడుమన్ ఒకటన్ = ఒకనిమిత్తమున వెరవెడలి = ఆయుపా యము తప్పి తప్పినన్ = ఆమార్గము చెడినను తత్పరిణతి = ఆకార్యస్వరూపము ఫలమొందున్ = ప్రయోజనముగలది యగును అందురు = అనిచెప్పుదురు ధర్మవిధిజ్ఞుల్

తా. కార్యస్వభావము నెఱింగినపెద్దలు మనుజుండు ప్రారంభించి పుణ్యమును పాపమును జేయుచుండఁగా గార్య మధ్యమున నొకకారణమున నుపాయమునెడి కార్యము తప్పినను జేసిన ప్రయత్నము ఫలకారియె యగు నని చెప్పుదురు

వ. అట్లుంగాక

తే. చుట్టములలోన నొప్పమి ♦ పుట్టినప్పు
డడ్డపడి వారితోఁ బోరా♦టాడి యైనఁ
బూని యుడుపంగఁ జొరకున్న♦వానిఁ గ్రూర
కర్ముఁ డని చెప్పుదురు కర్మ♦కాండవిదులు

టీ. చుట్టములలోనన్ = ఒప్పమి = విరోధము పుట్టినప్పుడు. అడ్డపడి వారితోడన్ పోరాడియైనన్ పూని ఉడుపంగన్ = మాన్పుటకు చొరకున్నన్ = ప్రవేశింపనియెడల వానిన్ = అట్టివానిని కర్మకాండవిదులు = కార్యస్వరూపము నెఱింగినపెద్దలు క్రూరకర్ముఁడని = చెడుక వ్యాపారము గలవాఁడని చెప్పుదురు

తా. చుట్టములలో విరోధముపుట్టి చెడుగు తటస్థించునపుడు వివేకియగువాఁడు తానై యడ్డపడి పోరాడియైనను గలఁతలు వారింపనియెడల నట్టివానిని ధర్మస్వరూపము నెఱింగినపెద్దలు దారుణస్వభావము గలవాఁడని చెప్పుదురు

వ. కావున నీరెండుదెఱంగులవారికి శాంతి గావింపం బ్రయత్నంబు సేసెద ధర్మార్థసహితంబులైన తెఱంగుమాటలు మంత్రిజనసహితుం డైనసుయోధనునకుఁ జెప్పెదఁ దనకుం బాండునందనులకు లోకంబులకు హితం బయినవిధం బ్
వంచన లేక చెప్పెడు నన్ను బాండవపక్షపువాఁడని శంకించి యతండు నామాట
వినకయయ్యెనేని యు మేలకాదె యిట్లు చొచ్చి చెప్పకున్న నన్నదమ్ములు దమ
లోనం బోరఁ గృష్ణుండు వారింపక యుపేక్షించెఁ దనచేతఁ జక్కం బడదయ్యె
యని యజ్ఞులైనవారును లాగుడు రిల్లభంగుల గార్యం బాఱు లయ్యేనోకాని
జెప్పుదు దార్తరాష్ట్రులు బ్రదుకు తెరువైన నా పలుకులు వట్టుదురు
పక్షంక సీతలించిన చందమునం దులువలై కలఁగంబాఱిన వారు నాముందఱ
నిలువంజాలుదురె యనిపలికిన విదురుం డట్లకాక యని సన్మతించి యామం
త్రణంబు సేసి నిజశయనస్థానంబునకుం జనియె నవంతరంబ

టీ. కావునన్ ఈ రెండుతెఱంగుల వారికిన్ శాంతిగావింపన్ = ఒద్దికకలుగుటకు ప్రయత్నంబుచేసెదన్ ధర్మార్థసహితంబులు = ధర్మముతోఁగూడినవి ఐనమాటలు మంత్రిజన = మంత్రిసమూహముతో సహితుండైన = కూడియున్న సుయోధనునకున్ చెప్పెదను తనకున్ పాండునందనులకున్ లోకంబులకు హితంబు = అనుకూలత ఐనవిధంబు వంచన లేక = కపటము లేక చెప్పెడునన్నున్ పాండవులవాఁడని శంకించి = సందేహపడి అతండు. నామాటన్ వినండయ్యెనేనిన్ = విననియెడల మేలకాక = మంచిదేయగును ఇట్లు. చొచ్చి చెప్పకున్నన్ అన్నదమ్ములు తమలోనన్ పోరన్ = కలహింపఁగా కృష్ణుండు వారింపక = అడ్డగింపక ఉపేక్షించెన్ = అనాదరణచేసెను తనచేతన్ చక్కంబడదా = అనుకూలింపదా అని అజ్ఞులైన =

మూఢులైన జనులు ఆడుదురు=చెప్పుదురు పెల్లఘంగుల్ కార్యంబుల్ ... యుల్=పెద్దలు ఇయ్యకొనక్ = సమ్మతించునట్లు చెప్పుదురు ధార్తరాష్ట్రులు = దుర్యోధనాదులు తమంగ్ బ్రదుకు తెరువైనక్=బ్రదుకవలసియుండినా నాటలుగ్ ... ట్రి ... ంచినం దింబునక్ తలువలై=గుప్తులై కలంగంబాతిక్=... కపడియెడల ... మంగ్ ని ... వక్ చాలుదురె అనిపలికినక్ విదురుండు అట్లుగాక యతి సమ్మతించి ... మంత్రాణంబు ... సె= వదలుకొని నిజ=తనయొక్క శయనసదనంబునకుక్=పడ ... వోయినట్లు ... కనంబరంబ= పోయినపిమ్మట

తా కాంబట్టి యీ రెండుకుటుంబముల వారికి పొద్దిక కలిగించుటకు యత్నము చేయుడను ధర్మముతోంగూడినమాటను మంత్రులతోంగూడకున్న దుర్యోధనునకుం జెప్పెదను తరువను బాండవులకును లోకములోనివారికిని మేలుగనుండు విధమునం జెప్పం లంచిన నన్నుం బాండవులం బక్షీకరించినవాండనని సందేహించి దుర్యోధనుండు నామాటలను వినుట లిష్టపడండుగా మేలే యగును ఇట్లు నేను బ్రవేశించి చెప్పినయెడల నన్నువస్తువు దమలోనం గలంతపడుచుం డంగా శ్రీకృష్ణుండడ్డపడి నిరారి పక యనాదరము చేసెను ఇది తెనవేంట జక్కుండనిపని కాదు కాదా! అని వివేకములేని జనలు చెప్పుదురు పెద్దలు కార్యముచూపమున సర్యోధముల సమ్మతింప బోధితురు ధృతరాష్ట్రపుత్త్రులు తమకుం బ్రతుకంగాల మున్నవ ... మాటను సమ్మతింతురు అట్లుసేయక దుష్టతచె ... బదదుకోరి ... విదురుండు ... కృష్ణునకు వలుక విదురుండు సమ్మతించి యాసనమువిడిచి తాను ... స్థలమునకుం బోయినపిమ్మట

ఆ అతనివచనరచన ♦ యాత్మలోం దలపోసి, యిట్టివాండు గలండె ♦ యెందు ననుచుం బాలకడలి కరణి ♦ వాటియై యొప్పున, పాన్పునందు శౌరి ♦ పవ్వళించె

టీ అతని వచనరచనక్=మాటలపైలికి ఆత్మలోక్ - ... తలపోసి ... కొని ఎందుక్ ఇట్టివాండు కలండె=ఉండునా? అనుచుక్ పాలకడలికిక్= ... సముద్రమువలె పాటియై ఒప్పు అపాన్పుమీదక్ శౌరి పవ్వళించెక్=పండె

తా ఆవిదురునిమాటలపైలికి హృదయమున సంతోషించి యింతటి యోగ్యుండు దేవుండు యెంగలండా యనుచుం బాలసముద్రమువలె తెల్లనైయున్న పాన్పుమీంద శ్రీకృష్ణుడు పవ్వళించెను

వ ఇట్లు సుఖనిద్రసేసి వేగుంబోకట మాగధమంగళగానంబుల మేల్కాంచి సమయకర్తవ్యంబులు సలిపె నట్టియెడం గృతవర్మయు సాత్యకియు వచ్చి పొడ సూపినం బురుషోత్తముండు వారలు మొగలుగం గలయిష్టజనంబులు పరివేష్టింప నుచితప్రదేశంబున నున్నంత

టీ ఇట్లు సుఖనిద్రచేసి వేగుంబోకటక్=తెల్లవారు సమయమున మాగధ=మేలుకొలుపు వారియొక్క. మంగళగానంబులక్ = శుభకరములగు పాటలచే మేలుకొంచి=మేల్కొని సమయకర్తవ్యంబులు=ఆకాలమునం జేయందగు పనులు సలిపెక్=చేసెను అట్టియెడక్=ఆ సమయమున కృతవర్మయుక్ సాత్యకియుక్ వచ్చి పొడసూపినక్=కనంబడంగా పురుషోత్త

ముందు వారలు మొదలుగాఁగల్ ఇష్టజనంబులు=కావలసినవారు పరివేష్టింపన్=తనచుట్టునుం డఁగా ఉచితప్రదేశంబునన్=తగినచోట [illegible]=ఉండఁగా

[illegible] వేఁ[illegible] మేలకొల్పులవారు సుఖంబుగఁ బాడుచుండ [illegible] జేసియుండఁగాఁ కృతవర్మ సాత్య కియు [illegible] వచ్చిరి వారలును [illegible] తనయా[illegible]నంబులును [illegible] [illegible] శ్రీకృష్ణుం [illegible]

క. [illegible] శకుని దుశ్శాసన సహితము [illegible] జనుదెంచి సుయో ధనుఁడు ప్రియోక్తుల [illegible] దానును వారిజో[illegible]ను గొనియాడెన్

టీ. [illegible] = [illegible] శకుని దుశ్శాసన సహితముగాఁ [illegible] మిన్=సం[illegible]షముతో చనుదెంచి=వచ్చి సుయోధనుఁడు ప్రియోక్తుల్=ఇంపగుమాటలచే [illegible] వారిజో[illegible] [illegible] కొనియాడెన్=పొగడెను

[illegible] దుర్యోధనుఁడును శకునియు దుశ్శాసనుఁడును దినవెంటరాఁగా [illegible] శ్రీకృష్ణు [illegible] [illegible]

సీ. [illegible] దృతరాష్ట్రుండు [illegible] [illegible] పేరోలగంబున [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రథమెక్కి [illegible] [illegible] [illegible] [illegible] కరించి యనుపవించినా నంత

టీ. [illegible]=కృష్ణు[illegible] [illegible]=ఇంపైన సంభాషణంబులు[illegible]=మాటలాడఁగా [illegible] ధృతరాష్ట్రుని బంధు=చుట్టములు మిత్ర=స్నేహితులు ఆది=మొదలగు సమస్తజన=జనులంతతో [illegible]తుండై [illegible] [illegible] = పెద్దసభయందు [illegible] [illegible]=తెలుపఁగా ప్రియంబునన్=సంతోషముతో కట్టాయితంబైన =సర్వసిద్ధము[illegible] [illegible] ఎక్కి భేరీ [illegible] చామర ఛత్ర=గొడుగు ప్రముఖ = మొదలగు భద్ర=మంగళకరములగు చిహ్నంబులతోన్=లక్షణములతో వెడలి గరుడధ్వజంబు =గరుడరూపమగు టెక్కెము [illegible]=ప్రకాశింపఁగా కృతవర్మసాత్యకులు ఒక్కరథంబు నను సుయోధనాది=దుర్యోధనుఁడు మొదలగు దుష్టచతుష్టయంబు=నలుగురుదుష్టులును ఒక్క రథంబునను పార్శ్వంబుల[illegible]=ప్రక్కల[illegible]గా పౌరులకున్=పురజనులకు కన్నులపండు వగుచున్=కన్నులకానందము కలిగించుచు రాజమందిర ద్వారంబున్ చేరన్ అరుగునప్పటి =పోవునప్పటి ఉలివునకున్=ధ్వనికి [illegible]లుఖవారు ఎల్లన్ అత్యుత్సుకులై=మిక్కిలియుత్సా

హాసముగలవాఁడై ఎదురుచూడఁగ రథోత్తమంబున్ = ఉత్తమరథమును అవతరించి = దిగి అరవిందనాభుండు = పద్మనాభుఁడు

తా. శ్రీకృష్ణుండు మధురములగు మాటలాడుచుండఁగా వారలతనికి ధృతరాష్ట్రునిగు చుట్టములు మిత్రులు మొదలగు స్వజనులతోఁ గూడినవాఁడై కొలువమరియుంట నెఱింగి యంగా సంతోషముతోడ సర్వసిద్ధమైయున్న రథముపై నెక్కి శంఖములు చామరములు గొడుగులు మొదలగు మంగళకరములగు లక్షణములతోఁ దరలి రథముననుఁ గట్టిన గరుడధ్వజంబు ప్రకాశింపఁగ సాత్యకికృతవర్మలొక్కరథమునను దుర్యోధనుండు మొదలగు నెనిమిదుగురు దుష్టులును మఱియొక్కరథమునను రెండువార్శ్వములయందును రాఁగాఁ బురజనంబులకు నేత్రానందముగాఁ జని రాజగృహముయొక్క ద్వారముం జేర నరుగునప్పటి సందడికి సభలోని జనులందఱు మిక్కిలి యుత్సాహముతో నెదురుచూచుచుండఁగా రథంబునుండి దిగి శ్రీకృష్ణుండు

తే. ఎదురువచ్చిన విదురు నెయ్యిచ్చు కరముఁ
దమ్ముచేయును రెండు హస్తములఁ బట్టి
నడచె ముందటఁ గదియ సందడిఁ గడంగి
కర్ణదుర్యోధనులు దొలఁగంగ జడియ.

టీ. ఎదురువచ్చిన విదురుని ఇచ్చుకరము = అందిచ్చుచున్నచేయియును తమ్ము = తమ్ముఁడగు సాత్యకియొక్క చేయియును రెండుహస్తములన్ = రెండుచేతులచేతను పట్టి ముందటన్ కదియ = సమీపించు సందడిన్ కడంగి = పూని కర్ణదుర్యోధనులు తొలఁగఁగన్ జడియన్ = కొట్టుచుండఁగా నడిచెన్

తా. ఎదురుగావచ్చినవిదురుని చేయియు సాత్యకి చేయియు రెండుచేతులతోఁ బట్టుకొని తనముందటి సందడిని గర్ణుఁడును దుర్యోధనుఁడును దొలఁగఁజేయుచుండఁగ నడచెను

వ. కృతవర్మాదియాదవులు లోనుగాఁగల యభ్యంతరులైనబలుమానిసులు పొ
దివికొని పోవఁ దనసమీపంబునఁ గౌరవులు రవిసన్నిధిఁ దారాగ్రహంబులచం
దంబగుచుండ తేజోరాశి యగు రాజీవాక్షుండు చని తనకుఁ బ్రత్యుత్థానం
బుసేసినకురురాజును దొరలను నభినందించుచు

టీ. కృతవర్మాది = కృతవర్మ మొదలగు యాదవులు లోనుగాఁగల అభ్యంతరులయిన = కావలసినవారగు బలుమానిసులు = గొప్పవారు పొదివికొని = చుట్టుకొని పోవన్ = పోఁగా తన సమీపంబునన్ కౌరవులు రవిసన్నిధిన్ = సూర్యునిదగ్గర తారాగ్రహంబుల చందంబునన్ = నక్షత్రములు నవగ్రహములవలె అగుచుండన్ తేజోరాశి = కాంతియొక్క ప్రోగు అగు రాజీవాక్షుండు చని తనకున్ ప్రత్యుత్థానంబు చేసిన = ఎదురువచ్చిన కురురాజున్ = ధృతరాష్ట్రుని దొరలను = అధికారులను అభినందించుచు = సంతోషించుచు

తా. కృతవర్మ మొదలుగాఁగల కృష్ణునిబంధుజను లగుగొప్పమనుష్యులు చుట్టుకొని పోవుచుండఁగాఁ దనయొద్దనున్న కౌరవసమూహము సూర్యునియెదుట నక్షత్రములు నవగ్రహములవలె నుండఁగాఁ గాంతియొక్క మొత్తమనందగిన కృష్ణుండు పోయిపోయి తన కెదురుగా వచ్చిన ధృతరాష్ట్రుని మఱియుం దక్కిన పెద్దమనుష్యులను జూచి సంతోషించుచు.

క తన కని పెట్టినమణిమయ, కనకోన్నతపీఠమునఁ బ్రకాశంబున ని
ల్చినయెడఁ దోఁచిరి నారద, మునిప్రముఖు లంతరిక్షమున నుజ్జ్వలు లై

టీ తనకున్ = అని పెట్టిన మణిమయ=రత్నములు చెక్కిన కనకోన్నతపీఠమునన్ = ఎత్తగు బంగారు గద్దెపై ప్రకాశమునన్ నిల్చినయెడన్ = ఉండఁగా నారదముని ప్రముఖులు=మొదలగువారు అంతరిక్షమునన్=ఆకాశమున ఉజ్జ్వలులై=ప్రకాశించినవారై తోఁచిరి = కనంబడిరి

తా తనకుఁగాఁ బెట్టంబడియున్న రత్నములుచెక్కిన బంగారుపీఠమున శ్రీకృష్ణుండు కూర్చున్నతోడనే నారదుండు మొదలగు దేవర్షులందఱును నాకాశమునం గనంబడిరి.

వ ఇవ్విధంబున సన్నిహితులయిన యమ్మహామునులం గురుపితామహునకుం జూపి నారాయణుం డిట్లనియె

టీ ఇవ్విధంబునన్ సన్నిహితులైన = చేరవచ్చిన అమ్మహామునులన్ కురుపితామహునకున్=భీష్మునకు చూపి నారాయణుండు ఇట్లనియెన్

తా ఆకాశమార్గమునం గనంబడిన దేవమునులను భీష్మునకుం జూపి శ్రీకృష్ణుండిట్లనియెను

ఆ మనలఁ జూచువేడ్కఁ జనుదెంచినారు మహాత్ము లైన నారదాదిమునులు
వీరి కర్ఘ్యపాద్యవిధు లొనరింపు మా, సనము లిడఁగఁ బనుపు సత్వరముగ

టీ మనలన్ చూచువేడ్కన్=మూచునాసచే మహాత్ములైన=గొప్పవారగు నారదాది మునులు చనుదెంచినారు=వచ్చినారు వీరికిన్ అర్ఘ్యపాద్యవిధులు = చేతులకుఁ గాళ్లకు నీళ్లిచ్చుటలు మొదలగు మర్యాదలు ఒనరింపుము = చేయుము సత్వరముగన్ = శీఘ్రముగ ఆసనము లిడఁగన్=పీఠములు వేయుటకు పనుపుము=ఆజ్ఞాపింపుము

తా మనకార్యముం జూచుటకుఁ గోరి పూజ్యులగు నారదాది మహామునులు వచ్చియున్నారు చూడుము వీరికాళ్లఁ జేతులకుం గాళ్లకు నుదకమిప్పించి శీఘ్రముగఁ బీఠములు వేయింపుము

వ వీరలు సముచితాసనంబుల నుండక మనకుఁ గూర్చుండుట దగవు గాదనినం గొలువువారెల్ల సంభ్రమాశ్చర్యంబులతో మునులవంకఁ జూచుచుండ భీష్ముండు పరిచారకులం బనిచి కనకమణిమయాసనంబు లనేకంబులు దెప్పింప వార లరుగుదెంచిన వారలకు నమస్కరించి యాసనార్ఘ్యపాద్యాదివిధులం బూజలు సేయించి కృష్ణుండుగూర్చున్న యనంతరంబ ధృతరాష్ట్రుండునుం దక్కటివారును నుచితప్రకారంబుల నమ్మునీంద్రులకు నభివందనంబులు సేసి నిజాసనాసీను లైరి దుశ్శాసనుండును వివింశతియును గద్దియ లిడ సాత్యకియు గృతవర్మయుఁ గృష్ణుం గదిసి యిరువంకలం గూర్చుండిరి కర్ణదుర్యోధనులుం జేరువ నొక్క గద్దియ నుండిరి విదురుండును మణిపీఠంబునఁ గృష్ణుని వెనుకదెసఁ దదీయోన్నతపీఠంబున హత్తుకొని సత్తమిల్లియుండె గాంధారరాజు నిజపుత్రపరివృతుం డై యొక్కెడిక్కున నుచితాసనాసీనుం డయ్యె నట్టి సమయంబున

టీ. వీరలు సముచిత = తగిన ఆసనములన్ = పీఠములపై ఉండక = కూర్చుండని యప్పుడు మనము కూర్చుండుట తగవు = ధర్మము కాదు అనినన్ కొలువువారెల్లన్ = సభవారందఱు సంభ్రమము = త్వరతో ఆశ్చర్యంబుతోన్ మునులవలను = మునులదిక్కునకు చూచుచుండన్ భీష్ముండు పరిచారకులన్ = పనివాండ్రను పిలిచి కనకమణిమయ = రత్నములు పొదిగిన ఆసనంబులు అనేకంబులు తెప్పింపన్ అయ్యెడకున్ అరుగుదెంచిన = వచ్చిన వారికిన్ నమస్కరించి ఆసన అర్ఘ్య పాద్యాది విధులన్ = క్రమములచే పూజలు చేయించి కృష్ణుఁడు కూర్చున్న అనంతరంబ పిమ్మట ధృతరాష్ట్రుండును తక్కటివారును ఉచితప్రకారంబునన్ ఆ మునీంద్రులకున్ అభివందనంబులు = నమస్కారములు చేసి నిజాసన = తమతమపీఠముల యందు ఆసీనులైరి = కూర్చుండిరి దుశ్శాసనుండును వివింశతియు గద్దియలు ఇడన్ = వేయఁగా సాత్యకియున్ కృతవర్మయున్ కృష్ణున్ కదిసి = సమీపించి ఇరువంకలన్ = రెండుప్రక్కలను కూర్చుండిరి కర్ణదుర్యోధనులున్ చేరువన్ ఒక్కగద్దియన్ = ఒకేపీఠమున ఉండిరి విదురుండును మణిపీఠమునన్ కృష్ణునివెనుకదెసన్ తదీయ = కృష్ణుని ఉన్నతపీఠంబున్ హత్తుకొని = చేరుకొని నత్తమిల్లియుండెన్ = వంగినట్లుండెను గాంధారరాజు = శకుని నిజపుత్ర = తనకొడుకులచే పరివృతుండై = చుట్టఁబడినవాఁడై ఒక్కదిక్కునన్ ఉచితాసన = తగినగద్దియపై ఆసీనుం డయ్యెన్ అట్టిసమయంబునన్

తా. ఈమునులు తగిన పీఠములపైఁ గూర్చుండక మనము గూర్చుండుట ధర్మముగాదని చెప్పఁగా సభవారందఱును త్వరతోడ నాశ్చర్యముతోడ మునులతట్టు చూచుచుండఁగా భీష్ముండు సేవకులంబిలిచి రత్నములు పొదిగిన బంగారు పీఠములు పెక్కులు దెప్పించి యమర్పఁగా నచ్చోటునకు వచ్చినఋషులు వానిపైఁ గూర్చుండిరి వారలకు నమస్కరించి సర్వవిధములం దగుపూజలు చేయించి శ్రీకృష్ణుండును కూర్చుండినపిమ్మట ధృతరాష్ట్రుండును దక్కినవారును మునులకు నమస్కరించి తమతమపీఠములపైఁ గూర్చుండిరి దుశ్శాసనుండును వివింశతియు గద్దియలు పెట్టఁగా సాత్యకియుం గృతవర్మయుఁ గృష్ణునిఁ జేసి రెండుప్రక్కలఁ గూర్చుండిరి కర్ణుఁడు దుర్యోధనుఁడు సమీపమున నొకగద్దియం గూర్చుండిరి విదురుండు రత్నపీఠమున శ్రీకృష్ణుని వెనుకప్రక్క నానుకొని కూర్చుండి కృష్ణునిపీఠముపై నొత్తిగియుండెను శకునియుం దనపుత్రులు చుట్టుగూర్చుండఁగా నొక్కచోటం దగినపీఠముపైఁ దాను వసించియుండెను అట్టిసమయమున

క. అంబుదశుభగాత్రుం బీతాంబరధరుఁ గమలదళనిభాక్షు హరిఁ జూ
డం బడసి లోచనము లమృతం బానినమాడ్కి సమ్మదంబునఁ దేలన్

టీ. అంబుద = మేఘవర్ణమగు శుభ = అందమగు గాత్రునిన్ = దేహముగలవానిని పీతాంబరధరున్ = పట్టుపచ్చడము ధరించిన వానిని కమలదళనిభ = తామరపూరేకులతో సమమగు అక్షున్ = కన్నులు గలవానిని హరిన్ చూడంబడసి = చూచుటకు లభించి లోచనములు = కన్నులు అమృతంబున్ ఆనినమాడ్కిన్ = పానముచేసినట్లు సమ్మదంబునన్ = సంతోషమున తేలన్ = తృప్తిపొందుచుండఁగా

తా. మేఘవర్ణమువలె నందమగు దేహకాంతి గలవానిని బచ్చని పట్టుపచ్చడముం గల

వానిని దొమ్మరపూరేకులవలె నుండినగు నేత్రములు గలవానిని శ్రీహరిని జూడంగలిగినందున గంపలిజనుల నేత్రములు సంతోషమను సముద్రమునం దేలుచుండఁగా

క. ఆకొలువువారు గరమచ, లాకృతి నొకపలుకు లేక ♦ యందఱు వింజం
బా కడినకరణి నవము, ద్రాకారితచిత్తవృత్తు ♦ లై యుండంగన్

టీ. ఆ కొలువువారు = ఆసభలోనివారు కరము = కొంచమేని అచల = కదలని ఆకృతిన్ = రూపములతో పలుకు లేక = మాటలాడక ~~వింజంబు = వింధ్యపర్వతము, ఆకడిన కరణిన్~~ = అడ్డపడినట్లుగా నవ = నూతనముగ ముద్రాకారిత = కదలకుండునట్లు ముద్రవేయుంబడినట్లుండు చిత్తవృత్తులై = మనోవ్యాపారముం గలవారై ఉండంగన్ = ఉండఁగా

తా. ఆసభలోని వారందఱు కొంచెమేని చలనములేక బొమ్మలవలెనుండు రూపములతో మేరుపర్వతముపైఁ దిరుగుచుండిన కాలచక్రముం గదలనియక వింధ్యపర్వత మడ్డపడిన విధమున నొక్కరైనను నోరులు కదల్పఁజాలకయు నూతనముగ ముద్రవేయంబడినట్లు మనస్సులలో నెవ్వియు వ్యాపారములు లేకయు నూరకయుండిరి

శ్రీకృష్ణుడు ధృతరాష్ట్రునితో సంభాషించుట

గీ. జలదస్వనగంభీరత, నెలుఁగొప్పఁగ దంతదీప్తు ♦ లెసఁగ ముకుందుం
డలరుచవుల నఖిలజనం, బులు విన ధృతరాష్ట్రు భూవి♦భున కిట్లనియెన్

టీ. జలదస్వన = మేఘముధ్వనివలె గంభీరతన్ = గొప్పతనముతో ఎలుఁగు = కంఠధ్వని ఒప్పఁగ = ప్రకాశింపఁగ దంతదీప్తులు = పండ్లకాంతులు ఎసఁగన = వ్యాపింపఁగా ముకుందుండు అలరు = సొంపగు చవులన్ = రుచులుగలుగునట్లు అఖిలజనంబులు = ఎల్లవారును విన్ = వినుచుండఁగ ధృతరాష్ట్రు భూవిభునకున్ ఇట్లనియెన

తా. మేఘధ్వనివలె గొప్పధ్వనితో మాటలధ్వని యొప్పఁగా నోటిలోని పండ్లయొక్క కాంతులు ఎక్కుల వ్యాపించుచుండఁ గాఁ గలుగుచున్న యింపుచె నామాట లందఱు వినం గోరుచుండఁగా శ్రీకృష్ణుండు ధృతరాష్ట్రున కిట్లనియెను

క. జననాద నీయెఱుంగని, పనులు గలవె యైనఁ దగవుఁ ♦ బరమహితంబున్
దనవారికిఁ జెప్పన తగు, నని వచ్చితి భారతాన్వ♦యము ప్రియ మొందన్

టీ. జననాథ నెఱుఁగని పనులు కలవె = ఉన్నవా ? అయినన్. తగవున్ = న్యాయమును పరమహితంబున్ = మిక్కిలి యనుకూలమైనదియు తనవారికిన్ = బంధువులకు భారతాన్వయము = మీభరతవంశము ప్రియ మొందన్ = సుఖపడునట్లు చెప్పనతగున్ = చెప్ప నేవలయును అనివచ్చితిన్

తా. రాజా ! నీకుం దెలియనిపనులు లేవు, అయినను బంధువులయినవారికి న్యాయమును మిక్కిలి యనుకూలతయుఁ గలుగునట్లును మీభరతవంశమునకు క్షేమము గలుగునట్లును నేను జెప్పవచ్చితిని

క్షీరోదకగతిఁ బాండవ, కౌరవు లొడఁగూడి మనికి ♦ కార్యం బది నీ
వారసి నడపుము వారన, వీరనఁ గురుముఖ్య నీకు ♦ వేఱుం గలదే

టీ కౌరవపాండవులు క్షీరోదకగతిన్=పాలునీరుకలిసియున్నట్లు ఒడఁగూడి=సమ్మతించి ఉనికి=ఉండుట కార్యంబు=చేయవలయుపని అది నీవు ఆరసి=విచారించి నడపుము= చేయుము కురుముఖ్యా వారలన్ వీరలన్ నిను వేఱు=వేఱుగ కలదె=ఉన్నదా!

తా కౌరవులలో ముఖ్యుఁడవైనవాఁడా! కౌరవపాండవులు నీరుంబాలును గలిసినట్లు కలిసి బ్రదుకుట చేయవలయునని నివేదించి యిట్టిపనిం జేయవలయును ఈరెండు తెగల వారును నికొకేవిధమువారు గాదా!

చ భరతకులంబు ధర్మమును ♦ బాడియు సత్యముఁ బొత్తుఁ బెంపునం
గరుణయుఁ గల్గి యుండు ననఁ ♦ గా నుతిఁ గన్నది యందు సద్గుణో
త్తరులరు నీవు నీయనుఁగుఁ ♦ దమ్ముఁడు నీతనయుల్ యశోధురం
ధరశుభశీలు రీసుచరి ♦ తక్రమ మిప్పుడు దప్ప నేటికిన్

టీ మీభరతుని వంశము ధర్మమును=పుణ్యమును పాడియున్=న్యాయమును సత్య మాడుటయు పొత్తు=అనుకూలతయు పెంపున్=గొప్పతనమును కరుణయున్=దయయు కల్గి యుండున్ అనఁగాన్=అనునట్లు నుతిఁగన్నది=పొగడఁబడినది అందున్=అట్టివంశమున నీవున్ నీయనుఁగు తమ్ముఁడున్=నిష్ప్రియుమైన తమ్ముఁడును సద్గుణ=మంచిగుణములచే ఉత్తము లరు=అధికులు నీతనయుల్ యశోధురంధర=కీర్తినిగలట్టి శుభశీలురు=మంచినడవడిగలవారు ఈసుచరిత క్రమమున్=ఈమంచి నడవడికయొక్క పద్ధతిని ఇప్పుడు తప్పన్=తొలఁగుట ఏటికిన్=ఎందుకు

తా మీభరతవంశము పుణ్యమును న్యాయమును సత్యవ్రతమును గౌరవమును దయయునను సుగుణములచే నొప్పినది అట్టివంశమున నీప్రియుఁడైన తమ్ముఁడును నీవును సుగుణములచె నధికు లైతిరి నికొడుకులును యశస్సును సంపాదించినవారు ఇట్టులు పరంపరగావచ్చిన క్రమము నిప్పుడు మీరేల తప్పెదరు

శా ఈవంశంబున కెల్ల నీవ కుదు రిం ♦ దెవ్వారిచందంబు లె
ట్లై వర్తిల్లినఁ గీడు మేలుఁ దుది నీ ♦ యందొందెడుం గాన స
ద్భావం బారసి లోనిపొత్తు వెలివృ ♦ త్తంబున్ జనస్తుత్యముల్
గావింపం దగు నిక యెవ్విధమునం ♦ గౌరవ్యవంశాగ్రణీ

టీ కౌరవ్యవంశాగ్రణీ=కురువంశము వారిలో నుత్తముఁడా! ఈవంశంబున వారికెల్లన్ కుదురు=ఆధారము నీవ, ఇందున్=వీరిలో ఎవ్వారిచందంబు=ఎవరివర్తన ఎట్లై వర్తిల్లినన్= ఉండినను తుదిన్=కడపట కీడుమేలున్ నీయంద=నీమీఁదనె ఒందెడున్=చెందును కానన్ సద్భావంబున్=మంచితలంపును ఆరసి=యోచించి లోనిపొత్తు=మనస్సులలో నొద్ది కయు వెలివృత్తంబున్=బయిటివర్తనయు జనస్తుత్యముల్=లోకము పొగడునట్లుగా ఎవ్విధము నన్=ఎట్లయినను కావింపందగున్=చేయవలయును.

తా కౌరవోత్తమా! ఈవంశమునకెల్ల నీవేయాధారము వీరిలో నెవరినడవడి యెట్లు న్నను మంచిచెడ్డలు గడపట నీనెత్తికేవచ్చును కాఁబట్టి మంచిమనస్సుతో యోచించి మనస్సు

(ఒ) centre

నందునను వెలుపలను బేధములేక లోకము వారు పొగడునట్లుగాఁ గలిసియుండునట్లు విధము చేత నయినను నీవు చేయుము

చ. వినుము సుయోధనాదు లగు ♦ వీరు సధర్ములు గాక గార్యముల్
గొనక మహార్థసిద్ధి యడ♦గుం దమ కెట్లన కన్వయంబు వ
ర్తన మిది గాదు నాక బెడి♦దంపుఁ దనంబున బంధుకోటికిన్
మనసులు నొవ్వఁగా నవగు♦ణంబులకుం బుయిలోడ రేమియున్

టీ. సుయోధనాదులగు వీరు సధర్ములు గాక = ధర్మముగా నడువక కార్యముల్ గొనక = రాచకార్యములు చక్కఁగ నడుపక తమకున్ మహార్థసిద్ధి = విశేషధనలాభము అడఁగున్ - తగ్గును ఎట్లు = ఏమి సెయుదము అనక అన్వయంబు వర్తనము = వంశముయొక్క నడత ఇది గాదు నాక = ఇట్టిది గాదని యోచింపక బెడిదంపుఁ దనంబునన్ = గడుసుఁదనముచే బంధుకోటికిన్ = బంధుసమూహమునకు మనసులు నొవ్వఁగాన్ = నొచ్చునట్లు అవగుణంబులకున్ = చెడ్డచేష్టలు చేయుటకు ఏమియున్ = కొంచెమైనను పుయిలోడరు = వెనుకదీయరు

తా. దుర్యోధనుఁడు మొదలగు వీరు ధర్మముగా వర్తింపక రాచకార్యములు క్రమముగా నడుపక తమకు ధనలాభము తగ్గునని తలపక మన కులంబులోని పెద్దల వర్తన మిది గాదని యనక గడుసుఁదనముచేతను చుట్టములకు మనస్సులు దుఃఖించునట్లుగాఁ జెడుపనులఁ జేయుటకే మాత్రము వెనుదీయక యున్నారు

ఉ. కౌరవపాండవుల్ తెఱఁగు♦ గైకొని శాంతిఁ బొంది యున్కి మే
లారయ నాకు నీకుఁ గుల♦మంతకు నీనృపకోటి కుర్వికిం
బోరితమైన నింతయును♦ బుట్టు మహాపద గావునన్ ధరి
త్రీరమణాగ్రగణ్య గణు♦తించి యవశ్యముఁ బొం దొనర్పవే

టీ. కౌరవపాండవుల్ తెఱఁగు గైకొని = మార్గమునకు వచ్చి శాంతిన్ పొంది ఉన్కి = ఉండుట ఆరయన్ = విచారింపఁగా నాకున్ నీకున్ కులమంతకున్ నృపకోటికిన్ = రాజులసమూహమునకు ఉర్వికిన్ = లోకమునకు మేలు పోరితమైనన్ = జగడమే కలిగినచో ఇంతయున్ = ఈ చెప్పినవానికెల్ల మహాపద = పెద్దచేటు పుట్టున్ గణుతించి = యోచించి అవశ్యము = ముఖ్యముగా పొందున్ = మైత్రిని ఒనర్పవే = చేయుమా!

తా. కౌరవులును పాండవులును నొకమార్గమునకు వచ్చి నెమ్మదిపడినయెడల నీకును నాకును గులమునకెల్లను రాజులకందఱకును దేశమునకును మేలు అట్లుగాక యుద్ధమే జరిగినచోఁ బైన చెప్పంబడిన యన్నింటికిం బెద్దచేటువచ్చును కాఁబట్టి శ్రద్ధవహించి తప్పక మైత్రిని గలిగింపుము రాజోత్తమా!

తే. నీకు వీరలఁ దీర్పంగ♦ నేరవచ్చు, నధిప తెఱఁగు నీవశమున♦ యదియు కాన
నీకు వీరలఁ దీర్చుట♦ నెఱియ కాదె, సిద్ధ మెవ్వారిఁ దెలివొందఁ♦జేయ నేర్తు

టీ. వలసినన్ = అక్కఱయైయున్నచో అధిప = రాజా! నీకున్ తీర్పంగన్ = తెగఁదీయుటకు నేరవచ్చున్ = చేతనగును తెఱఁగు = పద్ధతి నీవశము = నీకు లోఁబడినదె. అదియు కానన్ =

ఉట్టగుటచే వీరలన్ తేర్చుట=సరిపెట్టుట నెఱియకాదె=న్యాయముగాదా! ఎవ్వారిన్=ఎవరి నైనను తెలివి బంధన్=పొందునట్లు చేయ నేర్తువు = చేయఁగలాఁడవు

తా॥ రాజా! అక్కలను గలగని తో చినవో ఎప్పీకల తీరు వారింపఁగలవు ఈకార్యము నిటులోఁబడినది కావున విరల సరిపెట్టుట న్యాయముగాదా ఎట్టివారినైనియుం దేవ వచ్చు నట్లు సేయంగలవు

ఉ॥ అందు వృకోదరార్జునుల ♦ నాహవరంగమునందు మీఱువా
రెందఱొ యెన్నుమా ♦ యిచట నీగురు భీష్ములఁ గ్రేఁ సేయు వా
రెందఱొ వారు వీరు నని ♦ నిగ్గుటకంటె భవద్బలంబులై
యందఱు గూడు టొప్పదె జ ♦ నాధిప శాంతి యొనర్పు మెట్లయిన్

టీ॥ అందన్=వారిలో వృకోదరార్జునలన్ = భీమార్జునలను ఆహవరంగమునందున్ = యుద్ధభూమిలో మీఱువారు ఎవరెవరెంధఱు ఎన్నుమా = లెక్కింపుము ఈ గురు భీష్ములన్ క్రేశిసేయువారు = కోపించువారు ఎందఱు=ఎందఱుగలరు ? వారున్ వీరున్ అనిన్ = యుద్ధమున నిగ్గుటకంటె = చచ్చుటకంటె భవద్బలములై = నీసేనలుగానే అందఱున్ కూడుట ఒప్పదె=తగదా! జనాధిప=రాజా ఎట్లయిన్= ఎట్లయినను శాంతి యొనర్పుము

తా॥ అచ్చటి భీమార్జునులను యుద్ధరంగమున మించునట్టివారు వీరిలో నెందఱుగలరో చెప్పుము. ద్రోణభీష్ములం బోలు వారెందఱుగలరు ? వారిని యుద్ధమునం జంపికొనుటకంటె నుభయులు నీసేనగా నుండుట యొప్పు మేలుగదా! ఎట్లయిన సంధి సేయుము

తే॥ జగతిఁ గలజనపతులు ♦ చరణపీఠ మర్థిఁ గొలువ సముద్ర వే♦లావృతోర్వి
యేలు టొప్పదె ♦ తల్లి ప్రజల యెడ విరోధంబు వాటించు ♦ టెంతమేలు

టీ॥ జగతిన్=లోకమున గలజనపతుల్ =కల రాజులు చరణపీఠమున్=నిపాదముల క్రిందపీఠమును అర్థిన్=శ్రద్ధతో కొలువన్ సముద్రవేలావృతోర్విన్ = సముద్రము చెలియలి కట్టచేఁ జుట్టఁబడిన ఉర్వియెల్లన్ = భూమియంతయు ఏలుట ఒప్పదే=ఇష్టముకాదా! తల్లి ప్రజలయెడన్ = బిడ్డలయందు విరోధము వాటించుట = పెట్టుకొనుట ఎంతమేలు = ఎంతపాటి న్యాయము యోచింపుము

తా॥ లోకమునం గల రాజులందఱును నిపాదముల క్రింది పీఠమును శ్రద్ధతో సేవింపఁగా సముద్రపు చెలియలి కట్టచేఁ జుట్టఁబడిన భూమండలమంతయు నేలుట నీకిష్టము లేదా ? తల్లి బిడ్డలయెడ ద్వేషించుట యెంతపాటి న్యాయమో యోచింపుము

క॥ నరనాథ నీవుపేక్షా, పరుఁడ వయినఁ గౌరవులకుఁ ♦ బాండవులకుఁ గా
దరయఁగ భూప్రజ కెల్లను, దురితం బొనరించినట్లు ♦ దుదిఁ గీడు సుమీ

టీ॥ నరనాథ=రాజా! నీవు ఉపేక్షాపరుఁడవు=అనాదరణ చేసినవాఁడవు అయినన్ కౌరవపాండవులకు కాదు = రెండు తెగలకే కాదు అరయఁగన్ = విచారింపఁగా భూజనుల కెల్లను = లోకములోని జనుల అందఱకును దురితంబున్ = పాపమును ఒనరించిన యట్ల = చేసిన దైయగును తుదిన్=కడపట కీడుసుమీ=నీకే చేటును దెచ్చునుజుమా!

తా. రాజా! ఈ వ్యవహారమున నీవుప్రవేశింపక కన్నులు మూసికొని యుపేక్షచేసితివేని కౌరవపాండవులకే కాక యుద్ధమునం జావసిద్ధమైయున్న జనులకెల్లను నీవు పాపముచేసినవాఁడవె యగుదువు దీనివలనం గడపట నీకును జేటుగలుగును

క. కౌరవపాండవులం దె, వ్వారలకుం జావు నొవ్వు ♦ వచ్చిన మేలు
ర్వీరమణ చిత్తమున ని, ట్లారయ మాానిక దుఃఖ ♦ మగు నట్లయినన్

టీ. కౌరవపాండవులంకున్ చావు నొవ్వు = నొప్పియు ఎవ్వారలకున్ వచ్చినన్ మేలు = మంచిది ఎకున్ దుఃఖమగునట్లైనన్ = దుఃఖమేయున్నయెడ ఇట్లారయుమా = ఈవిధముగ యోచింపుము

తా. రాజా! రెండుపక్షములవారిచేతునకు దుఃఖించువాఁడవైన యెడల నీయిరువురలో నెవ్వరుచచ్చుటగాని నొచ్చుటగాని నీకు సమ్మతమో యోచింపుము

ఉ. వీరును వారుఁ బండితులు ♦ విక్రమవంతులు బాహుగర్వదు
ర్వారులు వూని రిత్త బవ♦రంబున నాఁడి చావు సావ నె
ట్లూరక యుండవచ్చుఁ గడు ♦ నొప్పుకొమేనులు వాఁడికైదువుల్
గూరఁగనాటినం బుడమిఁ ♦ గూలుట కక్కట యోర్వవచ్చునే

టీ. వీరును వారున్ పండితులు = యుద్ధమున నవరులు విక్రమవంతులు = విశేషశక్తిగలవారు బాహుగర్వ = భుజములదిగర్వముచే దుర్వారులు = అడ్డగింపరానివారు వూని రిత్తపవరంబునన్ = వ్యర్థమగు యుద్ధమున ఆఁడిచావు = అల్లరిచావు చావన్ = చావఁగా ఇట్లు. ఊరక యుంట = అడ్డపడక యుండుట మేలె = మంచిదా? కడునొప్పెడుమేనులు = మిక్కిలియందమగు శరీరములు వాఁడికైదువుల్ = పదనుగల యాయుధములు కూరఁగ నాటినన్ = దిగఁబడునట్లు గ్రుచ్చుకొనఁగా అక్కట = అయ్యో కూలుట = చచ్చుట ఓర్వవచ్చునే = చూచి యోర్వవచ్చునా!

తా. రెండుతెగలవారును యుద్ధమున సమర్థులు విశేషపరాక్రమములు గలవారు భుజములయందలిబలమున నెవ్వరును వారికి నడ్డమరాఁజాలరు ఇట్టిశూరులు వూనికొని వ్యర్థముగాఁ బోరాడి పడుగురు నవ్వునట్లు జావనుండఁగా నోరుమూసికొని చూచుచుండుట న్యాయమా సొంపై మృదువులుగానుండు శరీరములలోఁ గఱకగు నాయుధములు మొదలంట గ్రుచ్చుకొనుచుండఁగాఁ జచ్చి నేలంబడుట కటకటా! చూచి యోర్వవచ్చునా!

ఆ. ఇట్లు గాక యుండ ♦ నీరెండుదెఱఁగుల, వారి గాచికొనుము ♦ వసుమతీశ
నీదు ప్రాభవంబు ♦ నీతియు శాంతియు, నఖిలజనులుఁ బొగడు ♦ నట్లు గాఁగ

టీ. ఇట్లు గాకయుండన్ = ఈవిధమున నశింపకుండునట్లు. నీదు ప్రాభవంబున్ = ప్రభుత్వమును శాంతియున్ = ఇంద్రియముల జయమును అఖిలజనులున్ = సర్వజనులును పొగడునట్లు గాఁగన్ = మెచ్చిస్తొత్రముచేయునట్లుగ ఈరెండు తెఱఁగుల వారిన్ కాచికొనుము = కాపాడికొనుము

తా. నీప్రభుత్వమును న్యాయమును శాంతియు లోకములోనిజనులు పొగడుకొనునట్లుగా రెండుతెగలవారిని, యుద్ధమునం బడి చావనీయక కాపాడుకొనుము రాజా!

వ. అని చెప్పి వె[illegible]డియు

సీ. పాం[illegible] [illegible] సచ్చి[illegible] [illegible]
[illegible]
[illegible]
వా [illegible]

[illegible]

[illegible]

[illegible]

ప. [illegible]

[illegible]

[illegible] జనప[illegible] [illegible]
[illegible] సలిపి[illegible]మి = [illegible] మా[illegible]
[illegible] [illegible]రాజ్యమును [illegible]
[illegible] అని [illegible] యించి కొన్నవారమై [illegible]
[illegible] మి [illegible] [illegible] ఏ[illegible] = అన్ని[illegible]
[illegible] కల్గినన్ ఇల్లుగాను [illegible]
[illegible]బెట్టునది = [illegible] పట్టనమ్ము[illegible] [illegible]యున్న పదివే[illegible] = [illegible]
సంవత్సరములకైనను [illegible] కాని = [illegible] ఎ[illegible] = [illegible] ఎట్టివారి[illegible]

వస్తు- నా సనాతులకు బ్రాహ్మణులకు=ఒకరీతిగనని తలంపు తనయందుకు లెయుం గలగునట్టి= వకారణముగ్గ యెడల ఎవ్వరు కొఱగకున్నను=అయోగ్యులైనను కులంబుపాడి= కులముయొక్కపద్ధతి చెడకగెల్లున=చెడకనడచును అనిరి అప్పలికి ఇటనిరి.

తా పాండవ విప్రుతులు ఎక్కలి వస్త్రికో ఎరప్రైన యంటు కొక్కహోటగా ఎర్ర ల్లని నాటం చెప్పుడిన యు విసును తనయాజ్ఞ ప్రకారము పంద్రెండు సంవత్సరములు వనవాసమును సంవత్సరకాలము గ్రామమునందుండియు నితరులెవ్వరు దెలియక వర్తించుటయుం జేసిన యా తండ్రి చెప్పు వెరుపెండిడికను జంపి యర్ధరాజ్యమును గొందగల మను తలంపుతో గష్టములం బడలిన లల్లియుం దండ్రిగా ంగను రిక్షపరచను మాం దాదె యని నమ్మితిని మా ఐంగజేలి లోపయుండినం దానే పెరిని నెంచి మమ్ము నదుపవచ్చును మెప్పువారమైం రాయున్నంతకాలము మమ్మను దనవాడుగల నెంచి మీరు తలంప దన మాంసునియౌ లెక్కయిందు లోపమున్నను సహించి కులధర్మము జెడ కుండ నడపవచ్చునని చెప్పిన చెప్పి మతియును యిట్లనియెను

ఉ. కౌరవు ధర్మమున్ విమల • సత్యముఁ బాపముచేత బొంకుచేఁ
బారముఁ బొంక లేక చెడుఁ • బాలిప యోగ్యవిప్ర వర్యు ల
న్వార లుపేక్ష సేసి రది • వారి బుభకుఁ గాని ధర్మని
ర్వారు మయ్యె సర్వ శుభరాయినియుఁ బుస్సైన పంపెద

[illegible] ప్రైవమగు [illegible]

[illegible]

[illegible] మాత్రముగాక

[illegible]

[illegible] =సిద్ధుగా వంచు

[illegible] మసగ్గ దేవ జక్క

[illegible] సమర్గనపె యింపండెని దా

[illegible] మాలోపమేదైవడి వానిని దెలిచుచుగాని నైవను పుణ్యము దెల్పుటకుకు [illegible] ఫలను విచ్చుటకును సిద్ధ [illegible]

వ. అని యాసభ్యలకుం జెప్పి నీవును సభాసదులయినరాజులు నే మని యెదరనుం నేను ధర్మంబును నీతియును మున్నిడికొని మనోవాక్కాయకారంబు లేకరూపంబైన సత్యంబకాం జెప్పితి నిజంబుగు మీకు మేలు క్రోధమాన మాత్సరంబులు విడిచి యిట్లు సేయుండు.

టీ. అని ఈసభ్యులకుక్ = సభలోనివారికి చెప్పనునిరి నీవును నీసభాసదు లైనరాజులు నేమనియెదరు నేను ధర్మమును = న్యాయమును నీతిని= రాజనీతిని మున్నిడికొని=ముందుంచుకొని మనోవాక్కాయంబులు = మనస్సునుమాటయు శరీరమును ఏకరూపంబులైన = ఒకేవిధ

ముగా [illegible] నె [illegible] ఈవిధము [illegible] క్రోధ =కోపము మాన=గర్వము మాత్సర్యము=[illegible] విడిచి ఇల్లు [illegible]

తా॥ అని యీసభలోని వారిల్లెల్ల [illegible] ని కోరిరి నీవును [illegible] లోనివారును [illegible] దుల కేమియు [illegible] మాటల చెలను [illegible] కోపము [illegible] ని [illegible]

ఆ॥ వారి [illegible] వారు [illegible]
యిచ్చుకొంపె [illegible] పెద్ది [illegible]
ధర్మమెద్ది [illegible] మెద్ది
[illegible] మెద్ది చెప్ప [illegible] విదుర

టీ॥ [illegible] ఇచ్చుకొ [illegible] = [illegible] మెద్ది [illegible] = [illegible]

[illegible] ఇచ్చుటకంటె ముఖ్యమగు పని వేలు [illegible] మెట్టది [illegible] నీతి [illegible] గాక

అని పలి [illegible] పెండమొ [illegible]
[illegible] దెలి [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

ఆ॥ వారిలం [illegible] పాలు ♦ వారిం [illegible] నీ
పాలు నీవుఁ బుత్ర ♦ పౌత్రవయము
ననుభవించి సుఖుల♦రై యుండుఁ డీది బంధు
[illegible] సుజనకోటి ♦ మెచ్చు తెఱఁగు

టీ॥ వారికెందు [illegible] పాలుకా వారికికా ఇచ్చి [illegible] పుత్ర,పౌ [illegible] = కొడుకులు మనమలు చుట్టములు అనుభవించి సుఖులైరె=సుఖముగలవారై [illegible] ఇ బంధుమిత్రసుజనకోటి మెచ్చు తెఱఁగు = సమ్మతించురీతి

తా॥ పాండురాజుభాగమును పాండవులకిచ్చి నీభాగమును గొడుకులు మనమలు [illegible] ములు ననుభవించుచు సుఖముగానుండుట చుట్టములు స్నేహితులు పెద్దలగువారు [illegible] విధము

ఎటులఁగనవె యజాతశత్రుని, నటియు ధర్మంబు సత్యనిష్ఠయు [illegible] నె
తెలఁగున ననువర్తించెనో, యెటులఁగనె తఁగఁచేస [illegible] తెటులఁగనె ధిపా

టీ అభిప = రాజా! అజాతశత్రుని = ధర్మరాజు [illegible] ధర్మమును సత్యనిష్ఠయు = [illegible] ఎటులఁగనె = నీ [illegible] ఎత్తెఱఁగునన్ అనువర్తించెనో = [illegible] ఎటులఁగనె [illegible] = [illegible]

తా రాజా! ధర్మరాజు [illegible] దప్పకుండ టయు [illegible] నీ [illegible] కలిగి [illegible] [illegible] పనికైనం జాలియుండు [illegible]

క. తెఱఁగుదెస చెప్ప [illegible] మంత్రప్రవృత్తి [illegible] పాండవాగ్ర
జుండు [illegible] బెంపు సంబోధనుం [illegible]

టీ [illegible] ఎఱుంగుదువు [illegible] తెలియన్ చెప్పవలెన్ [illegible] ఇంద్రప్ర [illegible] ఉండి పాండవాగ్రజుండ [illegible] పెంపు = గౌరవమున [illegible] = [illegible] తెలియ [illegible] ఉద్దేశం

తా నీకుఁ దెలిసిన [illegible] ఇంద్రప్రస్థ [illegible] బున [illegible] గౌరవము [illegible]

[illegible]

[illegible] = [illegible] = [illegible] = [illegible] = [illegible] = [illegible] = [illegible] = [illegible] = అంతట [illegible] = తృప్తిపొందక దుర్యోధనాత్మ [illegible] = ద్రౌపదిని భంగపెట్టరె = భంగపెట్టలేదా

తా నానాదేశములరాజుల పొగరులు తగ్గించి [illegible] నిన్ను గొల్చునట్లు [illegible] నాలుగు [illegible] గౌరవముతో [illegible] మహోంపదతో మనస్సులు గలిసి [illegible] [illegible] మంత్రమును [illegible] జూదమాడించి సంపదనంతయుం దీసికొనినదే [illegible] ద్రౌపదిని [illegible] సభలో భంగపెట్టలేదా?

ఉ. దానికి నీ వోడంబడితి ♦ ధర్మజుఁ డంతయుఁ జూచి సత్యముం
బూని వృకోదరార్జునులు ♦ భుగ్నులుగాఁ బెంచేతఁ గన్న నీ
దూనఁగ నొత్తుకొంచుఁ జని ♦ యుగ్రవనంబున దుఃఖమగ్నుఁడై
దీనత నుండి పూన్కి దగఁ ♦ దీర్చియుఁ గూడి మనంగఁ గోరెడిన్

టీ. దా [illegible] = ఆ [illegible] అంతయున్. [illegible] సప్తము
మాని = [illegible] వృ [illegible] జనలు – బమార్థుకు [illegible] మన్నుగాక్ = చిన్న
పోవఁగా కన్ను [illegible] = [illegible] ఒత్తించుక్ చని ఉగ్ర =
[illegible] రమైన [illegible] = మునింగి దీనతఁబొందిమెత్తవసి పూని =
[illegible] = కలిసి బ్రదుకుటకు [illegible] = [illegible]
చున్నవాఁడు.

తా. [illegible] ప్రతిజ్ఞచ్చి [illegible] బ్రదుకం గోరు
చున్నాఁడు

క. తనుఁ దా [illegible] గాకే, [illegible] శత్రు • [illegible] శాంతతయుఁ
వినయము [illegible] సౌజన్యనిధి

టీ. [illegible] = [illegible] తాన = తాన
[illegible] = [illegible] విశ
[illegible] కలు [illegible]
– చెప్పుము

తా. [illegible]
[illegible]
వారు మతియెవ్వరు

ఉ. [illegible] భవ
[illegible] సద్ధీశా

టీ. [illegible]
[illegible]
[illegible] = మనస్సునందలి [illegible] పాంవులక్
తెమ్ము = పిలిచికొనిరమ్ము

తా. రాజా నేను చెప్పుచున్న [illegible] విశేషములను [illegible] పిలిచికొని
వచ్చి యింటం బెట్టుకొనుము

ఉ. వారలు శాంతశరాబులు భవచ్ఛరాంబులు గొల్వఁ బూని యు
న్నా రటుఁ గాం [illegible] కది [illegible] కప్రియమేని యింతకుం
బోరికి వచ్చుచుండుదురు • భూవర రెండ దెఱంగులందు నీ
కారయఁ బథ్య మేది యగు • నన్విధ మేర్పడ నిశ్చ యింపుమా

టీ. వారలు శాంత = చల్లఁగనగపడుచున్న శరాబులు భవచ్ఛరణంబులు = నిపాద
ములం. కొల్వఁగక్ = ఆశ్రయించుటకు పూని ఉన్నవారు అటుగాక. అది = ఆయొద్దిక

నీమనంబునకుఁ అప్రియకీని = ఇష్టముకానియెడల భూవర = రాజా! ఎంతకుఁ = ఇప్ప
టికి పోరికిఁ = యుద్ధమునకు పూని వచ్చుచుండుగుర రెండుతెఱంగులందుఁ = రెండు
విధములలో ఆరయన్ నీకుఁ ఏది పథ్యము = తగునది అగుఁ అవ్విధముఁ నిశ్చ
యింపుమా!

— పాండవులు కల్లఁగ నిపుడు మిన్నకూరుక అట్టివారు ఎపాదము నాశ్రయించి
బ్రదుక దలంచియున్నరు [illegible]ట్టియెడవి నీ సమ్మతిగాదన రాజా! వారిప్పటికి యుద్ధము
నకు దరలి వచ్చుచుందురు ఈ రెండు మార్గములలో నెద్ది సమ్మతమో దానిని స్పష్టముగా
నిశ్చయింపుము

చ. అనవుడు రోమహర్షణము ♦ లంగము నొందఁ జెందె సదస్యు లె
ల్లను బ్రియమంది సమ్మదము ♦ నం మరుపోతముఁ డంతయొప్పఁ బ
ల్కునె యటుమాట లే[illegible] నయ ♦ కోవిదుఁ డెవ్వఁడు ధీయుఁ డొప్పఁ డిం
దనుపరి మెచ్చఁ [illegible]ంచు ♦ చలా[illegible] [illegible] అనా[illegible]ం[illegible]న్

టీ. అనవుడు = ఇట్లు కృష్ణుండు పలుకఁగా [illegible] పార్థులు = పెద్ద [illegible]
టలు అంగములఁ = అవయవములందు [illegible] సదస్యులెల్లఁ = సభవా
రందఱు సమ్మదములఁ = మనస్సులలో ప్రియమంది [illegible] ఇంత
యొప్పఁ = ఇంత సొంపుగా పల్కునె = మాటలాడునా [illegible]మాటలు = [illegible]
[illegible] నయకోవిదుఁడు = [illegible] [illegible] [illegible] [illegible] =
ధైర్యము గలవాఁడు [illegible] — [illegible] [illegible] [illegible] [illegible] =
కదలని బొమ్మలవలె [illegible] [illegible]

[illegible] కన క్రి[illegible] [illegible] [illegible] [illegible]
వెంట్రుకలు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] డెవ్వఁడు [illegible] [illegible]
డెవండో [illegible] [illegible] [illegible] [illegible]

వ. జా[illegible] [illegible] [illegible] [illegible] నిల్లిరి

సీ. వినుము దంభో[illegible]ద్భవుం ♦ డను రాజు దనకు మా రెవ్వరు లేరంచుఁ ♦ గ్రొవ్వియుండ
నారాయణుం [illegible] ♦ వారలు గంధమా[illegible] మహీధరమునఁ ♦ దపము సేయ
వారిపై జని యాహ ♦ వమునకుఁ బిలిచిన సమ్మునీంద్రులు వల ♦ దని యనేక
విధములఁ జెప్పంగ ♦ వెండియుఁ బోకున్నఁ గుశముష్టి నుజ్జ్వల ♦ విశిఖసృష్టి
ఆ. గురిచి నరుఁడు సేసెఁ ♦ గూల్చె నాతని భంగపెట్టి పట్టివిడిచె ♦ నట్టియస్మ
హోత్ము లిపుడు పార్థుఁ ♦ డనఁ గృష్ణుఁ డనఁగ లీలార్థకలితజన్ము ♦ లైరి సూవె

టీ. వినుము దంభోద్భవుండు అనురాజు తనకుఁ ఎదురు ఎవరుఁ లేరని క్రొవ్వి
నరుఁడు నారాయణుండు అనువారలు గంధమాదన మహీధరమునఁ = పర్వతమునందు.
తపము సేయఁ వారిపైఁ చని. ఆహవమునకుఁ = యుద్ధమునకు పిలిచినఁ ఆమ్మునీంద్రులు.
వలదని. అనేక విధములఁ. చెప్పంగఁ వెండియుఁ = మఱియు పోకున్నఁ = పోక యుం

డఁగా కుశముష్టిన్ = [illegible] దర్భ [illegible] త్తిపైచి [illegible] జ్వలి = మండుచున్న [illegible] వృష్టి = బా[illegible] వర్షము [illegible] రిపి = వర్షింపఁగా నయుఁడు [illegible] చూచ్చి ఆతనిన్ [illegible] పెట్టి [illegible] చెన్ అట్టి యమ్మహాత్ములు ఇపుడ [illegible] తన [illegible] = [illegible] మాత్రముగ [illegible] లిత = పొందిన జన్మలైరి = పుట్టి [illegible] చూ [illegible] = [illegible]

తా వినుము దంబోద [illegible] రాజు [illegible] రి [illegible] నారాయ [illegible] మాపవ [illegible] యుక్త మనసు [illegible] గా [illegible] ద్దఱు [illegible] విడచి [illegible] యుండఁగా [illegible] నరు [illegible] యం జెసి [illegible] నిష్ణ [illegible] శ్రీకృష్ణుండను పేరున [illegible] జన్మించి యున్నాడు సుమా!

వ కావున [illegible] నాటింపు [illegible] తో [illegible] కల [illegible] పాండవు [illegible] లనిన [illegible] కిల్లినిదె

[illegible] ఆది [illegible] పాటింపుటయున్ [illegible] = [illegible] ముందు [illegible] చేలు [illegible] = [illegible] కన్యం [illegible]

తా [illegible] రించుట [illegible] ష్మ [illegible]

[illegible]

క అదివో [illegible] యె [illegible] ప్ప [illegible]

టీ ఆ [illegible] = [illegible] = [illegible] ప్పించి మదమెత్తు = [illegible] ఒప్పు [illegible] పక్షిం [illegible], [illegible] = గరుత్మంతుని [illegible] = [illegible] వరింపదె = చె [illegible] దా

తా జమదగ్ని చెప్పిన [illegible] ము [illegible] పక [illegible] ద్వేషించుట తగ [illegible] గరుడున [illegible] నహంకా [illegible] సెయ లేదా!

వ అది యెట్లన

సీ అమరేంద్ర [illegible] మాతలి [illegible] సుత గుణకేశికి [illegible] నారసి [illegible] భుజం [illegible] తన [illegible] నర్థి [illegible] నార్యకుం [illegible] లిక [illegible] తండ్రి పథించి యెంతయు నల్కమై వీని నింకిట నెల సమయించువాఁడు

క. గాంగేయుని పోయి • గావున నేమి కన్య గొనంగ [illegible] వినుము • విని బలారి
యడిగి పడసి యిత్తు • నాయువు రంభని, వారిఁ గొనుచు నరిగె • సారథియును.

టీ. అమరేంద్రు = దేవేంద్రుని రథసారథుడు అయిన మాతలి నడుత గుణకేశికన్ = గుణకేశి యను తనకూఁతును [illegible] ఆర్యకుండను భుజంగాధిపు = సర్పరాజుయొక్క [illegible] సుముఖుని [illegible] సుముఖుఁ డను - నిని [illegible] బద్ధలో [illegible] ఉమలి కంబుతోన్ = దుఃఖముతో ఇట్లనన్ గరుడుడు [illegible] వధించి = చంపి ఎంతకున్ = వికిక్కి [illegible] [illegible] నెలన్ = నెల దినములలో [illegible] పూని = నిశ్చయించి [illegible] కావునన్ ఏము = మేము [illegible] = సమ్మతింపఁజాలము అని [illegible] ఇందులకు [illegible] అడిగి పడసి = పొంది ఆయువున్ = దీర్ఘకాలము జీవించుటకు [illegible] అని వారిన్ [illegible] సారథియున్ = ఆ సారథి

[illegible] దేవేంద్రుని సారథియగు మాతలి [illegible] తనకూతురగు గుణకేశి మగనిని [illegible] సర్పరాజు [illegible] వాయుఁడగు సుముఖు [illegible] [illegible] [illegible] దైన [illegible]

[illegible] మాతలి

[illegible]

[illegible] సునకుం

జెప్పి చేసి [illegible] దీర్ఘాయుడు

పెట్టి [illegible]

[illegible] = విష్ణు [illegible] విష్ణు వించున్ = చెప్పి [illegible] = [illegible] చేయించు [illegible] వైనతేయుం = గరుత్మంతుని [illegible] = తాను [illegible] = [illegible] వ[illegible]డై సముఖున్ చిరాయువు = దీర్ఘాయువు [illegible] = [illegible] వానినిగా చేసినన్ = చేయఁగా

తా. వారిభాగ్యవశంబున నింద్రుఁడును విష్ణు [illegible] నొకచోట నుండఁగా మాతలి తమ కార్యం బుఁగూర్చి [illegible] చెప్పఁగా విష్ణుండు దేవేంద్రునితోఁ జెప్పి చేయించు తలం పున గరుత్మంతుని పక్షమునఁ దానేపూని సుముఖుఁడు [illegible] యుండునట్లును దీర్ఘాయువు గలవానిఁగాఁ జేయఁగా

క. మాతలి పాణిగ్రహణం, బొ [illegible] యున్న • సంతము విని తా
నేతెంచి గరుడుఁ డలికో, పాతురుఁడై [illegible] రేఁగి పెలుచ • సురాధిపుతోన్

టీ మాతలి ఆతనిన్ = సుముఖుని పాణిగ్రహణంబు = పెండ్లి చేయించి యున్నన్ అంతయున్ విని గరుడుఁడు తాన్ ఏతెంచి = వచ్చి కోపాతురుఁడై = కోపము తెలియనంత కోపముగలవాఁడై శేఁగి అమరాధిపుతోన్ = ఇంద్రునితో పలుచన్ = గట్టిగా

తా మాతలి సుముఖునకుం గన్యనిచ్చి పెండిలిచేసి యుండఁగా విని గరుడుఁడు తానే తెంచి దేవేంద్రునితో నిట్లనియె

వ వాసుదేవుసన్నిధి నిట్లనియె

క వినుమీ వదితిసుతుండవు, వినతకొడుక నేను విఖ్యాతిఁ • బేఁగెడుమనకున్
జనకుఁడు కశ్యపుఁ డొక్కఁడ, దనుజుల శోధించి చంపుదము యిరువురమున్

టీ వినుము నీవు అదితిసుతుండవు నేను వినతకొడుకును విఖ్యాతిఁ గెడు = గర్వించి యున్న మకున్ జనకుఁడు కశ్యపుఁడు ఒక్కఁడ ఇరువురము దనుజులన్ = రాక్షసులను శోధించి = వెదకి చంపుదుమె = చంపుచుండమా

తా నీ వదితియను నామె కొడుకవు నేను వినతకుం గొడుకును గర్వముంగల మనకిరువురకును గశ్యపప్రజాపతియే తండ్రి మనమిరువురముము రాక్షసులను వెదకి వెదకి చంపుచుండుముగద!

క ఏమిట నెక్కేఁ దక్కువ, నామేరకు నడ్డపడితి • నావుడు నింద్రుం
డనుపమానయమహిమకు, దద్దాముఁడు విష్ణుండు గాక • తక్కొరుఁ డగునే

టీ నిరున్ ఏన్ = నేను ఏమిటన్ = ఏవిషయమున తక్కువ నామేరకున్ = నా హద్దునకు అడ్డపడితివి నావుడున్ = అనఁగా ఇంద్రుండు ఈ మహానిధి = గొప్పదగు మహిమకున్ = ప్రభావమునకు ఉద్దాముఁడు = అతిశయించినవాఁడగు విష్ణుండుగాక ఒరుఁడు = ఇతరుఁడు అగునె = అగునా!

తా నీకంటె నేవిషయమున నేను దక్కువవాఁడను నాకురిగల యధికారమున కడ్డము వచ్చితివని యడుగఁగా నతిమించిన యీయధికారమునకుఁ గారణము విష్ణుదేవుండె కాక మఱియొకండు గాఁడు

వ అనినఁ గటకటంబడి గరుత్మంతుండు

ఉ తమ్ముఁడ నీవు నాకొలఁది • తథ్య మెఱుంగక నాకు నీచభా
వమ్ముగుభంగిఁ జేసితివి • వాసవ యియ్యదితిప్రసూతివం
శమ్మఖిలమ్ముఁ దాల్తు నొక • సన్నపుటీఁకన యిట్టినన్ను నీ
విమ్మెయిఁ దూలపుత్తె యని • యీక్షణరోచులఁ గెంపెసర్పఁగన్

టీ తమ్ముఁడ! నీవు నాకొలఁది = నాశక్తియొక్క తథ్యము = ఉన్నవిధము ఎఱుంగక నాకున్ నీచభావమ్ము = అధమస్థితి అగుభంగిన్ = అగునట్లు చేసితివి వాసవ = ఇంద్ర ఈయదితిప్రసూతి = అదితికిం బుట్టిన వంశంబఖిలమ్ము = వంశమునంతయు ఒక సన్నపుటీఁకన = ఒక్కచే తాల్తున్ = ధరింతును అట్టినన్నున్ నీవు ఇమ్మెయిన్ = ఇట్లు తూలపుత్తె = చులకనచేయుదువా అని ఈక్షణరోచులన్ = కన్నులకాంతులయందు కెంపు ఎఱ్ఱఁదనము ఎసర్పఁగన్ = పెరుఁగుచుండఁగా!

తా. తమ్ముఁడ! నీవు నాశక్తిని యోచింపక నాకు హీనదశ కల్పించితివి అదితి గర్భమునం బుట్టిన విష్ణుమూర్తిని సన్నిధిలో ఱెక్కలపై మోయఁజాలుదును అట్టినన్నింత చులకనచేసితివి గదా యని కన్నుల నెఱ్ఱజేసినను జూపఁగా

వ. ఉన్నం గనుంగొని కోపించి వాసుదేవుండు వెడనవ్వు నవ్వుచు

క. నివేటిమోపుకాఁడవు, నావెరవున నిన్ను నడపి నను గర్వం బే
లా వెడఁగ యంచుఁ దనహస్తం, జే పీఁపున నిడ సురేంద్రజిత్తు వికలుఁడై

టీ. నీవు ఏటి = ఎంతపాటి మోపుకాఁడవు - బరువుమోయువాఁడవు నా వెరవునన్ = నా నేర్పుచే నిన్నున్ నడపినన్ = సాగింపఁగా వెడఁగ - వెఱ్ఱివాఁడ గర్వంబేలా అంచున్ తనహస్తంబేయి = తనచేతిని వీఁపున్ ఇడన్ సురేంద్రజిత్తు = ఇంద్రుని జయించిన గరుడుఁడు వికలుఁడై = కదలనేరనివాఁడై

తా. విష్ణుండు వెఱ్ఱివాఁడ నీవేమాత్రపు బరువుమోయువాఁడవు నా నేర్పున నిన్ను సాగించుచుండఁగా నింతగర్వమేలయని తనచేతి నాగరుడుని వీఁపునఁ బెట్టఁగా నున్న దేవేంద్రునింగూడ జయించిన యాగరుడుండు కదలనేరనివాఁడై

క. ఎఱకలు విచ్చుచుఁ దుండము తెఱచుచు వ్రేఁగరి సొగిసి ॥ [illegible] విపన్నుఁడై
యఱచిన నోడకుమని హరి, నెఱసక్కఁగఁ ద్రోచియెత్తె ॥ నెగయంగఁ గృపన్

టీ. ఎఱకలు విచ్చుచున్ = చాఁచుచు తుండమున్ = నోటిని తెఱచుచున్ వ్రేఁగు = భారము [illegible] సొగిసి [illegible] తెరలి = ఇటునటు ఊఁగుచు విపన్నుఁడై = సాధనము [illegible] అఱచినన్ = గోలు పెట్టఁగా హరి = విష్ణుఁడు నెఱిన్ = ఎదుటన చక్కఁగ ద్రోచి కృపన్ [illegible] ఎగయఁగన్ = ఎగురుట్లు ఎత్తెన్

తా. ఱెక్కలు చాచుచు నోరు దెఱచుచు భారము తక్కఁగుటచే వసివడంకి నదికిలం [illegible] ఱెక్కలు వేయఁగా [illegible] భయపడకుమని యనుగ్రహించి విష్ణుండు దానిని జక్కఁ బెట్టి యాకాశమున నెగురునట్లుచేసెను

వ. ఇవ్విధంబునం గేశవుండు కరుణించి గరుడుని ననునయించి యింక నవుద్ధతమాన బుద్ధిగలిగి యుండు మని వీడ్కొలిపి పుచ్చినం బోయెం గావున గర్వంబు కొఱగాదిది యింతయు నీమహానుభావుం డెఱుంగు నని నారదుం జూపి ఇంద్రుండు మాతలి కన్యాకార్యంబునకుం దోడై నడచె నదిగు మదియుం గాదు సర్వేశ్వరుండగు మాధవు మాహాత్మ్యం బితనికిం గరతలామలకంబయి యుండఁ బ్రభవిష్ణుం డగునాదివిష్ణుఁడు గదా యీకృష్ణుం డితనిసహాయత్వంబుగల కౌంతేయులతోడం గూడిమనికి కార్యం బనిన నారదుండు ధార్తరాష్ట్రు నాలోకించి

టీ. ఇవ్విధంబునన్ కేశవుండు కరుణించి గరుడునిన్ అనునయించి = ఓదార్చి ఇంకనాదానికిన్ = ఇఁకమీఁద జరుగంబోవు పనులకు ఉద్ధతిమాని = పొగరు విడచి బుద్ధిగలిగియుండుమని వీడ్కొలిపి = వదలుకొని పుచ్చినన్ = పంపఁగా పోయెన్ కావునన్ గర్వంబు కొఱగాదు = పనికిరాదు అదియంతయున్ ఈమహానుభావుండు ఎఱుంగు నని నారదుం జూపి

అతండు మాతలి కన్యాకార్యంబునకు=కూఁతురిపెండ్లికి తోడైనడిచెను చనుచున్నాడు. అదియుఁ గాక సర్వేశ్వరుండగు మాధవు మాహాత్మ్యంబు = విష్ణుదేవుని గొప్పతనము ఇతనికిఁ గరతలామలకంబై = అరచేతి యుసిరికాయవలె నుండెను. ఈకృష్ణుండు ప్రవిష్ణుండుగదా = సర్వేశ్వరుండగు విష్ణుండుగదా! ఈనిజమహత్త్వంబుగల పాండవేయులతోఁ గూడి మనికి = కలిసి బ్రదుకుట కార్యంబు=చక్కఁగనది అనెను నారదుండు ధృతరాష్ట్రునిఁ జూచి వాక్రుచ్చి = చూచి

తా. ఈవిధమునఁ జెప్పుచుండు గరుడుని యనుగ్రహించి యిట్లపై జరుగుకొఱకుం గిట్టి యహంకారముడిగి బుద్ధికలిగియుండుమని సెలవిచ్చి పంపిన నాతండు తన స్థానమునకు జనియెను. కావున గర్వమెవ్వరికిని నుంచిదిగాదు. ఈకథయంతయు నిముమహానుభావుఁడగు నారదుండు తెలుపఁగను ఈతని మాతలికూఁతురిపెండ్లికై వెంటజనినవాఁడు. ఇదిమాత్రము గాదు సర్వేశ్వరుఁడగు విష్ణుదేవుని గొప్పతన మీయనకుం దేటఁగఁ దెలిసినవిషయము. ఈకృష్ణుండు సర్వేశ్వరుండగు విశ్వరూపుండు. ఇట్టిమాన మహాత్ములగు పాండవులతోఁ గలిసి బ్రదుకుట క్షేమమని చెప్పఁగ నారదుండు ధృతరాష్ట్రునిఁ జూచి

క. బలవంతుల బలములు న, గ్గలముగు బలము మెదురఁ గలుగఁ గాఁ గీడ్పడు నే-
కొలఁదులవారికి గర్వము, నిలుమనె నయమార్గవృత్తి నిలిచినపుడున్.

టీ. బలవంతుల బలమునకున్ అగ్గలముగు = మించిన బలము ఎదురన్ = విరోధముగా కలుగన్ = కలుగఁగా ఏకొలఁదుల వారికిన్ - ఎంతటివారికిని గీడ్పడును = కష్టము కలుగును. నయమార్గవృత్తి = న్యాయమార్గవర్తన నిలచినంగన్ = ఉండినట్లైనగా గర్వము నిలుచునె

తా. బలవంతులగువారికి నెగుట మఱియొక బలవత్తరుఁడు ఎదురైనచో బలవంతులకైన కష్టమే యగును. న్యాయమార్గము వృద్ధికివచ్చినట్లు గర్వము వృద్ధిఁ రాదు.

వ. అని వెండియు నిట్లనియె.

ఆ. ఇదియ కాని చేయ నెద్దియెనను మిన్నఁబుద్ధి నిల్పు పట్టుకొనిన
నట్టివాని కెందు నలజడి వాటిల్లు, గాలవుండు గుఱియ కాదె మనకు.

టీ. ఇదియ కాని = ఇకతప్ప నెద్దియున్ చేయక అనుచున్ పట్టుబట్టిన కఠినముగా తలఁపు పట్టికొనన్ అట్టివానికిన్ ఎందున్ అలజడి = దుఃఖము వాటిల్లున్ = కలుగును. మనకున్ గాలవుఁడనుముని సాక్షిగాఁడె

తా. ఈమార్గమునఁ జేయుగుదు మఱియొద్దియు నొల్లనని దృఢనిశ్చయము గలవారలకు దుఃఖములు కలుగకపోవు. ఇందులకుఁ గాలవుఁడను ఋషియె సాక్షిగా నుండును.

వ. వినుము విశ్వామిత్రుపాల విద్యాభ్యాసంబుసేసి గాలవుండను మునికుమారుండు గురుదక్షిణ యేమిచ్చుకొందునని యడిగిన నతం డేమియు నేల యని యుడిపిన నుడుగక యెన్నిసెప్పిన నన్నింటికి నన్నిసెప్పి నిర్బంధించిన గటకటంబడి యత్తపోధనవర్యుం డెల్లెడ శుద్ధధవళవర్ణంబులై యొక్కకర్ణంబు నీలంబైన యుత్తమాశ్వంబు లెనమన్నూఱు దెచ్చి యిమ్మని పలికెం బోయి

టీ వినుము విశ్వామిత్రు పాలికిన్ = దగ్గరకు చని = పోయి విద్యాభ్యాసంబుచేసి. గాలవుండను ముకుమారుండు గురుదక్షిణ ఏమి సమర్పింతున్ అని యడిగినన్ అతండు ఏమియు = ఏమియు ఏల = ఎదుకు అని ఉడిపినన్ = నివర్తించినను ఉడుగక = మానక ఎన్నిచెప్పినన్ అన్నింటికిన్ అన్నిచెప్పి నిర్బంధించినన్ = పీడింపఁగా కటకటంబడి = కష్టపడి ఆర్తప్రోధకుండు = ఆబుషి ఇట్లనియెను అట్లేని ధవళవర్ణంబులై = తెల్లనిరంగు గలిగి. ఒక్కకర్ణంబు = ఒకచెవ్వు నిలంబైన ఉత్తమాశ్వంబులు ఎనమన్నూరు తెచ్చియిమ్మని పలికినన్ పోయి

తా గాలవుండను మునికుమారుండు చదువుకొనుటకు విశ్వామిత్రుని కడకుంజని చదువుకొని వచ్చునపుడు మీకు గురుదక్షిణ యేమికావలయునని యడుగ నేమియు నక్కఱలేదు పొమ్మనియె ఆబాలుఁడందులకు సమ్మతింపక పలుమారుపీడింపఁగాఁ గష్టముతో నమ్ముని యొక చెవ్వు నల్లనై తక్కినశరీరమంతయుం దెల్లనగు నుత్తమాశ్వంబు లెనిమిదినూరులు దక్షిణవల యు నని చెప్పెగ

తే గాలవుం డవ్విధము ఘోట♦కముల నెందుఁ
బడయ లేక చింతాభర♦భ్రాంతుఁ డగుచుఁ
వెడలి యాహారనిద్రలు ♦ విడిచి తా మ
హాపథముఁ బోదుఁ గా కని ♦ యరిగి యరిగి

టీ గాలవుండు అవ్విధము ఘోటకములన్ = గుఱ్ఱములను ఎందున్ పడయ నేరక = సంపాదింపలేక చింతాభర = విశేషచింతచేత భ్రాంతుఁడగుచున్ = చిత్తచలించి వెడలి ఆహారనిద్రలు విడచి తాన్ మహాపథము పోదున్ = ప్రాణములు విడుతును కాక అని అరిగి = పోయి

తా గాలవుండు గుఱ్ఱముల నెందును సంపాదింపలేక మిక్కిలిదుఃఖముఁజెంది ప్రాణముల నేని విడుతుననుకొని

వ ఒక్కచో గరుడునిం గని బాలసఖుండు గావున నతనికిం దనవృత్తాంతంబు
సెప్పిన నతండు కరుణాభరితుం డై

టీ ఒక్కచోన్ గరుడునింగని బాలసఖుండు = చిన్ననాఁటి మిత్రుఁడు కావునన్ అతనికిన్ తనవృత్తాంతంబు చెప్పినన్ అతండు

తా ఒక్కచోట గరుత్మంతుంజూచి బాల్యమునాఁటి మిత్రుండగుటచేఁ దనదుఃఖముం జెప్పఁగా నతఁడు దయతోఁగూడినవాఁడై

క దేవతలు గాని యిట్టివి, గావింపం జాల రీస♦కలదిక్కులలో
దేవేంద్రుదిక్కు బహుదివి, జావాసం బందుఁ బోద♦మని మునిపుత్రున్

టీ దేవతలుగాని ఇట్టివి = ఇట్టికృత్యములు గావింపం జాలరు = చేయనేరరు సకల దిక్కులలోన్ దేవేంద్రునిదిక్కు = తూర్పు బహుదివిజావాసము = పెక్కండ్రుదేవతలుండు చోటు అందున్ పోదము అని. మునిపుత్రున్ = గాలవుని

తా ఇట్టి యసాధ్యమగుపనులు దేవతలుతప్ప నితరులుచేయనేరరు తూర్పుదిక్కు పెక్కండ్రు దేవతలంగలది గావున నాదిక్కునకుఁ బోవుదము రమ్మని యామునిపుత్రుని

క. అఱకడ నిడి ప్రాఙ్ముఖుఁడై, పఱచి జలధిలోనఁ జదలఁ ♦ బాఱెడు నెడఁ జె
య్వ్రేఁల దప్పి నిలువఁ జాలక, యొఱిగినగాలవుని డించె ♦ నొకగిరిమీఁదన్

టీ. అఱకటన్ = వెడపై ఇడి = పెట్టుకొని ప్రాఙ్ముఖుఁడై = తూర్పుగాచూచుచు పఱచి = పరుగెత్తి జలధిలోనన్ = సముద్రముపై చదలన్ = ఆకాశమున పాఱునెడన్ = పరుఁగెత్తుచుండఁగా చెయ్వ్రేల్ = చేష్టలుసెడి నిలువఁజాలక ఒఱిగినన్ = పడంబోఁగా ఒకగిరిమీఁదన్ = ఒకకొండపై గాలవునిన్ డించెన్ = దించెను

తా. భుజముపైఁ గూర్చుండఁబెట్టుకొని తూర్పుముఖముగా సముద్రముపై నాకాశమార్గమునం బోవుచుండఁగా గాలవుఁడంత దెలివితప్పి క్రిందఁ బడఁబోఁగా గరుడుం డాబాలు నొకకొండపై దించెను

వ. ఇట్లు డించి దప్పిదేర్చి యందుఁ గశ్యపనందనుండు శాండిలియను నొక్క తపస్విశాపంబునఁ బక్షంబులు డుల్లి యమ్ముని యనుగ్రహంబునం గ్రమ్మఱ వచ్చిన విషాదమోదంబు లనుభవించి యట నటన చాలించి మగుడ మహీతలంబునకు మునికుమారుం దెచ్చి యయాతి తనకు నెచ్చెలియని ప్రతిష్ఠానపురనాథుం డగు నతనికడకు నాతనిం దోడ్కొని చని యగ్గాలవు తెఱం గెఱింగించిన నతండు

టీ. ఇట్లు డించి దప్పిన్ = దాహమును తేర్చి = తీర్చి అందున్ = అచట కశ్యపనందనుండు = గరుడుఁడు శాండిలియను ఒక్కతపస్విశాపంబునన్ = ఒక్కముని శపించుటచేత పక్షంబులు = ఱెక్కలు డుల్లియన్ = పడిపోఁగా అతని యనుగ్రహంబునన్ = ఆముని దయచే క్రమ్మఱన్ మరల వచ్చినన్ = ఱెక్కలు రాఁగా విషాదమోదంబులు = దుఃఖమును సంతోషమును అనుభవించి అటన్ = ఆదిక్కు వనుట చాలించి = విడచి మగుడన్ = మరల మహీతలంబునకున్ = భూమికిఁగా మునికుమారున్ తెచ్చి యయాతి తననెచ్చెలి = తనకిష్టుఁడని ప్రతిష్ఠానపురనాథుండగు = ప్రభుఁడగు అతనికడకున్ ఆతనిన్ తోడ్కొని వెంటఁబెట్టుకొని చని ఆ గాలవు తెఱంగున్ = రీతిని ఎఱింగించినన్ అతండు = ఆరాజు

తా. ఆకొండపై దిగవిడచి వానిదాహముందీర్చికొని యచట గరుడుండు శాండిలియను మునిశాపంబున ఱెక్కలుపడిపోఁగా మఱల నాయన యనుగ్రహంబున ఱెక్కలుసంపాదించికొని తూర్పుపోవుట చాలించి మఱల భూమిమీఁది కాబాలునిందెచ్చి యయాతియనురాజు తనకు మిత్రుఁడగుటచేఁ బ్రతిష్ఠానపురనాథుండగు నతనికడకుంబోయి తనవెంటవచ్చిన గాలవునివృత్తాంతం బాతనికిం జెప్పఁగా నారాజు

క. తన కట్టిగుఱ్ఱములు లే, కునికిని మాధవి యనంగ ♦ నొప్పెడుపుత్త్రిన్
ముని కొసఁగె దీనికై యే, మనుజేశుఁడు నీఁడె హయస♦మాజము నను చున్

టీ. తనకున్ అట్టిగుఱ్ఱములు లేమి; లేకునికిన్ = లేనందున మాధవి అనంగన్ ఒప్పెడు పుత్త్రిన్ = తనకూఁతురిని దీనికై = ఈకన్యదానిం బుచ్చుకొని ఏమనుజేశ్వరుఁడు ఏరాజైనను హయసమాజమును = గుఱ్ఱములమొత్తమును ఈఁడే = ఇయ్యఁడా అనుచున్. ఒసఁగెన్ = ఇచ్చెను

తా॥ గాలవుండు గోరినట్టి గుఱ్ఱములు తనయొద్ద లేనందున యయాతి మాధవియను తన పుత్రికను దీనిం గొని యేరాజైన నట్టిగుఱ్ఱముల సమూహమును మీకిచ్చునుగావునఁ గొని పొండని తనకూతురిని గాలవునకిచ్చెను

వ॥ ఇట్లొసంగినం దోడుకొని

తే॥ ఇట్టిహయములు గలరాజు ♦ లెవ్వరొక్కొ
యనుచుఁ దిరిగి యయోధ్యకుఁ ♦ జని తదీయ
నాధు నిక్ష్వాకుఁ గనిన న ♦ న్నరవరుండు
దనకు నిన్నూఱు కాని లే ♦ వనియె హరులు

టీ॥ ఇట్టి హయములన్ = గుఱ్ఱములను గలరాజు ఎవ్వరొక్కొ = ఎవరో అనుచున్ తిరిగి అయోధ్యకున్ చని తదీయనాథునిన్ = దానిప్రభుని ఇక్ష్వాకున్ కనినన్ అన్నరవరుండు = ఆరాజు తనకున్ ఇన్నూఱు కాని = ఇన్నూఱుతప్ప హరులు లేవనియెన్

తా॥ ఇట్టి గుఱ్ఱములంగల రాజెవండో యని తిరిగితిరిగి యయోధ్యకేగి ప్రభుండగు నిక్ష్వాకు నడుగఁగా నట్టిగుఱ్ఱములు దనయొద్ద నిన్నూఱు మాత్రమే కలవనియె

క॥ అన విని మాధవి ఋషి కి, ట్లను నొక్కమహానుభావు ♦ నతులవరమునం
దనయవతి నయ్యు నేఁ గ, న్య యగుదుం గాన నిమ్ము ♦ న న్నీతనికిన్

టీ॥ అనన్ విని మాధవి ఋషికిన్ ఇట్లనున్ ఒక్కమహానుభావు = ఒకమహాపురుషునియొక్క అతులవరమునన్ = సాటిలేనివరముచేత తనయవతినయ్యున్ = బిడ్డలను గనినదాననైనను నేన్ కన్యన = పెండ్లికానిదాననె అగుదునుగావున నన్నున్ ఈతనికిన్ = ఈ రాజునకు ఇమ్ము

తా॥ అని రాజు సెప్పఁగా మాధవియను నాచిన్నది గాలవునితో మహాపురుషుండగు నొక్కని గొప్పవరము నాకుం గలదు నేను బిడ్డలం గన్నను గన్యకనుగానె తెలంపఁబడుదున గావున భార్యగా నన్నీ రాజున కిచ్చివేయుము

వ॥ ఒక్కసమయంబు సేసికొని యిచ్చి గుఱ్ఱంబులు వచ్చినవియెల్ల రాఁ బుచ్చికొ మ్మనిన గాలవుండు నవ్విధంబునకు సమ్మతించె నపత్యార్థియై యిక్ష్వాకుండును నయ్యుంకువకు భార్య యగుట పుత్రజన్మావధిగా నొడివి యశ్వంబుల నొసంగి కన్యకం బరిగ్రహించి దానియందు వసుమనస్సుం డనుకొడుకుం బడసి గాలవునకు నక్కఁగువను మగుడ సమర్పించినఁ జూచి యబ్బంగిం గలచోట్ల నెల్ల నరసి తురంగంబులం గావించి కొమ్మని యశనికిం జెప్పి సుపర్ణుండు సనియె మఱియు మహీతలంబునం గ్రుమ్మరి యమ్మునికుమారుండు గందువ లెఱింగి పోవం బోవ

టీ॥ ఒక్కసమయంబు = ఒక్క యేర్పాటు చేసికొని ఇచ్చి గుఱ్ఱంబులు వచ్చినవియెల్లన్ రాఁబుచ్చుకొని = రాఁబట్టుకొని మగుడన్ = తిరిగి తన్నున్ పుచ్చికొమ్ము = తీసికొనుము అనినన్ గాలవుండు అవ్విధంబునకున్ సమ్మతించెన్ అపత్యార్థియై = బిడ్డలం గోరినవాఁడై ఇక్ష్వాకుండును అయ్యుంకువకున్ = ఆ కట్నమునకు భార్యయగుటన్ = భార్యగా

నైనందున పుత్రజన్మావధిగాన్ = కొడుకు పుట్టునంతవఱకు మీతిగా గోడివి = చెప్పి అశ్వం బుల నొసంగి కన్యన్ పరిగ్రహించి = తెసుకొని దానియందున్ వసుమనస్సను కొడుకున్ పడసి = పొంది గాలవునకున్ అమ్మగువను = ఆస్త్రీని మగడన్ = తిరిగి సమర్పించినన్ = ఇచ్చి వేయఁగా చూచి ఇబ్బంగిన్ = ఈవిధమున కలచోట్ల నెల్లన్ = ఉన్నచోట్లనంత అరసి = విచారించి తురంగంబులన్ = గుఱ్ఱములను కావించికొమ్ము = సంపాదించికొనుము అని అతనికిన్ చెప్పి సుపర్ణుడు = గరుడుఁడు చనియెన్ = ఁబోయెను మఱియున్ మహీ తలంబునన్ క్రమ్మరి = తిరిగి అమ్మునికుమారుండు కంగువలు = పోఁబడులు ఎఱింగి పోవం బోవ = పోవుచుండఁగా (హీఁ ద్)

తా ఒక్కయొడంబడిక చేసికొని వచ్చినగుఱ్ఱముల నెల్లఁ బుమ్మని సన్నం దిరుగఁదీసి కొని పోవుచుండు మన గాలవుండు స్మరించెను సంతానముంగోనన్నప్పుడు గుఱ్ఱ ములకుం బదులుగా భార్యయగుటచేఁ గొడుకు పుట్టునంతవఱకు దాని నుంచుకొనునట్లు చెప్పి గుఱ్ఱంబులనిచ్చి యీ చిన్నదానినుంచుకొని దానియందు వసుమనస్సను కొడుకుంగని గాలవునకు నాచిన్నదనిని మరల నిచ్చివేయఁగాఁ జూచి గరుడుఁడు గాలవునితో నిట్లే గుఱ్ఱములుగల చోట్లు విచారించికొని యిట్లు సంపాదించుకొనుమని చెప్పి తానుబోయెను గాలవుండును గుఱ్ఱ ములున్న నెలవులు విచారించికొని పోవుచుండఁగా

క ఆసమయంబునను దివో, దాసుఁడు నౌశీనరుండుఁ • దరుణికి నిన్నూ
    తెసిహయంబుల నిచ్చి ము, హాసత్త్వుల సుతుల బడసె • రధికప్రీతిన్

టీ ఆసమయంబునన్ = ఆదేప్రకారము దివోదాసుఁడు ఔశీనరుండు తరుణికిన్ = ఆమాధవికి ఇన్నూతెసి హయంబులన్ = గుఱ్ఱములను ఇచ్చి మహాసత్త్వులన్ = మిక్కిలి బలము గలవారిని అధికప్రీతిన్ = మిక్కిలి సంతోషముతో సుతులన్ పడసిరి

తా పై యొడంబడిక ప్రకారము దివోదాసుఁడు ఔశీనరుఁడను రాజు లామాధవిం బుచ్చుకొని యిన్నూతెసి గుఱ్ఱములనిచ్చి మిక్కిలి బలశాలులగుకొడుకుల నిద్దఱం బొందిరి

వ ఇట్లు క్రమంబునఁ గాశీశ్వరునకుఁ బ్రతర్దనుని భోజపురనాథునకు శిబిం గనినన్ని
    యక్కన్యకం గొని వెండియు వసుంధరం దిరుగుచుండ గరుత్మంతుండు
    గ్రమ్మఱవచ్చి యమ్మునితో నీవింక జాలింబక వలవ దొక్కకారణంబున ని
    రాజులుమువ్వురకు నివ్వాజులు గలిగె నింతియకాని యొండెడ నీచందంబున
    మొత్తంబులై దొరకనేర వియ్యాఱునూఱుగుఱ్ఱంబులను గురునకు సమ
    ర్పింపు మొక్కటిసెప్పెద వినుమని యిట్లనియె

టీ ఇట్లు క్రమంబునన్ కాశీశ్వరునకున్ = కాశీరాజునకు ప్రతర్దనునిన్ = అను కొడుకును. భోజపురనాథునకు శిబిన్ = శిబియనువానిని కనిన అక్కన్యకన్ = ఆచిన్న దానిని కొని. వెండియున్ = మఱియు వసుంధరన్ = భూమిపై. తిరుగుచుండన్ గరుత్మం తుండు క్రమ్మఱి = మరల వచ్చి నీవు ఇంకన్. జాలింబడన్ = దుఃఖపడుట వలదు = అక్కఱలేదు ఒక్కకారణంబునన్ ఈరాజులు మువ్వురకున్ = ముగ్గురికి ఇవ్వాజులు = ఈగుఱ్ఱములు కలిగెన్ ఇంతియకాని = ఇంతమాత్రముగాక ఒండెడన్ = మఱియొకచోట.

ఈ సందంబునన్ ముత్తెంబులై దొరక నేరవు ఇయ్యాఱునూఱు గుఱ్ఱంబులను గురువునకున్ సమర్పింపుము = ఇమ్ము ఒక్కటి చెప్పెదన్ వినుము అని ఇట్లనియెన్

తా ఇదేవిధమునం గాశీరాజగు దివోదాసునకుఁ బ్రతర్దనుఁడనువానిని భోజపతియైన యౌశీనరునకు శిబినిగనిన యాచిన్నదానిం బిలచికొని భూమిపైఁ దిరుగుచుండఁగా గరుత్మంతుండు దిగివచ్చి గాలవునితో నీవింకను గష్టపడకుము ఒకే కారణమున నీరాజులుముగ్గురకును నట్టిగుఱ్ఱములు పుట్టుటచే నీముగ్గురియెడ మాత్రము ముత్తెంబులై యివిలభించెను మఱి యెందును నిట్లు దొరకవు ఈయాఱునూఱుల గుఱ్ఱములను గురువునకు సమర్పింపుము మఱియు నేనొక్కటి చెప్పెదవినుము

క ఈముగ్గురఁ దెఱఁగునఁ దగ, నామునియుం గొడుకుఁ బడయు ♦ నట్లుగ నిమ్మా
కోమలిని గొఱంతకు వి,శ్వామిత్రున కెట్టులైన ♦ సంప్రార్థనతోన్

టీ ఈముగ్గురఁ దెఱఁగునన్ = ఈముగ్గురివలె ఆమునియున్ = గురుఁడగు విశ్వామిత్రుఁడును కొడుకున్ పడయునట్లుగన్ = పొందునట్లుగ కొఱంతకున్ = కొదువపడిన యిన్నూఱు గుఱ్ఱములకు ఆకోమలిన్ = ఈచిన్నదానిని సంప్రార్థనతోన్ ఇమ్ము

తా పైముగ్గురురాజులు దీనివలన బిడ్డల నెట్లుపొందిరో యట్లే విశ్వామిత్రుఁడును దనకుఁ జేరవలసిన కొఱవగుఱ్ఱము లిన్నూటికిం గా దీనివలన నొకకొడుకుం గనునట్లు ప్రార్థించి యీమాధవి నాయనకు కర్పింపుము

వ అనం దానునుం దోడన యత్తపస్విపాలికిం బోయి యత్తెఱంగెఱింగించి గాలవుం గానుపించి యీతండు బాలుండు నీవు దయాళుండవు వితనిం గృతార్థుం జేయవలయు నని ప్రార్థించి పక్షిరాజక్కార్యంబు చక్కంజేసి పోయిన

టీ అని తానున్ తోడన = వెంటనే అత్తపస్విపాలికిన్ = ఆ మునిదగ్గరకుం బోయి అత్తెఱంగున్ ఎఱింగించి గాలవున్ కానుపించి = ఎదుటనిలిపి ఈతండు బాలుండు నీవు దయాళుండవు ఇతనిన్ కృతార్థునిన్ = నీయప్పుతీర్చినవానినిగా చేయవలయున్ అని ప్రార్థించి = వేఁడుకొని పక్షిరాజు అక్కార్యంబున్ చక్కంజేసి పోయినన్

తా అని తానును గాలవుని వెంటనే విశ్వామిత్రుకడకుం జని మాధవి యనుచిన్నదానింజూపి జరిగినక్రమంబంతయుం జెప్పి నీవును నట్లు నీయప్పుం దీర్చికొని యనుగ్రహింపుమని ... జేయుము ఇతండు బాలుండని చెప్పి యక్కార్యం బట్లుగా నవరించి గరుడుండు పోఁగా

క, మునివరుఁ డష్టకుఁ డనుయెడ, తనయుఁ బడసి శిష్యునకు సుదతి నొప్పించెన్
వనితయుఁ దపంబు సేయం, జనియెను గాలవున కిట్టి ♦ చరితము గలిగెన్

టీ మునివరుఁడు అష్టకుఁడు అనియెడు తనయునిన్ పడసి = పొంది శిష్యునకున్ సుదతిన్ = ఆచిన్నదానిని ఒప్పించెన్. వనితయున్ = ఆస్త్రీయును తపంబుసేయన్. చనియెన్ గాలవునకున్ ఇట్టిచరితము = ఇట్టివర్తన కలిగెన్

తా మునివరుండగు విశ్వామిత్రుఁడు (శిష్యునిభార్యయగు) మాధవివలన నష్టకుఁ డనెడు కొడుకుంగని యాచిన్నదానిని గాలవున కిచ్చెను ఆచిన్నదియు నంతటఁ దపస్సు చేయం బోయెను. గాలవుని చరిత్ర మిట్టిదిగా నేర్పడియెను.

వ. కావున నెట్టివారికి నిర్బంధము దగదు దుర్మానంబు దుర్దశ నాపాదించు నా యయాతి దుర్మానంబునం గాదె పుణ్యలోకపరిభ్రష్టుండై మాధవీపుత్రులగు నన్నలువురు దౌహిత్రులకతంబున నూర్ధ్వగతి గనియె నట్లగుటం జేసి

టీ. కావునన్ ఎట్టివారికిన్ = ఎంతటి వారికిని నిర్బంధము = కష్టపాటు తగదు దుర్మానంబు = చెడ్డయహంకారము దుర్దశన్ = అగడును ఆపాదింపన్ = కలిగించును ఆ యయాతి దుర్మానంబునం గాదె = అహంకారము చేతనే కదా! పుణ్యలోకములనుండి పరిభ్రష్టుండై = జారినవాఁడై మాధవీ పుత్రులగు = పైన చెప్పిన చిన్నదాని కొడుకులగు నలువురు దౌహిత్రుల కతంబునన్ = కూతురి కొడుకులవలన ఊర్ధ్వగతిన్ = ఉత్తమలోకమును కనియెన్ అట్లగుటం జేసి = కావున

తా. కాఁబట్టి యెంతటివారికిని నడ్డపాటు చేయఁగూడదు చెడ్డయహంకారము మనుష్యులకు కష్టదశఁ గలిగించును. యయాతి మహరాజు అహంకారమువలననేకదా స్వర్గమునుండి త్రోయఁబడియెను. పైన చెప్పఁబడిన మాధవియను కన్యకవలనం గలిగిన నలుగురు మనుమలవలననే యయాతి మరల నుత్తమలోకములం గనియెను.

క. నిర్బంధము దుర్మానము, దుర్బుద్ధికిఁ గాక తగునె ♦ దుర్యోధన నీ
దోర్బలమె పాండవేయుల, దౌర్బల్యము వాయు శుభము♦ దొరకొను సంధిన్

టీ. నిర్బంధము = హద్దునం బెట్టి బాధించుట దుర్మానము = అహంకారము దుర్బుద్ధికిన్ గాక = అయోగ్యునకుఁ గాక తగునె = కూడునా? సంధిన్ = సంధిచే పాండవేయుల దౌర్బల్యము = శక్తిహీనత వాయున్ = తొలఁగును శుభము తొరకొనన్ = కలుగును నీ దోర్బలమె = నీభుజములకు బల మెక్కినట్లే కదా!

తా. ఒకరిని కష్టములం బెట్టి యడ్డగించుట తాను గొప్పవాఁడననుకొనుట దుర్బుద్ధియగు వాని లక్షణములు. సంధిచేయుటచేఁ బాండవుల దుర్బలము తగ్గును మేలు గల్గును రెండుపక్షములచేతను నీభుజమునకును బలము గలుగును

వ. కృష్ణునిమాట విని నీ వికౌరవాన్వయంబు రక్షింపు మనియె నవ్విధంబున నమ్మువ్వురుమునీంద్రులు సెప్పినహితోపదేశంబులయెడ ననాదరంబు సేసి గాంధారేయుండు రాధేయుం గనుంగొని చేయొప్పళించి నవ్వి వీర లింతవెఱ్ఱు లగుదురె యని పలికి వారల నవలోకించి

టీ. కృష్ణుని మాటన్ విని నీవు ఇక్కౌరవాన్వయంబున్ = ఈకురుకులమును రక్షింపుము అనియెన్ ఇవ్విధంబునన్ మువ్వురుమునీంద్రులు చెప్పిన హితోపదేశంబులయెడన్ = అనుకూలమగుమాటలయెడ అనాదరంబు = అలక్ష్యము చేసి గాంధారేయుండు = దుర్యోధనుఁడు రాధేయున్ = కర్ణుని కనుంగొని = చూచి చెయప్పళించి = చేతినిబట్టికొని నవ్వి వీరలు ఇంతవెఱ్ఱులు = పిచ్చివాండ్రు అగుదురె = అయిరి కాదా! అనిపలికి వారలన్ అవలోకించి = చూచి

తా. కృష్ణుండు సెప్పినమాటలను విని నీవీకురువంశమును రక్షింపుము అని ముగ్గురు మునులు చెప్పినహితవాక్యములం జులకనచేసి నవ్వి దుర్యోధనుండు కర్ణుం జూచి చేయిపట్టుకొని యీ ఋషు లెంత వెఱ్ఱివాండ్రైరి యనిపలికి వారలం జూచి

దుర్యోధనుఁడు నారదాదిమునులమాటలు వినక నిరాకరించుట

క మునులార నన్ను విధి యే, మని మును ఘట్టించె నట్టు ♦ లయ్యెడుఁ గాకీ
రసఁజవిగాని పలుకులకుఁ, బని గలదే యుడుగుఁ డింక ♦ బహుభాషణముల్

టీ మునులార నన్ను విధి ఏమని = ఏమితలంచి మును = ముందుగా ఘట్టించెన్ = కలిగించెన్ అట్టులయ్యెడుఁగాక = అట్లేజరుగనుగాని వినన్ చవులుగాని = రుచిలేని పలుకులన్ = మాటలచే పనిగలదె = ప్రయోజనమున్నదా బహుభాషణముల్ = పెక్కుమాటలు ఇంకన్ ఉడుగుఁడు = మానుండు

తా మునీంద్రులారా! ముందుగ యోచించి బ్రహ్మదేవుండు నన్నేమిపనికై పుట్టించెనో యట్టికార్యము జరుగును రుచిలేని మాటలవలన లాభమేమి? విశేషసంభాషణలుమానుఁడు

వ అనిన విని ధృతరాష్ట్రుం డమ్మహామునులతో ని ట్లనియె

తే మీరు సెప్పినబుద్ధులు ♦ గారవమునఁ
జేయఁ గాంచినఁ బుణ్యంబు ♦ సేయ నెట్లు
నాముఖంబునఁ గార్యంబు ♦ నడవ దేమి
సేయువాఁడ నొండెద్దియుఁ ♦ జెప్ప లేను

టీ మీరు చెప్పినబుద్ధులు గారవమునన్ = మన్ననతో చేయఁగాంచినన్ = చేయునట్లయినచో పుణ్యంబు సేయ నెట్లు = పుణ్యముచేసినవాఁడనకదా! నాముఖంబునన్ = నాచేతివలన కార్యంబు = పని నడవదు = జరుగుటలేదు ఏమి సేయువాఁడన్ = ఏమిచేయుదును ఒం డెద్దియున్ = మఱేదియు చెప్పన్ = చెప్పుటకుం లేదు = అవకాశములేదు

తా మీరు చెప్పినమాటలువిని నాకొడుకు చేయునట్లయిన నేను పుణ్యముం జేసినవాఁడ నగుదునా! ఏకార్యమును నాచేతనడచుటలేదు నేనేమి సేయుదును? నేను జెప్పవలదేమి యున్నది

క అని యతఁడు శౌరితో ని, ట్లను నిహముం బరముఁ గలుగు ♦ నట్టివిధము నీ
వనఘా చెప్పితి నాకుం, జనువు ననువు లేదు దీని ♦ సమ్మతి నడపన్

టీ అని అతఁడు శౌరితోన్ = కృష్ణునితో ఇట్లనున్ = ఇట్లనియెను అనఘా! ఇహము పరము కలుగునట్టి విధమున్ చెప్పితి = చెప్పితివి దీనిన్ = ఈకొడుకులను సమ్మతిన్ = న్యాయముగా నడపన్ నాకుం చనువు = గౌరవకాని అనువు = ఉపాయము గాని లేదు

తా ఓపుణ్యాత్ముఁడ! నీవు భూలోకమునం గీర్తికలుగునట్లును బరలోకమున సుఖము గలుగునట్లును మార్గముంజూపితివి ఈదుష్టులను సరియగుమార్గమున నడపుటకు నాకుం జొరవ లేదు ఉపాయమును లేదు

ఆ మందబుద్ధినాదు ♦ నందనుఁ డీవ్రుపో, రానిచుట్టమవు మ♦హానుభావుఁ
డవు దయార్ద్రచిత్తుఁ♦డవు వీనిఁ దేర్పవే, యనునయించి యెట్టు♦లైనఁ గృష్ణ

టీ కృష్ణ! నాదునందనుండు=నాకొడుకు మందబుద్ధికి=మోటుతనముగలవాడు ఈవు=నీవు పోరానిచుట్టమవు = తొలఁగరానిబంధువవు మహానుభావుడవు = గొప్పయూహగలవాఁడవు దయార్ద్రచిత్తుఁడవు = దయచేమెత్తనైన మనస్సుగలవాఁడవు ఎటులనయిన్ వీనిన్ తీర్పవే = దారికిందెమ్ము

తా శ్రీకృష్ణ! నాకొడుకుమూర్ఖుఁడు నీవు తొలఁగింపరానిచుట్టమవు పూజ్యుఁడవు దయచే మెత్తనైన హృదయముంగలవాఁడవు దుర్యోధను నెట్లైన సవరించి మార్గమునకుం దెమ్ము

క అనిన ముకుందుఁడు దుర్యోధనుతో నిట్లనియె విమల•తరవంశమునన్
జనియించి తెల్లగుణముల, ననూనుఁడవు నీకు నిదు•రాగ్రహ మగునే

టీ అనినన్ దుర్యోధనునితోన్ ఇట్లనియెన్ విమలతర=నిర్దోషమైన వంశమునన్ జనియించితివి = పుట్టితివి ఎల్లగుణములన్ = అన్నిగుణములచేతను అనూనుఁడవు = కొదువలేనివాఁడవు నీకున్ ఈదురాగ్రహము = వ్యర్థమగుకోపము ఏలా = ఎందుకు

తా అని ధృతరాష్ట్రుండు వేఁడగా శ్రీకృష్ణుండు దుర్యోధనునకిట్లనియె నీవునిర్మలమగు కులమునం బుట్టితివి సర్వగుణములచేతను గొదువలేనివాడవు ఇట్లుండియు నీకీనిష్కారణమగు ద్వేష మేలకలిగెను

చ తులువలు గాక యిట్టిదౌర•దుర్నయవృత్తికిఁ జొచ్చునయ్య పు
త్రులు ననుజన్ములుం జెలులు • దుష్టపథంబునఁ బోవకుండఁ జు
ట్టలుఁ దగువారుఁ గండ్రెయు నొ•డంబడఁ జేయుము కార్య మల్పబు
ద్ధుల వెడమాట లూఁకొనకు•దోసము సేరియు వచ్చు నమ్మెయిన్

టీ తులువలుగాక=దుష్టులగువారు గాక ఇట్టిదౌర=ఇంతటి యధికారి దుర్నయవృత్తికిన్=అన్యాయవర్తనకు చొచ్చునయ్య = ప్రవేశించునా? పుత్రులు అనుజన్ములు=తమ్ములు చెలులు=మిత్రులు దుష్టపథంబునన్ = తప్పుమార్గమున పోవకుండన్=పోకయుండునట్లును చుట్టలు=బంధువులును తగువారు = పెద్దవారును కండ్రియున్ ఒడంబడన్ = సమ్మతించునట్లును కార్యమున్=వ్యవహారమును చేయుము అల్పబుద్ధుల=నీచుల వెడమాటలు=వ్యర్థమగుమాటలు ఊఁకొనకు = వినకుము ఇమ్మెయిన్=ఇందుచేత దోసమున్=పాపమును సేరియున్=దుఃఖమును వచ్చున్=కలుగును

తా దుర్జనులుగానుండువారు చేయుదురుగాక నీబోటియధికారులన్యాయకార్యములం బ్రవేశింతురా! కొడుకులు తమ్ములు మిత్రులు నక్రమము సేయకుండునట్లును బంధువులు పెద్దమనుష్యులు నీతండ్రియు సమ్మతించునట్లును గార్యములునడపుము నీచులుచెప్పెడు చెడుమాటలు వినకుము వింటివేని పాపమును దుఃఖమును నీకు సంభవించును

క పాండిత్యశౌర్యనిత్యులు, పాండుసుతులు వారిఁ గూడి•బ్రదుకుట ధృతరా
ష్ట్రుండును బాహ్లికుఁడును భీ•ష్ముండు గురుఁడుఁ గోరు తెలుఁగు•సూ నరేంద్రా

టీ. నరేంద్రా = రాజా! పాండుసుతులు పాండిత్య = వివేకముచేతను శౌర్య = శూరధర్మముచేతను నిత్యులు = ఒకేవిధముగ నుండువారు వారిన్ కూడి బ్రదుకుట

ధృతరాష్ట్రుండును బాహ్లికుండును భీష్ముండు గురుఁడు కోరుతెఱంగునూవే = అపేక్షించు పద్ధతి సుమా

తా. రాజా! పాండవులు వివేకముచేతను శూరత్వముచేతను వెత్తిపడనివారు. వారితో నీవు గలిసి బ్రదుకుట నీతండ్రియు ముత్తాతయుం దాతయు నగు ధృతరాష్ట్రబాహ్లీకభీష్ములును గురుండగు ద్రోణాచార్యులును గోరుచున్నవారు సుమా!

ఆ. వినుమసత్యలోభమున సిరి యగునె యాఁ
కొని ముసిండి దినినఁ గ్రొవ్వు లావుఁ
గలుగునయ్య శకుని కర్ణదుశ్శాసన
మంత్రితంబు గార్యతంత్ర మగునె

టీ. వినుము అసత్యలోభమునన్ = అసత్యము నాశించుటచే సిరియగునే = లక్ష్మి నిలుచునా! ఆఁకొనినన్ = ఆఁకలియైనపుడు ముసిండిన్ = ముష్టికాయను తినినన్ క్రొవ్వును = మదమును లావును = బలమును కలుగునయ్య = కలుగునా? శకుని కర్ణ దుశ్శాసన మంత్రితంబు = వీరలరహస్యపుమాటలు కార్యతంత్రమగునె = రాచకార్యమగునా!

తా. అసత్యమును నడపంగోరుటచే లక్ష్మి నిలువక తొలఁగిపోవును ఆఁకలికలిగినపుడు ముష్టిగింజను దిన్నయెడ విషమగును గాని దేహమునం గ్రొవ్వు బలమును వృద్ధియగునా! నీచులగు శకుని కర్ణ దుశ్శాసనులు చెప్పుయోచనలచే రాచకార్యము గట్టెక్కంగలదా?

శా. తోడంబుట్టినభీమపార్థులమహాదోర్దర్పముల్ లాఁతులై
తోడంచుం బెఱవారి దుర్బలుల నెందుం జొచ్చి దైన్యంబునం
గూడం బెట్టెదు నీవ పాండుసుతులం గుందింపఁగా సత్యముం
బాడిం దప్ప రొకప్పుడుం గినియ రాబంధుత్వ మేలొల్లవో

టీ. తోడఁబుట్టిన = ఒకయింటంబుట్టిన భీమపార్థుల మహాదోర్దర్పముల్ = గొప్పపరాక్రమవిశేషములు లాఁతులై = ఇష్టము లేనివై పెఱవారిన్ = ఇతరులను దుర్బలులన్ ఎందుం జొచ్చి = వెదకి వెదకి దైన్యంబునన్ = పిఱికితనముతో తోడంచున్ = సహాయమని కూడం బెట్టెదు = చేర్చుచున్నావు నీవు పాండుసుతులన్ కుందింపఁగాన్ = దుఃఖపెట్టుచుండినను సత్యమాడుటయు పాడిన్ = ధర్మమును తప్పరు = విడువరు ఒకప్పుడున్ కినియరు = క్రోధపడరు ఆబంధుత్వమున్ = ఆ చుట్టరికమును ఏల ఒల్లవో = సమ్మతింపవో

తా. నీవు నీవంశమునం బుట్టినభీమార్జునులవిశేషపరాక్రములు నీకిష్టములు గాక యితరులను దుర్బలులు నగువారిని వెదకి వెదకి పిఱికివానివలె సహాయముగాఁ జేరం బట్టుచున్నావు నీవు పాండవుల నెంత కష్టపెట్టినను వారు సత్యమందప్పరు న్యాయమునుండి తొలఁగరు కోపమెన్నఁడుం దెచ్చుకొనరు అట్టివారి చుట్టఱికము నీకేల సరిపడదయ్యెనో తెలియకున్నది.

ఉ. వారును మీరుఁ బొంది జనవల్లభు లెల్లను భృత్యభావనం
జేర సమస్తవస్తువులుఁ జేకుఱఁగా బ్రదుకొప్పుఁ గాక నీ
కీరస మెత్తికోల్ గలిపి యిప్పుడు కార్యము దప్పఁజూచునీ
వారలు ముట్టవచ్చిన నవశ్యము నంతకుఁ జాలరుం జుమీ

టీ వారును మీరుఁ పొంది = కలిసి జనవల్లభులెల్లను = రాజులందఱును భృత్యభావనఁ = సేవకవృత్తితో చేరఁ = ఆశ్రయింపఁగా సకలవస్తువులు = సర్వపదార్థములును చేకుఱంగాఁ = లభింపఁగా బ్రదుక = జీవించుట ఒప్పుఁగాక = తగుంగాని నిపుఁ ఈరసముఁ = ద్వేషమును ఎత్తికోలు = కలహమునకు సిద్ధమగుట కఱపి = నేర్పి ఎప్పుడును కార్యముఁ = పనిని తప్పఁజూచు = చెడఁగొట్టుచున్న మీవారలు = శకుని మొదలగువారు ముట్టవచ్చినఁ = కార్యముసమీపించినప్పుడు అంతకుఁ = ఆపనికిని చాలరుసుమా = చేతంగాని వారలైయుందురు.

తా వారును మీరును గలిసి భూమింగలరాజులందఱు సేవకులై కొలుచుచుండఁగా నెల్లసంపదలు లభింపఁగా బ్రదుకుట యందమగుంగాని ద్వేషమును గలిగించుచు కలహమునకుం బురికొల్పుచుం బనిచెఱుపునట్టి నీస్నేహితులు యుద్ధమేసంభవించినప్పుడు దూరముననుందురు సుమా!

ఆ వీరకారు పాండవేయులఁ బోర మార్కొన సురాసురులకుఁ గొలఁది గాదు గాన వారితోడికయ్యంబునకు నిర్ణయింప వలదు సంధి పెంపుఁ జేయు

టీ వీరకారు = నీమిత్రులుమాత్రము గారు పాండవేయులఁ వారిఁ = యుద్ధమున మార్కొనఁ = ఎదిరించుటకు సురాసురులకుఁ = దేవతలకు రాక్షసులకు కొలఁదిగాదు = శక్తికిలోఁబడినదిగాదు కానఁ వారితోడి కయ్యంబునకుఁ = కలహమునకు నిర్ణయింపవలదు = నిశ్చయింపకుము సంధి పెంపుఁ = వృద్ధిని చేయుఁ = కలిగించును

తా నీవు చేర్చియున్నవారలు మాత్రముగాదుగాని దేవతలు రాక్షసులు గలిసివచ్చినను వారి నెదిరింపనేరరు యుద్ధమునకు నిశ్చయించకుము సంధిచేసిన నిది మేలుగలదు

క ఈయున్నరాజు లందఱు, వాయుసుతున కొక్కయెత్తు వారలిగిన శూలాయుధుఁడు వడఁకు నాకేలం, తేయులతఁ బోరుచు టుడుగుమధిరవిచారా

టీ ఈయున్న = పొగడయియున్న రాజులందఱుఁ వాయుసుతునకుఁ = భీమునకు ఒక్కయెత్తు = ఒకసారికిం జాలుదురు కినుకఁ అలిగిన శూలాయుధుఁడు = శివుండు వడఁకుఁ = భయపడును ధీరవిచారా కౌంతేయులతోఁ పోరుట = కలహించుట ఉడుగు = మానుము

తా నీకడం జేరియున్నరాజులందఱును భీమసేనునిచేత నొక్కసారికి నశింపం జాలుదురు భీముం డాగ్రహించిన మాఁడుకన్నులుగలిగి శూలముంజేతఁగలశివుండును గడగడవడంకును వారితో యుద్ధముసేయుట మానుము.

క ఒకకార్యము సెప్పెద మీ, సకలబలములందు సవ్యసాచి కెదురుగా నొకరుఁడు గలిగినఁ గయ్యము,నకుఁ బూనుఁడు రిత్తబహుజనక్షయ మేలా

టీ ఒకకార్యముఁ చెప్పెదఁ మీసకలబలములందుఁ = సేనలలోనెల్ల సవ్యసాచికిఁ = అర్జునునకు ఎదురుగాఁ = ఎదుర్కొనుటకు ఒకరుఁడు = ఒక్కశూరుఁడు కలిగినఁ = ఉన్నయెడల కయ్యమునకుఁ కడఁగుము = పూనుము. రిత్త = వ్యర్థముగా బహుజనక్షయము = పెక్కండ్రు నశించుట. ఏలా = ఎందుకు

తా. శ్రుతియొకపనిం జెప్పెదవినుము నీసర్వసేనలయందును రెండుచేతులతోడను బాణములను సంధింపఁ జాలినట్టియర్జునునకు నెదుర్కొను వాఁడొక్కఁడుండినచో యుద్ధముగెలుపు దిగుము వ్యర్థముగా లోకములోని ప్రజలను మొత్తముచేసి యేల నాశము సేయుదువు

క. పెక్కండ్రు గోవులం గొని, యుక్కు మిగిలనడవ వెనుక నుద్ధవిడిం దా
నొక్కఁడ నరుఁ డేతెంచినఁ, జిక్కెను స్వంబు నది ప్రసిద్ధము కాదె

టీ. పెక్కండ్రు=అనేకశూరులు గోవులంగొని = ఆవులందోలుకొని ఉక్కుమిగిలి = గడుసుఁదనముతో నడవన్=పోఁగా వెనుకన్ ఉద్ధవిడన్ = పూనికతో నరుఁడు = అర్జునుఁడు ఒక్కఁడై ఏతెంచినన్ = రాఁగా స్వమ స్వంబున్ = గోవులన్నియున్ చిక్కెన్= వానికి లోఁబడియెను అది ప్రసిద్ధముకాదె = ప్రఖ్యాతముగాదా

తా. అనేకులగుశూరులు విరటుని గోవులందోలుకొని పోవుచుండఁగా నర్జునుం డొక్కఁడె వెంటనంటి పూనికతోఁ దరుముకొని రాఁగా వానికిం గోవులు చిక్కెను మీశూరులందఱు నూరకపోయిరిగదా!

క. తోడుదొాన లేనియప్పటి, క్రీడికొలఁది యిట్టి దధిప కనియక విను మేఁ
దోడై రా నెదురుట గడుఁ, గీడు వలవ దుడుగుమయ్య గెలు పరిది సుమీ

టీ. అధిప = రాజా! తోడుదొాన = రెండవయమ్ములపొఁది లేనియప్పటి క్రీడికొలఁది = అర్జునునిశక్తి ఇది=ఈచెప్పినవిషయము కనుము ఏన్ = నేను తోడై-సహాయమై రాన్= రాఁగా ఎదురుకుట గడుంగీడు= మిక్కిలిచేటు

తా. రెండవయమ్ములపొది లేనికాలముననే యర్జునుం డొక్కఁడు గోవులం దోలుకొని పోయెఁ గదా! ఇప్పుడు రెండమ్ములపొదులును నేనును సహాయముగాఁగ నట్టియర్జును నెదిరించి నిలుచుట చేటునకు మూలము యుద్ధమును మానుము పాండవులఁ జయింపఁ జాలవు

తే. అనుజతనుజులుఁ జెలులు వియ్యములు నడుమ
మడిసి పోదురు నీకుఁగా మనుజనాథ
దొరకుఁ గులనాశకుండను దూఱు మేలె
పాండవులతోడ నొడఁగూడి బ్రదుకవయ్య

టీ. అనుజ = తమ్ములు తనుజులు - కొడుకులు చెలులు వియ్యములు = పెండ్లిసంబంధములు చేసినవారును మనుజనాథ = రాజా! నీకుఁగాన్ = నీకై నడుమన్=యుద్ధమునందు మడిసిపోదురు = చత్తురు కులనాశకుండు = కులమును నాశనము సేసినవాఁడు అనుదూఱు = అనునింద దొరకున్ = లభించును మేలే = ఇదితగునా! పాండవులతోడన్ ఒడఁగూడి = ఇష్టముతోఁ గలిసి బ్రదుకుమయ్య

తా. తమ్ములు కొడుకులు మిత్రులు వివాహసంబంధములచేఁ జుట్టములైనవారు నీకొంప్రీతిగ నీయుద్ధమునం జత్తురు కులమును నాశనము చేసినవాఁడనుపేరు నీకు మిగులును, ఇది తగునా? పాండవులతో నొద్దికపడి జీవింపుము రాజా!

ఉ. రాజ్యముభార మెల్ల ధృతరాష్ట్రునియందు వెలుంగుచుండఁ ద
త్పూజ్యకుమారపట్టమునఁ బొల్చి చరింపఁగ నీవు పాండవుల్

సజ్యతఁ దండ్రిచిత్తము ప్రసన్నతఁ బొందఁగఁ గొల్చి యున్కి సా
మ్రాజ్యముగాఁ దలంతు రనురక్తమతిం దమకున్ ధరాధిపా

టీ రాజ్యము భారమెల్లన్ ధృతరాష్ట్రుని యందున్ వెలుంగుచుండన్ = నిలిచియుండఁగా, నీవు తత్పూజ్యకుమారకట్టమునన్ = పూజింపఁదగిన యువరాజ్యాదికారము వాల్చి = ఒప్పి చరింపఁగన్ - వర్తింపగా పాండవుల్ సజ్యతన్ = వినయముపెట్టుకొని తండ్రిచిత్తము ప్రసన్నత నొందఁగన్ = సంతోషింపఁగా కొల్చియున్కి = సేవించుట అనురక్తమతిన్ = ప్రేమగల మనస్సుతో తమకున్ సామ్రాజ్యముగాన్ = ప్రభుత్వము గలిగినట్లే తలంతురు

తా రాజా! రాజ్యభారమంతయు మీతండ్రిపై నిలువఁగా నీవు పూజ్యమగు యువరాజ్యముననుండఁగా పాండవులు వినయముపెట్టుకొని మీతండ్రి మనస్సు సంతోషించునట్లు సేవించుచుండఁగా నట్టిదశయే తమకుం బ్రభుత్వముగా వారు సంతోషముతోఁ దలంతురు

క కౌరవనాయక పాండుకు, మారులు నీతోడిపొత్తు మనియెద మనఁగా
శ్రీరా మోఁకా లొడ్డిన వారివిధమ కాదె నీవు వల దను టెల్లన్

టీ కౌరవనాయక పాండుకుమారులు నీతోడిపొత్తు = నీతోఁగలసి మనియెదము అనఁగాన్ నీవు వలదనుట = కాదనుట ఎల్లన్ = అంతయు శ్రీరాన్ = లక్ష్మి వచ్చుచుండఁగా మోకాలులొడ్డిన = మోకా లడ్డముగాఁ బెట్టిన వాని విధముగాదె

తా కురువంశపురాజా! పాండవులు నితోఁగలిసి జీవింతుమని చెప్పుచుండ నట్లు తగదని నీవు చెప్పుట లక్ష్మి నిన్నుంబొందుటకై వచ్చుచుండఁగా వలదని మోకాలు దారి కడ్డము పెట్టి నట్లున్నది

భీష్మద్రోణులు దుర్యోధనునకు హితంబు సెప్పుట

చ అన విని భీష్ముఁ డిట్లనియె నాధృతరాష్ట్రతనూజుతో నీ
జనకునిమాట పట్టుము ప్రసన్నమతిన్ మనవంశ మెల్లఁ బా
వనముగ నిందు వచ్చి బుధవత్సలుఁ డీహరి యిట్లు సెప్పఁగా
వినమి గడుం జెడుం దెరువు వీరుపదం బొనరింపు పెంపుగన్

టీ అనన్ విని భీష్ముఁడు ఇట్లు అనియెన్ ఆధృతరాష్ట్రతనూజుతోడన్ నీజనకుని మాటన్ పట్టుము = అనుసరింపుము ప్రసన్నమతిన్ = దయతో మనవంశమెల్లన్ పావనముగన్=పవిత్రమగునట్లు ఇందున్ వచ్చి బుధవత్సలుఁగు = యోగ్యులయందుఁ బ్రేమంగలవాఁడు హరి ఇట్లు చెప్పఁగాన్ వినమి = వినకపోవుట కడుంజెడుందెరువు = మిక్కిలిగాఁ జెడుటకుమార్గము వీరుపదంబున్ = ఈయుద్ధతియాజ్ఞను ఒనరింపుము

తా భీష్ముం డామాటలువిని దుర్యోధనునితో మీతండ్రిమాటవినుము సర్వేశ్వరుండగు శ్రీహరి మనవంశమంతయుం బవిత్రమగునట్లు మనయింటికివచ్చి యిట్లుచెప్పఁగా వినకపోయినన్ మనకు మిక్కిలి చేటుగలుగును వీరిమాటలు నడపుదు వేని శుభంబగును

క. మానక ధృతరాష్ట్ర ప్రా, జ్ఞానం గలుగంగ బంధునాశము రాజ్య
శ్రీనాశము నుద్దామయ, శోనాశముఁ జేయ నేల మాచెదు చెపుమా

టీ ధృతరాష్ట్రుడ. మానక = విడువక ప్రాజ్ఞానం గలుగంగ = బ్రదికియుండఁగనె బంధునాశము = చుట్టములందఱు చచ్చుట రాజ్యశ్రీ = రాజ్యలక్ష్మియొక్క నాశము ఉద్దామ = వ్యాపించియున్న యశోనాశము = కీర్తిహానియు చేయన్ ఏల చూచెద = ఎందుకుఁ జూచెదవు చెపుమా!

తా ధృతరాష్ట్రుం డూపిరితోనుండఁగానె బంధువులందఱు చచ్చుట రాజ్యము నాశమగుట లోకమందువ్యాపించినకీర్తి ధ్వంసమగుట యను వీనింజేయ నేల చూచెదవు చెప్పుము

వ. కృష్ణార్జునులతోడవిరోధం బీబంధులోకంబునకు కాదు లోకంబున నెవ్వరికి నిం జూడం బోలదు లోకంబులు రెంటికిని హానింజేయక కూడి బ్రదుకుట మేలనినం దదనంతరంబ ద్రోణాచార్యుండు దుర్యోధనున కిట్లనియె

టీ కృష్ణార్జునులతోడివిరోధంబు ఈబంధులోకంబునకు = ఈబంధుసమూహమునకే కాక ఏలోకంబున్ ఎవ్వరికిన్ చూడంబోలదు = సహింపరాదు లోకంబులు రెంటికిన్ హానింజేయకన్ = కడుసెయియును కూడి = కలిసి బ్రదుకుట మేలు అనినన్ తదనంతరంబ = అటుపిమ్మట ద్రోణాచార్యుండు దుర్యోధనునకున్ ఇట్లనియెన్

తా కృష్ణార్జునులతోడ విరోధంబు మనచుట్టములకు హానియగుటయే కాదు ఏలోకములోని వారికి గోరతగినదియును ఈలోకమున నపజయమగుటయేగాక పరలోకమునను నరకానుభవమగును కావున కలసిబ్రదుకుటమేలని భీష్ముండు చెప్పినపై ద్రోణాచార్యుండు దుర్యోధనునితో నిట్లనియెను

తే. పితృపితామహగురులమై ప్రీతిఁ గోరు
చున్న యట్టిమాపరమహితోపదేశ
వాక్యములు విని దుర్జనవచనరచనఁ
గొనక బంధులతో నొడఁగూడి మనుము

టీ పితృపితామహగురులము తండ్రియుఁ దాతయు నాచార్యులమును ఐ ప్రీతిన్ = సంతోషమును, కోరుచున్నయట్టి మాపరమహితోపదేశవాక్యములు = ఉత్తమమగు మేలుగోరు మామాటలు విని దుర్జన = దుష్టులయొక్క వచన = మాటల రచనన్ = కల్పనను కొనక బంధులతోన్ ఒడఁగూడి = ఒద్దికపడి మనుము

తా నీతండ్రియుఁ దాతయు గురుండమునగు మాయొక్క యనుకూలవాక్యములు వినుము గర్వినులయొక్కయాలోచనలువినక బంధువులతోఁగలిసి బ్రదుకుటకు సమ్మతింపుము

ఉ. వెన్నుఁడు ప్రీతిఁ జెప్పినసవిస్తరవాక్ప్రచయంబుత్రోవఁ బో
వన్న కుమార యట్లయిన నాయువు శ్రీయును నీకుఁ గల్గు మా
కన్నులు సల్లఁగా నకట గన్గొనుచుండుదు మేము నట్లు గా
కున్నను నీవ నేర్తు నిను నొందెడన నేరము నిందుకొల్పఁగన్

టీ. వెన్నుఁడు = శ్రీకృష్ణుఁడు ప్రీతిన్ = సంతోషముతో చెప్పిన సవిస్తర = దీర్ఘమగు వాక్ప్రపంచయంబు త్రోవన్ = మాటలచొప్పున పావన్న = పొమ్ము కుమార అటయినన్ ఆయువున్ = బ్రదుకును శ్రియున్ = సంపదయును పెంపున్ = గౌరవమును కల్గున్ అకట = అయ్యో మాకన్నులు చల్లఁగా కన్నుచుండుము అట్లుగాకున్నన్ = అట్లు చేయనియెడల నీవ నేర్తు = నీవే తెలిసికొందువు నిను నిండ కొల్వునన్ = పెద్దసభయందు ఉండినన్ = వేఱువిధముగాఁ జెప్పుటకు నేరము = చాలకయున్నాము

తా. శ్రీకృష్ణుండు సంతోషముతో నంతయూరకయు సెప్పెను గదా నీవా మార్గమునం బొమ్ము అట్లయిన నీకు దీర్ఘాయువు సంపద గౌరవము గలుగును అంతభాగ్యము కలిగినా నాకన్నులచల్లగా మేము చూచుచుందుము అట్లుచేయనియెడల దానిఫలము నీకే తెలియును ఇంత గొప్పసభయందు నిన్ను మఱియొకవిధముగఁ జెప్ప మనస్సురాకున్నది

చ. అనవుడు నాంబికేయుఁడు నిజాత్మజుదిక్కు మొగంబు సేసి యి
ట్లను హరి నాశ్రయించి భవదగ్రజుఁ బుణ్యు నజాతశత్రునిం
గను మట వోయి దీన మనకార్యము లన్నియు సిద్ధిఁ బొందు నీ
తనిపలు కాదరింపమిఁ బదంపడి పాటిలు నెల్లచేటులున్

టీ. అనవుడున్ = అనఁగా ఆంబికేయుఁడు ధృతరాష్ట్రుడు నిజాత్మజుదిక్కు = తన కొడుకుతట్టు మొగంబుసేసి = ముఖముంగలవాఁడై ఇట్లను వారిన్ ఆశ్రయించి భవదగ్రజున్ = మీయన్నను పుణ్యున్ = పుణ్యాత్ముని అజాతశత్రున్ = ధర్మరాజును అటఁబోయి = అచటికేగి కనుము దీనన్ = ఇట్లుచేయఁగా మనకార్యములన్నియున్ సిద్ధిఁబొందున్ = అనుకూలించును ఈతనిపలుకున్ = కృష్ణునిమాటను ఆదరింపమిన్ = గౌరవింపనియెడల పదంపడి = ఎమ్మట ఎల్లచేటులున్ = సర్వకష్టములును పాటిలున్ = కలుగును

తా. అని ద్రోణుండు పలుక ధృతరాష్ట్రుండు కొడుకుదిక్కుతిరిగి యిట్లనియెను నీవు శ్రీకృష్ణునాశ్రయించి మీయన్నయగు పుణ్యాత్ముఁడును నగు ధర్మరాజునకడకేగి యాచింపగము పనులన్నియు ననుకూలించును కృష్ణునిమాట నలక్ష్యముచేసితి వేని నిక్కముగ కష్టములిఁక మీఁద సంభవించును

వ. అనియె నట్టియెడ గురుభీష్ములొత్తి చెప్పం దలంచి గాంధారేయున కిట్లనిరి

క. ఈకృష్ణునిసారథ్యము, నాకృష్ణునిగాండివంబు నని తోఁపక ము
న్నిఁకొలఁదిఁ జక్కఁబడి నీ, వికురువంశంబు గావు మిభపురనాథా

టీ. హస్తిపురిరాజా! ఈకృష్ణుని సారథ్యమున్ = ఈయన రథముందోలుటయు ఆకృష్ణుని = అర్జునునియొక్క గాండివమున్ = ధనుస్సును అనిన్ = యుద్ధమున తోఁపకమున్న = కనంబడకముందు నీవు ఈకొలఁది = ఈకార్యపుమితి చక్కఁబడన్ = అనుకూలము చేసికొని కురువంశము గావుము

తా. శ్రీకృష్ణుఁడు సారథ్యముసేయుచు రాఁగా నర్జునుండు గాండీవముం బట్టుకొని యుద్ధమునఁ గనంబడుటకుముందే యీకార్యముం జక్కఁబెట్టుకొని కౌరవుల రక్షించికొనుము

వ. అని పలికి మఱియు

సీ॥ ధర్మపుత్త్రుని పదద్వయమున కతిభక్తి నెఱఁగిన నతఁడు నిన్నెత్తి గ్రుచ్చి
నిడుఁగేల బెద్దయుఁ దడవుగాఁ గౌఁగిలింపఁగ భీముఁడును నీవుఁ బరమహర్ష
మునఁ జారుతరవక్షములు సంగతములుగాఁ బరిరంభణం బొనర్పంగ నరుఁడుఁ
గవలును మ్రొక్కినఁ గరమర్థిఁ దిగిచి నీ వాలింగనంబు సేయంగ నిట్లు

తే॥ వారు మీరును దగ బాంధవమునఁ బొదలి
యింపు దళుకొత్తఁ దామరతంపరైనఁ
జెలులుఁ జుట్టలు గలసి పేరెలమిఁ బొంది
యుల్లసిల్లంగఁ గుల మెంతయొప్పనొక్కొ

టీ॥ ధర్మపుత్త్రుని పదద్వయమునకున్ = రెండుపాదములకు అతిభక్తిన్ ఎఱఁగినన్ = నమస్కరింపఁగా నిన్నున్ అతండు గ్రుచ్చియెత్తి = ఎట్టియెత్తి నిడుగేలన్ = చేతులు చాచి పెద్దయుఁ దడవుగా = దీర్ఘకాలము కౌఁగిలింపగన్ భీముఁడును నీవున్ పరమహర్షమునన్ = మిక్కిలి సంతోషముతో చారుతర = రమ్యమైన రొమ్ములు సంగతములు గాన్ = కదియఁగా పరిరంభణంబున్ = కౌఁగిలింతను ఒనర్పఁగన్ = చేయఁగా నరుఁడు = అర్జునుఁడు కవలు = అమడబిడ్డలు మ్రొక్కినన్ కరమర్థిన్ = మిక్కిలి శ్రద్ధతో తిగిచి = చేరఁదీసి నీవు ఆలింగనము సేయంగన్ ఇట్లు వారు మీరును తగన్ బాంధవమునన్ = చుట్టరికమున పొదలి = వృద్ధిపొంది ఇంపు తళుకొత్తన్ = ప్రకాశింపఁగా తామరతంపరైనన్ = పెంపుచెందినన్ చెలులు చుట్టలు కలిసి పేరెలమిన్ = మిక్కిలిసంతోషమును పొంది ఉల్లసిల్లంగన్ = ప్రకాశింపఁగా కులము ఎంత ఒప్పునొక్కొ = ఇంపుగ నుండునో

తా॥ ధర్మరాజుయొక్క పాదములకు మిక్కిలి భక్తితో మ్రొక్కఁగా నతండు నిన్నుఁ ఎట్టియెత్తి చేతులుచాచి గాఢముగాఁ గౌఁగిలించినఁగా భీముఁడును సంతోషము వృద్ధిగను నట్లు రొమ్మున రొమ్ముం జేర్చి కౌఁగిలింపఁగా నర్జునుండును నకులసహదేవులు మ్రొక్కఁగా మిక్కిలి శ్రద్ధతో వారిని జేరఁదీసి కౌఁగిలింపఁగా నిట్లు మీరుభయులును జుట్టరికముచే నొప్పి చూచువారికి కానందము గలిగింపఁగా మిత్త్రులు చుట్టములు మొత్తములై మిక్కిలి సంతోషముం బొంది యుండఁగాఁ గుల మెంతసొంపుగ నుండునో గదా!

ఆ॥ సమరమునకు వచ్చినభూరమణు లుభయకటకములను బ్రమదం బెసఁగం
దమతమపురములకుం బోవ మహీజను లెట్టియుత్సవముఁ బొందుదురో

టీ॥ సమరమునకున్ = యుద్ధమునకు వచ్చిన భూరమణులు = రాజులు ఉభయకటకములను = రెండుపక్షములయందును ప్రమదంబెసఁగన్ = సంతోషముమెండుగాఁగా తమతమ పురములకున్ పోవన్ మహీజనులు ఎట్టియుత్సవమున్ = ఎంతసంతోషమును పొందుదురో = చెందుదురో కదా!

తా॥ యుద్ధమునకువచ్చిన రెండుపక్షముల రాజులును మెండగుసంతోషముతోఁ దమ యూళ్లకుంబోఁగా లోకములోనిజను లెంతసంతోషముం గాంతురో

వ॥ అని వెండియు ననేకవిధంబులం జెప్పి యీరెండు తెఱంగులవారును బంచి
కుడిచి సుఖంబున్న నఖిలభూప్రజకును బ్రమోదంబగుం గావున నట్లుసేసి

యందఱచేత దీవనలు వడయవయ్యా నీ వనిన విని దుర్యోధనుం డప్పుండరీ
కాక్షు వీక్షించి యిట్లనియె

టీ ఆఁ వెండియుఁ = మఱియు అనేకవిధంబులఁ జెప్పి ఈరెండుతెఱంగులవా
రును పంచి పడిచి = అనుభవించి సుఖంబున్నఁ అఖిలభూప్రజలు = భూమిలోనిజనుల
కంతఱకును ప్రమోదంబగుఁ = సంతోషముగుగును కావునఁ అట్లుచేసి అందఱచేతఁ
నివు దీవనలు పడయుమయ్యా = పొందుము అనినఁ విని దుర్యోధనుండు అప్పుండరీకా
క్షుఁ = ఆకృష్ణుని వీక్షించి ఇట్లనియెఁ

తా అని యింకను బహువిధంబులఁ జెప్పి మీరెండు కుటుంబములవారును పంచుకొని
యనుభవించి సుఖంబున్నచో భూమిలోని జనులకందఱకును సంతోషమగును గావున నట్లు
చేసి యందఱచే నాశీర్వాదము పొందవలెనని చెప్పఁగా దుర్యోధనుండు శ్రీకృష్ణున కిట్లనియె

క. గురుఁడును బితామహుండును నీ, నరనాథుఁడు నెన్నఁ బ్రద్యుమ్నను దూఱుదు రి
ప్పుడును నివ్వును దామోదర దూఱెదు గాని కవ్వుడు దప్పు కంటే

టీ గురుఁడును పితామహుఁడుఁ = తాతయగు భీష్ముఁడుఁ ఈనరనాథుఁడు – మా
తండ్రియగు నీరాజును ఎల్లప్పుడుఁ నన్నెఁ దూఱుదురు = నిందింతురు దామోదర
నివును ఇప్పుడునునఁ = నిధమున దూఱెదు – నిందింపదగ్గ కారణ మేమియుఁ = న్యాయ
ము తప్పు కంటే = చూచితివా

తా ద్రోణభీష్ములును మాతండ్రియును నన్నెల్లప్పుడు నిందించుచుందురు నివును నట్లే
నన్నుం దిట్టెదవు గాని న్యాయమును యోచింపవు గదా!

క. వనితం బట్టిచి దరిద్యాం, బున నివసించిన యిడుముల బోటరులై చం
పను జెఱపఁ బంచి మాదెస, గానుదురు వప్పాండుసుతులు కారణమునకుఁ

టీ వనితఁ = స్త్రీని పట్టిచి = కష్టపెట్టిరి అరణ్యంబునఁ ఇడుములఁ బడితిమి =
కష్టపడితిమి అనుచుఁ పోటరులై = పోరులై చంపఁ జెఱుపఁ పూని అప్పాండు
సుతులు అకారణమే = కారణము లేకయే కడుఁ = మిక్కిలి కనుదురు = కోపింతురు

తా స్త్రీని భంగపెట్టినియు నడవులయందుఁ గష్టపడితిమనియు నిప్పుడు పోరులై చం
పను జెఱుపను పూని పాండవులు నిష్కారణము మాఁగోపించుచున్నారు

మ. అరయం దప్పొకయింత నావ లేదాధర్మపుత్రుండు జూ
దరివెంటం దమకించి సౌబలుని చేతన్ భూమి గోల్పోయి ము
ష్కరుఁడై వెండియు నొడ్డఁగా నతఁడు నక్షప్రౌఢిమై గెల్చె నే
తెఱఁ గైనం దనయిచ్చతో మెలఁగె నింతే కాక యేఁ బోటరయే

టీ అరయఁ తప్పు ఒకయింత నావలనఁ లేదు అధర్మపుత్రుండు జూదరి
వెంటఁ = జూదరితో తమకించి = పూని సౌబలుచేఁ = శకునిచేత భూమిఁ గోల్పోయి =
పోఁగొట్టుకొని ముష్కరుఁడై = మూర్ఖుఁడై వెండియుఁ = మరల ఒడ్డఁగాఁ = పందెము
బెట్టఁగా అతఁడు అక్షప్రౌఢిమైఁ = పాచికలయందలి నేర్పుచే గెల్వఁ = జయింపఁగా

ఏతెఱఁగునైనన్ = ఎట్లైనను తనయిచ్చతోన్ = తన యిష్టప్రకారము మెలఁగెన్ = వర్తించెను ఇంతేకాక ఏఁబోటయే = నేను బద్ధుఁడనా!

తా. విచారింపఁగా నాయెడఁ దప్పేమియును లేదు ధర్మజుండే జూదరితో నాడఁబూనికొని శకునిచే భూమియంతయు నోడి యంతట నిలువక మఱియుఁ బందెముం బెట్టఁగా శకునిపాచికలయుందలి నేర్పుచే గెల్చుకొనిరి యీ హానిగలుగుచున్నను ధర్మజుండు దనయిష్టప్రకారము వర్తించెను దీన నానేర మేమియున్నది?

తే. మాత్స్యపాంచాలపాండ్యాది ♦ మనుజపతులఁ
గూర్చికొని తార కయ్యంబు ♦ గోరియెత్తి
విడిసి రింతియ కాక యీ♦విధము నుగ్ర
కర్మమున కేము పొడఁగుట♦ గలదె చెపుము

టీ. మాత్స్య = విరాటుఁడు పాంచాల = ద్రుపదుఁడు పాండ్య ఆదిమనుజపతులన్ —మొదలగు రాజులను కూర్చికొని తార = తామె కయ్యంబున్ = యుద్ధమును కోరి ఎత్తివిడిసిరి = యుద్ధమునకై వచ్చిదిగిరి కాక ఇవ్విధము నుగ్రకర్మమునకున్ = ఇట్టిక్రూరకార్యమునకు ఏము పొడరుట = పూనుట కలదె చెపుము

తా. విరటుండు ద్రుపదుండు పాండ్యుఁడు మొదలగు రాజులం గూర్చుకొని తామే యుద్ధమునకెత్తివచ్చిదిగిరి ఇట్టి దారుణకార్యమునకు మేము ప్రారంభించితిమా చెపుము

క. ఉక్కఱి సురపతి కైనను, మ్రొక్కము నృపధర్మ మూఁది♦ మొనఁ దెగఁబడినన్
జిక్కలిపేరును నిట దివి, నక్కజముగఁ బెంపుఁ బడయ♦ నగుట నుపేంద్రా

టీ. ఉపేంద్రా = విష్ణుఁడా! నృపధర్మమున్ = రాజధర్మమును ఊఁది = పూని మొనలన్ = యుద్ధమున పడినన్ — మృతినొందినను మిక్కిలిపేరును = అతిశయమగు ఖ్యాతియు అటన్ దివిన్ = స్వర్గమున అక్కజముగ = తెలియగని పెంపున్ పడయనగుటన్ = పొందఁగలుగుటచేత ఉక్కఱిన్ = పౌరుషము చెడ సురపతికైనన్ = దేవేంద్రునకైనను మ్రొక్కము

తా. రాజధర్మము ననుసరించి యుద్ధమునంజచ్చినఁ గీర్తియుఁ బరలోకసుఖమును గలదు గావున మాపౌరుషము చెడునట్లు దేవేంద్రునకైనను మ్రొక్కము శ్రీకృష్ణా!

చ. చిఱుతఁదనంబునం దగవు♦ చిత్తమునం దలపోయ లేక ముం
దఱ నటు పోవ నిచ్చితిఁ బి♦తామహుఁడున్ జనకుండు నింకఁ గ్ర
చ్చఱ నిలఁ బంచి చక్కనగ♦ నుక్కడ నెవ్వరికేని మద్బలం
బెఱుఁగక యూఁ దలంచినను♦ నే నది యేటికి సమ్మతించెదన్

టీ. చిఱుతదనంబునన్ = చిన్నతనమున తగవు = న్యాయము. చిత్తమునన్ తలపోయ లేక = యోచింపనేరక ముందఱన్ అటు పోవనిచ్చితిన్ పితామహుఁడున్ = తాతయు జనకుండు = తండ్రియు ఎవ్వరికేని ఇలన్ = భూమిని సగము ఇంకన్ = ఇటమీఁద పంచి యీన్ = పంచియిచ్చుటకు తలఁచినన్. నేను అది. ఏటికిన్ సమ్మతించెదన్ = ఇష్టపడుదును

తా॥ చిన్నతనమున నాకు వ్యవహారము దెలియకపోయినందున ధర్మజునకు యువరాజ్య మిచ్చినప్పుడు దానిని జరుగనిచ్చితిని ఇప్పుడు నాశక్తి నెఱుంగక మాతాతయుఁ దండ్రియు నెవ్వరికి సగమీయఁ దలంచినను నేను దాని నియ్యనియ్యను

తే॥ తొంటిచవిగని యిప్పుడు ♦ దోఁచి పాండు
సుతులు రాజ్యంబు సేయంగఁ ♦ జూచినారు
నాకు నీఁ దీఱునే యింక ♦ నాఁటిచూఱ
లెక్కుడివి ద్రోణభీష్మ లీ ♦ డిక్కు సుమ్ము

టీ॥ తొంటిచవిన్ = పూర్వపురుచిని కని ఇప్పుడు తోఁచి = మనస్సునం దగిలి పాండుసుతులు రాజ్యంబు సేయంగన్ = చూచినారు నాకున్ ఈన్ = ఇచ్చుట తీఱునే = సరియగునా తొంటిచూఱలు = పూర్వప్రకాళ్లలు ఎక్కుడివి = ఎక్కువగు గలుగును ద్రోణభీష్ములు ఈడిక్కుసుమ్ము = మాపక్షమువారు సుమా!

తా॥ పాండవులు పూర్వము తా మనుభవించిన రుచి మనస్సునందగిలి రాజ్యము నేలం గోరుచున్నారు రాజ్యము నిచ్చుటకు నాకు వీలగునా! పూర్వప్రకాళ్లు లిప్పుడు మెట్లు గలుగును ద్రోణభీష్ములు మావైపువారు సుమా

ఉ॥ ఏమును వారుఁ బంచికొని ♦ యేలుట గల్గదు ఎక్కకుందు మిం
కేమియు వాఁడిసూదిమొన ♦ యించుక మోపినయంతమాత్రయున్
భూమియు నేను పాండునృప ♦ పుత్రుల కెత్తునె యెవ్వరైన సం
గ్రామమునన్ జయంబు గొని ♦ రాజ్యము సేయుట నిశ్చయించితిన్

టీ॥ ఏమును వారును బంచుకొని ఏలుట కల్గదు ఎక్కకుందుము ఇంకన్ ఏమియున్ వాఁడిసూదిమొన = సన్నని సూదికొన ఇంచుక = కొంచెము మోపిన యంతమాత్రయున్ = గ్రుచ్చినంతమాత్రపు భూమియున్ నేను పాండునృపపుత్రులకున్ = పాండురాజు కొడుకులకు ఇత్తునె = ఇత్తునా? ఎవ్వరైనన్ సంగ్రామమునన్ = యుద్ధమున జయంబు గొని రాజ్యము సేయుట నిశ్చయించితిన్

తా॥ మేమును వారును బంచుకొని యేలుట కల్గదు ఇంకేమి చెప్పినను సహయోగముండదు పలుకకుము సన్నని సూదిమొక్కకొన మోపినంత భూమి నేని నేను పాండురాజు కొమారులకు నీయను యుద్ధమునం జయించి యెవరైనను రాజ్యము నేలవలెనని నిశ్చయించితిని

శ్రీకృష్ణుఁడు దుర్యోధనునితో మున్నతండు సేసిన దుర్నయంబులు చెప్పుట

తే॥ అనిన విని కిన్కఁ బూనిక ♦ యలఁతినగవు
చెలువు మొగమున గ్రొత్త ♦ పొలుపు పొదర్పఁ
పుండరీకాక్షుఁ డగు నెమ్మ ♦ బోయి యప్పు
డరుణకమలాక్షుఁ డగుచు ము ♦ రాంతకుండు

టీ॥ అనినన్ విని శిరఃకంపమానిన = శిరమును ఊఁచిన అలంతినగవు = లేఁతనవ్వు యొక్క చెలువు = అందము మొగమునకున్ ఒక క్రొత్తయందమును ఒనర్పన్ = చేయఁగా పుండరీకాక్షుఁడు = తెల్లతామరరేకులవంటి కన్నులు గలవాఁడు అగుట పోయి మురాంతకుఁడు = కృష్ణుఁడు అరుణకమలాక్షుఁడు = ఎఱ్ఱకమలముల రేకులవంటి కన్నులుగలవాఁడు అగుచున్

తా॥ అని దుర్యోధనుండు పలుకఁగా విని కోపముఁ జెందినందునఁ జిఱునవ్వు శ్రీకృష్ణుని మోమునకుం గ్రొత్తయందముఁ గలిగింపఁగాఁ దెల్లతామరరేకులవంటి కన్నులు గలవాఁడగు నాయన యెఱ్ఱతామరరేకులవంటి కన్నులు గలవాఁడగుచు

క॥ మొన తలపడియెడు నీచె ప్పినయట్టుల తడవు లేదు బిరుదులరై నీ
వును వీరు నిలువుఁ డిదె భండన మెల్లియె వచ్చె నూఱటలు గనుఁడింకన్

టీ॥ నీచెప్పినయట్టుల = నీవుచెప్పినట్లే మొన = సేన తలపడియెడున్ = యుద్ధమునకే వచ్చును తడవు లేదు బిరుదులై = శూరులై నీవును వీరు నిలువుఁడు ఇదె = ఇదిగో భండనము = యుద్ధము ఎల్లియె = రేపే వచ్చెన్ ఇంకన్ ఊఱటగనుఁడు = తృప్తిఁబొందుఁడు

తా॥ నీవు కోరినట్లు సేనలు యుద్ధమునకే పూనును వ్యవధానము కలుగలేదు నీవును నీ సహోదరులగు వీరును శూరులై యెదుర్కొని నిల్వుఁడు యుద్ధము రేపటిదినమే జరుగును ఇఁకను నీవు తృప్తిఁ జెందవచ్చును

సీ॥ అరయంగఁ దప్పు లేదంటి నీవలనఁ గీడొకనాఁడు చేసియు నొక్కనాఁడు
సేయవె నీజనించినయది యాదిగా నుడుగక పాండవేయులకు నాల
నెగ్గు సేసితి విషమిడి పెనుఁబాములఁ గఱపించి నీరిలోఁ గట్టి త్రోచి
లక్కయిల్ గాలిచి పెక్కుభంగులఁ జంప దలఁచినఁ జావక ధర్మరక్ష
ఆ॥ జేసి నెగడి రాచసిరి నొందియున్నఁ జూపోప కీవు తీవ్రపాపబుద్ధిఁ
గనలి జూద మొకటి గల్పించి కపటంబు సేయ దాన నెల్లచేటుఁ బుట్టె

టీ॥ అరయఁగన్ నీవలనన్ = నీయెడ అప్పు లేదంటి = లేదని చెప్పితివి కీడు = అపకారము ఒకనాఁడుచేసి వేఱొక్కనాఁడు చేయవె = చేయలేదా! నీజనించినయది యాదిగాన్ = నీవుపుట్టినది మొదలు ఉడుగక = విడువక పాండవేయులకున్ నాలన్ = మిక్కిలి ఎగ్గు = కీడు చేసితివి విషమిడి = విషముపెట్టి పెనుబాములన్ = పెద్దపాములను కఱపించి నీరిలోన్ కట్టిత్రోచి లక్కయిల్ = లక్కయింటిని కాలిచి పెక్కుభంగులన్ చంపన్ తలఁచినన్ చావక ధర్మరక్షఁజేసి = వారిధర్మము వారిని రక్షించుటచేత నెగడి = వ్యాపించి రాచసిరిన్ = రాజ్యలక్ష్మిని ఒందియున్నన్ = చెందియుండఁగా చూపోపక = చూడఁజాలక ఈవు = నీవు తీవ్రపాపబుద్ధిన్ = మిక్కిలిపాపబుద్ధిచేత కనలి = కోపించి జూదమొకటికల్పించి కపటంబు = మోసము చేయన్ దానన్ = అందుచేత ఎల్లచేటు = సమస్తదోషమును పుట్టెన్

తా॥ నీవలన దోషమే లేదనుచున్నావు విచారింపఁగా వారికి నపకార మొకనాఁడుచేసి యొకనాఁడు సేయక యుంటివా? నీవు పుట్టిననాఁటి మొదలు పాండవులకు మిక్కిలి యపకారములు చేసితివి అన్నమునవిషమిడితివి పెద్దపాములచేఁ గఱపించితివి త్రాళ్లచేఁ గట్టించి నీటిలోఁద్రో

యించితివి లక్క యింటవారిం బెట్టి కాల్పించితివి ఇట్లెన్ని విధముల వెతనో వారిని, జంపఁదలంచి నను ధర్మముచే రక్షింపఁబడనవారై పావకవ్యాపకులై రాజ్యలక్ష్మిని జెందియుండఁగా నివు మాఁద జాలకదుఃఖించి మహాపాపబుద్ధితో జూదమెంచి యట్టి కల్పనచేసి యందునను మోసముచేసితివి ఇట్టి వ్యాపారమెకద వెటునను మూలముగా నేర్పడియుసు

తే అన్నదమ్ములు నెత్తంపుఁ ♦ బాశి సతుల, తలయు వట్టి సభాస్థలంబులకు నీడ్చి
చీరలొలిపింతు రె యిట్టి ♦ వారి నెందుఁ, ద వ్వుమా ఎవ్వఁడంపువు ♦ నొక్కఁడధిప

టీ అన్నదమ్ములు నెత్తములు = జూదములు ఆడి సతుల = స్త్రీల తలలువట్టి సభాస్థలంబులకున్ = కొలువుకూటములకు ఈడ్చి చీరలు ఒలిపింతురే = విప్పింతురా ఇట్టివారిన్ = ఇట్టికార్యముచేయువారిని నీవు ఒకండవు = ఒక్కఁడవు తక్కన్ = అప్ప తడవుమా = లోకమున వెదకుము

తా అన్నదమ్ములు జూదమాడుటయు స్త్రీల తలలు పట్టుకొని సభలలోని కీడ్చి తెచ్చుటయు నంతియకాక చీరలు విప్పుటయు నిట్టి కార్యములం జేసిన యోగ్యుఁడవు నీవు కాక భూమిపై మఱియొకఁడు గలఁడని వెదకుము చూతము

క అప్పుడు నీవుఁ గర్ణుఁడును ♦ నాడినమాటలు గొలువు లోపలం
జెప్పెడు నట్టివే కులము ♦ శీలముఁ గల్గినపు ణ్యకాంత క
ట్లొప్పమి సేయు టెల్లఁ గని ♦ యున్నజనంబులు వింపు నుండఁగాఁ
ద ప్పొకయింత నేరను విధం బది నీక చనుం గుమారకా

టీ అప్పుడు నీవు కర్ణుఁడును ఆడినమాటలు కొలువులోపలన్ = సభలో చెప్పెడునట్టివే కులము శీలము = సదాచారము కల్గిన పుణ్యకాంతకున్ = ముత్తైదువకు ఇట్లు ఒప్పమి = తగనిపని చేయుట ఎల్లన్ కని ఉన్నజనంబులు వింపున్ ఉండఁగాన్ తప్పు ఒకయింత = కొంచెమైన లేదను విధంబు = లేదనుట ఇది. నీక = నీకె చనున్ - తగును

తా ఓ సమర్థుఁడగు నీవును గర్ణుఁడును నాడినమాటలు సభలో నిప్పుడు చెప్పందగవు గదా! మంచికులము నడవడి గలముత్తైదువను భంగపఱచుటం జూచిన వారెల్ల నుండఁగా నాయందుఁ గొంచెమేని నేరములేదనురీతి నీకె తగియున్నదోయి

తే ఎత్తి విడిసినవా రని ♦ యెల్లతప్పుఁ
బాండవులమీఁదఁ బెట్టిన ♦ బ్రదుకు గలదె
ద్రోణభీష్ము లుదండ్రియుఁ ♦ దోడుతోడఁ
జెప్పఁ దగుమాట లేమియుఁ ♦ జెవులఁ జొరవు

టీ ఎత్తివిడిసినవారు = యుద్ధయాత్రకువచ్చి దిగియున్నారు. అని ఎల్లతప్పున్, పాండవులమీఁదన్ పెట్టినమాత్రమున బ్రదుకు = బ్రతికిపోవుట కలదె = ఉన్నదా! ద్రోణభీష్ములున్, తండ్రియున్ తోడుతోడన్ = వెంటవెంటనె. చెప్పన్ = చెప్పఁగా వినుమాటలు ఏమియున్ చెవులన్, చొరవు = ప్రవేశింప కున్నవి గదా.

తా॥ పాండవులు యుద్ధమునకు యాత్ర చేసిరని శేరయును వారిపై మోపినంతనె నీవు జయించినట్లు తలంపకు ద్రోణభీష్మలు మీతండ్రియుం యానిపూని చెప్పెడుమాటలు నీ చెవిలో నెక్కవుగదా!

క॥ శాంతిం బొందుట నీకుం, గుంతీపుత్త్రులకు మే ♦ ల్గుక్ దానికి యే
నింతయు నాడెద నది ని, క్కెంతయు రుచియింపకునికి ♦ యెఱిఁగి యెఱిఁగియుక్

టీ॥ శాంతిక్ పొందుట నీకుక్ కుంతీపుత్త్రులకుక్ మేలగుక్ అది నీకుక్ ఎంతయుక్ = ఏమాత్రము రుచియింపకునికి = ఇష్టము లేకుండుట ఎఱిఁగి యెఱిఁగియుక్ = తెలిసియుండియును దానికిక్ = ఆవిషయమై ఇంతయుక్ = ఇంత యధికముగా ఆడెదక్ = చెప్పుచున్నాను

తా॥ ఆగ్రహములువిడిచి యుద్ధికపడుట యిరుపక్షములకు క్షేమహేతువు నికిష్టములేకుండుట యెఱిఁగియుండియు మీకు మేలుగలుగుటకై విశేషించి చెప్పుచున్నాను

వ॥ అని యిట్లు నారాయణుండు నానాప్రకారంబులం జెప్పుటకుఁ గటకటంబడి యెడు దుర్యోధనునకు దుశ్శాసనుం డిట్లనియె

టీ॥ అని ఇట్లు నారాయణుండు నానాప్రకారంబులక్ = ఎన్నియోవిధములు చెప్పుటకుక్ = చెప్పుచుండఁగా కటకటంబడియెడు = సిగ్గుపోవుచున్న దుర్యోధనునకుక్ దుశ్శాసనుండు ఇట్లనియెక్

తా॥ అని యుక్తిలంగున బోధించిబోధించి చెప్పుచున్న శ్రీకృష్ణునిమాటలకు మిక్కిలి చీదరపడుచున్న దుర్యోధనునకు దుశ్శాసనుం డిట్లు చెప్పెను

మ॥ జనకుండు౯ గురుభీష్ములుం దగినకా ♦ ర్యం బాప్తులై నికుఁ బ్రీ
తి నెఱింగించు తెఱంగు గాదు తమబు ♦ ద్ధిం బోయి సంధాన మి
ట్లొనరం జేయక యున్నఁ గృష్ణునకు ని ♦ న్నొప్పించువా రింతప
ట్టు నిజం బిచ్చుట నింక నియ్యునికి నె ♦ ట్లుం గీడు వుట్టుం జుమీ

టీ॥ జనకుండు = మనతండ్రియు భీష్ముడుక్ గురుఁడు నీకుక్ ఆప్తులై = మేలుగోరినవారై కార్యంబుక్ = కార్యపద్ధతిని ప్రీతిక్ = ఇష్టముతో ఎఱిఁగించుతెఱంగుగాదు = చెప్పుటమాత్రముగాక తమబుద్ధి బోయి = వారి యిష్టప్రకారముగా సంధానము = సంధి ఇట్లు ఒనరక్ = అనుకూలముగా చేయకయున్నక్ నిన్నుక్ కృష్ణునకుక్ ఒప్పించువారు = పట్టియిత్తురు ఇంతవట్టు ఈవిషయము నిజంబు ఇంకక్ ఇచ్చుటక్ నీయునికి = నీవుండుటచేత ఎట్లుక్ = ఏవిధముగనైన కీడు = చెఱు పుట్టుంజుమీ = కలుగునుజూమీ!

తా॥ మనతండ్రియు ద్రోణభీష్ములు నీవు చేయవలయుకార్యము నుపదేశించుచున్నారని యోచింపకుము వారు చెప్పెడు విధమున నీవును సంధిని జేయనియెడల నిన్ను శ్రీకృష్ణుని చేతులలోఁబట్టియిచ్చుట తప్పదు. ఇది సత్యము గావున నింకను నీవిచ్చటనుండుట కష్టముగలుగుటకు నిమిత్తమగును

అనిన బాహ్లికాదు ♦ లగుకురువృద్ధుల, నాత్మజనకుఁ గృష్ణు ♦ నాదరింప
కతఁడు రాజసమున ♦ నప్పుడు దిగ్గన, లేచి పోయె సంచ ♦ లించెఁ గొలువు

టీ. అనినన్ = దుశ్శాసనుండట్లు చెప్పఁగా అతఁడు = దుర్యోధనుఁడు, బాహ్లికాది కురువృద్ధులన్ = కౌరవులలో ముదుసలివాండ్రగు బాహ్లికుఁడు మొదలగు వారిని ఆత్మజనకున్ = తనతండ్రిని ఆదరింపక = లక్ష్యము సేయక రాజసమునన్ = అహంకారముతోడ దిగ్గన లేచి పోయెన్ కొలువు = సభ సంచలించెన్ = కదలెను

తా. దుశ్శాసనుండు చెప్పినమాటలు విని దుర్యోధనుండచ్చటనుండిన కులమునం బెద్దవారగు బాహ్లికుఁడు మొదలగు వారిని లక్ష్యపెట్టక గర్వముతోనందుండి లేచి పోయెను సభయంతయుంగూడ గదలెను

తే. అతనివెనుకన కర్ణుండు ననుజగణము
శకునియును వారిపొందైన జనపతులును
బోయి రమ్మెయిఁ జని యొక్కప్రోవు గట్టి
వేఱ యంతంతనుండి రాలోచనముల

టీ. అతనివెనుకన = వానివెంటనె కర్ణుండున్ అనుజగణము = తమ్ములసమూహమును శకునియున్ వారిపొందైన = వారితోఁ జేరిన జనపతులును = రాజులును పోయిరి అమ్మెయిన్ = ఆవిధముగా చని ఒక్క ప్రోవుగట్టి = గుంపై వేఱ = దూరమున ఆలోచనములన్ = తంత్రములు సేయుచు అంతంతన్ = దూరముగానె ఉండిరి

తా. దుర్యోధనునివెనుకఁ గర్ణుఁడును దనతమ్ములగుంపును శకునియు వారినిం జేరియున్న రాజులును బోయిరి పోయి గుమిగూడి దూరమున నిలచినిలచి తంత్రము సేయుచుండిరి.

వ. ఇట్లున్నం గనుంగొని గాంగేయుండు

చ. ఇతఁ డిదియేల క్రొవ్వి ధరణీశుఁడ నంచు వృథాభిమానియై
మతిసెడి లోభమోహమదమత్సరముల్ దనుఁద్రిప్ప నిట్లసం
గతమునఁ బోయె నివివెనుకం జని రేమి దలంచిరో మహీ
పతులును వీరు గొంద ఱతిభారపుమానుసు లేమి సేయుదుర్

టీ. ఇతఁడు ఇది ఏల క్రొవ్వి = మదించి ధరణీశుఁడ నంచున్ = రాజనని వృథాభిమానియై = వ్యర్థమగు నహంకారము గలవాఁడై మతిసెడి = తెలివిమాలి లోభ = ఆశ మోహ = తానదగఁడను భ్రమ మద = దేహాముమఱచుట మత్సరము = ద్వేషము తనున్ త్రిప్పన్ = ఆడింపఁగా ఇట్లు అసంగతముగన్ = ప్రతికూలముగ పోయెన్ = లేచి పోయెను మహీపతులనన్ = రాజులనుపేరున అతిభారపుమానుసులు = మిక్కిలి బిరుసెక్కిన వారు కొందఱు ఏమితలంచిరో వీనివెనుకన చనిరి ఏమిసేయుదుర్ = నాకేమియుం దోఁపకయున్నది

తా. ఈదుర్యోధనుండేలనో తానొకఁ భూపాలుండ నని వ్యర్థమగు నహంకారముం బూని బుద్ధిహీనుఁడై లోభమోహములును మదమాత్సర్యములుం దన్నాడింపఁగా విరుద్ధముగ సభనుండి లేచి పోయెను రాజులనుపేరునం బ్రసిద్ధిపడుచున్నతలబిరుసుమనుష్యులు మఱి కొందఱు వానివెనుకనె యేతలంపుననో లేచిపోయిరి ఇట్టి సందర్భమున నేమియుం దోఁపక యున్నది

తే. అని జనార్దనుఁ గనుఁగొని యకట కాల
పక్వ మయ్యె నీనరపతి ప్రతతి కెల్ల
ననుడుఁ దగువారిదెసఁ గల యంగఁ జూచి
తగవుమెయి నిట్టులనియె నన్నగధరుండు.

టీ. అని జనార్దనున్ కనుఁగొని = చూచి అకట = అయ్యో ఈనరపతిప్రచయమునకున్ = ఈరాజసమూహమునకు కాలపక్వమయ్యెన్ = నశించుకాలము తటస్థమైనది అనుడున్ = అని భీష్ముండువలుక నగధరుండు = గోవర్ధనపర్వతమెత్తినశ్రీకృష్ణుఁడు వారిదెసన్ = అచటనున్నవారితట్టు కలయంగన్ = చక్కఁగా చూచి తగవుమెయిన్ = న్యాయముగా ఇట్టులనియెన్.

తా. భీష్ముండు శ్రీకృష్ణునిం జూచి యయ్యో యీరాజులకందఱకు నాశమగుకాలము తటస్థమైనది యనంగా గోవర్ధనగిరినెత్తినశ్రీకృష్ణమూర్తి యందఱంగని న్యాయముగా నిట్టు లనియెను.

శా. ఈదుర్యోధనుఁ డింతగర్వి యగునే యీయున్నవారెల్ల నా
చే దైన్యంబునఁ బొందు టొప్పదని చర్చింపం డీభంగికిం
లేదే యొండు తెఱంగు సత్కులముఁ బాలింపంగ వర్జింపఁ రా
దే దుష్టాత్మకు నీచు నొక్కరునిఁ బోదే నీతి యీజాతికిన్

టీ. ఈదుర్యోధనుఁడు ఇంత గర్వి = పొగరెక్కినవాఁడు అగునే = అయినాఁడు కదా! ఈయున్నవారెల్లన్ = ఈరాజులందఱును నాచేన్ దైన్యంబున్ = పేదతనమును పొందుట ఒప్పదని = తగదని చర్చింపఁడు = యోచింపకయున్నాఁడు కదా ఈభంగికిన్ = ఈరీతికి ఒండుతెఱంగు = మఱియొకపద్ధతి లేదె = లేదా! సత్కులమున్ పాలింపంగన్ = రక్షించుటకు దుష్టాత్మకున్ = అయోగ్యుని నీచున్ = అల్పుని ఒక్కరునిన్ = ఒకనిని వర్జింపంగరాదె = కులమునుండి తొలఁగింపఁగూడదా! ఈజాతికిన్ – ఈకుటుంబమున నీతి = న్యాయము పోదె = చెడిపోదా!

తా. ఈదుర్యోధనుఁ డెంతపొగరుఁ బోతయ్యెను? ఈ ప్రోగైయున్నరాజులందఱు నాచేత నశింతురని యోచింపకయున్నాఁడు వీఁడు పోవువారికిం బ్రతికూలమగు మార్గమింకొకటి లేదా? ఉత్తమమగు నీవంశమును రక్షించుటకు దుర్జనుండు నల్పుఁడు నగునొక్కరుని గుటుంబమునుండి తొలఁగింపఁగూడదా! అట్లుచేయనియెడలఁ గులంబున న్యాయముచెడదా!

ఉ. కంసుఁడు నిట్ల తండ్రిమది గందెడుచంద మొనర్చి ధర్మవి
ధ్వంసము సేసినం గులము వారలు నా కెఱిఁగింప నేను దు
ర్వ్యంసము గోయువై దుర్యనిక్రమంబున నాతనిఁ దుంచి యస్వరో
త్రంసముఁ జేయనే జనకుఁ దద్విధ మొప్పదె మీరుఁ జేసినన్

టీ. కంసుఁడున్ కంసుఁడుగూడ ఇట్ల = ఇట్లే తండ్రిమది = తండ్రియొక్కమనస్సుం గందెడు భంగిన్ = నొచ్చునట్లు ఒనర్చి = చేసి ధర్మవిధ్వంసము = న్యాయమును చెఱచుట చేసినన్, కులమువారలు = వానిబంధువులు నాకున్ ఎఱిఁగించినన్ = తెలుపఁగా, నేను,

దుర్మాంసముఁ జెడినమాంసమును కోయువైద్యునిక్రియన్ = కోసెడువైద్యునివలె అతనిన్ తుంచి=చంపి జనకున్ = వానితండ్రిని అన్వయోత్తంసమున్=ఇంటికిఁ బెద్దఁగా చేయనె = చెయలేదా! తద్విధము = ఆరీతిని మీరు చెసినన్ = చెసితిరేని ఒప్పదా = సరిపడదా!

తా॥ కంసుఁడు నిర్విధంబునం దండ్రిమనస్సు నొవ్వింపఁగా వాఁడుచెసిన యన్యాయము నకు వాని బంధువులు నాకుంజెప్పఁగా శరీరమునం బుట్టినదుర్మాంసమును ఖండించువైద్యునివలె వానిందుంచి కులంబు చక్కఁజేసి వానితండ్రికిం బట్టముం గట్టితిని అట్లు మీరుచేయం గూడదా!

ఆ॥ అంతతోడ నెల్ల • యాపదలును దీఱు
వంశమధికగౌర•వంబు నొందుఁ
గూడి మనుట గలుగుఁ • గురుపాండవులకు ని
త్తెఱఁగు సూడ మీకు • నుఱవ కాదె

టీ॥ అంతతోడన్ ఎల్లయాపదలున్ = అన్నిచేటులును తెఱున్ = తప్పును వంశము అధికగౌరవమున్ ఒందున్ కురుపాండవులకున్ కూడిమనుట = కలిసిబ్రదుకుట కలుగున్ ఇత్తెఱఁగు = ఈపద్ధతి చూడన్ = విచారింపఁగా మీకున్ ఉఱవ = గొప్పదె కాదె = కాదా!

తా॥ దుర్జనుని కులంబునుండి నివర్తిచేసిన నాపదలన్నియు నివర్తించును కులమునకును మంచిపేరు గలుగును కౌరవపాండవులు గలిసియు జీవింతురు ఈపద్ధతి మీమనంబులకు మంచి దిగాఁ గనంబడదా!

వ॥ అనిన విని ధృతరాష్ట్రుం డదరిపడి విదురున కిట్లనియె

ఆ॥ బుద్ధిమంతురాలు • పొందుగఁ బలుకంగ, నేర్చు వచ్చి కొడుకుఁ • దేర్చి పోవుఁ
గాన వేగ నీవు • గాంధారిఁ దోడితె, మ్మనుడు నరిగి యతఁడు • నట్ల చేసె

టీ॥ బుద్ధిమంతురాలు = తెలివిఁగలది పొందుగన్ = తగినట్టు పలుకంగన్ = మాటలాడుటకు నేర్చున్ = తెలసినది వచ్చి కొడుకున్ తేర్చి = తెలివికిం దెచ్చి పోవున్ కానన్ నీవు గాంధరిన్ వేఁగన్ తోడి తెమ్ము అనుఁడున్ = అనిచెప్పఁగా అతఁడు అరిగి అట్ల చేసెన్

తా॥ తెలివిఁగలయది కావునం దగునట్లు మాటలాడి దారికిం దెచ్చుటకుం జాలినయది కాఁబట్టి కొడుకును మార్గమునకుం దెచ్చిపోవును గాంధారిం బిలిచికొని రమ్మనఁగా విదురుఁడు పిల్చుకొనివచ్చెను

వ॥ అద్దేవియు

క॥ చనుదెంచి యుచితపీఠం, బున నున్నం గురువిభుండు • పొలఁతుకతో ని
ట్లను నీతనూభవుఁడు దు, ర్వినయంబునఁ జనియె నిట్టి • వెంగలి గలఁడే

టీ॥ చనుదెంచి ఉచితపీఠంబునన్ ఉన్నన్ కురువిభుండు=ధృతరాష్ట్రుఁడు పొలఁతుకతోన్ = భార్యతోడ, ఇట్లనున్ నీతనూభవుఁడు = నీకొడుకు దుర్వినయమునన్ = అడఁకువమాని. చనియెన్ = పోయెను ఇట్టి వెంగలి = వెఱ్ఱివాఁడు కలఁడె = ఉన్నాఁడా!

తా ఆమెవచ్చి తగుచోటం గూర్చుండఁగా ధృతరాష్ట్రుం డామెతో నీకొడుకు పెద్దలు గల సభలోనుండి యడఁకువలేక లేచిపోయెను ఇట్టి వెఱ్ఱివాఁడు భూమిపైఁ గలఁడా?

క నీ వైనఁ జెప్పి శాంతుం, గావింపఁగ నోపుదేని ♦ కౌరవకుల మీ
గోవిందు శాసనము సం, భావింపంగాంచి చెడక ♦ బ్రదుకుం జుమ్మీ

టీ నీవైనన్ చెప్పి శాంతున్ = నెమ్మదిగలవానిని కావింపఁగన్ = చేయుటకు ఓపుదేని = చాలినయెడ కౌరవకులము ఈగోవిందుశాసనమున్ = ఈకృష్ణుని యాజ్ఞను సంభావింపంగాంచి = గౌరవింపఁగలిగి చెడక బ్రదుకుంజుమ్మీ = జీవించియుండును గదా!

తా నీవైనం జెప్పి నీకొడుకును దారికిం దెచ్చుటకుం జాలితివేని శ్రీకృష్ణునియాజ్ఞను నడపినదై కౌరవవంశము నశింపక భూమిపైనిలిచి యుండును గదా!

తే అనడు నిపుత్రుఁ డవినీతుఁ ♦ డగుట యెఱిఁగి
యెఱిఁగి వానివశంబున ♦ నేల పోయె
దివు పాండవులకు నేమి ♦ యిచ్చితేని
యడ్డపడ నెవ్వరికి వచ్చు ♦ నధిప చెపుము

టీ అనుఁడున్ – అని ధృతరాష్ట్రుండు చెప్పఁగా నిపుత్రుఁడు అవినీతుఁడు = అడఁకువలేనివాఁడు అగుట ఎఱిఁగి యెఱిఁగి = తెలిసియుండియు నీవు వానివశంబునన్ = వానికి లోఁబడి ఏలపోయెదు = ఎందుకుఁబోవుచున్నావు అధిప = రాజా! పాండవులకున్ ఏమి యిచ్చితేని = ఏనాత్తునిచ్చినను అడ్డపడన్ = కాదనుటకు ఎవ్వరికివచ్చున్ = ఎవరికిసాధ్యము చెపుము = చెప్పుము

తా అని ధృతరాష్ట్రుం డనఁగా నీకొడుకయోగ్యుఁడని నీవుం జేటగఁ దెలిసియుండియు వానికి లోనై వానిచిత్తానుసారముగ నెలంపోయెదవు పాండవులకు నీవేమి యిచ్చినను నిన్నుంగాదననధికార మెవ్వరికిం గలదో చెప్పుమా!

క అని గాంధారి పతియుఁ దా నును విదురుం బనిచె నందన♦ నుం బిలువ నతం
డును మొగము జేవుఱంపఁగఁ, జనుదెంచెను సభకు విదుర♦ సంప్రార్థితుఁడై

టీ అని గాంధారి పతియున్ తానున్ నందనున్ = కొడుకును బిలువన్ విదురున్ పనిచెన్ పంపెను అతండున్ విదురుఁడు ప్రార్థింపఁగా మొగము జేవుఱింపఁగన్ = ఎఱ్ఱనైనముఖముతోడ సభకున్ చనుదెంచెన్ = వచ్చెను

తా గాంధారి భర్తయుం దానును దమ కొడుకును బిలుచుటకు విదురునంపిరి విదురుం డేగి ప్రార్థింపఁగా దుర్యోధనుం డెఱ్ఱనిమోముం జేసుకొని సభలోనికి వచ్చెను

వ మున్నుదనతోడం జనిన వారలందఱు నచ్చోటన నిలువ నిట్లువచ్చి సుయో ధనుండు నిజాసనాసీనుండై యున్నఁజూచి తల్లి చిత్తంబున గర్హించుచు నత నికి ధర్మంబును నీతియును జుట్టఱికంబును బ్రదుకుఁదెరవును నిజశక్తియు సహోదరులుబుకొలందియుఁ గులజనవిత్తప్రకారంబును బాండుపుత్త్రుల బల పరాక్రమంబులుఁ దెలియునట్లుగాఁ దెఱంగువడం బుజ్జగించియుం గినిసియు ననేకవిధంబులనాడిన నమ్మాటలదెస ననాదరంబుసేసి యుద్ధతిం గ్రమ్మఱం

జని యతండు కర్ణాదులం గలసి వారును దానును దుర్మంత్రంబునకుం జొచ్చి

టీ మున్ను = ముందు తనతోడన్ = తనవెంట వచ్చిన = సభకు వచ్చి లేచిపోయిన వార లందఱున్. అచ్చోటన = అక్కడనె నిలువక = నిలచి యుండక పురోహితునితో మున్ను ఇట్లు వచ్చి నిజాసన = తనయొక్క ఆసనమున ఆసీనుడై = కూర్చున్నవాడై ఉన్నన్ చూచి తల్లి చిత్తం బునన్ గర్హించుచున్ = విసికికొనుచు అతనికిన్ ధర్మంబును నీతియున్ చుట్టఱికంబును బ్రదుకుతెరవును నిజశక్తియు = తనబలమును సహాయంబులొలంది కుం = తనకుంగల సహాయముయొక్క శక్తియు కుజజన = కులమువారియొక్క చిత్తప్రకారంబును = ఇష్టమువండు రీతియు పాండుపుత్రుల బలపరాక్రమంబును తెలియునట్లుగాన్ తెలుపుచుడన్ = క్రమముగా చెప్పి బుజ్జగించియు = మంచిగా జెప్పియు కినిసియున్ = కోపగించియు అనేక విధంబులన్ ఆడినమాటలయెడన్ = చెప్పినమాటలయెడ అనాదరంబుచేసి = అలక్ష్యముచేసి ఉద్ధతిన్ = గర్వముతో క్రమ్మరన్ = మగల చని అతండు కర్ణాదులన్ కలసి వారును తాను దుర్మంత్రమునకున్ = చెడ్డయాలోచనకు చొచ్చి = ప్రవేశించి

తా సభనుండి తానులేచినప్పుడు తనతోడవచ్చిన వారినందఱు నచ్చట నేయుంచి దుర్యోధనుండు తానమాత్రమె సభకువచ్చి తనపీఠమునం గూర్చుండి యుండఁగాఁ దల్లి చూచి మనస్సునవిసికికొనుచు వానికి ధర్మమును న్యాయమును బంధుత్వమును భూమిపైజీవించు నుపాయమును వానిశక్తియు సహాయముచ్చువారిశక్తియు బంధువుల యుద్దేశ్యమును పాండవుల బలమును దర్పమును వానికిం దెలియునట్లు క్రమంబుగఁ జెప్పి మంచిమాటలతోడను గోపముతోడను బెక్కువిధములం జెప్పఁగా నామాటల నలక్ష్యముచేసి లేచి మిక్కిలిపొగరుతో మరలం జని కర్ణుఁడుమొదలగు వారితోడఁ గలిసి వారును దానును దురాలోచనలు చేయుంబూని

దుర్యోధనాదులు శ్రీకృష్ణునిం బట్టికొని చెఱంబెట్టఁ దలంచుట

క హరితలఁపొప్పదు భీష్ముని, గురునిం గూర్చికొని మనలఁ ♦ గ్రొవ్వఱఁ బట్టం
గర ముత్సహించుచున్నాఁ, డరయ నతనివచనరచన ♦ నంతయుఁ దెలిసెన్

టీ హరితలఁపు = కృష్ణునితలంపు ఒప్పదు = సరిలేదు భీష్మునిన్ గురునిన్ కూర్చికొని మనలన్ క్రొవ్వఱన్ = పొగరుచెడునట్లు పట్టన్ = బంధించుటకు కరము = మిక్కిలి ఉత్సహించుచున్నాఁడు = యత్నముచేయుచున్నాఁడు అరయన్ = విచారింపఁగా అతని వచనరచనన్ = మాటలరీతిచే అంతయున్ తెలిసెన్ = తెలియవచ్చెను

తా శ్రీకృష్ణుండు మనతోడ విరోధించియున్నాఁడు భీష్మద్రోణుల సహాయముంజేసికొని మగల నిర్బంధింపఁ దలంచియున్నాఁడు విచారింపఁగా నాతని మాటలవలన నీవిధము తెలియవచ్చినది

క మును దాఁ గంసునిఁ బరిమార్చినచందమును వారి కెల్లఁ ♦ జెప్పెడుఁ దనకున్
మును మనము గడఁగి వెసఁ బట్టినఁ గార్యం బగుఁ జలంబు ♦ డింపకుఁడింకన్

టీ. మును తాన్ కంసునిన్ పరిమార్చిన చందము = చంపిన విధము వారికెల్లన్ = సభలోనివారికి చెప్పెడున్ = చెప్పుచున్నాఁడు తనకున్ మును = ఆయనకంటెముందు మనము కడంగి = పూని వ్రేల్ = ఘుర్తిమునన్ పట్టినన్ = బంధించితిమా! కార్యంబగున్ = అను కూలించును ఇంకన్ చలంబున్ = ద్వేషమును డింపకుఁడు = తగ్గింపవలదు

తా. పూర్వము తాను గంసునిఁ జంపినవిషయమును సభలోనివారికిం జెప్పుచున్న వాఁడు కావున నట్టి పనికిఁ బూనుటకు ముందె మన మాయనను బంధించితిమా కార్యమును కూలించును గావున మీరు ద్వేషమును మానవలదు

తే. పట్టి యీతనిఁ జెఱఁబెట్టి ♦ పాండవులకు
దిగులుపుట్టింత మంతటఁ ♦ దెగక యెత్తి
వచ్చిరేనియు నిర్జింప ♦ వచ్చుఁ గోఱ
లెల్లఁ బుచ్చిన నురగంబు ♦ లేమి సేయు

టీ. పట్టి ఈతనిన్ చెఱన్ పెట్టి పాండవులకున్ దిగులు పుట్టింతము అంతటన్ = అంతమాత్రన తెగక = నిలిచిపోక ఎత్తివచ్చినన్ = యుద్ధమునకు వత్తురేని నిర్జింపవచ్చును = గెలువవచ్చును కోరలెల్లఁబుచ్చిన్ = విషప్రపంచ్ఛులనివేసినపై ఉరగంబులు = పాములు ఏమిసేయున్ = ఏమిచేయుంగలవు

తా. ఈకృష్ణునిం బట్టి చెఱసాలలోఁ బెట్టి పాండవులకు భయముం బుట్టింతము అప్పటికిని నిలిచిపోక యుద్ధమునకు వచ్చిరేని జయింతము విషపుకోరలం బెఱికివైచినపై సర్పములేమి చేయంగలవు

వ. అని విచారించి యిట్లు దుష్కార్యాలోచనంబుసేసి దుర్యోధనదుశ్శాసన శకుని
కర్ణు లగు దుష్టచతుష్టయంబు మొదలుగాఁ గలయవినీతులు దైతేయమర్దను
మర్దింప నిశ్చయించి రయ్యవసరంబున

టీ. అని విచారించి = యోచించి ఇట్లు దుష్కార్యాలోచనంబు = చెడ్డపనిం జేయు యోచన చేసి దుర్యోధన దుశ్శాసన శకుని కర్ణులగు దుష్టచతుష్టయంబు = నలుగురు దుష్టులు మొదలుగాఁ గలుగు అవినీతులు = పోకిరులు దైతేయమర్దనన్ = రాక్షసులవధించు వానిని మర్దింపంగన్ = కొట్టుటకు నిశ్చయించిరి = దృఢపఱచుకొనిరి ఆయ్యవసరంబునన్ = ఆసమయమున

తా. అని యోచించి దుర్యోధన దుశ్శాసన శకుని కర్ణులను దుష్టులునలువురును రాక్షససంహారమునకై యవతరించియున్న శ్రీకృష్ణునిం గొట్టవలయునని నిశ్చయించుకొనిరి. అట్టిసమయమున

చ. అడఁకువ లేక యున్కి యురి♦యాడుట నొండొరుఁ గూడ కుండుటన్
బుడిబుడి మాటలాడుటను ♦ బోవుచు వచ్చుచుఁ గ్రందుగ్రమ్మఱం
బడుటను డెల్లమైన మును ♦ పన్నుగఁ దాఁ బరికించి యున్కి న
ప్పుడు హరిఁ బట్టుసంకులము♦పుట్టుట సాత్యకి నిశ్చయించుచున్

టీ॥ అడఁగువ = తగ్గియుండుట లేకయుండ్కి = లేకపోవుట ఊరియాడుట = ఇటు నటు పోవుచుండుట ఒండొరుగూడకుండుటన్ = ఒకరొకరిని గలియకపోవుట బుడిబుడి మాటలు = గుసగుసమాటలు ఆడుటయున్ పోవుచున్ వచ్చుచున్ క్రందు = సందడి క్రమ్మరన్ = మరల పొడుటయున్ = కలుగుటయు తెల్లమైనన్ = స్పష్టముకాఁగా మును = ముందు పన్నుగన్ = చక్కఁగా తాన్ పరికించి = చూచి ఉన్కిన్ = ఉండుటచేత అప్పుడు హరిన్ పట్ట = కట్టివేయునట్టి సంకులము = సందడి పుట్టుట సాత్యకి నిశ్చయించుచున్

తా॥ మట్టుమీఱకయుండుట యోచనలేక యల్లాడుట యొక్కొక్కరుగ పోవుట వచ్చుట గుసగుసమాటలాడుట వచ్చుచుం బోవుచుండు సందడి కలుగుటయుం దెలియరాఁగా ముందు చక్కఁగాఁ దెలిసికొని యిదియంతయు శ్రీకృష్ణునింబట్టి బంధించుసందర్భమని సాత్యకి నిశ్చయించినవాఁడై

తే॥ బయటు గొనిపోయి కృతవర్మఁ ♦ బన్నఁబనిచె
నీవు బలమును వాకిట ♦ నిలువు మేను
లోపలికి నెల్లఁ జాలుదుఁ ♦ బాపబుద్ధు
లన్నదెసఁ దప్పి రని నిర్భ♦యముగఁ జెప్పి

టీ॥ బయటుకొనిపోయి = శీఘ్రమునం జని కృతవర్మన్ = తమబంధువైయుండియు సేనతోడఁ గౌరవులకు సహాయము సేయవచ్చియున్న కృతవర్మను పన్నన్ = సేనలనమర్చుటకు పనిచెన్ = ఆజ్ఞాపించెను నీవు బలమును = సేనయును వాకిటన్ నిలువుము ఏను లోపలికిన్ ఎల్లన్ చాలెదన్ = సమర్థించెదను పాపబుద్ధులు = పాపాత్ములగు కౌరవులు అన్నదెసన్ = అన్నయగు కృష్ణునివిషయమున తప్పిరి = అక్రమమునకుం దిగిరి అని నిశ్చయముగన్ చెప్పి॥

తా॥ శీఘ్రముగం జని తమవాఁడగు కృతవర్మయను యాదవునిం గని యన్నయగు శ్రీకృష్ణున కపచారముం జేయ నీపాపాత్ములు యోచించిరి మన సైన్యమును సిద్ధపఱచి నీవు వాకిటనుండుము నేను లోపలివారి నెల్ల సమర్థింపఁ జాలుదు నని దృఢముగాఁ జెప్పి

వ॥ ఇట్లు పరమాప్తుం డగు హార్దిక్యు నట వుచ్చి సాత్యకి సత్వరంబుగాఁ జనుదెంచి జనార్దనునకు నత్తెఱంగెల్ల నెఱింగించి తదనుమతిం గౌరవేశ్వర బాహ్లీక భీష్మ విదురులతో ని ట్లనియె

టీ॥ ఇట్లు పరమాప్తుండు అగు హార్దిక్యున్ = కృతవర్మను అటన్ పుచ్చి = పంపి సాత్యకి సత్వరంబుగాన్ = త్వరతో చనుదెంచి జనార్దనునకున్ ఆత్తెఱంగెల్లన్ ఎఱింగించి తదనుమతిన్ = ఆయన యిష్టముతో కౌరవేశ్వర = ధృతరాష్ట్రుఁడు బాహ్లీక భీష్మ విదురులతోన్ ఇట్లనియెన్

తా॥ కృతవర్మను దమసేనల సిద్ధపఱుపుమని చెప్పిపంపి తాను వేగమున సభకుం బోయి శ్రీకృష్ణునితో నీవృత్తాంతం బెఱింగించి యాయన సమ్మతిం గొని ధృతరాష్ట్రబాహ్లీక భీష్మవిదురులతో నిట్లు చెప్పెను॥

(1) [illegible]

మ. అదె కౌరవ్యు లశక్తదుర్జనత సేయం బూని పైఁ బాఱఁ జూ
చెద రిమ్మేగమ చేతఁ దీఱునె జయశ్రీకాంతు దైత్యాంతకుం
బొదువం దారు దలంచు టెల్ల ననలంబుం జీర బంధింపఁగా
మది నూహించిన యట్లు కాక తమ దుర్మంత్రంబులం బోవునే

టీ. అదె = అదిగో కౌరవ్యులు = కౌరవులు అశక్తదుర్జనతన్ = కార్యము చేతంగామిచే నక్రమమునకుం దిగి పూని పైఁబాఱన్ = పైనపడుటకు చూచెదరు = యోచించుచున్నారు ఇమ్మెగన్ = ఈ విధముగ తమచేతన్ తీఱునె = చక్కంబడునా! జయశ్రీకాంతున్ = జయలక్ష్మికిం భర్తయగు వానిని దైత్యాంతకున్ = రాక్షసనాశమునకై యవతరించిన వానిని పొదువన్ = పట్టుటకు తారు = తమరు తలంచుట ఎల్లన్ అనలంబున్ = అగ్నిని చీరన్ = వస్త్రముచే బంధింపఁగాన్ = కట్టిపెట్టుటకు మదిన్ = మనస్సున ఊహించిన యట్లుకాక = ఆలోచించినట్లే యగుం గాని దుర్మంత్రంబులన్ = చెడ్డ యోచనలచే పోవునే = చక్కంబడునా!

తా. అదిగో మూఢులగు కౌరవులు కార్యము న్యాయముగా నగుఁ జేతఁగానివారై యక్రమము సేయందలంచి కయ్యంబడ యోచించుచున్నారు. ఇట్లు చేసి సమర్థింపఁగలరా? జయలక్ష్మికిం భర్తయైనవాఁడును, రాక్షస నాశనమునకై యవతార మెత్తినవాఁడు నగు శ్రీకృష్ణునిం బట్టి బంధింపఁదలఁచిరి. ఈయనఁ బట్టఁదలఁచుట వస్త్రముచే నగ్నిం గట్టఁదలంచిన మాత్రమే యగును. తాము దురాలోచన [illegible] ?

వి. శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం, ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే॥ సాధువులను రక్షించుటకును పాపాత్ములను శిక్షించుటకును ధర్మము లోకమున నిలుపుటకును నేను యుగయుగమునను బుట్టుచున్నానను భగవద్వాక్యము [illegible] పాపాత్ములగు కౌరవులు శ్రీకృష్ణమూర్తి కాగ్రహముం గలిగించి నాశము కాఁబోవుచున్నారు.

వ. అని విదురుం డదరిపడి వైచిత్రవీర్యున కిట్లనియె

ఉ. భూవర నీతనూభవులు పుణ్యు నగణ్యపరాక్రము న్హరిం
గేవలమర్త్యుఁ గాఁ దలఁచి కిట్టినఁ బట్టినఁ దారు మంట పై
వావిరిఁ గ్రమ్ము నాశలభవర్గము చాడ్పున మ్రందిపోరె కా
లావధి యయ్యెఁ గావలయు నక్కట వారిక వారివారికన్

టీ. భూవర = రాజా! నీతనూభవులు = నీకొడుకులు పుణ్యున్ = పుణ్యస్వరూపుని అగణ్య = లెక్కింపరాని పరాక్రమున్ = శక్తిగల వానిని హరిన్ కేవలమర్త్యుఁగాన్ = ఉత్తమమనుష్యుఁడని కిట్టినన్ = సమీపించినను పట్టినన్ = తాకినను తారు = తాము మంటపైన్ వావిరిన్ = ~~సామాన్యముగా~~ క్రమ్ము = చుట్టుకొను శలభవర్గము చాడ్పునన్ = మిడుతలదండువలె మ్రందిపోరె = నశింపరా వారికిన్ కాలావధియయ్యెన్ = కాలముతీఱినది కావలయున్ అక్కట = అయ్యయ్యో

తా. ఓరాజా! నీకొడుకులు పరిశుద్ధుఁడగు వానిని లెక్కింపఁదరముగానియంత తేజముం గలవానిని శ్రీకృష్ణుని లోకముపాటి మనుజుండని యెంచి సమీపించినను జేతులతోనంటి

నను మిడుతలు మంటలోఁ బడిమాడినట్లు పోదురా! పాండవులకు ... కా
చుకాలము సంభవించినదేమో కదా!

వ అనుటయు గోవిందుం డందఱు విన నంబికానందనున కిట్లనియె

ఉ రోషము నాపయిం గలిగి క్రూరతఁ గౌరవు లింతసేత సం
తోషము నీవు ప్రాభవముతోఁ దగ నాకు ననుజ్ఞ యిమ్ము ని
ర్దోషత నేను నోపుగతి దోర్బలదుర్జయులైనవారి వి
ద్వేషము జక్కఁబెట్టి జగతీవర యింతకుఁ బోయి వచ్చెదన్

టీ రోషము నాపయిన్ కలిగి కౌరవుల్ క్రూరతన్ = ద్రోహబుద్ధితో ఇంతచేత = ఇంతిచేయుట సంతోషము నీవు ప్రాభవముతోన్ = అధికారముతో నాకున్ అనుజ్ఞన్ = అంగీకారమును ఇమ్ము దోర్బల = భుజబలము దుర్జయులైనవారికి = జయింపరానివారి యొక్క విద్వేషమున్ = విరోధమును నిర్దోషతన్ = దోషము నశించునట్లు నేను ఓపు గతిన్ = చాలినంతవఱకు చక్కఁబెట్టి జగతీవర = రాజా! పోయివచ్చెదన్

తా రాజా! నీకొడుకులు నాపయి క్రోధము బూని నాకు ద్రోహము సేయం దలంచి యింతసేయుట మంచికాదు గనుక నీయధికారము పట్టి యుత్తర విమ్ము మిక్కిలి బలవంతులమని గర్వించియున్నవారి విరోధము నాచేతనైనట్లు తొలఁగించి పోయివచ్చెదను

భగవద్గీత 'శ్లో యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత, అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్' ధర్మమునకు భంగము గలుగునట్టుగా నధర్మ మెప్పుడు వృద్ధియగుచుండునో యప్పుడెల్ల నే నవతరించి సరిచేయుదునని శ్రీకృష్ణవాక్యము

విభీషణుని గ్రహించు సందర్భమున రాక్షసుని గ్రహించుటచే నాపదగలుగు నని సుగ్రీవాదులు చెప్పఁగా శ్రీరామమూర్తి 'శ్లో పిశాచాన్ దానవాన్ యక్షాన్ పృథివ్యాం చైవ రాక్షసాన్' అనఁగా ఓ సుగ్రీవా! నీవు పిశాచాదులను ... నేను గోటికొనచే వారిని నాశము సేయుదు నని చెప్పినట్లె మూఁడులోకములకుం బ్రభుత్వమును దనశక్తి దెలియుటకై నీవు త్తరు విచ్చినయెడల దుర్యోధనుం జంపుదునని ధృతరాష్ట్రునితో ననియెను

క అనుడున్ సంభ్రమమున నజ్జనపతి దుశ్శాసనాది సకలపరిజనం
బును నాదుష్టునిం దోడ్కొని తె మ్మని విదురుఁ బనుచుటయుం జని యతఁడున్

టీ అనవుడున్ = అనఁగా సంభ్రమమునన్ = వడంకుచు అజ్జనపతి = ఆరాజు దుశ్శాసనాది = దుశ్శాసనుఁడు మొదలగు సకల పరిజనంబున్ = ఉద్యోగుల నందఱను ఆదుర్జనున్ = ఆదుష్టుని తోడ్కొని రమ్ము అని విదురున్ పంచినన్ = పంపఁగా చని అతఁడున్

తా అని శ్రీకృష్ణుండు వలుకఁగా ధృతరాష్ట్రుండు వడంకుచు విదురుం జూచి దుష్టాత్ముండగు నాకొడుకును వానిసేవకజనుల నందఱను బిలుచుకొని రమ్మని చెప్పఁగా నాతండు

వ సపరివారంబుగా దుర్యోధనుం దోడ్తెచ్చినం జూచి యతనికి ధృతరాష్ట్రుం డిట్లనియె

చ అలవి యెఱుంగ కిట్లు దనుజారికిఁ గీ డొనరింప నీవు నీ
తులువలు నుత్సహించితిరి దుర్మతులార సమీరు మీకుఁ జే ౩౬

నలవడఁబట్టవచ్చునె మహీధ్రముఁ గదల్పఁగఁ బోలునే దవా
నలు జమరంగ శక్యమె వినాశముఁ బొందెద రేమి సేయుదున్

టీ అలవియెఱుంగక = సాధ్యాసాధ్యములు తెలియక ఇట్లు దనుజారికిన్ = రాక్షస శత్రువనకు కీడు ఒనరింపన్ = చెఱుపుటకు నీవును ఈతులువలు = ఈదుష్టులు ఉత్సహించితిరి = పూనితిరి దుర్మతులార = బుద్ధిహీనులార సమీరున్ = వాయువును చేన్ = చేతిచే అలవడఁబట్టన్ = వాటముగాఁ బట్టుకొనుటకు నీకున్ వచ్చునె = సాధ్యమా మహీధ్రమున్ = పెద్దకొండను కదల్పన్ = కదలించుట పోలునె = సాధ్యమా దవానలున్ = అడవిమంటను జమరంగన్ = చెఱఁగులతోఁ గొట్టి శక్యమె = సాధ్యమా? వినాశమున్ = చెటును పొందెదరు ఏమిచేయుదున్

తా నీశక్తియు నెదుటివారిశక్తియు నెఱుంగనేరక రాక్షససమూహమును ధ్వంసముసేయ నవతరించియున్న శ్రీకృష్ణునకు నీవును నీతోడికుర్జనులును ద్రోహముంజేయ దలంచితిరి గాలిని చేతులచేఁ బట్టవచ్చునా? గొప్పకొండను జెల్లగింపవచ్చునా? అడవియందు బూరుగూలకుం బరుగెత్తుచున్న మంటలు హస్తములచే నార్పవచ్చునా? ఇంతకు సాహసించినమీరు నాశనమగుదురుగాని నేనేమి చేయంగలవాఁడను

ఆ అనిన విదురుఁ డిట్టులను సుయోధనుతోడ, బాలకేళిఁ దొడఁగి లీలఁ గృష్ణుఁ డెచట నెచట నెవ్వ రెవ్వరి నేమను, చేసె వినవె యేలచెడియె దిట్లు

టీ అనినన్ విదురుఁడు సుయోధనుతోడన్ ఇట్టులనియెన్ కృష్ణుఁడు బాలకేళిన్ = పిల్లతనమున నాటలన్ తొడఁగి-ప్రారంభించి ఎచటన్ ఎచటన్ ఎవ్వరిన్ ఎవ్వరిన్ ఏమి [illegible] చెసెన్ వినవే = వినలేదా? [illegible] [illegible] [illegible] చెడెదవు

తా అని ధృతరాష్ట్రుని పుత్రుఁగా విదురుఁడు దుర్యోధనుం జూచి శ్రీకృష్ణమూర్తి బాలక్రీడల కారంభించినదిమొదలు నెచట నెవ్వరెవ్వరి నేమిసేసెనో వినియుండలేదా? ఇట్లు సాహసించి చెడంబోవకుము

వ అనియె నట్టియెడఁ గట్టెదురనున్న యక్కురుపతికుమారుం జక్కంజూచి యేనొక్కరుండన యని తలంచి దుర్మార్గంబునం బొదివిపట్ట నుత్సాహంబుసేసి తనుచు దరహాసంబు సేయువాసుదేవు ఫాలప్రదేశంబున బ్రహ్మయు వక్షంబున విరూపాక్షుండును వదనంబున వహ్నియుఁ బార్శ్వంబుల నింద్ర యమ వరుణ కుబేరులు నాదిత్యమరుద్విశ్వదేవాశ్వినులు నుద్భవించిరి హాలగాండీవమండిత బాహులగు బలదేవార్జునులు సవ్యదక్షిణభుజంబులను నిజాయుధహస్తులగు యుధిష్ఠిరభీమనకులసహదేవులు వీపునను వివిధప్రహరణపాణులగు యదువృష్ణిభోజాంధకవీరకుమారులను బ్రభవించిరి జనితనానాహస్తవిన్యస్తంబులయి శంఖచక్రగదాఖడ్గశక్తిశార్ఙ్గప్రముఖ నిఖిలసాధనంబులు వెలింగె నేత్రశ్రోత్రనాసావివరంబుల సధూమధూమకేతుజ్వాలాజాలంబులు నిగిడె రోమకూపకలాపంబులం దరణికిరణనిభప్రభలు వెడలె నిట్లు దుర్నిరీక్ష్యంబగు న

త్తేజోరూపంబుఁ గనుంగొనం గోలఁదిగాక సకలజనంబుల నయనంబులు మొగిడ్చి యద్భుతభయానకరసంబులఁ జొత్తిల్లు చిత్తంబు తోడం గదల కుండ నప్పుండరీకాక్షుండు నారదాదిమహామునులకును భీష్మవిదురద్రోణ సంజయులయందును గరుణాతరంగితంబగు కటాక్షవీక్షణంబు లొలయ వారలకు దివ్యదృష్టియొసఁగిన నాపుణ్యపురుషులు సాంద్రానందంబునం దేలుచుండి రయ్యవసరంబున

టీ అనియెన్ అట్టియెడన్ = ఆసమయమున కట్టెదురన్ = ఎట్టయెదుట నున్న అక్కురుపతికుమారున్ = దుర్యోధనుని చక్కన్ చూచి ఏన = నేను ఒకఁడనె అని తలంచి దుర్మదంబునన్ = పొగరుచే పొడవి = చుట్టుకొని పట్టన్ ఉత్సాహంబు సేసితి = పూనికొంటివి అనుచున్ దరహాసంబు = చిఱునగవు చేయువాసుదేవుని వదనప్రదేశంబునన్ = ముఖమున బ్రహ్మయున్ వక్షంబునన్ = బ్రహ్మను వినూపాక్షుండును = శివుండును వదనంబున్ = నోట వహ్నియున్ = అగ్నియు పార్శ్వంబులన్ = ప్రక్కలయందును ఇంద్ర యమ వరుణ కుబేరులున్ ఆదిత్య = పన్నెండుమందిసూర్యులు మరుత్ = దేవతలు విశ్వేదేవ = విశ్వేదేవతలు అశ్విను = అశ్వినిదేవతలును ఉద్భవించిరి = పుట్టిరి హాల = నాగేటిచేతను గాండీవ ధనస్సుచేతను మండిత = ప్రకాశించుచున్న కరములు = చేతులు గల బలదేవార్జునులు = బలరాముఁడును నర్జునుఁడును సవ్యదక్షిణభుజంబులను = ఎడమ కుడిభుజములయందును నిజాయుధహస్తులు = తమ తమసాధనములు చేతులంగల యుధిష్ఠిర భీమ నకుల సహదేవులు వీఁపునను వివిధప్రహరణ = నానావిధాయుధములను పాణులు = చేతులం గలవారగు యదు వృష్ణి భోజ అంధక వీరులు ఊరులను = తొడలయందును ప్రభవించిరి = పుట్టిరి జనిత = పుట్టిన నానావాస్త్ర = ఆయా యొక్క పెక్కు హస్తములలో విన్యస్తంబులయి = ఉనుపంబడినవియై శంఖ చక్ర గదా ఖడ్గ శక్తి శార్ఙ్గ = విల్లు ప్రముఖ = మొదలగు నిఖిలసాధనంబులు = సాధనంబులన్నియు వెలిఁగెన్ = ప్రకాశించెను నేత్ర = కన్ను శ్రోత్ర = చెవి నాసావివరంబులన్ = ముక్కురంధ్రములలో సధూమ = పొగతోఁ గూడిన ధూమకేతు = తోకచుక్కలయొక్క జ్వాలలు = మంటలు నిగిడెన్ = వెడలెను రోమకూప = వెండ్రుకలుపుట్టినరంధ్రముల కలాపంబులన్ = సమూహములయందు తెరిసిన ... నిభ = సూర్యునికాంతులతో సమమగు ప్రభలు = కాంతులు వెలసెన్ ఇట్టి దుర్నిరీక్ష్యంబగు = చూడసాధ్యపడని అత్తేజోరూపంబున్ = ఆమహాకాంతిఁగల రూపమును కనుఁగొనన్ = చూచుటకు కొలఁదిగాక = సాధ్యపడక సకలజనంబులు నయనంబులు = కన్నులు మొగిడ్చి = మూసికొని అద్భుత = ఆశ్చర్యము భయానక = భీతినిగలిగించు రసంబులు చొత్తిలు = కలుగుచున్న చిత్తంబులతోడన్ కదలకుండన్ = కదలకయుండఁగా అప్పుండరీకాక్షుండు నారదాది మహామునులకును = వారిమొదలను భీష్మవిదురద్రోణ సంజయులయందున్ కరుణా తరంగితంబగు = దయతోఁగూడిన కటాక్షవీక్షణంబులు = కడగంటిచూపులు ఒలయన్ = వ్యాపింపఁగా వారలకున్ దివ్యదృష్టి = దేవతలకుంగలట్టిచూపును ఒసఁగిన = ఇయ్యఁగా ఆపుణ్యపురుషులు సాంద్ర = మెండైన ఆనందంబునన్ = సంతోషమున తేలుచుండిరి అయ్యవసరంబునన్ = ఆసమయమున.

తా॥ అని విదురుండు చెప్పినపైఁ దనయెదుట నున్న దుర్యోధనుఁ జక్కఁగఁ జూచి శ్రీకృష్ణుండు నేనొక్కఁడ నేకదా! అనుతలపాగరుచేత నన్నుం బట్టుకొనంబ దెగించితివి యనుచుం జిన్ననవ్వునవ్విన శ్రీకృష్ణ ముఖంబున బ్రహ్మాదులు ... రుద్రుండును నోటనగ్నియు నిక్కాలయందు దేవేంద్ర యమవరుణ కుబేరులు ద్వాదశాదిత్యులును మరుత్తులు విశ్వేదేవతలును నశ్వినీదేవతలును బుట్టిరి హలాయుధమను నాగేలిం ధరించిన బలరాముం డెడమభుజమునను గాండీవమను విల్లుధరించిన యర్జునుండు కుడిభుజమునను దమతమ యాయుధములం ధరించిన ధర్మజభీమ నకుల సహదేవులు వీపునను నానావిధాయుధములంధరించిన యదువృష్ణిభోజాంధకు లనునాల్గు కుటుంబములలోని తనబంధువులగు శూరులును దనకొండలయందును సంభవించిరి తత్సనుయమున నంగలిగిన రౌనిమిది హస్తములయందును శంఖ చక్ర గదా ఖడ్గశక్తి కోదండాదులు వెలింగెను కన్నులు చెవులు ముక్కులు మొదలగు రంధ్రములవలనం బొగతోడఁగూడిన యగ్నిజ్వాలలు వెలువడియెను శరీరమునంగల రోమరంధ్రములనుండి సూర్యకిరణములవలె వేండ్రములగు మంటలు వెలువడియెను ఇవ్విధంబునఁ గన్నెత్తిచూడ సాధ్యపడని మహాతేజోవంతమగు శ్రీ హరిరూపమును గనంజాలక కన్నులు మూసికొని సర్వజనులును మిక్కిలి యత్యంతంబును భీతినిజెంది ప్రతిమలవలెఁ జలింపకయుండఁగా నారదాదులగు మహామునులును భీష్మవిదుర ద్రోణసంజయులంగని వివేకులగు నాపురుషులయెడ శ్రీకృష్ణుండు గరుణించి యనుం జూచుటకుం జాలినదివ్యదృష్టిం దయచేయుటచే నాపుణ్యాత్ములు పూర్ణమగు నానందమునం జొక్కుచుండఁగా నా సమయమున

తే॥ దేవదుందుభివ్రాతంబు ♦ దివిరెఁ గల్ప
వృక్షపుష్పధారామయ ♦ వృష్టి గురిసె
సిద్ధసాధ్యవిద్యాధర ♦ శ్రేణి భక్తి
నిచ్చు జయజయశబ్దంబు ♦ లెసఁగెఁ జదల

టీ॥ దేవ దుందుభ వ్రాతంబు — దేవతల భేరుల సమూహము తివిరెన్ — ధ్వనించెను కల్పవృక్ష = కల్పవృక్షములయందలి పుష్పధారామయవృష్టి = పువ్వులవానయొక్క జల్లు గురిసెన్ సిద్ధ సాధ్య విద్యాధర శ్రేణి = సమూహము భక్తిన్ ఇచ్చు జయజయ శబ్దంబు చదలన్ = ఆకాశమున ఎసఁగెన్ = వ్యాపించెను

తా॥ ఆకాశమున దేవతల భేరులు మ్రోఁగెను కల్పవృక్షములపుష్పములు జల్లుజల్లుగావర్షించెను సిద్ధసాధ్యవిద్యాధరులు మున్నగు దేవతల జయధ్వనులు గగనమంతయు నిండెను

వ॥ అప్పుడు ధృతరాష్ట్రుం డమ్మహాసంకులంబు విష్ణునిదివ్యవిజృంభణంబు గావలయు నని యూహించి

టీ॥ అప్పుడు ధృతరాష్ట్రుండు అమ్మహాసంకులంబు = ఆగొప్పధ్వని విష్ణుని విశ్వరూప = పూర్ణప్రపంచరూపముయొక్క విజృంభణంబు = వ్యాపకము కావలయున్ = కావలెనని ఊహించి

తా॥ ఆసభయందుఁ బుట్టినపెద్దసందడి శ్రీమహావిష్ణుండగు కృష్ణమూర్తి చూపినవిశ్వరూపసందర్శనమున నైయుండునని యోచించి ధృతరాష్ట్రుండు

క కరుణింపుము సంశ్రితభయ, హారణధురీణా సహింపు ♦ మజ్ఞానమునీ
శరణంబు వేడెద భవ, చ్చరణంబులు గనుఁగొనం బ్ర ♦ సాదింపఁగదే

టీ కరుణింపుము = అనుగ్రహింపుము సంశ్రిత = ఆశ్రయించినవారి భయహారణధురీణా = భయమునుబాపు నిపుణమునుగలవాఁడా అజ్ఞానమున్ = తెలివితక్కువను సహింపుము నీశరణమున్ = నిరక్షణమున్ వేఁడెదన్ భవచ్చరణంబులు = మీపాదములు కనుఁగొనన్ = చూచునట్లు ప్రసాదింపఁగదె = అనుగ్రహింపుమా

తా నాయందుఁ గృపచేయుము ఆశ్రయించినవారి భయముంహరించు నధికారముంగల వాఁడా నా తెలివితక్కువ పక్షమింపుము నీచేతిరక్షణమును గోరుచున్నాఁడను మీపాదములను సేవింపఁ గోరుచున్న నా వరము ననుగ్రహింపుము స్వామీ

చ అనుడు దయార్ద్రచిత్తుఁ డగు ♦ నప్పరమేశ్వరుఁ డిచ్చె దృష్టి య
జ్జనపతి కద్భుతం బడర ♦ సమ్మదపూరము గ్రమ్మ నాతఁడుం
గనుఁగొని భక్తిమ్రొక్కి నినుఁ ♦ గంటిఁ గృతార్థుఁడ నైతి నింక నొ
ల్లనొరులఁ జూడ లోచనములం బురుషోత్తమ సంహరింపవే

టీ అనుడున్ = అనఁగా దయ = దయచే ఆర్ద్ర = మెత్తపడిన చిత్తుఁడు = మనస్సు గలవాఁడు అగు అప్పరమేశ్వరుఁడు అజ్జనపతికిన్ దృష్టిన్ = చూపును ఇచ్చెన్ అద్భుతంబు = ఆశ్చర్యము అడరన్ = కలుగఁగా సమ్మదపూరము = సంతోషాతిశయము క్రమ్మన్ = కలుగఁగా ఆతఁడు కనుఁగొని భక్తిన్ = వినయముతో మ్రొక్కి నినున్ కంటిన్ కృతార్థుఁడన్ = ధన్యుఁడను అయితిన్ ఇంకన్ ఒరులన్ = ఇతరులను చూడన్ ఒల్లన్ = ఇష్టపడను పురుషోత్తమ లోచనములన్ = కన్నులను సంహరింపవే = తొలఁగింపుమా!

తా అని ధృతరాష్ట్రుండు ప్రార్థింపఁగా దయారసముచే మెత్తనైన హృదయముం గలహరి యారాజునకుం జూపునిచ్చెను ఆరాజు మిక్కిలి యద్భుతమును సంతోషమును గలుగునట్లు విశ్వరూపసందర్శనముం జేసి వినయముతో మ్రొక్కి నిను జూచి ధన్యుఁడనైతిని లోకమున మఱి యెవ్వరిం గన నాకిష్టము లేదు పురుషోత్తమా! నాచూపును మఱలం దీసివేయుము

క అనినపలుకులకు నచ్చటి జను లెల్ల నృపాలు విశాల ♦ శాలాక్షుఁ గనుం
గొను చుండి రపుడు దమనె, మ్మనము లాశ్చర్యరసని ♦ మగ్నంబులు గన్

టీ అనిన పలుకులకున్ అచ్చటి జనులెల్లన్ నృపాలున్ = ధృతరాష్ట్రుని విశాలాక్షున్ = తెల్లని విశాలమగు కన్నులుగలవానిని తమ నెమ్మనమ్ములు = మనస్సులు ఆశ్చర్యరసనిమగ్నంబులుగాన్ = మునింగియుండఁగా అపుడు కనుఁగొనుచుండిరి

తా ఆసమయమున నందున్న జనులందఱును మిక్కిలి యాశ్చర్యమున మునిగినవారై విశాలమై తెల్లనైన కన్నులుంగల ధృతరాష్ట్రునిఁ గనుచుండిరి

వ తదనంతరంబ దామోదరుండు ధృతరాష్ట్రునభిమతం బొసంగుడు నతని కన్ను లెప్పటియట్ల కావించి నిజవిశ్వరూప ప్రపంచంబు నుపసంహరించి మునీంద్రుల నామంత్రణంబు సేయ నమ్మహాత్ము లంతర్ధానంబు సేసిరి దానును సముత్థా

నంబు సేసి యంతకుమున్న సన్నిహితులై యున్న కృతవర్మకరంబును సాత్య
కిహస్తంబును నవలంబించి యరుగ వెడలె నని చెప్పిన

టీ. తదనంతరంబ = అటుపై దామోదరుండు ధృతరాష్ట్రు అభిమతంబు = కోరిక ఒడంబడక = అనుకూలించునట్లు అతనిని ఎప్పటియట్ల = మునుపటివలెనే కావించి = చేసి నిజ = తనయొక్క విశ్వరూపప్రపంచంబున్ = విశ్వరూపవిస్తారమును ఉపసంహరించి = విరమించి మునీంద్రులన్ ఆమంత్రణంబుసేయన్ = సెలవిచ్చి పంపఁగా అమ్మహాత్ములు అంతర్ధానంబుసేయన్ = కనంబడక పోఁగా తానును సముత్థితుండై = లేచి అంతకుమున్న సన్నిహితులై = వేరుగనే ఉన్న కృతవర్మకరంబును సాత్యకి హస్తంబును అవలంబించి = పట్టుకొని అరుగ వెడలెన్ అని చెప్పినన్ = చెప్పఁగా

తా. అటుపై శ్రీకృష్ణమూర్తి ధృతరాష్ట్రుఁడు కోరినట్లు గాని చూపు మునుపటివలెనే చేసి తాను ధరించియుండిన విశ్వరూపమును వదలి నారదాది మహామునుల కనుజ్ఞ యిచ్చి పంపఁగా వారు లోకుల దృష్టికిం గనంబడక వెడలిపోయిరి తానును వీరముగాను లేచి తనచెంగటనుండిన సాత్యకి కృతవర్మల చేతులం బట్టుకొని గూటాగక నడచెనని చెప్పఁగా

ఆ. ఇవ్విధమునఁ గృష్ణుఁ ♦ డేగినపిమ్మటి
కథ వినంగ నాకుఁ ♦ గౌతుకంబు
మనము నిండి కడలు ♦ కొనుచున్నయది వివ
రించి చెప్పు మునివ ♦ రేణ్య యనుడు

టీ. ఇవ్విధమునన్ కృష్ణుఁడు ఏగిన పిదపటికథ వినంగన్ నాకున్ కౌతుకంబు = ఉత్సాహము మనమునిండ కడలుకొనుచున్నయది = వెలుపలికి పొర్లుచున్నది మునివరేణ్య = మునులలో నుత్తముఁడా! వివరించి చెప్పుము అనుడున్

తా. ఈవిధముగాం గృష్ణుండు పోయిన పిమ్మట జరిగిన వృత్తాంతము వినుటకు ఉత్సాహము మనస్సునిండి వెలుపలికి పొంగుచున్నది తెలియ వచింపుము మునిశ్రేష్ఠుఁడా! అని జనమేజయుఁడు వైశంపాయన మహామునీంద్రు నడిగెను

ఉ. భక్తమనఃప్రమోదకర ♦ పాదసరోజవికాస చేతనా
శక్తిమయప్రభావ ముని ♦ సంస్తుత సాత్యవతేయభారతీ
ప్రోక్త నిగూఢ సంప్రకట ♦ భూమసమాశ్రయ వత్సలత్వ సు
వ్యక్తకృపాభిరామ గుణ ♦ వర్ధన నిష్కల నిత్య పుష్కలా

టీ. భక్త = భక్తులయొక్క మనః = మనస్సునకు ప్రమోదకర — సంతోషముం గలిగించు పాదసరోజ = పాదకమలములం గలవాఁడా! వికాస = తెలివితోఁ గూడిన చేతనాశక్తిమయ = బుద్ధియొక్క బలస్వరూపమగు ప్రభావ = మహిమం గలవాఁడా! మునిసంస్తుత = జ్ఞానులచేఁ బొగడంబడువాఁడా! సాత్యవతేయ భారతీప్రోక్త = వ్యాసమహర్షిచే రచియింపఁబడిన గ్రంథమునందలి నిగూఢ = మర్మమును సంప్రకట = వెల్లడిచేయునట్టి భూమ = మహిమకు సమాశ్రయ = ఆధారమైన, వత్సలత్వ = దయంగలవాఁడా! సువ్యక్త = తెలియవచ్చు

చున్న కృప = దయచే అభిరామ = ఇంపైనవాఁడా గుణ = సుగుణములను వర్ధనవిష్కళ = పెంచుటయను విశేష విద్యకలవాఁడా! నిత్యపుష్కళా = ఎప్పుడును పూర్ణుఁడవైయుండు వాఁడా!

తా॥ భక్తుల మనస్సునకానందమును గలిగించునట్టి పాదకమలములను గలవాఁడా! తెలివిగల బుద్ధులయందుఁ గలుగు బలరూపమగు మహిమం గలవాఁడా! జ్ఞానులచేఁ బొగడంబడు వాఁడా! వ్యాసముని ప్రణీతమగు మహాగ్రంథమున వచియింపఁబడిన రహస్యవిషయములను వివరించునట్టి మహిమగు నాధారముగు దయను గలవాఁడా! లోకమునకెల్లం దెలియవచ్చెడు దయచే నొప్పైనవాఁడా! సుగుణములను బెంచునట్టి విశేష తేజస్సు గలవాఁడా! సర్వకాలములయందును బూర్ణుఁడవై యుండువాఁడా!

క॥ అవ్యయనిర్మలవిభవా, దివ్యప్రభవా సుదైక ♦ దీప్తానుభవా
సువ్యక్తనిత్యయతిసం, సేవ్య సుసాంగత్య లోక ♦ జీవనకృత్యా

టీ॥ అవ్యయ = తఱుఁగని నిర్మలవిభవా = నిర్దోష మగు భోగముం గల వాఁడా! దివ్య = దేవతలకును ప్రభవ = పుట్టుటకు హేతువైన వాఁడా! సుదై దీప్త = ఆనందముచేత నే వెలిఁగెడు అనుభవ = మనోభావముం గలవాఁడా! సువ్యక్త = స్పష్టముగ నిత్య = ఎల్లప్పుడు. యతి = ఇంద్రియములం గెలిచినవారి సంసేవ్య = పూజింపందగినవాఁడా! సుసాంగత్యలోక = మంచిసహవాసముంగల జనసమూహమునకు జీవనకృత్యా = బ్రదుకుం దెరువైనవాఁడా!

తా॥ తఱుఁగనట్టియు నిర్మలమైనట్టియు భోగములంగల వాఁడా! దేవతల యుత్పత్తికి హేతువైన వాఁడా! ఎప్పుడు నానందమునందేలు మనోభావముం గల వాఁడా! స్పష్టముగ నింద్రియములం జయించిన మహాత్ములచేఁ బూజింపఁబడు వాఁడా! మంచిసహవాసముగల జనులకు బ్రదుకుం దెరువగు వాఁడా!

మాలిని॥ రవిశశినయనేత్రా ♦ ప్రస్ఫురత్కాంతిహృద్యా
నవజరరవికార ♦ న్యాసలీలానవద్యా
వివృతనిగమశాఖా ♦ విస్మృతాగైక వేద్యా
వివిధ నియత చర్యా ♦ వృత్తచిత్తప్రసాద్యా

టీ॥ రవిశశిమయనేత్రా = సూర్యచంద్రులను గన్నులుగాఁ గలవాఁడా ప్రస్ఫురత్కాంతి = ప్రకాశించెడు తేజస్సుచే హృద్యా = మనోహరుఁడా నవజరరవికారన్యాస = క్రొత్తప్రాఁతయను భేదములం గలిగించుటయను లీలా = క్రీడయందు అనవద్యా = లోపములేని వాఁడా వివృతనిగమశాఖా = తేటపఱుపఁబడినవేదశాఖలు గలవాఁడా విస్మృతాగ = అపరాధములం జేయనివారిచే ఏక = ముఖ్యముగ వేద్యా = ఎఱుఁగఁబడఁదగినవాఁడా వివిధ నియతచర్యా = నానానియమములతోఁ గూడి వర్తించు వృత్త = నడవడిగల చిత్త = హృదయములు గల వారిచే ప్రసాద్యా = అనుగ్రహింపఁ జేయంబడు వాఁడా!

తా॥ సూర్యచంద్రుల నేత్రములుగాఁ గలవాఁడా! విశేషమగు తేజస్సుచే నొప్పుచున్న వాఁడా! క్రొత్తప్రాఁతయను భేదములం గలసృష్టివ్యాపారమున నిష్కపటముగనుండు

[illegible]

వాఁడా! వెల్లడిసేయంబడిన వేదములు నాల్గిఁటిని గల వాఁడా! అపరాధులం జేయునివారికే తెలియఁదగు వాఁడా! నానావిధములగు నియమములతోఁ గూడిన వర్తనచేనొప్పు హృదయములం గలవారిచేఁ బడయఁదగు ననుగ్రహముం గల వాఁడా!

గద్యము ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతంబయిన శ్రీమహాభారతంబున నుద్యోగపర్వంబునందుఁ దృతీయాశ్వాసము

గద్య ఇది శ్రీభారద్వాజగోత్రపవిత్ర రాఘవార్యపుత్ర విద్వజ్జనవిధేయ పార్థసారథ్యభిధేయ ప్రణీతంబైన యామ్నాయకళానిధి యను నుద్యోగపర్వవ్యాఖ్యానంబునం దృతీయోపాయము

ఉద్యోగపర్వము తృతీయాశ్వాసము ముగిసెను



శ్రీ

శ్రీ రామచంద్రపరబ్రహ్మణే నమః

శ్రీమదాంధ్ర మహాభారతము

ఉద్యోగపర్వము - చతుర్థాశ్వాసము

(ఆమ్నాయకళానిధి సహితము)



మత్తులసీపల్లవ
దామచ్ఛవిసుందరరుక్ ♦ మరకతప్రతిమప్రో
ద్దామప్రభాస్థిమాలా
శ్యామాయితవిపులవక్ష ♦ హరిహరనాథా

టీ. శ్రీమత్ = లక్ష్మీవంతమగు తులసీపల్లవదామచ్ఛవి = తులసిచిగుళ్లమాలికయొక్క కాంతిచే లబ్ధ = పొందబడిన మరకతప్రతిమప్రోద్దామ ప్రభా = పచ్చలకాంతిచే విశేష కాంతినిగల అస్థిమాలా = కపాలమాలికచే శ్యామాయిత = నీలవర్ణమగుచున్న విపులవక్ష = విశాలమగు వక్షముగలవాడా! హరిహరనాథా!

తా. కాంతి సంపదనుగల తులసీదళముల దండయొక్క ప్రభచే నొందబడిన మరకతరత్నము కాంతినిగల కపాలమాలికచేతను నీలవర్ణమగుచున్న విశాలమగు వక్షస్థలమును గలవాడా! శ్రీహరిహరనాథా!

శ్రీకృష్ణుండు కుంతియింటికిం జని యామెతో మాటలాడుట

వ. దేవా! వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. కృష్ణుం డట్లరిగిన వెడలిన విస్మితులయి గాంధారి యభ్యంతరమందిరంబునకరుగం గౌరవు లెల్లను బంధుమిత్రసహాయసహితంబుగం దనతో నేన వెడల మొగంబు గంటువెట్టికొని కక్ష్యాంతరంబులు గడచునప్పుడు దారుకుండు తేరినొగలపై నుండి పాద సూపి కేలుమొగిడ్చి ఫాలభాగంబునం గదియించినం దత్ప్రదేశంబున నిలిచి వారలదెస మరలిచూచి మీరింక నిలువుండని పలికిన నాంబికేయుండు పుండరీకాక్షుం జేరి నిజతనూజుల నుపలక్షించి

టీ. దేవా! వైశంపాయనుండు జనమేజయునకున్ ఇట్లనియెన్ కృష్ణుండు అత్తెఱంగునన్ వెడలినన్ = తరలఁగా విస్మితయై = ఆశ్చర్యమునొందినదై గాంధారి అభ్యంతర మందిరంబునకరుగన్ = లోనికరుగనేఁగఁగా కౌరవులెల్లను బంధుమిత్రసహాయసహితంబుగాన్ = చుట్టములతో స్నేహితులతో నాశ్రితులతోఁగూడ తనతో నవెడలన్ = తనవెంటరాఁగా మొగంబున్ కంటివెట్టుకొని = చిన్నపుచ్చుకొని కక్ష్యాంతరంబులు గడచునప్పుడు = లోనివాకిళ్లను దాటివచ్చునప్పుడు దారుకుండు = ఆకృష్ణునిసారథి తేరినొగలపైనుండి పాదసోపానంబడి కేలుమోడ్చి = చేతులుచేర్చి ఫాలభాగంబుపైన్ = ముఖముపై కదియించినన్ = నిలుపఁగా తత్ప్రదేశంబునన్ = అచ్చట నిలిచి వారలదెసన్ = తనవెంట నుండినవారిప్రక్క మరలిచూచి మీరలు ఇంకన్ నిలువుండు అనిపలికినన్ ఆంబికేయుండు = ధృతరాష్ట్రుఁడు పుండరీకాక్షుంజేరి = కృష్ణుంజేరి నిజతనూజున్ = తనకొడుకును ఉపలక్షించి = చూచి

తా. స్వామి! వైశంపాయన మహాముని జనమేజయునితో నిట్లు పలికెను. ఇట్లు చెప్పంబడినట్లు శ్రీకృష్ణమూర్తి వెడలఁగా నాశ్చర్యమందినదై గాంధారీదేవి యంతఃపురంబున కేగెను. అందు డిన ధృతరాష్ట్రాది సమస్త కౌరవులును జుట్టములు స్నేహితులు యుద్ధమునకుం దోడైవచ్చియున్నవారును దన వెంటరాఁగా మొగంబు చిన్నపుచ్చుకొని లోనివాకిళ్లు దాఁటివచ్చుచున్న శ్రీకృష్ణునింగాంచి సారథియగు దారుకుండు రథంబు నొగలయందుండి నిలిచి చేతులుమోడ్చి మ్రొక్కఁగా నందునిలిచి యాతండు తన వెంటనున్న కౌరవులంగని "మీరింక నిలువుఁడు" నియె. అంతట ధృతరాష్ట్రుండు శ్రీహరింజేరఁబోయి తనకొడుకుం జూచి

ఉ. వినుము పాండుపుత్రులును ♦ వేరముడక్కి పొసంగి యున్కికై
పోరిత మాడి యే నటులు ♦ బుద్ధులు సెప్పిన భంగియుం గులా
చారము నిర్వహింపఁ బలు ♦ చందములం బడ దుఃఖపాటు నీ
కౌరవజాతికిం దెలిసెఁ ♦ గాదె గదాధర నీదుసన్నిధిన్

టీ. గదాధర = గదనుధరించినవాఁడా! వినుము పాండుపుత్రులును వేరముడక్కి = విరోధమువిడిచి పొసంగియున్కికై = ఒద్దికగా జీవించుటకై ఏను = నేను అటులన్ పోరితమాడి = జగడమాడి బుద్ధులుసెప్పిన భంగియున్ = నీతినుపదేశించు విధమును కులాచారము నిర్వహింపన్ = కులముయొక్క నడవడి నెరవేర్చుటకును ఈ కౌరవజాతికిన్ పలుచందములు = అనేకవిధములుగా దుఃఖపాటు = దుఃఖపడుటయు నీదుసన్నిధిన్ = నీయెదుటనే తెలిసెఁగాదె = తెలియవచ్చినదిగదా!

తా. గదాధరా! ఈదుర్యోధనాదులును పాండవులును ద్వేషముమాని కలిసిమనుటకై నేను జగడమాడియుంగూడ బుద్ధులు సెప్పినవిధమును, ఈకౌరవజాతి దన కులధర్మమును నెరవేర్చుటకై యన్నివిధముల నేను దుఃఖపడుటయు నీయెదుటనే తెలియవచ్చినదిగదా. విఫలుండై ముఖముం జిన్నపుచ్చుకొని శ్రీకృష్ణుం డేగుట సెఱింగినవాఁడై ధృతరాష్ట్రుం డంక నీతం డెట్లును పాండవులను యుద్ధమున కుద్యుక్తులం జేయఁగలవాఁడని యెఱింగియే "గదాధరా!" (అనఁగా గదనాదరించినవాఁడా!) అని సంబోధించెను. ఈయంధుండునుంగూడఁ దుర్జనుండుగావునను దుర్యోధనునియందు మిక్కిలి యిష్టముగలవాఁడుగావునను వానిని నిందింపక "పెద్దలనాటనుం

డియు వచ్చిన కులధర్మమును (అనఁగఁ బాండురాజేలినరాజ్యము వానికొడుకున కిచ్చుట యనుభావమును గనంబఱచుచు) నెరవేర్చుట కీకౌరవజాతికి దుఃఖముగా నున్న దాని కౌరవుల మొత్తమును నిందించుచున్నాఁడు అని మఱియును

వ. అని వెండియు

తే. నీకు శుద్ధుండ నగుటయ ♦ నిఖిలబంధు, మిత్రగురుజనకోటికి ♦ ధాత్రి కెల్ల
నంబుజాక్ష నిర్దోషుండ ♦ నగుటగాన, నా తెఱంగు నీ వెఱుఁగుట ♦ నాకుఁ జాలు ।

టీ. అంబుజాక్ష = కమలములవంటి కన్నులు గలవాఁడా! నీకున్ శుద్ధుండ నగుటయు = నిర్మలుఁడ నగుటయే నిఖిలబంధుమిత్రగురుజనకోటికిన్ = చుట్టములు హితులు గురువులు మొదలగు వారి సమూహమునకును ధాత్రికెల్లన్ = భూమికంతయు నిర్దోషుండనగుట = దోషము లేనివాఁడనగుటయగు కానన్ = కాఁబట్టి నా తెఱంగున్ = నాగుణదోషములను నీవెఱుఁగుట నాకున్ చాలున్

తా. కమలములవలె విశాలములగు కన్నులుగలయోస్వామి! నిన్నుపేక్షించి నేను నిర్దోషినై తోఁచితినా! బంధువులు మిత్రులు గురువులు మొదలగువారికెల్లను లోకమునకెల్లను నేను నిర్దోషి నని తెలంపఁబడినదే యగుదును కావున నాయోగ్యత నీకుం దెలిసియుండ బయే నాకుం జాలును అనఁగా శ్రీకృష్ణుండు మోక్షప్రదాతయగు విష్ణుండని ప్రజ్ఞాచక్షుం (బుద్ధియే కన్నుగాఁ గలవాఁడు) డగు నీ గ్రుడ్డిరా జెఱుంగుం గావునఁ దనకు నుత్తరకాలమున వానరాయుండుటకై అననిర్దోషతను శ్రీహరిసన్నిధి వెల్లడిచేసికొనుచున్నవాఁడు

వ. అని నవిని యచ్యుతుండు బాహ్లిక భీష్మద్రోణ కృప ప్రముఖ నిఖిల విశిష్టజనంబుల
నాలోకించి

టీ. అనినన్ విని అచ్యుతుండు = శ్రీకృష్ణుఁడు బాహ్లిక భీష్మ ద్రోణ కృప ప్రముఖ విశిష్టజనంబులన్ = మొదలగుయోగ్యులను ఆలోకించి = చూచి

తా. అని ధృతరాష్ట్రుండు చెప్పఁగా విని బాహ్లిక భీష్మద్రోణకృపాచార్యులు మొదలగు యోగ్యులంజూచి శ్రీకృష్ణమూర్తి

తే. ఇప్పు డీసభఁ బుట్టిన ♦ యింతవట్టు, మీకుఁ దెల్లంబుగాదె ♦ యీ మేదినీవి
భుండు దానేమిటకుని ముఖ్యుండుఁ గాను, దప్పుదన దెస లేదని ♦ చెప్పివిడిచె ।

టీ. ఇప్పుడు ఈసభన్ = సభయందు పుట్టినయింతవట్టున్ = పుట్టినయింతవిషయము మీకున్ తెల్లంబుగాదె = స్పష్టమే కదా! ఈ మేదినీవిభుండు = ఈరాజు తాను ఏమిటికి = ఏకార్యమునకును ముఖ్యుండఁగాను తప్పు తన దెసన్ = తనయందు లేదని చెప్పివిడిచెను

తా. ఈధృతరాష్ట్రుని సభయందుఁ బుట్టినవిషయమంతయు మీరు తేటగా నెఱింగినదే కదా! ఈతండు దానే కార్యమునకును జాలననియు తప్పు తనపై లేదనియుం జెప్పి తొలఁగెను (ఇప్పుడు గ్రుడ్డిరాజు మాటలచేఁ దాను నిర్దోషియై కనంబడి తన కిహపరలోకములయందు యశంబును సుఖంబును గనవలయునని తప్పును దుర్యోధనాదులపైఁ బెట్టుచున్నాఁడు వారెట్లు చెడినను దన కక్కఱలేనివానివలె నున్నాఁడుగదా! సభయందు శ్రీకృష్ణమూర్తి "నీకుఁ గొడుకు లోఁబడనిచో నాకనుజ్ఞ యిమ్ము మున్ను కంసునిఁ జేసినట్లు సేసెద" ననియడిగినప్పుడు సర్వ

తింపని యీరాజిపుడు దోషమును బుత్త్రులపైమోపి వారిని శ్రీకృష్ణుని బారికందోయుటచే ఘాతకుండగు నితని నిశ్చయంబు దెల్లమగుచున్నది. ఎట్లనఁగా "మనదోషము పుత్త్రులపైమోపి నను వారు కాటికై మనవాకిటం దెసమాలిపడియున్న మహాబలులగు భీష్మద్రోణాదుల ప్రాపున నున్నవారుగదా! వారికిం బాండవులవలన హాని యెట్లుగలుగును? పాండవులకుం బ్రాపుగ నుండు నీయాదవుండును నిరాయుధుండనై యుందునని ప్రతిజ్ఞ చేసియున్నవాఁడు. కావున నెన్నివిధములచేతను నాబిడ్డలు చెడరుగాని మహావీరులగు భీష్మాదులచే బడి పాండవులె నశించి నను నశింతురు. అట్లయినం గాని యీపాత్తుమానదు" అని యీపరమలుబ్ధుం డూహించునట్లగపడుచున్నది.

వ. కావున నాకు నిచ్చోటం దడయం బనిలేదు. పోయి వచ్చెద ధర్మపుత్త్రునకు
నింతవృత్తాంతం బెఱింగింప వలయు నని పలికి వారల నామంత్రణంబు సేసిన
వాఁడై రథారోహణంబు సేసి ధృతరాష్ట్రుండును నచటిజనంబులును వెనుకం
జనఁ జని కుంతీగృహద్వారంబున నరదంబు డిగ్గి.

టీ. కావునన్ = నాకున్ ఇచ్చోటన్ = ఇచట తడయంబనిలేదు = జాగుసేయ నిమిత్తములేదు పోయివచ్చెదన్ ధర్మపుత్త్రునకున్ వృత్తాంతంబంతయున్ ఎఱింగింపవలయున్ అనిపలికి వారలన్ = కౌరవులను ఆమంత్రణముసేసినవాఁడై - వీడ్కొలిపి రథారోహణంబుచేసి = రథమునందెక్కి ధృతరాష్ట్రుండును అచటిజనంబులును వెనుకంజనన్ = వెనుకరాఁగా చని = పోయి కుంతీగృహద్వారంబునన్ = కుంతీదేవి యుండు నింటివాకిట అరదంబు డిగ్గి = రథమునుండిదిగి

తా. ఈవృద్ధుండు దనయింటికిం బిల్వ నిశ్చయించి యీతని కెడ సామభేదములు నడపితిని దానోపాయమున కంతఁ బ్రయోజనము లేదుగాని దండోపాయ మొకటి మిగిలియున్నది దానిని వారు సేసియు (శ్రీకృష్ణుడివాని మాటలచేత) నితని కొడుకులయందుఁ బ్రయోగింపవలసి యున్నది. ఏలననఁగా నితం డలుగుండు అధికారముగాక తనయుం డేయధికారము లేవనుచున్నాఁడు కావున నీవిషయమంతయు ధర్మజునకెఱింగింపవలెను. ఇందు జాగుసేయరాదు పోయివచ్చెద నని చెప్పి వారలనంపి రథమెక్కి ధృతరాష్ట్రుండును మఱికొందఱును వెంటవచ్చుచుండఁగాఁ జని కుంతీదేవియుండునట్టి యింటివాకిట రథంబునుండిదిగి

క. వారందఱుఁ దనతోడన, గౌరవమున నరుగుదేరఁ గాఁ జొచ్చి మహో
దారుఁడు కుంతిచరణాం, భోరుహముల కెఱఁగి వినయభూషణుఁ డగుచున్

టీ. వారందఱున్ తనతోడన గౌరవమునన్ = గౌరవముతో అరుగుదేరఁగాన్ = రాఁగా చొచ్చి = ప్రవేశించి మహోదారుండు = ఆదొడ్డవాఁడు కుంతీచరణాంభోరుహములకున్ = కుంతీదేవియొక్క పాదకమలములకు ఎఱఁగి = మ్రొక్కి వినయభూషణుండగుచున్ = మిక్కిలియడంకువను జూపుచున్నవాఁడై

తా. అంధరాజు మొదలగు వారందఱు మర్యాదకై తనవెంటరాఁగా మిక్కిలి దొడ్డవాఁడగు నావెన్నుం డాయింటం జొచ్చి మేనత్తయగు కుంతీదేవియొక్క పాదకమలములకు మ్రొక్కి మిక్కిలి యడఁకువ గలవాఁడై

క కౌరవసభఁ దానాడిన, గౌరవవాక్యములుఁ గార్య ♦ ఖడ్గక్రమ వా
క్పూరములు సుయోధనుదు, ష్ప్రారంభము నల్పవచన ♦ పద్ధతిఁ జెప్పెన్

టీ కౌరవసభన్ = కౌరవులసభయందు తానాడిన = తానపలికిన గౌరవవాక్యములు = గౌరవమును జూపుమాటలను కార్యఖడ్గక్రమవాక్పూరములు = కార్యమును గూర్చినట్టియు యుద్ధమును గూర్చినట్టియు మాటలును సుయోధను దుష్ప్రారంభమున్ = దుర్యోధనునియొక్క చెడుయత్నమును అల్పవచనపద్ధతిన్ = కొద్దిపాటిమాటలతో చెప్పెన్

తా కౌరవుల సభయందు గౌరవమును సూచించుచుం దా నాడినమాటలను, సంధిని యుద్ధమునుగూర్చి యాడినమాటలును దుర్యోధనుండు చేసిన దుష్ప్రయత్నమును రెండుమూఁడు మాటలతోఁ జెప్పి ముగించెను

వ ఇట్లు ధృతరాష్ట్రుకొలువునం బుట్టినవిశేషంబులు పాండురాజమహిషి కెఱిం గించి మాధవుండు మఱియును

తా మీఁదఁ జెప్పంబడినట్లు కౌరవసభయందుఁ బుట్టినవిశేషములు కుంతిమహాదేవికిం దెలిపి శ్రీకృష్ణుండు మఱియును

తే కురుకుమారులు దమయంతఁ ♦ గుడిచి క్రొవ్వి
మీఁ దెఱుంగరు మాకేమి ♦ మేల కాక
నాలుకలు గ్రో(1)యునర్జునా ♦ నలము దఱిసి
యెఱగొనంగని సంతృప్తి ♦ యొసక మెసఁగు

టీ కురుకుమారులు = దుర్యోధనాదులు తమయంతన్ = పొత్తులేక కుడిచి = అనుభవించి క్రొవ్వి = కడబట్టి మీఁదెఱుంగరు = రాఁబోవునది తెలిసికొనకున్నారు మాకేమి? మేల కాక = లాభమేయగును నాలుకల్ గ్రోయు = మాటలు గ్రక్కుచున్న అర్జునానలము = అర్జునుఁడనువగ్ని దఱిసి = వెంటనంటి ఎఱగొనన్ = భక్షింపఁగాఁ కని = చూచి సంప్రీతి = సంతోషము ఒసకమెసఁగున్ = వృద్ధిఁగాంచును

తా కౌరవు లింటవనున్న పొత్తులేక రాజ్యమునంతయు ననుభవించుచుండిరి గావునం గ్రొవ్వినవారై రాఁబోవు దుర్దెఱుంగకున్నారు కావున్ మాకు లాభమెకాని నష్టములేదు జ్వాలలను వెడలఁ గ్రక్కుచున్న యర్జునుండనునగ్నిహోత్రము దమ్మున్ వెంటనంటి భక్షింపఁగా మాకు సంతోషమభివృద్ధియగుచునే యుండును

వ పాండుకుమారులపాలికిం బోయివచ్చెద వారికిం దగినబుద్ధు లానతిమ్మనిన నద్దేవి విక్రమోపజీవితు లయినముచుకుందుండును సృంజయుండును నను తొంటి నరపతులచరిత్రంబులు సెప్పి యుధిష్ఠిరుండు వీరిని వినండొకాక యని పలికి యెల్లవారునువినుచుండ వెండియు ని ట్లనియె

టీ పాండుకుమారుల పాలికిన్ = పాండవులయొద్దికి పోయెదన్. వారికిన్ తగిన బుద్ధులు ఆనతిమ్మనినన్ = సెలవిమ్మనఁగా అద్దేవి = ఆరాజభార్య. విక్రమోప జీవులయిన = ప్రతాపమే బ్రదుకుగాఁగల ముచుకుందుండును సృంజయుండును. అను తొంటినరపతుల చరి

తంబులు = పూర్వరాజుల నడవళ్లు చెప్పి యుధిష్ఠిరుండు వీరిన్ వినఁడో లో = వినలేదో అనిపలికి ఎల్లవారును = అందఱును వినుచుండన్ వెండియు = మఱియును ఇట్లనియెన్

తా॥ పాండవులయొద్దకుం బోయెదను వారికి బుద్ధి తెల్వియేలియుం జెప్పఁదలంచియుండి నన్ సెలవిమ్మని యాకుంతీదేవి నడుగఁగా నాయమ్మ పరాక్రమమే జీవికగాఁ గలిగియుండిన ముచికుందుండు సృంజయుండునను పూర్వరాజుల వృత్తాంతమును కృష్ణునకుంజెప్పి ధర్మరాజు వీరలంగూర్చి వినఁడయ్యెం గాఁబోలునని పలికి యచ్చటివారందఱు వినుచుండ నిట్లనియెను

ఉ॥ రాజులకెందు నారయఁ బ♦రాక్రమజీవనవృత్తిఁ దక్కనొం
డోజ నిషిద్ధమండ్రు మును ♦ లుత్తమసత్త్వులు వంశధర్మముల్
పూజితభంగిఁ జేయుదురు ♦ బుద్ధివిహీనులు వానిఁ దక్కి ని
స్తేజపుఁ గూటి కియ్యకొని ♦ దీనతఁ బొందుదు రంబుజోదరా

టీ॥ అంబుజోదరా = విష్ణుఁడ మునులు ఎందున్ ఆరయన్ = విచారింపఁగా రాజులకున్ పరాక్రమ జీవనవృత్తితక్కన్ = పరాక్రమముచేత జీవించుటతప్ప ఒండోజ = ఇతర పద్ధతి నిషిద్ధమండ్రు = ఒగదందురు ఉత్తమసత్త్వులు = మంచిబలముం గలవారు వంశధర్ముల్ = కులాచారములను పూజితభంగిన్ = యోగ్యముగా చేయుదురు బుద్ధిహీనులు = తెలివిలేనివారు వానిఁదక్కి = కులాచారములు విడిచి నిస్తేజపుకూటికిన్ =దర్పములేని జీవనమునకు ఇయ్యకొని = సమ్మతించి దీనతఁబొందుదురు = అల్పులయ్యెదరు

తా॥ పురుషోత్తమా! జ్ఞానులగు పెద్దలు విచారింపఁగా రాజులకెందును బరాక్రమముచేతనే జీవించుటతప్ప నితరమార్గముల బ్రతుకు తగదందురు మిక్కిలి బలసంపదం గలపూరుషులు కులధర్మములనే నెరవేర్చి కీర్తినిగాంతురు తెలివిలేనివారు దర్పములేని బ్రదుకునకె సమ్మతించి కడపట నల్పులుగాఁ బరిణమింతురు

క॥ నీవియ్యంబులు సంధియు, గావింపంబడిరి వీరిఁ ♦ గలయుట కష్టం
బావెరవు దప్పుటయు మే, లై వచ్చెం బొమ్ము విడువు ♦ మనుమానంబున్

టీ॥ నీవియ్యంబులు = నీతోడిసంబంధముం జేసినయున్న వారుమరలు సంధియ గావింపంబడిరి = సంధిచేసికొందురు వీరిన్ = కౌరవులను కలయుటకష్టంబు = కలిసిజీవించుట యసాధ్యము ఆవెరవుతప్పుటయు మేలయివచ్చెన్ = ఆసంధిమార్గము చెడినదే యుక్తముగా నేర్పడయెను పొమ్ము అనుమానంబున్ విడువుము

తా॥ నీతోడ వివాహసంబంధముం గలిగినవారగుపాండవులకు సంధిపొసఁగినను నీ కౌరవులతోఁగలసి జీవించుట వారికసాధ్యమగు కార్యమే సుమా అట్లు సంధికాకపోయినదే మేలయ్యెను ఇఁక నీ వనుమానింప నేల? పొమ్ము!

మ॥ నిజవంశోచిత వీరవృత్తమునకు ♦ న్నేమంబుగా నాకపి
ధ్వజుఁ డుత్సాహము సేయకున్న నకటా ♦ దైన్యంబు వాటిల్ల
భుజదర్పోద్ధతుఁ డైనభీమునకు నీ ♦ పొందొప్పునే నీవు స
ర్వజగన్మాన్యుఁడ విందు రాఁ దగునె దై♦వం బిట్లు దప్పించునే

వ॥ అని యంత నిలువక గొంతి యిట్లనియె

టీ॥ నిజవంశోచిత వీరవృత్తమునకున్ = తమకులమునకుం దగియున్న పరాక్రమవృత్తికి ఉత్సేకంబుగాన్ = ప్రకాశముగా అకపిధ్వజుండు = హనుమంతుని టెక్కెమునం గలవాఁడు ఉత్సాహము సేయకున్నన్ = యత్నము సేయనియెడ ఆకటా = అయ్యో సైన్యంబు వాటిల్లదే = పలుచందనము రాదా! భుజదర్పోద్ధతుండు = భుజముల గర్వముచె సహింపరానివాఁడు అయిన భీమునకున్ నీపొందు = నిసహవాసము ఒప్పునే = చెల్లునా! సర్వజగన్మాన్యుండవు = ఎల్లలోకముల వారిచేతను గొనియాడఁబడువాఁడవు నీవు ఇందున్ రాఁదగునె = రావచ్చునా? దైవంబు తప్పించునెట్టు = తప్పింపఁడుసుమా!

తా॥ తమకులమునకుం దగియున్నదగు వీరవర్తనకు మెఱుంగు వెట్టినట్లుగా తూరుఁడగు హనుమంతుని టెక్కెముగాఁగల యర్జునుండు యత్నము సేసి యిరమును సాపనిచో, కటకటా! మిక్కిలి చులకఁదనము సంభవింపదా! భుజబలముచె సహింపరానివాఁడౌ భీమునకు నీవు విత్రుఁడవైయుండువా! లోకపూజ్యుఁడవగు నివియల్పులకడ కేలవచ్చితివి తండ్రీ! దైవం బిట్లు సెయక మానఁడయ్యెను! అని కుంతీదేవి మఱియు నిట్లు పలికెను

క॥ మఱచిరె కొలువున ద్రౌపదిఁ, బఱచినబన్నంబెల్ల దర్మ♦ పథము దొలంగన్
వెఱచుట కప్పటి కది దగుఁ, జెఱచినచో వెదక వలదె ♦ చిరతరకీర్తిన్

టీ॥ ద్రౌపదిన్ కొలువునన్ = సభయందు పఱచినబన్నంబు = పొందించిన యవమానము మఱచిరె = మఱచినారా? ధర్మపథమున్ దొలంగన్ వెఱచుటకున్ = ధర్మమార్గమునుండి తొలంగభయపడుటకు అప్పటికిన్ అది తగన్ = తగియుండౌను చెఱిచినచోన్ = ధర్మమును జెఱుచునట్లే సంభవించినయెడల చిరతరకీర్తిన్ = శాశ్వతమగు కీర్తిని వెదకవలదే = సంపాదింప నక్కఱలేదా?

తా॥ జూదంబునాఁడు ద్రౌపదిని సభయందుఁ బెట్టిన భంగపాటు మఱచినారా? అప్పుడె పౌరుషముం జూపఁదగియుండినను ధర్మవిరోధముగా నేర్పడినందున నూరకయుండవలసెను అప్పటికది తగినదే యయ్యెనుగాని ధర్మమును జెఱుపవలసివచ్చినను శాశ్వతమగు కీర్తియేనియు సిద్ధించునట్లు యత్నము సేయవలదా?

{ శ్రీకృష్ణుండు కర్ణునిఁ దనరథం బెక్కించుకొని కొన్నిరహస్యోక్తులు వలుకుట }

వ॥ అని పలికి పుండరీకాక్షుం గౌఁగిలించుకొని యచ్యుతుండు మ్రొక్కిన దీవించి యేను సుఖంబున్నదాన నని పాండవులకుం జెప్పుము చేతులలావునం గినిన జీవనంబున బ్రదుకం దనుము పోయిరమ్మని వీడుకొల్పిన సింహగమనసుందరంబుగా వెడలి తనతోడనగదలివచ్చిన ధృతరాష్ట్రాదుల నిలువంబనిచి రథారోహణంబుసేసి గోవిందుండు కర్ణుదెసం గనుంగొని నన్ననిచి వత్తుగాని రమ్మని కరంబుసాఁచి చెయివట్టి తనయరదం బెక్కించికొని సాత్యకి వెన్నడి నెక్కి కెలనంజను దెరం గడలిచని యాను వచ్చిన కృతవర్మ నుచితప్రకారంబున సన్నాహంబుగా నిలిపి యరుగు నవసరంబునం బౌరలోకంబు

టీ. అనిపలికి పుండరీకాక్షుఁడు = శ్రీకృష్ణుని కౌఁగలించికొని. అచ్యుతుండు = ఆ వెన్నుండు మ్రొక్కినన్ దీవించి. ఏను = నేను సుఖంబున్నదానను అని పాండవులకున్ చెప్పుము చేతులలావునన్ = భుజముల బలముచే కలిగినజీవనంబునన్ బ్రదుకుండు అపుము పోయిరమ్ము అని వీడు కొలిపినన్ = పంపఁగా సింహగమన సుందరంబుగాన్ = సింగమునడక వలె గంభీరముగా వెడలి తోడనతగిలివచ్చు = వెంటవచ్చుచున్న ధృతరాష్ట్రాదులన్ = నిలువంపించి = నిలువుండని చెప్పి గోవిందుండు = శ్రీకృష్ణుండు కర్ణుని దెసం గనుంగొని = కర్ణుని దిక్కునూచి నన్నున్ అనిచివత్తువుగాని రమ్ము అని కరంబుసాచి చెయిపట్టి తనయరదం బెక్కించికొని = తనరథమునం దెక్కించికొని సాత్యకి వెన్నడి నెక్కన్ = వెనుక నెక్కఁ. కెలనం జనుదేరన్ = ప్రక్కనరాఁగా కదలించి అనుపవచ్చిన కృతవర్మను = తన్నంపుటకై వెంటవచ్చుచున్న కృతవర్మయను యాదవుని ఉచితప్రకారంబునన్ = తగునట్లు స్నేహంబుగాన్ = స్నేహముతో నిలిపి అరుగు నవసరంబునన్ = పోవుసమయమున పౌరలోకంబు = పురజనుల సమూహము

తా. అనిపలికి శ్రీకృష్ణు కౌఁగలించికొని, అతండు తనకు మ్రొక్కఁగా దీవించి ''నేను నెమ్మదిగా నున్నా'' నని పాండవులకుం జెప్పుము భుజబలముచేతనే జీవింపుఁడనుము, నీవు పోయి రమ్ము! అని పనుపఁగా నాతండు చేయి చాచి కర్ణునికరంబు పట్టుకొని నన్నంపనిచి వత్తువుగాని రమ్మ'ని రథం బెక్కించికొని (సాత్యకి తనవెనుక ప్రక్కగ రథంబుపై రాఁగా వెడలి) తనవెంటవచ్చుచున్న కృతవర్మను మైత్రితోఁ దగువెంగి నిలిపి పోవు సమయమునం బురము నంపెలి జనంబులు

ఉ. అక్కట వాసుదేవుపను • పాదరణంబునఁ జేయరైరి వీ
రెక్కడిబుద్ధిమంతు లని • యిందును నందును లోకమెల్లఁ బే (2)
రుక్కున మ్రగ్గుటం దలఁప • నొల్లక పాపము సేసి రిట్టి యీ
(1) యుక్కువు లెందునుం గలరె • యొప్పరుపో ధృతరాష్ట్రనందనుల్

టీ. వీరు అక్కట = అయ్యో వాసుదేవుపనుపున్ = కృష్ణునియాజ్ఞను ఆదరణంబునన్ = మన్ననతో చేయరైరి = చేయక పోయిరి ఎక్కడి బుద్ధిమంతులు అనిన్ = యుద్ధమున ఇందును అందును = రెండుపక్షముల యందును లోకమెల్లన్ = జనమంతయు పేరుక్కునన్ = పెంపగుచేవచేత మ్రగ్గుటన్ = నశించుటనుగూర్చి తలఁపనొల్లక = యోచింపందలంపక పాపము చేసిరి ఇట్టిమైన్ = ఇట్టితరుణమున ఉక్కివులు = కరివులు ఎందునుం గలరె = ఎందేనియుందురా? ధృతరాష్ట్రనందనుల్ = దుర్యోధనాదులు ఒప్పరుపో = తగరుసుమా!

తా. వీరు శ్రీకృష్ణుని యుత్తరువును నడుపరైరి. కావుననే బుద్ధిమంతులుగారు యుద్ధప్రసక్తి కలిగినచో నీరెండు కక్షులయందును గూడినదై లోకమంతయు వీరినిమిత్తమున నశించు ననుమాట తలంపక పాపకృత్యము చేసిరి ఇట్టి తరుణమునం గరినులగువా రెందేనియుందురా? ఈధృతరాష్ట్రుని కొడుకులు మంచివారు కారు సుమా!

వ. అని మఱియు ననేకులనేకప్రకారంబులం బలుకుచు నిరుగెలంకులం జూచుచుం
డఁ బుండరీకాక్షుండు పురంబు నిర్గమించె నిట ధృతరాష్ట్రుండును మగిడి కొలు

వుకూటంబునకువచ్చి యెప్పటివారలు పరివేష్టింప నుండి కృష్ణునివలని మాట లాడుచున్న సమయంబున సుయోధనుతో భీష్మద్రోణు లిట్లనిరి

టీ అని మఱియుఁ. అనేకులు అనేకప్రకారంబులన్ = బహువిధములుగా పలుకుచున్ ఇరుకెలంకులన్ = రెండుప్రక్కలనుండి చూచుచుండఁగా పుండరీకాక్షుండు = కృష్ణుఁడు పురంబునిర్గమించెన్ = పట్టణమునుండి వెలువడియెను ఇటన్ ధృతరాష్ట్రుడు మగిడి = మరలి కొలువుకూటంబునకు వచ్చి ఎప్పటివారలు = ముందుండినవారు పరివేష్టింపన్ = చుట్టియుండ గా ఉండి కృష్ణునివలనిమాటలు = కృష్ణునింగూర్చినమాటలు ఆడుచున్న సమయంబునన్ = చెప్పికొనుచుండఁగా సుయోధనుతోన్ = దుర్యోధనునితోడ భీష్మద్రోణులు ఇట్లనిరి

తా అని పెక్కండ్రు జనులు వారివారికిం దోఁచినట్లు చెప్పుకొనుచు రెండువైపుల నుండియుం జూచుచుండిరి శ్రీకృష్ణుఁడును బురంబునుండి వెలువడియెను పిమ్మట ధృతరాష్ట్రుఁడును మరలి సభకువచ్చెను రాఁగా ముందుసభయందుండిన వారందఱును రాజునుజుట్టి కూర్చుండిరి అంతట శ్రీకృష్ణునింగూర్చి మాటలాడుచుండఁగా దుర్యోధనుం జూచి భీష్మ ద్రోణు లిట్లనిరి

చ పలుకునె యిట్లు కొంతి విని ♦ బమ్మెరవోయిత మింత బెట్టిదం
 బులగునె మాట లయ్యబలయుఁ ♦ బుణ్యుఁడుఁ గృష్ణుఁడు గార్యవాదముల్
 పలికెదు వార లిట్లు దెగఁ ♦ బాఱెరఁ ధర్మజవారిరాశికిం
 జెలియలికట్ట వాసె మన ♦ చే నగుకర్జముచంద మెట్టిదో

వ అని పలింకెండియు

టీ కొంతి = కుంతీదేవి పలుకు నెయిట్లు = ఇట్లుచెప్పెనుగా విని బమ్మెరపోయితిమి = భ్రాంతిచెందితిమి మాటలు ఇంతబెట్టిదంబులగునే = ఎంతకఠినములయ్యె ఆ అయ్యబలయున్ = ఈకుంతిదేవియు కృష్ణుఁడున్ కార్యమునగూర్చి భాషించువారు తెగఁబాఱిరి = సాహసించిరి ధర్మజవారిరాశికిన్ = ధర్మరాజనసముద్రమునకు చెలియలికట్టవాసెన్ = అడ్డుమానెను మనచేన్ అగుకర్జముచందము = కాఁగలపనియొక్క స్వభావము ఎట్టిదో

తా కుంతీదేవి యిట్లు చెప్పెననుమాట విని మేము భ్రాంతినొందితిమి మాటలెంత కఠినమైనవి సుమా! ఈదేవియు శ్రీకృష్ణమూర్తియుఁ గలహమునకుంబూనక కార్యమునే గమనించువారు అట్టి యుత్తములుంగూడఁ దెంపుసేసిరి కావున ధర్మరాజను సముద్ర పు బారలనీయక యడ్డుగానుండిన చెలియలికట్టయు గూడఁ దొలఁగినట్లయ్యెను ఇఁకవారి నెదుర్కొని మనము సాధించుట యేపాటిదొసుమా! అని మఱియును

శా మాకుం జూడఁగఁ బోలుకార్య మిది ధ♦ర్మప్రీతి నీ వేఁగి సు
 శ్లోకుం డైనయుధిష్ఠిరుం గని జన ♦ స్తుత్యంబుగా శాంతిమై
 నీకౌరవ్యుల నెల్లఁ గాచికొనవే ♦ యేపొప్పు డెందుం దుదిన్
 శోకం బొందక వేగమైఁ గదలి కృ♦ష్ణుంగూడఁ బొవే నృపా

టీ. నృపా = రాజా! ధర్మప్రీతిన్ = ధర్మమందలియాసక్తితో నీవేగి సుశ్లోకుండైన = మంచియశస్సు గలవాఁడగు యుధిష్ఠిరుం గని = ధర్మరాజుం జూచి జనస్తుత్యంబుగాన్ = లోకులు కొనియాడునట్లు శాంతిమైన్ = ఓర్పుతో ఈ కౌరవ్యుల నెల్లన్ = మనకులమువారినందఱిని కాచికొనవే = రక్షించికొనుము ఎందున్ ఏపు = గర్వము ఒప్పదు = తగదు తుదిన్ శోకంబొందక = కడపట దుఃఖింపక వేగమై కదలి = త్వరపడి వెడలి. కృష్ణుం గూడఁ బోవె = కృష్ణుని గలియ నేగుమా! ఇది మాకున్ చూడఁగన్ = యోచింపఁగా పోలు కార్యము = తగునని

తా. ధర్మమునుమీఱక నీవేగి మంచికీర్తిని గలవాఁడగు ధర్మరాజుం గని లోకులందఱు కొనియాడునట్లుగా నోర్పుతో నీవారి నెల్లం బ్రదికించుకొమ్ము ఎందును గర్వము పనికిరాదు కడపటికి శోకముపాలుగాక యిప్పుడే కదలి ముందుచనుచున్న శ్రీకృష్ణునిం గలయఁబొమ్ము, ఇట్లుచేయుట యోగ్యమని మాకుం దోఁచుచున్నది రాజా!

వ. అనిన విని దుర్యోధనుండు మొగంబు రాఁజుచుండ నూరకుండె గాంగేయుండును గురుండును డగ్గన లేచి యతని నవలోకించి

తా. అని భీష్మండు ద్రోణుండు చెప్పినందులకు దుర్యోధనుండు ముఖంబు మాడ్చుకొనుచు నూరకుండెను భీష్మద్రోణులంతట దిగ్గన లేచి

క. కురునృప విను సంసారము, దరిద్రొక్కినవారమింకఁ దలఁకెదమే సం
గరమునకు నేము నీకై, పొరలితి మెట్లైన నగును బోయెద మనచున్

టీ. కురునృప = కురువంశపురాజా! వినుము ఏము = మేము సంసారము దరిద్రొక్కినవారము = సంసారమును దాటినవారము ఇంకన్ = ఇంక వృద్ధులమై సంగరమునకున్ = యుద్ధమునకు తలఁకెదమే = భయపడుదుమా! నీకై = నీక్షేమముం గూర్చి పొరలితిమి = చింతించితిమి ఎట్లయిననగును = ఎట్లయినను సరే పోయెదము అనుచున్

తా. కురురాజా! వినుము మేము చిరకాల మనుభవించిన సంసారమందలి కష్టసుఖముల నెఱిఁగినవారము గావున నిటపై యుద్ధమునకు భయపడము కాని నీక్షేమమును గోరి చింతిల్లుచుంటిమి నీవు మామాటవిననివాఁ డేదియెట్లుపోయినను మాకేమి? మేమును బోయెదము అని పలుకుచు.

క. అరిగిరి రాజును నభ్యం, తరమునకుం జనియె రాజతనయుండు బహిః
పరివారముఁ బొమ్మని మిత, పరిజనుఁడై యేఁగె నాత్మభవనంబునకున్

టీ. అరిగిరి = పోయిరి రాజును = ధృతరాష్ట్రుఁడును అభ్యంతరమునకుం జనియెన్ = లోనికేగెను రాజతనయుండు బహిఃపరివారమున్ = వెలుపలి సేవక జనమును. పొమ్మని. మితపరిజనుఁడై = కొద్దిపాటి సేవకులతోడ. ఆత్మభవనంబునకున్ = తననగరునకు. ఏగెన్ = పోయెను

తా. భీష్మద్రోణులుచనిరి. ధృతరాష్ట్రుండును లోనికేగెను దుర్యోధనుండు వెలుపలి సేవకుల ననిచి కొందఱిమాత్రము వెంటనుంచికొని తననగరులోనికిం జనియెను

తే. అంత నక్కడ నచ్యుతుఁ ♦ డరిగి యరిగి
యధిక సంప్రీతి దలఁకొన ♦ నర్కతనయు
నాననంబు వీక్షించి యి ♦ ట్లనియె నెమ్మి
నన్యు లెవ్వరు వినకుండ ♦ నతనితోడ

టీ. అంతన్ అక్కడన్ అచ్యుతుఁడు = కృష్ణుఁడు అరిగియరిగి = పోయిపోయి అధికసంప్రీతి దలకొనన్ = మిక్కిలిప్రీతి మగలుగఁగా అర్కతనయు నాననంబున్ = కర్ణుని మోమును వీక్షించి = చూచి అతనితోడన్ నెమ్మిన్ = మైత్రితో అన్యులెవ్వరువినకుండన్ = ఇతరులువినకుండునట్లు ఇట్లనియెన్

తా. పిమ్మట మార్గమునం జనుచున్న శ్రీకృష్ణుండు మిక్కిలి ప్రీతిభావముతోఁ గర్ణుని మోముంజూచి యితరు లెవ్వరును వినకుండునట్లు రహస్యముగా నిట్లనియెను

సీ. నీవు వృద్ధజనోప ♦ సేవివి ధర్మసంవేదివి తెలియంగ ♦ వినుము సిద్ధ
మంత్రబలంబున ♦ మార్తాండువరమునఁ గన్నియతఱిఁ గొంతి ♦ కన్నవాఁడ
వగుటఁ బాండునృపాలు ♦ నగ్రసుతుండవు ధర్మమార్గం బిది ♦ ధర్మతనయుఁ
డాదిగాఁ గలతమ్ము ♦ లందఱు నాచేత నెఱఁగి నీయడుగుల ♦ కెఱఁగి సకల
ఆ. పుత్రమిత్రబంధు ♦ భూరిసేనాసమన్వితముగాఁ గొలిచి ♦ నిన్ను రాజ్య
భారవహనమునకుఁ ♦ బట్టంబుఁ గట్టను, జ్జ్వలుఁడ వగుదు రమ్ము ♦ వారికడకు

టీ. నీవు వృద్ధజనోపసేవివి = పెద్దలనుగొల్చినవాఁడవు ధర్మసంవేదివి = ధర్మము నెఱింగినవాఁడవు తెలియంగవినుము సిద్ధమంత్రబలంబునన్ = మంత్రబలముచేత మార్తాండువరమునన్ = సూర్యుని వరముచేత కన్నియతఱిన్ = పెండ్లికిముందు కుంతికన్నవాఁడవు=కుంతికిం బుట్టినవాఁడవు అగుటన్ పాండునృపాలునగ్రసుతుఁడవు= పాండురాజునకుం బెద్దకొడుకవు ధర్మమార్గంబిది ధర్మతనయుఁడు ఆదిగాఁగల = మొదలుగాఁగల యున్నట్టి తమ్ములందఱున్ నాచేతన్ ఎఱిఁగి = తెలిసికొన్నవారై నీయడుగులకు ఎఱఁగి = నీపాదములకు మ్రొక్కి సకల పుత్రమిత్రబంధుభూరిసేనా సమన్వితముగాఁగన్ = పుత్రులు మిత్రులు బంధువులుమెండగు సేనయును సమస్తసన్నాహములతోఁ గూడి కొలిచి = సేవించి నిన్నున్ రాజ్యభారవహనమునకున్ = ప్రభుత్వమును ధరించుటకు పట్టంబుగట్టన్ ఉజ్జ్వలుఁడవు = ప్రకాశించినవాఁడవు అగుదువు రమ్ము వారికడకున్

తా. నీవు పెద్దల నాశ్రయించిన వాఁడవు ధర్మము నెఱింగినవాఁడవు కావున నేనుం జెప్పెడిదానిని జక్కఁగ వినుము మంత్రసిద్ధుఁడగు నొకమునిచే నుపదేశింపఁబడిన మంత్రము యొక్క బలముచే వివాహమునకుం బూర్వముననే కుంతిదేవి గర్భమున నీవు సూర్యుని వరముచే జనించినవాఁడవు గనుక పాండురాజునకుం బెద్దకొడుకవు ఇట్లు నిశ్చయించుట ధర్మశాస్త్రసమ్మతము ధర్మరాజు మొదలగు నీతమ్ములందఱు నాచె నెఱింగింపఁబడినవారై నీపాదములకు మ్రొక్కుచుం బుత్రులు మిత్రులు బంధువులు పెద్దసైన్యము మొదలుగ నిన్ను సేవించియుండఁగా రాజ్యభారమును ధరించుటకుం బట్టాభిషిక్తుఁడవై ప్రకాశింతువుగాక తమ్ములకడకు నావెంట రమా!

వ ఏను నిన్ను సామ్రాజ్యంబునకు నభిషిక్తుం జేయుదు నీవు దొలుత వెడలున
ప్పటిమహోత్సవంబునకు యువరాజై యుధిష్ఠిరుండు నీరథంబుననుండి నీకు
ధవళచామరంబులు వైవ వాయుపుత్త్రుండు సితచ్ఛత్త్రంబు పట్ట సవ్యసాచి సార
థ్యంబుసేయ మఱియుఁ బాంచాల యాదవ పాండ్యమాత్స్యులు లోనుగాఁ
గలరాజలోకంబుతోడఁ గవలు నభిమన్యుప్రభృతి కుమారులు నెరయఁబెరయ
నేమెల్లం బఱసి పరివేష్టించి వత్తు మిట్టిమహేంద్రవిభవంబున మహానియుండ
వగుచు మహీచక్రంబేలు మనిచెప్పి మఱియును

టీ ఏను = నేను నిన్నుఁ సామ్రాజ్యంబునకుఁ = ప్రభుత్వమునకు అభిషిక్తుం
జేయుదుఁ నీవు తోలుతఁ వెడలునప్పటి మహోత్సవంబునఁ యువరాజై యుధిష్ఠిరుండు,
నీరథంబుననుండి నీకుఁ ధవళచామరంబులు = తెల్లనిచామరములు వైవఁ = వీఁచుటకును
వాయుపుత్రుండు = భీముఁడు సితచ్ఛత్త్రంబు = తెల్లనిగొడుగు పట్టను సవ్యసాచి = అర్జు
నుండు సారథ్యంబుసేయఁ = రథముందోలుటకును పాంచాల = ద్రుపదరాజు యాదవ
మాత్స్యులు = విరాటరాజు లోనుగాఁగల = మొదలగు రాజలోకంబుతోడ=రాజులసమూ
హముతోడ కవలు = నకులసహదేవులు అభిమన్యుప్రభృతి=అభిమన్యుఁడు మొదలగు కుమా
రులు నెఱయబెరయఁ = మిక్కిలికలిసియుండఁగా ఏమెల్లఁ= మేమందఱము పరివేష్టించి
= చుట్టి వత్తుము ఇట్లు మహేంద్రతుల్య = ఇంద్రునితో సమమగు విభవంబునఁ = భోగ
ముతో మహనీయుండవు = గొప్పవాఁడవు అగుచుఁ మహీచక్రంబుఁ = భూమండలమును
ఏలుము అని చెప్ప మఱియును

తా భూరాజ్యమునకెల్ల నీకుం బట్టాభిషేకముచేసినపైనుత్సవమున మొదట వెడలునప్పుడు
ధర్మరాజు యువరాజ్యమునకుం బట్టాభిషిక్తుఁడై నీరథమునం గూర్చుండి నీకుఁ దెల్లనిచామర
ములు వీవఁగా భీమసేనుండు దెల్లనిగొడుగును బట్టఁగా నర్జునుండు సారథియై రథముం దోలు
చుండఁగా ద్రుపదరాజును విరాటరాజును యాదవులును మొదలగు రాజులును నకులసహదేవు
లును నభిమన్యుండు నుపపాండవులును మిక్కిలి చేరిరాఁగా మేమందఱమును వెంటంబెట్టవత్తుము
దేవేంద్రునకుఁ గలయంతటి భోగముతోఁ బూజ్యుండవై భూమండలమంతయు నేలుమని చెప్పి
మఱియును

క పాంచాలరాజపుత్త్రియు, నంచితముగ నిన్నుఁ బొందు ♦ నారవవరుసన్
సంచితపుణ్యుఁడ వీ వొక, యించుకయును వేఱు సేయ ♦ కేతెమ్మెలమిన్

టీ పాంచాలరాజపుత్త్రియుఁ = ద్రౌపదియును అంచితముగన్ =ఇంపుతో ఆఱవవ
రుసన్ = ఆఱవభర్తగా, నిన్నున్. పొందున్ సంచితపుణ్యుఁడవు = పుణ్యముం జేసినవాఁడవు
ఈవు = నీవు. ఒకయించుకయున్ = కొంచెమేనియు వేఱుసేయక = భేదముం బెట్టుకొనక
వడిన్ = శీఘ్రమున. ఏతెమ్ము = రమ్ము

తా ద్రౌపదియు నిన్ను మిక్కిలి యిష్టపడి యాఱవభర్తగా నుంచుకొనును నీవుపుణ్య
ముం జేసినవాఁడవు మనస్సునఁ గొంచెమేని శంకింపక శీఘ్రమున నావెంటం జనుదెమ్ము! కర్ణుఁడ!

కర్ణుఁడు శ్రీకృష్ణునకుఁ దగినయుత్తరంబు లిచ్చుట

వ ఇట్లనఁ గుంతి కి సమస్తబంధుమిత్రులకుఁ బ్రియంబగు ననిన విని రహస్యం
బుగా రాధేయుండు మాధవున కిట్లనియె

టీ ఇట్లు అయినన్ కుంతికిన్ సమస్త బంధుమిత్రులకున్ ప్రియంబగున్ = సంతోషము గలుగును అనినన్ విని రహస్యంబుగాన్ రాధేయుండు = కర్ణుఁడు మాధవునకున్ ఇట్లు అనియెన్

తా ఇట్లు సెలవిచ్చిన కుంతికిని మన బంధువులకును మిత్రులకును మిక్కిలి సంతోషము గలుగును అని శ్రీకృష్ణుండు పలుకఁగాఁ గర్ణుండు రహస్యముగా నాతని కిట్లనియెను

చ వెడవెడ యేనుఁ దొల్లి యిది ♦ వింటి ననుం గని కుంతి యెంతయుం
జెడ నదివైచి పోయెఁ గృపఁ ♦ జేకొని సూతుఁడు దెచ్చి తాను మున్
గొడుకులఁ గాన కున్కిఁ బ్రియ ♦ కుం దగ నిచ్చినఁ జేఁపెఁ జన్నుల
వ్వుడఁతియు నప్పు డాదిగ శు ♦ భస్థితిఁ బెంచెఁ బ్రయత్నశీలయై

టీ నేను తొల్లి=పూర్వము ఇది వెడవెడన్ = కొద్దికొద్దిగా వింటిన్ ననున్ కని. కుంతి నిర్దయన్ = దయమాలి నదిన్ = ఏటిలో చెడన్ = నశించునట్లు వైచిపోయెన్ = వేసిపోయెను సూతుఁడు = అను బెస్తవాఁడు తాను మున్ కొడుకులన్ కానకున్కిన్ = లేనివాఁడైనందున ననున్ కృపన్ = దయతో చేకొనితెచ్చి ప్రియకున్ = భార్యకు తగన్ ఇచ్చినన్ చన్నులు చేఁపెన్ = పాలుగ్రుమ్మరిల్లెన అప్పుడఁతియున్ = ఆచిన్నది అప్పుడాదిగన్ = అదిమొదలు ప్రయత్నశీలయై = పట్టుదలగలదై శుభస్థితిన్ = మంచిదశలోనుంచి పెంచెన్

తా స్వామీ! నే నీవిషయమును ముందు కొంచెముకొంచెముగా వినియున్నాను. కుంతీదేవి నన్నుంగని నిర్దయతో నదియందుఁ జచ్చునట్లు పడవైచిపోయెను కొడుకులు లేనందున సూతుండు నను జూచి ప్రేమతో నెత్తుకొనివచ్చి రాధయను తనభార్య కీయఁగా నాచిన్నదానికిఁ జన్నులనుండి పాలు గ్రుమ్మరిల్లెన అదినుండి యాయిల్లాలు మిక్కిలి శ్రద్ధతో మంచిదశయందుంచి ననుం బెంచెను

క మూత్రపురీషంబులు దమ, గాత్రములం దింక వారు ♦ గౌరవ మెసఁగం
బుత్త్రుండని సంవర్ధిత, గాత్రునిఁ గాఁ జేసి రింత ♦ కాలముఁ గూర్మిన్

టీ మూత్రపురీషంబులు = మూత్రమును మలమును తమ గాత్రములందున్ = తమశరీరములపై ఇంకన్ = అంటుచుండఁగా వారు ఆభార్యాభర్తలు గౌరవ మెసఁగన్ = మన్ననతో పుత్రుండని = కొమారుఁడని ఇంతకాలమున్ సంవర్ధితగాత్రునిగాన్ = వృద్ధిపొందిన దేహము గలవానినిగా చేసిరి.

తా ఆదంపతు లిద్దఱును నామలమూత్రములు వారిదేహములం గిమిడిపోవునట్లు మిక్కిలి మన్ననతోఁ దమకొమారుండను తలంపున నేఁటివఱకును వృద్ధిపొందిన శరీరము గలవానిని గాఁ జేసిరి.

క. నేఁ డింక నెఱిఁగి యెరవుల
వాఁడఁ గదా యనుచు నేను • వారిం దొలంగం
బోఁ డిమి సెడదే మదిఁ గడు
వాఁడి గలదె నాకు సకల • వారిజనాభా

టీ. నేఁడు ఎఱిఁగి = తెలిసికొని. ఇంకన్ = ఇటుపై ఎరవులవాఁడఁగదా = పొరుగునుండి వచ్చినవాఁడనని అనుచున్ వారిన్ తొలంగన్ = విడచుటచే పోఁడిమి = ధర్మము చెడదే = నశింపదా అకట = అయ్యో వారిజనాభా = కమలమును నాభియందుఁగలవాఁడా నాకున్ మదిన్ = మనస్సున కడున్ = మిక్కిలి వాఁడిగలదె = పౌరుషముండునా?

తా. శ్రీకృష్ణస్వామీ! నేఁడు కుంతీకుమారుఁడనని యెఱింగి నేను వీరిబిడ్డను గాను పొరుగింటివాఁడను గదా యని తలంచి వారిని విడిచితినేని ధర్మము లోకమున నిలుచునా! నాకుం బౌరుష మేమాత్రమైన నుండునా?

వ. వృద్ధోపసేవనంబును ధర్మసంవేదనంబునుం గలవాఁడ వని నన్ను నీవ చెప్పితివి రాధయు సూతుండును నాకు జాతకర్మాదిసమస్తసంస్కారంబులు నిజకులోచితంబుగా నాచరించి రట్టితల్లిదండ్రులకుఁ బుత్రకృత్యంబులు నిర్వర్తింపక వారలం బాసి యేను వచ్చుట ధర్మంబగునే యని పలికి వెండియు

టీ. వృద్ధోపసేవనంబును = పెద్దలగువారిని సేవించుటయు ధర్మ = న్యాయమును సంవేదనంబును = ఎఱుకుటయుం గలవాఁడవని నన్నున్ నీవ = నీవె చెప్పితివి రాధయున్ సూతుఁడును జాతకర్మా సంస్కారంబులు = పుట్టినదినముమొదలుకొని చేయవలయు వైదికవిధులన్నియు సముచితంబుగన్ = తగునటుల ఆచరించిరి = చేసిరి అట్టితల్లిదండ్రులకున్ పుత్రకృత్యంబులు = కొడుకులు చేయవలయు కార్యములు నిర్వర్తింపక = చేయక వారలన్ పాసి = విడచి ఏను వచ్చుట ధర్మంబగునే = న్యాయమగునా! అని పలికి వెండియు = మఱియును

తా. శ్రీకృష్ణమూర్తీ! పెద్దల సేవించువాఁడవు న్యాయముయొక్క స్వరూపము నెఱింగినవాఁడవు నని నీవే చెప్పితివి నా తల్లిదండ్రులగు రాధయు సూతుండును నాకు చేయవలయు వైదికకర్మలన్నియు బాల్యమునుండియుం దగువిధమునం జేసిరి అట్టితల్లిదండ్రులకుఁ గొడుకులు సేయవలయు కార్యములు చేయక వారిని విడచివచ్చుట న్యాయమా! అని పలికి మఱియును

క. సోదరులుఁ బ్రియులు ననుజులు, నాదెసఁ బెక్కండ్రు వారి • నందఱ విడువం
గా దని యూహింపక దా, మోదర నన్నిట్లు పిలుచు • టుచితమె చెపుమా

టీ. సోదరులు = అక్కచెల్లెండ్రు ప్రియులు = ఇష్టులు నాదెసన్ = నాకు పెక్కండ్రు = అనేకులున్నారు వారిన్ అందఱిన్ విడువన్ = విడచుట కాదని = తగదని ఊహింపక = యోచింపక దామోదర నన్నున్ ఇట్లు పిలుచుట. నీకున్ ఉచితమె = తగునా?

తా. శ్రీకృష్ణమూర్తీ! నాకు నక్కచెల్లెండ్రును దమ్ములును మిత్రులు ననేకులున్నారు వారినందఱ నేన విడువం దగదని యోచింపక నన్ను నీవెంటవచ్చి పాండవులతోఁ గలియుమనుట నీకు ధర్మమగునా?

వ. అదియునుంగాక

ఉ. సూతసుతుండు వీఁడనన్ ♦ సోదరుల తమ్ములఁగంటె నాకు సం
ప్రీతి యొనర్చి తేజమును ♦ బెంపును నాఁటికి నాఁటి కగ్గలం
బై తనరార నన్నుఁ దన ♦ యంతటివానిఁ జేసి యుండ నే
నే తగవేది యీ కురుకు ♦ లేశ్వరుఁ బాయుదు ముట్టవచ్చినన్

టీ. వీఁడు సూతసుతుండు = బెస్తవానికొడుకు అనన్ తమ్ములకంటెన్ సంప్రీతి యొనర్చి = సంతోషము కలుగంజేసి తేజము = ప్రతాపమును పెంపును = వృద్ధియును నాదెసన్ = నాయెడ నాఁటినాఁటికిన్ = దినములు జరుగఁగా ఇమ్మైన్ = స్థిరపడినవై తనరారన్ = వ్యాపించఁగా నన్నున్ తనయంతటివానిసిన్ చేసియుండన్ ముట్టవచ్చినన్ = ~~తాకుటకువచ్చినప్పుడు~~ నేనే తగవేది = న్యాయమునుదప్పి ఆకురుకులేశ్వరున్ = దుర్యోధనుని పాయుదున్ = తొలఁగుదును

తా. బెస్తవాని కొడుకని చులకనసేయక తనతమ్ములకంటె నాకధికసంతోషముగలుగునట్లు చేసి నానాఁటికి నాయందుఁ గాంతియుం గౌరవమును వృథమై వృద్ధియగుచుండఁగా నన్నుం దుర్యోధనుండు తనయంతటివానింగఁ జేసెను నన్నుఁ దాకి దాకునట్లువచ్చినను దప్పువక నేనే దూరముగాఁ దొలంగువాఁడన

క. నను నయ్యర్జునునకు నెదు,రని పెద్దయు నమ్మి యుండు ♦ నక్కట దుర్యో
ధనుఁ డానమ్మిక వమ్ముగఁ, జను నే పాండవుల గలయఁ ♦ జన నా కనఘా

టీ. అనఘా = పాపమంటనివాఁడా! దుర్యోధనుఁడు ననున్ అయ్యర్జుననకున్ ఎదురని = యుద్ధమునకుం జాలుదునని పెద్దయున్ = మిక్కిలి నమ్మియుండున్ అక్కట = అయ్యో! ఆనమ్మిక వమ్మై = వ్యర్థమై పోవన్ = పోవునట్లు పాండవులన్ కలయన్ = చేరుట నాకున్ చనునె = తగునా?

తా. పాపములనెఱుంగనివాఁడా! దుర్యోధనుం డర్జునునితో నెదిరించి యుద్ధము సేయుటకు నేనే చాలినవాఁడనని మిక్కిలి నమ్మికతో నున్నాఁడు అయ్యో! ఆయాశను మంటిలోఁ గలిపి పాండవులతోఁ గలియుట ధర్మమగునా?

ఆ. ఏను నర్జునుండు ♦ నెక్కటెక్కటిఁ దలపడకయున్న నగరె ♦ పుడమిజనము
లందు నాదువచ్చు ♦ టతనికి నపకీర్తి, యనిన నాకు వేఱ ♦ యడుగ నేల

టీ. ఏనున్ = నేనును అర్జునుండు ఎక్కటెక్కటిన్ = ఒంటరులముగానె తలపడక యున్నన్ = యుద్ధమున పోట్లాడకుంటిమేని పుడమిజనులు = లోకములోని ప్రజలు నగరె = నవ్వరా? అందున్ = ఆచటికి నేనువచ్చుట అర్జునునన్ అపకీర్తి = కీర్తికిహాని, అనినన్ = అనందగియుండఁగా నాకున్ వేఱ = ఇతరముగా అడుగనేల = అడుగవలసిన దేమియున్నది

తా. అర్జునుండును నేను నొంటరులముగానె యెదుర్కొని పోరాడకుంటిమేని లోకములోనివారు నవ్వరా! నేనచటికివచ్చి వారిలోఁ గలియుట యర్జునుని యశస్సునకు లోపకరమని చెప్పందగియుండఁగా నాకును నవమానమనుట సంశయమైన విషయమా!

క హితముపదేశించితి వీ, వతినిర్మలబుద్ధి వగుట • నైనను నిది నా
మతి సొరదు రహస్యము ర, క్షితముగఁ బాటింపుమయ్య • చిత్తములోనన్

టీ నీవు అతినిర్మలబుద్ధివగుటన్ = నిర్దోషమగు బుద్ధిం గలవాఁడవగుటచే, హితమున్ = నామేలును ఉపదేశించితి = బోధించితివి అయినను ఇది నామనస్సున చొరదు చిత్తములోనన్ = నీమనస్సున రహస్యము రక్షితముగన్ = మర్మముగ పాటింపుము = గమనింపుము

తా నీవు నిర్దోషమగు హృదయముం గలవాఁడవైనందున నామేలుంగూర్చి బోధించితివి అయినను నామనం బిట్టివిషయమునకు సమ్మతింపకున్నది రహస్యమును మాత్రము నీమనంబున మర్మముగా నుంచుము

వ అది యేమిటి కంటేని

తే ధర్మతనయుండు దాను నా • తమ్ముఁడగుట
యెఱింగెనేనియు సామ్రాజ్య • మేలపూను
నట్టిధార్మికుఁ డాధి ప • త్యంబుఁ జేయ
వే వదే శాశ్వతంబుగ • వసుధ యెల్ల

టీ ధర్మతనయుండు తాను నాతమ్ముఁడు అగుట ఎఱిఁగెనేనియున్ = తెలిసిన యెడల సామ్రాజ్యమున్ = ప్రభుత్వమును ఏలపూనడు = ఎందుకుధరించడు అట్టి ధార్మికుఁడు = అటువంటి పుణ్యపురుషుఁడు శాశ్వతమైయుండన్ = స్థిరమైయుండునట్లుగా వసుధకెల్లన్ = భూమికంతటికి ఆధిపత్యంబున్ - అధికారమును చేయవలదె = చేయనక్కరలేదా!

తా ధర్మజుండు తాను నాతమ్ముండగుట యెఱింగినయెడల రాజ్యము నేలుటకుఁ దానెంత మాత్రమును సమ్మతింపఁడు ఇట్టి సద్గుణసంపత్తి గలిగినపుణ్యాత్ముండగునాతండు భూమియంతయు శాశ్వతముగ నేలవలయుంగాని నాబోటివానికట్టియోగ్యత గలదా!

క అనుజులు ఋత్విజులుగ నీ, పని యిటు సేయు మని నీవు • పద్రష్టవు గా
విను కురుకుమారపశువిశ, సనము రణయజ్ఞ మతఁడు • సమ్మతిఁ జేయున్

టీ. అనుజులు = తమ్ములు ఋత్విజులుగన్ = వేదమంత్రములం జెప్పెడువారుగను ఈ పనిన్ ఇటు చేయుము అని నీవు సాపద్రష్టవుగాన్ = విచారణకర్తవుగా నుండఁగా కురుకుమార = కౌరవులను పశు = యజ్ఞపశువుల విశసనమున్ = చంపుటచేత అతఁడు రణయజ్ఞమును సమ్మతిన్ = ఇష్టముతో చేయున్ = చేయంగలాఁడు

తా తమ్ములు వేదమంత్రములంజెప్పు ఋత్విక్కులుగను నీవు కార్యములుసమర్థింపు వాఁడుగను నేర్పడి ధృతరాష్ట్రపుత్రులను యజ్ఞపశువులుగా బంధించి ధర్మజుండు వపనువలిచి నిప్పునవేల్చి యుద్ధమను యజ్ఞము జేయును

వ దానం బుణ్యభూమి యగుకురుక్షేత్రంబున మముఁబోంట్లెల్లను సద్గతి వడయుదురుగాక యనినవిని వసుదేవనందనుండు సూతనందనున కిట్లనియె

టీ దానన్ = ఆయజ్ఞముచేయుటచే. పుణ్యభూమియగు కురుక్షేత్రంబునన్. మముబోంట్లెల్లను సద్గతిన్ = పుణ్యలోకములను. పడయుదురు = పొందుటతప్పదు అనినన్. విని వాసుదేవుండు సూతనందనునకున్ = కర్ణునకు ఇట్లు అనియెన్

తా॥ ఆ యుద్ధముచేఁ బుణ్యభూమి యగు కురుక్షేత్రమున మాపోటివారికెల్లఁ బుణ్యలోక ప్రాప్తిగలుగును అని చెప్పఁగా విని శ్రీకృష్ణుండు నర్జునకిట్లనియె

మ॥ దయ నాయాడినమాట గైకొనవు సంతాపంబుఁ దెచ్చుంజుమీ
స్మయ (1) మెట్లుం దుది నీకు నర్జునునితో మాత్సర్యమైనం బరా
జయ మొండెన్ మృతి యొండెఁ గాక గెలువన్ శక్యంబె పెక్కండ్రకిం
తియకాలం బయియుండ నిమనము శాంతిం బొందఁగా నేర్చునే

టీ॥ దయన్ = దయతో నాయాడినమాటన్ = నేనుజెప్పినమాటను గైకొనవు = గ్రహింపకున్నావు సంతాపంబు = దుఃఖము తెచ్చుంజుమీ = కలుగకపోదు స్మయము = అహంకారమనునది ఎట్లున్ = ఏవిధముననైనను తుదిన్ = నాశహేతువు అర్జునునితోన్ మాత్సర్యమైనన్ = ద్వేషము గలిగినచో పరాజయమొండెన్ = ఓడుటయో మృతియొండెన్ = చచ్చుటయో కాక గెలువన్ శక్యంబె = జయింపసాధ్యమా! పెక్కండ్రున్ = అనేకులకు ఇంతియకాలంబై = ఇదియొకడపటికాలమై ఉండెన్ నిమనము శాంతింబొందఁగా నేర్చునె = నెమ్మదిపడం గలదా!

తా॥ నీయందలిదయచే నేను జెప్పినమాటలు నీవు గ్రహింపనేరకున్నావు దుఃఖము పొందుదువు సుమా గర్వమనునది యెవ్వరిని బాగుపడనీయదు నీవు నర్జునునకు ద్వేషముపెట్టినచో వానిచే నీవోడుటయో చచ్చుటయో తప్పదు జయించుటకు నెవ్వనంగానేరదు అయ్యో! పెక్కండ్రు జనులు గతించుకాలము సమీపించియుండఁగా నీవేలతగ్గెదవు

క॥ గాండీవముఁ గవదొనలు న, ఖండితదివ్యాస్త్రములు నొగలపై నేనుం
జండభుజబలము నై యు, ద్దండతనరుఁ డెదిరి నెదురఁ దరమే నీకున్

టీ॥ గాండీవము = అనుధనుస్సును కవదొనలున్ = రెండమ్ములపొదులును అఖండితదివ్యాస్త్రములును = దేవతలచే నీయంబడిన యమోఘాస్త్రములును నొగలపైన్ నేనున్ చండ = ఉగ్రమగు భుజబలమునై = భుజములయందలి బలముంగలిగి నరుఁడు = అర్జునుఁడు అదరన్ = తనరఁగా ఎదురన్ = ఎదిరించుటకు నీకున్ తరమె = సాధ్యమా!

తా॥ గాండీవమను గొప్పవిల్లును రెండుభుజములక్రిందను రెండమ్ములపొదులును దేవతలచే ననుగ్రహింపఁబడిన యమోఘాస్త్రములను సారథ్యముం జేయుచుఁ దేరినొగలపై నేనును గలిగి యుగ్రమగు భుజబలముతో నర్జునుండు పైఁబడఁగా మాయెదుట నిలుచుటకు నీకు సాధ్యమగునా? కర్ణా!

వ॥ ఎల్లభంగులం బాండవుల గెల్తు రదియట్లుండె నీవు పొమ్ము పోయి సుయోధనునకును గురుభీష్మాదులకును మీకుందోడువచ్చినరాజుల కందఱకుం జెప్పు మిమ్మాసంబు సౌమ్యంబై శీతోష్ణంబులులేక పుష్పఫలోపేతంబును సమగ్రధాన్యంబును సులభయవసేంధవంబును నగుచు నొప్పియున్నయది యేడెనిమిదిదివసంబులకు నమావాస్యవచ్చు నది పుణ్యదినంబు నాఁడు భండనంబు గావలయు ననినఁ గానీనుండు కమలనాభున కిట్లనియె

టీ. ఎల్లభంగులన్ = సర్వవిధములచేతను పాండవుల = పాండవులె గెల్తురు అది యట్లుండె నీవు పొమ్ము సుయోధనునకును గురుభీష్ములకును మాకున్ తోడువచ్చిన రాజులకున్ అందఱకున్ చెప్పుము ఇమ్మాసంబు = ఈ నెల సౌమ్యంబై = శాంతమై సమశీతోష్ణంబై = చలియు వేడిమియుసమమై పుష్పఫలోపేతంబును = పువ్వులం బండ్లనుగలదియు, సమగ్రధాన్యంబును = ధాన్యము మెండుగఁగలదియు సులభ = కష్టములేక దొరకునట్టి యవసైంధవంబుగలిగి = గోధుమలు ఉప్పును గలదియగుచు, ఒప్పియున్నయది ఎనిమిది దివసంబులన్ = దినములలో అమావాస్యవచ్చున్ అదిపుణ్యదినంబు నాఁడు భండనంబు = యుద్ధంబు కావలయున్. అనన్ కానీనుండు = కన్యకం బుట్టినవాఁడు కమలనాభునకున్ ఇట్లనియెన్

తా. సర్వవిధములచేతను పాండవులే జయింతురు ఆమాటయటుంచి నీవు దుర్యోధనుని తోడను ద్రోణభీష్ములతోడను మాకు యుద్ధమున సహాయముంజేయవచ్చియున్న రాజులందఱితోడను నీమాసంబు చలనగానున్నదై చలియు నెండయుసమానమై ఫలములు పుష్పములువిశేషముగఁగలిగి ధాన్యములు మెండుగఁగలిగి గోధుమలు లవణము సులభముగలభించునదై యున్నది. ఎనిమిది దినములనాఁటి కమావాస్యవచ్చుచున్న ది పుణ్యదినంబగుటచే యుద్ధము నాఁడుప్రారంభింపవలయును అని శ్రీకృష్ణుఁడు నిశ్చయింపఁగాఁ గర్ణుండిట్లనియెను

క. కలవు నిమిత్తస్వప్నం, బులు కౌరవపాండవులకుఁ బోరగు దానన్
గెలు పయ్యుధిష్ఠిరునకును, గలదెఱుఁగుదు నీవు సెప్పఁగా నేమిటికిన్

టీ. నిమిత్తస్వప్నంబులు = యుద్ధముకలుగు ననుటకు హేతువులగు కలలు కలవు = కలిగి కౌరవపాండవులకున్ పోరగున్ = యుద్ధముగలుగును దానన్ = ఆయుద్ధమున గెలుపు ఆయుధిష్ఠిరునకున్ కలదు ఎఱుఁగుదున్ నీవు చెప్పఁగాన్ ఏమిటికిన్

తా. యుద్ధము జరుగుననుటకు హేతువులగు కలలువచ్చుచుండినవి కౌరవపాండవులకు జరుగఁబోవు యుద్ధమున ధర్మరాజునకు జయముగలుగును ఈమాత్రము నాకుం దెలిసియున్నది నీవు చెప్పనక్కఱలేదు

క. అట్లుగాన నదా యె నందురానని పలికి వ ెండియును

క. దీనికి మూలము శకునియు, నేనును దుశ్శాసనుండు నింతియ కుంతీ
సూనులు వారలు గలసిన, రానేరఁగవచ్చు నాకు రాజీవాక్షా

టీ. దీనికిన్ = ఈయుద్ధమునకు మూలము = కారకులము శకునియున్. నేనున దుశ్శాసనుండు ఇంతియు = ఇంతమాత్రము రాజీవాక్షా = కమలములవంటి కన్నులంగలవాఁడా! కుంతీసూనులున్. వారలున్ కలిసినన్ నాకున్ రానేరఁగవచ్చున్ = పాండవులతోఁగలియ రావచ్చును.

తా. శ్రీకృష్ణా! ఈయుద్ధమునకు శకునియు నేనును దుశ్శాసనుండును గారణభూతులమై యున్నాము రెండుతెగలవారును గలిసిరేని నేను నీవుచెప్పినట్లు పాండవులలోనికి రాఁదగియుండును

వ. ఈసమరసముద్రంబు గడవనీఁది నిన్నుంగనియెదఁ గాదేని యూర్ధ్వలోకంబు నంగాంచెద నీవింక నేమియుం బలుకకుము పనివినియెదనని కౌఁగిలించుకొని

యట్లుకాక పొమ్మని విష్ణుండు వీడ్కొలు [illegible] రథాను [illegible]
కనకరత్నమయంబగు తనయరథంబెక్క [illegible]
సాత్యకిం గనరథంబెక్కించికొని దారుకుండును [illegible]
లికి లలితాటోపకలితుండగు [illegible] యె [illegible] నెమకుండ [illegible]
బాండురాజమహిషిపాలికిం జని యిట్లనియె

టీ ఈసమరసముద్రంబున్ = యుద్ధమను సముద్రము కపటన్ = [illegible] ఈది = ఈదుకొని నిన్నున్ కలియుట్ = మాచెదవు కాకేని = [illegible] నజయించి బడితివా ఊర్ధ్వలోకమునన్ = స్వర్గలోకమున [illegible] = [illegible] నీవు ఇంకన్ ఏమియున్ = [illegible] పలుకకుము = చెప్పకుము పనివింటి = పోయివచ్చెదను అని [illegible]లించుచుండినన్ అట్లుకాక = [illegible] పొమ్ము [illegible] విష్ణుండు వీడుకొలుపన్ = పంపంగా రాదేయుండు [illegible] కను చేసి కనకరత్నమయంబగు తనయురథం బెక్కి [illegible] తుండును సాత్యకిన్ తనతేరెక్కించుకొని దారుకున్ = [illegible] పోనిమ్ము పోనిమ్ము అని పలికి లలిత = సొంపైన ఆటోపము [illegible] వాడు అగుచున్ చనియెన్ అట్టియెడన్ [illegible] విషాదంబుతోన్ = [illegible] పాండురాజమహిషిపాలికిన్ = కుంతీదేవి దగ్గరకు చని ఇట్లనియె

తా శ్రీకృష్ణా! యుద్ధమను సముద్రము మండుచున్నది కదా దీనిలో [illegible] గట్టెక్కితివా యిచటనే నిన్ను జూతును ఈదు [illegible] లేక యీసముద్రమున [illegible] సర్వేశ్వరుండగు నిన్ను బరలోకమునం గాంచెదను నీవు [illegible] యింక [illegible] కుము పోయివచ్చెదను అని [illegible]లించుచుండిన యట్లే పోయిరమ్మని శ్రీకృష్ణుండు [illegible] పంగాం గర్ణుండు రథంబునుండి దిగి రత్నములుచెక్కిన [illegible] ప్రకాశించుచున్న [illegible] రథంబుపై నెక్కి హస్తినాపురికిం జనియె కృష్ణుడు [illegible] సాత్యకిని దన [illegible] కొని సారథిం జూచి త్వరగాం [illegible] విదురుని [illegible] జనియెను ఇం [illegible] రుండు మిక్కిలి దుఃఖముం జెందినవాడై పాండు [illegible] [illegible] యామెతో నిట్లనియెను

ఉ. అక్కట కౌరవాన్వయ సు ♦ హార్ణవ [illegible] పుట్టెనిం
దొక్కరుండైనం గేశవు ♦ హిత [illegible] కొరకు [illegible]
డెక్కటి దాన చాలుండము ♦ నిగ్రహ తీవ్రశ [illegible]
పెక్కిన పాండునందను ♦ యేత్తెఱం దొల్లియం దారెఱుంగరె

టీ అక్కట = అయ్యో! కౌరవాన్వయ = కురువంశమను మహార్ణవము = [illegible] ద్రము ఇంకెడునట్లు పుట్టెన్ ఇందున్ = ఇప్పటివారిలో ఒక్కరుండైనన్ [illegible] కిన్ = శ్రీకృష్ణుని [illegible] మేకొనంజయ్యెన్ = సమ్మతింపం [illegible] నుండు ఎక్కటిదాన = తానొక్కడె [illegible] తీవ్రశరాగ్నిన్ = [illegible] బాణములందుం బుట్టిన యగ్నిచే కాల్పన్ చాలున్ పెంపెక్కిన = వృద్ధినొందిన పాండు

నందనుల ఏడ్తెఱక్ = పూనికను (పరాక్రమము) కొల్లియున్ = పూర్వముగూడ తారు = తాము ఎఱుంగరే = ఎఱుంగరా?

తా॥ అయ్యయ్యో! విశాలమగు కురువంశమను సముద్రము మింపునట్టి సమయము వచ్చినది ఇచటి వారిలో నొక్కండైనను శ్రీకృష్ణమూర్తి యొక్క మేలు మాటను గౌరవింపక పోయెను కఠినమైన బాణములవలనం బుట్టిన యగ్నిచేఁ దమ్ముండతో గాల్చుటకు నర్జునుండొక్కఁడె చాలును శక్తిసంపన్నులగు పాండవుల పూనిక నింతకును నీ కౌరవు లెఱుంగకయున్నారా?

తే॥ అన్ని వడియును బంధుక్ష ♦ యంబు సేయ
నొల్ల కెల్ల విధంబుల ♦ నుపశమించ
గోరి రప్పాండవేయులు ♦ వారి కట్టి
దొసఁగు వచ్చునె తులువల ♦ తోడఁ బుట్టి

టీ॥ అన్ని వడియును = అన్ని కష్టములనుభవించియు బంధుక్షయంబున్ = చుట్టముల నాశనమును చేయనొల్లక = చేయుటకిష్టము లేక అప్పాండవేయులు ఎల్లవిధంబులన్ = సర్వవిధములచేతను ఉపశమించ = శాంతిని కోరిరి తులువలతోడఁ బుట్టి = దుష్టులగు జ్ఞాతులై ఇట్టి దొసఁగు వచ్చునె = ఇట్టి కష్టమునకుఁ బాత్రులైరి సుమా!

తా॥ కౌరవులచే నెన్ని విధముల భంగపడియును పాండుపుత్రులు బంధువులం జంప నిచ్ఛ లేక శాంతినే కోరిరి పాపాత్ములగు నీ కౌరవులను దాయాదులుగాఁ బుట్టినందున నెంత కష్టమునకుఁ బాత్రులైరి సుమా!

వ॥ అని వెండియు నివ్విధంబు మాటలఁ బాండవులకుఁ గయ్యంపుటలజడి యైనవగపు దోఁపనాడుచుం గొండొకప్రొద్దు నిలిచి నిజనివాసంబునకుం బోయిన యనంతరంబ యిట్లని వితర్కించె.

టీ॥ అని వెండియున్ = మఱియును ఇవ్విధంబునన్ పాండవులకున్ కయ్యంపుటలజడి = యుద్ధసంబంధమగు దుఃఖము అయినవగపు = కలుగుచున్నది వ్యసనము దోఁపన్ ఆడుచున్ = చెప్పుచు కొండొకప్రొద్దు = కొంతసేపు నిలిచి నిజనివాసంబునకున్ = తనయింటికి పోయిన అనంతరంబ = పిమ్మట కుంతి ఇట్లని వితర్కించెను

తా॥ అని యిట్టిమాటలచేతఁ బాండవులకు యుద్ధముం జేయుటయను దుఃఖము సంప్రాప్తించి యున్నదని తనమనంబునం గలుగు ఖమున్ వెల్లడసేయుచుం గొంతకాలముండి విదురుఁడు తనయింటికిం బోయెను పిమ్మటఁ గుంతీదేవియును దనమనంబున నిట్లని యోచించుచుండెను

మ॥ తమవారిన్ సిరికై వధించు టిది స♦ద్ధర్మంబె యక్లేశకృ
త్యమె తాఁ గయ్యము ద్రోణభీష్మకృపక ♦ ర్ణాటోపముల్ మాన్పు ట
ల్పములం దీఱునె యందు నర్జునియు ♦ ల్లం బెప్పుడుం గ్రోధదీ
ప్తము భీమాదులమీఁదఁ దక్కొరుల కు ♦ త్సాహంబు లే దాజికిన్

టీ॥ తమవారిన్ సిరికై = సంపదకై వధించుట = చంపుట ఇది సద్ధర్మంబె = ఉత్తమ ధర్మమా! కయ్యము = యుద్ధము అక్లేశకృత్యమె = కష్టములేని కార్యమా! ద్రోణభీష్మకృపకర్ణాటోపముల్ = ద్రోణుఁడు భీష్ముఁడు కృపాచార్యుఁడు కర్ణుఁడు వీరల యాటోపములు

మాన్పవచ్చునె = నివర్తిచేయ సాధ్యమా! అల్పములం దీఱునె = స్వల్పమున నయుకార్యమా!
అందుఁ = ఈ చెప్పఁగలుగరిలో అర్కజునియుల్లంబు = కర్ణుని మనస్సు భీమార్జునులమీఁదఁ
క్రోధదీప్తము = కోపము మండుచుండును తక్కొరులపై = తక్కిన శూరులకు ఆజిఁ =
యుద్ధమునకు ఉత్సాహంబు లేదు - పూనిక లేదు

తా॥ రాజ్యమునకై ఎపువులం జంపుట న్యాయమా! యుద్ధముఁ జేయుట క్రమము లేని కార్యమా! భీష్మద్రోణ కృపాచార్య కర్ణుల యావేశములను సహింప సాధ్యమగునా? ఈ నలుగురిలోఁ గర్ణుని హృదయము భీమార్జునులపై నెప్పుడు నాగ్రహముం గలిగియుండును. తక్కిన శూరులకు యుద్ధముసేయఁ గర్ణునికిం గలయంత పట్టుదల లేదు

వ॥ అని యిత్తెఱంగునఁ బెక్కులు చింతించికొని కర్ణునకుం బుట్టువు దెలిపి సహో
దరస్నేహం బావహించెద నట్లయిన నాహవంబువలని కడంక యుడుగకుం
డునె యనివిచారించి యతనిపాలికిం బోవ నిశ్చయించి యుచితప్రకారంబున
వెడలి యతం డనుష్ఠానార్థంబు భాగీరథికిం జనుటవిని తత్ప్రదేశంబున
కరిగి యతనికి జపకాలం బయి యునికిం జూచి వెనుకవలనం గూర్చుండఁ గొండొ
కసేపునకు జపంబుదీఱి కలయంగనుంగొని యమ్మహాదేవిం గాంచి కానీనుండు
సంభ్రమ వినయంబులతోడం జేరి సూతగోత్రంబును రాధేయనామంబు
నుం జెప్పి యభివాదనంబు సేసి నీవు విజయంచేసిన కార్యంబేమి నాకుం
జేయంగలపని యెయ్యది యానతిమ్మనినఁ గుంతి యేకాంతంబ కానీనుని
కిట్లనియె

టీ॥ అని ఇవ్విధంబునన్ పెక్కులు = అనేకములుగా చింతించికొని = యోచనచేసి కర్ణునకున్ పుట్టువున్ = వానిజన్మమును తెలిపి సహోదరస్నేహంబున్ = తోడఁబుట్టిన వారియెడనుండవలయు మైత్రిని ఆవహించెదన్ = కలిగించెదను అట్లైనన్ ఆహావంబువలని = యుద్ధమందలి కడంక = పూనిక ఉడుగకుండునె = తగ్గకయుండునా అని విచారించి = యోచించి అతనిపాలికిన్ = వానిదగ్గఱకు పోవన్ నిశ్చయించి ఉచితప్రకారంబునన్ = తగునట్లు వెడలి అతండు అనుష్ఠానార్థంబు = కాలకృత్యములుచేయుకొఱకు భాగీరథికిన్ = గంగకు అరిగినాఁడని విని తత్ప్రదేశంబునకున్ = ఆచోటునకు అరిగి అతనికిన్ జపకాలంబు అయినన్ = అయినపిమ్మట చూచి వెనకవలనన్ = వెనకతట్టు కూర్చుండన్ కొండొకసేపునకున్ = కొంతకాలమునకు జపంబున్ తీఱిచి దిక్కులు = నాలుగుపార్శ్వములు కలయఁగనుంగొని అమ్మహాదేవిన్ = ఆగొప్పరాణిని కాంచి కానీనుండు = ఆమెకన్యగానున్నపుడు పుట్టినవాఁడు సంభ్రమ = త్వరతోడను వినయంబుతోడను చేరి = సమీపించి సూతగోత్రంబును = తన్నుఁ బెంచిన బెస్తవానిగోత్రమును. రాధేయనామంబును = తన్నుఁబెంచినరాధ కొడుకను పేరును చెప్పి అభివాదనంబుచేసి = మ్రొక్కి నీవు విజయంచేసిన = వచ్చిన కార్యంబేమి నాకున్ = నేను, చేయంగలపని ఎయ్యది ఎద్ది ఆనతిమ్మనినన్ = సెలవిమ్మని యడుగఁగా. కుంతి ఏకాంతంబ = రహస్యముగా కానీనునకున్ ఇట్లనియెను

తా॥ అని మనంబున బెక్కువిధంబుల నాలోచించికొని కర్ణునితోడ వాఁడు దనకుం బుట్టినవిషయముం జెప్పి తమ్ములయం దంతరంగమైత్రి పాండవులయెడ వానికిం గలుగు నట్లు చేసెదను దానివలనయింగాని యుద్ధము జరుగుటలంపు వానిమనంబునుండి తొలంగదని గట్టి పట్టుచేసికొని యింటనుండి కదలి కర్ణుఁడు ప్రాతఃకాలకర్మలు జేయ గంగానదికిం బోయెనని విని యచ్చోటునకుం జని వానిం గాంచియు నాతఁడు మంత్రములు జపించుచుండుటచే వానికార్యమగువఱకు వాని వెనుకప్రక్కఁ జూచుచుఁ బెయుండెను. కర్ణుఁడును దన కార్యంబు కాఁగా లేచి నలుదిక్కులుం జూచి యామహారాశిం గాంచి యామెను బెండ్లియగుటకుముందె సూర్యునివలనం బుట్టినయాకర్ణుఁడు దనుం బెంచిన బెస్తవానిగోత్రమును నాతల్లియొక్క నామముం జెప్పుచు సాగిలఁబడి మ్రొక్కి యమ్మా! మీరిచటి కేల దయచేసితిరి? నావలనం గాఁ దగుపని యేదియుం గలదా! సెలవిండని యడుగఁగాఁ గుంతిదేవి గవాస్యముల నిట్లనియెను

కుంతిదేవి కర్ణునకు నతఁడు దనపుత్త్రుం డగుట దెలుపుట

సీ. వినుము సూతాన్వయం♦బున నీవు పుట్టుట బొంకేను మాకుంతి♦భోజునింటఁ
గన్నియనాఁడు భా♦స్కరుని రావించితి వరమంత్రబలమున♦వచ్చి యతఁడు
సంప్రీతి నొసఁగంగ♦ జన్మించినాఁడవు నాకుఁ గావునఁ బాండు♦నందనుండ
వగుదు ధర్మస్థితి♦ నట్టినీ వితరులఁ గొలువ నేటికిఁ గురు♦కులవరేణ్య

తే. ధర్మతనయాదులైననీ♦ తమ్ములకును
ధార్తరాష్ట్రులకును నీవ♦ తగువిభుండ
వేలు మీలోక మెల్ల నీ♦ కేల రాధ
కొడుకితం డనుతక్కువ♦ కొడుకుఁగన్న

టీ. వినుము సూతాన్వయమునన్ = సూతునియింట నీవు పుట్టుట బొంకు = అసత్యము ఏను మాకుంతిభోజునింటన్ కన్నియనాఁడ = పెండ్లికిమును. భాస్కరునిన్ = సూర్యుని ఆరాధింపన్ = పూజింపఁగా వర = మునిచే నేను పొందిన వరముయొక్క మంత్రబలమునన్ = మంత్రముయొక్క శక్తిచే అతఁడు వచ్చి సంప్రీతిన్ = సంతోషముతో ఒసఁగంగన్. నాకున్ జన్మించినాఁడవు = పుట్టితివి కావునన్ పాండునందనుండవు = పాండురాజుకొడుకవు ధర్మస్థితిన్ అగుదువు అట్టినీవు ఇతరులన్ కొలువన్ ఏటికిన్ కురుకులవరేణ్య = కురుకులమున నుత్తముఁడ ధర్మతనయాదులైన = యముని వరమునం బుట్టినయుధిష్ఠిరుఁడు మొదలగు నీతమ్ములకును ధార్తరాష్ట్రులకును = ధృతరాష్ట్రుని పుత్త్రులకును. నీవ = నీవె తగువిభుండవు = తగిన ప్రభుఁడవు ఈలోకమెల్లన్ ఏలుము = పాలనచేయుము కొడుకుఁగన్న = కొమారుఁడ. ఇతండు రాధకొడుకు అనుతక్కువ నీకున్ ఏల = ఎందుకు

తా. నాకొడుకా! వినుము సూతునియింట నీవు పుట్టితిననుట యబద్ధము నేను నా తండ్రియగు కుంతిభోజుని యింటనుండుకాలమున వివాహమునకుముందు మునివరుం డుపదేశించిన మంత్రమువలన సూర్యునిం బ్రార్థింపఁగా నాయన నాయం దనుగ్రహించి సంతానము నిచ్చు

టచే నీవు జనియించితివి కావున నీవును పాండుమహారాజునకు పుత్రుండవు యాముడు మొదలగుదేవతల యనుగ్రహముచె గలిగిన ధర్మరాజు మొదలగు నైదుగురును నీతమ్ములు గావున వారికిని ధృతరాష్ట్రపుత్రులకును నీవే ప్రభుడవు లోకమంతయు నివేయేలుము రాధకొడుకనుహీనస్థితి నీకేల?

క. అని పలికినయవసరమున నినబింబములోన నుండి ♦ యిది నిజ మిబ్భం
గిన నెగడవన్నమే లగు, ననువాక్యము వెడలెఁ గర్ణుఁ ♦ డాకర్ణింపన్

టీ॥ అనిపలికిన యవసరమునన్ ఇనబింబములోనన్ = సూర్యబింబమున ఉండి నిజము ఇబ్భంగిన్ = ఇట్లే నెగడవన్న = వర్తింపుము మేలగున్ అనువాక్యము కర్ణుఁడు ఆకర్ణింపన్ = వినుచుండఁగ వెడలెన్ = వినవచ్చెను

తా॥ అని కుంతిపలుకునప్పుడె సూర్యబింబములోననుండి కుంతిమాటలు సత్యము కావున నీమె చెప్పినట్లుచెసిన నీకు మేలగు ననువాక్యములు కర్ణునకు వినవచ్చెను

తే. దానివినియును నపుడు రా ♦ ధాసుతుండు
దిరుగఁబడని మనంబుతో ♦ ధీరవృత్తిఁ
దల్లికిట్లను నీమాట ♦ తథ్య మగును
నైన నొక్కటి సెప్పెద ♦ నవధరింపు

టీ॥ దానిన్ = ఆవాక్యమును వినియున్ అపుడు రాధాసుతుండు = కర్ణుఁడు తిరుగఁబడనిమనంబుతోన్ = మార్పుగలుగని మనస్సుతో ధీరవృత్తిన్ = ధైర్యమువిడువక తల్లికిన్ ఇట్లనున్ = ఇట్లుచెప్పెను నీమాట తథ్యము = సత్యము అగును అయినన్ ఒక్కటిచెప్పెదన్ అవధరింపు = వినుము

తా॥ ఆకాశమునుండి వచ్చినవాక్యములు వినియును గరుండు దనమనస్సును మార్చికొనక ధైర్యముతోఁ దల్లి ట్లనియెను నీవు చెప్పినమాట సత్యమేకాని నేను జెప్పెడుమాటను వినుము

క. క్షత్రియసంస్కారమునకుఁ, బాత్రముగా నీవు నన్నుఁ ♦ బాటింపవ యా
మాత్రఫలమునకు నికేఁ,బుత్త్రుఁడ ననివచ్చు టింకఁ♦బొసఁగునె చెపుమా

టీ॥ క్షత్రియసంస్కారములకు = రాచకొలమునఁ బుట్టినవారికిఁ జేయందగిన కర్మలకు పాత్రముగాన్ = తగువానినిగా నన్నున్ = నీవు పాటింపవ = గమనింపకపోతివి ఆమాత్ర ఫలమునకున్ = ఇంతమేలునకు నికున్ నేన్ పుత్త్రుఁడన్, అనివచ్చుట ఇంకన్ పొలునె= తగునా?

తా॥ రహస్యముగాఁగని ననుం బారవైచి వచ్చితివి కావున క్షత్రియులకుం జేయనగు జాతకర్మ మొదలగు కర్మలు నాకు లేకపోయినవి ఇంతటి యుపకారము నీవు చేసినందుకు నీకు నేను బుత్రుండనని నీవెంటవచ్చుట యిప్పుడు బాగైయుండునా?

వ. సూర్యానుగ్రహంబునంజేసి నిందయ్యంబుగాక తక్కనేనియు నాజన్మంబు పరమరహస్యంబై యున్నది దీనిఁ బ్రకాశంబుసేయుట మన కెంతమే లట్లుంగాక

టీ. సూర్యప్రభావంబునరిజేసి = సూర్యుని మహిమచేత నింద్యంబుగాక తక్కనేని యున్ = దూష్యముగాకపోయినను. నాజన్మంబు పరమరహస్యంబై ఉన్నయది దీనిన్ ప్రకాశంబుసేయుట = వెల్లడిసేయుట మనకున్ ఎంతమేలు = మేలుగాదు అదియునుం గాక

తా సూర్యుని మహిమచే నికార్యము దూషింపరానిదైయున్నను నాపుట్టువు మిక్కిరహస్యముగానున్నది దీనిని వెల్లడిసేయుట మనకుమేలుగాదు మఱియును

ఆ విజయువిక్రమంబు ♦ విఖ్యాత మై యుండ, నేను గొంతికొడుక♦భానుజుండ ననుచు నతనిఁ జేర ♦ నరిగిన నతనికి, వెఱచి పోయె ననరె ♦ వేయు నేల

టీ విజయువిక్రమబు = అర్జునుని విశేషశక్తి విఖ్యాతమై = పేరుపొంది ఉండక్ = ఉండఁగా నేను కుంతికొడుకన్ భానుజుండన్ = సూర్యపుత్రుఁడను అనుచున్ అతనిన్ కూడన్ అరిగినన్ = పోయినచో అతనికిన్ వెఱచిపోయెన్ అనరె = అని లోకులుచెప్పరా? వేయునేల = పెక్కుమాటలెందుకు

తా. అర్జునుని విశేషశక్తి లోకమునం బ్రఖ్యాతినొందియుండఁగా నేనునుకుంతిపుత్రుఁడను సూర్యునివలనం బుట్టితినని చెప్పుచు నర్జునునితోఁగలియం బోయినచో వానికిభయపడి నేను వానితోఁగలసికొంటి ననరా? ఇతరవిషయములేల ?

క కడిఁదిపగఱ నేఁ దీర్పఁగఁ, గడవంగా నీఁదఁ దలఁచు ♦ కౌరవనాథుం జెడఁ గాకియుంచు ని త్తఱి, విడువఁ దగునె యతనివలన ♦ వెలసినవాఁడన్

టీ కడిఁది = అసాధ్యులగు పగఱన్ = శత్రువులను నేఁదీర్పఁగన్ = నేనుచక్కంబెట్టఁగా కడవఁగనీఁదంగన్ = ఈదిగట్టెక్కుటకు తలఁచు కౌరవనాథున్ = దుర్యోధనుని చెడంగాకయుంచున్ – చెడిపోనిమ్మని ఇత్తఱిన్ = ఈసమయమున ఆనివలనన్ వెలసినవాఁడన్ = ముందునకువచ్చినవాఁడను విడువఁదగునె = వానిని వదలవచ్చునా?

తా అసాధ్యులగు శత్రువులను నేను గెలువఁగా గట్టెక్కఁదలంచియున్న దుర్యోధనుని వానివలన బాగుపడిననే నీసమయమున విడచి రావచ్చునా ?

క కౌరవులచేతఁ గుడిచిన, వారికి నిది సమయ మెట్టి ♦ వారును సంగ్రామారంభంబునఁ బాయుదు, రే రాజులు మనలఁ దిట్ట ♦ రే యట్లయినన్

టీ. కౌరవులచేతన్. కుడిచినవారికిన్ = జీవించినవారికి ఇది సమయము ఎట్టివారును. సంగ్రామారంభమునన్ = యుద్ధమునకుముందు పాయుదురె = వదలిపెట్టుదురా అట్లైనన్ = అట్లుచేసినచో రాజులు మనలన్ తిట్టరే = నిందింపరా?

తా కౌరవులచే జీవించిన యందఱకును వారికి సహాయముసేయం దగుసమయ మిదియే. ఎంతచెడ్డవారైనను యుద్ధమునకుముందు వదలిపోదురా? అట్లుచేసినవారిని రాజులుదూషింపరా?

వ ఏ నవశ్యంబును దుర్యోధనునకై నీకొడుకులతోడం బెనంగుదు

ఉ నీపలు కెంత వోలినను ♦ నిర్ణయ మిట్టిద కాని యొండు లే దీపనిమీఁది భారమున ♦ నీ విట వచ్చితి గాన పాండవుల్

సేపడిరేని చంపనఱి • సేయ చెప్పెడ సవ్యసాచిపై
గోపము పెద్ద వాఁడు సరకుఁ • గూరిన బిట్టుఱ జాఁపుదుఁ జుమీ ।

టీ నీపలుకు = నీమాట ఎంతవోలినను=ఎంతబాగైనను. దినము. నిర్ణయము=నిది కట్టిన కాని = కట్లేయున్నది గాని ఒండులేదు = వేఱుగాదు ఈపనిమీఁదభారమునన్ = ఈపని యందు దృష్టియుంచి నీవు ఇటన్ వచ్చితి గానన్ = వచ్చినందున పొంచెదన్ చెప్పెడి రేని=యుద్ధమున నాచేఁజిక్కినను చంపన = చంపను అఱిసేయన్ = కపటముమాని చెప్పెదను సవ్యసాచిపైన్ = అర్జునుమీఁద గోపము పెద్ద = మెండు వాఁడు అర్జునుఁడు సరకుఁగూరినన్=నాచేఁ జిక్కినయెడల బిట్టుఱన్ = రూపుసెడునట్లు చంపుదుఁజుమీ

తా ఓతల్లీ ! నీమాట న్యాయముగానుండినను దైవము చేసిన నిర్ణయము మీఱునది కాదు. కాఁబట్టి కార్యము మతియొకవిధమునం జరుగదు ఈకార్యమునందే దృష్టియుంచి నీవాకతో వచ్చితివి గావున నియిష్టము ననుసరించినవాఁడనై నాచేఁ జిక్కినను పాండవులను చంపనుగాని అర్జునునిపై నాగ్రహమధికమైయున్న వాఁడు నాచేఁ జిక్కెనేని వానిని రూపుమాపెదం జుమీ

ఆ సవ్యసాచిచేతఁ • జచ్చుటయును గీర్తి, కరుసయనెడులోను • గాఁగ సెప్ప రేనులోనుగాఁగ • నేవురుగాని నీ, కొడుకులొక్కరైన రమట • విడువవలెకి

టీ సవ్యసాచిచేతన్ = అర్జునునిచేత చచ్చుటయును కీర్తికరము = కీర్తినిచ్చునది. ఇదియె అతఁడు లోను గాఁగన్ = కలిసి ఏవురు = అయిదుమంది ఏనులోనుగాఁగన్=నాతోఁ గలిసియేని ఏవురుగాని = అయిదుగురుగా కొడుకులు ఉన్నారనుట = అది మునుపు యనుమాట. ఇంకన్ ఇటమీఁద పొడవు = మాకము

తా నేనర్జునిచేఁ జచ్చుటకూడ నాకు గౌరవమని తలంచుచున్నాను అట్లు జరిగింపిన యెడల వానితోఁగలిసి నీకైదుగురుకొడుకు లుందురు అట్లుగానియెడల నాతోఁగలిసి యైదుగురు కొడుకు లగుదురు. కాఁబట్టి యిది మంచియని తోఁచినది నాదుకొను యీమాట దాచి పెట్టుము

వ అనుటయు నప్పు గొంతి హృదయంబున శోకము నివ్వటిల్ల ని ట్లను నిదిదైవసంఘటన • మక్కట యెట్లును దప్పనేర్చునే యనుపమసత్యవిస్ఫురణ • నాడినమాట మరచుకున్న నీ యనుజుల నల్వురం గడప • నర్జును సేతకు సమ్మతించితే

టీ అనుటయున్ = అనికర్ణుండు పలుక హృదయంబునన్ శోకము నివ్వటిల్లన్ = మిడుకొనఁగా కుంతిదేవి ఇటులన్ = ఇట్లు చెప్పెను ఇది దైవసంఘటనము=దైవము చేసినపని అక్కట ! ఎట్లును = ఏవిధముచేనైనను తప్ప నేర్చునే = తొలఁగునా? అనుపమ = సాటిలేని సత్యవిస్ఫురణన్ = సత్య మేర్పడునట్లు ఆడినమాట మరచుకొనవు మంచిపోతున్నీ ! నీయనుజులు = తమ్ములు నల్వురన్ కడపు = తప్పింపుము అర్జుననేతకున్ = అర్జునునిపట్టికి సమ్మతించితిన్ = ఇష్టపడితిని

తా అనికర్ణుండు చెప్పఁగాఁ గుంతిదేవి తనహృదయమున దుఃఖమధికమగుచుండఁగా ని ట్లనియెను అయ్యయ్యో ! విధినిర్ణయ మిట్లుండఁగాఁ దప్పింప మనకు సాధ్యమా ! సత్యము లోక

మన నిలచునట్లుగా నీవు చెప్పినమాటలు మఱువకుమునాయనా! నీతమ్ములు నలుగురిని జంపక విడువుము అర్జునునిమాటకై నే నిష్టపడితిని

ఆ. అనుచుఁ గౌఁగిలింప ♦ నర్కజుం డట్లకా
కని ప్రియంబు మెఱయ ♦ వినతుఁడైన
నరిగె సదనమునకు ♦ నద్దేవి యతఁడును
జనియె నిజనివాస♦మునకుఁ బ్రీతి

టీ. అనుచున్ కౌఁగిలింపన్ అర్కజుండు = కర్ణుఁడు అట్లకాకని = అట్లేకానిమ్మని ప్రియంబు = ఇష్టము మెఱయన్ = తెలియవచ్చునట్లు వినతుఁడైనన్ = మ్రొక్కఁగా అద్దేవి = ఆరాణి సదనమునకున్ = ఇంటికి అరిగెన్ అతఁడున్ = కర్ణుఁడును ప్రీతిన్ = సంతోషముతో నిజనివాసమునకున్ = తనయింటికి చనియెన్ = పోయెను

తా. అట్లే చేయుమనిచెప్పి కర్ణునిం గౌఁగిలింపఁగా నాతండు దనయభిప్రాయము దెలియవచ్చునట్లు నమ్రతతో మ్రొక్కెను కుంతీదేవి తనయింటికిఁబోటునకుంబోయెను కర్ణుండును సంతోషముతోఁ దనయింటికిం బోయెను

వ. అక్కడ వాసుదేవుం డుచితప్రయాణంబుల నుపప్లావ్యంబునకుంజని ధర్మతనయుచేతం బూజితుండయి భీమసేనాదులు విరాటద్రుపదముఖ్యులగు తగువారలుఁ దన్నుంగాంచిన వారినెల్ల నభినందించి కొలువుననుండి యుధిష్ఠిరుతో నిట్లనియె

టీ. అక్కడన్ వాసుదేవుండు ఉచితప్రయాణంబులన్ = తగునట్లు ప్రయాణము చేసి ఉపప్లావ్యంబునకున్ = అనుచోటునకు చని ధర్మతనయుచేతన్ పూజితుండై = ఆదరింపంబడి భీమసేనాదులు విరాటద్రుపదముఖ్యులు = విరాటుడు ద్రుపదుఁడు మొదలగువారు తగువారలు = తగినయితరులును తన్నున్ కాంచినన్ = చూడరాఁగా వారినెల్లన్ అభినందించి = మన్ననచేసి కొలువునన్ = సభయందు ఉండి యుధిష్ఠిరుతోన్ = ధర్మరాజుతో ఇటనియెన్

తా. వాసుదేవుండును దగినవిధమునం బరిజనులతోఁడఁ బోయిపోయి యుపప్లావ్యమను చోటునకుంజని ధర్మజుంజేరి యాయన చేయుపూజ లంగీకరించి భీమసేనాదిపాండవులను విరాటద్రుపదాది బంధువులను దన్నుఁజూడవచ్చిన యితరజనులను గారవించి సభయందుండిన వాఁడై శ్రీకృష్ణుండు ధర్మరాజుతో నిట్లనియెను

తే. ధార్తరాష్ట్రు లున్మత్తులు ♦ దగినపలుకు
లేల విని సంధిసేయుట ♦ కిచ్చగింతు
రెదిరిఁ దమ్మును నెఱిఁగిర ♦ యేని వార
లంత లంతలు సేయుదు ♦ రయ్య నాఁడు

టీ. ధార్తరాష్ట్రులు = దుర్యోధనాదులు. ఉన్మత్తులు = దేహములు మఱచినవారు తగిన పలుకులు = అనుకూలమగు మాటలు ఏల = ఎందుకు విని సంధిచేయుటకున్ = కలిసియుండుటకు. ఇచ్చగింతురు = సమ్మతిపడుదురు ఎదిరిన్ = ఎదుటివారిశక్తిని తమ్మున్ = తమశక్తిని

ఎఱింగిరయేని = తెలిసినవారైనచో వారలు నాఁడు = జూదమప్పుడు అంతలంతలు = అంతటి చెడుపనులు చేయుదురయ్య = చేయుదురా?

తా. ధర్మరాజా ధృతరాష్ట్రునికొడుకులు మదముచే శరీరములు మఱచినవారు అనుకూలమగుమాటలు వినువారుగారు అట్టివారు సంధి నెట్లుచేయుదురు ఎదుటివారిబలమును శక్తియు నెఱింగి యోచించువారైనచో జూదమునాఁ డంతచెడ్డపనులు చేయుదురా?

వ. అని యెల్లవారును వినఁ దనపోయివచ్చినకార్యంబు తెఱం గెఱింగించి పథశ్రమంబు పుచ్చువాఁడయి పుండరీకాక్షుండు నిజమందిరంబున కరిగె నాఁటిరాత్రి ధర్మనందనుం డనుజసహితంబుగా నుచితప్రదేశంబున నుండి గోవిందునిరావించి నీవు సుయోధనుతోఁ బలికినచందం బెట్టు లతండు విని యెవ్విధంబున నుత్తరంబిచ్చె నని యడిగిన నచ్యుతుం డిట్లనియె.

టీ. అని ఎల్లవారున్ వినన్ తనపోయివచ్చిన కార్యంబు తెఱంగు = పోయివచ్చిన పనియొక్కస్వరూపమును ఎఱింగించి పథశ్రమంబున్ = మార్గమున వచ్చినశ్రమను పుచ్చువాఁడై = తీర్చికొనుటకు పుండరీకాక్షుండు = కృష్ణుండు నిజమందిరంబునకున్ = తానుండుచోటునకు అరిగెన్ నాఁటిరాత్రి ధర్మనందనుండు అనుజసహితంబుగన్ = తమ్ములతోఁగూడ నుచితప్రదేశంబునన్ = తగుచోట ఉండి గోవిందున్ = కృష్ణుని రావించి = పిలిపించి నీవు సుయోధనుతోన్ = దుర్యోధనునితో పలికినచందంబు = మాటలాడినవిధము ఎట్టిది = ఎట్లు? అతండు ఏమివిధంబునన్ ఉత్తరం బిచ్చెన్ అని యడిగినన్ అచ్యుతుండు

తా. అంతకాలువునఁగల వారందఱు వినునట్లు తాను కౌరవులకడకుం జని తిరిగివచ్చినవిధము సంగ్రహముగం జెప్పి దారినవచ్చుటచే శరీరమునం గలిగినశ్రమను నివర్తిచేసికొనుటకు శ్రీకృష్ణుండు తననెలవునకుం బోయెను. ఆరాత్రి ధర్మరాజును దమ్ములు నొకచోటనుండి శ్రీకృష్ణుం బిలిపించి నీవు దుర్యోధనునితో నేమిచెప్పితివి యందుకు వాఁ డతనితోడ నేమనియెను వివరముగం జెప్పుమనఁ గృష్ణుం డిట్లనియెను.

శ్రీకృష్ణుఁడు ధర్మజునకుఁ గౌరవసభం బుట్టిన విశేషంబులు దెలుపుట

క. కయ్యము గాని తెఱంగున, నెయ్యం బగునట్లు గాఁగ • నెఱిఁ బలికితి నే
నెయ్యది సుఖంబు పథ్యం, బెయ్యది యెఱుఁగంగఁ దథ్య • మెయ్యది దానిన్ ౧

టీ. కయ్యము = యుద్ధము కాని తెఱంగునన్ = కాకయుండునట్లు నెయ్యంబు = స్నేహము అగునట్లున్ = కలుగునట్లును కాఁగన్ నెఱిన్ = న్యాయముగ. ఎయ్యది = ఏది శుభంబు = మేలు ఎయ్యది = ఏది సత్యము = వాస్తవమో ఎఱుఁగంగన్ = విచారింపఁగా ఎయ్యది = ఏది పథ్యమో = ధర్మమో దానిన్ పలికితిన్

తా. యుద్ధము కాకయుండునట్లును స్నేహము గలుగునట్లును బూర్ణముగ మేలును సత్యమును ధర్మమును నగువిధముగ మాటలాడితిని.

తే. బహువిధంబుల బలుకు నా ♦ పలుకు లెల్లఁ
జెవిటి కైవడిఁ దన పెడ ♦ చెవులఁ బెట్టి
యంతరాలను మెఱుఁగు మాట ♦ లిచ్చి యుపహ
సించె దుర్యోధనుఁడు వేయుఁ ♦ జెప్ప నేల

టీ. బహువిధంబులన్ పలుక = చెప్పుచున్న నా పలుకు లెల్లన్ = నా మాటలన్నియు చెవిటి కైవడిన్ = చెవిటివానివలె తన పెడ చెవులన్ = చెవులకు వెనుకకట్టుగా పెట్టి అంతరాలను = సరికానివి మెఱుఁగు మాటలిచ్చి = బదులు చెప్పి దుర్యోధనుఁడు అపహసించెన్ = పరిహాసము చేసెను వేయున్ = పెక్కుమాటలు చెప్పనేల = చెప్పుటచే లాభమేమి?

తా. ఎన్ని విధములనో చెప్పుచుండిన నా మాటలన్నియుం జెవిటివానివలెను చెవులం బెట్టక నా మాటల కన్నింటికి నెగుడుదిగుడుగా బదులు సెప్పి దుర్యోధనుండు పరిహాసము చేసెను. తక్కిన మాట లెన్ని చెప్పుటయు నుపయోగమేమి?

క. అనిన విని ధర్మజుం డిట్లను నప్పుడు దండ్రి యుచిత ♦ మాడఁడె భీష్మం
డును గురుఁడు విదురుఁడుం దక్కిన పెద్దలుఁ బలుకరే తె♦గినచందమునన్

టీ. అనినన్ విని ధర్మజుండు ఇట్లనన్ = ఇట్లనియెను. అప్పుడు = దుర్యోధనుండు కృష్ణా! మాడినప్పుడు తండ్రి ఉచితమాడఁడె = సరిగా పలుకలేదా? భీష్ముండును గురుఁడును ద్రోణుఁడును విదురుఁడున్ దక్కిన పెద్దలు తెగినచందంబున్ = తెగినమాటలు పలుకరె = చెప్పలేదా?

తా. అని కృష్ణుడు పలుక ధర్మజుఁ డిట్లనియెను. దుర్యోధనుండు తెలివితక్కువమాట లాడినపుడు భీష్మద్రోణులును విదురుండును సంజయుఁడుండెన తక్కిన పెద్దలును దగినమాటలం జెప్పినవారు కారా?

క. నావుడు హరి యిట్లను సద్భావమున విచిత్రవీర్య ♦ తనయుఁడు దగ నా
నావిధముల జెప్పిన సంభావన వినఁ డతఁడు పలుకుఁ ♦ బ్రతికూలంబుల్

టీ. నావుడున్ = అని ధర్మజుఁడు అడుగఁగ హరి ఇట్లనున్ = ఇట్లు చెప్పెను విచిత్రవీర్యతనయుఁడు = ధృతరాష్ట్రుఁడు సద్భావమునన్ = మంచితలంపుతో దగన్ నానావిధములన్ చెప్పినన్ అతఁడు = దుర్యోధనుఁడు సంభావనన్ = మన్ననతో వినఁడు ప్రతికూలంబుల్ = విరోధపుమాటలె పలుకున్ = చెప్పుచుండును.

తా. అని ధర్మజుం డడుగఁ గృష్ణుం డిట్లనియెను. విచిత్రవీర్యపుత్త్రుండగు ధృతరాష్ట్రుండు మంచితలంపుతో నెన్ని విధములనో యమరం జెప్పెనుగాని యా మాటల నాదరింపక దుర్యోధనుండు విరోధపుమాటలే చెప్పుచుండెను.

సీ. శంతను పుణ్యవం♦శం బంకురించిన చందంబు నంబికా ♦ నందనుండు
జాత్యంధుఁడై యుండ ♦ సామ్రాజ్యమంతయుఁ బాలించి పాండునృ♦పాలుఁ డతనిఁ
గొలిచి యుండుటయును ♦ గురుకులంబున కెల్లఁ దేజంబుగా మీరు ♦ దిగ్విజయము
సేసి కొనించిన ♦ సిరి వారు వంచనఁ గొనుటయు సత్య మ♦ కుంఠితముగ

తే. నీవు సమయంబునడపిన • నెఱియుఁ దండ్రి
పాలు మీకు నీఁ దగుటయుఁ • బాడిలేమి
నడెరఁ జెడుదురు కౌరవు • లనియుఁ బెద్ద
లెల్లఁ జెప్పిరి మొగమోట • యింతలేక

టీ. శంతను పుణ్యవంశంబు = పవిత్రమైనకులము అంకురించినచందంబు = చిగురించిన విధమును అంబికానందనుండు = ధృతరాష్ట్రుండు జాత్యంధుండై = పుట్టుకకుండె గ్రుడ్డివాఁడై ఉండఁగ = ఉండుటచేత సామ్రాజ్యమంతయును = ప్రభుత్వమంతయును పాండునృపాలుఁడు పాలించి = ఏలి అతఁడు = గ్రుడ్డివానిని కొలిచియుండుటయును కురుకులంబునకెల్లఁ = ఈకులమునకంతటికి తేజంబుగాఁ = ప్రకాశము గలుగునట్లు మీరు దిగ్విజయముఁ = దిక్కులను గెలుచుట కావించిన = చేసిన సిరిఁ = సంపదను వారు = కౌరవులు వంచనఁ = మోసముచే కొనుటయుఁ = తీసికొనుటయును సత్యము అనుసరింతుమనఁగ = చెప్పుటచేతను సమయంబుఁ = ఒడంబడికను నీవు నడపిన నెఱియున్ = జరిపినక్రమమును తండ్రిపాలు = మీ తండ్రిభాగము మీకున్ ఈఁ = ఇచ్చుటను తగుటయుఁ = ధర్మమగుటయును అగయుఁ = విచారింపఁగా పాడిలేమిఁ = న్యాయములేనందున కౌరవులు చెడుదురు అనియుఁ పెద్దలెల్లఁ = ఆసభయందుండిన పూజ్యులందఱును మొగమోట = జంకు ఇంతలేక = ఏమాత్రము లేక• చెప్పిరి

తా. శంతనునివంశము నశించియు మరలఁ జిగిరించుటయు ధృతరాష్ట్రుండు పుట్టుకయందు గ్రుడ్డివాఁడైనందునఁ బాండుమహారాజు రాజ్యమంతయుం దనభుజములపై మోచి యేలి ధృతరాష్ట్రు ననుసరించియుండుటయు నీవంశమునకెల్లఁ బ్రకాశము గలుగునటుగా మీరు దిక్కులం జయించి తెచ్చిన సంపదను దుర్యోధనాదులు మోసపుజూదమున హరించుటయు నీవు సత్యము నుదప్పక యొడంబడికను క్రమముగ నడపుటయు మీతండ్రిభాగము మీ యందగు ననుటయు న్యాయమునుండి తొలంగినందున దుర్యోధనాదులు నశింతురనియు నందుండిన పెద్దలందఱు దాక్షిణ్యముంచక స్పష్టముగా వచించిరి

క. అలయక యందఱుఁ జెప్పం, గలయంతయుఁ జెప్ప రతఁడు•కటకటఁబడి యక్కొలువు వెడలి పోయెం దమ్ములుఁ గర్ణుఁడు రాజలోక • ముం దోనరుగన్

టీ. అలయక = విసుకుచెందక అందఱుఁ చెప్పంగల యంతయుఁ = చెప్ప నేర్చినంతవఱకు చెప్పిరి అతఁడు కటకటపడి = విసుకుకొని తమ్ములు కర్ణుఁడు రాజలోకముఁ = రాజులసమూహమును తోనరుగన్ = వెంటరాఁగా అక్కొలువు వెడలిపోయెన్ = ఆసభను విడలిపోయెను

తా. అందుండిన పెద్దలు సుడుపులేక తమ శక్తికొలఁది చెప్పిరి ఆమాటలు లక్ష్యపెట్టక తేచి తమ్ములుం గర్ణుండును దనతోఁజేరిన రాజులును దనవెంట నడవఁగా విసరుకొని సభను వదలిపోయెను

వ. ఇట్లు గొడుకు ముష్కరుండై యరిగిన ధృతరాష్ట్రుండు గాంధారి రావించి

క. తగ విదురుఁ బంచి యాతని, మగుడఁగఁ బిలిపించె నాయమయుఁ దనయునకున్
వగయును గూర్మియు వెరవును, మిగిలిన వచనముల సంధి మెయికొనఁ జెప్పెన్

టీ. తగన్ విదురున్ పంచి = పంపి ఆతనిన్ = దుర్యోధనుని మగుడఁగన్ = మరల పిలిపించెన్ ఆయమయున్ = గాంధారియు వగయున్ = న్యాయమును కూర్మియున్ = ప్రేమయును వెరవును = ఉపాయమును మిగిలిన వచనములన్ = ఒప్పినమాటలచేత సంధిమెయికొనన్ = సంధిని సమ్మతించునట్లు తనయునకున్ చెప్పెన్

తా. విదురునిఁ బంపి దుర్యోధనునిన్ సభకు మరలఁ బిలిపించిరి వానితల్లి న్యాయమును స్నేహమును నేర్పునుగల మంచిమాటలచేత సంధిని జేసికొమ్మని కొడుకునకుం జెప్పెను

వ. ఎవ్వ రెంత చెప్పినను గైకొనక కడంగి దుర్యోధనుండు దనకుంగలవారల నెల్లను గురుక్షేత్రంబునకు నడువుండని చెప్పంబనిచె భీష్ముని సేనాముఖంబు సేసికొని యెత్తివిడియంగలవాఁ డిది ధార్తరాష్ట్రనిశ్చయం బేనును నాయోపినంత సామవాదంబులాడితి నారదాదిమహామునులును సుయోధనునకు బుద్ధులు సెప్పినట్లు సేసితి నేమిటం బోకున్నం గినుక దెచ్చికొని జంకించియు భంగించియు ధిక్కరించియుఁ దృణీకరించియుఁ జూచితిఁ గార్యంబు భగ్నంబగుటకొల్లక వెండియు శాంతవచనంబులు పలికితి నతం డశక్తదుర్జనత సేయంజూచిన నమానుషంబు లగువానిం గొన్ని వెరమాయలం బన్ని పెక్కుపోకలం బోయితి నెన్నిభంగుల సంధి యకావలయునని పొరలంగలయం [illegible]యుం బొరలితి నప్పాపాత్ముం డెట్లునుం జక్కంబడక తనచలంబుతోన పొట్టుపొరలయ్యెఁ గయ్యంబు వోడుచుంగాని యవశ్యంబు రాజ్యంబు పాలిచ్చువాఁడు గాఁడు కౌరవులయెడ దండంబు దక్క నొండుపాయంబు లేదు మీకుం బోలిన తెఱంగు సేయుండనిన ధర్మతనయుండు దమ్ములం గనుంగొని యిట్లనియె

టీ. ఎవ్వరు ఎంతచెప్పినను కైకొనక = సమ్మతింపక కడంగి = పూని దుర్యోధనుండు తనకుంగల వారలనెల్లన్ కురుక్షేత్రంబునకున్ = అనుచోటునకు నడువుండని చెప్పన్ = చెప్పుటకు పనిచెన్ = ఆజ్ఞాపించెను భీష్మునిన్ సేనాముఖంబు చేసికొని = సేనకు ముందుంచుకొని ఎత్తి = యుద్ధమునకుం దరలి విడియం గలవారు = దిగుదురు ఇది ధార్తరాష్ట్రుల = దుర్యోధనాదుల నిశ్చయంబు = తీఱుమానము ఏను నాయోపినంత = నాచేనైనంతవఱకు సామవాదంబులు = ఒద్దికమాటలు ఆడితిన్ నారదాదిమహామునులు సుయోధనునకున్ బుద్ధులుసెప్పినట్లు చెసితిన్ ఏమిటన్ = ఏమార్గమునను పోకున్నన్ = అనుకూలింపకపోగా కినుకన్ = కోపమును తెచ్చుకొని ఝంకించియున్ = భయపెట్టియు భంగించియున్ = అవమానపఱచియు ధిక్కరించియున్ = తిరస్కరించియు తృణీకరించియున్ = చులకనచేసియు చూచి కార్యంబు భగ్నంబగుటకున్ = చెడుటకు ఒల్లక = ఇష్టపడక వెండియున్ = మఱియు శాంతవచనంబులు = చల్లనిమాటలు పలికితిన్ అతండు అశక్తదుర్జనతన్ = శక్తిచాలనిదౌర్జన్యము చేయంజూచినన్ = చేయఁబూనఁగా అమానుషంబులు = మనుష్యులు చేయసాధ్యపడనివి అగువానిన్ కొన్ని వెరమాయలు = ఉత్తుటక్కులు

పన్ని చేసి పెక్కుపోకలన్ = ఎన్నియో త్రోవలన్ పోయితిన్ ఎన్నివిధంబులన్. సంధియు=సందియో కావలయునని పొరలంగలయంగయున్ = కాచెనైనంతకు పొరలితిన్=పోరాడితిని అప్పాపాత్ముఁడు ఎట్లును చక్కంబడక - దారికి రాక తనవలంబుతోడన=తనస్వేచ్ఛముతోడనే పొట్టుపొరలయ్యెన్ = దేహమంతయు మదతలువడ గప్పినట్లుండెను కయ్యంబు వోడుచుగాని = యుద్ధము సేయుంగాని అవశ్యంబు = ముఖ్యముగా రాజ్యంబుపాలు ఇచ్చువాఁడుగాఁడు = ఇయ్యఁడు కౌరవులయెడన్ = వారివిషయమున దండంబుదక్క=యుద్ధము దప్ప ఒండుపాయంబు లేదు మీకున్ పోలినతెఱంగు=తగినవిధము చేయుండు అనినన్ ధర్మతనయుండు తమ్ములన్ కనుంగొని = చూచి ఇట్లనియెన్

తా. ఎవ్వ రెంతచెప్పినను వినక పూనుకొని దుర్యోధనుండు దనకై చేరినసేనల నెల్లం గురుక్షేత్రమను పుణ్యభూమికిం బోవ నాజ్ఞాపించెను భీష్ముని ముందుంచుకొని యుద్ధయాత్ర చేసి యచట సేనల నమర్చుకొనుచున్న దుర్యోధనాదు లీవిధముగ నిశ్చయించికొనియున్నారు నాచే నైనవఱకు ననుకూలించు మాటలాడితిని నారదాదిమహామునులు దుర్యోధనునకు బుద్ధులు చెప్పినట్లుచేసితిని ఏవిధమునకును వాఁడు లోఁబడనందున బెదరుపెట్టియు భంగపెట్టియుఁ దిరస్కరించియుం జులకనచేసియుఁ గార్యంబు సెడంగూడదనుతలంపున మరలం జల్లనిమాటలే యాడితిని వాఁడు శత్రుకక్కువరైనను దెష్యముసేయం గానఁగా మనుష్యశక్తికి మించినతంత్రములుచేసి యెన్నియో త్రోవలుద్రొక్కితిని అన్నిమార్గములచేతను సంధికావలయు ననియు పోరాడితిని ఆపాతకుండు దేనను దారికిరాక స్వేచ్ఛమునె యాధారము చేసికొని మదించియున్న వాఁడు కావున యుద్ధముగాక రాజ్యమునియ్యఁడు కాఁబట్టి కౌరవులపై దండోపాయము నుపయోగించి యుద్ధముసేయుటకంటె వేఱుమార్గము లేదు మీకుం దోఁచినట్లు సేయుండనఁగా ధర్మజుండు తమ్ములంజూచి యిట్లనియె

క. కురుసభఁ బుట్టినచందము, హరి యంతయుఁ జెప్పె నింక ♦ ననుమానము లే
దరిమర్దనమున కయ్యెడు, వెరవుం జేవయును మెఱయ ♦ వెడలుఁడు గడఁకన్

టీ. కురుసభన్ పుట్టినచందము = పుట్టినవిధమును హరి అంతయున్ చెప్పెన్ ఇంకన్ = అనుమానములేదు అరిమర్దనమునకున్ = శత్రులం గొట్టుటకు అయ్యెడు = కావలసిన వెరవున్=ఉపాయమును చేవయున్ = దిటవును మెఱయన్=ప్రకాశింపఁగా కడఁకన్ = పూనికతో వెడలుఁడు = తరలుండు

తా. కౌరవుల సభయందుఁ బుట్టిన విధమును శ్రీకృష్ణుండు దేటపఱచెను ఇంక ననుమానింపవలసిన దేమాత్రము లేదు శత్రువులం గూల్చుటకుఁ దగునుపాయమును బలమును ప్రకాశించునట్లుగ యత్నముతోఁ గదలుండు

వ. అని పలికి యజాతశత్రుండు కరుణాయత్తచిత్తుండై యచ్యుతు నాలోకించి

టీ. అని పలికి అజాతశత్రుండు=ధర్మరాజు కరుణ = దయచే ఆయత్త = లోఁగొనిన చిత్తుండై = మనస్సుగలవాఁడై అచ్యుతున్ = కృష్ణుని ఆలోకించి = చూచి

తా. అనిపలికి ధర్మరాజు దయచే మెత్తనైన మనస్సుగలవాఁడై శ్రీకృష్ణునిం జూచి

క కురువంశము ద్రుంచుటకుం, జొరరా జాలక నామనంబు ♦ నడివడియెడు నే
వెరవును దొరకొనదు గదే, సరసీరుహనాభ పొందు ♦ సంపాదింపన్

టీ కురువంశమున్ = కురుప్రభుని కుటుంబమును త్రుంచుటకున్ = నాశము సేయుటకు చొరరాజాలక = ప్రవేశింప నేరక నామనంబు నడివడియెడున్ = చిక్కుపడుచున్నది సరసీరుహనాభ పొందు = మైత్రి సంపాదింపన్ = పొందుటకు ఏ వెరవునన్ = ఏయుపాయము చేసిను దొరకొనదుగదా = లభింపదుగదా

తా శ్రీకృష్ణా! మహాత్ముఁడగు కురుప్రభుని కుటుంబముం ధ్వంసము సేయుటకు మనస్సు రాకున్నది వారితోఁ గలిసి బ్రదుకు నుపాయ మేమార్గమునను లభింపదు గదా

వ నామనంబును దమ్ములతలంపును నీవెఱుంగుదు ధార్తరాష్ట్రుల చందంబును భీష్మద్రోణవిదురాదుల చిత్తంబులును నెఱింగి వచ్చితి మాకు ధర్మచ్యుతి లేకుండునట్టి కార్యంబు నిశ్చయింపు మనిన నారాయణుం డిట్లనియె

టీ నామనబును తమ్ముల తలంపును నీవు ఎఱుంగుదువు ధార్తరాష్ట్రుల = దుర్యోధనాదుల చందంబును = రీతియు భీష్మద్రోణ విదురాదుల చిత్తంబులు = మనస్సులు ఎఱింగి వచ్చితి మాకున్ ధర్మచ్యుతి = ధర్మమునకు హాని లేకుండునట్టి కార్యంబు నిశ్చయింపుము అనినన్ నారాయణుండు ఇట్లనియెన్

తా నామనస్సును దమ్ముల మనస్సులును నీ వెఱుంగుదువు గురుసుయోధనాదుల రీతియు భీష్మద్రోణవిదురాదులగు పెద్దల యభిప్రాయములును నీవె తెలిసికొని వచ్చితి కావున ధర్మమునకు హాని గలుగనట్టిపని నిశ్చయింపుమని ధర్మజుడుగా శ్రీకృష్ణుం డిట్లనియె

ఉ యుద్ధముకాక కార్యమును ♦ నొండొకటెద్దియు గల్గ నేర్చునే
బుద్ధులు సెప్పువాక్యములు ♦ పోలవినంబెన నేల యట్టిచో
బద్ధునిఁ జేయఁ జూచె ననుఁ ♦ గట్టి సుయోధనుఁ డింక నయ్యసం
బద్ధునితోడి సంధికి ను♦పాయము నామదిఁ దోఁప దెమ్మెయిన్

టీ కార్యమును = చేయవలసినపని యుద్ధముకాక = యుద్ధముతప్ప ఒండొకటి = మఱియొకటి ఎద్ది కల్గున్ = ఏదియున్నది చెప్పుమా! బుద్ధులు చెప్పువాక్యములు = హితవుగాఁ జెప్పుమాటలు పోలన్ = చక్కఁగా వినంబు అనన్ ఏల అట్టిచోన్ = బుద్ధులు చెప్పునపుడు సుయోధనుఁడు ననుం బట్టి=నన్నుఁ బట్టుకొని బద్ధునిచేయన్ = కట్టివేయుటకు చూచెన్ ఇకన్ అయ్యసంబద్ధునితోడ సంధికిన్ = ఆచపలచిత్తునితోడి మైత్రికి ఉపాయము = మార్గము నామదిన్ = నామనస్సున ఎమ్మెయిన్ = ఏవిధముననూ తోఁపదు = తోఁపకున్నది

తా ధర్మజా! నీవు చేయవలసినది యుద్ధముతప్ప మఱెద్దియున్నది చెప్పుమా! బుద్ధులు చెప్పుమాటలు చక్కఁగా వినండని యేలయనవలెను బుద్ధులు చెప్పుచోఁగా నన్నుం బట్టుకొని కట్టివేయుటకుం బూనెను. అట్టి చపలచిత్తముగలవానితో సంధిచేయుట కుపాయము నామదిలో నెట్లును దోఁపకున్నది

వ. అని చెప్పి విదురుం డేకాంతంబున నాడినమాటలును భీష్మద్రోణబాహ్లికాదులగు పెద్దలకు ధార్తరాష్ట్రులదెసం బుట్టిన క్షోభంబును గుంతి కౌరవులు వినం బలికిన పలుకులుం బ్రకటించి ధర్మపుత్రుపైఁ బాపంబులేకునికి దెలిపి సమరం బవశ్యకర్తవ్యంబుగా నిశ్చయించె నట్టియెడ దమ్ములన్నమొగంబునం జూడ్కి నిలిపి యూరకుండి రతండు వారలం గలయం గనుంగొని యిట్లనియె

టీ. అని చెప్పి విదురుడు ఏకాంతంబునన్ = రహస్యమున ఆడినమాటలను భీష్మద్రోణ బాహ్లికాదులగు పెద్దలకున్ ధార్తరాష్ట్రులదెసన్ = దుర్యోధనాదులందు పుట్టిన క్షోభంబును = కలిగిన క్రోధమును కుంతి కౌరవులు వినన్ = వినుచుండఁగాఁ బలికిన పలుకులు = చెప్పినమాటలును ప్రకటించి = తెలిపి ధర్మపుత్రుపైన్ పాపంబులేకునికి = పాపము లేకపోవుట తెలిపి = చెప్పి సమరంబు = యుద్ధము అవశ్యకర్తవ్యంబుగాన్ = తప్పక చేయవలయునదిగా నిశ్చయించెన్ అట్టియెడన్ తమ్ములు అన్న మొగంబునన్ చూడ్కిన్ = చూపును నిలిపి ఊరకుండిరి అతండు వారలన్ కలయన్ కనుంగొని ఇట్లనియెన్

తా. అనిచెప్పి శ్రీకృష్ణుండు విదురుండు తనతో రహస్యమునఁ జెప్పినమాటలును భీష్మద్రోణ బాహ్లికులు మొదలగు పెద్దలకు దుర్యోధనాదులపైఁ బుట్టినయసహ్యమును గౌరవులు వినుచుండఁగాఁ గుంతీదేవి చెప్పినమాటలును దెలియంబలికి ధర్మపుత్రునియందు లోపంబె పాటియు లేదనుట దెలియం జెప్పి యుద్ధమె చేయవలయు కార్యమని స్పష్టముగ నిర్ణయించెను. ఆసమయమున ధర్మజుని మోమునం జూపునిలిపి తమ్ము లూరకుండిరి ధర్మజుఁడును దమ్ముల నందఱం జూచి యిట్లనియెను

ఉ. కౌరవకోటిచేత మన ♦ కష్టపుఁబాటు దలంపు వచ్చినం
గ్రూరవిచేష్టితంబునకు ♦ గొంత యొడంబడె బంధువర్గముల్
ఘోరముగా వధించుటకుఁ ♦ గోల్కొనుచున్నది బుద్ధి మీరు ని
ర్ధారణ సేయుఁడా హితము ♦ ధర్మము నయ్యెడువృత్తి యెట్టిదో

టీ. కౌరవకోటిచేతన్ మనకష్టపుఁబాటు తలంపువచ్చినన్ = మనస్సునకురాఁగా గొంతి క్రూరవిచేష్టితంబునకున్ = దారుణమైనపనికి ఒడంబడెన్ = సమ్మతించెను బంధువర్గముల్ = చుట్టములసమూహమును ఘోరముగాన్ = భయంకరముగా వధించుటకు = చంపుటకు బుద్ధి కోల్కొనుచున్నది = సమ్మతి ఒనుచున్నది హితము = మేలు సేయునదియు ధర్మము = న్యాయమైనదియు అయ్యెడువృత్తము = అయ్యెడునడవడి ఎట్టిదో = ఎటువంటిదో మీరు నిర్ధారణసేయుఁడా = నిశ్చయింపుఁడు

తా. కౌరవులు మనలం బెట్టిన కష్టములు దలఁచితలఁచి గొంతియుం గూడ మనచె సాహసమగు కార్యములు సేయించుటకు సమ్మతించెను బంధుసమూహమును దారుణముగఁ జంపుటకు నాబుద్ధి తెంపు సేయుచున్నది మీరుయోచించి మనకు మేలుగలుగునట్లును ధర్మమునకు హానిలేనియట్లును వర్తించు మార్గమెట్లో వచింపుఁడు తమ్ములారా!

వ అనిన విని యర్జునుం డతని కిట్లనియె.

చ హితమును ధర్మముం దగవు ♦ నిట్టిదనా మన మేమినేర్తు మ
చ్యుతుఁడు సమస్తధర్మ పరి ♦ శోధకుఁ డావిదురుండుఁ బాండుభూ
పతిసతియుం దగం బలుకు ♦ పల్కుల సందియ మెల్లఁ బాసె ని
ట్లితఁడు రణంబు సేయుఁ డన ♦ నింక విచారము లెల్ల నేటికిన్

టీ హితమును = అనుకూలమైనదియు ధర్మమున్ - పుణ్యమును తగవున్ = న్యాయమును ఇట్టిదని చెప్పుటకు మనము ఏమి నేర్తుము అచ్యుతుఁడు = శ్రీకృష్ణుఁడు సమస్తధర్మ = ఎల్ల న్యాయములను పరిశోధకుఁడు - శోధించినవాఁడు ఆవిదురుండున్ పాండుభూపతి సతియున్ = పాండురాజు భార్యయును తగన్ = యుక్తముగ పల్కు-పలుకులన్ = చెప్పిన మాటలచే. సందియమెల్లన్ = సందేహమంతయు పాసెన్ = విడిచెను ఇట్లు ఇతండు = కృష్ణుఁడు. రణంబున్ = యుద్ధమును చేయుఁడు అనన్ ఇకన్ విచారములెల్లన్ = యోచనలన్నియు ఏటికిన్ = ఎందుకు.

తా మనకు మేలుసేయునదియుఁ బుణ్యమును న్యాయమును నైనదియు నిట్టిదని చెప్పుటకు మనకేమి తెలియును సమస్త ధర్మముల నెఱింగినవాఁడు శ్రీకృష్ణమూర్తి విదురుండును గొంతియుం జెప్పినమాటలవలన సంశయము దొలఁగెను. యుద్ధము సేయుం డని శ్రీకృష్ణుఁడు సెప్పుచుండఁగా మన యోచనలచే నేమి లాభము.

ఆ అనిన నట్లకాక ♦ యఖిలధర్మజ్ఞాన, ఘనుఁడు మనకు నెల్ల ♦ గలయుఁదాన
శౌరి నిశ్చయింప ♦ సంశయం బేటికి, భయంకరంపు సమర ♦ విధము

టీ అనినన్ = అని యర్జునుండు సెప్పఁగా అట్లకాక = అట్లే కానిమ్ము అఖిలధర్మ = సమస్తధర్మముల యందలి జ్ఞాన = తెలివిచే ఘనుఁడు - గొప్పవాఁడు మనకున్ ఎల్లగలయున్ = సర్వవిధ బంధువును తాన = తానే శౌరి = శ్రీకృష్ణుఁడు నిశ్చయింపన్ = నిశ్చయించిన పిమ్మట సంశయంబు = శంక ఏటికిన్ = ఎందుకు భయంకరము = భయంకరమగు సమర విధము = యుద్ధప్రయత్నము ఘటింపుఁడు = చేయుఁడు

తా అని యర్జునుండు సెప్పఁగా నట్లే కానిమ్ము! సమస్త ధర్మములయందలి జ్ఞానముచే ఘనుఁడును మనకు సర్వవిధ బంధువును నగు శ్రీకృష్ణుఁడు నిశ్చయించినపై మనము సంశయింప నేల? భయంకరమగు యుద్ధమునకుం దగు పద్ధతిం గూర్పుఁడు

వ అని యుధిష్ఠిరుండు దమ్ములతో నెట్టకేలకుం దెగువ సెప్పి

తా అని ధర్మజుండు దీర్ఘముగ యోచించి తెగం జెప్పి

క బాహాగర్వము వివిధ, వ్యూహవిధిజ్ఞతయుఁ గలిగి ♦ యొకరుం డేడ
క్షౌహిణులు నడపి భీష్మో, త్సాహంబున గోర్చుచాప♦ధరుఁ డెవ్వఁ డొకో

టీ బాహాగర్వము = భుజముల బలమును వివిధవ్యూహ = నానావిధములుగ సైన్యము నమర్చునట్టి విధిజ్ఞతయున్ = పద్ధతి నెఱుంగుటయు కలిగి ఒకరుండు, ఏడక్షౌహిణులు = ఏడక్షౌహిణుల సంఖ్యగల సేనను నడపి భీష్మోత్సాహమున్ = భీష్ముని యావేశమును, ఓర్చు = గెలుచునట్టి చాపధరుఁడు = విల్లుధరించినవాఁడు ఎవ్వఁడొకో = ఎవండోకదా!

తా॥ భుజముల బలమును వాహినీసేనల నమర్చుటయందలి నేర్పును గలిగి మన యోధశ్రేష్ఠుల సేనలను నడపుచు నెదుటిపక్షపు సేనానాయకులగు భీష్మునిమోహరము గెలుచునంతటి వింటివాఁడు మనలో నెవండో కదా

వ॥ అట్టివానికి వాహినీనాయకత్వం బిచ్చి యభిషేకంబు సేయ వలయు

తా॥ అట్టి శూరునకు సేనానాయకత్వమిచ్చి వాని కభిషేకము సేయవలయును

తే॥ అనిన సహదేవుఁ డిట్లను ♦ నధిప పుత్ర
పౌత్ర సోదరవంతుండు ♦ బాహువీర్య
ఘనుఁడు మన కాశ్రయంబయి ♦ మనిచె మత్స్య
దేశపతిగాఁడె సేనాప ♦ తిత్వమునకు

టీ॥ అనినన్ సహదేవుఁడు ఇట్లనున్ = ఈప్రకారము చెప్పుచున్నాఁడు అధిప = రాజా! పుత్రపౌత్రసోదరవంతుండు = కొడుకులు మనుమలు తోడఁబుట్టిన వారలును గలవాఁడు బాహువీర్యఘనుఁడు = భుజబలముచే నధికుఁడు మత్స్యదేశపతి = విరాటుఁడు మనకున్ ఆశ్రయంబయి = ఆధారమై మనిచెన్ = పోషించె సేనాపతిత్వమునకున్ = సేనానాయకుఁడగుటకు కాఁడె = తగినవాఁడా?

తా॥ అనఁగా సహదేవుఁ డిట్లనెను కొడుకులు మనుములు సోదరులును గలవాఁడు భుజబలముచే నధికుండు మన కాధారభూతుఁడైయుండి మనలఁ బోషించెను విరాటరాజు సేనానాయకుఁడుగ నుండఁదగఁడా?

వ॥ అనవుడు నకులుండు

చ॥ బలఁగముఁ బెంపుఁ దేజమును ♦ బాహుబలంబును నగ్గలంబు పె
క్కులు లెఱుఁగుఁ గార్యశిక్షకుల ♦ కుం దగు కోవిదులు ద్రోణులందు భీ
ష్ముఁదెసఁ గోపముం గలఁడు ♦ మోఘపరాక్రమశాలి నీబలం
బుల కధినాథుఁగా ద్రుపదు ♦ భూపతిఁ బట్టముఁ గట్టు టొప్పుగున్

టీ॥ బలగమును పెంపున్ = గౌరవమును తేజమున్ = ప్రతాపమును బాహుబలంబును అగ్గలంబు = మెండు కార్యశిక్షకులకున్ – పనులయు యుద్ధమునకు తగు కోవిదులు = తగినమార్గములు పెక్కులెఱుగున్ = అనేకము లెఱింగి యున్నాఁడు ద్రోణులందున్ – ద్రోణునియెడను భీష్మునిదెసన్ కోపముం గలఁడు = కోపము గలవాఁడు అమోఘ = వ్యర్థముగాని పరాక్రమశాలి = దర్పము గలవాఁడు నీబలంబులకున్ = నీసేనలకు అధినాథుఁగాన్ = ప్రభునిఁగా ద్రుపదభూపతిన్ = ద్రుపదరాజును పట్టముఁగట్టుట ఒప్పుగున్ = తగును

తా॥ సేనయు గౌరవము ప్రతాపము భుజమునందలిబలము మెండు కార్యాలోచనకుని యుద్ధమునకేని పెక్కుపద్ధతు లెఱింగినవాఁడు ద్రోణభీష్ములందు మిక్కిలికోపముంగలిగి యున్నవాఁడు తిఱుగని పరాక్రమముం గలాఁడు గావున ద్రుపదమహారాజు నీసేనలకెల్ల నాయకుండుగాఁ దగును

వ॥ అనుటయుం దదనంతరంబ ధనంజయుండు

ధృష్టద్యుమ్నాదులకు సేనానాయకత్వంబు నిర్ణయించుట

సీ. అగ్నికుండమున ద్రోణాచార్యునకు నాశ మొనరించుదానికై యుద్భవించె
రథరథ్యములు ధను ర్బాణంబులును దనుత్రాణఖడ్గములు న ద్దామలీలఁ
దనతోన జన్మించె దహనశిఖామూర్తి భుజవీర్యవిక్రమ స్ఫూర్తిశాలి
సైన్యనాథుండు ధృష్టద్యుమ్నుఁ డగునని తలఁచెద నాతఁడు దక్కనొరులు
తే. భీష్ముతాఁకోర్వ రుగ్రంపు బిరుదు ధైర్య
ధనఘనుండు శిఖండి భీష్మునకు మృత్యు
వై జనించినవాఁడు మహాబలుండు
దండనాయకుఁ జేయ నతండు దగును

టీ. అగ్నికుండమునన్ = హోమముచేయుచున్న యగ్నిలోనుండి ద్రోణాచార్యునకున్ నాశమొనరించు దానికిన్ అయి ఉద్భవించెన్ = పుట్టెను రథరథ్యములున్ = రథమును గుఱ్ఱములును ధనుర్బాణములును = విల్లును బాణములును తనుత్రాణఖడ్గములు = కవచము ఖడ్గము ఉద్దామలీలన్ = మిక్కిలి పెంపున తనతోడన్ జన్మించెన్ = పుట్టెను దహనశిఖామూర్తి = అగ్నిజ్వాలవంటి రూపముం గలవాఁడు భుజవీర్య = భుజముల యందలి బలమున విక్రమ = విశేషశక్తియు స్ఫూర్తిశాలి = ప్రకాశించుచున్నవాఁడు ధృష్టద్యుమ్నుఁడు సైన్యనాథుఁ డగునని = సేనానాయకుండు కాఁదగినవాఁడని తలఁచెదన్ అతఁడు దక్కన్ = కాఁడు తప్ప ఒరులు = ఇతరులు భీష్ముతాఁకోర్వరు = భీష్ముని యెదిర్చి నిలువలేరు ఉగ్రంపు = భయంకరమైన బిరుదు = శూరుఁడు ధైర్యధన = ధైర్యమే ధనముగాఁ గల ఘనుండు = గొప్పవాఁడు శిఖండి భీష్మునకున్ మృత్యువై జనించినవాఁడు = పుట్టినవాఁడు మహాబలుండు దండనాయకున్ = సేనానాయకునిం జేయుటకు అతండు = శిఖండి తగును

తా. ద్రుపదరాజు చేసిన యజ్ఞమున ద్రోణాచార్యుం జంప నగ్నికుండమున బుట్టినవాఁడు రథము గుఱ్ఱములు విల్లు నమ్ములు కవచము ఖడ్గము మిక్కిలి పెంపున వానితోడనె పుట్టెను అగ్నిజ్వాలవలె వెలుంగు నాకృతిం గలవాఁడు భుజముల బలము చేతను విశేషపరాక్రమముచేతను ప్రకాశించువాఁడు ధృష్టద్యుమ్నుఁడు సేనాధిపతి కావచ్చునని తలచెదను అతండు తప్ప నితరులు భీష్ముని యుద్రేకము నెదిరించి నిలువఁజాలరు భయంకరుఁడగు శూరుఁడు ధైర్యమే ధనముగాఁ గల శూరుఁడు శిఖండి భీష్ముని పాలింటికి మృత్యువై పుట్టినవాఁడు మిక్కిలి బలముం గలవాఁడు సేనానాయకుఁడుగ నుండఁ దగియున్నాఁడు

వ. అనవుడు ధర్మనందనుండు గోవిందుం జూపి యితండు సకలచరాచరతారతమ్యసంవేది విశేషించి మనకు నితనిమాటయ విజయమూలంబు గావున నిమ్మహాత్ముండు నిరూపించినవాఁడు వరూధినీముఖ్యుండు

టీ. అనవుడున్ = అనఁగా ధర్మనందనుండు గోవిందుం జూపి ఇతండు సకలచరాచరతారతమ్యసంవేది = సమస్తమగు భూతముల యొక్కయు శక్తితారతమ్యము తెలిసిన

వాఁడు విశేషించి = ముఖ్యముగా మనకున్ ఇరువురకు విజయములకును = గెలుపునకు నాధారము కావున్ ఇమ్మహాత్మునకు = ఈ గొప్ప పురుషునకు గురువు లైన వారికి = విద్యనేర్పిన పురుషుల కంటె దుర్ముఖుఁడు = తలపడనివాఁడు

తా ॥ అని యర్జునుఁడు చెప్పఁగా కృష్ణుఁడు శ్రీకృష్ణుఁ డిట్లనియె యీపురుషోత్తముఁడు లోకమునందుఁగల జీవములకట్టిదియు నట్టిదియు సమస్త భూతములకు శక్తియు నొసఁగఁగల చక్రవర్తిలెక్కింగినవాఁడు ఇంతియకాక మన యిరువురకు గెలుపునకు నాధారమైయున్నవాఁడు కావున యీపూజ్యుం డెవ్వరిని నిశ్చయించుమని వాఁడె సేనానాయకుఁడగును

క. అనుటయు దామోదరుఁ డిట్లను ధృష్టద్యుమ్నుఁ డహ్హ ♦ దగు నభిషేకం
బొనరింపుము పేరోగి, ముక నక్షౌహిణుల కెల్ల ♦ ముఖ్యుఁడ గాఁగన్

టీ ॥ అనుటయున్ = అని యర్జునుండు చెప్పఁగా దామోదరుఁ డిట్లనున్ ధృష్టద్యుమ్నుఁడు అర్హుఁడగున్ — ఏడును అక్షౌహిణులకున్ ముఖ్యుఁడుగాఁగన్ పేరోలగమునన్ = పెద్దసభయందు అభిషేక మొనరింపుము

తా ॥ అని ధర్మజుని కిదుఁగా శ్రీకృష్ణుం డిట్లనియెను ధృష్టద్యుమ్నుఁడు సేనాధిపత్యమునకుఁ దగును కావున సైన్యములకెల్ల నధిపతిగ జేసి పెద్దసభలో పట్టము గట్టుము రాజా!

క. సుర గంధర్వ ఖచర కిం, పురుషాది సమస్తదివ్య ♦ భూతంబులు బం
దురభూరివ్యూహంబులు విరచనముల నెఱుఁగు నతఁడు ♦ పురుషోత్తముఁడున్

టీ ॥ సురగంధర్వఖచరకింపురుషాది = దేవతలు గంధర్వులు ఖచరులు కింపురుషులు మొదలగు సమస్తదివ్యభూతములు = సమస్తదేవతల యందు బంధుర = దృఢమైన భూరివ్యూహవిరచనములన్ = పెద్దపెద్ద సేనల నడుపు పద్ధతుల నెఱుఁగున్ ఇతఁడు పురుషోత్తముఁడున్ = దైవ ముగలవారిలో నధికుఁడు నగును

తా ॥ దేవతలు గరుడ గంధర్వ కింపురుషాదులు నెట్టి సేనావ్యూహములు కల్పన లన్నియు నితఁడెఱుఁగును దైవమునను నితఁ డధికుఁడు

క. నీయొద్దిరాజు లందఱు, దియుక్తులు విక్రమశక్తి ♦ దీప్తులు యైనన్
వే యేటికి ధృష్టద్యు, మ్నోత్తము నాయు సైన్య ♦ మునకేయు నధిపా

టీ ॥ అధిపా = రాజా! నీయొద్దిరాజులందఱు నీయుక్తులు = బుద్ధిమంతులు విక్రమ విశేషశక్తిచే ప్రదీప్తులు = వెలుఁగుచున్నవారలై అయినన్ వేయేటికిన్ = పలుకు లేల సైన్యమంతయున్ ధృష్టద్యుమ్నోత్తమునకు యీయుము = ధృష్టద్యుమ్ననకు స్వాధీనము సేయుము

తా ॥ రాజా! నీయొద్దనున్న రాజులందఱును బుద్ధిమంతులు విశేషశక్తియుంగలవా రైనను పలుకుల వేయేల యీ విషయములు నీకేల? సేనలన్నియు ధృష్టద్యుమ్నునకు స్వాధీనము సేయుము

వ. అనిన విని యుధిష్ఠిరుం డక్షౌహిణులకుం బ్రత్యేకనాయకులు నాలుగురను నియమించి
మనుటయు నతండు

తే. సేన దమకును గలవారు ♦ లేనివారు
ననక దగువారిఁ జెప్పిన ♦ నఖిలసమర
పండితుల నేరి వారిని ♦ బలము లేదు
నడుపఁ జాలించి యభిషేచ♦నం బొనర్పు

టీ. సేన తమకును కలవారు లేనివారు అనక అఖిల సమరపండితులన్ = సర్వయుద్ధములందును సమర్థులను చెప్పినన్ నేరిన్ = పూర్ణముగా వారికిన్ బలము లేదున్ నడుపన్ చాలించి = అధికారమిచ్చి అభిషేచనంబొనర్పు = పట్టాభిషేకముం జేయుము

తా. తమతమకు సేనగలవారు లేనివారను భేదములేక సర్వయుద్ధములయందును సమర్థులగు వారలం జెప్పెదను వారికిం బట్టాభిషేకముంజేసి సేనల నడుపుట కధికారమిమ్ము.

వ. అనిన నట్లచేయుదు వారెవ్వ రెవ్వరు నిరూపింపు మని యడిగినఁ గుంతీనంద
నునకు దేవకీనందనుం డిట్లనియె

సీ. పటుపరాక్రమనిధి ♦ పాంచాలపతియు నమానుష తేజుండు ♦ మత్స్యవిభుఁడు
శత్రుభీకరమూర్తి ♦ సాత్యకియును జరాసంధాగ్రతనయుండు ♦ శౌర్యఘనుఁడు
సహదేవుఁడును ♦ ధైర్యశాలి యాదవశిరోమణి చేకితానుండు ♦ మహితవిభవ
ఖని యగు శిశుపాల ♦ తనయుండు దోర్దర్పధుర్యుండు ధృష్టకే♦తుండు సమర
తే. లంపటుండు శిఖండియు ♦ లావు వెరవుఁ
గలరు నీయెడ ననురక్తి ♦ గలరు చాలఁ
బెంపుగల రుక్కుమట్టిన ♦ టింపఁ గలరు
కోరి పతులుగఁ జేయు మక్షౌహిణులకు

టీ. పటుపరాక్రమ = దృఢమగుశక్తిని కలవాఁడు పాంచాలపతియును = ద్రుపదరాజును అమానుష = మనుష్యశక్తిని మించిన తేజుండు = ప్రతాపముం గలవాఁడగు మత్స్యవిభుఁడు = విరాటరాజును శత్రుభీకరమూర్తి = శత్రువులకు భయంకరమగు రూపముగలవాఁడు సాత్యకియును జరాసంధ అగ్రతనయుండు = మొదటికొడుకు శౌర్యఘనుఁడు = మిక్కిలిశూరత గలవాఁడు సహదేవుఁడును ధైర్యశాలి యాదవశిరోమణి - యాదవులలో నధికుఁడు చేకితానుండు మహితవిభవఖని = [illegible] కును నెలవు అగు శిశుపాల తనయుఁడు దోర్దర్పధుర్యుఁడు = భుజబలముం గలవాఁడు ధృష్టకేతుండు సమరలంపటుఁడు = యుద్ధమున గాసి కోర్చువాఁడు శిఖండియు లావు = బలము వెరవు = నేర్పు కలరు = కలిగియున్నారు నీయెడన్ అనురక్తి = ప్రీతి కలరు చాలన్ పెంపు = గౌరవము కలరు. ఉక్కుమట్టి = చేవచూపి నటింపఁగలరు అక్షౌహిణులకున్ పతులుగ చేయుము

తా. దృఢమగుశక్తిగలవాఁడు ద్రుపదరాజును మనుష్యశక్తి కధికమగు పరాక్రమముం గలవాఁడు విరాటుండును శత్రువు కదురుపుట్టించువాఁడు సాత్యకియును మిక్కిలి శూరతగలవాఁడు జరాసంధుని పెద్దకొడుకు సహదేవుఁడును ధైర్యముం గలవాఁడును యాదవులలో నుత్తముఁడును నగు చేకితానుండును యుద్ధమున గాసి కోర్చుశూరుఁడు శిఖండియు మిక్కిలి విభవమునకు నెలవైనవాఁడు భుజబలమున దండివాఁడు శిశుపాలపుత్రుఁడు ధృష్టకేతుండును బల

మను నేర్పును గలవారు నియోధ విక్రమ శౌర్యములు గలవారు వీరి నేకాదశాక్షౌహిణీనా యకులం జేయుము

వ అని కుంతీనాథుల నిశ్చయించి వెండియు

క కురుసైన్యము నిస్సారం, బరయంగ ఘనబలము లెల్ల ♦ తిరుగ సుభద్రాము లగు నీ
వరవాయి గొనక నడుపుము, ధరణీశ్వర సేనముఖము ♦ దైవమ నీకున్

టీ కురుసైన్యము నిస్సారము = బలములేని యరయంగన్ = విచారింపంగా నిబల ములెల్లన్ అతి పృథమనఃవ = మిక్కిలి బలముగలవి నీవు వరవాయి గొనక = సంకోచింప క నడుపుము = యుద్ధమునకుం బరలుము నకున్ సేనముఖము = సేనముఖమందుండు వాడు దైవము

తా కౌరవసేన బలములేనిది నీసేన మిక్కిలి దృఢమైనది భయపడక యుద్ధమునకుం దరలుము నీసేనముఖమందు దైవమే నిలుచును

క నీయనుజులు దివిజులకును, జేయులు ధృతరాష్ట్రసుతుల ♦ జెఱచుట వేగే
తోయజనాళము గజలీ, లాయత్తము గాదె యెత్తు ♦ మాహవమునకున్

టీ నియనుజులు = నీతమ్ములు దివిజులకున్ = దేవతలకును అజేయులు = జయింపరాని వారు ధృతరాష్ట్రసుతులన్ = కౌరవులను చెఱచుట వేగే = భారమా! తోయజనాళము = తామరపూవుయొక్క కాడ గజలీలాయత్తము కాదె = ఏనుగు చేష్టలకు లోబడినది గాదా! ఆహవమునకున్ = యుద్ధమునకు ఎత్తుము = తరలుము

తా ధర్మరాజా! నీతమ్ములు దేవతలకును జయింపరాని వారు కావున దుర్యోధనాదులం జెఱచుట కష్టముగాదు తామరపువ్వుకాడ యేనుగునకు లోబడినదె కదా! యుద్ధమునకుం దరలుము

వ అని నిర్ణయించి నారాయణుండు నిజనివాసంబునకుం జనియె ధర్మతనయుం డును దమ్ములుం బ్రియంబంది యారాత్రి సుఖనిద్ర సేసిరి మఱునాడయ పాండ వాగ్రజుం డనుజ దనుజాంతక సామంత మంత్రి పురోహిత సహితంబుగాఁ బేరోలగంబుననుండి సమస్తపరివారంబును వినఁ గార్యంబునిశ్చయంబుఁ దెలి యంబలికి తగువారలతో సముచితసంభాషణంబులు సేసి మహనీయమ హిమ వెలయం బుండరీకాక్షుండు పనిచినట్ల పాంచాలనాథప్రముఖుల నక్షౌ హిణులకు నధిపతులుగా వేఱువేఱ యభిషేకించి శ్వేతజాతుం డగుటంజేసి శ్వేతుండనం బ్రఖ్యాతుండగు ధృష్టద్యుమ్నునకు నుత్కృష్టప్రకారంబున నభిషేకంబొనర్చి సర్వసేనాధిపత్యంబునకుం బట్టంబుగట్టి యయ్యైనమంత్రను దక్కటిదొరలను గనుంగొని మధురవాక్యంబుల నగ్గించి కౌరవులతోడి క య్యంబునకుం గురుక్షేత్రంబున విడియంబోద మనిచెప్పి వారినెల్ల ధనం జయునకుం జూపి

[illegible]
[illegible]

టీ. అని నిర్ణయించి = నిశ్చయపఱచి నారాయణుండు నిజనివాసంబునకున్ = తన బసకు చనియెన్ ధర్మతనయుండును తమ్ములు దానును ప్రీతుండంది = సంతోషించి. రాత్రి సుఖనిద్రఁ జేసి = సౌఖ్యముగ నిద్రించి రేపకడ = ఉదయమున పాండవాగ్రజుండు = ధర్మరాజు అనుజ = తమ్ములు దనుజాంతక = కృష్ణుఁడు సామంత = లోఁబడినరాజులు మంత్రి పురోహిత సహితంబుగన్ - కూడ పేరోలగంబున = పెద్దసభయందు ఉండి సమస్తపరివారంబును. వినన్ = వినంగా కార్యనిశ్చయంబు తెలియఁబలికి తగువారలతో సముచిత = తగిన సంభాషణములు = మాటలు చేసి మహనీయ - గొప్పదగు మహిమ = గౌరవము వెలయన్ = ప్రకాశించఁగా పుండరీకాక్షుండు = కృష్ణమూర్తి పనిచిన = ఆజ్ఞాపించినట్లు పాంచాలనాథప్రముఖులన్ = ద్రుపదుఁడు మొదలగువారిని అక్షౌహిణులకున్ = ఒక్కొక్క యక్షౌహిణికి వేఱువేర అభిషేకించి = అధికారమిచ్చి శ్వేతవాహ = శ్వేతవాహనవంశమున జాతుండగుటం జేసి = పుట్టినందున శ్వేతుండన్ ప్రఖ్యాతుండగు = తెలియవచ్చుచున్న ధృష్టద్యుమ్నునకున్ ఉత్కృష్టప్రకారంబునన్ = యోగ్యముగా అభిషేకంబొనర్చి సర్వసేనాధిపత్యంబునకున్ = అన్నిసేనల యధికారమునకు పట్టము గట్టి అయ్యెనమండ్రన్ = ఎనిమిదిమందిని తక్కటి = మిగిలిన దొరలన్ = శూరులను కనుఁగొని మధురవాక్యంబులన్ = ఇంపగు మాటలచే అగ్గించి = పొగడి శూరులతోడి కయ్యంబునకున్ = యుద్ధమునకు కురుక్షేత్రంబునన్ అనుచోట విడియన్ - దిగుటకు పోదముని చెప్పి వారినెల్లన్ = ఆనాయకులనందఱిని అర్జునునకుం జూపి

తా. ఇట్లు నాయకులు వీరని నిర్ణయించి శ్రీకృష్ణుఁడు దన బసకుం జనియె ధర్మరాజు తమ్ములును దానును మిక్కిలి సంతోషించి యా రాత్రి నిద్రించి మఱునాఁడు ఉదయమున ధర్మజుండు దనతమ్ములు శ్రీకృష్ణుండు సామంతరాజులు మంత్రులు పురోహితులు తోడఁ బెద్దసభయందుండి సర్వజనులును వినఁగ తమనిశ్చయముం జెప్పి తగువారిని గౌరవించి తగినమాటలాడి గొప్పవిభవముతోడ శ్రీకృష్ణుని యాజ్ఞప్రకారము ద్రుపదుండు మొదలగు నేడ్వుర నొక్కొక్క యక్షౌహిణికిని వేరువేరుగా నాయకులంజేసి యభిషేకించి శ్వేతవంశమునఁ బుట్టినవాఁడగుటచే శ్వేతుండను పేరుపొందిన ధృష్టద్యుమ్నునకు లోకోత్తరముగా అభిషేకముంజేసి సర్వసేనలకు నాయకునింజేసె యాయెనిమిదిమందిని దక్కిన వీరులను గాంచి యింపగుమాటలతో భాషించి పొగడి శూరులతోడి యుద్ధమునకుఁ గురుక్షేత్రమునకేగి యచట దిగునట్లు చెప్పి వారినెల్ల నర్జునునకుం జూపె

ఉ. ఎప్పుడు నెయ్యెడం బొడిచి ♦ యిందఱకుం దగ నీవు కంటికిన్
ఱెప్పయుఁ బోలె మాటయి నెఱిం బను లారసి యొజ్జచాడ్పునం
జెప్పుచు వీరిబుద్ధి గొని ♦ చేయుము కార్యము నీకు రక్ష దా
నిప్పరమేశ్వరుండు గలఁ ♦ డిచ్చు శుభం బని చూపెఁ గృష్ణునిన్

టీ. ఎప్పుడున్ = సర్వకాలములయందున. ఎయ్యెడన్ = అన్నిచోట్లయందును పొడిచి = క్రమ్మోని. ఇందఱకున్ తగన్ నీవు కంటికి ఱెప్పయుఁ బోలెన్ = కన్నును ఱెప్ప రక్షించినట్లు మాటయి = అడ్డమునిలిచి నెఱిన్ = మిక్కిలిగా. పనులు = చేయవలయుపనులు ఆరసి =

విచారించి ఒజ్జచాడ్పునన్ = పెద్దవానివలె చెప్పుమన్ గురుబుద్ధిన్ గాని = కార్యము గాని కార్యము చేయుము నరున్ రక్షగాన్ = రక్షకుడగా ఇప్పురమేశ్వరుండు=సర్వేశ్వరుఁడగు శ్రీకృష్ణమూర్తి కలఁడు శుభంబున్ ఇమ్ముగన్ అని కృష్ణునకు మాపిరి

తా అర్జునా! సర్వకాలములయందును సర్వులకును యందుగ నెవండైనం గ్రమ్మఱ కొని పీరినందఱిని గంటి చెప్పవలెనని తున్నది చెడు రక్షింపవలయును మఱియు నెప్పుడు చేయవలయుపనులు పెద్దవానివలె యోచించి చేయుచుందము సర్వేశ్వరుండగు శ్రీకృష్ణమూర్తి నీకు రక్షకుఁడై నిలిచి యెందరగుండురు యితనికుం గలవాడు సుమా! యని శ్రీకృష్ణునిఁ గనంబఱిచెను

వ ఇట్లు గాంభీర్యమాదుర్యధుర్యుం డైనయుధిష్ఠిరుండు వరిష్ఠప్రభువులచిత్తంబులారాధించి సర్వజనసమ్మతంబుగా సమరోత్సాహంబుచేసి మహోల్లాసంబునం బ్రస్థానభేరి సఱవం బంచిన

టీ ఇట్లు గాంభీర్య దుర్యుండైన=గొప్పతనము వహించిన యుధిష్ఠిరుండు=ధర్మరాజు వరిష్ఠప్రభువుల = నిర్ణయించికొనంబడిన ప్రభువుల చిత్తంబులారాధించి = మనస్సులు మెచ్చఁజేసి సర్వజనసమ్మతంబుగాన్ సమరోత్సాహంబు=యుద్ధయత్నము చెసి మహోల్లాసంబునన్ = మిక్కిలి సంతసమున ప్రస్థానభేరిన్ = ప్రయాణముందెలుపు డంకాను చఱవన్ = వాయించుటకు పంచినన్ = ఆజ్ఞాపింపఁగా

తా ఇట్లు మిక్కిలిగౌరవమును వహించినధర్మజుండు నిశ్చయించికొనంబడిన ప్రభువుల మనస్సుల సంతోషపఱచి యందఱివారెల్ల నిష్టపడినపిమ్మట యుద్ధమునకుం బూని మిక్కిలి సంతోషముతోఁ బ్రయాణముందెలుపు డంకాను వాయించుటకు నాజ్ఞయొసంగిన మాత్రమున

సీ పేరెండదాఁకన • బీటలు వాఱిన పచ్చిగోడలమాడ్కిఁ • బగిలె దిశలు • క్రాఁగినయొసరుల • కరణిఁ బొరిఁబొరి శరనిధు లుప్పొంగి • పొరలఁ బడియెఁ గములపైఁ గీలించి • గాలి కెత్తినచాఁపబోలి మిన్నంతయు • బూరిటిల్లెఁ గులపర్వతావళి • కులిశభయంబున బెదరి వాపోవుచ • స్రెదురు సెంగె

తే ధాత్రి కుమ్మరిసారెవి • ధమునఁ దిరిగెఁ
జిత్రరూపులభంగి ని • శ్చేష్టితంబు
లయ్యె సర్వభూతములుఁ బ్ర • యాణభేరి
భూరినిష్ఠుర ఘోరభాం • కార మడర

టీ ప్రయాణబేరి = యుద్ధయాత్రను దెలుపు డంకా భూరినిష్ఠుర = మిక్కిలికఠినముగను, ఘోర = భయంకరముగను, భాంకారమడరగన్ = ధ్వనిసేయఁగా పేరెండదాఁకన్ = పెద్దయెండదగులఁగా బీటలువాఱిన = పగుళ్లుపాఱిన పచ్చిగోడల మాడ్కిన్ = జిగురుమట్టితోఁబెట్టఁబడిన తడిగోడలవలె దిశలు = దిక్కులన్నియు పగిలెన్ = బ్రద్దలయ్యెను. క్రాఁగిన యొసరులకరణిన్ = పొయిమీఁదఁగాఁగి తెర్లుచున్న యొసళ్లవలెనే శరనిధులు = సముద్రములు పొరిఁబొరిన్ = మీఁదికి మీఁదికి ఉప్పొంగి = ఉబ్బి పొరలఁబడియెన్ = పొరలుట

ప్రారంభించిన కలముపైన్ = ఫోసెమీఁద లించి = అమర్చి గాలికె త్తినచాపఁబోలి = గాలితాఁకుటకై కట్టిన చాపవలె మిన్నంతయున్ = ఆకాశమంతయు గ్రారటిల్లెన్ = ఊఁగెను కులపర్వతావలి = కులపర్వతము లేడును కులిశ, కంబునన్ = వజ్రాయుధమువలని భయముచేత బెదరి వాపోవునట్లు = ఏడ్చినట్లు ఎసరుసెలఁగెన్ = ప్రతిధ్వనిచేసెను ధాత్రి - భూమి కుమ్మరి సారెవిధమునన్ = చక్రమువలె తిరిగెన్ సర్వభూతములు = జీవజంతువులన్నియు చిత్రరూపులభంగిన్ = పటములలో వ్రాయ బడిన బొమ్మలవలె నిశ్చేష్టితంబులయ్యెన్ = మ్రాన్పడి నిలిచిపోయెను

తా॥ ధర్మజుని యాజ్ఞచొప్పున యుద్ధయాత్రకు భేరీవాయింపఁగా నాధ్వని వినుటకు మిక్కిలి కఠినమై భయంకరమై తోఁచినందునఁ బెద్దయెండకాయఁగా జిగురుపట్టుచేఁ బెట్టంబడి న తడిగోడలు పగిలినట్లు దిక్కులు బ్రద్దలయ్యెను వంటచేయుటకై ప్రొయిమీఁదఁ గ్రాగిన యెసళ్లు పొంగిపొంగి పొరలిన సముద్రములు యీ దిమీఁదికింబొంగి గట్లమీఁదికిం బొరలెను గాలికి నడచు దోనెపైనమర్చిన గాలిచాపవలె మింటఁగలమేఘములు దూదివలె తేలి యిటునటు పరుగెత్తపాఁగెను కులపర్వతము లనుపేరుగల కొండలేడును దల్లింటివలె దేవేంద్రునివజ్రాయుధమునకు భయపడి చీకాకై యేడ్చినట్లు మారుమ్రోగె భూమి కుమ్మరవాని చక్రముతిరిగి నట్లు గిరగిర తిరిగెను సర్వజంతువులును గోడలపై వ్రాయంబడు చిత్రములవలె నెచట నుండి నవి యచటనే కదలక నిలచిపోయెను

పాండవులు కౌరవులతోడ యుద్ధంబునకు వెడలుట

వ॥ ఇట్లు ప్రస్థానభేరి సెలంగిన సకలసైన్యంబులు సేనానాథసహితంబుగా సన్నద్ధంబులయ్యె నప్పుడు

ఉ॥ భూరివిభూతిఁ బెండ్లికిని బోవు తెఱంగునఁ బాండునందనుల్
దారును బుత్త్రులుం హరియుఁ దమ్ముఁడు నుజ్జ్వలచారుశీలి శృం
గారము సేసి సమ్మదవికాస మెలర్పఁగ వీరసంభ్రమో
దారసముద్ధతిం జనిరి ద్రౌపది యున్నెడ కంతఱుం గగన్

టీ॥ భూరివిభూతిన్ = మిక్కిలివిభవముతో పెండ్లికిన్ పోవు తెఱంగునన్ = పోవునట్లు పాండునందనుల్ తారున్ పుత్త్రులున్ హరియున్ = శ్రీకృష్ణుఁడును తమ్ముఁడున్ = ఆయనతమ్ముఁడగు సాత్యకియును ఉజ్జ్వలచారుశీలన్ = ప్రకాశించెడుసొంపగు విలాసమున శృంగారముసేసి = అలంకరించికొని సమ్మదవికాసము ఎలర్పన్ = సంతోషోత్సాహము లధికము కాఁగా వీరసంభ్రమ = ఉత్సాహముతోఁగూడిన త్వరయొక్క ఉదారసముద్ధతిన్ = విశేషమగు దర్పమున అందఱున్ ద్రౌపది యున్నెడకున్ = ద్రౌపదియున్నచోటునకు తరలి చనిరి

తా॥ మిక్కిలి విభవముతోఁ బెండ్లికిం బోవువారివలెఁ బాండవులును వారికొడుకులును శ్రీకృష్ణమూర్తియు నాయనతమ్ముండగు సాత్యకియును మిక్కిలి ప్రకాశమును సొంపునుగలుగు

నట్లలంకరించుకొని సంతోషాతిశయముగనంబడ నుత్సాహముతోఁగూడిన వ్యామోహముగాఁగా వీరందఱును దౌపదియుండు చోటునకుం బోయిరి

వ. ఇట్లు సని యమ్మహాదేవిని నామంత్రణంబు సేసి తత్ప్రభృతి పుణ్యస్త్రీకరకలిత లలితాక్షతంబులు గైకొని విప్రాశీర్వాదంబులు చేకొనుచు భద్రపారక శ్లోకంబు లాకర్ణించుచు శోభనపదార్థంబులు గనుంగొనుచు నాంగిక మాంగళ్యసూచకంబులు సేకొనుచు వెడలునప్పుడు

టీ. ఇట్లు చని అమ్మహాదేవిన్ = ఆగొప్పరాణిని ఆమంత్రణంబుచేసి = విడచి తత్ప్రభృతి = ఆమె మొదలగు పుణ్యస్త్రీకరకలిత = ముత్తైదువులచేతికగు లలితాక్షతంబులు = శోభనపగు నక్షతలు కైకొని = గ్రహించి విప్రాశీర్వాదంబులు=బ్రాహ్మణుల దీవనలు చేకొనుచున్ భద్రపార = శుభముం జెప్పు వారియొక్క శ్లోకంబులు ఆకర్ణించుచున్ = వినుచు శోభన పదార్థంబులు = శుభశకునములగు వస్తువులు కనుంగొనుచున్ = చూచుచు ఆంగిక = శరీరమునం గలుగు మాంగళ్యసూచకంబులు = శుభ ముందెలుపు గుర్తులు చేకొనుచున్=గ్రహించుచు వెడలునప్పుడు

తా. వైవిధమునం దరలి పట్టపుదేవి యగుద్రౌపదివలన సమ్మతింగొని యామె మొదలు గాఁ గల ముత్తైదువుల చేతిశోభనాక్షతలు పుచ్చుకొని బ్రాహ్మణుల దీవనలు గ్రహించుచు శుభముం జెప్పువారిశ్లోకములు వినుచు శుభముందెల్పుచు నెదురుగావచ్చు మంగళములం జూచుచుఁ దమశరీరమునంగలుగు శుభసూచనలు గనుమెచ్చుచు నడచు సమయమున

క. తగు శంఖకాహళాదిక, మగు మంగళతూర్యసంచయము గంభీరం
బుగ మ్రోసె జయముఁ దెలుపుచు, జగతీశ్వరుమ్రోలనాకసము దీటుకొనన్

టీ. శంఖ = శంఖములు కాహళ = తుతారాలు ఆదికమగు = మొదలుగాఁగల మంగళతూర్య సంచయము = శుభకరమగు వాద్యముల సమూహము జయమున్ తెలుపుచున్ జగతీశ్వరు మ్రోలన్ = ధర్మజు నెదుట ఆకసము దీటుకొనన్=ఆకాశము ముట్టునట్లు మ్రోసెన్

తా. శంఖములు తుతారలు మొదలగు వాద్యముల సమూహములు జయముందెలుపుచు ధర్మజునిముందర నాకాశమున ముట్టునట్లు మ్రోసెను

క. మనుమనిజయప్రయాణం బనుమోదింపంగ నాసుధాంశుఁడు సనుదెంచినకరణి గొడుగు కుంతీ, తనయాగ్రజు మ్రోల నతిసితప్రభ నొప్పెన్

టీ. మనుమని = మనుమఁడగు ధర్మజునియొక్క జయప్రయాణము = జయము గొనఁ బోవుట అనుమోదింపన్ = సంతోషించుటకు ఆసుధాంశుఁడు = చంద్రుఁడు సనుదెంచిన కరణిన్ = వచ్చినట్లు కుంతీతనయాగ్రజుపాలన్ = ధర్మజునికడ గొడుగు సితప్రభన్ = తెల్లనికాంతితో ఒప్పెన్ = ప్రకాశించెను

తా. చంద్రుఁడు దనవంశమునఁ బుట్టినమనుమఁడగు ధర్మరాజుయొక్క గెలుపుగలుగు యుద్ధయాత్రను గని సంతోషించుటకు వచ్చినాఁడేమో యనునట్లు రథముపై నలంకరింపబడిన గొడుగు చంద్రునివలెం దెల్లఁగాఁ బ్రకాశించెను

వ అట్టియెడ నమ్మహీవల్లభుండు

క ఉచితగతిఁ జేరి వంది, ప్రచయము గీర్తింప నెక్కె♦రథమం దొనరన్
ఖచియించినవజ్రంబులు, రుచులను బొలు పారు సీవు♦రుల బెరయంగన్

వ తదనంతరంబ

టీ ఉచితగతిన్ = తగినట్లు చేరి = సమీపించి వందిప్రచయము = బట్టురాజులసమూహము కీర్తింపన్ = పొగడఁగా ఒనరన్ = అందముగా ఖచియించినవజ్రంబులు రుచుల = చెక్కియున్న వజ్రములకాంతిచే పొలుపారు = అందమగుచున్న సీవురులు = చామరములు బెరయంగన్ = పార్శ్వములరాఁగా రథమందున్ ఎక్కెన్

తా తగిన మర్యాదతో సమీపించి బట్టురాజులు పొగడుచుండఁగా నొంపుగ వజ్రము లంజెక్కిన కాడలంగల వింజామరలు పార్శ్వములంజేరి వచ్చుచుండఁగా ధర్మజుండు రథమం దెక్కెను తదనంతరంబ

సీ వక్షస్థలంబున ♦ వనమాల హారంగ వెలిమావు గెడలవాఁ♦గెలు ధరించి
నొగలపై హరియొప్ప♦నగచరకేతువు మెఱయంగ నరదంబు♦మెఱుగు సుందర
దివ్యకిరీటంబు ♦ దీప్తులు భూనభోంతర మెల్లఁ గెలయంగఁ ♦ బరఁగుచుండ
గాండీవతూణయు ♦ గ్మములు పూర్వాపరభాగంబులకు నవా♦భరణములుగఁ

తే వెలిమొగంబుతో నల్లనే ♦ తెంచి యొక్క
పార్శ్వమునఁ బొడసూపి భూ♦పతికి మ్రొక్కి
దేవదత్తంబు పూరించె ♦ దేవదేవు
పాంచజన్యంబు మున్నుగా ♦ ఫల్గునుండు

టీ వక్షస్థలంబునన్ = రొమ్మున వనమాల అనుహారము హారంగన్ = ప్రకాశింపఁగా వెలిమావు = తెల్లనిగుఱ్ఱములు గెడలవాఁగెలు = కళ్ళెములకళ్లెములు ధరించి నొగలపైన్ హరి = శ్రీకృష్ణుఁడు ఒప్పన్ = ప్రకాశింపఁగా నగచరకేతువు = వానరటెక్కెము మెఱయంగన్ అరదంబు మెఱుఁగులు - రథపుకాంతులు అడరన్ = వ్యాపింపఁగా దివ్య = దేవతలచే నియ్యంబడిన కిరీటంబు దీప్తులు = కిరీటపుకాంతులు భూనభోంతర మెల్లన్ = భూమికి నాకాశమునకు మధ్యప్రదేశమంతయు కెలయంగన్ పరగుచుండన్ = వ్యాపింపఁగా గాండీవ = విల్లును తూణయుగ్మము = అంబులపొదులజంటయు పూర్వాపరభాగంబులకున్ = తూర్పునకుం పడమరకు. నవ = నూతనమైన ఆభరణములుగన్ = భూషణములగుచుండఁగా వెలిమొగంబుతోడన్ = తెల్లనిముఖముతో అల్లనే తెంచి = మెల్లఁగావచ్చి. ఒక్కపార్శ్వమునన్ = ఒకప్రక్కనుండి పొడసూపి = కనంబడి భూపతికిన్ = ధర్మజునకు. మ్రొక్కి. ఫల్గునుండు = అర్జునుఁడు దేవదేవు = కృష్ణుని పాంచజన్యము = అనుశంఖము మున్నుగాన్ = ముందుమ్రోయఁగా దేవదత్తంబున్ = అను తనశంఖమును పూరించెన్ = ఊఁదెను

తా రొమ్మున వనమాలయనుహారము ప్రకాశింపఁగాఁ దెల్లని గుఱ్ఱముల కళుకళ్లెముల ను బట్టుకొని తేరుయొక్క నొగలపై శ్రీకృష్ణుండొప్పఁగా హనుమంతుని రూపముంగల టెక్కెము వెలుంగఁగా దేవతలచే నియ్యంబడిన కిరీటముయొక్క కాంతి భూమి యాకాశముల నడిమి

ప్రదేశమంతయు నిండియుండఁగా గాండీవమను పెద్దవిల్లును రెండుభుజములయందును గలిగిన రెండమ్ములపొదులును దూర్పుఁబడమర దిక్కులకు వెలుంగునిచ్చుచుఁ గ్రొత్తసూర్యబింబముల వలెఁ బ్రకాశింపఁగాఁ దెల్లనిముఖముతోడ వచ్చి యొప్రక్కన భక్తితోడ నిలిచి ధర్మజునకుఁ గనంబడి మ్రొక్కి, శ్రీకృష్ణుండు పాంచజన్యమను శంఖమును ముందుపూరింపఁగా దేవదత్తమనుశంఖమును నర్జునండు దానును బూరించెను

శా. భీముండుం గవలుం గుమారులును సంప్రీతిన్ గదాద్యాయుధో
ద్దామస్ఫీత రుచుల్ వెలుంగ రథసంతానంబు రమ్యోజ్జ్వల
శ్రీ మిన్నందగ వచ్చి శంఖములు గర్జిల్లంగఁ బూరించుచున్
భూమీశుం గని యగ్రభాగమున నొప్పుం బెంపనుం జేయుచున్

టీ. భీముండున్ కవలున్ = నకుల సహదేవులును కుమారులును = ఉపపాండవులును. సంప్రీతిన్ = సంతోషముతో గదాది = గదలు మొదలగు ఆయుధ = ఆయుధములయొక్క ఉద్దామ = మితి మించిన స్ఫీతరుచుల్ = మెఱుగు కాంతులు వెలుగన్ రథసంతానంబు = రథములసమూహము రమ్యోజ్జ్వలశ్రీన్ = మనోహరముగు ప్రకాశమునలక్ష్మిచే మిన్నందఁగన్ = ఆకాశమంటుచుండఁగా వచ్చి శంఖములు గర్జిల్లంగన్ = ధ్వనించునట్లు పూరించుచున్. భూమీశున్ = ధర్మజుని కని = చూచి అగ్రభాగమునకున్ = ముందు తట్టునకు ఒప్పున్ = అందమును పెంపును = గౌరవమును చేయుచున్ = చేయుచున్నవారై

తా. భీముఁడును నకుల సహదేవులు నుపపాండవులు నభిమన్యుఘటోత్కచులును సంతోషముతో గదలు మొదలగు నాయుధముల విశేషకాంతులు వెలుంగఁగా రథములయొక్క మనోహరముగఁ బ్రకాశించుకాంతిసంపద యాకాశమును ముట్టుచుండఁగా వచ్చి శంఖములు దిగ్గరనూఁదుచు ధర్మజునిముందట సొంపును గౌరవమును గలుగఁజేయుచు

క. నిలిచిరి తక్కటిదొరలును, బలుమానిసులును మహోగ్రభంగి సవరణల్
చెలువొంద నధిపుచుట్టును, నలంకరించిరి విభూషణాంశుచ్ఛటలన్

టీ. నిలిచిరి తక్కటిదొరలును = మిగిలినరాజులును బలుమానిసులును = పెద్దమనుష్యులును మహోగ్రభంగిన్ = మిక్కిలి భయంకరమైన విధముగ సవరణల్ = అలంకారములు చెలువొందన్ = ప్రకాశింపఁగా విభూషణ-ఆభరణములయొక్క అంశుచ్ఛటలన్ = కాంతిసమూహములచేత అధిపుచుట్టున్ = రాజుచుట్టును అలంకరించిరి

తా. తక్కిన రాజులును శూరులగువారును మిక్కిలి భయంకరముగఁ దోఁచునట్లలంకరించికొని తమ యాభరణములయందలి కాంతిసమూహములతోడ రాజుచుట్టును నలంకరించినట్లు నిలిచిరి

వ. అప్పుడు పాండవాగ్రజున కభిముఖంబుగాఁ జనుదెంచి

క. సాష్టాంగ మెఱఁగి సమరా, వష్టంభం బొప్ప దివ్యవాహన లీలో
త్కృష్టగతిన్ ముంగలి యై, ధృష్టద్యుమ్నుండు వొలిచెఁ దేజోమహిమన్

టీ. ధృష్టద్యుమ్నుఁడు సాష్టాంగ మెఱఁగి = సాగిలపడి మ్రొక్కి సమరావష్టంభంబు = యుద్ధమునకై యెదురుసూచుట ఒప్పన్ దివ్యవాహన = యోగ్యమగువాహనముం గలిగి.

విలాస = వ్యాపారముచే ఉత్కృష్టగతిఁ = శ్రేష్ఠమగురీతిని ముంగలిదై = ముందున్నవాఁడై. తేజోమహిమన్ = కాంతి విశేషముచే. పొలిచెన్ = ఒప్పెను

తా సర్వసేనలకు నాయకుండగు ధృష్టద్యుమ్నుండు యుద్ధమునకు సిద్ధమై యుత్తమమగు వాహనముపై విలాసముచే నధికుండైవచ్చి ధర్మజునకు సాగిలంబడి మ్రొక్కి మిక్కిలి ప్రతాపముచే వెలింగిన వాఁడయ్యెను

వ ఇవ్విధంబునం జారుభీషణంబుగా సన్నద్ధుండై యుధిష్ఠిరుండు గదలి శుభసూచకంబులు గైకొనుచు నడచె నట్టిసమయంబున నెల్లవారిపరిచారకులును శకటాదిసకలసాధనంబులును బటగృహంబులును మొదలుగా వలయుసమస్తవస్తువులొడఁగూర్చి వెడలినదండు పఱపై సముద్రంబు మ్రోయుచందం బయ్యె నిట్లరిగి ధర్మపుత్త్రుండు కురుక్షేత్రంబు దరియంజొచ్చి ఋష్యాశ్రమంబులకు దేవబ్రాహ్మణాయతనంబులకు నలజడి గాకుండం బరిహారంబు సేయుచుం జని తృణకాష్ఠజలసమృద్ధంబై తగియుండు సమస్థలంబున హిరణ్వతి యను పుణ్యనదిపొంత విడిదలగా నిరూపించి యచ్చో నిలిచెఁ దదనంతరంబ

టీ ఇవ్విధంబుగాన్ చారు = అందముగను భీషణంబుగాన్ = భయంకరముగను సన్నద్ధుండై = సిద్ధపడి యుధిష్ఠిరుండు = ధర్మరాజు కదలి శుభశకునంబులు చేకొనుచున్ = చూచుచు నడచెన్ అట్టిసమయంబునన్ ఎల్లవారిపరిచారకులును శకటాది = బండ్లు మొదలగు సాధనంబులును పటగృహంబులును = డేరాలును మొదలుగాన్ వలయుసమస్తవస్తువులు ఒడఁగూర్చి వెడలినదండు పఱపై = విశాలమై సముద్రంబు మ్రోయుచందం బయ్యెన్ = ధ్వనించునట్లుండెను ఇట్లరిగి ధర్మపుత్త్రుండు కురుక్షేత్రంబు దరియన్ = సమీపించి చొచ్చి ఋష్యాశ్రమంబులకున్ దేవబ్రాహ్మణాయతనంబులకున్ = దేవాలయములకు బ్రాహ్మణాగ్రహారములకు అలజడి = దుఃఖము కాకుండన్ పరిహారంబు సేయుచున్ = తప్పించిపోవుచు చని తృణకాష్ఠజలసమృద్ధంబైన = పచ్చిక కట్టెపుల్లలు నుదకము దండిగాఁగలిగి తగియుండు సమస్థలంబునన్ = చదరమగుచోట హిరణ్వతి అను పుణ్యనదీపొంతన్ = పవిత్రమగు నేటిగట్టున విడిదలగాన్ = దిగుచోటుగా నిరూపించి = నిశ్చయించి అచ్చోన్ నిలిచెన్. తదవసరంబునన్ = ఆసమయమున

తా చెప్పఁబడినట్లు సొంపుగను భయంకరముగను సిద్ధపడినధర్మజుండు గదలి మార్గమున నరుగుచు మంచిశకునములం గ్రహించుచు పోఁగా వీరిసేవకులందఱును బండ్లు మొదలగు సాధనములపై వలయుపదార్థములును డేరాలును మొదలగునవియెల్లను జేర్చికొని వెంటనడవఁగా నాసేన విశాలముగ వ్యాపించి సముద్రమువలె సందడిసేయుచు నిట్లు పోయిపోయి కురుక్షేత్రమను ప్రదేశమును సమీపించి మునులయాశ్రమంబులు బ్రాహ్మణుల యగ్రహారములు దేవాలయములు సమీపింపక దూరమునం బోవుచుంబోయి పచ్చికయుం గట్టెపుల్లలు నుదకము దండిగలభించునట్టి యొక్కచదరమైనచోట హిరణ్వతియను నొక్కపుణ్యనదీతీరంబు దిగుటకుందగు చోటుగా నిశ్చయించి యచటనిలిచెను. అట్టిసమయమున

తే. విడియుటకు సూచకంబుగ • విష్ణుఁ డొత్తెఁ
బాంచజన్యంబు ధర్మజ • పార్థు లాది
గాఁగ దమతమ వీరశం • ఖంబు లెల్ల
దొరలు నొత్తిరి దివి మ్రోయఁ • దూటుగట్ట

టీ. విడియుటకున్ = అవ్వుడిగుటకు సూచకంబుగన్ = గుర్తుగా విష్ణుఁడు = కృష్ణుఁడు పాంచజన్యంబున్ = తనశంఖమును ఒత్తెన్ = ఊఁదెను ధర్మజపార్థులాదిగాఁగన్ = ధర్మరాజు అర్జునుఁడు మొదలుగా ఎల్లదొరలును = ప్రభువులందఱును తమతమ వీరశంఖములు = పౌరుషముం దెలుపు శంఖములు దివి = ఆకాశము మ్రోయఁగన్ = ధ్వనిచే తూటుగట్టన్ = రంధ్రిమగునట్లు ఒత్తిరి = ఊఁదిరి

తా. సేనలచట విడియుటకు చిహ్నముగా శ్రీకృష్ణమూర్తి పాంచజన్యమను శంఖము నూఁదెను ధర్మజుండు నర్జునుండును దక్కిన ప్రభువులును దమతమ పౌరుషములం దెలుపు శంఖము లాకాశము తూటుపడునట్లు గట్టిగా నూఁదిరి

వ. తదనంతరంబ యొక్క రమ్యప్రదేశంబున రాజమందిరంబునకు నుచితస్థానంబుల సమస్తజననివాసంబులు నైన రమణీయ బంధురంబును బంధురశ్వశాలామాలికా మనోహరంబునుం గా విడెల్ల విడిసె వీటిచుట్టునుం దిరిగి ధృష్టద్యుమ్నుండు సురక్షితంబు చేసి వచ్చె రాజును దొరలును దమ్ములును సకలపరివారంబును దగిన తెఱంగున నుండిరి నానావస్తుబహుళంబును మహోదారం బగుచుఁ బాండవస్కంధావారంబు మహనీయాకారంబున నొప్పె నంత నక్కడ

టీ. తదనంతరంబ = అటుపిమ్మట ఒక్క రమ్యప్రదేశంబునన్ = మంచిచోట రాజమందిరంబునకు ఉచితస్థానంబులన్ = తగినచోట్ల సమస్తజననివాసంబులను రమణీయ బంధురంబును = సొంపైనదియు దట్టమైనదియు బంధురాశ్వశాలా = ఏనుఁగులు గుఱ్ఱములు నిలుచుశాలల మాలికా = వరుసలచే మనోహరంబున = సొంపైనదియు కాఁగా వీడెల్లన్ = పాళెమంతయు విడిసెన్ = దిగెను వీటిచుట్టును = అనఁగా దిగిన స్థలముచుట్టును తిరిగి ధృష్టద్యుమ్నుండు సురక్షితంబుచేసి = భద్రపఱచి వచ్చెన్ రాజును దొరలును = ఇతర ప్రభువులును తమ్ములును సకలపరివారంబును తగిన తెఱంగునన్ ఉండిరి నానావస్తు బహుళంబుగన్ = కావలసినవస్తువులన్నియు మెండుగాఁ జేర్పంబడుటచే మహోదారం బగుచున్ = మిక్కిలి పెంపై పాండవస్కంధావారంబు = సేనలవిడిది మహనీయ = గొప్పదగు ఆకారంబునన్ = రూపముతో ఒప్పెన్ = ప్రకాశించెను అంతన్ అక్కడన్

తా. అట్లు సేనం నిలిపి సొంపగు నొకచోట రాజగృహంబును దగినచోటులయందు దితరుల నివసములును దక్కిన పరిజనులకుం దగిన స్థలములందున వారి దేరాలను నాట విడిసి సొంపును దృఢమునుగా నేనుఁగుల గుఱ్ఱముల శాలలబారులచే నందమై సర్వజనమును దిగియున్న ఆవిడుదలకుం జుట్టునుం దిరిగి చూచి సేనానాయకుండగు ధృష్టద్యుమ్నుండు భద్రపఱచి వచ్చెను రాజును దమ్ములును సేవకజనులును దగినస్థలములనుండిరి సమస్తవస్తువులు విశేషముగాఁ జేర్పంబడి మిక్కిలి పెంపునం బాండవుల సేనాసన్నాహము విస్తారముగు రీతి నొప్పుయుండెను.

క. చారులచే నంతయు విని, కౌరవపతి విననియట్లు ♦ కర్ణాదులతోఁ
బేరోలగమున వికతవి, కారుండై యిట్టు లనియె ♦ గర్వ మెలర్పన్

టీ. కౌరవపతి = దుర్యోధనుఁడు అంతయున్ = పై పాండవుల వ్యాపారమును చారు, చేతన్ = వేగులు దెచ్చు వారిచేత విని విననియట్లు = వినని వానివలెనె వికతవికారుండై = మోము భేదము తెలియనీక గర్వమెలర్పన్ = పొగరు నిండుకొనఁగా పేరోలగమునన్ = పెద్దసభయందు కర్ణాదులతోన్ ఇట్టులనియెన్

తా. దుర్యోధనుండు పాండవులు యుద్ధసన్నద్ధులై కురుక్షేత్రముం జేరుట వేగుల వారివలన వినియు విననివానివలెనే తనముఖమున భేదమేమియుం దోఁపనీయక యెప్పటివలెఁ బొగరుతో డనె కొలువునందుఁ గర్ణుఁడు మొదలగుమిత్రులతో నిట్లనియెను

క. తనవచ్చినకార్యము మన, మనకూలతఁ జేయ కున్న ♦ హరి యలుకమెయిం
జని పాండుతనూజుల, మనములు గినుకూనునట్టి ♦ మాటలు సెప్పన్

టీ. తన వచ్చినకార్యమున్ = తానువచ్చినపనిని మనము అనుకూలతన్ = ఇష్టప్రకారము చేయకున్నన్ = చేయకపోఁగా హరి అలుకమెయిన్ = కోపముతో పాండుతనూజుల మనములన్ = మనస్సులందు గినుక = కోపము ఊనునట్టి = పూనునట్టి మాటలు చెప్పన్ చనియెన్ = పోయెను

తా. శ్రీకృష్ణుండు తనకోరినటు మనము సంధిసేయనందునం బాండవుల మనస్సులం దాగ్రహము గలుగునట్టిమాటలు చెప్పుటకుం బోయెను

చ. మును మనచేత భంగపడి ♦ మ్రుచ్చిలి యుండుటఁ జేసి పాండునం
దనులు రణోత్తిన ♦ రుచి ♦ తప్పక [illegible] మెల్లనఁ గ్రుచ్చి బే
ర్చినబహుసైన్యములఁ బన్నఁ ♦ జేతిఁ బరగన్ విడిసియుంతి మెల్లి దం
డని పురిఁ జాటఁ బంచి దొర ♦ [illegible] చేయఁ దైరెజన్

టీ. మును = పూర్వము మనచేతనె భంగపడి = అవమానపడి మ్రుచ్చిలి = నొచ్చి ఉండుటఁ [illegible] రణోత్తివర్తన = యుద్ధమునకుపత్తును ఉచితంబుగన్ = తగినట్లు [illegible] = యుద్ధము ఎట్లున్ = ఏవిధముగనైనను అగున్ = కాక పోదు పేర్చిన = అతిశయించిన బహుసైన్యములన్ బన్నఁగన్ = విశాలమగుచోటున చేరన్ = నిలుచునట్లు తగన్ విడిసియుండుము = నిలుచునట్లుచేయుండు మెల్లి = రేపు దండని = యుద్ధయాత్ర యని పురిన్ = పట్టణమున చాటఁబంచి = చెప్పునట్లుగా నాజ్ఞాపించి దొరలందఱకున్ = ప్రభువులందఱకును ఏర్పడెజన్ = యుద్ధము వడిసేయుడని

తా. పాండవులు మనచే భంగపెట్టంబడి ఖిన్నులై యుండుటచేత యుద్ధమునకు రాక మానరు యుద్ధ మెట్లును జరుగకపోదు మొదగుమన సైన్యము విశాలమగుచోట నిలుచునట్లుగా నొకచోట దిగఁబడము రేపు యుద్ధయాత్రయని పట్టణమున నెల్లరికిం దెలుపుడట్లాజ్ఞాపింపుడు ప్రభువులందఱకును ఏర్పడునట్లు పుడు

వ. మనకు విడిదల కురుక్షేత్రంబని పలికి దుశ్శాసనునిం జూచి నీవును గర్ణుం
డును గాంధారపతియును సమస్తంబును సముకట్టుం డనుటయు వారలు

ప్రియంబునం బనిపూని వెడలి దండనాథించి తగువారెల్ల నెదురేగించి పుచ్చిన సకలపరివారంబును బ్రమోదంబునొందె భూవల్లభుండును గొలిచి యున్నవారలం బోవంబంచి పయనెకుంజని తగినవర్తనంబున నుండె నట్టిసమయంబునఁ బ్రయాణోచితంబు లగుబహుప్రకారవ్యాపారంబుల యందుఁ దత్పరులయినదొరల నానాచేష్టితంబులను గరితురగరథంబుల కు నవరణాలు సమకూర్చుచతురపరిచారకుల సంభ్రమంబునను వివిధాయుధం బులు రవణంబులు నాయితంబుసేయఁ బ్రవర్తించుపదాతివర్గంబుల సంరంభం బునను నయ్యెసరకులు పయనంబున కనువుసేయు బలుమానిసుల తిరుగుడు పడుటనుం బురంబు సమరోత్సాహంబునం జంద్రోదయంబునకు మహార్ణవం బునుబోలె ఘూర్ణిల్లుచుండె నంత నపరదిన ముఖంబున

టీ మనకున్ విడిదల = దిగుచోటు కురుక్షేత్రంబని కర్ణదుశ్శాసనుండును వివృష్టుడును గాంధారపతియును శకునియు నస్తంబును సమకట్టుఁడు = జరిపింపుఁడు అనవలయున్ = ఉనఁగా వారలు ప్రియంబునం బనిపూని = శ్రద్ధతో వెడలి దండునాటించి = యుద్ధమునకు వెల్లడిచేసి తగువారలెల్లన్ ఎదిరించి పుచ్చినన్ = పంపఁగా సకల పరివారంబును ప్రమోదంబునొందెన్ = సంతోషించెను భూవల్లభుండును=ఆరాజు కొలిచి యున్నవారలన్ = సభలోనివారల పోవన్ పనిచి = ఆజ్ఞచేసి వలయునెడకుంజని తగినవ ర్తనంబునన్ ఉండెన్ అట్టిసమయంబునన్ ప్రయాణోచితంబులగు = యాత్రకు వలయు బహుప్రకారవ్యాపారంబులందున్ = నానావిధకార్యములందు తత్పరులైన = శ్రద్ధగల దొరల నానాచేష్టితంబులను = ఆయాకార్యముల యందును కరితురగరథంబులకున్ సవ రణలు=అలంకారములు సమకూర్చు చతురపరిచారకుల=నేర్పుగలసేవకుల సంభ్రమంబునన్= త్వరచేతను వివిధాయుధంబులు రవణంబులు = సొమ్ములు ఆయితంబులుసేయన్ = సిద్ధప రచుటకు ప్రవర్తించు=తిరుగుచున్న పదాతివర్గంబుల = కాల్బలముల సంరంభంబునన్= యత్నముచేతను అయ్యెసరకులు పయనంబునకున్ = యాత్రకు అనువుసేయు = సిద్ధముచేయు బలుమానిసుల = పెద్దమనుష్యుల తిరుగుడుపడుటను = తిరుగుచుండుటను పురంబునన్ సమరోత్సాహంబునన్ = యుద్ధసన్నాహముచే చంద్రోదయంబునకున్ మహార్ణవంబునుంబోలెన్= సముద్రముపొంగినట్లుగా ఘూర్ణిల్లుచుండెన్=ధ్వనించుచుండె అంతన్ అపరదిన=మరు సటిదినముయొక్క ముఖంబునన్ = ఉదయమున

తా మనమువిడియుచోటు కురుక్షేత్రమనిచెప్పి దుర్యోధనుండు దుశ్శాసనుంజూచి వివృ ష్టుండును శకునియు వలయునవియెల్లఁగూర్చుండని చెప్పఁగా వారును సంతోషముతో నాప ని మానివదలి రేపుయుద్ధయాత్రయని పట్టణమునం జాటింపించి చెప్పిపంపఁదగువారికిం జెప్ప పంపఁగా సర్వజనులును సంతోషించిరి దుర్యోధనుండును సభలోనివారలం బొండని చెప్పి తన గృహమునం దగినకార్యముల వర్తిల్లుచుండెను అట్టితరుణమున యుద్ధయాత్రకుం దగు గుఱ్ఱముల కు నేనుంగులకు రథములకు నలంకారములు సేయునేర్పుగల జనులసందడియును నానావిధముల గు నాయుధములు భూషణములు సిద్ధపరుపందిరుగుచున్న కాల్బలముల యత్నములును యాత్రకు

వలయునట్టి నానావస్తువులం బోగుచేయుచుఁ బెద్దమనుష్యు లిటునటు తిరుగుటయును గలిగి పట్టణంబున యుద్ధయత్నము చంద్రోదయమునకు సముద్రము పొంగినట్లు ధ్వనిగలిగియుండెను మరుసటిదిన మదయమున

క. త్వరితగతి సమయసముచిత కరణీయము లాచరించి ♦ కనకమణిమయాలం
కరణోజ్జ్వలుఁడై యెలమిం, గురురాజు చేరెఁ గొలువు ♦ కూటంబునకున్.

టీ. త్వరితగతిన్ = వేగముగ సముచితకరణీయములు = చేయవలయుపనులు ఆచరించి మహామయాలంకరణోజ్జ్వలుఁడై = విశేషాలంకారముచే వెలింగి ఎలమిన్ = సంతోషముతో కొలువుకూటంబునకున్ కురురాజు = దుర్యోధనుఁడు ఏతెంచెన్.

తా. మరుసటి యుదయమున వేగముగాఁ జేయవలసినకార్యములన్నియుం దీర్చికొని మిక్కిలిగా నలంకరించికొనినవాఁడై దుర్యోధనుండు సభకువచ్చెను.

వ. వచ్చి దుశ్శాసనప్రముఖ నిఖిల సహోదర పరివృతుండై యుండి.

దుర్యోధనుఁడు ద్రోణప్రభృతుల సేనాపతులం జేయుట

సీ. అరిభయంకరుఁడు ద్రో ♦ ణాచార్యుఁడును రణో త్సాహలంపటుఁడు రా ♦ ధాసుతుండు
శరతత్త్వవేది య ♦ శ్వత్థామయును భూరి బాహావిలాసుండు ♦ బాహ్లికుండు
శౌర్యవైభవశాలి ♦ శల్యుండు ధైర్యసంపన్నిధి కృపుఁడును ♦ ప్రకటశక్తి
సార దుర్జయమూర్తి ♦ భూరిశ్రవుండును దర్పోజ్జ్వలుండు గాం ♦ ధారపతియు
తే. నుగ్రతేజుండు కృతవర్మ ♦ యును బ్రతాప
ఘనుఁడు గాంభోజుఁడును బరా ♦ క్రమ ధనుండు
సింధురాజును బతులుగాఁ ♦ జేయఁ దగిన
వారు నగఁ దగువార లగుదు ♦ రక్షౌహిణులకు.

టీ. అరిభయంకరుఁడు = శత్రువులకు భయమును గలిగించువాఁడు ద్రోణాచార్యుఁడును రణోత్సాహలంపటుఁడు = యుద్ధమునందలి యుత్సాహముం గలవాఁడు రాధాసుతుండు = కర్ణుఁడు శరతత్త్వవేది = బాణములస్వరూప మెఱింగినవాఁడు అశ్వత్థామయును భూరి = ఎక్కుడగు బాహావిలాసుండు = భుజములశక్తిగలవాఁడు బాహ్లికుండు శౌర్యవైభవశాలి = శూరత్వసంపద గలవాఁడు శల్యుండు ధైర్యసంపన్నిధి = ధైర్యసంపద గలవాఁడు కృపుఁడును ప్రకట = పేరుపొందిన శక్తిసార = బలాతిశయముచే దుర్జయమూర్తి = గెలువరానివాఁడు భూరిశ్రవుండును దర్ప = ప్రతాపముచే ఉజ్జ్వలుండు = ప్రకాశించువాఁడు గాంధారపతియున్ = శకునియు ఉగ్రతేజుండు = రుద్రునివలెఁ బ్రతాపముం గలవాఁడు కృతవర్మయున్ ప్రతాపఘనుఁడు = విశేషపరాక్రమముం గలవాఁడు కాంభోజుఁడును పరాక్రమధనుండు. సింధురాజును = సైంధవుఁడును అక్షౌహిణులకున్ పతులుగాన్ = ప్రభువులుగా చేయన్ తగువారలు. అగుదురు.

తా॥ శత్రువులకు భీకరుఁడైనవాఁడు ద్రోణాచార్యునకు యుద్ధమునందు సాటిగల వాఁడు కర్ణుఁడు బాణముల స్వరూపమెఱింగినవాఁ డశ్వత్థామ యను విశేష భుజబలముగల వాఁడు బాహ్లికుఁడను శూరత్వమున నడిపెడు శల్యుఁడను ధైర్యమునన్నుఁకుండు కృపాచార్యుఁడును ప్రఖ్యాతిగాంచిన శక్తిగలిగి యితరులకు గెలువరానివాఁడు భూరిశ్రవుఁడను దర్పముచే వెలుంగువాఁడు శకునియు రుద్రునివంటి ప్రతాపముంగలవాఁడు కృతవర్మయు విక్రమశాలి పరాక్రమశాలి కాంభోజుఁడును సైంధవుఁడును మనసేనలు పదకొండక్షౌహిణులకును నాయకులుగాఁ గోరికొనందగినవారు

చ॥ అని మది నిశ్చయించి తగ నందఱఁ బిల్వఁగఁ బంచి వారితో
నని పని మాటలాడి వినయంబునఁ బ్రార్థనసేసి మీర లీ
యొనరిన సైన్యముల్ పదునొకంటికిఁ బ్రాభవ మాచరింపఁ జొ
చ్చిన సకలంబు నొప్పు నభిషేకము గైకొనుఁ డుత్సవంబుగన్

టీ॥ అని మదిన్ = నిశ్చయించి తగన్ అందఱన్ పిల్వఁగఁబంచి వారితోన్ అని పని = యుద్ధముంగూర్చిన మాటలాడి వినయంబునన్ = అడఁకువతో ప్రార్థనచేసి = వేఁడుకొని మీరలు ఈయొనరిన = అమరియున్న సైన్యముల్ పదునొకంటికిన్ ప్రాభవమాచరింపన్ = అధికారము నెరపుటకు చొచ్చినన్ = పూనితిరేని సకలంబున్ = అంతయును ఒప్పున్ = తగును ఉత్సవంబుగన్ = విభవముతో అభిషేకమున్ గైకొనుఁడు = గ్రహింపుఁడు

తా॥ అని మనస్సున నిశ్చయించుకొని యాపదునొక్కరిని బిలిపించి వారితో నడఁకువగా మాటలాడి వేఁడుకొని మనకుం బ్రాప్తియున్న పదునొకండక్షౌహిణుల సేనలకు నధికారులుగా నేర్పడి మీరలు సేనలు నడుపుఁడు నిక్కము నభిషేకము జేసికొని యధికారము నొందుఁడు

క॥ అనవుడు నందఱు నట్లగు, గని సంతసమంది నధిపుఁ డభిషేకించెన్
జనులెల్ల సంప్రమోదం, బునఁ బొంగఁ వెప్పు దళవిభూతిం బ్రభులన్

టీ॥ అనవుడున్ = అనఁగా అందఱున్ అట్లగుఁగాక = మంచిదని సంతసమందన్ = సంతోషింపఁగా అప్పుడు జనులెల్లన్ సంప్రమోదమునన్ = సంతోషముచే పొంగఁగన్ = పెలుఁగఁగా అతివిభూతిన్ = మిక్కిలి విభవముతోడ అధిపుఁడు = రాజు ప్రభులన్ అభిషేకించెన్

తా॥ అని దుర్యోధనుఁ డడుగఁగా వారందఱు సమ్మతించిరి జనులందఱు సంతోషము నందేలుచుండఁగా నారాజు వారలకుం బదునొకండుగురికి సేనానాయకత్వ మభిషేకముచేసి యిచ్చెను

వ॥ ఇట్లు మహామహిమ వెలయ నక్షౌహిణీనాయకులం బట్టంగట్టి రారాజు పితామహుపాలికి వారిం దోడ్కొనిచని సవినయంబుగా నతనికిఁ బ్రణామంబు సేసి వారలం జూపి వీరలు మనయక్షౌహిణులు పదునొకొంటికిం బతులుగావించితి నిన్నిసైన్యంబులు నొక్కలావున వర్తించుచందంబు నూఁదికొనవలయు నని చెప్పుచుఁ జేతులు మొగిచి యిట్లనియె

టీ. ఇట్లు మహామహిమఁ మిక్కిలి గొప్పతనము వెలయన్ = ప్రకాశింపఁగా అక్షౌహిణీనాయకులన్ సముకట్టి = ఏర్పరిచి రారాజు = దుర్యోధనుండు పితామహుపాలికిన్ = భీష్ముని దగ్గరకు చని = పోయి వారిన్ తోడ్కొనిచని సవినయంబుగాన్ = అడఁకువతో అతనికిన్ ప్రణామంబు చేసి = మ్రొక్కి వారలం జూపి ఏరలన్ మన యక్షౌహిణులు పదునొకంటికిన్ పతులం గావించితిన్ ఇన్ని సైన్యంబులు ఒక్కలావునన్ = ఒకే బలముగా వర్తించు చందంబు చూచికొనవలయున్ అని చెప్పుచున్ చేతులు మొగిచి = మ్రొక్కుచు ఇట్లనియెన్

తా. ఇట్లు మిక్కిలి విభవముతో సేనలు పదునొకండిటికి నందఱు నాయకుల నభిషిక్తులం జేసి దుర్యోధనుండు వారలను వెంటంగొని తమ తాతయగు భీష్ముని కడకుంజని మిక్కిలి యడఁకువతో నతనికి మ్రొక్కి తనవెంట వచ్చిన వారలం జూపి యక్షౌహిణులు పదునొకంటికి వీరిని నాయకులం జేసితిని సేనలిన్నియు నొకయొత్తునం గాని పనిచేయు నుపాయము జేయవలయును అని మరల మ్రొక్కి యిట్లనియెను

చ. సెలఁగి బడి యాజి నిమ్మొనలు నేరవు గూడి తగం జరింప నిం
దఱును నొక్కఁడై చనక తప్పఁగదా బహుదేశవాసులుం
దఱు పనిసేయుచో వెరవు దప్పిన చెల్లుట యెల్లుగల్గుని
ట్టెఱిఁ గొకచాలువాని బలు తగ్గఁగాక పొసంగ నేర్చునే

టీ. ఇమ్మొనలు = ఈసేనలు ఆజిన్ = యుద్ధమున సెలఁగుడి = ఒత్తి కూడి చరిపన్ = కలిసిమెలఁగుటకు నేరవు ఇందఱు మనసు ఒక్కటై చనక = పోక తప్పఁగదా = తప్పిపోవును బహుదేశవాసులు = అనేకదేశముల నుండువారు ఇందఱున్ అనిసేయునోన్ = యుద్ధము సేయునపుడు వెరవు = ఉపాయము తప్పన్ = చెడిన చెల్లుట = సాగుట ఎల్లుగల్గున్ ఇట్టెఱిఁగి ఒక చాలువని = కుర్చి బలుతగ్గఁగాక = ఏర్పాటు ఒత్తిగాక పొసఁగ నెర్చునే అని తాలింపునా!

తా. ఇన్నిసేనలు మెండైనంగాని యొకమార్గమునసే చనవు వీరలమనస్సు లొక్కటి యొక్కమునగఁ బోక తప్పదు పెక్కుదేశములనుండి వచ్చినయీ సేనలు యుద్ధము సేయుచో వీరల నేర్పు లొక్కవిధముగఁ బోనేరవు గావున సమర్థుండు ఒక్కఁడు ఏర్పఱచనగాని కార్యము నెఱవేరదు

ఆ. అమరసేనలును దమయంతన వర్తింప, నేరకునికి నాకుమారు మొగము
గా నొనర్పవలసె గాదె సమస్తసే, నలను నీవ యరసి నడుప వలయు

టీ. అమరసేనలును = దేవతలసేనలుంగూడ తమయంతన్ = తామంతటనే వర్తింప నేరక ఉనికిన్ = ఉండుటచేత ఆకుమారున్ = కుమారస్వామిని మొగముగాన్ = సేనానాయకునిఁగా ఒనర్పవలసెన్ = చేయవలసివచ్చెను. కాదె సమస్తసేనలన్ నీవ అరసి = విచారించి నడుప వలయున్

తా. దేవతలసేనలుంగూడఁ బోదువగు నొక్కనాయకుండు లేక తమయంత నడువం జాలవు కావునం గుమారస్వామిని నాయకునింగా నేర్పఱచిరి అట్లే పాదువున నన్ని సేనలకును నాయకుండవై నీవు పూని విచారించి నడుపవలయును

క. తారలకుం జంద్రుం గతిఁ, గౌరవులకు మేటి వీవ ♦ కావున నీ పె
భారంబు పూని మముఁ గడఁ జేర్పఁ దగు నెమ్మెయిం బ్ర ♦ సిద్ధచరిత్రా

టీ. ప్రసిద్ధ = ప్రఖ్యాతమైన చరిత్రా = వర్తనగలవాఁడా! తారలకున్ = చుక్కలకు చంద్రుని గతిన్ = చంద్రునివలె కౌరవులకున్ నీవ = నీవే మేటివి = అధికుఁడవు కావునన్ నీవు ఈభారమున్ పూని మమున్ ఎమ్మెయిన్ = ఎట్లయినను కడఁజేరుపఁదగున్ = తుదముట్టింపవలయును

తా. ప్రఖ్యాతమైన వర్తనం గలవాఁడా! చుక్కలకుం జంద్రుఁడధికుఁడైనట్లు మా కౌరవులకు నీవే పెద్దవాఁడవు గావున నీవే సర్వసేనాధిపత్యమును బూని మమ్ము గడతేర్పవలయును

తే. సర్వ సేనాధిపత్యంబు ♦ నిర్వహింప
నీవు దక్క నింకొక్కరు ♦ నీవ యరసి
చెప్పుమా కలఁడేని ర ♦ క్షింపు మమ్ముఁ
బూని పట్టంబు దాల్పుము ♦ పోడిచి గెలుము

టీ. సర్వసేనాధిపత్యంబున్ నిర్వహింపన్ = పూనుటకు నీవు దక్కన్ ఇంకొక్కరున్ = మఱియొకనిని కలఁడేని = ఉన్నయెడల నీవ యరసి = నీవే విచారించి చెప్పుమా! మమ్మున్ రక్షింపుము పూని పట్టంబున్ = అధికారమును దాల్పుము పోడిచి = యుద్ధముచేసి గెలుము = జయింపుము

తా. సర్వసేనలకు నాయకత్వము నీవే ధరింపవలయును. నీవుతప్ప మఱియొకం డట్టపనికిం జాలినవాఁడున్నచో విచారించి నీవే నిశ్చయింపుము. నీవు మమ్ము రక్షింపుము నాయకత్వముం బూని యుద్ధముచేసి జయింపుము తాతా

వ. అనిన విని గాంగేయుండు గాంధారేయున కిట్లనియె

ఆ. మీరుఁ బాండుసుతులు ♦ నారయ నా కొక్క
రూప కార్య మున్న ♦ రూపు పలుక
వలయుఁ గయ్యమైన ♦ వత్తు మీలోన నా
యునికి చందమునకు ♦ నుచిత మిదియ

టీ. అరయన్ = విచారింపఁగా మీరున్ పాండుసుతులున్ నాకున్ ఒక్కరూప = ఒకేవిధము కార్యము ఉన్నరూపు పలుకవలయున్ నాయునికి చందమునకున్ = మీకడ నేనున్న నిమిత్తమున కయ్యమైనన్ = యుద్ధముకలిగినచో మీలోన వత్తున్ ఇదియ ఉచితము

తా. విచారింపఁగా మీరును బాండవులును నాకొకేవిధమువారు సమయమువచ్చినందున నాయభిప్రాయముం దెలిపెదము మీలోనఁ గలిసియున్నాను గావున యుద్ధముగలిగినచో నేను మీలోననుందును నాకుం దగిన దింతమాత్రము సుమా

క. సేనాధిపత్యమును దగఁ, బూనెద నను మారొక్కనంగఁ ♦ బురుషుల నుర్విం
గానఁ గిరీటికి నొక్కని, కేనోర్వ నతండు శరము ♦ లెక్కు డెఱుంగున్

టీ సేనాధిపత్యమున్ తగన్ పూనెదన్ నను౯ మార్కొనంగన్ = ఎదిరించుటకు, పురుషులన్ ఉర్విన్ = భూమిపై కానన్ = కనను కిరీటికిన్ = అర్జునునకు ఒకనికిన్ నేనోర్వన్ = నేనుదాళనేరను అతండు, శరములు = బాణములు ఎక్కుడు = అధికముగా ఎఱుంగున్

తా సర్వసేనానాయకత్వమును నేను ధరించెదను నన్నెదిరింపఁ జాలినశూరుని భూమిపైఁగాననుగాని యర్జునునిశక్తిని నేను సహింపఁజాలను ఏలనన నాకూరుండు నాకంటె నధికముగ శరముల నెఱింగినవాఁడు

క. పెఱవారి నెల్లఁ దరమిడి, నఱకుదుఁ బాండుక్షితీశ ♦ నందనులను రూ
పఱఁ జేయుం జేయూడదు, దఱుముగ నామీఁద నత్యు ♦ దగ్రత వారున్

టీ పెఱవారినెల్లన్ = తక్కినవారి నందఱిని తరమిడి = వరుసపెట్టి నఱకుదున్ పాండుక్షితీశనందనులన్ రూపఱఁజేయన్ = చంపుటకు చేయూడదు వారున్ = వారుకూడ అత్యుదగ్రతన్ = మిక్కిలి తీక్ష్ణముగ నామీఁదన్ తఱుమరు = త్వరపడిరారు

తా తక్కిన సేనలనెల్ల మునుముపెట్టి చంపుదునుగాని పాండురాజుయొక్క బిడ్డలను జంప నాకుం జేతురాదు వారుకూడఁ ద్వరపడి నామీఁదికి గుమురు

వ. అప్పటికిం దగినభంగి యయ్యేడు నదియట్లుండె ననిపలి మఱియు నిట్లనియె

ఆ. మున్ను కర్ణునొండె ♦ నన్నొండెఁ గయ్యంబు, సేయఁబనుపు మిట్లు ♦ సేయువాఁడ
వైనఁ గాని సకల ♦ సేనాధిపత్యంబు, బూన నేరఁ జుమ్ము ♦ భూపతనయ

టీ మున్ను కర్ణునొండెన్ = కర్ణునింగాని నన్నొండెన్ = నన్నుఁగాని కయ్యంబు సేయన్ పనుపుము = పంపుము ఇట్లు చేయువాఁడవైనన్ గాని = అట్లుచేసినచో తప్ప సకలసేనాధిపత్యంబున్ పూనన్ నేరన్ చుమ్ము = చూడుము

తా ఓరాజపుత్రుఁడా! ముందు కర్ణునింగాని నన్నుఁగాని యుద్ధముచేయ నంపుము అట్లు చేసినంగాని సర్వసేనాధికారము నే నంగీకరింపను

వ. అనినం గర్ణుండు కౌరవపతితో నిట్లనియె

క. ఇప్పుడు క్రొత్తగ దీనిం! జెప్పంగా నేల మున్ను ♦ చెప్పితిఁ గాదే
యెప్పుడు భీష్ముఁడు పడు నే, నప్పు డనికి వచ్చువాఁడ ♦ నని సభలోనన్

టీ ఇప్పుడు క్రొత్తగన్ దీనిన్ చెప్పంగానేల మున్ను = పూర్వమె చెప్పితిన్ కాదె ఎప్పుడు భీష్ముఁడు పడున్ నేను అప్పుడు అనికిన్ = యుద్ధమునకు వచ్చువాఁడన్ అని సభలోనన్

తా ఇప్పుడు క్రొత్తగా నీవిషయముం జెప్పనెందుకు భీష్ముఁడు యుద్ధమునం బడువఱకును యుద్ధముసేయనని పూర్వమే సభలో నేను జెప్పియుండలేదా ?

ఆ. అనిన నట్ల కాక ♦ యని సర్వసేనాధి
పత్యభార పట్ట ♦ బంధమునకు
నియ్యకొనియె భీష్ముఁ ♦ డయ్యగ్గలికఁ గొని
యాడె విభుఁడు ప్రీముది ♦ తాత్ముఁ డగుచు

టీ అనినన్ అట్లకాకయని = అట్లులేకాయమ్మని సర్వసైన్యపత్యభార = సర్వసేనానాయకత్వ భారమునకు పట్టబద్ధమునకున్ = పట్టముకట్టుకొనుటకు భీష్ముఁడు ఇయ్యకొనియెన్ = అంగీకరించెను విభుఁడు = దుర్యోధనుఁడు ప్రముదితాత్ముఁడగుచున్ = సంతోషించినవాఁడై అయ్యగ్గలికన్ = ఆయుత్సాహమును కొనియాడెన్ = పొగడెను

తా అని కర్ణుండు చెప్పఁగా నట్లేకానిమ్మని భీష్ముఁడు సర్వసైన్యాధిపత్యము ధరింప నిష్టపడియెను దుర్యోధనుండును భీష్ముని పలుకులకు సంతోషించి యాతనిం బొగడె

క భేరీమృదంగశంఖకు, లారవములు సెలఁగఁ జేయఁ ♦ బని పంచి మహో
దార పతాకా ద్యుత్సవ, గౌరవములు నడప నెల్ల ♦ కడలం బురిలోన్

టీ భేరీమృదంగ శంఖకులారవములు = పేలు మద్దెలలు శంఖములు మొదలగువాని ధ్వనులు చెలంగన్ = ప్రకాశింపఁగా చేయుఁడని = అభిషేకము చేయుఁడని పనిచి = ఆజ్ఞాపించి మహోదార = మిక్కిలి పెంపగు పతాకాద్యుత్సవ గౌరవములు = టెక్కెములు మొదలగు వాని యలంకరింపులు పురిలోన్ ఎల్లకడలన్ = అన్నిచోటులను నడిపెన్ = జరిపెను

తా నగారాలు మద్దెలలు శంఖములు మొదలగువానిధ్వనులు మెండుకాఁగా నభిషేకముంజేయుఁడని యాజ్ఞాపించి యన్నివంకలఁగిని టెక్కెములు కట్టుట మొదలగు నలంకారములు పట్టణమంతటను జేయించిరి

వ ఇట్లు పట్టణాలంకారంబు సంఘటించి రత్నకాంచన కలధౌత మయంబులగు కలశంబులఁ బుణ్యతీర్థజలంబులు దెప్పించి మణిప్రకరంబులఁ గుసుమనికరంబున మంగళతరు ప్రసవ(1)చయంబున నుమహౌషధీచయంబున విహిత మంత్రంబుల ఋత్విక్పురోహితసహితుండై తత్సంస్కారప్రకారం బాచరించి

టీ ఇట్లు అప్పట్టణాలంకారంబు ఒనరించి = చేసి రత్నకాంచనకలధౌత మయంబగు = రత్నములు బంగారము వెండి వీనిచేఁ జేయఁబడిన కలశంబులన్ = పాత్రములందు తీర్థజలంబులు = పుణ్యతీర్థముల యుదకములు తెప్పించి మణిప్రకరంబులన్ = రత్నసమూహములతోను కుసుమనికరంబునన్ = పుష్పసమూహముతోను మంగళతరు ప్రసవంబునన్ = శుభకరమగు నరఁటిచెట్లు మొదలగు వానితోను మహౌషధినిచయంబున = మంచి మూలికల తోడను విహితమంత్రంబులన్ = శాస్త్రమందు చెప్పిన మంత్రము తోడను ఋత్విక్పురోహితసహితుండై = ఋత్విక్కులం బురోహితులం దోడనుంచుకొన్నవాఁడై

తా ఇట్లు పట్టణమలంకరింపించి రత్నకలశములు బంగారుకలశములతోఁ బుణ్యోదకములం దెప్పించి వానియందు రత్నములును బుష్పములును జిగుళ్లును మంచిమూలికలును జేర్చి శాస్త్రప్రకారము వేదములు జపించు బ్రాహ్మణులను బురోహితులను వెంటనుంచుకొని తగినట్లు మంత్రములచే జపించి

క గురుఁడును గృపుఁడును లోనగు, గురులనుమోదింప బాహ్లికుండు మొదలు
గురుజాతియెలర్పఁగ న, న్నరపతి భీష్మాభిషేచ ♦ నం బొనరించెన్ [గాఁ

టీ గురుఁడున్ = ద్రోణుఁడును కృపుఁడును లోనగుగురువులు అనుమోదింపన్ = సంతోషింపఁగా బాహ్లికుండు మొదలుగాన్ కురుజాతి = కౌరవులు ఎలర్పఁగన్ =

ఉబ్బగా అన్నరపతి = ఆరాజు భీష్మాభిషేచనంబున్ - భీష్మునకభిషేకము ఒనరించెన్ = చేసెను

తా॥ ద్రోణుఁడు కృపుఁడు మొదలగు గురువులును బాహ్లీకుఁడు మొదలగు కౌరవులును మిక్కిలి యానందింపఁగా దుర్యోధనుండు భీష్మునకుఁ బట్టాభిషేక మొనర్చెను

తే॥ ఇవ్విధంబున నభిషేక • మొనరఁజేసి
పరమభక్తి నక్షౌహిణీ • పతులఁ జూపి
వీరికిని సైన్యములకును • మీర యొడయ
లనుచుఁ బట్టంబుగట్టె శం • తనుతనూజు

టీ॥ ఇవ్విధంబునన్ ఎలమిన్ = సంతోషముతో అభిషేకముచేసి పరమభక్తిన్ = మిక్కిలి వినయముతో అక్షౌహిణీపతులన్ చూపి వీరికిన్ సైన్యములకు మీర - మీరే ఒడయులు = అధికారులు అనుచున్ శంతనుతనూజున్ = భీష్ముని పట్టంబుగట్టెన్ = అభిషిక్తుని జేసెను

తా॥ ఈవిధమున సంతోషముతో నక్షౌహిణుల నా ... కులను జూపి వీరికిని వీరిసేనలకును మీరు యజమాను లనుచు భీష్మునకుం బట్టముగట్టెను

క॥ అత్తఱిఁ బాషాణంబులు, నెత్తురు నెమ్ములును గురిసె • నిష్ఠురనినదా
యత్తయి నభము పిడుగుల, మొత్తంబులు వడియె నగర • మున నెల్లెడలన్

టీ॥ అత్తఱిన్ = ఆసమయమున పాషాణంబులు = రాళ్లును నిష్ఠుర = కఠినమైన నినద = ధ్వనితో ఆయత్తమై = కూడినదై నెత్తురు నెమ్ములున్ = రక్తము నెముకలును నభము = ఆకాశము కురిసెన్ = వర్షించెను నగరమునన్ = పట్టణమున ఎల్లెడలన్ = అన్నిచోటులను పిడుగుల మొత్తములు పడియెన్

తా॥ ఆభీష్మాభిషేక సమయమున మేఘములు మిక్కిలి కఠినమైనధ్వనితో గర్జనచేయుచు రాళ్లును రక్తము శల్యములుం గురిసెను పట్టణమున నెల్లచోటులను పిడుగులు జల్లులుగాఁ బడెను

క॥ దానికి జను లుత్సాహవి • హీనతఁ బొందంగఁ గౌర • వేంద్రుఁడు నానా
దానాదు లయిన శాంతివి, ధానము లొనరించి యాన • తత్పరమతి యై

టీ॥ దానికిన్ = ఆదుష్టశకునములకు జనులు ఉత్సాహవిహీనతన్ = ధైర్యము లేకపోవుట పొందంగన్ = చెందఁగా కౌరవేంద్రుఁడు నానాదానాదులయిన = పెక్కుదానములు మొదలగు విధానములు = పద్ధతులు ఒనరించి = చేసి యానతత్పరమతియై = ప్రయాణమునం దలంపుగలవాఁడై

తా॥ ఆదుష్టశకునములంగని జనులందఱు దిగులుపడఁగా దుర్యోధనుండు పెక్కుదానములు దోషశాంతికై చేసి ప్రయాణమునందే తలంపుగలవాఁడై

క॥ తల్లియుఁ దండ్రియు వెఱఁగునఁ, బల్లవడన్ వారి కెదురు • బోయి తగయఁగా
నొల్లక పయనపువీడ్కోలు, తెల్లం బనయిచ్చు నడపి • యేడ్తెఱ వెడలెన్

(ఆమ్నాయ కళానిధి సహితము)

టీ॥ తల్లియున్ తండ్రియున్ వెలుఁగుచున్ = భీతిచే. ప్రుల్లవడఁగన్ = బెంగవడుచుండఁగా వారికడకుఁబోయి తడఁబడఁగాన్ = నిశ్చయించుకొనక బల్లక = ఇష్టమైన పదును వీరాలున్ = యుద్ధమునం బోవుటకను మతిని ఎల్లన్ తనయిచ్చన్ = కోటగా తెల్పి ఇట్లనియెన్

తా॥ ఈ దుష్టశకునముల చూచి ఆ తల్లిదండ్రులు దిగులుచే బెంగవడుచుండఁగా వారికడకేగిన దుర్యోధనుండు కొంతసేపు నిలువఁదలంపక తన ప్రయాణమునకనుజ్ఞం గోరినవాఁడయి తన తలంపంతయుం జెప్పి యిట్లనియెను

తే॥ గెలువుమని నన్ను దీవింపఁ ♦ దగుఁ దల్లి
యనుచు గాంధారికిని మ్రొక్కి ♦ వినతుఁడయిన
నెచ్చటను ధర్మముండు దా ♦ నచ్చటికిని
జయముగు నటంచు నదియె నా ♦ సాధ్వి యపుడు

టీ॥ గెలువుము అని నన్నున్ దీవింపవలయున్ తల్లి అనుచున్ గాంధారికిన్ మ్రొక్కి వినతుఁడయినన్ = అడఁకువతో నిలువఁగా ఎచ్చటను ధర్మము ఉండున్ జయము దాన్ అచ్చటికిన్ అగున్ అటంచున్ ఆసాధ్వి = ఆ పతివ్రత అనియెన్

తా॥ గెలువుమని నన్ను దీవింపుము తల్లీ! అని గాంధారికి మ్రొక్కి యడఁకువతో నిలువఁగా నా పతివ్రత తాయనా! ధర్మ మెచ్చటనుండునో జయ మా పక్షమువారికిం గలుగునని యెను

తే॥ వెడలి తమ్ములుఁ దగువారు ♦ వివిధభృత్య
గణముఁ దానును నేల గ్ర ♦ క్కదలఁ గదలి
రాజరాజు గాంగేయుఁ బు ♦ రస్కరించి
కొని సముద్ధతి నడచె ది ♦ క్కులు వడంక

టీ॥ వెడలి = ప్రయాణమై తమ్ములున్ తగువారున్ వివిధభృత్యగణమున్ = నానావిధ సేవకజనము తానున్ నేల గ్రక్కదలన్ = వడఁకఁగా కదలి రాజరాజు గాంగేయున్ = భీష్ముని పురస్కరించికొని = ముందుంచుకొని. దిక్కులువడంకన్ = దిక్కులు కంపించుచుండఁగా సముద్ధతిన్ = మిక్కిలి దర్పముతో నడచెన్

తా॥ ప్రయాణమై తమ్ములును దగినయితరులును నానావిధముల సేవకసమూహమును దానును భూమివడఁకుచున్నట్లు గదలి దుర్యోధనుండు భీష్మునిముందుంచుకొని దిక్కులు భీతిల్లుచుండఁగా మిక్కిలి దర్పముతో దారినడిచెను

వ॥ నడచి కురుక్షేత్రంబు దఱియం జొచ్చి యందొక్క రమణీయప్రదేశంబు విడిదలగా నిరూపించి నిలిచి భానుసూనుండునుం దానును మెలంగి వారిని విడియించి నడుమ నిజనివాసంబు కావించినఁ గౌరవేశ్వరు స్కంధావారంబు వారణపురంబున నెవ్వరెయ్యెడ వసియింతు రాచందంబున నందంబై యొప్పె నిట్లు రెండువీళ్ళును సన్నద్ధంబులైన సమయంబున

టీ నాఁడి కురుక్షేత్రంబునన్ దర్శించఁ = ఏర్పరించి చూపి అందున్ ఒక్కట రమణీయ = ఇంపైన ప్రదేశంబు [illegible] = [illegible] [illegible] [illegible]చండుని = కర్ణుఁడును తానును మెలఁగ = తిరిగి ఎల్లవా[illegible] [illegible] నడుమన్ నిజనివాసంబున్ = తనయుండుచోటు కాంచె[illegible] = చేయఁగా [illegible] = [illegible] [illegible]స్కంధావారంబు = సేనలుండుచోటు ము[illegible] [illegible] = హస్తి[illegible] [illegible] ఎయ్యెడన్ = ఎచ్చట వసింతురు = [illegible] [illegible] అ[illegible] [illegible] [illegible] ఇరు [illegible]ండు వీరును సన్నద్ధంబులయిన = సిద్ధపడిన [illegible] [illegible]

తా అట్లు నడచి కురుక్షేత్రంబు [illegible] హస్తినాపురంబున [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఇట్లు [illegible] పక్షముల వారును సద్దుపడియున్న సమయమున

ఉ. సంధికిచేరి కార్యము [illegible] [illegible] కృష్ణుఁడు [illegible]యున్ [illegible]
బాంధవసంఘము [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible]బు [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]

టీ. సంధికిన్ [illegible] [illegible] [illegible] = [illegible] [illegible] [illegible] = [illegible] పాండవ కౌరవవీరుల [illegible] = [illegible] = [illegible]టముల సంబు[illegible] = [illegible] [illegible] = [illegible] [illegible] = [illegible]జము [illegible] = [illegible] [illegible] = [illegible] [illegible] = [illegible] [illegible] [illegible] గర్వాంధతన్ = పొగరుచే [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] = [illegible] [illegible] = [illegible] [illegible] [illegible] = [illegible] [illegible] [illegible]

తా. శ్రీకృష్ణుండు సంధి[illegible] [illegible] [illegible] [illegible] [illegible] కౌరవవీరులు చుట్టములను మిత్రులను జేర్చుకొని [illegible] [illegible] [illegible] సేనలం గూర్చుకొని గర్వమునే [illegible] మరచి యుద్ధమునకుం గాని కురుక్షేత్రమునకు జేరుట విని మిక్కిలి దుఃఖించి బలరాముండు

బలరాముఁడు పాండవుల వీడ్కొని తీర్థయాత్ర పోవుట

వ. కతిపయపరివారంబు పరివేష్టింప రయంబునం జనుదెంచి సముచితప్రకారంబున ధర్మనందనుం బేరోలగంబునం గని సంభ్రమాలింగ నాసనార్ఘ్యపాద్యంబుల నతనిచేత సంభావితుండయి దామోదర భీమ[illegible] [illegible] [illegible]ల యభివాదనంబులాదరించి పాంచాలవిరాట ప్రముఖులగు పెద్దవారల వినయం

ము నభినందించి యాదోం [illegible] ఉత్కాలయోగ్య [illegible]
సేసి యనంతరంబ వారి కిట్లనియె

టీ కతిపయ [illegible] = [illegible] పరిశేష్టింపక = చుట్టి [illegible]
బునక = వేగమున చనుదెంచి [illegible] = [illegible]
[illegible] = పెద్దన [illegible] = [illegible]
లించుట ఆసన = పీఠం [illegible] = [illegible]
[illegible] లకు నిల్లిచ్చుట [illegible] = [illegible]
[illegible] దామోదర = శ్రీకృ[illegible] భీమార్జున నకులసహదేవు [illegible] = మొ[illegible]
టలు ఆదరించి = గౌరవించి పాంచాల [illegible] ప్రముఖ = మొదలుగా [illegible]
యంబులు = లోబడ [illegible] అభినందించి = సంతోషించి ఆ [illegible]
వులతో ఉత్కాలయోగ్య = ఆ [illegible] = [illegible]
లాద [illegible] చేసి తదనంతరంబ వారలకున్ ఇట్లనియె

[illegible] ద్విపాటీజనులు [illegible] వేగమున వచ్చి తెగినవిధంబు [illegible]
యందు [illegible] ధర్మజాం [illegible] సంతోషించి [illegible] పీఠమునం [illegible]
[illegible] చేతులరుం గాళ్లు [illegible] మర్యాదనుచే [illegible] శ్రీకృష్ణు
డును భీమార్జున నకుల సహదేవులు దనను మొక్క [illegible] నాదరించి పాంచాల విరాట
రాజులు [illegible] సంతోషించి [illegible] నాసను [illegible]
కొద్దిగా [illegible] పలికె నిట్లనియెను

క. కౌరవపాండవులెంతయు, [illegible] బంధు ♦ [illegible]
ర్వీర [illegible] జేటగ [illegible] ♦ [illegible] యగునె

టీ కౌరవపాండవులు [illegible] = [illegible] హితబుద్ధి [illegible]
[illegible] = [illegible] చేటుగ = [illegible]
[illegible] = యుద్ధమునకు [illegible] = [illegible] = [illegible] =
[illegible]

[illegible] కౌరవపాండవులు [illegible] అందఱకు [illegible]
రాజులకందఱకును [illegible] యుద్ధమున [illegible] బడిరి ఇట్టి [illegible]
తగునా?

తే. ఇట్టిదానికి నోర్వ ♦ యెప్పుఁడేని
కృష్ణుతోడ నేఁ జెప్పి ♦ గినిసి యిరుదె
సంగువారికిఁ దగ జెప్పి ♦ సంగతంబు
సేయుమని యెంత చెప్పఁ ♦ జేయఁడయ్యె

టీ ఇట్టిదానికిన్ ఓర్వక ఎప్పుఁడేని = ఎప్పుడైనను కినిసి = కోపించి ఇరుదెసంగు
వారికిన్ = రెండుపక్షముల వారికిని తగన్ చెప్పి సంగతంబు సేయుమని = చెప్పుమని ఎంత
చెప్పినన్ చేయఁడయ్యెన్ = చెయక పోయెను

తా॥ ఇట్టి కష్టము నోర్వంజాలక శ్రీకృష్ణునితో ముందె చెప్పితిని నీవు కోపించి తగం జెప్పి యిద్దరిం జేర్పుమని నేనెంత చెప్పినను జేయక పోయెను

క॥ పలుకులపొం దెఱుఁగనివా, రలఁ బూజావాక్యములఁ జి♦రంబై తనకుం
దెలుపం దగదే యేమని, యలుకమెయిన్ సంధి చెఱచి వారి యేతెంచెన్

టీ॥ పలుకులపొందెఱుఁగనివారలన్ = చక్కఁగ మాటలాడం దెలియని వారిని పూజా వాక్యములన్ = మంచి మాటలచేనైనను తిరంబై = దృఢముగా తెలుపఁదగదె = చెప్పం గూడదా! అలుకమెయిన్ = కోపముతో సంధిచెఱచి వారి = కృష్ణుడు ఎమి యేతెంచెన్ = ఏమి సేయుటకు వచ్చినాఁడు

తా॥ సరిగా మాటలాడ నేరని మూర్ఖులకు శాంతి వచనములతో నైనను జెప్పి సరిచేయక వారిపైనలిగి సంధిసేయక కృష్ణుండు దా నేమి సేయం దలంచి వచ్చెను

తే॥ వీరు వారును సంబంధ ♦ విషయబంధు
లగుట సరికారె హరికిఁ దా♦నర్జునునకుఁ
బక్షపాతంబు సేయుటఁ ♦ బాండవులను
బెట్టుచోటులు గానక ♦ పట్టికొలు

టీ॥ వీరున్ వారును సంబంధ విషయ బంధులగుటన్ = సంబంధము న చేసిన చుట్టము లగుటచే హరికిన్ సరిగారె = సమానులుగారా? తాను అర్జునునకున్ పక్షపాతంబు సేయు టన్ = అనుకూలుడుగా నుండుటచే పాండవులన్ పెట్టుచోటులు గానక = ఒకచోటనిలువ నియ్యక పట్టికొలున్ = చేతం బట్టుకొని పోవుచుఁడును

తా॥ సంబంధముల చుట్టఱికముచే రెండు కుటుంబములవారును కృష్ణునకు సరిసమానులై యిట్లుండఁగా నర్జునునియందలి పక్షపాతముచేఁ బాండవుల నొకచో నిలువనియ్యక తోడుకొని యెల్లెడఁ ద్రిప్పుచుండును

ఉ॥ కావున వీరికిన్ జయము ♦ గల్గుట నిశ్చయ మెల్లభంగులం
జావు నిజంబు వారికి న♦సంశయ మిటులుండం దీని నె
ట్లు వినఁ జూడ నేర్తుఁ దగ ♦ నింత ప్రవీణులనేగ చేసితిం
జూవె సుయోధనుం బవన♦సూనుని నొండొరుఁ జంపఁ జూతునే

టీ॥ కావునన్ వీరికిన్ జయము గల్గుట నిశ్చయము వారికిన్ = కౌరవులకు ఎల్ల భంగులన్ = సర్వవిధములచేతను చావు నిజంబు = సత్యము అసంశయమై = సందేహములేక ఇటులుండన్ = ఈ ప్రకారముండఁగ దీనిన్ ఎట్లు ఏన్ = నేను వినన్ చూడన్ నేర్తున్ సుయోధనున్ = దుర్యోధనుని పవనసూనునిన్ = భీముని తగన్ ఇంత ప్రవీణులన్ = నేర్పరులను చేసితిం జూవె = చేసితినిగదా! ఒండొరుఁజంపన్ = ఒకరినొకరు చంపుచుండఁగా చూతునె = చూడఁగలనా?

తా॥ కాఁబట్టి యీపాండవులకు గెలుపుగల్గును, సర్వవిధములచేతను గౌరవులు చెడుట సత్యము సందేహములేని యీవిషయమును గన్నులతోఁ జూడనేరను విననుజాలను దుర్యోధన భీమసేనుల కిద్దఱికిం గదాయుద్ధము నేర్పి సమర్థులం జేసితిని వీరొకరి నొకరు చంపఁగా నేను జూడనేరను

క. హరి యెఱుఁగనిచక్కటియుం, బురుషార్థము నా కెఱుంగఁగఁబోలునె యీనిష్ఠురత వినఁ జూడఁ జాలక, సరస్వతీ తీర్థమునకుఁ జనియెడు బుద్ధిన్

టీ. హరి = కృష్ణుఁడు ఎఱుఁగని చక్కటియున్ = న్యాయమును పురుషార్థమున్ = ప్రయోజనమును నాకు నెఱుంగఁగఁబోలునె = నాకుఁ దెలియునా ఈనిష్ఠురతన్ = ఈదారుణకార్యమును వినన్ చూడన్ చాలక సరస్వతీ తీర్థమునకున్ = సరస్వతియను పుణ్యనదికి చనియెడు బుద్ధిన్ = పోవుతలంపున

తా. శ్రీకృష్ణునకుం దెలియని ధర్మసూక్ష్మము నాకుమాత్రము దెలియునా! జరుగం బోవు దారుణకార్యములు చూడంజాలక నేను సరస్వతినదికిఁ బోవుతలంపుతోడ

వ. మీకుం జెప్పి పో వచ్చితిఁ బోయి వచ్చెద ననిపలికి బలదేవుండు వాసుదేవ ధర్మపుత్రు లొడంబడి యనుపఁ దీర్థయాత్ర వోయెఁ దదనంతరంబ

రుక్మి వృత్తాంతము

సీ. కృష్ణునిదేవి రుక్మిణిసోదరుఁడు రుక్మి యనువాఁడు బలవిక్రమాన్వితుండు శార్ఙ్గ గాండీవ విజయములు నాఁ గల దివ్యచాపములఁ దృతీయ మైన చాపంబు గలవాఁడు సైన్యసమేతుఁ డై చనుదెంచి ధర్మజుఁ గని తదీయ సత్కారములు గాంచి సముచితాసనమున నుండి యక్కొలువున నున్నవీరు

ఆ. లెల్ల వినఁ గిరీటి కిట్లను సమరంబు, సేయ వెఱచితేని చెప్పు నాకు నెదురు లేరు జగతి నెవ్వరు నీకుఁ దో, డ్పడి జయింతు నెట్టిపగఱ నైన

టీ. కృష్ణునిదేవి రుక్మిణిసోదరుఁడు = కృష్ణభార్యయగు రుక్మిణీదేవికిఁ నన్న రుక్మియను రాజు బలవిక్రమాన్వితుండు=బల దర్పములతోఁ గూడినవాఁడు శార్ఙ్గ గాండీవ విజయములు నాన్ = అనుపేరున గల దివ్యచాపములు=మంచిధనుస్సులలో తృతీయమైన చాపంబున్ కలవాఁడు సైన్యసమేతుఁడు = సేనలతోడఁ గూడినవాఁడు అయిచనుదెంచి ధర్మజుంగని తదీయసత్కారములు=ఆయనచేసిన మర్యాదలు కాంచి సముచితాసనమునన్ = తగినగద్దియపై ఉండి ఆకొలువునన్ ఉన్నవీరులు ఎల్లన్ వినన్ కిరీటికిన్ = అర్జునునితో ఇట్లనున్ సమరంబుసేయన్ వెఱచితేని = భయపడితివా చెప్పు జగతిన్ = లోకమున నాకున్ ఎదురులేరు నీకున్ తోడ్పడి = సహాయుఁడనై ఎట్టిపగఱనైనన్ = ఎంతటి శత్రులనైనను జయింతున్.

తా. శ్రీకృష్ణుని భార్యయగు రుక్మిణీదేవికి నన్నయగు రుక్మియనువాఁడు బలపరాక్రమములుగలవాఁడు శార్ఙ్గము గాండీవము విజయములను మూడుధనుస్సులలో కృష్ణార్జునులవి యగు మొదటి రెండునుగాక మూడవదగు విజయమను విల్లు గలవాఁడు సేనలతోడవచ్చి ధర్మరాజుంగాంచి యాయనచేయు సత్కారము పొంది తగినపీఠమునం గూర్చుండి యాసభయందలి శూరులందఱు వినుచుండఁగా నర్జునునితో నిట్లనియెను యుద్ధముసేయ నీకు భయముగానుం

డైనా నాతోడం జెప్పుము లోకమున నెవ్వరును నాతోడ యుద్ధమున నిలువంజాలరు కావున నీకు సహాయుండనైయుండి యెంతటి శత్రువునేని జయింతును

వ. అని తన్ను నాక్రమించి తనతోఁబుట్టువు రుక్మిణిం గొనివచ్చిన యాకృష్ణు సన్నిధిన సిగ్గులేక యాడినమాటలు విని చిఱునవ్వు నవ్వుచుం గవ్వడి యతని యాననం బాలోకించి

టీ. అని తన్నున్ ఆక్రమించి=లోఁబఱచుకొని తనతోఁబుట్టువున్ = తనచెల్లెలిని రుక్మిణిన్ కొనివచ్చిన ఆకృష్ణుని సన్నిధిన్=ఎదుటను సిగ్గులేక ఆడినమాటలు విని చిఱునవ్వు నవ్వుచున్ కవ్వడి = అర్జునుఁడు అతని ఆననంబున్ - ముఖమును ఆలోకించి = చూచి

తా. అని యిట్లు తనమున రుక్మియనువాఁడు తాను [illegible] చుచుండఁగనె తనచెల్లెలగు రుక్మిణిం దెచ్చి పెండ్లియాడిన శ్రీకృష్ణుని యెదుట సిగ్గులేక చెప్పినమాటలు విని యర్జునుండు చిన్న నవ్వుతో వాని ముఖముంజూచి

తే. చెనసి గంధర్వసేన నిర్జించునపుడు
మత్స్యనాథు గోవర్గంబు • మరలఁ దెచ్చు
నెడను దప్పె నీకందువ • యెఱుఁగ నైతి
నింక నేఁగాని తెఱఁగ • మ్మెచటకైన

టీ. చెనసి = తాఁకి గంధర్వసేనన్ నిర్జించునపుడు = గెలుచునపుడును మత్స్యనాథు = విరాటుని గోవర్గంబున = పశువులను మరలన్ తెచ్చునప్పుడున్ నీకన్ దందువన్ = నీవు వాఁడవగుట ఎఱుఁగనైతిన్ ఇంకన్ = ముందుమీఁదట [illegible] - భయపడుదువు గాక ఎచటకైనన్ = మఱి యేయుద్ధమునకైన [illegible]

తా. [illegible] గంధర్వులతో యుద్ధము చేసి [illegible] విరాటుని [illegible] గోవులం గెలిచి తోలుకొని వచ్చినప్పుడు [illegible] దెలియ [illegible] ఇంక నేమి [illegible] ముందు పనియుండదా! [illegible] వత్తువు లెమ్ము [illegible]!

వ. అని యతని యుత్తరమునకుఁ [illegible] పలికె మఱియు

క. మున్నే నసహాయుండ నై, చన్నకతం జనఁగ నైన • చందం బయ్యెన్
వెన్నుఁడు దోడు గలఁడు వెఱ, పెన్నండును వలవ దింక • నేమిటికైనన్

టీ. మున్ను ఏను అసహాయుఁడనై = సహాయము లేకయే చన్నగతిన్ = పోయిన విధమున చనఁగన్ అయిన చందంబయ్యెన్ = జరిగిన స్థితియట్లేర్పడెను వెన్నుఁడు = కృష్ణుఁడు తోడుగలఁడు ఇంకన్ మాకున్ ఏమిటికైనన్ వెఱవు = భయము లేదు

తా. పూర్వము నేను సహాయమే లేక యొంటరిగా నేగినప్పుడు దానికిందగినట్లే కార్యములైనవి. ఇప్పుడు శ్రీకృష్ణమూర్తి నాకుం దోడుగలండు

చ. వెఱచితిఁ దోడు రమ్మనుచు • వేఁడిన నాఁటికి వత్తుగాని నా
వెఱ పెటులున్న నీరథిక • వీరులు నావెద రొల్ల నిన్ను నీ

యుఅుకడ కేఁగ తొ[illegible] ♦ మ్రొక్కు చెప్పి[illegible] యన్న నే
ద్వైత [illegible] కౌరవ ♦ [illegible] సెప్పు [illegible]

టీ [illegible] వస్తుప్రగా[illegible]
ఎటులున్నాక = [illegible]
[illegible] ఒద్దనుక =
ఇతరుల [illegible] = [illegible] = [illegible]
ఏగి [illegible] = బిరుసుగా [illegible]

తా [illegible] నిన్నుఁబిలువనంపితి [illegible]
[illegible]
బలితెను [illegible]
చెప్పఁగా [illegible] వెగిరింపుగా [illegible] ఁబిరుసు [illegible] చెప్పఁగా

క ఆలఁడిది యేటిమాటలు, నీ తోడను [illegible] వినిరుక్మి వృథా
యాతాయాతవి[illegible] తనపురమునకు మగు[illegible] ♦ [illegible]

టీ [illegible] మాటలు [illegible] ఒల్లక = ఇష్టపడక [illegible]
యక్మి వృథా = వ్యర్థముగ యాతాయాత = పోవుట వచ్చుటచే [illegible] = అవమాన
పడి తనపురమునకుఁ [illegible] = శీఘ్రముగ [illegible] మరల [illegible]

తా [illegible] నితోడు [illegible] వెళ్లుమనఁగా రుక్మి యవమా
నపడి[illegible] వ్యర్థముగా వచ్చుటపోవుటయు గలిగినందుల[illegible]
[illegible] జనియెను

తే ఇట్లు [illegible] రుక్మిల ♦ [illegible]
గయ్యమునకు సన్నాహంబు ♦ గలుగి [illegible]
గాని [illegible] ♦ గలుగు నృపుల
కోట [illegible] ♦ [illegible]

టి ఇటు [illegible] = యుద్ధమునకు సన్నా
హంబు = [illegible] = [illegible]
కోటి = [illegible] = [illegible]
యంగును [illegible] = చేరి[illegible]

తా ఇట్లు [illegible] రుక్మియు నను [illegible] భూలోకములోని రాజు
లందఱును రెండుపక్షము[illegible] గలిసి యుద్ధమునకు వచ్చియుండిరి

వ అట్టియె[illegible] సమయంబున ధృతరాష్ట్రుం[illegible] రావించి యి
ట్లనియె

క ప్రవరము [illegible] యెఱుఁగుదు, [illegible] ♦ [illegible]
దివిరియు నోరాజమిద్దై, వివశం బప్పనికి మనకు ♦ [illegible]

టీ పదరము = యుద్ధము కీడని = కీడుచేయునని ఎఱుఁగమీఁద అవినీతుండైన = అడఁకువ లేనివాఁడగు కొడుకుఁ అదలిచి = దండించి ఉడుపఁ = కలతనివారించుటకు తివిరియుఁ = పూనియు నోఁడమిఁ = నోరురాక పోవుట దైవవశంబు = దైవాధీనము అప్పనికిఁ = అట్లుమిగిలిపోయిన పనికి మనకుఁ వగపు = చింత ఏలా

తా యుద్ధమువలనం జేటుగలుగునని నాకుం దెలియును లోఁబడనివాఁడగు కొడుకును దండించి కలతలేక చేయుదమని తలంచియు నట్లుసేయ నోరురాకపోవుట దైవాధీనము ఇట్లు మిగిలిపోయినదానికి విచారపడ నేల

క ఎయ్యది గానున్నది యది, యయ్యెడుఁ జేయునది గలదె♦యవనీశులకుం
గయ్యానఁ జచ్చుటయు మే, లయ్యెప్పుడు లెస్స గాక♦యది యట్లుండెఁ

టీ ఎయ్యది కానున్నది = కావలసి యున్నదో అది = అపని అయ్యెడుఁ = ఆగును చేయునది = మనముచేయఁగలది కలదె = ఉన్నదా ? అవనీశులకుఁ = రాజులకు కయ్యంబునఁ జచ్చుట మేలై యెప్పుడుఁ=ఉత్తమమై యున్నది అది=అట్టిస్థితి లెస్సగాక = మంచిదెయగును అట్లుండెఁ

తా కావలసిన దైవకృతపని యైతీఱును దానింగూర్చి మన మేమి చేయఁగలము యుద్ధమునంజచ్చుట క్షత్రియులకుం దగినదై యున్నది అదియే మేలు ఆవిషయ మట్లుండనిమ్ము

వ రెండుపీళ్ళను గురుక్షేత్రంబున విడిసినపిదపం బుట్టిన విశేషంబులు గలవేని యెఱింగింపుము

—{ సంజయుండు ధృతరాష్ట్రునితో ఉలూకుండు పాండవుల నాడినమాటలు సెప్పుట }

తే అనిన సంజయుఁ డిట్లను♦ నకట కొడుకు
మీఁద దప్పు వెట్టెదవు నీ♦ మీఁది కొఱత
నీకుఁ గానంగ వచ్చునె♦ నీ వెఱుంగ
కుండఁ గఱచెనె యూతఁడు♦ పాండుసుతుల

టీ అనిన సంజయుఁడు ఇట్లనుఁ అకట = అయ్యో కొడుకు మీఁదఁ తప్పు పెట్టెదవు నీమీఁదికొఱత = నీయందలిలోపము నీకుఁ కానఁగా వచ్చునె = కనంబడునా అతండు = నీకొడుకు పాండుసుతులఁ నీవెఱుంగకుండఁ = నీకుం దెలియకుండఁగనె పఱచెనె=కష్టములం బెట్టెనా ?

తా అని ధృతరాష్ట్రుండు పలుకఁగా సంజయుం డిట్లనియె అయ్యయో ! నీకొడుకుమీఁద నేర మేల పెట్టెదవు? నీలోపము నీకుం దెలియుచున్నదా ? నీకుం దెలియకయే నీకొడుకు పాండవులం గష్టములం బెట్టుచున్నవాఁడా ?

వ ఆపని గడవంబడియె వార్తలు వినియెదవేని వినుము దుర్యోధనుండు దుశ్శాసనశకునికర్ణులతో విచారించి యులూకుం బిలిచి నీవు పోయి పాండవులం

గసి వాను దేవుపన్నధిని బాంచా విరాట ముఖులు ఎనఁ ...కుమని చు
కని పరుసనిమాటలు గఱపి ప్రచ్చిన నతండను

టీ ... కడవం డియు = మిం పోయినది వా ర్తలు = అచటి విశేషములు ని
రూడవేని వినుచు దుర్యో ... నడు ... కని ... ర్ణుంతోఁ విచారించి = ఆలో
చించి ... = అమాలిని పిలిచి ... పాండవ్రులంగని వాసుదేవు సన్నిధని
= కృష్ణునియెదుట ...లాల ... ప్రముఖులు = మొదలుగువారు వినఁ ...లుక మని
చులుకని = అలక్ష్యమై పరుసని = కఠినమైన మాటలు కఱపి = నేర్పి ప్రచ్చినఁ = పం
పఁగా అంతడు

తా ఆసనిమించినది మి ...దిపోని ... దలంచినఁ జెప్పెదను ... దుర్యోధనుండు
... కరుని కరుతో నాలోచించి నీవుపోయి పాండవులం జూచి శ్రీకృష్ణుని యొక్క
పాంచాల విరాటరాజాదులు వినుచుండఁగా వారితోఁ జెప్పుమని గారవహీనమై కఠినమైన
మాటలు గొన్ని నేర్పి పంపఁగా వాఁడు

క చని కొలువున ధర్మసుతుం, గ దుర్యోధనుఁడు ...ఁగా నను నియమిం
చిన మాటలు గొన్ని గ వు విను ... యనిన ...ఁవిని యిట్లనియెఁ

టీ చని కొలువునఁ ధర్మసుతుంగని దుర్యోధనుండు చెప్పఁగాఁ ... నియ
మించిన = ... మా ... కలవు ... అలుగక ...వినఁ అతఁడు ...
ఇట్లనియెఁ

తా పోయి సభలో నున్న ధర్మరాజుఁగని దుర్యోధనుండు మీతోడ నాడుమని
చెప్పిన మా... గొన్ని యున్న... ...పక ...మని చెప్పఁగా ధర్మరా జిట్లనియె

ఆ నీకు వెఱవ ... నిన్ను నాబుగ్గియుం, తం... ...యనిన తులువమాట
లెన్ని గలవు నాకి ... న్నింటి ... మా ... ంతతే యాడు ... ...వఁగ

టీ ...కఁ వెఱవఁ ఏ ... అబద్ధికుంకుంద చెప్పుము అనినతులువ
...టలు ఎన్ని ... వాని ... అన్నింటిఁ అ... ను ... = ... చెమేని తేఁ ఎల్లి
...గఁ - ...దఱు విను మంతఁగా ... = ...లుకుము

తా ... భయపడక ... బుద్ధిమంతుఁడ వెప్పుమని పం ... భావణము లన్నియు
స... హింపక యిచటివారు ... వింపుము

వ అనిన ... కులూకుం ... యె

సీ కయ్యంబునకుఁ బెద్ద ... మెసియుఁ బూఁచి పట్టి వచ్చితి కదుఁ ... బరిపణమున
సంజయుతో మీరు ... శం... లేకాడి ... యెక్కుడు మాటలు ... పెక్కు గలవు
భూమి ... కము గోల ... పోయి ... యలు ... ద్రౌపదిబన్నంబు ... దైన్యమునకుఁ
దగ మంచిబంటవై ... గతి యిది బాహుబ లాస్త్రవిద్యలు నూప ... చని త...ంచి

ఆ నిలుచవేఁ యు నీకఁ ... నారి న్లోను, గూర్చి మోహరించి ... కొని ... ం
నడవు సమరముం ... నడికిఁ ...దించఁ, దప్పఁగ్రుంక జనదు ... తేజిలోఁ ...

టీ॥ కయ్యంబునకుఁ (1) పెద్దకాలమేనియుఁ = దీర్ఘకాలము పూఁచిపట్టి = యత్నము చేసి కొని కడుబరవసమునఁ = మిక్కిలియుత్సాహముతో వచ్చితివి మీరు సంజయుతోఁ. శంక లేక యాడిన = చెప్పిన ఎక్కుడుమాటలు = సాహసపుమాటలు పెక్కుగలవు = అనేకములు భూమిభాగమున్ గోలుపోయిన యలుకయుఁ = పోఁగొట్టుకొన్నకోపమునకుఁ ద్రౌపది బన్నంబు దైన్యమునకుఁ = ద్రౌపది నవమాన మచింతనం గలిగినచిన్నతనమునకును వంచి బంటవై = శూరుఁడవై బాహుబలాస్త్రవిద్యలు = భుజబలమును బాణముల శక్తియు చూపఁ ఇదితఱియని = సమయమని తలంచి నిలువవలయుఁ నెపుఁ గలవారినెల్లను కూర్చి మోహ రించికొని = అమర్చుకొని కడఁగి = పూని సమరమునకుఁ = యుద్ధమునకు నడువుము ఇంకఁ నడకినఁ = భయపడినయెడల పోదు = తప్పదు తప్పఁగ్రుంకఁ = తప్పించుకొని దాఁగుటకు చనదు = అనుకూలింపదు తఱికిఁ జొరుము = సమయమునకు సరిగా రమ్ము

తా॥ దీర్ఘకాలమునుండియు యుద్ధమునకుందగుయత్నము చేసి వచ్చితివి మీరు సంజయునితోడ జంకులేక చెప్పినసాహసపుమాటల నేకము లున్నవి భూమిలో భాగముం బోఁగొట్టుకొన్నందునకును ద్రౌపది చెందిన యవమానముచేఁ గలిగినదుఃఖమునకును దగినటు శూరుఁడవై భుజబలమును బాణములబలమును జూపుటకు సమయమిదియని తలంచి యుద్ధమునకు నిలువుము నీకుంగలజనుల నెల్లఁ జేర్చుకొని సమకూర్చుకొని యుద్ధమునకు రమ్ము ఇఁకను భయపడి పరుగెత్తుట పనికిరాదు దాఁగుటకును వీలుపడదు యుద్ధము చేయుము

క॥ అతతబలుఁ డగుభీష్ముని, చేతిబలువు ద్రోణుచేతి [illegible] చూపుటయుం
జూతురు రవి రెండు కృష్ణుని, చేతన సకలంబుఁ జక్కఁ [illegible]

టీ॥ అతతబలుఁడగు = మెండగుబలముగల భీష్ముని చేతిబలువు = చేతుల [illegible] ద్రోణు అంపవెలలు = బాణములు [illegible] చూపుట [illegible] = ప్రత్యక్షముగను చూతురు = మీరు చూడఁగలరు అవి రెండును [illegible] = [illegible] కృష్ణునిచేతన = శ్రీకృష్ణునిచేతనే చక్కఁజేసికొనుండు

తా॥ విశాలమగు బలముగలభీష్మునిచేతుల శక్తియు ద్రోణునిచేత బల్లెములవంటి బాణముల పోటులును మీరుచూడంగలరు ఈరెండు విషయములుం బూర్తిగా శ్రీకృష్ణునిచేఁ జక్కఁజేసికొనుండు

క॥ వారిద్దఱివాలమ్ముల, బారిం బడి యర్జునునకు బ్రదుక వశమె మీ
వారెల్ల నెఱుంగరె యవ్వీరుల దివ్యాస్త్రశస్త్రవిభవసమృద్ధిన్

టీ॥ వారిద్దఱి = ఆశూరులిద్దఱి యొక్క వాలమ్ముల = దీర్ఘములగు బాణముల బారిం బడి = ఉపద్రవమునం జిక్కి బ్రదుకఁ అర్జునునకు వశమె = సాధ్యమా అవ్వీరుల దివ్యాస్త్రశస్త్రవిభవ = దేవసంబంధముగల బాణములు ఖడ్గముల సమృద్ధిన్ = పెంపును మీవారెల్లఁ. ఎఱుఁగరె

తా॥ భీష్మద్రోణులచేతి నిడుదలగు బాణములచేఁ జిక్కి బ్రతికి యుండుట యర్జునునకు సాధ్యమా! ఆశూరులవిదగు దేవసంబంధముగల బాణముల ఖడ్గముల శక్తులు మీవారెఱుంగరా?

వ. అని భీమసేనుం జూచి

క. ఈ వాయుపుత్త్రుఁ డాజిన్, ద్రావుదు నే దుస్ససేను ♦ రక్తం బనియెం
ద్రావఁగ శక్యం బేనిం, ద్రావు మనన్ రాదె యింకఁ ♦ దడ వేమిటికిన్

టీ. ఈ వాయుపుత్త్రుఁడు = భీమసేనుఁడు ఆజిన్ = యుద్ధమున దుస్ససేనురక్తమున్ నేన్ త్రావుదున్ అనియెన్ త్రాగఁగన్ శక్యంబేని = సాధ్యమయ్యెనా త్రావుమనం గాదె = త్రాగుమని చెప్పరాదా! ఇంకన్ తడవు = ఆలస్యము ఏమిటికిన్

తా. ఈభీముండు యుద్ధమునం దుశ్శాసనుని నెత్తురుం ద్రాగెదనని చెప్పెను త్రాగుట కుం నచేతనైన యెడలం ద్రాగుమని చెప్పుము ఆలస్యమేల

క. విను నూతికప్పవిధమున, నిను నీవ యెఱుంగు దెఱుఁగ ♦ నేరవు గర్వం
బున నావలికొలఁది రణం, బున నొకమత పట్టుపడక ♦ పో నేర్చెదవే

టీ. విను నూతికప్ప విధమునన్ = బావిలోని కప్ప వలె నిను నీవ యెఱుంగుదు = నిన్ను మాత్రము నీ వెఱుఁగుదువు గర్వంబునన్ = గర్వముచేత ఆవలికొలఁది = ఎదటివారిశక్తి ఎఱుంగ నేరవు రణంబునన్ = యుద్ధమున ఒకమత = మఱియొక తూరి. పట్టువడక = మాచేఁ జిక్కక పో నేర్చెదవే = పోవం గలవా?

తా. బావిలోని కప్ప పొరుగువారిం దెలియక తన్నుమాత్రము దానెఱిఁగినట్లు నిన్ను మాత్రము నీ వెఱుఁగుదువు పొగరుచే నితరులశక్తి నెఱుంగ నేరకున్నావు. యుద్ధమున నింకొక తూరి మాచేతఁ జిక్కక పోవం గలవా?

వ. అని పలికి సవ్యసాచిం జూచి

తే. వినుము గాండీవ మనునొక ♦ విల్లు దాడి
పొడవు గలిమియు, గృష్ణుండు ♦ బ్రాపుతోడఁ
గూడుకొని వచ్చుటయు నెఱుం ♦ గుదుము ఏసి
కెల్ల శంకించి భూమిపా ♦ లీము గాన

టీ. వినుము గాండీవమను నొక విల్లు తాడిపొడవు గలిమియున్ = తాటిచెట్టు పొడుగు గలిగియుండుటయు కృష్ణుండు పూని తోడ గూడుకొని వచ్చుటయున్ ఎఱుఁగుదుము వీనికెల్లన్ శంకించి = భయపడి భూమిపాలు ఈముగాని = ఇయ్యము సుమా

తా. గాండీవమనువిల్లు తాటిచెట్టుపొడుగు గలదిగా నుండుటయు కృష్ణుండొకండు సహాయము పూనివచ్చుటయు నెఱుంగుదుము మేమీ వేషములకు భయపడి భూమిలో భాగ మీయము సుమా!

క. పవనజుగదయును నీగాం, డివమును నెట వోయె నంగ ♦ డికిఁ బాంచాలిం
దివిచికొని వచ్చునెడఁ బరి, భవ మెఱుఁగవె బీర మేల ♦ పలుకుదు తోడ్తోన్

టీ. పవనజు = భీమునియొక్క గదయును నీ గాండీవమును అంగడికిన్ = సభలోనికి పాంచాలిన్ = ద్రౌపదిని తివిచికొని = ఈడ్చుకొని వచ్చునెడన్ ఎటఁబోయెను పరిభవ మెఱుఁగవె = అవమానమే యెఱుఁగవా బీరము = పౌరుష వాక్యములు, ఏల పలికెదు = ఎందుకు చెప్పెదవు

తా॥ ద్రౌపదిని సభలోనికీడ్చి తెచ్చినపుడు భీమునిగదయును నీగాండీవము నెచటికేగినవి పౌరుషమే యెఱుఁగని నీకీడంబపు మాటలేల?

చ॥ వలలుఁ డనన్ విరాటుకడ ♦ వంటలవాఁడయి భీముఁడున్ బృహా
న్నల యన నాడు పేడివయి ♦ నాన యొకింతయులేక నీవు న
గ్గలమగు దైన్య మొందితి కదుఁ ♦ గాఱియ వొందితి రుర్వి యేలు నా
సలఁబడి సవ్యసాచి యిది ♦ శౌర్యమొ బాహుబలంబొ చెప్పుమా

టీ॥ వలలుఁడనన్ = వలలుఁడను పేరున విరాటుకడన్ వంటలవాఁడయి భీముడున్ బృహన్నలయనన్ ఆడుపేడివయి = ఆడుదానవలె వేషముతో నాన = సిగ్గు ఒకింతయున్ = కొంచెమైన లేక నీవు అగ్గలమగు = మెండగు దైన్యమొందితి = కష్టముంబొందితిరి ఉర్వియేలునాసలఁబడి = భూమియేలునాశచే కదుఁన్ కాఱియ పొందితిరి - బాధపడితిరి సవ్యసాచీ = అర్జునా ఇదియు = ఈయుద్ధము శౌర్యమో బాహుబలంబో = భుజములందలి బలమో! చెప్పుమా!

తా॥ వలలుఁడను పేరున విరాటునియొద్ద వంటలవాఁడయి భీముఁడును బృహన్నల యను పేరుతో నాడుదానివేషముం బెట్టుకొని కొంచెమైన సిగ్గులేక నీవును ...దవడ భూమి యేలునాశతో మిక్కిలికష్టమను భవించితిరి ఇప్పుడు యుద్ధమునందు చూపుట శౌర్యమో భుజములబలమో చెప్పుమర్జునా?

ఉ॥ మాయలు నింద్రజాలములు ♦ మాధవుఁ డిందును గొన్ని వన్నినన్
బాఁకపు రజ్జులెవ్వి ♦ వారణ నీవెటు లాడితేనియున్
వేయును నేల పార్థులును ♦ విస్ఫు... వేవేలు వచ్చినం
జేయుదు మే ము గయ్య మొక ... మో... ంచి యుత్తుమే

టీ॥ మాధవుఁడు = కృష్ణుఁడు మాయలు = టక్కులు ఇంద్రజాలములు = గారడి విద్యలు ఇందున ఎక్కుడుఁ జూడ కొన్నివేసఁగా ఎప్పుడు ... దంబపుమాటలు ... = మఱచిపోవు అవారణన్ = మానకనే ... టులాడితేనియున్ = ఎట్లు చెప్పినను వేయునునేల = పెక్కుమాటలందుకు పార్థులును ... వేవేల్ = శీఘ్రమున పదివేలు వచ్చినన్ = పదివేలమంది వచ్చినను ఏము కయ్యమున = యుద్ధము చేయుదుము ఒకచీంకయైనను = ఒకతునుకయైనను పంచియిత్తుమె = పంచియిత్తుమా!

తా॥ కృష్ణుఁడు టక్కులు గారడివిద్యలుఁ మఱకడ నెన్నిచేసినను దానాడిన డంబపు మాటలు మేము మఱువము నీవును మానక యెన్నిమాటలాడినను లక్ష్యముసేయము కృష్ణార్జునులు పదివేలమంది వచ్చినను భూమిలో బెత్తెడైనను బంచియియ్యము

వ॥ అని సకులుఁజూచి

క॥ దామగ్రంథి యనంగా, మోమిడికొని విరటు గుఱ్ఱములఁ బట్టుచు నీ
వామెయి నుండితి రాజ్యము, పై మమతనుగాక నీకుఁ ♦ బౌరుషమేదీ

టీ॥ దామగ్రంథియనంగాన్ = దామగ్రంథియను పేరున మోమిడికొని = సిగ్గులేని మోముతో. విరటు గుఱ్ఱములన్ పట్టుచున్ నీవు ఆమెయిన్ = అట్లు ఉండితి = ఉంటివి.

రాజ్యముపై మమత కుగాక = రాజ్యముపోదియాశచేత నేకాక నికున్. పౌరుషము = మగతనము ఏదీ = ఎక్కడిది

తా దామగ్రంథియను పేరుపెట్టుకొని సిగ్గులేని మోముతో విరాటుని గుఱ్ఱములకడ నంటివి అట్లున్న నీకు రాజ్యముపైనాశ మాత్రమే కాక మగతన మెక్కడనున్నది

వ అని సహదేవుంజూచి

క వెడఁద దంత్రీపాలుం డనఁ, గడుహీనత విరటుపసులఁ ♦ గావితి వౌ నీ
పుడమికల నేమొ యనుమా నడఁకొర్చితిగాక నీకు ♦ శౌర్యముగలదె

టి వెడన్ = ఊరక దంత్రీపాలుఁడనన్ = అనెడు పేరున కడుహానతన్ = మిక్కిలి నీచముగా విరటుపసులన్ = విరాటరాజు పశువులను కాచితివౌ = మేపితివికదా! పుడమికల నేమొ = భూమియను కలలోనేమొ అను = అనుము మానడికన్ = మానోర్పునపు ఓర్చితిగాక = సహించితివికాని నికున్ శౌర్యము కలదె = ఉన్నదా?

తా దంత్రపాలుఁడను పేరున మిక్కిలి నీచతనోర్చి విరాటుని పశువులు మేపితివికదా! భూమియను కలనుగని మెముపెట్టిన కష్టమును నోర్చుకొంటివేకాని నీకు శూరత్వ మెక్కడఁగల్గినది

వ అనిన భీమార్జుననకులసహదేవు లొండొరులం జూచుచు నాననంబులు చలింపఁ జేవురింప క్రోధాయత్తచిత్తులై యున్నం గనుంగొని నవ్వుచు నారాయణుం డులూకున కిట్లనియె నీవుపోయి సుయోధనుతో నెల్లవారును విను చుండ నిట్లనుము

టి అనినన్ భీమార్జున నకులసహదేవులు ఒండొరులన్ = ఒకరినొకరు చూచుచున్ ఆననంబులు = ముఖములు చలింపన్ = వణకఁగా చెవురింపన్ = ఎఱ్ఱనగుచుండఁగా క్రోధాయత్త = కోపమును జెంద చిత్తులు = మనస్సులు గలవారై ఉన్నన్ కనుంగొని = మాచి నవ్వుచున్ నారాయణుండు = కృష్ణుఁడు ఉలూకునకున్ ఇట్లనియెన్ నీ పోయి సుయోధనుతోన్ ఎల్లవారలు విను చుండన్ ఇట్లనుము

తా అని యులూకుండు పలుకఁగా భీమార్జున నకులసహదేవులు పరస్పరము చూచుకొనుచుఁ బెదవులదరఁగా ముఖమెఱ్ఱగాఁగాఁ గోపముం జెందినచిత్తములతో నుండుటఁ గని శ్రీకృష్ణుండు నవ్వుచు నులూకునితో నిట్లనియెను నీవుపోయి దుర్యోధనునితో నందఱు వినుచుండఁగా నిట్లనుము

తే, బవరి మెల్లియ బిరుదవై ♦ బరవసంబు
గలిగి నిలువుము చావకి ♦ తొలఁగరాదు
కృష్ణసారథికం బగు ♦ జిష్ణురథము
దొడరి నీ వెందుఁ జొచ్చినఁ ♦ దోన చొచ్చు

టి బవరము = యుద్ధము ఎల్లియ = రేపే. బిరుదవై = శూరుఁడవై బరవసంబుగలిగి = ధైర్యముతో నిలువుము. చావక తొలఁగరాదు = చచ్చియె తొలఁగవలయును కృష్ణసారథికంబగు = కృష్ణునిసారథిగాఁగల జిష్ణురథము = అర్జునుని తేరు నీవు. ఎందుఁజొచ్చినన్ = ఎక్కడదూరినను తొడరి = వెంబడించి. తోనచొచ్చున్ = వెంటనేవచ్చును

తా. యుద్ధము రేపే జరుగును. శూరుడవై ధైర్యముతో గెలువుము నీవు చచ్చితివేని తొలఁగవచ్చునే కాని బ్రదికియుండి తొలఁగఁగూడదు. కృష్ణునిచే సారథ్యము సేయంబడుచున్న యర్జునునిరథము నీవెందుదూరినను వెంటనే దూరుచుండును.

క. రిత్తలు రజ్జులవాఁడే, మత్తగజాయుత బలుండు • మారుతి యని ను
ద్వృత్తుఁడగు దుస్ససేనుని, నెత్తు రురము వ్రచ్చి త్రావు • నివ్వుం జూడన్.

టీ. మత్తగజాయుత – మదమెక్కినపదివేల యేనుఁగుల బలుండు = బలముగలవాఁడు మారుతి = భీముఁడు, రిత్తలురజ్జులవాఁడె = వ్యర్థమగుడంబములాడువాఁడా అనిన్ = యుద్ధమున ఉద్వృత్తుఁడగు = మేనుమఱచివర్తించిన దుస్ససేనుని నెత్తురున్ నీవుం జూడన్ = నీవు చూచుచుండఁగనె ఉరము వ్రచ్చి = ఱొమ్ముంజీల్చి త్రావున్ = త్రాగును

తా. మదించిన పదివేలయేనుఁగులకుఁ గల బలమంతటి బలముగలవాఁడు భీముఁడు వ్యర్థమగుమాటలాడువాఁడా! దేహము మఱచి యధర్మకార్యములం జేసిన దుశ్శాసను రక్తమును వానిఱొమ్ముం జీల్చి నివ్వుంగూడఁ జూచుచుండఁగనె త్రాగును.

వ. అని యిట్లు హరి పలికిన యనంతరంబ గాంగేయుండు కర్ణునితో

క. వారు గలరు వీరు గలరు, పోరికి నని చెప్పెదీవు • పొంగారుచు మీ
వారిని నిన్నును రేపుగదా చూచెదం గితవసుతా.

టీ. ఈవు = నీవు పోరికిన్ = యుద్ధమునకు వారుగలరు వీరుగలరు అని పొంగారుచున్ = సంతోషించుచు చెప్పెదు = చెప్పుచున్నావు కితవసుతా = జూదగాని కొడుకా! మీవారిని నిన్నును రేపుగదా = తేటగా రేపుగదా చూచెదన్

తా. ఓజూదరికొడుకా! నీవు యుద్ధమునకు సహాయము వారు వారున్నారు వీరున్నారని సంతోషముచేఁ బ్రేల్చుచున్నావు. మీవారిని నిన్నుం దేటగా రేపుకదా చూచెదను.

చ. తనభుజశక్తి లేక యొరు • దర్పము నమ్మి పరాక్రమింప వ
చ్చిన నది సెల్లునే కులవి • శిష్టుని సువ్రతు వృద్ధు నార్యు భీ
ష్మని నెసకొల్పి సేనలకు • ముఖ్యుఁడ వీవని యుబ్బఁజేసి యీ
సునఁ దలపెట్టి చంపికొనఁ • జూచె సుయోధనుఁ డింత నేమగున్

టీ. తన భుజశక్తి లేక ఒరుదర్పమున్ = ఇతరుని శక్తినె నమ్మి = నమ్మి పరాక్రమింప వచ్చినన్ = పోరాడరాఁగా అది చెల్లునె = ఉపయోగించునా కులవిశిష్టునిన్ = కులమునం బెద్దవానిని సువ్రతున్ = నియతిగలవానిని వృద్ధున్ = ముసలివానిని. ఆర్యున్ = యోగ్యుని. భీష్మునిన్, ఎసకొల్పి = పూనించి సేనలకున్ ముఖ్యుఁడవు ఈవు = నీవు అని ఉబ్బచేసి = పొంగించి. ఈసునఁదలపెట్టి = ద్వేషముంబూని సుయోధనుఁడు చంపికొన చూచెన్ = చంపఁదలంచెను. ఇంతన్ ఏమగున్

తా. తన భుజములయందు శక్తిలేక యితరులబలమును నమ్మి యుద్ధమునకుం బూనిన నది యెంత మేలుచేయును కులమునం బెద్దవాఁడు నియతింగలవాఁడు వృద్ధుఁడు పూజ్యుఁడు నగు భీష్ముని పొగ్గించి సేనలకెల్ల నీవే ముఖ్యుఁడవని యుబ్బించి యీర్ష్యను మనస్సునఁ బెట్టి యీ పుణ్యాత్మునిఁ జంప దుర్యోధనుండు దలంచెను. ఇంతమాత్రమునవనే పడ తేరిన ట్లాయెనా!

చ. తన తలఁ బెల్లు భీష్మభుజ • దర్పము లోకముకంటె నెక్కుడే
తని నొకభంగి నండగొని • తప్పదు చావు నటంచు నున్నవాఁ
డనిఁ దొలిముద్దగొందుము ర • యంబున నాతనిఁ బెండి ద్రోణులం
దునుముదు మప్పు నాతపుతుఁ • దోలుదు మంతట నాస మానెదున్

టీ. తనతలఁబెల్లు = తన యుద్దేశ్యమేమని ? భీష్మభుజదర్పము = భీష్ముని భుజములశక్తిం లోకముకంటె నెక్కుడు = లోకములో నందఱికంటె నధికమనియా ? ఈతనిన్ = భీష్ముని ఒకభంగిన్ = ఒకవిధముగా అండగొని = ఆధారము చేసికొని చావునపున్ తప్పదన్ అంచున్ అన్నవాఁడు అనిన్ = యుద్ధమున ఆతనిన్ = భీష్ముని రయంబునన్ = శీఘ్రమున తొలిముద్దగొందుము = మొదటిముద్దగా మ్రింగుదుము పెండి = ఎమ్మట ద్రోణులన్ = ఆచార్యులను తునుముదుము అప్పు - అంతట నాతపసుతున్ = కర్ణుని తోలుదుము అంతటన్ ఆస మానెదున్ = ఆశవిడుతును

తా. దుర్యోధనుని తల పెట్టిది ? భీష్మునిశక్తి లోకమున కంతటికి నధికమైనదనియా ? భీష్ముని నడ్డముపెట్టి తనచావు దప్పించుకొనఁ దలఁచియున్నాఁడు సుమా ! ఈ భీష్ముని నేము మొదటికవళముగా మ్రింగెదము. పిమ్మట ద్రోణాచార్యులం గూల్తుము దానిపైఁ గర్ణుని దుదిని తెగరి వేయుదుము. దానిపైఁగాని వానియాశ యడుగంటదు

క. అనుజుల తనుజులచా • వులు, గనుఁగొని మఱితాను భీము • గదచే నిలఁ గూ
లినయప్పుడైన దుర్యో, ధనుఁడు మదిం దలచుఁ గాక • తా దుష్కృతముల్

టీ. అనుజుల = తమ్ముల తనుజుల = కొడుకుల చావులుగనుఁగొని = చావులు చూచి మఱి = ఎమ్మట భీముగదచేన్ ఇలన్ = భూమిపై కూలినయప్పుడైనన్ = పడినను దుర్యోధనుఁడు తాదుష్కృతముల్ = తానుజేసిన పాపములు మదిన్ = మనస్సున తలఁచుఁగాక = తలంప నిమ్ము

తా. తమ్ములు కొడుకులు చచ్చుటఁజూచి ఎమ్మట భీముని గదచే దానును నేలం గూలినప్పుడైనను దుర్యోధనుండు దానుజేసిన పాపము దలంచునుగాక

వ. అది యట్లుండె నీవు వేగఁబోయి కేకయ కడయ విరాటరాజులకు నెఱింగింపు మనియె నప్పుడు ధర్మనందనుం డులూకునకుం దాంబూలాభరణంబు లిచ్చి వీడుకొలిపి ధృష్టద్యుమ్ను నవలోకించి యెల్లి యుద్ధంబని మనసైన్యంబుల కెఱింగించి సన్నాహంబులు సమకట్టుమని పనిచి కొలువు విడిచెనయె ధృ ష్టద్యుమ్నుండును ద్రోణులం దొరంబడసితి నని యుబ్బుచు వెండి భీష్మం దలపడఁ గంటినని యుప్పొంగ శిఖండి దోడగా రాజశాసనంబు నిర్వర్తించె నిట నులూకుండు వచ్చి దుర్యోధనుం బేరోలగంబునం గని యతనికిఁ గృష్ణా ర్జునులపలుకు లున్నరూపు విన్నవించిన నతండు కర్ణుదెసఁ గనుంగొని సమ స్తసేనలకు రేపుబవరంబని చెప్పిపుచ్చుము సకలసాధనంబులు నాయితంబులు సేయుమని పనిచిన నతండునట్లచేసె నిట్లుభయకటకంబులు రణంబునకు నుత్స హించి విజృంభించి యుల్లసిల్లె ననిన ధృతరాష్ట్రుఁడు సంజయున కిట్లనియె

టీ॥ అది = ఆవిషయము అట్లుండెన్ = అట్లుండనిమ్ము నీవ వేగన్ పోయి రేపకడ = ప్రొద్దుననే మీరాజును కలసికొన్ = యుద్ధమున నడిపింపుము అనియెన్ అప్పుడు ధర్మనందనుండు ఉలూకునకున్ కాంచనమాలాభరణంబులు = బంగారుమాలలు సొమ్ములు ఇచ్చి వీడుకొల్పి = పంపి ధృష్టద్యుమ్నున్ అవలోకించి = చూచి ఎల్లి = రేపు కర్తవ్యంబని = యుద్ధమని మనసైన బలమునకున్ ఎఱిగించి సర్వసన్నాహంబులు గావలయు నున్నవన్నియు చక్కబెట్టుము కొమ్ము అనిపనిచి = అని చెప్పిపంపి కొలువు విడిచి చనియెన్ ధృష్టద్యుమ్నుండును ద్రోణులన్ తొడరన్ = ఎదిరించుటకు ఎసగెన్ = పొంగితిని అని ఉబ్బుమన్ = సంతోషించుచు వెడలెన్ భీష్మున్ అలంచెన్ = కొట్టుటకు కలిగెనని ఉత్సాహంబున శిఖండియున్ తోడుగాన్ = సహాయపడుచుండగా ధర్మనందనుడు = రాజాజ్ఞను నిర్వర్తించెన్ = నడిపెను ఇటన్ = ఇచ్చట ఉలూకుండు వచ్చి ధార్తరాష్ట్రునకున్ పేరోలగంబునన్ = పెద్దసభలో కని అనికిన్ కృష్ణార్జునుల పలుకులు ఉన్నవి వారు చెప్పినట్లు విన్నవించినన్ = చెప్పగా అతండు కర్ణుదెసన్ = కర్ణునివైపు చూచి సేనంగోని సమస్తసేనలకున్ రేపు సమరంబు = యుద్ధము అని చెప్పి ప్రచ్చము సకలసాధనంబులు = వాడుముట్లు అన్నియు ఆయత్తంబులు = సిద్ధములు చేయుము అని పలిచినన్ = చెప్పగా అతండు అట్లు చేసెన్ ఇట్లు ఉభయకటకంబులు = రెండుసైన్యములు రణంబునకున్ = యుద్ధమునకు ఉత్సహించి = పూని విజృంభించి = రేగి ఉల్లసిలెన్ = ప్రకాశించెను అని చెప్ప ధృతరాష్ట్రుండు సంజయునకున్ ఇట్లనియెన్

తా॥ ఆవిషయమటుండనిమ్ము నీవు శీఘ్రముగం బోయి రేపు ఉదయమున మీరాజును యుద్ధమునకు వచ్చునట్లు చెప్పుమని ధర్మరాజు పలుక ధర్మనందనుండు మాటయగు ఉలూకునకు బంగారుమాలలును భూషణములును బహుమానమిచ్చిపంపి సేనానాయకుండగు ధృష్టద్యుమ్నుంగని ధర్మనందనుండు రేపు యుద్ధారంభించునని సేనలకెల్లం జెప్పి సన్నాహము చేయుమని యాజ్ఞాపించి తాను కొలువు విడిచి పోయెను ధృష్టద్యుమ్నుండు ద్రోణాచార్యు నెదిరింపంగలిగెంగదా యని సంతోషించుచు వెడలెను భీష్మునితో బోరాడ నవసరము గలిగెంగదా యని సంతోషించి శిఖండితోడుగాంగా సేనలు రాజాజ్ఞ నడపెను ఉలూకుండును పాండవుల కడనుండి వచ్చి సభయందున్న దుర్యోధనుంగని కృష్ణార్జునుల మాటలు తేటగాం జెప్పెను దుర్యోధనుండు కర్ణుంగని రేపు యుద్ధమని సేనలకెల్లం జెప్పుము వలయునుపకరణములన్నియు సిద్ధముసేయుమని యాజ్ఞాపించిన నతం డట్లు చేయించెను ఇవ్విధంబున రెండుపక్షముల సేనలును యుద్ధమునకు సిద్ధపడి యుత్సాహముతోనుండెనని చెప్పంగా ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియెను

క॥ వినుము హరితోడుగల యర్జును గెలువ నదీసుతునకుం ♦ జొప్పడునే యా
పని నిఱుపు ములూకుని చె, ప్పినమాటలకేమి యనిరి ♦ పిదపం గొలువున్

టీ॥ వినుము హరితోడుగల = కృష్ణునిసహాయముగాంగల అర్జునన్ గెలువన్ పితామహునకున్ = భీష్మునకు చొప్పడునె = సాధ్యమగునా? ఆపని నిలుపుము. ఉలూకుని చెప్పిన మాటలకున్ కొలువునన్ పిదపన్ = పిమ్మట ఏమియనిరి

తా సంజయా! శ్రీకృష్ణునిం దోడ గాంగ బ్రదుకుం గలమాటలు భీమ నప సాధ్యారా! అపని యటుండనిమ్ము సభలో నలుగురందు చెప్పినమాటలకు మనవా రేమను కొనిరి

వ అన విని యంబికానందనునకు సూతనందనుం డిట్లనియె

ఆ అయ్యయ్యాకుపలుకు ♦ లన్నియు విని భవ
త్తనయుతోడ నిట్టు ♦ లనియె భీష్ముఁ
డేను గలుగ వెఱవ ♦ నేటికి సేనలఁ
గాతు నీవు మెచ్చఁ ♦ గౌరవేంద్ర

టీ అయ్యయ్యాకుపలుకులు అన్నియుఁ విని భవత్తనయుతోడన్ = నీకొడుకుతో భీష్ముఁడు ఇట్టులనియెన్ ఏను గలుగన్ = నేను ఉండఁగా వెఱవ నేటికిన్ = భయపడ నెందుకు కౌరవేంద్ర! నీవు మెచ్చన్ సేనలఁ గాతున్ = నిసేనలఁ గాపాడుదును

తా ఆయయ్యాకునిమాటలు విని నీకొమరునితో భీష్ముం డిట్లనియెను నేనుండఁగా నీవు భయపడ నేల? నీవు మెచ్చునట్లుగా నీసేనలను నేను గాపాడుదును

క నడిపింపఁగఁ బోడిపింపఁగఁ, నెడనుడుగై కలఁగినప్పు ♦ డేర్పఱుపఁగఁ నేఁ
గడు నేర్తుఁ బెచ్చు నాదగు, కడిమియు నీసైన్యమునకు ♦ గాసెన గాదే

టీ నడిపింపఁగన్ = సేనలు నడచుటకును పోడిపింపఁగన్ = యుద్ధము సేయించుట కును ఎడమకుడై = చెదరి కలఁగినప్పుడు ఏర్పఱుపఁగన్ = సరిచేయుటకును ఏన్ = నేను కడు నేర్తున్ = మిక్కిలి తెలిసినవాఁడ పెచ్చు = అతిశయించు నాదగు కడిమియు = నాశౌ ర్యమె నీసైన్యమునకున్ గాసెనగాదె = కవచము వంటిది కాదా

తా నీసేనను నడపుటకును యుద్ధము సేయించుటకును చీకాకై చెదరినపుడు సవరిం చుటకును నాకు బాగుగాఁ దెలియును విశేషముగ నాశౌర్యమే నీసేనల రక్షించుటకుం గవచము వంటిది సుమా!

క అనినం గురురా జిట్లను
వినుము పితామహ మహాస్త్ర ♦ విత్తము లనఁగాఁ
జను నీవును నాచార్యుం
డును గలుగఁగ నాకు నెన్నఁ ♦ డును వెఱ పేలా

టీ. అనినన్ = అనిభీష్ముండు పలుకఁగా కురురాజు = దుర్యోధనుఁడు ఇట్లనున్ పితామహ = తాతా. వినుము మహాస్త్రవిత్తములు = మహాస్త్రముల నెఱింగినవారిలో మొదటి వారు అనఁగాఁజను = అనందగిన నీవును ఆచార్యుండును = ద్రోణుండును కలుగన్ = ఉం డఁగా నాకున్ వెఱపేలా = భయమెక్కడిది

తా అని భీష్ముండు ధైర్యపుమాటలు సెప్పఁగా దుర్యోధనుం డిట్లనియెను వినుము తాతా! మహాస్త్రముల నెఱింగినవారిలో నుత్తములగు నీవును ద్రోణాచార్యుండును నుండునంత వఱకు నాకు భయ మెట్లుగలుగును?

భీష్ముఁడు కౌరవసేనలో నతిరథమహారథుల నిరూపణంబు సేయుట

తే ఏను గంధర్వ కిన్నర ♦ దానవాది
దివ్యభూతంబులకును భీ♦తిల్ల ననినఁ
బాండుపుత్త్రుల మాత్రకు ♦ భయము నాకు
నెక్కడిది వ్రేల్మిడిన వారి♦యుక్కు గొందుఁ

టీ ఏను గంధర్వ కిన్నర దానవాది = రాక్షసులు మొదలగు దివ్యభూతంబులకున్ = దేవతలకుం గూడ భీతిల్లన్ = భయపడను అనినన్ = అనందగియుండఁగా పాండుపుత్త్రుల మాత్రకున్ = పాండుపుత్త్రులమాత్రులకు నాకున్ భయము ఎక్కడిది వ్రేల్మిడిన్ = చిటిక వేసి మాత్రమున వారియుక్కున్ = వారిబలమును నడంతున్ = మట్టుపెట్టుదును

తా నేను గంధర్వులు కిన్నరులు రాక్షసులను దేవతలకే వెఱవననఁగా మనుష్యమాత్రులగు పాండవులకు భయపడుదునా! క్షణమాత్రమున వారి గర్వము నడంచెదను.

వ అని పలికి మఱియు నిట్లనియె

క నీయందు వారియందుం, జేయంగల మానుసుల వి ♦ శేషంబులుఁ జి
త్తాయత్తంబుగఁ జెప్పుము, నీయెఱుఁగనియవియు లేవు ♦ నిక్కపుఁదరముల్

టీ నీయందున్ వారియందున్ = పాండవులలోన చేయంగల = సమర్థులగు మానుసుల విశేషంబులు = మనుష్యులయోగ్యతలు చిత్తాయత్తంబుగన్ = మనస్సునకు వచ్చునటు చెప్పుము నిక్కపు = సత్యమైన తరముల్ = వారివారిశక్తులు నీయెఱుంగనియవియున్ = నీవుం దెలియనియవి లేవు

తా ఈ చేరియున్న శూరులలో నెవరెవరిశక్తులు నీకుం దెలియనివి గావు నీసేనలందును బాండవుల సేనయందున్న సమర్థులగు పురుషుల శక్తిం గూర్చి నాకుం దెలియునట్లు వచింపుము తాతా!

క అనవుడు నీ విట్లడిగిన, విని యూరకయుండఁ దగదు ♦ వినుమేర్పడ నె
ల్లను నున్నరూపు సెప్పెద, మనవారల వారివారి ♦ మానము లధిపా

టీ అనవుడున్ = అనిదుర్యోధనుం డడుగఁగా నీవు ఇట్లు అడిగినన్ విని ఊరకయుండన్ = పలుకకుండుట తగదు ఎల్లన్ ఏర్పడన్ = తేటగా వినుము. అధిపా = రాజా! మనవారల వారివారి మానములు = మనవారల వారిలోనివారలశక్తులు ఉన్నరూపు చెప్పెదన్ [illegible]

తా అని దుర్యోధనుం డడుగఁగా నీ విట్లడిగినపుడు విని యూరకయుండుట న్యాయము గాదు మనలోని శూరులయొక్కయు వారిలోని శూరులయొక్కయు శక్తులంగూర్చి యంతయుఁ దేటగా వివరించెదను వినుము

వ అని గాంగేయుం డిట్లనియె

సీ నీ వతిరథుఁడవు ♦ నితమ్ము లందఱు సమరథశ్రేష్ఠులు ♦ సమరమునకుఁ
బరుసనివీరులు ♦ పాంచాలసేన నిర్జింతురు నను నేన ♦ చెప్పికొనఁగ

[illegible]

(ఆమ్నాయ కళానిధి సహితము)

నేర నాయే డెఱ ◆ మీరెఱుంగుదు భోజాగ్రణి కృతవర్మ ◆ దృఢ-
వేది యాతండు ◆ దీర్పు నెంతటి పనియైనఁ గైకొని శల్యుఁ ◆
ఆ వాసుదేవుతోడి ◆ యీసువాఁ డల్లుర, విడిచె నిన్నుఁ గూడి ◆ విక్రమమునఁ
బేరుగాంచిన ఘ ◆ భూరిశ్రవుండతఁ, రథుఁడు సుమ్ము మేటి ◆ రణములోన

టీ నీవు అతిరథుఁడవు సమర్థశ్రేష్ఠులు = సమరథులలో నుత్తములు సమరమునకున్ = యుద్ధమునకు దురుసని = గట్టిపైన వీరులు పాంచాలసేనన్ = ద్రుపదుని సేనలను నిర్జింతురు = గెలుతురు నరుఁ నేన = నేనే చెప్పఁగానేల నేరన్ = చాలను నాయే డెఱన్ = నాశక్తి మీరెఱుంగుదురు భోజాగ్రణి = భోజకుటుంబములోని యుత్తముఁడు కృతవర్మ అతిరథుండు దృఢవేది=మంచి యనుభవశాలి ఆతండు, ఎంతటి పని యైనన్ తీర్పున్ = సరిపెట్టును శల్యుఁడు అతిరథుండు వాసుదేవుతోడి యీసువాఁడు= కృష్ణునిపై ద్వేషముం గలవాఁడు నిన్నుఁగూడి అల్లురన్ విడిచెన్ విక్రమమునన్ = విశేష శక్తిచే పేరుగాంచిన ఘను = ప్రఖ్యాతిం గాంచిన భూరిశ్రవుండు రణములోనన్ = యుద్ధమున అతిరథుఁడు

తా నీవతిరథుఁడవు నీతమ్ముల దఱు మూఁడవ తెగలోనివారు (సమరథులు) కఠినముగా యుద్ధము సేయుదురు పాంచాల దేశపు సేనలపైఁ బోరుదురు నా విషయము నేనెట్లు చెప్పుదును మీకే తెలిసియున్నది యాదవులలోఁ జేరిన కృతవర్మ భోజకుటుంబమున నుత్తముఁడు మొదటి తెగలోఁ జేరి యతిరథుఁ డగువాఁడు మిక్కిలి యనుభవముం గలవాఁడు గావున నెంతటిపని నైనఁ దీర్పం గలవాఁడు మొదటి తెగలోఁ జేరిన వాఁడగు శల్యుండు కృష్ణునిపై ద్వేషముచేఁ దన మేనల్లుళ్ళగు పాండవులనుగూడ విడచి మనలోఁ జేరెను విశేషశక్తిని గలవాఁడగు భూరిశ్రవుండును ఘోర యుద్ధమున [illegible]

౦ విను సైంధవుఁడు మహారథుఁ, డెనఁ బోక పెనంగు నతని ◆ నా ద్రౌపదికై
పెను పఱుఁ బఱచిరి కుంతీ, తనయులు వారల కెదుర్పఁ ◆ దపముం జేసెన్

టీ విను సైంధవుఁడు = సింధుదేశపు రాజు మహారథుఁడు రెండవ తెగవాఁడు) అనిన్ = యుద్ధమున పోక పెనంగున్ = వెనుకకుఁ బోక పోరాడును కుంతీతనయులు అతనిన్ ఆ ద్రౌపదికై = ద్రౌపది విషయమున జేసిన తప్పునకు పెనుపఱున్ = పొగరుతగ్గునట్లు పఱచిరి= దండించిరి వారల కెదుర్పన్ = వారి నెదిరించుటకు తపముం జేసెన్ = తపస్సు చేసెను

తా నీ చెల్లెలి మగఁడగు సైంధవుఁడు మహారథులలోఁ జేర్పఁదగినవాఁడు యుద్ధమున వెనుకకుం దగ్గక పోరాడును ద్రౌపది విషయమున వాఁడొనర్చిన తప్పునకై వానిని పాండవులు మదము డంగఁగొట్టిరి ఆ క్రోధముచే వాఁడు పాండవుల నెదిరింపఁ దలంచి తపస్సుం గూడ జేసెను.

వ కాంభోజరాజగు సుదక్షిణుండు సమరథుం డితని పాల రథబృందంబులు మేలుగలుగుఁ బాండవబలంబులం గలంచు మాహిష్మతీపతి యగు నీలుం డతిరథుం డితనికి సహదేవునకుఁ దెగని పగయై యుండు దానం జేసి యాలంబున నోలమానగోనం డవంతిదేశాధీశులగు విందానువిందు లర్ధరథులు

పరస్పరస్నేహంబున సాహసికులై యొకళ్ళొకళ్ళం బెట్టిపోవక పోరుదురు త్రిగ
ర్తపతులు దోడంబుట్టువులేవురును మహారథులు గోగ్రహణంబునం బడినబ
న్నంబుఁ బాపికొనం గడంగుదురు వీరికి భుజబలం బగ్గలంబై యుండు

టీ కాంభోజ రాజగు సుదక్షిణుండు సమరథుండు ఇతనిపాలన్ = వీనియొద్ద రథ బృందంబులు = రథముల సమూహములు మేలుగలుగున్ = మంచివిగలవు పాండవబలంబులన్ కలఁచుటన్ = చెదరంగొట్టును. మాహిష్మతీపతి యగు నీలుండు అతిరథుండు. ఇతనికిన్ సహదేవునికిన్ తెగనిపగరయై = తీరని విరోధముగా ఉండును దానంజేసి = అందువలన ఆలంబునన్ = యుద్ధమున ఓలమాసగొనండు = వెనుకకుం బోఁడు అవంతి దేశాధీశులగు విందానువిందులు అర్థరథులు పరస్పర స్నేహంబునన్ = వారిద్దరి మైత్రిచే సాహసికులై = తెగఁబడి ఒకళ్లొకళ్లం బెట్టిపోక = ఒకరినివదలి యొకరుపోక పోరుదురు త్రిగర్తపతులు = త్రిగర్తదేశపురాజులు ఏవురు = అయిదుమంది తోడంబుట్టువులు = అన్నదమ్ములు. మహారథులు గోగ్రహణంబునన్ = విరాటుని పశువులంబట్టిన కాలమున పడినబన్నంబున్ = చెందిన యవమానమును పాపికొనన్ = తొలఁగించుకొనుటకు కడంగుదురు = పూనుదురు వీరికిన్ భుజబలంబు = అగ్గలంబై = మెండై ఉండున్

తా కాంభోజదేశపురాజగు సుదక్షిణుండు సమరథుండగును మేలగురథములు వీని కడఁ బెక్కులుగలవు పాండవుల సేనలఁ జెదరఁగొట్టం గలవాఁడు మాహిష్మతీ పురనాథుండగు నీలుం డతిరథులలోనివాఁడు వీనికి సహదేవునకు దీరనివిరోధమై యుండును. కాఁబట్టి వెను కడుగుపెట్టక పోరాడును అవంతిదేశపు రాజులగు విందానువిందు లిద్దఱు నర్ధరథులైనను వారికిం గల స్నేహముచే నొకరిని విడిచి యొకరు తొలంపక సాహసించి యుద్ధము సేయుదురు త్రిగర్తదేశాధిపతులైదుగురు నన్నదమ్ములు మహారథులు వీరు విరాటుని పశువులంబట్టిన కాలమునఁ బాండవులచే మిక్కిలి భంగపడిరి కావున నవమానముం దొలఁగించుకొనుటకుఁ బోరాడుదురు వీరికి భుజములయు దలిబలమును విశేషమై యుండును

క సమరథుఁడు బిరుదు లక్ష్మణ, కుమారకుం డేచి మొనలఁ ♦ గోల్తల సేయున్
మిము నెల్ల మిగులు భుజగ, ర్వము మదముం గలఁడు కొనఁడ♦రాతుల నధిపా

టీ బిరుదు = శూరుఁడగు లక్ష్మణకుమారకుండు సమరథుండు ఏచి = రేఁగి మొనలన్ = సేనలను కోల్తలఁ జేయున్ = పూనించును మిమునెల్లన్ = మిమ్ముందఱిని మిగులున్ = అతిశయించును భుజగర్వము మదము కలఁడు = కలవాఁడు అరాతులన్ = శత్రులను కొనఁడు = లక్ష్యపెట్టఁడు

తా శూరుఁడగు నీకొమారుండు లక్ష్మణకుమారుఁడు సమరథుండు విజృంభించి సేనల కుత్సాహము గలిగించువాఁడు మీకంటె సాహసము గలవాఁడు భుజబలమును బాగరును గల వాఁడు శత్రువులను లక్ష్యపెట్టఁడు రాజా !

వ బృహద్బలుండు సమరథుండు గోసలబలంబులతోడం గడంగి చిత్తచ్ఛ్రయినం
బిడికలింతమనుచుండు దండధారుఁడు సమరథుండు సేనపటువు గలండు బెట్టిదం
బుగాఁ గయ్యంబు సేయు

టీ బృహద్బలుండు = మహాఘనుండు కోసల బలంబులతోడం గదంగి = కోసలకేశపు సేనలతోఁ గూడి చిచ్చుయినన్ = అగ్నిగయినను ఢిరికిరి.....ముశ్రీ కిటుఁ బట్టునను అగుచుం డున్ దండధారుండు అర్ధరథుండు సేనపతులుగలండు = మిక్కిలి సేనగలవాఁడు ఘట్టిసం బుగాన్ = కఠినముగా కయ్యంబు సేయున్ = యుద్ధము చేయగు

తా బృహద్బలుండు మహారథుండు కోసలకేశపు సేనలతోఁ గూడి యగ్నిగయినను బిడి కిటం బట్టుదుననుచుండును దండధారుఁ డర్ధరథుండు మిక్కిలి సేనగలవాఁడు కఠినముగా యుద్ధ ము సేయును

తే అతిరథో త్తముఁ డివ్వీటి ♦ యందు మేటి
కృపుఁడు తనపెంపు వాటించి ♦ గెలుచుఁ జచ్చు
గాని నాలుగు దెఱఁగుల ♦ సేనలకును
దివియఁ డించుకయు ను నర ♦ దేవముఖ్య

టీ నరదేవముఖ్య = రాజా! ఇవ్వీటియందున్ = ఈపక్షమున అతిరథులకెల్లన్ మేటి = అధికుఁడు కృపుఁడు తనపెంపున్ = తనగౌరవమును పాటించి — అనుసరించి గెలుచున్ = జయించును చచ్చున్ కాని నాలుగు తెఱఁగుల సేనలకును ఇంచుకయున్ = కొంచెమేని తివియఁడు = వెనుకకుఁ బోఁడు

తా రాజా! ఈపక్షమునం గల యతిరథులలో నధికుఁడు కృపాచార్యుఁడు దనగౌరవ మునకుం దగినట్లు జయించును కాదేని చచ్చును నాల్గువిధముల సేనలకును జంకిపోవువాఁడు గాఁడు

క శకుని విను సమరఘను పాండుకుమారులకు నెప్పుడు ♦ పంబగఁ గొసి వా
రికిఁ గీడరోయు భృత్యులు, ప్రకటబలులు గలరు నేర్చు ♦ బవరంబునకున్

టీ విను శకుని సమరఘనుఁడు పాండుకుమారులతోడన్ ఎప్పుడున్ పగఁగొని = ద్వేషించి వారికిన్ కీడు = చెటు రోయున్ = వెదకును భృత్యులు = సేవకులు ప్రకటబలులు = మంచిబలవంతులు కలరు బవరంబునకున్ = యుద్ధమునకు నేర్పున్

తా రాజా! నీమేనమామ శకుని సమరఘనుఁడు పాండవులతో నెప్పుడు ద్వేషించి వారి కపకారమే వెదకుచుండును వానికి మంచిసేనలుగలవు యుద్ధము బాగుగఁ జేయంగలవాఁడు

మ వరదివ్యాస్త్రవిదుండు బాహుఘనుఁ డ ♦ శ్వత్థామ గాండీవితోఁ
బురుడింపం దగువాఁడు వీని కెన యీ ♦ భూలోకసంచారు లె
వ్వరు లేరీతఁడు బ్రాహ్మణుం డనినభా ♦ వం బూనఁగా నోర్వమిం
దర మూహింపఁగ లేము కాని జముచం ♦ దం బయ్యెడుం బోరులన్

టీ అశ్వత్థామ వరదివ్యాస్త్రవిదుండు = ఉత్తమమగు నస్త్రముల నెఱింగినవాఁడు బాహుఘనుఁడు = భుజబలమునం జాలినవాఁడు గాండీవితోన్ = అర్జునునితో పురుడింపం దగువాఁడు = పోల్పఁదగినవాఁడు వీనికిన్ ఎన = సాటి ఈభూలోకసంచారులు ఎవ్వరు లేరు ఈతఁడు బ్రాహ్మణుండనిన భావంబు = బ్రాహ్మణుఁడను తలంపుచేత ఊనఁగా నోర్వమున్ = ఊని చెప్పరానందున తరము = ఈయనస్థితి ఊహింపఁగలేము కాని = నిశ్చయింపలేముగాని పోరులన్ = యుద్ధములందు జముచందంబయ్యెడిన్ = యమునివలెం దోఁచును

తా॥ దేవసంబంధముగల యస్త్రములు నెఱింగినవాఁడు భుజములబలముగలవాఁడు నగు నశ్వత్థామ యర్జునునితోఁ బోల్పందగినవాఁడు భూలోకమున వానికి సాటియగువారులేరు బ్రాహ్మణుండగుటచే నమ్మికలేకయున్నందున నితరగతివాఁడని నిశ్చయింపలేముగాని యుద్ధములందు యమునితో సమానుఁడు

సీ॥ అతిరథోత్తముఁడు ద్రోణాచార్యుఁ డందలి యిలగలివిలుకాండ్ర ♦ కెల్లగురుఁడు
హితుఁడు నీకెంతయు ♦ నేర్చినమొనలి తేం డడరినఁ జెఱరినఁ ♦ యట్లమ్రందు
వృద్ధనియితని భా♦వింపరాదనిలోన నంగవిస్ఫురణంబు ♦ భంగి నూడ
నర్జునుపైఁ గూర్మి ♦ నతని నోనేయఁడు సచరాచరంబైన ♦ జగము లెల్ల

తే॥ నొక్కమొగమై కదంగినఁ ♦ జిక్కు వఱచు
దివ్య బాణజాలంబుల ♦ దీటుకొలిపి
ప్రాణములు డాఁపఁ డీతని ♦ పాటి దొరలఁ
గాన మే రాజ్యములయందుఁ ♦ గౌరవేంద్ర

టీ॥ ద్రోణాచార్యుఁడు అతిరథోత్తముఁడు = అతిరథులను మొదటితెగవారిలో శ్రేష్ఠుఁడు అందలి యిందలి విలుకాండ్రకున్ ఎల్లన్ గురుఁడు నీకున్ ఎంతయున్ హితుండు = అనుకూలుఁడు ఏర్చిన మొనలు = ఏటిన సేనలు ఇఱందు అడరినన్ = తాఁకినట్లయిన జమరినయట్ల = విసరికొట్టినట్లు మ్రందున్ = నశించును అనిలోన అంగవిస్ఫురణంబు భంగిన్ = శరీరము పెంచురీతి చూడన్ ఇతనిన్ వృద్ధని = ముసలివాఁడని భావింపరాదు = తలంపఁగూడదు అర్జునుపై కూర్మిన్ = అర్జునునిమీఁది ప్రేమచే అతనిన్ నోనేయఁడు = నొచ్చునట్లు కొట్టఁడు సచరాచరంబైన = జీవముంగలట్టియు లేనట్టియు జగములెల్లన్ = లోకము లన్నియు ఒక్కమొగమై కదంగినన్ = ఒక్కసారిపైకొనినను దివ్యబాణజాలంబులు = దేవసంబంధమగు బాణసమూహములు దీటుకొలిపి = వ్యాపింపఁజేసి చిక్కుపఱచున్ ప్రాణమును డాఁపఁడు = చత్తునని భయపడఁడు ఈతనిసాటి దొరలన్ = ఇంతటిప్రభువులను ఏరాజ్యములయందున్ కానము

తా॥ ఓరాజా! ద్రోణాచార్యుం డతిరథులగు వీరులలో శ్రేష్ఠుఁడు రెండుపార్శ్వములలోని విలుకాండ్రకు నాచార్యుండు నీయెడ మేలుకోరువాఁడు విజృంభించిన సేనలపై నెదురైనను గాలి మేఘములను జెదరగొట్టినట్లు నశింపఁజేయును యుద్ధమున నాయన విజృంభణము చూడఁగా ముసలివాఁడని చెప్పుటకు వీలుపడదు అర్జునునిపయింగల ప్రేమచే వానిని నొప్పింపఁడు ప్రాణములుగలట్టియు లేనట్టియు సకలభూతములు నొక్కటై వచ్చినను దేవసంబంధమగు తన బాణములు ప్రయోగించి క్రిందుమీఁదు చేయుంగలవాఁడు యుద్ధమునఁ బ్రాణములు పోవునని భయపడఁడు ఏరాజ్యమునను ద్రోణునిసాటి యుద్ధవీరులం గానము

క॥ అతిరథుఁడు బాహ్లికుఁడు విను, మతులితబలుఁ డితనియట్ల ♦ యాత్మజుఁడును వి
శ్రుతశక్తి సోమదత్తుం, డితనికి నీతనికి సమర ♦ మెన పెండిలికిన్

టీ॥ అతిరథుఁడు బాహ్లికుఁడు వినుము అతులితబలుఁడు = మితిలేని బలముగలవాఁడు. అతనియాత్మజుఁడు = వానికొడుకు. అతనియట్ల = వానివలెనె. సోమదత్తుండు. విశ్రుతబలుఁడు

= ప్రఖ్యాతమైన బలముగలవాఁడు ఆతనికిన్ సమరంబు = యుద్ధము వెండ్లికిన్ ఎన ఘన వచ్చున్ = సాటియని చెప్పవచ్చును

తా॥ సాటిలేని బలముం గలవాఁడగు బాహ్లీకుం డితని బంధు వాఁ డితనె వానికొడుకు సోమదత్తుండు ప్రఖ్యాతమైన కీర్తిగలవాఁడు యుద్ధమునం దితనితో పెండ్లితో సమానము

క॥ అసురవరుఁ డీహాలాయుద్ధుఁ, డసమానబలుండు సమరధౌరేయుండు వినుపాం
డుసుతులయెడ రోషము గలఁ డసంఖ్య మాయాబలమున నరులఁ గలంచున్

టీ॥ అసురవరుఁడు = రాక్షసోత్తముఁడగు హాలాయుధుఁడు అసమానబలుండు = సాటిలేని బలముగలవాఁడు సమరధౌరేయుఁడు = సమరమునందు నుత్తముఁడు విను పాండుసుతుల యెడన్ రోషముగలఁడు అసంఖ్య = లెక్కలేని మాయాబలమునన్ అరులన్ = శత్రులను కలంచున్ = చిక్కునఁ బెట్టును

తా॥ రాక్షసోత్తముఁడగు హాలాయుధుఁడు సాటిలేని బలముంగలవాఁడు సమరమునందు వారిలో నధికుండు పాండవులయెడ ద్వేషముం గలవాఁడు పెక్కుమాయలు కల్పించి శత్రువులం జిక్కులు పెట్టం జాలినవాఁడు

తే॥ వినుము ప్రాగ్జ్యోతిషాధీశుఁ ♦ డనుపమాన
శక్తియగు భగదత్తుండు ♦ సమరదుండు
గజము నెక్కి తా నేనుఁగ ♦ కయ్యమైన
నేర్చు నైరావణము మీఁది ♦ యింద్రుఁ బోలి

టీ॥ వినుము ప్రాగ్జ్యోతిషాధీశుఁడు అనుపమానశక్తి = సాటిలేనియట్టి బలముగలవాఁడు ఈ భగదత్తుండు సమరదుండు గజము నెక్కి ఐరావణము మీఁది యింద్రుఁబోలి = ఐరావణముపై నెక్కియుండు నింద్రునివలె ఏనుఁగ కయ్యమునకున్ = ఏనుగమీఁది యుద్ధమునకు నేర్చున్

తా॥ ప్రాగ్జ్యోతిషాధిపతియగు భగదత్తుండు సమరమునందు సాటిలేనిబలముం గలవాఁడు ఏనుఁగునెక్కి యైరావణముమీఁదఁ గూర్చున్న దేవేంద్రునివలె నేనుంగుయుద్ధము లెస్సగఁ జేయుంగలవాఁడు

వ॥ గాంధారరాజులగు బుత్తుండును నచలుండును సమరథులు మానిసితనంబు
గలవారు వీరిసమరోపాయం బజేయంబై యుండు

టీ॥ గాంధారరాజులగు బుత్తుండును అచలుఁడును సమరథులు మానిసితనంబు = పౌరుషము కలవారు వీరిసమరోపాయంబు = యుద్ధము, అజేయంబై జయింపరానిదై యుండున్

తా॥ గాంధారరాజులగు బుత్తుండును నచలుండును ననువారు పౌరుషముగలవారు వారలు చేయు యుద్ధమున నెవరు లతని గెలువుగలుగుట కష్టము.

—♦ భీష్ముఁడు కర్ణుని నర్ధరథుం డని చెప్పుట ♦—

సీ॥ నీకుఁ బ్రెగ్గడయును ♦ నెయ్యంపుఁ జెలికాఁడు నై కయ్యంబునకు నెప్పుఁ ♦ గాలు ద్రవ్వుఁ
బాండుపుత్రులతోడి ♦ పగకు నిన్నెసకొల్పుఁ గొలువున రజ్జులు ♦ వలుకు నట్టి

రాధాసుతుం డర్థరథుఁడు కుండలములుఁ గవచంబుఁ బోవుటఁ గారణముగ
బీఱువోయినవాఁడు వీఱిఁడి కృప యేది పరశురాముండు శాపమున వీని
తే. యస్త్రవీర్యంబుఁ జెఱిచె నట్లగుట వీఁడు
పార్థు మార్కొని మానంబుఁ బ్రాణములును
దనకు సొమ్ముగఁ దక్కించుకొనఁగ లేమి
యెల్లవారికి నెంతయుఁ దెల్ల మధిప

టీ. అధిప=రాజా! నీకున్ ప్రెగ్గడయున్ = మంత్రియును నెయ్యంపుచెలియున్ = స్నేహితుండును అయి కయ్యంబునకున్ ఎపుడు కాలుద్రవ్వు = త్వరపెట్టినట్టియు పాండుపుత్రులతోడి పగకున్ = విరోధమునకు నిన్నున్ ఎసకొల్పు వానినిఁ గొలువునన్ రజ్జులు = వట్టిపుమాటలు పలుకునట్టి రాధాసుతుండు = కర్ణుఁడు అర్థరథుండు కుండలంబులు కవచంబు పోవుటకారణముగన్ బీఱువోయినవాఁడు = వ్యర్థుఁడైనవాఁడును వీఱిఁడి = వెఱ్ఱివాఁడు కృప యేది = దయలేక పరశురాముండు శాపమునన్ వీని యస్త్రవీర్యంబున్ = బాణములశక్తిని చెఱిచెన్ అట్లగుటన్ = కావున వీఁడు పార్థున్ = అర్జునుని మార్కొని ఎదిరించి మానంబున్ = గౌరవమును ప్రాణములును తనకు సొమ్ముగన్ = తనవిగా దక్కించుకొనలేమి = నిలుపుకొనలేఁడనుట ఎల్లవారికిన్ = లోకమునకెల్ల తెల్లంబు = స్పష్టము

తా. రాజా! నిను మంత్రియు మిత్రుండునునై పాండవులతోడి ద్వేషమునకు నిన్నెప్పుడు నెగఁద్రోయుచున్నట్టియు ఊరక వ్యర్థపుమాటలాడుచు యుద్ధము నకు త్వరపెట్టుచున్న యీకర్ణుండు పుట్టుకతోడనే వచ్చిన కవచమును చెవుల కుండలములను బోఁగొట్టుకొన్నందున శక్తిచే వ్యర్థుఁడైనవాఁడు వెఱ్ఱివాఁడు వీఁడు దనతో నబద్ధమాడెనని తెలిసికొని నిర్దయుఁడై పరశురాముఁడు శపించి వీని బాణముల శక్తినాశముచేసెను అర్జునునితోడ వీఁడు యుద్ధమున కెదుర్కొనినయెడల వీని గౌరవము ప్రాణములు వీనివిగా నిలుపుకొనలేఁడనుట లోకమునకందఱకుం దెలిసిన విషయము

క. అనవుడు గురుఁడిట్లనుఁ, గర్ణునిచందము మున్నుగడఁగు ♦ రోయఁడు పోరన్
విను మేమిటి యుండుం గా, వున దీతం డర్థరథుఁ డవుం దలపోయన్

టీ. అనవుడున్ = అనిభీష్ముడు పలుకగా గురుఁడు = ద్రోణాచార్యుఁడు. ఇట్లనున్ = ఇట్లుచెప్పును కర్ణునిచందము మున్నుగడఁగున్ = ముందుగా నారంభించును పోరన్ = యుద్ధమున రోయఁడు = విసుగుచెందఁడు వినుము ఎదిరిన్ = శత్రువులశక్తిని ఎఱుంగఁడు కావునన్ తలపోయన్ = యోచింపఁగా అర్థరథుఁడవున్

తా. అని భీష్ముఁడు చెప్పినపై ద్రోణాచార్యుం డిట్లు చెప్పెను మున్ను త్వరపడి దుముకును యుద్ధమున విసుకఁడు శత్రువులశక్తిని దెలిసికొనంజాలఁడు కావున నిట్టివాఁడగు కర్ణుండు యోచింపఁగా నర్థరథుండనియే చెప్పవలయును.

వ. అనిన విని రాధేయుండు క్రోధతామ్రాక్షుం డగుచు గాంగేయున కిట్లనియె

తా అని ద్రోణాచార్యుండును చెప్పఁగాఁ గర్ణుండు కోపముచే నెఱ్ఱనైన కన్నులు గలవాఁడై భీష్మునితో నిట్లనియెను

క ఒంటమిని లేనియొంటర, మింటరములు పలుకు టుచిత • మే యర్ధరథుం
డంటి నను నేమితక్కువ, గంటి చెపుమ దీన నీవు • గన్నది గలదే

టీ ఒంటమిన్ = స్వామ్యముచే లేనివి = లేనిపుట్టివి ఒంటర మింటరములు=భేదముగలిగించుమాటలు పలుకుట ఉచితమె = తగునా నను. అర్ధరథుండంటివి ఏమితక్కువన్ కంటివి నీవుగన్నది కలదె = ఉన్నదా ?

తా —పై స్వామ్యముచేత నిట్లు భేదముపుట్టించుమాటలు చెప్పుటతగునా? నన్ను నర్ధరథుండని చెప్పితివి నాయం దేమితక్కువను గంటివయ్యా ?

తే నొవ్వఁ బలుకుదు సభలోనఁ • జివ్వకొల్ల
కేను గురుపతిఁ జూచి స•హించి పోదు
సురనదీపుత్ర విను నాకుఁ • జూడ నర్ధ
రథుఁడ వగుదివు లావు బి • రంబు నరయ

టీ సభలోనన్ = పదుగురున్నచోట నొవ్వఁబలుకుదు=దూషింతువు ఏను. చివ్వకున్= = కలహమునకు. ఒల్లక = ఇష్టపడక కురుపతిన్ = దుర్యోధనుని చూచి సహించిపోదున్ = ఓర్చుకొని పోవుదును సురనదీపుత్ర = గంగాపుత్రుఁడ ! లావు = బలమును బీరమున్ = శూరత్వమును అరయన్ = విచారింపఁగా నాకున్ చూడన్ నీవు అర్ధరథుఁడవు

తా పదుగురున్నచోట నన్ను దూషించుచుందువు కలహింపనొల్లక రాజునఁజూచి నిత్యమును సైరించుకొని పోవుచుందును గంగాపుత్రుఁడ ! బలమును శూరత్వమును విచారింపఁగా నాదృష్టిని నీవే యర్ధరథుండవుగఁ దోఁచుచున్నావు

వ అని పలికిఁ గొలువుఁ గలయం గనుంగొని

చ హితుఁ డని నమ్మఁగాఁ దగునె • యీతనిఁ గార్యపుమాట లిట్టివే
పతి దెసకూర్మి వాపుటకుఁ • బట్టుగ నెక్కువ తక్కు వంచు ను
న్నతు లగు మేదినీశులకు • నానఁగ బల్కుట గాక యిట్టివా
రి తపులు దండ్రికిన్ సుతుల • కేమన నేర్తుము పెద్దరాజులన్

టీ హితుఁడని=మేలుకోరువాఁడని. నమ్మఁగాఁదగునె=నమ్మవచ్చునా ఈతని కార్యపుమాటలు = పనింగూర్చిన యీయనమాటలు ఇట్టివె = ఇట్టులుండవచ్చునా ? పతిదెసన్ = రాజునెడ కూర్మిన్ = ప్రేమను పాపుటకుఁ బట్టుగన్ = తొలఁగించుటకుఁగాను. ఎక్కువ తక్కువంచున్ ఉన్నతులగు మేదినీశులకున్ = గొప్పవారగు రాజులకు. తండ్రికిన్ సుతులకున్ ఇట్టివారి తపులు = సంబంధము ఆనఁగఁ బల్కుటగాక = మనస్సునకెక్కునట్లు చెప్పుటయేకాదా పెద్దరాజులన్ = వయస్సైనవారిని ఏమన నేర్తుము = ఏమిచెప్పఁగలము

తా భీష్ముఁడు మేలుకోరువాఁడని తలంపఁగూడునా ? కార్యాలోచనమాట లిట్లు చెప్పవచ్చునా ? రాజునకుంగల ప్రేమను దొలఁగించుటకుఁగాఁ బెద్దలగు రాజులయెదుట

పితరులు శక్తిహీనులయినట్టి వారని నమ్మునట్లు చెప్పుటకేకదా యిట్టివారు తండ్రిని గొడుకు నాశ్ర
యించి యిక్కడనుండుట ఇంత వయస్సయినవారి నేమని దూషింపఁ గలము

వ అని దుర్యోధనుం జూచి యిట్లనియె

ఉ కర్జము దప్ప నియెదురఁ ♦ గష్టపుమాటల కేల యోర్తు రీ
దుర్జనుఁ డైనశాంతనవు ♦ దోర్బలమేటికి నాతఁ డొక్కఁడుర్
వర్జితుఁ డైన నేమి నృప ♦ వర్గము గుందుట యొంటఁ బాయునే
యర్జునపక్షపాతి యితఁ ♦ డాలము మేకొని చేయఁడుం జుమీ

టీ కర్జముతప్పఁ = పనిచెడునట్లు నీయెదురక = కష్టపుమాటలకున్ = వినఁగూడని మాటలకును. ఏలయోర్తుర = ఎందుకు సహింతురు దుర్జనుఁడైన = అయోగ్యుఁడైన శాంతనవు = భీష్ముని దోర్బలము = భుజముల బలము ఏటికిక్ = ఈతఁడొక్కఁడుకు వర్జితుఁడైనక్ = విడువంబడిన ఏమి = ఏమినష్టము నృపవర్గముగుందుట = రాజులు బాధపడుట ఒంటక్ = ఈ యొక్కని కృషిచే పాయునె = పోవునా ఇతఁడు అర్జునపక్షపాతి = అర్జునునితట్టె పలుకువాఁడు. మేకొని = శ్రద్ధతో ఆలముక్ = యుద్ధముగూడ చేయఁడుం జుమీ = చేయఁబోడు రాజా!

తా కార్యము చెడునట్లు నీయెదుట నిట్టి తప్పుమాటలాడుచుండఁగా విని యోర్వవచ్చునా! దుర్జనుండైన యీ భీష్ముని భుజబలము మనకెందుకు ఇని నొక్కని విడిచినట్లయిన మనకు నష్ట మా రాజులు గష్టపడుట యీభీష్మునియొక్కని సహాయముచేఁ దప్పునా శత్రుఁడగు నర్జునుని పక్షమున నీతండు పెంగ్గియుండును ఇక్కఱతో యుద్ధము గూడఁ జేయఁడు సుమా!

తే చాలఁ గాలంబు వోవని ♦ చతురులైన
వృద్ధజనములబుద్ధులు ♦ విందురు గాక
ముదిసి మతిఁ దప్పి నోంక ♦ నొడవినట్లు
పలుకు వెడఁగులమాటలు ♦ పాటియగునె

టీ చాలకాలంబుపోవని = మిక్కిలి కాలము పోని చతురులైనన్ = నేర్పుగలవారైన యొడల వృద్ధజనములబుద్ధులు = అట్టివృద్ధుల యోచనలు విందురు గాక = విందురుగాని ముదిసి = మిక్కిలి ముదురై మతిఁదప్పి = బుద్ధిచెడి నోరికినొడివినట్లు = నోటికివచ్చినవిధమున పలుకు = చెప్పెడు వెడఁగులమాటలు = వెఱ్ఱివారిమాటలు పాటియగునె = న్యాయమగునా

తా. విశేషము వయస్సుచెల్లక నేర్పుగలిగి మాటలాడు పెద్దవారిమాటలు విందురు గాని కేవలము వృద్ధులై బుద్ధిచెడి నోటికివచ్చినట్లు మాటలాడువారిమాటలు వినవచ్చునా? న్యాయముగానుండునా

క సేనముఖ మీతఁ డైనం, బూని మహీనాథు లాజిఁ ♦ బోడిచెద రేదు
ర్మాని యని కాదె యీతని, తోనడచుట కొల్ల నైతి ♦ దురమున కధిపా

టీ అధిపా = రాజా! సేనముఖము = సేనకు ముందువాఁడు ఈతఁడైనక్ మహీనాథులు = రాజులు. పూని = శ్రద్ధతో ఆజిక్ = యుద్ధమున పొడిచెదరె = పోరుదురా దుర్మానియని

కాదె = అహంకారియని కాదా! దరమునన్ = యుద్ధమున ఈతనితో నడచుటకున్ = వెంబడిపోవుటకు ఒల్లనైతిన్ = ఇష్టపడకపోతిని

తా భీష్ముఁడు సేనకుముందు నడచువాఁడైనచో రాజులు శ్రద్ధతో యుద్ధముచేయుదురా ఈతఁడు వ్యర్థమగు నహంకారము గలవాఁడనియే యీతనితోడ యుద్ధమున నడచుటకు సమ్మతింపక చాలించుకొంటిని రాజా!

వ అనిన భీష్ముండు సూతసూనున కిట్లనియె

చ ముదుకఁడ నైననాదుబ ♦ ముం జలమున్ వివిధాస్త్ర శస్త్రసం
పదయును బోయి నీగురుఁడు ♦ భార్గవుచే విను మాజిభూమి నా
కెదరినవారు పెక్కెడల ♦ నేమయిరో యెఱుఁగున్ జగంబు నా
ముదిమియు నీకుమారతయు ♦ ము వ్వురసన్ విజయుం డెఱింగెడున్

టీ ముదుకఁడను = ముసలివాఁడను అయిన నాయొక్క బలమున్ చలమున్ = మత్సరమును వివిధ = నానావిధములగు అస్త్రశస్త్రసంపదయున్ = బాణముల ఖడ్గముల బలమును పోయి నీగురుఁడు భార్గవుచేన్ = పరశురామునిచేత వినుము ఆజిన్ = యుద్ధమున నాకెదిరినవారు పెక్కెడలన్ = అనేక స్థలములందు ఏమయిరో జగంబు = లోకము ఎఱుఁగున్ నాముదిమియున్ నీకుమారతయున్ = నీపడుచుతనమును మువ్వురసన్ = మూఁడుమాఱులు విజయుండు = అర్జునుఁడు ఎఱింగెడున్

తా ముసలివాఁడనయిన నాబలమును మత్సరమును నానవిధములగు బాణముల ఖడ్గముల శక్తియును నీకు గురువుగానుండిన పరశురాములవారి నడిగి తెలిసికొనుము యుద్ధభూమియందు నన్నెదుర్చుటెవ్వరెవ్వ రెదిరించి యేమైపోయిరో లోకమునకుం దెలియును నాముసలితనమును నీ పడుచుతనమును మువ్వూర్ అర్జునుం డెఱింగియున్నాఁడు

క అను మానింపక సభలో, నను నేఁ జెప్పికొన వలసెనా కిమ్మెయి దు
ర్జనితుఁడ వగు నయెడ నీ, సున నా కిటు పలుక వలసె ♦ సూతతనూజా

టీ అనమానింపక సభలోన్ ననన్ నేన్ చెప్పికొనవలసెన్ = పొగడుకొనవలసి వచ్చినది దుర్జనితుఁడవగు = చెడ్డపుట్టుక గలవాఁడవగు నియెడనీసునన్ = నీపైనెర్ష్యచే ఇమ్మెయిన్ = ఇట్లు కీడువలుకవలసెన్ = తగనిమాటలు చెప్పవలసివచ్చెను సూతతనూజా!

తా ఓరిసూతపుత్త్రుఁడా! సభలో నన్ను నేను పొగడుకొనవలసివచ్చినది దుర్జనుండవగు నీమీఁది యీర్ష్యచేత నిట్లు ధర్మవిరోధమగు నాత్మస్తుతి చేసికొన వలసివచ్చెను

తే కార్యమునకును మఱియు ఖడ్గమున కీవు
గలుగఁ జేటు వాటిల్లె ని ♦ క్కౌరవులకు
దీని మముఁబోటు లెల్లను ♦ దీర్ప నెట్లు
పోలెదము మంచిబంటవు ♦ సక్కనగుము

టీ కార్యమునకున్ = పనులుయోచించుటకు మఱియున్ ఖడ్గమునకున్ = యుద్ధమునకున్. ఈవుగలుగన్ = నీవేమంత్రివగుటచే ఈకౌరవులకున్ చేటువాటిల్లెన్ = చెడుకాలమువచ్చెను. దీనిన్ = ఇట్టియాపదను తీర్పన్ = బాగుసేయ మముఁబోటులెల్లన్ = మాబోటి

ప్రారం. ఎట్లుచ్చాలెదము = చాలముసుమా! మంచిబంటవు = బలశూరుఁడవు చక్కనగుము = సవరించికొనుము

తా కార్యాలోచనకును యుద్ధముచేయించుటకును నీవేమంత్రివైనందునం గౌరవులకుం జెడుకాలముకచ్చెను ఇంతటికిం దెచ్చిపిమ్మట బాగుసేయుటకు మావల్లనగునా మంచిశూరుఁడవు గావున నీవే చక్కపెట్టుకొనుము

చ నెపమిడి యోహటించి యిటు • నీవు దొలంగినఁ బోవ వచ్చునే
కుపితమనస్కుఁడై నరుఁడు • గూల్పఁ గ్రమంబున దొడ్డ లెల్లఁ జ
న్నపిదప నెట్లుఁ జచ్చెదు రణంబున నప్పుడు చావకున్న సై
న్యపుఁబరివారముం బతియు • నైన నెఱింగెద రెల్లచందముల్

టీ నెపమిడి = నాపైనిందపెట్టి ఓహటించి = వెనుకకుంజని ఇట్లు. నివు తొలంగినన్ = తప్పించుకొనినచో పోవవచ్చునె = సిన్న బోనిస్తురా కుపిత = కోపించిన మనస్కుఁడై = మనస్సుగలవాఁడై నరుఁడు = అరునుఁడు కూల్పఁగన్ = చంపఁగా దొడ్డవాల్లన్ = పెద్దవారందఱునుం చన్నపిదపన్ = చచ్చినపైని రణంబునన్ = యుద్ధమున ఎట్లు చచ్చెదు = ఎట్లునుజావఁగలవు అప్పుడు చావకున్న = చావకమిగిలిన సైన్యపు పరివారమున్ = సేదవద్ద సేనయు పతియున్ = రాజును అయిన్ ఎల్లచందమున్ = నీవిధమంతయు ఎఱింగెదరు - తెలిసకొందురు

తా నాపై నెపముపెట్టి నివు వెనుకకుంబోవఁ దలంచుచున్నావు నీకిదితగునా! క్రోధము పెరిగి యర్జునుండు సంపుచుంబోఁగా వరుసన పెద్దవారెల్లంగూలినపై యుద్ధమున నెట్లునుజావగలవు ఆసమయమునకుం జావకమిగిలిన సేనయును మనరాజును నీపాండిత్యమును జూతురులెమ్ము

వ అని పలికి దుర్యోధనునుపేక్షించి కర్ణునితో వెండియు

తా అనిచెప్పి భీష్ముండు దుర్యోధనుంజూచి కర్ణునితో నిట్లనియెను

ఆ సూతపుత్ర యితఁడు • నాతలఁ బెద్దమోపెత్తి నమ్మియున్న • యట్టిచోటఁ
గ్రందు సేయ నాకుఁ • గాదని సైరించి, యున్న బ్రదికి తింక • నూరకుండు

టీ సూతపుత్ర! ఇతఁడు నాతలన్ పెద్ద మోపు=బరువు ఎత్తియున్నయట్టిచోటన్ = మోపియుండఁగా. క్రందుసేయన్ = సందడిసేయుట నాకున్ కాదు = తగదు అని సైరించియున్నన్ = ఓర్చియున్నందున బ్రతికితి = ప్రాణముతో నిలిచితివి. ఇంకన్ = ఊరకుండు = పలుకవలదు

తా ఓరిసూతపుత్ర! ఈరాజు నాతలపైఁ బెద్దబరువుపెట్టి యున్నందున సందడిసేయరాదని నేనోర్చుకొనినందున నీవు ప్రాణములతో నిలచితివి ఇఁకను మాటలాడకుము

వ అని యాడి మొగంబు గంటు పెట్టికొనియున్న సురనదీనందనుదిక్కు మొగం
బై సుయోధనుండు నీకుం గోపింప నగునె నన్నును గార్యభారంబుచుంజూచి
నాబ్రదుకునకై సర్వంబును సహింపవలయు నని తేర్చి యంగరాజుం గనుం

గాని మీ రిద్దఱు నొక్కటియై భరంపడి యిప్పని సక్కంజేసికొనక మీలో
న నిట్టి యొరవుమాట లేల యని పొదివి పలికి తదనంతరంబ పాండవ పక్షం
బువారల తారతమ్యంబులు వినువాఁడై యమ్మాట పుట్టించిన నతనికి భీష్ముం
డిట్లనియె,

టీ. అంయాడి = అనిపలికి మొగంబు కంటువెట్టుకొని = చిన్నపుచ్చుకొని ఉన్న సురనదీనందను = భీష్ముని దిక్కుమొగంబై = ఆతట్టుతిరిగి సుయోధనుండు 'కర్ణ కోపింప నగునె = కోపింపవచ్చునా నన్నున కార్యభారంబును చూచి ప్రియుడనకై = నాజీవనమునకు సర్వంబును సహింపవలయుఁ = ఓర్చుకొనవలయును అని తేర్చి = శాంతపఱచి అంగరాజుఁ = కర్ణుని కనుంగొ మీరిద్దఱుఁ ఒక్కటియై = కలిసి భరంపడి = పూనికొని ఇప్పనిఁ చక్కచేసికొనక మీలోనఁ ఇట్టి యొరవుమాటలు = ఇట్టిభేదపుమాటలు ఏలయని పొదివిపలికి = చేర్చినట్లు మాటలాడి తదనంతరంబ = అటుపిమ్మట పాండవపక్షంబువారల తారతమ్యము = భేదములు వినువాఁడై అమ్మాట పుట్టించినఁ = ఆమాటచెప్పఁగా అతనికిఁ భీష్ముండు ఇట్లనియెఁ

తా. అనిపలికి మొగంబు ముడుచుకొనియున్న భీష్ముంగని దుర్యోధనుండు తాతా! నీవు కోపింపవచ్చునా నన్నన నాకుంగల కార్యముఁగని నన్ను బ్రతికించుటకై లోపములన్నియు నోర్చుకొనవలయును అని కర్ణుఁజూచి మీరిద్దఱుంగలిసి శ్రమపడి యీపని బాగుపఱచికొనవలయును మీలోన నిట్టిభేదపుమాట లుండరాదని కలిపినట్లు మాటలాడి పిమ్మటఁ బాండవపక్షము నంగల శూరులబలాబలముల నెఱుంగఁగోరి యడుగఁగా భీష్ముం డిట్లనియెను

తే. పాండుపుత్త్రుల యద్దెస ♦ దండిమగల
కలనిజం బేను జెప్పినఁ ♦ గర్ణుఁ డనను
నొచ్చు నీచిత్త మెట్లగు ♦ నో యెఱుంగ
నాకు నిది యేమిపని రిత్త ♦ నడుమ నుండి

టీ. పాండుపుత్త్రుల అద్దెసఁ దండిమగల = ఆతట్టుగల పెద్దశూరుల కలనిజంబు = ఉన్నరీతి ఏను చెప్పినఁ గర్ణుఁడనను నొచ్చుఁ నీచిత్తము ఎట్లగునో ఎఱుంగఁ రిత్త = వ్యర్థముగ నడుమనుండి = మధ్యస్థుఁడనైయుండి నాకుఁ ఇది ఏమిపని = ఎందుకు

తా. పాండవులయొక్కయు వారిపక్షమువారియొక్కయు బలములఁగూర్చి యున్నది యున్నట్లు మఱుఁగులేక నేనుజెప్పినచోఁ గర్ణునకుం గోపమువచ్చును నీమనస్సుగూడ నెట్లుండునో చెప్పఁజాలను కాఁబట్టి మధ్యస్థుఁడనగు నాకీయుత్తమాట లెందుకుఁ జెప్పుము

వ. అనిన మఱియు దుర్యోధనుండు దతిమి యడుగుటయు నిట్లనియె

భీష్ముఁడు పాండవవీరులం దతిరథమహారథాదుల నిరూపించి చెప్పుట

తే. అతిరథుండు యుధిష్ఠిరుం ♦ డగ్నికల్పుఁ
డాహవంబున నప్రతి ♦ హతుఁడు భీముఁ

డతిరథ శ్రేష్ఠుఁ డతని మ♦హాబలం బ
మానుషము విక్రమం బస♦మాన మధిప

టీ అధిప = రాజా! యుధిష్ఠిరుఁడు = ధర్మరాజు అతిరథుఁడు అగ్నికల్పుఁడు=నిప్పు వంటి వాఁడు ఆహవంబునన్ = యుద్ధమున అప్రతిహతుఁడు = ఎదురులేనివాఁడు భీముఁడు అతిరథశ్రేష్ఠుఁడు = అతిరథులలోనధికుఁడు అతనిమహాబలంబు అమానుషము = మనుష్యుల కంటెనధికమగు విక్రమంబు = విశేషశక్తి అసమానము = దీటులేనిది

తా రాజా! ధర్మజుం డతిరథులలోఁ జేరినవాఁడు నిప్పువలెం దీక్ష్ణమైనవాఁడు యుద్ధమున నెదురు లేనివాఁడు భీమసేనుఁ డతిరథులలో నుత్తముండు వానివిశేషబలము మనుష్యులలో నెవ్వరికిని లేనిది అతని విశేష పరాక్రమము లోకమున సాటిలేనిదగు

క సమరథులు కవలు భుజగ, ర్వము పటువిక్రమము దుర్ని♦వార్యంబులు వా
రిమనంబులు నిర్భయము ల, దమమొనలకు మించి బెట్టు♦ దాఁకుదు రధిపా

టీ అధిపా = రాజా! కవలు = నకులసహదేవులు సమరథులు భుజగర్వము = భుజముల బలమున పటువిక్రమము = దృఢమగుపరాక్రమమును దుర్నివార్యములు = అడ్డగింప రానివి వారి మనంబులు = మనస్సులు నిర్భయములు = భయము నెఱుంగనివి తమ మొనలకు మించి = తమతమ సేనలనుండి మిగిలివచ్చి బెట్టుదాఁకుదురు = మిక్కిలి బిరుసుగా శత్రువుపై దుముకుదురు

తా నకులసహదేవులు సమరథులు వీరిభుజబలమెక్కుడు పరాక్రమ మడ్డగింపరానిది వారిమనస్సులు భయము నెఱుంగవు తమసేనకు ముందువచ్చి తీక్ష్ణముగాఁ బోరాడుదురు రాజా

సీ వారందఱును ధర్మ♦వైభవంబునఁ దప స్సంపద నెక్కుడు♦ జనుల కెల్ల
ధనువున నాలంబు♦లను బరిణతులు దాఁ కోర్తురు పగులకు♦ నోర్వరాని
కోల్తలఁ గలరు బెక్కులు పరాక్రమములు వేర్వేఱ చేసిన♦ వీరు లొక్క
మొగమయి తాఁకిన♦వెగ డంద కుండునే మనసేన మున్నవ♦మానపాటు

ఆ దుఃఖపాటు గలిగి♦ తొడగంగ వచ్చిన
వారు గాన నలుకఁ♦ బోరు పాఱి
మానసపడక యోపి♦ నంతయుఁ బెనఁగుదు
రది సహించి నిలుచు♦ వారెవరిది మనకు

టీ. వారందఱున్ ధర్మవైభవంబునన్ = పుణ్యావిశేషముచేతను తపస్సంపదన్ = విశేషతపస్సుచేతను జనులకెల్లన్ = అందఱికంటెను. ఎక్కుడు = అధికులు ధనువునన్ = విల్లువిద్యయందును ఆలంబులన్ = ఇతరయుద్ధములయందును పరిణతులు = అభ్యాసముగలవారు. తాఁకోర్తురు = శత్రువుల యుగ్రతను సహింపఁగలరు. పగులకున్ = శత్రువులకు ఓర్వరాని = సహింపరానియట్లు కోల్తలఁగలరు = సేనలనడిపింతురు పెక్కులు = అనేకములు. పరాక్రమములు = శక్తింజూపుపనులు వేర్వేఱన్ = ఒక్కరొక్కరే చేసినవీరులు ఒక్కమొగమయి = కలిసి. తాఁకినన్ =ఎదిరించినప్పుడు. మనసేన. వెగడందకుండునె = భయపడకుండునా. మున్ను=

పూర్వము. అవమానపాటు = అవమానపడియుండుట. దుఃఖపాటు = దుఃఖించియుండుట కలిగి తొడరంగన్ = ఎదిరించుటకు వచ్చినవారు కానన్ = కాబట్టి అలంతింబోరు = కొంచెమున విడువరు ప్రాణమానపడక = ప్రాణములమీద నాశయుంచక ఓపినంతయున్ = శక్తియుండు వఱకు పెనఁగుదురు, అది – వారియుద్రేకము సహించి నిలుచుట మనకున్ అరిది = అసాధ్యము

తా వారందఱును బుణ్యకర్మలచేతను దపస్సుయొక్క పెంపుచేతను లోకములోని యితరులకంటె నధికులు విలువిద్యయందును నానావిధ యుద్ధములు చేయుట యందును విశేషపరిచయముంగలవారు శత్రువులెంతవారైనను సహింపఁగలరు శత్రువులమీఁదికి సేనల నడపుటకు మిక్కిలి నేర్పరులు ఒక్కొక్కరే దిక్కుల రాజులం గెలిచి పేరుకొన్న పరాక్రమవంతులు అందఱుం గలిసి యొక్కసారి మనపయిం బడినచో మన సేన తాళంగలదా! అవమానపడి దుఃఖపడి యాగ్రహముతో నెదురింపవచ్చిరి కాఁబట్టి స్వల్పమున విడచిపోరు ప్రాణము మీఁద నాశవదలి శక్తియున్నంతవఱకుం బోరాడుదురు అంతటి యుగ్రతను సహింప మనకు సాధ్యము గాదు

మ నరుఁ డీమానమువాఁ డనంగ వశమే ♦ నా కంతవా రెందు నె
వ్వరు లే రింకనుబుట్ట రాతనికి దు ♦ ర్వారోద్యముం డైనయా
హరియుం దోడఁటె యేమి చెప్పుదు నతం ♦ డా సేనలం గాచు నొ
క్కరుఁడుం గీటడఁగించు నీబలములన్ ♦ గాండీవ దుర్దాంతుఁడై

టీ నరుఁడు = అర్జునుఁడు ఈమానము వాఁడనన్ = ఇంతటిశక్తి గలవాఁడనుటకు నాకున్ వశమె = సాధ్యమా అంతవారు ఎందున్ ఎవ్వరున్ లేరు ఇంకన్ = ఇటమీఁదను పుట్టరు అతనికిన్ = అట్టిశూరునకు దుర్వార = అడ్డగింపరాని ఉద్యముండు = పూనికగలవాఁడు ఆయిన ఆహరియున్ = కృష్ణుఁడును తోడఁటె = సహాయుఁడట ఏమిచెప్పగును అతండు = అర్జునుఁడు ఒక్కరుఁడున్ = ఒక్కండె గాండీవ = గాండీవముచేతఁగలిగి దుర్దాంతుఁడై = అడ్డగింపరానివాఁడై ఆ సేనలన్ = వారిసేనలను కాచున్ = రక్షించున నీబలములన్ కీటడగించున్ = నాశము సేయును

తా అర్జునుండు మీఁదఁజెప్పంబడిన నాల్గుతెగలలోఁ జేరినవాఁడనికాని మఱియింతమితి గలశూరుఁడని చెప్పుటకుంగాని నాకు సాధ్యముకాలేదు వానియంతటివా రెవ్వరును మఱి యెచ్చటను గలుగరు ఇఁకమీఁద భూమిపైఁ బుట్టుటయునుండదు మహాత్ముఁడగు నాశూరునకు నెందును నడ్డపాటెఱుంగని శ్రీకృష్ణుండు సహాయుఁడఁట నే నేమిచెప్పఁగలను గాండీవమనుమహాసాధనముం జేకొని యెదురులేనివాఁడై యర్జునుఁడొక్కఁడే తనసేనలంగాచికొని మన సేనల సంహరింపం గలవాఁడు

వ అనిన విని యక్కొలువున నున్నరాజులమనంబు లెల్లను జేవ సెడియె భీష్ముం
డు వెండియు ని ట్లనియె

తా. అని భీష్ముండు చెప్పఁగా నాసభయందున్న రాజుల మనస్సులన్నియు బెందువడియెను భీష్ముండు మఱియు నిట్లనియెను

సీ. ద్రౌపదేయులు మహా♦రథు లేవురును వారితరము యుత్తరుఁడును♦ధరణినాథ
యతిరథవర్యుఁ డ♦య్యభిమన్యుఁ డర్జున వాసుదేవుల కెన♦ వచ్చువాఁడు
లఘుచిత్రములు నేర్చు♦లావును దాల్మియుఁ గలఁడు తండ్రులపాటు♦దలఁచుచుండుఁ
గావున బెడిదంబు♦గాఁ బోరు సాత్యకి యతిరథోత్తముఁడు శౌ♦ర్యాన్వితుండు

తే. పాండవస్నేహ సక్తుఁడై ♦ యుండుఁ గాన
యలుక మనమీఁదఁ బెద్దయుఁ ♦ గలిగి పెనఁగు
వీర లింద ఱుఁ బరుసని♦వారు సమర
ధరణి నొప్పింతు రీయోధ ♦ వరుల నెల్ల

టీ. ద్రౌపదేయులు = ద్రౌపదిపుత్రులు. ఏవురును = అయిదుమందియు. మహారథులు ధరణినాథ = రాజా! ఉత్తరుఁడును వారితరము = అంతటివాఁడేను. అయ్యభిమన్యుఁడు అతిరథవర్యుఁడు = అతిరథులలో నధికుఁడు. అర్జునవాసుదేవులకున్ = కృష్ణునకు నర్జునునకు ఎన వచ్చువాఁడు = సాటియగువాఁడు. లఘుచిత్రములు = లాఘవముం గలిగి చిత్రగతుల యుద్ధము సేయుటలు నేర్చున్. లావును = బలమును. తాల్మియున్ = ఓర్పును. కలఁడు = కలవాఁడు. తండ్రుల పాటు = తండ్రులు పడిన కష్టములను తలఁచుచుండున్. కావునన్ బెడిదంబుగాన్ = కఠినముగా. పోరున్ = పోరాడును. సాత్యకి అతిరథోత్తముఁడు శౌర్యాన్వితుఁడు పాండవస్నేహాసక్తుఁడై = పాండవుల స్నేహముం గోరినవాఁడై యుండున్. కానన్ మనమీఁదన్ అలుక పెద్దయున్ = మిక్కిలి కలిగి పెనఁగున్. వీరలిందఱున్ పరుసనివారు = గడుసుమనుష్యులు. ఈయోధవరుల నెల్లన్ = మనలోని శూరుల నందఱిని. సమరధరణిన్ = యుద్ధభూమి యందు నొప్పింతురు.

తా. ద్రౌపదిపుత్రు లయిదుగురును మహారథులు విరాటపుత్రుఁడగు నుత్తరుఁడును నట్టివాఁడు. రాజా! అతిరథులలో నుత్తముఁడగు నభిమన్యుఁడు తన తండ్రియగు నర్జునునితోడను కృష్ణునితోడను సరివచ్చువాఁడు మిక్కిలి చులకనగాఁ జిత్రవిచిత్రములగు బాణములసేయ నెఱుంగును. బలమును నోర్పును గలవాఁడు తండ్రులు పడినకష్టములను దలంచుచుండును. గావున మిక్కిలి కఠినముగాఁ బోరాడును. సాత్యకి యతిరథులలో నధికుండు శౌర్యముం గలవాఁడు పాండవులయెడ స్నేహముగలవాఁడై యుండును. గావున మనపై మిక్కిలి యాగ్రహముం గలిగి పెనఁగును. చెప్పంబడిన వీరందఱును గడుసుదనముం గలవారు. గావున యుద్ధభూమియందు మనలోనిశూరుల నంగతిని మిక్కిలి నొప్పింపఁగలుగుదురు.

మ. అలఁతిం బోరు మహారథుల్ ద్రుపదమ♦త్స్యాధీశు లుద్యద్భుజా
బలశౌర్యాఢ్యులు పాండురాజసుత సం♦బంధ ప్రియ స్నేహితుల్
గలిమిం జేసి తదీయ దైన్యమునకుం ♦ గా నొచ్చియుం జచ్చియున్
గెలిపింపం దమకించి చొత్తు రని కే♦కీభూత చేతస్కులై

టీ. ద్రుపదమత్స్యాధీశులు = ద్రుపదమహారాజును విరాటుండును. ఉద్యత్ = పెంపొందుచున్న. భుజాబల = భుజములబలముతోను. శౌర్య = శూరత్వముతోను. ఆఢ్యులు = కూడినవారు. మహారథుల్ అలఁతిం బోరు = కొంచెమున విడువరు. పాండురాజసుత సంబంధప్రియ

స్నేహముల్ = పాండురాజపుత్రులతో సంబంధమును మిక్కిలి స్నేహములును కలిమింజేసి = కలుగుటచేత తదీయ = పాండవుల సైన్యములకుంగాఁ నొచ్చియుఁ వచ్చియుఁ ప్రభూత = కలిసినట్టి చేతస్కులై = మనస్సుగలవారై గెలిపింపఁ = జయింపఁజేయుటకు తమకించి = కోరి అనికిఁ = వత్తురు

తా॥ ద్రుపదుఁడును విరాటుండును జెంపొందు చున్న భుజముల బలముతోడను శౌర్యముతోడను గూడినట్టి మహారథులు యుద్ధమున వెనుకంజ వేయువారుగారు. పాండవులతో సంబంధములుచేసియు మైత్రింగలిగియు నున్నవారగుట (పాండవులకై నొచ్చియేని వచ్చియేని యిద్దరు నొకేతలంపు గలవారై వారిని గెలిపింపం దలంచి) యుద్ధము సేయుదురు

ఆ॥ వీరగుణము బలము ♦ వీఁకయుఁ గలఁడు సా, ధారుఁడు శిఖండి ♦ యతనితమ్ముఁ
 డతిరథుండు దర్ప ♦ యుతుఁడు ధృష్టద్యుమ్నుఁ, డుగ్రతేజుఁ డనికి ♦ నుగ్రునట్ల

టీ॥ మహారథుఁడు శిఖండి వీరగుణము బలము వీఁకయుఁ = పట్టుదలయును కలఁడు అతనితమ్ముఁడు = అతిరథుండు ధృష్టద్యుమ్నుఁడు దర్పయుతుఁడు = ప్రతాపముగలవాఁడు అనికిఁ = యుద్ధమునకు ఉగ్రునట్లు = శివునివలె ఉగ్రతేజుఁడు = తీక్ష్ణమగు దర్పముగలవాఁడు

తా॥ ద్రుపదపుత్రుండగు శిఖండి మహారథుండు వీరగుణము బలము పట్టుదలయుంగలవాఁడు వానితమ్ముండగు ధృష్టద్యుమ్నుఁ డతిరథుండు మిక్కిలి దర్పముంగలవాఁడు యుద్ధమున రుద్రునట్లు తీక్ష్ణమగుకాంతిని గలవాఁడు సుమా!

క॥ అతనిసుతుఁ డర్థరథుఁ డా, ధృతవర్ముఁడు పిన్ననాఁడు ♦ త్రిమ్మటకాఁడై
 మతిహీనత శస్త్రాస్త్ర, ప్రతతి పరిశ్రమము లేక ♦ పాలసుఁ డగుటన్

టీ॥ అతనిసుతుఁడు ధృతవర్ముఁడు పిన్ననాఁడు త్రిమ్మటకాఁడై = దేశముం దిరిగి మతిహీనతన్ = తెలివితక్కువచేత శస్త్రాస్త్రప్రతతి పరిశ్రమములేక = ఖడ్గములు బాణములు మొదలగువానియందు శ్రమపడనందున పాలసుఁడగుటన్ వ్యర్థుఁడగుటచేత అర్థరథుఁడు

తా॥ ఆధృష్టద్యుమ్నుని కొడుకగు ధృతవర్ముఁడు చిన్నతనమున దేశద్రిమ్మరియై బాణములయందేని ఖడ్గాది సాధనములయందేని యభ్యాసములేక వ్యర్థుడైనందున నర్ధరథుండయ్యెను

ఆ॥ చేదిభూవిభుండు ♦ శిశుపాలతనయుండు, ధృష్టకేతుఁ డధిక ♦ ధీరమతి మ
 హారథుండు భోజుఁ ♦ డనురాజు ననుజులు, నట్టివార తెంపు ♦ నలవుఁ గలరు

టీ॥ శిశుపాలతనయుండు = శిశుపాలుని కొడుకు చేదిభూవిభుండు = చేదిదేశపురాజు ధృష్టకేతుండు అధికధీరమతి = మిక్కిలి ధైర్యబుద్ధిగలవాఁడు మహారథుండు భోజుఁడను రాజు అనుజులు = తమ్ములు అట్టివార = అటువంటివారలు తెంపున్ = సాహసమును అలవు = ఉపాయమును కలరు = కలవారు

తా॥ శిశుపాలుని కొమరుఁడగు ధృష్టకేతుండు మహారథుండు చేదిదేశపురాజు మిక్కిలి ధైర్యముగలవాఁడు భోజుఁడనురాజును మహారథుండు వానితమ్ములు నట్టివారలె యగుదురు వీరు సాహసమును నేర్పును గలవారు

వ. ఉత్తమౌజుండును యుధామన్యుండును క్షత్రదేవుండును జయంతుండును న
మితౌజుండును విరాజుండును సత్యజిత్తుండును ననంబరగు పాంచాలకుల
ప్రదీపకులు మహారథులు మత్తమాతంగ బృందంబుచందంబునం బ్రతిబలంబు
పయిం గవిసి కోలాహల బహుళంబుగాఁ గలపంజాలుదురు కేకయపతు లే
వురు సహోదరులు మహారథులు కడిందిమగలు తెంపురథంబుల మొత్తంబు
లతోఁ గార్చిచ్చువగిదిం బొదువుదురు కాశీశుండు నీలుండు సూర్యదత్తుండు మ
దిరాస్యుండు శంఖుండు విరాటజ్ఞాతులు మహారథులు వివిధాయుధవిద్యావి
శారదులు వారిపోరు భరంబైయుండు.

టీ. ఉత్తమౌజుండును యుధామన్యుండును క్షత్రదేవుండును జయంతుండును అమి
తౌజుండును విరాజుండును సత్యజిత్తుండును అనంబరగు పాంచాలకుల ప్రదీపకులు = పాం
చాలకులమును ప్రకాశింపఁ జేయువారు మహారథులు మత్త = మదించిన మాతంగబృందంబు
చందంబునన్ = ఏనుఁగులగుంపువలె ప్రతిబలంబు పయిన్ = శత్రుసేనపై కవిసి = సమీపించి
కోలాహలంబుగాన్ = కలకలమను ధ్వనిపుట్టునట్లుగా కలంపంజాలుదురు = క్రిందుమీఁదుచే
యంగలవారు కేకయపతులు ఏవురు = అయిదుగురు సహోదరులు = అన్నదమ్ములు మహా
రథులు కడిందిమగలు = గడుసగుశూరులు తెంపుగలరు = సాహసముగలవారు రథంబుల
మొత్తంబులతోన్. కార్చిచ్చుపగిదిన్ = అడవినిప్పువలె పొదువుదురు = ముట్టుకొందురు
కాశీశుండు నీలుండు సూర్యదత్తుండు మదిరాస్యుండు శంఖుండు విరాటజ్ఞాతులు = విరా
టుని దాయాదులు మహారథులు వివిధ = నానావిధముల విద్యావిశారదులు = విద్యలందు
నేర్పుగలవారు వారిపోరు భరంబై = సహింపరానిదై ఉండున్.

తా. పాంచాల వంశమునం బుట్టిన యుత్తమౌజుండును యుధామన్యుండు క్షత్రదేవుండు
జయంతుండు నమితౌజుండు విరాజుండు సత్యజిత్తుండు నన నొప్పునేడ్వురును మహారథులు
వీరు మదించినయేనుంగులవలె శత్రుసేనలం జుట్టుకొని కలకలమనునట్లు చేయంగలరు కేక
యరాజులయిదుగు రన్నదమ్ములు మహారథులు గడుసగుశూరులు సాహసముంగలవారు శత్రుసే
నల నడవినిప్పువలె రథములతోడం జుట్టుకొని పోరుదురు కాశీశుండు నీలుండు సూర్యదత్తుండు
మదిరాస్యుండు శంఖుండు ననునైదుగురు మహారథులు విరాటునిదాయాదులు నానావిద్యల
నెఱింగినవారు వారితోఁ బోరాడుట కష్టతరము.

సీ. చిత్రాయుధుండును ♦ జేకితానుండు మహారథు లిద్దరు ♦ నర్జునునకుఁ
గూర్తురు కయ్యాన ♦ కోర్తురు నేర్తు గా యుధముల కెల్ల ♦ చతుర్యగ్రులవ్వి
ధమువార చంద్రద ♦ త్తవ్యాఘ్రదత్తులు వినుము సేనాబిందుఁ ♦ డనునృపాలుఁ
డతిరథోత్తముఁడు మా ♦ రుతపుత్రు నెన యితం డొక్కండు మనసేన ♦ చిక్కు

ఆ. పాండ్యుఁ డతిరథుండు ♦ బలగంబు గలవాఁడు [పఱచు
సమరథుండు గాశ్యుఁ ♦ డమితబలుఁడు
కుంతిభోజుఁ డాజి ♦ కోవిదుఁ డతిరథుం
డతనియొద్ది జోదు ♦ లధిక బలులు

టీ॥ చిత్రాయుధుండును చేకితానుండును మహారథులు ఇద్దఱుఁ అర్జునునకుఁ కూర్తురు = ప్రేమింతురు కయ్యానకుఁ = యుద్ధమునకు ఓర్తురు ఆయుధములకెల్లఁ నేర్తురు అత్యుగ్రులు = మిక్కిలితీక్ష్ణులైనవారు చంద్రదత్త వ్యాఘ్రదత్తులు అవ్విధమువార = అట్టివారలే వినుము సేనాబిందుఁడు అను నృపోత్తముఁడు = రాజశ్రేష్ఠుఁడు అతిరథోత్తముఁడు మారుతపుత్రుని = భీమునితో సాటివాఁడు అతండొక్కండు మనసేనఁ జిక్కుపఱుచుఁ = క్రిందుమీఁదుసేయును పాండ్యుఁడు అతిరథుండు బలగంబుగలవాఁడు = బంధువులను గలవాఁడు సమరథుండు కాశ్యుఁడు అమితబలుఁడు కుంతిభోజుఁడు ఆజిఁ = యుద్ధమున కోవిదుఁడు = సమర్థుఁడు అతిరథుండు అతనియొద్దిజోదులు అమితబలులు = మితిలేనిబలము గలవారు

తా॥ సమస్తాయుధములు నేర్చినవారును మిక్కిలి భయంకరులును నగు చిత్రాయుధచేకితాను లిద్దఱు మహారథులు యుద్ధమునం జంకరు పార్థునకు మిత్రులుగావున మిక్కిలి పోరుదురు మహారథులగు చంద్రదత్త వ్యాఘ్రదత్తులనువారును నట్టివారలే సేనాబిందుఁడను రాజోత్తముం డతిరథులలో నుత్తముండు భీమసేనునకు సాటివాఁడు గావున నాతండొక్కఁడె మన సేనలం జీకాకు సేయుం జాలును పాండ్యుం డతిరథుండు విశేషబంధువులం గలవాఁడు విశేషబలముం గలవాఁడగు కాశ్యుండు సమరథుండు కుంతిభోజుం డతిరథుండు యుద్ధమున సమర్థుఁడు వానియొద్ది సేనలును మిక్కిలి బలముగలవి

వ॥ రోచమానుండు మహారథుండు దేవసమానుండు

తే॥ అతిరథుల కెల్లఁ దల దండ్రి ♦ యట్టివాఁడు
యసురవిభుఁడు ఘటోత్కచుం ♦ డాహిడింబ
కొడుకు మాయాబలంబున ♦ నోడుచుఁ బగఱ
నతనికడ దానవానీక ♦ మగ్గలంబు

టీ॥ అతిరథులకెల్లఁ దల తండ్రి యట్టివాఁడు = భీమునివంటివాఁడు అసురవిభుఁడు = రాక్షసరాజు హిడింబకొడుకు ఘటోత్కచుండు = అనువాఁడు పగఱ = శత్రువులను మాయాబలంబునఁ ఒడుచుఁ = ఓడించును అతనికడఁ దానవానీకము = రాక్షససేన అగ్గలంబు = మెండు

తా॥ అతిరథుల కందఱకు మొదటివాఁడు దనతండ్రియగు భీమునిం బోలినవాఁడు హిడింబయను రాక్షసి కొమరుఁడు ఘటోత్కచుండు మాయనుగల్పించి యుద్ధముంజేయు సమర్థుండు వానియొద్ద రాక్షససేనలు మెండు

వ॥ తోఁచినవారిం బేరుకొంటి నింతియకాని రెండువీళ్లను మంచిమగలు పెక్కండ్రు గలరని చెప్పి గాంగేయుండు

తా॥ నామనస్సునకు వచ్చినవారినిమాత్రము చెప్పితిని రెండు సేనలయందును శూరులు పెక్కండ్రు గలరని చెప్పె భీష్ముండు.

క॥ పాండవులదిక్కువీరు ల, ఖండితబలులైన నామొ ♦ గంబునఁ బడి యు
ద్ధండత చూపఁగలేరు శి, ఖండిని నొక్కనిఁ జంపఁ ♦ గాని కుమారా

టీ పాండవులదిక్కువీరులు అఖండిత బలులు = తగ్గనిబలముంగలవారలు అయినన్ నాపైఁగంబనఁబడి = నాయెదుటంబడినప్పుడు ఉద్దండతన్ = శౌర్యభావమును చూపఁగ నేరు మహారా = చిన్నవాఁడా! శిఖండిన్ ఒక్కరునిన్ = ఒక్కనిమాత్రము చంపఁగాని = చంపను.

తా పాండవుల సేనయందలివీరులు బలమునందీసిపోవు వారు కారు అయినను నాయెదుటం బడినపుడు దర్పముం జూప నేరరు నాయనా! శిఖండినిమాత్రము నేను జంపనుగా!

క అనవుడు దుర్యోధనుఁ డా, తని మీరు వధింపమికిఁ గతం బేమి యొకో
వినఁ దగ నేనిం జెవుడా, యనుటయు ని ట్లనియె భీష్ముఁ డతనికి నెమ్మిన్

టీ అనవుడున్ = అనిచెప్పఁగా దుర్యోధనుడు ఆతనిన్ = శిఖండిని మీరు వధింపమికిన్ = చంపకపోవుటకు కతంబేమియొకో = కారణమేమో వినఁదగు నేనిన్ = నేను వినంగూడినచో చెప్పుఁడు అనుటయున్ అతనికిన్ భీష్ముఁడు నెమ్మిన్ = ప్రేమతో ఇట్లనియెన్

తా అని భీష్ముండు పలుక దుర్యోధనుండు మీరు శిఖండిని జంపక పోవుటకుం గారణము ను వినందగినదైనచో దయచేసి చెప్పుండన నాతనికిం బ్రేమతో భీష్ముం డిట్లనియెను

- భీష్ముఁడు దుర్యోధనున కంబోపాఖ్యానంబు సెప్పుట -

వ ఏ నాశిఖండిని జంపమికి మూలంబు నాలంగేదు తత్ప్రపంచంబంతయు
వివరించెద నాకర్ణింపుము

తా. నేను శిఖండిని జంపకుండుటకుఁ గారణము పెక్కులి గలదు దాని కెఱంగంత గాఁ జేటవడం జెప్పెద వినుము

సీ శంతను పిమ్మట ♦ సత్యవతి దేవి యనుమతిఁ జిత్రాంగదునకు
సామ్రాజ్యపట్టంబు ♦ సమ్మతిఁ గట్టితి నల్పకాలంబున ♦ నతఁడు దివికిఁ
దత్పరోక్షావస్థఁ ♦ దదనుసంభవుని విచిత్రవీర్యుని రాజుఁ ♦ జేసి పెండ్లి
సేయంగఁ దివిరి కా ♦ శీపతి కూఁతులు కన్యలు మువ్వురు ♦ గలుగుటయును

తే నాతఁ డర్థిఁ దదీయస్వ ♦ యంవరమున
కఖిల నృపతులఁ బిలుపించె ♦ ననియు నేఁగి
తల్లి కెఱిఁగించి యొంటిమైఁ ♦ దత్పురమున
కాయితంబయి పోయితి ♦ నరద మెక్కి

టీ శంతను పిమ్మటన్ సత్యవతిదేవి యనుమతితోన్ చిత్రాంగదునకున్ సామ్రాజ్య పట్టంబు = రాజ్యభారమును సమ్మతిన్ కట్టితిన్ అల్పకాలంబునన్ అతఁడు. దివికిన్ = నశించెను తత్పరోక్షావస్థన్ = వాఁడులేనందున తదనుసంభవున్ = వానితమ్ముని విచిత్రవీర్యున్ రాజు చేసి పెండ్లిసేయంగన్ తివిరి = కోరి. కాశీపతికూఁతుండ్రు = కాశీరాజుకూఁతుండ్రు కన్యలు. మువ్వురు = ముగ్గురు. కలుగుటయున్ = ఉండఁగా. అతఁడు అర్థిన్ = శ్రద్ధతో. తదీయస్వయంవరమునకున్ = ఆపడుచుల పెండ్లికి అఖిలనృపతులన్ = ఎల్ల రాజులను పిలుపించెను

[illegible]

(ఆహ్వా[illegible] కళానిధి సహితము)

ఎది ఎతిఁంగి తల్లికిఁ = సత్యవతికి ఎఱిఁగించి ఒంటిమైఁ = ఒక్కండనై తత్పురమునకుఁ అరదమెక్కి ఆయితంబుగఁ = యత్నముతో పోయితిఁ

తా మాతండ్రి శంతనుండు గతించినపై నా చవతితల్లి యగు సత్యవతి యనునతితో నామె పెద్దకొడుకగు చిత్రాంగదునకు రాజ్యముం గట్టితిని వాఁడు శీఘ్రకాలమునకె నశింపఁగా వానితమ్ముం డగువిచిత్రవీర్యుని రాజుంజేసి వానికిఁ బెండ్లిసేయం దలంచి కాశీరాజు కూతుండ్రు ముగ్గురుకన్యకలుండఁగా వారికి స్వయంవరమను పెండ్లి సేయందలంచి రాజులనెల్లఁ బిలువ నంపఁగ నా చవతితల్లికిం జెప్పి నేనొక్కండనే తగుయత్నముతో రథమెక్కి యాపట్టణమునకుం బోయితిని

వ ఇవ్విధంబునం జని యమ్మహోత్సవంబున నలంకృతలై యున్న యంబయు నంబికయు నంబాలికయు ననుముద్దియల మువ్వురంబట్టి రథంబునయిం బెట్టికొనిరా నచ్చట రాజు లెల్లరు జతురంగబలంబులతో వచ్చి నన్నుం బొదువినఁ బటువిశిఖానలశిఖా కలాపంబు వేఁడిమి సూపి వారి నిలువరించి యరుగుదెంచి సత్యవతికి నప్పొలంతుల నొప్పించిన నద్దేవి విచిత్రవీర్యునకు వారల వివాహంబుసేయ నుద్యోగించె నట్టియెడ నమ్మువ్వురయందుం బెద్దయదియైన యంబయనుకన్యక నాతో నిట్లనియె

టీ ఇవ్విధంబున జని అమ్మహోత్సవంబునఁ = ఆప్రయోజనమున అలంకృతలై = అలంకరింపబడి ఉన్న అంబయుఁ అంబికయుఁ అంబాలికయుఁ అనుమువ్వురు, ముద్దియలఁ = ముగ్గురుకన్యకలన పట్టి రథంబుపయిఁ పెట్టికొని రాఁ = రాఁగా అచ్చటి రాజులెల్లరు చతురంగబలంబులతోఁ = నాల్గువిధములు సేనలతో వచ్చి నన్నుఁ పొదివినఁ = చుట్టుకొనఁగా పటువిశిఖానలశిఖాకలాపలంబు వేఁడిమిఁ = బాణములందుఁ బుట్టిన నిప్పు జ్వాలలయొక్క వేఁడిమిని చూపి వారిఁ = ఆరాజులను నిలువరించి = నిలిపి అరుగుదెంచి సత్యవతికిఁ అప్పొలంతులఁ = ఆకన్యకలను ఒప్పించినఁ అద్దేవి = సత్యవతి విచిత్రవీర్యునకుఁ వారలఁ వివాహంబుసేయఁ ఉద్యోగించెఁ = యత్నముచేసెను అట్టియెడఁ అమ్మువ్వురయందుఁ పెద్దదియైన అంబయనుకన్యక నాతోఁ ఇట్లనియెఁ

తా అట్లు జని యాపెండ్లి ప్రయోజనమునకై యలంకరించి కూర్చుండఁ బెట్టియున్న యంబ, అంబిక, అంబాలిక అనుముగ్గురుకన్యలనెత్తి రథంబునం బెట్టుకొని నేను వచ్చుచుండఁగా నచటిరాజులెల్ల నాల్గువిధముల సేనలతోడవచ్చి నన్నుంజుట్టుకొని యుద్ధముసేయఁగా నా బాణములచే వారికిం జులుకుసూపి వారల నంతటనిలిపి నా స్త్రీపురికివచ్చి కన్యకల ముగ్గుర సత్యవతికి నొప్పించితిని. ఆసత్యవతి యాకన్నియలను విచిత్రవీర్యునకుఁ బెండ్లిసేయందలంచి యత్నముసేయఁగా వారిలోఁ బెద్దదియగునంబ నాతో నిట్లనియెను

తే సౌంభపుర వల్లభుం డైన ♦ సాళ్వుమీఁదఁ
దలఁపు గలదు నా కతఁడును ♦ దగులు గలిగి
యుండు నాదెస నీవు ధ ♦ ర్మేత్తరుండ
వతని పాలికిఁ దగ నన్ను ♦ ననుప వయ్య

Here [illegible]

టీ. సౌంభపురవల్లభుండైన సాళ్వునియందున్ నాకున్ తలఁపు కలదు అతఁడును నా దెసన్ తగులుగలిగియుండున్ = ఆసక్తుఁడైయుండును నీవు ధర్మేతరుడవు = న్యాయముగా వర్తించువాఁడవు అతనిపాలికిన్ నన్నున్ తగన్ అనుపవయ్య = పంపుము

తా. సౌంభపురపు రాజగు సాళ్వునిపై నాకిష్టముగలదు నాయెడ నారాజును స్నేహముగలిగియుండును నీవు ధర్మము నెఱింగినవాఁడవు కావున దయచేసి నన్ను సాళ్వునికడ కంపుము రాజా!

క. అన విని సత్యవతికిఁ జెప్పిన నాయమ పనుప నంబఁ • బెంపుగ వృద్ధాం
గనలం దోడుగ నప్పడ, పనిచి యనిచితని జనంబు • ప్రస్తుతి సేయన్

టీ. అనన్ విని సత్యవతికిన్ చెప్పినన్ ఆయమ పనుపన్ = పంపఁగా అంబన్ పెంపుగన్ = గౌరవముతో వృద్ధాంగనలన్ = ముసలియాడువాండ్రను తోడుగన్ అప్పడ పనిచి = ఏర్పాటుచేసి జనంబులు ప్రస్తుతింపన్ = పొగడున్నట్లుగా అనిచితిన్ = అంపితిని

తా. అంబ చెప్పినమాటలు సత్యవతికిం జెప్పి యామె యనుమతంబున గౌరవముగా ముసలియాడువాండ్రను తోడుగనిచ్చి యంబను లోకమునన్నమెచ్చునట్లుగా సాళ్వునికడకంపితిని

వ. ఇట్లు పనిచి తక్కినకన్నెల నిరువురం బాణిగ్రహణంబు సేయించితి

క. అంబయు నట సాళ్వునికడఁ, కుం బోయిన నతఁడు భీష్ము • కొనిపోయినదా
నిం బడుచుఁ గైకొనం ధ, ర్మంబే కన్యాత్వ మెడలె • సుగువా నీకున్

టీ. అంబయున్ అటన్ సాళ్వునికడకున్ పోయినన్ అతఁడు భీష్ముకొనిపోయిన దానిన్ పడుచున్ = పనిదానిని కైకొనన్ = ఉంచుకొనుట ధర్మంబె = న్యాయమా సుగువా = చిన్నదానా నీకున్ కన్యాత్వము = కన్యగానుండుట ఎడలెన్ = తప్పినది

తా. నాచె ననుపంపడినయంబ సాళ్వునికడకుంబోఁగా నాతండు భీష్ముఁడు కొనిపోయిన పడుచుదానిని నిన్ను మరలనుంచుకొనుట న్యాయమా పరపురుషుండు నిన్నుముట్టెను గావున నీవు కన్యకవుగావు

వ. ఇంక నన్ను భార్యఁగా వరియింపం దగునే యనినఁ గామశరపీడిత యగుచు
నక్కామిని యతని కిట్లనియె

తా. నిన్నింక భార్యగాఁ గొనఁదగ దనఁగఁ గామవేదనచేఁ బీడింపఁబడిన దగు నా చిన్నది యిట్లనియెను

తే. తమ్మునకుఁ గాఁగ భీష్ముఁ • డుదగ్రవృత్తిఁ
గన్నియలఁ గొనిపోయెడుఁ • గాన బలిమి
నన్నుఁగొనిపోయె నాచేత • నిన్ను వినిన
యపుడెవ్వు త్రెంచె దూషింప • ననఘ తగునె

టీ. అనఘ = పాపములేనివాఁడా! భీష్ముఁడు తమ్మునికిన్ కాఁగన్ ఉదగ్రవృత్తిన్ = బలవంతముగా కన్నియలన్ కొనిపోయెడున్ = తీసుకొని పోవుచుండెను కావున్ బలిమిన్

= ఇష్టములేకయె నన్నున్ కొనిపోయెన్ నాచేతన్ = నేనుజెప్పఁగా విన్నవినియుఁ బ్రత్తెంచెన్ = మరలఁ బంపెను దూషింపన్ = దోషము చెప్పుట తగునె

తా ఓపాండవహితుఁడా! భీష్ముండు దనతమ్మునకుంగా బలవంతముగాఁ బట్టుచలంగా పోవుచుండి వారితోఁగలిసియున్న నన్నుంగూడ నెత్తుకొని పోయెను నేను నీపేరుచెప్పినంతనె నన్ను నీకడకుఁ దగువారింగూర్చి పంపెను ఇందు దూషించుటకు నవకాశమెందుఁగలదు

వ మాతండ్రి యెఱుంగక స్వయంవరాలంకారంబు నాకుం జేయించిన కతంబున నింతపుట్టె భీష్ముఁడు నాచెలియండ్రం దనతమ్మునకిచ్చి నన్ను నీకడకుం దగ ననిచె దీన నేమితప్పని మఱియు ననేకప్రకారంబులం బలికిన వినక తన్నుం జేకొనక సాళ్వుండు

టీ మాతండ్రి ఎఱుంగక నాకున్ = నాకుంగూడ స్వయంవరాలంకారంబు = పెండ్లికిం దగు నలంకారము చేయించిన కతంబునన్ = చేయించినందున ఇంతపుట్టెన్ భీష్ముండు నాచెలియండ్రన్ = చెల్లెండ్రగ తనతమ్మునకున్ ఇచ్చి నన్నున్ నీకడకున్ తగన్ అనిచెన్ = పంపెను దీనన్ = ఇంతమాత్రమున ఏమితప్పు అని మఱియున్ అనేప్రకారంబులన్ పలికినన్ వినక తన్నున్ చేకొనక = చేర్చికొనక సాళ్వుడు

తా మాతండ్రి తెలియనివాఁడై నన్నును పెండ్లియలంకారము చేయించినందున నింత కష్టము సంభవించినది భీష్ముండు నాచెల్లెండ్ర నిద్దఱిని దనతమ్మునకుం బెండ్లిచేసుకొని నన్ను నీ దగ్గరకు నంపెను దీననేమిదోషమున్నదియని మఱి యెన్నివిధముల వేఁడికొనినను వినక నానిని గ్రహింపక సాళ్వుండు

క కరుణంబుగ నేడ్చుతలోఁ, దరిఁ బోపొమ్మి చట నింకఁ దడయకు మని మం దిరము వెడలంగ నడిచిన, నరిగె నదియు నార్తచిత్తయై విలపింపన్

టీ కరుణంబుగన్ = జాలియగునట్లు ఏడ్చుతలోదరిన్ = ఏడ్చుచిన్నదానిని పో పొమ్ము ఇచటన్ తడయకు = ఆలస్యముచేయకుము అని మందిరము వెడలంగన్ = ఇంటి వెలుపలికి అడిచినన్ = త్రోయఁగా అదియున్ ఆర్తచిత్తయై = దుఃఖించుచు విలపింపన్ = నడుపంజాలక అరిగెన్ = పోయెను

తా జాలియగునట్లేడ్చుచున్న యాచిన్నదానిని నీవిచటనుండకు మెక్కడకేని పొమ్మని యింటివెలుపలికిం ద్రోసెను ఆచిన్నది మిక్కిలి యేడ్చుచు నడువంజాలక

వ చనిచని యవ్వేలంది యిట్లని వితర్కించె

తే సాళ్వునకుఁ గానియపుడ సంసారమునకుఁ
బాసితిని యింక భీష్ముని పాలి కేల
యరుగ నాతండు మూలమిా హానికెల్లఁ
గాన నాతని సాధింతుఁ గాక యేను

టీ సాళ్వునకున్ కానియపుడ = పనికిరాని యపుడె సంసారమునకున్ = ఇల్లాలుగా నుండుటకు పాసితిని = చెడితిని. ఇంకన్ భీష్మునిపాలికిన్ అరుగనేల? ఈహానికెల్లన్ =

నాచేటునకు నెల్లి. అతండు. మూలము = కారణము కానఁ నేను. ఆతనిఁ సాధింతుఁ = పోరాడెదను.

తా సాధ్వనకు నే నుపయోగింపనపుడు మతియెవరికిం బనికిరాక చెడిన శ్లేయర్యోను ఇఁక నేను భీష్మునికడ కేలపోవలెను ఈనా చేటునకు భీష్ముఁడె మూలముకాఁబట్టి వానిని సాధించెదను

క గాంగేయు గెల్వ నెవ్వరి, కిం గోలందియె తపముపేర్మి • గెలిచెదఁ గా కం
చుం గాంత ననియె సం యమి, పుంగవు లొందఱు న్న • పుణ్యస్థలికిన్

టీ గాంగేయుఁ = భీష్ముని గెల్వఁ ఎవ్వరికిఁ = ఎవరికేనియు కోలందియె = లోఁబడినదా? తపముపేర్మిఁ = తపస్సుయొక్క పెంపుచే గెలిచెదఁ కాక అంచుఁ సంయమి పుంగవులు = యతీశ్వరులు కొందఱు ఉన్నపుణ్యస్థలికిఁ = ఉన్నపుణ్య ప్రదేశమునకు చనియెఁ = పోయెను

తా భీష్ముని గెలువ నెవరికి నసాధ్యము కాఁబట్టి తపస్సుచేసి యైనను జయింతునని కొందఱు యతీశ్వరులున్న పుణ్యాశ్రమమున కాచిన్నది పోయెను

వ చని వారలకుం దనవృత్తాంతం బెఱింగించిన వారిది రాజులు సేసినపని సా
ధువులచేతఁ జక్కంబడు నే యునన నవ్వనిత దపశ్చరణంబునకు వచ్చితి ననుట
యు నీవును సుమారవు నెకిడ నొప్పదు నే తండ్రిపాలికిం బొమ్మిది యరధర్మం
బని పలికిన వారికన్నారి త్నం బిట్లనియె

టీ చని వారలకుఁ తనవృత్తాంతంబు చెప్పినఁ వారు ఇది రాజులు సేయుపని సాధువులచేతఁ చక్కంబడునె = బాగుపడునా - అనినఁ అవ్వనిత = ఆచిన్నది తపశ్చరణంబునకుఁ వచ్చితినఁ ననుటఁ = అనఁగా నీవు సుకుమారివి = మెత్తని మేనుగలదానవు నీకు ఇది చొప్పడునె = సరిపడునె తండ్రిపాలికింబొమ్ము ఇది అరధర్మంబు = ఇతరులు చేయుపని అనిపలికిన కిఁ వారికిఁ అన్నారిరత్నంబు = ఆచిన్నది ఇట్లనియెఁ

తా పోయి యమ్మునులకుం దనచరిత్రముం జెప్పఁగా నమ్మునులు నీవు తలంచిన ని రాజులుచేయునది కాని మాబోటితపస్వులకు సాధ్యమగునది కాదు అనఁగా నాచిన్నది నేను దపస్సుచేయ వచ్చితి ననఁగా నీవు మెత్తనిమేనుగలదానవు కఠినమగు నీతపస్సు నీవలనం గాదు. ఇది యితరులు చేయవలసినది యనఁగా నాచిన్నది మతియు నిట్లనియెను

క ఎవ్వరు నెఱుఁగక యుండఁగ, నివ్వనమునఁ దపము సేత • యిది నిర్ణయ మే
నెవ్వారి కడకు నేమని, యెవ్విధిఁ బో నేర్తుదాన • నేటికి బంధుల్

టీ ఎవ్వరుఁ ఎఱుఁగకయుండఁగఁ = తెలిసికొనకుండునట్లు ఇవ్వనమునఁ తపముసేత = తపస్సుచేయుట ఇది నిర్ణయము = నిశ్చయము ఏను. ఎవ్వారికడకుఁ ఏమని. ఎవ్విధిఁ = ఎట్లు పోనేర్తుదానఁ = పోవంగలను. బంధుల్ = చుట్టములు ఏటికిఁ ఏమిప్రయోజనమునకు

తా లోకమున నెవ్వరికిం దెలియకుండ నిచ్చటఁ దపస్సుచేయుట నాతలంపు. నే నెవ్వరికడ కేమని పోవంగలను బంధువు లెవ్వరుండియు నాకు లాభమేమి?

వ॥ అని చెప్పినవసరంబున నయ్యాశ్రమంబునకు హోత్రవాహనుండను రాజర్షి వచ్చిన నమ్మును లభ్యాగతపూజలు సేసినయనంతరంబ యంబం గనుంగొని యిక్కన్నియ యెక్కడిది దీనివిషాదంబునకుం గారణంబేమని యడిగి వారి వలన దానిజన్మ ప్రకారంబునుదద్వృత్తాంతంబును విని తనకూతు కూతు రగుటయెఱింగి యాకన్యంగనవినం దపస్విజనంబులకుంజెప్పి యప్పొంతి దనయంకతలంబున నునిచికొని వెండియునగ్గ నవిస్తరంబుగా నచ్చేడియ చెప్పిన విని శోకించి యవ్విషమప్రకారంబునకు నిస్తారంబుఁ జింతించి

టీ॥ అని చెప్పినయవసరంబునన్ = చెప్పెడుసమయమున అయ్యాశ్రమంబునకున్ హోత్రవాహనుండు అనురాజర్షి వచ్చినన్ = రాఁగా అమ్మునలు అభ్యాగతపూజలు చేసినన్ అనంతరంబ = పిమ్మట అంబన్ కనుంగొని = చూచి ఇక్కన్నియ ఎక్కడిది దీని విషాదంబునకున్ = దుఃఖమునకు కారణంబేమి అని అడిగి వారివలనన్ దానిజన్మప్రకారంబును = పుట్టుకయును తద్వృత్తాంతంబును = దానిచరిత్రమును విని తనకూఁతు కూఁతు రగుటయెఱింగి అక్కన్యంగనవినన్ తపస్విజనంబులకుంజెప్పి అప్పొంతిన్ తన అంకతలంబునన్ = తొడపై ఉనిచికొని వెండియున్ = మఱియును ఆమగన్ సవిస్తరంబుగాన్ = తేటగా అచ్చేడియ = ఆచిన్నది చెప్పినన్ విని శోకించి అవ్విషమప్రకారంబునకున్ = ఆ కష్టదశకు నిస్తారంబున్ = విడుదలను చింతించి

తా॥ అని యాచిన్నది చెప్పుసమయమునకు సరిగా నాయాశ్రమమునకు హోత్రవాహనుఁడను రాజర్షి యొక్కండు రాఁగా నమ్మును లతని కతిథిపూజలు సేసిరి ఆరాజర్షి యంబంజూచి యీకన్యకయెవరు? దీనిచింతకు హేతువేమియనియడుగ వారివలనం దానిపుట్టుకయు సంభవించి యున్న యాపదయు విని యాచిన్నది తనకూఁతురి కూఁతురని తెలిసికొని యాచిన్నది వినుచుండ నచ్చటి మునులకుం జెప్పి యాచిన్నదానిం దనతొడపైఁ గూర్చుండఁబెట్టుకొని మఱియును విచారించి వృత్తాంతంబు దేటగ విని దుఃఖించి

ఉ॥ నీ కిది యేటికిం దన మనిందిత చరిత్రవు నీవు నిన్ను నేఁ
జేకొని కాతు నొక్కగతిఁ • జెప్పెద భార్గవరాము నాశ్రిత
శ్రీకరు గాన్పు మాపదలు • సెందగ నీఁడతఁ డాశ్రయించినన్
శోకము దక్కు మన్న విని • సుందరి యల్లన నత్తపస్వితోన్

టీ॥ నీవు అనింద్యచరిత్రవు = శ్రేష్ఠచరిత్రగలదానవు తనము నీకున్ ఇది ఏటికిన్ నేన్ చేకొని కాతున్ ఒక్కగతి చెప్పెదన్ ఆశ్రితశ్రీకరున్ = ఆశ్రయించిన వారికి మేలుచేయువానిని భార్గవరామున్ = పరశురాముని కాన్పుము = చూడుము ఆశ్రయించినన్ అతఁడు ఆపదలు చెందఁగనీఁడు = చెందనియ్యఁడు శోకమున్ తక్కుము = మానుము అన్నన్ విని సుందరి అల్లనన్ = మెల్లఁగా ఆతపస్వితోన్

తా॥ అమ్మాయి! నీవు మంచినడతగలదానవు నీకిందపస్సెందుకు నేను నిన్ను రక్షింతును మార్గమొక్కటి చెప్పెదను వినుము. ఆశ్రయించినవారికి నుపకారియగు పరశురామునింగనుము.

ఆశ్రయించినవారి కెట్టియాపదలు చెందనీయక రక్షించును దుఃఖమును మానుమన నాచిన్నా? మెల్లఁగ నిట్లనియె

గీ. ఆ పరశురాముఁ గానఁ ♦ బడయుట యెక్కడఁ
గలుగు నాతఁ డెట్లు ♦ కరుణ సేయు
వనఁ దపస్వి యిట్టు ♦ లను మహేంద్రం బను
పర్వతమునఁ జేయుఁ ♦ బరమతపము

టీ. పరశురాముఁడు కానఁబడయుట = చూచుట ఎక్కడఁగలుగును అతఁడుం ఎట్లు కరుణసేయును అనన్ తాపస్వి=ఆరాజర్షి ఇట్లు లను మహేంద్రంబను పర్వతమునన్ పరమతపమున్ = విశేషమగు తపస్సును చేయున్

తా. పరశురాముం జూచుట నాకెచ్చట గలుగును నాయెడ నాతం డెట్లు అనుగ్రహించును అనఁగా నారాజర్షి పరశురాముండు మహేంద్రపర్వతమున మిక్కిలిగాఁ దపస్సు చేయుచుండునని చెప్పెను

వ. నన్ను మన్నించుఁ గావున మదీయదౌహిత్రి వగుట యెఱింగిన నిన్ను రక్షించు నందుఁ బొమ్మనుసమయంబునఁ బరశురామశిష్యుం డగు నకృతవ్రణుం డనుమునివచ్చి యతిథిసత్కారంబులఁ బూజితుండై యున్నఁ బ్రియపూర్వకంబుగా నాహోత్రవాహనుండు భార్గవుం డెయ్యెడ నున్నవాఁ డని యడిగిన నతం డిట్లనియె

టీ. నన్నున్ మన్నించున్ = గౌరవించును కావునన్ మదీయదౌహిత్రివగుట = నా కూఁతురి బిడ్డవగుట ఎఱిగినన్ నినున్ రక్షించున్ అందున్ పొమ్ము అనుసమయంబునన్ పరశురామశిష్యుండగు అకృతవ్రణుండను మునివచ్చి అతిథిసత్కారంబులన్ = అతిథులకుం జేయు పూజలచే పూజితుండై యున్నన్ ప్రియపూర్వకంబుగాన్ = వినయముతో ఆహోత్రవాహనుండు భార్గవుండు ఎచ్చోటన్ ఉన్నవాఁడు అని యడిగినన్ అతండు ఇట్లనియెన్

తా. నాయందాయనకు మిక్కిలి ప్రేమగలదు గావున నీవు నాకూఁతురిబిడ్డవని యెఱింగినమాత్రమున నిన్ను రక్షించును. నీవచ్చోటికిఁ బొమ్మని చెప్పుచుండఁగా నచటికిఁ బరశురామశిష్యుం డగు నకృతవ్రణుండనుముని వచ్చి యచ్చటివారు చేయు నతిథిపూజలంగొని యున్న సమయంబున నారాజర్షి మిక్కిలి యిష్టముతోఁ బరశురాముం డెచ్చట నున్నవాఁడని యడుగ నతం డిట్లనియెను

క. తన ప్రియసఖుఁడవు నీ వని, మునిజనులకుఁ జెప్పుచుండు ♦ ముదమున నిన్నుం
గనుఁగొనఁగ నెల్లి యిచటికిఁ, జనుదెంచు ననేకశిష్య ♦ సంఘముతోడన్

టీ. తన ప్రియసఖుఁడవు నీవు అని మునిజనులకున్ చెప్పుచుండున్ ముదమునన్ = సంతోషముతో నిన్నున్ కనుఁగొనఁగన్ ఎల్లి = రేపు ఇచటికిన్ చనుదెంచున్ అనేకశిష్యసంఘముతోడన్

తా॥ మాగురుండు నీవు జనకుఁ బ్రియమైన పుత్రుండవని మనతో జెప్పి నిన్నుంజూచుటకు రేపు సంతోషముతో నిచటికివచ్చును

తే॥ అనినవిని యెల్లవారును ♦ నధికహర్ష
మెసఁగ నున్నంత మఱునాఁడ ♦ యేఁగుదెంచె
భార్గవుం డమ్మునీంద్రులు ♦ పరమభక్తి
నర్చలిచ్చిరి హోత్రవా ♦ హనుఁడు గనియె

టీ॥ అనినన్ విని ఎల్లవారలు అధిహర్షము = విశేషసంతోషము ఎసఁగన్ = పెలుగఁగా ఉన్నంతన్ = ఉండఁగా భార్గవుండు = పరశురాముఁడు మఱునాఁడ ఏగుదెంచెన్ = వచ్చెను అమ్మునీంద్రులు పరమభక్తిన్ అర్చలిచ్చిరి = పూజించిరి హోత్రవాహనుఁడు కనియెన్

తా॥ అని పరశురామశిష్యుండు చెప్పగా విని యందఱు సంతోషించి యుండగా మఱునాఁడు శిష్యగణముతోఁ గూడఁ బరశురాముండరుదెంచెను మునులెల్ల భక్తితో నాయనం బూజించిరి హోత్రవాహను డను నారాజర్షియు నాయనం గనియెను

వ॥ కని పరశురాముని సంభావనంబును సంభాషణంబును బడసి కాశిరాజుకన్యకం జూపి యిది నాదౌహిత్రి దీనివృత్తాంతం బంతయువినుమని యమ్మానినిం గానుపించిన నదియును

తా॥ ఆరాజర్షి పరశురామునిం గని యాయనవలన మన్ననతోడి మాటలుపొంది యాకాంతం జూపి యిది నాకూఁతురి కూఁతురు దీనివృత్తాంతము వినుమని చెప్పి యాచిన్నదానింజూప నాచిన్నదియును

చ॥ కనుఁగవ నశ్రుధార లొలు ♦ కం జరణానత యైన రాముఁ డి
ట్లను విను హోత్రవాహుని ♦ యపత్యఁల యెనును నీకు నీమనం
బునఁ గలవంత యంతయును ♦ బుచ్చెద నాకడఁ జేరి తెంక ని
వనటఁ దొలంగఁబెట్టి గరు ♦ వంబున జెప్పుము దీనిమూలమున్

టీ॥ కనుఁగవన్ = రెండుకన్నులయందు అశ్రుధార = కన్నీళ్లు ఒలుకన్ = జాఱఁగా చరణ = పాదములను ఆనతయైనన్ = మొక్కఁగా రాముఁడు ఇట్లనున్ = ఇట్లు చెప్పెను విను నీకున్ నేను హోత్రవాహనుని యపత్యము = మాతాతవలెనె నీమనమునన్ కలవంత యంతయున్ = దుఃఖమంతయును పుచ్చెదన్ = తొలఁగింతును నాకడన్ చేరితివి కాన నీవనటన్ = నీదుఃఖమును తొలంగఁబెట్టి దీనిమూలమున్ = ఈకథయొక్క మొదలు గరువమ్మునన్ = ధైర్యముతో చెప్పుము

తా॥ రెండుకన్నులనుండియు నీటిధారలు జాఱుచుండఁగా రామునియొక్క పాదములకు మ్రొక్కఁగా నమ్మని చిన్నదానా! నీకు నేనును మాతాతయట్లేయని యెంచుము నీమనంబునంగల దుఃఖమంతయుఁ దొలంగింతును నాయొద్దజేరితివి గావున నీదుఃఖమునూడిచి దీనికి మూల మెట్టిదో ధైర్యముతో వినుపింపుము

వ. అనిన విని యమ్మహాత్మునకు నంబ తనవృత్తాంతం బంతయు సవిస్తరంబుగాఁ జెప్పి నీవార్తశరణ్యుండవు నాపరిభవంబుఁదీర్చి నన్నురక్షింపు మనవుడు నతం డిట్లనియె

తా. అని యడిగిన రామునకు నంబ తనకథయంతయు వివరముగాఁ జెప్పి నీవు బాధపడువారి రక్షకుఁడవు నాయవమానముం బాపి నన్ను రక్షింపుమనిన నమ్ముని యిట్లనియెను

క. పరిభవము రెండుదెసలఁ గుఱఁ, దరుణీ తోఁచినది సాళ్వుఁ దగఁ దేర్తునో యు
ద్ధురుఁ డగుభీష్ముఁ దేర్తునొ, కరముప్రియం బెద్ది హృదయగతముం జెపుమా

టీ. తరుణీ = చిన్నదానా! పరిభవము = అవమానము రెండు ముఖములన్ = రెండు ప్రక్కలను తోఁచినది. సాళ్వున్ తగన్ తేర్తునో = చక్కఁబెట్టుదునో ఉద్ధురుఁడు = గర్వించినవాఁడు అగు భీష్మునిన్ తేర్తునో = సరిపెట్టుదునో కరముప్రియంబు = మిక్కిలియిష్టమగు నెద్ది హృదయగతమున్ = నీమనస్సులోని భావమును చెప్పుమా!

తా. చిన్నదానా! నీకు నవమానము రెండుచోట్లను గలిగినది సాళ్వునితోఁ జెప్పుమని యెదవా గర్వియగు భీష్మునితోఁ జెప్పుమందువా! నీయభిప్రాయ మేమి?

చ. అనవుడు నింతి యిట్లను మహాపురుషా నను సాళ్వుఁ డింకఁ గై
కొనఁ డది సాలు భీష్ముదెసఁ గోపము నామదిఁ గల్గి యుండు నా
తని వధియింపఁ బూని యిటఁ దాపసవృత్తికి వచ్చి యిచ్చటన్
నినుఁ గని యీపరాభవము నీఁగఁగ నీశరణంబుఁ జొచ్చితిన్

టీ. అనవుడున్ = పలుకగా ఇట్లను ఇంతి = ఆచిన్నది ఇట్లనెన్ మహాపురుషా! ననున్ సాళ్వుఁడు ఇంకన్ కైకొనఁడు = సమ్మతింపఁడు అది చాలున్ = అది యంతే మాత్రమే భీష్ముదెసన్ = భీష్మునియెడ నాకు మదిన్ కోపము కల్గియుండున్ అతనిన్ వధియింపన్ = చంపుటకు పూని ఇటు తాపసవృత్తికిన్ = తపస్సుచేయుటకు వచ్చి ఇచ్చటన్ నినున్ కని ఈపరాభవమున్ = అవమానమును ఈఁగఁగన్ = పోఁగొట్టుకొనుటకు నీశరణంబు సొచ్చితిన్ = నిన్నాశ్రయించితిని

తా. అని పరశురామునకు నా యంబ యిట్లనియెను ఓపూజ్యుఁడా సాళ్వుఁడింక నన్నుం జేర్చుకొనఁడు దానివిషయము వదలుదు భీష్మునిపై నాకుం గోపమధికము. కావునను వానిం జంపుటకుఁ దపస్సుచేయఁ దలఁచి వచ్చితిని మహాత్ముఁడవగు నిన్నిచటఁగాంచి నాయవమానముం దీర్చికొనుటకు నిన్నాశ్రయించితిని.

పరశురాముఁ డంబం దోడుకొని భీష్మునియొద్దకు వచ్చుట

౬౨ తే. అనిన నాచెప్పినట్ల గం, గాత్మజుండు
సేయుఁ జేయక తక్కిన, శితశరముల

నతనిఁ బడవేతు నూఱిడు ♦ మబల నీకుఁ
దపము సేయంగ నేటికిఁ ♦ దనువు డయ్య

టీ అనినన్ అనియంబ చెప్పఁగా. గంగాత్మజుండు=భీష్ముఁడు అబల=చిన్నదానా నా చెప్పినట్లు. చేయున్ చెయక. తక్కినన్ = తప్పనేని శితశరములన్ = కఱుకుగలబాణములచేత అతనిన్. పడవైతున్ ఊఁకుము = కాంతిఁగొంగుము తనువు = దేహము డయ్యన్ = అలయు నట్లుగా తపము సేయంగన్ ఏటికిన్

తా అని యంబచెప్పఁగా రాముండు చిన్నదానా భీష్ముండు నేనుజెప్పినట్లు చేయును చేయండేని కఱుకుబాణములచే వానిఁ గూల్తును దేహము కృశించిపోవునట్లు దీనికై నీవు తపస్సు చేయవలదు

క అని పలికి పరశురాముఁడు, సనుదెంచెను మునిజనంబు ♦ సమ్మదమునఁ దోఁ
జనుదేరఁ గురుక్షేత్రం, బున కుద్ధతిఁ గాశిరాజ ♦ పుత్త్రిం గొనుచున్

టీ అనిపలికి పరశురాముఁడు మునిజనంబు = మునులసమూహము తోఁజనుదేరన్ = వెంటరాఁగా కాశిరాజపుత్త్రిన్ కొనుచున్=వెంటఁగొని కురుక్షేత్రంబునకున్ ఉద్ధతిన్= ఆటోపముతో చనుదెంచెను

తా అని యంబకుం జెప్పి పరశురాముండు మునులు దనవెంటరాఁగా నంబను బిలుచు కొని కురుక్షేత్రమునకు మిక్కిలి పూనికతో వచ్చెను

వ వచ్చి సరస్వతీతీరంబున విడిసి తనరాక నాకెఱింగించిన నేను ఋత్విక్పురోహి
త ప్రభృతి విశిష్టబ్రాహ్మణ సమేతంబుగాఁ బూజాద్రవ్యంబులుగొని తత్ప్రదే
శంబున కరిగిన నమ్మహాత్ముండును మదీయభక్తివినయసంభ్రమంబులు సం
ప్రీతి నభినందించి యర్ఘ్యలుగైకొని కాశిరాజకన్యకం జూపి నాతో
నిట్లనియె

టీ వచ్చి సరస్వతీతీరంబునన్ = సరస్వతీనదిగట్టున. విడిసి=దిగి తనరాక నాకున్ ఎఱింగించినన్ ఋత్విక్ = వేదములు పఠించుచున్న వారున పురోహిత = తనపురోహితుఁడును ప్రముఖ=మొదలుగాఁగల విశిష్ట = యోగ్యులైన బ్రాహ్మణసమేతంబుగన్ = బ్రాహ్మణులతోడ పూజాద్రవ్యంబులు కొని తత్ప్రదేశంబునకున్ అరిగినన్ = పోఁగా అమ్మహాత్ముండు మదీయ = నాయొక్క భక్తి వినయ సంభ్రమంబులు సంప్రీతిన్=సంతోషముతో అభినందించి = పొగడి అర్ఘ్యలు = పూజలు కైకొని = గ్రహించి కాశిరాజకన్యకంజూపి నాతోన్. ఇట్లనియెన్

తా. వచ్చి సరస్వతీ నదీతీరంబునందిగి తానువచ్చుట నాకుంజెప్పి పంపఁగా నేనును వేదములు పారాయణముం జేయుచున్నవారిని బురోహితులను యోగ్యులగు బ్రాహ్మణులను వెంటంగొని పూజకు వలయుపదార్థములంగొని యచ్చోటునకుం బోఁగా నామహాత్ముండు నా భక్తికిని వినయమునకును సంతోషమునకును మిక్కిలి మెచ్చి నేనుజేసినపూజ లంగీకరించి యంబను నాకుంజూపి యిట్లనియెను.

తే. బలిమి మును న్నేలతెచ్చి తి ♦ ప్పుడఁతి మగుడఁ
ద్రోచిపుచ్చంగఁ దగునయ్య ♦ నీచవృత్తి
వచ్చె దీని దమ్మునికి వి♦వాహ మింక
నైనఁ జేయుము వఱచుట ♦ యనుచితంబు

టీ. ఇప్పుడఁతిన్ = ఈ చిన్నదానిని. మును = ముందు బలిమిన్ = బలవంతముగా నేలతెచ్చితి మగుడన్ = మరల త్రోచిపుచ్చంగన్ = వదలివేయుట తగునయ్య = తగునా. నీచవృత్తివచ్చెన్ = తక్కువతనము కలిగెను తమ్మునికిన్ ఇంక నైనన్ వివాహము చేయుము. వఱచుట = కష్టపఱచుట అనుచితంబు = తగదు

తా. ఈ చిన్నదానిని ముందు బలవంతముగా నేలతెచ్చితివి మరల వదలి వేయుచుంటివి ఇట్లు చేయుటచే నీ చిన్నదానికి నీచవృత్తి యేర్పడి యెవ్వరుం గోరకపోవుచున్నది ఇంకనైన నీ తమ్మునకుఁ బెండ్లిచేసికొనుము దీనింట కష్టపెట్టుట ధర్మము గాదు సుమా!

క. అనుటయు ననఘా తెలియుము, వినుమిది నాతండ్రి సాళ్వ♦విభునకు నేఁ గూ
ర్చినదాన నతనిపాలికి, ననుపుము నన్ననఁగాదె ♦ యనిచితి మగుడన్

టీ. అనుటయున్ = అనిరా ముందువలుక అనఘా = పాపములేనివాఁడా వినుము ఇది సాళ్వవిభునకున్ నేన్ కూర్చిన దానన్ = అనుకూలించిన దానను అతపాలికిన్ = వాని యొద్దకు నన్నున్ అనుపుము అనన్ కాదె మగుడన్ = మరల అనిచితిన్ = పంపితిని

తా. అని రాముండు వలుకఁగా! ఓ పుణ్యాత్ముఁడా వినుము నేను సాళ్వునకుం గూర్చిన దాననై యున్నాను నన్ను వానికడకుం బంపుమని యీచిన్నది కోరఁగా దీనిని మరల నంపితిని గాదా! నాలోపమేమి యున్నది

తే. ఇంక నాతమ్మునికి దీని ♦ నెట్లు పెండ్లి
సేయ నేరుతు ననుడు నా ♦ చెప్పినట్లు
సేయవైతేని నిన్ను నీ♦చెలులఁ జుట్ట
ములను జంపుదు ననిరౌ న ♦ మ్మునివరుండు

టీ. దీనిన్ నాతమ్మునికిన్ ఇంకన్ = ఇటమీఁద ఎట్లు పెండ్లి సేయ నేర్తున్ = చేయ వచ్చును అనుఁడున్ = అని నేను చెప్పఁగ నాచెప్పినట్లు. చేయవైతేని = చేయనియెడల నిన్ను. నీచెలులన్ చుట్టములన్ చంపుదుననియెన్

తా. ఇట్లు మరలిపోయినదానిని నాతమ్మున కెట్లు పెండ్లిచేసికొందుననఁగా నారాముండు నేను జెప్పినట్లు చేయనియెడల నిన్ను నీమిత్రులను జుట్టములను జంపుదు ననియె

వ. ఏను వినయంబు వదలక వినతుండ నగుచు వివిధవాక్యంబులం దెలుప నం తకంతకు నతనికిఁ గోపం బగ్గలంబైన వెండియు

తా. నేను వినయముగానె మ్రొక్కుచు నెన్నివిధములఁ జెప్పినను గురునకు నప్పటప్పటికిం గోప మధికము కాఁగా నేను.

ఆ గురుఁడవై సమగ్ర ♦ కోదండవిద్యా మ
హత్త్వ మిచ్చినాఁడ ♦ వలుగఁ దగునె
కారణంబు లేక ♦ యీరసమెత్తి యి
ట్లనినఁ బరశురాముఁ ♦ డాగ్రహమున

టీ గురుఁడవై. సమగ్ర = పూర్ణమగు కోదండ విద్యామహత్త్వము = విలువిద్యయందు గొప్పతనమును ఇచ్చినాఁడవు కారణంబులేక ఈరసమెత్తి = ద్వేషముంబూని ఇట్లు అలుగఁదగునె అనినన్ పరశురాముఁడు ఆగ్రహమునన్ = కోపముతో

తా నీవు నాకుం గురుండవై విలువిద్యను నేర్పి గొప్పవానిం జేసితివి కారణము లేక నాపై ద్వేషముంబూని యిట్లు కోపింపవచ్చునా యనఁగా నాయన మిక్కిలి యాగ్రహమున

చ గురుఁ డని నన్నెఱుంగు దన ♦ యుండవు నావచనంబునం దనా
దరణము సేసి తెన్నియొ వి ♦ ధంబులఁ బల్కెదు భక్తితోడ నీ
వెరవులు దక్కు మీయబల ♦ వేగమ పెండిలి సేయు మంతతో
మరలు మదీయకోపశిఖ ♦ మానదు వే ల్లోకవేయుఁ జేసినన్

టీ గురుఁడని నన్నున్ ఎఱుంగుదు అనఘుండవు = దోషము లేని వాఁడవు నావచనంబునందున్ = నామాటయందు అనాదరణము = అలక్ష్యము చేసితివి భక్తితోడన్ ఎన్నియొవిధంబులన్ పల్కెదు = మాటలాడుచున్నావు నీవెరవులు = నీయుపాయములు తక్కుము = మానుము ఈయబలన్ వేగమ పెండిలిచేయుము మదీయ = నాయొక్క కోపశిఖి = కోపమనునగ్ని అంతతో మరలున్ = తిరుగును వేల్లోకవేయుఁజేసినన్ = ఇతరకార్యములువేయి చేసినను మానదు = తగ్గదు

తా నీవు యోగ్యుఁడవు గురుండనని నన్నెఱుంగుదువు నామాటల నలక్ష్యము చేసితివి భక్తికలిగి యెన్నివిధంబులనో మాటలాడెదవు నీ యుపాయములు విడువుము శీఘ్రమున నీచిన్నదానికిం బెండ్లిచేయుము చేసితివేని నాకోపమనునగ్ని యంతటితోఁ జల్లారును గాకేని మతివేయి యుపాయములు నీవుచేసినను శమింపదు

వ అనిన విని ధర్మాచరణంబున కింత పట్టిపెనంగఁ దగునె పరానురక్త చిత్తయగు మగువ నిల్లాలిం జేయువారుం గలరె యిట్టియకృత్యం బాచరించుటకంటె నీచేత నెట్లయినను లెస్స తొల్లి పెద్దలు సెప్పినచో వవధరింపు మని యిట్లంటి

టీ. అనినన్ = అనిరాముండువలుక ధర్మాచరణంబునకు = న్యాయమగు కార్యముంజేసి నందుకు ఇంత పట్టిపెనంగఁదగునె = ఇంతపోరాడ వచ్చునా పరానురక్తచిత్త = ఇతరుని యందుఁ దగిలినమనస్సుగలది అగుమగువన్ = అయినస్త్రీని ఇల్లాలిన్ = సంసారినిగా చేయువారుగలరె ఇట్టియకృత్యంబున్ = చేయఁగూడనిపని ఆచరించుటకంటెన్ = చేయుటకంటె నీచేతన్ ఎట్లయినన్ = ఏగతియైనను లెస్స = బాగు తొల్లి = పూర్వము పెద్దలుచెప్పిన చోటన్. అవధరింపుము = వినుము అని. ఇట్లంటిన్.

తా॥ అని పరశురాముండు పలుకంగా న్యాయముగాఁ బోవందగు కార్యమునవింతపట్టు దల మీఁదుండుట న్యాయమా పరపురుషునియందు మనస్సు తగిలియుండునది మఱియొకని పెల్లా డెట్లగును చేయందగునని చెప్పవా రెండేని కలరా? చేయంగూడని యిట్టి కార్యముం జేయుటకుం డెమీచేత నెట్లయినను మంచిది పూర్వము పెద్దలు చెప్పినవిధ మొకటికలదు వినుండని యిట్లు చెప్పితిని

తే॥ గర్వియై కార్య మిట్టిద ♦ కార్య మిట్టి
దని యెఱుంగిక లోకంబు ♦ చనుపథమునఁ
దిరుగ కున్మదవృత్తి వ ♦ ర్తించునట్టి
వాని గురునైన దండింప ♦ వలయు నంద్రు

టీ॥ గర్వియై = ఒకరిమాటను వినక కార్యమిట్టిది = చేయఁదగు పనియిట్టిది అకార్యమిట్టిది = చేయరానిపని యిట్టిది అని యెఱుంగక లోకంబు చనుపథంబునఁ దిరుగక = లోకములోనివారు పోవుమార్గమునం బోక ఉన్మద వృత్తిన్ = వెఱ్ఱివానివలె వర్తించునట్టివానిన్ గురునైనన్ = ఆచార్యునైనను దండింపవలయున్ = శిక్షింపవలయును అంద్రు = అనిచెప్పుదురు

తా॥ అహంకారము గలవాఁడై యిట్టిది తగు నిది తగదని యోచింపక లోకములోని వారు పోవునట్లు పోక వెఱ్ఱివానివలె వర్తించువానిని గురునైన దండింప వలయునని చెప్పుదురు

క॥ అనుమాటకుఁ గాలానల, మున బొలెచు మండి కయ్య ♦ మున కాయిత్తమై
మొన లేర్చి వేగ యిచటికిఁ, జనుదెమ్మని భార్గవుండు ♦ సంరంభమునన్

టీ॥ అను మాటకున్ కాలానలమును బోలెన్ = ప్రళయకాలమందలి యగ్నివలె మండి కయ్యమునకున్ = యుద్ధమునకు ఆయిత్తమై = సిద్ధపడి మొనలేర్చి = సేనల నమర్చికొని వేగన్ ఇచటికిన్ చనుదెమ్ము = రమ్ము అనెన్ భార్గవుడు = రాముఁడు

తా॥ అని నేను జెప్పఁగాఁ బ్రళయాగ్నివలె మండిపడి యుద్ధమునకు సిద్ధమై సైన్యము నేర్పఱచికొని శీఘ్రమున నిచటికి రమ్మని క్రోధముతోఁ జెప్పెను

వ॥ పలికిన నేనును

క॥ చులుకఁదనంబున విప్రున, కలుగంగాఁ దగదు గురుఁడవై యున్నాఁడం
చలయక తెలిపితిఁ గాకటు, నిలుమీ నిరణము నేయ ♦ నిజ మగు నేనిన్

టీ॥ విప్రునకున్ = మహిమగల బ్రాహ్మణునకు చులుకఁదనంబునన్ = కొంచెమునకు అలుగంగాఁదగదు = కోపింపఁదగదు అలిగియున్, గురుఁడవు అయితివి నందుచుఁ అంచున్ అలయక = విసుగులేక తెలిపితిన్ = చెప్పితిని కాక = కాని నీరణము సేత = నీవు యుద్ధము సేయుట నిజమగు నేనిన్ నిలుమీ = నిలువుమా

తా॥ పండితులగు బ్రాహ్మణులపై స్వల్పవిషయమునకల్లఁ గోపముకారాదు గావునను నీవు గురుఁడవైనందునను విసుగుచెందక చెప్పుకొంటిని గాని యుద్ధముననే నీకిష్టమున్న యెడల నట్లే నిలువుము

క. క్షత్రియులఁ దొల్లి యలుకకుఁ, బాత్రము సేసితివి నాఁడు బలియుఁడు గంగా
పుత్త్రుఁడు పుట్టమిఁ గాకది, యీత్రయి నింకేల చెల్లు నెఱుఁగవె నన్నున్

టీ. తొల్లి = పూర్వము క్షత్త్రియులన్ = రాజులను అలుకకున్ = కోపమునకు పాత్రముచేసితివి = విషయముం జేసినావు బలియుఁడు = బలవంతుఁడు గంగాపుత్త్రుఁడు = భీష్ముఁడు పుట్టమింగాదె = పుట్టియుండనందువనే కదా అది=ఆవిషయము జరిగెను ఈత్రయిన్ = ఇప్పుడీ మూఁడులోకములయందును నింకేల చెల్లున్ = ఎట్లు జరుగును నన్నున్ ఎఱుఁగవె

తా. పూర్వ మీబలవంతుఁడగు గంగాపుత్త్రుఁడు పుట్టియుండనందున లోకములోని క్షత్త్రియుల నెల్ల నీయాగ్రహమునకు విషయముంజేసి ధ్వంసము చేసితివి ఇప్పుడట్టికార్యము మీ మూఁడులోకములలోను నీకు సాఁగనియ్యను నన్నెఱుంగవా ?

క. ఏనొకరుండన వచ్చెదఁ, గాని బలము దేను నీవు గఱపిన శస్త్రా
స్త్రానేకవిధ విలాసము, దాన వలయు సేన గాదె తథ్యం బరయన్

టీ. ఏను ఒకరుండన = ఒక్కరుండనే వచ్చెదన్ కాని బలమున్ = సేనను తేను నీవు గఱపిన = నేర్పిన శస్త్రాస్త్రానేక విధవిలాసము = ఖడ్గములు బాణములు వీనియొక్క నానావిధ చాతుర్యములును వలయుసేన = కావలసినసేన తానగాదె = తానేయగును అరయన్ = యోచింపఁగా తథ్యము = సత్యము

తా. నేనొకఁడనే వచ్చెదనుగాని నేను సేనలంతెను నీవు నేర్పిన ఖడ్గాది సాధనములయొక్క బాణములయొక్క నానావిధచాతుర్యములే నాసేన గాదా! ఇదియె సత్యము

వ. అని పలికె నతనికిం బ్రణమిల్లి చనుదెంచి సత్యవతి కింతయు విన్నవించి యద్దేవి యనుమతి వడసి సర్వసన్నాహసమేతుఁ బగు రథంబెక్కి విప్రాశీర్వాదంబులు సెలంగ వెలివచ్చి కురుక్షేత్రంబుఁ గఱియం జనునెడ భాగీరథి భామినీరూపంబున నరుగుదెంచి తనెఱింగించి నదీయబత్తి కభినందించి యే నాయింటిపై పోవుటకుఁ గారణంబడిగి నాచేత నక్కరంబెఱింగినదియై నన్నుం గని భార్గవు పాలికిం జని నీశిష్యుండు నిరపరాధుండు నాకొడుకున కలుగం దగునే యని చెప్పి యతనియందుఁ బల్కగా కనుగు నేతెంచి నావలనను మెత్తపాటులేకున్నం జనియె నప్పుడు సిద్ధవిద్యాధరమునిగణంబులు కౌతుకంబునం గనుంగొనుచుండ నేను జామదగ్న్యునకు నతిదూరంబునం దెగుడిగి విరథుండనై నిలిచి నీవు భూచారివై యున్నవాఁడవు రథికుండనై నీతోడ సమరంబుసేయ నగునే యనిన యనంతరంబ యతండు దివ్యంబులగు రథరథ్యంబులు శస్త్రాస్త్రంబులునుం గలిగి యకృతవ్రణుండు సారథిగా సమరసన్నద్ధుండై తోఁచినం జూచి గర్వారోహణంబుసేసి శంఖంబుపూరించి గుణంబుసారించి సూతునగ్గించి తనకు నమస్కరించి కడంగిన నప్పరశురామదేవుండు

• టీ॥ నివలికి అతనికిన్ ప్రణమిల్లి = మ్రొక్కి చనుదెంచి సత్యవతికిన్ దండ యున్ విన్నవించి = చెప్పి అద్దేవి = ఆ రాణియొక్క అనుమతిన్ వడసి = పొంది సర్వ సన్నాహసమేతంబగు = కావలయు సామగ్రియెల్ల సమకూర్చియున్న రథంబున్ ఎక్కి విప్రాశీర్వా దంబులు చెలంగన్ = ఒప్పంగా వెడలివచ్చి కురుక్షేత్రంబున్, దరియన్ = సమీపించి చనునెడన్ = పోవునపుడు భాగీరథి = గంగాదేవి భాగీరథీరూపంబునన్ = ఒక స్త్రీవలె, ఎ దురుగ దెంచి = వచ్చి తన్నెఱింగించి మదీయ భక్తికిన్ నా వినయమున కభినందించి = కొని యాడి ఏను ఆయితంబై = సిద్ధపడి పోవుటకు కారణంబున్ అడిగి నాచేతన్ అత్తె ఱంగున్ = ఆ విధమును ఎఱింగినదియై, నన్నున్ కినిసి = కోపించి భార్గవుపాలికిన్ = రా ముని దగ్గఱకున్ వని నీశిష్యుండు నిరపరాధుండు = నేరము సేయనివాఁడు నాకొడుకు నకున్ అలుగన్ దగునె = కోపింపవచ్చునా అని చెప్పి అతనిచందున్ పలుకు గానక = బ దులు రానందున మగుడన్ = మరల ఏతెంచి = వచ్చి నా వలనన్ మెత్తపాటు లేమిన్ = త గ్గక యుండఁగా చనియెన్ అప్పుడు సిద్ధ విద్యాధర మునిగణంబులు కౌతుకంబునన్ కను గొనుచుండన్ నేను జమదగ్ని తనయునకున్ = రామునకు అనతిదూరంబునన్ = సమీపమున తేరు దిగి వినతుండనై = మ్రొక్కి నిలిచి మీరు భూచారులరై = భూమిమీఁద నిలిచి యున్నవారు రథస్థుండనైన = రథమందున్న నాకున్ మీతోడన్ సమరంబు సేయన్ = యు ద్ధము సేయుట అగునే = తగునా అనిన అనంతరంబ = పిమ్మట ఆతండు దివ్యంబులగు స్వర్గమునఁ గలిగిన రథరథ్యంబులు = రథము గుఱ్ఱములును శస్త్రాస్త్రంబులును = ఖడ్గములు బా ములు కలిగి అకృతవ్రణుండు - అకృతవ్రణుఁడు సారథిగాన్ సమర సన్నద్ధుండై - యుద్ధ మునకుంబూని తోఁచినన్ = కనంబడఁగా చూచి కథా రోమాంచముచేసి = రథముపైనెక్కి శంఖంబున్ పూరించి = ఊది గుణంబు సారించి - అల్లెత్రాడు సవరని చూతున్ అగ్రిం = ముందు గడి తనకున్ నమస్కరించి కడంగినన్ = ప్రారంభింపఁగా అప్పరశురాముండు

తా అని చెప్పి యాయనకు మ్రొక్కి పురంబునకుంజని సత్యవతియను మాతల్లికిం జెప్పి యామెయనుమతింగొని వలయుసాధనములతో నెల్ల సిద్ధమైయున్న రథంబు నెక్కి బ్రాహ్మణు లాశీర్వాదంబులు సేయుచుండఁగాఁ గదలివచ్చి కురుక్షేత్రమును సమీ పించు సమయమున మాతల్లి గంగాదేవి యొకస్త్రీరూపమునవచ్చి తాను గంగయ చెప్పి నావినయమునకు సంతోషించి యేను యత్నపడి పోవుచుండుటకుం గారణమడిగి నావల నం దెలిసికొని నాపైఁగోపించి పరశురాముని కడకుంజని నిశిష్యుండు నిర్దోషి నాకుం బుత్త్రుం డట్టివానిపై నీవు కోపింపవచ్చు — యనియడిగి యాయన బదులుచెప్పనందున మరలివచ్చి నేనను బిగువుగానుండుటను గని తనక్రోధం జనియె నప్పుడు సిద్ధులు విద్యాధరులు మునులు సంతోషమునం జూచుచుండ నేను బరశురామునకుం గొంతదూరమున రథముడి మ్రొక్కి నిలచి మీరు భూమిపై నిలచియుండఁగా నేను రథముననుండి మీతోడ యుద్ధము సేయు ట తగునా యనియడుగ నాయన స్వర్గమందుండి రథంబును గుఱ్ఱములను బాణములు ఖడ్గములు మొదలగు సాధనములు తెప్పించుకొని శిష్యుఁడగు నకృతవ్రణుండు సారథ్యముసేయఁగా యుద్ధమునకు సిద్ధపడి కనంబడఁగా నప్పుడు నేను నారథముపై నెక్కి శంఖమూఁది యల్లెత్రాడు సరిచి సారథిని మెచ్చుకొని తనకు నమస్కరించి యుద్ధమున కారంభింపఁగా నా పరశురాముండు

భీష్ముఁడు పరశురామునితో యుద్ధంబు సేయుట

క. శరవర్షము నామీఁదం, గురిసిన నే నాకసమునఁ ♦ గుదియించితి నా
యరదంబు పొంతకును న, చ్చెరువుగ నొకబాణ మైనఁ ♦ జేరక యుండన్.

టీ. శరవర్షము = బాణముల జల్లు నామీఁదన్ గురిసినన్ = వర్షింపఁగా నాయరదము పొంతకును = నారథముదగ్గఱకు ఒకబాణమైనన్ చేరకయుండన్ = చేరకుండునట్లుగా ఆకసమునన్ = ఆకాశముననె అచ్చెరువుగన్ = ఆశ్చర్యముగా కుదియించితిని = వా నాఁపితిని

తా. నాపై రాముండు జడివానవలె బాణములు కురియఁగా వానిలో నొకటియైనను నా రథమునొద్దకు రాకుండ నన్నింటిని మిక్కిలి యాశ్చర్యము కలుగునట్లుగా ఆకాశముననె యడ్డగించి నిలిపితిని.

క. ఒకమొగి నఱువదియమ్ములఁ, బ్రకటబలుం డైనపరశు♦రాముఁడు నాయం
గకములు దాఁకఁగ నశ్వ, ప్రకరము నొనాట సూతు ♦ పైఁ బడ నేసెన్

టీ. ప్రకటబలుండు = ప్రఖ్యాతమైన బలముగలవాఁడు అగుపరశురాముఁడు ఒకమొగిన్ = ఒక్కవరుసను అఱువది యమ్ములు నాయంగకములు దాఁకన్ = నాదేహము తాఁకునట్లును అశ్వప్రకరము నొనాటన్ = గుఱ్ఱములు నొవ్వ గ్రుచ్చునట్లును సూతుపైఁబడన్. ఏసెన్ = ప్రయోగించెను

తా. ప్రఖ్యాతమగు బలముంగలవాఁడగు పరశురాముండు వరుసపెట్టి యఱువది బాణములు నాశరీరముమీఁదను సారథిమీఁదఁ బడునట్లును గుఱ్ఱముల దేహములపై గ్రుచ్చుకొని నొచ్చునట్లును బ్రయోగించెను

క. దానికి నవ్వుచు వేగం బే, నొకభల్లంబు వోడి ♦ యేసితి నాఁడ్ర
జ్యానాదభరితరోదసి, యైనతదీయోగ్రచాప ♦ నుఱుమాఱఁ దునియన్

టీ. దానికిన్ నవ్వుచున్ ఏను = నేను భల్లంబున్ = ఒకబాణము వోడిన్ = అమర్చి సాంద్రజ్యానాదభరితరోదసి = దట్టమగు వింటినారియొక్క ధ్వనిచె నిండిన భూమి యాకాశముల మధ్యప్రదేశముగలది అయిన తదీయోగ్ర చాపము = అతనియొక్క గొప్ప విల్లు నుఱుమాఱన్ = రూపముచెడి తునియన్ = విఱుగునట్లు ఏసితిన్ = బాణము విడచితిని

తా. ఆయనచేసిన కార్యమునకు నవ్వుచు నేను వేంద్రమగు నొక్కబాణమును విల్లునంగూర్చి భూమ్యాకాశముల మధ్యప్రదేశమంతయు నిండునట్లు నారియొక్క ధ్వనిచె యాయనయొక్క పెద్ద ధనుస్సు ముక్కలై పడునట్లుగా వదలితిని

ఉ. ఒండొకవిల్లు పుచ్చుకొని ♦ యుజ్జ్వలరోష మహానలార్చు లొం
డొండ మొగంబుపై నెగయ ♦ నుర్విచలింప గుణధ్వని సము
ద్దండతఁ దీవ్రమార్గణశ ♦ తంబున నాయరదంబు ముంచె రా
ముండు వియచ్చరప్రకర ♦ ముల్ వెఱఁగందుచుఁ బ్రస్తుతింపఁగన్

టీ. ఒండొకవిల్లు = మఱియొకవిల్లు పుచ్చుకొని ఉజ్జ్వల = మండుచున్న రోషమహానల = రోషమను పెద్దయగ్నియొక్క. అర్చులు = జ్వాలలు ఒండొంటన్ = ఒకటొకటిగా. మోముపై ఎగయన్. వ్యాపింపఁగా గుణధ్వనన్ = అల్లెత్రాటిధ్వనిచే ఉర్వి = భూమి చలింపఁగన్ = వడఁకఁగా వియచ్చర ప్రకరముల్ = దేవసమూహములు వెఱఁగుదుచున్ = ఆశ్చర్యపడుచు ప్రస్తుతింపఁగన్ = పొగడఁగా రాముండు తీవ్రమార్గణశతంబునన్ = కఱకగు పెక్కుబాణములచే సముద్ధతతన్ = మిక్కిలియుగ్రముగా నాయరదంబున్ = నారథమును ముంచెన్.

తా. పరశురాముండు మఱియొకవిల్లు పుచ్చుకొని మండుచున్న రోషమను మహాగ్ని యొక్క మంటలు పైపై ముఖమునం గనఁబడుచుండఁగా వింటినారియొక్క ధ్వనిచే భూమి వడంకుచుండఁగా దేవతలసమూహములు మిక్కిలి యాశ్చర్యపడి స్తోత్రముచేయుచుండఁగా నత్యుగ్రమైన బాణములచే నారథమును ముంచెను

క. ఉఱక మదీయాంగంబులు, గిఱికొన నట్లేయుటయును ♦ గినుక గదిరినన్
మెఱుఁగారు నారసమ్ముల్, దఱచుగ నించితిఁ గడంగి ♦ తద్గాత్రమునన్

టీ. ఉఱకన్ = [illegible] మదీయాంగంబులు గిఱికొనఁగన్ = చుట్టుకొనునట్లు ఏయుటయున్ = బాణములు వేయఁగా కినుక గదిరినన్ = కోపమురాఁగా కడంగి = పూని మెఱుఁగారు నారసమ్ములు = మెఱసెడిబాణములు తద్గాత్రమునన్ = ఆతనిదేహమున తఱచుగన్ = దట్టముగా నించితిన్ = నిండించితి

తా. రాముండు నందువిడువక బాణములు నాకు శోకగలుగునట్లు ప్రయోగింపఁగా నాకును గోపము గలుగుటచే నాయనదేహమున మిక్కిలి ప్రకాశించెడు బాణములు దట్టముగా నాటితిని

తే. ఉచ్చిపోయిన యేటుల ♦ నొలుకు శోణి
తమున సర్వాంగకంబులుఁ ♦ దడిసి యొప్పెఁ
జిగురుఁదఱచునఁ గెంజాయ ♦ మిగిలి చెలువు
వడయు క్రొమ్మావిచాడ్పున ♦ భార్గవుండు

టీ. ఉచ్చిపోయిన = బాణములు నాటిన చోటులన్ ఒలుకు శోణితమునన్ = కాఱుచున్న రక్తముచే సర్వాంగకంబులు = అవయవములన్నియును తడిసి చిగురు తఱచునన్ = దట్టముగనుండు చిగురుచే కెంజాయమిగిలి = ఎఱ్ఱనిచాయ మెండై. చెలువువడయు = సొంపుగానున్న క్రొమ్మావి చాడ్పునన్ = క్రొత్తమామిడిచెట్టువలె భార్గవుండు = పరశురాముఁడు. ఒప్పెన్ = ప్రకాశించెను

తా. బాణములు నాటిపోయినగాయములనుండి కాఱుచున్న నెత్తురుచే మేనంతయుం దడిసి దట్టమగు చిగుళ్లచే నెఱ్ఱనైయున్న లేఁతమామిడిచెట్టువలె రాముండు గనంబడియెను

క. నెత్తురు వడిసిన మూర్ఛా, యత్తుండై సొగయుటను ♦ నాతనిఁ గని యు
ద్వృత్త క్షత్త్రియధర్మో, పాత్తం బగు తేజ మొల్లఁ ♦ బాపై తోఁచెన్

టీ. నెత్తురు వడిసినన్ = కాఱిపోఁగా మూర్ఛాగతుండై = మూర్ఛమునింగి సోఁగ యెుటయయున్ = పడిపోఁగా ఆతనిన్ కని హద్వృత్తి - అతిశయించిన క్షత్రియధర్మోత్సాహంబగు = క్షత్రియవృత్తిచే లభించిన తేజము = ప్రతాపము ఒల్లఁబాటై = ఇష్టములేనిదై తోఁచెన్ = కనంబడెను

తా. దేహమునందలి నెత్తురు వడిసిపోఁగా మూర్ఛితులై పరశురాముండు నేలన వ్రాలఁగని యుగ్రమగు క్షత్రియవృత్తిచే నార్జింపఁబడిన ప్రతాపము దుఃఖహేతువని నాకుం దోఁచెను

వ. అప్పుడు మనంబున నన్ను నేన గర్హించుకొనుచుండితి

ఆ. అంతఁ దెలిసి రాముఁ ♦ డతికుపితాత్ముఁడై
యేఱు పాఱుతెంచు ♦ నెసకమెసఁగ
నప్రమేయశరము ♦ లడరించె నవి సత్వ
రముగ నేను బ్రతిహ ♦ తములు సేసి

టీ. అంతన్ = అంతట తెలిసి = మూర్ఛనుండి తెలిసి రాముఁడు అతికుపితాత్ముఁడై = మిక్కిలి కోపించినవాఁడై ఏఱు పాఱుతెంచు నెసకము = ఒకనది ప్రవాహము తెచ్చునంతటి వృద్ధి ఎసఁగన్ = కలుగుచుండఁగా అప్రమేయ = ఇన్నియని యెంచరాని శరములు = బాణములు అడరింపన్ = వేయఁగా నేను అతిసత్వరముగన్ = మిక్కిలి వేగముతోఁ గూడ ప్రతిహతములు సేసి = పడఁగొట్టి

తా. ఇంతలో రాముండు మూర్ఛనుండి తెలివికివచ్చి మిక్కిలి కోపించి యేఱు ప్రవాహముం దెచ్చినట్లుగా లెక్కింపనలవికాని బాణములు నాపైనేయఁగా నేను మిక్కిలి వేగమున వానినెల్లఁ బడఁగొట్టితిని

క. మరుదస్త్రమేయ గుహ్యా, శరమున వారించె నతఁడు ♦ సరభసముగ ను
ద్ధురశిఖిబాణం బేసిన, గురుఁడు వరుణవిశిఖ నిహతిఁ ♦ గుదియం జేసెన్

టీ. మరుదస్త్రమున్ = వాయవ్యాస్త్రమును ఏయన్ = నేను వేయఁగా అతఁడు గుహ్యకశరమునన్ = గుహ్యకబాణముచే వారించెన్ = అడ్డగించెను సరభసమునన్ = త్వరతో ఉద్ధుర = తీక్ష్ణమగు శిఖిబాణంబున్ = అగ్నిబాణమును ఏసినన్ = ప్రయోగింపఁగా గురుఁడు వరుణవిశిఖ = వారుణాస్త్రముయొక్క నిహతిన్ = దెబ్బచే కుదియన్ = తగ్గునట్లు చేసెన్

తా. వాయవ్యాస్త్రమును నేను బ్రయోగింపఁగా గుహ్యకాస్త్రమేసి దానిని రాముండు పడఁగొట్టెను నేనాగ్నేయాస్త్రమేయఁగా వారుణాస్త్రమేసి గురుండు దాని నార్పెను.

క. ఇమ్మెయి నతఁడును దివ్యా, స్త్రమ్ములు నామీఁద నేయ ♦ రయమునఁ బ్రతిఘా
తమ్మొనరించితి దివిజగ, ణమ్మంబరవీథిఁ గీర్త ♦ నమ్మొనరింపన్

టీ. ఇమ్మెయిన్ = ఇట్లు అతఁడు దివ్యాస్త్రమ్ములు = దేవసంబంధమగునస్త్రములు నామీఁదన్. ఏయన్ అంబరవీథిన్ = ఆకాశమున దివిజగణమ్ము = దేవసమూహము కీర్తన

స్తంభనరింపన్ = పొగడుచుండఁగా రయమునన్ = శీఘ్రమున ప్రతిఘాతమ్మొనరించితిన్ = అది పడఁగొట్టితిని

తా॥ ఇదేవిధమున గురుం డెన్నియో దివ్యాస్త్రములు నాపై నేయఁగా నాకాశమునం దిరుగుదేవతలు నన్నుం బొగడుచుండఁగ గురునిబాణములను వేగమునం బడఁగొట్టితిని.

తే॥ రాముఁ డంత్యకాలానలో ♦ ద్దామలీల
మండి నాయురస్థలి యొక్క ♦ మార్గణమున
నేసె నంతంత నున్నము ♦ నీశ్వరులును
గాశిరాజు కన్యకయును ♦ గడఁగి యార్వ

టీ॥ రాముఁడు అంత్యకాలానల = ప్రళయకాలాగ్నివలె ఉద్దామలీలన్ = అడ్డులేని రీతిని మండి నాయురస్థలమున్ = నారొమ్మున అంతంతనున్న మునీశ్వరులును కాశిరాజ కన్యకయున్ కడఁగి = పూని ఆర్వన్ = కేకలువేయఁగా ఒక్కమార్గణమునన్ = ఒక్క బాణముచే ఏసెన్ = కొట్టెను

తా॥ ప్రళయకాలమందలి యగ్నివలె మండిపడి పరశురాముండు నారొమ్మునం గలుగు నొక్కబాణమేసెను కాశిరాజకన్యకయును నాయంబయును నచటనుండిన మునులును సంతోషమునం గేకలిడిరి

ఆనిశితాస్త్రం బెయ్యది, యో నాకుం దెలియ దది మ ♦ హోగ్రత నాటం
గా నొచ్చి పడితి నరదము, పై నప్పుడు సూతుఁ డచటు ♦ వాపె రథంబున్

టీ॥ ఆనిశితాస్త్రంబు = ఆకఱకుబాణము ఏయ్యదియో = ఏదియో నాకుం దెలియదు అది మహోగ్రతన్ = మిక్కిలి తీక్ష్ణముగా నాటంగాన్ = గ్రుచ్చుకొనఁగా అరదముపైన్ నొచ్చి పడితిన్ రథంబున్ సూతుఁడు ఆచోటు వాపెన్

తా॥ ఆకఱకగు బాణమెద్దియో నాకుం దెలియదు మిక్కిలి యుగ్రమై యది నన్నుం దాఁకఁగాఁ దేరుపై నేను మూర్ఛపోయిపడితిని నారథసారథి నన్నచ్చటనుండి తొలఁగ రథముం దోలుకొని పోయెను

తే॥ చేతనుండ నయి యేను మ ♦ త్సూతుఁ గినిసి
రాముఁ డున్నెడ కప్పుడు ♦ క్రమ్మఱంగ
రథముఁ దోలించి బాణప ♦ రంపరా ని
మగ్నుఁ జేసితి నంబ నె ♦ మ్మనము దలఁక

టీ॥ చేతనుండనై = ప్రజ్ఞ వచ్చినవాఁడనై ఏను మత్సూతున్ = నాసారథిని కినిసి = కోపించి రాముఁడు ఉన్నెడకున్ = ఉన్నచోటునకు. అప్పుడు. క్రమ్మఱంగన్ = మరల. రథమున్ తోలించి అంబనెమ్మనముదలఁకన్ = అంబమనస్సు భయమందునట్లు బాణపరంపరా = బాణముల సమూహమున. నిమగ్నున్ = మునిఁగినవానిఁగా. చేసితిన్.

తా. కొంతసేపటికిం దెలివిరాఁగా సారథమును దప్పించుకొని వచ్చినందుకు సారథిని గోపించి రాముం డున్నచోటునకు రథము మరలించి యంబ నను వణంకునట్లుగా బాణపరంపరలచే గురువిము చితిని

వ ఇట్లు బహుప్రకారంబులం బోరుచుఁ బ్రొద్దు గ్రుంకినప్పుడు రణంబు నుపసంహరించుచు రేపకడఁ దొడంగుచుం బెనంగ నిరువదిరెండు దివసంబులు చెల్లిన మఱునాఁటి కయ్యంబున నేనునం గడంగి

టీ ఇట్లు బహుప్రకారంబులన్ = అనేకవిధముల పోరుచున్ ప్రొద్దు గ్రుంకినప్పుడు రణంబున్ = యుద్ధమును ఉపసంహరించుచున్ = చాలించుచు రేపకడన్ = ప్రొద్దున తొడంగుచున్ = ప్రారభించుచున్ పెనంగన్ = యుద్ధము సేయుచుండఁగా ఇరువదిరెండు దివసంబులు చనినన్ = పోఁగా మఱునాఁటికయ్యమునన్ నేను కడంగి = పూని

తా ఇట్లు పెక్కువిధముల యుద్ధము సేయుచు రాత్రి కాఁగాఁ జాలించుచు నుదయమున మరల నారంభించుచుఁ బోరాడఁగా నిరువదిరెండుదినంబులు చనియెను మఱునాఁటి యుద్ధమున నేను బ్రారంభించి

క కడుఁ బెట్టిదముగఁ గదియం, బడి హయములు నొవ్వ ధనువు భగ్నంబుగఁ జేద్పడి సారథి దెరలఁగఁ దన,యొడలు సినుఁగ నేసినను మహోద్ధతి గురుఁడున్

టీ కడున్ = మిక్కిలి బెట్టిదముగన్ = కఠినముగా కదియంబడి వేగంబోయి హయములు నొవ్వన్ = గుఱ్ఱములు నొచ్చునట్లున ధనువు భగ్నంబుగన్ = విల్లు విఱుగునట్లున చేద్పడి = నొచ్చి సారథి తెరలన్ = చలించునట్లును తనయొడలు = ఆయనదేహము చినుఁగ నేసినన్ = రంధ్రము పడునట్లుగొట్టఁగా మహోద్ధతిన్ = మిక్కిలి వేగముతో గురుఁడున్ = రాముండును

తా మిక్కిలి కఠినతతో సమీపించినవాఁడనై గుఱ్ఱముల నొవ్వంగొట్టి చేతివిల్లు విఱుగంగొట్టి నొచ్చినవాఁడై సారథి వణంకునట్లుచేసి గురునిదేహము రంధ్రములు పడునట్లు మిక్కిలి దర్పముతోనే వేయఁగా నాయన

క ఒక శక్తి నైవ నతికితి,నకుటిలముగ శక్తిదశక మడరించిన స్రుక్కక త్రుంచితి బహుశక్తుల, నికరము పరగించినం దు నిమిత్తెం బెలుచన్

టీ ఒకశక్తిన్ వైవన్ నతికితిన్ అకుటిలముగన్ = వంకర శక్తిదశకమున్ = పది శక్తులను అడరించినన్ = వేయఁగా స్రుక్కక = లోఁబడక త్రుంచితిన్ బహుశక్తుల నికరమున్ = సమూహమును పరగించినన్ = వేయఁగా పెలుచన్ త్రుంచితిన్

తా గురుండు నాపై నొకశక్తిని వేయఁగా దానినిఖండించితిని బదింటిని వేయఁగా వాని నతికితిని పెక్కింటిని వేయఁగా వానినెల్లఁ ద్రుంచితిని

క విస్మయము నొందు భార్గవు, నస్మత్కర మఘుడు రాఘు వారూఢముగా సస్మితుఁ డనగుచుఁ బటుదీ, ప్తిస్మేరాస్త్రముల నెపితం బరపరిశుఁగాన్

టీ అస్మత్కారము = నాచెయ్యి లాఘవాతిశయము గాన్ = చేసుకొనిన కాఁగా స స్మితుఁడనగుచున్ = నవ్వుతోఁ గూడినవాఁడనై దీప్తి స్మేరాస్త్రములన్ = కాంతిచే వెలుంగుచున్న బాణములచేత విస్మయము నొందు భార్గవున్ = ఆశ్చర్యపడుచున్న పరశురామునిఁ పరవశుఁగాన్ = మూర్ఛ నొందునట్లు ఏసితిన్ = బాణములు ప్రయోగించితిని

తా నాచేయి గట్టిదనము మిక్కిలి వేగమునను జూచుచు సంతోషించినవాఁడనై మిక్కిలి ప్రకాశించుచున్న బాణములచేత నాశ్చర్యమునఁ జెలుచున్న గురుండు మూర్ఛన్ మునుంగునట్లు గొట్టితిని

వ ఇట్లు తండు మూర్ఛిల్లిన మునిజనంబులును నంబయును నధిక శోకసమాకులత్వంబు నొంది హాహాకారంబులు సెలంగఁ బొదివి రంత

తా ఇట్లు గ్రబాణములచే గురుండు మూర్ఛిల్లఁగా నచ్చటి మునిసమూహములు నంబయును మిక్కిలి శోకమున మునింగి హాహాకారములు సేయుచుండఁగా

ఆ తెలిసి భార్గవుండు ♦ దృఢతీవ్రనారాచ
పంక్తి గురిసి నన్నుఁ ♦ బారవశ్య
మంది నేల కొఱగు ♦ నట్లుగా జేసి మ
త్సూతు మస్తకంబుఁ ♦ దునియ నేసె

టీ తెలిసి = తెలివివచ్చి, భార్గవుండు దృఢతీవ్రనారాచపఙ్క్తిన్ = కఠినమై వేగముగల బాణముల సమూహమును గురిసి నన్నున్ పారవశ్యమంది = స్మృతి తప్పి నేలకున్ ఒఱగునట్లు చేసి మత్సూతుమస్తకంబున్ = నాసారథి తలను తునియ నేసెన్ = తెగునట్లు కొట్టెను

తా మూర్ఛ తెలిసి గురుండు దృఢమై తీవ్రమైనట్టియు బాణసమూహములు గురిసి నన్ను నేల కొఱగునట్లు మూర్ఛ ముంచి నాసారథి తల తెగనేసెను

క అట్టియెడ నెనమండ్రు విప్రులు సమానవయోరూపంబుల నొప్పువారలు నన్నెత్తి సేద దేర్చి రథంబుపయిం బెట్టి గగనగమనంబునం బోయి రంతకు మున్న మందాకిని మున్ను నాకన్న చందంబున నొగలకయ యుండి నదీయరథ్యంబు పగ్గంబులు ధరియించి యున్నయది యేనునుం గనుంగొని నమస్కరించిన దీవించి చనియె వెండియు

టీ అట్టియెడన్ = ఆసమయమున ఎనమండ్రు - ఎనిమిదిమంది విప్రులు = బ్రాహ్మణులు వయోరూపంబుల నొప్పువారు = వయస్సుచేతను రూపముచేతను సమానమైనవారు నన్నున్ ఎత్తి సేదదేర్చి = శ్రమనుండి దేర్చి రథంబుపయిం బెట్టి గగనగమనంబునన్ = ఆకాశంబున పోయిరి అంతకుమున్న మందాకిని నాకన్నరూపంబునన్ = నేను జూచియుండినట్లె నారథంబు నొగలపైనుండి నదీయరథ్యంబుల = గుఱ్ఱములయొక్క పగ్గంబులన్ ధరియించి = పట్టుకొని ఉన్నయది = ఉండినయామె ఏను కనుంగొని = చూచి నమస్కరించినన్ = మ్రొక్కఁగా దీవించి చనియెన్, వెండియున్ = పిమ్మట

తా॥ అట్లు నేను మూర్ఛనొందియుండగా ... పరశురాముడు ... బ్రాహ్మణులు ... వారియిరువురకును ... పూర్ణగాపెండ్లుగా ... మొక్కులకు ... వెంటనే ... మొక్కులతో ...

భీష్మునకు వసువులు ప్రస్వాపనాస్త్రమను మోహనాస్త్రం బిచ్చుట

క॥ సారథ్యంబున నేయుచు, దీరత వాకొంచి రామునకు దేవప్రోక్తం
బా స్వాపాస్త్రంబు ... తెలిపి, ... బోధించి ... నులు రావరి ...

టీ॥ సారథ్యంబున నేయుచు = రథము నడుపుచు ... తత్వార్థించి = ... రామునిపై తోడ = ... సురావళి = దేవతాగణము ... పాపాల = ... దంగా స్వాపాస్త్రంబు = ... చక్కగ = ... నిర్మించి ... రించితిని = ఆటగాంచితిని

తా॥ రథమును నేనే నడపుచు ధైర్యము విడువక దేవతలు పొగడునట్లు మిక్కిలి యుగ్రములగు బాణములచే నా నేర్పంతయుం జూపుచుం బోరాడుచు టని

వ॥ ఇవ్విధంబునం బోరి సూర్యాస్తమయం బగుటయు నెప్పటియట్ల యని యే నా రాత్రి యేకాంతంబున పక్కశయ్యయందుండి సురభూసురవర్గంబుం దలంచి భక్తిం బ్రణామంబు లొనర్చి పరశురాముని జయింపరాదయ్యెను దినంబులు పెక్కు లనియు ... నన్ను నెవ్విధంబున ... రక్షించెదరో ... ప్రార్థించి నిద్రించుచుండగాం బగలు నన్నెత్తి రథంబునం బెట్టిన యెనమండ్రు ప్రభాకరసమయంబున ...

టీ॥ ఇవ్విధంబునం బోరి ... సూర్యాస్తమయంబగుటయు = ... ఎప్పటి యట్ల చని ఆరాత్రి ఏకాంతంబునన్ = ఒంటరిగా పరశయనంబునన్ = పక్కల పాన్పుపై ఉండి సురభూసుర వర్గంబులన్ తలంచి భక్తిన్ = వినయముతో ప్రణామం బులుచేసి = మొక్కి పరశురాముని జయింపరాదు దినంబులు పెక్కులు చనియెన్ = అనేకములు జరిగినవి అతనిన్ ఆజిన్ = యుద్ధమున జయించుట కనుగునేని మీరు నా కున్ తోంచి = కనంబడి ఉపదేశింపవలయును = ఉపదేశింపవలయును అని ప్రార్థించి నిద్రిం చుచుండగా పగలు నన్నున్ ఎత్తి రథముపైన్ పెట్టిన యెనమండ్రు ప్రభాకరసమ యంబునన్ = తెల్లవారుసమయమున కలలోనన్ వచ్చి

తా॥ ఈవిధముగాం బోరాడి సూర్యాస్తమయ మగుటయు మునుపటివలెనేగి యా రాత్రి యొంటరిగా పక్కలపానుపైం బరుండి దేవతల బ్రాహ్మణుల సమూహముల నుద్దేశించి భక్తితో నమస్కరించి పరశురాముని జయింపరాకయున్నది దినంబు లిరువదిరెండుగడచినవి యుద్ధమున నేను జయించునట్టి భాగ్యముగలదేని మీరు నాకుం బ్రత్యక్షంబై నన్నాదరింపవల

యునని ప్రార్థించి నిద్రించుచుండఁగా వేఁగుజామునం బగులు నన్నెత్తి రథంబునఁ బెట్టి యా విప్రులాత్త్ము లెనిమిదిమందియు స్వప్నమున నాకుం గనంబడి

తే. నీవు నేమును నొక్కటి ♦ నీకు వెఱవ
నేల గాంగేయ రాము జ ♦ యించునట్టి
శరము సమ్మని మోహనా ♦ స్త్రంబు నాకు
నిచ్చిపోయిరి క్రమ్మఱ ♦ నెక్కడేని

టీ. నీవును ఏమును ఒక్కటి గాంగేయ నకుఁ వెఱవనేల = భయపడనేల రాముఁ జయించునట్టి శరము = బాణము సుమ్ము అని మోహనాస్త్రంబుఁ నాకుఁ ఇచ్చి క్రమ్మఱఁ = మరలి ఎక్కడేని చనిరి ఎక్కడకో పోయిరి

తా. నీవును మేము నొక్కటే నీవు భయపడకుము ఇది రాముని గెలుచు బాణము సుమాయని మోహనాస్త్రము నాకిచ్చి వారువచ్చిన చోటునకుం బోయిరి

వ. ఏను మేల్కాంచి సంతోషించి యమ్మంత్రస్వరూపంబును బ్రయోగోపసంహార ప్రకారంబులును జిత్తంబున నిలిపికొనుచుఁ గాలోచితకృత్యంబులాచరించి యొక్కసారథి నంగీకరించి యరదంబు పూన్పించి సన్నద్ధుండనై సత్వరంబుగా సమరంబున కరిగినం బరశురాముండును

టీ. ఏను మేల్కాంచి = మేలుకొని సంతోషించి యమ్మంత్రస్వరూపంబును = ఆమోహనాస్త్రముయొక్క స్వరూపము ప్రయోగ - వేయుట ఉపసంహార = వెనుకకాకర్షించుటయొక్క ప్రకారంబులు = క్రమములు చిత్తంబునఁ నిలిపికొని - ఉంచుకొని కాలోచితకృత్యంబులు = సమయమునకుం దగునపని ఆచరించి - చేసి ఒక్కసారథిఁ = క్రొత్తరథసారథిని అంగీకరించి = తెచ్చుకొని అరదంబు పూన్పించి సన్నద్ధుండనై = సిద్ధపడినవాఁడనై సత్వరంబుగాఁ = త్వరతో సమరంబునకుఁ అరిగినఁ = పోఁగా పరశురాముఁడును

తా. నేను నిద్దురనుండి మేలుకొని సంతోషించి యామంత్రముయొక్క రూపమును దానిని బ్రయోగించునట్టియు నివర్తించునట్టియు క్రమమును మనస్సున నుంచుకొని యాకాలమునం జేయవలయుపనులు చేసి మఱియొకసారథిం బుచ్చికొని వాఁడు రథంబు నమర్పఁగా సిద్ధపడినవాఁడనై శీఘ్రమున యుద్ధమునకుం బోఁగా పరశురాముండును

క. నిన్న సగ మచ్చి పోయితి, యున్నయది యు నేఁడు దీర్చి ♦ యుడిపెద నీగ
ర్వోన్నతి నింకెటఁ బోయెదు, నన్ను నెఱుఁగ వెట్టు లనుచు ♦ నాపైఁ గవిసెన్

టీ. నిన్నఁ అరచచ్చిపోయితి = సగముచచ్చిపోతివి ఉన్నయరయుఁ = మిగిలినసగమును నేఁడుదీర్చి = నేఁడుముగించి నీగర్వోన్నతిఁ = నీపొగరుయొక్క పెంపును ఉడిపెదఁ = లగ్గింతును ఇంకఁ ఎటఁబోనగుఁ = ఎక్కడకేగవచ్చును ఇట్టిఁడు = ఇట్టివాఁడనగు నన్నుఁ ఎఱుఁగవెట్టు అనుచుఁ నాపైఁ కవిసెఁ = సమీపించెను

తా. నిన్న సగము చచ్చిపోయితివి మిగిలినసగమును నేఁడు ముగియును ఇంకెక్కడకుం బోఁగలవు. నేనిట్టివాఁడనని నీవెఱుంగవా యని సమీపించెను.

క కవిసినఁ గడంగి యేనును, గవియఁ జిత్తె నం వెల్లిఁ • గడఁ గూర్చి త ఫా •
ర్గవు డును మద్గాత్రంబున, వివిధాస్త్రవ్రతతి నించి • వెగ డొందించెన్

టీ కవిసినన్ కడంగి = పూని కడఁగూర్చెన్ = పిక్కిలి యుగ్రము — పవెల్లి = బాణముల వెల్లువ కవియఁ చితిన్ = క్రమ్మించితిని ఫార్గవుఁడున్ = పరశురాముఁడును మద్గాత్రంబునన్ = నా దేహమున వివిధాస్త్రవ్రతతిన్ = నానాబాణముల సమూహమును నించి = నిండించి వెగడొందించెన్ = భయముపుట్టించెను

తా నేను సమీపించి పిక్కిలి యుగ్రమగు బాణములు గురునిపై వైచితిని అయన యు నాదేహమున నానావిధబాణములు నిండించి భీతిని గలిగించెను

వ ఏనుం గోపించి

తే రయము మెఱయంగ నొక్క నా • రసము ఫాల
దేశమునయందు నాటించి • తీవ్రశక్తి
నురము వైచినఁ దూఁగాడి • యొఱగ నూఁది
పట్టి యకృతవ్రణుఁడు దెచ్చె • బరశురాము

టీ రయము = వేగము మెఱయంగన్ ఒక్క నారసము = పెద్దబాణము ఫాలదేశమునయందు = ముఖమున నాటించి = గ్రుచ్చి తీవ్ర = తీక్ష్ణమైన శక్తిన్ = శక్తిచేత ఉరమున్ = ఱొమ్మున వైచినన్ — కొట్టఁగా తూఁగాడి యొఱగన్ = మూర్ఛవచ్చి వ్రాలఁగా అకృతవ్రణుఁడు = అనుశిష్యుఁడు పట్టి = పట్టుకొని పరశురామున్ తెచ్చెన్ — తొలిఁగి తెచ్చెను

తా వేగమున నొక పెద్దబాణమును గురునినుదుట నాటించి శక్తిచే ఱొమ్మున కొట్టఁగా నాయన మూర్ఛన్ మునింగి వ్రాలెను శిష్యుండును సారథియునగు నకృతవ్రణుఁ డాయన పడకుండఁ బట్టుకొనెను

క అప్పుడు దెప్పిఱి కన్నుల నిప్పులు రాలంగ నన్ను • నిశ్చలదృష్టిం
దప్పక చూచి యలఁతి నవ్వు, న బ్రహ్మాస్త్ర మాతఁ • డు [illegible] నేసెన్

అప్పుడు తెప్పిఱి = స్మృతివచ్చి కన్నులన్ నిప్పులు రాలంగన్ నన్నున్ = [illegible] నిశ్చలదృష్టిన్ = చలింపనిచూపున తప్పకచూచి అలఁతి నవ్వు = చిన్నవవ్వు [illegible] బ్రహ్మాస్త్రమున్ ఉగ్రతన్ = కోపముతో ఏసెన్

తా అంతట నాగురుండు మెల్లఁగఁ దెలివివచ్చి కన్నుల నిప్పులు రాలునట్లు నన్ను గట్టిగాఁ జూచి కొద్దిపాటి నవ్వుతోడ బ్రహ్మాస్త్రము నాపైనసెను

క తెగఁగొని బ్రహ్మాస్త్రము నేఁ, దగ నేసిన నొకటి నొకటి • దార్కొని రెంటన్
గగనం బంతయుఁ దేజ, స్థగితముగాఁ జేసె సురలు • దైత్యులుఁ గలఁకన్

టీ. తెగఁగొని = విడచినవాఁడై బ్రహ్మాస్త్రము = బ్రహ్మాస్త్రమును ఏన్ = నేనును తగన్. ఏసినన్ ఒక్కటొకటి తార్కొని = సమీపించి రెండున్ సురలు. దైత్యులు =

రాక్షసులు తలంకఁగన్ = భయపడునట్లు గగనాంతరమున్ = ఆకాశమంతయు తేజస్ఫురితముగాఁ జేసెన్ = కాంతిచే వ్యాపించినదిగాఁ జేసెను

తా. అశ్వత్థామ బ్రహ్మాస్త్రము వేయఁగా నేను బ్రహ్మాస్త్రమే ప్రయోగించితిని. రెండును నొకటొకటి ముట్టుకొని యాకాశమున దేవతలు రాక్షసులు భీతిల్లునట్లు మండసాఁగెను

తే. సకలభూత సంక్షోభ సం ♦ జనకమైన
యట్టియెడఁ గని యిది దఱి ♦ యని తలంచి
మోహనాస్త్ర సమంచితా ♦ వాహనంబు
సేయుటయును జరాచర ♦ శ్రేణి మ్రోగె

టీ. సకలభూత = సర్వజంతువులకును సంక్షోభ = క్షోభమును సంజనకము = పుట్టించునది అయినయట్టియెడన్ = అయినసమయమున కని = చూచి ఇది తఱియని = సమయమని తలంచి మోహనాస్త్రసమంచితావాహనంబు = మోహనాస్త్రము నాకర్షించుట చేయుటయున్ = చేయఁగా చరాచరశ్రేణి = ప్రాణములుకలట్టియుఁ బ్రాణములేనియట్టియు భూతములన్నియు మ్రోసెన్ = ధ్వనించెను

తా. బ్రహ్మాస్త్రములు రెండింటిచేతను లోకమునకు భీతికలిగియుండఁగ నప్పుడె తగిన సమయమని మోహనాస్త్రమును దలంచి సిద్ధపఱచితిని. ఇతరలోకాంతరంబుల ప్రాణులున్నవియు లేనియునగు సర్వభూతములు మాఱుమ్రోగెను

వ. అప్పు డందంబు

క. [illegible] గురుగుణ మోహనాస్త్రము, [illegible] ♦ నేగించు న
య్యెడ నేఁగుదెంచి నాండ్రుఁ, [illegible] ♦ యిట్లను నాతోన్

టీ. [illegible] మోహనాస్త్రమున్ విడవకుము అనునెలుఁగు [illegible] = అశరీరవాణితోడను [illegible] ఏగుదెంచి = వచ్చి ఎడపడక = ఆలస్యము [illegible] = కొంచెమేనియు తడవు లేక నాతోన్ ఇట్లనెన్

తా. మోహనాస్త్రమును వేయుము వేయుము అను శబ్దము వినవచ్చెను దానివెంటనె [illegible] నరుదెంచి నాతో నిట్లనియెను

క. గురునకు నవమానము ని, ష్ఠురవృత్తిం జేసె దీవు ♦ చూచితిమే యి
ప్పురుషునకుఁ బరుసపునడవడిఁ, గురువంశప్రభవ యిట్లు ♦ గూడునె చేయన్

టీ. కురువంశప్రభవ = కురువంశమునఁ బుట్టినవాఁడా గురునకున్ అవమానమున్ నిష్ఠురవృత్తిన్ = కఠినవృత్తితో ఈవు = నీవు చేసెదు = చేయుచున్నావు ఇప్పురుసునన్ = ఇట్లు పరుసపు = కఠినమగు నడవడి చూచితిమే = చూచియున్నామా ? ఇట్లు చేయం గూడునె

తా. కురునివంశమునం బుట్టినవాఁడా! గురునకవమానమగు కార్యమును నిర్దయుఁడవై చేయం దలంచితివి ఇట్టివ్యవహారమునడత నెక్కడను జూచినదిలేదు యోగ్యుఁడవగునీ విట్లు చేయం దగునా.

వ. అని సువ్యక్తంబుగాఁ జెప్పి

క. వీరె సుర లాకసంబున, గారవమున బుద్ధి సెప్ప గా నీకపుడుం
దారేగుదెంచి రని కన్నారంగాఁ జూపె నాకు నయ్యెడ నంత్రన్

టీ. వీరె ఆకసమునన్ = ఆకాశమున వసువులు - తాంబివారు గారవమునన్ = ప్రేమచె బుద్ధిసెప్పఁగాన్ తారు = తాము ఎకడకున్ ఏగుదెంచిరి = వచ్చిరి అని అమ్మెన మంత్రన్ కన్నారన్ = కన్నులనిండ చూపెన్

తా. ఇదిగో నకుం గావలసినవారగు వసువులను ప్రేమచే నీకు బుద్ధి చెప్పుటకై యాకాశమున వచ్చియున్నారని నాకుం జూపెను

వ. ఇవ్విధంబున నెప్పటివిప్రవరుల సన్నిధిసేసి నన్నుం జూచి నగుమొగంబులతో నెఱుఁగిన వారపోలె నిట్లనిరి

తా. నాకు స్వప్నమునం దోఁచిన బ్రాహ్మణోత్తములు సమీపించి నవ్వుమన్న మోములతో నన్నెఱుంగనివారివలె నిట్లనిరి

క. నారదముని త్రైలోక్య స, మారాధ్యుం డితని యుక్తు లాగమవాక్యో
దారములు వినుము వినిం, గూర్చి తరాటింపఁ దగదు గురువిషయమునన్

టీ. నారదముని త్రైలోక్య = మూఁడు లోకముల వారిచేతను సమారాధ్యుండు = పూజింపఁబడఁదగినవాఁడు ఇతని యుక్తులు = ఈయనమాటలు ఆగమవాక్య = వేదవాక్యములవలె ఉదారములు = గౌరవింపఁ దగినవి వినుము గురువిషయమునన్ = గురుప్రసంగమునందు పనిలో తరాటింపఁదగదు = తీక్ష్ణముగా నుండఁగూడదు

తా. నారదమహాముని మూఁడులోకములవారిచేతను పూజింపఁదగినవాఁడు ఈయనమాటలు వేదములలోని వాక్యములవలె గౌరవింపఁదగినవి విని శ్రద్ధతో వినుము గురువులవిషయమునం గఱకుందనము చూపరాదు

వ. అనిన విని యేను సమ్మోహనాస్త్రం బేయుటయుడిగి బ్రహ్మాస్త్రంబు దీపింపం జేసితి నప్పుడు జామదగ్న్యుం డదియెల్ల నెఱింగి యోటమి యెక్కొంచుకొని చలంబు మిగిలియున్నం దజ్జనకుండు జమదగ్నియుఁ దదీయపితృవర్గంబును నతనికి సన్నిధిసేసి వేఁడికొని శాంతవచనంబులం దేర్చి యిట్లనిరి

టీ. అనినన్ విని ఏను సమ్మోహనాస్త్రంబున్ ఏయుట ఉడిగి బ్రహ్మాస్త్రమున్ = వేసియుండిన బ్రహ్మాస్త్రమునె దీపింపన్ = ప్రకాశించునట్లు చేసితిన్ అప్పుడు అదియెల్ల జామదగ్న్యుండు = రాముఁడు ఎఱింగి ఓటమి = అపజయమున్ ఎక్కొంచికొని చలంబుమిగిలి = ద్వేషమెపూని ఉన్నన్ తజ్జనకుండు జమదగ్నియున్ తదీయపితృగణంబును = ఆయనయొక్క పితృదేవతలసమూహమును సన్నిధిచేసి = చేరవచ్చునట్లుచేసి వేఁడికొని శాంతవచనంబులన్ = ఊరటమాటలచే తేర్చి = దారికిందెచ్చి ఇట్లనిరి

తా. నాకుం గావలసినవారగు వసువులమాట విని సమ్మోహనాస్త్రంబు వేయుట మాని మున్నుప్రయోగించియుండిన బ్రహ్మాస్త్రము నే తీవ్రముచేసితిని పరశురాముండీ జరిగినవృత్తా

శేముం డెలిసికొని తానోడినట్లె భావించికొనియు నాగ్రహముమాత్రము తగ్గింపక యుండ టం గని తండ్రియగు జమదగ్నిమహాముని యుం దనపితృగణంబును రామునకుం జేరందెచ్చి వారలం బ్రార్థించి యొడుకున కూరటమాటలు చెప్పించెను వారలు మఱియు నిట్లనిరి

క విసుము వసుమూర్తి యీతం, డనన్యసామాన్య తేజుం డాహవభూమిన్
మనకు జయింప వశమె భీ, ష్మని విప్రుని కగునె రోషమును మత్సరమున్

టీ వినుము ఇతండు వసుమూర్తి = దేవత అనన్యసామాన్య తేజుండు = ఇతరులకెవ్వరికినిలేని ప్రతాపముగలవాండు భీష్మునిన్ ఆహవభూమిన్ = యుద్ధభూమియందు జయింపఁగన్ మనకున్ వశమె = సాధ్యమా! రోషమున్ = కోపమును మత్సరమున్ = ద్వేషమును విప్రునకగునె = బ్రాహ్మణునకుం దగునా

తా ఈభీష్ముం డొకదేవత లోకమున నెవ్వరికిలేని ప్రతాపముం గలవాండు ఈయ నను యుద్ధభూమియందు జయింప మనకు సాధ్యముగాదు బ్రాహ్మణునకుఁ గోపమును ద్వేష మును దగునా?

తే సంగరముసేఁగు నారాయణ సఖుఁడు నరుఁడు
సవ్యసాచి నా నింకొకజన్మ మొంది
యతని వధియించు గాని త త్కతరజనము
లకు నసాధ్యుండు భీష్ముండా జంబులోన

టీ సంగరమున్ = యుద్ధమును ఉడుగు = చాలింపుము నారాయణసఖుఁడు నరుఁడు = ఆనఋషి సవ్యసాచి నాన్ = సవ్యసాచియనుపేరున ఇంకొకజన్మమొంది ఇతనిన్ వధియించున్ కాని, తత్కతరజనములకున్ = మఱియొకరికి భీష్ముఁడు ఆజంబులోనన్ = యుద్ధమున. అసాధ్యుండు = లోఁబడువాఁడు గాఁడు

తా యుద్ధము చాలింపుము నారాయణునకు మిత్రుఁడగు నరుఁడనుఋషి సవ్యసాచి యనుపేరున నింకొకజన్మ మెత్తంగలవాఁడ భీష్మునివధించుగా యుద్ధమున మఱియెవ్వరికిని లోఁ బడువాఁడుగాఁడు

వ అనిన నతండు పోక పెనంగిన వెండియు ననేక ప్రకారంబులం జెప్పి యమ్ము నులు నాకడకుంజనుదెంచి యుపశమనవాక్యంబులు పలికి జామదగ్న్యతోడం దమయాడినమాటలు దెటపఱచి యప్పుడు పొడనూపినజాహ్నవియుం దారు బహువిధంబుల నన్ను ననునయించి భార్గవుపాలికి నమ్మహాదేవిం దోడ్కొని యరిగియుం గ్రమ్మఱ మత్సమీపంబునకు వచ్చియు నెట్టకేలకుం జలం బుడి పిన నేమిడువురమును దివ్యాస్త్రంబు లుపసంహరించి సమరంబుడిగితి మట్టి యెడ నయ్యోనమంద్రువిప్రులుం జేరి నాతో నిట్లనిరి

టీ అనినన్ అతఁడు పోక పెనంగినన్ = పోరాడుచుండఁగా వెండియున్ = మఱియు అనేకప్రకారంబులన్ చెప్పి. ఆమునులు నాకడకున్ చనుదెంచి. ఉపశమనవా క్యంబులన్ = చల్లనిమాటలను. పలికి. జామదగ్న్యతోడన్ = పరశురామునితో. తమయాడిన

మాటలు చేటపఱచి అప్పుడు పొడసూపినన్ = కాన్పించగా జాహ్నవియున్ = గంగ యును తారున్ = తాము న బహువిధంబులన్ నన్నున్ అనునయించి = ఉద్రేకపఱచి వృ ద్ధు పాలికిన్ = రాముని దగ్గఱకు అమ్మహాదేవితోడ్కొని వచ్చి క్రమ్మఱన్ = మరల మత్సమీపంబునకున్ వచ్చి ఎట్టకేలకున్ = కడకు మెల్లన్ = గ్రక్కున నుడిపినన్ = తగ్గింపఁగా ఏను ఇరువురము దివ్యాస్త్ర ములు-దివ్యబాణములు ఉపసంహరించి మాని సమరంబున్ = యుద్ధము ఉడిగితిమి అయ్యెనమ ప్రు ప్రులున్ ... నాతో నిట్లనిరి

తా అని జమదగ్ని చెప్పినను జాలింపక పోరాడుచుండఁగా గంగయు ... ములతో చెప్పి యామునులు నాకడకు వచ్చి శాంతిమాటలు చెప్పి రామునితోఁ దాము చెప్పినమాటలును నాకుఁ జెప్పి నా కన్నులకగపడి గంగయుం దామును పెక్కువిధముల నన్ను శాంతపఱచి గంగా దేవిని రాముని దగ్గఱకుం బిలుచుకొని మరల నాకడకు వచ్చి మెల్లగా ... మాన్పఁగా నిరువురము ప్రయోగించియున్న దివ్యబాణములు నివర్తింపగా వసువులు ... నాతో నిట్లనిరి

ఆ. గురుఁడు బ్రహ్మవిదుఁ ... కుంఠిత తేజుండు ।
పరశురాముఁ డతని పాలి కీవు
భక్తి మెఱయ నేగి ప్రణమిల్లి తదనుగ్ర
హంబు వడయవలయు ననఘ యిప్పుడు

టీ. గురుఁడు = ఆచార్యుఁడు బ్రహ్మవిదుఁడు = అధ్యాత్మస్వరూపము నెఱింగినవాఁడు అకుంఠిత = తగ్గని తేజుండు = వర్చస్సు గలవాఁడు పరశురాముఁడు అతని పాలికిన్ = అతని దగ్గఱకు ఈవు = నీవు భక్తిమెఱయన్ ఏగి ప్రణమిల్లి = మ్రొక్కి యిప్పుడు తదనుగ్ర హంబున్ = ఆయనదయను పడయవలయున్ = పొందవలయును

తా. పాపము లేనివాఁడా! పరశురాముండు ... యాచార్యుండు పర మాత్మస్వరూపము నెఱింగినవాఁడు విశేషము ప్రతాపము గలవాఁడు ... భక్తితోఁ బోయి సాగిలపడి మ్రొక్కి యిపుడు ... సంపాదింపవలయును

వ. అని చెప్పి యంతనికడకుం దారును నారదమునీశ్వరులు ... ప్రము ఖులును భాగీరథియును జని నీశిష్యుండు ... గంగ గునె వాఁడు దగవుమాలిన-నీఁ జేయుఁ ... విరోధి గాఁడు వానిం గరుణింపుమని తెలిపి నన్నుం బిలిచి ... యోగిమహాత్మునకు సాష్టాంగ దండప్రణామంబు సేసిన నతండు ... గ్రుచ్చియెత్తి కౌఁగిలిం చికొని గాంగేయా నీశక్తికి భక్తికిం బ్రీతుండనైతినని సస్నేహంబుగా సంభా వించి యంబ నవలోకించి నన్ను భీష్ముండు గెలిచె నావలన నయ్యెడు నీయిం తియ నివింక నీకుం జూడంబోలెనగతిం బొమ్మనిన నమ్మానిని దేవా యిట్టి ద నీయొప్పినంతయుం జేసితి నీచేతంబోకున్న నేమిసేయుదు నేను గపంబు పెంపున భీష్ముని వధించెద జన్మాంతరంబున నైననుం జలంబు సాధ్యంబుసేయుదు నటుసూడుమనిపలికి పోయెఁ దదనంతరంబ యమ్మునిజన పితృదేవతాసమూ

హంబును భృగునందనుఁ డన్న నా మంత్రణంబు సేసి యంతర్ధానంబు సేసె భార్గవుండును దన్ను వీడ్కొలిపి మున్న దనతో వచ్చిన తపోధనవర్గంబుం దానును మహేంద్రశైలంబునకుం జనియె నేనును బెగడి యెడనెడ నుర్వీసురుల యాశీర్వాదంబులు సంభావనవచనంబులుఁ బ్రస్తుతివాక్యంబులుఁ గర్ణంబుల కింపు సేయ నిటవచ్చి సత్యవతికి నమస్కారపూర్వకంబుగా నంతయు నెఱింగించి న నద్దేవి యభినందించి

టీ. అనిచెప్పి అతనికడఁ గాక వారును = రాముడును నారదముని శ్వాయుండును జమదగ్ని ప్రముఖులును = మొదలగువారును భాగీరథియును = గంగయును చని దేవవ్రతుండు = భీష్ముఁడు నిశిష్యుండను = నీ విద్యార్థిం జకివుకొనినవాఁడు వానియెడఁ జలుగఁ దగునె వాఁడు నగవుమాలిన = న్యాయము గాని తప్పిన పనిఁ = కార్యము చేయంజాలక పెనంగఁ = కలహించెను ఇంతియకాని విరోధిగా మి గానఁ కరుణింపుము = దయచేయుము అని చెప్పి నన్నుఁ బిలిచి పోయి పిన అమ్మహాత్మునకుఁ = ఆపూజ్యునకు సాష్టాంగ = ఎనిమిది అంగములును భూమిపైఁ బడునట్లు ప్రణామము = నమస్కారము చేసినఁ అతండు = ఆగురుండు దీవనతోఁ బ్రసన్నమూర్తి = లేచినిల్చి గాంగేయా = గంగ పుత్త్రా నీశక్తికిఁ శక్తికి = నీ పరాక్రమమునకు ప్రీతుండనైతిఁ = సంతోషించితిని అని ప్రసన్నహాంబుగాఁ = వ్యామముతో సంభాషించి = మాటలాడి అంతఁ అవలోకించి నన్ను భీష్ముఁడ వలదు = జయించినవాఁడవు వలదు అయ్యవని గంటను = ఇంతమాత్రమే నీవు ఇంకఁ గ కాదు మాకోరిక అఁ గూడెందినట్లు చేయవలె అమ్మానిని = ఆ చిన్నది దేహ - సన్న్యాసి ఇది గాఁ నుండు ఇట్టిన = ఇంతపాతకము నీ మోపి తయుఁ = నిలువయి తరలు చేయం చేయఁ నీకన్నఁ = కాక పోయినవో ఏమి చేయుదువు నేను తప బాగుగా ఎఱుకను పనుచే భీష్మ వదయ దిదఁ బ్రహ్మాం తగంబునైనను = మఱి మొజన్మమున దెచ్చి పంపఁ = దైవము సాధ్య బునయుదుఁ = సాధింతును టు రామునము అపక పాపునఁ అయ్యెను = ఆ యుపల మొక్క పితృదేవతా = పితృదేవతల మొక్క దయబును భృగునందనుఁ = ఎగసిన ముని నన్నుఁ బమంత్రణంబు సేసి = వదలకొని అంతర్ధాన బు సెఁ = కనంపడకపోయెను భార్గవుండును నన్నుఁ వీడ్కొని మున్న తనతో వచ్చిన తపోధనవర్గము = ఋషిసమూహమును తానును = తాను మహేంద్రపై బునకుఁ = అనకొండకు చనియెఁ = పోయెను నేను ఎడనెడఁ = అక్కడక్కడ ఉర్వీసురుల = బ్రాహ్మణుల ఆశీర్వాదంబులును సంభావనవచనంబులు = మన్నన మాటలు ప్రస్తుతివాక్యంబులు = స్తోత్రములను కర్ణంబులకుఁ = వినుటకు ఇంపుసేయఁ = ఇష్టమైయుండఁగా ఇటవచ్చి సత్యవతికిన్ నమస్కారపూర్వకంబుగాఁ = మ్రొక్కుటముందుగా అంతయుఁ ఎఱింగించినన్ అద్దేవి = ఆరాణి అభినందించి = సంతోషించి

తా. అని నాతోడఁ జెప్పి గురునిరోద్ధవుఁ దాముడు నారదుండును జమదగ్ని మొదలగు వారును గంగయునుబోయి దేవవ్రతుండు నిశిష్యుండు గాఁడా! వానియొడల నీవలుగందగునా న్యాయవిరోధమగు పనిని నివుచేయుమనఁగా నాతండు సమ్మతింపఁడయ్యెఁగాని నీకు శత్రుం

డుగాఁడు వానిజూడం గృపసేయుమనుచెప్పి నన్నుఁ బిలిచిన నే నమ్మహాత్మునకు సాగిలఁబడి మ్రొక్కఁగా నాగురుండు దీవించుచు శేవా త్రికాలంబులందుఁ గంగా పుత్రా నీ లమునకు నాయెడ నీభక్తికి సంతోషించితినిసుమా యని నైప్రేమ మాటలాడ నంత నను దానినిజూచి భీష్ముండు నన్నుజయించెను గావున నేను నీయందుఁ గలసని యింతమాత్రమేకు నీవిందుపై నీవుఁబోఁచినట్లు చెప్పినను గావున నాచిన్నది స్వామి అని యిట్టిశోయకును మీచేనైనంత చేసితిరి సాధ్యముగానిపని నేమిచేయంగఁ గలుగుదురు తపస్సుచేత నైనను భీష్మునిం జంపుదును మఱియొకజన్మముననైనను నాకోర్కి దీర్చికొనక మాననుచు జూచి మహిపతికి పోఁగా నా నలును బిత్రుదేవతలును నన్నును నాగురుని విడచి కనంబడకపోయిరి పరశురాముండును నన్ను విడచి మున్నగనతోడవచ్చిన మునుల గలిసి మహేంద్రపర్వతమునకుం బోయెను నేను నాను కపుండిరిగి హస్తిపురిమొగంబై మార్గమున నందుచు బ్రాహ్మణులు నామునాఁడు వ్యాసులు నేఁ గంచుచు మన్ననమాటలు స్తోత్రపారముగ విని హర్షించుచు నింటికిఁ జే సత్యవతికి మ్రొక్కి జరిగినవిషయము తెలియఁ జెప్పఁగా నామెయు సంతసించి

నారదుఁడు భీష్ము వృత్తాంతం బంతయుం జెప్పుట

తే. అట్టివృత్తాంత మెఱయంగ ♦ ననుదినంబుఁ
బగినవారలఁ బుచ్చుచుఁ ♦ దలఁకుచుండు
నేను నదియాదిగాఁ జింత ♦ నేపు దక్కి
యుక్కియుండియు రాజుల ♦ నుక్కుమడఁతు

టీ. అంబవృత్తాంతమున్ అరయంగన్ = విచారించుటకు అనుదినంబున్ = నిత్యమును తగినవారలన్ పుచ్చుచున్ = పంపుచు తలఁకుచున్ = భయపడుచు ఉండన్ నేను అదియాదిగాఁగన్ = అదిమొదలుచేసికొని చింతన్ = విచారముచే ఏపుదక్కి = ఉత్సాహము సెడి ప్రక్కియుండియున్ = తగ్గియుండియును రాజులన్ ఉక్కుమడఁతున్ = గర్వమడంచు చుందును

తా. నాసవతితల్లి సత్యవతి అంబయొక్కవృత్తాంత దెలియుటకై యెప్పుడెప్పుడు తగినవారలనంపి విచారించుచుండును నేనును విచారముం బొందియుఁ గ్రుశించియు శత్రుత్వముం బూనినరాజుల మదమడఁగించుచునే యుందును

వ. ఒక్కనాఁడు పారాశర్యనారదులం గని యక్కార్యంబు భయంబు దోఁప వి న్నవించిన వారలు దైవాధీనం బగుదాని మానుషంబున మాన్పింప వశం బుగా దాచింత విడువుమని రందు నారదుం డక్కాశీశ్వరకన్యక తెఱంగు వినుమని యిట్లనియె

తా. ఒక్కనాఁడు నేను వ్యాసనారదమహర్షులంగని యంబవిషయమున భయమందినట్లు వారలతోఁ జెప్పికొనఁగా వారలు దైవాధీనమై ప్రాప్తించినకార్యము మనుష్యబలముచే నడ్డగింప నలవిగాదు దీనింగూర్చిన విచారము మానుమనిరి కాని వారియువురలో నారదమహర్షి యంబ విషయముం జెప్పెద వినుమని యిట్లనియెను

సీ. ఆతన్వి యమునానదీ తీరమున కేఁగి యత్యుగ్ర మగుతప ♦ మాచరించి
యందుండి కౌశికు ♦ నావాస మాదిగాఁ గలుగుసిద్ధాశ్రమం ♦ బులకు నెల్ల
జనిచని తత్పుణ్యదే ♦ శంబుల నిష్ఠుర ♦ వ్రతములు సలుపంగ ♦ వచ్చి నీదు
జననిజాహ్నవి యిట్లు♦వనితల కతి దుష్కరము లగుబహునియ♦మములు నీకు
తే. నకటఁ గత మేమి యనుడు న ♦ న్నాతి పలుకుఁ
దద్ద యవమానపడితి శాం ♦ తనవుచేత
నపరజన్మంబునం దైన ♦ నతనిఁ జంప
నేనిఁ జాలుటకై యిట్టి ♦ దాన నైతి

టీ. ఆతన్వి = ఆచిన్నది యమునానదీతీరమునకున్ ఏఁగి అత్యుగ్రమగు = మిక్కిలి తీక్ష్ణమైన తపమున్ ఆచరించి చేసి అందుండి = ఆచోటనుండి కౌశికు = విశ్వామిత్రుని ఆవాసము = నివాసము ఆదిగాన్ = మొదలుగా కలుగు = ఉన్న సిద్ధాశ్రమములకు నెల్లన్ = తపస్సిద్ధులగు మునుల యాశ్రమముల కన్నింటికి చనిచని తత్పుణ్యదేశములన్ = ఆచోటుల యందు నిష్ఠుర = కఠినమైన వ్రతములు సలుపంగన్ నిజజనని = నీతల్లి జాహ్నవి = గంగ వనితలకున్ = స్త్రీలకు అతిదుష్కరములు — చేయనసాధ్యపడని బహునియమములు = అనేకములగు కట్టుపాటులు ఇట్లు సలుపంగన్ = చేయుటకు కతమేమి నిమిత్తమేమి అనుడున్ = అనిచూడుగఁగా అన్నాతి = ఆచిన్న పలుకున్ = ఇట్లనియె శాంతనవుచేతన్ = భీష్మునిచే తద్ద = మిక్కిలి అవమానపడితిన్ అపరజన్మంబునం దైనన్ — మఱియొక జన్మమందైనను నేను అతనిన్ చంపనేనిఁ జాలుటకై = చంపుటకు శక్తి సంపాదించుటకు ఇట్టిదాననైతిన్ = ఇంతకష్టము పడుచున్నాను

తా. అంబయను నాచిన్నది యమునగట్టునకుఁజని మిక్కిలి రౌద్రమగు తపస్సు కొంత కాలముచేసి యచటనుండి లేచి విశ్వామిత్రుడు మొదలగు సిద్ధమునుల యాశ్రమములకెల్లం బోయిపోయి కఠినమగు వ్రతములు చేయుచుండఁగా నీతల్లి గంగాదేవి దానిఁగని చిన్నదానా యాడువారలకుం జేయనలవికాని యనేకనియమములు నీవుధరించుటకుం గారణంబేమి యని యడుగఁగా నాచిన్నది యిట్లనియెను శంతను పుత్రుండగు భీష్మునిచే మిక్కిలి యవమానమొందితిని మఱియొక జన్మమందైనను వానిఁజంపుటకు నాకు శక్తి కలుగవలయునని యింతగడుసు పనికిం బూనితి నమ్మా

వ. అనిన విని భాగీరథి కుటిలప్రచారవగుట నీ వీతనువువిడిచి యేఱై పాఱం గలదాన వింతియ కాని యొండుగా నేర వనిన నవ్వెలంది నవ్వుచు నరకు సేయక తిరిగి తొంటికంటెను దీవ్రంబగు తపశ్చరణంబునం బ్రవర్తిల్లుచు మత్స్యదేశవాసినియై యుండి యొక్కనాఁడు నిజవ్రతఫలంబులో సగంబున నంబ యనుపేర నదియై యమ్మండలంబునం బరఁగి యున్నసగంబునను దనరూపు సెడకుండ వహించికొని జాహ్నవీప్రభావంబు నాత్మీయప్రభావంబున గెలిచి వెండియు

టీ అనినన్ విని భాగీరథి - గంగ కుటిలప్రవారవు=కొప్పుదాని భ్రోవుహానవు, అగుటన్=అగుటవేత నీవు ఈ నుపున్ = ఈదేహముగ విడిచి ఏఱయి = నదియై పాఱం గలదానవు ఇంతియుకాని ఒండుగా నేరవు=శక్తిచాలదు అని యిట్లు పలుకంజాలవు అనిన్ అవ్వెలంది = ఆస్త్రీ నవ్వుచున్ సరకుసేయక=లక్ష్యపెట్టక అరిగి పోయి, ఇంటికంటెను = మునుపటి కంటె తీవ్రంబగు-కఠినమైన తపశ్చరణంబునన్ = తపసు చేయుటయందు ప్రవర్తించుచున్ వత్సదేశవాసిని యై - వత్సదేశమునందు ఒక్కనాడు నిజ=తనయొక్క వ్రత ఫలంబులోనన్ = వ్రతముయొక్క ఫలము సగంబునన్ అంబయను పేరన్ = అంబయను పే రున నదియై అమ్మంగళయునన్ = ఆదేశమున ప్రవహించు చిన్నసగమునన్=మిగిలిన సగమున తనరూపు చెడకుండన్ వహించునాని=కలిగి జాహ్నవి=గంగయొక్క ప్రవాహంబు నన్=మహిమను ఆత్మీయ=తనయొక్క ప్రభావంబునన్=గొప్పతనముచే గెలిచి=జయించి వెండియున్=మఱియును

తా అని యట్లుచెప్పఁగా విని గంగాదేవి కుటిలమార్గగమనం జనుదెవు దేహము విడచి యొకనదియై ప్రవహింపఁగలదానవు గాని యింతకంటె మిక్కిలి గొప్పచేయంజాలవనిపలుం నంబ నవ్వి గంగమాటలను లెక్కచేయక ముందుకంటె నక్రమముగ తపంబుసేయుచు వత్సదేశమునందు యొక్కనాడు తనవ్రతఫలములో సగంబునను అంబయనుపేరుగల యొకనదియై యాదేశమునందున మిగిలియుండిన సగముచేతను దనరూపు చెడకయుండి తన తపఃప్రభావ ముచే గంగానదియొక్క మహిమను జయించి మఱియును

క పుణ్యాశ్రమదేశముల నగణ్యంబగు తపము సేయఁగా రుద్రుఁడు గా రుణ్యము వాత్సల్యము దాక్షిణ్యము మెఱయంగ నింతికిం బొడసూపెన్

టీ పుణ్యాశ్రమదేశములన్ = పవిత్రములగు ఆశ్రమములందు అగణ్యంబగు = లెక్కింపరానియంతటి తపము సేయఁగా కారుణ్యమున్ =దయను వాత్సల్యమున్=ప్రేమయు దాక్షిణ్యమున్ = సమర్థతను మెఱయుంగన్ = ప్రకాశింపఁగా రుద్రుఁడు ఇంతికిన్ పొడసూపెన్ = కనంబడెను

తా ఆయింతి పవిత్రములగు నాశ్రమములయందు విశేషముగఁ దపస్సు చేయుచుండఁగా రుద్రుండు దయయును ప్రేమయు సామర్థ్యము దోఁపఁగా నామెకుం బ్రత్యక్షమయ్యెను

క మును లచ్చెరువంది కనుంగొన శంభుఁడు నిల్చి వరముఁ గోరు మనుడు బ ల్లునినాకుఁ జంపఁగా దొరకొనునట్లుగ నొసఁగు మనియెఁ గోమలి యెలమిన్

టీ మునులు అచ్చెరువంది = ఆశ్చర్యపడి కనుంగొనన్ = చూచుచుండగా శం భుఁడు = శివుఁడు నిల్చి వరంబున్ = కోర్కెను కోరుమనుడున్=కోరుమనంగా కోమలి = చిన్నది భీష్మునిన్ చంపఁగాన్ = చంపుటకు నాకున్ దొరకొనునట్లు - లభించునట్లు నెమ్మిన్ =ప్రేమతో ఒసఁగు మనియెన్

తా మునులందఱు నాశ్చర్యపడుచుండఁగా శివుఁడు ప్రత్యక్షంబై నిలిచి యంబను వరంబు వేఁడు మన గా భీష్మునిఁజంపుటకు నాకు సాధ్యపడునట్లు దయచేసి వరం బిమ్మని యడిగెను

వ. అనవుడు నద్దేవుం డట్లుగాక యని యనుగ్రహించిన నంబ యెత్తెఱంగున
నది యయ్యెడు నని యడిగిన

తా. అని యడుగ రుద్రుం డట్లే యగునని కరుణింపఁగా నెప్పు డెట్లు తటస్థపడఁగలదని
యంబ యడుగఁగా

సీ. ఈమేను విడిచి నీ వేఁగినయప్పుడు ద్రుపదభూవిభునకుఁ దొల్త పుత్రి
వై పుట్టి పిదపఁ బుత్రాకృతిఁ గాంచి శిఖండినామమున నుద్దండబాహా
బలమును గోదండపాండిత్యమును బటుశౌర్యంబు నొంది ప్రశస్తికెక్కి
యని జంపఁ గలదాన వాతని నామాట గల్ల దూఱడుమని చెప్పి హరుఁడు
తే. చనియె నాప్రొద్దు సమిధలు చాలఁ గూర్చి
వైచి యనలంబు గూర్చి యవ్వనిత క్రోధ
దీప్తమూర్తియై భీష్ము వధించుదాన
ననుచు సాప సొచ్చె మునులకు నద్భుతముగ

టీ. ఈమేనన్ = ఈదేహమును, విడిచి, ఏఁగినయప్పుడు, ద్రుపదభూవిభునకున్ = ద్రుపదరాజునకు, తొల్తన్ = ముందు, పుత్రివై పుట్టి, పిదపన్ = పిమ్మట, పుత్రాకృతిన్ = పుత్రునిరూపమును, కాంచి, శిఖండినామమునన్ = శిఖండియను పేరున, ఉద్దండ = అమితమగు, బాహాబలమును = భుజబలమును, కోదండపాండిత్యము = విలువిద్యయందు నేర్పును, పటు = దృఢమగు, శౌర్యము = యుద్ధసామర్థ్యమును, ఒంది, ప్రశస్తికెక్కి = పేరుపొంది, ఆతనిన్ = భీష్మునిన్, చంపఁగలదానవు, నా మాట కల్ల, ఊఱడుము = సల్లపడుము, అని చెప్పి, హరుఁడు = శివుఁడు, చనియెన్ = పోయెను, ఆప్రొద్దు = ఆదినము, సమిధలు = కట్టెలు, చాలన్ = మెండుగా, వైచి = వేసి, అనలము = అగ్నిని, కూర్చి = దానిపైవేసి, అవ్వనిత = ఆచిన్నది, క్రోధదీప్తమూర్తియై = కోపముచే వెలుఁగుచున్నరూపము గలదానవై, భీష్మున్ వధించుదానన్ = చంపుదును, అనుచున్, మునులకున్, అద్భుతముగన్ = ఆశ్చర్యమగునట్లు, సాదసొచ్చెన్ = నిప్పులోఁ బడియెను.

తా. ఈదేహమును విడచినపిమ్మట ద్రుపదరాజునకు నీవు ముందు కూఁతురవై పుట్టి పిమ్మటఁ గుమారుఁడవై విశేషశౌర్యము మితిమీఱిన భుజబలమును విలువిద్యయందు విశేషపరిచయమును గలిగి ప్రఖ్యాతిగాంచి యుద్ధమున భీష్ముని జంపఁగలుగుదువు దుఃఖము చాలింపుమని చెప్పి శివుండు పోఁగా నాఁడు మెండుగఁ గట్టెలువేసి మంటచేసి యాగ్రహముచే మండుచున్న రూపముగలదై భీష్మునిం జంపుదును గాక యని మును లాశ్చర్యపడుచుండఁగా నిప్పునంబడియెను

౬ వ. అట్టియెడ ద్రుపదుం(1) డనపత్యయగు తనమహిషివిషాదంబు దీర్పం దివురుట
ను గాంగేయు తోడిరోషంబునను శివుని నుద్దేశించి తపంబు సేసిన నద్దేవుండు
ప్రత్యక్షంబయి వరంబు వేఁడుమనిన భీష్ము వధియించునట్టివాని నొక్కపు
త్రుని నొసంగవలయు ననుడు

తా ఇట్టి సమయమునందే ద్రుపదరాజు సంతానము లేని తనభార్యయొక్క దుఃఖం దీర్చుటకును భీష్మునిపై ఎనయుంగల రోషము చేతను శివునింగూర్చి తపస్సు చేయంగా నాతడు ప్రత్యక్షమై వరంబుకోరుమన భీష్మవధించునంతటి కుమారుండు గావలయునంగా

తే కూఁతురై పుట్ట ఎదపడి ♦ కొడుకుఁ దనము
గాంచి భీష్ముని నాజిరం ♦ గమునఁ జంపు
నట్టి యుజ్జ్వలాపత్యంబు ♦ పుట్టు నీకుఁ
దప్ప దిది యని రుద్రుండు ♦ సెప్పి చనియె

టీ కూఁతురై పుట్టి = ఏర్పడి = పిమ్మట కొడుకుఁ దనము గాంచి - పురుషుఁడై భీష్మునిన్ ఆజిరంగమునన్ = యుద్ధభూమియందు చంపునట్టి ఉజ్జ్వలాపత్యంబు = తేజస్సుగల సంతానము నీకున్ పుట్టును ఇది తప్పదు అనిచెప్పి రుద్రుఁడు చనియెన్

తా॥ ముందు కూఁతురై పుట్టి పిమ్మటఁ గొంతకాలమునకు మగరూపుగలిగి కొడుకగుచు భీష్మునిన్ యుద్ధమునం జయింపఁగల సంతానము నీకుఁగల్గును తప్పదనిచెప్పి రుద్రుండు అంతర్ధానం జనియెను

వ ద్రుపదుండును బ్రీతుండయి నిజప్రియకు నవ్విధం బెఱింగించెఁ దదనంతరంబ కాశీశ్వరకన్యచైతన్యం బుదరంబు ప్రవేశించిన

తా ద్రుపదుండు సంతోషించి యావరంబును దాను పొందుట భార్యకుం జెప్పెను పిమ్మటఁ గాశిరాజపుత్రికయగు నంబయొక్క జీవము తనభార్య గర్భమునం జేరఁగా

క పాంచాలరాజభార్య స మంచితగర్భంబుఁ దాల్చి ♦ మఱువడఁ గూఁతుం
గాంచి నిజప్రియుఁ దానును, వంచన గొడుకని యెల్ల ♦ వారును వినఁగన్

టీ పాంచాలరాజభార్య సమంచితగర్భంబు = యోగ్యమగు గర్భమును దాల్చి మఱువడన్ = రహస్యముగా కూఁతు గాంచి నిజప్రియున్ - తనప్రియుఁడును తానును వంచనన్ = మోసముగ ఎల్లవారును వినఁగన్ = అందఱు విన కొడుకని

తా ద్రుపదునిభార్య క్రమంబుగ గర్భము ధరించి రహస్యముగ కూఁతురుగని లోకమునకు మఱుగుపఱచి అందఱువినుటకుఁ గొడుకు పుట్టెనని చెప్పిరి

వ ఇట్లు పుట్టినబిడ్డకుఁ బుత్రప్రకారంబున జాతకర్మాదికృత్యంబులు నిర్వర్తించి శిఖండి యనుపేరువెట్టి యతిప్రచ్ఛన్నంబుగాఁ బెనిచి రహస్యంబు తెలియంగా కన్నియకుం జెప్పి యక్షరశిక్షాదు లాచరించి ద్రోణాచార్యుకడ శస్త్రాస్త్రపరిశ్రమంబు సేయించుచుండ జవ్వనంబు చేరవచ్చుం దఱి యగుటయు నమ్మగువం జూచి వగచి తల్లిదండ్రులు దమలో విచారించి వేగంబ వివాహంబు సేయవలయుఁ బరమేశ్వరు వరంబుకొలంది దననెఱసినప్పుడ నెఱయుంగాక యని నిశ్చయించి దశార్ణదేశాధీశుండగు హేమవర్మయను రాజకన్యకం దగినతెఱంగునఁ బాణిగ్రహణంబు సేయించి తెచ్చి యున్నంత

టీ ఇట్లు పుట్టినబిడ్డకున్ పుత్రప్రకారంబున్ = కొడుకువలెనె చేయునట్లు జాతకర్మాది = పుట్టినప్పుడు చేయుకర్మ మొదలగు కృత్యంబులు = కర్మలు నిర్వర్తించి = చేయించి శిఖండి అనుపేరు పెట్టి అతిప్రచ్ఛన్నంబుగాన్ = మిక్కిలి మఱుగుగా పెనిచి హస్యంబు తెలంగ=రహస్యముయొక్క నిమిత్తము ఆకన్నియకున్ చెప్పి అక్షరశిక్షాదులు= చదువునేర్పుట మొదలగు విద్యలు ఆచరించి = చేసి ద్రోణాచార్యపాలన్ శస్త్రాస్త్రపరిశ్రమంబు= ఆయుధముల బాణముల నెఱుంగుట చేయింపుచుండన్ జవ్వనంబు చేరువకున్=వయస్సు వచ్చుటకు తఱియగుటయున్ = సమయము కాఁగా అమ్మగువన్ చూచి వగచి = చింతించి తల్లిదండ్రులు తమలోన్ విచారించి = యోచించి వేగంబ వివాహంబు చేయవలయున్ పరమేశ్వరు వరప్రసాదంబుకో అంత=శివునివరమునఁ గలిగిన మిగతభాగము తననెఱసినప్పుడు =పూర్ణమైనపుడు నెఱయుంగాక = పూర్ణముగునుగా అనినిశ్చయించి దశార్ణదేశాధీశుండగు హేమవర్మ అనురాజుకన్యకన్ తగినతెఱంగునన్ పాణిగ్రహణంబు = పెండ్లి చేయించి తెచ్చి ఉన్నంతన్ = ఉండఁగా

తా ద్రుపదుండు దనకుంగలిగిన యాఁడుబిడ్డను గొడుకులకుం జేయునట్లె జాతకర్మ చేయించి శిఖండియని నామకరణముంజేసి మఱుఁగున బెంచుచు నిల్లుచేయుటకుం గారణ మా చిన్నదానికిని జెప్పియుంచి యక్షరాభ్యాసము చేయించి ద్రోణాచార్యులయొద్ద క్షత్రియులకు వలయు విలువిద్యను నేర్పించుచుండి యాచిన్నదానికి వయస్సు మయుమురాఁగా దాని జూచి తల్లిదండ్రులు చింతించి రుద్రునివరంబువలనం గలుగుమగతనంబు వచ్చినపుడు రానిమ్ము వివాహము కాఁదగుకాలము వచ్చియున్నదనియోచించి పెండ్లి సేయఁదలంచి దశార్ణదేశపురాజగు హేమవర్మయను వానికూఁతుం దెచ్చి శిఖండికి నేదో యుపాయమున బెండ్లి చేయించి కోడలిం దెచ్చి తమయింట నుంచుకొని యుండఁగా

ఆ అక్కుమారి చతుర ♦ యగుట శిఖండిన
ర్తనము నెఱఁ బ్రమాద ♦ మున నెఱింగి
యుగ్గడింప నోర్ల ♦ కూరక యొఱుఁగని
యదియుపోలె నుండె ♦ నాత్మ నొచ్చి

టీ అక్కుమారి = ఆకోడలు చతుర = నేర్పుగలది అగుటన్ శిఖండినర్తనము నెడన్ - శిఖండనడవడికయందు ప్రమాదమునన్ = వాఁడేమఱినపుడు, ఎఱింగి ఉగ్గడింపన్ = చెప్పుటకు ఒల్లక ఆత్మన్ =మనస్సున నొచ్చి=దుఃఖించి ఎఱుఁగనియదియుంబోలెన్ = తెలియనిదానివలెను ఊరకయుండెను

తా ఆచిన్నది తనమగండని తలంచినశిఖండి నడవడికవలన నెప్పుడో వాఁడేమఱినపుడు వాఁడు పురుషుండుగాఁడని తెలిసికొని మనంబున దుఃఖించియు నెవ్వరినడుగక తెలియనిదానివలె నూరకుండెను

వ ఇట్లు దశార్ణవిభుపుత్రి యెఱింగి శిఖండి పురుషుండుగామి దనదాసికిం జెప్పిన నదియు నప్పుడన్నరనాథున కెఱింగించిపుచ్చిన నతండు విషాదరోషంబుల నొంది దూతం బుత్తెంచిన వాఁడు వచ్చి పాంచాలపతిం గాంచి యిట్లనియె

టీ ఇట్లు దశార్ణవిభుపుత్రి = దశార్ణరాజుకూఁతురు ఎతింగి శిఖండి పురుషుండు కామిక = కాకుండుట తనదాదికిన్ చెప్పినన్ అదియున్ అప్పుడ అంతఃపురమునకు ఎతింగించిపుచ్చినన్ ఆతండు విషాదరోషంబులు = దుఃఖమును గోపమును కల్గి = పొంది దూతన్ పుత్తెంచినన్ = పంపఁగా వాఁడు వచ్చి పాంచాలపతిన్ కాంచి ఇట్లనియెన్

తా ఆశిఖండిభార్య తనభర్త పురుషుండు కాఁడని తెలిసికొని తనదాదితో జెప్పి పంపఁ నెతింగినవాఁడై దశార్ణరాజు కూఁతురిదుస్థితికి దుఃఖమును గ్రోధమును జెందినవాఁడై దూతనొక్కని నంపఁగా నాదూత ద్రుపదుకడకుంజని యిట్లనియె

చ కొడుకని తెచ్చి యిట్లగునె ♦ కూఁతు వివాహముసేయ దినక్రీ
 పడసినలాభమేమి నగుఁ ♦ బాటగునింతియకాక యెల్లనే
 ర్పడ నెఱుఁగంగ వచ్చితి న ♦ రాతిభయంకరు హేమవర్మ నా
 గడమున గాసిచేసితి మ ♦ గంటిమి నీదెసనైనఁ జూపుమా

టీ కొడుకని తెచ్చి కూఁతుఁ = నాకూఁతురున వివాహముసేయన్ ఇట్లగునె = ఇట్లనిగునా దినక్ = ఇంత చేత నీపడసినలాభమెద్ది = నీవుపొందినలాభమేమియున్నది నగుఁబాటగున్ = పరిహాసమునకు నవకాశముగలుగున ఇంతియకాక = ఇంతమాత్రమెకాక ఎల్లన్ ఏర్పడన్ ఎఱుఁగంగన్ వచ్చితిన్ అరాతిభయంకరున్ = శత్రువులకు భయమును గలిగించువాని హేమవర్మన్ = అనునన్ను ఆగడమునన్ = అల్లరిచె గాసిచేసితివి = కష్టపెట్టితివి నీదెసన్ = నీయందు మగంటిమి = శూరత్వము ఐనన్ = ఉన్నదేని చూపుమా

తా నీకొడుకునకని తెచ్చి నాకూఁతురును నీకూఁతునకుం బెండ్లిచేసితివి ఇట్లుసేయ వచ్చునా? ఇందుచేత నీకుంగల్గినలాభ మేమియున్నది నలువురునవ్వున ట్లేర్పడినదియొక్కటి దీనిస్వరూపమెట్టిదో తెలిసికొనవచ్చితిని శత్రువులకు భీకరుఁడనగు హేమవర్మను నన్నింత యల్లరిపాలుచేసి నొప్పించితివి నీకుం బౌరుషముండిన నాయెదుటం జూపుము

ఆ అనిన నగుచు వాని ♦ కను ద్రుపదుం డివి
 యేటిమాట లిట్టు ♦ లేల చేయ
 వచ్చు నింతవెట్టి ♦ వారును గలరె యి
 త్తెఱఁగు వొసఁగ కునికి ♦ యెఱుఁగ రాదె

టీ అనినన్ నగుచున్ వానికిన్ అనన్ ద్రుపదుండు ఇవి ఏటిమాటలు ఇట్టులు ఏలసేయవచ్చున్ = ఎందుకుచేయుదురు ఇంతవెట్టివారునుగలరె = ఇటువంటి వెట్టివారుందురా ఇత్తెఱఁగు = నీవుచెప్పుమాటలు పొసఁగకునికి = సమ్మతింపరాకయుండుట ఎఱుఁగరాదె = తెలిసికొనఁగూడదా

తా అని దూతయాడినమాటలకు ద్రుపదుఁడు నవ్వుచు దూతకిట్లనియెను నీమాటలు సరికావు లోకమున నెవ్వరైనను నిట్లుచేయుదురా వెట్టివా రుందురా! నీవుచెప్పుమాటలు సమ్మతింపఁ దగియుండవని నీకుం దెలియదా

వ. అనినెండియు నేర్పునం దీక్ష్ణమాటలనేకంబులాడి [illegible]ంచరయం జూచి వానికిం జోరవయ్యాక త్రోపుసేసి వీడ్కొలిపి పుచ్చినం బోయి వాఁడును నిజనాథున కవ్విధంబు విన్నవించిన

తా. అని చెప్పి యా దూత తన నేర్పుచే నెంతయుం దెలిసికొన నెన్నియో మాటలాడిన వానికి నవకాశమియ్యక పురిలి పుచ్చి పంపఁగా దూత తన ప్రభుని కడకేగి ద్రుపదుని తెఱంగు తెలియం జెప్పెన

క. కోపోద్రేకంబున నతఁడా పాంచాలపతిమీఁద ♦ నతులితసైన్యా
టోపమున వచ్చి పురిపరిఖా పరిసరతలము చుట్టుఁ ♦ గైకొని విడిసెన్

టీ. అతఁడు = ఆ హేమవర్మ కోపోద్రేకంబునన్ = పిక్కుటిల్లిన కోపముతో ఆపాంచాలపతిమీఁదన్ = ద్రుపదునిపై అతులిత సైన్యాటోపమునన్ = ఎంచనుగలుగనంత సేనాసన్నాహముతో వచ్చి పురిపరిఖాపరిసరతలముచుట్టున్ = పట్టణము చుట్టునుండు నగడ్తగట్టున గైకొని = ఆక్రమించి విడిసెన్ = ముట్టడిచేసెను

తా. ఆ హేమవర్మ యనురాజు కోపముచే విజృంభించి విశేష సేనలతో ద్రుపదునిపైదండెత్తివచ్చి పట్టణము చుట్టునుండెడు నగడ్తగట్టున సేనలను దింపెను

వ. ఇట్లు విడిసిన

ఆ. పట్టువడ్డ ముచ్చు ♦ పగిదిఁ బాంచాల భూ
నాయకుండు దనకుఁ ♦ దాన చేటు
రాక నుమ్మలించి ♦ యేకాంతమునఁ బత్ని
యొక్క తెఱను గొల్వ ♦ నూరకుండె

టీ. పట్టువడ్డముచ్చుపగిదిన్ = చిక్కినదొంగవలె పాంచాల భూనాయకుండు = పాంచాలరాజు తనకున్ దానన్ = ఏప్రయత్నము లేకయే చేటు రాకకున్ = ఆపద వచ్చుటకు ఉమ్మలించి = దుఃఖించి పత్నియొక్క తెఱన్ = భార్యయొక తెయి గొల్వన్ = వెంటనుండఁగా ఏకాంతమునన్ = ఒంటరిపాటున ఊరకుండెను

తా. ఏయత్నము లేకయే యిట్టి యాపద గలుగుటకు ద్రుపదుండు పట్టువడిన దొంగవలె దుఃఖించి భార్య యొక్కతె మాత్రము దనయొద్దనుండగాఁ నొంటరిపాటున నూరకుండెను

వ. తదీయదండనాథులు సమరోత్సాహంబునం బ్రవర్తిల్లి రంత సూర్యాస్తమయ సమయంబగుటయు రెండువీళ్లును భండనంబు గోడి వేడుకం జేసి వేఁగుటయు వేఁచియుండె

తా. వానియొక్క సేనానాయకులు మాత్రము యుద్ధమునకుం దగుయత్నమున నుండఁగా సూర్యుండస్తమించు సమయమయ్యెను రెండుపక్షములవారును యుద్ధమందలిపూనికచే నెప్పుడు తెల్లవారునని కాచియుండిరి

క అప్పుడు శిఖండి మరణము, తప్పంగ నడి కొండు ప్రతివిధానము సేయం
జొప్పడమిం దలంచియొరులకుం జెప్పక వెడనరిగెం బురము వెంత యడవికిన్

టీ అప్పుడు శిఖండి నడికిన్=అల్లరికి ప్రతివిధానము = మాఱు చికిత్స మరణము తప్పంగన్ = చచ్చుటతప్ప చేయంజొప్పడమి-చెయరాకుండుట తలంచి ఒరులకుంజెప్పక పురము చెంతయడవికిన్ = పట్టణము సమీపమందున్న యడవికి వెడన్ = ఘనమున అరిగెన్

తా ఇసమయమున శిఖండి అమరుగలిగిన యపకీర్తికిం జావుదప్ప మఱి వేఱుచికిత్సలేదని తలంచి పట్టణమునకు సమీపమునకుంగల యడవికి నితరులతో జెప్పక తానొక్కండె ఘనమునం జనియెను

శిఖండి యక్షునివలనం బురుషత్వంబు నొందినవృత్తాంతము

వ అయ్యడవినంబు స్థూలకర్ణుండను నొక్క యక్షునకు నివాసంబై యునికింజేసి నిర్జనంబై యుండ శిఖండియు నక్కడ నెవ్వరు గలుగరు గావున నతని నుద్దేశిం చి యందుంజొచ్చి తత్ప్రదేశంబున మహానియమండరంబగు తదీయమందిరం బున కరిగి యచ్చటం బ్రాణవియోగం బగువిధం బాచరింపం బూనిన

తా ఆయడవి స్థూలకర్ణుండను యక్షునకు వాసస్థానమై యుండుటచేతను శిఖండియు యక్షునియొక్క నెఱింగినవాండైనందునను వానింజూడం దలంచి యాయడవిలోంజొచ్చి మిక్కిలియందమైన వానియింటికింజని యచ్చటం బ్రాణమును విడచుటకుండగు యత్నము సేయంగా

ఉ యక్షుం డెఱింగివచ్చి యిటు లాఱడి చావంగ నేల చెప్పుమ
బ్జాక్షి భవన్మనోరుజకు నౌషధ మే నొనరింతు నన్న వా
లాక్షుండు దక్క నొర్లకును నాపని సేయంగరాదు నాదు చి
త్తక్షితి పుంస్త్వ మేను నగం దాల్పక మానదు గుహ్యకోత్తమా

టీ యక్షుండు ఎఱింగి వచ్చి ఇటులు ఆఱడిన్ = అల్లరి యగునట్లు చావంగ నేల చెప్పుము అబ్జాక్షీ = చిన్నదానా భవన్మనోరుజకున్ = మనోవ్యాధికి ఏను ఔషధమున్ = మందును ఒనరింతున్ అన్నన్ ఆపని = ఆవైద్యము ఫాలాక్షుండు దక్కన్ = రుద్రుండు దప్ప ఒర్లకున్ = ఇతరులకు ఆపనిచేయంగ రాదు నాదుచిత్తక్షితి = నామనస్సులోని పుండు ఏను పుంస్త్వమున్ = మగతనమును తాల్పక = ధరింపక మానదు గుహ్యకోత్తమా = యక్షులలోనుత్తమా!

తా ఈసందర్భమెఱింగివచ్చి యేల యల్లరిచావు చచ్చెదవు నిమనోవ్యాధికిం గారణముం జెప్పుము నేను నగు నౌషధముం జేయుదునని గంధర్వుండు చెప్పంగా రుద్రుండుదప్ప మఱి యెవ్వరును నా వ్యాధిని మాన్పంజాలరు నేను మగవానిని గానిదే నామనస్సునంగలిపుండు మానదు యక్షోత్తమా!

క అని తనవృత్తాంతం బాతని కెఱింగించుటయు నతండు దనదగు చిత్తం
బునం గరుణ వుట్టి యెంతటి, పని యిది యే నిత్తు సమయ పరిపాలనతోన్

టీ॥ అని తనవృత్తాంతంబున్ ఆతనికిన్ ఎఱిఁగించుటయున్ = అతండును అనదగు విత్తంబున్ కరుణపుట్టి ఇది ఎంతటిపని = ఏమాత్రపుపని సమయు పరిపాలనతోన్ = ఒక నాలు ప్రమాణముతో ఏనిత్తున్ - మగతనము నేనిత్తును

తా॥ శిఖండి తనకష్టమంతయు యక్షునకుం జెప్పఁగా వాఁడు కరుణించి యిది యెంతమాత్రపుపని యొకనిర్ణయముంజేసికొని మగతనమును నీకు నేనిత్తును

క॥ నాపురుషత్వము గైకొని, వేపోయి దశార్ణపతికి ♦ వెలయించిన మీ
యాపదలు దొలఁగిచనఁబోడ, నాపుముపదినాళ్ళదాక ♦ సూనృతమొప్పన్

టీ॥ నాపురుషత్వమున్ = నామగతనమును కైకొని = పుచ్చుకొని పదినాళ్లదాకన్ = పదిదినములవఱకు సూనృతమొప్పన్ = సత్యమనియేర్పడునట్లు వెలయించిన = కలిగిన మీ యాపదలు తొలఁగి చనన్ = తొలఁగిపోవునట్లు దశార్ణపతికిన్ = మీమామగారికి చూపదగును = కనంబడుచుండుము.

తా॥ నామగతనముంగొని పదిదినములవఱకు నుంచుకొని మీకు సంభవించిన యాపదలు తొలఁగినవఱకును సత్యముని తోఁచునట్లును మీ మామయగు దశార్ణరాజునకుఁ గనంబడుచుండుము.

క॥ అంతిపుడంతకు నీ వగు, కాంతారూపంబు నేను ♦ గైకొనియొద ని
శ్చింతమున మగుడఁజను దని, యింతిం బురుషత్వమిచ్చె ♦ నంతయు వేడ్కన్

టీ॥ అంతిపుడంతకున్ = ఆపదిదినములవఱకును నీవు కాంతారూపంబున్ = స్త్రీరూపము నేను కైకొనియెదన్ నిశ్చింతమునన్ = చింతవిడిచి మగుడంజనుమని = తిరిగిపొమ్మని ఎంతయు వేడ్కన్ = మిక్కిలి సంతసముతో ఇంతికిన్ - ఆస్త్రీకి పురుషత్వమిచ్చెన్ - మగతనమిచ్చె

తా॥ పదిదినములవఱకును నీస్త్రీరూపమును నేను ధరించెదను అంతనువిడచి నీవు నీయింటికి పొమ్మని చెప్పి సంతోషముతోఁ దనమగతనము నిచ్చెను.

తే॥ ఇచ్చి తాను భామాకృతి ♦ నెలమిఁ దాల్చి
వీడుకొల్పె శిఖండియు ♦ విట కేఁగు
దెంచి నిజమందిరంబు చొ ♦ త్తెంచి తల్లి
దండ్రులకు మ్రొక్కి నిలిచి ము ♦ దంబెలర్ప

టీ॥ ఇచ్చి తాను భామాకృతిన్ = స్త్రీరూపమును ఎలమిన్ = సంతోషముతో దాల్చి వీడుకొల్పన్ = పంపఁగా శిఖండియు విటికిన్ పట్టణమునకు ఏగుదెంచి = వచ్చి నిజమందిరంబున్ = తనయింటిని చొత్తెంచి = చొచ్చి తల్లిదండ్రులకున్ మ్రొక్కి నిలిచి ముదంబెలర్పన్ = సంతోషమతిశయించునట్లుగా

తా॥ ఇచ్చి తాను స్త్రీరూపమును ధరించి శిఖండి ననుపఁగా నాతండు పట్టణమునకుంజని యింటంజొచ్చి తల్లిదండ్రులకు మ్రొక్కినిలచి సంతోష మతిశయింపఁగా.

క. తన తెలంగించెయు నెఱంగిం, విన [illegible] ముని [illegible] చేసు లై త
జననిజనకులు బహువిధ, వినుతు [illegible] రంత వేకువ యయ్యెన్

టీ. తన తెలంగింతయుఁ = తనవిధమంత [illegible] తెలంగించినన్ జననిజనకులు = వానితల్లిదండ్రులు ఆశ్చర్య = ఆశ్చర్యమునను [illegible] = సంతోషమునను మగ్న = మునింగిన చేతస్కులై = మనస్సుగలవారై బహువిధవినుతుల్ = పెక్కు తెఱఁగుల స్తోత్రములచే కొనియాడిరి అంతన్ వేకువయయ్యెన్ = తెల్లవాఱఁజొచ్చెను

తా. తనరీతియంతయుం దల్లిదండ్రులకుం జెప్పఁగా వారు మిక్కిలి యాశ్చర్యమునను సంతోషమునను మునింగి కొండుకు నెన్నియో విధములం బొగడిరి ఇంతలో ప్రాతఃకాలము కావచ్చెను

వ. తదనంతరంబ సూర్యోదయం బగుటయుఁ గాలోచిత కరణీయంబులు నిర్వర్తించి పాంచాలవిభుండు [illegible] పలుమాటలాడం దగువారం బనిచి రావించి సంభ్రమంబులే [illegible] నాగరికప్రకారంబున శిఖండి పురుషత్వంబు దెలిసికొని [illegible] అది సపరివారంబుగా దశార్ణపతికి జ్ఞానభోజన [illegible] [illegible] మనయాలాపంబులు గైకొని యనిచిపుచ్చిన నతండు తన [illegible] దాని సందియముకొనుచు నిజపురంబునకుం బోయె నట్టియెడ నయ్యక్షుని మందిరంబుచక్కటికిం గ్రీడార్థంబు గిన్నరపతియుండు వి [illegible] యిచటి వానియొద్ద [illegible] నిల్చి యొక్కింత సేపునకుం జుట్టిన గుహ్యకులతో నిట్లనియె

టీ. తదనంతరంబ = అటుపిమ్మట సూర్యోదయ సమయంబగుటయుఁ కాలోచిత = కాలమునకుందగిన కరణీయములు = [illegible] వేసి పాంచాలవిభుండు = ద్రుపదుండు [illegible] [illegible] పలుమాటలాడఁగల తగువారలన్ పనిచి = పంపి [illegible] [illegible] [illegible] [illegible] ప్రకారంబునన్ = [illegible] [illegible] [illegible] అతనియొద్దన్ దెల్పించి = [illegible] [illegible] [illegible] పరివారంబుగన్ = అతనివారలతోఁ గూడ దశార్ణపతికిన్ = ఆరాజునకు [illegible] భోజనము = స్నానమును భోజనము [illegible] సరిచేసి కట్టనిచ్చి = వస్త్రములొసంగి అతని [illegible] [illegible] = కలియుంగల [illegible] టలు గైకొని = గ్రహించి అనిచిపుచ్చినన్ = పంపఁగా [illegible] తాన = తానె [illegible] దించికొనుచున్ [illegible] నిజపురంబునన్ = తనయూరికి పోయెన్ అట్టియెడన్ = ఆసమయమున అయ్యక్షుని మందిరంబునక్కటికి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కిన్నరపతి [illegible] [illegible] చని దానియొద్ద [illegible] [illegible] [illegible] సేపునకున్ = కొంతకాలమునకు చుట్టునున్న గుహ్యకులతోన్ ఇట్లనియెను

తా. సూర్యోదయసమయము కాఁగా నపుడు నేకందగు కర్మములచే ద్రుపదుండు [illegible] వియ్యంకునితోఁ గొన్నిమాటలాడనెంచి తగినవారింబంపి దశార్ణరాజును పిలుపించి భోజనపదార

త్వరపడక నాకొమఁగ శిఖండినగవాఁడనుట చెప్పి యారాజుమాట నబద్ధముచేసి సంతోషపరిచి సేవకజనులతోఁగూడ నతనిపక్షమువారలకు విందుచేసి క్రొత్తవస్త్రములిచ్చి యాతండు చెప్పిన యుద్దికమాటలు గ్రహించి యూరికంపఁగా నాతండు దన్నుండాసె దూషించుకొనుచు తనపురమునకుంబోయెను ఆదేసమయమున నాయక్షుని యింటికి దగ్గఁ కుబేరుండు విమానము నెక్కినవాఁడై పోయి మందిరంబు నందంబునకు మెచ్చి కొనియాడుచు నిల్చి కొంత సేపునకుం దనవెంటనున్న గుహ్యకులతో నిట్లనియెను

క. మన మిచట నిలిచియుండఁగ, మనమున శంకింప కిట్లు ♦ మసలినవాఁ డీ
తనిగర్వ మేల యిక్కడఁ, జనుదేరఁగ నిచ్చు నెట్లు ♦ సైఁపఁగ వచ్చున్

టీ. మనము ఇచటన్ = నిలిచియుండఁగన్ మనమునన్ శంకింపక = జంకులేక ఇట్లు మసలినవాఁడు = ఆసల్యము చేసినవాఁడు ఈతనిగర్వము ఏల = ఎందుకు గలిగినది ఇక్కడకున్ = ఇచటికి చనుదేరక = రాక నిలుచుట ఎట్లు సైఁపఁగ వచ్చున్ = ఎట్లు సహింతును

తా. మనమిచట విని౦జాక నిలచియున్నామని భయమూలేక యాగంధర్వుఁ డింతజాగు సేయుచున్నవాఁడు వీని గర్వమేలకలిగినది అధికారినగు నేనువచ్చియుండఁగా వీఁడురాకుండుట సహింపవచ్చునా ?

వ. అని పలికి యక్క మొగంబున ముడివడనున్నంతఁ గిన్నరు లాగుహ్యకు పరిసి తద్వృత్తాంతం బంతయు నెఱింగించి దేవా సిగ్గుపంపున రానేరకున్నవాఁ డని విన్నవించిన

తా. అని చెప్పి కోపముమెండై మఱుఁడుబడఁ గాంచుచుండఁగా నాతని వెంటవచ్చిన కిన్నరు లాగుహ్యకుని విచారించి వాని విషయముం దెలిసికొని విశేషమగు సిగ్గుచే రానేరకున్న వాఁడు రాజా! అని మనవి సేయఁగా

ఆ. అయిన నేమి పిలువుఁ ♦ ...
వచ్చి మ్రొక్కుటయును ♦ ...
యతనిఁ జూచి యింక ♦ నవుగా ...
యుండుఁగాక యని వి ♦ భుండు పలికె

టీ. అయినన్ ఏమి పిలువుఁ ... అని ... వచ్చి మ్రొక్కుటయున్ = మ్రొక్కఁగా వనిలయైన = ఆఁడుదైన అతనిన్ జూచి ఇకన్ అవ్విధానికిన్ = కాఁగలపనులను ఇటులెయుండుఁగాక = ఇట్లులేయుండఁగలవాఁడు అని విభుండు = అధికారి పలికెన్

తా. సిగ్గయిననేమి నాయెదుట నిలువుమను మని సెలవియ్య వఱకఁగా వాఁడువచ్చి మ్రొక్కి యెదుర నిలచెను కుబేరుండువానింజూచి యింకముందు జరుగవలయు పనులకు వాఁడు దానవుగా నే యుండుమని శపించెను.

స్థూలకర్ణునకుఁ గుబేరునివలన స్త్రీత్వము గలుగుట

వ. స్థూలకర్ణుండును దలరి దండప్రణామంబు సేసి యుండె నప్పుడు గొలిచియున్నవారలు ధనదునకుం గృపపుట్ట వలన తెలిపిన నతని వీఁడు శిఖండి యా

యువు గలంతకాలంబును గాంతాకృతి నై యుండి పదంపడి నిజపురుషంబు దాల్చుంగాక యని యనుగ్రహించి యనిన

తా॥ అని రుద్రుండు శపింపఁగా నలకర్లుండు భయంపడి మ్రొక్కి యూరకనిలిచియుండఁగా నచటనున్నదిన యితరులు కుబేరునకుం దయపుట్టునట్లు వినయమునం జెప్పఁగా నతండు నగ్రహించి యీడు శిఖండి బ్రదికియున్నంతకాలము స్త్రీగానుండి యమ్మటఁ దన మగతనము నొందునుగాక యని కరుణించె

తే॥ గుహ్యకుండు విషాదంబు ◆ గూరియుండ
నచ్చటికిఁ గొన్నిదినముల ◆ కరుగుదెంచెఁ
దల్లిదండ్రుల కెఱిఁగించి ◆ తగవు మెఱయ
సమయసిద్ధి పాటించి పాం ◆ చాలసుతుఁడు

టీ॥ గుహ్యకుండు విషాదంబున్ = చింతను గూరియుండన్ = పొందియుండఁగా పాంచాలసుతుఁడు - శిఖండి గొన్నిదినములకున్ తల్లిదండ్రులకున్ ఎఱుంగించి తగవుమెఱయన్ = న్యాయముతప్పక సమయనిష్ఠన్ - ప్రతిజ్ఞయొక్క నియమమును పాటించి = అనుసరించి అరుగుదెంచెన్ = వచ్చెను

తా॥ ఆగుహ్యకుండు దుఃఖమున మునింగియుండఁగా శిఖండి వారితోఁ జేసినయొడంబడిక ననుసరించి తనతల్లిదండ్రులకుం జెప్పి కొన్నిదినముల కాగుహ్యకుని కడ కేతెంచెను

క॥ వచ్చినఁ గనుఁగొని నీదెసఁ, బొచ్చెములే దిట్ల మగిడి ◆ పొమ్మిది విధినీ
కిచ్చినరూపని గుహ్యకుఁ డచ్చుపడం బలికియెల్ల ◆ నతనికిఁ జెప్పెన్

టీ॥ వచ్చినన్ కనుఁగొని నీదెసన్ = నీయందు పొచ్చెము = లోపము లేదు ఇంకన్ మగిడి పొమ్ము = తిరిగిపొమ్ము ఇది విధి = దైవము నీకున్ ఇచ్చినరూపని గుహ్యకుఁడు అతనికిన్ ఎల్లన్ = అంతయును అచ్చుపడన్ - స్పష్టముగా పలికి చెప్పెన్

తా॥ వచ్చిన శిఖండిని జూచి గుహ్యకుండు నీయందు లోపములేదు నీవు మరలిపొమ్ము దైవమే నీకీరూపమునిచ్చినాఁడు సుమీయని విషయము తేటపఱచి చెప్పెను

వ॥ చెప్పి వీడుకొలిపిన శిఖండి యత్యంతప్రమోదంబునం దండ్రికడకు వచ్చి యుదంతం బెఱింగించిన నాతండు ప్రీతుండయ్యె దేవగురుద్విజపూజనంబు లాచరించి ద్రోణాచార్యుపాల సవిశేషంబుగా శిష్యభావంబు నతండు ప్రతిష్ఠించె

తా॥ ఇట్లు చెప్పి గుహ్యకుండు పంపఁగా శిఖండి సంతోషమునం బొంగి తనతండ్రికడకుం బోయి యీవిషయముం జెప్పఁగా నాతండ్రియు సంతోషించె దేవతలను గురులను బ్రాహ్మణులను బూజించి ద్రోణాచార్యులయొద్ద మిక్కిలి భక్తితో నాతండు శిష్యుండైయుండెను

క॥ అని చెప్పి నారదుఁడుఁ దా, నును సత్యవతీసుతుండు ◆ నుందమయిచ్చెం
జనరి శిఖండిచరిత్రము, జనకర్మపరంపరం బ్ర ◆ శ సం గొన్యోన్

టీ॥ అని చెప్పి నారదుఁడు తొలుత సత్యవతీ సుతుండు=వ్యాసుండును తమయిచ్చన్ చనిరి శిఖండి చరిత్రము జనకర్ణపరంపరన్ = జనులు లోకులవలన వినుచురాఁగా ప్రశస్తంబయ్యెన్ = వెల్లడియయ్యెను

తా॥ అని యీకధను జెప్పి నారదమహర్షి తానును వ్యాసమహర్షియుఁ దమతోవం బోయిరి శిఖండి చరిత్రము లోకమున నొకరికొకరు చెప్పుచురాఁగా నందరును దెలిసినదయ్యెను

వ॥ ఇవ్విధంబునఁ గాశీపతికన్యక సిద్ధమూర్తియయి నెగడె నేనుం గలనన్ నంగనాపూర్వుల నంగనాభిధానుల నంగనాకారులను వధియింపకుండ వ్రతంబు పూనినవాఁడం గావున నంగనాపూర్వుం డగుశిఖండి నాకు భండనంబునం గోదండపాండిత్యంబు నెఱపి నన్నుఁ జంపను నొంపనుఁ గడంగిన నేను బ్రతిగాఁగడంగితినేని నింతకంటెను దుర్యశంబు గలదె యెట్లయిన నగుదుం గాని భగ్నవతుండనగుట కోర్వ నిది నాతెఱంగు

టీ॥ ఇవ్విధంబునన్ కాశీపతికన్యక = అంబ సిద్ధమూర్తియై = తపస్సన నెఱవేఱినదై నెగడెన్ = ప్రసిద్ధిగాంచెను నేనును కలనన్ = యుద్ధమున అంగన పూర్వులన్ = మొదట నాడువరైయున్నవారిని అంగనాభిదానులన్ = ఆడుపేరువారిని అంగనాకారులన్ = ఆడు రూపువారిని వధియింపకుండన్ వ్రతంబు పూనినవాఁడన్ కావునన్ అంగనాపూర్వుండగు కొలుత నాడుదిగానుండినట్టి శిఖండి భండనమునన్ = యుద్ధమున కోదండపాండిత్యంబు నెఱపి = విలువిద్యచూపి నన్నున్ చంపను నొంపన్ = నొప్పింపన్ కడంగినన్ = పూనెనేని నేను ప్రతిగాన్ = ఎదురుగా కడంగితినేని = పూనితినేని ఇంతకంటెను దుర్యశంబు = అపకీర్తి కలదె=ఉండునా ఏను ఎట్లైనను = ఏగతియైనను అగుదుంగాని భగ్నవ్రతుండన్ = వ్రతముచెఱుపుకొన్నవాడను అగుటకున్ ఓర్వన్ = సైంపను ఇది నాతెఱఁగు = నా పద్ధతి

తా॥ పయిం జెప్పిన కష్టములన్నియుం బడి యంబయనునది తనతపశ్శక్తిచే నన్నుం జంపుటకుం జాలినదిగా నేర్పడియెను నేనును మొదటనాడువారుగా నుండి పిమ్మటం బురుషులైన వారిని స్త్రీలనామములం గలవారిని స్త్రీలవంటి రూపుగలవారిని జంపుటలేదని వ్రతముం ధరించినవాఁడను గావున స్త్రీగానుండి పురుషరూపముం బొందినవాఁడగు శిఖండి యుద్ధమునకుం దలపడినచో వాఁడు నన్నుఁ జంపఁదలంచినను నొప్పింపఁదలంచినను వానినెదిరింపక యుందును నేను వ్రతమును విడచికొని వానితో యుద్ధముచెయుదునేని నాకింతకంటె నపకీర్తి మఱియొకటి యుండదు చచ్చుటకేని నొచ్చుటకేని సమ్మతింతునుగాని వ్రతంబు విడువనొల్లను నా మతంబిట్టిది

క॥ అని చెప్పిన దేవవ్రతు, వినుతవచనములు విభుండు విని తనచిత్తం
బున నొక్కింత వగచి యీ, తనికి మగతనంబుపూన్కి దగు నని పలికెన్

టీ అనిచెప్పిన దేవవ్రతు = భీష్ముని వినుత = పొగడఁదగిన వచనములు = మాటలు విభుండు = దుర్యోధనుఁడు విని తనచిత్తంబునన్ ఒక్కింత = కొంచెము వగచి = చింతించి ఈతనికిన్ మగటిమిపూనిక = శూరత్వమును వహించుట కగునని పలికెన్

తా అని చెప్పిన భీష్మునకుఁ గలిగిన యుత్సాహమునకు మనంబున సంతోషించి దుర్యోధనుండు మగటిమంబు నడపుట భీష్ముండె తగువాఁడని తలచెను

వ తదనంతరంబ కొలువునం గలయందఱును సమరవిషయంబులగు సల్లాపం
బులు సేయుచుండఁ గొండొకసేపు విని మంచి సుయోధనుండు సురనదీసూను
నకిట్లనియె

తా అంతసిమ్మట సభయందలి యందఱును యుద్ధవిషయములగు మాటలు నడుపుచుండఁగాఁ గొంతసేపు విని యుండి దుర్యోధనుండు భీష్మున కిట్లనియెను

ఆ పాండవులకుఁ గలుగు ♦ బలము లన్నియు సమ
యింప నీకు దినము ♦ లెన్ని పట్టు
గురుఁడుఁ గృపుఁడు గురుని ♦ కొడుకుఁ గర్ణుండు నెం
తెంతమాసమున న ♦ ధింతు రనఘ

టీ పాండవులకున్ కలుగుబలములు అన్నియున్ సమయింపన్ = నాశము సేయ నీకున్ దినములు ఎన్నిపట్టున్ గురుఁడు = ద్రోణాచార్యుఁడు కృపుఁడు గురునికొడుకు కర్ణుండు అనఘ = పాపములేనివాఁడా! ఎంతెంతమాసమునన్ = ఎంతెంతకాలము వధింతురు = చంపఁగలరు

తా స్వామీ! పాండవులకుఁ గలసేన నన్నింటిని నీవును ద్రోణాచార్యుఁడు కృపాచార్యుఁడు ద్రోణపుత్రుండు అశ్వత్థామ కర్ణుండు నెంతెంతకాలమున నెక్కడెక్కడి నాశము సేయఁగలరు

వ అనిన విని గాంగేయుండు వానికిట్లనియె

క అనిఁ బాండవసేనలఁ జంపను గెలుపను నేము చాలు ♦ భంగుల నీవి
ట్లనుమానము వాయఁగ నడుగ నగుఁ గడుబెన్న వింధు ♦ గాక నరేంద్రా

టీ అనిన్ పాండవసేనలన్ చంపన్ గెలుపన్ ఏము = మేము చాలుభంగులన్ = శక్తిగలదా యను విషయములను అనుమానము వాయఁగన్ = సంశయము నివర్తియగునట్లుగా అడుగనగున్ = అడుగవచ్చును నరేంద్రా = రాజా! కడుబెన్న విందుగాక = వినుమనియెను

తా పాండవసేనను జంపను గెలుపను మేము శక్తులముగామా! అను విషయము సందేహము దీఱనడుగుట మంచిదే కావునం జెప్పెదను వినుము

వ యేను నాసాధ్యం లెడుకొలంది సెప్పెదఁ దక్కటివారుఁ దమతమచాలుటలు దార
చెప్పెద రదియెల్లను బిదప విందు గాని మున్ను నీకొక్కబాస యిచ్చెద నా
కర్ణింపుము

తా॥ నాశక్తిమాత్రము నేను జెప్పెదను దక్కినవారివిషయములు వారువారె చెప్పు కొందురు నామాటలు వినుటకు ముందె నాప్రతిజ్ఞను వినుము

క॥ మీటుగల రథికులనొక, నాటికి వేవుర వధింతు • నగుశరములు నో
నాటి పడవైచునంతకు, వేఁటాడెదఁ బ్రతిబలంబు • వీరుల నెల్లన్

టీ॥ మీటుగల = పేరుపొందిన రథికవరులన్ = అతిరథమహారథులను ఒకనాటికిన్ వేవురన్ = వెయ్యమందిని వధింతున్ = చంపుదును నగుశరములు = అర్జునునిబాణములు నో నాటి = నొప్పునట్లు గ్రుచ్చుకొని పడవైచునంతకున్ = భూమిపైఁ ద్రోయులోపల ప్రతిబలంబు వీరు నెల్లన్ = శత్రుసేనలలోని శూరుల నందఱను వేఁటాడుదున్ = చంపుదును

తా॥ పేరుపొందిన మహారథుల నతిరథికులను దినమునకు వేయిమందిని వధింతును అర్జునుని బాణములు నాశరీరమునం గ్రుచ్చుకొని నను నేలంబడఁ ద్రోయువఱకును శత్రుసేనల లోని శూరులను నాశక్తికొలఁది నాశము సేయుచుందును.

వ॥ అట్లు నాశంబుసేయు దివసంబులలోన

క॥ పదివేలఁ జంపఁగా నో, పుదు నైనను నెత్తికోలు • పుట్టినయది నీ
పదునొకఁడక్షోహిణులను, జదురున నడపంతు నెదిరి • సైన్యము గలఁగన్

టీ॥ పదివేలన్ చంపఁగా నోపుదున్ అయినను ఎత్తికోలు = ఉత్సాహము పుట్టినయది నీపదునొకఁడక్షోహిణులను ఎదిరిసైన్యము కలఁగన్ = చిక్కువడునట్లు చదురుగన్ = నేర్పుతో నడిపింతున్

తా॥ వేయిమందినే కాదు దినదినము పదివేవుర నేని వధియింతును నాకిపు డుత్సాహము పుట్టినదిగావున నీసేలనన్నింటిని నేర్పుననడపి శత్రుసేనలఁ గ్రిందుపఱుపఁ జాలుదును

వ॥ అని పలికి వెండియు

క॥ నీ వడిగినపని చెప్పెదఁ, గా విను మేనొక్కనెలఁ దె • గం జేయుదు నా
నావిధదివ్యాస్త్రంబుల లావునఁ బాండవుల బ • లంబు నెల్లన్

టీ॥ నీవు అడిగినపనిన్ ఏర్పడఁగాన్ వినుము ఏను అపాండవుల బలంబు నెల్లన్ నానావిధ దివ్యాస్త్రముల = దేవతల సంబంధమగు బాణముల లావునన్ = శక్తిచే ఒక్కనెలన్ తెగం జేయుదున్ = వధింతును

తా॥ నీవడిగిన విషయమును జెప్పెదను వినుము నాకుంగల నానావిధములగు దేవతాసంబంధముగల బాణముల శక్తిచే నేనొక్కండనె యొక్కనెలదినములలోఁ బాండవుల సేనల నెల్ల హింసింపఁ జాలుదును

వ॥ అనవుడు గురుకృపాశ్వత్థామకర్ణులం గనుంగొని గాంధారీనందనుండు మీమీ చందంబు లెట్లనిన నాచార్యుండు మందస్మితాననుం డగుచు నిట్లనియె

తా॥ అని భీష్ముండు చెప్పినపై దుర్యోధనుండు కృపాశ్వత్థామలను గర్ణునిం జూచి మీమీశక్తులఁ దెలుపుఁడన ద్రోణాచార్యుండు నవ్వుచు నిట్లనియెను

తే. ఏను ముదిసినవాఁడ మహీశ యెట్టు
లయిన నోపినభంగి నీ యనుఁగుఁదాత
చాలినన్ని దినంబులఁ జాల వచ్చు
నబ్బలంబుల నిలువ సమయంగఁ జేయ

టీ. ఏను ముదిసినవాఁడన్ = ముసలివాఁడను మహీశ ఎట్టులయినన్ ఓపినభంగిన్ = నాశక్తికొలందిని యనుఁగు దాత = ప్రియుఁడగు తాత చాలినన్నిదినంబులన్ = పంపం జాలినదినములలో అబ్బలంబులన్ = ఆ సేనలను యుద్ధమున సమయంగ జేయన్ = చచ్చునటు చేయ వచ్చున్ = చాలుదును

తా. నేను ముసలివాఁడనుగదా! ప్రియుఁడవు తాత భీష్ముండెన్నిదినములు పట్టు నని యన్నిదినములలో నెట్లయినను గష్టపడి శత్రుసేనల నెదుర్కొని గెలువ నెత్తుదు రాజా

క. అనిన గృపాచార్యుం డీ, యనుపడిదివసములఁ దీర్ప ♦ నె నోపుదు నా
విని గురుతనూభవుఁడు పది, దినములఁ గడతేర్తు ననియె ♦ ధీరవిచారా

టీ. ధీరవిచార = చక్కఁగ ఆలోచించువాఁడా! అనినన్ కృపాచార్యుండు ఈయనుపడి దివసములన్ = రెండంతలకాలమున దీర్పన్ = చక్కఁబెట్టుటకు ఓపుదున్ = చాలుదును నాన్ = అనఁగా విని గురుతనూభవుఁడు = అశ్వత్థామ పదిదినములన్ కడతేర్తుననియెన్

తా. ఓ రాజా! కృపాచార్యుఁడు భీష్ముండు చెప్పినదానికి రెండంతలకాలమునను శత్రుసేనల హరింతు ననియెను అశ్వత్థామ పదిదినములలోపల చంపఁగలనని పలికెను

వ. అంత నప్పలుకు లాకర్ణించి కర్ణుండు

క. నానాస్త్ర శస్త్రచతురత, నేను ... యిత్యవ్రత నే
నేనా ... దినములు ♦ జేయుదు నదవ

టీ. ... రాజా! ... స్త్రశస్త్రచయ = పెక్కువిధములయిన ... లు ... దినములను ... క్రమ్మించి ... నాశ ... దినములలోన ... చేయుదున్ = ... యందు

తా. ... రాజా నానావిధములగు ... ములు ... సాధనములు ... క్రమించి ... దివసములలో ... చేయుదును

వ. అని ప్రతిన సేసినఁ గలకలనవ్వి గాంగేయుండు

తా. అని ప్రతిజ్ఞ చేయఁగా గలగల నవ్వి భీష్ముండు

చ. పలుకుల కేమి యెన్నియును ♦ బల్కఁగనగున్ మనరాజుకోద్ది మా
ర్పలికెడువారు లేరు విను ♦ పాండవమధ్యముగాండివంబు ది
వ్యుల ... ట్లుగొన్నకను ♦ దో యి గుణధ్వని ... యైన వి
నుల వయినన్ బలే పలుకు ♦ నూల్కొన కుండుదు సూతనందనా

టీ. పలుకులకేమి = మాటలు చెప్పుట సులభము మనరాజునొద్దన్ ఎన్నియున్ పల్కఁ నగును = పల్కవచ్చున్ మార్పలికెడు వారు లేరు = బదులు చెప్పువారు లేరు, విను పాండవ

[illegible]

మధ్యము = అరును గాండీవయాదీప్తులు = గాండివమను వింటికొంతులు మిఱుమిట్లుకొన్నన్ = తళతళమనఁగా కనుదోయి = రెండుకన్నులును గుణధ్వనిన్ = అల్లెత్రాటిధ్వనిచే వీనులున్ = చెవులును వ్రయ్యలైనన్ = బ్రద్దలైనప్పుడును ఎవే = కదా సూతనందనా = సూతునికొడుకా! [illegible] = [illegible]

తా॥ సూతుని కొడుకా! మనరాజు [illegible] మాట [illegible] ప్రతివచనము [illegible] యర్జునుని గాండీవముకొంతులు మెఱుమెఱు నీకన్నులజంటను వింటినారియొక్కటంకారము మోగి మోగి రెండు చెవులను బ్రద్దలుచేసి [illegible] గదా నీమాటలు [illegible]

వ॥ అనియె నివ్విధంబున [illegible] బుట్టినవిశేషంబులు ధర్మతనయునకు చారులవలన విని [illegible] వారలతో నిట్లనియె

తా॥ ఆ భీష్ముండు [illegible] ధర్మరాజు [illegible] వారలతో నిట్లుచెప్పెను

[illegible] గాంగేయు [illegible] వలనుమీఱి యని [illegible] మునకొక్క [illegible] నెల వట్టునని యాడె ద్రోణుండు [illegible] పలికె

ఆ॥ కృపుఁడు రెట్టి చెప్పెఁ ♦ కృపికొడుకు [illegible] పదిదినముల ననియె ♦ బాహువీర్య [illegible] [illegible] ప్రతిజ్ఞ [illegible]

టీ॥ [illegible] యోధనుండు [illegible] గాంగేయ [illegible] [illegible] = [illegible] పాండవబలములన్ అంతయున్ [illegible] = ఎన్నెదిదినములలో సమయింపఁజాలుదురు = చంపఁగలరు అన్నన్ భీష్ముండు తనకున్ ఒక్కనెలపట్టునని యెన్ ద్రోణుండును అట్ల = అట్లే పలికెన్ కృపుఁడు రెట్టి చెప్పెన్ = రెండంతలుగాఁజేసి చెప్పెను కృపికొడుకు = అశ్వత్థామ బాహువీర్య ఘనుఁడుగానన్ = భుజబలముచే నధికుఁడైనందున పదిదినములన్ అనియెను సూతతనయుఁడు = కర్ణుఁడు ఏనాళ్ళన్ = అయిదుదినములలో [illegible] = చంపఁగలను అని ప్రతిజ్ఞచేసెన్

తా॥ మనవేగులవారు దుర్యోధనుని సేనకడనుండి వచ్చిరి దుర్జనుండగు దుర్యోధనుండు భీష్మద్రోణ కృపాశ్వత్థామలను గర్ణునింబిలిచి పాండవుల సేనల నన్నింటిని మీరొక్కొక్కరే యెన్నిదినములలో నశింపఁజేయుదురని యడుగఁగా భీష్ముండును ద్రోణుండును నొక్కొక్కనెలలో గెలుతుమనిరి కృపుండు రెండునెలలనియెను అశ్వత్థామ భుజబల మధికముగాఁ గల

వాఁడుగానఁ బదిదినములలో గల్గునయెడ [illegible] సేయుదునని ప్రతిజ్ఞ చేసెను.

వ. అనిచెప్పి యర్జునుం గనుంగొని వాని [illegible] సెప్పిరి నీచేతం గౌరవబలంబు లెంత దినముల [illegible] జెప్పు మనిన [illegible] కిట్లనియె

తా. అని చెప్పి ధర్మజుండు అర్జునునిఁ [illegible] చెప్పి [illegible] సేనల నెన్నాళ్ళలో [illegible] యట్లనియె

తే. వార [illegible]తకుఁ జాలఁ [illegible] వారె సేఁ
[illegible]ముల [illegible]
[illegible]
[illegible] వార [illegible]

టీ. [illegible] పుటపు [illegible] అంతయో [illegible] ప్రతిజ్ఞ [illegible]

[illegible] చేయంగల మనుగొనిరేమో [illegible] ప్రతిజ్ఞలు [illegible]

[illegible]

[illegible]

[illegible]
[illegible] విని [illegible]
[illegible] చెప్పియె [illegible]
[illegible] దేవదానవు [illegible]

టీ. నీమదిన్ = అనుమానము అది ఏల మది [illegible] చేడు బాహాబలంబున్ = భుజములశక్తిని [illegible] శ్యమున్న యెడల [illegible] నట్లు కృష్ణునితో ద్వాయునన్ [illegible] గినన్ = నెను [illegible] దేవదానవులతోఁ గూడ = దేవతలు [illegible] బులన్ = ఈమూఁడు లోకములను [illegible] = [illegible] కాలమున చూ ర్ణంబు కావింతున్ = పొడిసేయం గల

కనుముదకోల్లసన్నయన ♦ కందళిత ప్రహాసద్దయాలతా
సుమహదుపాశ్రయ ప్రముద ♦ శోభిత విశ్వజగత్సమున్నతా

టీ. కమలభవాది = బ్రహ్మదేవుఁడు మొదలగు దైవతముఖ = దేవతలనోళ్లవలన స్ఫుటనిర్గళిత = స్పష్టముగా వెలువడిన ప్రశస్త = ప్రఖ్యాతములైన వాక్ = స్తోత్రములను అమృతరస = అమృతద్రవముయొక్క ప్రసారకలిత = వర్షముచే నేర్పడిన అంచిత = యోగ్యమగు సేకవిధి = తడుపుటయొక్క ప్రకర్ష = విశేషమును సంగమ = చెందుటచే ముదిత = సంతోషపెట్టఁబడి ఉల్లసత్ = ప్రకాశించుచున్న నయన = కన్నులవలన కందళిత = కలుగుచున్న ప్రహాసద్దయాలతా = ప్రకాశించుచున్న దయయనెడుతీఁగెగల సుమహదుపాశ్రయ = గొప్పయాధారమైన వాఁడా! ప్రముదశోభిత = సంతోషముచేఁ బ్రకాశించిన విశ్వజగత్ = సమస్తలోకమను సమున్నతా = తుమ్మెదలుగలవాఁడా!

తా. బ్రహ్మదేవుఁడు మొదలగు దేవతలముఖములనుండి వెలువడుచున్న ప్రఖ్యాతమగు స్తోత్రములను అమృతరసముచేఁ దడుపఁబడినందున మిక్కిలి సంతోషించి ప్రకాశించుచున్న నేత్రములవలనఁ బుట్టుచున్న నిర్మలమగు దయయను తీఁగెకు నాధారమగువాఁడా! సంతోషముచే [illegible] సమస్తలోకము [illegible]

[illegible] ♦ [illegible]
[illegible] పుణ్యాభిధా ♦ [illegible]

టీ. [illegible] = అనేకము [illegible]

[illegible]

మాలి. అవగమితరహస్యా ♦ ష్టాంగస[illegible]
[illegible]స్నవ గురుకరుణావి ♦ స్తారగాఢప్రశాంతి
ప్రవణ హృదయపద్మో ♦ ద్భాసి విజ్ఞానసారా
వ్యవహితపరమానం ♦ దానుభూత్యైకరూపా

టీ. అవగమిత = తెలిసికొనఁబడిన రహస్య = మర్మములతోఁగూడిన అష్టాంగ = ఎనిమిది యంగములుగల యోగప్రకార = యోగవిధానములతోఁగూడిన గురుకరుణావిస్తార = ఆచార్యుని యనుగ్రహవిశేషముచేఁ గలిగిన గాఢప్రశాంతి = నిశ్చలమగు శాంతిచే ప్రవణ = సవర[illegible] హృదయపద్మ = హృదయము అనుకమలములయందు ఉద్భాసిత = ప్రకాశింపఁ జేయఁబడిన జ్ఞాన

[illegible]

సార = విశేషజ్ఞానము త అవ్యవహిత = ఏ...దెగని పరమాన దా...భూతి = ...రమాం...
దానవకమె ఏకరూపా - ముఖ్యముగ ...పగా గలవా...

గద్యము ఇది శ్రీ ... ... భారాశి
... ...
సుద్యోగపర్వంబునందు సర్వంబును జతిస్థాశ్వాసము
ఇది శ్రీభారద్వాజగోత్ర పవిత్ర రామవార్యపుత్ర ...వ్యజనవిధేయ
...సారజ్ఞభిధేయ ప్రణీతంబైన ఆమ్నాయకళా...
...వ్యాఖ్యానమున జతుర్థ... సమాప్తము

శ్రీకృష్ణార్పణమస్తు



చెన్నపురి 'గోపతి' ప్రెస్సున ముద్రితము, పాతచాకలపేట — 1925